Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బృహదారణ్యకోపనిషత్

భావప్రకాశికాఽఽఖ్య

ఆంధ్రానువాద సహిత శంకరభాష్య సమలంకృతా

ప్రథమభాగము

1, 2, 3 అధ్యాయములు

FORWARDED FREE OF COST WITH
THE COMPLIMENTS OF THE
DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA,
NEW DELHI.

భావప్రకాశిక :

"తర్క వ్యాకరణ వేదాన్త శాస్త్రాలంకార"

బ్రహ్మశ్రీ సూరి రామకోటి శాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

igitized by Arya Samaj Foundation Chennai and eGango

PART-1

1, 2, 3 అధ్యా.

బృహదారణ్యకోపనిషద్భాష్యభావప్రకాశిక

మూల్యము

రు. 100-00

0. In Public Domain. Gurukul Kangri Collection, Haridw

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

D 6844

FORWARDED FREE OF COST WITH
THE COMPLIMENTS OF THE
DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA,
NEW DELHI.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బృహదారణ్యకోపనిషత్

భావప్రకాశికాఽఽఖ్యా

ఆంధ్రానువాద సహిత శంకరభాష్య సమలంకృతా

ప్రథమ భాగము

1, 2, 3 అధ్యాయములు

DONATION

पुस्तकालय
पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय

68444

భావప్రకాశిక :

"తర్క వ్యాకరణ వేదాన్త శాస్త్రాలంకార"

బ్రహ్మశ్రీ సూరి రామకోటి శాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

BRUHADARANYAKOPANISHAD

SANKARA BHASHYA   BHAVA PRAKASIKA

కాపీలు : 1000

స్వామ్యములు : గ్రంథకర్తవి

మూల్యము : *100-00*

శుక్లనామ సంవత్సర కార్తీకమాసము
నవంబరు, 1989.

ప్రాప్తి స్థానము :

1. శ్రీ సూరి రామకోటి శాస్త్రి
1-10-219, అశోకనగర్
హైదరాబాదు - 500 020.

2. శ్రీ పి. నారాయణ రావు
6-3-596/52/1, వెంకటరమణ నగర్
హైదరాబాదు - 500 004.

ముద్రణ : మెట్రో ప్రింటర్స్, తెనాలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

THIS BOOK IS PUBLISHED
WITH THE FINANCIAL ASSISTANCE OF
TIRUMALA TIRUPATI DEVASTHANAMS
UNDER THEIR SCHEME
"AID TO PUBLISH RELIGIOUS BOOKS"



శ్లో॥ శ్రీ వేఙ్కటాద్రి నిలయః
కమలాకాముకః పుమాన్।
అభఙ్గుర విభూతి ర్నః
తరఙ్గయతు మఙ్గళమ్॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంకితము

శ్రీ

మూలాధారాది సహస్రారాంత

కమలసప్తక ప్రతీకాత్మక

సప్తగిరి శిఖరాగ్రముపై

అధిష్ఠితులయిన

శ్రీపద్మావతీ సమేత వేంకటేశ్వర స్వామి వారి

దివ్య పాద పద్మములకు

శ్రద్ధాసంప్లుత భక్త్యంజలి

పురఃసరముగా సమర్పితము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భావప్రకాశికా గ్రంథకర్త

బ్రహ్మశ్రీ సూరి రామకోటి శాస్త్రిగారు

వారి ధర్మపత్ని

శ్రీమతి భానుమతమ్మ గారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఓమ్

ప్రవేశిక

పరమేశ్వరుని వలన విశ్వశ్రేయస్సు కొఱకు వేదములు ఆవిర్భవించినవి. స్వతఃప్రమాణములు, అపౌరుషేయములు నగు వేదములు నాలుగు ఋగ్వేదము యజుర్వేదము సామవేదము అథర్వణవేదము అను నామములతో ప్రసిద్ధములు. బృహదారణ్యకోపనిషత్తు యజుర్వేదాంతర్గతము.

వేదములు మొదట ధర్మమును, తరువాత బ్రహ్మను బోధించును. ధర్మమును బోధించు వేదభాగమునకు కర్మకాణ్డము అనియు బ్రహ్మను బోధించు వేదభాగమునకు జ్ఞానకాణ్డము అనియు వ్యవహారము. ఉపనిషత్తులు జ్ఞానకాణ్డప్రతిపాదకములు. "ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముణ్డ, మాణ్డూక్య, తిత్తిరిః, ఛాందోగ్య, మైతరేయం, చ బృహదారణ్యమేవ చ" అను దశోపనిషత్తులు ప్రసిద్ధములు.

"ఉపనిషత్" అనగా బ్రహ్మవిద్య. ఆ విద్యను ప్రతిపాదించు గ్రంథభాగమునకు గూడ ఉపనిషత్తు అని గౌణముగా వ్యవహారము. ఈ ఉపనిషత్తులు అరణ్యమున-విజనప్రదేశమున అధ్యయనము చేయదగినవగుటంజేసి ఆరణ్యకములు. ఈ ఉపనిషత్తులలో బృహదారణ్యకము గ్రంథపరిమాణము చేతను, అర్థవిస్తృతిచేతను మహత్త్వసంపన్నము. కావున ఈ ఉపనిషత్తునకు బృహదారణ్యకోపనిషత్ అను నామము అన్వర్థము.

ఈ బృహదారణ్యకోపనిషత్తు కాణ్వ మాధ్యందిన శాఖాభేదములతో ద్వివిధము. "ఉషా వా అశ్వస్య మేధ్యస్య శిరః" అని కాణ్వశాఖ ప్రారంభ మగుచున్నది. "ద్వయాహ వా ప్రజాపత్యాః" అని మాధ్యందినశాఖ ప్రారంభ మగుచున్నది. దశోపనిషత్తులకు భాష్యమును రచించిన శ్రీశఙ్కరభగవత్పాదులు కాణ్వశాఖాపాఠము ననుసరించి భాష్యప్రణయనము చేసిరి. ఇందుకు కారణము అశ్వమేధక్రతువునకు అఙ్గములగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అశ్వాగ్నులయందు ఉపాసనలను ముందు ప్రతిపాదించుటచే విషయాధిక్యము లభించుట కావచ్చును.

ఈ బృహదారణ్యకోపనిషత్తు ప్రారంభమగుటకు పూర్వము కర్మకాణ్డయందు అశ్వమేధాన్త కర్మలు చెప్పబడినవి. కర్మలకు ఫలము సాధారణముగా స్వర్గ పశు పుత్రైశ్వర్యాదులు. అశ్వమేధక్రతువు బ్రహ్మలోకప్రాప్తికి గూడ సాధన మగుటచే కర్మలలో ఉత్తమము. కాని, ఆ అశ్వమేధక్రతువును అనుష్ఠించుటకు క్షత్రియులకే అధికారము గలదు. ఇతరులు ఆ క్రతుఫలమును పొందవలయునని, ఈ ఉపనిషత్తులో చెప్పినవిధముగా ఉపాసన చేయవలయును. తదుపాసనము వలన బ్రహ్మలోకమును పొందగలరు.

అయినను, పాపపుణ్య కర్మఫలభోగమునకు కారణమగు అజ్ఞానము నివర్తింపదు. ఆత్యంతిక దుఃఖనివృత్తితో గూడిన పరమ సుఖరూపమగు మోక్షము లభింపదు. హిరణ్యగర్భబ్రహ్మలోకము గూడ భోగభూమి, సంసారదశలోనిదే అయి యున్నది. ఆ లోకమున కేగినవారు కూడ కైవల్యముక్తిని పొందవలె నని వేదాంతవిచారము చేసి బ్రహ్మవిద్యను బడసి ముక్తిని పొందవలసినవారై యున్నారు. ఈవిధముగా పూర్వభాగమగు కర్మకాండము అభ్యుదయఫలకము కాగా, ఉత్తరభాగమైన జ్ఞానకాండము నిశ్శ్రేయస సాధనమగు బ్రహ్మవిద్యను ప్రసాదించుచున్నది.

“వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసాఽనాశకేన” అను శ్రుతి ననుసరించి ఫలాపేక్ష వీడి కర్మకాండవిహిత కర్మలను ఈశ్వరార్పణ బుద్ధితో అనుష్ఠించినచో అవి చిత్తశుద్ధి, వైరాగ్యముల ద్వారా జ్ఞానకాండోక్తమయిన బ్రహ్మజ్ఞానోత్పత్తికి తోడ్పడుచున్నవి. కావున, పూర్వభాగమగు కర్మకాండకును, ఉత్తరభాగమగు జ్ఞానకాండకును అర్థద్వారా సాధ్యసాధన భావసంబంధము గలదు.

“శంకర శ్శంకర స్సాక్షాత్” అనునది సంప్రదాయవచనము. శంకరావతారభూతులైన శ్రీశంకరభగవత్పాదులు వైదిక ధర్మసంరక్షణమునకై ఆనాడు దేశమున ప్రబలియున్న అనేక మతములలో జొరబడిన దురాచారములను ఖండించి ఉపనిషత్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతిపాదితమగు అద్వైత సిద్ధాంతమును యుక్తులచేతను, దృష్టాంతములచేతను విశదముగా నిరూపించి సర్వమత సామరస్యమును సువ్యవస్థిత మొనరించిన మహనీయమూర్తి. ఆ యా దేవతల ఉపాసనములు బ్రహ్మవిద్యకు అంగములుగను, సాధనములుగను రూపొందింపజేసిన మహామనీషి.

శ్రీశంకరభగవత్పాదులు దశోపనిషత్తులకు భాష్యము రచించుచు బృహదారణ్యకోపనిషత్తునకు విశిష్టరీతితో సమగ్రముగా వ్యాఖ్య నొనర్చిరి. కావుననే, శ్రీ సురేశ్వరాచార్యులు దీనికి వార్తికము రచించుట జరిగినది. ఇంతకు పూర్వము జ్ఞానకర్మసముచ్చయము మోక్షసాధనముగా భర్తృప్రపంచకారులు వ్యాఖ్య చేసి యుండిరి. దానిని ఖండించుచు శ్రీశంకరులు "జ్ఞానాదేవ తు కైవల్యమ్" జ్ఞానమే మోక్షసాధన మని ఉపనిషత్ప్రమాణములతో నిరూపించిరి. జ్ఞానకర్మసముచ్చయవాదుల జ్ఞానము ఉపాసననే. శంకరులు చెప్పిన జ్ఞానము ప్రమాణముచే ఉన్న వస్తువును ఉన్నట్లు తెలిసికొనుట. జ్ఞానము ప్రమాణతంత్రము, వస్తుతంత్రము గాని, పురుషతంత్రము కాదు. అజ్ఞాననివృత్తి జ్ఞానైకసాధ్యము. పురుషతంత్రమైన ఉపాసనము వలన అజ్ఞానము నివర్తింపదు. ఆ జ్ఞానము కూడ బ్రహ్మాత్మైక్యజ్ఞానమే మోక్షసాధనమని స్పష్టముగా శంకరులు నిరూపించి సిద్ధాంతీకరించిరి. ఈనాడు వేదాంతవిజ్ఞానము కొందఱిచే నయినను ఆదరింపబడుటకు, దశోపనిషత్తులకు ప్రసన్నగంభీరమైన వివరణమును శ్రీశంకరులు అనుగ్రహించుటయే కారణము. శ్రీశంకరభగవత్పాదులే వివరణమును చేసియుండనిచో ఈ బృహదారణ్యకము అరణ్యముగనే యుండెడిది.

మహత్తరమైన ఈ బృహదారణ్యకోపనిషద్భాష్యము సంస్కృతభాషలో నున్నందున బహుజనులు జిజ్ఞాసువులైనను సంస్కృతభాషాజ్ఞానము కొఱవడినందున ఆ విజ్ఞానము, ఆ సమున్నత భావములు లోకమునకు అందుబాటులో లేని కొఱత కన్పించినది. ఇంతవఱకు బృహదారణ్యకోపనిషచ్ఛంకరభాష్యమునకు ఆంధ్రభాషలో ప్రామాణికమైన తత్త్వావిష్కరణము నాదృష్టికి రాలేదు. నేను బృహదారణ్యకభాష్య ప్రవచనము చేయునపుడు శ్రోతలు ఈ యనువాదము లేని లోపమును గుర్తించిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వారు ఈ యనువాదమును రచించుటకై నన్ను ప్రోత్సహించిరి. భాష్యప్రవచనము చేయుట వేఱు; దానిని లేఖనబద్ధ మొనర్చుట వేఱు.పయోభారాక్రాంతుడనయిన నాకు ప్రవచనము చేసిన విషయమును లేఖనము చేయుట యనునది దుస్సాధమైన కార్యము. అస్తితరి భాష్యశ్రవణము చేయువారిలో నొకరు, ఉత్సాహవంతులు, దృఢసంకల్ప చిత్తులునగు శ్రీ పనిడిముక్కల నారాయణరావుగారు లేఖన కార్యభారమును తమపై నిడికొనిరి. రెండు సంవత్సరములపాటు నేను చెప్పుట, వారు వ్రాయుట జరిగినది. వారు ఆ భారమును దృఢసంకల్పముతో వహింపకున్న, ఈ బృహదారణ్యకభాష్య "భావప్రకాశిక" వెలుగు చూచి యుండెడిది కాదు. ఇట్టి అధ్యవసాయశీలి యగు శ్రీ నారాయణరావుగారికి నా హార్దికమైన ఆశీస్సులు.దైవానుగ్రహమువలన ఈ పవిత్ర కార్యమును పూర్తిచేయగలిగితిని.

ఈ ఉపనిషత్తు అష్టాధ్యాయములు కలది. అయినను శ్రీ శంకరులు మూడవ అధ్యాయమునుండి చివరివఱకు అనగా, ఆఱుఅధ్యాయములకు భాష్యము నను గ్రహించిరి. కావున, ఈ భావప్రకాశిక భాష్యానుసారి యగుటచే ఆఱుఅధ్యాయములు కలదియే యని గ్రహింపనగును. షడధ్యాయపరిమిత భాష్యసారము –

ప్రథమాధ్యాయమున అశ్వమేధక్రతువైశిష్ట్యము, జ్ఞానకర్మ ఫలోత్కర్ష, హిరణ్యగర్భబ్రహ్మలోకాంతము సంసారదశ, జగత్తు నామరూపకర్మాత్మకము అను విషయములు ప్రతిపాదింపబడినవి.

ద్వితీయాధ్యాయమునందు యాజ్ఞవల్క్యమైత్రేయీ సంవాదరూపమున మూర్తామూర్త బ్రహ్మరూపములు, "నేతి నేతి" అను శ్రుతిచే నిషేధముఖముగా నిర్విశేష బ్రహ్మస్వరూపము, "అథ నామధేయం" "సత్యస్య సత్యం ప్రాణావై సత్యం తేషామేష సత్యమ్" అని బ్రహ్మ "సత్యస్య సత్యం" పరమార్థ సత్యస్వరూపముగా నిరూపణము చేయబడినది.

తృతీయాధ్యాయమున జనకవిద్వత్సభలో ఉషస్తప్రశ్నకు సమాధానముగ "యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ, య ఆత్మా సర్వాంతరః" అని దేహవ్యతిరిక్త

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆత్మ, తరువాత కహోలప్రశ్నకు సమాధానముగ "అశనాయాపిపాసే శోకం మోహం జరా మృత్యు మత్యేతి" అని అసంసారి ఆత్మతత్త్వము వివరింపబడినవి. మఱియు "ఔపనిషదః పురుషః కః" అను యాజ్ఞవల్క్య ప్రశ్నకు "విజ్ఞానమానందం బ్రహ్మ రాతిర్దాతుః పరాయణమ్" అని శ్రుతియే ప్రత్యుత్తరము ఇచ్చుట చూతుము.

చతుర్థాధ్యాయమున విశ్వ, తైజస, ప్రాజ్ఞ విజ్ఞానానువాద పూర్వకముగ తురీయాత్మ బ్రహ్మ స్వరూపప్రతిపత్తి, "కింజ్యోతి రయం పురుషః" అను జనకుని ప్రశ్నకు "ఆత్మనైవాయం జ్యోతిషాఽఽస్తే" అని ఆత్మ స్వయంజ్యోతిష్ట్వప్రకరణము మోక్షబంధస్వభావవివేచనము, మోక్షసాధనోపదేశము, నిరుపాధికబ్రహ్మవిద్యచే మోక్షము, సోపాధిక బ్రహ్మవిద్యచే అభ్యుదయము వర్ణింపబడినవి. మఱియు సంన్యాసము జ్ఞానాంగము అను విషయము ప్రతిపాదింపబడినది.

పంచమాధ్యాయమున "ద్వైతాద్వైతాత్మకంబ్రహ్మ" అను పక్షమును నిరాకరించి "అద్వైతం(ఏకమేవాద్వితీయమ్)బ్రహ్మైవ పరమార్థసత్యం"అని నిరూపింపబడినది. మఱియు దమము, దానము, దయ అను మూడు గుణములు సకల బ్రహ్మోపాసనకు అంగములు అని చెప్పబడినవి.

షష్ఠాధ్యాయమున జ్యేష్ఠత్వ శ్రేష్ఠత్వగుణవిశిష్ట ప్రాణోపాసనము ప్రవాహణ పంచ ప్రశ్నోత్తరములు, పంచాగ్నివిద్య, అర్చిరాదిదేవయానము, పితృయానము (దక్షిణమార్గము), వైదిక కర్మోపాసనలు రెండును లేనివారికి "జాయస్వ మ్రియస్వ ఇతి" అను తృతీయస్థానము, జీవులకు గతిత్రయము వివరింపబడినది.

భావప్రకాశికయందు ప్రతి అధ్యాయాంతమున అధ్యాయార్థసారసంగ్రహ మీయబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భావప్రకాశికావతరణము

భాగ్యనగరము(హైదరాబాదు)అశోకనగర్ నందున్న శ్రీ సత్యనారాయణస్వామివారి దేవస్థానములో శ్రీరామకృష్ణాశ్రమము ఆధ్వర్యమున గత మూడు సంవత్సరముల నుండి ప్రతిదినము ప్రాతఃకాలమున నేను ప్రస్థానత్రయ భాష్యప్రవచనము చేయు చున్నాను. బృహదారణ్యక భాష్యప్రవచనము చేయు సమయమున శ్రోతలలో నొకరు శ్రీ పమిడిముక్కల నారాయణరావు (రిటైర్డ్ ఇంజనీరు) గారి హృదయములో బృహదారణ్యక శంకరభాష్యమునకు ఆంధ్రానువాదము జరిగిన బాగుండును అని సంకల్పము కలిగినది. పలువురు శ్రోతలు వారి సంకల్పమును బలపరచినారు. నన్ను అనువాదము చేయ గోరినారు. నేను మొదటినుంచి అధ్యయన అధ్యాపన ప్రవృత్తి గలవాడను దక్క గ్రంథలేఖన ప్రవృత్తి గలవాడను కాను. అందువలన కొంత కాలము గడపినాను. శ్రీనారాయణరావుగారు తగిన సమయము చూచి నేను లేఖనము నకు పూనుకొనెదను, మీరు పాఠము చెప్పినటుల చెప్పిన చాలును అని నన్ను ఒప్పించిరి. ప్రభవనామ సంవత్సర (1987) విజయదశమినాడు బృహదారణ్యక శఙ్కరభాష్యాంధ్రానువాదమును శ్రీసత్యనారాయణస్వామివారి దేవస్థానములో నాచేత ప్రారంభింపజేసిరి. శ్రీసత్యనారాయణస్వామివారి కృపచే బృహదారణ్యకోపనిషత్ - శఙ్కరభాష్యమ్ - భావప్రకాశిక అను ఆంధ్రానువాదము ఆఱు అధ్యాయములు పూర్తి అయినది.

తరువాత ఈ గ్రంథముద్రణ జరిగిన, అధ్యాత్మవిద్యయందు ఆసక్తిగల బహు జనులకు ఉపయోగపడును అను అభిప్రాయము వచ్చినది. కాని, ముద్రణ భూరివిత్త సాధ్యము. నేను ధనవంతుడను కాను. ధనికులను ఆశ్రయించి కార్యమును సాధించు కొనగల నేర్పు లేదు. కనుక, ఉదాసీనతలో నుంటిని. శ్రీ నారాయణరావుగారి హృదయములో ఈ గ్రంథముద్రణ విషయము మెదలుచునే యున్నది. వారు ఆలోచించి తక్కిన పలువురు శ్రోతలతో సమాలోచన చేసిరి. ముఖ్యముగా శ్రీ కె. వెంకటేశ్వరరావుగారు, మఱియు శ్రీ కె. వి. పూర్ణానందశర్మగారు మఱియు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వదాన్యులగు గృహస్థులకు గ్రంథస్వభావమును వివరించి వారి సాహాయ్య సహకారములతో ముద్రణమునకై కొంత ధనమును స్వహస్త పరహస్తములతో సేకరించిరి. ముద్రణ ఎచట జరిగిన బాగుండును అని విచారించి తెనాలిలో ముద్రణమునకు నిశ్చయించిరి. అంతియగాక ఆధ్యాత్మిక గ్రంథముద్రణకై తిరుపతి తిరుమల శ్రీ వేఙ్కటేశ్వరస్వామివారి దేవస్థానమువారు సాహాయ్యము చేయుదురు అని తెలిసికొని మహోన్నతవ్యక్తులను కలిసికొని సంభాషించిరి; విధివిధానము కనుగొని నాచేత తిరుపతి తిరుమల దేవస్థానము అధికారవర్గము వారికి బృహదారణ్యకోపనిషత్ శఙ్కరభాష్యమ్ - ఆంధ్రానువాద ముద్రణమునకై ధనసాహాయ్యము కొఱకు అభ్యర్థనాపత్రమును పంపింపజేసిరి. శ్రీ వేఙ్కటేశ్వరస్వామివారి కృపచే తిరుపతి తిరుమల దేవస్థానమువారు ఆర్థిక సాహాయ్యము చేయుటకు ఆమోదము నొసగిరి. ఇది సంతోషకరము.

ఈ విధముగా శ్రీ నారాయణరావుగారు గ్రంథలేఖన మొనర్చుటయే గాక, వ్యయప్రయాసలనోర్చి మిత్రులను సంప్రతించుచు ముద్రణవిషయమున ఆర్థికసంపత్తి చేకూర్చుటయందు అత్యన్త శ్రద్ధ వహించి కార్యభారమును స్వీకరించినారు. వారికి పరమేశ్వరుడు చిరాయురారోగ్యైశ్వర్యములను బ్రహ్మతత్త్వావగతిచే పరమ శాన్తి సౌఖ్యములను ప్రసాదించుగాక.

ముద్రణ తెనాలిలో జరుగవలయును అని నిశ్చయమైనది. కాని, ముద్రణాను కూలముగా మాతృక సమాయత్తము కాలేదు. ముద్రాపకులను అన్వేషింపవలసి వచ్చినది. ముద్రణవిధానముతో నాకు పరిచయము లేదు. మఱియు గ్రంథమా పెద్దది. శోధన, శీర్షికావిభాగము, సూచికలు మొదలగునవి సిద్ధము చేయుట బహుశ్రమతో కూడిన పని. అచ్చగునది ఒకచోట; నేనుండునది మఱియొకచోట; ఈ కార్యభారమును ఎవరికి అప్పగించుటయా యని సమాలోచన చేయసాగితిమి. వేదశాస్త్రసంప్రదాయ విదులు శ్రీ జపస్వామి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు దైవయోగమున స్మృతిపథమునకు వచ్చిరి. శ్రీశాస్త్రిగారు వ్యాకరణ వేదాన్తశాస్త్ర పారగులు, అస్మద్గురుతుల్యులగు బ్రహ్మశ్రీ జపస్వామి వేఙ్కటేశ్వరశాస్త్రిగారి జ్యేష్ఠపుత్రులు. చిన్ననాటనే వేదాధ్యయనముతోపాటు తమ తండ్రిగారి దగ్గర వ్యాకరణశాస్త్రాధ్యయనము చేసినారు. తరువాత హిందీభాషయందు "సాహిత్యరత్న" పట్టము నొందిరి. నేను తెనాలిలో ఓరియంటల్ సంస్కృత కళాశాలాధ్యక్షులుగా పనిచేయుచున్న కాలములో 1960

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంవత్సరమునుండి భాగ్యనగరము వచ్చునంతవరకు పెక్కు సంవత్సరములు శ్రీ గోవర్ధనస్వామివారి దేవస్థానములో ప్రస్థానత్రయ భాష్యప్రవచనము చేయు చుండెడివాడను.ఆ రోజులలో అన్యశ్రోతలతోపాటు ప్రధానముగా శ్రీ హరి సాంబశివ శాస్త్రి, మఱియు శ్రీ జనస్వామి సుబ్రహ్మణ్యశాస్త్రిగారలు నాయొద్ద ప్రస్థానత్రయభాష్యాధ్యయనము చేసియున్నారు. తరువాత శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రిగారు శ్రీ కాంచీ కామకోటిపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ శ్రీ చరణుల యనుగ్రహమునకు పాత్రులై శ్రీచరణుల యాదేశానుసారము "భారతీనిరుక్తి" (వేద స్వరూప దర్శనము) యను బృహద్గ్రంథమును హిందీభాషలోనికి ప్రతిభాస్ఫోరకముగను, ఆశ్చర్యకరముగను, అనువదించినారు.సంతత ఉపనిషత్పురాణేతిహాస పరిశీలనా తత్పరులు, గుణగ్రహణపారీణులు, విశేషముగా నాయందు గౌరవభావము కలవారు. కావున ఈ బృహదారణ్యక శంకరభాష్యాంధ్రానువాదము మాతృకను తీర్చిదిద్దుట యందును, ముద్రణవిధానము నందును, శోధనవిధియందును బాధ్యత వహించి అధిక శ్రమకోర్చి సర్వాఙ్గసున్దరముగా గ్రంథము రూపొందుటకు పూనుకొనిరి. వారి సాహాయ్యసమ్పత్తియే లేనిచో ఈ గ్రంథము ఇట్లు రూపుదిద్దుకొని యుండెడిది కాదు. అధ్యాత్మవిద్యయందు వారికి గల గాఢానురక్తి,సహృదయత, ఆత్మగుణసంపద కడుంగడు శ్లాఘనీయములు. కేవల భక్తిభావముతో ఏతద్గ్రంథప్రకాశమునకై సంతోషముతో సేవ నందించిన శ్రీ జనస్వామి సుబ్రహ్మణ్యశాస్త్రిగారికి పరమేశ్వరుడు సమ్పూర్ణాయురారోగ్యైశ్వర్యములను, శాన్తి సౌఖ్యములను బ్రహ్మానన్దానుభూతిని ప్రసాదించి సర్వదా రక్షించుగాక.

మఱియొక విషయము - శ్రీ జనస్వామి సుబ్రహ్మణ్యశాస్త్రిగారికి చేదోడు వాదోడుగా ముద్రణాలయ కార్యభారమున సహకారము నందిందిన వ్యక్తి చిరంజీవి పద్మిష్టప్ప శ్రీ కంభంపాటి వెంకటసత్యనారాయణశర్మ. ఇతడు బుద్ధిమంతుడు, దైవ భక్తి, గురుభక్తి కలవాడు, వినీతుడు. నేను కోరినంతనే శ్రమ యనుకొనక ముద్రణాలయమునకు అనేక పర్యాయములు వెళ్ళి అచట పని చూచుచు శీఘ్రముగా గ్రంథ ముద్రణ జరుగుటకు సహాయపడినవాడు. సత్కార్యాచరణతత్పరుడు. భగవంతుడు శ్రీ కంభంపాటి వెంకట సత్యనారాయణ శర్మను ఇతోధిక భోగభాగ్యములతో చిరాయురారోగ్యైశ్వర్యములతో విలసిల్లునట్లు అనుగ్రహించుగాక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృతజ్ఞతానివేదనము

శ్రీ వేంకటేశ్వరస్వామివారి అనుగ్రహముచే పాఠకుల కరకమలములయందు విరాజిల్లుచున్న ఈ భావప్రకాశికకు ఆంధ్రదేశమునందలి విద్వన్మూర్ధన్యులైన మహానుభావులు తమ అమోఘ ఆశీర్వచనములను, తమ అమూల్య అభిప్రాయముల నొసగి నన్ను ధన్యుని చేసినారు.

నృసింహోపాసకులు, కాంచీ కామకోటి పీఠాధీశ్వర శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేన్ద్రసరస్వతీ శ్రీచరణుల కృపానుగ్రహపాత్రులు, గురువర్యులు బ్రహ్మశ్రీ ఉప్పులూరి పున్నయ్యశాస్త్రిగారు మహావాత్సల్యముతో శుభాశీస్సుల నందించిరి. వారికి నా హృదయపూర్వక నమోవాకములు.

న్యాయవేదాన్త వ్యాకరణశాస్త్ర నిష్ణాతులు, ఋగ్వేద స్వాధ్యాయసంపన్నులు, పూజ్యపాద బ్రహ్మశ్రీ వేమూరి రామబ్రహ్మశాస్త్రులవారి ముఖ్యశిష్యులు కుశాగ్రధిషణులు, రాష్ట్రపతి బహుమతి గ్రహీతలు, ప్రేమతో సుహృదాశాసనము నొసగిన బ్రహ్మశ్రీ గోడా సుబ్రహ్మణ్యశాస్త్రిగారికి అనన్య మైత్రీభావముతో నమస్కృతులు.

యావద్భారత వేదశాస్త్ర విద్వత్సభాసమ్మానితులు, సాఙ్గస్వాధ్యాయభాస్కర, మీమాంసా విద్యాప్రవీణ బ్రహ్మశ్రీ సన్నిధానం లక్ష్మీనారాయణమూర్తిగారు ఆశీఃపురస్సరముగా తమ అమూల్యాభిప్రాయము నొసగియున్నారు. ఆ బ్రహ్మణ్యమూర్తికి కృతజ్ఞతాపూర్వక నమస్సుమాంజలులు.

మహామహోపాధ్యాయ,విద్యావాచస్పతి, శాస్త్రచూడామణి, రాష్ట్రపతి బహుమతి గ్రహీత, డా॥ బి. ఆర్. శాస్త్రిగారు (సంస్కృతవిభాగము, ఉస్మానియా విశ్వవిద్యాలయము) సాదరముగా నా యీ గ్రంథమును "ప్రస్తుతి" చే నలంకరింప జేసినారు. వారికి నా కృతజ్ఞతాభినందనములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మిత్రులు, విద్వాన్, శిరోమణి, రిటైర్డ్ ఆలిండియారేడియోప్రోగ్రాం ఆఫీసర్ బ్రహ్మశ్రీ కేశవపంతుల నరసింహశాస్త్రిగారు ఈ గ్రంథమునకు ప్రతిభాస్ఫోరకముగా "వైదుషీప్రశంస"ను అందజేసియున్నారు. వారు చేసిన ఈ వైదుషీప్రశంసద్వారా గురువర్యులు శ్రీమాన్ కవితార్కికసింహ గోవిందాచార్యగురుపాదుల ప్రతిభావైదుష్య వాత్సల్యములను భక్తిశ్రద్ధాపురస్సరముగా ఆవిష్కరింపజేసినారు. ఈ సమయమున గురుపాదసరోజములను సంస్మరించు భాగ్యము కలుగజేసిన మిత్రులకు హార్దికమైన అభినందనలు.

ఈ గ్రంథమును ఇంత నయనాభిరామముగా ముద్రించి, ఈ గ్రంథప్రశస్తికి తోడ్పడిన మెట్రో ప్రింటర్స్, తెనాలి. యజమానులు శ్రీ టి. పూర్ణచంద్రరావుగారికి, వారి చిరంజీవులకు, విజయశ్రీ ప్రింటర్స్, తెనాలి. యజమానులు శ్రీ ఏ. విజయ్‌గారికి, వారి కార్యకర్తలకు ఆశీఃపూర్వకముగా శుభాభినందనలు.

ఇట్లు

సుధీవిధేయుడు,

సూరి రామకోటిశాస్త్రి

హైద్రాబాదు

శుక్ల కార్తీక శుద్ధ ఏకాదశి,

9-11-89.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ లక్ష్మీనృసింహ స్వామినే నమః

శుభాశీర్వచనాని

బ్రహ్మశ్రీ ఉప్పులూరి పున్నయ్య శాస్త్రీ

పాతపట్టాభిపురమ్, గర్తపురీ (గుంటూరు).

స్వస్తి శ్రీ సూరి రామకోటిశాస్త్రిణే దీర్ఘాయుష్మతే బృహదారణ్యకోపనిషదః శఙ్కరభాష్యస్యాన్ధ్రానువాదసందర్భే మమ పరిపూర్ణాశిషః సముల్లసంతు.

పరమేశ్వరానుగ్రహా దవిచ్ఛిన్న గురుశిష్యపరంపరాసమనుప్రాప్తా ఏషా బ్రహ్మవిద్యా మహాత్మనా భగీరథేన దివః సురనదీవ భూలోకం పూజ్య శ్రీ సున్దరశాస్త్రి మహోదయేభ్యః మైసూరుసంస్థాన విద్వన్మణిభ్యః బ్రహ్మ శ్రీ గురువర్య డెందుకూరీ త్యుపాహ్వ నరసింహశాస్త్రి పూజ్యపాదైః ఆన్ధ్రదేశమానీతా చకాస్తి. తర్కవ్యాకరణ మీమాంసా శాస్త్రపారంగతా బహవః మహావిద్వాంసః పూజ్య శ్రీ డెందుకూరి నరసింహశాస్త్రిచరణానాం సవిధే వేదాన్తశాస్త్ర మధీతవన్తః భారతే దేశే విశేషతః ఆన్ధ్రదేశే శిష్యప్రశిష్యేషు ఏనాం బ్రహ్మవిద్యాం వ్యతానిషుః. తేషామేవ గురువర్యాణాం పూజ్యశ్రీ డెందుకూరి నరసింహశాస్త్రిణాం నికటే షడధిక సంవత్సరకాలం శుశ్రూషాపరాయణేన మయా ఏషా బ్రహ్మవిద్యా సమధిగతా.

యదా అహం తెనాలిపురే కంచిత్కాలం న్యవసం తదా తెనాలిపురే సంస్కృతకళాలాయా ముపాధ్యాయపదం నిర్వహన్నేవ అయం సుధీః మత్సవిధే ప్రస్థానత్రయం, పంచపాదికావివరణం చ అధీతవాన్; తతః బ్రహ్మశ్రీ మండలీక వేంకటశాస్త్రిణాం సవిధే అద్వైతసిద్ధిం చ మత్స్యపుర్యామ్. బహువారం చ అయం ప్రస్థానత్రయప్రవచనం కృతవాన్. తద్బలేన, ఈశ్వరానుగ్రహేణ చ సాంప్రత మస్మిన్ విశుద్ధా జ్ఞానదీప్తిః సందృశ్యతే. అనేన చ ప్రణీతః అయం గ్రంథః ఔపనిషద మాత్మజ్ఞానం తత్త్వజిజ్ఞాసుభ్యః ప్రసాద్య ప్రచయం గచ్ఛతాత్ ఇతి ఆశాస్మహే.

శుభం భూయాత్

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

20-10-89 (సం) ఉప్పులూరి పున్నయ్యాశాస్త్రీ

గుంటూరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుహృదాశాసనము

బ్రహ్మశ్రీ గోడా సుబ్రహ్మణ్యశాస్త్రి గారు

తర్క వ్యాకరణ వేదాన్తశాస్త్ర మహోపాధ్యాయులు,

శ్రీ రాష్ట్రపతి బహుమతిగ్రహీతలు,

మంత్రాలయము, కర్నూలు జిల్లా,

ఆంధ్రప్రదేశ్.

బ్రహ్మశ్రీసంపన్నులగు శ్రీ సూరి రామకోటిశాస్త్రిగారు మహాపండితులు. వీరికి నేను శ్రీ మార్కణ్డేయ వేదశాస్త్రపాఠశాల, అగిరిపల్లి యందు న్యాయశాస్త్రమున సహాధ్యాయుడను. ఆ సమయమున, వారు వ్యాకరణశాస్త్రమును శ్రీమాన్ గౌడవర్తి యతిరాజ సంపత్కుమారాచార్యస్వామివారి వద్ద అధ్యయనము చేయుచుండెడివారు. శ్రీ ఆచార్యులవారు వీరి బుద్ధితీక్ష్ణతను గుర్తెరెంగి, మనోరమాశబ్దరత్న సహితముగ, చిత్రప్రభ దానికి శ్రీ తాతా సుబ్బారాయశాస్త్రి గారి టిప్పణి, వీనిలో నున్న విషయముల నన్నింటిని జేర్చి పాఠము చెప్పెడివారు.

పూజ్యపాదులు బ్రహ్మశ్రీ వేమూరి రామబ్రహ్మశాస్త్రులవారి వద్ద నాతోపాటు తర్కశాస్త్రములో వాదగ్రంథములను అధ్యయనము చేసెడివారు. శ్రీ శాస్త్రిగారు రెండు శాస్త్రములను గ్రహించి ధారణ చేయు సామర్థ్యము కలవారు. తెనాలిలో నుండగ ప్రస్థానత్రయ భాష్యమును ఇతర ప్రకరణగ్రంథములను ప్రవచనము చేయుచుండెడివారు. నేను తెనాలిలోనుండగా వీరి సూత్రభాష్య ప్రవచనమును విని సుబోధముగ సంస్కృతజ్ఞానము లేనివానికి గూడ మనస్సునకు హత్తుకొనునట్లు చెప్పు చుండుటను జూచి ఆశ్చర్యభరితుడ నగుచుండెడివాడను. తెనాలి సంస్కృతకళాశాలలో అనేక విద్యార్థులకు పాఠ్యవిషయములను బోధించుటకు అలవాటు పడినందున వారి బోధనాశక్తి విలక్షణముగా భాసిసిల్లినది. ప్రస్థానత్రయమును బహుపర్యాయములు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రవచనముచేయుటచే భాష్యప్రతిపాదితమగు విషయమంతయు కరతలామలకముగ వీరికి కనులకు గట్టినట్లు కనిపించును.

మా శాస్త్రిగారు బృహదారణ్యక శంకరభాష్యమునకు అన్యూనాతిరిక్తములగు పదములతో భాష్యార్థమును ఏమాత్రమును విడువక లలితలలితముగ ఆంధ్రమున అనువదించుట మనోహరము. ఆవశ్యకములగు స్థలములయందు ఆనందగిరీయము లోని యర్థమును గూడ చేర్చి యనువదించి యున్నారు. కొన్ని ఉదాహరణములను జూచిన, శ్రీ శాస్త్రిగారి ప్రజ్ఞాపాటవము పాఠకులకు అవగతమగును.

ప్రథమాధ్యాయ ద్వితీయ బ్రాహ్మణ ప్రథమ ఖండికయందు సత్కార్యవాద వ్యవస్థాపన భాష్యమున కనువాదము భాష్యములోని విషయములను దేనిని వదలక అచ్చటచ్చట వ్యాఖ్యానములోని అనుమానప్రయోగములతో అనుగతముగ బాగుగ బుద్ధ్యారూఢమగునట్లు చేయబడినది. అది కష్టసాధ్యమైన విషయము. దీనిని శాస్త్రిగారు చక్కగా వివరించి యున్నారు.

ఇటులనే, మూడవ బ్రాహ్మణము క్రియాపరములు కాని సిద్ధబ్రహ్మబోధక వాక్యములకు ప్రామాణ్యమును స్థాపించు భాష్యభాగమును గూడ హృదయావర్జకముగ అభివ్యక్తము చేయుట స్తవనీయము. ఈ స్థలమున భాష్యార్థము సుబోధకముగ అనువదించుట జరిగినది యనుట అతిశయోక్తిగాదు.

"అద్వేష్టాఽపి కశ్చిత్ భ్రాతృవ్యో భవతి" అను భాష్యానువాదమును చూచి నపుడు శ్రీశాస్త్రిగారి ప్రతిభావైదుష్యములు పాఠకుల హృదయములను ఆనందోల్లసితము చేయుననుట నిర్వివాదము. వివరణము ప్రతిభాసమున్మిషితముగ నున్నదని చెప్పుట యందే నా తాత్పర్యము. "యదాగ్నేయః" ఇత్యాదిగ ఆనందగిరీయములోని విషయమును గూడ చక్కగ వివరింపబడినది.

"స ఏష ఇహ ప్రవిష్టః" అను శ్రుతుల భాష్యానువాదము శంకరహృదయావిష్కారకముగ సాగినది. మఱియు భర్తృప్రపంచకారుల వ్యాఖ్యానమునకు, భగవత్పాద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాష్యమునకు గల భేదమును వివరించుటలో శ్రీశాస్త్రిగారి లేఖిని పరవళ్లుత్రొక్కినది. వానియందలి ఔచిత్యము సమీచీనముగా వివరింపబడినది.

ఈ ప్రకరణముననే శృంగగ్రాహికయా ఆత్మస్వరూపము నిరూపింప బడ లేదను ప్రశ్నకు మనస్సు కవగతమగు రీతిగ విశదవివరణము చేసి సమాధానము చెప్పియున్నారు శాస్త్రిగారు.

ఆర్తభాగప్రశ్నప్రారంభమున "కేచిత్తు సర్వమేవ నివృత్తికారణం మన్యన్తే" అను భాష్యవాక్యమునకు తత్రత్య ఆనందగిరి వ్యాఖ్యను చక్కగ వివరించి యున్నారు. దిక్ప్రదర్శనముగ కొన్ని స్థలములను చూపెట్టితిని. ఆమూలచూడము ఈ భావప్రకాశిక చక్కగా, విద్వజ్జనామోదయోగ్యముగ నున్నది.

తర్కగ్రంథములకు, వేదాన్త గ్రంథములకు అన్నింటికి హిందీ అనువాద ములు చేయుచున్నారు. అవి అచ్చగుచున్నవి. వానిలో మనకెచ్చట సందేహము కలుగుచున్నదో, అచ్చట నేమియు నుండదు. అట్లున్నను, వానికి ప్రోత్సాహ మున్నది. ఆంధ్రానువాదమునకు తాదృశ ప్రోత్సాహ మావశ్యకము. అట్టి ప్రోత్సాహము లభించి శ్రీశాస్త్రిగారు మిగిలిన ఉపనిషద్భాష్యములకు, సూత్రభాష్యమునకు, వార్తిక గ్రంథము లకు, ప్రకరణగ్రంథములకు అనువాదములను రచించి ప్రకాశితముచేసినచో ఆధ్యాత్మిక జిజ్ఞాస గల ఆంధ్రులకు మహోపకృతి నొనర్చిన వారగుదురు. అట్టి అనువాదములు సంస్కృతభాషాపరిజ్ఞానము లేని జిజ్ఞాసువులకు ఎంతయో ఉపయోగపడును. కాన శ్రీ శాస్త్రిగారు ఇట్లే మిగిలిన ఉపనిషద్భాష్యములను శ్రీ శంకర భగవత్పాదులవారి యితర గ్రంథములను గూడ అనువదించ గలరని నా యాశంసనము.

ఇట్లు

మంత్రాలయము, (సం) గోడా సుబ్రహ్మణ్యశాస్త్రి
25-10-89.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఓమ్

శ్రీ సద్గురుశ్శరణమ్

భావప్రకాశికాసుషమా

సాఙ్గ స్వాధ్యాయ భాస్కర
మీమాంసా విద్యాప్రవీణ
బ్రహ్మశ్రీ సన్నిధానం లక్ష్మీనారాయణ మూర్తి

బ్రహ్మశ్రీవిరాజమానైః పండితప్రవరైః సూరి రామకోటిశాస్త్రిభి ర్విరచ్య ప్రకాశ్యమానం బృహదారణ్యకోపనిషచ్ఛాంకరభాష్యాన్ధ్రానువాద మద్రాక్షమ్.

శ్రీ శాస్త్రివర్యాః నిసర్గత ఏవ కుశాగ్రధిషణాః న కేవలం వేదాన్తే, అపితు న్యాయ వ్యాకరణ మీమాంసాఽలంకార శాస్త్రేష్వపి తలస్పృశినీం ప్రజ్ఞాం ధారయన్తి. విద్యావైశద్యేన సాకం శమదమాది సద్గుణసంపత్తి రేషాం సహజభూషాయితా సముల్లసతి. అథ చ సద్గురుభ్య స్సమధిగతాం బ్రహ్మవిద్యాం భగవత్పాదీయ భాష్యప్రవచనముఖేన జిజ్ఞాసూ నన్తేవాసిన స్సముపదిశన్తః విశుద్ధం జీవనం నిర్వహన్తి. నూనం ధన్యతమా శ్శాస్త్రిమహాశయాః, విదుషా మాదర్శభూతా స్తేత్యత్ర న కాచి దతిశయోక్తిః.

తత్తాదృశానాం మహానుభావానాం కృతి మధికృత్య యది యత్కించి ద్విలిఖ్యేత, తత్ భగవతే భాస్కరాయ నీరాజనోపచార ఇవ కేవలం భక్తిభావ సమున్మీలనాయైవ భవతి, నతు గుణాధానాయ, గుణావిష్కరణాయ వా.

ఔపనిషదం తత్త్వం బుభుత్సుభిః అకృత సంస్కృత వాఙ్మయపరిశ్రమైః ఆన్ధ్రమహాజనైః బహుభిః బహోః కాలాత్ ఆశాస్యమానః అయ మనువాదః అస్మనాప్తసుహృద్వరాణాం శ్రీ శాస్త్రిమహోదయానా మపూర్వయా సుసంపన్నయా చ భావనయా స్వరూప మాస్థాయ లోకోపకారాయ సన్నహ్యతీత్యేతత్ మామమన్దమానన్ద మనుభావయతి.

యద్యపి శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యాణాం భాష్యాణి ప్రసన్నగంభీరాణీతి ప్రథా లోకే జాగర్తి, సాంప్రదాయికీతి కేచిన్మన్యంతే, యతః తత్ర తత్ర విశిష్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రౌఢ గంభీరాఽపి భాష్యశైలీ సముపలభ్యతే, తత్ర బృహదారణ్యకభాష్యం భాష్యాన్తరాణ్యతిశేతే. తత్రత్యా శైలీ క్వచిత్ క్వచిత్ -కిమయం పూర్వపక్షిణా మభిప్రాయః అథవా, సిద్ధాంతినాం, ఆహోస్వి దేకదేశినాం ఇత్యేవం సహసా విభ్రమం జనయన్తి నైసర్గికీం అధ్యయనగతిం కదాచిత్ కించిత్ ప్రతిబధ్నీయాత్, పూర్వాపర పర్యవేక్షణాయ, వ్యాఖ్యానావలోకనాయ వా మనః ప్రేరయేదితి నైతత్ పరోక్షం ప్రేక్షావతామ్.

నిగూఢశాస్త్రార్థపరేషు తథావిధేష్వపి విషమ స్థలేషు అవిపర్యస్తా నిరర్గళం ప్రసరన్తీ శాస్త్రివర్యాణాం ప్రజ్ఞా అన్యూనాతిరిక్తం యథాపదనువాదవిధిం నిరవహదితి సహృదయానాం హృదయమేవాత్ర సాక్షితాం ప్రతిపద్యతే.

అపి చాయమనువాదః - భాష్యస్య పదం పదం, వాక్యం వాక్యం వా సమాదాయ స్వభాషామయేన పదాన్తరేణ, వాక్యాన్తరేణ వా యోజయితుం సన్నహ్యతి, యేన అధ్యేతౄణాం అర్థగ్రహణే కించిదాలస్యం వైమనస్యం వా ప్రసజ్యేత, కింతు భావప్రధానాం కామపి మనోహరాం వృత్తి ముపలభ్య సరళసరసైః పదవాక్యవిన్యాసైః అతిగహన మప్యర్థం హస్తామలకమివ అభివ్యనక్తి. అత ఏవ అస్య "భావప్రకాశికా" సమాఖ్యాఽపి సర్వథా సాధీయసీతి విశ్వసిమః.

అపి చాయ మపరో విశేషః - యదస్మిన్ గ్రన్థే ప్రత్యధ్యాయం బ్రాహ్మణ క్రమేణ యథాభాష్య ముపనిషదర్థ స్సర్వోఽపి "అధ్యాయార్థసారసంగ్రహ" నామ్నా అతి సంక్షేప విస్తరాభ్యా మనాకులితయా మృదుమధురయా వాగ్ధారయా సంగృహీత శ్చకాస్తి; యేన అధ్యాయం కృత్స్న మప్యానుపూర్వ్యేణ అధ్యేతు మక్షమాః సుకుమారమతయోఽపి సారభూత మర్థ మనుసంధానాః కృతార్థా భవేయుః.

కింబహునా! అనేనానువాదేన అద్వైత వేదాన్తసిద్ధాన్తప్రణయినీ ఆన్ధ్రజనతా అత్యన్త ముపకృతా అధమర్ణీకృతా చ శాస్త్రిభి రిత్యత్ర నాస్తి సంశయలేశోఽపి.

ఆశాసే - భగవత్కృపయా చిరాయురారోగ్య సంపత్సమృద్ధాః శ్రీ శాస్త్రి మహోదయాః ఏవంవిధాన్ అన్యానపి అపూర్వాన్ గ్రన్థాన్ ప్రణీయ ఆన్ధ్రవాఙ్మయం అద్వైతవేదాన్తసిద్ధాన్త సుషమాసమున్మీలితం విధాస్యన్తీతి.

ఇత్థమ్

హైద్రాబాదు (సం) స. లక్ష్మీనారాయణమూర్తి
19-10-89.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఓమ్

ప్రస్తుతి

మహామహోపాధ్యాయ, విద్యావాచస్పతి, శాస్త్రచూడామణి
డా. బి. ఆర్. శాస్త్రి, M. A., Ph. D.
రాష్ట్రపతి బహుమతి గ్రహీత
సంస్కృత విభాగము, ఉస్మానియా విశ్వవిద్యాలయము
హైదరాబాద్.

విశ్వసాహిత్యములో ఉపనిషత్తులకున్న స్థానము అద్వితీయము. 'ఉపనిషత్' అను పదమునకు అర్థమును శంకరు లిట్లు వివరించిరి. 'ఉప, ని' - అను రెండు ఉపసర్గలు పూర్వమున గల 'షద్లృ విశరణ గత్యవసాదనేషు' అను ధాతువు నుండి 'ఉపనిషత్' అను శబ్దము నిష్పన్నమైనది. 'సద్' ధాతువునకు మూడర్థములు కలవు. విశరణము, గతి, అవసాదనము. ఉపనిషద్విద్య సంసారబీజ మగు అవిద్యను నశింపజేయును. అది జీవుని, బ్రహ్మ వద్దకు తీసికొనిపోవును. జన్మ జరా మరణాది అగు ఉపద్రవములను శిథిలపరచును. ఉపనిషత్తు పరమ ప్రయోజనము కూడ శంకరులు అచ్చటనే విశదీకరించిరి. ఆత్యంతికమగు సంసారనివృత్తి, బ్రహ్మప్రాప్తి ఇదియే ఉపనిషత్తు ప్రయోజనము. మానవుడు సాధింపవలసిన పరమ లక్ష్యము ఇంతకన్న వేరున్నదా ?

సమస్త దేశములయందును ఈ ఉపనిషత్తులు గౌరవపురస్సరముగా అధ్యయనము చేయబడుచున్నవి.

'షోపెన్‌హోవర్' అను జర్మన్ దార్శనికుడు ఉపనిషత్తుల యెడ తన ప్రపత్తిని ఇట్లు ఉద్ఘోషించెను. "From every sentence (of the Upanishads) deep, original and sublime thoughts arise. In the whole world there is no study, so beneficial and so elevating as that of the Upanishads. They are sooner or latter to become the faith of the people".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపనిషత్తులలో బృహదారణ్యకోపనిషత్తు మకుటము వంటిది. యజుర్వేద కాణ్వశాఖా వాజసనేయాంతర్గతమై నలుబదియేడు బ్రాహ్మణములు కల ఆరు అధ్యాయములలో విభక్తమైన బృహదారణ్యకము ఉపనిషత్తులన్నిటిలో పరిమాణ దృష్ట్యా పెద్దది. "అరణ్యే అనూచ్యమానత్వా దారణ్యకమ్, బృహత్వాత్ పరిమాణతో బృహదారణ్యకమ్". కేవలము పరిమాణము వల్లనే కాదు, అర్థతః కూడ ఈ ఉపనిషత్తు 'బృహత్తు'అని సురేశ్వరాచార్యుల మతము. "బృహత్త్వాత్ గ్రన్థతో ఽర్థాచ్చ బృహదారణ్యకం మతమ్". ఈ యుపనిషత్తులో నిర్గుణ నిష్క్రియ నిత్య శుద్ధ బుద్ధ ముక్త స్వరూప సచ్చిదానన్దమగు పరబ్రహ్మ యెట్టి శుద్ధస్ఫటిక స్పష్టతా కలితముగ ప్రతిపాదింపబడినదో, అట్లు మరి యే యుపనిషత్తునందును ప్రతిపాదింప బడలేదనుట అతిశయోక్తి కాదేమో! అందువలననే శంకరులకు ఈ యుపనిషత్తనిన విశేషాదరము. ప్రతిపక్షులు బృహదారణ్యకోపనిషత్తును చదువలేదు. అందువలననే ఇటులనుచున్నారని శంకరులు ఆ ప్రతిపక్షులను ఆక్షేపించిరి.

ఈ యుపనిషత్తునందలి ఆఖ్యాయికా సంవాద విద్యాదులలో యాజ్ఞవల్క్య గార్గీసంవాదము (3-6), యాజ్ఞవల్క్యమైత్రేయీ సంవాదము (4-5) ఉపనిషద్విద్యకే వన్నె చేకూర్చుచున్నవి. "ఆత్మా వా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యః మన్తవ్యః నిదిధ్యాసితవ్యః" (బృహ-4-5-6) ఈ వ్యాహారము మొత్తము వేదాన్తమీమాంసకే విషయవాక్యమైనది.

శాస్త్రగభీరిమ, వాదపటుత, సమ్యగ్జ్ఞానములతో విలసిల్లు శంకరుల పదవిన్యాస భూషిత రచనాశైలి బృహదారణ్యకభాష్యములో పరిపక్వతాప్రతిష్ఠితమైనట్లు కానవచ్చుచున్నది. బ్రహ్మసూత్రభాష్యము వలె బృహదారణ్యకభాష్యము గూడ శాస్త్రవిజ్ఞానమునకు ఖని; వివిధ వాదములకు సర్వస్వము. "తార్కిక చాట భట రాజాప్రవేశ్య మభయం దుర్గమ్" ఇత్యాది సొబగు నింపారిన పల్కులకు నెలవగు బృహదారణ్యకభాష్యము ఎంత భావనీయమో కదా!

బ్రహ్మశ్రీ సూరి రామకోటిశాస్త్రిగారు సూరిశిరోమణులు. పతంజలిమహాభాష్యమున నుడివిన 'చతుర్భిః ప్రకారైః విద్యోపయుక్తా భవతి; స్వాధ్యాయకాలే, ప్రవచన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాలే, వ్యవహారకాలే, ఆచరణకాలే'అను మాటలకు శ్రీ శాస్త్రిగారు నిదర్శనము, ఆదర్శము. ఇటీవల కొన్ని సంవత్సరములనుండి శ్రీ శాస్త్రిగారు శ్రీ సత్యనారాయణ స్వామివారి దేవాలయమున (అశోక్‌నగర్-హైదరాబాద్) ప్రస్థానత్రయభాష్యమును ప్రవచించుచున్నారు. శ్రీ శాస్త్రిగారికి ప్రస్థానత్రయభాష్యములు, శఙ్కరుని ఇతరము లగు కృతులు కరబదరసదృశములు. వారి యుపన్యాసములు వివిధశాస్త్రవిజ్ఞతకు, సుగమతకు ఇరవులు.

అట్టి విపశ్చిద్వరులు శఙ్కరాచార్యకృత బృహదారణ్యకోపనిషద్భాష్యమును భావప్రకాశికాఖ్యాంధ్రానువాదముతో సమలంకృతముగ జేయుట భూరి శ్లాఘనీయము.

ఉపనిషత్తు, శఙ్కరభాష్యము, భావప్రకాశిక-ఈ క్రమమున గ్రన్థము తీర్చి దిద్దబడినది. భావప్రకాశికలో విషయసులభగ్రాహ్యత కొఱకు ఎన్నియో శీర్షికలు విన్యస్తములైనవి. ఈ శీర్షికలు గ్రన్థావబోధకు పతాక లనవచ్చును. భాష్యమును అవగమింపజేయుటకు కావలసిన శాస్త్రవిషయములు గూడ భావప్రకాశికలో పొందు పఱుపబడినవి. అథస్సూచికలయందు గూడ ఆవశ్యకమగు విషయవిశదీకరణ మున్నది.

ఆంధ్రానువాదము తేటతెల్లముగ రూపొందినది.

ఈ గ్రంథము వేదాన్తజిజ్ఞాసువులకు ఎంతయును ఉపకరించునని విశ్వసించు చున్నాను.

ఇతి శమ్

భాగ్యనగరము
విజయదశమి
10-10-1989

బి. ఆర్. శాస్త్రి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వైదుష్రీప్రశంస

శ్లో॥ "శాస్త్రే ప్రతిష్ఠా సహజశ్చ బోధః
ప్రాగల్భ్య మభ్యస్తగుణా చ వాణీ।
కాలానురోధః ప్రతిభానవత్త్వం
ఏతే గుణాః కామదుఘాః క్రియాసు॥"

తర్క వ్యాకరణ వేదాంత సాహిత్యశాస్త్రనిష్ణాతులగు బ్ర॥ వే॥ శ్రీ సూరి రామకోటి శాస్త్రిగారు తాము రచించిన బృహదారణ్యకోపనిషచ్ఛాంకరభాష్యాంధ్రీకరణ మహాగ్రంథమునకు పరిచయవాక్యములు వ్రాయుమని నన్ను కోరుట అతర్కితోపనత మహాభాగ్యముగా భావించుచున్నాను.

ఈశ కేన కఠాదులగు ఉపనిషత్తులకు శ్రీ జగద్గురు శంకరాచార్యపాదు లనుగ్రహించిన భాష్యములకు తెలుగులోను, ఆంగ్లమునందును తాత్పర్యమాత్ర రచనలు గల గ్రంథము లనేకములు ఉపలభ్యమానము లగుచున్నవి. కాని, ఉపనిషద్రాజమని చెప్పదగిన బృహదారణ్యకోపనిషత్తునకు ఆచార్యపాదులు ప్రసాదించిన విశాల ప్రౌఢ భాష్యమునకు సమర్థమై, మూలానుసారియైన ఆంధ్రానువాదము ఇంత వరకు లేదని చెప్పుట సత్యదూరము కాదు. ఇట్టి భాషాంతరీకరణమును చేయ గల్గుటకు వేదాంతాది శాస్త్రముల యొక్క అధీతిబోధాచరణప్రచారణములు మిక్కిలి యవసరములు. ఆ యా శాస్త్రములు స్వయంకృషిచేత మాత్రమే అవగతములు కావు. అందుకే శ్రీనాథుడు "శాస్త్రమాచార్యసన్నిధిఁ జదువడేని" యని తృణీకరించినాడు.

శ్రీ సూరి రామకోటిశాస్త్రిగారి శాస్త్రపరిశ్రమ మెట్టిదో, ప్రతిభాసంపద యే రూపమైనదో, వారి ప్రసిద్ధ గురువర్యులెవరో నాకు తెలిసినంతవరకు వివరించినచో పాఠకు లానందపడుటతోపాటు శ్రీ రామకోటిశాస్త్రిగారును తమ గురువర్యుల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రశంస గ్రంథస్థమగుటకు సంతోషపడగలరని భావించుచు ఆ విషయములు తడవుచున్నాను. ఇది వారిని పొగడుట కాదు. అసత్యమును చెప్పుట దోషమైనట్లు, సత్యమును చెప్పకపోవుటయు దోషమే కదా!

బాల్యమునందే గ్రహణధారణపటుత్వము గల వీరు గురువర్యుల యభిమానమునకు పాత్రులై ఆరంభించిన ఆ యా శాస్త్రములలో ప్రప్రథమముగా పారంగతులైనది సాహిత్యశాస్త్రమునందే (అలంకారశాస్త్రమునందు). ఈ శాస్త్రమునందు వీరికి ముఖ్యోపాధ్యాయులై యుండిన శ్రీమాన్ కవితార్కికసింహ గోవిందాచార్యులవారు నెల్లూరు వేదసంస్కృత కళాశాలయందు అలంకారశాస్త్రోపాధ్యాయులుగా నుండి బహుకాలము శిష్యపరంపరను తీర్చిదిద్దిరి. గోవిందాచార్యులుగారు, జగత్ప్రసిద్ధులై, తిరుపతి సంస్కృతకళాశాల ప్రిన్స్‌పాల్‌గా నుండిన శ్రీమాన్ కపిస్థలం దేశికాచార్యులవారి వద్ద తర్కశాస్త్రమును, ఆ కళాశాలయందే ఉపాధ్యాయులై యుండిన బ్ర॥వే॥ వట్టిపల్లి నరకంఠీరవశాస్త్రిగారి వద్ద అలంకారశాస్త్రమును అభ్యసించినట్టివారు. శ్రీ నరకంఠీరవశాస్త్రిగారు కపిస్థలంవారి శిష్యులై, వారికి అభిమానపాత్రులై, ఒక సందర్భమున జరిగిన వేదాంతశాస్త్రచర్చలో గురువుగారైన కపిస్థలంవారినే నిరుత్తరులను చేయగలిగిన మహాప్రతిభాసంపన్నులు. (ఉత్తరాదిమఠమునకు ఆ రోజులలో అధిపతులై యుండిన మధ్వస్వాములవారు ద్వైతాద్వైతవిశిష్టాద్వైతమత వాక్యార్థసభను జరుపదలచి, శ్రీమాన్ కపిస్థలంవారిని విశిష్టాద్వైతవాదమును చేయుడనియు, తాము స్వయముగా ద్వైతపక్షమును వహింతు మనియు, మనకు దీటుగా వాదింపగల అద్వైతశాస్త్రపండితు లెవరున్నారనియు నడుగగా, శ్రీమాన్ దేశికాచార్యులవారు శ్రీ నరకంఠీరవశాస్త్రిగారిని సూచించిరని వినికిడి. స్వాములవారును శ్రీమాన్ దేశికాచార్యులవారును శ్రీ నరకంఠీరవశాస్త్రిగారిని గురుధిక్కారభయము లేక సప్రమాణముగా వాదింపవచ్చునని కోరగా ఈ శాస్త్రచర్చ జరిగినదట.) సభానంతరమున శ్రీమాన్ దేశికాచార్యులవారు విజయమును పొందిన నరకంఠీరవశాస్త్రిగారిని స్వయముగా సన్మానించిరట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విపశ్చిదపశ్చిములై కవికంఠీరవులైన నరకంఠీరవశాస్త్రిగారు నాటి కార్వేటి నగరసంస్థాన ఆస్థానపండితవంశమగు వట్టిపల్లి అన్వయమునకు మణికిరీటమువంటి వారు, శాస్త్రపాండిత్యముతో పాటు కవితాసరస్వతిని వశపరచుకొని శతఘంటా కవనము చేసినవారు. ఆశుప్రబంధముగా రచించిన 'జ్ఞానప్రసూనాంబాస్తోత్రము' నందు "కుంఠీకరోతు నరకంఠీరవస్య దురితమ్" అనియు, 'అభినవ వాసవదత్తా' కావ్యమున "అష్టాపదతులితాంగీ మష్టాదశవర్షదేశీయామ్" అనియు అన్న వారి శైలీ రమణీయత ఇప్పటికిని కొందఱి జిహ్వాగ్రములపై మెదలుచున్నది. వారి అద్వైత పాండిత్య మెట్టిదై యుండెనో ఈ క్రింది శ్లోకము తెలుపుచున్నది.

శ్లో॥ దుస్తర్క-ముఖసింధుర మస్తిష్క-తృప్తకేసరీ యశ్చ,
అద్వైతపక్షశాస్త్రవ వీథీకల్పాంతరుద్రకల్పశ్చ;
కవికులకంఠీరవ ఇతి విఖ్యాతః, పుణ్యాత్తవాగ్విభూతిశ్చ,
యః కిల నరకంఠీరవ నామాఽసామాన్యసూరిసమ్మాన్యః"

ఇట్టివారై యుండియు అలంకారపాథోధిని మథించి శిష్యులకు రసామృతమును ప్రసాదించినారు. ఆ నరకంఠీరవశాస్త్రిపాదుల యంతేవాసులైన గోవిందాచార్యుల వారు ఆ యమృతభాండమును నెల్లూరు కళాశాలకు దెచ్చి యచ్చటి శిష్యులకు సాహిత్యామృతము నాస్వాదింపజేసినారు. అట్లు ఆస్వాదించినవారిలో పరిపూర్ణముగా జుఱ్ఱి గఱ్ఱుమని త్రేన్చినవారు శ్రీరామకోటి శాస్త్రిగారు.

శ్రీమాన్ గోవిందాచార్యులవారు, ప్రతి సంవత్సరము వేసవి సెలవులలో తమ పూర్వుల నివాసస్థానమైన మంచాలకట్ట గ్రామమునకు వచ్చి రామాపురం జాగీరు (అగ్రహారము) లోను, తత్ప్రాంతములోను ఉండిన భూముల ప్రతిఫలమును దీసికొనుచు వెళ్ళుచుండేవారు. ఈ రామాపురం మహబూబ్‌నగరం జిల్లాలోని జటప్రోలు సంస్థానాధీశ్వరులైన రాజులు కవితార్కికవంశీయులగు పండితులకు దానము చేసిన అగ్రహారము. ఇది పెంట్లవెల్లి నుండి జటప్రోలుసంస్థాన రాజధానియై యుండిన కొల్లాపురపట్టణమునకు వెళ్ళు మార్గమధ్యమున ఉన్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గోవిందాచార్యులవారు వేదమునందును తర్క-వ్యాకరణ మీమాంసాది శాస్త్రము లందును ప్రజ్ఞ గలవారే యైనను, అలంకారశాస్త్రమునందు వారికి ప్రీతి మెండు, వ్యాకరణ ప్రక్రియావిశిష్టమైన శబ్దసాధుత్వము వారి జిహ్వాగ్రవర్తి. అత్యంతశిష్య వత్సలులైన ఆచార్యులవారు, అనధ్యయన దినములందును ఛాత్రులను తమ నివాస మునకు రప్పించుకొని చింతన (పునఃపాఠము) చేయించుచుండిరి. శ్రీరామకోటి శాస్త్రి గారియందు వారి శిష్యవాత్సల్యము పరాకాష్ఠ నొందినది. శిష్యచూడామణియైన రామకోటిశాస్త్రిగారు సాహిత్యవిద్యాప్రవీణ, ఫైనల్ పరీక్షను వ్రాసి కళాశాలను వదలి వెళ్లినతరువాత గూడ, మాకు పాఠమును చెప్పుచు ననేకపర్యాయములు "ఏమి రామకోటిరా! ఎంత ప్రతిభాశాలిరా! వాడు" అని యెడబాటు సమయమునందును ఆనందాశ్రువులను రాల్చుట చూచినాము.

ఇక, కళాశాల ప్రిన్సిపాల్ గారైన 'వ్యాకరణాచార్య' బ్ర॥ వే॥ గాజులపల్లి హనుమచ్ఛాస్త్రిగారి సన్నిధిలోను రామకోటి శాస్త్రిగారు ధ్వన్యాలోకాది గ్రంథములను జదివియుండుటచేత వారికిని వీరియందు అసాధారణమైన యాదరముండినది. దానికి తార్కాణముగా ఆ సంవత్సరపు విద్యార్థులలో నుత్తమోత్తముడైన వ్యక్తికి రాదగిన సువర్ణపతకమును వీరికిప్పించి, గ్రామాంతరమునందున్నను వీరికి బంపినారు. శ్రీ హనుమచ్ఛాస్త్రిగారు తమ జీవితసర్వస్వమునంతటిని కళాశాలకే అర్పించిన త్యాగైకధనులు. కళాశాలయే వారు, వారే కళాశాల. సంస్థావ్యవస్థాపనదక్షత వారిలో నపారముగా నుండినది. అప్పుడు విద్యార్థులుగా నుండిన నూటయెనుబదిమందికి (180) సంబంధించిన విద్యాభోజననివాసములను, ఆరోగ్యమును వాత్సల్యపూరిత హృదయులై పర్యవేక్షించుచుండిరి. అట్టి ప్రసిద్ధ గురుసన్నిధానములో రామకోటి శాస్త్రిగారి కళాశాలావిద్యాభ్యాసము సమాప్తమైనది.

బ్రహ్మానంద సబ్రహ్మచారియైన కావ్యరసమును గ్రోలిన వ్యక్తి బ్రహ్మానంద ప్రాప్తికై యత్నించుట మిక్కిలి సహజము. "రసో వై సః" అను శ్రుతివాక్య రహస్యమును సాకల్యముగా నవగతము చేసికొనదలచి కాబోలును, వేదాంతశాస్త్ర మును జదువదలచిరి. ప్రౌఢరచనావిశిష్టములైన శాంకరభాష్యములను, అద్వైతసిద్ధి మొదలగు గ్రంథములను సంపూర్ణముగా నర్థము చేసికొనుటకు తర్కశాస్త్రనిష్ణాత్త

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్వము కావలసియున్నది. ఇట్టి స్థితిలో సంస్కృతభాషాసౌధమునకు మూలస్తంభమై, బాల్యమునందే కొంత భాగము చక్కగా అభ్యసింపబడియుండిన వ్యాకరణ శాస్త్రమును వదలుట యెట్లు? కనుక, మరల విద్యార్థిదశ నవలంబించి, కొన్ని సంవత్సరములు శ్రమించి ఆ యా శాస్త్రప్రవచనములందు సుప్రసిద్ధులై యుండిన పండితప్రకాండుల వద్ద తర్క వ్యాకరణ వేదాంతశాస్త్రములను సమగ్రముగా నభ్యసించిరి.

వీరి వ్యాకరణ శాస్త్రాధ్యయనదేశికులు పూర్వఘట్టములో తెనాలి సంస్కృతకళాశాలా ప్రధానోపాధ్యాయులై యుండిన "వ్యాకరణాచార్య" బ్ర॥ వే॥ కంభంపాటి రామమూర్తిశాస్త్రిగారనియు, తుది ఘట్టమునందు "మహామహోపాధ్యాయ" బ్ర॥ వే॥ తాతా సుబ్బరాయశాస్త్రి (రాయుడుశాస్త్రి) గారికి ముఖ్యశిష్యులై, ఆగిరిపల్లి పాఠశాలలో వ్యాకరణశాస్త్రబోధకు ప్రధానులైయుండిన శ్రీమాన్ గొడపర్తి యతిరాజ సంపత్కుమారాచార్యస్వామి గారనియు వెల్లడించినచో, చాలు ననుకొందును.

ఇక తర్కశాస్త్రాధ్యయన ప్రసక్తిలో ఆగిరిపల్లి పాఠశాలయందే న్యాయశాస్త్రోపాధ్యాయులుగా నుండి యెందరికో శాస్త్రభిక్షను పెట్టి తర్కపండితపరంపరను ఆంధ్రదేశమున వ్యాపింపజేసిన బ్ర॥ వే॥ వేమూరి రామబ్రహ్మశాస్త్రిగారి సన్నిధిని చేరి శ్రద్ధాళువులై యభ్యసించి యుత్తీర్ణులైరని చెప్పినచో, నిక రామకోటిశాస్త్రిగారి న్యాయశాస్త్రపాండితిని గురించి చెప్పవలసినదేమున్నది!

ఇక, వారి ముఖ్యధ్యేయమై, నేటికిని వారితో నిత్యసంబంధము గలిగియున్న వేదాంతశాస్త్రపాండితీవైభవమును పొందుటకు మొదట తర్క వేదాంత శాస్త్రపారదృశ్వులై పాండితీడిండిమాయమానులగు బ్ర॥ వే॥ మండలీక వెంకటశాస్త్రిగారికిని, పిమ్మట పిఠాపురం దెందుకూరి లక్ష్మీనరసింహశాస్త్రిగారి అపరావతారమైన బ్ర॥ వే॥ ఉప్పులూరి పున్నయ్యశాస్త్రిగారికిని అంతేవాసులై యపార విజ్ఞానము నార్జించి బ్రహ్మజ్ఞులైరి. ఇది క్లుప్తముగా రామకోటిశాస్త్రిగారి వివిధ శాస్త్రాధ్యయనసంపద.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇట్లు ఉపాత్తశాస్త్రాధీతిబోధలు గల శాస్త్రిగారు ఆచరణ ప్రచారణములకు క్షేత్రమైన ఉపాధ్యాయత్వమును స్వీకరించి తెనాలి సంస్కృతకళాశాలాప్రధానోపాధ్యాయులై విరాజిల్లుచున్నకాలమునందు, వనపర్తిసంస్థానమున నొక విద్వత్సభ జరిగినది. కీ॥ శే॥ సురవరం ప్రతాపరెడ్డిగారి సూచన ననుసరించి ప్రస్తుతము విద్యమానులైయున్న రాజా రామేశ్వరరావుగారు అంతకుపూర్వముండిన సభానిర్వహణ పద్ధతిని మానివేసి, వివిధశాస్త్రములందు సంపూర్ణపాండిత్యము గల విద్వాంసులను మాత్రమే యాహ్వానించి వారు చేసిన శాస్త్రచర్చలలో నుత్తములైనవారికే నూటపదహారు రూపాయలను బహూకరించి, 'విద్వన్మణి' బిరుదము నొసగి ఆ పండితుడు రచించిన శాస్త్రీయ వ్యాసమును ముద్రించు నేర్పాటును చేసిరి. ఈ సభ గత వ్యయ సంవత్సర కార్తికమాస శుక్ల త్రయోదశి, చతుర్దశి, పూర్ణిమల రోజులలో జరిగినది (క్రీ. శ. 1947).

ఆ మహాసభలో మొదటిరోజున శ్రీ రామకోటి శాస్త్రి గారు సాహిత్యదర్శనముపై నుపన్యసించి, "కావ్యలక్షణము" జగన్నాథపండితుడు రసగంగాధరములో ప్రాచీనాలంకారిక లక్షణముపై చూపిన ఆరు దోషములకు సమాధానములు చెప్పి జగన్నాథలక్షణమును ఖండించి ప్రాచీన లక్షణమును స్థాపించుటయు, "ధ్వని" ఆనందవర్ధనాచార్యుని ధ్వనిలక్షణముపై పది దోషములను చూపి మహిమభట్టు తన వ్యక్తివివేకమున ధ్వనిని ఖండింపగా, ఆ పది దోషములకు సమాధానములు చెప్పి ధ్వనిని స్థాపించుటయు నను రెండు వ్యాసములను రచించి, సభకు సమర్పించిరి. ఆ వ్యాసములు వనపర్తిసంస్థానప్రభుత్వము ప్రకటించిన "శాస్త్రీయవిజ్ఞానము" అను గ్రంథమునందు ముద్రింపబడినవి. ఆ సమయమున నుండిన పండితమండలిలో, మహబూబునగరం జిల్లా అచ్చంపేట వాస్తవ్యులై కాశీనగరములో జగద్విఖ్యాతులైన శివకుమారపండితుని వద్ద వ్యాకరణశాస్త్రము నభ్యసించినవారును, ప్రస్తుతసభలో "స్ఫోటవాదము" పై నుపన్యసించినవారు నగు పండిత నరసింగయ్యశాస్త్రిగారును, కాలడి గ్రామవాస్తవ్యులై, మైసూరు సంస్థానాస్థాన విద్వాంసులుగా నుండిన మీమాంసా వేదాంత సాహిత్య వేదభాష్యపండితులు విద్వాన్, కే.పి. శంకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గారును, తర్క వేదాంతసాహిత్య జైనతర్క విద్వాంసులై 'దర్శనసార్వభౌమ' బిరుద విరాజమానులగు శిరోమణి టి. కే. వి. యన్. సుదర్శనాచార్యులుగారును (వీరిది గుంటూరుజిల్లా తక్కెళ్లపాడు గ్రామము), జగత్ప్రసిద్ధులైన తర్కవేదాంతపారీణ బులుసు అప్పన్నశాస్త్రిగారును, వనపర్తి సంస్థానాస్థానవిద్వన్మూర్ధన్యులగు శ్రీ మాన్ నంబాకం రాఘవాచార్యులుగారును, జటప్రోలు సంస్థానవిద్వాంసులై తర్కశాస్త్రము నందలి జాగదీశ గదాధరీయ గ్రంథములను సమగ్రముగా నభ్యసించిన బ్ర॥వే॥ వనం సీతారామశాస్త్రిగారును, వట్టెం గ్రామవాసులై హైదరాబాదు సీతారాంబాగ్ కళాశాల యందు వ్యాకరణశాస్త్రోపాధ్యాయులై యుండిన శ్రీ ఖండవెల్లి నరసింహశాస్త్రిగారు మొదలయిన మహామహులెందరో ఆసీనులై యుండగా సాహిత్యశాస్త్రము ఇతర శాస్త్రముల కెంతమాత్రమును దీసికట్టుకానిదే యను నభిప్రాయమును వెల్లడించి విజయమును సంపాదించిరి శ్రీ రామకోటిశాస్త్రిగారు.

ఎన్నింటిలోనో శాస్త్రసదస్సులలో పాల్గొనుచు, తెనాలినగరమున పెక్కు సంవత్సరములు గీతాభాష్య, సూత్రభాష్య, ఉపనిషద్భాష్యప్రవచనములు చేసి,వర్తమాన కాలమున భాగ్యనగరమునందలి అశోకనగర్ శ్రీ సత్యనారాయణస్వామివారి ఆలయ మున ఆ వేదాంతభాష్యములనే ప్రవచనము చేయుచున్న శ్రీ శాస్త్రిగారు బృహదారణ్య కోపనిషత్తుకు గల జగద్గురు శ్రీ శంకరభగవత్పాదుల భాష్యమునకు ఆంధ్రానువాదము చేయగల మహాసమర్థులని చెప్పుట కింతకన్న మించిన సాక్ష్యమేమి కావలయును ?

"వేదో ధర్మమూలమ్"అని గౌతమ ధర్మశాస్త్రమున నిబంధింపబడిన సూత్రము, మంత్రబ్రాహ్మణ ఉపనిషత్తుల (ఆరణ్యకముల) రూపమున ఆవిర్భవించిన వేదరాశియంతము ధర్మమునకు మూలకారణమని బోధించుచున్నది. ఆ ధర్మము విహితక్రియారూపమై సంస్కారరూపమైన అపూర్వముగామారి, జీవాత్మకు దేహాంతర దేశాంతర కాలాంతరముల యందు అభ్యుదయముగాను, విదేహముక్తి జీవన్ముక్తి రూపమైన నిశ్రేయసముగాను ఫలించు నన్న యర్థమును "అభ్యుదయ నిశ్శ్రేయస సాధనం ధర్మః"అను సూత్రము ద్వారా కణాదమహర్షి వ్యక్తపరచినాడు. కాగా,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వర్గమోక్షసాధలముల కెంటిని విపులముగా చర్చించి నిర్దేశించుచున్న బృహదారణ్య కోపనిషత్తునందలి కర్మకాండభాగప్రసక్తిని మొదటి భాష్యమునందు వివరించి, హిరణ్యగర్భబ్రహ్మలోకము సైతము భోగభూమియై సంసారదశలోనిదే యగుట జేసి అచ్చటి కేగినవారు గూడ బ్రహ్మవిద్యను బడయుటకై వేదాంతవిచారము చేయవలసియే యుండునని తరువాత జ్ఞానకాండను నిర్దేశించుచున్న ఉత్తరభాగమునకు ప్రాధాన్యమునొసగి, కాణ్వశాఖానుసారముగా శ్రీ శంకరభగవత్పాదులవారు విపులమైన భాష్యము ననుగ్రహించిరి. కర్మకాండవిహిత ధర్మానుష్ఠానము చిత్తశుద్ధి, వైరాగ్యము లను ప్రసాదించి అద్వయానందఫలకమగు మోక్షమునకు సాధనమగునని తెలుపుటయే జగద్గురుపుల పరమ తాత్పర్యము.

ఇది జిజ్ఞాసువులను జ్ఞానోన్ముఖులను జేయగల రమ్యమైన యుపనిషత్తు. ఇందులో అనేక దేవతోపాసనాఫలములు, బ్రహ్మక్షత్రియజాతులవారైన పెక్కండ్రు మహనీయుల నామధేయములు, వారు చేసిన చర్చా మచర్చికలు, దేశ, నగర నామ ధేయములు, బ్రహ్మవిద్యాచర్చలలో పాల్గొన్న నారీమణులు మొదలగు వివిధ విషయము లుండుటయే కాక, పరమ గమ్యమైన జీవబ్రహ్మైక్యసాధనమార్గము ఉపదేశింపబడియుండుటచేత ఆత్యంతిక సుఖాపేక్ష గలవారందఱికిని పెన్నిధియై యున్నది.

ఇట్టి సమగ్ర జ్ఞానచర్చాస్థానమైన యుపనిషత్తును షడధ్యాయపరిమితముగా విభజించి లోకానుగ్రహబుద్ధిచే శ్రీ శంకరభగవత్పాదులు భాష్యమును రచించిరి. వేదాంతశాస్త్రపరిశ్రమ చేయనివారును, సంస్కృతభాషాపరిచయము లేనివారును నగు తెలుగువారికి బ్రహ్మజ్ఞానలబ్ధిని గలిగించు కరుణాశత్వము గల శ్రీ సూరి రామకోటి శాస్త్రిగారు 'భావప్రకాశిక' యను పేరుతో శాంకరభాష్యమును తెలుగులో అన్యూనా నతిరిక్తముగా, విశదముగా వివరించియున్నారు.

ఇందులో ఉపనిషన్మంత్రములకు గల భాష్యమును పేరాలు పేరాలుగా విభజించి ఆ భాష్యభాగములకు దగినట్లుగా తెలుగు 'భావప్రకాశిక' ను సైతము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విభజించి ముద్రించియున్నారు. అధికారముగలవారు మంత్రములను, వాని భాష్య భాగములను మొదట చదివి, ఆ యా భాష్యభాగములను వివరించు భావప్రకాశికాభాగము లను వరుసగా జదువుచు వెళ్లినచో, విషయము స్పష్టము కాగలదు. సంస్కృత భాషాజ్ఞానము లేనివారు కేవలము తెలుగును మాత్రమే చదువుచు వెళ్లినచో వారికి బృహదారణ్యకోపనిషత్ప్రతిపాదిత బ్రహ్మజ్ఞానము నిస్సంశయముగా చేకూరగలదు.

ఓం తత్సత్

26/3 RT, బర్కత్‌పుర,
హైదరాబాద్-500027
12-10-1989

ఇట్లు
విద్వద్విధేయుడు,
విద్వాన్, శిరోమణి
కేశవపంతుల నరసింహ శాస్త్రి
రిటైర్డ్ ఆలిండియా రేడియో
ప్రోగ్రాం ఆఫీసర్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయానుక్రమణిక

ప్రథమ బ్రాహ్మణము — పేజి

1. అవతారిక 5
2. బృహదారణ్యకోపనిషత్ నామ నిర్వచనము 6
3. జ్ఞానకాండకు కర్మకాండతో గల సంబంధ ప్రతిజ్ఞ 6
4. ఆత్మవిషయమున వేదాంత వాక్యములకు ప్రామాణ్యము 7
5. వేదోక్త కర్మ ఉపాయము, జ్ఞానము ఉపేయము 11
6. అశ్వమేధక్రతువు, తదుపాసనము, బ్రహ్మలోకాన్త ఫలప్రాపకములు, మోక్షదాయకములు కావు 12
7. అశ్వమేధోపాసన - ఫలము, అశ్వావయవములయందు ఉషఃకాలాదిదృష్టి 18

ద్వితీయ బ్రాహ్మణము

8. అశ్వమేధాగ్ని ఉత్పత్తి 25
9. ఘట భాష్యము - సద్వాదము, అన్యమతఖండనము 26
10. కార్యోత్పత్తికి పూర్వము కారణాస్తిత్వ ప్రదర్శనము 26
11. అర్క నామ నిర్వచనము 43
12. అశ్వ, అశ్వమేధ నామనిర్వచనము 47

తృతీయ బ్రాహ్మణము

13. ఉద్గీథ బ్రాహ్మణము - గుణవిశిష్ట ముఖ్యప్రాణోపాసన 56
14. అభ్యారోహమంత్ర జపము 58
15. నామబ్రహ్మోపాసన - మహత్త్వము 60
16. వేదమున క్రియాపర వాక్యముల వలె విద్యాపరవాక్యములు ప్రమాణములు 61
17. బ్రహ్మజ్ఞానము సర్వకర్మనివర్తకము 65
18. వాగాదీంద్రియములకు విషయాసంగదోషప్రదర్శనద్వారా ప్రాణశ్రేష్ఠత్వ నిరూపణము 72

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చతుర్థ బ్రాహ్మణము

పేజి

19. వైదిక జ్ఞాన (ఉపాసన), కర్మలకు ఫలోత్కర్ష వర్ణనము 110
20. ప్రజాపతికి గలిగిన భయము - తన్నివృత్తి 112
21. ప్రజాపతి నుండి మిథున సృష్టి 121
22. గవాది సృష్టి 122
23. ప్రజాపతి అగ్న్యాది దేవతారూపమైన అతిసృష్టి చేయుట 123
24. అవ్యక్త కారణబ్రహ్మనుండి వ్యక్త జగదుత్పత్తి, తదభేదోపాసనాఫలము 129
25. అవ్యక్త కారణబ్రహ్మనుండి వ్యక్త జగత్సృష్టి - తదభేదోపాసనాఫలము 144
26. వ్యాకృత ప్రపంచమునందు పరమాత్మానుప్రవేశ మీమాంస 147
27. ఆత్మకు ప్రాణాది నామములు క్రియానిమిత్తకములు,వాస్తవికములుకావు 156
28. ఆత్మతత్త్వమును నిరతిశయమైన ప్రియ వస్తువుగా నుపాసించుట 186
29. బ్రహ్మశబ్దముచే నభిప్రేతమగు విషయము 188
30. పారమార్థికములయిన అబ్రహ్మత్వ, అసత్వముల నిషేధము 190
31. ఆత్మస్వరూప వివేచనము 198
32. బ్రహ్మవిద్యచేత దేవతాదులకు సార్వాత్మ్యప్రతిపాదనము 202
33. బ్రహ్మవిద్యాప్రాప్తియందు దేవాదులు విఘ్నకారకులను
శంకకు సమాధానము 203
34. అవిద్యానివృత్తియందు విద్యావృత్తి సామర్థ్య వివేచనము 207
35. కర్మలకు అవిద్యావద్విషయత్వ ప్రదర్శనము 211
36. అవిద్వాంసునియందే దేవతల నిగ్రహానుగ్రహ సామర్థ్యము 213
37. బ్రాహ్మణాది వర్ణసృష్టి 221
38. ధర్మోత్పత్తి - తత్స్వరూప వర్ణనము 224
39. ఆత్మోపాసనయొక్క ఆవశ్యకత 225
40. అవిద్వాంసుడయిన జీవుడు చేయు కర్మలు దేవతోపకారకములు 236
41. ప్రవృత్తి బీజ వివేచనము 238

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంచమ బ్రాహ్మణము

పేజి

42. సప్తాన్న సృష్టి - తద్విభాగము 251
43. ప్రాజాపత్యములయిన అన్నముల ఆధిభౌతిక విస్తారము 270
44. ప్రాజాపత్యములయిన అన్నముల అధిదైవికార్థవివరణము 272
45. ఆత్మార్థములయిన అన్నములను అంతవత్తులుగా, అనంతవత్తులుగా నుపాసించుట వలన ఫలము 273
46. అన్నత్రయరూపుడయిన ప్రజాపతియొక్క షోడశకళాత్మక స్వరూప నిరూపణము 274
47. అన్నోపాసకుడే షోడశకళాత్మక సంవత్సరరూప ప్రజాపతి 283
48. లోకత్రయప్రాప్తి సాధనములు - దేవలోక శ్రేష్ఠత్వ నిరూపణము 284
49. సంప్రత్తికర్మ - తత్ఫలము 284
50. సంప్రత్తి కర్మను చేయు కర్తయందు, వాగాది ప్రాణములు ఆవేశించువిధము 289
51. వ్రతమీమాంస - అధ్యాత్మ ప్రాణదర్శనము 289
52. అధిదైవత ప్రాణదర్శనము 300
53. ప్రాణవ్రత ప్రస్తుతి 300

షష్ఠ బ్రాహ్మణము

54. పూర్వోక్త అవిద్యోపసంహారము 301
55. ప్రథమాధ్యాయార్థసార సంగ్రహము 305

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి దేవతాభ్యో నమః

శ్రీ గురుభ్యో నమః

బృహదారణ్యకోపనిషత్

భావప్రకాశికాఽఽఖ్య

ఆంధ్రానువాద సహిత శంకరభాష్య సమలంకృతా

శంకరభాష్యమ్

అవతారికా :

ఓం నమో బ్రహ్మాదిభ్యో బ్రహ్మవిద్యాసమ్ప్రదాయకర్తృభ్యో వంశ ఋషిభ్యో నమో గురుభ్యః.

ఉషా వా అశ్వస్యేత్యేవమాద్యా వాజసనేయిబ్రాహ్మణోపనిషత్. తస్యా ఇయమల్పగ్రన్థా వృత్తి రారభ్యతే సంసారనివివృత్సుభ్యః సంసారహేతునివృత్తి సాధన బ్రహ్మాత్మైకత్వవిద్యాప్రతిపత్తయే. సేయం బ్రహ్మవిద్యోపనిషచ్ఛబ్దవాచ్యా - తత్పరాణాం స హేతో స్సంసారస్యాత్యన్తావసాదనాత్. ఉప ని పూర్వస్య సదే స్తదర్థత్వాత్. తాదర్థ్యా ద్గ్రన్థోఽప్యుపనిష దుచ్యతే. సేయం షడధ్యాయీ అరణ్యేఽనూచ్యమానత్వా దారణ్యకం, బృహత్త్వాత్పరిమాణతో బృహదారణ్యకమ్. తస్యాస్య కర్మకాణ్డేన సమ్బన్ధోఽభిధీయతే.

సర్వోఽప్యయం వేదః ప్రత్యక్షానుమానాభ్యా మనవగతేష్టానిష్టప్రాప్తి పరిహారోపాయ ప్రకాశనపరః - సర్వపురుషాణాం నిసర్గత ఏవ తత్ప్రాప్తిపరిహారయో రిష్టత్వాత్. దృష్టవిషయే చేష్టానిష్టప్రాప్తి పరిహారోపాయ జ్ఞానస్య ప్రత్యక్షానుమానాభ్యా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మేవ సిద్ధత్వా న్నాగమాన్వేషణా. నహ్యసతి జన్మాన్తర సమ్బన్ధ్యాత్మాస్తిత్వవిజ్ఞానే జన్మాన్తరేష్టానిష్టప్రాప్తిపరిహారేచ్ఛా స్యాత్ - స్వభావవాదిదర్శనాత్.

తస్మా జ్జన్మాన్తరసమ్బన్ధ్యాత్మాస్తిత్వే జన్మాన్తరేష్టానిష్టప్రాప్తి పరిహారోపాయ విశేషే చ శాస్త్రం ప్రవర్తతే. "యేయం ప్రేతే విచికిత్సా మనుష్యేఽస్తీత్యేకే నాయమస్తీతి చైకే" ఇత్యుపక్రమ్య "అస్తీత్యేవోపలబ్ధవ్యః" ఇత్యేవ మాది నిర్ణయ దర్శనాత్. "యథా చ మరణం ప్రాప్య" ఇత్యుపక్రమ్య "యోని మన్యే ప్రపద్యన్తే శరీరత్వాయ దేహినః, స్థాణు మన్యేఽనుసంయన్తి యథా కర్మ యథాశ్రుతమ్" ఇతి చ. "స్వయంజ్యోతి" రిత్యుపక్రమ్య "తం విద్యాకర్మణీ సమన్వారభేతే పుణ్యో వై పుణ్యేన కర్మణా భవ" తీతి. "జ్ఞపయిష్యా" మీత్యుపక్రమ్య "విజ్ఞానమయ" ఇతి చ వ్యతిరిక్తాత్మాస్తిత్వమ్.

తత్ప్రత్యక్షవిషయ మేవేతిచే న్న - వాదివిప్రతిపత్తిదర్శనాత్. న హి దేహాన్తరసమ్బన్ధిన ఆత్మనః ప్రత్యక్షేణాస్తిత్వవిజ్ఞానే లోకాయతికా బౌద్ధాశ్చ నః ప్రతికూలాస్స్యు ర్నాస్త్యాత్మేతి వదన్తః. నహి ఘటాదౌ ప్రత్యక్షవిషయే కశ్చిద్విప్రతిపద్యతే నాస్తి ఘట ఇతి. స్థాణ్వాదౌ పురుషాదిదర్శనా న్నేతి చేత్ న - నిరూపితే తదభావాత్. నహి ప్రత్యక్షేణ నిరూపితే స్థాణ్వాదౌ విప్రతిపత్తి ర్భవతి. వైనాశికా స్త్వహమితి ప్రత్యయే జాయమానేఽపి దేహాన్తరవ్యతిరిక్తస్య నాస్తిత్వ మేవ ప్రతిజానతే.

తస్మాత్ ప్రత్యక్షవిషయ వైలక్షణ్యాత్ ప్రత్యక్షా న్నాత్మాస్తిత్వసిద్ధిః. తథాఽనుమానాదపి. శ్రుత్యా ఆత్మాస్తిత్వే లిఙ్గస్య దర్శితత్వాత్, లిఙ్గస్య చ ప్రత్యక్షవిషయత్వాత్. నేతి చే న్న - జన్మాన్తరసమ్బన్ధస్యాగ్రహణాత్. ఆగమేన త్వాత్మాస్తిత్వేఽవగతే వేదప్రదర్శిత లౌకిక లిఙ్గవిశేషైశ్చ, తదనుసారిణో మీమాంసకాస్తార్కికాశ్చ అహంప్రత్యయలిఙ్గాని చ వైదికాన్యేవ స్వమతిప్రభవానీతి కల్పయన్తో వదన్తి ప్రత్యక్షశ్చానుమేయశ్చాత్మేతి.

సర్వథాఽప్యస్త్యాత్మా దేహాన్తరసమ్బన్ధీ త్యేవం ప్రతిపత్తు ర్దేహాన్తరగతేష్టానిష్టప్రాప్తిపరిహారోపాయవిశేషార్థిన స్తద్విశేషజ్ఞాపనాయ కర్మకాణ్డం సమారబ్ధమ్. న త్వాత్మన ఇష్టానిష్టప్రాప్తిపరిహారేచ్ఛాకారణ మాత్మవిషయ మజ్ఞానం కర్తృత్వ భోక్తృత్వ స్వరూపాభిమానలక్షణం తద్విపరీత బ్రహ్మాత్మస్వరూప విజ్ఞానేనాపనీతమ్. యావద్ధి తన్నాపనీయతే తావదయం కర్మఫలరాగద్వేషాది స్వాభావిక దోషప్రయుక్తః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాస్త్రవిహిత ప్రతిషిద్ధాతిక్రమేణాపి ప్రవర్తమానో మనోవాక్కాయై ర్దృష్టాదృష్టానిష్ట సాధనా న్యధర్మసంజ్ఞకాని కర్మాణ్యుపచినోతి బాహుల్యేన స్వాభావిక దోషబలీయ స్త్వాత్. తత స్స్థావరాన్తాధోగతిః.

కదాచి చ్ఛాస్త్రకృత సంస్కార బలీయస్త్వమ్. తతో మన ఆదిభి రిష్టసాధనం బాహుల్యేనోపచినోతి ధర్మాఖ్యమ్. తద్ద్వివిధం - జ్ఞానపూర్వకం, కేవలం చ. తత్ర కేవలం పితృలోకాదిప్రాప్తిఫలమ్. జ్ఞాన పూర్వకం దేవలోకాది బ్రహ్మలోకాన్తర ప్రాప్తిఫలమ్. తథా చ శాస్త్రం "ఆత్మయాజీ శ్రేయా న్న దేవయాజీ" ఇత్యాది. స్మృతిశ్చ "ద్వివిధం కర్మ వైదిక" మిత్యాద్యా. సామ్యే చ ధర్మాధర్మయో ర్మను ష్యత్వప్రాప్తిః. ఏవం బ్రహ్మాద్యా స్స్థావరాన్తా స్స్వాభావికావిద్యాది దోషవతో ధర్మాధర్మ సాధనకృతా సంసారగతి ర్నామ రూప కర్మాశ్రయా.

తదేవేదం వ్యాకృతం సాధ్యసాధనరూపం జగత్ప్రాగుత్పత్తే రవ్యాకృత మాసీత్. స ఏష బీజాఙ్కురావివ అవ్యాకృతః సంసార ఆత్మని క్రియాకారక ఫలాధ్యారోపలక్షణోఽనాది రనన్తోఽనర్థ ఇత్యేత స్మా ద్విరక్త స్యావిద్యానివృత్తయే తద్విపరీత బ్రహ్మవిద్యాప్రతిపత్త్యర్థోపనిష దారభ్యతే.

అస్య త్వశ్వమేధకర్మసంబన్ధినో విజ్ఞానస్య ప్రయోజనం యేషా మశ్వమేధే నాధికారః తేషా మస్మాదేవ విజ్ఞానా త్తత్ఫలప్రాప్తిః "విద్యయా వా కర్మణావా" "తద్ధైత ల్లోకజిదేవ" త్యేవమాది శ్రుతిభ్యః. కర్మవిషయత్వమేవ విజ్ఞానస్యేతి చేన్న- "యోఽశ్వమేధేన యజతే య ఉ చైన మేవం వేదే" తి వికల్పశ్రుతే ర్విద్యా ప్రకరణే చామ్నానాత్. కర్మాన్తరే చ సమ్పాదనదర్శనా ద్విజ్ఞానాత్ తత్ఫలప్రాప్తి రస్తీత్యవగమ్యతే. సర్వేషాం చ కర్మణాం పరం కర్మాశ్వమేధః - సమష్టివ్యష్టి ప్రాప్తిఫలత్వాత్.

తస్య చేహ బ్రహ్మవిద్యాప్రారమ్భే ఆమ్నానం సర్వకర్మణాం సంసార విషయత్వప్రదర్శనార్థమ్. తథాచ దర్శయిష్యతి ఫలమశనాయాం మృత్యుభావమ్.

న నిత్యానాం సంసారవిషయఫలత్వమితి చే న్న - సర్వకర్మఫలోపసంహార శ్రుతేః. సర్వం హి పత్నీసమ్బద్ధం కర్మ. "జాయా మే స్యా దేథావాన్ వై కామ" ఇతి నిసర్గత ఏవ సర్వకర్మణాం కామ్యత్వం దర్శయిత్వా పుత్రకర్మాపరవిద్యానాం చ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

“అయం లోకః పితృలోకో దేవలోక” ఇతి ఫలం దర్శయిత్వా అన్నాత్మకతాం చాస్త ఉపసంహరతి “త్రయం వా ఇదం నామ రూపం కర్మేతి - సర్వకర్మణాం ఫలం వ్యాకృతం సంసార ఏవేతి.”

ఇదమేవ త్రయం ప్రాగుత్పత్తే స్తర్హ్యవ్యాకృత మాసీత్. తదేవ పునః సర్వప్రాణికర్మవశా ద్వ్యాక్రియతే బీజాదివ వృక్షః. సోఽయం వ్యాకృతరూప స్సంసారోఽవిద్యావిషయః క్రియాకారక ఫలాత్మకతయా ఆత్మరూపత్వేనాధ్యారోపితో ఽవిద్యయైవ మూర్తామూర్త తద్వాసనాత్మకః - అతో విలక్షణోఽనామరూపకర్మాత్మకోఽద్వయో నిత్య శుద్ధ బుద్ధ ముక్తస్వభావోఽపి క్రియాకారక ఫలభేదాది విపర్యయేణావభాసతే. అతోఽస్మాత్ క్రియాకారక ఫలభేదస్వరూపా దేతావ దిదమితి సాధ్యసాధనరూపా ద్విరక్తస్య కామాది దోషకర్మ బీజభూతావిద్యానివృత్తయే రజ్జ్వామివ సర్వవిజ్ఞానాపనయాయ బ్రహ్మవిద్యాఽఽరభ్యతే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి దేవతాభ్యో నమః

శ్రీ గురుభ్యో నమః

బృహదారణ్యకోపనిషత్

భావప్రకాశికాఽఽఖ్యా

ఆంధ్రానువాద సహిత శంకరభాష్య సమలంకృతా

భావప్రకాశిక

అవతారికః

ఓం నమో బ్రహ్మాదిభ్యో బ్రహ్మవిద్యాసంప్రదాయకర్తృభ్యో వంశఋషిభ్యో నమో గురుభ్యః

పరమాత్మకు నమస్కారము.

బ్రహ్మవిద్యా సంప్రదాయప్రవర్తకులగు హిరణ్యగర్భబ్రహ్మాది వంశఋషులకు నమస్కారము. (వేదమునకు నమస్కారము).

విద్యోపదేశికులగు గురువులకు నమస్కారము.

'ఉషావా అశ్వస్య' మొదలుగా గల శుక్లయజుర్వేద కాణ్వశాఖోపనిషత్తు ప్రసిద్ధము. దానికి అల్పశబ్దములతో బహుళార్థమును సంగ్రహించునట్టి యీ వృత్తి గ్రంథము (భాష్యము) అరంభింపబడుచున్నది. దీనివలన ఐహికాముష్మిక భోగ విరాగము కలిగిన ముముక్షువులకు అనుబంధచతుష్టయము*, సంసార బంధ (దుఃఖ)

---

*1. విరక్తుడు అధికారి 2. అనర్థ నివృత్తి ప్రయోజనము 3. బ్రహ్మాత్మైక్యము విషయము 4. శాస్త్రవిషయములకు ప్రతిపాద్య ప్రతిపాదక భావము సంబంధము, బ్రహ్మవిద్యాఫలములకు సాధ్యసాధనభావము సంబంధము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మునకు మూలకారణమగు అజ్ఞానమును నివర్తింపచేయగల బ్రహ్మాత్మైక్య సాక్షాత్కారప్రాప్తి సిద్ధించును.

'బృహదారణ్యకోపనిషద్' నామ నిర్వచనము :

ఆ యీ బ్రహ్మవిద్య "ఉపనిషద్" అను శబ్దముచే బోధింపబడుచున్నది. 'ఉప' 'ని' అను ఉపసర్గ చేరగా "షద్లృ విశరణ గత్యవసాదనేషు" అను ధాతువు మీద క్విప్ ప్రత్యయము చేరగా 'ఉపనిషద్' అను శబ్దము నిష్పన్న మగుచున్నది. "ఉప" యనగా సమీపవర్తి యని అర్థము. 'ని' అనగా నిశ్చయము. మనకు అత్యంత సమీపమున నున్నది ప్రత్యగాత్మయే. కనుక ఉపని – ఆత్మతత్త్వ నిశ్చయము కలవానికి సంసారబంధమునకు కారణమగు అజ్ఞానముతో గూడ నిశ్శేషముగా అవసాదనము (నాశము) చేయుచున్నది. కనుక బ్రహ్మవిద్యకు ఈ 'ఉపనిషద్' అను నామము వర్తించుచున్నది. అట్టి బ్రహ్మవిద్యను ప్రతిపాదించు గ్రంథమును (అపౌరుషేయ శబ్దరాశిని) గూడ 'ఉపనిషద్' అని వ్యవహరించుదురు. (లాంగలం జీవనం – జీవనమునకు హేతువైన నాగలిని 'జీవనము' అనునట్లు)

ఆ యీ యారు అధ్యాయముల సముదాయరూపమగు గ్రంథము అరణ్యమున అధ్యయనము చేయబడుటచే ఆరణ్యకము అని పిలవబడుచున్నది. తక్కిన ఉపనిషత్తుల కంటె ఈ ఉపనిషత్తు పరిమాణము చేతను, విస్పష్టముగా ఏకరస అఖండ బ్రహ్మవస్తువును ప్రతిపాదించుటయే గాక, అంతరంగ, బహిరంగ జ్ఞానసాధనములను గూడ విశేషముగా ప్రతిపాదించుట వలన బృహత్ (పెద్దది) గాన, "బృహదారణ్యకోపనిషత్" అనునామమున బరగుచున్నది.

జ్ఞానకాండకు కర్మకాండతో గల సంబంధ ప్రతిజ్ఞ :

ఆ యీ ఉపనిషత్తునకు కర్మకాండతో గల సంబంధము చెప్పబడుచున్నది. 1) 'స్వాధ్యాయోఽధ్యేతవ్య :' అను అధ్యయనవిధిచే గృహీతమగునట్టి కాండ ద్వయాత్మకమయిన వేదము అంతయు ప్రత్యక్ష, అనుమాన ప్రమాణములచే తెలిసికొనుటకు సాధ్యముకాని యిష్టసాధనములను, అనిష్టపరిహారోపాయములను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బోధించుచు ప్రమాణమై యున్నది. కనుక, కర్మకాండ యందలి విధివాక్యముల వలెనే వేదాంతవాక్యములు కూడ అజ్ఞాతజ్ఞాపకములై ప్రమాణము అని భావము.

2) వివేకరహితమగు కేవల ప్రత్యగాత్మయే కార్యకారణ ప్రపంచముగా నున్నది. అది స్వప్రకాశమై సర్వప్రపంచమును ప్రకాశింపజేయుచున్నది. అట్టి యేకాత్మవస్తు స్వరూపమును బోధించు వేదాంతవాక్యములు విధివాక్యముల వలెనే ప్రమాణములు.

3) వేదము ముఖ్యముగా అజ్ఞాతమగు బ్రహ్మాత్మైకత్వమును తెలియజేయుటకే ప్రవృత్తమైనది. కనుక, జ్ఞానకాండము ప్రధానభూతార్థమును చెప్పుటచే పరమ ప్రమాణమై యున్నది. ఇక, కర్మకాండము "వివిదిషంతి యజ్ఞేన దానేన తపసాఽనాశకేన" అను శ్రుతిచే కర్మానుష్ఠానము వలన బుద్ధిశుద్ధి, వైరాగ్యముల ద్వారా బ్రహ్మజ్ఞానమునకై యుపయోగపడును, ఆరాదుపకారకము (దూరముగా ఉపకారము చేయునది) అగుచున్నది. కనుక, జ్ఞానకాండ యొక్క ప్రామాణ్యవిషయమున, సంశయింపబని లేదు.

ఆత్మవిషయమున వేదాంత వాక్యములకు ప్రామాణ్యము :

సర్వమానవులు (దేవతలు గూడ) 'నాకు సుఖము కలుగవలెను, దుఃఖము రాకుండుగాక' అని స్వభావసిద్ధముగా సుఖప్రాప్తిని, దుఃఖనివృత్తిని కోరుకొనుచుందురు. అందువలన, జ్ఞానకాండమునకు అధికారి దుర్లభుడు కాడు.

"ఆమ్నాయస్య క్రియార్థత్వాత్" అను వచనము ననుసరించి 'యజేత, జుహుయాత్, దద్యాత్' మొదలగు విధిగోచరములైన సత్కర్మప్రవృత్తిహేతువు లగు కర్మకాండవాక్యములు ప్రమాణములగును గాని, "సత్యం జ్ఞానం అనంతం బ్రహ్మ", "విజ్ఞాన మానందం బ్రహ్మ", "తత్త్వమసి", "అహం బ్రహ్మాస్మి" మొదలగు సిద్ధ బ్రహ్మబోధక వాక్యములు, అనగా వేదాంతములు ప్రమాణములు కానేరవు అని తలంపరాదు.

'కర్మకాండవాక్యములు, లౌకికవాక్యములు గూడ ప్రవర్తకములైనపుడే ప్రమాణ మగుచున్నవి' అను నియమము లేదు. పద పదార్థ సంబంధజ్ఞానముచే వాక్యార్థబోధ కలుగుచున్నది. ఇది యిష్టసాధనము అని జ్ఞానము కలిగినపిమ్మట ప్రవృత్తి కలుగును. 'ప్రవృత్తి' శబ్దార్థము కాదు. కర్మకాండ వాక్యములు కూడ,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'స్వర్గసాధనము యాగము' అని పూర్వము తెలియని విషయము బోధించుటచేతనే ప్రమాణము లగుచున్నవి. ప్రత్యక్ష, అనుమానప్రమాణముల చేత లోకమున తెలియబడు విషయములందు వేదము యొక్క అపేక్ష లేదు. ఇదికాక, కర్మవాదులు తప్పనిసరిగా వేదమునకు పరలోకసంబంధము గల సిద్ధమగు ఆత్మవస్తువునందు ప్రామాణ్యము అంగీకరించినపుడే, యాగహోమాది వైదిక కర్మలందు ప్రవృత్తి కుదురుచున్నది. లోకాంతరమునకు, జన్మాంతరమునకు చెందిన ఆత్మ, వేదప్రమాణముచేతనే సిద్ధించుచున్నది. కనుక, సిద్ధబ్రహ్మబోధకములగు వేదాంతములు ప్రమాణము అని సిద్ధించుచున్నవి. కాని, విధివాక్యములందు యాగాది క్రియలు ప్రధానముగా బోధింపబడును ఆత్మాస్తిత్వము అర్థసిద్ధము. వేదాంత వాక్యములందు సిద్ధబ్రహ్మవస్తువే ప్రధానముగా బోధింపబడును

'దేహమే ఆత్మ' అను స్వభావవాదులు పరలోకమునకు చెందిన ఆత్మను అంగీకరింపకయే లోకవ్యవహారమును నడుపుకొనుచున్నారు. వారు పారలౌకిక కర్మలయందు (వైదిక కర్మలయందు) ప్రవర్తించుటలేదు. కనుక, ఆత్మ ప్రత్యక్ష, అనుమాన ప్రమాణసిద్ధము కాదు, వేదము చేతనే తెలియ నగును.

లోకాంతర, జన్మాంతర సంబంధము గల ఆత్మ ఉన్నది అని అంగీకరించి పరలోకములందు, జన్మాంతరములందు ఇష్టప్రాప్తికి, అనిష్టపరిహారమునకు ఉపాయములను వేదము బోధించుచున్నది.

మఱియు, వేదము, 'యేయం ప్రేతే విచికిత్సా మనుష్యేఽస్తీత్యేకే నాయమస్తీతి చైకే' (మనుష్యుడు చనిపోయిన తరువాత దేహాదివ్యతిరిక్తమగు ఆత్మ కలదని కొందఱు, లేదని మఱికొందఱు పలుకుచున్నారు. ఏది నిజము అను సంశయము) అని మొదలిడి 'అస్తీత్యేవోపలబ్ధవ్యః' (దేహాది వ్యతిరిక్తమగు ఆత్మ కలదు అనియే గ్రహించవలెను) మొదలగు నిర్ణయమును చేసినది.

అటులనే కఠోపనిషత్తు "యథా చ మరణం ప్రాప్య" అని మొదలిడి
"యోని మన్యే ప్రపద్యన్తే శరీరత్వాయ దేహినః,
స్థాణు మన్యేఽనుసంయన్తి యథాకర్మ యథాశ్రుతమ్"
మరణము తరువాత జీవులు తమ పాపపుణ్యకర్మ విజ్ఞానానుసారముగా మరల దేహములను పరిగ్రహింతురు. కొందఱు మనుష్యజన్మ ధరింతురు. మఱి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొందఱు పశుపక్షి స్థావరాది శరీరములను గ్రహింతురు అని శ్రుతి ఆత్మకు జన్మాంతర సంబంధమును తెలుపుచున్నది. బృహదారణ్యకోపనిషత్తు "స్వయంజ్యోతిః" అని మొదలిడి "తం విద్యాకర్మణీ సమన్వారభేతే పుణ్యోవై పుణ్యేన కర్మణా భవతి" జీవుడు స్థూల శరీరమును విడిచిన తరువాత అతనిని విజ్ఞాన కర్మలు అనుసరించును, పుణ్య కర్మ చేసినవాడు పుణ్యశరీరమును గ్రహించును అని చెప్పినది. అట్లే, అజాతశత్రుబ్రాహ్మణమున "వ్యేవత్వా జ్ఞాపయిష్యామి" అని మొదలిడి "య ఏష విజ్ఞానమయః పురుషః" అని అజాతశత్రువు గార్గ్యునకు దేహవ్యతిరిక్త ఆత్మను బోధించినాడు.

దేహాది వ్యతిరిక్తమగు ఆత్మ 'అహం అహం' (నేను, నేను) అని ప్రత్యక్షముగా అందఱకును స్ఫురించుచున్నది కదా! 'వేదము చేతనే ఆత్మ తెలియబడు' నని యనుట యెట్లు? అని శంక చేయరాదు. ఏలన, 'అహం' అను ప్రతీతితో ఆత్మ భాసించుచున్నను, 'ఆ ఆత్మ శరీరమే' అని లోకాయత మతస్థులు, 'బుద్ధియే ఆత్మ' అని బౌద్ధులు చెప్పుదురు. వారు దేహబుద్ధి వ్యతిరిక్తమగు ఆత్మ లేదని వాదించుచు, ఆస్తికులకు ప్రతికూలురుగా నున్నారు. అహంప్రత్యయమున దేహాది వ్యతిరిక్తమగు ఆత్మ స్పష్టముగా భాసించినచో వివాదమే యుండదు కదా! ఆస్తికులు, నాస్తికులును, ప్రత్యక్షసిద్ధమగు ఘటాదివస్తువులను వివాదము లేకయే సమానముగ వ్యవహరించుకొనుచున్నారు గదా!

ప్రత్యక్షమైన స్థాణువునందు కొందఱు పురుషుడు అని, మఱికొందఱు స్థాణువా, పురుషుడా ? అని వాదించుకొందురు. ఆరీతిగనే ప్రత్యక్షసిద్ధమగు ఆత్మయందు గూడ ఇది శరీరమా, బుద్ధియా? అని వివాదము రావచ్చును అని పలుకరాదు. స్థాణువు దగ్గఱకు వెళ్ళి పరిశీలించి శాఖలు నరికి, తొఱ్ఱలు కలిగి యుండుటచే ఇది స్థాణువు అని నిరూపింపబడిన తరువాత వివాదము సమసిపోవును. కాని, అహం ప్రత్యయమును పరిశీలించిన తరువాత కూడ లోకాయతులు దేహాత్మవాదమును విడనాడరు, బౌద్ధులు విజ్ఞానాత్మవాదమును విడనాడరు.

ఇరువురును దేహాదివ్యతిరిక్త ఆత్మను నిరాకరింతురు. ఇదిగాక, బౌద్ధులలో 'సర్వం శూన్యం శూన్యం' అని బోధించు వైనాశికులు అహంప్రత్యయమున ఆత్మ గోచర మగుచున్నను అసత్ అనియే (లేదనియే) వక్కాణింతురు. కనుక, ఆత్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రత్యక్ష సిద్ధమైనచో, ఇన్ని అభిప్రాయభేదములు ఎట్లు వచ్చును ? కనుక, దేహ వ్యతిరిక్త ఆత్మ ప్రత్యక్ష మగుటలేదు. అట్లే, అనుమాన ప్రమాణము చేత గూడ, ఆత్మను నిరూపించుట సాధ్యపడదు. శ్రుతి "యః ప్రాణేన ప్రాణితి" అని ప్రాణ చేష్టను ప్రత్యక్షముగా చేతన ఆత్మను గ్రహించుటకు హేతువుగా చూపినది కదా యనిన, అచట అచేతన రథాదివ్యాపారము చేతనాధిష్ఠానము కలదై యుండు నని తెలియవచ్చినదే గాని, ఆ ఆత్మకు జన్మాంతర సంబంధము తెలియవచ్చుట లేదు. కనుక,జన్మాంతర సంబంధి యయిన ఆత్మను వేదప్రమాణము చేతనే తెలిసికొనవలసి యున్నది. వేదము ఆ ఆత్మను గ్రహించుటకు కొన్ని హేతువులను అక్కడక్కడ వర్ణించి చూపినది. ఆ లింగములచే వేదమున వర్ణించిన రీతిగా ఆత్మవస్తువు సంభవమై యున్నది. బహుశః, ఆత్మ దేహాదివ్యతిరిక్తము కావచ్చును, అని సంభావనామాత్రముగా ఉపయోగించునే గాని, ఆత్మవస్తుస్వరూప నిర్ణయమునకు ఆ లింగములు సమర్థములు కావు. ఆత్మనిరూపణమునకు వేదము ముఖ్యప్రమాణ మనియు ప్రత్యక్షానుమానములు తదనుసారి ప్రమాణము లనియు భావము. వేదము నందు ప్రదర్శితమైన లింగములనే స్వీకరించి *మీమాంసకులు, తార్కికులును అవి తమ బుద్ధిబలము చేత ఆత్మను గ్రహించుటకు, కనుగొని చూపబడుచున్నవని ప్రదర్శించి తమ దర్శనములందు ఆత్మ ప్రత్యక్ష మనియు, అనుమేయ మనియు పేర్కొనిరి.

ఆగమముచేత కాని, ప్రత్యక్ష అనుమానముల వలనకాని స్థూల శరీరము కంటె వేఱుగా మఱియొక దేహమును గ్రహించు ఆత్మ కలదు అని గ్రహించిన వారికి పరలోకమునందు గాని, జన్మాంతరమునందుగాని యిష్టప్రాప్తి కొఱకు అనిష్ట పరిహారము కొఱకు ఉపాయవిశేషములను బోధించుటకై కర్మకాండము ప్రవృత్త మైనది. అంతియే గాని, కర్మకాండోక్త యాగ హోమ దానాది కర్మలచే ఇష్టప్రాప్తి వాంఛకు, అనిష్టపరిహారకాంక్షకు కారణమయిన ఆత్మవిషయమగు అజ్ఞానము కర్తృ భోక్తృ స్వరూప అభిమానలక్షణము నివృత్తమగు నని చెప్పబడలేదు.

---

* 'అహం సుఖీ' అను ప్రత్యక్షము - "ఇచ్ఛాదయః క్వచిదాశ్రితాః గుణత్వాత్ - రూపవత్" అను అనుమాన ప్రమాణము దేహాదివ్యతిరిక్త ఆత్మను గ్రహించుటకు ఉపయోగపడుచున్నది అని తార్కికులు పలుకుదురు. మీమాంసకులు "అహం కర్తా భోక్తా బోధస్వరూపః" అని ఆత్మను గుఱించి పలుకుదురు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేదోక్త కర్మ ఉపాయము, జ్ఞానము ఉపేయము :

ఈ ఆత్మవిషయమగు అజ్ఞానము, జ్ఞానకాండయందు ప్రతిపాదింపబడిన అకర్తృ, అభోక్తృ, బ్రహ్మాత్మస్వరూపజ్ఞానము చేతనే తొలగిపోవును. కర్మ మార్గముననే యుండి ఉపనిషత్తులలో చెప్పబడిన బ్రహ్మాత్మైకత్వ సాక్షాత్కారమును (జ్ఞానమును) సాధించ నంతవఱకు మానవుడు వైదిక లౌకిక కర్మఫలములందు రాగ ద్వేష, మోహములతో ప్రవృత్తు డగుచుండును. అతడు కొన్ని సమయములలో శాస్త్రమునుగూడ ఉల్లంఘించి విహిత కర్మలను మాని, నిషిద్ధ కర్మలందు మనో వాక్కాయములచే ప్రవర్తించుచుండును, ఇహలోకమున, పరలోకమున గూడ అనర్థమును కలిగించునట్టి యధర్మమును మూట కట్టుకొనుచుండును. మానవులు అనేకులు రాగద్వేషవశులై శాస్త్రసమ్మతముకాని కర్మలనే ఆచరించుచుందురు. అందువలన, స్థావర జన్మపర్యంతమునకు అధోగతి పాలగుచుందురు. ఒకానొకప్పుడు కొలది జనులు శాస్త్రసంస్కారముతో మనోవాక్కాయములచే ఇష్ట సాధనమగు ధర్మమును విస్తారముగా ఆచరించుచుందురు. ఆ ధర్మము రెండు విధములు. (1) జ్ఞాన (ఉపా సన) పూర్వక ధర్మము (2) కేవల ధర్మము. కేవల ధర్మాచరణ వలన పితృలోక స్వర్గాది లోకసుఖము లభించును. జ్ఞాన పూర్వక ధర్మాచరణ వలన దేవలోకము మొదలుకొని, బ్రహ్మలోకము వఱకు లోకాంతర ప్రాప్తిఫలము లభించును. "ఆత్మ యాజీ శ్రేయాన్ న దేవయాజీ" అని శాస్త్రము. కోరికలతో కర్మలను ఆచరించిన వారు పితృలోకమునకు, పరమాత్మ భావనతో (జ్ఞానముతో) కర్మలను ఆచరించు వారు దేవలోక,బ్రహ్మలోకములకు పోవుదురని భావము. "ద్వివిధం కర్మ వైదికమ్" అని మనుస్మృతి కూడ చెప్పుచున్నది. ధర్మాధర్మములు సమస్థాయిలో నున్నపుడు మనుష్యజన్మ ప్రాప్త మగును. ఈ విధముగా బ్రహ్మలోకము మొదలుకొని, స్థావర జన్మపర్యంతము ధర్మాధర్మ సాధనవశమున జీవులకు సంసార దశ (గతి) యే అయి ఉన్నది. ఈ చతుర్దశ భువనము లందును జీవులు అనాది అనిర్వచనీయ అజ్ఞాన కామకర్మ దోషవశమున నామ రూప కర్మలను ఆశ్రయించి సంసారదశలోనే పరి భ్రమించుచుందురు. ఈ నామ రూప కర్మాశ్రయమగు జీవసంసారగతి ప్రళయమున అవ్యాకృతముగా నుండి, సృష్టికాలమున వ్యాకృతమై ప్రకట మగుచున్నది. బీజము నుండి అంకురము, వృక్షమునుండి బీజము ఏర్పడినట్లు, అవ్యాకృతమునుండి వ్యాకృతము, వ్యాకృతము తరువాత అవ్యాకృతము (ప్రళయానంతరము సృష్టి -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సృష్టితరువాత ప్రళయము) ఏర్పడుచున్నవి. సృష్టి ప్రళయములు రెండును సంసార దశలోనివే యని తెలియవలెను. సుషుప్తిలో గూడ, అజ్ఞానము వీడనట్లు, ప్రళయములో గూడ జీవులు అజ్ఞానములో మునిగియుందురు. వారిని, అజ్ఞానము వీడలేదు.

సృష్టికాలము వచ్చినంతనే, జీవులు తిరిగి సూక్ష్మ స్థూల శరీరములను గ్రహింతురు. "నేను ఈ పని చేయుచున్నాను, దీనికి నేను ఫలము తప్పక అనుభవింతును" అని వారు కర్తృ, భోక్తృ భావమును ఆరోపించుకొని వ్యవహరించుచుందురు. ఈవిధముగా అనాదికాలము నుండి యీ జీవులు అంతులేని అనర్థమును (సంసారబంధ దుఃఖమును) అనుభవించుచున్నారు. అజ్ఞానమూలమగు సంసారబంధమును నివర్తింపజేయుటకు, కర్మకాండోక్త కర్మలు సమర్థములు గావు. కనుక, జ్ఞానకాండము ఆవశ్యకమైనది. అయిన, కర్మకాండము తరువాత జ్ఞానకాండము ప్రారంభ మగుటకు సంబంధమేమి? యనగా "జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత," "చిత్రయా యజేత పశుకామః," "వాయవ్యగ్ం శ్వేత మాలభేత భూతికామః" అను వాక్యములచే స్వర్గ, పశు,పుత్ర, ఐశ్వర్యాది భోగములను కోరువారికి కర్మకాండోక్త కర్మలు సాధనము లగును. కాని "వివిదిషంతి యజ్ఞేన దానేన తపసా అనాశకేన" అను శ్రుతిచేతను "శోధ్యమానంతు తచ్చిత్తమీశ్వరార్పితకర్మభిః, వైరాగ్యం బ్రహ్మలోకాదౌ వ్యనక్త్యాశు సునిర్మలమ్" అను స్మృతివచనము చేతను పరమేశ్వరార్పణబుద్ధితో చేయు కర్మకాండోక్త కర్మాచరణము చిత్తశుద్ధి(దురితక్షయము)వైరాగ్యములను జనింపజేసి, ఆత్మజ్ఞానార్థమై ఉపయోగపడుచున్నది. ఈవిధముగా కర్మకాండము వినియుక్త మగుచున్నది. కనుక, కర్మకాండోక్త వైదిక ధర్మము ఆత్మజ్ఞానసాధన మగుచున్నది. కావున, ఉపోద్ఘాతముగా ముందు చెప్పబడినది. వైదిక ధర్మాచరణచే ఐహికాముష్మిక ఫలభోగవిరాగము లభించినవారికి సంసారబంధమునకు కారణము, కామకర్మలకు మూలము నగు ఆత్మవిషయకమయిన అజ్ఞానమును నివర్తింపజేసికొనుటకై బ్రహ్మవిద్య ఉపనిషత్తులందు ఉపదేశింపబడినది. అట్టి బ్రహ్మవిద్యాప్రాప్తికై ఉపనిషత్తు ఆరంభింప బడుచున్నది.

అశ్వమేధక్రతువు, తదుపాసనము, బ్రహ్మలోకాన్త ఫలప్రాపకములు, మోక్షదాయకములు కావు :

"ఉషా వా అశ్వస్య మేధ్యస్య శిరః" అనుచు అశ్వమేధయాగమునకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంబంధించిన ఉపాసన చెప్పబడుచున్నది. దీనికి ప్రయోజనము ఏమనగా, అశ్వమేధ యాగమును చేయుటకు రాజులకే అధికారము కలదు. అందువలన అశ్వమేధాధికారము లేని బ్రాహ్మణాదులకు ఈ అశ్వమేధోపాసన వలన అశ్వమేధయాగ ఫలము సిద్ధించును. "తద్ధైతల్లోకజిదేవేత" మొదలగు శ్రుతుల వలన అశ్వమేధ పుణ్యకర్మాచరణము వలన ఏ లోకములు సిద్ధించునో, అవి అశ్వమేధోపాసకునకు గూడ లభించును. అనగా, కేవల అశ్వమేధోపాసకునకు అశ్వమేధ క్రతుఫలము రాదు. ఆ క్రతువును ఆచరించు క్షత్రియులే యీ ఉపాసన చేయవలెను. అశ్వమేధోపాసన క్రత్వంగమే గాని, స్వతంత్ర ఫలదాయకము గాదు అని భావింపరాదు. ఏలయనగా —

"యోఽశ్వమేధేన యజతే య ఉ చైన మేవం వేద" అను శ్రుతి అశ్వమేధక్రతువును, అశ్వమేధోపాసనను "వ్రీహిభిః యవైర్వా యష్టవ్యం" అన్నట్లు వికల్పముగా విధించుచున్నది. వ్రీహ్యనుష్ఠానము చేయువారు యవలను స్వీకరింపవలసిన పని లేదు. యవానుష్ఠానము చేయువారు వ్రీహులను అనుష్ఠానములో తీసికొనవలసిన యావశ్యకత లేదు. అట్లే, ఉపాసనచేయువారు అశ్వమేధక్రతువు నాచరింపకయే తత్క్రతుఫలమును పొందగలుగుదురు. ఇంతియే కాదు. బృహదారణ్యకోపనిషత్తు విద్యాప్రకరణములో ఈ అశ్వమేధోపాసన చెప్పబడుచున్నది. అందువలన కర్మానుష్ఠానాపేక్ష లేకయే యీ ఉపాసన ఫలము నిచ్చును అని అంగీకరింపవలెను. కేవలోపాసనలకు గూడ స్వతంత్ర ఫలము శ్రుతులందు అంగీకరింపబడినవి. కావున, ఇచట అశ్వమేధోపాసనము క్రత్వంగము కాదు. దీనివలన అశ్వమేధక్రతువునందు అధికారము లేని వారికి గూడ ఇచట చెప్పినరీతిగా అశ్వమేధోపాసన చేసినపుడు అశ్వమేధక్రతుఫలము సిద్ధించును.

అయిన, ఈ అశ్వమేధోపాసనము అశ్వమేధప్రకరణములోనే చెప్పవచ్చును గదా, ఉపనిషదారంభమునందు అశ్వమేధోపాసనను వర్ణించుటలో ఉద్దేశ్య మేమి? అని అడుగవచ్చును. పుణ్యకర్మలలో అశ్వమేధక్రతువు వంటి ఉత్కృష్టమైన క్రతువు, పాపకర్మలలో బ్రహ్మహత్యకంటె మించిన పాపము మఱియొకటి లేదు. సర్వక్రతుఫలములు అశ్వమేధక్రతుఫలమునందు అంతర్భూతము లగును. సర్వ పాపహరమగు ప్రాయశ్చిత్తము అశ్వమేధక్రతువై యున్నది. ఈ క్రతువు హిరణ్య గర్భప్రాప్తిహేతువై యున్నది. ఆ హిరణ్యగర్భబ్రహ్మ కూడ, ఆకలి (మృత్యువు)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భయము, అరతి (బాగుగలేదనుకొనుట లేక అసంతుష్టి) అనుభవించినట్లు ముందు వర్ణింపబడుచున్నందున, కర్మోపాసనాఫలము సంసారదశలోనిదే అని స్పష్టమగు చున్నది.

నిత్య కర్మలకు ఫలము చెప్పబడలేదు, మోక్ష సాధనముగా చెప్పబడలేదు. కనుక, నష్టాశ్వ దగ్ధరథన్యాయముచే నిత్యకర్మానుష్ఠానమునకు ఫలము మోక్షము అనియు వర్ణించరాదు. "ఏతావాన్వై కామః" అని ఉపసంహార మగుటచే "కర్మణా పితృలోకః" ఇత్యాది వాక్యముల వలన నిత్యకర్మఫలముగా పితృలోకాదులను చెప్పవలెనే గాని, మోక్షము ఫలము అని యూహించి చెప్పరాదు. గృహ్యకర్మ లన్నియు ధర్మపత్నీసంబద్ధమై యున్నవి. "జాయా మే స్యాత్" ఇత్యాది వచనములచే సర్వకర్మలను సఫలములుగా (కామ్యములుగా) చూపి పుత్రుడు, ఇహలోకసాధన మనియు, కర్మ, పితృలోకసాధనమనియు, అపరవిద్య (ఉపాసన) దేవలోకసాధనమనియు, శ్రుతి ఫలమును, సాధనమును నిర్దేశించి, ఈ జగత్తు అన్నాత్మకము అని ఉపసంహరించినది.

నామ రూప కర్మత్రయాత్మకమగు జగత్తు, అనగా చతుర్దశ భువనములు జీవకర్మఫలముగా సంసారదశలోనివే. ఈ నామరూపకర్మత్రయాత్మకమైన జగత్తే సృష్టికి పూర్వము అవ్యాకృతముగా నుండును. ప్రాణికర్మఫలోపభోగకాలము వచ్చి నంత, బీజము నుండి వృక్షము బయలువెడలినట్లు అవ్యాకృతములోనుండి నామరూప వ్యాకరణముతో గూడిన యీ జగత్తు ఉద్భవించును. జగత్తు వ్యాకృతరూపములో నున్నను, అవ్యాకృతరూపములో నున్నను సంసారస్వభావము కలదియే. ఈ స్థావర జంగమాత్మక జగత్తు క్రియా కారక ఫలరూపముతో మనకు కానవచ్చుచున్నది. మఱియు "ఆత్మైవేదం సర్వమ్" అను శ్రుతిప్రమాణముచే ఆత్మయందు అవిద్యచే కల్పితమై, ఆత్మస్వరూపమై అవిద్యచేతనే మూర్త పృథివ్యప్తేజోభూతత్రయముగను, అమూర్త వాయ్వాకాశాత్మకముగను, సూక్ష్మ ప్రపంచ వాసనాత్మకముగను మనకు గోచరించుచున్నది. ఆత్మ అద్వయము; నిత్య శుద్ధ ముక్తస్వభావము; నామరూపకర్మ రహితము; జగద్విలక్షణము. అయినను, ఆ ఆత్మయందే అవిద్యావశమున క్రియా కారక ఫలభేదరూపముతోను, భూత భౌతిక రూపముతోను ద్వైతరూపము (ప్రపంచము) భాసించు చున్నది. కనుక, కర్మోపాసనాఫలము ఐహికాముష్మిక భోగసాధనములందు, విరక్తులైనవారికి కామకర్మాది దోషబీజ మగు అవిద్యను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నివర్తింపజేసికొనుటకై, రజ్జువునందు సర్పవిజ్ఞానమును తొలగించుటకు "ఇయం రజ్జుః" అని రజ్జుతత్త్వవిజ్ఞానము అపసర మగుచుండటమును, బ్రహ్మవిద్య ఆరంభింప బడుచున్నది. బ్రహ్మవిద్యయే అవిద్యను నివర్తింపజేసి మోక్షమునకు సాధనమై యున్నది.

ప్రథమం బ్రాహ్మణమ్

హరిః ఓమ్. ఉషా వా అశ్వస్య మేధ్యస్య శిరః । సూర్య
శ్చక్షుర్వాతః ప్రాణో వ్యాత్త మగ్ని ర్వైశ్వానరః సంవత్సర
ఆత్మాఽశ్వస్య మేధ్యస్య ద్యౌః పృష్ఠ మన్తరిక్ష ముదరం
పృథివీ పాజస్యం దిశః పార్శ్వే అవాన్తరదిశః పర్శవ ఋత
వోఽఙ్గాని మాసా శ్చార్ధమాసాశ్చ పర్వాణ్యహోరాత్రాణి
ప్రతిష్ఠా నక్షత్రాణ్యస్థీని నభో మాగ్ంసాని । ఊవధ్యగ్ం సికతాః
సిన్ధవో గుదా యకృచ్చ క్లోమానశ్చ పర్వతా ఓషధయశ్చ
వనస్పతయశ్చ లోమాని ఉద్యన్పూర్వార్ధో నిమ్లోచన్
జఘనార్ధో యద్విజృంభతే తద్విద్యోతతే యద్విధూనుతే
తత్ స్తనయతి యన్మేహతి తద్వర్షతి వాగేవాస్య వాక్ ౧

అహర్వా అశ్వం పురస్తా న్మహిమాఽన్వజాయత తస్య
పూర్వేసముద్రే యోనీ రాత్రి రేనం పశ్చాన్మహిమాఽన్వజాయత
తస్యాపరే సముద్రే యోనిరేతౌ వా అశ్వం మహిమానా
వభితస్సంబభూవతుః । హయో భూత్వా దేవానవహద్వాజీ
గన్ధర్వా నర్వాఽసురా నశ్వో మనుష్యాన్ సముద్ర ఏవాస్య బన్ధుః
సముద్రో యోనిః. ౨

ఇతి ప్రథమం బ్రాహ్మణమ్

శం. భా. తత్ర తావ దశ్వమేధవిజ్ఞానాయ ఉషా వా అశ్వస్యేత్యాది. తత్రాశ్వవిషయమేవ దర్శన ముచ్యతే - ప్రాధాన్యం చ తన్నామాంకితత్వాత్ క్రతోః, ప్రాజాపత్యత్వాచ్చ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉషా వా ఇతి-బ్రాహ్మో ముహూర్త ఉషాః. వై శబ్దః స్మారణార్థః ప్రసిద్ధం కాలం స్మారయతి. శిరః - ప్రాధాన్యాత్. శిరశ్చ ప్రధానం శరీరావయవానామ్. అశ్వస్య మేధ్యస్య - మేధార్హస్య. యజ్ఞీయస్య ఉషా శ్శిర ఇతి సమ్బన్ధః.

కర్మాఙ్గస్య పశోః సంస్కర్తవ్యత్వాత్ కాలాది దృష్టయః శిర ఆదిషు క్షిప్యన్తే. ప్రాజాపత్యత్వంచ - ప్రజాపతిదృష్ట్యధ్యారోపణాత్. కాల లోక దేవతాత్వాధ్యారోపం చ ప్రజాపతిత్వకరణం పశోః. ఏవంరూపో హి ప్రజాపతిః. విష్ణుత్వాదికరణమివ ప్రతిమాదౌ.

సూర్యశ్చక్షుః - శిరసోఽనన్తరత్వాత్, సూర్యాధిదైవత్వా చ్చ. వాతః ప్రాణః- వాయు స్వాభావ్యాత్. వ్యాత్తం - వివృతం ముఖ మగ్ని ర్వైశ్వానరః. వైశ్వానర ఇత్యగ్నే ర్విశేషణమ్. వైశ్వానరో నామాగ్ని ర్వివృతముఖ మిత్యర్థః-ముఖస్యాగ్ని దైవతత్వాత్. సంవత్సర ఆత్మా - సంవత్సరః - ద్వాదశమాస స్త్రయోదశమాసో వా ఆత్మా శరీరమ్. కాలావయవానాం చ సంవత్సర శ్శరీరమ్. శరీరం చాత్మా. "మధ్యం హ్యేషా మఙ్గానా మాత్మే" తి శ్రుతేః. అశ్వస్య మేధ్యస్యేతి సర్వత్రానుషఙ్గార్థం పునర్వచనమ్.

ద్యౌః పృష్ఠమ్ - ఊర్ధ్వత్వ సామాన్యాత్. అన్తరిక్ష ముదరమ్ - సుషిరత్వ సామాన్యాత్. పృథివీ పాజస్యమ్ - పాదస్యమ్. పాజస్య మితి వర్ణవ్యత్యయేన. పాదాసనస్థాన మిత్యర్థః. దిశ శ్చతస్రోఽపి పార్శ్వే - పార్శ్వేన దిశాం సమ్బన్ధాత్. పార్శ్వయో ర్దిశాం చ సంఖ్యావైషమ్యా దయుక్తమితి చేన్న - సర్వతో ముఖత్వోపపత్తే రశ్వస్య పార్శ్వాభ్యామేవ సర్వదిశాం సమ్బన్ధా దదోషః. అవాన్తరదిశః - ఆగ్నేయ్యాద్యాః పర్శవః - పార్శ్వాస్థీని.

ఋతవోఽఙ్గాని - సంవత్సరావయవత్వాదఙ్గసాధర్మ్యాత్. సూర్యోఽధిష్ఠాత్రీ దేవతా - తేన సామీప్యా త్తత్ర తద్దృష్టి రిత్యర్థః. అశ్వప్రాణే వాయు సాధర్మ్యాత్. మాసాశ్చార్ధమాసాశ్చ పర్వాణి - సన్ధయః. సన్ధిసామాన్యాత్.అహోరాత్రాణి ప్రతిష్ఠా. బహువచనా త్ప్రాజాపత్య దైవ పిత్ర్య మానుషాణి. ప్రతిష్ఠాః - పాదాః. ప్రతితిష్ఠం త్యేతైరితి. అహోరాత్రైర్హి కాలాత్మా ప్రతితిష్ఠతి - అశ్వశ్చ పాదైః. నక్షత్రా ణ్యస్థీని - శుక్లత్వసామాన్యాత్. నభః - నభస్థా మేఘాః. అన్తరిక్షస్యోదరత్వోక్తేః. మాంసాని - ఉదక రుధిర సేచన సామాన్యాత్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఊవధ్యం - ఉదరస్థ మర్ధజీర్ణ మశనం. సికతా - విశ్లిష్టావయవసామాన్యాత్. సింధవః - స్యన్దనసామాన్యా న్నద్యో గుదాః - నాడ్యః. బహువచనాచ్చ. యకృచ్చ క్లోమానశ్చ - హృదయస్యాధస్తా ద్దక్షిణో త్తరౌ మాంసఖణ్డౌ. క్లోమాన ఇతి నిత్యం బహువచన మేకస్మిన్నేవ. పర్వతాః - కాఠిన్యా దుచ్ఛ్రితత్వాచ్చ. ఓషధయశ్చ - క్షుద్రాః స్థావరాః వనస్పతయః - మహాన్తః. లోమాని కేశాశ్చ - యథాసంభవం. ఉద్యన్ - ఉద్గచ్ఛన్ భవతి సవితా ఆమధ్యాహ్నా దశ్వస్య పూర్వార్ధః - నాభేరూర్ధ్వ మిత్యర్థః. నిమ్లోచన్ - అస్తంయన్నామధ్యాహ్నా జ్జఘనార్ధః - అపరార్ధః. పూర్వాపరత్వ సాధర్మ్యాత్. యద్విజృమ్భతే - గాత్రాణి వినామయతి. విక్షిపతి. తద్విద్యోతతే - విద్యోతనం. ముఖస్య విదారణసామాన్యాత్. యద్విధూనుతే - గాత్రాణి కమ్పయతి. తత్ స్తనయతి - గర్జనశబ్దసామాన్యాత్. యన్మేహతి - మూత్రం కరోత్యశ్వః. తద్వర్షతి - వర్షణం తత్ - సేచనసామాన్యాత్. వాగేవ -శబ్ద ఏవాస్య - అశ్వస్య వాగితి. నాత్ర కల్పనేత్యర్థః. ౧

శం. భా. అహర్వా ఇతి సౌవర్ణరాజతౌ మహిమాఖ్యౌ గ్రహౌ పశ్వస్యాగ్రతః పృష్ఠతశ్చ స్థాప్యేతే- తద్విషయ మిదం దర్శనమ్. అహ స్సౌవర్ణో గ్రహః - దీప్తిసామాన్యాత్. వై. అహరశ్వం పురస్తా న్మహిమాఽన్వజాయతేతి కథమ్ ? అశ్వస్య ప్రజాపతిత్వాత్. ప్రజాపతిర్హి ఆదిత్యాదిలక్షణోఽహ్నా లక్ష్యతే. అశ్వం లక్షయిత్వా జాయతే - వృషమను విద్యోతతే విద్యుదితి యద్వత్. తస్య గ్రహస్య పూర్వే-పూర్వః. సముద్రే-సముద్రః. యోనిః. విభక్తివ్యత్యయేన. యోని రిత్యాసాదన స్థానమ్. తథా రాత్రీ రాజతో గ్రహః-వర్ణసామాన్యా జ్జఘన్యత్వ సామాన్యాద్వా. ఏనం- అశ్వం పశ్చాత్-పృష్ఠతో మహిమాఽన్వజాయత. తస్యాపరే సముద్రే యోనిః. మహిమా- మహత్త్వం. అశ్వస్య హి విభూతిరేషా-యత్సౌవర్ణో రాజతశ్చ గ్రహౌ వుభయతః స్థాప్యేతే. తావేతౌ వై మహిమానౌ-మహిమాఖ్యౌ గ్రహౌ పశ్వమభితః సంబభూవతుః- ఉక్త లక్షణావేవ సంభూతౌ. ఇత్థ మసౌ పశ్వో మహత్త్వయుక్త ఇతి పునర్వచనం స్తుత్యర్థమ్.

తథాచ హయో భూత్వేత్యాది స్తుత్యర్థమేవ. హయః-హినోతే ర్గతికర్మణః. జాతివిశేషో వా. దేవా నవహత్ - దేవత్వ మగమయత్ ప్రజాపతిత్వాత్. దేవానాం వా వోఢాఽభవత్. నను నిన్దైవ వాహనత్వమ్. నైష దోషః - వాహనత్వం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వాభావిక మశ్వస్య. స్వాభావికత్వాత్. ఉచ్చైశ్శ్రవప్రాప్తే ర్దేవాదిసమ్బన్ధోశ్వస్యేతి స్తుతిరేవైషా, తథా వాజ్యాదయో జాతివిశేషాః. వాజీభూత్వా గన్ధర్వా నవహ దిత్యనుషజ్యః. తథాఽర్వాభూత్వాఽసురాన్. అశ్వో భూత్వా మనుష్యాన్. సముద్ర ఏవేతి-పరమాత్మా బన్ధుః-బన్ధనం. బధ్యతేఽస్మిన్నితి. సముద్రో యోనిః-కారణ ముత్పత్తిం ప్రతి. ఏవ మహా శ్శుద్ధ స్థితి రితి స్తూయతే. "అప్సు యోనిర్వా అశ్వ" ఇతి శ్రుతేః ప్రసిద్ధ ఏవవేతి సముద్రో యోనిః.

ఇతి ప్రథమ బ్రాహ్మణభాష్యమ్.

అశ్వమేధోపాసన - ఫలము.

అశ్వావయవములందు ఉషఃకాలాది దృష్టి :

భా. ప్ర. "ఉషా వా అశ్వస్య శిరః" అని మొదలుకొని "సముద్రో యోనిః" వఱకు ప్రథమాధ్యాయమున మొదటి బ్రహ్మణము.

ఈ విధముగా బ్రహ్మవిద్యారంభము చేయవలసి యుండగా, మొదటి రెండు, బ్రాహ్మణములయందు అశ్వమేధ విజ్ఞానము (ఉపాసన) చెప్పబడుచున్నది. మొదటి బ్రాహ్మణమున అశ్వమేధాంగమగు అశ్వమునందు ఉపాసన ఉపదేశింపబడుచున్నది. ఈ క్రతువునందు అశ్వము ప్రధానాంగము. అశ్వనామముతోనే క్రతువు కూడ చిహ్నితమై యున్నది. ప్రజాపతిదేవతారూపముగా అశ్వము ఇచట వర్ణింపబడుట చేత ఈ క్రతువునందు అశ్వమునకు ప్రాధాన్యము కలదు.

యజ్ఞార్థమగు అశ్వము యొక్క శిరస్సు ప్రసిద్ధమగు బ్రాహ్మముహూర్తముగా ఉపాసింపవలెను. ఆ అశ్వము యొక్క నేత్రము సూర్యుడు, ప్రాణము వాయువు, తెఱచిన నోరు వైశ్వానరాగ్ని, శరీరము సంవత్సరము, పృష్ఠభాగము* ద్యులోకము,

---

* అహోరాత్రములు - మనుష్యులకు - 60 ఘడియలు (24 గంటలు), పితృదేవతలకు - శుక్లపక్ష, కృష్ణపక్షములు, ఇంద్రాదిదేవతలకు - ఉత్తరాయణ దక్షిణాయనములు, ప్రజాపతికి - యుగసహస్రములు రెండు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదరము అంతరిక్షము, ఖురములు పృథివి, పార్శ్వములు దిక్కులు, పార్శ్వములందలి ఎముకలు విదిక్కులు (మూలలు), అంగములు ఋతువులు, శరీరపర్వసంధులు (కీళ్ళు) మాసములు, అర్ధమాసములు, పాదములు అహోరాత్రములు, ఎముకలు నక్షత్రములు, మాంసములు మేఘములు, సగము జీర్ణమైన తృణాదులు సికతలు (ఇసుక రేణువులు), నాడులు, నదులు, యకృత్తు, క్లోమములు (హృదయమునకు కుడివైపున, ఎడమవైపున గల మాంసఖండములు) పర్వతములు, కేశములు ఔషధులు మఱియు వనస్పతులు, అశ్వము యొక్క నాభి నుండి ముందు భాగము ఉదయించి మధ్యాహ్నము వఱకు పైకి వచ్చిన సూర్యుడు, అశ్వము యొక్క వెనుకభాగము అస్తమించు సూర్యుడు, అశ్వము నోరుతెరచుట విద్యుత్తు (మెఱుపు), శరీరావయవములను విదలించుట మేఘగర్జనము, మూత్రము వర్షము, సకిలింపు వాక్కు.

అశ్వమేధాశ్వమునకు ముందు వెనుక సౌవర్ణ రజత గ్రహములు (హవనీయ ద్రవ్య ఆధారపాత్రలు) మహిమ సంజ్ఞ కలవి ఉంచబడును. ముందు ఉంచబడిన సువర్ణ గ్రహము (పాత్ర) అహస్సు (పగలు) అని భావించవలెను. ఆ పాత్రను ఆసాదనము (నిర్దిష్ట స్థానము) చేయు స్థానము తూర్పుసముద్రము. వెనుక ఉన్న రజత గ్రహము రాత్రి అని భావించ వలెను. దాని ఆసాదన స్థానము పడమటి సముద్రము. ఈ గ్రహములు మహత్వము కలవి గనుక, మహిమ సంజ్ఞ కలవి. అశ్వావయవములందు కాలదేవతాది దృష్టిని విధించుటవలన విష్ణుప్రతిమయందు విష్ణుదృష్టివలె అశ్వమునందు ప్రజాపతిదృష్టి ఉపాసన చేయవలయును అని చెప్పినట్లైనది.

ద్వితీయ ఖండిక యందు సువర్ణరజత గ్రహస్థాపనము అశ్వవిభూతిగా వర్ణింపబడుటచే అశ్వోపాసనమే ప్రధానమై యున్నది ఈ అశ్వమే "హయ" నామముతో దేవతలకు వాహనము, "వాజి" నామముతో, గంధర్వులకు వాహనము, "అర్వ" అను నామముతో అసురులకు వాహనము, "అశ్వ" నామముతో మనుష్యులకు వాహనము అని స్తుతింప బడినది. పరమాత్మయే యీ అశ్వమునకు బంధువు. ఉచ్చైశ్శ్రవము, వారుణాశ్వములు సముద్రము నుండియే పుట్టుటచే ప్రసిద్ధమగు సముద్రమే అశ్వోత్పత్తి స్థానము (కారణము). ఈ విధముగా అశ్వమేధాశ్వమునందు ఉపాసన చేయవలయును.

ప్రథమ బ్రాహ్మణము సమాప్తము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అథ ద్వితీయం బ్రాహ్మణమ్

హరిః ఓమ్. నైవేహ కించనాగ్ర ఆసీ న్మృత్యునైవేద మావృత మాసీ దశనాయయా అశనాయా హి మృత్యు స్తన్మనోఽకురుతాఽఽత్మన్వీ స్యామితి ! సోఽర్చన్నచర త్తస్యార్చత ఆపోఽజాయన్తార్చతే వై మే కమభూ దితి తదేవార్కస్యార్కత్వం కగ్ం హ వా అస్మై భవతి య ఏవ మేత దర్కస్యార్కత్వం వేద. ౧

శం. భా. అథాగ్నే రశ్వమేధోపయోగిక స్యోత్పత్తి రుచ్యతే. తద్విషయ దర్శన వివక్షయైవోత్పత్తిః స్తుత్యర్థా. నైవేహ కించనాగ్ర ఆసీత్. ఇహ, సంసార మణ్డలే కించన - కించిదపి - నామరూప ప్రవిభక్తవిశేషం నైవాసీత్ న బభూవ ప్రాగుత్పత్తే ర్మన ఆదేః.కిం శూన్యమేవ బభూవ శూన్య మేవ స్యాత్.నైవేహ కించ నేతి శ్రుతేః. న కార్యం కారణం వాఽఽసీత్ ఉత్పత్తేశ్చ. ఉత్పద్యతే హి ఘటః అతః ప్రాగుత్పత్తే ర్ఘటస్య నాస్తిత్వమ్.

నను కారణస్య న నాస్తిత్వం మృత్పిణ్డాది దర్శనాత్. యన్నోపలభ్యతే తస్యైవ నాస్తితాఽస్తు కార్యస్య న తు కారణస్య ఉపలభ్యమానత్వాత్. న ప్రాగుత్పత్తే స్సర్వానుపలమ్భాత్. అనుపలబ్ధిశ్చే దభావహేతుస్సర్వస్య జగతః ప్రాగుత్పత్తే ర్న కారణం కార్యం వోపలభ్యతే. తస్మా త్సర్వస్యైవాభావోఽస్తు. న - "మృత్యునైవేద మావృత మాసీ" దితి శ్రుతేః. యదిహి కించిదపి నాసీత్ యేనా వ్రియతే, యచ్చావ్రియతే, తదా నావక్ష్య న్మృత్యునైవేద మావృతమితి. నహి భవతి గగనకుసుమచ్ఛన్నో వన్ధ్యాపుత్ర ఇతి. బ్రవీతి చ మృత్యునైవేద మావృత మాసీదితి.

తస్మా ద్యేనావృతం కారణేన, యచ్చావృతం కార్యం, ప్రాగుత్పత్తే స్తదుభయ మాసీత్ - శ్రుతేః ప్రామాణ్యాత్, అనుమేయత్వాచ్చ. అనుమీయతే చ ప్రాగుత్పత్తేః కార్యకారణయో రస్తిత్వం - కార్యస్య హి సతో జాయమానస్య కారణే సత్యుత్పత్తిదర్శనాత్, అసతి చాదర్శనాత్. జగతోఽపి ప్రాగుత్పత్తేః కారణాస్తిత్వ మనుమీయతే ఘటాదికారణాస్తిత్వవత్.

ఘటాదికారణస్యా ప్యసత్వమేవ - అనుపమృద్య మృత్పిణ్డాదికం ఘటా ద్యనుత్పత్తే రితిచేన్న-మృదాదేః కారణత్వాత్. మృత్సువర్ణాదిహి తత్ర కారణం ఘట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రుచకాదేః - న పిణ్డాద్యాకారవిశేషః తదభావే భావాత్. అసత్యపి పిణ్డాకారవిశేషే మృత్సువర్ణాది కారణద్రవ్యమాత్రాదేవ ఘట రుచకాది కార్యోత్పత్తి ర్దృశ్యతే. తస్మాన్న పిణ్డాకారవిశేషో ఘటరుచకాదికారణమ్. అసతి తు మృత్సువర్ణాదిద్రవ్యే ఘట రుచకాది ర్న జాయత ఇతి మృత్సువర్ణాది ద్రవ్యమేవ కారణం - నతు పిణ్డాకారవిశేషః. సర్వం హి కారణం కార్య ముత్పాదయ త్పూర్వోత్పన్న స్యాత్మకార్యస్య తిరోధానం కుర్వ త్కార్యాన్తర ముత్పాదయతి - ఏకస్మిన్ - కారణే యుగప దనేక కార్య విరోధాత్. న చ పూర్వకార్యోపమర్దే కారణస్య స్వాత్మోపమర్దో భవతి - తస్మాత్ పిణ్డాద్యుపమర్దే కార్యోత్పత్తిదర్శన మహేతుః ప్రాగుత్పత్తేః కారణాసత్త్వే.

పిణ్డాది వ్యతిరేకేణ మృదాదే రసత్త్వా దయుక్త మితి చేత్. పిణ్డాదిపూర్వ కార్యోపమర్దే మృదాది కారణం నోపమృద్యతే, ఘటాది కార్యాన్తరేఽప్యనువర్తత ఇత్యే తదయుక్తం - పిణ్డఘటాదివ్యతిరేకేణ మృదాది కారణస్యానుపలబ్ధేరితి చేన్న - మృదాది కారణానాం ఘటాద్యుత్పత్తౌ పిణ్డాదినివృత్తౌ చానువృత్తిదర్శనాత్. సాదృశ్యా దన్వయదర్శనం - న కారణానువృత్తే రితి చేన్న - పిణ్డాదిగతానాం మృదాద్యవయవానా మేవ ఘటాదౌ ప్రత్యక్షత్వేఽనుమానాభాసా త్సాదృశ్యాది కల్పనానుపపత్తేః.

6844

న చ ప్రత్యక్షానుమానయో ర్విరుద్ధా వ్యభిచారితా - ప్రత్యక్ష పూర్వకత్వా దనుమానస్య సర్వత్రైవానాశ్వాసప్రసఙ్గాత్. యది చ క్షణికం సర్వం తదేవేద మితి గమ్యమానం - తద్బుద్ధే రప్యన్యతద్బుద్ధ్యపేక్షత్వే తస్యా అప్యన్యబుద్ధ్యపేక్షత్వ మిత్యనవస్థాయాం తత్సదృశ మిద మిత్యస్యా అపి బుద్ధే ర్మృషాత్వాత్ సర్వత్రానాశ్వాసతైవ. తదిదం బుద్ధ్యో రపి కర్త్రభావే సమ్బన్ధానుపపత్తిః. సాదృశ్యా త్తత్సమ్బన్ధ ఇతి చేన్న - తదిదం బుద్ధ్యో రితరేతర విషయత్వానుపపత్తేః. అసతి చేతరేతరవిషయత్వే సాదృశ్యగ్రహణానుపపత్తిః.

అసత్యేవ సాదృశ్యే తద్బుద్ధిరితి చేన్న - తదిదమ్బుద్ధ్యో రపి సాదృశ్య బుద్ధివ దసద్విషయత్వప్రసఙ్గాత్. అసద్విషయత్వమేవ సర్వబుద్ధీనా మస్త్వితి చేన్న - బుద్ధి బుద్ధే రప్యసద్విషయత్వప్రసఙ్గాత్. తదప్యస్త్వితి చేన్న - సర్వబుద్ధీనాం మృషాత్వేఽసత్యబుద్ధ్యనుపపత్తేః. తస్మా దసదేత త్సాదృశ్యా త్తద్బుద్ధిరితి. అతః సిద్ధః ప్రాక్కార్యోత్పత్తేః కారణసద్భావః. కార్యస్య చ - అభివ్యక్తిలిఙ్గత్వాత్. కార్యస్య చ సద్భావః ప్రాగుత్పత్తే స్సిద్ధః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథం అభివ్యక్తిలిఙ్గత్వాత్. అభివ్యక్తి ర్లిఙ్గ మస్యేతి. అభివ్యక్తిః సాక్షా
ద్విజ్ఞానాలమ్బనత్వప్రాప్తిః. యద్ధి లోకే ప్రావృతం తమ ఆదినా ఘటాదివస్తు - తదా
లోకాదినా ప్రావరణతిరస్కారేణ విజ్ఞానవిషయత్వం ప్రాప్నువ త్ప్రాక్సద్భావం న
వ్యభిచరతి - తథేదమపి జగత్ప్రాగుత్పత్తే రిత్యవగచ్ఛామః. న హ్యవిద్యమానో ఘట
ఉదితేఽప్యాదిత్య ఉపలభ్యతే.

న - తేఽవిద్యమానత్వాభావా దుపలభ్యేతైవేతి చేత్. నహి తవ ఘటాది
కార్యం కదాచి దప్యవిద్యమాన మిత్యుదితేఽప్యాదిత్య ఉపలభ్యేతైవ మృత్పిణ్డే
సన్నిహితే తమ ఆద్యావరణే చాసతి - విద్యమానత్వాదితి చేత్. న - ద్వివిధత్వా
దావరణస్య. ఘటాది కార్యస్య ద్వివిధం హ్యావరణం - మృదాదే రభివ్యక్తస్య తమః
కుడ్యాది, ప్రాఙ్మృదోఽభివ్యక్తే ర్మృదవయవానాం పిణ్డాదికార్యాన్తరరూపేణ
సంస్థానం, తస్మాత్ ప్రాగుత్పత్తే ర్విద్యమానస్యైవ ఘటాది కార్యస్యావృతత్వా
దనుపలబ్ధిః, నష్టోత్పన్న భావాభావశబ్ద ప్రత్యయభేద స్త్వభివ్యక్తి తిరోభావయో
ర్ద్వివిధత్వాపేక్షః.

పిణ్డకపాలాదే రావరణవైలక్షణ్యా దయుక్తమితి చేత్. తమః కుడ్యాదిర్హి
ఘటాద్యావరణం ఘటాదిభిన్నదేశం దృష్టం - న తథా ఘటాదిభిన్నదేశే దృష్టే
పిణ్డకపాలే-తస్మాత్పిణ్డకపాలసంస్థానయో ర్విద్యమానస్యైవ ఘటస్యావృతత్వా
దనుపలబ్ధి రిత్యయుక్తం-ఆవరణ ధర్మవైలక్షణ్యాదితి చేత్. న - క్షీరోదకాదేః
క్షీరాద్యావరణే నైకదేశత్వదర్శనాత్. ఘటాదికార్యే కపాలచూర్ణా ద్యవయవానా
మన్తర్భావా దనావరణత్వమితి చేన్న-విభక్తానాం కార్యాన్తరత్వా దావరణత్వోపపత్తేః.

ఆవరణాభావ ఏవ యత్నః కర్తవ్య ఇతి చేత్. పిణ్డకపాలావస్థయో ర్విద్య
మానమేవ ఘటాదికార్య మావృతత్వా న్నోపలభ్యత ఇతి చేత్ - ఘటాది కార్యార్థినా
తదావరణవినాశ ఏవ యత్నః కర్తవ్యః-న ఘటాద్యుత్పత్తౌ. నచైతద స్తి-తస్మా
దయుక్తం విద్యమానస్యైవావృతత్వా దనుపలబ్ధిరితీతి చేత్. న-అనియమాత్. నహి
వినాశమాత్రప్రయత్నాదేవ ఘటాద్యభివ్యక్తి ర్నియతా-తమఆద్యావృతే ఘటాదౌ
ప్రదీపాద్యుత్పత్తౌ ప్రయత్నదర్శనాత్. సోఽపి తమోనాశాయైవేతి చేత్. దీపా
ద్యుత్పత్తావపి యః ప్రయత్నః-సోఽపితమస్తిరస్కరణాయ-తస్మిన్నష్టేఘటస్స్వయమే
వోపలభ్యతే - నహి ఘటే కించి దాధీయత ఇతి చేత్. న-ప్రకాశవతో ఘటస్యోపలబ్ధి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మానత్వాత్. యథా ప్రకాశవిశిష్టో ఘట ఉపలభ్యతే ప్రదీపకరణే-న తథా ప్రాక్ప్రదీపకరణాత్. తస్మా న్న తమస్తిరస్కారాయైవ ప్రదీపకరణం. కింతర్హి. ప్రకాశవత్త్వాయ-ప్రకాశవత్త్వేనైవోపలభ్యమానత్వాత్. క్వచి దావరణవినాశేఽపి యత్న స్స్యాత్ - యథా కుడ్యాదివినాశే. తస్మా న్న నియమోఽస్త్యభివ్యక్త్యర్థినాఽఽవరణ వినాశ ఏవ యత్నః కార్య ఇతి.

నియమార్థవత్త్వాచ్చ కారణే వర్తమానం కార్యం కార్యాన్తరాణా మావరణ మిత్యవోచామ. తత్ర యది పూర్వాభివ్యక్తస్య కార్యస్య పిణ్డస్య వ్యవహితస్య వా కపాలస్య వినాశ ఏవ యత్నః క్రియేత - తదా విదళ చూర్ణాద్యపి కార్యం జాయేత. తేనాప్యావృతో ఘటో నోపలభ్యేత ఇతి పునః ప్రయత్నాన్తరాపేక్షైవ. తస్మాద్ఘటాద్యభివ్యక్త్యర్థినో నియత ఏవ కారక వ్యాపారోఽర్థవాన్. తస్మాత్ ప్రాగుత్పత్తేరపి సదేవ కార్యమ్.

అతీతానాగత ప్రత్యయభేదాచ్చ. అతీతో ఘటో ఽనాగతో ఘట ఇత్యేత యోశ్చ ప్రత్యయయో ర్వర్తమాన ఘటప్రత్యయవ న్న నిర్విషయత్వం యుక్తమ్. అనాగతార్థిప్రవృత్తేశ్చ. నహ్యసత్యర్థితయా ప్రవృత్తి ర్లోకే దృష్టా. యోగినాం చాతీతానాగతజ్ఞానస్య సత్యవిషయత్వాత్. అసంశ్చే ద్భవిష్యద్ఘటః - ఐశ్వరం భవిష్యద్ఘటవిషయం ప్రత్యక్షజ్ఞానం మిథ్యా స్యాత్. న చ ప్రత్యక్ష ముపచర్యతే - ఘటసద్భావే హ్యనుమాన మవోచామ.

విప్రతిషేధాచ్చ. యది ఘటో భవిష్యతీతి కులాలాదిషు వ్యాప్రియమాణేషు ఘటార్థం - యేన ప్రమాణేన నిశ్చితం, యేన చ కాలేన ఘటస్య సమ్బన్ధో భవిష్యతీత్యుచ్యతే, - తస్మిన్నేవ కాలే ఘటోఽసన్నితి విప్రతిషిద్ధ మభిధీయతే. భవిష్యన్ ఘటోఽసన్నితి - న భవిష్యతీత్యర్థః - అయం ఘటో న వర్తత ఇతి యద్వత్.

అథ ప్రాగుత్పత్తే ర్ఘటోఽసన్నిత్యుచ్యేత ఘటార్థం ప్రవృత్తేషు కులాలాదిషు - తత్ర యథా వ్యాపారరూపేణ వర్తమానా స్తావత్కులాలాదయః - తథా ఘటో న వర్తత ఇత్యసచ్ఛబ్దస్యార్థశ్చేత్ - న విరుధ్యతే. కస్మాత్. స్వేన హి భవిష్యద్రూపేణ ఘటో వర్తతే. నహి పిణ్డస్య వర్తమానతా కపాలస్య నా ఘటస్య భవతి, న చ తయో ర్భవిష్యత్తా ఘటస్య. తస్మాత్ కులాలాది వ్యాపారవర్తమానతాయాం ప్రాగుత్పత్తే ర్ఘటోఽసన్నితి న విరుధ్యతే. యది ఘటస్య యత్స్వం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భవిష్యత్తా కార్యరూపం - తత్ ప్రతిషిధ్యేత - తత్ప్రతిషేధే విరోధస్స్యాత్. న తు తద్భావాన్ ప్రతిషేధతి. న చ సర్వేషాం క్రియావతా మేషైవ వర్తమానతా భవిష్యత్త్వం వా.

అపిచ - చతుర్విధానా మభావానాం ఘటస్యేతరేతరాభావో ఘటాదన్యో దృష్టః - యథా ఘటాభావః పటాదిరేవ - న ఘటస్వరూపమేవ. న చ ఘటాభావస్సన్ పటోఽభావాత్మకః కింతర్హి. భావరూప ఏవ. ఏవం ఘటస్య ప్రాక్ప్రధ్వంసాత్యన్తాభావానామపి ఘటా దన్యత్వం స్యాత్ - ఘటేన వ్యపదిశ్యమానత్వాత్ - ఘటస్యేతరేతరాభావవత్. తథైవ భావాత్మకతా అభావానామ్. ఏవం చ సతి ఘటస్య ప్రాగభావ ఇతి న ఘటస్వరూపమేవ ప్రాగుత్పత్తే ర్నాస్తి.

అథ ఘటస్య ప్రాగభావ ఇతి ఘటస్య యత్స్వరూపం - తదేవోచ్యేత - ఘటస్యేతి వ్యపదేశానుపపత్తిః. అథ కల్పయిత్వా వ్యపదిశ్యేత శిలాపుత్రకస్య శరీరమితి యద్వత్. తథాఽపి ఘటస్య ప్రాగభావ ఇతి కల్పితస్యైవాభావస్య ఘటేన వ్యపదేశః - న ఘటస్వరూపస్యైవ. అథార్థాన్తరం ఘటాద్ఘటస్యాభావ ఇతి. ఉక్తోత్తరమేతత్. కించాన్యత్ - ప్రాగుత్పత్తే శ్శశవిషాణవ దభావభూతస్య ఘటస్య స్వకారణసత్తాసమ్బన్ధానుపపత్తిః - ద్వినిష్ఠత్వాత్సమ్బన్ధస్య. అయుతసిద్ధానా మదోష ఇతి చేన్న - భావాభావయో రయుతసిద్ధత్వానుపపత్తేః. భావభూతయోర్హి యుతసిద్ధతాఽయుతసిద్ధతా వా స్యాత్ - న తు భావాభావయో రభావయోర్వా. తస్మాత్సదేవ కార్యం ప్రాగుత్పత్తేరితి సిద్ధమ్.

కిం లక్షణేన మృత్యునాఽఽవృతమిత్యత ఆహ - అశనాయయా - అశితు మిచ్ఛా అశనాయా. సైవ మృత్యుః - సా హి మృత్యోర్లక్షణమ్. తయా లక్షితేన మృత్యునాఽశనాయయా. కథ మశనాయా మృత్యురితి. ఉచ్యతే - అశనాయా హి మృత్యుః - హి శబ్దేన ప్రసిద్ధం హేతు ముపద్యోతయతి. యో హ్యశితు మిచ్ఛతి - సోఽశనాయానన్తరమేవ హన్తి జన్తూన్ తేనాసావశనాయయా లక్ష్యతే మృత్యు రిత్యశనాయా హీత్యాహ బుద్ధ్యాత్మనోఽశనాయా ధర్మ ఇతి - స ఏష బుద్ధ్యవస్థో హిరణ్యగర్భో మృత్యు రిత్యుచ్యతే. తేన మృత్యునేదం కార్య మావృత మాసీత్ - యథా పిణ్డావస్థయా మృదా ఘటాదయ ఆవృతాస్స్యు రితి - తద్వత్. తన్మనోఽకురుత తదితి మనసో నిర్దేశః. సః—ప్రకృతో మృత్యు ర్వక్ష్యమాణ కార్యసిసృక్షయా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తత్కార్యాలోచనక్షమం మనశ్శబ్దవాచ్యం సఙ్కల్పాదిలక్షణ మన్తఃకరణ మకురుత— కృతవాన్. కేనాభిప్రాయేణ మనోఽకరోదితి. ఉచ్యతే—ఆత్మన్వీ—ఆత్మవానితి లిఙ్గ వ్యత్యయేన. స్యాం—భవేయమ్. అహమనేనాత్మనా—మనసా మనస్వీ స్యా మిత్యభి ప్రాయః.

సః—ప్రజాపతి రభివ్యక్తేన మనసా సమనస్కః స్సన్నర్చన్—అర్చయన్. పూజయన్నాత్మాన మేవ కృతార్థోఽస్మీ త్యచరత్—చరణ మకరోత్. తస్య ప్రజాపతే రర్చతః—పూజయతః ఆపః—రసాత్మికాః పూజాఙ్గభూతా అజాయన్త—ఉత్పన్నాః. అత్రాకాశప్రభృతీనాం త్రయాణా ముత్పత్త్యనన్తరమితి వక్తవ్యం—శ్రుత్యన్తర సామ ర్థ్యాత్, వికల్పా సమ్భవాచ్చ సృష్టిక్రమస్య. అర్చతే—పూజాం కుర్వతే వై మే— మహ్యం కం—ఉదక మభూ దిత్యేవ మమన్యత యస్మా త్తస్మాత్—తదేవ—తస్మాదేవ హేతో రర్కస్య అగ్నే రశ్వమేధక్రతూపయోగిక స్యార్కత్వం—అర్కత్వే హేతు రిత్యర్థః. అగ్నే రర్కనామనిర్వచన మేతత్. అర్చనాత్ సుఖహేతు పూజాకరణా దప్సంబంధాచ్చ ఆగ్నేరేతత్ గౌణం నామార్క ఇతి. య ఏవం యథోక్త మర్క స్యార్కత్వం వేద జానాతి. కం ఉదకం, సుఖం వా. నామసామాన్యాత్. హ వా ఇత్యవధారణార్థౌ. భవత్యేవేతి. అస్మై—ఏవంవిదే. ఏవంవిదర్థం భవతి. ౧

ద్వితీయ బ్రాహ్మణము

అశ్వమేధాగ్ని ఉత్పత్తి :

అశ్వమేధాశ్వ ఉపాసనానంతరము అశ్వమేధాగ్ని దర్శనము (ఉపాసన) చెప్ప దలంచుకొని ముందు ఆ అగ్నియొక్క జన్మను శ్రుతి వర్ణించుచున్నది.

ఇహ = ఈ సంసారమండలమున, కించన = ఏదియు, అగ్రే = సృష్టికి పూర్వమున, నైవ ఆసీత్ = లేకుండెను, ఇదం = ఈజగత్తు, మృత్యునా + ఏవ= కారణము (హిరణ్యగర్భబ్రహ్మ) చేతనే, ఆవృతం= ఆచ్ఛాదితమై (అనభివ్యక్తమై), ఆసీత్ = ఉండెను. నామరూపములతో మనకు ఇప్పుడు గోచరించుచున్న స్థూల జగత్తు సృష్టికి పూర్వము అవ్యాకృతముగా (అనభివ్యక్త నామరూపాత్మకముగా) నుండెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఘట భాష్యము - సద్వాదము, అన్యమత ఖండనము :

"నైవ ఆసీత్" అని చెప్పుటవలన, సృష్టికి పూర్వము ఏమియు లేదు, శూన్యము, అసద్రూపము అని బౌద్ధులు తలంచుచురు. అనగా, అప్పుడు కార్యము గాని, కారణముగాని, ఏమియు లేదు అని వారి భావము. ఇదిగాక, ఘటము పుట్టు చున్నది, జగత్తు పుట్టుచున్నది అని చెప్పినపుడు అంతకు పూర్వము అది లేదు అనియే కదా దాని భావము అని, వారి వాదము.

ఇచట అసత్కార్యవాదులగు వైశేషికులు (కణాదానుయాయులు, తార్కికులు) ఇట్లు చెప్పుదురు. "ఉత్పత్తేః ప్రాక్ కార్యం అసత్ కారణం తు సదేవ" - ఘటము పుట్టకపూర్వము ఘటము లేదు గాని, కారణమగు మృత్తు ఉన్నది, కారణము లేక పోలేదు అని యందురు.

"కుందేటికి కొమ్ము లేదు - కనబడుటలేదు గనుక" అన్నట్లు జగదుత్పత్తికి పూర్వము ఏదియు కన్పించుటలేదు గనుక కార్యము లేదు, కారణము లేదు అనియే బౌద్ధుల అసద్వాదము ప్రసక్తమగుచున్నది.

ఈ రెండు అభిప్రాయములును అంగీకారయోగ్యములు కావు. "మృత్యునైవేదం అవృత మాసీత్" అని తరువాత శ్రుతి చెప్పుచున్నది. ఈ జగత్తు సృష్టికి పూర్వము కారణరూపముచే ఆచ్ఛాదింపబడి యున్నది అని చెప్పినపుడు కార్యమగు జగత్తు, కారణమగు వస్తువు రెండును ఉన్నవి (సద్రూపములు) అనియే శ్రుతి తాత్పర్యము. కార్యకారణములు రెండును అసద్రూపములైనపుడు వంధ్యాపుత్రుడు, ఆకాశపుష్పమాలాలంకృతుడు అని చెప్పినట్లుగ ఉండును. ఎవరును అట్టి వాక్యమును ప్రయోగింపరు. ఇదిగాక, అనుమానప్రమాణము చేత గూడ కార్యోత్పత్తికి పూర్వము కార్యకారణములు రెండును ఉన్నవనియే అంగీకరింపవలసి యున్నది.

కార్యోత్పత్తికి పూర్వము కారణాస్తిత్వ ప్రదర్శనము :

ముందుగా, కార్యోత్పత్తికి పూర్వము కారణము కలదు అని నిరూపింపబడు చున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"విమతం (వివాదగ్రస్తం కార్యమ్) సత్పూర్వం (కారణపూర్వకమ్) కార్యత్వాత్ ఘటవత్" - ఇది అనుమాన రచన. కుండను తయారుచేయువాడు మట్టిని తెచ్చుకొనియే కుండను చేయును. మృత్తు లేనిదే కుండను చేయజాలడు. అట్లే బంగారు ఆభరణములను తయారుచేయుటకు కారణమగు బంగారమును ముందుగా సంపాదింపవలెను. బంగారము లేనిదే,(కుండలాది బంగారు) ఆభరణములు తయారు కావు. దీనివలన, ఘటాభరణాది కార్యోత్పత్తికి పూర్వము కారణము ఆవశ్యకము అని తేలినది. కారణము లేనిదే కార్యము ఉత్పన్నము కాదు గనుక,"కారణంఅసత్" అను అసత్కారణవాదము చెల్లదు.

ఇచట "న అనుపమృద్య ప్రాదుర్భావాత్" అని బౌద్ధులు పలుకుచు, మృత్పిండము నష్టమైనతరువాత గదా, ఘటము జనించినది, ముద్దబంగారము నష్టమైన పిమ్మట గదా ఆభరణము తయారైనది. కనుక, శూన్యమునుండియే కార్యము జనించినదని వాదింతురు. అది యుక్తము కాదు. ఏలయనగా, ఘటమునకు మృత్తు కారణమే గాని, మృత్పిండము కాదు. అట్లే, ఆభరణమునకు స్వర్ణమే కారణము గాని, సువర్ణపిండము కాదు. పిండావస్థలో నున్న మృత్సువర్ణములు పిండావస్థను వదలి ఘట, అంగుళీయకాదులను జనింప జేయుచున్నవి. కార్యమునందు కారణములగు మృత్సువర్ణములు అనువృత్తము లగుచున్నవే గాని, పిండావస్థ నివృత్తమైనట్లు మృత్సువర్ణ ద్రవ్యములగు కారణములు నివృత్తము లగుటలేదు. కార్యావస్థయందు "సా ఏవ ఇయం మృత్, తదేవ ఇదం సువర్ణం" అదే మట్టి, అదే బంగారము, అని గుర్తించుచున్నాము. కనుక కారణము నకు ఉపమర్దము (నాశము) జరుగలేదు.

బౌద్ధులు "సర్వం క్షణికం సత్వాత్ యథా దీపః" అని అనుమానముచే సర్వపదార్థములు నొక్క క్షణకాలము మాత్రమే యుండును, రెండవ క్షణమున గూడ నుండవు అని చెప్పుచు కార్యమునందు కారణము ఉండుటను అంగీకరింపరు. ఆ అనుమానము ప్రత్యక్షబాధితము. ప్రతి వస్తువు ప్రతి క్షణము మారిపోవుచున్నను సదృశమైన వస్తువు ఉద్భవించుటచేత "అదే యిది" అను స్థిరత్వభ్రాంతి సాదృశ్యవశమున కల్గుచున్నదని పలుకుదురు. ఈ వాదము గూడ పొసగనేరదు. "తేన ఇదం సదృశం" వానితో ఇది పోలిక గల్గియున్నది అని సాదృశ్యము గ్రహించవలసినప్పుడు పదార్థమునకు, అనేక క్షణములు, కనీసము మూడు క్షణములైన నుండుట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తప్పనిసరి యగును. అప్పుడు క్షణికవాదము పరాస్తమై పోవును. పూర్వక్షణమున నున్నదే కారణ మగుటచే కారణాస్తిత్వము గూడ సిద్ధించుచున్నది. ఈ క్షణికవాదము లోకవ్యవహారమును సమర్థించుటకు సమర్థమైనది కాదు. ఎవరును, విశ్వసింపరు. "తదేవేదం" అదే యీ వస్తువు అను ప్రత్యక్షము భ్రాంతియైనపుడు "తేన సదృశం" అను బుద్ధియు ఏందుకు భ్రాంతి కారాదు ? కనుక, క్షణికములైన బుద్ధులను గ్రహించుటకు, వాని సాదృశ్యమును గ్రహించుటకు స్థిరమైన (అనేక క్షణములందు ఉండునట్టి) బుద్ధివ్యతిరిక్త ఆత్మను అంగీకరింపవలయును. బుద్ధులు రెండును క్షణికము లగుటచే నొకదాని నొకటి గ్రహింపనేరవు. సాదృశ్యమును అసలే గ్రహింపనేరవు. "సర్వం విజ్ఞానం విజ్ఞానం" సమస్త ప్రపంచము క్షణిక విజ్ఞానస్వరూపమే గాని, సత్యమగు విషయము బుద్ధిలో భాసించవలసిన పని లేదు అందురు. ఈ విధముగా, "సర్వం క్షణిక" మను బుద్ధి క్షణికత్వ విషయమును కోల్పోవును. "సర్వా ధీః అసద్విషయా" సర్వజ్ఞానములు విషయశూన్యములు అను జ్ఞానము కూడ, అసత్త్వము అను విషయమును కోల్పోగా, సర్వ బుద్ధులు సత్యములుగా ఇష్టములేకపోయినను అంగీకరించవలసి వచ్చును. కనుక, బౌద్ధులు చెప్పు అసత్కారణవాదము లోక వ్యవహారమునకు గాని, తత్త్వజ్ఞానమునకుగాని ఉపకరింపదు. దీనివలన కార్యము పుట్టుటకు పూర్వము కారణ మున్నదని అంగీకరించుట యుక్తిసిద్ధము.

ఇట్లే, కార్యము పుట్టుటకు పూర్వము కారణమునందు కార్యము ఉన్నదని అంగీకరించుటే యుక్తము. "ఉత్పత్తేః ప్రాక్ కార్యం అసత్" పుట్టుటకు పూర్వము కార్యము లేదు అను వైశేషికవాదము యుక్తము కాదు. మృత్తునందు ఘటము, సువర్ణమునందు అంగుళీయకాది ఆభరణములు అభివ్యక్తము లగుచున్నవి గదా ! అభివ్యక్తి యనగా "మృద్ఘటః, సువర్ణం అంగుళీయకం" అను జ్ఞానమునకు ఘట, అంగుళీయకాదులు విషయ మగుట. చీకటిలో నున్న ఘటాదివస్తువులన్నియు, దీప ఆలోకాదుల వలన అభివ్యక్త మగుచున్నవి. అంతకు పూర్వము చీకటిలో ఘటము ఉన్నదిగదా! అట్లే, యీ జగత్తు నామరూపములతో అభివ్యక్తము కాకపూర్వము 'సత్' ఉన్నది అనియే గ్రహించవలెను. లేదనరాదు. చీకటిలో ఘటము లేనపుడు సూర్యోదయమైనను ఘటము కానరాదు. "వివృతం (జగత్) ప్రాక్ అభివ్యక్తేః సత్, అభివ్యక్తి విషయత్వాత్ తమోఽవస్థ ఘటాదివత్, తిలతైలవచ్చ" అను అనుమాన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రమాణముచే సృష్టికి పూర్వము కార్య (జగత్తు) సత్త సిద్ధించుచున్నది. కార్యాస్తిత్వము ఉత్పత్తికి పూర్వము ప్రమాణసిద్ధము అని భావము.

ఈ విధముగా సత్కార్యవాదము స్థాపించిన తరువాత అసత్కార్యవాదులు అనగా, వైశేషికులు ప్రశ్నించుచున్నారు. పుట్టకపూర్వము గూడ, ఘటము ఉన్నచో ఘటము ఎందుకు ప్రత్యక్ష మగుటలేదు ? సూర్యోదయానంతరము చీకటి పోయినది. కనుక మృత్పిండమునందే ఘటము ఉన్నదని మీరు చెప్పుచున్నారు; అపుడు నీళ్ళు తెచ్చుకొనుటకు ముద్దగా నున్న మృత్తును ఘటముగా నుపయోగించుకొనవచ్చును గదా ! దీనికి సమాధానము చెప్పబడుచున్నది - ఆవరణము రెండు విధములు. మృత్కార్యమగు ఘటమునకు చీకటి, గోడ మొదలగునవి అభివ్యక్త్యనంతరము ఆవరణములు. ఘటాభివ్యక్తికి పూర్వము పిండావస్థ (ముద్దగానుండుట) మఱియొక మృత్కార్యము ఈ ఘటమునకు రెండవ ఆవరణము. మృత్తు పిండావస్థలో నున్నప్పుడు ఘటమును మృత్పిండము ఆవరించి యున్నది. ఏకకాలమున రెండు కార్యములు అభివ్యక్తము కానేరవు. కనుక ఘటము అభివ్యక్తము కానప్పుడు సూర్యోదయమైనను ఘటము ప్రత్యక్షము కాదు.

"ఘటో నష్టః" అను వ్యవహారము ఘటము ధ్వంసమై కపాల చూర్ణాదులచే, తిరోభావము కలిగినపుడు కలుగుచున్నది. "ఘటః ఉత్పన్నః" ఘటము పుట్టినది అను వ్యవహారము పిండాది ఆవరణభంగము వలన కలుగుచున్నది. దీపాదులచే చీకటి తొలగిపోగా "ఘటః అభివ్యజ్యతే" ఘటము అభివ్యక్త మగుచున్నది అను వ్యవహారము కలుగుచున్నది. ఘటాభివ్యక్తికి పూర్వము పిండరూపముచే ఘటమునకు తిరోభావమున్నప్పుడు "ఘటో నాస్తి" ఘటము లేదు అను వ్యవహారము కలుగుచున్నది. ఇన్ని దశలలోను ఆవరణ భేదముచే భిన్న భిన్న వ్యవహారములుగాని (ఘటము) కార్యము ఉండనేయున్నది. చీకటి ఆవరణ మని ఒప్పుకొందుము గాని, పిండ కపాలాదులు ఘటాది కార్యమునకు ఆవరణముగా నంగీకరింపము. ఆవరకమైన వస్తువు భిన్నదేశము నందుండవలెను అనినచో, ఆ నియమము లేదు. ఒక పాత్రలోని క్షీరములో ఉదకము పోసినపుడు ఉదకమునకు క్షీరము ఆవరక మగుచున్నది. క్షీరము భిన్నదేశస్థము కాదు. అయినను, ఘటము అభివ్యక్తమైన తరువాత కపాల చూర్ణాదులు ఘటముతో చేరి కనిపించుటచే అవి ఆవరకములు ఎట్లగును ? అనిగూడ శంకింప బని లేదు. ఆ కపాలచూర్ణాదులు ఘటాభివ్యక్తికి పూర్వము ఘటమునుండి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విభక్తములై మృత్కార్యాంతర రూపములో నున్నందున, ఆవరణములు అని చెప్ప వచ్చును. అయిన, ఆవరణనివృత్తి కొఱకు ప్రయత్నము చేయవలయునే గాని, పృథు బుధ్న ఉదకాది ఆకారము తీర్చిదిద్దుటకు కుమ్మరి ఎందుకు ప్రయత్నింపవలెను ? అని అడుగవచ్చును. తమోవినాశ ప్రయత్నముచేతనే ఘటము అభివ్యక్త మగును అను నియమము లేదు. దీపోత్పత్తికై ప్రయత్నము చేయుచున్నారు గదా ! అట్లే కుమ్మరి ఘటోత్పత్తికై ప్రయత్నించవచ్చును. ఇది సరి కాదు. దీపోత్పత్తిప్రయత్నము గూడ చీకటిని పోగొట్టుట కొఱకే గదా ! చీకటి పోయినపుడు ఘటము తనంతటతానే కనిపించుచున్నది. దీపము వలన ఘటమునందు ఎట్టి అతిశయము (మార్పు)జనించుట లేదు అనిన, ఇది అంగీకరింపబడదు. దీపోత్పత్త్యనంతరము ప్రకాశముతో ఘటము కనిపించుచున్నది. గోడ మొదలగు ఆవరణములు నివృత్తమైనపుడు ఘటమునందు ఈ విశేషము జనించదు. కారణమునందు కార్యము ఉన్నను, అభివ్యక్తి కొఱకు కులాల వ్యాపారము *సార్థక మగుచున్నది.కనుక "ఉత్పత్తేః ప్రాక్ కార్యం సదేవ" "పుట్టుకకు పూర్వము కార్యము ఉన్నది" అను సద్వాదమే శ్రుతిసమ్మతము.

"ఘటః అస్తి (వర్తతే)" అని ఘటము పుట్టిన తరువాత వ్యవహారము ఉన్న రీతిగనే "ఇహ ఘటో భవిష్యతి" - ఇచట ఘటము పుట్టగలదు, అనియు "అతీతో ఘటః"-ఘటము ధ్వంసమైనది (భూతకాలమునకు చెందినది) అనియు వ్యవహారములు కలవు. ఇచట భూత, భవిష్యత్కాలసంబంధము ఘటమునకు ఆ వ్యవహారమున ప్రతీత మగుచున్నది. కనుక భూత భవిష్యత్కాలములందును ఘటము ఉన్నదనియే అంగీకరింపవలెను. అనగా "వర్తమానో ఘటః" అను జ్ఞానసమయమున ఘటము ఉన్నట్లే "అతీతః ఘటః","అనాగతః (భవిష్యన్) ఘటః" అను సమయములందు గూడ విషయ మగు ఘటము ఉన్నది.

"అనాగతార్థప్రవృత్తేశ్చ" వస్తువే లేనపుడు అది కావలయును అని ఎవరును అర్థించరు. ఉన్నదానికొఱకే ప్రయత్నింతురు.ఘటము కావలయును అని కోరుకొని

---

* పూర్వ ఆవరణభంగమునకు మాత్రమే ప్రయత్నము చేయుచో, మఱియొక కార్యము ఏర్పడినపుడు భగ్నకపాల శకలాదులు ఘటోత్పత్తికి ప్రతిబంధకముగా మఱియొక ఆవరణరూపమై ఘటప్రత్యక్షమునకు అడ్డువచ్చును గనుక, అప్పైనను ఘటాభివ్యక్తికి కులాలుడు మఱియొక ప్రయత్నము చేయవలసి యుండును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వానికొఱకు కుమ్మరి ప్రయత్నించునపుడు ఆ ఘటము ఉన్నదనియే అంగీకరింప వలెను. గగనకుసుమము వలె అసలే లేనిచో, వానికొఱకు ప్రవృత్తి, ప్రయత్నము లుండవు. కనుక, ఘటము ఉత్పత్తికి పూర్వము "అసత్" కాదు, ఉన్నదనియే నిశ్చయము.

ఇదిగాక, యోగులు, ఈశ్వరుడు త్రికాలజ్ఞులుగా అంగీకరింపబడుచున్నారు. వారికి అతీత అనాగత విషయములు గూడ ప్రత్యక్షమగును. వారి జ్ఞానము యథార్థ జ్ఞాన మని అంగీకరింతురు. ఇపుడు భూత భవిష్యత్కాలములందు వారికి కలిగిన జ్ఞానము విషయము లేని జ్ఞాన మగుటవలన, భ్రాంతి యనవలసివచ్చును. అది ప్రామాణికులకు సమ్మతము కాదు. భూత భవిష్యద్విషయములు గూడ వర్తమానదశ లోకి వచ్చినట్లు,వారి జ్ఞానము ప్రత్యక్షమని సిద్ధించుటకు భూతభవిష్యత్కాలములందు గూడ సమస్త ప్రపంచము ఉన్నదనియే అంగీకరింపవలెను.'జగత్ సత్ సప్రమాణ త్వాత్' అను అనుమానముచే ఘటము పుట్టుటకు పూర్వము కూడ ఉన్నది అని సిద్ధించుచున్నది.

'విప్రతిషేధవచ్చ'-ఘటము పుట్టుకకు పూర్వము 'ఇహ ఘటో భవిష్యతి' - ఇచట ఘటము పుట్టగలదు అని వ్యవహరించుచు ఘటము లేదనుట ఎట్లు ? కుమ్మరి సాధనసామగ్రితో ఘటము కొఱకై ప్రయత్నించుచున్నాడు. ఇది ప్రత్యక్ష ప్రమాణ సిద్ధము. "భవిష్యన్ ఘటః అసన్" - రాబోవు ఘటము (ఇప్పుడు) లేదు అనుచో, ఘటము ఇకమీదట రాబోదు అని అర్థము. "అయం ఘటో న వర్తతే" అనినపుడు వర్తమానకాలఘటము లేదని కదా అర్థము. "భవిష్యన్ ఘటః అసన్" అను చోట, మాకు అభిమతమైన అర్థమును వివరించుచున్నాము. కులాలాదులు ఘటోత్పత్తికై ప్రయత్నము చేయుచు వర్తమానకాలమున ఉన్నట్లు, అప్పుడు ఘటము వర్తమాన ముగా లేదు అని "అసన్" అను శబ్దమునకు అర్థము అనినచో, మాకు అభ్యంత రము లేదు. మేమును ఆ సమయమున ఘటమునకు "వర్తమానత" అను ధర్మము ఉన్నదని చెప్పము.కాని, "భవిష్యత్త" అను ధర్మము ఘటమునకు ఉన్నది. ఘటమే లేనిచో, ఘటమునందు, "భవిష్యత్త" అను ధర్మము ఎట్లు కుదురును? మీరు అపుడు ఘట "భవిష్యత్త"కు గూడ నిషేధము చేసినచో, "ఇహ ఘటో భవిష్యతి" అను వచనము విరుద్ధము. అన్ని పదార్థములకు "వర్తమానత" ఒకటే ధర్మము కాదు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"భవిష్యత్త" అను ధర్మము మాత్రమే కాదు. ఇక నేమనగా, సృష్టిలోని పదార్థములకు ఒకప్పుడు "భవిష్యత్త", కాలాంతరమున "వర్తమానత", పిమ్మట "అతీతత" అను ధర్మములు ఏర్పడుచున్నవి. ఈ ధర్మములకు ఆశ్రయమైన వస్తువు సద్రూపమై యుండవలెను.

మఱియు "ఉత్పత్తేః ప్రాక్ కార్యం అసత్" అని అంగీకరించుచు "ఘటము పుట్టక పూర్వము ఘటము లేదు" అనుచు ఘటాభావమును అంగీకరించుచున్నారు. వారి మతానుసారము అభావము నాలుగు విధములు. (1) ప్రాగభావము (2) ప్రధ్వంసాభావము (3) అత్యంతాభావము (4) అన్యోన్యాభావము. "ఇహ ఘటో భవిష్యతి" అను ప్రతీతిలో ప్రాగభావము విషయము. "ఘటో ధ్వస్తః (నష్టః) "అను ప్రతీతిలో ప్రధ్వంసాభావము విషయము. "వాయౌ రూపం నాస్తి" - గాలియందు రూపము లేదు అను చోట అత్యంతాభావము విషయము. "ఘటః పటో న" - ఘటము పటము కాదు అను చోట, అన్యోన్యాభావము విషయము. అన్యోన్యాభావమే భేదము అని వ్యవహరింపబడును. అభావములని వ్యవహరింపబడు పదార్థము లన్నియు విచారింపగా భావరూపములే అని తేలును.

"భావాంతర మభావో హి కయాచి ద్వ్యపేక్షయా" — ఘటాభావ మనగా ఘటభావభావము కంటె వేఱగు పటరూపభావపదార్థమే అయి యున్నది.

మీమాంసక మతమున అభావము భావవ్యతిరిక్త పదార్థము కాదు. "పటః ఘటో న" అను ప్రతీతిలో "నఞ్" శబ్దము చేత గోచరమగు అన్యోన్యాభావము పటస్వరూపము. నఞ్ శబ్దప్రయోగము చేతనే అభావ వ్యవహారము గాని, ఆ అన్యోన్యాభావము ఒక వస్తువు (పదార్థము) కాదు. పటము ఘటము కంటె ఎట్లు భిన్నమైనదో, అట్లే ఘటాన్యోన్యాభావము గూడ ఘటముకంటె భిన్నమైనది గనుక పటస్వరూప మగుచున్నది. "స్వరూప పరరూపాభ్యాం సర్వం సదసదాత్మకం" అని పెద్దలు చెప్పుదురు. అనగా పటము పటరూపముతో భావపదార్థముగాను, ఘట తాదాత్మ్యము లేకపోవుటచేత అభావరూపముగాను ఉన్నది అని భావము. ఈ విధముగా అన్యోన్యాభావము భావరూపము అని తేలిన తరువాత "ఘటస్య ప్రాక్ ప్రధ్వంస అత్యంతాభావాః ఘటాద్భిన్నాః ఘటేన వ్యపదిశ్యమానత్వాత్ ఘటాన్యోన్యాభావవత్" అను అనుమానప్రమాణముచే అన్యోన్యాభావదృష్టాంతము చేత ఘట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భిన్నత్వము, భావరూపత్వము సిద్ధించుచున్నవి. ఈ అభావములు మఱియొక భావ పదార్థములై ఘటసత్తను నిరాకరింపలేకున్నవి. "భూతలే ఘటో నాస్తి" అను ఘటాత్యంతాభావము అధికరణ భూతల స్వరూపము. ఘటప్రాగభావ ప్రధ్వంసలు పిండ కపాలరూపములు. కనుక "ఉత్పత్తేః ప్రాక్ కార్యం అసత్" అను వాదము యుక్తము కాదు.

ఇదిగాక, యాస్క మహాముని షడ్భావవికారములను చెప్పుచు (జాయతే, అస్తి, వర్ధతే, విపరిణమతే, అపక్షీయతే, నశ్యతి) ఉత్పత్తి ధ్వంసములను ద్రవ్య ధర్మముగా వికారములలో చేర్చి భావరూపముగా పేర్కొనినాడు. ప్రధ్వంస గూడ, ద్రవ్యముయొక్క భావధర్మమే. అట్లే ఉత్పత్తి గూడ అంతకు ముందున్న ద్రవ్యము (పదార్థము) యొక్క వికారము (ధర్మము) గా పఠించినాడు. వేదాంగ నిరుక్తకారుడగు యాస్కునకు సద్వాదమే అభిమతముగాని, అసద్వాదము సమ్మతము కాదు.

"ఘటః పటో న" అనుచోట, ఘటాన్యోన్యాభావము పటస్వరూపమే అయియున్నది. అభావ మను పదార్థమే లేదు. అభావము లన్నియు భావస్వరూపములే. "ఘటస్య ప్రాగభావః" అనుచోట ఘటోత్పత్తికి పూర్వము ఘటస్వరూపము లేదని కాదు. అది మృద్రూపకారణమునందో, కపాలములందో ఉన్నదనియే భావము. కనుక "ఘటస్య ప్రాగభావః" అనువానికి అర్థమేమి యనగా, ఉన్న ఘటమునకే అభావమును కల్పించి "ఘటస్య" షష్ఠీవిభక్తిచే ఘటమునకు కల్పిత సంబంధమును వ్యవహరించుచున్నారు. "శిలాపుత్రకస్య శరీరమ్" అను వ్యవహారమునందు శిలాప్రతిమకు సప్త ధాతుమయమైన శరీరము లేదు, ఆ శరీరముతో సంబంధము ప్రతిమకు లేదు. రెండును కల్పితములే. అట్లే కల్పితములైన అభావ సంబంధములచే "ఘటస్య ప్రాగభావః" అను వ్యవహారము కాని, వస్తుతః ఘటస్వరూపము సద్రూపమైన వస్తువే అయి యున్నది. అభావము పదార్థాంతర మనినచో, కార్యము కారణాత్మకముగా సద్రూపమై ఎల్లప్పుడు ఉన్నది అని నిరూపించి అభావవాదము నిరాకరింపబడినది. మఱియు, కార్యోత్పత్తి యనగా, కార్యముయొక్క జన్మ. జన్మ అనగా కార్యమునకు కారణముతో ఆద్యక్షణసంబంధము, లేదా సత్తాసంబంధము అని అసత్కార్యవాదులు (వైశేషికులు) నిర్వచనము చేయుదురు. దీనిని బట్టి చూచినను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉత్పత్తికి పూర్వము "కార్యం సత్" అని అంగీకరింపవలసియుండును. ఏలయనగా, సంబంధము ద్వినిష్ఠము. రెండు వస్తువులు ఉన్నప్పుడు గాని, వాటికి సంబంధము చెప్పుట వీలుపడదు. భావ అభావములకు గాని, రెండు అభావములకు గాని, సంబంధము కుదరదు. ఆద్యక్షణమున కారణముతో సంబంధము కార్యమునకు చెప్పునపుడు ఆ కార్యము అంతకుముందు ఉండవలెను గదా ! మీరు లేదని చెప్పు చున్నారు. అభావరూపమగు ఘటకార్యమునకు కారణసంబంధము గాని, సత్తా సంబంధము గాని ఎట్లు కుదురును ? రెండవ సంబంధియే లేదు కదా ? విడివిడిగా నుండు రజ్జు ఘటములకు సంబంధమునకు పూర్వము సంబంధులు రెండు ఉండ వలయును అను నియమమే కాని, ఒకదాని నొకటి వదలి యుండని మృద్ఘటములకు విడిగా ముందు (సంబంధమునకు పూర్వము) సంబంధులు ఉండవలెనని నియమము లేదు అని చెప్పినచో ఇదియును సరికాదు.

మీ దృష్టిలో మృద్ఘటములు అయుతసిద్ధములు. ఒకదాని నొకటి వదలి యుండని వని భావము. ఘటోత్పత్తికి పూర్వము మృత్తు ఉన్నది, ఘటము లేదు అని మీరు చెప్పుచున్నారు గదా! అప్పుడు ఘటము మృత్తును వదలి అభావరూపములో నున్నది గనుక, మృద్ఘటములు అయుత సిద్ధములు కావు. కావున అసత్కార్యవాదిమతమున కార్యోత్పత్తి (కారణసంబంధముగాని, సత్తాసంబంధముగాని) కుదరనేరదు. కార్య మునకు ఉత్పత్తి కుదరవలెనన్న, అభివ్యక్తికి పూర్వము కారణమునందు సత్త (ఉనికి) అంగీకరించుటయే యుక్తము. ఇంతవరకు "నైవేహ కించన అగ్ర ఆసీత్" అనుచోట సృష్టికి పూర్వము కార్యము లేదు, కారణము లేదు అను బౌద్ధుల శూన్య వాదము, కారణమున్నది గాని, కార్యము లేదు అను తార్కికుల అసత్కార్యవాదము రెండును నిరాకరింపబడినవి.

'మృత్యునైవ ఇద మావృత మాసీత్ అశనాయయా అశనాయా హి మృత్యుః.'

అశితుం ఇచ్ఛా అశనాయా = తినవలయుననెడి కోరిక. అదియే మృత్యువు. ఆకలి కలిగినపుడు ఆహారమునకై ప్రయత్నించుట జంతువులను హింసించుట గూడ చూచుచున్నాము. అందువలన అది మృత్యువునకు హేతు వగుచున్నది. ప్రకృత మున, ఆకలి యను జీవధర్మము గల సమష్టిబుద్ధితత్త్వోపాధి గల హిరణ్యగర్భుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మృత్యు" శబ్దము చేత గ్రహింపబడుచున్నాడు. మృత్పిండము చేత ఘటాదులు ఆవృతమైనట్లు ఆ హిరణ్యగర్భబ్రహ్మ చేత పంచీకృత పంచ మహాభూత కార్యమగు ఈజగత్తు ఆవరింపబడినది. స్థూల ప్రపంచము అపంచీకృత పంచమహాభూత సూక్ష్మ సమష్టి హిరణ్యగర్భరూపముగా, కొంతకాలముండి తరువాత ప్రకట మగును. ఇచట ఆవరణము అనభివ్యక్త నామరూపముగా నున్న హిరణ్యగర్భతత్త్వమునకు గూడ కారణమైన అవ్యాకృత (సాభాస మాయారూపము) తత్త్వమునకు చెప్పవలసి యుండగా, అపంచీకృత పంచమహాభూత సమష్టి హిరణ్యగర్భతత్త్వమునకు చెప్పి మృత్యుశబ్దముచే గ్రహించుట ఎట్లు? అను శంక కలుగుచున్నది. దీనికి సమాధానము "అశనాయా హి మృత్యుః" అని శ్రుతి జీవలక్షణమును మృత్యువుగా నిర్వచించినది. కావున, ఆ అవ్యాకృత తత్త్వమే హిరణ్యగర్భరూపమును పొందినపుడు మృత్యుశబ్దముచే వ్యవహరింపబడును అని గ్రహించవలెను.

"తన్మనోఽకురుత" - ఆ ప్రకృతమగు మృత్యువు ఆలోచనాశక్తి గల, సంకల్పాదులతో కూడుకొనిన ప్రసిద్ధమగు మనస్సును సృజించెను.

"ఆత్మన్వీ స్యామ్ ఇతి"-నేను ఈ మనస్సుచే సృష్టికార్యమునందు సమర్థుడ నగుదు నని తలంచెను.

"సహ అర్చన్ అచరత్" - ఆ మృత్యువు (ప్రజాపతి – హిరణ్యగర్భుడు) అభివ్యక్తమగు మనస్సుతో తనను పూజించుకొనుచు (బాగున్నదని అనుకొనుచు)తాను కృతార్థుడను అని తలంచెను.

"తస్య అర్చతః ఆపః అజాయంత - ఆ ప్రజాపతి ఆ మనస్సుతో మహత్వమును పొందగా, ద్రవరూపములగు జలములు ఉద్భవించెను. తైత్తిరీయశ్రుతి ననుసరించి "ఆకాశ, వాయు, అగ్ని భూతత్రయసృష్టి అనంతరము" అని చేర్చుకొన వలెను. ఒక సృష్టిలో పంచభూతములు,మఱియొక సృష్టిలో భూతత్రయము,ఒకప్పుడు జలము మొదట సృజింపబడినవని అర్థము చేయరాదు. సృష్టిక్రమములో వికల్పము సంభవించదు. ఇచట జలముతో సృష్టి ప్రారంభించినను ఆకాశాది మూడు భూతములను సృజించినతరువాత అని నిర్ణయము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అర్చతో వై మే కం అభూత్ ఇతి" - ఆ ప్రజాపతి నేను పూజించుచుండగా పూజాంగమగు ఉదకము పుట్టెను అని తలంచెను.

"తదేవ అర్కస్య అర్కత్వం" - అందువలననే అశ్వమేధక్రతువునందలి చిత్యాగ్నికి అర్కనామము ఏర్పడినది. ప్రజాపతి సుఖసాధనమగు అర్చనము చేయుట వలన ఆయన నుండి యుద్భవించిన అగ్నికి (విరాట్టునకు) ఈ "అర్క" అను నామము గౌణముగా (అముఖ్యముగా) వర్తించుచున్నది.

"కగ్ంహ వా అస్మై భవతి య ఏవ మేత దర్కస్యార్కత్వం వేద" - ఎవరు అర్కనామముతో తెలిసికొని ఉపాసించునో అతనికి 'కం' జలము, సుఖము సమృద్ధిగా లభించును. ౧

బ్రా. ఆపో వా అర్క స్తద్యదపాగ్ం శర ఆసీ త్తత్సమహన్యత
సా పృథివ్యభవ త్తస్యా మశ్రామ్యత్ తస్య శ్రాన్తస్య తప్తస్య
తేజోరసో నిరవర్తతాగ్నిః. ౨

స త్రేధాఽఽత్మానం వ్యకురుతాదిత్యం తృతీయం వాయుం
తృతీయగ్ం స ఏష ప్రాణ స్త్రేధా విహితః తస్య ప్రాచీ దిక్శిరోఽసౌ
చాసౌ చేర్మౌ అథాస్య ప్రతీచీ దిక్పుచ్ఛ మసౌ చాసౌ చ సక్థ్యౌ
దక్షిణా చోదీచీ చ పార్శ్వే ద్యౌః పృష్ఠ మన్తరిక్ష ముదర మియ
ముర స్స ఏషోఽప్సు ప్రతిష్ఠితో యత్ర క్వచైతి తదేవ ప్రతితిష్ఠ
త్యేవం విద్వాన్. ౩

సోఽకామయత ద్వితీయో మ ఆత్మా జాయేతేతి స మనసా
వాచం మిథునగ్ం సమభవత్ అశనాయా మృత్యు స్తద్యద్రేత ఆసీ
త్స సంవత్సరోఽభవత్. న హ పురా తత స్సంవత్సర ఆస తమేతా
వన్తం కాల మబిభః. యావాన్ సంవత్సర స్తమేతావతః కాలస్య
పరస్తా దసృజత. తం జాత మభివ్యాదదాత్ స భాణకరో త్సైవ
వాగభవత్. ౪

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స ఐక్షత యది వా ఇమ మభిమగ్ంస్యే కనీయోఽన్నం కరిష్య ఇతి స తయా వాచా తేనాత్మనేదగ్ం సర్వ మసృజత యదిదం కించర్చో యజూగ్ంషి సామాని ఛన్దాగ్ంసి యజ్ఞాన్ ప్రజాః పశూన్ స యద్యదేవాసృజత త త్త దత్తు మధ్రియత సర్వం వా అ త్తీతి తదదితే రదితిత్వగ్ం సర్వస్యైతస్యాత్తా భవతి సర్వమస్యాన్నం భవతి య ఏవ మేత దదితే రదితిత్వం వేద. ౫

సోఽకామయత భూయసా యజ్ఞేన భూయో యజేయేతి. సోఽశ్రామ్య త్సతపోఽతప్యత తస్య శ్రా న్తస్య త ప్తస్య యశో వీర్య ముదక్రామత్ ప్రాణా వై యశో వీర్యం తత్ప్రాణేషూత్క్రా న్తేషు శరీరగ్ం శ్వయితు మధ్రియత తస్య శరీర ఏవ మన ఆసీత్. ౬

సోఽకామయత మేధ్యం మ ఇదగ్ం స్యా దాత్మన్వ్యనేన స్యా మితి తతోఽశ్వ స్సమభవ ద్యదశ్వ త్తన్మేధ్య మభూదితి తదే వాశ్వమేధస్యాశ్వమేధత్వమ్.ఏష హ వా అశ్వమేధం వేద య ఏన మేవం వేద. తమనవరుధ్యైవామన్యత. తగ్ం సంవత్సరస్య పరస్తా దాత్మన ఆలభత. పశూన్ దేవతాభ్యః ప్రత్యౌహత్.తస్మా త్సర్వ దైవత్యం ప్రోక్షితం ప్రాజాపత్య మాలభ న్తే. ఏష వా అశ్వమేధో య ఏష తపతి తస్య సంవత్సర ఆత్మాఽయ మగ్ని రర్క స్తస్యేమే లోకా ఆత్మాన స్తావేతా వర్కాశ్వమేధౌ. సోపున రేకైవ దేవతా భవతి మృత్యు రేవాప పునర్మృత్యుం జయతి నైనం మృత్యు రాప్నోతి మృత్యు రస్యాత్మా భవతి ఏతాసాం దేవతానా మేకో భవతి. ౭

ఇతి ద్వితీయం బ్రాహ్మణమ్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం. భా. ఆపో వా అర్కః-కః పున రసావర్క ఇతి. ఉచ్యతే - ఆపో వా - యా అర్చనాఙ్గభూతాః - తా ఏవార్కః - అగ్నేరర్కస్య హేతుత్వాత్, అప్సు చాగ్నిః ప్రతిష్ఠిత ఇతి. న పున స్సాక్షాదేవార్క స్తాః - తాసా మప్రకరణాత్. అగ్నేశ్చ ప్రకరణమ్. వక్ష్యతిచ "అయ మగ్ని రర్క" ఇతి. తత్ - తత్ర యదపాం శర ఇవ శరో దధ్న ఇవ మణ్డభూత మాసీత్ - తత్సమహన్యత - సఙ్ఘాత మాపద్యత తేజసా బాహ్యేనా న్తఃపచ్యమానం లిఙ్గవ్యత్యయేన వాయోఽపాం శరః - స సమహన్య తేతి సా పృథివ్యభవత్ సః-సఙ్ఘాతో యేయం పృథివీ-సాఽభవత్. తాభ్యోఽద్భ్యోఽణ్డ మభినిర్వృత్త మిత్యర్థః. తస్యాం - పృథివ్యా ముత్పాదితాయాం స మృత్యుః ప్రజాపతి రశ్రామ్యత్ - శ్రమయుక్తో బభూవ. సర్వోహి లోకః కార్యం కృత్వా శ్రామ్యతి. ప్రజాపతేశ్చ తన్మహత్కార్యం - యత్పృథివీసర్గః. కిం తస్య శ్రాన్తస్యేతి. ఉచ్యతే- తస్య శ్రాన్తస్య సంతప్తస్య - స్విన్నస్య తేజోరసః-తేజఏవ రస స్తేజోరసః సారో నిరవర్తత - ప్రజాపతిశరీరా న్నిష్క్రాన్త ఇత్యర్థః. కోఽసౌ నిష్క్రాన్తః. అగ్నిః సోఽణ్డస్యా న్తర్విరాట్ ప్రజాపతిః ప్రథమజః కార్యకరణసఙ్ఘాతవాన్ జాతః-సవై శరీరీ ప్రథమ ఇతి స్మరణాత్. ౨

శం. భా. సచ - జాతః ప్రజాపతి స్త్రేధా - త్రిప్రకార మాత్మానం స్వయ మేవ కార్యకరణసఙ్ఘాతం వ్యకురుత - వ్యభజదిత్యేతత్. కథం త్రేధేతి? ఆహ-ఆదిత్యం తృతీయం - అగ్నివాయ్వపేక్షయా త్రయాణాం పూరణం - అకురుతే త్యనువర్తతే. అగ్న్యాదిత్యాపేక్షయా వాయుం తృతీయమ్. తథా వాయ్వాదిత్యాపేక్షయాఽగ్నిం తృతీ యమితి ద్రష్టవ్యం - సామర్థ్యస్య తుల్యత్వాత్ త్రయాణాం సఙ్ఖ్యాపూరణత్వే. స ఏష ప్రాణః - సర్వభూతానా మగ్నివాయ్వాదిత్యరూపేణ విశేషత స్స్వేనైవ మృత్యాత్మనా త్రేధా విహితః - విభక్తః, న విరాట్స్వరూపోపమర్దనేన. తస్య - అస్య ప్రథమజస్యాగ్నే రశ్వమేధోపయోగికస్యార్కస్య విరాజ శ్చిత్యాత్మకస్యాశ్వస్యేవ దర్శన ముచ్యతే. సర్వా హి పూర్వోక్తోత్పత్తి రస్య స్తుత్యర్థే త్యవోచామ - ఇత్థ మసౌ శుద్ధజన్మేతి. తస్య ప్రాచీ దిక్ శిరః. - విశిష్టత్వసామాన్యాత్. అసౌచాసౌ చ - ఐశాన్యాగ్నేయ్యౌ ఈర్మౌ - బాహూ. ఈరయతే ర్గతికర్మణః. అథాస్య - అగ్నేః ప్రతీచీ దిక్పుచ్ఛం - జఘన్యో భాగః. ప్రాఙ్ముఖస్య ప్రత్యగ్దిక్సమ్బన్ధాత్. అసౌచాసౌ చ - వాయవ్య నైరృత్యౌ సక్థ్యౌ -సక్థినీ. పృష్ఠకోణత్వసామాన్యాత్. దక్షిణా చోదీచీ చ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పార్శ్వే - ఉభయ దిక్సమ్బన్ధసామాన్యాత్. ద్యౌః పృష్ఠ మన్తరిక్ష ముదరమితి పూర్వవత్. ఇయ మురః. - అధోభాగసామాన్యాత్. స ఏషః. - అగ్నిః ప్రజాపతి రూపో లోకాద్యాత్మకోఽగ్ని రప్సు ప్రతిష్ఠితః. "ఏవ మిమే లోకా అప్స్వన్త" రితి శ్రుతేః. యత్ర క్వచ - యస్మిన్ కస్మింశ్చిత్. ఏతి - గచ్ఛతి. తదేవ - తత్రైవ ప్రతితిష్ఠతి - స్థితిం లభతే. కోఽసౌ ఏవం - యథోక్త మప్సు ప్రతిష్ఠితత్వ మగ్నే ర్విద్వాన్ - విజానన్. గుణఫల మేతత్. 3

శం. భా. సోఽకామయత - యోఽసౌ మృత్యుః. - సోఽబాది క్రమేణాత్మనాఽఽత్మాన మణ్డస్యాన్తఃకార్యకరణ సఙ్ఘాతవన్తం విరాజ మగ్ని మసృజత - స త్రేధా చాత్మాన మకురుతేత్యుక్తమ్. స కిం వ్యాపార స్సన్నసృజతేతి. ఉచ్యతే - సః - మృత్యు రకామయత - కామితవాన్. కిం. ద్వితీయో మే - మమాత్మా - శరీరమ్. యేనాహం శరీరీ స్యాం - సః జాయేత - ఉత్పద్యే తేత్యేవ మేత దకామయత. స ఏవం కామయిత్వా మనసా పూర్వోత్పన్నేన వాచం - త్రయీ లక్షణాం మిథునం - ద్వన్ద్వభావం సమభవత్ - సమ్భవనం కృతవాన్. మనసా త్రయీ మాలోచితవాన్. త్రయీవిహితం సృష్టిక్రమం మనసా అన్వాలోచయ దిత్యర్థః. కోఽసౌ. అశనాయయా లక్షితో మృత్యుః. అశనాయా లక్షణో మృత్యు రిత్యుక్తమ్. తమేవ పరామృశతి - అన్యత్ర ప్రసఙ్గో మాభూదితి. తద్యద్రేత ఆసీత్. తత్ - తత్ర మిథునే యద్రేత ఆసీత్ - ప్రథమశరీరిణః ప్రజాపతే రుత్పత్తౌ కారణం రేతో బీజం జ్ఞానకర్మరూపం త్రయ్యాలోచనాయాం యద్దృష్టవా నాసీత్ - జన్మాన్తర కృతమ్. తద్భావభావితోఽప స్సృష్ట్వా తేన రేతసా బీజేనాప్స్వనుప్రవిశ్య అణ్డ రూపేణ గర్భీభూతః స సంవత్సరోఽభవత్ - స సంవత్సరకాలనిర్మాతా సంవత్సరః ప్రజాపతి రభవత్.

స హ పురా - పూర్వం తతః - తస్మా త్సంవత్సరకాలనిర్మాతుః ప్రజాపతేః సంవత్సరః కాలో నామ నాఽస హ బభూవ హ. తం - సంవత్సరకాలనిర్మాతార మన్తర్గర్భం ప్రజాపతిం యావానిహ ప్రసిద్ధః కాలః - ఏతావన్తం - ఏతావ త్సంవత్సరపరిమాణం కాల మబిభః - భృతవాన్. యావాన్ సంవత్సర ఇహ ప్రసిద్ధః - తతః పరస్తాత్ - కిం కృతవాన్ ? తమేతావతః కాలస్య - సంవత్సర మాత్రస్య పరస్తాత్ - ఊర్ధ్వ మసృజత - సృష్టవాన్. అణ్డ మభినదిత్యర్థః. తమేవం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుమారం జాత మగ్నిం ప్రథమశరీరిణం అశనాయావత్త్వా న్మృత్యు రభివ్యాదదాత్ - ముఖవిదారణం కృతవా నత్తుమ్. స చ కుమారో భీతః స్వాభావిక్యాఽవిద్యయా యుక్తో భాణి త్యేవంశబ్ద మకరోత్. సైవ వాగభవత్, వాక్శబ్దోఽభవత్. ౪

శం. భా. సఐక్షత-స ఏవం భీతం కృతరవం దృష్ట్వా మృత్యురైక్షత - ఈక్షితవాన్ అశనాయావానపి. యది - కదాచిద్వా ఇమం - కుమార మభిమంస్యే - అభిపూర్వో మన్యతి ర్హింసార్థః. హింసిష్య ఇత్యర్థః. కనీయోఽన్నం కరిష్యే కనీయః - అల్ప మన్నం కరిష్య ఇత్యేవ మీక్షిత్వా తద్భక్షణా దుపరరామ. బహు హ్యన్నం కర్తవ్యం దీర్ఘకాలభక్షణాయ - న కనీయః. తద్భక్షణే హి కనీయోఽన్నం స్యాత్ - బీజభక్షణ ఇవ సస్యాభావః. స ఏవం ప్రయోజన మన్నబాహుళ్య మాలోచ్యతయైవ - త్రయ్యా వాచా పూర్వోక్తయా తేనైవ చాత్మనా - మనసా మిథునీభావం - ఆలోచన ముపగమ్యోపగమ్యేదం సర్వం-స్థావరం జఙ్గమం చాసృజత యదిదం కించ-యత్కించేదమ్. కిం తత్. ఋచో యజూంషి సామాని, ఛన్దాంసి చ-సప్తగాయత్ర్యాదీని, స్తోత్ర శస్త్రాది కర్మాఙ్గభూతాం స్త్రివిధాన్మన్త్రాన్ గాయత్ర్యాది ఛన్దోవిశిష్టాన్, యజ్ఞాంశ్చ తత్సాధ్యాన్,ప్రజా స్తత్కర్త్రీః, పశూంశ్చ గ్రామ్యా నారణ్యాన్ కర్మసాధనభూతాన్, నను త్రయ్యా మిథునీభూతయాఽసృజతేత్యుక్తం - ఋగాదీనిహ కథ మసృజతేతి. నైష దోషః - మనస స్త్వవ్యక్తోఽయం మిథునీభావ స్త్రయ్యా. బాహ్యాః ఋగాదీనాం విద్యమానానా మేవ కర్మసు వినియోగభావేన వ్యక్తీభావః సర్గ ఇతి.

సః - ప్రజాపతి రేవమన్నవృద్ధిం బుద్ధ్వా యద్యదేవ - క్రియాం క్రియాసాధనం ఫలం వా కించి దసృజత - తత్తదత్తుం - భక్షయితు మధ్రియత - ధృతవాన్ మనః, సర్వం-కృత్స్నం వై. యస్మాదత్తీతి - తత్ - తస్మా దదితేః-అదితినామ్నో మృత్యో రదితిత్వం ప్రసిద్ధమ్. తథాచ మన్త్రః 'అదితి ర్ద్యౌ రదితి రన్తరిక్ష మదితి ర్మాతా స పితే' త్యాదిః. సర్వస్యైతస్య - జగతో ఽన్నభూతస్యాత్తా సర్వాత్మనైవ భవతి. అన్యథా విరోధాత్. నహి కశ్చి త్సర్వస్యైకోఽత్తా దృశ్యతే - తస్మా త్సర్వాత్మా భవతీత్యర్థః. సర్వ మస్యాన్నం భవతి అత ఏవ సర్వాత్మనో హ్యత్తుః సర్వ మన్నం భవతీత్యుపపద్యతే. య ఏవ మేతత్ - యథోక్త మదితేః - మృత్యోః ప్రజాపతేః సర్వస్యాదనా దదితిత్వం వేద - తస్యైతత్ఫలమ్. ౫

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం. భా. సోఽకామయతేతి - అశ్వాశ్వమేధయో ర్నిర్వచనార్థ మిదమాహ - భూయసా - మహతా యజ్ఞేన భూయః - పునరపి యజేయేతి. జన్మాన్తరకరణాపేక్షయా భూయశ్శబ్దః.స ప్రజాపతి ర్జన్మాన్తరేఽశ్వమేధేనాయజత్ -స తద్భావభావిత ఏవ కల్పాదౌ వ్యావర్తత. సోఽశ్వమేధక్రియాకారక ఫలాత్మత్వేన నిర్వృత్తస్సన్నకామయత భూయసా యజ్ఞేన భూయో యజేయేతి. ఏవం మహత్కార్యం కామయిత్వా లోకవ దశ్రామ్యత్. స తపోఽతప్యత తస్య శ్రాన్తస్య తప్తస్యేతి పూర్వవత్. యశో వీర్య ముదక్రామదితి స్వయమేవ పదార్థ మాహ - ప్రాణాః - చక్షురాదయో వై యశః - యశోహేతుత్వాత్. తేషు హి సత్సు ఖ్యాతిర్భవతి. తథా వీర్యమ్ - బలమస్మి న్ఛరీరే. నహ్యుత్క్రాన్తప్రాణో యశస్వీ బలవాన్భవతి - తస్మాత్ప్రాణా ఏవ యశో వీర్యం చాస్మి న్ఛరీరే. తదేవం ప్రాణలక్షణం యశోవీర్యముదక్రామత్ - ఉత్క్రాన్తవత్. తదేవం యశోవీర్యభూతేషు ప్రాణేషూత్క్రాన్తేషు తచ్ఛరీరం ప్రజాపతేః శ్వయితుమ్ - ఉచ్ఛూనభావం గన్తు మధ్రియత, మేధ్యం చాభవత్. తస్య - ప్రజాపతే శ్శరీరా న్నిర్గతస్యాపి తస్మిన్నేవ శరీరే మన ఆసీత్. యథా కస్యచిత్ప్రియే విషయే దూరంగతస్యాపి మనో భవతి - తద్వత్. ౧

శం. భా స తస్మిన్నేవ శరీరే గతమనా స్సన్ కిమకరోదితి. ఉచ్యతే-సోఽకామయత. కథం. మేధ్యం - మేధార్హం. యజ్ఞియం మే - మమేదం - శరీరం స్యాత్. కించ - ఆత్మన్వీ - ఆత్మవాంస్తేన శరీరేణ - శరీరవాన్ స్యామితి ప్రవివేశ. యస్మా త్తచ్ఛరీరం మద్వియోగా ద్గతయశోవీర్యం సదశ్వత్-అశ్వయత్. తతః-తస్మాదశ్వ స్సమభవత్ - తతో ఽశ్వనామా ప్రజాపతిరేవ సాక్షా దత్ర స్తూయతే. యస్మాచ్చ పున స్తత్ప్రవేశా ద్గతయశోవీర్యత్వా దమేధ్యం సన్మేధ్య మభూ త్తదేవ - తస్మాదేవాశ్వమేధస్య - అశ్వమేధనామ్నః క్రతో రశ్వమేధత్వం - అశ్వమేధ నామలాభః. క్రియాకారక ఫలాత్మకో హి క్రతుః -స చ ప్రజాపతిరేవేతి స్తూయతే. క్రతునిర్వర్తకస్యాశ్వస్య ప్రజాపతిత్వ ముక్తమ్. ఉషా వా అశ్వస్య మేధ్యస్యేత్యాదినా. తస్యైవాశ్వస్య మేధ్యస్య. ప్రజాపతిస్వరూపస్యాగ్నేశ్చ యథోక్తస్య, క్రతుఫలాత్మరూపతయా సమస్యోపాసనం విధాతవ్య మిత్యారభ్యతే. పూర్వత్ర క్రియాపదస్య విధాయకస్యాశ్రుతత్వాత్, క్రియాపదాపేక్షత్వాచ్చ ప్రకరణస్యాయ మర్థోఽవగమ్యతే. ఏష హ వై అశ్వమేధం క్రతుం వేద - యః కశ్చి దేవ మశ్వ మగ్నిరూప మర్కం

A1-6)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చ యథోక్త మేవం - వక్ష్యమాణేన సమాసేన ప్రదర్శ్యమానేన విశేషణేన విశిష్టం వేద - స ఏషోఽశ్వమేధం వేద - నాన్యః. తస్మాదేవం వేదితవ్య ఇత్యర్థః.

కథం. తత్ర పశువిషయమేవ తావద్దర్శనమాహ -తత్ర ప్రజాపతి ర్భూయసా యజ్ఞేన భూయో యజేయేతి కామయిత్వా ఆత్మానమేవ పశుం మేధ్యం కల్పయిత్వా తం పశు మనవరుధ్యైవ - ఉత్సృష్టం పశు మవరోధ మకృత్వైవముక్తప్రగ్రహ మమన్యత - అచిన్తయత్. తం సంవత్సరస్య పూర్ణస్య పరస్తాత్ -ఊర్ధ్వ మాత్మనే- ఆత్మార్థ మాలభత -ప్రజాపతిదేవతాత్మకత్వేనేత్యేతత్. ఆలభత-ఆలంభం కృతవాన్ పశూన్ - అన్యాన్ గ్రామ్యా నారణ్యాంశ్చ దేవతాభ్యః - యథాదైవతం ప్రత్యౌహత్ - ప్రతిగమితవాన్. యస్మాచ్చైవం ప్రజాపతి రమన్యత - తస్మాదేవ మన్యోఽప్యుక్తేన విధినాఽఽత్మానం పశు మశ్వం మేధ్యం కల్పయిత్వా సర్వదైవత్యోఽహం ప్రోక్ష్యమాణ ఆలభ్యమాన స్త్వహం మద్దైవత్య ఏవ స్యాం - అన్యే - ఇతరే పశవో గ్రామ్యారణ్యా యథాదైవత మన్యాభ్యో దేవతాభ్య ఆలభ్యన్తే మదవయవభూతాభ్య ఏవేతి విద్యాత్. అత ఏవేదానీం సర్వదైవత్యం ప్రోక్షితం ప్రాజాపత్య మాలభన్తే యాజ్ఞికాః.

ఏవం ఏషవా అశ్వమేధో య ఏష తపతి యస్త్వేవం పశుసాధనకః క్రతుః - స ఏష సాక్షాత్ఫలభూతో నిర్దిశ్యతే. ఏష వా అశ్వమేధః. కోఽసౌ. య ఏష సవితా తపతి - జగదవభాసయతి తేజసా. తస్యాస్య క్రతుఫలాత్మనః సంవత్సరః - కాలవిశేష ఆత్మా - శరీరమ్. తన్నిర్వర్త్యత్వా త్సంవత్సరస్య. తస్యైవ క్రత్వాత్మనోఽగ్నిసాధ్యత్వాచ్చ ఫలస్య క్రతుత్వరూపేణైవ నిర్దేశః. అయం - పార్థివోఽగ్నిరర్కస్సాధనభూతః. తస్య చార్కస్య క్రతౌ చిత్యస్యేమే లోకా స్త్రయోఽప్యాత్మానః - శరీరావయవాః. తథా చ వ్యాఖ్యాతం తస్య ప్రాచీ దిగిత్యాదినా. తావగ్న్యాదిత్యౌ పేతౌ యథావిశేషితా వర్కాశ్వమేధౌ క్రతుఫలే. అర్కో యః పార్థివోఽగ్నిః స సాక్షాత్క్రతురూపః క్రియాత్మకః. క్రతో రగ్నిసాధ్యత్వా త్తద్రూపేణైవ నిర్దేశః. క్రతుసాధ్యత్వాచ్చ ఫలస్య క్రతురూపేణైవ నిర్దేశ ఆదిత్యోఽశ్వమేధ ఇతి.

తౌ సాధ్యసాధనౌ క్రతుఫలభూతా వగ్న్యాదిత్యౌ సా ఉ పునః - భూయ ఏకైవ దేవతా భవతి. కా సా ? మృత్యురేవ. పూర్వ మప్యేకైవాసీత్-క్రియాసాధనఫలభేదాయ విభక్తా - తథాచోక్తం "స త్రేధాఽఽత్మానం వ్యకురుత" ఇతి. సా పునరపి క్రియా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రియా నిర్వృత్త్యుత్తరకాల మేకైవ దేవతా భవతి మృత్యురేవ ఫలరూపః. యః పున రేవ మేన మశ్వమేధం మృత్యు మేకాం దేవతాం వేద - అహ మేవ మృత్యు రస్మి అశ్వమేధసికా దేవతా సా మద్రూపాశ్వాగ్ని సాద్యేతి - సోఽపజయతి పునర్మృత్యుం -పునర్మరణమ్. సకృన్మృత్వా పునర్మరణాయ స జాయత ఇత్యర్థః. అపజితోఽపి మృత్యు రేనం పునరాప్నుయా దిత్యాశఙ్క్యాహ- నైనం మృత్యు రాప్నోతి. తస్మాత్ మృత్యురస్య ఏవంవిద ఆత్మా భవతి. కించ - మృత్యురేవ ఫలరూపస్సన్ ఏతాసాం దేవతానా మేకో భవతి. తస్యైతత్ఫలమ్.

ఇతి ద్వితీయ బ్రాహ్మణభాష్యమ్.

అర్క నామ నిర్వచనము :

"ఆపో వా అర్కః" — పూజాంగమగు జలమే అర్క శబ్దమునకు అర్థము. ఇది కాక, జలమునుండి అర్కమను అగ్ని ఉద్భవించుచున్నది. "అప్సు చ అగ్నిః ప్రతిష్ఠితః" - జలమందు అగ్ని ప్రతిష్ఠింపబడినది అను శ్రుతి అగ్నికి కారణముగా జలమును పేర్కొనుచున్నది. ఇది అగ్నిప్రకరణము. "అయ మగ్ని రర్కః" అని ముందు అర్కశబ్దముతో అగ్నిని శ్రుతి పేర్కొనుచున్నది. కనుక, అర్కసంజ్ఞ గల అగ్నికి జలము కారణ మగుటచేత జలమందు అర్క శబ్దము అముఖ్యవ్యవహారము (ఔపచారికము).

"యత్ అపాం శరః ఆసీత్ తత్ సమహన్యత సా పృథివీ అభవత్" -

జలమునందు పైన పెరుగుమీద మీగడ వలె సారమగు భాగము ఏది కలదో, అది గడ్డ కట్టుకొనెను. అదియే భూమి ఆయెను. బాహ్య తేజస్సు వలన, గాలివలన, నీరు గడ్డకట్టుకొని భూమిగా మారినది. తరువాత బ్రహ్మాండము ఏర్పడినది.

"తస్యా మశ్రామ్యత్ తస్య శ్రాన్తస్య తప్తస్య తేజోరసో నిరవర్తతాగ్నిః" భూమి, బ్రహ్మాండము సృజింపబడగా, ఆ మృత్యువు, అనగా హిరణ్యగర్భబ్రహ్మ (ప్రజాపతి) అలసిపోయెను. లోకములో పని చేసినవారు అలసిపోవుట సహజము గదా! ప్రజాపతి మహత్కార్యమగు పృథివీసృష్టిని చేసి అలసిపోయెను. అట్టి ప్రజాపతి శరీరమునుండి స్థూల ప్రపంచము శరీరముగా గల విరాట్ (దేహేంద్రియ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంఘాతములు కలవాడు, శరీరి) పనిచేసి చెమటపట్టిన శరీరమునుండి తేజస్సారము వెడలినటుల ఉద్భవించెను (బయటకు వచ్చెను).

"స త్రేధాఽఽత్మానం వ్యకురుతాదిత్యం తృతీయం వాయుం తృతీయగ్ం స ఏష ప్రాణః - త్రేధా విహితః".

ఆ పుట్టిన ప్రజాపతి అనగా విరాట్ అగ్ని, ఆదిత్య, వాయురూపమున మూడు విధములుగా ఆయెను. ఆ యీ మూడు రూపములను ధరించిన విరాట్ ప్రాణము, అనగా హిరణ్యగర్భుడే అయియుండి మూడురూపములతో విభక్తుడాయెను.

ఇకముందు ప్రథమ శరీరి, అశ్వమేధ చిత్యాగ్నిస్వరూపుడు నగు అగ్ని, అర్క సంజ్ఞలు గల విరాట్ యొక్క ఉపాసనము, అనగా అగ్నిదర్శనము పూర్వబ్రాహ్మణమున అశ్వోపాసనము చెప్పినట్లు ఈ రెండవ బ్రాహ్మణమున చెప్పబడుచున్నది. ఉపాస్యమగు అగ్నిని స్తుతించుట కొఱకు అగ్నియొక్క పవిత్రమగు జన్మ వర్ణింపబడినది.

"తస్య ప్రాచీ దిక్ శిరః అసౌ చ అసౌచ ఈర్మౌ అథాస్య ప్రతీచీ దిక్ పుచ్ఛం అసౌచ సక్థ్యౌ దక్షిణా చ ఉదీచీ చ పార్శ్వే ద్యౌః పృష్ఠం సక్థ్యౌ అంతరిక్ష ముదర మియం ఉరః."

ఆ అగ్ని యొక్క శిరస్సు తూర్పుదిక్కు. బాహువులు ఈశాన్య ఆగ్నేయ మూలలు, వెనుకభాగము ఈ అగ్నికి పడమటి దిక్కు. ఊరువులు (తొడలు) వాయవ్య, నైరృతి మూలలు. పార్శ్వములు దక్షిణ ఉత్తర దిక్కులు. పృష్ఠభాగము ద్యులోకము ఉదరము అంతరిక్షము, వక్షస్థలము పృథివి.

అశ్వమేధక్రతువులోని చయనాగ్నితో విరాట్పురుషుని అభేదముగా, తలంచి యీ విరాట్పురుషుని యొక్క శిరస్సు మొదలగు అవయవములందు తూర్పు మొదలగు దిక్కులుగా ఉపాసించుట, పృష్ఠాది అవయవములందు ద్యులోకాదిసృష్టిగా అనగా లోకరూపములుగా భావించుట - ఉపాసన చెప్పబడినది.

"స ఏషోఽప్సు ప్రతిష్ఠితో యత్ర క్వచైతి తదేవ ప్రతితిష్ఠత్యేవం విద్వాన్"—

ఆ యీ అగ్ని జలమునందు ప్రతిష్ఠితము."ఏవం ఇమే లోకాః అప్స్వంతః"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అను శ్రుతి వలన విరాట్ రూపుడగు అగ్ని భూరాది లోకములు స్వరూపముగా కలిగి యున్నాడు. అగ్ని జలమునందు ప్రతిష్ఠితము అని ప్రతిష్ఠితత్వగుణముతో ఉపాసన చేసినవాడు ఎచటికి వెళ్ళినను నిలుకడతో సుఖముగా నుండును. 3

"సోఽకామయత ద్వితీయో మే ఆత్మా జాయేత ఇతి స మనసా వాచం మిథునం సమభవత్ అశనాయా మృత్యుః"

ఏ హిరణ్యగర్భుడు జలమును సృజించి దేహేంద్రియ సంఘాతము గల విరాడగ్నిని సృజించెనో, ఆ మృత్యువు, అనగా హిరణ్యగర్భుడు (సూత్రాత్మ) నాకు రెండవ ఆత్మ, అనగా శరీరము కలుగు గాక అని తలంచెను. అతడు ఈ విధముగా సంకల్పించి మనస్సుతో వేదత్రయాత్మకమగు వాక్కుతో కలసి మిథునభావమును పొందెను. అనగా వేదత్రయమునందు చెప్పబడిన సృష్టిక్రమమును మనస్సుతో పర్యాలోచన చేసెను.

"తద్యత్ రేతః ఆసీత్ సః సంవత్సరో అభవత్ సః పురా తతః సంవత్సరఆస"

ఆ హిరణ్యగర్భుడు విరాడుత్పత్తికి కారణమగు రేతస్సును, అనగా ప్రకృతమున జ్ఞానకర్మరూపమగు బీజమును వేదపర్యాలోచనలో చూచెను. జన్మాంతరకృతమగు ఆ జ్ఞానకర్మల భావనచే జలమును సృజించి అండరూపముగా (విరాడ్రూపముగా) కొంత కాలము ఉండి సంవత్సరకాలనిర్మాత యగు ప్రజాపతి (ఆదిత్యుడు) ఆయెను. అంతకు పూర్వము ఆదిత్యుడు లేనందున, అహోరాత్రమూలమగు సంవత్సరవ్యవహారము లేకుండెను.

"తం ఏతావన్తం కాలం అబిభః యావాన్ సంవత్సరః తం ఏతావతః కాలస్య పరస్తాత్ అసృజత"

ఆ హిరణ్యగర్భుడు సంవత్సరనిర్మాత యగు విరాట్‌ను, సంవత్సరకాలము అండరూపముగా గర్భమున ధరించి, తరువాత యా విరాట్‌ను సృజించెను. అనగా సంవత్సర కాలానంతరము గ్రుడ్డులో నుండి పిల్లలు వచ్చినట్లుగా, లోకములతో విరాట్పురుషుడు సృజింపబడెను.

"తం జాతం అభివ్యాదదాత్ స భాన్ అకరోత్ స ఏవ వాక్ అభవత్"

మృత్యురూపుడగు హిరణ్యగర్భుడు ఆకలిచే ప్రథమశరీరి యగు కుమారుని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మ్రింగుటకు నోరు తెరచెను. ఆ పిల్లవాడు భయముచే "భాన్" అని అవ్యక్త శబ్దమును చేసెను. అక్కడనుండి భూాదిశబ్దములు ఏర్పడినవి.

"స ఐక్షత యది వా ఇమం అభిమంస్యే కనీయః అన్నం కరిష్యే ఇతి స తయా వాచా ఆత్మనా ఇదగ్ం సర్వం అసృజత" :—

మృత్యువు భయపడిన కుమారుని చూచి ఆలోచించెను. విత్తనములను భక్షించినచో, ఆహారసమృద్ధి ఉండదు. విరాట్పురుషుని, బీజరూపముగా నున్నవానిని గ్రసించినచో నాకు ఆహారము తగ్గిపోవును. కనుక వేదవాక్కుతోను, మనస్సుతోను పునరాలోచనము చేసి విరాట్పురుష శరీరమగు స్థావరజంగమ సృష్టిని (జగత్తును) చేసెను.

"యదిదం కించ ఋచః యజూగ్ంషి సామాని ఛందాగ్ంసి యజ్ఞాన్ ప్రజాః పశూన్"

ఇదిగాక, ఋగ్యజుస్సామవేదములను, గాయత్రి, ఉష్ణిక్, అనుష్టుప్ మొదలగు ఛందస్సులను, యజ్ఞములను, ప్రజలను, గ్రామ్యపశువులను, ఆరణ్యక పశువులను సృజించెను. ఇదివఱకు "మనసా వాచా మిథునం సమభవత్" అను చోట అవ్యక్తవేద సృష్టి చెప్పబడినది. ఇచట హౌత్ర, ఔద్గాత్ర, ఆధ్వర్యవ కర్మవినియోగము గల వ్యక్త వేదసృష్టి చెప్పబడినది.

"సః యత్ యదేవ అసృజత తత్తత్ అత్తుం అధ్రియత సర్వం వా అత్తీతి తదదితేః అదితిత్వం"

ఆ ప్రజాపతి, అనగా హిరణ్యగర్భుడు సృష్టి విస్తరించిన తరువాత అన్న వృద్ధిని చూచి క్రియాఫలసాధనములను వేనిని సృజించెనో, వానిని భక్షించుటకు ఉద్యుక్తుడాయెను. సర్వమును భక్షించుటకు మనస్సు కలవాడగుటవలన "అదితి" యయ్యెను. "అత్తి ఇతి అదితిః" భక్షించుచున్నాడు కనుక, అదితి నామము కలవాడు ఆయెను. "అదితిః ద్యౌః, అదితిః అంతరిక్షం, అదితిః మాతా స పితా" అను మంత్రము ద్యులోక, అంతరిక్ష, మాతాపితలకు అదితి (హిరణ్యగర్భ) రూపత్వమును చెప్పుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"సర్వస్య ఏతస్య అత్తా భవతి" - ఈ సమస్త ప్రపంచమునకు ఈ హిరణ్యగర్భుడు భోక్త యగును. ఆయనకు ఈజగత్తు భోజ్యము (అన్నము). అనగా ఆయన అదితిరూపమున సర్వాత్మకుడు. అనగా సర్వము శరీరముగా కలవాడు. ఆయనకు భోగ్యముగా ఈజగత్తు ఉండును.

"సర్వపస్య అన్నం భవతి య ఏవం ఏతత్ అదితేః అదితిత్వం వేద" –

ఎవడు అదితినామముతో ఆ ప్రజాపతిని, అనగా హిరణ్యగర్భుని తన రూపముగా ధ్యానము చేయునో, ఆ ఉపాసకుడు సర్వాత్మ ప్రజాపతిభావమును పొంది తాను భోక్తృరూపములోనే యుండి మఱియొకరికి కింకరుని వలె ఆజ్ఞానువర్తియై భోగ్యముగా నుండడు.

అశ్వ అశ్వమేధ నామనిర్వచనము :

"సోఽకామయత భూయసా యజ్ఞేన భూయో యజేయ ఇతి" ఆ ప్రజాపతి మహాపుణ్య క్రతువగు అశ్వమేధయాగమును మరల చేయతలంచెను.

పూర్వకల్పమున ఉత్తమ జన్మయందు అశ్వమేధక్రతువును ఆచరించి యీ కల్పమున హిరణ్యగర్భుడాయెను. అతీత జన్మ కర్మఫలమును హిరణ్యగర్భబ్రహ్మ రూపముగా ఇప్పుడు అనుభవించుచున్నాడు. కనుక, పూర్వకర్మవాసనతో మరల యజ్ఞము చేయుదును అని హిరణ్యగర్భుడు తలంచెను.

"సః అశ్రామ్యత్ స తపో తప్యత తస్య శ్రాంతస్య తప్తస్య యశో వీర్యం ఉదక్రామత్ ప్రాణా వై యశో వీర్యమ్"

ఈ విధముగా మహాత్కార్యమును తలపెట్టి సాధారణజనుని వలె ఆ హిరణ్యగర్భుడు అలసట నొందెను. అతడు తపస్సు చేసెను. అలసిన, తపస్సు చేసిన ఆ ప్రజాపతికి యశోవీర్యములు వెడలిపోయెను. చక్షురాది ఇంద్రియములు, యశస్సు శరీరబలము అయియున్నవి. ఇంద్రియములు కలవాడే ఖ్యాతిని ఆర్జించును, బలవంతుడును అగును.

"తత్ప్రాణేషు ఉత్క్రాన్తేషు శరీరం శ్వయితు మ్రియత తస్య శరీర ఏవ మన ఆసీత్" –

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆవిధముగా యశోవీర్యములకు కారణములగు ప్రాణములు, అనగా ఇంద్రియములు శరీరమునుండి ఉత్క్రమణము (బయలువెడలుట) చేయగా ఆ ప్రజాపతి శరీరము (అశ్వయత్ =) ఉబ్బిపోయెను. అపవిత్రము కూడ ఆయెను. ప్రాణోత్క్రమణానంతరము కూడ ప్రజాపతికి ఆ శరీరమునందు మనసు ఆయెను. అనగా ఆసక్తి గలవాడాయెను.

"సోఽకామయత మేధ్యం మే ఇదం స్యాత్ ఆత్మన్వీ అనేన స్యామితి తతో అశ్వ స్సమభవత్ యదశ్వత్ తన్మేధ్య మభూదితి తదేవ అశ్వమేధస్య అశ్వమేధత్వమ్' –

అతడు ఈ శరీరము యజ్ఞార్హమగు గాక, మఱియు దీనిచే నేను శరీరిని అగుదును గాక అని తలంచి మరల ప్రవేశించెను. అందువలన ప్రజాపతి అశ్వనామము కలవాడాయెను. మరల ప్రవేశించుటచే ఆ శరీరము యజ్ఞార్హమై పవిత్రమాయెను. కనుక, అశ్వమేధ క్రతువునకు 'అశ్వమేధ' మను నామము ఏర్పడినది. ఇచట క్రత్వంగమగు అశ్వము, అశ్వమేధక్రతువు ప్రజాపతిగా స్తుతింపబడుచున్నవి. ప్రజాపతి శరీరమునకు ప్రాణోత్క్రమణము వలన కలిగిన అశ్వనామము ఆ శరీరమునందు ప్రీతి గలిగి మరల ప్రవేశించి తాదాత్మ్యమును పొందుట వలన ప్రజాపతికి అశ్వసంజ్ఞ కలిగినది. క్రత్వంగపశువు గూడ అశ్వసంజ్ఞ గలదగుటచే దానిని ప్రజాపతిగా ఉపాసింపవలెను. ఆ శరీరమున ప్రాణములతో హిరణ్యగర్భుడు మరల ప్రవేశించుట వలన పవిత్ర (మేధ్య) మైనది. కనుక, క్రతువునకు అశ్వమేధ సంజ్ఞ కలిగినది.

"ఏష హ వా అశ్వమేధం వేద య ఏనం ఏవం వేద" –

ఎవడు ఈ అశ్వమును అగ్నిరూపముగాను, అర్కరూపముగాను, ఈ విధముగా తెలిసికొనుచున్నాడో, అతడే అశ్వమేధక్రతువును తెలిసినవాడు. క్రతువు క్రియాకారకఫలాత్మకము, ప్రజాపతిరూపము. క్రత్వంగమైన అశ్వము కూడ ప్రజాపతియే. ఆ క్రతువులోని సాధనమగు అగ్ని కూడ ప్రజాపతి స్వరూపమే. ఇచట అనేక గుణములతో అగ్న్యుపాసనము చెప్పబడుచున్నది.

"తం అనవరుధ్యైవ అమన్యత తం సంవత్సరస్య పరస్తాత్ ఆత్మనే ఆలభత పశూన్ దేవతాభ్యః ప్రత్యౌహత్, తస్మాత్ సర్వదైవత్యం ప్రోక్షితం ప్రాజాపత్యం ఆలభన్తే" –

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యజ్ఞము చేయదలంచిన ప్రజాపతి తననే పవిత్రమగు పశువునుగా భావించి సంవత్సరకాలము పశుబంధనము లేకనే యుండి తరువాత ఆత్మార్థమై ప్రజాపతి దేవతాకమగు అశ్వాలంభనమును చేసినవాడాయెను. అగ్ని, ఇంద్రాది దేవతలకు గ్రామ్య ఆరణ్యక పశువులను శాస్త్రోక్తప్రకారముగా ఆలంభనము చేసెను. కనుక నేడుకూడ యాగము చేయతలంచినవారు తననే పవిత్రమగు అశ్వమునుగా భావించి, తనను సర్వదేవతాస్వరూపుడగు ప్రజాపతిగా కల్పన చేసి ప్రజాపతిదేవత కొఱకే మంత్రసంస్కృత జలముచే అశ్వమును ప్రోక్షించి సంస్కృతమగు ప్రజాపతిదేవతాకమగు అశ్వమును పశుబంధనము లేకనే ఆలంభనము చేయుచున్నారు.

"ఏష వా అశ్వమేధః య ఏష తపతి తస్య సంవత్సర ఆత్మా అయ మగ్ని రర్కః తస్య ఇమే లోకాః ఆత్మానః తావేతే అర్కాశ్వమేధౌ సో పునః ఏకైవ దేవతా భవతి మృత్యురేవ" —

జగత్తును తన తేజస్సుచే ప్రకాశింపచేయునట్టి సవిత, అనగా సూర్యుడు ఈ అశ్వమేధము అయియున్నాడు. ఆ సూర్యునకు సంవత్సరము శరీరము. ఈ యజ్ఞము లోని సమిధారూఢమగు అగ్ని అర్కుడు. క్రతువునందలి చిత్యాగ్నికి ఈమూడు లోకములు శరీరావయవములు. అశ్వమేధక్రతువునకు అగ్ని సాధనము, ఆదిత్యుడు ఫలము అయి యున్నారు. అగ్నిచే క్రతువు ఆచరింపబడుచున్నది. కనుక అగ్నినే అశ్వమేధక్రతువునుగా నిర్దేశించుచున్నారు. అట్లే క్రతుఫలము ఆదిత్యుడైనందున, "ఆదిత్యః అశ్వమేధః" అని అశ్వమేధక్రతువు ఆదిత్యదేవతగా చెప్పబడుచున్నది. అశ్వమేధక్రతువునకు సాధనమైన అగ్నియు, ఫలమైన సూర్యుడును ఇరువురు మరల ఒకే దేవత, అనగా మృత్యువు (హిరణ్యగర్భుడు) అగుచున్నారు.

"అప పునః మృత్యుం జయతి నైనం మృత్యురాప్నోతి మృత్యుః అస్య ఆత్మా భవతి ఏతాసాం దేవతానాం ఏకో భవతి" —

ఎవరు ఈ అశ్వమేధమును ఏకదేవతారూపముగా నేనే మృత్యు సంజ్ఞ గల ప్రజాపతిని, అశ్వమేధమునందలి ఏకదేవతను, నా రూపములగు అశ్వాగ్నులచే ఈ క్రతువు అనుష్ఠింపబడు చున్నది అని తెలిసికొందురో, వారు అపమృత్యువునకు పాల్పడరు. మరణానంతరము మరల జన్మను పొందరు. హిరణ్యగర్భరూపముతో నుందురు. అగ్ని ఆదిత్యాది దేవతలు గూడ ఈ హిరణ్యగర్భ అంశలగుటచే ఆ అగ్ని ఇంద్రాదిదేవతలతో గూడ అభేదముపొంది సాయుజ్యమును పొందెదరు.

ద్వితీయ బ్రాహ్మణము సమాప్తము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అథ తృతీయం బ్రాహ్మణమ్

బ్రా. ద్వయా హ ప్రాజాపత్యా దేవాశ్చాసురాశ్చ, తతః కానీయసా ఏవ దేవా జ్యాయసా అసురాః త ఏషు లోకేష్వస్పర్ధన్త తే హ దేవా ఊచుర్హన్తాసురాన్యజ్ఞ ఉద్గీథేనాత్యయామేతి. ౧

శం. భా. ద్వయా హేత్యాది - అస్య కః సమ్బన్ధః. కర్మణాం జ్ఞానసహితానాం పరాగతి రుక్తా మృత్యాత్మభావోఽశ్వమేధగత్యుక్త్యా. అథేదానీం మృత్యాత్మభావ సాధనభూతయోః కర్మజ్ఞానయో ర్యత ఉద్భవః తత్ప్రకాశనార్థ ముద్గీథబ్రాహ్మణ మారభ్యతే. నను మృత్యాత్మభావః పూర్వత్ర జ్ఞానకర్మణోః ఫలముక్తమ్. ఉద్గీథజ్ఞాన కర్మణోస్తు మృత్యాత్మభావాతిక్రమణం ఫలం వక్ష్యతి. అతో భిన్నవిషయత్వాత్ఫలస్య న పూర్వకర్మజ్ఞానోద్భవ ప్రకాశనార్థత్వమితి చేత్. నాయం దోషః. అగ్న్యాది దేవతాత్మభావత్వా దుద్గీథఫలస్య పూర్వత్రాప్యేతదేవ ఫలముక్తమ్ "ఏతాసాం దేవతానామేకో భవ" తీతి. నను మృత్యు మతిక్రాన్త ఇత్యాది విరుద్ధమ్. న - స్వాభావిక పాప్మాసఙ్గవిషయత్వా దతిక్రమణస్య.

కోఽసౌ స్వాభావికః పాప్మాసఙ్గో మృత్యుః-కుతో వా తస్యోద్భవః- కేన వా తస్యాతిక్రమణం - కథం చే త్యేతస్యార్థస్య ప్రకాశనాయాఖ్యాయికాఽఽరభ్యతే. కథం. ద్వయాః-ద్విప్రకారాః. హ ఇతి పూర్వవృత్తావద్యోతకో నిపాతః. వర్తమాన ప్రజాపతేః పూర్వజన్మని యద్వృత్తం - తదేవ ద్యోతయతి హ శబ్దేన. ప్రాజాపత్యాః — ప్రజాపతేః పూర్వజన్మావస్థస్యాపత్యాని ప్రాజాపత్యాః. కే తే దేవాశ్చాసురాశ్చ — తస్యైవ ప్రజాపతేః ప్రాణా వాగాదయః. కథంపున స్తేషాం దేవాసురత్వమ్? ఉచ్యతే — శాస్త్రజనిత జ్ఞానకర్మభావితాః ద్యోతనా ద్దేవా భవన్తి. త ఏవ స్వాభావిక ప్రత్యక్షానుమాన జనిత దృష్టప్రయోజన కర్మజ్ఞానభావితా అసురాః — స్వేష్వేవాసుషు రమణాత్. సురేభ్యో వా — దేవేభ్యోఽన్యత్వాత్.

యస్మాచ్చ దృష్టప్రయోజన జ్ఞానకర్మభావితా అసురాః — అతః — తస్మాత్ కానీయాంస ఏవ కానీయసాః. స్వార్థేఽణి వృద్ధిః. కనీయాంసః —అల్పా ఏవ దేవాః. జ్యాయసా అసురాః — జ్యాయాంసోఽసురాః. స్వాభావికీ హి కర్మజ్ఞానప్రవృత్తి ర్మహత్తరా ప్రాణానాం శాస్త్రజనితాయాః కర్మజ్ఞానప్రవృత్తేః — దృష్టప్రయోజనత్వాత్. అతఏవ కనీయస్త్వం దేవానాం — శాస్త్రజనిత ప్రవృత్తే రల్పత్వాత్. అత్యన్త యత్న సాధ్యా హి సా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తే దేవాశ్చాసురాశ్చ ప్రజాపతిశరీరస్థాః ఏషు లోకేషు నిమిత్తభూతేషు స్వాభావికేతర కర్మజ్ఞానసాధ్యేష్వస్పర్ధన్త — స్పర్ధాం కృతవన్తః. దేవానాం చాసురాణాంచ వృత్త్యుద్భవాభిభవౌ స్పర్ధా కదాచి చ్ఛాస్త్రజనిత కర్మజ్ఞానభావనారూపా వృత్తిః ప్రాణానా ముద్భవతి· యదా చోద్భవతి — తదా దృష్టప్రయోజనా ప్రత్యక్షానుమాన జనిత కర్మజ్ఞానభావనారూపా తేషామేవ ప్రాణానాం వృత్తి రాసుర్యభిభూయతే. స దేవానాం జయోఽసురాణాం పరాజయః, కదాచి త్తద్విపర్యయేణ దేవానాం వృత్తి రభిభూయతే — ఆసుర్యా ఉద్భవః. సోఽసురాణం జయో, దేవానాం పరాజయః. ఏవం దేవానాం జయే ధర్మభూయస్త్వా దుత్కర్ష ఆప్రజాపతిత్వప్రాప్తేః. అసురజయే ఽధర్మభూయస్త్వా దపకర్ష ఆస్థావరత్వప్రాప్తేః. ఉభయసామ్యే మనుష్యత్వప్రాప్తిః. త ఏవం కనీయస్త్వా దభిభూయమానా అసురై ర్దేవా బాహుల్యా దసురాణాం కిం కృతవన్త ఇతి. ఉచ్యతే — తేదేవా అసురై రభిభూయమానాః హ — కిల ఊచుః — ఉక్తవన్తః. కథం. హన్తేదానీ మస్మిన్యజ్ఞే జ్యోతిష్టోమ ఉద్గీథేన — ఉద్గీథకర్మపదార్థ కర్తృస్వరూపాశ్రయణేనాత్యయామ — అతిగచ్ఛామః. అసురా నభిభూయ స్వం దేవ భావం శాస్త్రప్రకాశితం ప్రతిపద్యామహ ఇత్యుక్తవన్తోఽన్యోన్యమ్. ఉద్గీథకర్మపదార్థ కర్తృస్వరూపాశ్రయణం చ జ్ఞానకర్మభ్యామ్. కర్మ — వక్ష్యమాణ మన్త్రజపలక్షణం విధిత్స్యమానం తదేతాని జపేదితి. జ్ఞానంత్విద మేవ నిరూప్యమాణమ్.

సన్నిద మభ్యారోహ జపవిధిశేషోఽర్థవాదః — న జ్ఞాననిరూపణపరమ్. న - య ఏవంవేదేతి వచనాత్. ఉద్గీథప్రస్తావే పురాకల్పశ్రవణాత్ ఉద్గీథవిధిపరమితి చేన్న - అప్రకరణాత్. ఉద్గీథస్య చాన్యత్ర విహితత్వాత్, విద్యాప్రకరణత్వాచ్చాస్య.

అభ్యారోహజపస్య చానిత్యత్వాత్. ఏవంవిత్ప్రయోజ్యత్వాత్. విజ్ఞానస్య చ నిత్యవచ్ఛ్రవణాత్. "తద్ధైతల్లోకజిదేవేతి" చ శ్రుతేః. ప్రాణస్య వాగాదీనాం చ శుద్ధ్యశుద్ధివచనాత్. నహ్యనుపాస్యత్వే ప్రాణస్య శుద్ధివచనం, వాగాదీనాం చ సహోపన్యస్తానా మశుద్ధివచనం, వాగాదినిన్దయా ముఖ్యప్రాణస్తుతి శ్చాభిప్రేతోపపద్యతే. "మృత్యు మతిక్రాన్తో దీప్యత" ఇత్యాది ఫలవచనం చ. ప్రాణస్వరూపాప త్తిర్హి ఫలం తత్ - యద్వాగాద్యగ్న్యాదిభావః.

భవతునామ ప్రాణస్యోపాసనం - నతు విశుద్ధ్యాదిగుణవ త్తేతి. నను స్యాత్ - శ్రుతత్వాత్. న స్యాత్ — ఉపాస్యత్వే స్తుత్యర్థోపప త్తేః. న — అవిపరీతార్థ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతిపత్తే శ్రేయఃప్రాప్త్యుపపత్తే ర్లోకవత్. యోహ్యవిపరీత మర్థం ప్రతిపద్యతే లోకే—స ఇష్టం ప్రాప్నోతి అనిష్టం వా నివర్తతే — న విపరీతార్థప్రతిపత్త్యా. తథేహాపి శ్రౌతశబ్దజనితార్థప్రతిపత్తౌ శ్రేయఃప్రాప్తి రుపపన్నా — న విపర్యయే.

నహ్యుపాసనార్థ శ్రుతశబ్దోత్థ విజ్ఞానవిషయస్యాయథార్థత్వే ప్రమాణ మస్తి. నచ తద్విజ్ఞానస్యాపవాద శ్శ్రూయతే. తతః శ్రేయఃప్రాప్తిదర్శనా ద్యథార్థతాం ప్రతిపద్యామహే — విపర్యయే చానర్థప్రాప్తిదర్శనాత్. యోహి విపర్యయేణార్థం ప్రతిపద్యతే లోకే పురుషం స్థాణురితి — అమిత్రం మిత్రమితి వా — సోఽనర్థం ప్రాప్నువన్ దృశ్యతే.

ఆత్మేశ్వరదేవతాదీనా మప్యయథార్థానామేవ చే ద్గ్రహణం శ్రుతితః — అనర్థప్రాప్త్యర్థం శాస్త్రమితి ప్రాప్తం ప్రాప్నుయా ల్లోకవదేవ. నచైతదిష్టమ్. తస్మా ద్యథాభూతా నేవాత్మేశ్వరదేవతాదీన్ గ్రాహయత్యుపాసనార్థం శాస్త్రమ్. నామాదౌ బ్రహ్మదృష్టిదర్శనా దయుక్తమితి చేత్. స్ఫుటం నామాదే రబ్రహ్మత్వం — తత్ర బ్రహ్మదృష్టిం స్థాణావివ పురుషదృష్టిం విపరీతాం గ్రాహయచ్ఛాస్త్రం దృశ్యతే. తస్మా ద్యథార్థమేవ శాస్త్రతః ప్రతిపత్తేః శ్రేయ ఇత్యయుక్త మితి చేన్న — ప్రతిమావద్భేదప్రతిపత్తేః. నామాదా వబ్రహ్మణి బ్రహ్మదృష్టిం విపరీతాం గ్రాహయతి శాస్త్రం స్థాణావివ పురుషదృష్టి మితి నైతత్సాధ్వవోచః. కస్మాత్. భేదేన హి బ్రహ్మణో నామాదివస్తుప్రతిపన్నస్య నామాదౌ విధీయతే బ్రహ్మదృష్టిః ప్రతిమాయామివ విష్ణుదృష్టిః.

ఆలమ్బనత్వేన హి నామాదిప్రతిపత్తిః ప్రతిమావదేవ — నతు నామాద్యేవ బ్రహ్మేతి. యథా స్థాణా వనిర్జ్ఞాతే - న స్థాణురితి పురుష ఏవాయమితి ప్రతిపద్యతే విపరీతమ్ - నతు తథా నామాదౌ బ్రహ్మదృష్టి ర్విపరీతా. బ్రహ్మదృష్టిరేవ కేవలా — నాస్తి బ్రహ్మేతి చేత్. ఏతేన ప్రతిమాబ్రాహ్మణాదిషు విష్ణ్వాది దేవ పిత్రాదిదృష్టీనాం తుల్యతా. న — ఋగాదిషు పృథివ్యాది దృష్టిదర్శనాత్. విద్యమాన పృథివ్యాది వస్తుదృష్టీనామేవర్గాదివిషయేష్వాక్షేపదర్శనాత్. తస్మా త్తత్సామాన్యా న్నామాదిషు బ్రహ్మాదిదృష్టీనాం విద్యమాన బ్రహ్మాదివిషయత్వసిద్ధిః.

ఏతేన ప్రతిమాబ్రాహ్మణాదిషు విష్ణ్వాది దేవపిత్రాదిబుద్ధీనాం చ సత్యవస్తువిషయత్వసిద్ధిః. ముఖ్యాపేక్షత్వాచ్చ గౌణత్వస్య. పఞ్చాగ్న్యాదిషు చాగ్నిత్వాదే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ర్గౌణత్వా న్ముఖ్యాగ్న్యాది సద్భావవన్నామాదిషు బ్రహ్మత్వస్య గౌణత్వా న్ముఖ్య బ్రహ్మసద్భావోపపత్తిః క్రియార్థై శ్చావిశేషా ద్విద్యార్థానామ్. యథాచ దర్శపౌర్ణమాసాది క్రియేదంఫలా విశిష్టేతికర్తవ్యతాకా ఏవంక్రమప్రయుక్తాఙ్గా చేత్యేతదలౌకికం వస్తు ప్రత్యక్షాద్యవిషయం — తథాభూతం చ వేదవాక్యైరేవ జ్ఞాప్యతే. తథా పరమాత్మేశ్వరదేవతాది వస్త్వస్థూలాదిధర్మక మశనాయాద్యతీతం చేత్యేవమాదివిశిష్టమితి వేదవాక్యైరేవ జ్ఞాప్యత ఇత్యలౌకికత్వా త్తథాభూతమేవ భవితుమర్హతీతి. నచ క్రియార్థై ర్వాక్యై ర్జ్ఞానవాక్యానాం బుద్ధ్యుత్పాదకత్వే విశేషోఽస్తి. నహ్యనిశ్చితా విపర్యస్తా వా పరమాత్మాదివస్తువిషయా బుద్ధి రుత్పద్యతే.

అనుష్ఠేయాభావా దయుక్తమితి చేత్. క్రియార్థై ర్వాక్యై స్త్ర్యంశా భావనాఽనుష్ఠేయా జ్ఞాప్యతేఽలౌకిక్యపి. న తథా పరమాత్మేశ్వరాది విజ్ఞానేఽనుష్ఠేయం కించిదస్తి-అతః క్రియార్థై స్సాధర్మ్య మిత్యయుక్త మితిచేన్న-జ్ఞానస్య తథాభూతార్థవిషయత్వాత్. నహ్యనుష్ఠేయస్య త్ర్యంశస్య భావనాఖ్యస్యానుష్ఠేయత్వా త్తథాత్వమ్.కింతర్హి. ప్రమాణ సమధిగతత్వాత్. న చ త ద్విషయాయా బుద్ధే రనుష్ఠేయవిషయత్వా త్తథార్థత్వమ్. కింతర్హి. వేదవాక్యజనితత్వాదేవ.

వేదవాక్యాధిగతస్య వస్తున స్తథాత్వే సత్యనుష్ఠేయత్వవిశిష్టం - నానుతిష్ఠతి. అననుష్ఠేయత్వే వాక్యప్రమాణత్వానుపపత్తిరితి చేత్. నహ్యనుష్ఠేయేఽసతి పదానాం సంహతి రుపపద్యతే - అనుష్ఠేయత్వేతు సతి తాదర్థ్యేన పదాని సంహన్యన్తే -తత్రా అనుష్ఠేయనిష్ఠం వాక్యం ప్రమాణం భవతి ఇద మనేనైవం కర్తవ్యమితి - నత్విద మనేనైవ మిత్యేవంప్రకారాణాం పదశతానామపి వాక్యత్వమస్తి. "కుర్యాత్ క్రియేత కర్తవ్యం భవేత్స్యా" దిత్యేవమాదీనా మన్యతమేఽసతి. అతః పరమాత్మేశ్వరాదీనా మవాక్యప్రమాణత్వమ్. పదార్థత్వే చ ప్రమాణాన్తరవిషయత్వమ్. అతోఽసదేతదితిచేన్న - అస్తి మేరు ర్వర్ణచతుష్టయోపేత ఇత్యేవమాద్యననుష్ఠేయేఽపి వాక్యదర్శనాత్, న చ మేరు ర్వర్ణచతుష్టయోపేత ఇత్యేవమాది వాక్యశ్రవణే మేర్వాదావనుష్ఠేయత్వ బుద్ధి రుత్పద్యతే.తథాఽస్తిపదసహితానాం పరమాత్మేశ్వరాదిప్రతిపాదక వాక్యపదానాం విశేషణవిశేష్యభావేన సంహతిః కేన వార్యతే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

షేర్వాదిజ్ఞానవ త్పరమాత్మజ్ఞానే ప్రయోజనాభావా దయుక్తమితి చేత్ న. — "బ్రహ్మవిదాప్నోతి పరమ్," "భిద్యతే హృదయగ్రన్థి" రితి ఫలశ్రవణాత్. సంసార బీజావిద్యాది దోషనివృత్తిదర్శనాచ్చ. అనన్యశేషత్వాచ్చ తజ్జ్ఞానస్య జుహ్వామివ ఫల శ్రుతే రర్థవాదత్వానుపపత్తిః. ప్రతిషిద్ధానిష్టఫలసమ్బన్ధశ్చ వేదాదేవ విజ్ఞాయతే - న చానుష్ఠేయ స్సః. న చ ప్రతిషిద్ధవిషయే ప్రవృత్తక్రియస్యాకరణా దన్యదనుష్ఠేయ మస్తి. అకర్తవ్యతా జ్ఞాననిష్ఠతైవ హి పరమార్థతః ప్రతిషేధవిధీనాం స్యాత్.

క్షుధార్తస్య ప్రతిషేధజ్ఞానసంస్కృతస్యాభక్ష్యేఽభోజ్యే వా ప్రత్యుపస్థితే కలంజాభిశస్తాన్నాదావిదం భక్ష్య మదో భోజ్య మితి వా జ్ఞాన ముత్పన్నం తద్విషయయా ప్రతిషేధజ్ఞానస్మృత్యా బాధ్యతే - మృగతృష్ణికాయామివ పేయజ్ఞానమ్. తద్విషయ యాథాత్మ్యవిజ్ఞానేన తస్మిన్ బాధితే స్వాభావిక విపరీతజ్ఞానేఽనర్థకరీ తద్భక్షణ భోజనప్రవృత్తి ర్నభవతి. విపరీత జ్ఞాననిమిత్తాయాః ప్రవృత్తేర్నివృత్తిరేవ - న పునర్యత్నః కార్య స్తదభావే. తస్మాత్ప్రతిషేధవిధీనాం వస్తుయాథాత్మ్యజ్ఞాననిష్ఠతైవ - న పురుషవ్యాపారనిష్ఠతాగన్ధోఽప్యస్తి. తథేహాపి పరమాత్మాది యాథాత్మ్యజ్ఞాన విధీనాం తావన్మాత్రపర్యవసానతైవ స్యాత్. తథా తద్విజ్ఞానసంస్కృతస్య తద్విపరీతార్థ జ్ఞాననిమిత్తానాం ప్రవృత్తీనా మనర్థార్థత్వేన జ్ఞాయమానత్వా త్పరమాత్మాది యాథాత్మ్య జ్ఞానస్మృత్యా స్వాభావికే తన్నిమిత్తవిజ్ఞానే బాధితేఽభావస్స్యాత్.

నను కలంజాదిభక్షణాదే రనర్థార్థత్వేన వస్తుయాథాత్మ్యజ్ఞానస్మృత్యా స్వాభావికే తద్భక్ష్యత్వాది విపరీతజ్ఞానే నివర్తితే తద్భక్షణాద్యనర్థప్రవృత్త్యభావవ దప్రతిషేధవిషయత్వా చ్ఛాస్త్రవిహిత ప్రవృత్త్యభావో న యుక్త ఇతి చేన్న - విపరీతజ్ఞాన నిమిత్తత్వానర్థార్థత్వాభ్యాం తుల్యత్వాత్. కలంజభక్షణాదిప్రవృత్తే ర్మిథ్యాజ్ఞాననిమిత్తత్వ మనర్థార్థత్వం చ యథా - తథా శాస్త్రవిహితప్రవృత్తీనా మపి - తస్మాత్పరమాత్మ యాథాత్మ్యవిజ్ఞానవత శ్శాస్త్రవిహితప్రవృత్తీనామపి మిథ్యాజ్ఞాననిమిత్తత్వేనానర్థత్వేన చ తుల్యత్వాత్ పరమాత్మజ్ఞానేన విపరీతజ్ఞానేన నివర్తితే యుక్త ఏవాభావః.

నను తత్ర యుక్తః - నిత్యానాం తు కేవలశాస్త్రనిమిత్తత్వా దనర్థార్థత్వాభావా చ్చాభావో యుక్త ఇతి చేన్న - అవిద్యారాగద్వేషాది దోషవతో విహితత్వాత్. యథా స్వర్గకామాది దోషవతో దర్శపౌర్ణమాసాదీని కామ్యాని కర్మాణి విహితాని తథా సర్వానర్థబీజావిద్యాదిదోషవత స్తజ్జనితేష్టానిష్టప్రాప్తిపరిహార రాగద్వేషాది దోషవతశ్చ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తత్ప్రేరితావిశేషప్రవృత్తే రిష్టానిష్టప్రాప్తిపరిహారార్థినో నిత్యాని కర్మాణి విధీయన్తే — న కేవలం శాస్త్రనిమిత్తాన్యేవ.

నహ్యగ్నిహోత్ర దర్శపూర్ణమాస చాతుర్మాస్య పశుబన్ధ సోమానాం కర్మణాం స్వతః కామ్య నిత్యత్వ వివేకోఽస్తి. కర్తృగతేన హి స్వర్గాదికామ్యదోషేణ కామార్థతా. తథాఽవిద్యాదిదోషవతః స్వభావప్రాప్తేష్టానిష్టప్రాప్తిపరిహారార్థిన స్తదర్థాన్యేవ నిత్యానీతి యుక్తం తం ప్రతి విహితత్వాత్. న పరమాత్మయాథాత్మ్య విజ్ఞానవత శ్శమోపాయవ్యతిరేకేణ కించిత్కర్మవిహిత ముపలభ్యతే. కర్మనిమిత్త దేవతాది సర్వసాధనవిజ్ఞానోపమర్దేన హ్యాత్మజ్ఞానం విధీయతే.

నహ్యుపమర్దిత క్రియాకారకాది విజ్ఞానస్య కర్మప్రవృత్తి రుపపద్యతే - విశిష్ట క్రియాసాధనాది జ్ఞానపూర్వకత్వాత్క్రియాప్రవృత్తేః. న హి దేశకాలాద్యనవచ్ఛిన్నా స్థూలాద్వయాది బ్రహ్మప్రత్యయధారిణః కర్మావసరోఽస్తి. భోజనాది ప్రవృత్త్యవసరవ త్స్యాదితి చేన్న - అవిద్యాది కేవలదోషనిమిత్తత్వా ద్భోజనాదిప్రవృత్తే రావశ్యకత్వానుపపత్తేః.

న తు తథాఽనియతం కదాచిత్క్రియతే, కదాచి న్న క్రియతేచేతి, నిత్యం కర్మోపపద్యతే. కేవల దోషనిమిత్తత్వాత్తు భోజనాదికర్మణోఽనియతత్వం స్యాత్. దోషోద్భవాభిభవయో రనియతత్వాత్ - కామానామివ కామ్యేషు. శాస్త్రనిమిత్త కాలాద్యపేక్షత్వాచ్చ నిత్యానా మనియతత్వానుపపత్తిః. దోషనిమిత్తత్వే సత్యపి యథా కామ్యాగ్నిహోత్రస్య శాస్త్రవిహితత్వాత్ సాయంప్రాతః కాలాద్యపేక్షత్వ మేవమ్. తద్భోజనాది ప్రవృత్తౌ నియమవత్స్యాదితి చేన్న - నియమస్యాక్రియాత్వాత్. క్రియాయా శ్చాప్రయోజకత్వాత్ నాసౌ జ్ఞానస్యాపవాదకరః.

తస్మాత్ పరమాత్మయాథాత్మ్యవిజ్ఞానవిధేరపి తద్విపరీత స్థూల ద్వైతాదిజ్ఞాన నివర్తకత్వాత్ సామర్థ్యాత్ సర్వకర్మప్రతిషేధవిధ్యర్థత్వం సంపద్యతే. కర్మ ప్రవృత్త్యభావస్య తుల్యత్వాత్ - యథా ప్రతిషేధవిషయే. తస్మాత్ ప్రతిషేధ విధి వచ్చ వస్తుప్రతిపాదనం, తత్పరత్వం చ సిద్ధం శాస్త్రస్య. ౧

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉద్గీథ బ్రాహ్మణము - గుణవిశిష్ట ముఖ్యప్రాణోపాసన :

"ద్వయా హ ప్రాజాపత్యా దేవాః .... ఉద్గీథేనాత్యయామేతి"-

పూర్వము అశ్వమేధోపాసనమునకు, ఉపాసనాసహిత అశ్వమేధ క్రతువునకు, లేక కేవల అశ్వమేధక్రతువునకు ఫలము చెప్పబడినది. జ్ఞానసహిత కర్మలకు మృత్యుస్స్వరూపావాప్తి, అనగా హిరణ్యగర్భబ్రహ్మస్వరూపమును పొందుట మహా ఫలముగా చెప్పబడినది. ఇపుడు ఆ కర్మజ్ఞానములకు మూలమగు ప్రాణము (హిరణ్యగర్భ బ్రహ్మ) యొక్క స్వరూపమును వివరించి ఉపాసనను విధించుటకై యీ ఉద్గీథ బ్రాహ్మణము ప్రారంభింపబడుచున్నది.

పూర్వము ప్రాణదేవతాస్మృత్యుస్వరూపభావము ఫలముగా వర్ణింపబడినది. ఈ బ్రాహ్మణమున మృత్యువును అతిక్రమించుట "మృత్యు మతిక్రాంతో దీప్యతే" అను వచనముచే ఫలముగా వర్ణింపబడినది. అందువలన పూర్వము చెప్పిన విషయమునకును, ఫలమునకును ఇచట భేదము కానవచ్చుచున్నది అని తలంపరాదు. అచట మృత్యు శబ్దార్థము హిరణ్యగర్భదేవత కాగా, యిచట "మృత్యు మతిక్రాంతః" అనుచోట మృత్యు శబ్దమునకు స్వార్థము, స్వాభావికమగు పాప్మాసంగము, విషయాసక్తి అర్థమై యున్నది. శాస్త్రజనిత సంస్కారము లేకుండగా పుట్టుకతో వచ్చిన రాగ ద్వేషముల వశమున పాపకార్యములందు ప్రవృత్తి, ప్రీతి యిచట మృత్యు శబ్దార్థము. ప్రాణదేవతకు ఈ దోషము లేదు. ఆ దేవతను ఉపాసించినవారికి గూడ పాప కార్యములయందు ఆసక్తి పోయి, ప్రాణ (హిరణ్యగర్భ) దేవతాభావము లభించు చున్నది అని చెప్పుటవలన పూర్వబ్రాహ్మణముతో విరోధము లేదు. అనగా ఫల భేదము లేదు.

పూర్వకల్పమునందు ఉత్కృష్టములగు జ్ఞాన(ఉపాసన) కర్మలను అనుష్ఠించిన యజమానుడే యీ కల్పమున ప్రజాపతిగా (హిరణ్యగర్భ బ్రహ్మగా)వచ్చును. "హ" అను అవ్యయము, వెనుక జరిగిన జ్ఞానకర్మానుష్ఠానమును స్మరింపచేయుచున్నది. "ప్రాజాపత్యాః" అనగా కల్పాంతరమున హిరణ్యగర్భబ్రహ్మ కాబోవునట్టి యజ మానుని సంతతివారు అని అర్థము. ఆ యజమానుని జ్ఞానకర్మల ఫలముగానే వాగాది ఇంద్రియములు ఏర్పడుచున్నవి. ఈ యింద్రియములకు శాస్త్రీయ జ్ఞానకర్మవాసనచే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"దేవాః" అని వ్యవహారము. మఱియొకప్పుడు దృష్టప్రయోజనము నాశించి రాగద్వేష స్వభావ వశమున ప్రవృత్తి కలిగినపుడు, ఆ వాగాది యింద్రియములే "అసురాః" అని వ్యవహరింపబడును. ఈ విధముగా ఇంద్రియములు రెండువిధములుగా నున్నవి. ఇంతియేకాదు, ఆ వాగాది యింద్రియములే శాస్త్రీయ శుభకర్మ ప్రవృత్తి సందర్భమున "దేవాః" అనియు, స్వాభావిక అనృత హింసాది కర్మప్రవృత్తి యందు "అసురాః" అనియు వ్యపదిష్టములగును.

సాధారణముగా శాస్త్రీయ శుభవాసనామూలక మనోవృత్తులు (భావములు) అల్పములు గనుక "కానీయసా దేవాః" — దేవతలు చిన్నవారు అని చెప్పబడినది. స్వాభావిక దృష్టప్రయోజన మనోవృత్తులే అధికము లగుటచేత "జ్యాయసా అసురాః" —అసురులు పెద్దవారు అని చెప్పబడినది. పుట్టుకతో మొదట స్వార్థవృత్తులు జనించును. తరువాత శాస్త్రశిక్షణాదివశమున శుభసంస్కార మనోవృత్తులు కలుగును గనుక, కాలముచేత గూడ అల్పత్వము శుభవృత్తులకు గ్రహింపనగును. ఆ యీ అసుర వృత్తుల, శాస్త్రీయ శుభవృత్తులు పోరాడినవి. అనగా ఒకప్పుడు వాగాది ఇంద్రియములకు శాస్త్రీయ కర్మజ్ఞానవాసన వలన శుభవృత్తులు అంతఃకరణమున ఉద్భవించగా, స్వార్థ పరములైన అసుర వృత్తులు అభిభూతములగును. అప్పుడు దేవతలకు జయము, అసురులకు పరాజయము కలుగును. మఱియొకప్పుడు స్వభావవశమున స్వార్థప్రధానమైన అసురవృత్తులే అంతఃకరణమున పైకివచ్చి పైప శుభవృత్తులు అణగిపోవును. అప్పుడు అసురులకు జయము, దేవతలకు పరాజయము కలుగును. ఈవిధముగా దేవతలకు జయము కలిగినప్పుడు ధర్మాతిశయము వలన హిరణ్యగర్భపదము వఱకు ఉత్కృష్టస్థితి లభించును. ఇక అసురజయము కలిగిననాడు అధర్మము పెచ్చుపెరిగి స్థావరత్వము వఱకు హీనజన్మ ప్రాప్తించును. ధర్మాధర్మములు ఇంచుమించు సమమైనపుడు మనుష్యజన్మ లభించును.

సాధారణముగా శుభవృత్తులు అల్పములు, దుర్బలములు అయినందున, అసుర వృత్తులచే పరాభవము, అపజయము కలుగుచుండును. అపుడు చిన్నవారైన దేవతలు కలసి ఆలోచించిరి. ఇపుడు మనము జ్యోతిష్టోమయాగమున ఉద్గానము చేయునట్టి బలము గల ప్రాణదేవతను ఆశ్రయించి అసురులను జయింతము అని సంతోషముతో ఏకాభిప్రాయము కలవారైరి.

A1-8)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభ్యారోహమంత్ర జపము :

ఇచట ప్రాణోపాసనము, అభ్యారోహమంత్ర (అసతో మా సద్గమయ, తమసో మా జ్యోతిర్గమయ, మృత్యోర్మా అమృతం గమయ) జపము, కర్మ విధింపబడుచున్నవి. ప్రాణోపాసనకు అనుకూలముగా ప్రాణదేవతాస్వరూపజ్ఞానము నిరూపింపబడుచున్నది. ఇచట యీ బ్రాహ్మణము అభ్యారోహమంత్రజపవిధిని ప్రధానముగా చేసి, దేవాసుర ఆఖ్యాయికను తదంగముగ అర్థవాదగా చెప్పినదేగాని, ప్రాణజ్ఞాననిరూపణమునకు, ఉపాసనావిధికి ప్రవృత్తము కాలేదు అని పూర్వపక్షము. "య ఏవం వేద" అని ప్రాణోపాసనావిధి వినబడుటవలన ఈ వాక్యము ఉపాసనాపరమే గాని జపవిధికి అంగముగా చెప్పబడలేదు. పోనిండు, జపవిధికి అంగము కాకపోయినను "ఉద్గాయ" అని ఉద్గాన కర్మవిధి యుండుటచే ఉద్గీథవిధిపరము. ప్రాణోపాసనావిధిని అంగీకరింపము అని అనరాదు. ఏలయనగా, ఇది కర్మప్రకరణము కాదు. విద్యాప్రకరణమై యున్నది. ఉద్గీథవిధి కర్మప్రకరణమున స్పష్టముగా నున్నది. కనుక, యీ విద్యాప్రకరణమున "ఉద్గాయ" అని యున్నను అది ఉద్గీథవిధి కాదు. ప్రాణమును ఉద్గాతగా ఉపాసింప వలయును అని ఉపాసనావిధియే చెప్పవలెను. ఈ ఆఖ్యాయిక జపవిధిశేషము అని చెప్పుట కూడ, యుక్తము కాదు. "ఏవంవిత్ జపేత్" అని యుండుటచే ఉపాసన చేయువాడు జపము చేయవలెను అనుటలో ఉపాసనయే ప్రధానముగా విధింపబడినది. ఉపాసన నిత్యము. జపము చేయవచ్చును, చేయకపోవచ్చును అని అనిత్యత్వము తెలియవచ్చుచున్నది. ఇదిగాక, ఉపాసన ముందు, జపము తరువాత విధింపబడుటచే జపవిధి ప్రధానము కాజాలదు. లోకజయము ఫలము కూడా ప్రాణోపాసనకే చెప్పబడినది. ఆఖ్యాయికలో వాగాది యింద్రియములకు ఆసంగదోషమును జూపి నిందించి, ప్రాణదేవతకు స్వార్థము లేకపోవుట యను శుద్ధిగుణముచే స్తుతించినందున "యత్ హి స్తూయతే తత్ విధీయతే" అను న్యాయానుసారము ముఖ్యప్రాణోపాసనావిధిపరమే వాక్యము. కనుక, యీ దేవాసురాఖ్యాయిక అర్థవాదమైనను ప్రాణోపాసనావిధిశేషమే అయియున్నది. ఈ ఉపాసనకు హిరణ్యగర్భస్వరూపావాప్తి ముఖ్య ఫలము. వాగాది దేవతలు ఆసంగదోషమును వీడి ముఖ్యప్రాణోపాసనకు తోడైనపుడు ఆ వాగాదులకు అగ్న్యాది దేవతారూపమయిన అవాంతరఫలము గ్రహింపసగును. కనుక, యీ బ్రాహ్మణమున ప్రాణోపాసన, ప్రధానముగా చెప్పబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాణోపాసనావిధిని అంగీకరింతుము. కాని, ఆ ప్రాణదేవతను విశుద్ధి మొదలగు గుణములతో ఉపాసింపవలయును అని అంగీకరింపము. శ్రుతియందు విశుద్ధి మొదలగు గుణములు వర్ణింపబడినవి కదా అనిన, నిజమే. అయినను ప్రాణ దేవతాస్తుతి కొఱకు ఆ గుణవర్ణన ఉపయోగించునే కాని, ప్రాణోపాసనలో గుణ ములను కూడా చేర్చుకొని ఉపాసన చేయవలెను అనుటకు ఆ వాక్యములు ప్రమాణ ములు కానేరవు అని ఆక్షేపము. వానికి సమాధానమును ఈ విధముగా చెప్పుచున్నారు. లోకమున యథార్థజ్ఞానము వలన శ్రేయస్సు కల్గుటయు, అనిష్టము నివారింప బడుటయు చూచుచున్నాము. విపరీతార్థ (అయథార్థ) జ్ఞానమువలన శ్రేయస్సుకలుగుట లేదు, అనిష్టము వారింపబడుట లేదు. శ్రుతియందు ఇష్టప్రాప్తి కొఱకై ప్రాణోపాసన విధింపబడుచున్నది. విశుద్ధి మొదలగు గుణములు స్తుతికొఱకు చెప్పబడినవి అని భావమును వర్ణించినపుడు (అర్థమును చెప్పినపుడు) లేని గుణములను ప్రశంసకొఱకు అయథార్థములైనవాటిని చెప్పినట్లగును. ప్రాణదేవతగాని, ప్రాణోపాసనగాని ఆగమము చేత చెప్పబడినందున, ప్రమాణము చేత తెలియబడుచున్నవి అని అంగీ కరించినపుడు ఆ ప్రాణదేవతకు చెప్పిన విశుద్ధి మొదలగు గుణములు కూడ యథార్థములే అని గ్రహించుట యుక్తము. ఈ గుణములు అయథార్థములు అని చెప్పుటకు తగిన ప్రమాణము లేదు. అయథార్థ (విపర్యయ) జ్ఞానము వలన అనర్థ మును పొందుట లోకమున చూచుచున్నాము. ఎట్లనగా, శత్రువును మిత్రుడను కొనువాడు, పురుషుని స్థాణు వనుకొనువాడు అనర్థమునే పొందుచున్నారు. శ్రుతి చెప్పినను ప్రాణదేవతకు చెప్పిన విశుద్ధ్యాది గుణములు అయథార్థములు అనినచో, ఆత్మ, ఈశ్వరుడు, దేవతలు శ్రుతి చేతనే తెలియబడుచున్నందున, అయథార్థములే కావలసియుండును. అట్టి విషయములను బోధించు శాస్త్రము అనర్థావహ మగుటచే అప్రమాణము అగును. వైదికులకు అపౌరుషేయ, నిర్దోష, స్వతఃప్రమాణభూత మగు వేదము అనర్థావహ మనుట సమ్మతము కాదు. కనుక, సత్యమైన ఆత్మ, ఈశ్వర, దేవతలను ప్రతిపాదించిన రీతిగానే, శాస్త్రము యథార్థమైన గుణములతోనే ప్రాణదేవతను ఉపాసింపవలె నని బోధించుచున్నది. "ఆదిత్యో యూపః" ఇత్యాది వాక్యములు ప్రత్యక్షప్రమాణవిరోధముచే స్వార్థమునందు ప్రమాణము కాజాలవు. "వజ్రహస్తః పురందరః" ఇత్యాది వాక్యములు అర్థవాదములైనను ఇతర ప్రమాణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విరోధము లేకపోవుటచే స్వార్థమునందు ప్రామాణ్యము కలదు అని దేవతాధికరణమున నిర్ణయించి యున్నారు. ఆవిధముగా ఉపాస్య ప్రాణదేవతాస్తుతి కొఱకే విశుద్ధి మొదలగు గుణములు వర్ణింపబడినను ఆ గుణవాక్యములు స్వార్థమునందు ప్రామాణ్యము కలవే అయి ఉన్నవి. అనగా ప్రాణదేవతకు ఆ గుణములు యథార్థముగా ఉన్నవనియే ఉపాసింపనగును.

నామబ్రహ్మోపాసన - మహత్త్వము :

వేదము "నామ బ్రహ్మేత్యుపాసీత" అని నామమునందు బ్రహ్మదృష్టిని విధించుచున్నది. నామము బ్రహ్మ కాదని తెలిసియే ఆ నామబ్రహ్మోపాసన చేయుచున్నారు. ఇచట శాస్త్రము యథార్థమునే బోధించుటలేదు కదా! అనినచో ప్రత్యుత్తరము చెప్పబడుచున్నది. నామబ్రహ్మదృష్టి, స్థాణువునందు పురుషబుద్ధివలె భ్రాంతిజ్ఞానము కాదు. నామమును శబ్దముగా బ్రహ్మ కాదని గ్రహించియే శ్రుతివచనానుసారము బ్రహ్మత్వమును ఆరోపించి, ఫలము కొఱకు ఉపాసన చేయుచున్నారు. ఫలము గూడ ప్రాప్తమగుట నిజమే. భ్రాంతిజ్ఞానమైనచో స్థాణువునందు పురుషబుద్ధివలె శ్రేయస్సును కలిగింపలేదు. కనుక, నామబ్రహ్మదృష్టి ప్రతిమాదులందు దేవతాదృష్టి వలె ఫలము నిచ్చుచున్నదేగాని, యిచట భ్రాంతికి అవకాశము లేదు. "నామ బ్రహ్మేత్యుపాసీత" అనుచోట బ్రహ్మదృష్టి చేయవలెను అని చెప్పబడియున్నది గాని, బ్రహ్మ ఉన్నది అనుటకు ఆ వాక్యము ప్రమాణము కాజాలదు. బ్రహ్మ లేదు. (నాస్తి బ్రహ్మ) అయినను "ఉపాసీత" అను విధి వలన ఉపాసకులకు ఫలము సిద్ధించుచున్నది. ఇట్లే ప్రతిమయందు విష్ణువు మొదలగు దేవతాబుద్ధి, నిమంత్రిత బ్రాహ్మణులయందు పిత్రాదిబుద్ధి ఫలము నిచ్చునేగాని, ఆ దేవతలు మఱియొకచోట నిజముగా నుండవలసిన పని లేదు. అట్లే, నామమునందు బ్రహ్మదృష్టి వలన ఫలము లభించినంతమాత్రమున "అస్తి బ్రహ్మ" బ్రహ్మ ఉన్నది అని అంగీకరింప బని లేదు అని కర్మమీమాంసకు లందురు. అది యుక్తము కాదు. ఋగాదులయందు పృథివ్యాది దృష్టిని శ్రుతి విధించుచున్నది. పృథివ్యాదులు సత్యమే కదా! అట్లే, నామాదులయందు బ్రహ్మదృష్టిని విధించుట చేత బ్రహ్మ సత్యమనియే అంగీకరింపవలెను. ఇదేవిధముగా విగ్రహములయందు, వైకుంఠాది లోకములయందు ఉన్న విష్ణు, శివాది దేవతల యొక్క బుద్ధిని, నిమంత్రిత బ్రాహ్మణులయందు పితృలోకములందున్న పిత్రాదిదేవతల యొక్క బుద్ధిని మనము చేయుచున్నాము అని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెప్పవలయునే గాని వైకుంఠమున విష్ణువు లేడు, పితృలోకమున పితరులు లేరు అని చెప్పరాదు. దీని పర్యవసాన మేమనగా "సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ" అను ప్రతిసిద్ధమైన సత్యబ్రహ్మ యొక్క దృష్టియే నామమునందు చేయవలెను. ఇదిగాక, పంచాగ్నివిద్య యందు ద్యు, పర్జన్య, పృథివీ, పురుష, యోషిత్తులయందు అగ్నిదృష్టి చెప్పబడినది. అగ్నులు కానివారియందు ఈ అగ్నిదృష్టి గౌణము. ముఖ్యమైన అగ్ని ప్రసిద్ధమై ఉన్నపుడే గౌణ (అముఖ్య) అగ్నిదృష్టి ఉపపన్న మగుచున్నది. ఇట్లే, బ్రహ్మ కాని నామమునందు బ్రహ్మ యను భావన గౌణమైనను ముఖ్యమగు బ్రహ్మ ఉన్నది అని అంగీకరించినపుడే, నామబ్రహ్మదృష్టి గౌణము అని చెప్పుటకు శక్య మగును. దీనివలన ముఖ్య బ్రహ్మ కలదు అని అంగీకరించుట యుక్తి యుక్తము.

వేదమున క్రియాపరవాక్యముల వలె విద్యాపరవాక్యములు ప్రమాణములు :

"క్రియార్థైశ్చ అవిశేషాత్ విద్యార్థానామ్" - వేదమునందు క్రియాపరవాక్యములు ప్రమాణములైనట్లుగానే విద్యాపరవాక్యములుకూడ ప్రమాణములు అని అంగీకరింపవలెను. "వేదాః ప్రమాణమ్" అను అభియుక్తుల (ప్రామాణికుల) వచనముచే వేదమునందు క్రియావాక్యములకు, విద్యావాక్యములకు ప్రామాణ్యవిషయమున భేదము లేదు. "దర్శపూర్ణమాసాభ్యాం స్వర్గకామో యజేత" అను వాక్యముచే క్రియాఫల, ఇతికర్తవ్యతా, క్రమిక అంగములతో ప్రత్యక్షాదులకు గోచరముకాని యథార్థభూతమైన అలౌకిక వస్తువు బోధింపబడును. అటులనే, "అయ మాత్మా అపహతపాప్మా, ఏష సర్వేశ్వరః, సేయం దేవతా, అస్థూలం అనణుం, విజిఘత్సః అపిపాసః" మొదలగు వేదవాక్యములచే బోధింపబడిన ప్రత్యక్షాది ప్రమాణములకు గోచరము కాని అలౌకికమగు బ్రహ్మవస్తువు కూడ (సద్రూపమే) యథార్థమైనది అని గ్రహించుట యుక్తము. క్రియావాక్యములు సంశయ విపర్యయములకు తావివ్వక యథార్థజ్ఞానమును కల్గించును. అటులనే, పరమాత్మప్రతిపాదక వేదవాక్యములు కూడ సంశయ విపర్యయములకు తావియ్యక యథార్థజ్ఞానమునే కలిగించుచున్నవి. క్రియాపరవాక్యములు అనుష్ఠేయమగు (కృతిసాధ్యమగు) యాగ హోమాది క్రియలను బోధించును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపనిషత్తులు పరమాత్మ ఈశ్వరాది విజ్ఞానమును కలిగించినను ఫల, కరణ, ఇతికర్తవ్యతాంశములతో గూడిన భావనను బోధించు లిజ్, లోట్, తవ్యాది శబ్దములు లేనందున, అనుష్ఠేయమగు అర్థమును బోధించుటలేదు. కనుక క్రియావాక్యములతో విద్యావాక్యములకు పోలిక తగదు. లోకమునందు గూడ "గాం ఆనయ (ఆవును తీసికొనిరమ్ము)" "అశ్వం బధాన (గుఱ్ఱమును కట్టివేయుము)" అను విధివాక్యములే ప్రమాణములై యున్నవి అని వాదించరాదు. వాక్యము యథార్థవిషయజ్ఞానమును కల్గించినపుడు ప్రమాణ మగుచున్నది. ఇది కర్మవాక్యములకు, జ్ఞానవాక్యములకు సమానము. ప్రవర్తకమైనపుడే వాక్యము ప్రమాణము అను నియమము లేదు. 'ప్రమా' అనగా యథార్థజ్ఞానము. "ప్రమా కరణం ప్రమాణమ్" యథార్థజ్ఞానజనక మగు వాక్యము ప్రమాణము. యాగహోమాదులు కూడ వేదవాక్యములచేత బోధింపబడినందున, వాని జ్ఞానము యథార్థము అయినది గాని, అనుష్ఠేయము లగుటచేత కాదు. అట్లే బ్రహ్మవస్తువు ఉపనిషద్వాక్యములచే బోధింపబడు చున్నందున, బ్రహ్మజ్ఞానము యథార్థము, బ్రహ్మవస్తువు సద్రూపమే యగుచున్నది. వేదము చేత అర్థము బోధింపబడినపిమ్మట అనుష్ఠానయోగ్య మగుచో, అనుష్ఠింతురు. అనుష్ఠేయత్వము వస్తువునందు లేనపుడు అనుష్ఠింపరు. ఉపనిషత్తులచే బోధింపబడిన బ్రహ్మ అనుష్ఠేయము కాకపోయినను ఉపనిషద్వాక్యములు ప్రమాణములే అగుచున్నవి. "అజ్ఞాత జ్ఞాపకం ప్రమాణమ్" - మనకు తెలియని బ్రహ్మవస్తువును గూర్చి "సత్యం జ్ఞానం అనంతం బ్రహ్మ" మొదలగు వాక్యములు తెలియచెప్పుచున్నవి. కనుక బ్రహ్మ లేదు అనుట యుక్తము కాదు.

అయిన, బ్రహ్మయందు వాక్యము ప్రమాణమా, పదము ప్రమాణమా ? అను ప్రశ్న వచ్చుచున్నది. వాక్యమే ప్రమాణ మని సర్వసమ్మతము. "ఇదం అనేన ఏవం కర్తవ్యమ్" (ఇది దీనిచేత ఈవిధముగా చేయవలయును) అను రీతిగా అనుష్ఠేయ మగు అర్థమును వాక్యము చెప్పినపుడే వాక్యము ప్రమాణ మగునని పూర్వమీమాంసకులు అందురు. వారు "కుర్యాత్, క్రియేత, కర్తవ్యం, భవేత్, స్యాత్" మొదలగు విధిశబ్దములు లేనపుడు ఎన్ని పదములను చేర్చినను అది వాక్యము కానేరదు, ప్రమాణము కాజాలదు. కనుక, బ్రహ్మ (పరమాత్మ), ఈశ్వరాదులు వాక్యప్రమాణముచే తెలియబడనందున, అప్రామాణికములు, అనగా ప్రమాణసిద్ధములు కావు, కాలేవు. బ్రహ్మ, ఈశ్వరాది పదములచే బోధింపబడుటవలన బ్రహ్మవస్తువు సిద్ధించదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మఱియొక ప్రమాణముచేత తెలియబడినదే పదార్థముగా అంగీకరింపబడును. బ్రహ్మ ఏ యితర ప్రమాణముచేతను తెలియబడునది కాదు గదా ! అని "అసద్బ్రహ్మ" అని పూర్వమీమాంసకులు ఎదుర్కొందురు. అది యుక్తము కాదు. "అస్తి మేరుః వర్ణ చతుష్టయోపేతః" శుక్ల కృష్ణ లోహిత మిశ్ర వర్ణములు కల మేరుపర్వతము ఉన్నది అను వాక్యము వలన అనుష్ఠేయము లేకపోయినను అర్థబోధ కలుగుచున్నది.

కనుక, ఆ వాక్యము ప్రమాణమైనటులనే "సత్యం జ్ఞానం అనంతం బ్రహ్మ" మొదలగు వాక్యములు గూడ పరమార్థబ్రహ్మవస్తువును బోధించుటచే ప్రమాణము లగుచున్నవి. విధిశ్రవణ మున్నపుడే వాక్యము ప్రమాణము అని చెప్పరాదు. లోకమున మోసగించువారు "కూపే పతేత్" (బావిలో పడవలెను). "స్వర్గకామః సికతా భక్షయేత్" (స్వర్గము కోరువాడు ఇసుకను తినవలెను) అను విధివాక్యములను ప్రయోగించినంతమాత్రమున బుద్ధిమంతుడు ఆ వాక్యములను ప్రమాణముగా స్వీకరించి ఆచరింపడు. "అస్తిమేరుః". "సప్తద్వీపా వసుమతీ" మొదలగు వాక్యములు అర్థబోధ కల్గించినను ప్రయోజనము లేదు గనుక, ఆ వాక్యములు అప్రమాణములు అనినచో, ఉపనిషద్వాక్యములను ఆవిధముగా త్రోసిపుచ్చుటకు వీలుపడదు. "బ్రహ్మవిదాప్నోతి పరం" (బ్రహ్మవేత్త మోక్షమును పొందుచున్నాడు.) "భిద్యతే హృదయగ్రంథిః" (అహంకారగ్రంథిభేదనము జరుగుచున్నది). అను ఫలశ్రుతి యుండుటచే బ్రహ్మజ్ఞానము సఫలమైనందున వేదాంతవాక్యములకు ఫలవదర్థావబోధకత్వము ప్రయోజనము గల అర్థమును బోధించుట అను ప్రామాణ్యము సిద్ధించుచున్నది. బ్రహ్మవేత్తలైన మహానుభావులకు శోక, మోహ, భయాదినివృత్తి, అవిద్య అస్మిత, రాగ, ద్వేష, అభినివేశ దోషనివృత్తిరూపమగు ప్రయోజనము అనుభవసిద్ధమై యున్నది. "యస్య పర్ణమయీ జుహూర్భవతి న స పాపం శ్లోకం శృణోతి" అనుచోట, కర్మాంగమగు జుహూపాత్రను మేడికఱ్ఱతో చేసినపుడు పాపపు వార్తలను వినడు అను ఫలశ్రుతి అర్థవాదము అని పూర్వమీమాంసకులు చెప్పుదురు. కర్మానుష్ఠానమున ప్రధాన యాగమునకే ఫలము గాని, అంగములకు విశేష ఫల ముండదు అను నియమముచే ఈ ఫలశ్రుతి పర్ణమయత్వస్తావకము అని చెప్పుదురు. ఆవిధముగా ఉపనిషత్తులయందు బ్రహ్మజ్ఞానఫలశ్రుతి అర్థవాదము కాదు. ఏలయనగా ఇచట బ్రహ్మ స్వతంత్రముగా ప్రధానముగా బోధింపబడుచున్నదేగాని, మఱియొకదానికి అంగముగా బ్రహ్మ ప్రతిపాదింపబడుటలేదు. ఇచట గూడ ఫలశ్రుతి అర్థవాదమే అని భావించిన,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాదరాయణ మహర్షి "అథాతో బ్రహ్మజిజ్ఞాసా" అని బ్రహ్మమీమాంసా శాస్త్రమును, పూర్వమీమాంసాశాస్త్రముకంటె వేఱుగా ప్రారంభింపవలసిన పని లేదు. కనుక, బ్రహ్మవాక్యములు స్వార్థమునందు ప్రమాణములు, సఫలములు అయియున్నవి.

"బ్రాహ్మణో న హంతవ్యః"(బ్రహ్మణుని చంపరాదు),"న కలంజం భక్షయేత్" (విషపు ప్రాణముచే చంపబడిన పశువు యొక్క మాంసమును భక్షించరాదు) అను వాక్యములు క్రియాపరములు కాకపోయినను ప్రమాణములుగా పూర్వమీమాంసకులచే అంగీకరింపబడుచున్నవి.

అట్లే, బ్రహ్మాత్మప్రతిపాదకములగు తత్త్వమస్యాది వేదాంతవాక్యములు గూడ క్రియావిధిపరములు కాకపోయినను ప్రమాణము లగుచున్నవి. కనుక బ్రహ్మాస్తిత్వము సిద్ధించుచున్నది. "బ్రాహ్మణో న హంతవ్యః" అను చోట (1)"బ్రాహ్మణ హననాభావః ఇష్టసాధనమ్" (బ్రాహ్మణుని చంపకపోవుట యిష్టసాధనము, అనగా నరకపాతము లేకుండ చేయును)(2) బ్రహ్మణహననము బలవదనిష్టసాధనము (నరక దుఃఖమును కలిగించును) అని అర్థము చెప్పకొననగును. ద్వేషవశమున బ్రాహ్మణ హననమందు ప్రవృత్తి యీ వాక్యము చేత వారింపబడుచున్నది. "న కలంజం భక్షయేత్" అనుచోట, రాగవశమున ప్రాప్తమైన పశుమాంసభక్షణము నిషేధవాక్యము చేత వారింపబడుచున్నది. ఈ స్థలములయందు కర్తవ్యమగు ఏ క్రియయు బోధింపబడుటలేదు. నిషేధశాస్త్రజ్ఞానముచేత స్వాభావిక (రాగద్వేషవశమున) పూర్వజ్ఞానము బాధింపబడుటచే ఎండమావులయందు ఇది జలము కాదు అను యథార్థజ్ఞానము చేత పూర్వము కలిగిన "ఇది దప్పిక తీర్చునట్టి జలము" అను బుద్ధి బాధింపబడినట్లుగా ప్రవృత్తి కలుగనేరదు.అచట"అహననం కార్యమ్"(హననానివృత్తి చేయవలెను)అనగా హననవిరుద్ధకార్యము చేయవలెను అని అర్థము చెప్పినచో, నిషేధవాక్యములు కూడ క్రియాపరములగుట సిద్ధించును కదా ! క్రియాపరవాక్యములే ప్రమాణములు అను నియమమునకు నిషేధవాక్యమునందు గూడ భంగము కలుగలేదు. బ్రహ్మవాక్యములు అట్టివి కావు గదా ! అని శంకింపరాదు. 'న' శబ్దము నిషేధము (అభావము) ను ముఖ్యముగా బోధించును. విరుద్ధము అను అర్థము 'అధర్మః,అసురః' మొదలగు స్థలములందు లక్షణ చేత బోధింపబడుచున్నదే గాని, ముఖ్యార్థము కాదు. "న హంతవ్యః"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుచో, "హననాభావః ఇష్టసాధనం" అను ముఖ్యార్థము కుదురుచున్నది. ఈ నిషేధజ్ఞానము చేతనే రాగద్వేషములు నివృత్తములు కాగా, ప్రవృత్త్యభావరూపమగు నివృత్తి సిద్ధించుచున్నది. నివృత్తిక్రియకు ప్రత్యేక ప్రయత్నము చేయనవసరము లేదు. కనుక, నిషేధవాక్యములు విరుద్ధక్రియాబోధకములు కావు. యథార్థ జ్ఞానమును కలిగించును. అచటగూడ (నిషేధస్థలములందుగూడ) పర్యుదాసము నాశ్రయించి, విరుద్ధ క్రియావిధి అను అర్థము చెప్పితో, నిషేధశాస్త్రములు కూడ విధిశాస్త్రములే అని చెప్పవల్లగును. శాస్త్రకారులు విధి, నిషేధములకు బ్రహ్మహత్యాశ్వమేధములకు వలె అత్యంత భేదమును అంగీకరించుదురు. విధి కర్తవ్యార్థమును ప్రతిపాదింపగా, నిషేధము ప్రసక్త క్రియానివృత్తితో గూడిన ఔదాసీన్యము సంపాదించును; మఱియొక క్రియయందు ప్రవర్తింపచేయదు. కనుక, నిషేధవాక్యములు క్రియాపరములు కావు. అయినను ప్రమాణములు అని పూర్వమీమాంసకులు అంగీకరించుదురు కదా ? అట్లే బ్రహ్మవాక్యములు క్రియాపరములు కాకపోయినను, సిద్ధవస్తుబ్రహ్మప్రతిపాదకము లగుటచే ప్రమాణములు అని అంగీకరింపవలెను.

బ్రహ్మజ్ఞానము సర్వకర్మ నివర్తకము :

మఱియు వేదాంతవాక్యముల వలన కలిగిన బ్రహ్మజ్ఞానము సర్వకర్మ నివర్తకమై నివృత్తినిష్ఠాఫలమగు మోక్షమును ప్రసాదించుచున్నది.

బ్రహ్మజ్ఞానము సర్వకర్మనివర్తకము అని అంగీకరింపము. నిషేధవాక్య విషయములగు బ్రాహ్మణహనన, కలంజభక్షణాదులు రాగద్వేషముల వలన ప్రవృత్తము లగుటచే బలవత్తరమైన శాస్త్రజ్ఞానముచేత స్వాభావిక జ్ఞానమునకు బాధను అంగీకరించి, బ్రాహ్మణహనననివృత్తి, కలంజభక్షణనివృత్తి సాధింపవచ్చును. కాని, శ్రుతిస్మృతివిహిత కర్మలు శాస్త్రప్రాప్తము లగుటచే వేదాంతవాక్యములతోపాటు సమాన బలము కలవై యున్నవి. కనుక, వేదాంతవాక్యజ్ఞానము చేత విహిత కర్మనివృత్తిని బోధింపరాదు. కనుక, బ్రహ్మజ్ఞానము కలవారు కూడ, శాస్త్రవిహిత కర్మలను, యావజ్జీవము (బ్రతికియున్నంతవరకు) అనుష్ఠింపవలయును అని కర్మవాదుల అభిప్రాయము. ఇది సరి కాదు. బ్రహ్మజ్ఞాన మనగా "నేను సత్యజ్ఞానానంద స్వరూపుడను, కర్తను గాను, భోక్త (సుఖదుఃఖములను అనుభవించువాడు) ను కాను" అనెడి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జ్ఞానమై యున్నది. కర్తృభావమున్నపుడే (అహం కర్తా అనువాడే) యాగహోమాది కర్మలను చేయగలడు. బ్రహ్మజ్ఞానికి కర్తృత్వ, భోక్తృత్వములు నివృత్తమైనందున సర్వకర్మనివృత్తి సిద్ధించుచున్నది.

ఇదిగాక, నిషేధస్థలములందు ప్రవృత్తి భ్రాంతిజ్ఞానముచేత కలుగుచున్నది, అనర్థావహమై యున్నది. అట్లే శాస్త్రవిహిత కర్మలయందు గూడ పరమాత్మయథార్థ స్వరూపజ్ఞానము లేనివారే కర్తృత్వభ్రాంతితో ప్రవర్తించుచున్నారు. భోగాపేక్షచే అనర్థమును గూడ అనుభవించుచున్నారు. కనుక, బ్రాహ్మణహనన నివృత్తి, కలంజ భక్షణనివృత్తి ఎట్లు సాధింపదగినదో అట్లే, వేదాంతవాక్యజన్య బ్రహ్మజ్ఞానముచే సర్వకర్మనివృత్తి సంపాదింపదగినది.

కామ్యకర్మలయందు ప్రవృత్తి మిథ్యాజ్ఞాన జనితము (రాగాదిజనితము) అనర్థావహము అయి ఉన్నందున, కామ్యకర్మలను జ్ఞాని అనుష్ఠింప పనిలేదు. నిత్యకర్మలు "యావజ్జీవం అగ్నిహోత్రం జుహుయాత్" "అహరహ స్సంధ్యా ముపాసీత" మొదలగు శాస్త్రవిధి వలన అనుష్ఠింపబడుచున్నవి. మఱియు, అనర్థావహములు కూడ కావు. మీదుమిక్కిలి ప్రత్యవాయరూపమగు అనర్థమును వారించుచున్నవి. కనుక బ్రహ్మజ్ఞాని కూడ నిత్యకర్మలను ఆచరింపవలయునే కాని, మానరాదని కర్మవాదులు పలుకుదురు. కాని, జ్ఞానికి నిత్యకర్మలనుండి కూడ నివృత్తియే తగియున్నది. ఏలయనగా, అవి అవిద్యా, రాగ, ద్వేషాదులు కలవానికొఱకే విధింపబడినవి. కేవల శాస్త్రనిమిత్తములు కావు. దర్శపూర్ణమాసాది కామ్యకర్మలయందు 'స్వర్గకామః' "పశుకామః" అని విశేష ఫలశ్రుతి యుండును. నిత్యకర్మవిధివాక్యములయందు విశేషఫలశ్రుతి లేకపోయినను "ఇష్టం మే భూయాత్"నాకు ఇష్టము (సుఖము) లభించుగాక, "అనిష్టం మే మాభూత్" (అనిష్టము రాకుండుగాక) అను సాధారణమైన కోరికతోనే నిత్యకర్మలను కర్మఠులు అనుష్ఠించుచున్నారు. కనుక, నిత్యకర్మలుకూడ కేవల శాస్త్రనిమిత్తకములుకావు. అగ్నిహోత్రాదులు నిత్యకర్మలని, దర్శపూర్ణమాసాదులు కామ్యకర్మలని కర్మవిధివాక్యమున కర్మస్వరూపమునందు విభాగము లేదు. యజమానుడు విధివాక్యనిర్దిష్టఫలమును కోరుచున్నపుడు కర్తృగతమైన కామనచేతనే అవి కామ్యకర్మలుగా వ్యవహరింపబడుచున్నవి. అవిద్యారాగాది దోషవశము వలన ఇష్టానిష్టప్రాప్తిపరిహారములు కోరు వానికి నిత్యకర్మలు విధింపబడినవి అని గ్రహించుటయే యుక్తము. యావజ్జీవ శ్రుతి వలన పరమాత్మజ్ఞానము కలవారుకూడ నిత్యకర్మలను అవశ్యము అనుష్ఠింపవలెను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని చెప్పుట సరి కాదు. యావజ్జీవప్రతి వైరాగ్యము రానివారి విషయముననే వర్తించును. విరక్తులగువారు "యోగారూఢస్య తస్యైవ శమః కారణ ముచ్యతే" అను స్మృతి వలన జ్ఞానపరిపాకము కొఱకు కర్మోపశమమే (నివృత్తియే) సమ్మతమై యున్నది. వారి యెడల కర్మవిధి ప్రవర్తించదు.

ఇదిగాక, జ్ఞాని కర్మను అనుష్ఠించుట సంభవింపనేరదు. "తత్త్వమసి" వాక్యము చేత నీవు సంసారివి కావు; కర్తృత్వ, భోక్తృత్వములు లేని బ్రహ్మస్వరూపుడవు అని బోధింపబడినపుడు, అగ్న్యాది దేవతలు, వ్రీహ్యాది కరణములు, యాగహోమాది క్రియారూపము, కర్తృత్వము బాధితమగుచున్నవి. అనగా, కర్మానుష్ఠానమునకు ఆవశ్యకమగు కర్తృ కర్మ క్రియా కరణభావము లుప్తమగుచున్నది. కనుక, జ్ఞాని యెడల కర్మవిధి ప్రవర్తించదు. దేవత, ద్రవ్యాది భేదజ్ఞానము క్రియయందు ప్రవర్తించుట కొఱకు అవశ్యము ఉండవలయును గదా ! 'దేశకాలాతీత, అస్థూల, అద్వయ బ్రహ్మస్వరూపుడను నేను' అను జ్ఞానము కలవానికి కర్మలయందు ప్రసక్తి లేదు.

జ్ఞానులు కూడ "చాతుర్వర్ణ్యం చరేత్ భైక్ష్యం యతీనాం తు చతుర్గుణం" మొదలగు స్మృతులచే భిక్షాటన, భోజనాదులందు ప్రవర్తించుచున్నారుగదా ! అట్లే, అగ్నిహోత్రాది కర్మలయందు ప్రవృత్తి ఎందు కుండగూడదు? అని శంక చేయరాదు. భోజనాదిప్రవృత్తి అవిద్యాక్షుధాది దోషజనితమే. భోజనము చేయవలయు నను నియమము లేదు. ఒకప్పుడు చేయవచ్చును, లేదా చేయకపోవచ్చును. నిత్యకర్మ లట్టివి కావు. అవి నియతములు. కామ్యకర్మలయందు కోరికలు నిమిత్తమైన రీతిగనే, క్షుధాది దోషములు,ఉద్భవించినపుడే భోజనప్రవృత్తి కలుగును.ఆ దోషము అభిభూతమైనపుడు ప్రవృత్తి ఉండదు. మఱియు నిత్యకర్మలు శాస్త్రనిమిత్తములు, సాయం ప్రాతఃకాలాద్యపేక్షములు. కనుక, అనియతము లగుటకు వీలు లేదు.

అయిన, ఈభిక్షాటన భోజనాది నియమము స్మృతికారులు ఎవరికి చెప్పిరి ? అని సందేహము రావచ్చును. దీనికి సమాధాన మేమనగా, జ్ఞాని విధినిషేధములకు అతీతుడు గనుక, అతని యెడల యీ స్మృతి వర్తింపదు. అంతమాత్రముచేత యథేష్టాచరణము జ్ఞానికి ప్రాప్తమగు నని భావింపరాదు. అధర్మ, అవివేకముల వలన యథేష్టాచరణము కలుగును. సాధనావస్థయందే అధర్మ, అవివేకములను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జయించుట వలన, సిద్ధావస్థ యగు జ్ఞానదశ యందు యథేష్ట చేష్ట ప్రసక్తము కాదు. ఇక, ఈ స్మృతి, జిజ్ఞాసువులైన యతుల యెడ వర్తించును. వారు విధి నిషేధశాస్త్రమును పాటింపవలసినవారే అయి ఉన్నారు. వారు ఈనియమమును పాటించినందు వలన, తత్త్వజ్ఞానమునకు ప్రతిబంధ మేర్పడదు. స్మృతియందు చెప్పిన నియమము అన్యక్రియానివృత్తి(పరిసంఖ్యా)రూపమై యున్నది గాని, అది క్రియారూపము కాదు. మఱియొక క్రియను మధ్యలో ఆచరింపజేసి బ్రహ్మవిద్యకు ప్రతిబంధకము కాదు. కనుక, రాగమున్నంతవఱకు కర్మానుష్ఠానమునందు అధికారము కలవానికి జ్ఞానమునందు అధికారము ఉండును. కర్మప్రవృత్తికి హేతువగు అవిద్యాదిదోషములు జ్ఞానికి లేనందున, కర్మనివృత్తి స్వతస్సిద్ధము. జ్ఞానియందు కనిపించు భిక్షాటనాదులు బాధితానువృత్తి (ఆభాస)రూపము. అవి కర్మాభాసములు గాని, కర్మలు కావు. దగ్ధపటము పటాభాసమే గాని, శీతాతపత్రాణము చేయు పటము (వస్త్రము) కాదు గదా!

పరమాత్మజ్ఞానమును కలిగించు తత్త్వమస్యాది వాక్యములు మిథ్యాజ్ఞానమును నివర్తింపజేసి కూటస్థ బ్రహ్మవస్తునిష్ఠమై ప్రమాణ మగుచున్నవి. కర్మప్రవృత్తికి కారణమగు మిథ్యాజ్ఞానము నశించుటవలన జ్ఞానికి సర్వకర్మనివృత్తి సిద్ధించుచున్నది. "బ్రాహ్మణో న హంతవ్యః" "న సురాం పిబేత్," "న కలంజం భక్షయేత్" మొదలగు నిషేధవాక్యములు రాగద్వేషప్రాప్త హననాది క్రియాప్రవృత్తిని వారించి నివృత్తి నిష్ఠములై ప్రవర్తకములు కాకపోయినను ప్రమాణము లగుచుండును. అట్లే, బ్రహ్మవాక్యములు గూడ క్రియలయందు ప్రవృత్తికి హేతువులు కాకపోయినను పరమపురుషార్థ హేతువగు బ్రహ్మావగతికి ఉపయోగపడుచున్నందున ప్రమాణములు. కాని, నిషేధవాక్యములు వస్తుప్రతిపాదనపరములు కావు గదా, తత్త్వమస్యాది వాక్యములు బ్రహ్మవస్తుప్రతిపాదకము లగుట ఎట్లు? అనినచో, నిషేధవాక్యములు కూడ ప్రసక్తక్రియానివృత్తిని బోధించుచు క్రియానివృత్త్యుపలక్షిత ఔదాసీన్యరూపమగు వస్తువునందే పర్యవసించును. కావున, అవియు వస్తుస్వరూప ప్రతిపాదకము లగు బ్రహ్మవాక్యములకు దృష్టాంతములుగా పనికివచ్చును. ఇంతవఱకు వేదాంతములకు సిద్ధబ్రహ్మయందు ప్రామాణ్యమును నిరూపించి "నామబ్రహ్మేత్యుపాసీత" అనుచోట సద్రూపబ్రహ్మవస్తువుతో ఉపాసనావిధి సమర్థించబడినది. లేని బ్రహ్మను నామమునందు ఆరోపించి, నామమునందు ఉపాసన నిరాకరించబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మఱియు దేవాసుర ఆఖ్యాయికతో విశుద్ధి మొదలగు గుణములతో ప్రాణ దేవతను ఉపాసింపవలెను అని చెప్పినచోట, విశుద్ధి మొదలగు గుణములు ప్రాణ దేవతాస్తుతి కొఱకే చెప్పబడినను "వజ్రహస్తః పురందరః" ఇత్యాదులందు వలె భూతార్థవాదముగా గ్రహించి, ప్రాణదేవతయందు వాస్తవముగా ఆ గుణము లున్నవని గ్రహించి ఉపాసింపవలయును. ౧

బ్రా. తేహ వాచ మూచు స్త్వం న ఉద్గాయేతి తథేతి తేభ్యో వాగుదగాయత్. యో వాచి భోగ స్తం దేవేభ్య ఆగాయత్ యత్కల్యాణం వదతి తదాత్మనే. తే విదు రనేన వై న ఉద్గాత్రాఽత్యేష్య న్తీతి తమభిద్రుత్య పాప్మనాఽవిధ్యన్ స య స్స పాప్మా యదేవేద మప్రతిరూపం వదతి స ఏవ స పాప్మా. ౨

అథ హ ప్రాణ మూచు స్త్వం న ఉద్గాయేతి తథేతి తేభ్యః ప్రాణ ఉదగాయద్యః ప్రాణే భోగ స్తం దేవేభ్య ఆగాయత్ యత్కల్యాణం జిఘ్రతి తదాత్మనే తే విదు రనేన వై న ఉద్గాత్రాఽత్యేష్య న్తీతి తమభిద్రుత్య పాప్మనా విధ్యన్ స య స్స పాప్మా యదేవేద మప్రతిరూపం జిఘ్రతి స ఏవ స పాప్మా. 3

అథ హ చక్షు రూచు స్త్వం న ఉద్గాయేతి తథేతి తేభ్య శ్చక్షు రుదగాయత్ యశ్చక్షుషి భోగ స్తం దేవేభ్య ఆగాయ ద్యత్కల్యాణం పశ్యతి తదాత్మనే తే విదు రనేన వై న ఉద్గాత్రాఽత్యేష్య న్తీతి తమభిద్రుత్య పాప్మనా విధ్యన్ స య స్స పాప్మా యదేవేద మప్రతిరూపః పశ్యతి స ఏవ స పాప్మా. ४

అథ హ శ్రోత్ర మూచు స్త్వం న ఉద్గాయేతి తథేతి తేభ్యః శ్రోత్ర ముదగాయత్ యశ్శ్రోత్రే భోగ స్తం దేవేభ్య ఆగాయద్యత్కల్యాణగ్ం శృణోతి తదాత్మనే తే విదురనేన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వై న ఉద్గాత్రాఽత్యేష్యన్తీతి తమభిద్రుత్య పాప్మనా విధ్యన్ స య స్స పాప్మా యదేవేద మప్రతిరూపగ్ం శృణోతి స ఏవ స పాప్మా. ౫

అథ హ మన ఊచు స్త్వం న ఉద్గాయేతి తథేతి తేభ్యో మన ఉదగాయత్ యో మనసి భోగ స్తం దేవేభ్య ఆగాయ ద్యత్కల్యాణగ్ం సఙ్కల్పయతి తదాత్మనే తే విదురనేన వై న ఉద్గాత్రాఽత్యేష్యన్తీతి తమభిద్రుత్య పాప్మనా విధ్యన్ స య స్స పాప్మా యదేవేద మప్రతిరూపగ్ం సఙ్కల్పయతి స ఏవ స పాప్మైవము ఖల్వేతా దేవతాః పాప్మభి రుపాసృజ న్నేవమేనాః పాప్మనాఽవిధ్యన్. ౬

౪౦. తే - దేవాః హ - ఏవం వినిశ్చిత్య వాచం-వాగభిమానినీం దేవతాం ఊచుః - ఉక్తవన్తః. త్వం నః - అస్మభ్య ముద్గాయ - ఔద్గాత్రం కర్మ కురుష్వ. వాగ్దేవతానిర్వర్త్య మౌద్గాత్రం కర్మ, దృష్టవన్తః - తామేవ చ దేవతాం జపమన్త్రాభిధేయాం అసతో మాసద్గమయేతి. అత్రచోపాసనాయాః కర్మణశ్చ కర్తృత్వేన వాగాదయ ఏవ వివక్ష్యన్తే. కస్మాత్ యస్మాత్పరమార్థత స్తత్కర్తృక స్తద్విషయ ఏప చ సర్వో జ్ఞానకర్మసంవ్యవహారః. వక్ష్యతి హి "ధ్యాయతీవ లేలాయతీవ" ఇత్యాత్మకర్తృకత్వాభావం విస్తరత ష్షష్ఠే. ఇహాపి చాధ్యాయాన్తే ఉపసంహరిష్యతి అవ్యాకృతాది క్రియాకారకఫలజాతమ్ "త్రయం వా ఇదం నామ రూపం కర్మే"త్యవిద్యావిషయమ్. అవ్యాకృతాత్తు యత్పరం పరమాత్మాఖ్యం విద్యావిషయ మనామరూపకర్మాత్మకం - నేతినేతీతర ప్రత్యాఖ్యానే నోపసంహరిష్యతి పృథక్. యస్తు వాగాదిసమాహారోపాధికల్పితః సంసార్యాత్మా - తం చ వాగాదిసమాహార పక్షపాతినమేవ దర్శయిష్యతి తేభ్యో భూతేభ్య స్సముత్థాయ తాన్యేవానువినశ్యతీతి. తస్మాద్యుక్తా వాగాదీనామేవ జ్ఞానకర్మకర్తృత్వ ఫలప్రాప్తివివక్షా.

తథేతి -తథాఽస్త్వితి దేవై రుక్తా వాక్ తేభ్యః-అర్థిభ్యోఽర్థాయోద గాయత్-ఉద్గానం కృతవతీ. కఃపున రసౌ దేవేభ్యోఽర్థాయ ఉద్గానకర్మణా వాచా నిర్వర్తితః కార్యవిశేష ఇతి. ఉచ్యతే - యో వాచి - నిమిత్తభూతాయాం వాగాది సముదాయస్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

య ఉపకారో నిష్పద్యతే వదనాదివ్యాపారేణ - స ఏవ. సర్వేషాం హ్యసౌ వాగ్వద నాభినిర్వృత్తో భోగః ఫలమ్. తం భోగం సా త్రిషు పవమానేషు కృత్వాఽవశి ష్టేషు నవసు స్తోత్రేషు వాచనిక మార్త్విజ్యం ఫలం యత్కల్యాణం - శోభనం వదతి - వర్ణా నభినిర్వర్తయతి. తదాత్మనే — మహ్యమేవ. తద్ధ్యసాధారణం వాగ్దేవ తాయాః కర్మ - యత్సమ్యగ్వర్ణానా ముచ్చారణమ్. అత స్తదేవ విశేష్యతే యత్క ల్యాణం వదతీతి. యత్తు వదనకార్యం సర్వసంఘాతోపకారాత్మకం తద్యాజమానిక మేవ.

తత్ర కల్యాణవదనాత్మసమ్బన్ధాసఙ్గావసరం దేవతాయా రన్ధ్రమేవ ప్రతిలభ్య తే విదు రసురాః. కథం అనేనోద్గాత్రా నః - అస్మాన్ స్వాభావికం జ్ఞానం కర్మ చాభిభూయ - అతీత్య శాస్త్రజనిత కర్మజ్ఞానరూపేణ జ్యోతిషోద్గాత్రాత్మనాఽత్యేష్య న్తి- అతిగమిష్య న్తీతి. ఏవం విజ్ఞాయ తం — ఉద్గాతార మభిద్రుత్య - అభిగమ్య స్వేనా సఙ్గలక్షణేన పాప్మనాఽవిధ్యన్ — తాడితవ న్తః. సంయోజితవ న్త ఇత్యర్థః. స య స్స పాప్మా ప్రజాపతేః పూర్వజన్మావస్థస్య వాచి నిక్షి ప్తః - స ఏష ప్రత్యక్షీక్రియతే. కోఽసౌ. యదేవేద మప్రతిరూపం - అననురూపం శాస్త్రప్రతిషిద్ధం వదతి. యేన ప్రయుక్తోఽసభ్య బీభత్సానృతా ద్యనిచ్ఛన్నపి వదతి. అనేన కార్యేణాప్రతిరూపవదనేన అనుగమ్యమానః ప్రజాపతేః కార్యభూతాసు ప్రజాసు వాచి వర్తతే స ఏవ. అప్రతి రూపవదనే నానుమితః స ప్రజాపతే ర్వాచి గతః పాప్మా కారణానువిధాయి హి కార్య మితి. ౨

తత్రైవ ప్రాణాదిదేవతా ఉద్గీథనిర్వర్తకత్వా జ్జపమన్త్రప్రకాశ్యా ఉపాస్యాశ్చేతి క్రమేణ పరీక్షితవ న్తః. దేవానాం చైతన్నిశ్చిత మాసీత్ - వాగాది దేవతాః క్రమేణ పరీక్ష్యమాణాః కల్యాణవిషయ విశేషాత్మసమ్బన్ధాసఙ్గహేతో రాసుర పాప్మసంసర్గా దుద్గీథనిర్వర్తనాసమర్థాః. అతోఽనభిధేయాః అసతో మాసద్గమయేతి, అనుపాస్యాశ్చ - అశుద్ధత్వాదితరావ్యాపకత్వాచ్చేతి. ఏవ ము ఖల్వనుక్తా అపి ఏతా స్త్వాగాదిదేవతాః కల్యాణాకల్యాణ కార్యదర్శనాదేవం - వాగాదిదేవైనాః పాప్మనా ఽవిధ్యన్ - పాప్మనా విద్ధవ న్త ఇతి యదు క్తం - తత్పాప్మభి రుపాసృజన్ - పాప్మభి స్సంసర్గం కృతవ న్త ఇత్యేతత్. వాగాది దేవతా ఉపాసీనా అపి మృత్య్వతిగమనాయా శరణాః స న్తో దేవాః క్రమేణ. ౩—౬

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాగాదీంద్రియములకు విషయాసంగ దోషప్రదర్శనద్వారా ప్రాణశ్రేష్ఠత్వ నిరూపణము :

"తే హ వాచం ఊచుః త్వం నః ఉద్గాయ ఇతి" —

ఆ దేవతలు ఈవిధముగా నిశ్చయించి వాగింద్రియాభిమానిదేవతతో నీవు మాకొఱకు ఔద్గాత్రము (సామవేదవిహితు యజ్ఞమునందు చేయనట్టి వైదిక కర్మ) ఆచరించి మాకు బలమును చేకూర్చుము అని, ప్రార్థించిరి.

"తథేతి తేభ్యో వాక్ ఉదగాయత్ యో వాచి భోగః తం దేవేభ్యః ఆగాయతే యత్ కల్యాణం వదతి తదాత్మనే"—

ఆ వాగ్దేవతయు అంగీకరించి దేవతల కొఱకు ఉద్గానము చేసెను. వాగ్వ్యాపారము వలన కలిగెడి ఉపకారము సర్వదేవతలకు (ఇంద్రియములకు) అందజేసెను. కాని, చక్కగా మాటలాడుట, స్ఫుటముగా ఉచ్చరించుట వలన కలుగుఫలము తనకొఱకే యుంచుకొనెను.

"అసతో మా సద్గమయ, తమసో మా జ్యోతిర్గమయ, మృత్యోర్మాఽమృతం గమయ" అను మంత్రములను జపించవలెను అని ముందు జపవిధి యున్నది. ఆ మంత్రములచేత ప్రతిపాద్యమగు దేవతను ఉపాసన చేయవలసి యున్నది. ఈ ప్రకరణమున, ప్రాణోపాసనను ప్రధానముగా విధించి ఆ ప్రాణదేవతాప్రకాశములగు మంత్రములను అంగముగా జపించవలయును అని చెప్పబడుచున్నది. ఆ మంత్రము లయందు వాగ్దేవతయే ప్రతిపాదింపబడుచున్నదని భావించి వాగ్దేవతోపాసనాదృష్టితో మాకొఱకు ఉద్గానము చేయుమని దేవతలు ప్రార్థించిరి.

ఇచట, వాగాదీంద్రియములను ఉద్గానము చేయవలసినది అని కోరుటలో ఆత్మకు వాస్తవముగా కర్తృత్వము లేదని సూచింపబడినది. పరమాత్మ నామరూప కర్మాత్మక వ్యాకృతమునకు, అవ్యాకృతమునకు అతీతుడుగా "నేతి నేతి" అను శ్రుతులచేత బోధింపబడుట వలన జ్ఞానకర్మవ్యవహారము ఆయనకు వర్తింపదు. "ధ్యాయతీవ, లేలాయతీవ" (ధ్యానించుచున్నట్లున్నాడు, చలించుచున్నట్లున్నాడు) అను శ్రుతి కర్తృత్వము వాస్తవముగా లేదనియే బోధించుచున్నది. శరీరేంద్రియాది ఉపాధులతో వ్యవహరించు సంసారి యగు జీవాత్మకూడ ఉపాధివశమననే కర్తృత్వమును అనుభవించు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చున్నాడు. కనుక, అతని కర్తృత్వము కూడ, అవిద్యావ్యవహారములోనిదియే అయి యున్నది. "భూతేభ్య స్సముత్థాయ తాన్యేవ అనువినశ్యతి" – భూతములతో పుట్టి వాటితోనే నశించుచున్నాడు అను శ్రుతి కూడ, జీవునకు జనన మరణములు కూడ దేహేంద్రియాది ఉపాధుల ననుసరించి వ్యవహరింపబడుచున్నవే కాని, స్వాభావిక ముగా లేవు అని చెప్పుటవలన జ్ఞానకర్మవ్యవహారము కూడ ఉపాధి లేనిదే, కేవలా త్మకు లేవని సూచించుటలో వాగాదీంద్రియములకే ఉపాసనాజపకర్తృత్వము, ఫలాను భవము శ్రుతి చెప్పదలంచినది.

"తే విదుః అనేన వై నః ఉద్గాత్రా అత్యేష్యంతీతి తమభిద్రుత్య పాప్మనా అవిధ్యన్ స యస్స పాప్మా యదేవేదం అప్రతిరూపం వదతి స ఏవ స పాప్మా" -

అపుడు అసురులు తెలిసికొనిరి. ఈ దేవతలు ఈ ఉద్గాత చేత (వాగ్దేవతచే) బలమును సంపాదించి మనలను మించి జయింప గోరుచున్నారు. కనుక, దేవతల కొఱకు ఉద్గానము చేయునట్టి యీ వాగ్దేవతయందు కొంత స్వార్థము, భోగము, దోషము కనపడుచున్నది. కావున, ఈ అవకాశము తీసికొని ఆ ఉద్గానమును బలహీనము చేయవలయునని తలచిరి. అంత, వారు ఉద్గాత యగు వాగ్దేవత మీదకు వచ్చి పాపదోషమును అంటగట్టి దుర్బలము చేసిరి. ఈ ప్రజాపతి యొక్క పూర్వ జన్మలో అతని వాగింద్రియమునందు అసురులు చేర్చిన పాప్మదోషమే నేడు ప్రజాపతి పుత్రుల వాక్కునందు అసభ్య, భీభత్స, అన్నృత, పైశున్యాది (కొండెములు చెప్పుట) దోషములతో ప్రత్యక్షముగా కానవచ్చుచున్నది. నేడు అసభ్య, అశ్లీలాది సంభాష ణము కొందఱు చేయుచున్నారు అనుటకు వారి వాగింద్రియమున ఉన్నపాపమే కారణ మై యున్నది. కార్యము కారణమును అనుసరించి యుండును. నేటి మానవుల వాక్కు యందున్న పాపమునకు ఆనాడు ప్రజాపతి వాక్కునందు అసురులు కల్పించిన పాప దోషమే కారణము. అయితే ప్రజాపతి పాపము లేనివాడు కదా, ఆయన వాక్కునందు పాపమును ఊహించుటెట్లు ? అనిన, పూర్వకల్పజన్మమున వ్యష్టిజీవుడే గనుక, ఆ సమయమున ప్రజాపతికి పాపము సంభవము అని భావము. ౨

"అథ హ ప్రాణ మూచుః .... జిఘ్రతి స ఏవ స పాప్మా" –

వాగ్దేవత స్వార్థముతో ఉద్గానము చేసినందున, అసురులను జయింపగల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బలము దేవతలకు లభించలేదు. జపమంత్రములయందు ప్రకాశితమైన దేవత వాగ్దేవత కాదు అని గ్రహించిరి. అపుడు అసురజయము కొఱకై ఘ్రాణదేవతను ఉద్గానము చేయవలసినదని ప్రార్థించిరి. ఈ దేవత కూడ సురభి, గంధ, ఆఘ్రాణమహిమ తనదే యని విషయాసంగమునకు లోనాయెను. ఈ అవకాశము చూచుకొని అసురులు ఘ్రాణదేవతకు పాప్మదోషమును అంటగట్టిరి. అందువలననే, నేడు జనులు దుర్గంధమును ఆఘ్రాణించుచున్నారు. ౩

"అథ హ చక్షురూచుః .... పశ్యతి స ఏవ స పాప్మా" —

తరువాత, దేవతలు నేత్రాధిష్ఠానదేవతను తమకొఱకు ఉద్గానము చేయవలసినదని ప్రార్థించిరి. ఆ దేవత గూడ సుందరరూపదర్శనము నావలననే కలుగుచున్నది కదా! అని కొంత స్వార్థమునకు, విషయాసంగమునకు లోనయ్యెను. అసురులు ఈ దేవతకు గూడ పాప్మదోషమును అంటగట్టిరి. అందువలననే నేడు జనులు చూడగూడనివాటిని గూడ చూచుచున్నారు. ౪

"అథ హ శ్రోత్ర మూచుః .... శృణోతి స ఏవ స పాప్మా."

తరువాత దేవతలు శ్రోత్రదేవతను తమకొఱకు ఉద్గానము చేయవలసినదని ప్రార్థించిరి. అట్లే యని శ్రోత్రదేవత ఉద్గానము చేసెను. శబ్దశ్రవణకృత భోగమును దేవతలకు ఇచ్చెను. శుభశబ్దశ్రవణఫలమును తనకొఱకే యుంచుకొనుచు తనవలననే మంచి శబ్దములను వినుట జరుగుచున్నదని ఉత్కర్ష, అభిమానము కలది ఆయెను. ఇది తెలిసికొని, అసురులు శ్రోత్రదేవతకు గూడ విషయాసంగదోషముచే పాపమును అంటగట్టిరి. అందువలననే నేడు దుర్భాషలను, అశ్లీల అమంగళకర శబ్దములను జనులు వినుచున్నారు. వానికి కారణము అసురులు కల్పించినపాపమే అయి యున్నది.

"అథ హ మన ఊచుః .... పాప్మనా అవిధ్యన్".

శ్రోత్రదేవత చేసిన ఉద్గానము అసురులను జయించుటకు విషయాసంగదోషముచే బలహీనమై నిరుపయోగమయ్యెను. తరువాత, దేవతలు మనస్సును ఉద్గానము చేయవలెనని ప్రార్థించిరి. సరే, అని మనస్సు దేవతల కొఱకు ఉద్గానము చేసెను. ఉద్గానఫలము దేవతలకు అందించెను. శుభసంకల్పఫలమును తాను, ఉంచుకొని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సర్వకార్యములు తన సంకల్పము వలన జరుగుచున్నవి కదా యని ఉత్కర్ష అభిమానము కలదాయెను. అసురులు ఈస్వార్థదోషమును అవకాశముగా తీసికొని మనస్సునకు గూడ పాపదోషమును అంటగట్టిరి. ఆ పాపమునే నేడు ప్రజలయొక్క దుష్టసంకల్పములయందు చూచుచున్నాము. ౬

బ్రా. అథ హేమమాసన్యం ప్రాణ మూచు స్త్వం న ఉద్గాయేతి
తథేతి తేభ్య ఏష ప్రాణ ఉదగాయ త్తే విదు రనేన వై న
ఉద్గాత్రాఽత్యేష్యన్తీతి తమభిద్రుత్య పాప్మనాఽవిధ్యత్సన్ స
యథాఽశ్మానమృత్వా లోష్టో విధ్వగ్ంసేతై వగ్ం హైవ
విధ్వగ్ంసమానా విష్వఞ్చో వినేశు స్తతో దేవా అభవన్
పరాసురా భవత్యాత్మనా పరాఽస్య ద్విషన్ పాప్మా భ్రాతృవ్యో
భవతి య ఏవం వేద. ౭

తేహోచుః క్వను సోఽభూద్యో న ఇత్థ మసక్తే
త్యయమాస్యేఽ న్తరితి సోఽయాస్య ఆఙ్గిరసోఽఙ్గానాగ్ం
హి రసః. ౮

సా వా ఏషా దేవతా దూర్నామ దూరగ్ం
హ్యస్యామృత్యు ర్దూరగ్ం హ వా అస్మా న్మృత్యు
ర్భవతి యఏవం వేద. ౯

స వా ఏషా దేవతైతాసాం దేవతానాం పాప్మానం
మృత్యు మపహత్య యత్రాసాం దిశామ స్త స్తద్గమయా
ఞ్చకార తదాసాం పాప్మనో విన్యదధా త్తస్మాన్న జన
మియాన్నా న్త మియాన్నే త్పాప్మానం మృత్యు మన్వవా
యానీతి. ౧౦

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సా వా ఏషా దేవతైతాసాం దేవతానాం పాప్మానం
మృత్యు మపహత్యాథైనా మృత్యు మత్యవహత్. ౧౧

స వై వాచమేవ ప్రథమా మత్యవహత్సా యదా
మృత్యు మత్యముచ్యత సోఽగ్ని రభవ త్సోఽయ మగ్నిః
పరేణ మృత్యు మతిక్రాంతో దీప్యతే. ౧౨

శం. భా. వాగాదిదేవతా ఉపాసీనా అపి మృత్య్వతిగమనాయాశరణా స్సన్తో దేవాః క్రమేణ అథ-అనన్తరం హ. ఇమ మిత్యభినయప్రదర్శనమ్. ఆసన్యం. ఆస్యే భవ మాసన్యమ్. ముఖాన్తర్బిలస్థం ప్రాణ మూచుః - త్వం న ఉద్గాయేతి. తథేత్యేవం శరణ ముపగతేభ్యః స ఏష ప్రాణో ముఖ్య ఉదగాయ దిత్యాది పూర్వవత్. పాప్మనాఽవిధ్యత్సన్ - వేధనం కర్తు మిష్టవన్తః. తేచ దోషసంసర్గిణం సన్తం ముఖ్యం ప్రాణం స్వేనాసఙ్గదోషేణ వాగాదిషు లబ్ధప్రసరాః తదభ్యాసానువృత్త్యా సంప్రక్ష్యమాణా వినేశుః - వినష్టాః. విధ్వస్తాః.

కథ మివేతి. దృష్టాన్త ఉచ్యతే - స యథా - స దృష్టాన్తో యథా. లోకేఽశ్మానం - పాషాణ మృత్వా - గత్వా - ప్రాప్య లోష్టః - పాంసుపిణ్డః పాషాణ చూర్ణనాయాశ్మని నిక్షిప్తః స్వయం విధ్వంసేత - విస్రంసేత - విచూర్ణీభవేత్. ఏవం హైవ - యథాఽయం దృష్టాన్తః - ఏవమేవ విధ్వంసమానాః - విశేషేణ ధ్వంసమానాః విష్వఞ్చః - నానాగతయో వినేశుః - వినష్టాః యతః, తతః - తస్మా దసుర వినాశా ద్దేవత్వప్రతిబన్ధభూతేభ్యః స్వాభావికాసఙ్గజనిత పాప్మభ్యో వియోగాత్ అసంసర్గధర్మి ముఖ్యప్రాణాశ్రయబలా ద్దేవాః - వాగాదయః ప్రకృతా అభవన్. కిమభవన్ స్వం దేవతారూప మగ్న్యాద్యాత్మకం వక్ష్యమాణమ్. పూర్వ మప్యగ్న్యాద్యాత్మాన ఏవ సన్తః స్వాభావికేన పాప్మనా తిరస్కృతవిజ్ఞానాః పిణ్డమాత్రాభిమానా ఆసన్ - తే తత్పాప్మవియోగా దుజ్ఝిత్వా పిణ్డమాత్రాభిమానం శాస్త్రసమర్పిత వాగాద్యగ్న్యాద్యాత్మాభిమానా బభూవు రిత్యర్థః. కించ - తే ప్రతిపక్షభూతా అసురాః పరా అభవన్నిత్యనువర్తతే. పరాభూతాః. వినష్టా ఇత్యర్థః.

యథా పురాకల్పేన వర్ణితః పూర్వో యజమానః - అతిక్రాన్తకాలికః ఏతా మేవాఖ్యాయికారూపాం శ్రుతిం దృష్ట్వా తేనైవ క్రమేణ వాగాదిదేవతాః పరీక్ష్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తాశ్చాపోహ్యాఽసఙ్గ పాప్మాస్పద దోషవత్త్వేనాఽదోషాస్పదం ముఖ్యం ప్రాణ మాత్మత్వేనోపగమ్య వాగాద్యాధ్యాత్మిక పిణ్డమాత్ర పరిచ్ఛిన్నాత్మాభిమానం హిత్వా వైరాజపిణ్డాభిమానం వాగాద్యగ్న్యాద్యాత్మవిషయం వర్తమాన ప్రజాపతిత్వం శాస్త్రప్రకాశితం ప్రతిపన్నః - తథైవాయం యజమాన స్తేనైవ విధినా భవతి ప్రజాపతిస్వరూపేణాత్మనా. పరాచాస్య ప్రజాపతిత్వప్రతిపక్షభూతః పాప్మా భ్రాతృవ్యో భవతి. యతోఽద్వేష్టాఽపి భవతి కశ్చిద్భ్రాతృవ్యో భరతాదితుల్యః. యస్త్విన్ద్రియవిషయాసఙ్గజనితః పాప్మా - భ్రాతృవ్యో ద్వేష్టా చ - పారమార్థికాత్మస్వరూప తిరస్కరణ హేతుత్వాత్. సచ పరా భవతి - విశీర్యతే లోష్టవత్ప్రాణపరిష్వఙ్గాత్. కస్యైతత్ఫలమితి. ఆహ - య ఏవం వేద - యథోక్తం ప్రాణమాత్మత్వేన ప్రతిపద్యతే పూర్వయజమానవదిత్యర్థః. ౭

శం. భా. ఫలముపసంహృత్యాధునాఽఽఖ్యాయికారూప మేవాశ్రిత్యాహ. కస్మాచ్చ హేతో ర్వాగాదీన్ ముక్త్వా ముఖ్య ఏవ ప్రాణ ఆత్మత్వేనాశ్రయితవ్య ఇతి తదుపపత్తినిరూపణాయ యస్మాదయం వాగాదీనాం పిణ్డాదీనాం చ సాధారణ ఆత్మే త్యేత మర్థ మాఖ్యాయికయా దర్శయన్త్యాహ శ్రుతిః - తే - ప్రజాపతిప్రాణాః ముఖ్యేన ప్రాణేన పరిప్రాపిత దేవస్వరూపాః హ - ఊచుః - ఉక్తవన్తః ఫలావస్థాః. కిమితి. ఆహ - క్వను ఇతి వితర్కే. క్వను కస్మిన్ను సోఽభూత్-యో నః -అస్మాన్ ఇత్థం - ఏవ మసక్త - సఞ్జితవాన్. దేవభావ మాత్మత్వేనోపగమితవాన్. స్మరన్తి హి లోకే కేనచిదుపకృతాః ఉపకారిణమ్. లోకవదేవ స్మరన్తో విచారయమాణాః కార్య కరణసఙ్ఘాతే ఆత్మన్యేవోపలబ్ధవన్తః.

కథం. అయమాస్యేఽన్తరితి ఆస్యే - ముఖే య ఆకాశః-తస్మిన్నన్తరయం - ప్రత్యక్షో వర్తత ఇతి. సర్వో హి లోకో విచార్యాధ్యవస్యతి - తథా దేవాః. యస్మా దయ మన్తరాకాశే వాగాద్యాత్మత్వేన విశేష మనాశ్రిత్య వర్తమాన ఉపలబ్ధో దేవైః - తస్మాత్స ప్రాణ అయాస్యః. విశేషానాశ్రయా చ్చాసక్త-సఞ్జితవాన్ వాగాదీన్. అత ఏవాఙ్గిరసః ఆత్మా కార్యకరణానామ్. కథ మాఙ్గిరసః. ప్రసిద్ధం హ్యేతత్. అఙ్గానాం కార్యకరణ లక్షణానాం రసః - సార ఆత్మేత్యర్థః. కథంపున రఙ్గరసత్వం. తద పాయే శోష ప్రాప్తేరితి వక్ష్యామః. యస్మాచ్చాయ మఙ్గరసత్వా ద్విశేషా నాశ్రయత్వాచ్చ కార్యకరణానాం సాధారణ ఆత్మా విశుద్ధశ్చ - తస్మా ద్వాగాదీ నపాస్య ప్రాణ ఏవ ఆత్మత్వేనాశ్రయితవ్య ఇతి వాక్యార్థః. ఆత్మా హ్యాత్మత్వేనోపగన్తవ్యః-అవిపరీతబోధా చ్ఛ్రేయఃప్రాప్తే ర్విపర్యయే చానిష్టప్రాప్తిదర్శనాత్. ౮

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం. భా. స్యాన్మతం-ప్రాణస్య విశుద్ధి రసిద్ధేతి. నను పరిహృత మేతద్వాగాదీనాం కల్యాణవదనా ద్వ్యాసఙ్గవ త్త్వాత్ప్రాణస్యాసఙ్గాస్పదత్వాభావేన. బాఢమ్-కిం త్వాఙ్గిరసత్వేన వాగాదీనా మాత్మత్వోక్త్యా వాగాదిద్వారేణ శపస్పృష్టేరివాऽశుద్ధతా శఙ్క్యేత ఇతి. ఆహ-శుద్ధ ఏవ ప్రాణః. కుతః. సా వా ఏషా దేవతా దూర్నామ-యం ప్రాణం ప్రాప్యాऽశ్మానమివ లోష్టవద్విధ్వస్తా అసురాః - తం పరామృశతి సేతి. సైవైషా - యేయం వర్తమా నయజమానశరీరస్థా దేవైర్నిర్ధారితాऽయ మాస్యేऽన్తరితి. దేవతా చ స్యాత్ - ఉపాసనక్రియాయాః కర్మభావేన గుణభూతత్వాత్. యస్మాత్సా దూర్నామ - దూరిత్యేవం ఖ్యాతా. నామశబ్దః ఖ్యాపనపర్యాయః. తస్మాత్ప్రసిద్ధాऽస్యా విశుద్ధిః-దూర్నామత్వాత్. కుతః పున ర్దూర్నామత్వమితి. ఆహ - దూరం - దూరేహి-యస్మాదస్యాః ప్రాణదేవతాయా మృత్యుః-ఆసఙ్గలక్షణఃపాప్మా. అసంశ్లేషధర్మిత్వా త్ప్రాణస్య సమీపస్థస్యాపి దూరతా మృత్యోః. తస్మాద్దూరిత్యేవం ఖ్యాతిరేవ ప్రాణస్య విశుద్ధిజ్ఞాపికా. విదుషః ఫల ముచ్యతే. దూరం హ వా అస్మాన్మృత్యుర్భవతి - అస్మాత్ - ఏవంవిదః. య ఏవం వేద - తస్మాదేవమితి ప్రకృతం విశుద్ధిగుణోపేతం ప్రాణముపాస్త ఇత్యర్థః. ఉపాసనం నామోపాస్యార్థవాదే యథా దేవతాదిస్వరూపం శ్రుత్యా జ్ఞాప్యతే - తథా మనసోపగమ్యాసనం - చిన్తనం లౌకిక ప్రత్యయావ్యవధానేన యావత్తద్దేవతాది స్వరూపాత్మాభిమానాభివ్యక్తిరితి లౌకికాత్మాభిమానవత్. "దేవో భూత్వా దేవానప్యేతి" "కిం దేవతో ऽస్యాం ప్రాచ్యాందిశ్యసీ" త్యేవమాదిశ్రుతిభ్యః. ౯

శం. భా. స వా ఏషా దేవతా 'దూరం హ వా అస్మాన్మృత్యుర్భవ' తీత్యుక్తమ్ కథంపున రేవంవిదో దూరం మృత్యుర్భవతీతి. ఉచ్యతే - ఏవంవిత్త్వవిరోధాత్. ఇన్ద్రియవిషయ సంసర్గసఙ్గజో హి పాప్మా ప్రాణాత్మాభిమానినో హి విరుధ్యతే-వాగాది విశేషాత్మాభిమాన హేతుత్వాత్. స్వాభావికాజ్ఞాన హేతుత్వాచ్చ. శాస్త్రజనితో హి ప్రాణాత్మాభిమానః. తస్మాదేవంవిదః పాప్మా దూరం భవతీతి యుక్తమ్. విరోధాత్. తదేతత్ప్రదర్శయతి - సా వా ఏషా దేవతేతి - ఉక్తార్థమ్. ఏతాసాం - వాగాదీనాం దేతానాం పాప్మానం మృత్యుం - స్వాభావికాజ్ఞాన ప్రయుక్తేన్ద్రియవిషయ సంసర్గాసఙ్గజనితేన హి పాప్మనా సర్వో మ్రియతే-స హ్యతో మృత్యుః. తం ప్రాణాత్మాభిమానరూపాభ్యో దేవతాభ్యోపచ్ఛిద్య-అపహత్య, ప్రాణాత్మాభిమానమాత్రతయైవ ప్రాణోపహన్తేత్యుచ్యతే - విరోధాదేవతు పాప్మైవంవిదో దూరఙ్గమో భవతి. కింపున శ్చకార దేవతానాం పాప్మానం మృత్యు మపహత్యేతి. ఉచ్యతే - యత్ర - యస్మిన్నాసాం -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాచ్యాదీనాం దిశా మన్తః - అవసానమ్. తత్ - తత్ర గమయాఞ్చకార - గమనం కృతవానిత్యేతత్.

నను నాస్తి దిశా మన్తః - కథ మన్తం గమితవానితి. ఉచ్యతే - శ్రౌత విజ్ఞానవ జ్జనావధినిమిత్తకల్పితత్వా ద్దిశాం తద్విరోధిజనాధ్యుషిత ఏవ దేశో దిశా మన్తః - దేశాన్తోఽరణ్య మితి యద్వదిత్యదోషః. తత్-తత్ర గమయిత్వా ఆసాం - దేవతానాం పాప్మన ఇతి ద్వితీయాబహువచనమ్. విన్యదధాత్ - వివిధం న్యగ్భావేనాద ధాత్ - స్థాపితవతీ ప్రాణదేవతా ప్రాణాత్మాభిమానశూన్యేష్వన్త్యజనేష్వితి - సామర్థ్యాత్. ఇన్ద్రియసంసర్గజో హి స ఇతి ప్రాణ్యాశ్రయతాఽవగమ్యతే. తస్మా త్తమన్త్యం జనం నేయాత్ - న గచ్ఛేత్. సమ్భాషణ దర్శనాదిభి ర్న సంసృజేత్. తత్సంసర్గే పాప్మనా సంసర్గః కృతస్స్యాత్ - పాప్మాశ్రయో హి సః. తజ్జన నివాసంచాన్తం - దిగన్తశబ్ద వాచ్యం నేయా జ్జనశూన్యమపి. జనమపి తద్దేశవియుక్త మిత్యుక్త మిత్యభిప్రాయః. నేదితి - పరిభయార్థే నిపాతః. ఇత్థం జనసంసర్గే పాప్మానం మృత్యు మన్వవాయానీతి - అను అవ అయానీతి - అనుగచ్ఛేయ మిత్యేవం భీతో జన మన్తం నేయాదితి పూర్వేణ సమ్బన్ధః. ౧౦

శం. భా. సావా ఏషా దేవతా తదేతత్ప్రాణాత్మ జ్ఞానకర్మఫలం వాగాదీనా మగ్న్యాద్యాత్మత్వ ముచ్యతే. అథైనా మృత్యు మత్యవహత్ - యస్మా దాధ్యాత్మికపరిచ్ఛేద కరః పాప్మా మృత్యుః ప్రాణాత్మవిజ్ఞానేనాపహతః - తస్మాత్స ప్రాణోఽపహన్తా పాప్మనో మృత్యోః. తస్మా త్స ఏవ ప్రాణ ఏనాః వాగాదిదేవతాః ప్రకృతం పాప్మానం మృత్యు మతీత్యాపహత్ - ప్రాపయ త్స్వం స్వ మపరిచ్ఛిన్న మగ్న్యాదిదేవతాత్మరూపమ్. ౧౧

శం. భా. సవై వాచ మేవ ప్రథమా మత్యవహత్ - సః - ప్రాణః వాచ మేవ ప్రథమాం - ప్రధానా మిత్యేతత్. ఉద్గీథకర్మణీతరకర్మణాపేక్షయా సాధకతమత్వం ప్రాధాన్యం తస్యాః తాం ప్రథమా మత్యవహత్ - వహనం కృతవాన్. తస్యాః పున ర్మృత్యు మతీత్యోఢాయాః కిం రూపమితి. ఉచ్యతే. సా - వాక్ యదా - యస్మిన్ కాలే పాప్మానం మృత్యు మత్యముచ్యత - అతీత్యాముచ్యత. మోచితా. స్వయమేవ తదా సోఽగ్ని రభవత్ - సా వాక్ పూర్వ మప్యగ్ని రేవ సతీ మృత్యువియోగేఽప్యగ్ని రేవాభవత్. ఏతావాంస్తు విశేషః - మృత్యువియోగే సోఽయం - అతిక్రాన్తోఽగ్నిః పరేణమృత్యుం - పరస్తాన్మృత్యో ర్దీప్యతే. ప్రాఙ్మోక్షా న్మృత్యుప్రతిబద్ధోఽధ్యాత్మవాగాత్మనా నేదానీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మివ దీప్తిమానాసీత్ - ఇదానీం తు మృత్యుం పరేణ దీప్యతే మృత్యు వియోగాత్. ౧౨

"అథ హ ఇమం ఆసన్యం ప్రాణ మూచుః .... య ఏవం వేద."

ఇంతవఱకు దేవతలు అసురులను జయించుటకై వాగాది దేవతలను ఆశ్ర యించి (ఉపాసించి) ఉద్గానము చేత బలమును సంపాదించుకొనుటకు ప్రయత్నించిరి. కాని, ఆ వాగాది దేవతలు విషయాసంగ స్వార్థదోషము వలన, అసురజయమును (మృత్యువును అతిక్రమించుట) సంపాదించుటకు ఉపయోగపడకపోయిరి. అపుడు మఱి యెవ్వరు తమకు రక్షకులు (బలము చేకూర్చువారు) అని ఆలోచించిరి. అనంతరము ముఖము లోపల ఆకాశమునందు సంచరించు ముఖ్యప్రాణదేవతను తమకొఱకు ఉద్గానము చేయవలసినదని ప్రార్థించిరి. శరీరము లోపల సంచరించు వాయురూప మైన ప్రాణము యొక్క అధిష్ఠానదేవత సరేయని అంగీకరించి ఆ దేవతల కొఱకై ఉద్గానమును చేసెను. అప్పుడు కూడ అసురులు కనుగొని దేవతలు ఈఉద్గాత వలన మనలను మించిపోవుదురని తలంచి, వాగాదిదేవతలకు పాపము నాపాదించిన విధము గానే, ప్రాణదేవతకు గూడ పాపము నాపాందిచుటకు పూనుకొనిరి. కాని, ఆ అసురుల ప్రయత్నము నెరవేరలేదు. ఒక మట్టిగడ్డ, రాయిని పగులకొట్టుటకు ప్రయత్నించి తానే భిన్నమై ధ్వంస మయినటుల ఈ అసురులు స్వార్థము లేని ప్రాణమును ఏమియు చేయజాలక, తామే నలుదిక్కులకు పోయి ధ్వంస మయిరి.

ఆవిధముగా అసురులు నాశమైనందున, వాగాదిదేవతలు అగ్న్యాదిదేవతలు అయిరి. అంతకు పూర్వము వాగాదులు దేవతలైనను శరీరమునందున్న యింద్రియాది పరిచ్ఛేద భావముతో నుండిరి. వ్యాపక, ప్రకాశమయ దేవతాభావము స్మృతిపథములో లేకుండెను. విశుద్ధమైన ప్రాణదేవతను ఆశ్రయించి, అసురనాశము వలన విషయాసంగ పాపదోషములను, దేవతాస్వరూపానుభవమునకు ప్రతిబంధకములగువాటిని పోగొట్టు కొని విశుద్ధములైనందున, ఆ వాగాది దేవతలకు గూడ అగ్న్యాదిదేవతాస్వరూపాను భవము లభించెను.

ఆ దేవతలకు శత్రువులగు అసురులు పరాభవము నొందిరి. ఈ ఆఖ్యాయికా రూపమగు శ్రుతిని చూచి పూర్వకల్పమున యజమానుడు వాగాదిదేవతలను పరీక్షించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆసంగపాప్మదోషములు ఉండుటచే ఆ దేవతలను విడనాడెను. ముఖ్యప్రాణమునే ఆత్మరూపముగా ఆశ్రయించి వ్యష్టిదేహాభిమానమును వీడి యీ కల్పమున విరాట్, సూత్రాత్మ (హిరణ్యగర్భ) భావమును పొందెను. శాస్త్రమునందు చెప్పబడిన ఫలమును, పదునాలుగు భువనములు శరీరముగా గాల సమష్టిరూపమును పొందెను. అదే విధముగా ఈ కల్పమున, ఎవరు ప్రాణదేవతను తెలిసికొని ఉపాసింతురో, వారిని ద్వేషించు శత్రువులు గూడ పరాభూతు లగుదురు. మఱియు ద్వేషించునట్టి సవతితల్లి బిడ్డలవంటి విషయాసంగ దోషమువలన కలుగు పాపము నివృత్తమగును*. సవతి బిడ్డడైనను భరతుడు శ్రీరామునియందు భక్తిభరితుడు అయినందున, ద్వేషింపనివారు గూడ ఉండుటచే "ద్వేషించు" అను విశేషణము చేర్చబడినది.

ఇచట "య ఏవం వేద" అను వాక్యము "యదాఽగ్నేయోఽష్టాకపాలః" అను వాక్యము వలె యచ్ఛబ్దముచే ప్రసిద్ధార్థమును చెప్పు విధిపరవాక్యము. విద్యాత్, ఉపాసీత అని దాని కర్థము. ఇది ప్రధాన ప్రాణోపాసనావిధివాక్యము. "యదాగ్నేయోష్టాకపాలః" అను వాక్యములో అగ్నిదేవత, అష్టాదశకపాల సంస్కృత పురోడాశ ద్రవ్యము, యాగాంగములు రెండు చెప్పబడినందున, ఆ వాక్యము ఆగ్నేయ యాగ విధిపరము అని పూర్వమీమాంసకులు అంగీకరించినారు. ఆ విధముగానే, దేవాసుర ఆఖ్యాయికా మూలకముగా ప్రాణమహత్త్వము, ప్రాణోపాసనాఫలము వర్ణింపబడినందున "య ఏవం వేద" అను వాక్యము ముఖ్యప్రాణోపాసనావిధివాక్యమై యున్నది. ఆఖ్యాయిక కేవల అర్థవాదముగా త్రోసిపుచ్చక, ప్రాణోపాసనావిధిగా పర్యవసానము చేయుటవలన ఈ కల్పమునందు గూడ ఎవరు ప్రాణోపాసన చేయుదురో, వారికి నయితము తత్ఫలము సిద్ధించును. 8

"తే హ ఊచుః క్వను సోఽభూత్ యః న ఇత్థం అసక్త ఇతి అయం ఆస్యే అంతరితి సః అయాస్య ఆంగిరసః అంగానాం హి రసః" —

ఇపుడు వాగాది దేవతలను వదలి ముఖ్యప్రాణమునే ఆత్మనుగా ఉపాసింప

* పాపము పారమార్థిక ఆత్మస్వరూప దర్శనమునకు ప్రతిబంధకము గావున ద్వేషింప దగినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వలయును అని చెప్పుటకు తగిన కారణము ముఖ్యప్రాణమునందు గల గుణసంపద అయి యున్నది. కనుక, ఆ గుణములతో ప్రాణోపాసన విశిష్టవిధి (విషయము) గా గ్రహించవలయును అని ఆఖ్యాయికాముఖమున శ్రుతి తెలుపుచున్నది.

ముఖ్య ప్రాణముచే అగ్న్యాది దేవతాభావమును పొందిన వాగాదులు వితర్కించుకొని, మాకు దేవభావమును లభింపచేసి ఉపకారము చేసిన మహాత్ముడు ఎచ్చట ఉన్నాడు అని విచారించి యీ దేహేంద్రియ సంఘాతమునందే "అయం ఆస్యే అంతః" ముఖము లోపల, ఆకాశమునందు ప్రత్యక్షముగా ఉన్నాడని కను గొనిరి. వాగాదీంద్రియములకు అన్నింటికి సాధారణముగా దేవతాభావమును ఈ ప్రాణము మధ్యవర్తిగా ఉండి కలిగించినది. ఇందువలన ప్రాణమునకు "అయాస్యః" [ముఖ (నోరు) ఆకాశమునందున్నవాడు] అను నామము కలిగెను. అంగ (శరీ రేంద్రియ) ములకు రసమై (సారమై) ప్రాధాన్యము వహించి ఆత్మగా ఉన్నందున "ఆంగిరసః" అను నామము కూడ ఏర్పడినది. ప్రాణవాయువు శరీరము లోపల సంచరించనపుడు శరీరేంద్రియములు పని చేయజాలక శోషించును గనుక ప్రాణము ప్రధానము.

ఈ విధముగా ప్రాణము స్వార్థము లేక అన్నింటికి ఉపకారము చేయు చున్నందున, శరీరమున వాగాదులను త్రోసిపుచ్చి ప్రాణమును ఆత్మగా గ్రహింప వలెను. ప్రాణమును - ఆత్మ అయినవానిని ఆత్మనుగా గ్రహించుట వలన శ్రేయస్సు కలుగును. అనాత్మలగు వాగాదులను ఆత్మగా గ్రహించినచో, అనిష్టము ప్రాప్తించును.

ఈ ఖండిక యందు ఉపాస్యప్రాణదేవతకు అయాస్యత్వము, ఆంగిరసత్వము అను గుణములు చెప్పబడినవి.

౮

"సా వా ఏషా దేవతా దూర్నామ .... మృత్యు ర్భవతి య ఏవం వేద" –

ఆ యీ ప్రాణదేవత "దూర్" అను నామము కలది. ఈ దేవతకు మృత్యువు (ఆసంగ దోషము, స్వార్థము) దూరముగా నుండును. ఎవరు ఈ ప్రాణమును "దూర్" నామముతో ఉపాసింతురో, వారికి గూడ మృత్యువు (విషయాసంగదోషము) దూరమగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూర్వము ప్రాణమునకు విశుద్ధి చెప్పబడినను దేహమునందు గల స్వార్థ దోషము గల వాగాది సంబంధము వలన, శవస్పర్శ చేసినవారిని ముట్టుకొనుట వలన అశుచిత్వము ప్రాప్తమైనట్లు, ప్రాణమునకు గూడ అశుచిత్వము ప్రాప్తము కాదా ? అను సందేహమును తీర్చుటకై యీ ఖండిక ప్రవృత్తమైనది. ప్రాణము స్వభావము చేత అసంగమై శుద్ధమైనందున వాగాదులు దగ్గర ఉన్నను వాని దోషము ప్రాణమునకు అంటదు అని చెప్పుచు "దూర్" అను నామప్రసిద్ధియే ప్రాణము సర్వదా విశుద్ధము అని తెలియజేయు చున్నది. అట్టి ప్రాణమును ఉపాసించుటవలన ఉపాసకులు కూడ విశుద్ధు లగుదురు.

ఉపాసనము అనగా ఉపాస్యవస్తువును ప్రతిపాదించునట్టి అర్థవాదమునందు దేవతాదిస్వరూపము ఏవిధముగా శ్రుతిచేత చెప్పబడినదో ఆవిధముగా మనస్సులో తద్దేవతాస్వరూపమును చేరియుండుట, అనగా ధ్యానించుట. ఈ ఉపాసనాకాలమున తైలధారవలె దేవతాస్వరూప ప్రత్యయప్రవాహము ఉండవలయును. మఱియొక లౌకిక విషయములు ధ్యానమధ్యమున అంతరాయముగా మనసున మెదలరాదు. లోకమున 'అహం మనుష్యః' (నేను మనుష్యుడను)అను దేహాత్మాభిమానము ఎంత రూఢముగా అనుభవసిద్ధమో, అంతగా ఉపాస్యదేవతాభావమును "దేవోఽహం" (నేను దేవతను) అను రీతిగా తన యందు భావనాబలము చేత జీవించియుండగానే ప్రకటనము చేసికొనవలెను. అప్పుడు మనుష్యదేహపాతానంతరము వాస్తవముగా ఉపాస్యదేవతాస్వరూపము ప్రాప్తమగును. "దేవో భూత్వా దేవానప్యేతి" మొదలగు శ్రుతులు ఈ విషయమునే చెప్పుచున్నవి.

ఇచట బ్రహ్మజ్ఞానము చేత అజ్ఞాననివృత్తి ద్వారా మోక్షఫలము లభించునని చెప్పినటుల ప్రాణజ్ఞానము చేత ఫలము ప్రతిపాదింపబడలేదు. ఎల్లప్పుడు ప్రాణదేవతాభావన చేసి ఉపాసనావిధిగోచరమగు ఫలమును పొందవలయుననియే శ్రుతియందు ప్రతిపాదింపబడినది. ౯

"స వా ఏషా దేవతా .... మృత్యుమన్వవాయానీతి" -

ఆ యీ ప్రాణదేవత వాగాదిదేవతల యొక్క విషయాసంగ పాపరూపమగు మృత్యువును పోగొట్టి ఆ పాపమును దిగంతములకు పంపినదాయెను. కనుక, దేశము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యొక్క చివరి భాగములయందు పాపము ఉంచబడినది. అందువలన,ఆ దేశములను త్రొక్కరాదు. అచట నివసించు జనులతో సంసర్గ, దర్శన, సంభాషణ, సహవాసాదులను చేయరాదు. అట్లు చేసిన యెడల ఆ పాపసంసర్కము కలుగును. ఆ దేశముతోను, అచట నివసించు జనులతోను సంబంధము పెట్టుకొనినపుడు ధర్మలోపము కలిగి పాపస్పర్శకలుగును. భయముతో ఆ చాయలకు వెళ్ళరాదు.

పదునాలుగు భువనములు శరీరముగా గల ప్రాణదేవతకు పరిమిత స్వరూపమునందు అభిమాన మను దోషము లేదు. అందుచేత, ఆ ప్రాణదేవతానుగ్రహము, సాహచర్యము వలన వాగాదులకు గూడ పరిచ్ఛేదాభిమాన మనెడు పాప్మదోషము (మృత్యువు) దూరమైనది. వాగాదిదేవతలు గూడ శుద్ధము లయినవి.

వైదికాచారసంపత్తి లేని, ధర్మాచారదూరులైన జనులు నివసించు చోటుకు ధార్మికులు, దేవతోపాసకులు వెళ్ళుట పాప్మసంసర్గమునకు కారణము అగును. కనుక, దేశమధ్యప్రదేశములయందు ధార్మికులు, భక్తులు, యోగులు నివసించు ప్రదేశములయందు నివాస మేర్పరచుకొనుట యుక్తము. మంత్రసిద్ధికి, దేవతానుగ్రహమునకు శుచిత్వము ముఖ్యము. ౧౦

"సా వా ఏషా దేవతా .... మృత్యు మత్యవహత్"

ఆ యీ ప్రాణదేవత వాగాది దేవతలకు విషయాసంగ పాపరూపమగు మృత్యువును పోగొట్టి అపరిచ్ఛిన్నమగు అగ్న్యాది దేవతాత్మరూపమును కలిగించెను. ౧౧

"స వై వాచమేవ ప్రథమామ్ .... దీప్యతే" —

"ఆ ప్రాణము ఉద్గానకర్మ యందు ముఖ్యసాధన మగుటచే ప్రధానమైన వాగ్దేవతను ముందు అనుగ్రహించెను. ఆ దేవతను స్వార్థరూపమగు పాపమునుండి విడిపించెను. తరువాత ఆ వాక్కు విశుద్ధ మగుటచే అగ్నిదేవతాభావమును పొందెను. ఇదివరకు గూడ, అగ్నియే అయినను స్వార్థదోషము వలన తేజోహీనముగా నుండెను. ఇప్పుడు శుద్ధ మగుటచే మృత్యువును అతిక్రమించి తేజస్సుతో ప్రకాశించుచున్నది. ౧౨

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రా. అథ ప్రాణ మత్యవహ త్స యదా మృత్యు మత్య
ముచ్యత స వాయు రభవత్సోఽయం వాయుః పరేణ
మృత్యు మతిక్రాన్తః పవతే. ౧౩

అథ చక్షురత్యవహ త్తద్యదా మృత్యు మత్యముచ్యత
స ఆదిత్యోఽభవత్సోఽసావాదిత్యః పరేణ మృత్యు మతి
క్రాన్త స్తపతి. ౧౪

అథ శ్రోత్ర మత్యవహ త్తద్యదా మృత్యుమత్య
ముచ్యత తాః దిశోఽభవగ్ం స్తా ఇమాః దిశః పరేణ
మృత్యు మతిక్రాన్తాః. ౧౫

అథ మనోఽత్యవహ త్తద్యదా మృత్యు మత్యముచ్యత
స చన్ద్రమా అభవ త్సోఽసౌ చన్ద్రః పరేణ మృత్యు
మతిక్రాన్తో భాత్యేవగ్ం హ వా ఏన మేషా దేవతా మృత్యు
మతివహతి య ఏవం వేద. ౧౬

అథాఽఽత్మనేఽన్నాద్య మాగాయద్యద్ధి కించాన్న
మద్యతేఽన్నే నైవ తదద్యత ఇహ ప్రతితిష్ఠతి. ౧౭

తే దేవా అబ్రువ న్నేతావద్వా ఇదగ్ం సర్వం యదన్నం
తదాత్మన ఆగాసీ రను నోఽస్మి న్నన్న ఆభజన్వేతి తే వై
మాఽభిసంవిశతేతి తథేతి తగ్ం సమ న్తం పరిణ్యవిశ న్త. తస్మాద్య
దనేనాన్న మత్తి తేనై తా స్తృప్య న్త్యేవగ్ం హ వా ఏనగ్ం
స్వా అభిసంవిశ న్తి భర్తా స్వానాగ్ం శ్రేష్ఠః పుర ఏతాభవ
త్యన్నాదోఽధిపతి ర్య ఏవం వేద య ఉహైవంవిదగ్ం స్వేషు
ప్రతిప్ర త్తి ర్బుభూషతి నహైవాలం భార్యేభ్యో భవత్యథ య
ఏవైత మనుభవతి యో వై త మనుభార్యాన్ బుభూర్షతి
సహైవాలం భార్యేభ్యో భవతి. ౧౮

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సోఽయాస్య ఆఙ్గిరసోఽఙ్గానాగ్ం హి రసః, ప్రాణో హి వా అఙ్గానాగ్ం రసః ప్రాణో హి వా అఙ్గానాగ్ం రస స్తస్మా ద్యస్మాత్కస్మా చ్చాఙ్గాత్ప్రాణ ఉత్క్రామతి తదేవ తచ్ఛుష్య త్యేషహి వా అఙ్గానాగ్ం రసః. ౧౯

ఏష ఉ ఏవ బృహస్పతి ర్వాగ్వై బృహతీ తస్యా ఏష పతి స్తస్మాదు బృహస్పతిః. ౨౦

ఏష ఉ ఏవ బ్రహ్మణస్పతి ర్వాగ్వై బ్రహ్మ తస్యా ఏష పతి స్తస్మాదు బ్రహ్మణస్పతిః. ౨౧

ఏష ఉ ఏవ సామ వాగ్వై సామైష సా చామ శ్చేతి తత్సామ్నః సామత్వమ్. యద్వేవ సమః ప్లుషిణా సమో మశకేన సమో నాగేన సమ ఏభి స్త్రిభి ర్లోకైః సమోఽనేన సర్వేణ తస్మాద్వేవ సామాశ్నుతే సామ్నః సాయుజ్యగ్ం సలోకతాం య ఏవ మేతత్సామ వేద. ౨౨

శం. భా. తథా-ఘ్రాణః ప్రాణోవాయు రభవత్.స తు ఏవతే - మృత్యుం పరేణాతిక్రాన్తః. సర్వమన్య దుక్తార్థమ్. ౧౩

తథా - చక్షురాదిత్యోఽభవత్. స తు తపతి. ౧౪

తథా శ్రోత్రం దిశోఽభవన్. దిశః ప్రాచ్యా దివిభాగేనావస్థితాః. ౧౫

మనశ్చన్ద్రమా భాతి. యథా పూర్వం యజమానం వాగాద్యగ్న్యాది భావేన మృత్యు మత్యవహత్. ఏవమేనం - వర్తమానమపి హ వై ఏషా - ప్రాణ దేవతా మృత్యు మతివహతి వాగాద్యగ్న్యాదిభావే నైవం వాగాదిపఞ్చకవిశిష్టం ప్రాణం వేద. "తం యథోపాసతే తదేవ భవతి" ఇతి శ్రుతేః ౧౬

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం. భా. అథాత్మనే - యథా వాగాదిభి రాత్మార్థ మాగానం కృతం - తథా ముఖ్యోఽపి ప్రాణః సర్వప్రాణసాధారణం ప్రాజాపత్యం ఫల మాగానం కృత్వా త్రిషు పవమానేషు అథ - అనన్తరం శిష్టేషు నవసు స్తోత్రేష్వాత్మనే - ఆత్మార్థ మన్నాద్యం - అన్నంచ తదాద్యం చాన్నాద్యం ఆగాయత్. కర్తుః కామసంయోగో వాచనిక ఇత్యుక్తమ్. కథంపున స్తదన్నాద్యం ప్రాణేనాత్మార్థ మాగీతమితి గమ్యత ఇత్యత్ర హేతు మాహ - యత్కించేతి సామాన్యాన్నమాత్ర పరామర్శార్థః. హీతి హేతౌ. యస్మాల్లోకే ప్రాణిభి ర్యత్కించి దన్న మద్యతే - భక్ష్యతే. తదనేనైవ. అన ఇతి ప్రాణస్యాఖ్యా ప్రసిద్ధా. అనశ్శబ్ద స్సాన్త శ్శకటవాచీ. య స్త్వన్య స్స్వరాన్తః స ప్రాణపర్యాయః ప్రాణేనైవ తదద్యత ఇత్యర్థః. కించ - న కేవలం ప్రాణేనాద్యత ఏవాన్నాద్యం-తస్మిన్ శరీరాకారపరిణతేన్నాద్యే ఇహ ప్రతితిష్ఠతి ప్రాణః-తస్మాత్ప్రాణే నాత్మనః ప్రతిష్ఠార్థ మాగీత మన్నాద్యమ్. యదపి ప్రాణేనాన్నాదనం తదపి ప్రాణస్య ప్రతిష్ఠార్థమేవేతి న వాగాదిష్వివ కల్యాణాసఙ్గజ పాప్మసమ్భవః ప్రాణేఽస్తి. ౧౭

శం. భా. తే దేవాః - నన్వవధారణయుక్తం ప్రాణేనైవ తదద్యత ఇతి - వాగాదీనా మప్యన్ననిమిత్తోపకారదర్శనాత్. నైష దోషః - ప్రాణద్వారత్వా త్తదుపకారస్య. కథం ప్రాణద్వారకోఽన్నకృతో వాగాదీనా ముపకార ఇత్యేత మర్థం ప్రదర్శయన్నాహ - తే - వాగాదయో దేవాః - స్వవిషయద్యోతనా ద్దేవాః. అబ్రువన్ - ఉక్తవన్తో ముఖ్యం ప్రాణం ఇద మేతావత్ - నాతోఽధికమస్తి. వై ఇతి స్మరణార్థః. ఇదం తత్సర్వ మేతావదేవ. కిం. యదన్నం ప్రాణస్థితికర మద్యతే లోకే- తత్సర్వ మాత్మనే - ఆత్మార్థ మాగాసీః - ఆగీతవానసి. ఆగానేనాత్మసాత్కృతమిత్యర్థః. వయంచాన్న మన్తరేణ స్థాతుం నోత్సహామహే - అతోఽను - పశ్చాన్నః - అస్మానస్మిన్నన్నే - ఆత్మార్థే తవాన్నే ఆభజస్వ -ఆభాజయస్వ. ణిచోఽశ్రవణం ఛాన్దసమ్. అస్మాంశ్చాన్నభాగినః కురు. ఇతర ఆహ - తే యూయం యద్యన్నార్థినః వై మా - మామభిసంవిశత సమన్తతో మామభిముఖ్యేన నివిశత. ఇత్యేవ ముక్తవతి ప్రాణే తథేతి - ఏవమితి తం - ప్రాణం పరిసమన్తం - పరిసమన్తా న్న్యవిశన్త - నిశ్చయేనావిశన్త. తం ప్రాణం పరివేష్ట్య నివిష్టవన్త ఇత్యర్థః. తథా నివిష్టానాం ప్రాణానుజ్ఞయా తేషాం ప్రాణేనైవాద్యమానం ప్రాణస్థితికరం సదన్నం తృప్తికరం భవతి - న స్వాతన్త్ర్యేణాన్నసమ్బన్ధో వాగాదీనామ్.తస్మాద్యుక్త మేవావధారణ మనేనైవ తదద్యత ఇతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తదేవదాహ - తస్మాత్ - యస్మాత్ప్రాణాశ్రయతయైవ ప్రాణానుజ్ఞయాఽభిసన్ని
విష్టా వాగాదీనాం దేవతాః - తస్మాద్యదన్న మనేన - ప్రాణేనాత్తి లోకః - తేనాన్నే
నైతాః - వాగాద్యాస్తృప్యన్తి, వాగాద్యాశ్రయం ప్రాణం యో వేద - వాగాదయశ్చ
పఞ్చ ప్రాణాశ్రయా ఇతి. తము హ్యేవమేవ హ వై స్వాః - జ్ఞాతయః అభిసంవిశన్తి
వాగాదయ ఇవ ప్రాణమ్.జ్ఞాతీనా మాశ్రయణీయో భవతీత్యభిప్రాయః. అభిసన్నివిష్టానాం
చ స్వానాం ప్రాణవదేవ వాగాదీనాం స్వాన్నేన భర్తా భవతి. తథా శ్రేష్ఠః పురః -
అగ్రత ఏతా-గన్తా భవతి వాగాదీనామివ ప్రాణః. తథాఽన్నాదః-అనామయావీత్యర్థః.
అధిపతిః - అధిష్ఠాయ చ పాలయితా స్వతన్త్రః పతిః ప్రాణవదేవ వాగాదీనామ్. య
ఏవం ప్రాణం వేద - తస్యైత ద్యథోక్తం ఫలం భవతి. కించ - య ఉహ ఏవం
విదం - ప్రాణవిదం ప్రతి స్వేషు - జ్ఞాతీనాం మధ్యే ప్రతిః - ప్రతికూలో
బుభూషతి— ప్రతిస్పర్ధీభవితు మిచ్ఛతి సోఽసురా ఇవ ప్రాణప్రతిస్పర్ధినో నహైవాలం-
న పర్యాప్తో భార్యేభ్యః - భరణీయేభ్యో భవతి భర్తు మిత్యర్థః.అథ పున ర్య ఏవ జ్ఞాతీ
నాం మధ్యే ఏతం - ఏవంవిదం వాగాదయ ఇవ ప్రాణమను - అనుగతో భవతి,
యశ్చైవైతం - ఏవంవిద మన్వేవ - అనువర్తయన్నేవాత్మీయాన్ భార్యాన్
బుభూర్షతి-భర్తుమిచ్ఛతి యథైవ వాగాదయః ప్రాణానువృత్త్యా ఆత్మబుభూర్షవ ఆసన్,
సహైవాలం - పర్యాప్తో భార్యేభ్యః - భరణీయేభ్యో భవతి భర్తుం, నేతర
స్స్వతన్త్రః. ౧౮

శం. భా. సర్వ మేతత్ప్రాణగుణ విజ్ఞానఫల ముక్తమ్. కార్యకరణానా
మాత్మత్వప్రతిపాదనాయ ప్రాణస్యాఙ్గిరసత్వ ముపన్యస్తమ్. "సోఽయాస్య ఆఙ్గిరస ఇతి.
అస్మాద్ధేతో రయ మాఙ్గిరస ఇత్యాఙ్గిరసత్వే హేతు రుక్తః - తద్ధేతుసిద్ధ్యర్థ మార
భ్యతే - తద్ధేతుసిద్ధ్యాయత్తం హి కార్యకరణాత్మత్వం ప్రాణస్య. అనన్తరం చ
వాగాదీనాం ప్రాణాధీనతోక్తా - సా చ కథ ముపపాదనీయేతి ఆహ—సోఽయాస్య
ఆఙ్గిరస ఇత్యాది యథోపన్యస్త మేవోపాసీయతే ఉత్తరార్థమ్. ప్రాణో వా అఙ్గానాం
రస ఇత్యేవమన్తం వాక్యం యథావ్యాఖ్యాతార్థమేవ పునః స్మాఽరయతి. కథం
ప్రాణోవా అఙ్గానాం రస ఇతి - ప్రాణోహి - హి శబ్దః ప్రసిద్ధౌ. అఙ్గానాం రసః.
ప్రసిద్ధ మేతత్ప్రాణస్యాఙ్గరసత్వం - న వాగాదీనామ్. తస్మాద్యుక్తం ప్రాణో వా
ఇతి స్మారణమ్. కథంపునః ప్రసిద్ధత్వ మిత్యత ఆహ - తస్మాచ్ఛబ్ద ఉపసంహారార్థ
ఉపరిత్వేన సమ్బధ్యతే. యస్మాత్ - యతోఽవయవాత్. కస్మాత్ — అనుక్త

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విశేషాత్. యస్మాత్కస్మాత్ – యతః కుతశ్చి చ్చాఙ్గాత్ – శరీరావయవా దవిశేషితా త్ప్రాణ ఉత్క్రామతి – అపసర్పతి. తదేవ – తత్రైవ తదఙ్గం శుష్యతి – నీరసం భవతి. శోష ముపైతి. తస్మాదేష హి వా అఙ్గానాం రస ఇత్యుపసంహారః. అతః కార్యకరణానా మాత్మా ప్రాణ ఇత్యేతత్సిద్ధమ్. ఆత్మాపాయే హి శోషః – మరణం స్యాత్. తస్మా త్తేన జీవన్తి ప్రాణినస్సర్వే. తస్మాదపాస్య వాగాదీన్ ప్రాణ ఏవో పాస్య ఇతి సముదాయార్థః. ౧౯

శం. భా. ఏష ఉ-న కేవలం కార్యకరణయోరేవాత్మా ప్రాణో రూపకర్మ భూతయోః. కిం తర్హి. ఋగ్యజుస్సామ్నాం నామభూతానా మాత్మేతి సర్వాత్మకతయా ప్రాణం స్తువన్ మహీకరోత్యుపాస్యత్వాయ. ఏష ఉ ఏవ - ప్రకృత ఆఙ్గిరసో బృహస్పతిః. కథం బృహస్పతిరితి. ఉచ్యతే - వాగ్వై బృహతీ - బృహతీచ్ఛన్ద షట్త్రింశదక్షరా. అనుష్టుచ్చ వాక్. కథం. వాగ్వా అనుష్టుబితి శ్రుతేః. సా చ వాగనుష్టుబ్బృహత్యాం ఛన్దస్యన్తర్భవతి - అతో యుక్తం వాగ్వై బృహతీతి ప్రసిద్ధవద్వక్తుమ్. బృహత్యాం చ సర్వా ఋచోఽన్తర్భవన్తి-ప్రాణ సంస్తుతత్వాత్. "ప్రాణో బృహతీ", "ప్రాణ ఋచ ఇత్యేవ విద్యా" దితి శ్రుత్యన్తరాత్. వాగాత్మత్వాచ్చర్చాం ప్రాణేఽన్తర్భావః. తత్కథమితి. ఆహ-తస్యాః-వాచో బృహత్యా ఋచ ఏషః - ప్రాణః పతిః. తస్యానిర్వర్తకత్వాత్. కౌష్ఠ్యాగ్నిప్రేరిత మారుతనిర్వర్త్యాహి ఋక్. పాలనాద్వా వాచః పతిః - ప్రాణేన హి పాల్యతే వాక్-అప్రాణస్య శబ్దోచ్చారణ సామర్థ్యాభావాత్. తస్మాదు బృహస్పతిః - ఋచాం ప్రాణ ఆత్మేత్యర్థః. ౨౦

శం. భా. తథా యజుషామ్. కథం. ఏష ఉ ఏష బ్రహ్మణస్పతిః. వాగ్వై బ్రహ్మ - యజుః. తచ్చ వాగ్విశేష ఏవ. తస్యా వాచో యజుషో బ్రహ్మణ ఏష పతిః- తస్మాదు బ్రహ్మణస్పతిః - పూర్వవత్. కథంపున రేతదవగమ్యతే బృహతీ బ్రహ్మణో ఋగ్యజుష్ట్వం - న పున రన్యార్థత్వమితి. ఉచ్యతే -వాచోఽన్తే సామ సామానాధికరణ్యనిర్దేశా ద్వాగ్వై సామేతి, తథా చ వాగ్వై బృహతీ వాగ్వై బ్రహ్మేతి వాక్సమానాధికరణయోః ఋగ్యజుష్ట్వం యుక్తమ్. పరిశేషాచ్చ, సామ్న్యభిహిత ఋగ్యజుషీ ఏవ పరిశిష్టే వాగ్విశేషత్వాచ్చ వాగ్విశేషౌ హి ఋగ్యజుషీ తస్మాత్తయోర్వాచా సమానాధికరణతా యుక్తా, అవిశేషప్రసంగాచ్చ. సామోఽగ్గీథ ఇతి చ స్పష్టం విశేషా

A1-12)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భిధానత్వం తథా బృహతీ బ్రహ్మశబ్దయోరపి విశేషాభిధానత్వం యుక్తమ్. అన్యథా అనిర్ధారితవిశేషయో రానర్థక్యాప త్తేశ్చ విశేషాభిధానస్య వాఙ్మాత్రత్వే చోభయత్ర పౌన రుక్త్యాత్, ఋగ్యజుస్సామోద్గీథశబ్దానాం చ శ్రుతిష్వేవంక్రమదర్శనాత్. ౨౧

శం. భా. ఏష ఉ ఏవ సామ కథమిత్యాహ వాగ్వై సా యత్కిఞ్చిత్ స్త్రీశబ్దాభి ధేయం సా వాక్. సర్వ స్త్రీశబ్దాభిధేయ వస్తువిషయో హి సర్వనామ సా శబ్దః.తథాఽమః ఏష ప్రాణః సర్వపుంశబ్దాభిధేయ వస్తువిషయోఽమః శబ్దః "కేన మే పౌంస్నాని నామాన్యాప్నోషీతి ప్రాణేనేతి బ్రూయాత్ కేన మే స్త్రీనామానీతి వాచా" ఇతి శ్రుత్యన్త రాత్. వాక్ప్రాణాభిధానభూతోఽయం సామశబ్దః తథా ప్రాణనిర్వర్త్య స్వరాది సముదాయ మాత్రం గీతిః సామశబ్దేనాభిధీయతే. అతో న ప్రాణవాగ్వ్యతిరేకేణ సామనామాస్తి కించిత్స్వరవర్ణాదేశ్చ ప్రాణనిర్వర్త్యత్వాత్ ప్రాణతన్త్రత్వాచ్చ. ఏష ఉ ఏవ ప్రాణః సామ యస్మాత్సామ సామేతి వాక్ప్రాణాత్మకం సా చామశ్చేతి తత్తస్మాత్సామ్నో గీతి రూపస్య స్వరాదిసముదాయస్య సామత్వం తత్ప్రగీతం భువి. యదు ఏవ సమస్తుల్యః సర్వేణ వక్ష్యమాణేన ప్రకారేణ తస్మాద్వా సామేత్యనేన సంబన్ధః. వా శబ్దః సామశబ్ద లాభనిమిత్త ప్రకారాన్తర నిర్దేశసామర్థ్యలభ్యః. కేన పునః ప్రకారేణ ప్రాణస్య తుల్యత్వ మిత్యుచ్యతే. సమః ప్లుషిణా పుత్తికాశరీరేణ సమో మశకేన మశకశరీరేణ సమో నాగేన హస్తిశరీరేణ సమ ఏభి స్త్రిభిర్లోకై స్త్రైలోక్యశరీరేణ ప్రాజాపత్యేన సమోఽనేన జగద్రూపేణ హైరణ్యగర్భేణ పుత్తికాదిశరీరేషు గోత్వాదివత్ కార్త్స్న్యేన పరిసమాప్త ఇతి సమత్వం ప్రాణస్య. న పునః శరీరమాత్ర పరిమాణేనైవామూర్త త్వాత్ సర్వగతత్వాచ్చ. న చ ఘటప్రాసాదాది ప్రదీపవత్ సంకోచ వికాసితయా శరీరేషు తావన్మాత్రం సమత్వమ్. "త ఏతే సర్వ ఏవ సమాః సర్వేఽనన్తాః" ఇతి శ్రుతేః. సర్వగతస్య తు శరీరేషు శరీరపరిమాణవృత్తిలాభోన విరుధ్యతే.ఏవం సమత్వా త్సామాఖ్యం ప్రాణం వేద యః శ్రుతిప్రకాశిత మహత్త్వం తస్యైతత్ఫలం మశ్నుతే వ్యాప్నోతి సామ్నః ప్రాణస్య సాయుజ్యం సయుగ్భావం సమాన దేహేంద్రియాభి మానత్వం సాలోక్యం సమానలోకతాం వా భావనావిశేషతో య ఏవ మేతద్యథోక్తం సామ ప్రాణం వేద ఆప్రాణాత్మాభిమానాభివ్యక్తే రుపాస్త ఇత్యర్థః. ౨౨

"అథ ప్రాణం .... వవతే".

అట్లే ప్రాణదేవత ప్రాణానుగ్రహము వలన ప్రాణవాయుదేవతాభావమును పొందెను. ఇపుడు స్వార్థదోషరూపమగు మృత్యువును అతిక్రమించి వీచుచున్నది. ౧౩

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అథ చక్షుః .... తపతి".

ఆ విధముగానే చక్షురింద్రియము ఆదిత్యదేవతాభావమును పొందెను. స్వార్థమును వీడుటచే ఆ చక్షుర్దేవతయే ఆదిత్యరూపముగా వెలుగొందుచున్నది. ౧౪

"అథ శ్రోత్రం .... అతిక్రాంతాః".

అట్లే శ్రోత్రము తూర్పు మొదలగు దిగ్దేవతారూపమును ప్రాణానుగ్రహముచే పొందెను. ఆ యీ దిగ్దేవతలు స్వార్థమును వీడి సర్వసాధారణముగా ఉపయోగపడుచున్నారు. ౧౫

"అథ మనః .... య ఏవం వేద".

తరువాత ప్రాణానుగ్రహముచే మనస్సు సంగదోషమును వీడి చంద్రుడాయెను. ఆ యీ చంద్రదేవత పరిచ్ఛేదాభిమానమును వీడి ప్రకాశించుచున్నది.

ఈ విధముగా ప్రాణదేవతానుగ్రహము వలన వాక్, ఘ్రాణ, చక్షు, శ్రోత్ర, మనోధిష్ఠానదేవతలు అగ్ని, వాయు, ఆదిత్య, దిక్, చంద్రదేవతాభావమును పొందిరి. కనుక, శుద్ధములైన వాగాదిదేవతలతో గూడిన ప్రాణదేవతను ఉపాసింపవలయును. ౧౬

అథ ఆత్మని అన్నాద్య మాగాయత్ .... ప్రతితిష్ఠతి".

ముఖ్యప్రాణదేవత సర్వప్రాణసాధారణముగా ఉద్గానఫలము (ప్రజాపతిస్వరూపప్రాప్తి) యజమానునకు చెందునటుల మూడు పవమాన స్తోత్రములయందు గానము చేసెను. తరువాత మిగిలిన తొమ్మిది స్తోత్రములయందు ఉద్గానఫలమును ఆత్మార్థమై (తనకు చెందునటుల) గానము చేసెను. దీనివలన ప్రాణులందఱు భుజించునట్టి వివిధమైన అన్నములు ఈ ప్రాణమునకే చెందుచున్నవి. ఈ ప్రాణము చేతనే భుజింపబడుచున్నవి. భుక్తాన్నరసపరిణామ మగు శరీరమునందు ఈ ప్రాణము ప్రతిష్ఠితమై యున్నది. ప్రాణస్థితి చేతనే వాగాదీంద్రియములు కూడ శరీరమున నుండగలుగుచున్నవి. తన స్థితి కొఱకే ఆహారమును స్వీకరించినందున ప్రాణమునకు, ఉత్కర్షాభిమానము లేకపోవుటవలన విషయాసంగదోషము లేదు. ౧౭

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తే దేవా అబ్రువన్ .... అలం భార్యేభ్యో భవతి".

ఆహారము వలన వాగాదీంద్రియములు కూడ పని చేయుటకు సమర్థములు అగుచుండగా, ప్రాణము చేతనే అన్నము భక్షింపబడుచున్నది అనుట ఎట్లు సంగతము ? అను ప్రశ్నకు సమాధానముగా ఈ ఖండిక ప్రవృత్తమైనది.

ఆ వాగాది దేవతలు ముఖ్యప్రాణదేవతతో "లోకములోని అన్నమును అంతయు ఆగానము చేత మీరే స్వీకరించితిరి. మేము కూడ అన్నము లేనిదే నిలువజాలము. కనుక, ఈ అన్నములో మాకు గూడ కొంత భాగమును పంచి, జీవింపజేయుడు" అని పలికిరి. ఇట్లు ప్రార్థింపగా ఆ ప్రాణదేవత వారితో "ఓహో ! మీరు కూడ అన్నము కావలయునని కోరుచున్నారా ! అట్లైనచో, నా చుట్టూ ఎదురుగా కూర్చుండుడు" అని చెప్పగా వాగాదిదేవతలు ప్రాణదేవతచుట్టూ కూర్చుండిరి. ప్రాణదేవత ఆహారమును తీసికొనగా, ఈ వాగాదిదేవతలు కూడ తృప్తి పొందిరి. ప్రాణము తీసికొనిన ఆహారము వలన వాగాదులకు శక్తి లభించెను. సాక్షాత్తుగా వాగాదులు ఆహారము తీసికొనజాలవు. అట్లు తీసికొనుటకు ప్రయత్నించినను దాని వలన ఉపయోగము లేకపోవుటయే గాక, హాని కూడ కలుగును. ప్రాణము ద్వారా తీసికొనబడిన ఆహారము రసముగా పరిణమించి నాడులద్వారా గోళకస్థానములకు అందినపుడు, వాగాదీంద్రియములు పని చేయగలుగుచున్నవి. కనుక, ప్రాణము చేతనే అన్నము తినబడుచున్నది అని చెప్పుట యుక్తమై యున్నది.

ఎవడు ఈవిధముగా ప్రాణదేవతను తెలిసికొనుచున్నాడో, అతడు తన జ్ఞాతులకు, బంధువులకు భర్తా (పోషకుడు, లేక ఆశ్రయింపదగినవాడు), శ్రేష్ఠః (శ్రేష్ఠుడు, లేక గొప్పవాడు) పురః ఏతా (అగ్రేసరుడు), అన్నాదః (అన్నమును భుజించువాడు), దీప్తాగ్నిః, (జీర్ణింపజేసుకొని వ్యాధిలేనివాడు) అధిపతిః (అధిష్ఠించి పాలించువాడు లేక స్వతంత్రుడు) అగుచున్నాడు.

ఎవడు ఈ ప్రాణదేవతకు (ప్రాణదేవతోపాసనకు) ప్రతిస్పర్ధిగా ద్వేషించు చుండునో, అతడు తన పోష్యవర్గమును పోషింపజాలడు. వాగాదులు ప్రాణదేవతను అనుసరించి ఉన్నట్లు ఈ ప్రాణదేవతోపాసకుని ఎవడు అనుసరించుచు సద్భావము (పూజ్యభావము) కలిగి యుండునో, అతడు తన పోష్యవర్గమును (మాతా పితృ బంధు మిత్రాదులను) పోషించుకొనుటకు సమర్థుడగును. ౧౮

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"సో అయాస్య ఆంగిరసః .... అంగానాం రసః"

ఆ ప్రాణము 'అయాస్యః, ఆంగిరసః' అని చెప్పబడినది. కరచరణాద్యవయవములలో రసము (సారము) ఆత్మగా నున్నందున ప్రాణము ఆంగిరసము అని గ్రహింపవలెను. శరీరమున వాగాదీంద్రియములలో నొకటి లోపించినను ప్రాణమున్నంతవఱకు ఇతరావయవములతో శరీరము పని చేయగలుగుచున్నది. ప్రాణము శరీరమునుండి ఉత్క్రమణము (లేచిపోవుట) జరిగినపుడు ఆ శరీరము ఎండకును కొరగాదు. ఇంద్రియములు గూడ పని చేయలేవు. కనుక, దేహేంద్రియ సంఘాతమున ప్రాణము ముఖ్యమైన ఆత్మగా ఉన్నందున ప్రాణమే ఉపాసింపదగినది. ౧౯

"ఏష ఉ ఏవ బృహస్పతిః .... బృహస్పతిః".

బృహస్పతిత్వధర్మముతో ప్రాణోపాసనము చెప్పబడుచున్నది.

ఇదివఱకు శరీరేంద్రియములకు ఆత్మగా ప్రాణము వర్ణింపబడినది. నామరూపకర్మత్రయములో స్థూలశరీరము ప్రత్యక్షముగా దృశ్యమాన మగుటచే రూపాత్మకము. జ్ఞానక్రియాశక్తి గల యింద్రియములు కర్మాత్మకములు. ఆ రెంటికి ప్రాణము ఆత్మ అయినరీతిగనే ఋగ్యజుస్సామరూపమగు నామరాశికి గూడ ఆత్మగా ప్రాణము చెప్పబడుచున్నది. ప్రాణోపాసన చేయుట కొఱకు సర్వాత్మత్వస్థితిచే ప్రాణము ప్రశంసింపబడుచున్నది.

ఈ ఆంగిరసమగు ప్రాణమే బృహస్పతి అయి ఉన్నది. ఇచట బృహస్పతి యనగా ఇంద్రాదిదేవతలకు పురోహితుడగు బృహస్పతి కాదు. వాక్కే బృహతీ ఛందస్సు (ముప్పదియాఱు అక్షరములు కలది) అయి యున్నది. వాక్కు "వాగ్వా అనుష్టుప్" అను శ్రుతిచే ముప్పదిరెండు అక్షరములు గల అనుష్టుప్ ఛందస్సు అయి యున్నది. "శతే పంచాశత్" (నూటిలో ఏబది) న్యాయమున అధికసంఖ్యలో న్యూనసంఖ్య అంతర్భవించును. కనుక, ముప్పదియాఱు అక్షరములు గల బృహతీ ఛందస్సులో ముప్పదిరెండు అక్షరములు గల అనుష్టుప్ ఛందస్సు అంతర్భవించును. కావున, వాక్కే బృహతి అని ప్రసిద్ధముగా శ్రుతి పేర్కొనినది. 'ప్రాణో బృహతీ' అను శ్రుతిచే బృహతీ ఛందస్సు సర్వాత్మకమగు ప్రాణముగా స్తుతింపబడినది. ఇచట 'వాక్' శబ్దముచేత వాగ్విశేషములగు ఋక్కులను గ్రహించవలెను. ఆ ఋఙ్మంత్రములు అన్నియు ప్రాణాత్మకమగు బృహతీ ఛందస్సునందు అంతర్భూతము లగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అట్టి బృహతీ ఋక్కునకు ఈ ప్రాణము రక్షకమై యున్నది. కోష్ఠాగ్నిప్రేరితమైన వాయువు కంఠాది స్థానములయందు వర్ణాభివ్యక్తికి కారణము. అందువలన ప్రాణము బృహస్పతి. ప్రాణశక్తి లేనిదే ఎవడును శబ్దోచ్చారణము చేయజాలడు. కనుక ప్రాణము ఋక్కులకు ఆత్మ యని అర్థము. ౨౦

"ఏష ఉ ఏవ బ్రహ్మణస్పతిః .... బ్రహ్మణస్పతిః".

ఈ ప్రాణమే బ్రహ్మణస్పతి. బ్రహ్మ అనగా వేదము అని సాధారణముగా అర్థము. కాని, యిచట యజుస్సు అని అర్థము. (పాదాక్షరనియమము లేని గద్య రూపముగా నున్న వేదము యజస్సు.) వాగ్విశేషమే యజుస్సు అయి యున్నది. దానికి గూడ ప్రాణము పతి (పాలకుడు) అయిఉన్నది. మంత్రము బాగుగా ఉచ్చరింపబడు చున్నది కనుక ప్రాణము వాక్కుకు పతి యని తెలియనగును.

తరువాతి ఖండికలో "ఏష ఉ ఏవ సామ" అని సామప్రస్తావన యున్నది. కాన, 'వాగ్వై బృహతీ' అనుచోట వాగ్విశేషములగు ఋగ్యజుస్సులు గ్రహింపబడినవి. ఋగ్యజుస్సామ నామములలో సామమును చెప్పగా మిగిలినవి ఋగ్యజుస్సులే కదా! వాక్యబద్ధము కూడ విశేషపరమై యున్నది. ఈ విధముగా ప్రాణము బృహస్పతిత్వ ధర్మముతోను, బ్రహ్మణస్పతిత్వధర్మముతోను ఉపాసనకొఱకు చెప్పబడినది. ౨౧

"ఏష ఉ ఏవ సామ వాగ్వై సా అమైషః .... య ఏవ మేతత్ సామ వేద"

ఈ ప్రాణమే సామమై యున్నది. 'సా' అను శబ్దము స్త్రీలింగ సర్వనామ శబ్దము గనుక, సర్వస్త్రీశబ్దముల యొక్క అర్థమును బోధించును. అదియే వాక్కు. "అమ ఏషః" - "అమ" శబ్దము పుంలింగము గనుక, సర్వపుంలింగశబ్దముల యొక్క అర్థమును బోధించును. ఇదియే ప్రాణము. "కేన మే పౌంస్నాని నామాని ఆప్నోషీతి ప్రాణేన ఇతి బ్రూయాత్ కేన మే స్త్రీనామాని ఇతి వాచా" - అను శ్రుతి చేత పుంలింగ శబ్దము లన్నింటికి అర్థము ప్రాణ మనియు, సర్వ స్త్రీలింగశబ్దములకు అర్థము వాక్కు అనియు పేర్కొనబడినది. కనుక, "సామ" (సా + అమ) శబ్దము వాక్ప్రాణములను బోధించుచున్నది. "సామ" శబ్దమున ఏకవచనము విన బడుట వలన వాగుపసర్జనము (అప్రధానము) గా గల ప్రాణము అర్థముగా గ్రహించవలెను. లోకమున సామ మంత్రము గానము చేయవలసినది అని చెప్పి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నపుడు ప్రగీత (నియమబద్ధమైన గానము) మంత్రవాక్యమునందు సామ శబ్దము ప్రయోగింపబడుచున్నది. ఇదిగాక, "గీతిషు సామాఖ్యా" అను లక్షణము ప్రకారము విశిష్ట గీతిని "సామ" అని నిర్వచనము కలదు. ఇపుడు వాగుపసర్జనప్రాణమే సామ మని యెట్లు చెప్పుచున్నారు ? అనగా, ఆ సామ మంత్రవాక్యము గాని, సామమంత్ర గానము గాని వాక్ప్రాణాధీనమైనందున, సామవ్యవహారము అధ్యాపక వ్యవహారములో గౌణముగా చేయబడినది. ముఖ్యార్థము ఈ వాగుపసర్జన ప్రాణమే.

ఉపాసనకొఱకు ప్రాణమునకు సామత్వమును శ్రుతి మఱియొక విధముగా కూడ ప్రతిపాదించుచున్నది. ఈ ప్రాణము చెదలు, దోమ, ఏనుగు మొదలగు శరీరములయందు సమముగా నున్నది.మూడు లోకములయందు విరాడ్రూపమున సమమై యున్నది. ఇదేరీతిగా సూత్రాత్మ (హిరణ్యగర్భరూపమున) సర్వశరీరములయందు సమానముగానున్నాడు. ఆ కారణముచే, ప్రాణము "సామ" అని వ్యవహరింపబడు చున్నది.

గో - వ్యక్తులయందు గోత్వము (జాతి) సమముగా నుండును. ప్రతి వ్యక్తి యందును గోత్వము పర్యాప్తముగా (పూర్తిగా) నుండును. అట్లే, యీ ప్రాణము కూడ ప్రతి శరీరమునందును, తన లక్షణముతో సంపూర్ణముగా నుండును. ఆ ప్రాణము సర్వగతము, అమూర్తము. ఒక శరీరమునకు మాత్రమే పరిమితము కాదు. మఱియు దీపకాంతి ఘటమునందు సంకోచమును, ప్రాసాదమునందు వికాసమును పొందునటుల ప్రాణము మశకాది (దోమ, చీమ మొదలగు) చిన్న శరీరములలో సంకోచము పొంది గజశరీరమునందు విస్తృతిని పొందదు. శరీర భేదము చేత ప్రాణత్వమునకు భేదము లేదు. ఈ విధముగా సమముగా నుండుటవలన ప్రాణమునకు "సామ" సంజ్ఞ కలిగినది. ఎవరు ఈ ప్రాణదేవతను సర్వసమముగా గుర్తించి ఉపాసింతురో, వారు ప్రాణదేవతాత్మభావనాతారతమ్యమును బట్టి సాలోక్యముక్తిని గాని, సాయుజ్యముక్తిని గాని పొందెదరు. జీవించి యుండగా, ప్రాణదేవతాభావన గాఢమైనపుడు సాయుజ్యముక్తి యనియు, ఆ భావన తగ్గినపుడు సాలోక్య ముక్తి యనియు గ్రహింపనగును. సాలోక్య మనగా ఉపాస్యదేవతాలోకమున చేరుట. సాయుజ్యమనగా ఉపాస్యదేవతాత్మభావమును పొంది ఆ లోకమున, నిఖిల భోగముల ననుభవించుట. ౨౨

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రా. ఏష ఉ వా ఉద్గీథః ప్రాణో వా ఉత్ప్రాణేన
హీదగ్ం సర్వ ముత్తబ్ధం వాగేవ గీథోచ్చ గీథా చేతి
స ఉద్గీథః. ౨౩

తద్ధాపి బ్రహ్మదత్త శ్చైకితానేయో రాజానం
భక్షయన్ను వాచాయం త్యస్య రాజా మూర్ధానం
విపాతయతా ద్యదితోఽయాస్య ఆఙ్గిరసోఽన్యే నోదగాయ
దితి వాచా చ హ్యేవ స ప్రాణేన చోదగాయదితి. ౨౪

తస్య హైతస్య సామ్నో యః స్వం వేద భవతి
హాస్య స్వం వై స్వర ఏవ స్వం తస్మా దార్త్విజ్యం కరిష్య
న్వాచి స్వర మిచ్ఛేత తయా వాచా స్వరసంపన్నయా
ఆర్త్విజ్యం కుర్యా త్తస్మా ద్యజ్ఞే స్వరవంతం దిదృక్షన్త
ఏవ. అథో యస్య స్వం భవతి భవతి హాస్య స్వం య
ఏవ మేతత్సామ్నః స్వం వేద. ౨౫

తస్య హైతస్య సామ్నో యః సువర్ణం వేద
భవతి హాస్య సువర్ణం తస్య వై స్వర ఏవ సువర్ణం భవతి
హాస్య సువర్ణం య ఎవ మేతత్సామ్నః సువర్ణం వేద. ౨౬

తస్య హైతస్య సామ్నో యః ప్రతిష్ఠాం వేద
ప్రతిహా తిష్ఠతి తస్య వై వాగేవ ప్రతిష్ఠా వాచి హి
ఖల్వేష ఏతత్ప్రాణః ప్రతిష్ఠితో గీయతేఽన్న ఇత్యు
హైక ఆహుః. ౨౭

శం. భా. ఏష ఉ వా ఉద్గీథః ఉద్గీథో నామ సామావయవో భక్తివిశేషో నోద్గానమ్. సామాధికారాత్. కథ ముద్గీథః ప్రాణః. ప్రాణో వా ఉత్ప్రాణేన హి యస్మా దిదం సర్వం జగదు త్తబ్ధి మూర్ధ్వం స్తబ్ధి ముత్తంభితం విధృత మిత్యర్థః. ఉ త్తబ్ధార్థా వ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్యోతకోఽయ ముచ్ఛబ్దః ప్రాణగుణాభిధాయకః తస్మాదుత్పాదితో వాగేవ గీథాశబ్దవిశే
షత్వాదుద్గీథభక్తేః. గాయతేః శబ్దార్థత్వాత్ సా వాగేవ న హ్యుద్గీథభక్తేః శబ్దవ్యతిరేకేణ
కించిద్రూప మపేక్ష్యతే తస్మాద్యుక్త మవధారణం వాగేవ గీథేతి ఉచ్చ ప్రాణో
గీథా చ ప్రాణతన్త్రా వాగిత్యుభయ మేకేన శబ్దేనాభిధీయతే స ఉద్గీథః. ౨౩

తద్ధాపి తత్రైతస్మి న్నర్థేఽర్థేహాప్యాఖ్యాయికాఽపి శ్రూయతే హ స్మ.
బ్రహ్మదత్తో నామతః చికితానస్యాపత్యం చైకితాన స్తదపత్యం యువా చైకితానేయో
రాజానం యజ్ఞే సోమం భక్షయన్నువాచ కిమయం చమసస్థో మయా భక్ష్యమాణో
రాజా త్యస్య తస్య మమాన్నృతవాదినో మూర్ధానం శిరో విపాతయతా ద్విస్పష్టం పాత
యతు. తో రయం తాతపాదేశ ఆశిషి లోట్విపాతయతాదితి. యద్యహ మన్నృతవాదీ
స్యామిత్యర్థః. కథం పున రన్నృతవాదిత్వప్రాప్తిరితి. ఉచ్యతే - యద్యసీతోఽస్మాత్
ప్రకృతాత్ ప్రాణా ద్వాక్సంయుక్తా దయాస్యో ముఖ్యప్రాణాభిధాయకేనాయాస్యాఙ్గిరస
శబ్దేనాభిధీయతే - విశ్వసృజాం పూర్వర్షీణాం సత్ర ఉద్గాతా సోఽన్యేన దేవతాన్తరేణ
వాక్ప్రాణవ్యతిరిక్తే నోదగాయ దుద్గానం కృతవాన్ - తతోఽహ మన్నృతవాదీ స్యాం
తస్య మమ దేవతావిపరీతప్రతిపత్తు ర్మూర్ధానం విపాతయతాదిత్యేవం శపథం చకారేతి
విజ్ఞానే ప్రత్యయనార్థ్యకర్తవ్యతాం దర్శయతి - తమిమ మాఖ్యాయికా నిర్ధారిత మర్థం
స్వేన వచసోపసంహరతి శ్రుతిః - వాచా చ ప్రాణప్రధానయా ప్రాణేన చ స్వస్యాత్మభూతేన
సోఽయాస్య ఆఙ్గిరస ఉద్గాతోదగాయ దిత్యేషోఽర్థో నిర్ధారితః శపథేన. ౨౪

తస్య హైతస్య - తస్యేతి ప్రకృతం ప్రాణ మభిసంబధ్నాతి - హైతస్యేతి
ముఖ్యం వ్యపదిశ త్యభినయేన - సామ్నః సామశబ్దవాచ్యస్య ప్రాణస్య యం స్వం
ధనం వేద తస్య హ కిం స్యాత్ భవతి హాస్య స్వమ్. ఫలేన ప్రలోభ్యాభిముఖీకృత్య
శుశ్రూషవ ఆహ - తస్య వై సామ్నః స్వర ఏవ స్వమ్. స్వర ఇతి కంఠగతం
మాధుర్యం తదేవాస్య స్వం విభూషణమ్. తేన హి భూషితమృద్ధిమల్లక్ష్యత ఉద్గానమ్.
యస్మాదేవం తస్మా దార్త్విజ్య మృత్విక్కర్మోద్గానం కరిష్యన్వాచి విషయే వాచి
వాగాశ్రితం స్వర మిచ్ఛేత సామ్నో ధనవత్తాం స్వరేణ చికీర్షు రుద్గాతా - ఇదం తు
ప్రాసంగికం విధీయతే సామ్నః స్వాస్యేన స్వరవత్త్వప్రత్యయే కర్తవ్య ఇచ్ఛా
మాత్రేణ సౌస్వర్యం న భవతీతి దన్తధావన తైలపానాది సామర్థ్యా త్కర్తవ్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మిత్యర్థః. తస్మైవం సంస్కృతయా వాచా స్వరసమ్పన్నయాఽఽర్త్విజ్యం కుర్యాత్ - తస్మాద్యస్మాత్సామ్నః స్వభూతః స్వరస్తేన స్వేన భూషితం సామ - అతో యజ్ఞే స్వరవన్త ముద్గాతారం దిదృక్షన్త ఏవ ద్రష్టు మిచ్ఛన్త ఏవ ధనినమివ లౌకికాః. ప్రసిద్ధం హి లోకేఽథో అపి యస్య స్వం ధనం భవతి తం ధనినం దిదృక్షన్త ఇతి సిద్ధస్య గుణవిజ్ఞానఫల సంబన్ధస్యోపసంహారః క్రియతే భవతి హాస్య స్వం య ఏవ మేతత్సామ్నః స్వం వేదేతి. ౨౫

అథాన్యో గుణః సువర్ణవత్త్వలక్షణో విధీయతే అసావపి సౌస్వర్యమేవ ఏతావాన్విశేషః. పూర్వం కంఠగతమాధుర్య మిదం తు లాక్షణికం సువర్ణశబ్దవాచ్యం తస్య హైతస్య సామ్నో యః సువర్ణం వేద భవతి హాస్య సువర్ణం సువర్ణశబ్దసామాన్యాత్ సర్వసువర్ణయోః లౌకికమేవ సువర్ణం గుణవిజ్ఞానఫలం భవతీత్యర్థః. తస్య వై స్వర ఏవ సువర్ణమ్. భవతి హాస్య సువర్ణం య ఏవ మేతత్సామ్నః సువర్ణం వేదేతి పూర్వవత్సర్వమ్. ౨౬

తథా ప్రతిష్ఠాగుణం విధిత్సన్నాహ - తస్య హైతస్య సామ్నో యః ప్రతిష్ఠాం వేద ప్రతితిష్ఠత్యస్యామితి ప్రతిష్ఠా వాక్తాం ప్రతిష్ఠాం సామ్నో గుణం యో వేద స ప్రతితిష్ఠతి హ. "తం యథా యథోపాసతే" ఇతి శ్రుతేః తద్గుణత్వం యుక్తమ్. పూర్వవత్ప్రశ్నేన ప్రతిబోధితాయ కా ప్రతిష్ఠేతి శుశ్రూషవ ఆహ - తస్య వై సామ్నో వాగేవ వాగితి జిహ్వామూలీయాదీనాం స్థానానామాఖ్యా. సైవ ప్రతిష్ఠా తదాహ - వాచిహి జిహ్వామూలీయాదిషు హి యస్మాత్ప్రతిష్ఠితస్సన్నేష ప్రాణ ఏతద్గానం గీయతే గీతిభావ మాపద్యతే తస్మాత్సామ్నః ప్రతిష్ఠా వాక్. అన్నే ప్రతిష్ఠితో గీయత ఇత్యుహైకేఽన్య ఆహుః. ఇహ ప్రతితిష్ఠతీతి యుక్తమ్. అనిన్దితత్వాదేకీయపక్షస్య వికల్పేన ప్రతిష్ఠా గుణవిజ్ఞానం కుర్యాద్వాగ్వా ప్రతిష్ఠాఽన్నం వేతి. ౨౭

"ఏష ఉ వా ఉద్గీథః .... స ఉద్గీథః"

ఈ వాగుపసర్జనమగు ప్రాణమే ఉద్గీథము. ఉద్గీథ మనగా, నొకవిధమగు సామగాన భేదము. ఇదివఱకు "ఉద్గీథేన అర్చయామ" అనుచోట సామవేద ప్రయోక్త యగు ఉద్గాత యొక్క ఔద్గాత్ర కర్మయందు ప్రయుక్తమైనది. ఇపుడు ఆ రెంటిని కాదని, వాగుపసర్జన ప్రాణమునే ఉద్గీథముగా స్తుతి కొఱకు చెప్పుచున్నారు. ప్రాణమునందు ఉద్గీథ శబ్దము ఎట్లు వర్తించును? అనిన, "ప్రాణో వా ఉత్"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాణమే కదా శరీరమును నిలబెట్టునది. కనుక, "ఉత్" అని చెప్పబడుచున్నది. "గీథ" అనగా, వాక్కే, ఉద్గీథ సామ మంత్రశబ్దమునందు గదా చేయబడుచున్నది. "గై"శబ్దే అను ధాతువుకూడ గీథా శబ్దమునకు వాక్కు అను అర్థమునందు సంగతము. "ఉత్ చ గీథా చ" ప్రాణము, వాక్కు ఈ రెంటియొక్క సముదాయము ఉద్గీథ శబ్దార్థమై యున్నది. ఆ వాక్కు గూడ ప్రాణాధీన మగుటచే వాగుపసర్జనప్రాణము "ఉద్గీథః" అను ఏకశబ్దము చేత బోధింపబడుచున్నది. ౧౩

"తద్ హ అపి బ్రహ్మదత్తః .... :... ఉదగాయదితి"

ఈ విషయమున నొక ఆఖ్యాయిక గలదు. పూర్వము బ్రహ్మదత్తుడు అనువాడు చికితానుని వంశములోనివాడు యజ్ఞమున సోమరసమును భక్షించుచు ఇట్లు పలికెను. పూర్వము మహర్షులు సత్రయాగము చేసినపుడు ఉద్గాత యీ అయాస్య ఆంగిరస వాగుపసర్జన ప్రాణదేవతను కాక, మఱియొక దేవత (అగ్ని, ఆదిత్య) తో ఉపాసనము చేసిన యెడల, యీ చమసపాత్ర యందు నాచేత భక్షింపబడుటకు సిద్ధముగా నున్న యీ సోమదేవత, అసత్యవాదినగు నా యొక్క శిరస్సును పడవేయు గాక అని శపథముతో వాగుపసర్జనప్రాణదేవతతోనే ఉద్గానము చేసినవాడాయెను. కనుక, ఆ బ్రహ్మదత్తుడు ప్రాణప్రధానమైన వాక్కుతో ప్రాణదేవతాత్మభావమును పొంది, అయాస్య ఆంగిరస నామము కలవాడై ఉద్గానము చేసినందున, ఉద్గీథ దేవత వాగుపసర్జనప్రాణమే అయి యున్నది. ౧౪

"తస్య హ ఏతస్య సామ్నః .... స్వం వేద"

ఆ యీ ఉద్గీథదేవత యగు ప్రాణమును ఉపాసించుచు ఉద్గాత సామగానము చేయునపుడు, ఆ సామరూప ప్రాణమునకు స్వరము అనగా, కంఠమాధుర్యము ("స్వం") ధనము, భూషణము అయి యున్నది. అనగా, మధుర కంఠస్వరముతో సామగానము చేయవలయును అని భావము. ఉద్గాత యగు ఋత్విక్కు ఆర్త్విజ్యము (ఔద్గాత్రము) చేయునపుడు సుస్వరమును కోరుకొనవలెను. అనగా, కంఠస్వర మాధుర్యమునకై తేనె, పిప్పలి, దంతధావన, తైలపానాదులకై ప్రయత్నింపవలెను. ఏలయనగా, యజ్ఞమును చూడవచ్చినవారు మధురస్వరము గల ఉద్గాతను చూడ దలంతురు. కనుక, స్వరమాధుర్యము కూడ సామరూప ప్రాణమునకు ధనమై యున్నది. ఇది తెలిసి సామగానము చేసినవారు ధనవంతు లగుదురు. ౧౫

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తస్య హ ఏతస్య .... సువర్ణం వేద"

ఈ ఉద్గీథదేవతాసామమునకు పూర్వము చెప్పిన కంఠమాధుర్యమే కాక, చక్కగా వర్ణములను ఉచ్చరించుట (సువర్ణత) అపేక్షితమై యున్నది. కంఠస్వరము మధురముగా నున్నమాత్రమున చాలదు. వర్ణోచ్చారణము కూడ స్పష్టముగా గ్రస్తాది దోషరహితమై యుండవలయును. ఈ విధముగా సువర్ణములతో ప్రాణదేవత ఉపాసింపదగినది అని తెలిసినవాడు సువర్ణమును (బంగారమును) పొందెదడు. ఉపాసకునకు వర్ణోచ్చారణము కూడ ముఖ్యము అని భావము. ౨౬

"తస్య హ ఏతస్య సామ్నః యః ప్రతిష్ఠాం వేద .... ఆహుః"

ఉపాస్య ప్రాణదేవత ప్రతిష్ఠాగుణము కలది. సుస్వరత్వ, సువర్ణత్వ గుణములతోపాటు ప్రతిష్ఠాగుణముతో ప్రాణమును ఉపాసింపవలెను. ఈ సామమునకు (ప్రాణమునకు) ప్రతిష్ఠాగుణము కలదు అని తెలిసినవాడు ప్రతిష్ఠను (స్థిరమైన నిలుకడను) పొందును. ఉపాసకుడు ఎట్టి గుణములతో ఉపాస్యదేవతను ఆరాధించునో, అతడు కూడ ఆ గుణములు కలవాడు అగును.

"వాగేవ ప్రతిష్ఠా" – యీ ప్రాణమునకు జిహ్వామూల, కంఠ, దంతాది స్థానములు వర్ణాభివ్యక్తికై ఉపయోగపడుచున్నవి. ఆ స్థానములే యిచట "వాక్" శబ్దము చేత గ్రహింపబడుచున్నవి. ఈ ప్రాణము ఆ స్థానములయందు ప్రతిష్ఠితమై గానరూపమును పొందుచున్నది. కనుక, యీ వాక్కు ఆ ప్రాణమునకు స్థిర స్థానమై యున్నది. కొందరు అన్నము (అన్నరస పరిణామమగు దేహము) నందు వాక్కు ప్రతిష్ఠితము అని చెందురు. ప్రాణము వాక్కునందుగాని, అన్నమునందుగాని, దేనియందైనను ప్రతిష్ఠిత మైనట్లు భావించి ప్రతిష్ఠాగుణముతో ప్రాణమును ఉపాసింపవలెను. ౨౭

౨౮. అథాతః పవమానానా మేవాభ్యారోహః స వై ఖలు
ప్రస్తోతా సామ ప్రస్తౌతి స యత్ర ప్రస్తుయా త్తదేతాని
జపేత్ అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ
మృత్యోర్మాఽమృతం గమయేతి స యదా హాసతో మా
సద్గమయేతి మృత్యుర్వా అస త్సదమృతం మృత్యో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ర్మాఽమృతం గమయామృతం మా కుర్విత్యేవైతదా
హ తమసో మా జ్యోతిర్గమయేతి మృత్యుర్వై తమో
జ్యోతిరమృతం మృత్యోర్మాఽమృతం గమయామృతం మా
కుర్విత్యేవైత దాహ మృత్యోర్మాఽమృతం గమయేతి నాత్ర
తిరోహిత మివాస్తి అథ యానీతరాణి స్తోత్రాణి తేష్వాత్మ
నేఽన్నాద్య మాగాయే త్తస్మాదు తేషు వరం వృణీత యం
కామం కామయేత తగ్ంస ఏష ఏవంవిదుద్గాతాఽఽత్మనే వా
యజమానాయ వాఽయం కామం కామయతే తమాగాయతి
తద్ధైత ల్లోకజిదేవ న హైవాలోక్యతాయా ఆశాఽస్తి య ఏవ
మేతత్సామ వేద. ౨౮

ఇతి తృతీయం బ్రాహ్మణమ్.

శం. భా. ఏవం ప్రాణవిజ్ఞానవతో జపకర్మ విధిత్స్యతే - యద్విజ్ఞానవతో జపకర్మణ్యధికారః. తద్విజ్ఞానముక్తమ్. అథ అనన్తరమ్. యస్మాచ్చైవ విదుషా ప్రయుజ్యమానం దేవభావాభ్యారోహఫలం జపకర్మ - అతః - తస్మా త్తద్విధీయతే ఇహ. తస్యోద్గీథసమ్బన్ధా త్సర్వత్ర ప్రాప్తౌ పవమానానామితి వచనాత్ పవమానేషు త్రిష్వపి కర్తవ్యతాయాం ప్రాప్తాయాం పునః కాలసఙ్కోచం కరోతి - స వై ఖలు ప్రస్తోతా సామ ప్రస్తౌతి. సః - ప్రస్తోతా యత్ర - యస్మిన్ కాలే సామ ప్రస్తుయాత్ - ప్రారభేత. తస్మిన్ కాల ఏతాని జపేత్. అస్య చ జపకర్మణ ఆఖ్యాఽభ్యారోహః - అభిముఖ్యేనారోహ త్యనేన జపకర్మణా ఏవంవిద్దేవభావ మాత్మాన మిత్యభ్యారోహః. ఏతానీతి బహువచనా త్త్రీణి యజూంషి ద్వితీయానిర్దేశా ద్బ్రాహ్మ ణోత్పన్నత్వాచ్చ యథాపఠితఏవ స్వరః ప్రయోక్తవ్యః-న మాన్త్రః.

యాజమానం జపకర్మ ఏతాని తాని యజూంషి- “అసతో మా సద్గమయ” “తమసో మా జ్యోతిర్గమయ” మృత్యోర్మాఽమృతం గమయ” ఇతి మన్త్రాణా మర్థ స్తిరోహితో భవతీతి స్వయమేవ వ్యాచష్టే బ్రాహ్మణం మన్త్రార్థం-సః-మన్త్రో యదాహ-యదుక్తవాన్ కోఽసావర్థ ఇతి. ఉచ్యతే అసతో మా సద్గమయేతి మృత్యుర్వా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అసత్ స్వాభావిక కర్మవిజ్ఞానే మృత్యు రిత్యుచ్యతే. అసత్ - అత్యన్తాధోభావహేతు త్వాత్. సదమృతం సత్ - శాస్త్రీయకర్మవిజ్ఞానే అమరణహేతుత్వా దమృతమ్. తస్మా దసతః - అసత్కర్మణోఽజ్ఞానాచ్చ మా - మాం సత్ - శాస్త్రీయకర్మవిజ్ఞానే గమయ - దేవభావసాధనాత్మభావ మాపాదయేత్యర్థః. తత్ర వాక్యార్థ మాహ - అమృతం మా కుర్విత్యేవైతదాహేతి తథా తమసో మా జ్యోతిర్గమయేతి మృత్యుర్వై తమః సర్వం హ్యజ్ఞాన మావరణాత్మకత్వా త్తమః. తదేవ చ మరణహేతుత్వా న్మృత్యుః. జ్యోతి రమృతం పూర్వోక్తవిపరీత దైవస్వరూపం ప్రకాశాత్మకత్వాత్ జ్ఞానం జ్యోతిః.తదేవా మృతం - అవినాశాత్మకత్వాత్. తస్మా త్తమసో మా జ్యోతిర్గమయేతి-పూర్వవత్. మృత్యోర్మాఽమృతం గమయేత్యాది అమృతం మాకుర్విత్యేవైతదాహ-దైవం ప్రాజా పత్యం ఫలభావ మాపాదయేత్యర్థః. పూర్వో మన్త్రోఽసాధనస్వభావా త్సాధనభావ మాపాదయేతి. ద్వితీయస్తు సాధనభావా దజ్ఞానరూపా త్సాధ్యభావ మాపాదయేతి. మృత్యోర్మాఽమృతం గమయేతి పూర్వయోరేవ మన్త్రయోః సముచ్చితోఽర్థ స్తృతీ యేన మన్త్రేణోచ్యత ఇతి ప్రసిద్ధార్థతైవ - నాత్ర - తృతీయే మన్త్రే తిరోహితం - అన్తర్హిత మివార్థరూపం పూర్వయోరివ మన్త్రయోర స్తి - యథాశ్రుత ఏవార్థః.

యజమాన ముద్గానం కృత్వా పవమానేషు త్రిష్వథ - అనన్తరం యానీత రాణి - శిష్టాని స్తోత్రాణి - తేష్వాత్మనేఽన్నాద్య మాగాయేత్ ప్రాణవిదుద్గాతా ప్రాణ భూతః ప్రాణవదేవ. యస్మా త్స ఏష ఉద్గాతా ఏవం - ప్రాణం యథోక్తం వేత్తి - అతః ప్రాణవదేవ తం కామం సాధయితుం సమర్థః. తస్మా ద్యజమాన స్తేషు స్తోత్రేషు ప్రయుజ్యమానేషు వరం వృణీత. యం కామం కామయేత - తం కామం వరం వృణీత - ప్రార్థయేత. యస్మా త్సఏష ఏవంవిదుద్గాతేతి తస్మాచ్ఛబ్దా త్త్వాగేవ సమ్పద్యతే. ఆత్మనే వా యజమానాయ వా యం కామం కామయతే - ఇచ్ఛ త్యుద్గాతా - తమాగానేన సాధయతి.

ఏవం తావత్ జ్ఞానకర్మభ్యాం ప్రాణాత్మాపత్తి రిత్యుక్తం - తత్ర నాస్త్యాశఙ్కా సమ్భవః. అతః కర్మాపాయే ప్రాణాపత్తిర్భవతి వా నవేత్యాశఙ్క్యతే - తదాశఙ్కా నివృత్త్యర్థ మాహ - తద్ధైతల్లోకజిదేవేతి తత్ హ - తదేతత్ప్రాణదర్శనం కర్మ వియుక్తం కేవలమపి లోకజిదేవేతి - లోకసాధనమేవ. న హ ఏవాలోక్యతాయై - అలోకార్హత్వాయాశా - ఆశంసన. ప్రార్థనం నైవాస్తి హ. న హి ప్రాణాత్మని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉత్పన్నాత్మాభిమానస్య తత్రాప్త్యాశంసనం సమ్భవతి - నహి గ్రామస్థః కదా గ్రామం ప్రాప్నుయా మిత్యరణ్యస్థ ఇవాశాస్తే. అసన్నికృష్టవిషయే హ్యనాత్మన్యాశంసనం - న తత్స్వాత్మని సమ్భవతి - తస్మాన్నాశాఽస్తి కదాచిత్స్వాభావాత్మభావం న ప్రతి పద్యేయమితి.

కస్మైతత్. య ఏవ మేతత్సామ - ప్రాణం యథోక్తం నిర్ధారిత మహిమానం వేద- అహమస్మి ప్రాణ ఇన్ద్రియాసఙ్గై రాసురైః పాప్మభి రధర్షణీయో విశుద్ధో వాగాది పఞ్చకం చ మదాశ్రయత్వా దగ్న్యాద్యాత్మస్వరూపం స్వాభావిక విజ్ఞానోత్థేన్ద్రియ విష యాసఙ్గజనితాసురపాప్మ దోషవియుక్తం సర్వభూతేషు చ మదాశ్రయా న్నాద్యోపయోగ బన్ధన మాత్మాహాహం సర్వభూతానా మాఙ్గిరసత్వా దృగ్యజుస్సామోద్గీథభూతాయాశ్చ వాచ ఆత్మా తద్వ్యాప్తే స్తన్నిర్వ ర్తకత్వాచ్చ, మమ సామ్నో గీతిభావ మాపద్యమానస్య బాహ్యం ధనం - భూషణం సౌస్వర్యం, తతోఽప్య న్తరతరం సౌవర్ణ్యం -లాక్షణికం సౌస్వర్యం, గీతిభావ మాపద్యమానస్య మమ కణ్ఠాదిస్థానాని ప్రతిష్ఠా, ఏవంగుణోఽహం పుత్తికాది శరీరేషు కార్త్స్న్యేన పరిసమాప్తోఽమూర్తత్వా త్సర్వగతత్వాచ్చేత్యా ఏవ మభిమానాభివ్యక్తే ర్వేద - ఉపాస్త ఇత్యర్థః. ౨౮

ఇతి తృతీయ బ్రాహ్మణభాష్యమ్.

"అథాతః పవమానానామే వ అభ్యారోహః .... తత్సామ వేద"

ప్రాణోపాసనను ఉపదేశించిన తరువాత ప్రాణవిజ్ఞానము గల ఉద్గాత జపము చేయుటకొఱకు మూడు మంత్రములు నిర్దేశింపబడుచున్నవి. అథ — ప్రాణవిజ్ఞానా నంతరము,అతః — ఇందువలన అనగా ప్రాణోపాసన చేయువానికే జపకర్మయందు అధికార ముండుటవలన, పవమానానామేవ — బహిష్పవమాన మాధ్యందిన పవమాన, ఆర్భవపవమాన స్తోత్రములు చేయునపుడే, అభ్యారోహః — ఉపాసకుడు మనుష్యభావమును వీడి దేవభావమును పొందించునట్టి మంత్రజపకర్మను అనుష్ఠింప వలెను.

"స వై ఖలు ప్రస్తోతా సామ ప్రస్తౌతి స యత్ర ప్రస్తుయాత్ తదేతాని జపేత్'' అసతో మా సద్గమయ, తమసో మా జ్యోతిర్గమయ, మృత్యోర్మాఽమృతం గమయ ఇతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"యాజమానం జపకర్మ" - యజమానుడే యీ మంత్రములను జపింప వలెను. ప్రాణోపాసన, జపకర్మలు రెండును ఉద్గాతయే అనుష్ఠింపవలయును అని ఆపాతముగా (పూర్వాపర పర్యాలోచన లేనిసమయమున) తోచును. కాని, ప్రయోగము (కర్మానుష్ఠాన పద్ధతి) ననుసరించి ఉపాసన ఉద్గాత చేయవలయును. జపము యజమానుడు చేయవలయును అను వ్యవస్థను గ్రహింపవలెను. ఉద్గాత ఋత్విక్కు, యజమానునిచేత దక్షిణ మొసంగబడి,తన పనికై నియమింపబడినవాడు గనుక ఉద్గాత చేసిన ఉపాసనము గూడ యజమానుడు,చేసినట్లే అగుచున్నది. కనుక,ప్రాణజ్ఞాన జపకర్మ సముచ్చయానుష్ఠానఫలము యజమానుడు పొందవచ్చును. ఎచట ఉద్గాతకే ఫలము సిద్ధింపవలయునో, అచట యజమాన జపకర్మ గూడ ఉద్గాతకు చెందినదిగా భావించి జ్ఞానకర్మ సముచ్చయానుష్ఠానఫలము ఉద్గాతకు చెందినట్లు చెప్పవలయును.

ప్రకృతమున, ఈ మూడు మంత్రములకు శ్రుతియే బ్రాహ్మణరూపమున అర్థమును వ్యాఖ్యానము చేయుచున్నది.

"స యదాహ అసతో మా సద్గమయ"ఇతి మృత్యుర్వా అసత్ సదమృతమ్"- పై మంత్రమున "అసత్" అను పదమునకు మృత్యువు అని అర్థము. మృత్యు వనగా, పుట్టుకతో రాగద్వేషవశమున చేయునట్టి కర్మలు (స్వాభావిక కర్మలు) ప్రత్యక్ష, అనుమాన ప్రమాణసిద్ధమగు లోకవిజ్ఞాన రూపములై యున్నవి. ఇవి మనుష్యుని అధోగతికి, పశుపక్షి స్థావరాది హీనజన్మలకు కారణమైనందున, 'అసత్' అని వ్యవహరింపబడుచున్నవి. "సత్" అనగా శాస్త్రము వలన సంపాదించిన కర్మ విజ్ఞానములు. ఇవి అమరత్వమునకు (దేవభావమునకు) కారణములైనందున, "అమృతమ్" - అమృతము అని అర్థమును గ్రహించవలెను.

అసతః = స్వాభావిక కర్మవిజ్ఞానమునుండి, మా = నన్ను, సత్ = శాస్త్రీయకర్మ విజ్ఞానములను, గమయ = పొందింపుము. అనగా స్వాభావిక ప్రవృత్తి నుండి నన్ను మరల్చి శాస్త్రీయకర్మానుష్ఠాన దేవతావిజ్ఞానములయందు ప్రవృత్తి కల వాడనుగా చేయుము. "మృత్యోర్మా అమృతం గమయ" అను మూడవ మంత్రము మృత్యువు నుండి నన్ను అమృతస్వరూపునిగా చేయుము అని చెప్పుచు ఈ విషయమునే బోధించుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

“తమసో మా జ్యోతిర్గమయ ఇతి మృత్యుర్వై తమః జ్యోతిరమృతమ్” ఇది రెండవ మంత్రము. తమసః = చీకటినుండి (ఆవరణస్వభావము గల అజ్ఞానము నుండి) మా - నన్ను, జ్యోతి: = ప్రకాశాత్మకమగు దైవ స్వరూపమును గమయ= పొందింపుము. దీనికిగూడ ‘మృత్యుర్వై తమః జ్యోతిరమృతమ్’ అని బ్రాహ్మణము. ఈ మంత్రము చేత శాస్త్రీయ జ్ఞానకర్మానుష్ఠాన మనెడి తమస్సు (అజ్ఞానము) నుండి ఫలభూతమగు హిరణ్యగర్భబ్రహ్మ దేవతాభావమును పొందింపుము అని అర్థము. ‘మృత్యోర్మా అమృతం గమయ’ అనెడి మూడవ మంత్రము ఈ అర్థమును గూడ చెప్పుచున్నది. మొదటి రెండు మంత్రములచేత చెప్పబడిన అర్థమునే మూడవ మంత్రము దృఢపరచుచున్నది. స్వేచ్ఛాపూర్వకమైన లౌకిక కర్మ, విజ్ఞాన (ఉపాసన) ప్రవృత్తినుండి శాస్త్రీయకర్మానుష్ఠాన దేవతోపాసనలయందు ప్రవృత్తుడగువాడు హిరణ్యగర్భ (ప్రాణ) దేవతాభావము పొందును అని పర్యవసితార్థము.

ఈ మంత్రములకు వెనుక చెప్పిన కర్మోపాసనాపరమగు అర్థమే కాక, స్వతంత్రముగ బ్రహ్మజ్ఞానప్రకరణమున గూడ వినియోగము కలదు. అపుడు ఆ మంత్రములకు అర్థము ఈ క్రింద చెప్పబడిన రీతిగా గ్రహింపవలెను. “సత్,జ్యోతిః, అమృతం” అను పదములు బ్రహ్మయందు ప్రయుక్తము లగుచున్నవి. బ్రహ్మ సచ్చిదానందలక్షణము. “అసతో మా సద్గమయ” అనగా అసత్యమగు జగద్వ్యవహారము నుండి నన్ను ఎల్లప్పుడు ఉండునట్టి పరమాత్మస్వరూపమును పొందింపుము. శాశ్వత స్థితిని చేకూర్చుము అని భావము. “తమసో మా జ్యోతిర్గమయ” అనగా చీకటిలో నుండి నన్ను వెలుగులోనికి తీసికొనిపొమ్ము అని సాధారణముగా అర్థమైనను, అజ్ఞాన దశలోనుండి(జడస్వభావమునుండి)నన్ను స్వప్రకాశ చిన్మాత్ర పరమాత్మను చేర్చుము అని భావము. ఇక, “మృత్యోర్మా అమృతం గమయ” అనగా దుఃఖములోనుండి నన్ను ఆనందస్వరూపుడగు బ్రహ్మను, అనగా పరమాత్మను చేర్చుము అని అర్థము. ఈ మూడు మంత్రముల చేత శాశ్వత స్థితి, స్వప్రకాశ నిత్యజ్ఞాన స్వరూపము, పరమానందమునగు బ్రహ్మలక్షణములు ప్రార్థింపబడుచున్నవి.

“అథ యాని ఇతరాణి స్తోత్రాణి తేషు ఆత్మనే అన్నాద్యం ఆగాయేత్”.

అనంతరము మిగిలిన తొమ్మిది స్తోత్రములలో ప్రాణోపాసకుడగు ఉద్గాత తన కొఱకు భక్షింపదగు అన్నమును గూర్చి ఆగానము చేయవలెను. ఈ ఉపాసకుడగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉద్గాత తనకుగాని, యజమానునికిగాని, ఏ వరమును కోరి, ఆగానము చేయునో, ఆ ఫలము లభించును. కేవల ప్రాణోపాసనమును (జపకర్మ రహితముగ) చేసినను బ్రహ్మలోకసాధన మగును. ఉపాసకుడు ప్రాణదేవతాత్మభావమును పొందినందున సర్వఫలములు దానియందు అంతర్భవించును. అందువలన ఇక ఏ ఫలమును కోరడు. కేవల ప్రాణదర్శనము (ఉపాసన) అనగా, ఇంతకుపూర్వము చెప్పబడిన మహిమ గల శుద్ధ ప్రాణస్వరూపుడను నేనై యున్నాను. నావలన వాక్, చక్షు, శ్రోత్ర, ఘ్రాణ, మనస్సులుకూడ విషయాసంగదోషమును వీడి అగ్న్యాది దేవతాభావమును పొందినవి. నేను సర్వభూతములకు ఆత్మను, అంగిరసుడను, ఋగ్యజుస్సామ ఉద్గీథరూపమగు వాక్కును ప్రేరేపించువాడను. స్వరమాధుర్యము, అక్షరస్పష్టత, కంఠాదిస్థానముల యందు ప్రతిష్ఠ,చిన్న పెద్ద అను భేదము లేక,అన్ని దేహములయందు ఏకరూపముగా నుండుట నా గుణములై యున్నవి. ఈ రీతిగా ప్రాణదేవతాభావము జీవించియుండ గనే అభివ్యక్త మగునటుల ధ్యానము చేయనగును. ఇట్టి యుపాసనము ఫలప్రదమని తెలియవలయును.

మూడవ బ్రాహ్మణము సమాప్తము.

బ్రా. ఆత్మైవేద మగ్ర ఆసీత్ పురుషవిధః సోఽనువీక్ష్య నాన్య
దాత్మనోఽపశ్యత్ సోఽహ మస్మీత్యగ్రే వ్యాహర త్తతోఽ
హంనామాభవత్ తస్మాదప్యేతర్హ్యామంత్రితోఽహ మయ
మిత్యేవాగ్ర ఉక్త్వాఽథాన్య న్నామ ప్రబ్రూతే యదస్య
భవతి స యత్పూర్వోఽస్మాత్సర్వస్మాత్సర్వాన్ పాప్మన
ఔష త్తస్మాత్పురుష ఓషతి హ వై స తం యోఽస్మా
త్పూర్వో బుభూషతి య ఏవంవేద. ౧

సోఽబిభే త్తస్మా దేకాకీ బిభేతి స హాయ మీక్షాంచక్రే
యన్మదన్య న్నాస్తి కస్మాన్ను బిభేమీతి తత ఏవాస్య
భయం వీయాయ కస్మాద్ధ్యభేష్యత్ ద్వితీయాద్వై భయం
భవతి. ౨

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం. భా. ఆత్మైవేద మగ్ర ఆసీత్ - జ్ఞానకర్మభ్యాం సముచ్చితాభ్యాం ప్రజాపతిత్వప్రాప్తి ర్వ్యాఖ్యాతా, కేవల ప్రాణదర్శనేన చ. "తద్ధైతల్లోకజిదేవ" ఇత్యాదినా. ప్రజాపతేః ఫలభూతస్య సృష్టి స్థితి సంహారేషు జగత స్స్వాతంత్ర్యాది విభూత్యుపవర్ణనేన జ్ఞానకర్మణో ర్వైదికయోః ఫలోత్కర్షో వర్ణయితవ్య ఇత్యేవ మర్థ మారభ్యతే. తేన చ కర్మకాండ విహిత జ్ఞానకర్మస్తుతిః కృతా భవేత్ - సామర్థ్యాత్. వివక్షితం త్వేతత్ - సర్వమప్యేతత్ జ్ఞానకర్మఫలం సంసార ఏవ - భయారత్యాది యుక్తత్వ శ్రవణాత్, కార్యకరణలక్షణత్వాచ్చ స్థూలవ్యక్తానిత్యవిషయత్వాచ్చేతి. బ్రహ్మవిద్యాయాః కేవలాయా వక్ష్యమాణాయా మోక్షహేతుత్వమిత్యుత్తరార్థం చేతి. నహిసంసారవిషయా త్సాధ్యసాధనాది భేదలక్షణా దవిరక్తస్యాత్మైకత్వజ్ఞానవిషయేఽధికారోఽత్పృషితస్యేవ పానే - తస్మాత్ జ్ఞానకర్మఫలోత్కర్షోపవర్ణన ముత్తరార్థమ్. తథాచ వక్ష్యతి - తదేతత్పదనీయమస్య తదేతత్ప్రేయః పుత్రాదిత్యాది.

ఆత్మైవ ఆత్మేతి ప్రజాపతిః ప్రథమోఽణ్డజ శ్శరీర్యభిధీయతే వైదిక జ్ఞానకర్మ ఫలభూతః. స ఏవ కిమిదమ్. శరీరభేదజాతం తేన ప్రజాపతిశరీరేణావిభక్త మాత్మైవాసీత్ అగ్రే - ప్రాక్శరీరాన్తరోత్పత్తేః. సచ పురుషవిధః - పురుషప్రకారః శిరః పాణ్యాదిలక్షణో విరాట్. స ఏవ ప్రథమ స్సమ్భూతః అనువీక్ష్య - అన్వాలోచనం కృత్వా కోఽహం కింలక్షణో వాఽస్మీతి, నాన్యత్ - వస్త్వన్తర మాత్మనః - ప్రాణపిణ్డాత్మకాత్ కార్యకరణరూపాన్నాపశ్యత్ - న దదర్శ. కేవలంత్వాత్మానమేవ సర్వాత్మాన మపశ్యత్. తథా పూర్వజన్మ శ్రౌతవిజ్ఞానసంస్కృతః సోఽహం - ప్రజాపతి స్సర్వాత్మాఽహమస్మీ త్యగ్రే వ్యాహరత్ - వ్యాహృతవాన్.

తతః - తస్మాత్. యతః పూర్వజ్ఞానసంస్కారా దాత్మానమేవాహ మిత్యభ్యధా దగ్రే - తస్మా దహంనామాభవత్. తస్యోపనిష దహమితి శ్రుతిః ప్రదర్శితమేవ నామ వక్ష్యతి. తస్మాత్-యస్మాత్కారణే ప్రజాపతా వేవంవృత్తం - తస్మాత్ కార్యభూతేషు ప్రాణిష్వేతర్హి - ఏతస్మిన్నపి కాలే ఆమన్త్రితః - కస్త్వమిత్యుక్త స్సన్నహమయ మిత్యేవాగ్ర ఉక్త్వా - కారణాత్మాభిధానే నాత్మాన మభిధాయాగ్రే పునర్విశేషనామ జిజ్ఞాసవేథ - అనన్తరం విశేషపిణ్డాభిధానం దేవదత్తో యజ్ఞదత్తోవేతి ప్రబ్రూతే - కథయతి. యత్ - సామాన్య - విశేషపిణ్డస్య మాతాపితృకృతం భవతి - తత్ కథయతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స చ - ప్రజాపతి రతిక్రాన్తజన్మని సమ్యక్కర్మజ్ఞాన భావనానుష్ఠానైః సాధకావస్థాయాం యత్-యస్మాత్ కర్మజ్ఞానభావనానుష్ఠానైః ప్రజాపతిత్వం ప్రతిపిత్సూనాం పూర్వః - ప్రథమ స్సన్నస్మాత్ - ప్రజాపతిత్వ ప్రతిపిత్సుసముదాయా త్సర్వస్మాదా దావౌషత్ - అదహత్. కిం. ఆసఙ్గాజ్ఞానలక్షణాన్ సర్వాన్ పాప్మనః ప్రజాపతిత్వ ప్రతిబన్ధకారణభూతాన్. యస్మాదేవం-తస్మాత్పురుషః - పూర్వ మౌషదితి పురుషః.

యథాఽయం ప్రజాపతి రోషిత్వా ప్రతిబన్ధకాన్ పాప్మన స్సర్వాన్ స పురుషః ప్రజాపతి రభవత్ - ఏవమన్యోఽపి జ్ఞానకర్మభావనానుష్ఠాన వహ్నినా కేవలం జ్ఞాన బలాద్వౌషతి - భస్మీకరోతి హ వై సః తం. కం. యోఽస్మాత్ -విదుషః పూర్వః- ప్రథమః ప్రజాపతిత్వం బుభూషతి - భవితు మిచ్ఛతి, తమిత్యర్థః. తం దర్శయతి యఏవంవేదేతి సామర్థ్యాత్ జ్ఞానభావనాప్రకర్షవాన్. నన్వనర్థాయ ప్రాజాపత్య ప్రతిపిత్సా - ఏవంవిదాచే ద్దహ్యతే. నైష దోషః - జ్ఞానభావనోత్కర్షాభావాత్ ప్రథమం ప్రజాపతిత్వ ప్రతిపత్త్యభావమాత్రత్వా ద్దాహస్య. ఉత్కృష్టసాధనః ప్రథమం ప్రజా పతిత్వం ప్రాప్నువన్ న్యూనసాధనో న ప్రాప్నోతీతి స తం దహతీత్యుచ్యతే - న పునః ప్రత్యక్ష ముత్కృష్ట సాధనేనేతరో దహ్యతే. యథా లోకే ఆజిసృతాం యః ప్రథమ మాజి ముపసర్పతి - తేనేతరే దగ్ధా ఇవాపహృతసామర్థ్యా భవ న్తి తద్వత్.౧

యదిదం తుష్టూషితం కర్మకాణ్డవిహిత జ్ఞానకర్మఫలం ప్రాజాపత్యలక్షణం - నైవ తత్సంసారవిషయ మత్యక్రామ దితీమమర్థం ప్రదర్శయిష్యన్నాహ - సోఽ బిభేత్ సః - ప్రజాపతిః. యోఽయం ప్రథమ శ్శరీరీ పురుషవిధో వ్యాఖ్యాతః. సోఽ బిభేత్ - భీతవాన్. అస్మదాదివదేవేత్యాహ - యస్మాదయం పురుషవిధః - శరీర కరణవాన్ - ఆత్మనాశ విపరీతదర్శనవత్త్వా దబిభేత్. తస్మాత్ - తత్సామాన్యా దద్యత్వేఽప్యేకాకీ బిభేతి. కించ - అస్మదాదివదేవ భయహేతు విపరీత దర్శనాప నోదకారణం యథాభూతాత్మదర్శనం సోఽయం ప్రజాపతిరీక్షాం - ఈక్షణంచక్రే - కృతవాన్ స్మ హ కథమితి. ఆహ - యత్ - యస్మా న్మత్తోఽన్యత్ - ఆత్మవ్యతి రేకేణ వస్త్వన్తరం ప్రతిద్వన్ద్వీభూతం నాస్తి - తస్మిన్మాత్మవినాశహేత్వభావే కస్మాన్ను బిభేమీతి.

తతఏవ - యథాభూతాత్మదర్శనా దస్య - ప్రజాపతేర్భయం వీయాయ - విస్పష్ట మపగతవత్. తస్య ప్రజాపతే ర్యద్భయం - తత్ కేవలావిద్యానిమిత్తమేవ-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరమార్థదర్శనేఽనుపపన్న మిత్యాహ - కస్మాద్ధ్యభేష్యత్ - కిమిత్యసౌ భీతవాన్. పరమార్థనిరూపణాయాం భయ మనుపపన్న మేవేత్యభిప్రాయః. యస్మాద్ద్వితీయాత్ - వస్త్వన్తరాద్ధ్యై భయం భవతి. ద్వితీయం చ వస్త్వన్తర మవిద్యాప్రత్యుపస్థాపిత మేవ. నహ్యదృశ్యమానం ద్వితీయం భయజన్మనో హేతుః "తత్ర కో మోహః కశ్శోక ఏకత్వమనుపశ్యత" ఇతి మన్త్రవర్ణాత్. యచ్చైకత్వదర్శనేన భయ మప నునోద-అపనోదితం తద్యుక్తమ్. కస్మాత్. ద్వితీయాత్ - వస్త్వన్తరాద్ధ్యై భయం భవతి - తదేకత్వదర్శనేన ద్వితీయదర్శన మపనీతమితి - నాస్తి యతః.

అత్ర చోదయన్తి - కుతః ప్రజాపతే రేకత్వదర్శనం జాతం - కోవాఽస్మా ఉపదిదేశ. అథానుపదిష్ట మేవ ప్రాదురభూత్ - అస్మదాదేరపి తథా ప్రసఙ్గః. అథ జన్మాన్తరకృత సంస్కారహేతుకం - ఏకత్వదర్శనానర్థక్యప్రసఙ్గః. యథా ప్రజాపతే రతిక్రాన్తజన్మావస్థ స్యైకత్వదర్శనం విద్యమాన మప్యవిద్యాబన్ధకారణం నాపనిన్యే - యతోఽవిద్యాసంయుక్త ఏవాయం జాతో బిభేత్ - ఏవం సర్వేషా మేకత్వదర్శ నానర్థక్యం ప్రాప్నోతి. అన్త్య మేవ నివర్తకమితిచేన్న - పూర్వవత్పునః ప్రసఙ్గే నానైకాన్త్యాత్. తస్మాదనర్థక మేవైకత్వదర్శనమితి.

నైష దోషః - ఉత్కృష్టహేతూద్భవత్వా ల్లోకవత్ యథా పుణ్యకర్మోద్భవై ర్వివిక్తైః కార్యకరణైః సంయుక్తే జన్మని సతి ప్రజ్ఞా మేధా స్మృతి వైశారద్యం దృష్టం - తథా ప్రజాపతే ర్ధర్మ జ్ఞాన వైరాగ్యైశ్వర్య విపరీత హేతు సర్వ పాప్మదాహా ద్విశుద్ధైః కార్యకరణైః సంయుక్త ముత్కృష్టం జన్మ. తదుద్భవం చానుపదిష్ట మేవ యుక్త మేకత్వదర్శనం ప్రజాపతేః. తథాచ స్మృతిః - "వైరాగ్యంచ ఐశ్వర్యంచైవ ధర్మశ్చ సహసిద్ధం చతుష్టయమ్" ఇతి ప్రజాపతేః, జ్ఞాన మప్రతిమం యస్య సహసిద్ధత్వే భయానుపపత్తిరితి చేత్ - సహ్యాదిత్యేన సహ తమ ఉదేతి. న - అన్యాను పదిష్టార్థత్వా త్సహసిద్ధవాక్యస్య. శ్రద్ధా తాత్పర్య ప్రణిపాతానా మహేతుత్వమితి చేత్ స్యాన్మతమ్ - "శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పర స్సంయతేన్ద్రియః - తద్విద్ధి ప్రణి పాతేనే" త్యేవమాదీనాం శ్రుతిస్మృతివిహితానాం జ్ఞానహేతూనా మహేతుత్వం ప్రజా పతేరివ జన్మాన్తరకృత ధర్మహేతుత్వే జ్ఞానస్యేతిచేన్న - నిమిత్తసముచ్చయ వికల్పగుణత్వభేదోపపత్తేః. లోకేహి నైమిత్తికానాం కార్యాణాం నిమిత్తభేదోఽనేకధా వికల్ప్యతే, తథా నిమిత్తసముచ్చయః, తేషాంచ వికల్పితానాం సముచ్చితానాంచ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పునర్గుణవదగుణవత్త్వకృతో భేదో భవతి. తద్యథా-రూపజ్ఞాన ఏవ తావ న్నైమిత్తికే కార్యే తమసి వినా ఆలోకేన చక్షూరూపసన్నికర్షో నక్తంచరాణాం రూపజ్ఞానే నిమిత్తం భవతి. మన ఏవ కేవలం రూపజ్ఞాననిమిత్తం యోగినామ్. అస్మాకంతు సన్నికర్షా లోకాభ్యాం సహ. తథాఽఽదిత్యచన్ద్రాద్యా లోకభేదైః సముచ్చితా నిమిత్తభేదా భవన్తి. తథా ఆలోకవిశేషగుణవదగుణవత్త్వేన భేదాః స్యుః. ఏవమేవాత్మైకత్వ జ్ఞానేఽపి క్వచిజ్జన్మాన్తరకృతం కర్మనిమిత్తం భవతి - యథా ప్రజాపతేః. క్వచిత్తపోనిమిత్తమ్, "తపసా బ్రహ్మవిజిజ్ఞాసస్వే" తి శ్రుతేః. క్వచిత్ "ఆచార్యవాన్ పురుషో వేద" "శ్రద్ధావాన్ ల్లభతే జ్ఞానమ్" "తద్విద్ధి ప్రణిపాతేన" "ఆచార్యాద్ధైవ జ్ఞాతవ్యో ద్రష్టవ్యః శ్రోతవ్య" ఇతి శ్రుతిస్మృతిభ్యః ఏకాన్తజ్ఞానలాభనిమిత్తత్వం శ్రద్ధాప్రభృతీనాం - అధర్మాది నిమిత్తవియోగహేతుత్వాత్. వేదాన్తశ్రవణ, మనన నిదిధ్యాసనానాం చ సాక్షాద్ జ్ఞేయవిషయత్వాత్. పాపాది ప్రతిబన్ధక్షయే చాత్మమనసోర్భూతార్థజ్ఞాననిమిత్తస్వాభావ్యాత్. తస్మా దహేతుత్వం న జ్ఞానస్య శ్రద్ధా ప్రణిపాతాదీనా మితి. ౨

వైదిక జ్ఞాన (ఉపాసన) కర్మలకు ఫలోత్కర్ష వర్ణనము :

"ఆత్మైవ ఇదమగ్ర ఆసీత్ పురుషవిధః సోఽనువీక్ష్య నాన్యత్ ఆత్మనః అపశ్యత్" —

బా. ప్ర. పూర్వము జ్ఞానకర్మ సముచ్చయానుష్ఠానము వలన, కేవల ప్రాణోపాసన చేత హిరణ్యగర్భ పదప్రాప్తి వర్ణింపబడినది. ఆ ప్రజాపతికి జగత్తు యొక్క సృష్టి స్థితి సంహారములయందు స్వాతంత్ర్యము, ఇతర జీవానుగ్రహమును వర్ణించి వైదిక జ్ఞానకర్మలకు అతిశయిత ఫలమును వర్ణించుటకై యీ బ్రాహ్మణము ప్రారంభ మగుచున్నది. ఫలోత్కర్ష వలన సాధనములగు జ్ఞానకర్మలకు స్తుతి సిద్ధించును. కాని, ఇంత జ్ఞానకర్మఫలముగూడ సంసారదశలోనిదే అయి యున్నదని యిక్కడ చెప్ప దలచిన ముఖ్యవిషయము. భయము, అసంతృప్తి, శరీరేంద్రియములు కలిగియుండుట, స్థూల వ్యక్త అనిత్య ప్రపంచమున ఆ ప్రజాపతి వ్యవహరింపవలసి వచ్చుటయే ప్రజాపతిత్వము, సంసారాంతర్గతము అని తెలియజేయుచున్నది. దీనివలన, మోక్షమునకు కేవల బ్రహ్మవిద్య ఆవశ్యకమై యున్నది అని బ్రహ్మవిద్యాప్రసంగము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నకు ఇది అవకాశ మిచ్చుచున్నది. దప్పిక గొన్నవానికే జలపానమునందు అధికార మున్నటుల ఐహికాముష్మిక ఫలసాధనములయందు విరక్తుడైనవానికే బ్రహ్మవిద్యాధికారము అని తెలియవలయును. ఈ విషయము "తదేతత్పదనీయ మస్య తదేతత్ ప్రేయః పుత్రాత్" మొదలగు శ్రుతులచే వైరాగ్యము లేనిదే, బ్రహ్మవిద్య ఫలము నివ్వదు అని ముందు చెప్పబడుచున్నది.

అగ్రే — సృష్టికి పూర్వము, ఇదం — ఈ జగత్తు (నానా శరీరములు) ఆత్మా ఏవ — ప్రజాపతిగానే, ఆసీత్ — ఉండెను. పూర్వకల్పమున ఉత్కృష్ట కర్మోపాసనలను చేసిన యజమానుడు ఈకల్పమున మొదట హిరణ్యగర్భుడుగా వచ్చెను. సః — అతడు, పురుషవిధః — శిరస్సు, హస్తములు, పాదములు గల శరీరము గలవాడాయెను (విరాట్ రూపమును ధరించెను). అనువీక్ష్య — పరికించి చూచి, ఆత్మనః అన్యత్ — తనకంటె వేరైన వస్తువును, న అపశ్యత్ — చూడకపోయెను. నేను ఎవరు ? (నా స్వరూప మేమి ?) నేను ఏమి చేయవలయును ? (నా ధర్మము లెవ్వి?) అని ఆలోచన చేసెను.

"సోఽహ మస్మి ఇత్యగ్రే వ్యాహరత్ తతః అహం నామ అభవత్" —

పూర్వజన్మజ్ఞాన సంస్కారమువలన ఆ ప్రజాపతినే నేను, సర్వము అయియున్నాను అని "అహం" అని ముందు పలికెను. అందువలన ప్రజాపతి "అహం" అని పేరు గలవాడు ఆయెను.

"తస్మాదప్యేతర్హి ఆమంత్రితః అహ మయ మిత్యేవ అగ్రే ఉక్త్వా అథ అన్య న్నామ ప్రబ్రూతే".

అందువలన, ఆయన యొక్క సృష్టిలోని జనుడు నేటికి గూడ నీవెవ్వడవని యడిగిన నేను (అహం) అని ముందుగా పలుకును. తరువాత, దేవదత్తుడను, లేదా యజ్ఞదత్తుడను అని విశేషనామములను చెప్పును.

"యదస్య భవతి స యత్పూర్వః అస్మాత్ సర్వస్మాత్ సర్వాన్ పాప్మనః ఔషత్ తస్మాత్ పురుషః".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ ప్రజాపతి పూర్వజన్మయందు వైదికకర్మ, దేవతోపాసనానుష్ఠానములయందు తక్కిన జీవులను మించి ప్రప్రథముడు అయి విషయాసంగ అజ్ఞానకృతములగు పాపములను, ప్రజాపతి పదవికి ప్రతిబంధకములైనవాటిని దహించెను. అందువలన "పురుషః" అను నామము కలిగెను.

"ఓషతి హ వై స తం యోఽస్మాత్ పూర్వో బుభూషతి య ఏవం వేద".

ఈ ప్రజాపతి వలెనే ఎవడు జ్ఞానప్రతిబంధకములగు ఆసంగాది పాపములను ప్రకర్ష (విశేష) జ్ఞానకర్మానుష్ఠానము చేత దహించునో, అతడు కూడ తనను మించుటకై ప్రయత్నించువారిని, అనగా ప్రజాపతిపదవిని పొందుటకై ప్రయత్నించువారిని దహించును. అతడు కూడ పురుషనామము కలవాడగును. అనగా, అనేకులు జ్ఞానకర్మసాధనానుష్ఠానములో నున్నప్పుడు ఉత్కృష్టసాధన కలవారు ముందుగా ప్రజాపతి పదవిని అలంకరింతురు. తక్కినవారు ఆ పదవి లభించనందున, పందెములో నోడిపోయినవారివలె తేజోహీను లగుదురు అను విషయమును "దహతి" అను పదము చేత ఔపచారికముగా బోధించుచున్నది. అంతేకాని, వాస్తవముగా కాల్చుట అను అర్థము కాదు. ౧

ప్రజాపతికి గలిగిన భయము - తన్నివృత్తి :

"సః అబిభేత్ తస్మాత్ ఏకాకీ బిభేతి స హాయ మీక్షాంచక్రే యత్ మదన్యం నాస్తి కస్మాన్ను బిభేమీతి" –

ఆ ప్రజాపతి విరాట్ శరీరము ధరించిన తరువాత భయపడినవాడాయెను. లోకములో శరీరేంద్రియములు కలవారు ఒంటరిగా నున్నప్పుడు భయపడుట సహజము. ఆరీతిగనే, ఆ ప్రజాపతియు అసహాయుడను అని భయపడెను. తరువాత ఆ ప్రజాపతి యిట్లు ఆలోచించెను.ఇచట నాకంటె ఇతరులు ఎవ్వరు లేరు గదా,ఎందుకు భయపడవలెను ? ఎవరికి భయపడవలెను ? అని పర్యాలోచన చేసెను.అందువలననే, "తత ఏవ అస్య భయం వీయాయ కస్మాద్ధి అభేష్యత్ ద్వితీయాద్వై భయం భవతి" ఇతనికి భయము వీడిపోయెను.తానొక్కడే యున్నాడు అని తెలిసిన పిమ్మట ఎందుకు భయపడవలెను? రెండవవాడు ఉన్నప్పుడు గదా, తనకు అపాయము కలుగునేమో యను భయము కలుగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కల్పాదియందు పూర్వజన్మ పరమేశ్వరఉపాసనాసుకృతముల వలన ఉపదేశము లేకనే, స్ఫురణరూపముగా తత్త్వజ్ఞాన ముదయించెను. ద్వైతము అవిద్యాకల్పిత మని గ్రహించెను. పరమార్థైకత్వజ్ఞానము వలన శోకమోహభయాదులు నివృత్తము లాయెను.

"అత్ర చోదయంతి" —

ఇచట కల్పాదియందు ప్రజాపతికి ఏకత్వదర్శనము ఎట్లు కలిగినది ? అను ప్రశ్న యుదయించుచున్నది. ఇదిగాక, ఎవరు (ఆచార్యులు) ఈ ప్రజాపతికి జ్ఞానమును ఉపదేశించిరి ? జీవులలో మొదటివాడు కల్పాదియందు తానే అయినందున, ఉపదేశించువారు మఱి ఎవ్వరును లేరు గదా! ఆచార్యోపదేశము లేకనే తత్త్వజ్ఞానము (ఆత్మ ఏకత్వదర్శనము) కలుగుచో మనవంటివారికి గూడ ఆచార్యోపదేశము అవసరము లేకనే అద్వైతతత్త్వజ్ఞానము కలుగవచ్చును కదా! కాదు, ఆయనకు పూర్వజన్మ సుకృత సంస్కారము వలన సంసారభయము వీడిపోయినది అనుచో, ఏకత్వదర్శనముతో పని యేమి? ప్రజాపతికి పూర్వజన్మయందు ఏకత్వదర్శన మున్నను, సంసారబంధమునకు కారణమగు అవిద్య కూడ ఉండుటచేతనే గదా యీ జన్మయందు మొదట భయము కలిగినది. ఆవిధముగానే ఎవరికి ఏకత్వదర్శనమున్నను సంసారబంధము,భయశోకాదులు అనువర్తింపవచ్చునుగదా! కనుక, ఏకత్వదర్శనము వలన ఉపయోగ మేమి? అంత్యజ్ఞానము అనగా జీవితాంతమున మరణకాలమునందు కలిగిన జ్ఞానమును అజ్ఞానము నశింపజేయును. ప్రారబ్ధకర్మవలన జరుగు దేహవ్యవహారమున మధ్యలో కలిగిన జ్ఞానము అజ్ఞాన నివర్తకము కాజాలదు అని చెప్పుటకు వీలుపడదు. జ్ఞానాజ్ఞానములకు విరోధ మౌండుటచే అజ్ఞాన నివృత్తికి జ్ఞానత్వము హేతువుగాని,అంత్యత్వము హేతువుగాదు. మధ్యలో గలిగిన జ్ఞానములు అజ్ఞాననివర్తకములు కానిచో, అంత్యజ్ఞానము మాత్రము ఎట్లు నివర్తక మగును? పూర్వజన్మాంతమున జ్ఞానము కలిగినను ఈ జన్మమున మరల అజ్ఞానభయములు ప్రసక్తము లగుటచేత ప్రజాపతికి భయము వీడిపోవుటకు పరాత్మైకత్వదర్శనము కారణము కాదు. ఇక నేమనగా, విరాడేకత్వదర్శనము కారణము అని మా అభిప్రాయమని ఆక్షేపము రాగా, సమాధాన మీయబడుచున్నది.

ప్రజాపతికి ఈజన్మయందు ఆచార్యముఖముగా శాస్త్రశ్రవణము లేదు. దేవతయగుటచే త్రైవర్ణికాధికారిక మగు సంన్యాసము లేదు. చతుర్దశ భువనైశ్వర్యమును

A1--15)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుభవించుచున్నాడు గనుక, ఆవశ్యకములగు శమదమాదులు లేవు. కావున బ్రహ్మాత్మైక్యజ్ఞానము ఎట్లు కలిగినది? అని పూర్వపక్షము చేయబడినది. కాని, యిచట కొన్ని ముఖ్యమైన విషయములను గుర్తింపనగును. లోకమున దేహేంద్రియాదులు గల మానవులలో కొందఱియందు ప్రజ్ఞాతిశయము, మేధాసంపత్తి, వెనుకటి విషయములను స్పష్టముగా గుర్తుపెట్టుకొనుట మొదలగు గుణవిశేషములు కానవచ్చుచున్నవి. వారు చేసిన పుణ్యకర్మలు అందుకు కారణము. అట్లే, యీ ప్రజాపతి పూర్వకల్పమునందు అత్యంత సుకృతమును, పరమేశ్వరోపాసనను చేసియున్నాడు. అందువలన ఈ కల్పమునందు పుట్టుకతోనే విశుద్ధములైన దేహేంద్రియములతో ధర్మజ్ఞాన వైరాగ్య ఐశ్వర్యములతో ఉత్కృష్ట జన్మ కలవాడయెను.

"జ్ఞానం అప్రతిమం యస్య వైరాగ్యం చ ప్రజాపతేః ।
ఐశ్వర్యం చైవ ధర్మశ్చ సహసిద్ధం చతుష్టయమ్ ॥"

అని, స్మృతి యీ విషయమునే బోధించుచున్నది. అందువలన, ఉపదేశము లేకయే, ప్రజాపతికి సృష్ట్యాదియందు ఏకత్వదర్శనము కలిగెను. అట్లైనచో, ప్రజాపతికి భయమెటుల కలిగెను? సూర్యునితోపాటు చీకటి యుండదు గదా! అని శంకింప పని లేదు. "సహ సిద్ధం చతుష్టయం" అను స్మృతివాక్యమునకు అభిప్రాయము మఱియొకరు ఉపదేశింపకయే, జ్ఞానాది గుణములు ఆయనకు లభించుచున్నవని తెలియనగును. ఆ జ్ఞానము స్ఫురించుటకు పూర్వము అజ్ఞాన ముండుటచే భయము ఉపపన్నమగుచున్నది. జ్ఞానానంతరము కూడ అవిద్యాక్షయమైనను, ప్రారబ్ధకర్మాధీన దేహమునందు అజ్ఞానలేశానువృత్తి వలన అరత్యాదులు (అసంతృప్తి మొదలగునవి) వర్ణింపబడవచ్చును. "శ్రద్ధావాన్ లభతే జ్ఞానం, తత్పరః సంయతేంద్రియః" "తద్విద్ధి ప్రణిపాతేన" మొదలగు స్మృతి వాక్యములచే ప్రజాపతికి జ్ఞానకారణములగు శ్రద్ధా, తాత్పర్య, భక్తిపూర్వక గురునమస్కారాదులు ఆవశ్యకములు కావు. కాన, జన్మాంతర సుకృతమే జ్ఞానమునకు కారణమని చెప్పినచో, ఆధునికులు శ్రద్ధా, భక్తి, తాత్పర్యగుణాద్యపేక్ష జ్ఞానమునకు లేదు అని గ్రహింపవచ్చును గదా! అని శంకింపరాదు. ఏలయనగా, హిరణ్యగర్భబ్రహ్మ ప్రజాపతి, మనవంటివాడు కాదు. మనకు పాపమూలములగు అధర్మ, అజ్ఞాన, రాగ, అనైశ్వర్యముల వలన జ్ఞాన ప్రతిబంధము ఉండుట వలన, అనేకసాధనములు అపేక్షితము లగుచున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లోకమునందు గూడ, కొన్ని కార్యములకు నిమిత్తభేదము సముచ్చయ, వికల్పములతో, గుణపదగుణవత్వ తారతమ్యముతో కన్పట్టుచున్నది. ఎట్లనగా, రూప జ్ఞానము చీకటిలో మనకు కలుగదు. నక్తంచరులు (రాత్రియందు సంచరించువారు) వెలుతురు లేకనే, వస్తువును గ్రహించుచురు. ఇదియేగాక, యోగులు మనస్సు చేతనే, రూపవద్వస్తుజ్ఞానమును సంపాదించుచురు. వారికి బాహ్యేంద్రియముల విషయముతో సంబంధము గాని, వెలుతురు గాని అవసరము లేదు. మఱియు పగటియందు సూర్యాలోకముచే రూపజ్ఞానము స్పష్టముగా వైశద్యము కలదై యుండును. వెన్నెలయందు వస్తుజ్ఞానము అంత స్పష్టతతో నుండదు. ఇట్లే ఆత్మైకత్వజ్ఞానమునకు, ప్రజాపతి మొదలగువారికి జన్మాంతరకృతమగు కర్మ, కారణ మగుచున్నది. 'తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ' అను శ్రుతిచే కొందఱికి తపస్సు కారణ మగుచున్నది, మఱికొందఱికి "ఆచార్యవాన్ పురుషో వేద" "శ్రద్ధావాన్ లభతే జ్ఞానమ్" "తద్విద్ధి ప్రణిపాతేన" "ఆత్మావాఽరే ద్రష్టవ్యః శ్రోతవ్యః" మొదలగు శ్రుతిస్మృతులు ఆచార్యోపదేశ శ్రద్ధాప్రణిపాత శ్రవణాదులను శ్రుతి విధించినది. ఆచార్యోపదేశ, శ్రద్ధా, భక్తి, ప్రణిపాతాదులు అధర్మాది ప్రతిబంధములను తొలగించి, ఏకాంత (నియత మోక్ష సాధన) జ్ఞానమునకు సాధనములు. సాక్షాత్తు మోక్షసాధనములు కావు. ప్రజాపతి పూర్వ సుకృతము వలన, ప్రతిబంధము లేనివాడగుటచే అందఱకు చెప్పిన సాధనము లన్నియు ఆయనకు వర్తించవు. ఈశ్వరానుగ్రహము వలన స్ఫురించిన తత్త్వమస్యాది మహావాక్యముల వలన జన్మాంతరీయ శ్రవణవశమున ఈ జన్మయందు ఏకాత్మదర్శనము కలుగవచ్చును. అధికారిభేదము ననుసరించి కొందఱికి అనేక సాధన సముచ్చయానుష్ఠానము, మఱికొందఱికి వికల్పపక్షము, గుణపదగుణత్వములు అంగీకరించుటచే శ్రుతిస్మృతివిరోధము లేదు. అందఱకు వాక్యతాత్పర్యజ్ఞానము ఆవశ్యకము. కొలదిమందికి వికల్పపక్షము నాశ్రయించి, కొన్ని నిమిత్తములే యుండినను, సాధారణజనులు సముచ్చయపక్షము నాశ్రయించుటే యుక్తము. ప్రజాపతికి శ్రద్ధా ప్రణిపాతాదుల యావశ్యకత లేకనే, జ్ఞానము కలుగును.

బ్రా. స వై నైవ రేమే తస్మాదేకాకీ న రమతే స ద్వితీయ మైచ్ఛత్, సహైతావానాస యథా స్త్రీపుమాగ్ంసౌ సమ్పరి ష్వక్తౌ స ఇమ మేవాత్మానం ద్వేధాఽపాతయ త్తతః పతిశ్చ పత్నీ చాభవతాం తస్మాదిద మర్ధబృగలమివ స్వ ఇతి హస్మాఽఽహ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యాజ్ఞవల్క్య స్తస్మా దయ మాకాశః, స్త్రియాపూ ర్యత ఏవ
తాగ్ం సమభవ త్తతో మనుష్యా అజాయ న్త. ౩

సో హేయ మీక్షాఞ్చక్రే కథంను మాఽఽత్మన ఏవ జనయిత్వా
సమ్భవతి హ న్త తిరోసానీతి సా గౌ రభవ దృషభ ఇతరస్తాగ్ం
సమేవాభవ త్తతో గావోఽజాయ న్త బడబేతరాభవ దశ్వ
వృష. ఇతరో గర్దభీతరా గర్దభ ఇతరస్తాగ్ం సమేవాభవ త్తత
ఏకశఫ మజాయతాఽజేతరాఽభవ ద్బస్త ఇతరోఽవిరితరా
మేష ఇతర స్తాగ్ం సమేవాభవ త్తతోఽజావయోఽజాయన్తైవ
మేవ యదిదం కించ మిథున మాపిపీలికాభ్య స్తత్సర్వ మసృజత. ౪
సోఽవై దహం వావ సృష్టి రస్మ్యహగ్ం హీదగ్ం సర్వ మసృక్షీతి
తతః సృష్టి రభవ త్సృష్ట్యాగ్ం హాస్యైతస్యాం భవతి
య ఏవం వేద. ౫

అథేత్యభ్యమన్థ త్సముఖాచ్చ యోనే ర్హస్తాభ్యాం
చాగ్ని మసృజత తస్మాదేత దుభయ మలోమక మంతరతోఽ
లోమకాహి యోనిర న్తరతః తద్యదిద మాహు రముం
యజాముం యజేత్యేకై కం దేవ మేతస్యైవ సా విసృష్టి రేష
ఉహ్యేవ సర్వే దేవాః, అథ యత్కించేద మార్ద్రం తద్రే
తసోఽసృజత తదు సోమః ఏతావద్వా ఇదగ్ం సర్వమన్నం
చై వాన్నాదశ్చ సోమ ఏవాన్న మగ్ని రన్నాదః సైషా
బ్రహ్మణోఽతిసృష్టిః. యచ్ఛ్రేయసో దేవా నసృజతాథ య
న్మర్త్య స్సన్నమృతా నసృజత తస్మా దతిసృష్టి రతిసృష్ట్యాగ్ం
హాస్యై తస్యాం భవతి య ఏవం వేద. ౬

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం. భా. ఇతశ్చ సంసారవిషయ ఏవ ప్రజాపతిత్వమ్. యత స్సః ప్రజాపతిర్వై నైవ రేమే రతిం నాన్వభవత్. అరత్యావిష్టోఽభూదిత్యర్థః. అస్మదాదివ దేవ - యత ఇదానీమపి తస్మాత్ - ఏకాకిత్వాదిధర్మవత్త్వా దేకాకీ న రమతే - రతిం నానుభవతి. రతి ర్నామేష్టార్థసంయోగజా క్రీడా. తత్ప్రసఙ్గిన ఇష్టవియోగా న్మన స్యాకులీభావోఽరతి రిత్యుచ్యతే. స తస్యా అరతే రపనోదాయ ద్వితీయం- అరత్యప ఘాతసమర్థం స్త్రీవస్త్వైచ్ఛత్ - గృద్ధి మకరోత్. తస్యచైవం స్త్రీవిషయం గృధ్యతః స్త్రియా పరిష్వక్తస్యేవాత్మనో భావో బభూవ. తేన సత్యేప్సుత్వాత్ హ - ఏతావాన్ - ఏతత్పరిమాణ ఆస - బభూవ హ.

కిం పరిమాణ ఇతి. ఆహ - యథా లోకే స్త్రీపుమాంసౌ వరత్యపనోదాయ సంపరిష్వక్తౌ యత్పరిమాణౌ స్యాతాం - తథా తత్పరిమాణో బభూవేత్యర్థః. స తథా తత్పరిమాణ మేవేమమాత్మానం ద్వేధా - ద్విప్రకార మపాతయత్ - పాతితవాన్. ఇమ మేవేత్యవధారణం మూలకారణా ద్విరాజో విశేషణార్థమ్. న క్షీరస్య సర్వోపమర్దేన దధిభావాప త్తివ ద్విరాడ్భావోపమర్దేనైతావానాస. కింతర్హి. ఆత్మనా వ్యవస్థితస్యైవ విరాజ స్సత్యసఙ్కల్పత్వా దాత్మవ్యతిరిక్తం స్త్రీపుంసపరిష్వక్త పరిమాణం శరీరాన్తరం బభూవ. స ఏవ చ విరాట్ తథాభూతః - సహైతావానాసేతి సామానాధికరణ్యాత్.

తతః - తస్మాత్పాతనా త్పతిశ్చ పత్నీచాభవతా మితి దమ్పత్యో ర్నిర్వచనం లౌకికయోః. అతఏవ తస్మాత్ - యస్మాదాత్మన ఏవార్ధః పృథగ్భూతః - యేయం స్త్రీ తస్మాదిదం-శరీరమాత్మనోఽర్ధబృగలంఅర్ధంచ తత్బృగలం చ తదర్ధబృగలం-విదళం. అర్ధవిదళమివేత్యర్థః. ప్రాక్ స్త్ర్యుద్వహనాత్ కస్యార్ధబృగలమితి. ఉచ్యతే - స్వః - ఆత్మనః. ఇతి - ఏవమాహ స్మ - ఉక్తవాన్కిల యాజ్ఞవల్క్యః. యజ్ఞస్య వల్కః-వక్తా యజ్ఞవల్కః. తస్యాపత్యం యాజ్ఞవల్క్యో దైవరాతిరిత్యర్థః. బ్రహ్మణో వాఽపత్యం. యస్మాదయం పురుషార్ధ ఆకాశః - స్త్ర్యర్ధశూన్యః. పునరుద్వహనా త్తస్మాత్పూర్యతే స్త్ర్యర్ధేన పునస్సంపుటీకరణేనేవ విదలార్ధః. తాం సః - ప్రజాపతి ర్మన్వాఖ్య శ్శత రూపాఖ్యా మాత్మనో దుహితరం పత్నీత్వేన కల్పితాం సమభవత్ - మైథున ముప గతవాన్. తతః -తస్మా త్తదుపగమనా న్మనుష్యా అజాయన్త - ఉత్పన్నాః. 3

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం. భా. సా-శతరూపా. ఉ. హ. ఇయం సేయం దుహితృగమనే స్మార్తం ప్రతిషేధమనుస్మరన్తీ ఈక్షాంచక్రే-కథన్విద మకృత్యం-యస్మా-మా మాత్మన ఏవ జనయిత్వా - ఉత్పాద్య సమ్భవతి - ఉపగచ్ఛతి. యద్యప్యయం నిర్ఘృణః - అహం హన్తేదానీం తిరోసాని - జాత్యన్తరేణ తిరస్కృతా భవానీత్యేవ మీక్షిత్వాఽసౌ గౌ రభవత్. ఉత్పాద్య ప్రాణికర్మభి శ్చోద్యమానాయాః పునఃపునః సైవమతి శ్శతరూపాయాః మనోశ్చాభవత్. తతశ్చ ఋషభ ఇతరస్తాం సమేవాభవ దిత్యాది పూర్వవత్. గావోఽజాయన్త. తథా - బడబేతరాఽభవత్. అశ్వ వృష ఇతరః. తథా - గర్దభీతరా. గర్దభ ఇతరః. తత్ర బడబాశ్వ వృ[illegible]నాం సఙ్గమా త్తత ఏకశఫం - ఏకఖుర మశ్వాశ్వతర గర్దభాఖ్యం త్రయ మజాయత. తథా - అజేతరాఽభవత్. బస్తః - ఛాగ ఇతరః. తథా - అవిరితరా మేష ఇతరః. స తాం సమేవాభవత్. తాం తామితి వీప్సా. తాం-అజాం. తాం-అవించేతి. సమభవదేవేత్యర్థః. తత అజాశ్చావయశ్చాజావయోఽజాయన్త. ఏవమేవ యదిదం కించ - యత్కించేదం మిథునం - స్త్రీపుంసలక్షణం ద్వన్ద్వ మాపిపీలికాభ్యః - పిపీలికాభిస్సహానేనైవ న్యాయేన తత్సర్వ మసృజత - జగత్ సృష్టవాన్. ౪

శం. భా. సః - ప్రజాపతిః సర్వమిదం జగత్సృష్ట్వాఽమైత్. కథం. అహం వావ - అహమేవ సృష్టిః - సృజ్యత ఇతి సృష్టం జగ దుచ్యతే సృష్టిరితి. యస్మయా సృష్టం జగత్ - మదభేదత్వా దహమేవాస్మి - న మత్తో వ్యతిరిచ్యతే. కుత ఏతత్. అహంహి - యస్మాదిదం సర్వం - జగదసృక్షి - సృష్టవానస్మి, తస్మాదిత్యర్థః. యస్మా త్సృష్టిశబ్దేనాత్మాన మేవాభ్యధా త్ప్రజాపతిః - తతః - తస్మా త్సృష్టి రభవత్. సృష్టినామాభవత్. సృష్ట్యాం - జగతి హ అస్య ప్రజాపతే రేతస్యాం ఏతస్మిన్ జగతి స ప్రజాపతివత్స్రష్టా భవతి స్వాత్మనోఽనన్యభూతస్య జగతః. కః య ఏవం ప్రజాపతివద్యథోక్తం స్వాత్మనోఽనన్యభూతం జగత్సాధ్యాత్మాధిభూతాధిదైవం జగ దహమస్మీతి వేద. ౫

ఏవం స ప్రజాపతి ర్జగదిదం మిథునాత్మకం సృష్ట్వా బ్రాహ్మణాదివర్ణనియన్త్రీ ర్దేవతాః సిసృక్షు రాదౌ. అథేతి శబ్దద్వయ మభినయప్రదర్శనార్థమ్. అనేన ప్రకారేణ ముఖే హస్తౌ ప్రక్షిప్యాభ్యమన్థత్ - ఆభిముఖ్యేన మన్థన మకరోత్. స ముఖం హస్తాభ్యాం మథిత్వా ముఖాచ్చ యోనే ర్హస్తాభ్యాం చ యోనిభ్యా మగ్నిం బ్రాహ్మణ జాతే రనుగ్రహకర్తార మసృజత - సృష్టవాన్. యస్మాద్దాహకస్యాగ్నే ర్యోని రేత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుభయం - హస్తౌ ముఖం చ, తస్మాదుభయ మప్యేత దలోమకం - లోమవివర్జితమ్. కింసర్వ ఏవ. న-అన్తరతః-అభ్యన్తరతః.అస్తిహి యోన్యా సామాన్య ముభయస్యాస్య. కిం. అలోమకాహి యోని రన్తరతః స్త్రీణామ్. తథా బ్రాహ్మణోఽపి ముఖాదేవ జజ్ఞే ప్రజాపతేః - తస్మాదేకయోనిత్వా జ్జ్యేష్ఠేనేవానుజోఽనుగృహ్యతేఽగ్నినా బ్రాహ్మణః. తస్మాద్బ్రాహ్మణోఽగ్నిదైవత్యో ముఖవీర్యశ్చేతి శ్రుతిస్మృతిప్రసిద్ధమ్. తథా - బలాశ్రయాభ్యాం బాహుభ్యాం బలభిదాదికం క్షత్రియజాతినియన్తారం, క్షత్రియం చ. తస్మాదైన్ద్రం క్షత్రం బాహువీర్యం చేతి శ్రుతౌ స్మృతౌ చావగతం తథోరుతః ఈహా - చేష్టా. తదాశ్రయా ద్వస్వాదిలక్షణం విశోనియన్తారం విశం చ. తస్మాత్కృష్యాదిపరో వస్వాదిదైవత్యశ్చ వైశ్యః. తథా పూషణం పృథ్వీదైవతం శూద్రం చ పద్భ్యాం పరిచరణక్షమ మసృజతేతి శ్రుతిస్మృతిప్రసిద్ధేః. అత్ర క్షత్రాదిదేవతాసర్గ మిహానుక్తం వక్ష్యమాణ మప్యుక్త్వైవ ముపసంహరతి సృష్టిసాకల్యానుకీర్త్యై. యథేయం శ్రుతిర్వ్యవస్థితా - తథా ప్రజాపతిరేవ సర్వే దేవా ఇతి నిశ్చితోఽర్థః - స్రష్టు రనన్యత్వాత్సృష్టానాం, ప్రజాపతినైవ సృష్టత్వా ద్దేవానామ్.

అథైవం. ప్రకరణార్థే వ్యవస్థితే తత్స్తుత్యభిప్రాయేణ అవిద్వన్మతాన్తరనిన్దా ఉపన్యస్యతే - నాన్యనిన్దా నిన్దార్థైవ - కిన్త్వన్యస్తుతయే. తత్ - తత్ర కర్మప్రకరణే కేవల యాజ్ఞికాః యాగకాలే యదిదం వచ ఆహుః - అముం అగ్నిం యజ - అముం ఇన్ద్రం యజేత్యాది. నామ శస్త్ర స్తోత్ర కర్మాదిభిన్నత్వా ద్భిన్న మేవాగ్న్యాదిదేవ మేకైక మన్యమానా ఆహు రిత్యభిప్రాయః. తన్న తథావిద్యాత్ - యస్మాదేతస్యైవ - ప్రజాపతేః సా విసృష్టి ర్దేవభేద స్సర్వః. ఏష ఉహి ఏవ - ప్రజాపతిరేవ ప్రాణ స్సర్వే దేవాః.

అత్ర విప్రతిపద్యన్తే - పర ఏవ హిరణ్యగర్భ ఇత్యేకే - సంసారీత్యపరే. పర ఏవ తు - మన్త్రవర్ణాత్ "ఇన్ద్రం మిత్రం వరుణ మగ్ని మాహు" రితి శ్రుతేః. "ఏష బ్రహ్మైష ఇన్ద్ర ఏష ప్రజాపతిరేతే సర్వేదేవా" ఇతి శ్రుతేః, స్మృతేశ్చ "ఏతమేకే వద న్త్యగ్నిం మను మన్యే ప్రజాపతి" మితి, "యోఽసావతీన్ద్రియో గ్రాహ్యః సూక్ష్మోఽవ్యక్త స్సనాతనః, సర్వభూతమయోఽచిన్త్యః స ఏవ స్వయ ముద్బభౌ" వితి చ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంసార్యేవ వా స్యాత్-"సర్వాన్పాప్మన ఔష" దితి శ్రుతేః. నహ్యసంసారిణః పాప్మదాహప్రసఙ్గోఽస్తి. భయారతిసంయోగశ్రవణాచ్చ. "అథ యన్మర్త్యస్సన్నమృతా నసృజతే"తిచ. "హిరణ్యగర్భం పశ్యత జాయమాన" మితిచ మన్త్రవర్ణాత్. స్మృతేశ్చ కర్మవిపాకప్రక్రియాయాం "బ్రహ్మా విశ్వసృజో ధర్మో మహా నవ్యక్త మేవచ, ఉత్తమాం సాత్త్వికీ మేతాం గతి మాహుర్మనీషిణ" ఇతి. అథైవం విరుద్ధార్థానుపపత్తేః ప్రామాణ్యవ్యాఘాత ఇతిచేన్న - కల్పనాన్తరోపపత్తే రవిరోధాత్. ఉపాధివిశేష సమ్బన్ధా ద్విశేషకల్పనాన్తర ముపపద్యతే - "ఆసీనో దూరం వ్రజతి శయానో యాతి సర్వతః. క స్తం మదామదం దేవం మదన్యో జ్ఞాతుమర్హ"తీత్యేవమాది శ్రుతిభ్యః.

ఉపాధివశాత్సంసారిత్వం-నః పరమార్థత. స్వతోఽసంసార్యేవ. ఏవ మేకత్వం నానాత్వంచ హిరణ్యగర్భస్య. తథా సర్వజీవానాం - తత్త్వమసీతి శ్రుతేః. హిరణ్యగర్భస్తూపాధిశుద్ధ్యతిశయాపేక్షయా ప్రాయః పర ఏవేతి శ్రుతిస్మృతివాదాః ప్రవృత్తాః-సంసారిత్వం తు క్వచిదేవ దర్శయన్తి. జీవానాం తూపాధిగతా శుద్ధిబాహుళ్యా త్సంసారిత్వ మేవ ప్రాయశోఽభిలప్యతే. వ్యావృత్త కృత్స్నోపాధిభేదాపేక్షయా తు సర్వః పరత్వేనాభిధీయతే శ్రుతిస్మృతివాదైః.

తార్కికైస్తు పరిత్యక్తాగమబలై రస్తి - నాస్తి కర్తా - అకర్తేత్యాది విరుద్ధం బహుతర్కయద్భి రాకులీకృత శ్శాస్త్రార్థః - తేనార్థనిశ్చయో దుర్లభః. యే తు కేవల శాస్త్రానుసారిణః శాన్తదర్పాః-తేషాం ప్రత్యక్షవిషయ ఇవ నిశ్చిత శ్శాస్త్రార్థో దేవతాది విషయః.

తత్ర ప్రజాపతేరేకస్య దేవస్యాన్నాదలక్షణో భేదో వివక్షిత ఇతి - తత్రాగ్ని రుక్తోఽన్నాదోఽన్నాద్యస్సోమ ఇదానీ ముచ్యతే - అథ యత్కించేదం లోకే ఆర్ద్రం - ద్రవాత్మకం, తద్రేతసః - ఆత్మనో బీజా దసృజత. "రేతస ఆప" ఇతిశ్రుతిః. అబాత్మకశ్చ సోమః - తస్మాద్యదార్ద్రం ప్రజాపతినా రేతస స్సృష్టం - తదు సోమ ఏవ. ఏతావద్వై - ఏతావదేవ. నాతోఽధికమిదం సర్వమ్. కింతత్. అన్నంచైవ - సోమో ద్రవాత్మకత్వా దాప్యాయకమ్. అన్నాదశ్చ - అగ్నిరౌష్ణ్య ద్రూక్షత్వాచ్చ. తత్రైవ మవధ్రియతే సోమ ఏవాన్నం యదద్యతే-తదేవ సోమ ఇత్యర్థః. య ఏవాత్తా-స ఏవాగ్నిః. అర్థబలాద్ధ్యవధారణమ్. అయ మగ్నిరపి క్వచిదపక్షీయమాణ స్సోమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏవ- సోమోఽపీజ్యమానోఽగ్నిరేవ-అత్తృత్వాత్. ఏవ మగ్నీషోమాత్మకం జగదాత్మత్వేన పశ్య న్నకేనచి ద్దోషేణ లిప్యతే. ప్రజాపతిశ్చ భవతి. సైషా బ్రహ్మణః - ప్రజాపతే రతిసృష్టిః - ఆత్మనోఽప్యతిశయా.

కాపేతి? ఆహ - యచ్ఛ్రేయసః-ప్రశస్యతరా నాత్మన స్సకాశా ద్యస్మాదసృజత దేవాన్ - సైషా తస్మా ద్దేవసృష్టి రతిసృష్టిః. కథంపున రాత్మనోఽతిశయా సృష్టి రిత్యత ఆహ - అథ యత్ - యస్మాన్మర్త్యస్సన్ - మరణధర్మా సన్నమృతాన్ - అమరణధర్మిణో దేవాన్ కర్మజ్ఞానవహ్నినా సర్వానాత్మనః పాప్మన ఉషిత్వాఽసృజత- తస్మాదియ మతిసృష్టిః - ఉత్కృష్టజ్ఞానస్య ఫలమిత్యర్థః. తస్మాదేతా మతిసృష్టిం ప్రజాపతే రాత్మభూతాం యో వేద - స ఏతస్యా మతిసృష్ట్యాం ప్రజాపతిరివ భవతి - ప్రజాపతివదేవ స్రష్టా భవతి. ౬

ప్రజాపతి నుండి మిథున సృష్టి -

"స వై నైవ రేమే తస్మాత్ ఏకాకీ న రమత తతః పతిశ్చ పత్నీ చా భవతామ్".

ఆ ప్రజాపతి (హిరణ్యగర్భుడు, విరాట్) రతిని (ప్రీతిని, సంతుష్టిని) పొందకపోయెను. నేడుకూడ ఒంటరిగా నున్నవారు ఇష్టవస్తువు, దగ్గర లేనపుడు మనస్సులో కలవరపాటు పొందుచున్నారు గదా! అపుడు ఆ ప్రజాపతి తన అరతిని పోగొట్టునట్టి రెండవ వస్తువును (స్త్రీని) కోరెను, అభిలాష కలవాడాయెను. అట్లు అనుకొనుటతోడనే సత్యసంకల్పుడై స్త్రీపురుషులు కలసియున్న పరిమాణము గల శరీరము కలవాడు ఆయెను. అతడు ఆ శరీరమును (తనను) రెండుగా పతిపత్నీ రూపములుగా పడునట్లు చేసినవాడాయెను. పతనము వలన పతి, పత్ని అను రూపములు ఏర్పడినవి. అయినను, పాలు తోడుకొని పెరుగు అయినపుడు క్షీర రూపమును వదలినట్లుగా విరాడ్రూపమును పోగొట్టుకొనలేదు. తాను తనరూపముతో నుండగానే సంకల్పమాత్రముచేత పతిపత్నీరూపములు ఏర్పడినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తస్మాదిదం అర్ధబృగలమివ స్వఇతి ఆహ యాజ్ఞవల్క్యః .... తతో మనుష్యా అజాయంత"

అందువలన, తన శరీరమునుండియే స్త్రీశరీరము ఏర్పడినది. అందువలన, అర్ధభాగమువలె నున్నది అని యాజ్ఞవల్క్యుడు చెప్పెను. స్త్రీని వివాహము చేసి కొనుటకు పూర్వము పురుషుడు అర్ధశరీరుడే యగుచున్నాడు. అందువలన, అర్ధ భాగమగు ఈ పురుషశరీరము వివాహానంతరము అర్ధనారీభాగము చేత పూరింపబడు చున్నది. అనగా పూర్ణరూపమును పొందుచున్నది.

విడిపోయిన రెండు సగభాగములు సంపుటీకృతములై ఏకమైనట్లు వివాహ సంస్కారముచేత స్త్రీపురుషులు పరస్పరాకాంక్షవలన (ఒకరితో మఱియొకరు కలసి) పరిపూర్ణు లగుచున్నారు. తరువాత ఆ ప్రజాపతి పురుషభాగమును మనువుగాను, స్త్రీభాగమును శతరూప గాను, మిథున (ఆది దంపతుల) రూపమును పొందెను. ఆ మనువు, శతరూపల వలననే మనుష్యసంతతి విస్తరిల్లెను. మనోః అపత్యాని పుమాంసః స్త్రియో వా మనుష్యాః=మనువుయొక్క సంతతి అయినందున, మానవ సంజ్ఞ ఏర్పడినది. 3

గవాది సృష్టి –

"సా ఉహ ఇయం ఈక్షాంచక్రే తతో గావో అజాయన్త –"

ఆ శతరూప ఇట్లు పర్యాలోచించెను—ఒక శరీరము నుండియే పుట్టిన యిరువురికి పతిపత్నీభావము తగునా ? ఇది దుహితృగమనము వంటిది, అకృత్యము. అయ్యో ! నేను ఇప్పుడు అంతర్ధానము నొందెదను అని తలంచి, గోరూపము ధరించెను. అప్పుడు ఇతరుడు (మనువు) వృషభమాయెను. ఆ గోవృషభముల వలన గోజాతి యేర్పడెను. ఈ మిథునసృష్టి సృజ్యమాన ప్రాణికర్మానుసారముగా జరిగినది అని గ్రహింపవలెను. 'బడబా ఇతరా అభవత్ అశ్వ వృషః మిథునం ఆపిపీలికాభ్యః తత్సర్వ మసృజత.'

తరువాత శతరూప ఆడు గుఱ్ఱము ఆయెను. మనువు మగ గుఱ్ఱము ఆయెను. ఇట్లే, ఒకరు ఆడు గాడిద, ఒకరు మగ గాడిద రూపములను పొందిరి. ఈ మిథున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముల వలన అశ్వ, అశ్వతర—కంచరగాడిద మఱియు గర్దభజాతులు గిట్టలు చీలనివి ఏర్పడినవి. ఇట్లే మేకలు, గొఱ్ఱెల మిథునసృష్టి జరిగినది. ఇదియేకాక చీమల వఱకు ఇదేవిధముగా స్త్రీపురుష ద్వంద్వములను ఆ ప్రజాపతి సృజించెను. ४

"సోఽవైత్ అహం వావ సృష్టిరస్మి అహం హి ఇదం సర్వం అసృక్షి ఇతి తతః సృష్టి రభవత్ సృష్ట్యాంహాస్య ఏతస్యాం భవతి య ఏవం వేద"—

ఆ ప్రజాపతి యీవిధముగా సమస్త జగత్తును సృజించి, నేను సృష్టిని అయితిని. ఈ సమస్తమైన జగత్తును నేనే కదా సృజించినది. నేనే సృష్టిరూపము ధరించితిని అని యనుకొనెను. అందువలన, సృష్టి అను నామము కలవాడాయెను. ఇట్లే ఎవరు ఈ జగత్తునందు ప్రజాపతివలెనే సృష్టిని (అధ్యాత్మ, అధిభూత, అధిదైవ రూపములు కల జగత్తును) తానని ఉపాసింతురో (భావింతురో), వారుకూడ ప్రజాపతివలె స్రష్టలు (సృష్టికర్తలు) అగుదురు. ५

ప్రజాపతి, అగ్న్యాదిదేవతారూపమైన అతిసృష్టి చేయుట —

'అథేత్యభ్యమంథత్ స ముఖాచ్చ యోనేః హస్తాభ్యాం చ అగ్ని మసృజత తస్మాత్ ఏతదుభయం అలోమకం అంతరతః అలోమకాహి యోనిః అంతరతః".

ఆ ప్రజాపతి మిథునసృష్టిని చేసిన తరువాత, బ్రాహ్మణాది వర్ణములకు అనుగ్రాహకులగు దేవతలను సృజింపదలచెను. ఈ విధముగా మొదట ముఖము (నోరు) నందు చేతులను ఉంచి అరణులను మథించినట్లు, మంథనము చేసినవాడాయెను. ముఖముతో, హస్తముతో మథించగా అగ్నిదేవతయే యుద్భవించెను. "ఆగ్నేయో వై బ్రాహ్మణః' అను శ్రుతిచే అగ్ని బ్రాహ్మణవర్ణమును అనుగ్రహించు దేవత. దహించు స్వభావముగల అగ్నికి ముఖము, హస్తములు కారణము. అందువలన, అవి లోమవర్జితములు (వెంట్రుకలులేనివి) అయినవి. ముఖ హస్తముల యొక్క లోపలిభాగములు లోమరహితము లగుట స్త్రీయోనికి గూడ సమానము. అగ్నివలెనే బ్రాహ్మణుడు కూడ ప్రజాపతి యొక్క ముఖమునుండి పుట్టెను. కనుక అన్న,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తమ్ముని అనుగ్రహించునటుల, అగ్నిచే బ్రాహ్మణుడు అనుగ్రహింపబడుచున్నాడు. ముఖమునుండి పుట్టుటచే ముఖమునందలి వాక్కు వలన సామర్థ్యము కలవాడు అగుచున్నాడు. ఈవిధముగా బ్రాహ్మణుడు అగ్నిదైవత్యుడు, ముఖవీర్యుడు అని శ్రుతి స్మృతులు పేర్కొనుచున్నవి.

ఆరీతిగనే, బలమునకు ఆశ్రయభూతము లయిన భుజములనుండి క్షత్రియ జాతికి అనుగ్రాహకుడగు ఇంద్రుని, క్షత్రియజాతిని ప్రజాపతి సృజించెను. అందువలన "ఇంద్రం క్షత్రం బాహువీర్యమ్" అని శ్రుతిస్మృతులలో క్షత్రియజాతి ప్రసిద్ధమైనది. భుజపరాక్రమము క్షత్రియజాతి ధర్మము. ఇంద్రుడు దేవత. అదేవిధముగా ప్రజాపతి ఊరువులనుండి వైశ్యజాతిని, వారి ననుగ్రహించు వస్వాది దేవతలను సృజించెను. కృషి,గోరక్షణము, వాణిజ్యము వీరి ధర్మములు. అదేవిధముగా ప్రజాపతి పాదముల నుండి శూద్రజాతిని,వారి ననుగ్రహించు పృథివీదైవత్యముగు పూష దేవతను సృజించెను. ఇచట క్షత్రాది దేవతాసృష్టి శ్రుతిలో చెప్పబడకపోయినను ముందు చెప్పబోవుచున్నారు గనుక, సృష్టిపరిపూర్తికొఱకై యిచట ఉపసంహరింపబడినది. ఈ సృజింపబడిన దేవతలు అందఱును సృష్టికర్త యగు ప్రజాపతి స్వరూపులై యున్నారు. ఇది యీ ప్రకరణమున అభిమతమైన యర్థము. కార్యము కారణముకంటె వేఱుకాదు అను న్యాయము ఇచట అనుసరింపబడినది.

"తద్యత్ ఇదమాహుః అముం అగ్నిం యజ, అముం ఇంద్రం యజ ఇతి ఏతస్యైవ సా విసృష్టిః ఏషఉ హ్యేవ సర్వే దేవాః" — transcribed as printed: "తద్యత్ ఇదమాహుః అముం అగ్నిం యజ, అముం ఇంద్రం యజ ఇతి ఏకైకం దేవం ఏతస్యైవ సా విసృష్టిః ఏషహ ఏవ సర్వే దేవాః"

తత్=ఆ కర్మప్రకరణమున కేవల యాజ్ఞికులు యాగకాలమున, అముం అగ్నిం యజ=అగ్నిని యాజ్యామంత్రములతో ఆరాధింపుము, అముం ఇన్ద్రింయజ= ఇంద్రుని ఆరాధింపుములను ప్రైషలతో,యదిదం(యత్ ఇదం)=ఏ యీ వచనములను, ఏకైకం దేవం=అగ్ని దేవత వేఱు,ఇంద్రదేవత వేఱు అని ఆయా యాగములయందు నామ, స్తోత్ర క్రియా రూపాది భేదముచే ఆహుః = చెప్పుచున్నారో, ఆ భిన్న దేవతా భావము సరియైనది కాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ దేవతాసృష్టి యంతయు ప్రజాపతిదే అయియున్నది. ఏలయనగా, ఆ అగ్ని, ఇంద్రాది దేవతలందఱును ఈప్రజాపతిస్వరూపులే. ప్రాణసంజ్ఞ కల యీ హిరణ్యగర్భునినుండి సృష్టి బయలువెడలినందున, సర్వాత్మకుడు ప్రజాపతి. కనుక దేవతలందఱును ప్రాణరూప ప్రజాపతిస్వరూపులే.

ఇచట యాజ్ఞికుల నానాదేవతా కర్మ వాదమును నిరాకరించి, ఏకదేవతావాదము, అనగా ప్రజాపతి యొక్కడే అగ్ని, ఇంద్రాదిదేవతారూపమును ధరించియున్నాడు అని చెప్పనలైనది. ప్రాణోపసనాప్రకరణమున ప్రాణమునకు హిరణ్యగర్భ, (సూత్రాత్మ) చెప్పిన సర్వదేవతాస్వరూపము, ముందు బ్రహ్మవిద్యాప్రకరణములో "ఏకమేవాద్వితీయం బ్రహ్మ" "బ్రహ్మైవేదం సర్వం" అని చెప్పబోవు సర్వాత్మక ఏక (అద్వయ) పరమార్థ బ్రహ్మతత్త్వమును గ్రహించుటకు నుపయోగపడుచున్నది.

ఇచట హిరణ్యగర్భతత్త్వమును గుఱించి విచారణ ప్రారంభ మగుచున్నది. ఈ హిరణ్యగర్భుడు పరమాత్మయా (ఈశ్వరుడా), లేక జీవుడా ? కొందఱు హిరణ్యగర్భుడు ఈశ్వరకోటికి చెందినవాడని అభిప్రాయపడుచున్నారు. మఱికొందఱు సంసారి జీవకోటికి చెందినవాడని తలంచుచున్నారు. శ్రుతిస్మృతులు అచ్చటచ్చట యీ రెండు అభిప్రాయములకు అవకాశము నిచ్చుచున్నవి. హిరణ్యగర్భుడు పరమేశ్వరుడే యను అభిప్రాయము కలవారు "ఇంద్రం మిత్రం వరుణ మగ్ని మాహుః" "ఏష బ్రహ్మ ఏష ఇంద్రః ఏష ప్రజాపతిః ఏతే సర్వే దేవాః" అను శ్రుతులను "ఏతమేకే వదంతి అగ్నిం మను మన్యే ప్రజాపతిం" అనియు "యో ఽ సౌ అతీంద్రియః అగ్రాహ్యః సూక్ష్మః అవ్యక్తః సనాతనః సర్వభూతమయో ఽ చింత్యః స ఏవ స్వయముద్బభౌ" అను స్మృతులను ప్రమాణములుగా నుదహరించుచున్నారు. హిరణ్యగర్భుడు సమష్టి జీవుడు, సంసారదశలోనివాడు, ఈశ్వరుడు కాడు అని తలచెడివారు. "సర్వాన్ పాప్మనః ఔషత్" సర్వపాపములను దహింపచేసికొనెను. "సః అబిభేత్" అతడు భయపడెను. "నైవ రేమే" మనోవ్యాకులత నొందెను. "మర్త్యస్సన్ అమృతానసృజత" తాను మర్త్యుడైయుండి దేవతలను సృజించెను. "హిరణ్యగర్భం పశ్యత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జాయమానం బ్రహ్మ విశ్వసృజో ధర్మో మహాన్ అవ్యక్తమేవ చ ఉత్తమాం సాత్వికీం ఏతాం గతి మాహుర్మనీషిణః" అను శ్రుతిస్మృతి వచనములను, ప్రమాణముగా నుదహరింతురు. ఒకరియందే విరుద్ధార్థములగు జీవత్వ, ఈశ్వరత్వములు సంసారిత్వ, అసంసారిత్వములు ఉపపన్నములు కావు. కావున, శ్రుతిస్మృతి ప్రామాణ్యమునకే భంగము వాటిల్లదా ? యనుశంక గూడ గల్గుచున్నది.

దీనికి సమాధానముగా సమన్వయమునకై ప్రయత్నింపవలయును. అది యేమనగా, రెండు ప్రమాణములను అనుసరించి హిరణ్యగర్భునియందు జీవత్వ, ఈశ్వరత్వములను అంగీకరింతుము. కాని, జీవత్వము, ఉపాధివశమున ఏర్పడుటచే సంసారిత్వము ఔపాధికము. అసంసారిత్వము నిరుపాధికము, వాస్తవము. ఇట్లే, హిరణ్యగర్భునకు ఏకత్వము వాస్తవము. నానాత్వము ఔపాధికము అని గ్రహింపవలెను. ఆయన స్వతః అసంసారియే.

ఈవిధమైన సమన్వయమునకు "ఆసీనో దూరం వ్రజతి శయానో యాతి సర్వతః" "కస్తం మదామదం దేవం మదన్యోజ్ఞాతు మర్హతి" "ధ్యాయతీవ లేలాయతీవ" మొదలగు శ్రుతులు ప్రమాణములు. మొదటి శ్రుతిలో ఆత్మ కూర్చుండియు దూరగమనము చేయును, పరుండియు, సర్వత్ర తిరుగును. ఆ ఆత్మ, హర్షము కలవాడు, హర్షము లేనివాడు అను విరుద్ధధర్మములతో వర్ణింపబడినాడు. కూటస్థుడగు ఆత్మకు మనస్సు అను ఉపాధిచే, శీఘ్రముగా దూరగమనమును గ్రహింపవలయును. అచట ఆత్మకు కూటస్థత్వము (ఉదాసీనత) స్వాభావికము (వాస్తవము), దూరగమనము ఔపాధికము. అట్లే స్వప్నమున నొకచోటనే పరుండియుండియు మనస్సుచే వివిధ దేశములను తిరిగినట్లు కనబడుచున్నాడు. జాగ్రదవస్థయందు గూడ ఆత్మ స్వభావము చేత నొకచోటనే, కదలకయుండి మనస్సు అను ఉపాధిచే ఆయనకు సంచారము ఔపాధికముగ అంగీకరింపవలయును. ఇట్లే మనస్సు ద్వారా ఆత్మకు హర్షము, స్వస్వరూపముచే హర్షాభావము చెప్పవలసియున్నది. "ధ్యాయతీవ" అను శ్రుతి "ధ్యాయంత్యాం బుద్ధౌ ఆత్మా ధ్యాయతీవ, లేలాయంత్యాం బుద్ధౌ ఆత్మా లేలాయతీవ" బుద్ధి ధ్యానము చేయు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చుండగా,ఆత్మ, ధ్యానము చేయుచున్నట్లు, బుద్ధి విషయములయందు సంచారము చేయు చుండగా, ఆత్మకూడ చలించినట్లు శ్రుతి వర్ణించును, ధ్యానచలనములు బుద్ధిధర్మములే గాని, ఆత్మధర్మములు కావు అని చెప్పుచున్నది. కూటస్థత్వము (నిర్వికారత్వము) ఆత్మకు స్వాభావికమనియు, ధ్యాన, హర్షాదులు ఔపాధికము లనియు నిరూపించినది. కనుక, హిరణ్యగర్భునకు అసంసారిత్వము స్వాభావికము, వాస్తవము, సంసారిత్వము ఔపాధికము (అవాస్తవము) అని నిర్ణయము.

వ్యష్టిజీవులు సంసారులు గదా ! సమష్టిజీవుడైన హిరణ్యగర్భునకు సంసారిత్వమే స్వాభావికము అని చెప్పుట న్యాయము గదా ! అని సందేహింప బనిలేదు. ఏలయనగా, "తత్త్వమసి" ఇత్యాది శ్రుతులవలన సర్వజీవులకు అసంసారిత్వమే వాస్తవ మనియు సంసారిత్వము "తద్గుణసారత్వాత్ తద్వ్యపదేశః ప్రాజ్ఞవత్" అను న్యాయముచే బుద్ధ్యుపాధికల్పితము అనియు బాదరాయణమహర్షి నిర్ణయము చేసి యున్నారు.

అయినచో, వ్యష్టిజీవులమైన మనకును, సమష్టిజీవుడైన హిరణ్యగర్భునకును, భేదమేమి? ఆయనను మనము ఎందుకు ఉపాసింపవలెను? అను ప్రశ్న ఉదయించు చున్నది. దీనికి ప్రత్యుత్తరము చెప్పబడుచున్నది. సమష్టిజీవుడగు హిరణ్యగర్భుని యొక్క ఉపాధి జన్మసిద్ధ ధర్మ,జ్ఞాన,వైరాగ్య,ఐశ్వర్యాదులతో అత్యంతవిశుద్ధమైనది. వ్యష్టిజీవుల ఉపాధి రాగద్వేషాదులతో ఎక్కువగా మలినమైనది. ఈ మాలిన్య బాహుళ్యమునుబట్టి బహుస్థలములయందు వ్యష్టిజీవులను సంసారులుగా వర్ణించు చున్నారు.సమష్టిజీవుడగు హిరణ్యగర్భునియందు ఉపాధివిశుద్ధిని అనుసరించి ఈశ్వర గుణములుఆవిర్భవించుటచేత ఆయన ఈశ్వరకోటిలోని వాడే యని శ్రుతి స్మృతి వాదములు ప్రవృత్తము లయినవి. శ్రుతులు కొన్ని స్థలములయందు మాత్రమే హిరణ్య గర్భునకు సంసారిత్వమును చూపినవి. ఉపాధి తారతమ్యము, ఉత్కర్షాపకర్షలను బట్టి, అపకృష్ట ఉపాధి గల వ్యష్టి జీవులకు ఉత్కృష్టోపాధి గల సమష్టిజీవుడగు హిరణ్యగర్భుడు ఉపాస్యుడగుచున్నాడు. విద్యచేత ఉపాధుల నుండి పృథక్కరించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(వేఱుచేసి) కేవలాత్మస్వరూపమును దర్శించినపుడు వ్యష్టి, సమష్టి జీవులిరువురును పరమాత్మస్వరూపులే అని శ్రుతిస్మృతులు బోధించుచున్నవి.

తమ బుద్ధిబలముచేత ఆత్మతత్త్వమును నిరూపించుటకు తార్కికులు శ్రుతి స్మృతులను సరకుచేయక, కొందఱు ఆత్మ గలదనియు, మఱికొందఱు లేదనియు, కర్త అనియు, అకర్త అనియు విరుద్ధముగా నూహలు చేసి, శాస్త్రార్థమును వ్యాకుల మొనర్చినారు. "న తర్కేణ మతిరాపనేయా" తర్కబలముచే ఆత్మతత్త్వనిశ్చయము దుర్లభము. ఎవరు శాస్త్రానుసారముగా ధర్మాచరణ, ఈశ్వరోపాసనలు కలిగి, గర్వాహంకారములు లేక తత్త్వమును గ్రహించుటకు పూనుకొనుదురో, వారికి దేవతాది విషయమగు శాస్త్రార్థము ప్రత్యక్షవిషయములయిన పదార్థముల వలె నిశ్చితము.

"అథ యత్కించ ఇదమార్ద్రం తద్రేతసో ఽసృజత తదు సోమః ఏతావద్వా ఇదగ్ం సర్వం అన్నంచైవ అన్నాదశ్చ సోమ ఏవ అన్నమగ్ని రన్నాదః"

ప్రజాపతి అగ్న్యాది దేవతలను సృజించెను అని చెప్పబడెను. వారు ఆకలి కలిగియుండుటచే "అత్తా" (భోక్తా) భోక్తృస్వరూపులు. వారికి ఆహారము కావలసి నందున, ఇపుడు భోగ్యమగు అన్నము చెప్పబడుచున్నది.

అథ = అనంతరము, యత్కించ ఇదం ఆర్ద్రం = ద్రవరూపముగా నున్న అన్నమును, తద్రేతః అసృజత = తన రేతస్సునుండి సృజించెను. రేతస ఆప" అను శ్రుతిచే జలమును సృజించెను అని భావము. దేవతలకు ప్రీతికరమగు సోమము ద్రవాత్మకము అగుటచే జలరూపము అన్నము అయి యున్నది. "తమ సోమ ఏవ" కనుక ప్రాణులకు ఆహారమగు అన్నము సోమమే అయియున్నది. "ఏతావద్వా ఇదగ్ం సర్వం అన్నంచైవ అన్నాదశ్చ" = ఈ ప్రపంచమంతయు అన్న, అన్నాద స్వరూపమే (భోక్తృ, భోగ్యస్వరూపమే). ఇంతకంటె మించిన మఱియొక వస్తువు లేదు. "సోమఏవ అన్నం, అగ్నిరన్నాదః" = అన్నము సోమమే, అన్నాదుడు అగ్నియే. ఈ జగత్తు అగ్నీషోమాత్మకము. భోక్తలందఱు అగ్నిస్వరూపులు. భోజ్యమగు అన్నము సోమస్వరూపము. జలముచేత అగ్ని చల్లారినపుడు జలమును అగ్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాను, అగ్నిని అన్నముగాను గ్రహింపవలెను. సోమదేవతకు హవిస్సు లిచ్చునపుడు సోముడు అగ్నియే యగును. భోక్తృత్వ లక్షణమును బట్టి అగ్నియనియు, భోజ్యత్వ లక్షణమును బట్టి అన్నమనియు వ్యవహారము నియతము. ఈ అగ్నిషోమాత్మకమగు జగత్తు ప్రజాపతి స్వరూపముగా గ్రహించి "ఆ ప్రజాపతియే నేను" అని ఉపాసించువాడు ఏ దోషము చేతను, స్పృశింపబడడు, దేహపాతానంతరము ప్రజాపతి భావమును పొందును. ౫

అవ్యక్త కారణబ్రహ్మనుండి వ్యక్త జగదుత్పత్తి, తదభేదోపాసనా ఫలము -

"సైషా బ్రహ్మణః అతిసృష్టిః యత్ శ్రేయసో దేవాన్ అసృజత అథ యత్ మర్త్యస్సన్ అమృతాన్ అసృజత తస్మాత్ అతిసృష్టిః అతిసృష్ట్యాంహ అస్య ఏతస్యాం భవతి య ఏవం వేద"

ఆ యీ దేవతాసృష్టి ప్రజాపతి యొక్క అతిశయితమైన సృష్టి అయియున్నది. ఎందువలననగా, తాను మర్త్యుడై (యజమానుడై)యుండియు కర్మజ్ఞానము అనెడు అగ్నిచే సర్వపాపములను దహించి అమరులైన అగ్న్యాది దేవతలను సృజించెను. అందువలన ఈ దేవసృష్టి అతిసృష్టి అగుచున్నది, అనగా ఉత్కృష్ట కర్మజ్ఞానఫలము అగుచున్నది. ఈ అతిసృష్టి ప్రజాపతిస్వరూప మని ఎవడు ఉపాసించునో అతడు ప్రజాపతివలె స్రష్ట యగుచున్నాడు. ౬

బ్రా. తద్ధేదం తర్హ్యవ్యాకృత మాసీ త్తన్నామరూపాభ్యామేవ
వ్యాక్రియతాసౌ నామాయమిదగ్ం రూప ఇతి తదిద
మప్యేతర్హి నామరూపాభ్యామేవ వ్యాక్రియతేఽసౌ నామాయ
మిదగ్ం రూప ఇతి స ఏష ఇహ ప్రవిష్టః..ఆనఖాగ్రేభ్యో యథా
క్షురః క్షురధానేఽవహితః స్యా ద్విశ్వంభరో వా విశ్వంభర
కులాయే తం న పశ్యన్తి. అకృత్స్నో హి స ప్రాణన్నేవ

FORWARDED FREE OF COST WITH
THE COMPLIMENTS OF THE
DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA,
NEW DELHI.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాణో నామ భవతి. వదన్వాక్ పశ్యగ్ంశ్చక్షుః శృణ్వన్
శ్రోత్రం మన్వానో మన స్తాన్యస్యైతాని కర్మనామాన్యేవ.
స యోఽత ఏకైక ముపాస్తే న స వేదాకృత్స్నో
హ్యేషోఽత ఏకైకేన భవ త్యాత్మేత్యేవోపాసీతాత్ర హ్యేతే
సర్వ ఏకం భవన్తి. తదేతత్పదనీయ మస్య సర్వస్య యదయ
మాత్మాఽనేన హ్యేతత్సర్వం వేద. యథా హ వై పదేనాను
విన్దేదేవం కీర్తిగ్ం శ్లోకం విన్దతే య ఏవం వేద. ౭

శం. భా. తద్ధేదం తర్హ్యవ్యాకృత మాసీత్ - సర్వం వైదికం సాధనం జ్ఞానకర్మలక్షణం కర్త్రాద్యనేకకారకాపేక్షం ప్రజాపతిత్వఫలావసానం సాధ్య మేతావ దేవ - యదేత ద్వ్యాకృతం జగత్సంసారః. అథైతస్యైవ సాధ్యసాధనలక్షణస్య వ్యాకృతస్య జగతో వ్యాకరణా త్ప్రాగ్బీజావస్థా యా - తాం - నిర్దిదిక్ష త్యఙ్కురాది కార్యానుమితామివ వృక్షస్య - కర్మబీజోఽవిద్యాక్షేత్రో హ్యసౌ సంసారవృక్షః సమూల ఉద్ధర్తవ్య ఇతి. తదుద్ధరణే హి పురుషార్థ పరిసమాప్తిః. తథాచోక్తం "ఊర్ధ్వ మూలోఽవాక్శాఖ" ఇతి కాఠకే. గీతాసు చ, "ఊర్ధ్వమూల మధశ్శాఖ"మితి.పురాణేచ "బ్రహ్మవృక్షస్సనాతన" ఇతి.

తద్ధ - తదితి బీజావస్థం జగత్ప్రాగుత్పత్తేః తర్హి - తస్మిన్కాలే పరోక్షత్వా త్సర్వనామ్నాఽప్రత్యక్షాభిధానేనాభిధీయతే - భూతకాలసమ్బన్ధిత్వా దవ్యాకృతభావినో జగతః. సుఖగ్రహణార్థ మైతిహ్యప్రయోగో హ శబ్దః. ఏవం హ తదాసీ దిత్యుచ్య మానే సుఖం తాం పరోక్షామపి జగతోఽవస్థాం ప్రతిపద్యతే - యుధిష్ఠిరో హ కిల రాజాఽఽసీదిత్యుక్తే యద్వత్.ఇదం-వ్యాకృత నామరూపాత్మకం సాధ్యసాధనలక్షణం యథావర్ణిత మభిధీయతే. తదిదంశబ్దయోః పరోక్షప్రత్యక్షావస్థ జగద్వాచకయోః సామానాధికరణ్యా దేకత్వమేవ పరోక్ష ప్రత్యక్షావస్థస్య జగతోఽవగమ్యతే - తదే వేద మిదమేవ చ తదవ్యాకృత మాసీదితి. అథైవంసతి నాసత ఉత్పత్తి ర్న సతో వినాశః కార్యస్యే త్యవధృతం భవతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తత్- ఏవంభూతం జగదవ్యాకృతం సన్నామరూపాభ్యామేవ-నామ్నా రూపే ణైవచ వ్యాక్రియత. వ్యాక్రియతేతి కర్మ కర్తృ ప్రయోగా త్తత్స్వయమేవాత్మనైవ వ్యాక్రియత. వి ఆ అక్రియత - విస్పష్టనామ రూపవిశేషా వధారణమర్యాదం వ్యక్తి భావ మాపద్యత - సామర్థ్యా దాక్షిప్త నియన్తృ కర్తృసాధనక్రియానిమిత్తమ్. అసౌ నామేతి సర్వనామ్నాఽవిశేషాభిధానేన నామమాత్రం వ్యపదిశతి. దేవదత్తో యజ్ఞదత్త ఇతి వా నామాస్యేత్యసౌ నామాయం తథేదమితి శుక్ల కృష్ణాదీనా మవిశేషః. ఇదం శుక్ల మిదం కృష్ణంవా రూపమస్యేతీదం రూపః.తదిదం - అవ్యాకృతం వస్త్వేతర్హి- ఏతస్మిన్నపి కాలే నామరూపాభ్యామేవ వ్యాక్రియతేఽసౌ నామాయ మిదం రూప ఇతి.

యదర్థ స్సర్వశాస్త్రారమ్భో యస్మిన్నవిద్యయా స్వాభావిక్యా కర్తృక్రియా ఫలాధ్యారోపణా కృతా, యః కారణం సర్వస్య జగతో, యదాత్మకే నామరూపే సలిలాదివ స్వచ్ఛాన్మలమివ ఫేన మవ్యాకృతే వ్యాక్రియతే, యశ్చ తాభ్యాం నామ రూపాభ్యాం విలక్షణః స్వతో నిత్య శుద్ధ బుద్ధ ముక్తస్వభావః - స ఏషోఽవ్యాకృతే ఆత్మభూతే నామరూపే వ్యాకుర్వన్ బ్రహ్మాది స్తమ్బపర్యన్తేషు దేహేష్విహ కర్మ ఫలాశ్రయే ష్వశనాయాదిమత్సు ప్రవిష్టః.

నన్వవ్యాకృతం స్వయమేవ వ్యాక్రియతేత్యుక్తమ్. కథ మిదానీ ముచ్యతే పరఏవత్వాత్మా అవ్యాకృతం వ్యాకుర్వన్నిహ ప్రవిష్ట ఇతి. నైష దోషః - పరస్యా త్మనోఽవ్యాకృత జగదాత్మత్వేన వివక్షితత్వాత్. ఆక్షిప్త నియన్తృ కర్తృ క్రియా నిమిత్తం హి జగదవ్యాకృతం వ్యాక్రియతేత్యవోచామ. ఇదంశబ్దసామానాధికరణ్యా చ్చావ్యాకృతశబ్దస్య. యథేదం జగన్నియన్త్రాద్యనేక కారక నిమిత్తాది విశేషవత్ వ్యాకృతం - తథాఽపరిత్యక్తాన్యతమ విశేషవదేవ తదవ్యాకృతమ్. వ్యాకృతా వ్యాకృతమాత్రం తు విశేషః. దృష్టశ్చ లోకే వివక్షాత శ్శబ్దప్రయోగో గ్రామ ఆగతో, గ్రామః శూన్య ఇతి. కదాచిద్గ్రామశబ్దేన నివాసమాత్రవివక్షాయాం గ్రామశ్శూన్య ఇతి శబ్దప్రయోగో భవతి. కదాచి న్నివాసిజనవివక్షాయాం గ్రామ ఆగత ఇతి. కదాచి దుభయవివక్షాయామపి గ్రామశబ్దప్రయోగో భవతి - గ్రామం చ న ప్రవిశేదితి యథా - తద్వ దిహాపి జగదిద మవ్యాకృతం చేత్యభేదవివక్షాయా మాత్మానాత్మనో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ర్భవతి వ్యపదేశః. తథేదం జగదుత్పత్తి వినాశాత్మక మితి కేవల జగద్వ్యపదేశః తథా "మహా నజ ఆత్మా", "అస్థూలోఽనణుః","స ఏష నేతినేతీ"త్యాది కేవల ఆత్మ వ్యపదేశః.

నను పరేణ వ్యాకర్త్రా వ్యాకృతం సర్వతో వ్యాప్తం సర్వదా జగత్ - స కథమిహ ప్రవిష్టః పరికల్ప్యతే. అప్రవిష్టో హి దేశః పరిచ్ఛిన్నేన ప్రవేష్టుం శక్యతే- యథా పురుషేణ గ్రామాదిః. నాకాశేన కించిత్ - నిత్యప్రవిష్టత్వాత్. పాషాణే సర్పాదివద్ధర్మాన్తరేణేతి చేత్. అథాపి స్యాత్ - స పర ఆత్మా స్వేనైవ రూపేణ ప్రవివేశ. కింతర్హి. తత్స్థ ఏవ ధర్మాన్తరేణోపజాయతే - తేన ప్రవిష్ట ఇత్యుపచర్యతే యథా పాషాణే సహజోఽన్తఃస్థ స్సర్పో, నారికేలే వా తోయమ్. న- "తత్సృష్ట్వా తదేవానుప్రావిశ" దితి శ్రుతేః. యః స్రష్టా - స భావాన్తరమనాపన్న ఏవ కార్యం సృష్ట్వా పశ్చాత్ప్రావిశదితి హి శ్రూయతే.

యథా భుక్త్వా గచ్ఛతీతి భుజి గమి క్రియయోః పూర్వాపరకాలయో రితరేతరావిచ్ఛేదోఽవిశిష్టశ్చ కర్తా,-తద్వదిహాపి స్యాత్-నతు తత్స్థస్యైవ భావాన్తరోపజనన ఏతత్సమ్భవతి. నచ స్థానాన్తరేణ వియుజ్య స్థానాన్తరసంయోగలక్షణః ప్రవేశో నిరవయవస్యాపరిచ్ఛిన్నస్య దృష్టః.

సావయవ ఏవ-ప్రవేశ శ్రవణాదితి చేన్న - "దివ్యోహ్యమూర్తః పురుషః" "నిష్కలం నిష్క్రియ" మిత్యాది శ్రుతిభ్యః, సర్వవ్యపదేశ్య ధర్మశేష ప్రతిషేధ శ్రుతిభ్యశ్చ. ప్రతిబిమ్బప్రవేశవదితి చేన్న - వస్త్వన్తరేణ విప్రకర్షానుపపత్తేః. ద్రవ్యే గుణప్రవేశవదితి చేన్న - అనాశ్రితత్వాత్. నిత్యపరతన్త్రస్యైవాఽఽశ్రితస్య గుణస్య ద్రవ్యే ప్రవేశ ఉపచర్యతే-నతు బ్రహ్మణః స్వాతన్త్ర్యశ్రవణా త్తథా ప్రవేశ ఉపపద్యతే.

ఫలే బీజవదితి చేన్న-సావయవత్వ వృద్ధిక్షయోత్పత్తి వినాశాదిధర్మవత్త్వ ప్రసఙ్గాత్. నచైవం ధర్మవత్త్వం బ్రహ్మణః- "అజోఽజర" ఇత్యాది శ్రుతి న్యాయ విరోధాత్. అన్య ఏవ సంసారీ పరిచ్ఛిన్న ఇహ ప్రవిష్ట ఇతి చేన్న - "సేయం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేవతైక్షతే" త్యారభ్య "నామరూపే వ్యాకరవాణీ" తి తస్యా ఏవ ప్రవేశ వ్యాకరణ కర్తృత్వశ్రుతేః. తథా తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్" "స ఏత మేవ సీమానం విదార్యైతయా ద్వారా ప్రాపద్యత" "సర్వాణి రూపాణి విచిత్య ధీరో నామాని కృత్వాఽభివదన్యదాస్తే" "త్వం కుమార ఉతవా కుమారీ త్వం జీర్ణో దణ్డేన వఞ్చసి" "పురశ్చక్రే రూప" మితి చ మన్త్రవర్ణా న్న పరాదన్యస్య ప్రవేశః.

ప్రవిష్టానా మితరేతరభేదా త్పరానేకత్వమితిచే న్న - "ఏకో దేవో బహుధా సన్నివిష్టః. ఏకస్సన్ బహుధా విచచార" "త్వమేకోఽసి బహూ ననుప్రవిష్టః" "ఏకో దేవ స్సర్వభూతేషు గూఢః సర్వవ్యాపీ సర్వభూతాన్తరాత్మే" త్యాది శ్రుతిభ్యః ప్రవేశ ఉపపద్యతే - నోపపద్యత ఇతి తిష్ఠతు తావత్ - ప్రవిష్టానాం సంసారిత్వా త్తదనన్యత్వాచ్చ పరస్య సంసారిత్వ మితి చే న్న - అశనాయాద్యత్యయ శ్రుతేః.

సుఖిత్వ దుఃఖిత్వాది దర్శనా న్నేతి చే న్న - "న లిప్యతే లోకదుఃఖేన బాహ్య" ఇతి శ్రుతేః. ప్రత్యక్షాదివిరోధా దయుక్తమితి చే న్న - ఉపాధ్యాశ్రయజనిత విశేషవిషయత్వా త్ప్రత్యక్షాదేః. "న దృష్టే ర్ద్రష్టారం పశ్యేః" "విజ్ఞాతార మరే కేన విజానీయాత్" "అవిజ్ఞాతం విజ్ఞాత్రి" త్యాది శ్రుతిభ్యో నాత్మవిషయం విజ్ఞానమ్. కిం తర్హి. బుద్ధ్యాద్యుపాధ్యాత్మ ప్రతిచ్ఛాయావిషయమేవ సుఖితో దుఃఖితో ఽహ మిత్యేవమాది ప్రత్యక్షవిజ్ఞానమ్. అయమహమితి విషయేణ విషయిణ స్సామానాధి కరణ్యోపచారాత్. "నాన్యదతోఽస్తి ద్రష్టృ" త్యనాత్మప్రతిషేధాచ్చ. దేహావయవ విశేష్యత్వాచ్చ సుఖదుఃఖయో ర్విషయధర్మత్వమ్.

"ఆత్మనస్తు కామాయే" త్యాత్మార్థత్వశ్రుతే రయుక్తమితి చే న్న - "యత్ర వా అన్యదివ స్యా" దిత్యవిద్యావిషయాత్మార్థత్వాభ్యుపగమాత్. "తత్కేన కం పశ్యేత్" "నేహ నానాఽస్తి కించన" "తత్ర కో మోహః కశ్శోక" ఇత్యాది విద్యావిషయే తత్ప్రతిషేధాచ్చ నాత్మధర్మత్వమ్.

తార్కికసమయవిరోధా దయుక్తమితి చే న్న - యుక్త్యాప్యాత్మనో దుఃఖి త్వానుపపత్తేః. నహి దుఃఖేన ప్రత్యక్షవిషయేణాత్మనో విశేష్యత్వం - ప్రత్యక్షావిషయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్వాత్. ఆకాశస్య శబ్దగుణవత్త్వవదాత్మనో దుఃఖిత్వమితి చేన్న - ఏకప్రత్యయ విషయత్వానుపపత్తేః.

నహి సుఖగ్రాహకేణ ప్రత్యక్షవిషయేణ ప్రత్యయేన నిత్యానుమేయస్యాత్మనో విషయీకరణ ముపపద్యతే. తస్య చ విషయీకరణే ఆత్మన ఏకత్వా ద్విషయ్యభావ ప్రసఙ్గః. ఏకస్యైవ విషయవిషయిత్వం దీపవదితి చేన్న - యుగప దసమ్భవా దాత్మన్యంశానుపపత్తేశ్చ. ఏతేన విజ్ఞానస్య గ్రాహ్యగ్రాహకత్వం ప్రత్యుక్తమ్. ప్రత్యక్షానుమాన విషయయోశ్చ దుఃఖాత్మనో ర్గుణగుణిత్వేనానుమానం - దుఃఖస్య నిత్యమేవ ప్రత్యక్షవిషయత్వా ద్రూపాదిసామానాధికరణ్యాచ్చ. మనస్సంయోగజత్వేఽప్యాత్మని దుఃఖస్య సావయవత్వ విక్రియావత్త్వానిత్యత్వ ప్రసఙ్గాత్. నహ్యవికృత్య సంయోగి ద్రవ్యం గుణః కశ్చి దుపయన్నపయన్వా దృష్టః క్వచిత్. న చ నిరవయవం విక్రియమాణం దృష్టం క్వచి దనిత్యగుణాశ్రయం వా నిత్యమ్. నచాకాశ ఆగమవాదిభి ర్నిత్యతయాఽవగమ్యతే. నచాన్యో దృష్టాన్తోఽస్తి. విక్రియమాణమపి తత్ప్రత్యయానివృత్తే ర్నిత్యమేవేతిచే న్న - ద్రవ్యస్యావయవాన్యథాత్వవ్యతిరేకేణ విక్రియానుపపత్తేః. సావయవత్వేఽపి నిత్యత్వమితిచేన్న - సావయవ స్యావయవ సంయోగపూర్వకత్వే సతి విభాగోపపత్తేః. వజ్రాదిష్వదర్శనా న్నేతిచేన్న - అనుమేయత్వా త్సంయోగపూర్వత్వస్య. తస్మాన్నాత్మనో దుఃఖాద్యనిత్యగుణాశ్రయ త్వోపపత్తిః. పరస్యాదుఃఖిత్వేఽన్యస్యచ దుఃఖినోఽభావే దుఃఖోపశమనాయ శాస్త్రారమ్భోనర్థక్య మితి చేన్న - అవిద్యాఽధ్యారోపిత దుఃఖిత్వభ్రమాపోహార్థత్వాత్. ఆత్మని ప్రకృత సఙ్ఖ్యాపూరణ భ్రమాపోహవత్. కల్పిత దుఃఖ్యాత్మాభ్యుపగమాచ్చ.

జలసూర్యాది ప్రతిబిమ్బవ దాత్మప్రవేశశ్చ ప్రతిబిమ్బవ ద్వ్యాకృతే కార్యే ఉపలభ్యత్వమ్. ప్రాగుత్పత్తే రనుపలబ్ధ ఆత్మా పశ్చాత్కార్యే చ సృష్టే వ్యాకృతే బుద్ధేరన్త రుపలభ్యమానః సూర్యాదిప్రతిబిమ్బవ జ్జలాదౌ కార్యం సృష్ట్వా ప్రవిష్టఇవ లక్ష్యమాణో నిర్దిశ్యతే "సఏష ఇహ ప్రవిష్టః" "తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్" "స ఏతమేవ సీమానం విదార్యైతయా ద్వారా ప్రాపద్యత" "సేయం దేవతైక్షత హన్తాహమిమా స్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనానుప్రవిశ్య"త్యేవమాదిభిః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నహి సర్వగతస్య నిరవయవస్య దిగ్దేశకాలాన్తరాపక్రమణప్రాప్తిలక్షణః ప్రవేశః కదాచి దప్యుపపద్యతే. నచ పరాదాత్మనోఽన్యోఽస్తి-"నాన్యదతోఽస్తిద్రష్టృ నాన్యదతోఽస్తి శ్రోతృ"ఇత్యాది శ్రుతే రిత్యవోచామ. ఉపలబ్ధ్యర్థత్వాచ్చ సృష్టిప్రవేశస్థిత్యప్యయవాక్యానాం ఉపలబ్ధేః పురుషార్థశ్రవణాత్ "ఆత్మానమేవావై త్తస్మాత్తత్సర్వమభవత్" "బ్రహ్మవిదాప్నోతి పరమ్" "స యో హ వై తత్పరమం బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి" "ఆచార్యవాన్ పురుషో వేద" "తస్య తావదేవ చిర" మిత్యాది శ్రుతిభ్యః. "తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనన్తరమ్" "తద్ధ్యగ్ర్యం సర్వవిద్యానాం ప్రాపతే హ్యమృతం తత" ఇత్యాది స్మృతిభ్యశ్చ. భేదదర్శనాపవాదాచ్చ సృష్ట్యాదివాక్యానా మాత్మైకత్వదర్శనార్థపరత్వోపపత్తేః. తస్మాత్కార్యస్థస్యోపలభ్యత్వమేవ ప్రవేశ ఇత్యుపచర్యతే.

ఆనఖాగ్రేభ్యః -అనఖాగ్రమర్యాద మాత్మనశ్చైతన్య ముపలభ్యతే. తత్ర కథమివ ప్రవిష్ట ఇతి. ఆహ - యథా లోకే క్షురధానే - క్షురో ధీయతేఽస్మిన్నితి క్షురధానమ్. తస్మిన్నాపితోపస్కరాధానే క్షురోఽన్తఃస్థో యథోపలభ్యతేఽవహితః - ప్రవేశిత స్స్యాత్. యథావా విశ్వంభరః - అగ్నిః. విశ్వస్య భరణా ద్విశ్వంభరః. కులాయే-నీడే. అగ్నిః కాష్ఠాదా వవహితః. స్యా దిత్యనువర్తతే. తత్రహి సమథ్యమాన ఉపలభ్యేతే. యథాచ క్షురః క్షురధానైకదేశేఽవస్థితో, యథావాగ్నిః కాష్ఠాదౌ సర్వతో వ్యాప్యావస్థితః,-ఏవం సామాన్యతో విశేషతశ్చ దేహం సంవ్యాప్యావస్థిత ఆత్మా. తత్రహి స ప్రాణనాదిక్రియావాన్ దర్శనాదిక్రియావాంశ్చోపలభ్యతే. తస్మా త్తత్రైవం ప్రవిష్టం తమాత్మానం ప్రాణనాదిక్రియావిశిష్టం న పశ్యన్తి - నోపలభన్తే.

నన్వప్రాప్తప్రతిషేధోఽయం తన్నపశ్యన్తీతి - దర్శనస్యాప్రకృతత్వాత్. నైష దోషః. సృష్ట్యాదివాక్యానా మాత్మైకత్వప్రతిపత్త్యర్థపరత్వాత్ ప్రకృతమేవ తస్య దర్శనమ్"రూపం రూపం ప్రతిరూపో బభూవ తదస్య రూపం ప్రతిచక్షణాయేతి" మన్త్రవర్ణాత్.

తత్ర ప్రాణనాది క్రియావిశిష్టస్య దర్శనే హేతు మాహ-అకృత్స్నః-అసమస్తో హి - యస్మాత్సః - ప్రాణనాదిక్రియావిశిష్టః. కుతఃపున రకృత్స్నత్వ మితి ఉచ్యతే - ప్రాణన్నేవ - ప్రాణనక్రియామేవ కుర్వన్ ప్రాణో నామ -ప్రాణసమాఖ్యః. ప్రాణాని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధానో భవతి. ప్రాణనక్రియాకర్తృత్వాద్ధి ప్రాణః ప్రాణితీత్యుచ్యతే- నాన్యాం క్రియాం కుర్వన్ - యథా లావకః పాచక ఇతి. తస్మాత్క్రియాన్తర విశిష్టస్యానుపసంహారా దకృత్స్నో హి సః.

తథావదనక్రియాం కుర్వన్వక్తీతి వాక్. పశ్యంశ్చక్షుః - చష్ట ఇతి చక్షుర్ద్రష్టా. శృణ్వన్ శృణోతీతి శ్రోత్రమ్. ప్రాణన్నేవ ప్రాణో వదన్వాగిత్యాభ్యాం క్రియా శక్త్యుద్భవః ప్రదర్శితో భవతి. పశ్యంశ్చక్షుః శృణ్వన్ శ్రోత్ర మిత్యాభ్యాం విజ్ఞాన శక్త్యుద్భవః ప్రదర్శ్యతే-నామరూపవిషయత్వా ద్విజ్ఞానశక్తేః. న హి నామరూప వ్యతిరిక్తం విజ్ఞేయమస్తి-తయో శ్చోపలబ్ధికరణం చక్షుశ్శ్రోత్రే. క్రియా చ నామరూప సాధ్యా ప్రాణసమవాయినీ. తస్యాః ప్రాణాశ్రయాయా అభివ్యక్తౌ వాక్కరణమ్. తథా పాణి పాద పాయూపస్థాఖ్యాని. సర్వేషా ముపలక్షణార్థా వాక్. ఏతదేవహి సర్వం వ్యాకృతమ్."త్రయం వా ఇదం నామరూపం కర్మే"తి హి వక్ష్యతి. "మన్వానో మనః మనుత" ఇతి. జ్ఞానశక్తివికాసానాం సాధారణం మనః మనుతేఽనేనేతి.పురుషస్తు కర్తా సన్మన్వానో మన ఇత్యుచ్యతే.

తాన్యేతాని-ప్రాణాదీన్యస్య - ఆత్మనః కర్మనామాని-కర్మజాని నామాని. కర్మనామాన్యేవ-నతు వస్తుమాత్రవిషయాణి-అతో న కృత్స్నాత్మవస్త్వవద్యోతకాని. ఏవం హ్యసావాత్మా ప్రాణనాదిక్రియయా తత్తత్క్రియాజనిత ప్రాణాదినామ రూపాభ్యాం వ్యాక్రియమాణోఽవద్యోత్యమానోఽపి.

స యోఽతః-అస్మాత్ప్రాణనాది క్రియాసముదాయా దేకైకం ప్రాణం చక్షురితి వా విశిష్ట మనుపసంహృతేతర విశిష్టక్రియాత్మకం మనసాఽయమాత్మేత్యుపాస్తే - చిన్తయతి. న స వేద - న స జానాతి బ్రహ్మ. కస్మాత్. అకృత్స్నః - అసమస్తో హి - యస్మాదేషః - ఆత్మా. అస్మాత్ప్రాణనాది సముదాయా దతః ప్రవిభక్త ఏకైకేన విశేషణేన విశిష్ట ఇతరధర్మాన్తరానుపసంహారా ద్భవతి. యావదయ మేవం వేద-పశ్యామి శృణోమి స్పృశామీతి వా స్వభావప్రవృత్తివిశిష్టం వేద. తావదజ్ఞ స్యాకృత్స్న మాత్మానం న వేద.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథంపునః పశ్యన్ వేదేతి. ఆహ. ఆత్మేత్యేవ - ఆత్మా ఇతి - ప్రాణనాదీని విశేషణాని యాన్యుక్తాని - తాని యస్య సః. ఆప్నువం స్తానాత్మేత్యుచ్యతే. స తథా కృత్స్నవిశేషోపసంహారీ సన్కృత్స్నో భవతి - వస్తుమాత్రరూపేణ హి ప్రాణా ద్యుపాధి విశేషక్రియాజనితాని విశేషణాని వ్యాప్నోతి. తథా చ వక్ష్యతి "ధ్యాయతీవ లేలాయతీ"వేతి. తస్మా దాత్మేత్యేవోపాసీత. ఏవం కృత్స్నోహ్యసౌ స్వేన వస్తు రూపేణ గృహ్యమాణో భవతి. కస్మాత్కృత్స్న ఇత్యాశఙ్క్యాహ- అత్ర - అస్మి న్నాత్మని హి - యస్మాన్నిరుపాధికే జలసూర్యప్రతిబిమ్బభేదా ఇవ ఆదిత్యే ప్రాణా ద్యుపాధికృతా విశేషాః ప్రాణాదికర్మజ నామాభిధేయా యథోక్తా హ్యేతే ఏకం - అభిన్నతాం భవన్తి - ప్రతిపద్యన్తే.

అత ఆత్మేత్యేవోపాసీతేతి. అత్మేత్యేవోపాసీతేతి నాపూర్వవిధిః-పక్షే ప్రాప్త త్వాత్. "యత్సాక్షా దపరోక్షాద్బ్రహ్మ" "కతమ ఆత్మేతి యోఽయం విజ్ఞానమయ" ఇత్యేవమాద్యాత్మప్రతిపాదనపరాభిః శ్రుతిభి రాత్మవిషయం విజ్ఞాన ముత్పాదితమ్. తత్రాత్మస్వరూపవిజ్ఞానేనైవ తద్విషయానాత్మాభిమానబుద్ధిః కారకాది క్రియాఫలా ధ్యారోపణాత్మికాఽవిద్యా నివర్తితా. తస్యాం నివర్తితాయాం కామాదిదోషానుపపత్తే రనాత్మచిన్తానుపపత్తిః-పారిశేష్య దాత్మచిన్తైవ. తస్మా త్తదుపాసన మస్మిన్పక్షే న విధా తవ్యం-ప్రాప్తత్వాత్.

తిష్ఠతు తావత్పాక్షిక్యాత్మోపాసనప్రాప్తిః - నిత్యా వేతి. అపూర్వవిధిస్స్యాత్ - జ్ఞానోపాసనయో రేకత్వే సత్యప్రాప్తత్వాత్. న స వేదేతి విజ్ఞానం ప్రస్తుత్యాత్మేవో పాసీతేత్యభిధానా ద్వేదోపాసనశబ్దయో రేకార్థతాఽవగమ్యతే. "అనేన హ్యేతత్సర్వం వేద" "ఆత్మాన మేవావై"దిత్యాది శ్రుతిభ్యశ్చ విజ్ఞాన ముపాసనమ్. తస్యచాప్రాప్తత్వా ద్విధ్యర్థత్వమ్.

నచ స్వరూపాన్వాఖ్యానే పురుషప్రవృత్తి రుపపద్యతే - తస్మా దపూర్వవిధి రేవాయమ్. కర్మవిధిసామాన్యాచ్చ. యథా "యజేత, జుహుయా" దిత్యాదయః కర్మ విధయః - న తై రస్యాత్మేత్యేవోపాసీత "ఆత్మా వా అరే ద్రష్టవ్య" ఇత్యథాత్మో పాసనవిధే ర్విశేషోఽవగమ్యతే. మానసక్రియాత్వాచ్చ విజ్ఞానస్య. యథా "యస్యై దేవతాయై హవిర్గృహీతం స్యా త్తాం మనసా ధ్యాయే ద్వషట్కరిష్య" న్నిత్యాద్యా మానసీ క్రియా విధీయతే - తథాఽఽత్మేత్యేవోపాసీత. "మన్తవ్యో నిదిధ్యాసితవ్య"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇత్యాద్యా క్రియైవ విధీయతే జ్ఞానాత్మికా. తథాఽవోచామ వేదోపాసన శబ్దయో రేకార్థత్వమితి.

భావనాంశ త్రయోపపత్తేశ్చ. యథా హి యజేతేత్యస్యాం భావనాయాం కిం కేన కథమితి భావ్యాద్యాకాఙ్క్షాపనయకారణ మంశత్రయ ముపగమ్యతే - తథోపాసీతే త్యస్యామపి భావనాయాం విధీయమానాయాం కిముపాసీత - కేనోపాసీత కథముపాసీ తేత్యస్యా మాకాఙ్క్షాయా మాత్మాన ముపాసీత మనసా త్యాగ బ్రహ్మచర్య శమ దమో పరమ తితిక్షాదీతికర్తవ్యతా సంయుక్త ఇత్యాది శాస్త్రేణైవ సమర్ప్యతేఽంశత్రయమ్.

యథాచ కృత్స్నస్య దర్శపూర్ణమాసాది విధ్యుద్దేశత్వేనోపయోగః. ఏవ మౌపనిషదాత్మోపాసనప్రకరణ స్యాత్మోపాసనవిధ్యుద్దేశత్వే నైవోపయోగః. "నేతి నేతి" "అస్థూలం" "ఏకమేవాద్వితీయం" "అశనాయాద్యతీత" ఇత్యేవ మాదివాక్యానా ముపాస్యాత్మస్వరూపవిశేష సమర్పణేనోపయోగః. ఫలంచ మోక్షోఽవిద్యానివృత్తిర్వా.

అపరే వర్ణయన్తి - ఉపాసనేనాత్మవిషయం విశిష్టం విజ్ఞానాన్తరం భావయేత్- తేనాత్మా జ్ఞాయతే. అవిద్యానివర్తకం చ తదేవ. నాత్మవిషయం వేదవాక్యజనితం విజ్ఞాన మిత్యేతస్మిన్నర్థే వచనాన్యపి - "విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత" "ద్రష్టవ్యః శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః" "సోఽన్వేష్టవ్య స్స విజిజ్ఞాసితవ్య" ఇత్యాదీని.

న - అర్థాన్తరాభావాత్. నహ్యాత్మేత్యేవోపాసీతే త్యపూర్వవిధిః. కస్మాత్. ఆత్మ స్వరూపకథనానా మనాత్మప్రతిషేధవాక్యజనిత విజ్ఞానవ్యతిరేకేణార్థాన్తరస్య కర్తవ్యస్య మానసస్య బాహ్యస్యవాఽభావాత్. తత్రహి విధేస్సాఫల్యం - యత్ర విధివాక్య శ్రవణమాత్రజనిత విజ్ఞానవ్యతిరేకేణ పురుషప్రవృత్తి ర్గమ్యతే - యథా "దర్శ పూర్ణమాసాభ్యాం స్వర్గకామో యజే" తేత్యేవమాదౌ.

నహి దర్శపూర్ణమాసవిధివాక్యజనిత విజ్ఞానమేవ దర్శపూర్ణమాసానుష్ఠానమ్. తచ్చాధికారా ద్యపేక్షానుభావి. నతు "నేతినేతీ" త్యాత్మప్రతిపాదక వాక్యజనిత విజ్ఞాన వ్యతిరేకేణ దర్శపూర్ణమాసాదివ త్పురుషవ్యాపార స్సమ్భవతి - సర్వవ్యాపారోప శమహేతుత్వా త్తద్వాక్యజనిత విజ్ఞానస్య. నహ్యుదాసీనవిజ్ఞానం ప్రవృత్తిజనకమ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అబ్రహ్మానాత్మవిజ్ఞాన నివర్తకత్వాచ్చ "ఏకమేవాద్వితీయం" "తత్త్వమసీ" త్యేవమాది వాక్యానామ్. నచ తన్నివృత్తౌ ప్రవృత్తి రుపపద్యతే - విరోధాత్.

వాక్యజనిత విజ్ఞానమాత్రా న్నాబ్రహ్మానాత్మవిజ్ఞాన నివృత్తిరితి చేన్న - "తత్త్వమసి" "నేతినేతి" "ఆత్మైవేదమ్" "ఏకమేవాద్వితీయమ్" "బ్రహ్మైవేద మమృతమ్" "నాన్య దతోఽస్తి ద్రష్టృ" "తదేవ బ్రహ్మ త్వం విద్ధీ" త్యాది వాక్యానాం తద్వాదిత్వాత్. ద్రష్టవ్యవిదే ర్విషయసమర్పకాణ్యేతానీతి చేన్న - అర్థాన్తరాభావా దిత్యుక్తోత్తరత్వాత్. ఆత్మవస్తుస్వరూప సమర్పకై రేవ వాక్యైః "తత్త్వమసీ"త్యాదిభిః శ్రవణకాల ఏవ తద్దర్శనస్య కృతత్వా ద్ద్రష్టవ్యవిధే ర్నానుష్ఠానాన్తరం కర్తవ్య మిత్యుక్తోత్తర మేతత్.

ఆత్మస్వరూపాన్వాఖ్యానమాత్రేణాత్మవిజ్ఞానే విధి మన్తరేణ న ప్రవర్తత ఇతి చేన్న - ఆత్మవాది వాక్యశ్రవణేనాత్మవిజ్ఞానస్య జనితత్వాత్. కిం భోః కృతస్య కరణమ్. తచ్ఛ్రవణేఽపి న ప్రవర్తత ఇతి చేన్న - అనవస్థాప్రసఙ్గాత్. యథాఽఽత్మవాది వాక్యార్థశ్రవణే విధి మన్తరేణ న ప్రవర్తతే - తథా విధివాక్యార్థశ్రవణేఽపి విధి మన్తరేణ న ప్రవర్తిష్యత ఇతి విధ్యన్తరాపేక్షా - తథా తదర్థశ్రవణేఽపీత్యనవస్థా ప్రసజ్యేత.

వాక్యజనితాత్మజ్ఞాన స్మృతిసన్తతే శ్శ్రవణవిజ్ఞానమాత్రా దర్థాన్తరత్వమితి చేన్న - అర్థప్రాప్తత్వాత్. యదైవాత్మప్రతిపాదక వాక్యశ్రవణా దాత్మవిషయం విజ్ఞాన ముత్పద్యతే - తదైవ తదుత్పద్యమానం తద్విషయం మిథ్యాజ్ఞానం నివర్తయ దేవోత్పద్యతే. ఆత్మవిషయ మిథ్యాజ్ఞాననివృత్తౌ చ తత్ప్రభవాః స్మృతయో న భవన్తి స్వాభావిక్యోఽనాత్మవస్తుభేదవిషయాః. అనర్థత్వావగతేశ్చ. ఆత్మావగతౌ హి సత్యా మన్యద్వస్త్వనర్థత్వేనావగమ్యతే - అనిత్యదుఃఖాశుద్ధ్యాది బహుదోషవత్త్వాత్, ఆత్మవస్తునశ్చ తద్విలక్షణత్వాత్.

తస్మాదనాత్మవిజ్ఞాన స్మృతీనా మాత్మావగతే రభావప్రాప్తిః - పారిశేష్యా దాత్మైక విజ్ఞానస్మృతిసన్తతే రర్థత ఏవ భావా న్న విధేయత్వమ్. శోక మోహ భయాయాసాది దుఃఖదోష నివర్తకత్వాచ్చ తత్స్మృతేః. విపరీతజ్ఞానప్రభవో హి శోకమోహాది దోషః. తథాచ "తత్ర కో మోహః" "విద్వాన్నబిభేతి కుతశ్చన" "అభయం వై జనక ప్రాప్తోఽసి" "భిద్యతే హృదయగ్రన్థి" రిత్యాది శ్రుతయః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిరోధ స్తర్హ్యర్థాన్తరమితి చేత్. అథాపి స్యా చ్చిత్తవృత్తినిరోధస్య వేద వాక్యజనితాత్మవిజ్ఞానా దర్థాన్తరత్వాత్, తన్త్రాన్తరేషు చ కర్తవ్యతయాఽవగతత్వా ద్విధేయత్వమితి చే న్న - మోక్షసాధనత్వేనానవగమాత్. నహి వేదాన్తేషు బ్రహ్మాత్మ విజ్ఞానా దన్యత్పరమపురుషార్థ సాధనత్వేనావగమ్యతే "ఆత్మాన మేవావై త్తస్మా త్తత్సర్వ మభవత్" "బ్రహ్మవిదాప్నోతి పరమ్" "స యోహ వై తత్పరమం బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి" "ఆచార్యవాన్ పురుషో వేద" "తస్య తావదేవ చిరమ్" "అభయం హి వై బ్రహ్మ భవతి య ఏవం వేదే"త్యేవమాది శ్రుతిశతేభ్యః.

అనన్యసాధనత్వాచ్చ నిరోధస్య. నహ్యాత్మవిజ్ఞాన తత్స్మృతి సన్తానవ్యతిరేకేణ చిత్తవృత్తినిరోధస్య సాధన మస్తి. అభ్యుపగమ్యేద ముక్తమ్. నతు బ్రహ్మవిజ్ఞాన వ్యతిరేకేణాన్యన్మోక్షసాధన మవగమ్యతే. ఆకాఙ్క్షాఽభావాచ్చ భావనాఽభావః. యదుక్తం "యజేతే"త్యేవమాదౌ కిం కేన కథమితి భావనాఽఽకాఙ్క్షాయాం ఫల సాధనేతి కర్తవ్యతాభి రాకాఙ్క్షాపనయనం యథా - తద్వదిహాప్యాత్మవిజ్ఞానవిధా వప్యుపపద్యత ఇతి - తదసత్ - "ఏకమేవాద్వితీయం" "తత్త్వమసి" "నేతినేతి" "అనన్తర మబాహ్యమ్" "అయమాత్మా బ్రహ్మ" ఇత్యాది వాక్యార్థవిజ్ఞాన సమకాల మేవ సర్వాకాఙ్క్షావినివృత్తేః. న చ వాక్యార్థవిజ్ఞానే విధిప్రయుక్తః ప్రవర్తతే. విధ్యన్తర ప్రయుక్తౌ చానవస్థాదోష మవోచామ. నచ "ఏకమేవాద్వితీయం బ్రహ్మ" ఇత్యాదివాక్యేషు విధి రవగమ్యతే - ఆత్మస్వరూపాన్వాఖ్యానేనైవావసితత్వాత్.

వస్తుస్వరూపాన్వాఖ్యానమాత్రత్వా దప్రామాణ్య మితి చేత్. అథాపి స్యా ద్యథా "సోఽరోదీ ద్యదరోదీ త్తద్రుద్రస్య రుద్రత్వ" మిత్యేవమాదౌ వస్తుస్వరూపా న్వాఖ్యానమాత్రత్వా దప్రామాణ్యమ్. ఏవ మాత్మార్థవాక్యానామపీతి చే న్న - విశేషాత్. న వాక్యస్య వస్త్వన్వాఖ్యానం, క్రియాన్వాఖ్యానం వా ప్రామాణ్యాప్రామాణ్యే కారణమ్ - కిం తర్హి. నిశ్చితఫలవద్విజ్ఞానోత్పాదకత్వమ్. తద్యత్రాస్తి తత్ప్రమాణం వాక్యమ్. యత్ర నాస్తి తదప్రమాణమ్. కించ-భోః పృచ్ఛామ స్త్వా మాత్మస్వరూపాన్వాఖ్యానపరేషు వాక్యేషు ఫలవన్నిశ్చితం చ విజ్ఞాన ముత్పద్యతే-నవా. ఉత్పద్యతే చేత్-కథ మప్రా మాణ్యమితి. కింవా న పశ్యస్యవిద్యా శోక మోహ భయాది సంసారబీజదోషనివృత్తిం విజ్ఞానఫలం,న శృణోషి వా కిమ్? "తత్ర కో మోహః కశ్శోకః ఏకత్వ మనుపశ్యతః" "మన్త్రవిదేవాస్మి నాత్మవిత్సోఽహం భగవః శోచామి తం మా భగవాన్ఛోకస్య పారం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తారయ” త్విత్యేవమా ద్యుపనిషద్వాక్యశతాని. ఏవం విద్యతే కిం సోఽరోదీదిత్యాదిషు నిశ్చితం ఫలవచ్చ విజ్ఞానమ్. నచే ద్విద్యతే - అస్త్వప్రామాణ్యమ్. తదప్రామాణ్యే ఫలవ న్నిశ్చిత విజ్ఞానోత్పాదకస్య కిమిత్యప్రామాణ్యం స్యాత్. తదప్రామాణ్యేచ దర్శపూర్ణమాసాది వాక్యేషు కో విస్రమ్భః.

నను దర్శపూర్ణమాసాది వాక్యానాం పురుషప్రవృత్తి విజ్ఞానోత్పాదకత్వాత్ప్రామాణ్యం - ఆత్మవిజ్ఞానవాక్యేషు తన్నాస్తీతి. సత్యమేవ. నైష దోషః - ప్రామాణ్యకారణోపపత్తేః. ప్రామాణ్యకారణం చ యథోక్తమేవ - నాన్యత్. అలంకారశ్చాయం యత్సర్వప్రవృత్తిబీజనిరోధ ఫలవద్విజ్ఞానోత్పాదకత్వ మాత్మప్రతిపాదకవాక్యానాం - నాప్రామాణ్యకారణమ్.

యత్తూక్తం “విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీ”తేత్యాది వచనానాం వాక్యార్థవిజ్ఞాన వ్యతిరేకేణోపాసనార్థత్వ మితి - సత్యమేతత్. కింతు నాపూర్వవిధ్యర్థతా - పక్షప్రాప్తస్య నియమార్థతైవ.

కథంపున రుపాసనస్య పక్షప్రాప్తిః - యావతా పారిశేష్యా దాత్మవిజ్ఞాన స్మృతిసన్తతి ర్నిత్యైవేత్యభిహితమ్. బాఢమ్. యద్యప్యేవం - శరీరారమ్భకస్య కర్మణో నియతఫలత్వా త్సమ్యక్ జ్ఞానప్రాప్తా వప్యవశ్యంభావినీ ప్రవృత్తి ర్వాఙ్మనఃకాయానాం - లబ్ధవృత్తేః కర్మణో బలీయస్త్వాత్ - ముక్తేష్వాదిప్రవృత్తివత్. తేన పక్షే ప్రాప్తం జ్ఞానప్రవృత్తిదౌర్బల్యమ్.

తస్మా త్త్యాగ వైరాగ్యాది సాధనబలావలమ్బేనాత్మవిజ్ఞాన స్మృతిసన్తతి ర్నియన్తవ్యా భవతి - నత్వపూర్వా కర్తవ్యా - ప్రాప్తత్వా దిత్యవోచామ. తస్మాత్ప్రాప్తవిజ్ఞాన స్మృతిసన్తాన నియమవిధ్యర్థాని “విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీతే”త్యాది వాక్యాని - అన్యార్థాసమ్భవాత్.

అనాత్మోపాసనమిద మితి శబ్దప్రయోగాత్. యథా ప్రియ మిత్యేత దుపాసీతేత్యాదౌ. న ప్రియాది గుణ ఏవోపాస్యః. కింతర్హి. క్రియాదిగుణవత్ప్రాణాద్యేవోపాస్యం తథేహాపీతి పరాత్మశబ్దప్రయోగా దాత్మగుణవ దనాత్మవస్తూపాస్య మితి గమ్యతే. ఆత్మోపాస్యత్వ వాక్యవైలక్షణ్యాచ్చ. పరేణ చ వక్ష్యతి “ఆత్మానమేవ లోకముపాసీతే”తి - తత్ర వాక్యే ఆత్మైవోపాస్యత్వేనాభిప్రేతః - ద్వితీయాశ్రవణా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాత్మాన మేవేతి. ఇహాతు న ద్వితీయా శ్రూయతే, ఇతి పరస్యాత్మశబ్ద ఆత్మేత్యేవోపాసీతేతి, అతో నాత్మోపాస్య ఆత్మగుణశ్చాన్య ఇతి త్వవగమ్యతే. న - వాక్యశేషే ఆత్మన ఉపాస్యత్వేనావగమాత్. అస్యైవ వాక్యస్య శేషే ఆత్మైవోపాస్యత్వేనావగమ్యతే - "తదేతత్పదనీయ మస్య సర్వస్య యదయ మాత్మాఽన్తరతరం యదయమాత్మా" "ఆత్మానమేవావై"దితి.

ప్రవిష్టస్య దర్శనప్రతిషేధా దనుపాస్యత్వ మితి చేత్. యస్యైవాత్మనః ప్రవేశ ఉక్తః - తస్యైవ దర్శనం వార్యతే - తన్న పశ్యన్తీతి ప్రకృతోపాదానాత్. తస్మా దాత్మనోఽనుపాస్యత్వ మితి చేన్న - అకృత్స్నత్వదోషాత్. దర్శనప్రతిషేధోఽకృత్స్నత్వ దోషాభిప్రాయేణ - నాత్మోపాస్యత్వప్రతిషేధాయ - ప్రాణనాది క్రియా విశిష్టత్వేన విశేషణాత్. ఆత్మనశ్చే దుపాస్యత్వ మనభిప్రేతం - ప్రాణనా ద్యేకైక క్రియావిశిష్ట స్యాత్మనోఽకృత్స్నత్వవచన మనర్థకం హ్యాదకృత్స్నో హ్యేషోఽత ఏకైకేన భవతీతి. అనేకైకవిశిష్ట స్త్వాత్మా కృత్స్నత్వా దుపాస్య ఏవేతి సిద్ధమ్.

యస్త్వాత్మశబ్దస్యేతి పరః ప్రయోగః - ఆత్మశబ్దప్రత్యయయో రాత్మతత్త్వస్య పరమార్థతోఽవిషయత్వజ్ఞాపనార్థమ్. అన్యథాఽఽత్మాన ముపాసీతే త్యేవ మవక్ష్యత్. తథాచార్థాదాత్మని శబ్దప్రత్యయా వనుజ్ఞాతౌ స్యాతామ్. తచ్చానిష్టం - "నేతినేతి" "విజ్ఞాతారం త మరే కేన విజానీయాత్" "అవిజ్ఞాతం విజ్ఞాతృ" "యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహే"త్యాది శ్రుతిభ్యః. యత్తు "ఆత్మానమేవ లోక ముపాసీ" తేతి - తదనాత్మోపాసనప్రసఙ్గనివృత్తిపరత్వా న్న వాక్యాన్తరమ్.

అవిజ్ఞాతత్వసామాన్యాదాత్మా జ్ఞాతవ్యోఽనాత్మా చ - తత్ర కస్మాదాత్మోపాసన ఏవ యత్న ఆస్థీయతే ఆత్మేత్యేవోపాసీతేతి - నేతరవిజ్ఞాన ఇతి. అత్రోచ్యతే - తదేతదేవ - ప్రకృతం పదనీయం - గమనీయం. నాన్యత్. అస్య సర్వస్యేతి నిర్ధారణార్థా షష్ఠీ. అస్మిన్ సర్వస్మిన్నిత్యర్థః. యదయమాత్మా - యదేతదాత్మ తత్త్వమ్. కిం న విజ్ఞాతవ్య మేవాన్యత్. న కింతర్హి. జ్ఞాతవ్యత్వేఽపి న పృథ గ్జ్ఞానాన్తర మపేక్షతే ఆత్మజ్ఞానాత్. కస్మాత్ అనేన - ఆత్మజ్ఞానేన హి - యస్మా దేతత్సర్వం-అనాత్మజాత మన్య ద్యత్తత్సర్వం సమస్తం వేద-జానాతి. నన్వన్యజ్ఞానే జ్ఞాన్నాన్యస్య నయత ఇతి. అస్య పరిహారం దున్దుభ్యాది గ్రన్థేన వక్ష్యామః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథంపున రేతత్పదనీయమితి. ఉచ్యతే - యథాహ వై లోకే పదేన-గవాది ఖురాఙ్కితో దేశః పద మిత్యుచ్యతే. తేన పదేన. నష్టం వివిత్సితం పశుం పదేనాన్విష్యమాణోఽనువిన్దేత్-లభేత ఏవ మాత్మని లబ్ధే సర్వ ముపలభత ఇతి. నన్వాత్మని విజ్ఞాతే సర్వ మన్యత్ జ్ఞాయత ఇతి జ్ఞానే ప్రకృతే కథం లాభోఽప్రకృత ఉచ్యత ఇతి.న. జ్ఞానలాభయో రేకార్థత్వస్య వివక్షితత్వాత్ ఆత్మనో హ్యలాభోఽజ్ఞాన మేవ తస్మాద్ జ్ఞాన మేవాత్మనో లాభః.నానాత్మలాభవ దప్రాప్తిలక్షణ ఆత్మలాభః-లబ్ధృ లబ్ధవ్యయో ర్భేదాభావాత్.

యత్ర హ్యాత్మనోఽనాత్మా లబ్ధవ్యో భవతి-తత్రాత్మా లబ్ధా. లబ్ధవ్యోఽనాత్మా సచాప్రాప్తః ఉత్పాద్యాది క్రియావ్యవహితః కారకవిశేషోపాదానేన క్రియావిశేష ముత్పాద్య లబ్ధవ్యః. సత్వప్రాప్తప్రాప్తిలక్షణోఽనిత్యః. మిథ్యా - అజ్ఞానజనిత కామక్రియా ప్రభవత్వాత్ -స్వప్నే పుత్రాదిలాభవత్. అయంతు తద్విపరీత ఆత్మా. ఆత్మత్వాదేవ నోత్పాద్యాది క్రియావ్యవహితః.

అతో నిత్యలబ్ధస్వరూపత్వేఽపి సత్యవిద్యామాత్రం వ్యవధానం - యథా గృహ్యమాణాయా అపి శుక్తికాయాః విపర్యయేణ రజతాభాసాయా అగ్రహణం విపరీతజ్ఞానవ్యవధానమాత్రం - తథా గ్రహణం జ్ఞానమాత్ర మేవ - విపరీత జ్ఞాన వ్యవధానాపోహార్థత్వాత్ జ్ఞానస్య. ఏవ మిహాస్యాత్మనోఽలాభోఽవిద్యామాత్రవ్యవ ధానం -తస్మా ద్విద్యయా తదపోహనమాత్ర మేవ లాభః-నాన్యః కదాచి దుపపద్యతే. తస్మాదాత్మలాభే జ్ఞానా దర్థాన్తరసాధనస్యానర్థక్యం వక్ష్యామః. తస్మా న్నిరాశఙ్క మేవ జ్ఞానలాభయో రేకార్థత్వం వివక్ష న్నాహ జ్ఞానం ప్రకృత్యానువిన్దేదితి - విన్దతే ర్లాభార్థత్వాత్.

గుణవిజ్ఞానఫల మిద ముచ్యతే - యథాఽయమాత్మా నామరూపానుప్రవేశేన ఖ్యాతిం గతః, ఆత్మేత్యాది నామరూపాభ్యాం ప్రాణాదిసంహతిం చ-శ్లోకం ప్రాప్తవా నితి - ఏవం యో వేద స కీర్తిం - ఖ్యాతిం శ్లోకం చ - సఙ్ఘాత మిష్టైస్సహ విన్దతే - లభతే. యద్వా-యథోక్తం వస్తు యో వేద - ముముక్షూణా మపేక్షితం కీర్తిశబ్దిత మైక్యజ్ఞానమ్. తత్ఫలశ్లోకశబ్దిత ముక్తి మాప్నోతీతి ముఖ్యమేవ ఫలమ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవ్యక్త కారణబ్రహ్మనుండి వ్యక్తజగదుత్పత్తి - తదభేదోపాసనా ఫలము -

"తద్ధేదం తర్హి అవ్యాకృతం ఆసీత్ తత్ నామరూపాభ్యా మేవ వ్యాక్రియత అసౌ నామా అయం ఇదం రూప ఇతి తదిదమపి ఏతర్హి నామరూపాభ్యామేవ వ్యాక్రియతే. అసౌ నామాయం ఇదం రూప ఇతి".

భా. ప్ర. ఇంతవఱకు వేదోక్తములగు జ్ఞాన(ఉపాసన) కర్మసాధనములు, కర్త,కరణము,సంప్రదానము మొదలగు కారకములమీద ఆధారపడినవి ప్రజాపతిప్రాప్తి ఫలముగా కలవని చెప్పబడినవి. కర్మోపాసనలకు ఫలము హిరణ్యగర్భలోకప్రాప్తి పరమావధి అయియున్నది. హిరణ్యగర్భుడు పదునాలుగు భువనములకు అధిపతి. ఈ భువనములలో ఎవరు ఏ సుఖమును అనుభవించినను సంసారదశలోనివారే అయియున్నారు.నామరూపములతో ప్రకటమైన యీ స్థూలజగత్తు కర్మ జ్ఞాన సాధనముల తోను సుఖదుఃఖఫలములతోను నిండియున్నది. ఈ వ్యాకృత (స్థూల) జగత్తునకు వృక్షమునకు బీజావస్థవలె సంసారవృక్షమునకు గూడ సూక్ష్మ కారణావస్థ ఒకటి యున్నది. ప్రళయకాలమున అవిద్యాక్షేత్రమున జీవుల యొక్క పాప పుణ్యకర్మలు బీజరూపముగా నున్నవే సృష్టిసమయమున నామరూపములతో అభివ్యక్తమై స్థూల రూపము నొందును. అనగా ఆ అవ్యాకృతజగత్తే వ్యాకృతజగత్తుగా మారును. వ్యాకృతజగత్తుకు అవ్యాకృత జగత్తు మూలమైనందున బ్రహ్మవిద్యచేత సమూలముగా సంసారవృక్షమును ఉన్మూలనము చేయనిదే పరమపురుషార్థము లభించదు. "ఊర్ధ్వ మూలః అవాక్శాఖః" అని కాఠకమున, "ఊర్ధ్వమూల మధశ్శాఖం" అని భగవద్గీత యందు, "బ్రహ్మవృక్ష స్సనాతనః" అని పురాణములయందు వ్యాకృత అవ్యాకృత జగత్తును వృక్షముగా వర్ణించి తత్త్వజ్ఞానము చేతను, వైరాగ్యము చేతను ఛేదింప దగినదిగా చెప్పబడినది. కర్మజ్ఞానములోని జ్ఞానము ఉపాసనమైయున్నది. దానివలన సంసార దుఃఖమునకు అత్యంత నివృత్తి లేదు.అందువలన ప్రమాణ వస్తుతంత్రమగు తత్త్వజ్ఞానము ముక్తిసాధన మని నిరూపించుటకు బ్రహ్మవిద్యాప్రకరణము ప్రారంభింపబడుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తర్హి = అప్పుడు (సృష్టికిపూర్వము), ఇదం=దృశ్యమానమగు ఈ స్థూల జగత్తు, తత్=బీజావస్థలో సూక్ష్మముగా, అవ్యాకృతం = నామరూపములతో ప్రకటముకానిదై, ఆసీత్=ఉండెనుకదా! "తత్, ఇదం" పదములచే బీజమే వృక్షమైనది అనునటుల అవ్యాకృతమే వ్యాకృతమైనది, వ్యాకృతము అవ్యాకృతముగా నున్నది అని యొకే జగత్తుకు సూక్ష్మావస్థ, స్థూలావస్థాభేదమే కాని, వస్తుభేదము లేదనియు ఈ జగత్తు ప్రళయకాలమునందు గూడ కారణరూపముతో నున్నది అనియు, సద్వాదము ప్రదర్శింపబడినది. "న అసతః విద్యతే భావః"=లేనివానికి ఉనికి లేదు, "నాభావో విద్యతే సతః"=ఉన్నవానికి అభావము (నాశము) లేదు అను గీతాస్మృతి కూడ దీనిని సమర్థించుచున్నది.

తత్=ఆ అవ్యాకృతజగత్తు, నామరూపాభ్యామేవ=నామముతోను, రూపముతోను, అసౌ నామ=ఈపేరు కలవాడు, ఇదం రూపః ఇతి=ఈ రూపము కలవాడు అనురీతిగా, వ్యాక్రియత=విస్పష్టముగా వ్యవహారమునకు తగిన వ్యక్తీభావమును పొందెను. దేవదత్త యజ్ఞదత్తాది వ్యవహారనామములు, ఘటపటాద్యాకారములు ఏర్పడినవి అని భావము.

ఇచట "వ్యాక్రియత" అను క్రియాపదము కర్మకర్తరిప్రయోగము. "భిద్యంతే కాష్ఠాని" (కట్టెలు పగిలిపోవుచున్నవి) "లూయతే కేదారః స్వయమేవ" (సస్యము ఫలించిన క్షేత్రము స్వయముగానే ఛిన్నమగుచున్నది).ఇట్టిప్రయోగములు కర్మయందు కర్తృత్వవివక్ష చేసి వేఱుగా కర్త యున్నను, సౌకర్యాపేక్షతో చేయబడుచున్నవి. కట్టెలు నెఱ్ఱెలు విచ్చి సులభముగా పగిలిపోవుటకు సిద్ధముగానున్నవి అని అభిప్రాయమే గాని, కర్త అవసరము లేదని కాదు. అట్లే "లూయతే కేదారః" అనుచోట కూలీలు కొడవళ్ళతో కోయుటకు సౌకర్యముగా పైరు పక్వమై యున్నది అని తెలియజేయుటే ఆ వాక్యము యొక్క అభిప్రాయముగాని, కోయుట యను పని చేయువారు అవసరము లేదని కాదు. అదేవిధముగా, కర్త యయిన పరమేశ్వరుడున్నను, అవ్యాకృత జగత్తు సృష్టికి ఉన్ముఖముగా నున్నది అని చెప్పుటయే యీ "వ్యాక్రియత" అను కర్మకర్తరి ప్రయోగము యొక్క అభిప్రాయము. దీనివలన, సృష్టికర్త పరమేశ్వరుడు ఉన్నాడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని చెప్పినట్లయినది. అచేతనమగు అవ్యాకృతము స్వతంత్రముగా నామరూపాత్మకమగు స్థూల జగత్తును సృజించినది అని దాని అర్థము కాదు. సృష్టికర్త యగు పరమేశ్వరుని నిరూపించుటకే నిఖిల శాస్త్రములు, ప్రధానముగా వేదాంతశాస్త్రము ఆరంభింపబడినవి. కాండద్వయాత్మకమగు వేదము పరబ్రహ్మను, పరమేశ్వరుని గ్రహింపజేయుటకు ప్రవృత్తమైనది. కాని, కర్మకాండము ధర్మమును ప్రతిపాదించి ధర్మానుష్ఠానము ద్వారా చిత్తశుద్ధిని కలుగజేసి తత్త్వజ్ఞానము (పరమేశ్వరసాక్షాత్కారము)నకు పరంపరయా ఉపయోగపడుచున్నది. జ్ఞానకాండము అటుల గాక, సాక్షాత్తుగా పరమేశ్వరుని ప్రతిపాదించి ముక్తిసాధనమయిన తత్త్వజ్ఞానమునందు ఉపయోగపడుచున్నది. "సర్వే వేదా యత్పద మామనంతి" యను శ్రుతి యీ విషయమునే బోధించు చున్నది.

"స ఏష ఇహ ప్రవిష్టః ఆనఖాగ్రేభ్యః"

ఆ పరమేశ్వరుడు అనాదిసిద్ధము, అనిర్వచనీయమునయిన అవిద్యచేత కర్తృక్రియాఫలారోపణమునకు అధిష్ఠాన మగుచున్నాడు. అనగా, వైదిక కర్మానుష్ఠాతలగు యజమానులు యాగ హోమ దానాది క్రియలు, స్వర్గ పశు పుత్ర ఐశ్వర్యాది ఫలములు-వీటన్నింటికి అధిష్ఠానముగా నున్నాడు. స్థావర జంగమాత్మకమగు ఈ జగత్తునకు కారణము (కర్త) అయి యున్నాడు. ఆ పరమేశ్వరునితోనే తాదాత్మ్యమును పొంది అవ్యాకృతము(సాభాస ప్రత్యగవిద్య)నందు బీజావస్థలో నున్న నామరూపములు, స్వచ్ఛ జలమునుండి ఫేన, బుద్బుదాదులు ప్రకటమైనటుల వ్యాకృత నామరూపములతో (స్థూల భౌతిక ప్రపంచరూపముగా) ప్రకట మగుచున్నవి. ఆ పరమేశ్వరుడు మాత్రము అవిద్యాకృత మగు ఈ నామరూపముల కంటె విలక్షణమైనవాడు. స్వస్వరూపమున నిత్య శుద్ధ బుద్ధ ముక్తస్వభావుడు. అనగా, జగత్తు నశించినను, తాను ఉండెడివాడు. అవిద్యాకృత మగు రాగాది దోషములు లేనందున శుద్ధుడు. అవిద్యావరణము లేనివాడగుటచే బుద్ధుడు, చిద్రూపుడు. దుఃఖాద్యనర్థములననుభవించనివాడగుటచే నిత్యముక్తుడు. ఆ యీ పరమేశ్వరుడు తనలో చేరియున్న అవ్యాకృత నామరూపములను సృష్టి సమయమున విశేష నామాకారములతో అభివ్యక్తము చేసి బ్రహ్మాది స్తంబపర్యంత దేహములయందు, అనగా హిరణ్యగర్భబ్రహ్మదేహము మొదలుకొని, సస్యదేహము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పటకు సర్వదేహములయందు ప్రవేశించి యున్నాడు. ఈ దేహములయందే జీవులు ఆకలిదప్పికలు కలిగి, సుఖదుఃఖాది కర్మఫలమును అనుభవించుచున్నారు.

వ్యాకృత ప్రపంచమునందు పరమాత్మానుప్రవేశ మీమాంస :-

ఇదివరకు సృష్టికి పూర్వము అవ్యాకృత మున్నది,అది తనంతటతాను వ్యాకృత నామరూపాత్మక స్థూలప్రపంచరూపమును ధరించినది అని చెప్పియున్నారుగదా! ఇప్పుడు, పరమాత్మ అవ్యాకృతమును వ్యాకృత మొనర్చెను అని చెప్పుచున్నారు. ఇది విరుద్ధము కాదా? అను ఆక్షేపము వచ్చుచున్నది. దానికి సమాధానము-పరమాత్మనే ఆ అవ్యాకృత రూపముగా అవ్యాకృతశబ్దము చేత శ్రుతి బోధించుచున్నది. "వ్యాక్రియత" అనునది కర్మకర్తరిప్రయోగ మగుటచే కర్త యొకడు ఉన్నాడు అని అంగీకరింపవలయును అని పూర్వము చెప్పబడినది. ఆ కర్త పరమాత్మయే. ఈ అవ్యాకృతము ఆ పరమాత్మనుఆశ్రయించి స్వతస్సత్త లేక, అనిర్వచనీయముగా ఆ పరమాత్మతో తాదాత్మ్యము నొందియుండును. అందువలన స్థూల ప్రపంచసృష్టికి చేత నాపేక్ష యుండును. కావున,"అవ్యాకృత మాసీత్"అనుచోట అవ్యాకృత తాదాత్మ్యము కలిగిన పరమాత్మ అని అర్థము గ్రహింపనగును. ఇచట అవ్యాకృతశబ్దము పరమాత్మ పరముగా వివక్షితము.'ఇదం(వ్యాకృతము)అవ్యాకృతం' అని ప్రత్యక్షముగా కనిపించు వ్యాకృత జగత్తు అవ్యాకృతముతో అభేదముగా చెప్పబడినది. అందువలన ఘట, పట, ప్రాసాదాది స్థూలసృష్టికి కులాల, తంతువాయ, శిల్పకారాది చేతనులు కర్తలుగా అంగీకరింపబడినట్లు సమస్త చరాచరసృష్టికి కర్త పరమ చేతనుడు, ఈశ్వరుడు సిద్ధించుచున్నాడు.

లోకమునందు వివక్షానుసారముగా శబ్దప్రయోగము కలదు. "గ్రామ ఆగతః" అనునపుడు, గ్రామశబ్దమునకు గ్రామవాసి జనము అర్థము. "గ్రామ శ్శూన్యః" అనునపుడు "గ్రామ" శబ్దమునకు నివాసప్రదేశమే అర్థము "గ్రామం చ న ప్రవిశేత్" అను వాక్యమున నివాసము, జనము ఉభయార్థకము.అట్లే "జగదిదం అవ్యాకృతం (ఆత్మా) వ్యాకృతం (అనాత్మా) చ" అను ప్రయోగమున ఆత్మానాత్మలకు అభేదవివక్షతో వ్యవహారము. "జగత్ ఉత్పత్తి వినాశాత్మకమ్" అనునపుడు కేవల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జగత్తు అనాత్మపదార్థమేయని గ్రహింపవలెను. "మహా నజ ఆత్మా" "అస్థూలః," "స ఏష నేతి నేతి" అను శ్రుతులయందు కేవలాత్మవ్యవహారము అభిప్రేతము.

ప్రకృతమున, "అవ్యాకృత మాసీత్" అనుచోట, చేతనాచేతనములను కలిపి చేసిన వ్యవహారముగా గుర్తింపనగును.

"స ఏష ఇహ ప్రవిష్టః"-అను శ్రుతియందు నామరూపవ్యాకరణమునకు కర్త యగు పరమాత్మ, ఏషః-ఈః ప్రత్యగాత్మరూపముగా ప్రవేశించినవాడు అని చెప్ప బడుచున్నది. ఆకాశమువలె సర్వవ్యాపకుడైన పరమాత్మ, బ్రహ్మాది స్తంబపర్యంత దేహములయందు ఎట్లు ప్రవేశించును?పరిచ్ఛిన్నుడగు పురుషుడు గ్రామమున ప్రవేశింప గలడు గాని, సర్వగతమగు ఆకాశము ప్రవేశించినది అని చెప్పము గదా! తత్పూ ర్వమే అక్కడ ఆకాశమున్నది. అట్లే,పరమాత్మ సర్వగతు డగుటచే నూతనముగా ఇప్పుడు ప్రవేశించుటలేదు గదా ! అను ఆక్షేపమునకు విచారణచేసి, ప్రవేశశ్రుతి తత్పర్యమును వివరింపవలసియున్నది.పాషాణమునందు లోపల ఒకప్పుడు కొన్నిచోట్ల సర్పము కనిపించును. అది వెలుపలినుండి చొరబడినది కాదు. పాషాణకారణభూత సూక్ష్మములే సర్పాకారముగా పరిణతి చెందినవి.అట్లే పరమాత్మ, దేహముల లోపల జీవరూపమును ధరించి యున్నవాడు.జీవరూపము క్రొత్తగా అచట ప్రకటమైనందున, ప్రవేశించినవానివలె ఉన్నాడు అని చెప్పవచ్చునా?అనిన,అది సరి కాదు."తత్ సృష్ట్వా తదేవ అనుప్రావిశత్"అను శ్రుతి సృష్టిచేసి ఆయన,దానిలో రూపముతోనే ప్రవేశించినట్లు చెప్పుచున్నదిగాని, రూపాంతరము (జీవరూపము) పొంది ప్రవేశించెను అని అర్థము చెప్పుటకు వీలుపడదు. "భుక్త్వా గచ్ఛతి" (భోజనము చేసి వెళ్ళుచున్నాడు) అను వాక్యములో నొకే కర్త, ముందు భోజనము చేసి, తరువాత గమనము చేసెను అని అర్థము వచ్చునే గాని, మధ్యలో మఱియొక రూపమును పొంది యని అర్థము రాదు కదా ! ఇదిగాక, దేవదత్తుడు గృహమును ప్రవేశించెను అని చెప్పినప్పుడు, ఇది వఱలో ఉన్నచోటునుండి కదలి (వదలిపెట్టి) మఱియొక దేశమును (గృహమును) చేరినట్లు అర్థమగుచున్నది. దేవదత్తుడు శరీరావయవములు కలవాడగుటచే ఆ శరీరా వయవములతో పూర్వదేశవియోగమును పొంది గృహదేశసంయోగమును పొంద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచ్చును. పరమాత్మ అట్లుకాక, నిరవయవుడగుటచే, పూర్వదేశమును వదలుటగాని, ఉత్తరదేశమును చేరుటగాని సంభవింపదు. ఒకవేళ పరమాత్మ కూడ, ప్రవేశశ్రుతిని బట్టి సావయవుడు (అవయవములు కలవాడు) అని అంగీకరించినచో, "దివ్యో హి అమూర్తః పురుషః" "నిష్కళం, నిష్క్రియమ్" మొదలగు శ్రుతులు పరమాత్మకు నిరవయవత్వమును వర్ణించుటచే నవి విరోధించును.

మఱియు "అవ్యపదేశ్యం, అస్థూలం, నేతి నేతి" అను నిషేధశ్రుతులు ఆకార, గుణ, క్రియాది ధర్మములను నిషేధించుచున్నవి. కనుక, పరమాత్మ సావయవుడు అని అంగీకరించుట తగదు. పోనిండు, సూర్యుడు జలదర్పణాదులయందు ప్రతిబింబ రూపములను పొందినట్లు, పరమాత్మ బుద్ధియందు ప్రతిబింబిభూతజీవరూపమున ప్రవేశించెనని చెప్పుద మనిన, అదియును కుదరదు. దూరమునందున్న సూర్యుడు జలదర్పణాదులయందు ప్రవేశింపవచ్చును గాని, సర్వత్ర, ఉన్న పరమాత్మ దూర దేశమునందు ఉన్నవాడు అని చెప్పుటకు వీలుపడదు. కాపున, పరమాత్మప్రవేశము ప్రతిబింబప్రవేశము వంటిది కాదు. ద్రవ్యములయందు శుక్లాది గుణము ప్రవేశించిన రీతిగా బ్రహ్మ ప్రవేశించెనని చెప్పెద మందురేమో, అప్పుడు ద్రవ్యపరతంత్రమైన గుణము సర్వదా ద్రవ్యమును ఆశ్రయించియుండుటచే ద్రవ్యమునందు ప్రవేశించినది అను గౌణ వ్యవహారము చేసిన చేయవచ్చును. కాని, స్వతంత్రుడగు పరమాత్మ(బ్రహ్మ) పరతంత్రుడైనట్లు గుణదృష్టాంతముతో ప్రవేశము ఉపపన్నము కాదు. ఫలమునందు బీజమువలె పరమాత్మకు జీవరూపముతో ప్రవేశము నంగీకరింపవలె ననిన, సావయవ (అవయవములుండుట) వృద్ధి, క్షయ, ఉత్పత్తి, నాశాది ధర్మములను పరమాత్మయందు అంగీకరింపవలసి యుండును. పరమాత్మప్రవేశము కుదరలేదు గనుక, పక్షి గూటిలో ప్రవేశించినట్లు పరమాత్మకంటె భిన్నుడైన జీవుడు ప్రవేశించెను అని చెప్పుద మనిన, పరమాత్మ, సృష్టి చేసి, జీవుడు ప్రవేశించెను అని చెప్పినట్లగును. అపుడు వైయధికరణ్యదోషము ప్రాప్తించును. సృష్టిచేసిన వారొకరు ప్రవేశించినవారు మఱియొకరు అని చెప్పుద మనిన పొసగదు. ఏలయన, "సేయం దేవతైక్షత" మొదలుకొని "నామరూపే వ్యాకరవాణి" "తత్ సృష్ట్వా తదేవాను ప్రావిశత్" "స ఏతమేవ సీమానం విదార్య ఏతయా ద్వారా ప్రాపద్యత" "సర్వాణి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రూపాణి విచిత్య ధీరః నామాని కృత్వా అభివదన్ యదాస్తే" "త్వం కుమార ఉత వా కుమారీ" "పురశ్చక్రే" మొదలగు మంత్రవర్ణములు పరమాత్మయే ప్రవేశించినవాడు, మరియొకరు కారు అని చెప్పుచున్నవి. కనుక, ఎట్టులయినను, పరమాత్మకే ప్రవేశమును ఉపపాదనము చేయవలెను. దేహములయందు వ్యవహరించునట్టి జీవులు నానా రూపములుగా నున్నారు. కనుక, బింబభూతుడైన పరమాత్మగూడ ఒక్కడు కాడు అని జీవాత్మపరమాత్మభేదమును, జీవులకు పరస్పరభేదమును, బింబభూత పరమాత్మకు అనేకత్వమును కొందరు అంగీకరించుచున్నారు. కాని, "ఏకో దేవః బహుధా సన్నివిష్టః" "ఏకస్సన్ బహుధా విచారః" "త్వమేకోఽసి బహూ ననుప్రవిష్టః" "ఏకో దేవః సర్వభూతేషు గూఢః" మొదలగు శ్రుతులు ఆత్మైకత్వమును ప్రతిపాదించుచున్నవిగాని, ఆత్మనానాత్వమును (భేదమును) అంగీకరించుటలేదు. ఈ శ్రుతులన్నియు నొకే పరమాత్మ నిఖిల జీవరూపములను స్వీకరించినట్లు ఏకాత్మత్త్వమును ప్రతిపాదించుచు, ఆత్మనానాత్వమును (జీవాత్మపరమాత్మభేదమును) నిరాకరించు చున్నవి.

పరమాత్మకు దేహములయందు ప్రవేశము కుదురునా, కుదరదా అను విషయమును అటు ఉంచుదము. జీవరూపముతో దేహములోపల చేతనరూపముగా సుఖదుఃఖములను అనుభవించుచుండవలెను, పరమాత్మయే జీవుడైనపుడు పరమాత్మగూడ సంసారి యగునా ? అనిన, పరమాత్మకు సంసారిత్వము అంగీకరింపబడదు. ఆకలి దప్పికలను అతిక్రమించినవాడు, జరామరణములను, శోకమోహములను అతిక్రమించినవాడు అని పరమాత్మస్వరూపమును నిర్ధారణచేసి శ్రుతి చెప్పుచున్నది. సుఖదుఃఖములు జీవునియందు కనబడుచున్నవి గదా, యనినచో, "న లిప్యతే లోకదుఃఖేన బాహ్యః" అను శ్రుతి పరమాత్మకు దుఃఖము (సుఖము) లేవు అని చెప్పుచున్నది. ఇది ప్రత్యక్షవిరుద్ధము. జీవుడు నేను సుఖముగా నున్నాను, లేదా కష్టములో నున్నాను అని అనుభవములు కలిగియున్నాడు. జీవులు పరమాత్మస్వరూపులే యైనచో ఈ సుఖదుఃఖానుభవము ఎట్లు కుదురును ? అను ఆక్షేపమునకు సమాధానము ఈవిధముగా చెప్పికొననగును. జీవుడనగా, అంతఃకరణము ఉపాధిగా గలవాడు. ఆ సుఖదుఃఖములు అంతఃకరణగతములే గాని, ఆత్మధర్మములు కావు. ప్రత్యక్షముగా, ఆత్మగతముగా సుఖదుఃఖములను గ్రహించుటలేదు. ఉపాధిభేదము వలన జీవులకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుఖదుఃఖతారతమ్యము అనుభవసిద్ధమైనను, అది ఆత్మైకత్వమునకు భంగకరము కాదు.

"న దృష్టేః ద్రష్టారం పశ్యేః"-దృష్టిని చూచు ద్రష్టను, అనగా ఆత్మను చూడ లేవు "విజ్ఞాతార మరే కేన విజానీయాత్" - శబ్దాదివిషయములను గ్రహించు ఆత్మను దేనిచే తెలుసుకొనును. "అవిజ్ఞాతం విజ్ఞాతృ" - ఆత్మ తెలిసికొనునే గాని, తెలియబడదు మొదలగు శ్రుతులు ఆత్మ ప్రత్యక్షప్రమాణగోచరము కాదు అని చెప్పుచున్నవి. కాని "సుఖితః దుఃఖితః అహం" - నేను సుఖము కలిగియున్నాను, దుఃఖము గలవాడను మొదలగు ప్రత్యక్షవిజ్ఞానము ఆత్మను ప్రత్యక్షమైనటుల తెలుపు చున్నదిగదా, అనినచో, అట్లు కాదు. బుద్ధి మొదలగు ఉపాధులయందు ఆత్మ ప్రతి ఫలించగా, చిదాభాసుడేర్పడును. ఈ సుఖదుఃఖములు అంతఃకరణధర్మములు బుద్ధి వ్యాప్తుడగు చిదాభాసునికి సంక్రమించునేగాని, బింబభూతుడగు ఆత్మకు చెందవు. కనుక సంసారిత్వము చిదాభాసునకు గాని, ఆత్మకు కాదు. ఇదిగాక "సుఖితోఽ హమ్" అనునపుడు సుఖము దృశ్యముగా భాసించుచున్నది. అహంకారము కూడ సాక్షిభాస్య మగుటచే సుఖవిశిష్టమైన అహంకార తాదాత్మ్యాధ్యాస వలన, ఆత్మయందు సుఖము ప్రతీత మగుచున్నదేగాని, వాస్తవముగా లేదు. అనగా కేవలాత్మకు సుఖదుఃఖ సంసారసంబంధము లేదు. "న అన్యత్ అతోఽస్తి ద్రష్ట్ర" అను శ్రుతి అనాత్మ ధర్మములను నిషేధించుచున్నది. ఎట్లనగా, "అస్థూలం అనణు" అను శ్రుతి స్థూల త్వాది ధర్మనిషేధము చేయుచు ఉపక్రమించి అదియే ప్రత్యగాత్మ అని చూపుటవలన, ఆత్మకు సంసారిత్వాది ధర్మములు నిషేధించినటులయినది.

కాలికి ముల్లు గ్రుచ్చుకొనినపుడు "పాదే మే దుఃఖం" అనియు, శిరస్సున, చందన తైలాదులయందు, శరీరమున చందనలేపాదులయందు "శిరసి సుఖమ్", "శరీరే మే సుఖమ్" అను ప్రతీతి యుండుటవలన దేహావయవ విశిష్ట మయిన ఆత్మకే సుఖ దుఃఖములు గాని, కేవల ఆత్మకు కావు. ఆత్మ, శుద్ధుడగుటచే ఈ సుఖదుఃఖములు దేహావయవవిషయధర్మములు అని తేలుచున్నది. "ఆత్మనస్తు కామాయ సర్వం ప్రియం భవతి" అను శ్రుతి తన సుఖము కొఱకే దారాపుత్రాదులు ప్రియులగుచున్నారు అని తెలుపుచు ఆత్మ పరప్రేమాస్పదము అని నిరూపించు సందర్భమున "కామాయ" =

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రయోజనాయ=సుఖాయ అని ఆత్మయందు సుఖమును అంగీకరించుచున్నదిగదా! ఆత్మయందు సుఖము లేదనుట ఎట్లు? అని శంకింపరాదు. "యత్ర వా అన్యదివ స్యాత్" అను శ్రుతి అవిద్యాదశలో వ్యవహారసిద్ధమగు సుఖమును ఆత్మార్థముగా చూపి ఆత్మవస్తువునందు దృష్టిని లగ్నమగునట్లు చేసి, "తత్కేన కం పశ్యేత్" "నేహ నానాఽస్తి కించన" "కో మోహః కః శోకః" మొదలగు శ్రుతులచే విద్యా (పరమార్థ) దశయందు కర్తృ కర్మ క్రియాభావమును, ద్వైతమును, శోకమోహాదులను నిషేధించుచున్నది. అందువలన సుఖదుఃఖములు ఆత్మధర్మములు కావు. తర్కశాస్త్రమున ఆత్మకు సుఖదుఃఖాది గుణములను అంగీకరించి యున్నారుగదా! ఆ శాస్త్రముతో వేదాంతశాస్త్రమునకు విరోధము రాదా? అనినచో, ప్రబలమైన ఆగమప్రమాణముచే దుర్బలమైన అనుమానప్రమాణసిద్ధమైన అర్థమునకు బాధ చెప్పవలెనేగాని, తర్కముచేత ఆగమసిద్ధార్థమునకు బాధను కల్పింపరాదు. అనగా. "సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చ" ఇత్యాది శ్రుతులచే ఆత్మ నిర్గుణము. శుద్ధము అనియే గ్రహింపవలెను. యుక్తివాదము పురస్కరించుకొని చూచినను, దుఃఖము ఆత్మధర్మమని నిరూపించుట సాధ్యపడదు. తార్కికులు (మఱియు సాంఖ్యులు) ఆత్మ ప్రత్యక్షము కాదు గాని, సుఖదుఃఖాదులు ప్రత్యక్షమగునని చెప్పుదురు. ధర్మి ప్రత్యక్షము కానిదే, ధర్మము ప్రత్యక్షమగుట యెట్లు? "శుక్లః పటః" (వస్త్రము తెల్లగా నున్నది) అనుచోట పటము ప్రత్యక్షమైనపుడే, పటధర్మమైన శుక్లరూపము ప్రత్యక్షమగుచున్నది. సుఖదుఃఖములకు ధర్మియగు ఆత్మ ప్రత్యక్షము కాదు అని చెప్పినపుడు ఆ ఆత్మధర్మములు ఈ సుఖదుఃఖములు కావు అని అంగీకరింపవలసి యుండును. "అహం సుఖీ"అను ప్రత్యక్షముతో అనుమానప్రమాణగోచరమగు ఆత్మ భాసించుట ఎట్లు? ఒకవేళ యీ సుఖదుఃఖప్రత్యక్షములో ఆత్మ గూడ, విషయ మగుటచే విషయి (ప్రకాశకము) యగు వస్తువు లేకపోవలసి వచ్చును. దీపము తనను భాసింప జేసికొనుచు, ఘటాది వస్తువులను ప్రకాశింపజేసినట్లే, ఆత్మ విషయము (ప్రకాశ్యము), విషయి (ప్రకాశకము) అను రెండు రూపములను ధరించును అని చెప్పుటకు వలనుపడదు. నిరంశమగు ఆత్మకు భాస్యమగు అంశము, భాసకమగు అంశము అను అంశద్వయమును అంగీకరించుట అసంగతము గదా!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దీనిచే విజ్ఞాన మొక్కటే గ్రాహ్య (విషయ), గ్రాహక (బుద్ధి) ఉభయ రూపమును ధరించును అని చెప్పునట్టి బౌద్ధవాదము గూడ నిరాకృతమైనది. ఆత్మ గుణములు సుఖదుఃఖములు అనుటలో గూడ ప్రమాణము లేదు. "దుఃఖాది క్వచి దాశ్రితం గుణత్వాత్ రూపవత్" అను అనుమానముచే సుఖదుఃఖాదులకు ఆశ్రయ మొకటి యుండవలయునని తెలియునుగాని, అది ఆత్మయే అని నిరూపించుట సాధ్య పడదు. దేమ సాక్షాదంతఃకరణమే ఆశ్రయ మని నిరూపించుట వలన దుఃఖము నకు, ఆత్మకు గుణగుణిభావము సిద్ధింపదు. రూపాదిగుణములు గల దేహమునందు దాహాదులు కలిగినపుడు వానివలన కలుగు దుఃఖమును గూడ దేహమునందే ఉపలబ్ధ మగుచున్నది. ఇదిగాక, తార్కికులు ఆత్మమనస్సంయోగము వలన ఆత్మయందు దుఃఖగుణము పుట్టును అని చెప్పుదురు. అట్లైనచో, ఆత్మకు అనిత్యత్వదోషము ఆపాదించును. ఆత్మ వికారము పొందినట్లగును. గుణముచేత వికారమును పొంది నచో, ఆత్మ సావయవము అని కూడ నొప్పుకొనవలసి యుండును. ఆత్మ నిత్యము, వికారరహితము, నిరవయవము అని ఉభయవాది (మనకిరువురకు) సమ్మతమే కదా! నల్లని కుండను ఆవములో పెట్టి రక్తవర్ణసముచితమైన పిమ్మట, బయటకు తీసిన పుడు,నలుపుదనముపోయి ఎఱుపుదనము వచ్చును. అపుడు వికారము వచ్చినట్లే కదా! నిరవయవమగు వస్తువు వికారము పొందినట్లు చూడము. అనిత్య గుణములకు ఆశ్రయమైన ద్రవ్యము నిత్యముగా నుండుటయు కనిపించదు. అనిత్య శబ్దగుణము గల ఆకాశము నిత్యము కాదా యని, దృష్టాంతము చూపరాదు. ఆగమ ప్రమాణ వాదులు ఆకాశము గూడ సృష్టిలోని దగుటచే, అనిత్యమనియే అంగీకరించినారు. మఱియొక దృష్టాంతము లేదు. దిక్, కాల, మనస్సులు, పృథివ్యాది పరమాణువులు నిత్యములని తార్కికులు చెప్పుదురుగాని అవి కూడ అనిత్యములే అయి యున్నవి. దిక్కులు ఆకాశము నందంతర్భవించును. కాలమనస్సులు సృష్టిలోనివని శ్రుతి స్పష్టముగా పేర్కొనినది. పరమాణువు లున్నవనుటలో ప్రమాణము లేదు. ఒకవేళ ఉన్నవని అంగీకరించినను అవి తన్మాత్రజన్యములు. గుణవికారమున్నను, అదే యీ ద్రవ్యము అని ప్రత్యభిజ్ఞ యున్నందువలన, నిత్యము అని అంగీకరింతుము అనుచో,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవయవవికారము లేనిదే, గుణవికారము కూడ రాదు. సావయవమైనను, నిత్యమని మేము అంగీకరింతుము అనుచో, అవయవసంయోగము వలన కదా, సావయవ ద్రవ్యము ఏర్పడినది. ఆ అవయవములకు సంయోగ మేర్పడినట్లుగానే, అవయవములకు విభాగము కూడ అంగీకరించుట న్యాయసిద్ధము. వస్త్రాదులయందు విభాగము లేదు గదా అన్నచో, అచట భూతావయవసంయోగము వలననే వస్త్రాదులేర్పడినందున, సంయోగ విభాగములు అనుమేయము లగును. అందువలన, ఆత్మకు సుఖదుఃఖాది అనిత్యగుణాశ్రయత్వము యుక్తము కాదు.

మీరు చెప్పినప్రకారము పరమాత్మకు దుఃఖము లేదు. జీవుడుకూడ పరమాత్మ కంటె వేఱు కాదు. కనుక ఆయనకు దుఃఖము లేదు. అట్లైనచో, దుఃఖోపశమనము కొఱకై వేదాంత శాస్త్రారంభము వ్యర్థమగును గదా! అను శంకకు సమాధానము చెప్పబడుచున్నది. శుద్ధమైన ఆత్మయందు అనాది, అనిర్వచనీయ అవిద్యావశమున అహంకార మేర్పడి దుఃఖి అను భ్రమ ఏర్పడినవి. దానిని దూరాపాస్తము చేయుటకై శాస్త్రారంభము సఫలమగుచున్నది.

మఱియు మేము దుఃఖమునకు ఆశ్రయమును చిదాభాసుని (కల్పితాత్మను) అంగీకరించు చున్నాము. పరమాత్మ, దుఃఖము లేనివాడైనను, చిదాభాసుడు సంసార దుఃఖమును అనుభవించవచ్చును గనుక, “అహం సుఖీ దుఃఖీ” అను వ్యవహారము ఉపపన్న మగుచున్నది. అవచ్ఛేద ప్రతిబింబవాదములలో గూడ అవిద్యాకార్య బుద్ధ్యాది ఉపాధివిశిష్ట ఆత్మ కల్పితుడు (అధ్యాసచే ఏర్పడినవాడు) గనుక, సుఖ దుఃఖ వ్యవహారము సంగత మగుచున్నది. జలమునందు సూర్యాది ప్రతిబింబము కనిపించు నటుల, ఆత్మ వ్యాకృతకార్యమగు దేహమునందు కానవచ్చుచున్నందున ప్రవేశించిన వానివలె కనపడుచున్నాడు. అందువలన, “స ఏష ఇహ ప్రవిష్టః” మొదలగు ప్రవేశ శ్రుతులు ప్రవృత్తములైనవి. నిరవయవుడు, సర్వగతుడు నగు ఆత్మకు ఒక దేశమును వీడి మఱియొక దేశమును చేరుట, ఒక కాలమున ఎచ్చటనో యుండి మఱియొక కాలమున ఆ చోటును వదలి గృహ, నీడా (గూడు) దులను మనుష్య పక్ష్యాదులు వాస్తవముగా ప్రవేశించినట్లు పరమాత్మ ప్రవేశించెనని భావింపరాదు. దేవదత్తుడు గృహములో కనబడినప్పుడు అంతకు ముందు ఆ గృహమును

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రవేశించినవాడు అని అనుకొనినట్లు, బుద్ధియందు ప్రతిబింబరూపముగా దర్శనమిచ్చుచు, తన చైతన్య ప్రకాశమును, దేహమునంతకు అందించుచున్నది. అందువలన ఆత్మ ప్రవేశించినట్లు శ్రుతి వర్ణించినది. జీవాత్మ "నాన్యదతోఽస్తి ద్రష్టృ" అను శ్రుతిచే పరమాత్మకంటె అన్యుడు కాడు. కావున, వాస్తవ ప్రవేశము లేదనియే గ్రహించవలెను.

అయిన, కర్మోపాసనా వాక్యప్రామాణ్యము ననుసరించి జీవుడు (జీవాత్మ) ఇహలోక, పరలోకములకు యాతాయాతములు (గమనాగమనములు) చేయుచు,అనేక శరీరములయందు ప్రవేశించినటుల ఎడనెడ వర్ణింపబడినను, సూక్ష్మశరీరమునకు స్థూల శరీరమునందు ప్రవేశము, గమనాగమనములు చెప్పబడినవి. ఆత్మ ఆకాశమువలె వ్యాపక మగుటచే స్వరూపముచేత ప్రవేశించుటలేదు. అఖండమైన ఆత్మతత్త్వము తత్పూర్వమే అక్కడ ఉన్నందున, ప్రవేశక్రియ ఔపచారికము.

ఈ ప్రవేశశ్రుతి, జగదుత్పత్తి, స్థితి, లయ వాక్యములు ఆత్మసాక్షాత్కారము (ఉపలబ్ధి) కొఱకు ప్రవృత్తములైనవి. స్వార్థమునందు తాత్పర్యము కలవి కావు. సృష్టి, ప్రవేశాదులను మాత్రమే, తెలిసికొన్నందువలన ప్రయోజనము గూడ అంతగా లేదు. ఆత్మసాక్షాత్కారము వలననయినను పరమపురుషార్థ (మోక్ష) లాభము కలదు. "ఆత్మానమేవ అవైత్ తస్మాత్ తత్సర్వ మభవత్" "బ్రహ్మవిదాప్నోతి పరమ్", "బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి" మొదలగు శ్రుతులు సర్వాత్మభావము, బ్రహ్మభావము, (నిర్దుఃఖ నిరతిశయ సుఖస్వరూపస్థితి) ఫలముగా ఆత్మదర్శనమును వర్ణించు చున్నవి. "తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనంతరమ్" - భక్తియోగము వలన పరమాత్మజ్ఞానము కలిగి ముక్తి పొందును. "తద్ధి అగ్ర్యం సర్వవిద్యానాం ప్రాప్యతే హ్యమృతం తతః" — ఆత్మజ్ఞానము అన్ని విద్యలలోను శ్రేష్ఠమైనది. దానివలన అమృతత్వము (మోక్షము) ప్రాప్తమగును. ఇత్యాది స్మృతులు ఆత్మతత్త్వజ్ఞానమునకు ఫలమును (పరమ పురుషార్థమును) వర్ణించుచున్నవి. సృష్టిప్రవేశాది వాక్యములకు ఫలశ్రుతి లేదు. "ఫలవత్సన్నిధౌ అఫలం తదంగమ్" అను న్యాయమున ఆత్మజ్ఞానపరమగు వాక్యములకు ఈ సృష్టిప్రవేశ వాక్యములు అంగములగుచున్నవి. ఆత్మజ్ఞానార్థమై ప్రవేశశ్రుతి ప్రవృత్త మైనదని గ్రహించుట వలన,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాస్తవమైన ప్రవేశమునే వర్ణింప బని లేదు. "నేహ నా నాఽస్తి కించన" మొదలగు శ్రుతులు భేదనిషేధము చేయుచున్నవి. ఆ కారణముచేత సృష్ట్యాది వాక్యములు ద్వైతప్రపంచము వాస్తవము అని బోధించుటకు ప్రవృత్తము కాక, కార్యరూపమగు సమస్త ప్రపంచము కారణాత్మస్వరూపము అని బోధించి ఆత్మైకత్వదర్శనమునకే ఉపయోగపడుచున్నవి. కనుక "స ఏష ఇహ ప్రవిష్టః" అను శ్రుతియందు ఆ పరమాత్మ బ్రహ్మాది స్తంబపర్యత దేహములయందు తన చైతన్య ప్రకాశముతో గోచరమగుట ప్రవేశముగా అముఖ్య వ్యవహారము చేయబడినది.

ఆత్మకు ప్రాణాది నామములు క్రియా నిమిత్తకములు - వాస్తవికములు కావు :

"ఆనఖాగ్రేభ్యః యథా క్షురః క్షురధానే అవహితః స్యాత్ విశ్వంభరో వా విశ్వంభరకులాయే తన్నపశ్యంతి అకృత్స్నోహి సః ప్రాణన్నేవ ప్రాణో నామ భవతి పదన్ వాక్ పశ్యన్ చక్షుః శ్రుణ్వాన్ శ్రోత్రం మన్వానో మనః తాని అస్య ఏతాని కర్మనామాని ఏవ స యః అతః ఏకైక ముపాస్తే న స వేద అకృత్స్నః హి ఏషః అతః ఏకై కేన భవతి ఆత్మేత్యేవోపాసీత"

ఆ యీ పరమాత్మ ప్రాణిదేహములయందు క్షురకుని కత్తిమొర యందువలె, కాష్ఠమునందు అగ్నివలె శిరస్సునుండి నఖాగ్రమువఱకు తన చైతన్యప్రకాశముతో వ్యాపించి యున్నాడు. జాగ్రత్స్వప్నములయందు ఉచ్ఛ్వాసనిఃశ్వాసలక్షణమైన ప్రాణక్రియాసామాన్యరూపముతోను, దర్శనాదిరూపమగు విశేషక్రియారూపముతోను కనిపించుచున్నాడు. సుషుప్తియందు కేవల ప్రాణక్రియాసామాన్యరూపముతోనే కనిపించుచున్నాడు. ఆ ఆత్మను లోకులు దర్శించుటలేదు. ఈ ఆత్మదర్శనము అప్రస్తుత మని భావింపరాదు. సృష్ట్యాది వాక్యము లన్నియు ఆత్మదర్శనార్థమై ప్రవృత్తములైనందున, మోక్షసాధనమగు ఆత్మదర్శనము ప్రకృతమే అయి యున్నది. "రూపం రూపం ప్రతిరూపో బభూవ" "తదస్య రూపం ప్రతిచక్షణాయ (దర్శనాయ)" అను మంత్రవర్ణము పరమాత్మ, సృష్టిలోని సద్వస్తురూపమును ధరించు ననియు, ఈపరమాత్మదర్శనము కొఱకే, నిఖిల పదార్థరూపములు సృజింపబడినవనియు చెప్పుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అకృత్స్నః=పరిచ్ఛిన్నః - ఆ ఆత్మ ప్రాణనాది క్రియాసహితమై విశేష రూపముతో గోచరించుచున్నను, ఆ ఆత్మయొక్క పరిపూర్ణస్వరూప మంతయు ప్రకటమగుట లేదు. దేహమునందు ఉచ్ఛ్వాస నిఃశ్వాసములతో "ప్రాణః" అను పేరు గలవాడగుచున్నాడు.

లావకః=(పైరు కోయువాడు), పాచకః=(వంట చేయువాడు) అను శబ్దములు లవన, పచనాది క్రియలను నిమిత్తముగా చేసికొని వ్యక్తిని బోధించుచుండును, అట్లే, ప్రాణశబ్దము ఉచ్ఛ్వాస నిఃశ్వాసవృత్తిని నిమిత్తముగా చేసికొని, ఆత్మయందు ప్రయుక్త మగుచున్నది. ఈ విధముగా, మాట్లాడుటచేత "వాక్" అనియు, చూచుట చేత "చక్షుస్" అనియు, వినుటచేత "శ్రోత్రము" అనియు, ఆలోచించుట చేత "మనస్సు" అనియు ఆత్మకు ఆ యా క్రియలను నిమిత్తముగా చేసికొని యీ కర్మ నామములు ఏర్పడుచున్నవి. ఈ నామముల వలన ఆత్మయొక్క ఏకాంశముమాత్రమే తెలియవచ్చుచున్నది గాని, ఆత్మయొక్క సమస్త రూపము గోచర మగుటలేదు. కనుక, ఈ ఆత్మను ప్రాణము, వాక్కు, చక్షస్సు, మనస్సు అని (అంశజ్ఞానముతో) ఎవడు ఉపాసించునో, అతడు ఆత్మను గుఱించి పూర్తిగా తెలిసినవాడు కాడు. అతడు అంశజ్ఞానము కలవాడే గాని, పరిపూర్ణ వస్తుజ్ఞానము కలవాడు కాడుగదా! కావున, ఆత్మయొక్క సమస్త (పరిపూర్ణ) రూపమును ఉపాసింపవలెను. ఇచట ఉపాసన మనగా జ్ఞానము.

ఇచట ప్రాణక్రియ అవస్థాత్రయమునందు నుండుటవలన అది సామాన్య రూప మనియు, దర్శనాదిక్రియలు స్వప్నజాగరములకే పరిమితమైనందున, నవి విశేషరూపము అనియు చెప్పబడినవి. దర్శనాదిక్రియలకు గూడ ప్రాణవృత్తి(ఉచ్ఛ్వాస నిఃశ్వాసములు) ఆవశ్యకము గనుక, అది సామాన్యరూపముగా వర్ణింపబడినది. మఱియు, ఈ వివరణము వలన, క్రియాశక్తి, జ్ఞానశక్తి యను రెండు శక్తులు కర్మేంద్రియ జ్ఞానేంద్రియ వ్యవహారమునకై ప్రదర్శితములైనవి. ఏ ఇంద్రియములు పని చేయవలెననినను, ప్రాణనక్రియ ఆవశ్యకమని తెలుపబడినది. "వాక్" అను పదము పాణి పాద పాయు ఉపస్థ లను కర్మేంద్రియములకు ఉపలక్షణము. ఈ వ్యాకృత జగత్తు సమస్తము నామ, రూప, కర్మత్రయాత్మకము. మనస్సు, పంచ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జ్ఞానేంద్రియముల యొక్క జ్ఞానశక్తి వికాసమునకు సాధారణ కారణము. ఈ ప్రాణాది మనఃపర్యంత నామములు ఆత్మకు క్రియానిమిత్తనామములే గాని, ఆత్మవస్తువు యొక్క యథార్థ స్వరూపమును పూర్తిగా తెలియజేయుటకు సమర్థమైనవి కావు.

కావున, "నేను చూచుచున్నాను, వినుచున్నాను, స్పృశించు చున్నాను" అని చెప్పినట్లుగా స్వభావప్రవృత్తిలో నున్న ఆత్మను తెలిసికొనుట కృత్స్న (పూర్ణ) ఆత్మను యథార్థముగ తెలిసికొనుట కాదు. ఇక నేమనగా, "ఆత్మేత్యేవ ఉపాసీత" అను రీతిగా ఉపాసింపవలయును. "ఆప్నోతి ఇతి ఆత్మా" వెనుక చెప్పిన ప్రాణనాది విశేషణములను అన్నింటిని పొందినవాడు కృత్స్నాత్మ (పూర్ణ ఆత్మ) అగును. ఆత్మ కేవల వస్తుస్వరూపములో నుండి ప్రాణాది ఉపాధుల వలన జనించిన క్రియా విశేషములయందు, అనగా ప్రాణన, దర్శన, శ్రవణ, స్పర్శనాది విశేషములయందు వ్యాపించుచున్నాడు.

ఈ విషయమే ముందు "ధ్యాయతీవ", "లేలాయతీవ" అను శ్రుతి చెప్పు చున్నది. బుద్ధి, ధ్యానము చేయుచుండగా, ఆత్మ, ధ్యానము చేయుచున్నవానివలె కన్పించుచున్నాడు అని పై శ్రుతివాక్యమునకు అర్థము. ఈ విధముగా నిఖిల ఉపాధి ధర్మములను తాను ప్రకాశింపజేయుచు స్వస్వరూపముతో (వస్తుమాత్రరూపముతో) గ్రహింపబడుటవలన, ఈ ఆత్మ "కృత్స్నః" పరిపూర్ణుడు అని తాత్పర్యము.

"అత్ర హి ఏతే సర్వ ఏకం భవంతి, తదేత త్పదనీయ మస్య సర్వస్య యదయ మాత్మా అనేనహి ఏతత్సర్వం వేద, యథాహ వై పదేన విందేత్ ఏవం కీర్తిం శ్లోకం విందతే య ఏవం వేద"

ఈ ఆత్మయందు ప్రాణ, వాక్, చక్షుస్, మనః మొదలగు విశేషాత్మలు అందఱును ఏకమగుచున్నారు. జలదర్పణాదులయందు ప్రతిబింబరూపముగా నున్న సూర్యుడు ఆకాశమునందున్న సూర్యరూపముతో అభిన్నముగా నున్నరీతిగా నిరుపాధిక పరిపూర్ణ (వస్తుమాత్ర) ఆత్మస్వరూపమునందు ఈ ప్రాణాది సంజ్ఞలు గల విశేషాత్మలు అభేదముగా నున్నారు. అందువలన, "ఆత్మేత్యేవ ఉపాసీత" అని చెప్ప బడినది. నిరుపాధికాత్మజ్ఞానమును సంపాదింపవలయునని భావము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఆత్మేత్యేవ ఉపాసీత" అనుచోట "లిఙ్" ప్రత్యయశ్రవణము వలన విధ్యర్థము స్ఫురించుచున్నది. అపూర్వవిధి, నియమవిధి, పరిసంఖ్యావిధి యని విధి మూడు విధములు. "విధి రత్యంత మప్రాప్తే నియమః, పాక్షికే సతి తత్ర చ అన్యత్ర చ ప్రాప్తౌ పరిసంఖ్యేతి గీయతే" మఱియొక ప్రమాణముచేత తెలియబడని విషయమును బోధించినపుడు అపూర్వవిధి యగును. "అగ్నిహోత్రం జుహోతి" "అహరహ స్సంధ్యా ముపాసీత" ఇత్యాదులు అపూర్వవిధులు. ప్రకృతమున, "ఆత్మేత్యేవ ఉపాసీత" అను విధి అపూర్వవిధి కాదు. ఏలయనగా, "యత్సాక్షా దపరోక్షాద్బ్రహ్మ", "కతమ ఆత్మా ఇతి యోఽయం విజ్ఞానమయః" మొదలగు శ్రుతుల చేత ఆత్మవస్తుజ్ఞానము ఇంతకు పూర్వమే కలిగియున్నది. ఆ ఆత్మస్వరూపవిజ్ఞానము చేత అనాత్మదేహాభిమానబుద్ధియు, దానికి కర్తృకర్మక్రియాఫలాద్యారోపణమునకు కారణమగు అవిద్యయు నివర్తించినవి. అందువలన, కామాది దోషములు నివృత్తము లైనవి గనుక, ఆత్మజ్ఞానబలముచే అవిద్యకములు, అనాత్మలు నగు దేహాదులు బాధింపబడుట వలన, అనాత్మచింతకు ప్రసక్తి లేదు. ఆత్మవస్తువే మిగిలి యున్నందున, ఆత్మచింతయే, (ఆత్మోపాసనయే) ప్రాప్త మగుచున్నది. కనుక, ఈ "ఆత్మేత్యేవోపాసీత" వాక్యమున ఆత్మోపాసనను విధింప పని లేదు. ఇక, ఆత్మ స్వరూప ప్రతిపాదక వాక్యముల వలన, ఆత్మజ్ఞానము సంపాదింపనివారిని గుఱించి యీ విధి ప్రసరించినది అనుకో, "పక్షే ప్రాప్త" మగుటచే, "వ్రీహీ నవహంతి" అను స్థలమునందు వలె నియమవిధి యగుచున్నది. అపూర్వవిధి ఎంత మాత్రమును కాదు.

"అపూర్వ విధిః స్యాత్" - అపూర్వవిధి పక్షము ప్రస్తావింపబడుచున్నది. "ఉపాసీత" అని ఉపాసనము, "న స వేద" (అతడు తెలిసికొనలేడు) అను విజ్ఞానముతో ప్రారంభమైనది. అందుచేత వేద, ఉపాసన శబ్దములకు అర్థము ఒక్కటే అయి యున్నది. అనగా జ్ఞానము, ఉపాసన ఒక్కటియే. ఇచట జ్ఞానము, ఉపాసన క్రియా (ధ్యాన) రూపము. కాపున, అది "యత్సాక్షా దపరోక్షాద్బ్రహ్మ" ఇత్యాది వాక్యములచేత ప్రాప్తము కాలేదు. ఆత్మస్వరూపమును వివరించు వాక్యములయందు పురుషప్రవృత్తి యుండదు. ఇచట ఉపాసనయందు విధివాక్యము వలన, ప్రవృత్తి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కన్పడుచున్నది. కనుక, ఇది అపూర్వవిధియే అయి ఉన్నది. ఇదిగాక "యజేత, జుహుయాత్" మొదలగు కర్మ విధివాక్యములతో "ఆత్మేత్యేవోపాసీత" "ఆత్మావాఽరే ద్రష్టవ్యః" మొదలగు శ్రుతివచనములచేత చెప్పబడిన ఆత్మోపాసనా విధులకు పోలిక యున్నది. విధ్యర్థక ప్రత్యయములు సమానముగ వినిపించుచున్నవి. ఏమియు భేదము కన్పించుట లేదు. యాగహోమాదులు బాహ్యక్రియలు. కాగా, ఉపాసనము మానసక్రియ అగుచున్నది. "యస్యై దేవతాయై హవిః గృహీతః స్యాత్ తాం మనసా ధ్యాయేత్ వషట్కరిష్యన్" మొదలగు స్థలములలో ధ్యానరూపమైన మానసక్రియా విధిని అందఱును అంగీకరించుచున్నారు. అట్లే, "ఆత్మేత్యేవోపాసీత", "మంతవ్యో, నిదిధ్యాసితవ్యః" ఇత్యాది స్థలములయందు జ్ఞానాత్మకమగు మానసక్రియ (ఉపాసన) విధింపబడుచున్నది. "వేద, ఉపాసీత" అను శబ్దములు ఒకే అర్థమును బోధించుచున్నవని చెప్పియున్నాము. ఇదిగాక, విధిస్థలమున భావన, అంశత్రయముతో బోధింపబడును. "యజేత" అను విధి వినిపించినపుడు విధిప్రత్యయమునకు "భావన" అని అర్థము. తరువాత "కిం భావయేత్, కేన భావయేత్, కథం భావయేత్" అను ఆకాంక్షలు కలుగుచున్నవి. ఆ ఆకాంక్షోపశమనమునకై అంశత్రయము (భావ్యము, కరణము, ఇతి కర్తవ్యత) వాక్యము చేత సమర్పింపబడుచున్నది. "ప్రయాజాదిభిః ఇతికర్తవ్యతా రూపైః యాగేన స్వర్గం భావయేత్" అని వాక్యార్థము నిష్పన్నమగుచున్నది. అట్లే, "ఉపాసీత" అనునట్టి యీ భావనయందు గూడ "కిముపాసీత" అను ఆకాంక్ష రాగా, "ఆత్మానమ్" అనియు, "కేన" యని కరణాకాంక్ష కలుగగా, "మనసా" అనియు, "కథం" అని ఇతికర్తవ్యతాకాంక్ష కలుగగా, "త్యాగ (నిషిద్ధ కామ్యవర్జన) బ్రహ్మచర్య, శమ, దమ, ఉపరమ, తితిక్షాదిభిః" అనియు అంశత్రయము చేత ఉపాసనావిధి ఉపపన్నమగుచున్నది. దర్శపూర్ణమాస ప్రకరణ మంతయు దర్శపూర్ణమాసవిధిని ఉద్దేశించి ఉపయోగపడినరీతిగా, ఔపనిషద మయిన ఆత్మోపాసన మంతయు ఆత్మోపాసనావిధిని ఉద్దేశించి ఉపయోగపడుచున్నది. "నేతి నేతి, అస్థూలమ్ ఏకమేవాద్వితీయమ్, అశనాయాద్యతీతః" మొదలగు శ్రుతివాక్యములు ఉపాస్యమగు ఆత్మస్వరూప విశేషమును సమర్పించుచు, ఉపయోగపడుచున్నవి. ఫలము మోక్షము అని గాని, అవిద్యానివృత్తియనిగాని, చెప్పవచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అపరే వర్ణయంతి" - "ఆత్మేత్యేవోపాసీత" అను వాక్యముచేత "తత్త్వమసి" మొదలగు వాక్యముల వలన కలుగు పరోక్షజ్ఞానము కంటె భిన్నమైన మఱి యొక విజ్ఞానము, అనగా ఉపాసనము విధింపబడుచున్నది. ఈ ఉపాసన చేతనే, ఆత్మ సాక్షాత్కారము కలుగును. అవిద్య నివర్తించును. కేవల "తత్త్వమసి" అను వాక్యము వలన ఆత్మసాక్షాత్కారము గాని, అవిద్యానివృత్తిగాని కలుగనేరదు. ఈ విషయమునే "విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత", "ద్రష్టవ్య శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్యః" "సోఽన్వేష్టవ్యః స విజిజ్ఞాసితవ్యః" మొదలగు శ్రుతివాక్యములు చెప్పుచున్నవని కొందఱు వర్ణింతురు. కాని, యీ రెండు పక్షములు సుసంగతములు కావు. మొదట, అపూర్వవిధిపక్షమును విచారింతము. "యత్సాక్షా దపరోక్షాద్బ్రహ్మ", "తత్త్వమసి" మొదలగు వాక్యముల వలన బ్రహ్మాత్మ అపరోక్ష సాక్షాత్కారము కలిగి, అవిద్యయు, తత్కార్యములగు శోక మోహ భయాదులు అనాత్మనిషేధము ద్వారా నివృత్తము లగును. అందువలన అపూర్వవిధికి విషయము లభింపదు. అనగా, కర్తవ్యమగు మానస క్రియ గాని, బాహ్యక్రియ గాని శేషించి యుండదు. విధి స్థలమునందు విధివాక్యశ్రవణానంతరము పురుషప్రవృత్తి కన్పట్టుచున్నది. "దర్శపూర్ణమాసాభ్యాం స్వర్గకామో యజేత" మొదలగు విధివాక్య శ్రవణానంతరము, వాక్యార్థజ్ఞానానంతరము దర్శపూర్ణమాస యాగానుష్ఠానము చేసినవారికే, స్వర్గాది ఫలము సంప్రాప్త మగును. కేవల వాక్యార్థజ్ఞానము చేత స్వర్గఫలము రాదు. ఆ యాగము ననుష్ఠించువాడు అధికారలక్షణములు గూడ కలవాడై యుండవలెను. వేదాంత వాక్యములయందు "నేతి నేతి" అను వాక్యములు నిషేధముఖముగా ఆత్మను ప్రతిపాదించినప్పుడు సర్వవ్యాపారోపశమము కలిగి ఉదాసీన ఆత్మస్వరూపావస్థానమే గాని, క్రియ యందు ప్రవృత్తి కలుగదు. "ఏకమేవాద్వితీయం" "తత్త్వమసి" మొదలగు వాక్యములు, అనాత్మవిజ్ఞానమును—యజమాన, దేవత, హవిరాది భేద జ్ఞానమును నివర్తింపజేయును. కావున, క్రియయందు ప్రవృత్తి యుండదు. పై వాక్యముల వలన అనాత్మవిజ్ఞానము, నివృత్తము కాదు అని చెప్పుటకు వీలు లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తత్త్వమసి," "నేతి నేతి" "ఆత్మైవేదం" మొదలగు వాక్యములు ఆత్మవస్తుమాత్ర పరములై అనాత్మవిజ్ఞానమును నివర్తింపజేయుచునే, బ్రహ్మాత్మాపరోక్షజ్ఞానమును కలిగించుచున్నవి. ఆత్మవస్తుస్వరూపసమర్పక వాక్యములు పరోక్షజ్ఞానమును మాత్రమే కలిగించి "ద్రష్టవ్య" విధికి విషయమును సమర్పించును, అనుట గూడ యుక్తము కాదు. శ్రవణకాలమునందే, వేదాంతవాక్యముల వలన, ఆత్మాపరోక్షసాక్షాత్కారము కలిగినందువలన, "ద్రష్టవ్యః" అనుచోట విధితో పని లేదు. ఆత్మస్వరూపమును చెప్పుచున్నంతమాత్రమున విధి లేనిదే ఆత్మవిజ్ఞానమునందు, ఎవరును ప్రవర్తింపరు అని కూడ చెప్పుటకు వీలు లేదు. విధి లేకపోయినను, "స్వాధ్యాయోऽధ్యేతవ్యః" అను అధ్యయనవిధి చేత వేదాంతవాక్యములను అధ్యయనము చేసినందున, వస్తుమాత్రపరము లయిన ఆత్మవాక్యములను శ్రవణము చేయుటచేత ఆత్మవిజ్ఞానము విధి లేకయే కలుగుచున్నది.

మరల ఆత్మవిజ్ఞానమునందు విధి చెప్పినచో, చేసిన పనినే తిరిగి చేసినట్లగును. విధి లేనిదే శ్రవణమునందు గూడ నెవరును ప్రవర్తింపరు అనుచో, అనవస్థా దోషము ప్రసక్తమగును. ఆత్మ, వాక్యార్థశ్రవణమునందు విధి లేకయే ప్రవర్తింపనిచో, కర్మకాండసంబంధ మయిన విధివాక్యార్థశ్రవణమునందు గూడ మఱియొక విధివాక్యము కావలసివచ్చును. మఱియొక విధివాక్యము కల్పించినచో, తదర్థ శ్రవణమునకై మఱియొక విధిని కల్పింపవలసివచ్చుట అనవస్థాదోషము. శ్రవణ విజ్ఞానము వేఱు, ఉపాసన (ఆత్మవాక్యముల వలన కలిగిన ఆత్మజ్ఞాన స్మృతిసంతతి) వేఱు అనరాదు. ఎప్పుడైతే ఆత్మప్రతిపాదక వాక్యముల వలన ఆత్మవిజ్ఞానము కలుగుచున్నదో, అపుడే ఆ జ్ఞానము ఆత్మవిషయకమగు మిథ్యాజ్ఞానమును నివర్తింప జేయుచునే పుట్టుచున్నది. మిథ్యాజ్ఞానము నివృత్తమైనపుడు మిథ్యాజ్ఞానమూలకములగు అనాత్మవిషయస్మృతులు కలుగవు. అవి అనర్థములు అని విదిత మగును. ఆత్మ సాక్షాత్కారము కలుగుటతోడనే, అనాత్మవస్తువు అనిత్యత, దుఃఖము, అశుద్ధి మొదలగు బహుదోషములకు ఆస్పదము గనుక, అనర్థముగా తెలియును. ఎపుడు అనాత్మ విజ్ఞానస్మృతులు లేవో, పరిశేషన్యాయమున ఆత్మైకవిజ్ఞాన స్మృతిసంతతియే చిదేక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రన ఆత్మస్వభావబలమున కలుగును. కాని, ఆత్మవిజ్ఞాన స్మృతిసంతతి విధింప వలసిన యవసరము లేదు. అనాత్మవిజ్ఞానస్మృతి యున్నవారికి శోకమోహాది దోషములు ప్రసక్తములగును గాని, ఆత్మవిజ్ఞానస్మృతి కలవారికి శోక, మోహ, భయ, ఆయాసాది దుఃఖదోషనివృత్తి దృష్టఫలమై యున్నది. ఈ విషయమునే "తత్ర కో మోహః కశ్శోకః" "విద్వాన్ న బిభేతి కుతశ్చన", "అభయం వై జనక ప్రాప్తోఽసి" మొదలగు శ్రుతులు చెప్పుచున్నవి. అనగా ఆత్మజ్ఞానము వలన దుఃఖ నివృత్తి ప్రత్యక్షసిద్ధము అని భావము.

కొందఱు "తత్త్వమసీతి" వేదవాక్యముల వలన ఆత్మజ్ఞానము కలిగినను, చిత్త వృత్తినిరోధము చేయవలయుననెడి అభిప్రాయము కలిగియున్నారు. ఆ చిత్తవృత్తి నిరోధము "ఆత్మేత్యేవోపాసీత" అనుచోట, విధిగోచరము. యోగశాస్త్రమున చిత్త వృత్తినిరోధము కర్తవ్యము అనియు, అది నిశ్శ్రేయసహేతువనియు చెప్పబడినది. ఆ కారణమున, వేదాంతశాస్త్రమునందు గూడ చిత్తవృత్తినిరోధము కర్తవ్యము (విధిగోచరము) అని అభిప్రాయపడుచున్నారు. కాని, వేదాంతములయందు బ్రహ్మాత్మ విజ్ఞానము పరమ పురుషార్థసాధనముగా చెప్పబడినది. "ఆత్మానమేవ అవైత్ తస్మాత్ తత్సర్వ మభవత్", "బ్రహ్మవిదాప్నోతి పరమ్", "బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి" మొదలగు శ్రుతులు ఇందుకు ప్రమాణము. చిత్తవృత్తినిరోధము మోక్షసాధనముగా వేదాంతములయందు పేర్కొనబడలేదు. బ్రహ్మాత్మవిజ్ఞానము కలవానికి చిత్తవృత్తి నిరోధము స్వయముగనే యేర్పడును. చిత్తవృత్తినిరోధము మోక్షమునకు ఆవశ్య కము అని గూడ అంగీకరింపబడలేదు. మోక్షమునకు సాధనము బ్రహ్మవిజ్ఞానము తక్క మఱియొకటి లేదు.

"ఆత్మేత్యేవోపాసీత" అనుచోట, "యజేత" ఇత్యాది స్థలములయందువలె "కిం, కేన, కథం" అను భావ్య, కరణ, ఇతికర్తవ్యతాకాంక్షానివర్తకమగు అంశత్రయము (ప్రయాజాదిభి రుపకృత్యయా యేన స్వర్గం భావయేత్) అనునట్లుగా, "త్యాగ, బ్రహ్మ చర్య, వైరాగ్య శమదమాదిభిః ఉపకృత్య మనసా ఆత్మానం ఉపాసీత" అని అపూర్వ విధివాదలు చెప్పుట శ్రుతిసంగతము కాదు. "ఏకమేవాద్వితీయం", "తత్త్వమసి"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"నేతి నేతి" "అయమాత్మా బ్రహ్మ" ఇత్యాది వాక్యార్థజ్ఞానము కలుగుచుండగనే, ఆకాంక్షలన్నియు నివర్తించును. అనగా, నిష్క్రియ ఆత్మస్వరూపస్థితి లభించును. "తత్త్వమసి" వాక్యార్థజ్ఞానమునకు విధి అవశ్యకము కావా ? అనినచో, స్వాధ్యాయ విధి అర్థావబోధ పర్యంతము సమ్మతమైనందున, కర్మకాండలోని "జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత" మొదలగు వాక్యములకు మఱియొక విధి అపేక్ష లేకయే అర్థ జ్ఞానము కలుగుచున్నది. ఆ విధముగా జ్ఞానకాండలోని "తత్త్వమసి" ఇత్యాది వాక్యములు విధ్యపేక్ష లేకయే ఆత్మస్వరూపమును ప్రతిపాదించు చున్నవి. విధి లేని "సోఽరోదీత్" "యదరోదీత్" "తద్ రుద్రస్య రుద్రత్వమ్" మొదలగు అర్థవాద వాక్యములు వస్తుస్వరూపకథనము మాత్రమే చేయుచున్నవి గాన, వానికి ఎట్లు ప్రామాణ్యము లేదో, అట్లే ఆత్మస్వరూప అన్వాఖ్యానము చేయు వేదాంతవాక్యములు కూడ అప్రమాణములు కావలసి వచ్చును అని శంకింప నవసరము లేదు. వాక్య ప్రామాణ్యమునకు క్రియాన్వాఖ్యానము కారణమని,అప్రామాణ్యమునకు వస్త్వన్వాఖ్యానము (ఉన్నది ఉన్నట్లు చెప్పుట, ఉదా : సప్తద్వీపా వసుమతీ) కారణమని తలంపరాదు. నిశ్చిత ఫలము గల విజ్ఞానమును కలిగించు వాక్యము ప్రమాణము. ఏ వాక్యమునందు విజ్ఞానమునకు ఫలముండదో, అది అప్రమాణము. వేదాంతవాక్యముల యందు వాక్యార్థజ్ఞానము కలుగుచున్నది.అవిద్య, శోక మోహనివృత్తి రూపమై ఫలము నిశ్చయముగా లభించుచున్నది. కనుక, "తత్త్వమసి" ఇత్యాది వాక్యములు ప్రమాణములు. "కో మోహః కశ్శోకః ఏకత్వమనుపశ్యతః" "భగవాన్ శోకస్య పారం తారయితుం" మొదలగు శ్రుతి వాక్యములు నిశ్చిత విజ్ఞాన ఫలమును ప్రదర్శించుచున్నవి. "సోఽరోదీత్" అను అర్థవాద వాక్యస్థలములయందు విజ్ఞానము నిశ్చిత ఫలము కలది కాదు. కనుక,అర్థవాద వాక్యములకు ప్రామాణ్యము లేదు.వేదాంత వాక్యములయందు ఫలము గల నిశ్చిత విజ్ఞానమున్నను, ప్రామాణ్యము లేదనుచో, "దర్శపూర్ణ మాసాభ్యాం స్వర్గకామో యజేత" ఇత్యాది విధి వాక్యములకు ప్రామాణ్య మున్నది అనుటలో నెవరికి విశ్వాసము కలుగును ? దర్శపూర్ణమాసవాక్యములు పురుష ప్రవృత్తికి హేతువగు విజ్ఞానము కలిగించు చున్నందున ప్రమాణము లగుచున్నవి. ఆత్మవిజ్ఞానవాక్యములు ప్రవృత్తిహేతువిజ్ఞానమును కలిగించవు గదా ! ఎట్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రమాణములగును ? అని శంకింపరాదు. ప్రవర్తకములగు వాక్యములే ప్రమాణము అని చెప్పరాదు. "బ్రాహ్మణో న హంతవ్యః" "న సురాం పిబేత్" ఇత్యాది నిషేధ వాక్యములు నివర్తకములే గాని, ప్రవర్తకములు కావు గనుక, అప్రమాణములు కావలసి వచ్చును. ప్రామాణ్యమునకు కారణము "నిశ్చిత ఫలవద్విజ్ఞానజనకత్వమ్" - ఫలముగల నిశ్చిత విజ్ఞానమును కలిగించుట అని వెనుక చెప్పియున్నాము. క్లేశావహమగు ప్రవృత్తికి కారణమగు అవిద్యాకామాదులను నిరోధించి సఫలమైన విజ్ఞానమును కలిగించు ఆత్మప్రతిపాదక వాక్యములకు అప్రవర్తకత్వము భూషణమే గాని, అప్రామాణ్యమునకు కారణము కాజాలదు.

"విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత" అను వచనముల వలన "తత్త్వమసీతి" వాక్యార్థ విజ్ఞానానంతరము ఉపాసన చేయవలెను అను అర్థము వచ్చుచున్నది గదా ! అనినచో ఇది కొంతవరకు నిజమే గాని, అపూర్వవిధి పక్షమును సమర్థింపదు. పాక్షిక ప్రాప్తి యుండుట వలన నియమవిధి అగుచున్నది. ఉపాసనకు పాక్షికప్రాప్తి ఎట్లు? ఆత్మవిజ్ఞాన స్మృతిసంతతి నిత్యప్రాప్తము, "నాస్తి అనాత్మా" అని స్ఫురణముండును అని యిదివరకు చెప్పియున్నారు గదా ! అనినచో, నిజమే. ఏ శరీరము నందు జ్ఞానము కలిగినదో, ఆ శరీరారంభకమగు కర్మ, ఫలము నిచ్చుటకు ప్రారంభించినది. కనుక, సమ్యక్ జ్ఞానానంతరము కూడ, కొంతకాలము వాఙ్మనఃకాయములకు ప్రవృత్తి యుండును. ధనుస్సునుండి బాణమును విడచిన తరువాత వేగమును బట్టి ఎంత దూరము ఆ బాణము ప్రసరింపగలదో, అంతవరకు (వర్మ చర్మాదులను భేదించిన తరువాత గూడ) ప్రసరించునే గాని, పని తీరినదిగదా యని మధ్యలో ఆగదు. అటులనే, ప్రారబ్ధకర్మ బలవత్తరమై క్షుధాదిదోషము ఉద్భవించినపుడు జ్ఞానప్రవృత్తి దౌర్బల్యము (ఆత్మ విస్మరణము) వలనే ప్రాప్తమగుచున్నది. నియమవిధి చేత త్యాగ, వైరాగ్య, శమాది సాధనబలము వలన ఆత్మవిజ్ఞాన స్మృతిసంతతి (ఆత్మోపాసన) నియమింపబడుచున్నది. కాని, అపూర్వముగా విధింపబడుట లేదు. ఈవిధముగా "విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత" ఇత్యాది వాక్యములను నియమార్థకములుగా వ్యాఖ్యానింపనగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇదియు "తత్త్వమసీతి" వాక్యమువలన పరోక్షజ్ఞానము కలుగును అని అంగీకరించి "ఆత్మేత్యేవోపాసీత" అనుచోట "ఆత్మోపాసనేన సాక్షాత్కారం భావయేత్" అను పక్షము వివరింపబడినది. ముఖ్యపక్షమున, "తత్త్వమసీతి" వాక్యముల వలన అపరోక్ష జ్ఞానమే కలుగును గనుక, ఆ అపరోక్ష జ్ఞానానంతరము ఉపాసనతో పని యుండదు. కావున, "ఆత్మేత్యేవోపాసీత" అనుచోట "ఉపాస్తిః జ్ఞానమ్" ఉపాసన అనగా జ్ఞానము అని అర్థము చెప్పవలెను. ఆ శాబ్దాపరోక్ష జ్ఞానము వలననే మోక్ష మనెడి పరమ పురుషార్థము సిద్ధించును. జ్ఞానమునందు విధి లేదు. "ఆవృత్తి రసకృ దుపదేశాత్" అను అధికరణమున, జ్ఞానావృత్తి అంగీకరింపబడినను, అది అపరోక్షసాక్షాత్కార ప్రతిబంధము కలవారికే యంగీకరింపబడినది. జ్ఞానముయొక్క ఆవృత్తియు విధిగోచరము గాదు. వేదాంతములు విధిసంస్పర్శ లేకుండగనే శుద్ధ సిద్ధ బ్రహ్మప్రతిపాదకములై ప్రమాణము లగుచున్నవి.

"ఆత్మేత్యేవోపాసీత" అనుచోట, 'ఇతి' శబ్దము ఆత్మశబ్దము మీద వినబడు చున్నందున, "ప్రియమిత్యేత దుపాసీత" అనుచోట ప్రియగుణముగల ప్రాణమును ఉపాసింపవలెను: అని చెప్పినటుల ఆత్మ (ఉపసర్జనము) అప్రధానముగా గల అనాత్మ వస్తువు, అనగా అవ్యాకృతము (ప్రధానము) ఉపాసింపదగినదిగా కొందఱు తలంచు చున్నారు.

ఇది ఆత్మోపాసనమైనచో, "ఆత్మాన ముపాసీత" అని వాక్యము ఉండవలెను. ఇచట 'ఇతి' శబ్దము పరముగా గల ఆత్మశబ్దమే వినిపించుచున్నది. విషయత్వ సమర్పకమగు ద్వితీయావిభక్తి లేదు. కనుక, ఆత్మగుణక అనాత్మోపాసనము అని వారు చెప్పుచున్నారు. అది సరి కాదు. తరువాతి వాక్యమునందు ఆత్మ ఉపాస్యముగా స్పష్టముగా పేర్కొనబడుచున్నది. "తదేతత్ పదనీయ మస్య సర్వస్య యదయ మాత్మా" "ఆత్మాన మేవావైత్" అనియు స్పష్టముగా, ఆత్మవస్తువే పేర్కొనబడినది. "తం న పశ్యంతి" ఆ ఆత్మను చూచుటలేదు అని పూర్వము చెప్పియున్నందున, ఆత్మయే ఉపాస్యమైనచో, దర్శనమును నిషేధించుట ఎట్లు అని శంకింపరాదు. అచట 'తం' అను సర్వనామముచేత ప్రవేశించిన 'పరమాత్మ' అను అర్థమును గ్రహింపవలసి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యున్నమాట నిజమే. కాని "అకృత్స్నోహి సః" అను నట్టి యనంతర వాక్యముచేత, ప్రాణ, వాక్, చక్షుస్, మనస్సుల యొక్క ప్రాణనాది విశేషక్రియలతో పరిచ్ఛిన్నమగు ఆత్మనే లోకము గ్రహించుచున్నది గాని, కృత్స్నమగు ఆత్మను (పూర్ణాత్మను) దర్శించుటలేదు అని చెప్పినందున, కృత్స్న ఆత్మను ఉపాసింపవలెనని శ్రుతి అభి ప్రాయమై యున్నది. ఇచట, ఆత్మోపాసన, వివక్షితము కానిచో, ప్రాణనాది క్రియలతో కూడిన పరిచ్ఛిన్న ఆత్మను గురించి చెప్పుట అనావశ్యకము. అకృత్స్న ఆత్మోపాసన చేయరాదు అని చెప్పుటకే ఆ వచనము సార్థక మగుచున్నది. కనుక, ప్రాణనాది నిఖిల విశేషక్రియలతో గూడిన పరిపూర్ణాత్మ అకృత్స్నత్వదోషము లేకపోవుటచే ఉపా స్యుడు అని సిద్ధించినది. కాని, 'ఇతి' శబ్దప్రయోగమువలన ఆత్మకు అప్రా ధాన్యము, అనాత్మకు ప్రాధాన్యము తోచుటచే, ప్రధాన అనాత్మోపాసనమే యీ వాక్య మునందు విధింపబడినది అను రీతిగా అర్థము చెప్పరాదు. "నేతి నేతి" "విజ్ఞాతార మరే కేన విజానీయాత్" "అవిజ్ఞాతం విజ్ఞాతృ" "యతో వాచో నివర్తంతే" "అప్రాప్య మనసా సహ" మొదలగు శ్రుతులు ఆత్మవస్తువు అవాఙ్మానసగోచరము, శబ్దమునకు, ఇంద్రియములకు విషయము కాదు; అవిషయము, అనగా స్వప్రకాశము, పరావభాస్యము కాదు అని సిద్ధాంతమగుటచే "ఆత్మాన ముపాసీత" అని చెప్పినపుడు ఆత్మయందు ఉపాసనావిషయత్వమును అంగీకరింపవలసి వచ్చుచున్నది. అందుచేత, వెనుక చెప్పిన శ్రుతివాక్యములకు ఇది విరుద్ధ మగుచున్నది. కనుక "ఆత్మానం" అని అనక 'ఆత్మేతి' అని 'ఇతి' శబ్దమును శ్రుతి ప్రయోగించి, ఆత్మయందు ఉపాసనావిషయత్వము ఆరోపితము అని తెలియజేయుచున్నది. వస్తుమాత్ర (నిరు పాధిక) రూపము గల ఆత్మయందు ఏ (ఇంద్రియ) జ్ఞానము అనుమతింపబడుట లేదు. కనుక, 'ఇతి' శబ్దము అవిషయమగు ఆత్మయందు ఉపాసనావిషయత్వము ఆరోపిత మని తెలియజేయుటలో సార్థక మగుచున్నది. తరువాత వచ్చిన "ఆత్మాన మేవ లోక ముపాసీత" అను వాక్యము అనువాదరూపమై అనాత్మోపాసనాప్రసంగమును నివర్తింపజేయుచున్నది.

"ఆత్మేత్యేవోపాసీత" అను వాక్యములో 'ఏవ' అను అవధారణార్థక (నిశ్చ యార్థక) శబ్దము వినబడుచున్నది. దానివలన ఆత్మవిజ్ఞానమునే సంపాదింపవలెను; అనాత్మవిజ్ఞానముతో పని లేదు అని అర్థము స్ఫురించుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలియని విషయమును తెలిసికొనుటకు పూనుకొనినపుడు, ఆత్మ అనాత్మలు రెండును, సరిగా తెలియబడవు. ఆ కారణము చేత ఆత్మను గురించి తెలిసికొనుటకు ప్రయత్నించినట్లుగానే, అనాత్మను గురించి గూడ తెలిసికొనుట యుక్తమే కదా! ఆత్మను తెలిసికొనిన చాలును అని ఎందుకు చెప్పుచున్నారు? అను ప్రశ్నకు "తదేతత్ పదనీయ మస్య సర్వస్య" "యదయ మాత్మా" "అనేనహి ఏతత్సర్వం వేద" అని శ్రుతి సమాధానము చెప్పుచున్నది. ఆత్మతత్త్వమే అందరకు తెలిసికొన దగినదనియు, ఆ ఆత్మతత్త్వజ్ఞానముచేతనే "ఆత్మని విదితే సర్వం విదితం భవతి" ఆత్మను తెలిసికొనినచో, అనాత్మ వస్తుసమూహ మంతయు ఆత్మయందు కల్పిత మగుటచే ఆత్మ రూపముగానే తెలియబడినందున, అనాత్మ జ్ఞానమునకై వేఱుగా ప్రయత్నింపవలసిన పని లేదు. "ఆత్మైవేదం సర్వం" అని శ్రుతిచేత సమస్త జగత్తు ఆత్మరూపముగా తెలిసికొనవలెను అని చెప్పుటవలన, ఆత్మజ్ఞానమునందే అనాత్మజ్ఞానము గూడ క్రోడీకరింపబడినది. ఆత్మ ఒక్కటే పరమార్థము. అనాత్మవస్తువులు స్వతంత్రపదార్థములు కావు. ఆత్మజ్ఞాన సమకాలముననే అనాత్మపదార్థములు ఆత్మయందు లీనమగును. "ఏకమేవాద్వితీయమ్" అని ఆత్మతత్త్వము స్ఫురించును. ఈ ఆత్మజ్ఞానమునకే మోక్షము ఫలమై యున్నది.

"యథాహ వై పదేన అనువిందేత్ ఏవం కీర్తిం శ్లోకం విందతే య ఏవం వేద" —

తప్పిపోయిన పశువును అడుగుజాడను బట్టి వెదకి కనుగొనినటుల, ఆత్మను అన్వేషించి సర్వమును సాక్షాత్కరించుకొనును. ఆత్మలాభమే ఉత్కృష్టమగు లాభము.

ఇచట 'వేద', 'విందేత్' అను శబ్దములు వినబడుచున్నవి. 'వేద' అనునది (విద - జ్ఞానే) జ్ఞానార్థకము. 'విందేత్' అనునది (విద్లృ లాభే) లాభార్థకము. ఇచట జ్ఞానము ప్రకృతము కాగా, అప్రకృతమగు లాభము (ప్రాప్తి) ఎందుకు చెప్పబడుచున్నది? అను ప్రశ్న ఉదయించు చున్నది. లోకమున ధనలాభము అనినపుడు, "అప్రాప్త ప్రాప్తి" అని అర్థము. అచట ధనమును పొందిన ఆత్మకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(వ్యక్తికి) లభ్యమైన ధనము (అనాత్మ) నకు, భేదము కలదు. ఆత్మలాభము తాదృశము కాదు. ఆత్మవస్తువు ఇదివఱకు ప్రాప్తమే అయియున్నది. కనుక, ఆత్మలాభము ప్రాప్తప్రాప్తి అయియున్నది. విస్మృత కంఠమాలికవలె ఆత్మయథార్థస్వరూపము కూడ దగ్గఱేయున్నను, అజ్ఞానము చేత వ్యవధానము పొందినది. జ్ఞానముచేత ఉన్నచోటనే ఉన్నట్లు గ్రహించుటలో అజ్ఞానవ్యవధానము తొలగిపోయినది. కనుక, ఆత్మలాభ మనగా జ్ఞానముచే అజ్ఞానము నివర్తించుట. అందువలన ఆత్మజ్ఞానమే అయియున్నది. కాన, ఇచట జ్ఞాన, లాభములు భిన్నములు కావు. జ్ఞానమును చెప్పుటకే "విందేత్" అను పదము ప్రయుక్తమై యున్నది.

"ఏవం కీర్తిం శ్లోకం విన్దతే య ఏవం వేద"

ఈ విధముగా, నామరూపములయందు ఆత్మప్రవేశఖ్యాతిని (కీర్తిం), ప్రాణవాగాదీంద్రియములతో గలసి యుండుటను (శ్లోకం) తెలిసికొనినవాడు ఖ్యాతిని పొందును, ప్రియజనముతో కలసియుండును. అథవా, ముముక్షువులయిన జనులు అభిలషణీయమగు కీర్తిని, అనగా బ్రహ్మాత్మైక్యజ్ఞానమును, తత్ఫలమయిన ముక్తిని (శ్లోకం) పొందుదురు. ౭

బ్రా. తదేతత్ప్రేయః పుత్రాత్ప్రేయో విత్తాత్ప్రేయోఽన్య
స్మా త్సర్వస్మా దన్తరతరం యదయ మాత్మా స యోఽన్య
మాత్మనః ప్రియం బ్రువాణం బ్రూయాత్ ప్రియగ్ం రోత్స్యతీ
తీశ్వరో హ తథైవ స్యా దాత్మానమేవ ప్రియ ముపాసీత
స య ఆత్మానమేవ ప్రియ ముపాస్తే న హాస్య ప్రియం
ప్రమాయుకం భవతి. ౮

తదాహు ర్యద్బ్రహ్మవిద్యయా సర్వం భవిష్యంతో మనుష్యా
మన్యంతే. కిము తద్బ్రహ్మావే ద్యస్మా త్తత్సర్వ మభవదితి. ౯

బ్రహ్మ వా ఇదమగ్ర ఆసీ త్తదాత్మాన మేవావై త్. అహం
బ్రహ్మాస్మీతి. తస్మా త్తత్సర్వ మభవత్ తద్యో యో దేవానాం

A1-22)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రత్యబుధ్యత స ఏవ తదభవ త్తథా ఋషీణాం తథా మనుష్యాణాం
తద్ధైత త్పశ్యన్నృషి ర్వామదేవః ప్రతిపేదేఽహం మను రభవగ్ం
సూర్య శ్చేతి, తదిద మప్యేత ర్హి య ఏవం వేదాహం బ్రహ్మాస్మీతి
స ఇదగ్ం సర్వం భవతి తస్య హ న దేవాశ్చ నాభూత్యా
ఈశతే. ఆత్మా హ్యేషాగ్ం స భవతి అథ యోఽన్యాం దేవతా
ముపాస్తేఽన్యోఽసా వన్యోఽహమస్మీతి న స వేద యథా పశు
రేవగ్ం స దేవానాం యథాహ వై బహవః పశవో మనుష్యం
భుఞ్జ్యు రేవమేకైకః పురుషో దేవాన్ భున క్త్యేకస్మిన్నేవ పశా
వాదీయమానేఽప్రియం భవతి కిము బహుషు తస్మాదేషాం
తన్న ప్రియం యదేతన్మనుష్యా విద్యుః. ౧౦

శం. భా. కుతశ్చాత్మత త్త్వమేవ జ్ఞేయ మనాదృత్యాన్యానీతి. ఆహ-తదే తత్-ఆత్మత త్త్వం ప్రేయః-ప్రియతరం పుత్రాత్. పుత్రో హి లోకే ప్రియః ప్రసిద్ధః-తస్మాదపి ప్రియతరమితి నిరతిశయ ప్రియత్వం దర్శయతి. తథా విత్తాత్ - హిరణ్యరత్నాదే స్తథాఽన్యస్మాత్ - యద్యల్లోకే ప్రియత్వేన ప్రసిద్ధం - తస్మా త్సర్వస్మా దిత్యర్థః. తత్కస్మా దాత్మత త్త్వమేవ ప్రియతరం - న ప్రాణాదీతి. ఉచ్యతే - బాహ్యాత్పుత్ర విత్తాదేః ప్రాణపిణ్డసముదాయో హ్యన్తరోఽభ్యన్తరః-సన్నికృష్ట ఆత్మనః తస్మా దప్యన్తరతరా దన్తరతరం య దయ మాత్మా - య దేత దాత్మత త్త్వమ్. యో హి లోకే నిరతిశయప్రియః స సర్వప్రయత్నేన లబ్ధవ్యో భవతి - తథాఽయమాత్మా సర్వలౌకికప్రియేభ్యః ప్రియతమః తస్మా త్తల్లాభే మహాన్యత్న ఆస్థేయ ఇత్యర్థః. కర్తవ్యతాప్రాప్త మప్యన్యప్రియలాభే యత్న ముజ్ఝిత్వా.

కస్మాత్పున రాత్మానాత్మప్రియయో రన్యతర ప్రియహానే నేతరప్రియోపాదాన ప్రాప్తౌ ఆత్మప్రియోపాదానే నైవేతరహానం క్రియతే-న విపర్యయ ఇతి. ఉచ్యతే-స యః - కశ్చిదన్యం - అనాత్మవిశేషం పుత్రాదికం ప్రియతర మాత్మన స్సకాశా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్విషాణం బ్రూయా దాత్మప్రియవాదీ కిం. ప్రియం - తవాభిమతం పుత్రాదిలక్షణం రోత్స్యత్యావరణం - ప్రాణసంరోధం ప్రాప్స్యతి. వినఙ్క్ష్యతీతి. స కస్మాదేవం బ్రవీతి. యస్మాదీశ్వరః - సమర్థః పర్యాప్తోఽసావేవం వక్తుం హ యస్మాత్ - తస్మాత్తథైవ స్యాత్ - య త్తేనోక్తం ప్రాణసంరోధం ప్రాప్స్యతీతి. యథాభూతవాదీ హి సః - తస్మాత్స ఈశ్వరో వక్తుమ్. ఈశ్వరశబ్దః క్షిప్రవాచీతి కేచిత్ - భవేద్యది ప్రసిద్ధి స్స్యాత్. తస్మా దుజ్ఝిత్వాఽన్యత్ప్రియ మాత్మాన మేవ ప్రియ ముపాసీత స య ఆత్మానమేవ ప్రియ ముపాస్తే - ఆత్మైవ ప్రియః - నాన్యోఽస్తీతి ప్రతిపద్యతే అన్యల్లౌకికం ప్రియ మప్యప్రియమేవేతి నిశ్చిత్యోపాస్తే - చిన్తయతి. నహాస్య - ఏవంవిదః ప్రియం ప్రమాయుకం - ప్రమరణశీలం భవతి. నిత్యానువాదమాత్ర మేతత్ - ఆత్మవిదోఽన్యస్య ప్రియస్యాప్రియస్య చాభావాత్. ఆత్మప్రియగ్రహణ స్తుత్యర్థంవా ప్రియగుణఫలవిధానార్థం వా మన్దాత్మదర్శినః - తాచ్ఛీల్యప్రత్యయో పాదానాత్. ౮

సూత్రితా బ్రహ్మవిద్యా "ఆత్మేత్యేవోపాసీ"తేతి - యదర్థోపనిషత్కృత్స్నాఽపి. తస్యైతస్య సూత్రస్య వ్యాచిఖ్యాసుః ప్రయోజనాభిధిత్సయోపోజ్జిఘాంసతి - తదితి వక్ష్యమాణ మనన్తరవాక్యేఽవద్యోత్యం వస్తు ఆహుర్బ్రాహ్మణాః బ్రహ్మ వివిదిషవో జన్మ జరామరణ ప్రబన్ధచక్రభ్రమణ కృతాయాస దుఃఖోదకాపార మహోదధిప్లవభూతం గురుమాసాద్య తత్తీర ముత్తితీర్షవో ధర్మాధర్మసాధన తత్ఫల లక్షణా త్సాధ్యసాధనరూపా న్నిర్విణ్ణా స్తద్విలక్షణ నిత్యనిరతిశయ శ్రేయఃప్రతిపిత్సవః. కిమాహురితి. ఆహ-యద్బ్రహ్మవిద్యయా. బ్రహ్మ - పరమాత్మా. తద్యయా వేద్యతే - సా బ్రహ్మవిద్యా. తయా బ్రహ్మవిద్యయా సర్వం - నిరవశేషం భవిష్యన్తః - భవిష్యామ ఇత్యేవం మనుష్యా యన్మన్యన్తే. మనుష్యగ్రహణం విశేషతోఽధికారజ్ఞాపనార్థమ్. మనుష్యా ఏవ హి విశేషతోఽభ్యుదయ నిశ్శ్రేయస సాధనేఽధికృతా ఇత్యభిప్రాయః. యథా కర్మవిషయే ఫలప్రాప్తిం ధ్రువాం కర్మభ్యో మన్యన్తే - తథా బ్రహ్మవిద్యాయా స్సర్వాత్మభావఫలప్రాప్తిం ధ్రువామేవ మన్యన్తే - వేదప్రామాణ్యస్యోభయత్రావిశేషాత్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తత్ర విప్రతిషిద్ధం వస్తు లక్ష్యతే. అతః పృచ్ఛామః. కిము తద్బ్రహ్మ - యస్య విజ్ఞానాత్సర్వం భవిష్యన్తో మనుష్యా మన్యన్తే. తత్కిమవైత్ - యస్మా ద్విజ్ఞానా త్తత్సర్వ మభవత్. బ్రహ్మచ సర్వమితి శ్రూయతే. తద్యద్యవిజ్ఞాయ కించిత్సర్వ మభవత్ - తథాఽన్యేషా మప్యస్తు. కిం బ్రహ్మవిద్యయా విజ్ఞాయ సర్వమభవత్ - విజ్ఞానసాధ్యత్వా త్కర్మఫలేన తుల్యమేవే త్యనిత్యత్వప్రసఙ్గః. సర్వభావస్య బ్రహ్మ విద్యాఫలస్య. అనవస్థాదోషశ్చ - తదప్యన్యద్విజ్ఞాయ సర్వమభవత్ - తతఃపూర్వ మప్యన్యద్విజ్ఞాయేతి. న తావ దవిజ్ఞాయ సర్వ మభవత్ - శాస్త్రార్థవైరూప్యదోషాత్. ఫలానిత్యత్వదోష స్తర్హి. నైకోఽపి దోషః - అర్థవిశేషోపపత్తేః. ౯

శం. భా. యది కిమపి విజ్ఞాయైవ తద్బ్రహ్మ సర్వ మభవత్ - పృచ్ఛామః కిము తద్బ్రహ్మావై ద్యస్మా త్తత్సర్వ మభవదితి. ఏవం చోదితే సర్వదోషానాగన్ధితం ప్రతివచనమాహ - బ్రహ్మ - అపరమ్. సర్వభావస్య సాధ్యత్వోపపత్తేః. నహి పరస్య బ్రహ్మణః సర్వభావాపత్తి ర్విజ్ఞానసాధ్యా. విజ్ఞానసాధ్యాం చ సర్వభావాపత్తి మాహ తస్మాత్తత్సర్వ మభవదితి - తస్మాద్బ్రహ్మ వా ఇదమగ్ర ఆసీ దిత్యపరం బ్రహ్మ భవితు మర్హతి మనుష్యాధికారాద్వా తద్భావీ బ్రాహ్మణ స్స్యాత్. "సర్వం భవిష్యన్తో మనుష్యా మన్యన్త" ఇతి హి మనుష్యాః ప్రకృతాః - తేషాం చాభ్యుదయ నిశ్శ్రేయససాధనే విశేషతోఽధికార ఇత్యుక్తమ్. న పరస్య బ్రహ్మణో, నాప్య పరస్య ప్రజాపతేః, అతో ద్వైతైకత్వాపరబ్రహ్మవిద్యయా కర్మసహితయాఽపర బ్రహ్మభావ ముపసమ్పన్నో, భోజ్యా దపావృత్తః, సర్వప్రాప్త్యోచ్ఛిన్న కామకర్మ బన్ధనః, పరబ్రహ్మభావీ బ్రహ్మవిద్యాహేతో ర్బ్రహ్మేత్యభిధీయతే. దృష్టశ్చ లోకేఽపి భావినీం వృత్తి మాశ్రిత్య శబ్దప్రయోగః - యథౌదనం పచతీతి. శాస్త్రే చ పరివ్రాజకః సర్వభూతాభయదక్షిణా మిత్యాదిః. తథేహేతి కేచిద్బ్రహ్మభావీ పురుషో బ్రాహ్మణ ఇతి వ్యాచక్షతే.

తన్న - సర్వభావోపపత్తే రనిత్యత్వదోషాత్. నహి సోఽస్మిన్ లోకే పరమార్థతః - యో నిమిత్తవశా ద్భావాన్తర మాపద్యతే నిత్యశ్చేతి. తథా బ్రహ్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విజ్ఞాననిమిత్తకృతాచే త్సర్వభావాపత్తిః - నిత్యాచేతి విరుద్ధమ్. అనిత్యత్వేచ కర్మఫల తుల్యతేత్యుక్తో దోషః. అవిద్యాకృతాసర్వత్వనివృత్తించే త్సర్వభావాపత్తిం బ్రహ్మవిద్యాఫలం మన్యసే - బ్రహ్మభావిపురుషకల్పనా వ్యర్థా స్యాత్.

ప్రాగ్బ్రహ్మవిజ్ఞానాదపి సర్వో జన్తు ర్బ్రహ్మత్వా న్నిత్యమేవ సర్వభావాపన్నః. పరమార్థతోఽవిద్యయా త్వబ్రహ్మత్వ మసర్వత్వం చ అధ్యారోపితం యథా శుక్తికాయాం రజతం, వ్యోమ్నివా తల మలవత్త్వాది, తథేహ బ్రహ్మణ్యధ్యారోపిత మవిద్యయాఽబ్రహ్మత్వ మసర్వత్వంచ బ్రహ్మవిద్యయా నివర్త్యత ఇతి మన్యసే యది - తదా యుక్తం యత్పరమార్థత ఆసీ త్పరం బ్రహ్మ బ్రహ్మశబ్దస్య ముఖ్యార్థభూతం - బ్రహ్మవా ఇదమగ్రఆసీ దిత్యస్మిన్వాక్య ఉచ్యత ఇతి వక్తుమ్. యథాభూతార్థవాదిత్వా ద్వేదస్య నత్వియం కల్పనా యుక్తా బ్రహ్మశబ్దార్థవిపరీతో బ్రహ్మభావీ పురుషో బ్రహ్మేత్యుచ్యత ఇతి - శ్రుతహాన్యశ్రుతకల్పనాయా అన్యాయ్యత్వాత్.

మహత్తరే ప్రయోజనాన్తరేఽసతి అవిద్యాకృత వ్యతిరేకేణాబ్రహ్మత్వ మసర్వత్వం చ విద్యత ఏవేతిచే న్న - తస్య బ్రహ్మవిద్యయాఽపోహానుపపత్తేః. నహి కదాచి త్సాక్షాద్వస్తుధర్మస్యాపోఢ్రీ దృష్టా కర్త్రీ వా విద్యా-అవిద్యాయాస్తు సర్వత్రైవ నివర్తికా దృశ్యతే. తథేహాప్యబ్రహ్మత్వ మవిద్యాకృతమేవ నివర్త్యతా మసర్వత్వంచ బ్రహ్మవిద్యయా - నతు పారమార్థికం వస్తు కర్తుం నివర్తయితుం వాఽర్హతి బ్రహ్మవిద్యా. తస్మాద్వ్యర్థైవ శ్రుతహాన్యశ్రుతకల్పనా.

బ్రహ్మణ్యవిద్యానుపపత్తిరితి చే న్న - బ్రహ్మణి విద్యావిధానాత్. నహి శుక్తికాయాం రజతాధ్యారోపణేఽసతి శుక్తికాత్వం జ్ఞాప్యతే చక్షుర్గోచరాపన్నాయా మియం శుక్తికా న రజతమితి-తథా "సదేవేదం సర్వమ్" "బ్రహ్మైవేదం సర్వం" "ఆత్మైవేదం సర్వం" "నేదం ద్వైత మస్త్యబ్రహ్మేతి" బ్రహ్మణ్యేకత్వవిజ్ఞానం న విధాతవ్యం బ్రహ్మణ్యవిద్యాధ్యారోపణాయా మసత్యామ్. న బ్రూమ శ్శుక్తికాయామివ బ్రహ్మణ్యతద్ధర్మాధ్యారోపణా నాస్తీతి. కింతర్హి. న బ్రహ్మ స్వాత్మ న్యతద్ధర్మాధ్యారోపనిమిత్త మవిద్యాకర్తృచేతి విద్యాకర్తృచేతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భవత్వేవం నావిద్యాకర్తృభ్రాన్తంచ బ్రహ్మ - కింతు నైవాబ్రహ్మవిద్యాకర్తా చేతనో భ్రాన్తోఽన్య ఇష్యతే. "నాన్యోఽతోఽస్తి విజ్ఞాతా" "నాన్యదతోఽస్తి విజ్ఞాతృ" "తత్త్వమసి" "ఆత్మాన మేవావై దహం బ్రహ్మాస్మి" "అన్యోఽసావన్యోఽహమస్మీతి న స వేదే"త్యాదిశ్రుతిభ్యః. స్మృతిభ్యశ్చ - "సమం సర్వేషు భూతేషు" "అహమాత్మా గుడాకేశ" "శునిచైవ శ్వపాకేచ" "యస్తు సర్వాణి భూతాని" "యస్మిన్ సర్వాణి భూతానీ" తిచ మన్త్రవర్ణాత్.

నన్వేవం శాస్త్రోపదేశానర్థక్యమితి. బాఢమేవం - అవగతేఽస్త్వేవానర్థక్యమ్. అవగమానర్థక్యమపీతి చేన్న - అనవగమనివృత్తే ర్దృష్టత్వాత్. తన్నివృత్తే ర్ప్యనుపపత్తి రేకత్వ ఇతిచేన్న - దృష్టవిరోధాత్. దృశ్యతే హ్యేకత్వవిజ్ఞానా దేవానవగమనివృత్తిః - దృశ్యమాన మప్యనుపపన్నమితి బ్రువతో దృష్టవిరోధస్స్యాత్. నచ దృష్టవిరోధః కేనచి దప్యభ్యుపగమ్యతే. నచ దృష్టేఽనుపపన్నం నామ - దృష్టత్వాదేవ. దర్శనానుపపత్తిరితి చేత్ - తత్రాప్యేషైవ యుక్తిః.

"పుణ్యో వై పుణ్యేన కర్మణా భవతి" "తం విద్యాకర్మణీ సమన్వారభేతే" "మన్తా బోద్ధా కర్తా విజ్ఞానాత్మా పురుషః" ఇత్యేవమాది శ్రుతిస్మృతిన్యాయేభ్యః పరస్మాద్విలక్షణోఽన్య స్సంసారీ అవగమ్యతే. తద్విలక్షణశ్చ పరః "స ఏష నేతి నేతి" "అశనాయాద్యత్యేతి" "య ఆత్మాఽపహతపాప్మా విజరో విమృత్యుః" "ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే" ఇత్యాది శ్రుతిభ్యః. కణాదాక్షపాదాది తర్కశాస్త్రేషుచ సంసారివిలక్షణ ఈశ్వర ఉపపత్తితస్సాధ్యతే. సంసారదుఃఖాపనయార్థిత్వ ప్రవృత్తిదర్శనాత్ స్ఫుట మన్యత్వ మీశ్వరా త్సంసారిణోఽవగమ్యతే - "అవాక్యనాదరః" "న మే పార్థాస్తీ" తి శ్రుతిస్మృతిభ్యః. "సోఽన్వేష్టవ్య స్స విజిజ్ఞాసితవ్యః" "తం విదిత్వా న లిప్యతే" "బ్రహ్మవిదాప్నోతి పరమ్" "ఏకధైవానుద్రష్టవ్య మేతత్" "యో వా ఏతదక్షరం గార్గి విదిత్వా" "తమేవ ధీరో విజ్ఞాయ" "ప్రణవో ధనుశ్శరో హ్యాత్మా బ్రహ్మ తల్లక్ష్యముచ్యత" ఇత్యాది కర్మకర్తృనిర్దేశాచ్చ.

ముముక్షోశ్చ గతిమార్గవిశేషోపదేశాత్. అసతి భేదే కస్య కుతో గతిస్స్యాత్. తదభావేచ దక్షిణోత్తరమార్గవిశేషానుపపత్తి ర్గన్తవ్యదేశానుపపత్తిశ్చేతి. భిన్నస్య తు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరస్మాదాత్మనః సర్వ మేతదుపపన్నమ్. కర్మజ్ఞానసాధనోపదేశాచ్చ. భిన్నశ్చేత్ బ్రహ్మణ స్సంసారీ స్యాత్ - యుక్త స్తం ప్రత్యభ్యుదయ నిశ్శ్రేయస సాధనయోః కర్మజ్ఞానయో రుపదేశః. నేశ్వరస్య - ఆప్తకామత్వాత్. తస్మా ద్యుక్తం బ్రహ్మేతి బ్రహ్మ భావీ పురుష ఉచ్యత ఇతిచే న్న- బ్రహ్మోపదేశానర్థక్యప్రసఙ్గాత్. సంసారీచే ద్బ్రహ్మభావ్యబ్రహ్మ సన్విదిత్వాఽఽత్మాన మేవాహం బ్రహ్మాస్మీతి సర్వ మభవత్ - తస్య సంసార్యాత్మవిజ్ఞానాదేవ సర్వాత్మభావస్య ఫలస్య సిద్ధత్వా త్పరబ్రహ్మోపదేశస్య ధ్రువ మానర్థక్యం ప్రాప్తమ్.

తద్విజ్ఞానస్య క్వచిత్పురుషార్థసాధనేఽవినియోగాత్. సంసారిణ ఏవాహం బ్రహ్మాస్మీతి బ్రహ్మత్వసంపాదనార్థ ఉపదేశ ఇతి చేత్. అనిర్జ్ఞాతే హి బ్రహ్మ స్వరూపే కిం సంపాదయే దహం బ్రహ్మాస్మీతి - నిర్జ్ఞాతలక్షణే హి బ్రహ్మణి శక్యా సమ్పత్కర్తుమ్. న - "అయమాత్మా బ్రహ్మ" "యత్సాక్షా దపరోక్షాద్బ్రహ్మ" "య ఆత్మా" "తత్సత్యం స ఆత్మా" "బ్రహ్మవిదాప్నోతి పర" మితి ప్రకృత్య "తస్మా ద్వా ఏతస్మా దాత్మన" ఇతి సహస్రశో బ్రహ్మాత్మశబ్దయో స్సామానాధికరణ్యా దేకార్థత్వ మేవేత్యవగమ్యతే. అన్యస్య హ్యన్యత్వే సంపత్క్రియతే - నైకత్వే. "ఇదం సర్వం యదయమాత్మే"తి చ ప్రకృతస్యైవ ద్రష్టవ్య స్యాత్మన ఏకత్వం దర్శయతి - తస్మాన్నాత్మనో బ్రహ్మత్వసమ్పదుపపత్తిః.

న చాప్యన్యత్ప్రయోజనం బ్రహ్మోపదేశస్య గమ్యతే - "బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి" "అభయం వై బ్రహ్మ భవ" తీతిచ తదాపత్తిశ్రవణాత్ - తదాపత్తిర్న స్యాత్ - న హ్యన్యస్యాన్యభావ ఉపపద్యతే. వచనా త్సమ్పత్తేరపి తద్భావాపత్తిజ్ఞాపనం స్యాదితి చే న్న - సమ్పత్తేః ప్రత్యయమాత్రత్వాత్. విజ్ఞానస్య చ మిథ్యాజ్ఞాననివర్తకత్వ వ్యతిరేకేణాకారకత్వ మిత్యవోచామ. న చ వచనం వస్తున స్సామర్థ్యజనకమ్. జ్ఞాపకం హి శాస్త్రం న కారకమితి స్థితిః. "స ఏష ఇహ ప్రవిష్ట" ఇత్యాదివాక్యేషు చ పరస్యైవ ప్రవేశ ఇతి స్థితమ్. తస్మాద్బ్రహ్మేతి న బ్రహ్మ భావిపురుషకల్పనా సాధ్వీ. ఇష్టార్థబాధనాచ్చ. సైన్ధవఘనవ దనన్తర మబాహ్య మేకరసం బ్రహ్మేతి విజ్ఞానం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సర్వస్యాముపనిషది ప్రతిపిపాదయిషితోఽర్థః కాణ్డద్వయేఽప్యన్తే అవధారణా దవగమ్యతే ఇత్యనుశాసనమ్. "ఏతావదేవ ఖల్వమృతత్వ" మితి. తథా సర్వశాఖోపనిషత్సుచ బ్రహ్మైకత్వవిజ్ఞానం నిశ్చితోఽర్థః. తత్ర యది సంసారీ బ్రహ్మణోఽన్య ఆత్మానమేవావై దితి కల్ప్యేత - ఇష్టస్యార్థస్య బాధనం స్యాత్. తథాచ శాస్త్ర ముపక్రమోపసంహారయో ర్విరోధా దసమఞ్జసం కల్పితం స్యాత్. వ్యపదేశానుపపత్తేశ్చ. యది చాత్మానమేవావైదితి సంసారీ కల్ప్యేత - బ్రహ్మవిద్యేతి వ్యపదేశో న స్యాత్ - ఆత్మానమేవావైదితి సంసారిణ ఏవ వేద్యత్వోపపత్తేః.

ఆత్మేతి వేత్తు రన్య దుచ్యత ఇతి చే న్న - అహం బ్రహ్మాస్మీతి విశేషణాత్. అన్యశ్చే ద్వేద్య స్స్యాత్ - అయమసావితివా విశేష్యేత నత్వహమస్మీతి - అహమస్మీతి విశేషణా దాత్మానమేవావై దితి చావధారణా న్నిశ్చిత మాత్మైవ బ్రహ్మేత్యవగమ్యతే. తథాచ సత్యుపపన్నో బ్రహ్మవిద్యావ్యపదేశః - నాన్యథా. సంసారివిద్యా హ్యన్యథా స్యాత్. నచ బ్రహ్మత్వా బ్రహ్మత్వే హ్యేకస్యోపపన్నే పరమార్థత స్తమః ప్రకాశావివ భానోః - విరుద్ధత్వాత్.

నచోభయనిమిత్తత్వే బ్రహ్మవిద్యేతి నిశ్చితో వ్యపదేశో యుక్తః - తదా బ్రహ్మవిద్యా సంసారివిద్యాచ స్యాత్. నచ వస్తునోఽర్ధజరతీయత్వం కల్పయితుం యుక్తం తత్త్వజ్ఞానవివక్షాయామ్. శ్రోతు స్సంశయో హి తథా స్యాత్. నిశ్చితం చ జ్ఞానం పురుషార్థసాధన మిష్యతే - "యస్య స్యాదద్ధా న విచికిత్సాఽస్తి" "సంశయాత్మా వినశ్య" తీతి శ్రుతిస్మృతిభ్యామ్. అతో న సంశయితో వాక్యార్థో వాచ్యః పరహితార్థినా.

బ్రహ్మణి సాధకత్వకల్పనా అస్మదాదిష్వివ అపేశలా తదాత్మానమేవావైత్తస్మాత్తత్సర్వ మభవదితీతి చేన్న - శాస్త్రోపాలమ్భాత్. నహ్యస్మత్కల్పనేయం - శాస్త్రకృతా తు. తస్మాచ్ఛాస్త్రస్యాయ ముపాలమ్భః. నచ బ్రహ్మణ ఇష్టం చికీర్షుణా శాస్త్రార్థ విపరీతకల్పనయా స్వార్థపరిత్యాగః కార్యః.

నచైతావ త్యేవాక్షమా యుక్తా భవతః - సర్వం హి నానాత్వం బ్రహ్మణి కల్పిత మేవ - ఏకధైవానుద్రష్టవ్యం" "నేహ నానాస్తి కించన" "యత్రహి ద్వైతమివ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భవతి" "ఏకమేవాద్వితీయ" మిత్యాది వాక్యశతేభ్యః. సర్వోహి లోకవ్యవహారో బ్రహ్మణ్యేవ కల్పితః - న పరమార్థ స్సన్నిత్యత్యల్ప మిదముచ్యతే ఇయమేవ కల్పనాఽపేశలేతి.

తస్మాద్యత్ప్రవిష్టం స్రష్టృ బ్రహ్మ - తద్బ్రహ్మ. వైశబ్దోఽవధారణార్థః. ఇదం - శరీరస్థం యద్గృహ్యతే. అగ్రే - ప్రాక్ప్రతిబోధాదపి. బ్రహ్మైవాసీత్. సర్వం చేదమ్. కిన్త్వప్రతిబోధా దబ్రహ్మాస్మ్యసర్వం చేత్యాత్మ న్యధ్యారోపా త్కర్తాఽహం క్రియావాన్ ఫలానాం చ భోక్తా సుఖీ దుఃఖీ సంసారీతి చాధ్యారోపయతి పరమార్థ తస్తు బ్రహ్మైవ తద్విలక్షణం సర్వం చ. తత్కథంచి దాచార్యేణ దయాళునా ప్రతిబోధితం నాసి సంసారీ త్యాత్మాన మేవావై త్స్వాభావికమ్. అవిద్యాధ్యారోపితవిశేష వర్జిత మిత్యేవ శబ్దస్యార్థః.

బ్రూహి కోఽసావాత్మా స్వాభావికః - యమాత్మానం విదితవద్బ్రహ్మ. నను న స్మరస్యాత్మానమ్. దర్శితో హ్యసౌ య ఇహ ప్రవిశ్య ప్రాణిత్యపానితి వ్యానిత్యుదానితి సమానితీతి.

నన్వసౌ గౌరసా వశ్వ ఇత్యేవ మసౌ వ్యపదిశ్యతే భవతా-నాత్మానం ప్రత్యక్షం దర్శయసి. ఏవంతర్హి ద్రష్టా శ్రోతా మన్తా విజ్ఞాతా స ఆత్మేతి. నన్వత్రాపి దర్శనాది క్రియాకర్తుస్స్వరూపం న ప్రత్యక్షం దర్శయసి - నహి గమిరేవ గన్తుస్స్వరూపం, ఛిదిర్వా ఛేత్తుః. ఏవంతర్హి దృష్టేర్ద్రష్టా శ్రుతేః శ్రోతా మతేర్మన్తా విజ్ఞాతేర్విజ్ఞాతా స ఆత్మేతి.

నన్వత్ర కో విశేషో ద్రష్టరి? యది దృష్టేర్ద్రష్టా - యదివా ఘటస్య ద్రష్టా - సర్వథాఽపి ద్రష్టైవ. ద్రష్టవ్య ఏవ తు భవాన్విశేష మాహ దృష్టేర్ద్రష్టేతి. ద్రష్టా తు యది దృష్టేః - యదివా ఘటస్య ద్రష్టా - సర్వథాఽపి ద్రష్టైవ.

న - విశేషోపపత్తేః అస్త్యత్ర విశేషః - యో దృష్టేర్ద్రష్టా - స దృష్టిశ్చేద్భవతి - నిత్యమేవ పశ్యతి దృష్టిమ్. న కదాచిదపి దృష్టి ర్నదృశ్యతే ద్రష్ట్రా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తత్ర ద్రష్టు ర్దృష్ట్యా నిత్యయా భవితవ్యమ్. అనిత్యాచే ద్ద్రష్టుర్దృష్టిః-తత్ర దృశ్యాయా దృష్టేః - సా కదాచిన్నదృశ్యేతాపి. యథా అనిత్యయా దృష్ట్యా ఘటాదివస్తు. నచ తద్దృష్టే ర్ద్రష్టా కదాచిదపి న పశ్యతి దృష్టిమ్.

కిం ద్వే దృష్టీ - ద్రష్టు ర్నిత్యా అదృశ్యా - అన్యాఽనిత్యా దృశ్యేతి. బాఢమ్. ప్రసిద్ధా తావదనిత్యా దృష్టిః - అన్ధానన్ధత్వదర్శనాత్. నిత్యైవ చేత్ - సర్వోఽనన్ధ ఏవ స్యాత్. ద్రష్టుస్తు నిత్యా దృష్టిః. "న హి ద్రష్టు ర్దృష్టేర్విపరిలోపో విద్యతే" ఇతి శ్రుతే రనుమానాచ్చ. అన్ధస్యాపి ఘటాద్యాభాసవిషయా స్వప్నే దృష్టి రుపలభ్యతే - సా త ర్హీతరదృష్టినాశేన నశ్యతి ద్రష్టు ర్దృష్టిః. తయాఽవిపరిలుప్తయా నిత్యయా దృష్ట్యా స్వరూపభూతయా స్వయంజ్యోతి స్సమాఖ్యయేతరా మనిత్యాం దృష్టిం స్వప్నబుద్ధాన్తయో ర్వాసనాప్రత్యయరూపాం నిత్యమేవ పశ్యన్ దృష్టేర్ద్రష్టా భవతి. ఏవంచ సతి దృష్టిరేవ స్వరూపమస్య - అగ్న్యౌష్ణ్యవత్. న కణాదానామివ దృష్టి వ్యతిరిక్తోఽన్యశ్చేతనో ద్రష్టా. తత్ - బ్రహ్మాత్మానమేవ - నిత్యదృగ్రూప మధ్యారోపితానిత్యదృష్ట్యాదివర్జిత మేవావైత్ - విదితవత్.

నను విప్రతిషిద్ధం "న విజ్ఞాతే ర్విజ్ఞాతారం విజానీయాః" ఇతి శ్రుతే ర్విజ్ఞాతు ర్విజ్ఞానమ్. న - ఏవం విజ్ఞానా న్న విప్రతిషేధః. ఏవం దృష్టేర్ద్రష్టా ఇతి విజ్ఞాయత ఏవ. అన్యజ్ఞానానపేక్షత్వాచ్చ. నచ ద్రష్టు ర్నిత్యైవ దృష్టి రిత్యేవం విజ్ఞాతే ద్రష్టృవిషయాం దృష్టి మన్యా మాకాఙ్క్షతే - నివర్తతే హి ద్రష్టృవిషయ దృష్ట్యాకాఙ్క్షా తదసమ్భవాదేవ. నహ్యవిద్యమానే విషయే ఆకాఙ్క్షా కస్యచి దుపజాయతే. నచ దృశ్యా దృష్టిర్ద్రష్టారం విషయీకర్తు ముత్సహతే - యత స్తామాకాఙ్క్షేత. నచ స్వరూపవిషయాకాఙ్క్షా స్వస్యైవ - తస్మా దజ్ఞానాధ్యారోపణనివృత్తి రేవాత్మాన మేవావైదిత్యుక్తమ్, నాత్మనో విషయీకరణమ్.

తత్కథ మవైత్యాహ-అహం - దృష్టేర్ద్రష్టాఽఽత్మా బ్రహ్మాస్మి - భవామీతి. బ్రహ్మేతి - యత్సాక్షా దపరోక్షా త్సర్వాన్తర ఆత్మా అశనాయాద్యతీతో నేతినేత్యస్థూల మనణ్వి త్యేవమాదిలక్షణమ్. తదేవాహమస్మి - నాన్య స్సంసారీ - యథా భవానాహేతి. తస్మాత్ - ఏవంవిజ్ఞానా త్తత్ - బ్రహ్మ సర్వ మభవత్ - అబ్రహ్మాధ్యారోపణా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పగమా త్తత్కార్యస్యాసర్వత్వస్య నివృత్త్యా సర్వ మభవత్. తస్మా ద్యుక్తమేవ మనుష్యా మన్యన్తే యద్బ్రహ్మవిద్యయా సర్వం భవిష్యామ ఇతి.

యత్పృష్టం కిము తద్బ్రహ్మావే ద్యస్మా త్తత్సర్వ మభవదితి - తన్నిర్ణీతం బ్రహ్మ వా ఇదమగ్ర ఆసీ త్తథా౽౽త్మాన మేవావై త్తస్మా త్తత్సర్వ మభవదితి. తత్ర యో యో దేవానాం మధ్యే ప్రత్యబుధ్యత - ప్రతిబుద్ధవానాత్మానం యథోక్తేన విధినా, స ఏవ - ప్రతిబుద్ధ ఆత్మా తత్ - బ్రహ్మా౽భవత్. తథా ఋషీణామ్. తథా మనుష్యాణాం చ మధ్యే. దేవానామిత్యాది లోకదృష్ట్యపేక్షయా - న బ్రహ్మత్వబుద్ధ్యోచ్యతే. "పురః పురుష ఆవిశ" దితి సర్వత్ర బ్రహ్మైవాన్తఃప్రవిష్ట మిత్యవోచామ - అత శ్శరీరాద్యుపాధిజనిత లోకదృష్ట్యపేక్షయా దేవానా మిత్యుచ్యతే. పరమార్థతస్తు తత్ర తత్ర బ్రహ్మైవాగ్ర ఆసీ త్ప్రాక్ప్రతిబోధా ద్దేవాదిశరీరేష్వన్యథైవ విభావ్యమానం తదాత్మాన మేవావై త్తథైవచ సర్వ మభవత్.

అస్యాః బ్రహ్మవిద్యాయాః సర్వభావాపత్తిః ఫలమిత్యేతస్యార్థస్య ద్రఢిమ్నే మన్త్రానుదాహరతి శ్రుతిః. కథం, తత్ - బ్రహ్మైతత్ - ఆత్మానమేవాహమస్మీతి పశ్యన్నేతస్మాదేవ బ్రహ్మణో దర్శనా దృషి ర్వామదేవాఖ్యః ప్రతిపేదేహ - ప్రతిపన్నవాన్ కిల. స ఏతస్మిన్ బ్రహ్మాత్మదర్శనే౽వస్థిత ఏతాన్మన్త్రాన్ దదర్శ "అహం మను రభవం సూర్యశ్చే" త్యాదీన్.

"తదేతద్బ్రహ్మ పశ్య"న్నితి బ్రహ్మవిద్యా పరామృశ్యతే. "అహం మనురభవం సూర్యశ్చే"త్యాదినా సర్వభావాపత్తిం బ్రహ్మవిద్యాఫలం పరామృశతి. పశ్యన్ సర్వాత్మభావం ఫలం ప్రతిపేద ఇత్యస్మాత్ప్రయోగా ద్బ్రహ్మవిద్యా, సహాయ సాధన సాధ్యం మోక్షం దర్శయతి - భుఞ్జాన స్తృప్యతీతి యద్వత్.

సేయం బ్రహ్మవిద్యయా సర్వభావాపత్తిరాసీ న్మహతాం దేవాదీనాం వీర్యాతిశయాత్ - నేదానీ మైదంయుగీనానాం విశేషతో మనుష్యాణా మల్పవీర్యత్వాదితి స్యా త్కస్యచిద్బుద్ధిః - తద్వ్యుత్థాపనాయాహ.

తదిదం - ప్రకృతం బ్రహ్మ - యత్సర్వభూతానుప్రవిష్టం దృష్టిక్రియాది లిఙ్గమ్. ఏతర్హి - ఏతస్మిన్నపిచ వర్తమానకాలే యః కశ్చి ద్వ్యావృత్తబాహ్యౌత్సుక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆత్మాన మేవైవం వేదాహం బ్రహ్మాస్మీతి - అపోహ్యోపాధిజనిత భ్రాన్తివిజ్ఞానా ధ్యారోపితా న్విశేషాన్ సంసారధర్మా నాగన్ధిత మనన్తర మబాహ్యం బ్రహ్మైవాహమస్మి కేవలమితి - సోఽవిద్యాకృతాసర్వత్వనివృత్తే ర్బ్రహ్మవిజ్ఞానాదిదం సర్వం భవతి. నహి మహావీర్యేషు వాసుదేవాదిషు హీనవీర్యేషు వా వార్తమానికేషు మనుష్యేషు బ్రహ్మణో విశేష స్తద్విజ్ఞానస్యవాఽస్తి.

వార్తమానికేషు పురుషేషు తు బ్రహ్మవిద్యాఫలేఽనైకాన్తికతా శఙ్క్యత ఇత్యత ఆహ - తస్యహ-బ్రహ్మవిజ్ఞాతు ర్యథోక్తేన విధినా దేవాః మహావీర్యాశ్చ నాపి అభూత్యై-అభవనాయ బహ్మ సర్వభావస్య నేశతే-న పర్యాప్తాః. కిముతాన్యే.

బ్రహ్మవిద్యాఫలప్రాప్తౌ విఘ్నకరణే దేవాదయ శ్శక్తా ఇతి కా శఙ్కేతి. ఉచ్యతే - దేవాన్ ప్రతి ఋణవత్వా న్మర్త్యానామ్. "బ్రహ్మచర్యేణ ఋషిభ్యో యజ్ఞేన దేవేభ్యః ప్రజయా పితృభ్య" ఇతి హి జాయమానమేవర్ణవన్తం పురుషం దర్శయతి శ్రుతిః. పశునిదర్శనాచ్చ. "అథో అయంవేత్యాది లోకశ్రుతే శ్చాత్మనో వృత్తిపరిపిపాలయిషయా అధమర్ణానివ దేవాః పరతన్త్రాన్మనుష్యాన్ ప్రతి అమృతత్వ ప్రాప్తిం ప్రతి విఘ్నం కుర్యు రితి న్యాయ్యైవైషా శఙ్కా.

స్వపశూన్ స్వశరీరాణీవ చ రక్షన్తి దేవాః - మహత్తరాం హి వృత్తిం కర్మాధీనాం దర్శయిష్యతి దేవానాం బహుపశుసమతయా ఏకైకస్య పురుషస్య. "తస్మాదేషాం తన్న ప్రియం యదేతన్మనుష్యా విద్యు" రితి హి వక్ష్యతి. "యథాహ వై స్వాయ లోకాయారిష్ట మిచ్ఛే దేవగ్ం హైవంవిదే సర్వాణి భూతాన్యరిష్టి మిచ్ఛన్తీతి" చ. బ్రహ్మవిత్త్వే పారార్థ్యనివృత్తే ర్న పశుత్వం చేత్యభిప్రాయోఽప్రియారిష్టివచనాభ్యా మవగమ్యతే - తస్మాద్బ్రహ్మవిదో బ్రహ్మవిద్యాఫలప్రాప్తిం ప్రతి కుర్యురేవ విఘ్నం దేవాః - ప్రభావవన్తశ్చ హి తే.

నన్వేవం సతి అన్యాస్వపి కర్మఫలప్రాప్తిషు దేవానాం విఘ్నకరణం పేయ పానసమం - హన్త తర్హ్యవిస్రమ్భోఽభ్యుదయనిశ్శ్రేయస సాధనానుష్ఠానేషు, తథే శ్వరస్యాచిన్త్యశక్తిత్వాద్విఘ్నకరణే ప్రభుత్వం, తథా కాల కర్మ మన్త్రౌషధి తపసాం -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏషాంహి ఫలసమ్ప్రాప్తి విపత్తిహేతుత్వం శాస్త్రేలోకేవ ప్రసిద్ధమ్. అతోఽప్యనాశ్వాసః శాస్త్రానుష్ఠానే.

న - సర్వపవార్థానాం నియతనిమిత్తోపాదానా జ్జగద్వైచిత్ర్యదర్శనాచ్చ, స్వభావ పక్షే చ తదభావానుపపత్తేః, సుఖదుఃఖాది ఫలనిమిత్తం కర్మేత్యేతస్మిన్ పక్షే స్థితే వేద స్మృతి న్యాయ లోక పరిగృహీతే దేవేశ్వరకాలా స్తావన్న కర్మఫలవిపర్యాస కర్తారః - కర్మణాం కాఙ్క్షిత కారకత్వాత్. కర్మ హి శుభాశుభం పురుషాణాం దైవ కాలేశ్వరాది కారక మనపేక్ష్య నాత్మానం ప్రతిలభతే, లబ్ధాత్మకమపి ఫలదానేఽసమర్థం, - క్రియాయా హి కారకాద్యనేక నిమిత్తోపాదానస్వాభావ్యాత్. తస్మాత్ క్రియానుగుణా హి దైవేశ్వరాదయ ఇతి కర్మసు తావన్నఫలప్రాప్తిం ప్రత్యవిస్రమ్భః.

కర్మణా మప్యేషాం వశానుగత్వం క్వచిత్ - స్వసామర్థ్యస్యాప్రణోద్యత్వాత్. కర్మ కాల దైవ ద్రవ్యాది స్వభావానాం గుణప్రధానభావ స్త్వనియతో దుర్విజ్ఞేయ శ్చేతి తత్కృతో మోహో లోకస్య. కర్మైవ కారకం - నాన్యత్ఫలప్రాప్తావితి కేచిత్. దైవమేవేత్యపరే. కాల ఇత్యేకే. ద్రవ్యాది స్వభావ ఇతి కేచిత్. సర్వ ఏతే సంహతా ఏవేత్యపరే. తత్ర కర్మణః ప్రాధాన్య మఙ్గీకృత్య వేదస్మృతివాదాః "పుణ్యో వై పుణ్యేన కర్మణా భవతి పాపః పాపేన" ఇత్యాదయః. యద్యప్యేషాం స్వవిషయే కస్యచిత్ప్రాధాన్యోద్భవే ఇతరేషాం తత్కాలీన ప్రాధాన్యశక్తిస్తమ్భః - తథాఽపి న కర్మణః ఫలప్రాప్తిం ప్రత్యనైకాన్తికత్వమ్. శాస్త్రన్యాయనిర్ధారితత్వా త్కర్మ ప్రాధాన్యస్య.

న - అవిద్యాపగమమాత్రత్వా ద్బ్రహ్మప్రాప్తిఫలస్య. యదుక్తం బ్రహ్మ ప్రాప్తిఫలం ప్రతి దేవా విఘ్నం కుర్యురితి - తత్ర న దేవానాం విఘ్నకరణే సామర్థ్యమ్. కస్మాత్. విద్యాకాలానన్తరితత్వా ద్బ్రహ్మప్రాప్తిఫలస్య. కథం యథా లోకే ద్రష్టుశ్చక్షుష ఆలోకేన సంయోగో యత్కాలః,తత్కాల ఏవ రూపాభివ్యక్తిః. ఏవ మాత్మవిషయం జ్ఞానం యత్కాలం,తత్కాల ఏవ తద్విషయాజ్ఞాననిరోభావ స్స్యాత్. అతో బ్రహ్మవిద్యాయాం సత్యా మవిద్యాకార్యానుపపత్తేః ప్రదీప ఇవ తమః కార్యస్య తత్కేన కస్య విఘ్నం కుర్యుర్దేవాః - యత్రాత్మత్వేనైవ దేవానాం బ్రహ్మవిదః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తదేతదాహ - ఆత్మా-స్వరూపం ధ్యేయం యత్తత్సర్వస్మాద్విశిష్టేయం బ్రహ్మ. హి - యస్మాదేషాం - దేవానాం సః - బ్రహ్మవిద్భవతి. బ్రహ్మవిద్యాసమకాల మేవావిద్యామాత్ర వ్యవధానాపగమా చ్ఛుక్తికాయా ఇవ రజతాభాసాయా శ్శుక్తికాత్వ మిత్యవోచామ-అతో నాత్మనః ప్రతికూలత్వే దేవానాం ప్రయత్న స్స్యాద్భవతి. యస్య హ్యనాత్మభూతం ఫలం దేశకాలనిమిత్తాన్తరితం - తత్రానాత్మవిషయే స ఫలః ప్రయత్నో విఘ్నాచరణాయ దేవానామ్. నత్విహ విద్యాసమకాల ఆత్మభూతే దేశ కాలనిమిత్తానన్తరితే అవసరానుపపత్తేః.

ఏవం తర్హి విద్యాప్రత్యయసన్తత్యభావా ద్విపరీతప్రత్యయ, తత్కార్యయోశ్చ దర్శనా దన్త్యఏవాత్మప్రత్యయోఽవిద్యానివర్తకో న తు పూర్వ ఇతి. న ప్రథమస్య అనైకాన్తికత్వాత్. యది హి ప్రథమ ఆత్మవిషయః ప్రత్యయోఽవిద్యాం న నివర్తయతి- తథాఽన్త్యోఽపి - తుల్యవిషయత్వాత్.

ఏవం తర్హి సన్తతోఽవిద్యానివర్తకః - న విచ్ఛిన్న ఇతి. న - జీవనాదౌ సతి సన్తత్యనుపపత్తేః. నహి జీవనాదిహేతుకే ప్రత్యయే సతి విద్యాప్రత్యయసన్తతి రుపపద్యతే - విరోధాత్. అథ జీవనాదిప్రత్యయ తిరస్కరణేనైవాఽఽమరణాన్తా ద్విద్యాసంతతిరితి చేన్న - ప్రత్యయేయత్తాసంతానానవధారణా చ్ఛాస్త్రార్థానవధారణ దోషాత్. ఇయతాం ప్రత్యయానాం సంతతి రవిద్యాయా నివర్తికే త్యనవధారణా చ్ఛాస్త్రార్థో నావధ్రియేత - తచ్చానిష్టమ్.

సంతతిమాత్రత్వేఽవధారిత ఏవేతి చేన్న - ఆద్యంతయో రవిశేషాత్, ప్రథమా విద్యాప్రత్యయసంతతిః - మరణకాలాంతావేతి విశేషాభావా దాద్యంతయోః ప్రత్యయయోః పూర్వోక్తౌ దోషౌ ప్రసజ్యేయాతామ్. ఏవం తర్హ్యనివర్తక ఏవేతి చేన్న- "తస్మాత్తత్సర్వమభవ" దితి శ్రుతేః. "భిద్యతే హృదయగ్రన్థిః" "తత్ర కో మోహ" ఇత్యాది శ్రుతిభ్యశ్చ. అర్థవాద ఇతి చేన్న - సర్వశాఖోపనిషదా మర్థ వాదత్వప్రసక్తాత్. ఏతావన్మాత్రార్థత్వోపక్షీణా హి సర్వశాఖోపనిషదః. ప్రత్యక్ష ప్రమితాత్మవిషయత్వా దన్త్యేవేతి చేన్న - ఉక్తపరిహారత్వాత్. అవిద్యాశోక మోహ భయాది దోష నివృత్తేః ప్రత్యక్షత్వాదితి ప్రోక్త ఏవ పరిహారః. తస్మా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాద్యోఽంత్యః సంతతోఽసంతత శ్చేత్యాద్యేతత్. అవిద్యాది దోషనివృత్తి ఫలావసానత్వా ద్విద్యాయాః. య ఏవావిద్యాది దోషనివృత్తి ఫలకృత్ప్రత్యయ ఆద్యోఽంత్యః సంతతోఽసంతతో వా - స ఏవ విద్యేత్యభ్యుపగమా న్నచోద్యస్యావ తారగన్ధోఽప్యస్తి.

యత్తూక్తం విపరీతప్రత్యయ తత్కార్యయోశ్చ దర్శనాదితి. న - తచ్ఛేషస్థితి హేతుత్వాత్. యేన కర్మణా శరీరమారబ్ధం, తద్విపరీత ప్రత్యయదోషనిమిత్తత్వా త్తస్య తథాభూతస్యైవ విపరీత ప్రత్యయదోషసంయుక్తస్య ఫలదానే సామర్థ్యమితి యావచ్ఛరీరపాతః - తావత్ఫలోపభోగాఙ్గతయా విపరీత ప్రత్యయం రాగాదిదోషం చ తావన్మాత్రమాక్షిపత్యేవ - ముక్తేషుప్రవృత్తఫలత్వా త్తద్ధేతు కస్య కర్మణః.

తేన న తస్య నివర్తికా విద్యా - అవిరోధాత్. కింతర్హి. స్వాశ్రయాదేవ స్వాత్మవిరోధ్యవిద్యాకార్యం యదుత్పిత్సు - తన్నిరుణద్ధి - అనాగతత్వాత్. అతీతం హి తరత్. కించ - నచ విపరీత ప్రత్యయో విద్యావత ఉత్పద్యతే - నిర్విషయత్వాత్. అనవధృత విషయవిశేషస్వరూపం హి సామాన్యమాత్ర మాశ్రిత్య విపరీతప్రత్యయ ఉత్పద్యమాన ఉత్పద్యతే - యథా శుక్తికాయాం రజతమితి. స చ విషయవిశేషావ ధారణతోఽశేషవిపరీత ప్రత్యయాశ్రయ స్యోపమర్దితత్వా న్న పూర్వవత్సమ్భవతి - శుక్తికాదౌ సమ్యక్ప్రత్యయోత్పత్తౌ పునరదర్శనాత్.

క్వచిత్తు విద్యాయాః పూర్వోత్పన్న విపరీత ప్రత్యయజనిత సంస్కారేభ్యో విపరీత ప్రత్యయావభాసాః స్మృతయో జాయమానాః విపరీత ప్రత్యయ భ్రాన్తిమకస్మా త్కుర్వన్తి - యథా విజ్ఞాత దిగ్భాగస్యాప్యకస్మా ద్దిగ్విపర్యయవిభ్రమః. సమ్య గ్జ్ఞానవతోఽపి చే న్న - పూర్వవ ద్విపరీతప్రత్యయ ఉత్పద్యతే - సమ్యగ్జ్ఞానేఽప్య విస్రమ్భా చ్ఛాస్త్రార్థవిజ్ఞానాదౌ ప్రవృత్తి రసమఞ్జసా స్యాత్. సర్వంచ ప్రమాణ మప్రమాణం సమ్పద్యేత. ప్రమాణాప్రమాణయో ర్విశేషానుపపత్తేః. ఏతేన సమ్యగ్జ్ఞానానంతరమేవ శరీరపాతాభావః కస్మా దిత్యేతత్పరిహృతమ్.

జ్ఞానోత్పత్తేః ప్రాగూర్ధ్వం తత్కాలం జన్మాంతరసఞ్చితానాం చ కర్మణా మప్రవృత్తఫలానాం వినాశ స్సిద్ధో భవతి ఫలప్రాప్తి విఘ్ననిషేధశ్రుతే రేవ. "క్షీయన్తే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాస్య కర్మాణి" "తస్య తావదేవ చిరమ్" "సర్వే పాప్మానః ప్రదూయన్తే" "తం విదిత్వా న లిప్యతే కర్మణా పాపకేన" "ఏతము హైవైతే న తరతః" "నైనం కృతాకృతే తపతః" "ఏతం హ వావ న తపతి" "న బిభేతి కుతశ్చన" ఇత్యాది శ్రుతిభ్యశ్చ. "జ్ఞానాగ్నిః సర్వకర్మాణి భస్మసాత్కురుత" ఇత్యాది స్మృతిభ్యశ్చ.

యత్తు ఋణైః ప్రతిబధ్యత ఇతి - తన్న-అవిద్వద్విషయత్వాత్. అవిద్వాన్ హి ఋణీ - తస్య కర్తృత్వాద్యుపపత్తేః. "యత్ర వా అన్యదివ స్యాత్తత్రాన్యోఽన్యత్ పశ్యే" దితి హి వక్ష్యతి - అనన్యత్వద్వస్త్యాత్మాఖ్యం యత్ర - అవిద్యాయాం సత్యా మన్యదివ స్యా త్తిమిరకృత ద్వితీయచన్ద్రవత్ - తత్రావిద్యాకృతానేక కారకాపేక్షం దర్శనాదికర్మ, తత్కృతం ఫలం చ దర్శయతి తత్రాన్యోఽన్యత్పశ్యే దిత్యాదినా. యత్ర పునర్విద్యాయాం సత్యా మవిద్యాకృతానేకత్వభ్రమప్రహాణాత్. "తత్కేన కం పశ్యే"దితి కర్మాసమ్భవం దర్శయతి. తస్మా దవిద్వద్విషయ ఏవ ఋణిత్వం కర్మసమ్భవా న్నేతరత్ర.

ఏతచ్చోత్తరత్ర వ్యాచిఖ్యాసిష్యమాణైరేవ వాక్యై ర్విస్తరేణ ప్రదర్శయిష్యామః. తద్యథా - ఇహైవ తావత్ - అథ యః - కశ్చిదబ్రహ్మవిదన్యాం - ఆత్మనో వ్యతిరిక్తాయాం కాంచిద్దేవతా ముపాస్తే - స్తుతి నమస్కార యాగ బల్యుపహార ప్రణిధాన ధ్యానాదినోపాస్తే - తస్యాః గుణభావ ముపగమ్యాఽఽస్తే. అన్యోఽసౌ - అనాత్మా మత్తః పృథక్. అన్యోఽహమస్మి - అధికృతః. మయాఽస్మై ఋణివత్ప్రతికర్తవ్య మిత్యేవం ప్రత్యయ స్సన్నుపాస్తే - న సః - ఇత్థంప్రత్యయో వేద - విజానాతి తత్త్వం న స కేవల మేవంభూతోఽవిద్వా నవిద్యాదిదోషవానేవ. కిం తర్హి. యథా పశుః - గవాదిర్వాహన దోహనా ద్యుపకారై రుపభుజ్యతే - ఏవం సః. ఇజ్యా ద్యనేకోపకారై రుపభోక్తవ్యత్వా దేకైకేన దేవాదీనామ్. అతః పశురివ సర్వార్థేషు కర్మస్వధికృత ఇత్యర్థః.

ఏతస్య హ్యవిదుషో వర్ణాశ్రమాది విభాగవతో హ్యధికృతస్య కర్మణో విద్యాసహితస్య కేవలస్యచ శాస్త్రోక్తస్య కార్యం మనుష్యత్వాదికో బ్రహ్మాన్త ఉత్కర్షః. శాస్త్రోక్తవిపరీతస్యచ స్వాభావికస్య కార్యం మనుష్యత్వాదిక ఏవ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సావరాన్తోపకర్షః. యథాచైతత్ - తథా "అథ త్రయో వావ లోకా" ఇత్యాదినా వక్ష్యామః కృత్స్నేనైవాధ్యాయశేషేణ. విద్యాయాశ్చ కార్యం సర్వాత్మభావాపత్తి రిత్యే తత్సంక్షేపతో దర్శితం - సర్వాహీయముపనిష ద్విద్యావిద్యావిభాగ ప్రదర్శనేనైవో పక్షీణా. యథాచైషోఽర్థః కృత్స్నస్య శాస్త్రస్య - తథా ప్రదర్శయిష్యామః.

యస్మాదేవం - తస్మాదవిద్యావన్తం పురుషం ప్రతి దేవా ఈశతే విఘ్నం కర్తు మనుగ్రహం వేత్యేతద్దర్శయతి - యథా హ వై లోకే బహవో గోఽశ్వాదయః పశవో మనుష్యం - స్వామిన మాత్మనోఽధిష్ఠాతారం భుఞ్జ్యుః-పాలయేయుః. ఏవం బహుపశుస్థానీయ ఏకైకోఽవిద్వాన్ పురుషో దేవాన్ - దేవానితి బహువచనం పిత్ర్యాద్యుపలక్షణార్థమ్. భునక్తి - పాలయతీతి. ఇమఇన్ద్రాదయోఽన్యే మత్తో మమే శితారః - భృత్య ఇవాహ మేషాం స్తుతినమస్కారేజ్యాదినా ఆరాధనం కృత్వా అభ్యుదయం నిశ్శ్రేయసం చ తత్ప్రత్తం ఫలం ప్రాప్స్యామీత్యేవమభిసన్ధిః.

తత్ర లోకే బహుపశుమతో యథైకస్మిన్నేవ పశావపహ్రియమాణే - వ్యాఘ్రాదినాఽపహ్రియమాణే మహదప్రియం భవతి - తథా బహుపశుస్థానీయ ఏకస్మిన్పురుషే పశుభావా ద్వ్యుత్తిష్ఠత్యప్రియం భవతీతి కిం చిత్రం దేవానాం - బహుపశ్వపహరణ ఇవ కుటుమ్బినః. తస్మా దేషాం - దేవానాం తన్న ప్రియమ్. కిం తత్. యదేతత్ - బ్రహ్మాత్మతత్త్వం కథంచన మనుష్యా విదుః - జానీయుః. తథాచ స్మరణ మను గీతాసు భగవతో వ్యాసస్య "క్రియావద్భిర్హి కౌన్తేయ దేవలోకస్సమావృతః, నచైతదిష్టం దేవానాం మర్త్యై రుపరివర్తన"మితి. అతో దేవాః పశూనివ వ్యాఘ్రాదిభ్యో బ్రహ్మ విజ్ఞానా ద్విఘ్నమాచికీర్షన్తి. అస్మదుపభోగ్యత్వా న్మా వ్యుత్తిష్ఠేయురితి. యం తు ముమోచయిష్యన్తి తం శ్రద్ధాదిభి ర్యోక్ష్యన్తి విపరీత మశ్రద్ధాదిభిః. తస్మా న్ముముక్షు ర్దేవారాధనపరః శ్రద్ధాభక్తిపరః ప్రణయోఽప్రమాదీ స్యా ద్విద్యాప్రాప్తిం ప్రతి విద్యాం ప్రతీతివా శాస్త్రైవేతత్ ప్రదర్శితం భవతి దేవాప్రియవాక్యేన. ౧౦

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆత్మతత్త్వమును నిరతిశయమైన ప్రియ వస్తువుగా నుపాసించుట :

"తదేతత్ ప్రేయః పుత్రాత్ప్రేయో విత్తాత్ ప్రేయో అన్యస్మాత్ సర్వస్మాత్ అంతరతరం యదయమాత్మా"—

ఆ యీ ఆత్మతత్త్వము పుత్రునికంటె గూడ మిక్కిలి ప్రేమాస్పదమైనది. అట్లే, ధనముకంటెను అత్యంతము ప్రియమైనది. మఱియు లోకమునందు ప్రియములైన సర్వవస్తువులకంటె ఈ ఆత్మతత్త్వమే మిగుల ప్రేమాస్పదము. ఈ ఆత్మ అన్నిటికి మిక్కిలి అభ్యంతరమై, సన్నిహితమై యున్నందువలననే, నిరతిశయ ప్రేమాస్పదము అగుచున్నది. లోకమున, బాహ్యమైన విత్తాదులు ప్రియములైనను, వానికంటె పుత్రుడు, వానికంటె, ప్రాణసహితమైన దేహేంద్రియ సంఘాతము ఉత్తరోత్తరము, అధిక ప్రేమాస్పదమైనది. కావున, అట్టి ఆత్మలాభము కొఱకు ఎంతయో ప్రయత్నము చేయవలయును. ప్రియమైన ఇతర వస్తుప్రాప్తి, ఆత్మవస్తులాభమునకై ప్రయత్నము చేయవలసి వచ్చినపుడు అనాత్మప్రియలాభమునందు ప్రయత్నమును మాని, ఆత్మ లాభము కొఱకై ప్రయత్నింపవలెను.

"స యోఽన్యమ్ ఆత్మనః ప్రియం బ్రువాణం బ్రూయాత్ప్రియగ్ం రోత్స్యత ఇతి, ఈశ్వరో హ తథైవ స్యాత్ ఆత్మానమేవ ప్రియ ముపాసీత" —

ఎవరైతే నాకు ఆత్మకంటె పుత్రవిత్తాదులే, ప్రియములైనవి అని పలుకుదురో వానిని గూర్చి, ఆత్మవేత్త నీకు ప్రియములగు పుత్రవిత్తాదులు నశింతురు అని చెప్పును. అటుల పలుకుటవలన నిజముగా అతని ప్రాణవిత్తాదులకు హాని కలుగును. అతడు, యథార్థవాది యగుటచే ఆయన నుడివినటులే జరుగును. కనుక, ఇతర ప్రియములను వదలి, ఆత్మనే అత్యంతప్రియముగా ఉపాసింపవలెను. లౌకిక ప్రియములన్నిటిని అప్రియములుగా భావింపవలెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"స య ఆత్మానమేవ ప్రియ ముపాస్తే న హాస్యప్రియం ప్రమాయుకం భవతి—"

ఇట్లు ఎవడు ఆత్మను ప్రియముగా ఉపాసించునో, అతనియొక్క ప్రియమైన వస్తువు నశించునది కాదు. ఎవనికి బుద్ధిమాంద్యము చేత ఆత్మసాక్షాత్కారము విలంబమగుచున్నదో, అతడు ప్రియగుణముతో ఆత్మను ఉపాసింపవలయును. అతని ప్రాణదులు విద్యాసామర్థ్యము వలన నశింపక సాధనానుకూలముగా నుండును. ౮

"తదాహుః యత్ బ్రహ్మవిద్యయా సర్వం భవిష్యన్తః మనుష్యా మన్యన్తే కిము త ద్బ్రహ్మ అవైత్ యస్మాత్ తత్సర్వం అభవత్ ఇతి".

"ఆత్మేత్యేవోపాసీత" అను వచనముచేత సంగ్రహముగా బ్రహ్మవిద్య సూచింపబడినది. ఉపనిషత్తు అంతయు ఈ సూత్రమునకే వ్యాఖ్యానరూపముగా నుండును. ఆ బ్రహ్మవిద్యకు ప్రయోజనమును చెప్పుటకై ఉపోద్ఘాతరూపముగా ఈ ఖండిక ప్రవృత్తమైనది. బ్రహ్మను తెలియగోరిన బ్రాహ్మణులు జన్మ జరా మరణ సంసారచక్రభ్రమణ ఆయాస దుఃఖసముద్రమునుండి తరించుటకై తెప్పవలె నున్న బ్రహ్మిష్ఠుడగు గురువును సమీపించి, ధర్మాధర్మసాధనఫల రూప సంసారదశనుండి విరక్తులై సంసారసముద్రమును దాటి నిత్య నిరతిశయ సుఖరూపమగు మోక్షమును పొందదలచినవారై యిట్లు పలికిరి - ఏ బ్రహ్మవిద్యచేత మనుష్యులు సర్వము కాగలము (సర్వాత్మభావమును పొందగలము) అని తలంచుచున్నారో, వైదికకర్మానుష్ఠానముచే స్వర్గాదిఫలము నియతముగా లభించునట్లు, బ్రహ్మవిద్యవలన సర్వాత్మభావ ఫలము తప్పక లభించును అని భావించుచున్నారో, వారిని మేము ఆ బ్రహ్మ, బ్రహ్మ విజ్ఞానమును సంపాదించి సర్వాత్మభావమును పొందినదా? యని ప్రశ్నించుచున్నాము.

ఆయన, బ్రహ్మను తెలిసికొనకయే, సర్వము అయినచో, ఇతరులు కూడ, బ్రహ్మవిజ్ఞానము లేకయే, సర్వాత్మభావమును ఏల పొందరాదు? ఇదిగాక, వైదికకర్మ సాధ్యమగు స్వర్గాదిఫలము అనిత్యమైనపుడు బ్రహ్మవిద్యాఫలము కూడ అనిత్యము గాక, నిత్యమెట్లగును? మఱియు ఆ బ్రహ్మ మఱియొక బ్రహ్మను తెలిసికొని సర్వాత్మభావఫలమును పొందినచో, అనవస్థాదోషము సంప్రాప్తించును. ఆ బ్రహ్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూడ మఱియొక బ్రహ్మను తెలిసికొనవలయును కదా ? బ్రహ్మను తెలిసికొనకయే, ఆయనకు సర్వాత్మభావము కలిగినచో, జ్ఞానమే సర్వాత్మభావసాధనము అను శాస్త్రార్థమునకు భంగము వాటిల్లును. శాస్త్రఫలము అనిత్యము కావలసివచ్చుట అంగీకరింపవలసివచ్చును.

ఈ దోషములు ఏవియు ప్రసక్తములు కావు. అర్థవిశేషమును గ్రహింపవలయును.

"బ్రహ్మవా ఇదమగ్ర ఆసీత్ తదాత్మానమేవ అవైత్ అహం బ్రహ్మాస్మీతి తస్మాత్ తత్సర్వ మభవత్ తత్ యో యో దేవానాం ప్రత్యబుధ్యత స ఏవ తదభవత్ తథా ఋషీణాం తథా మనుష్యాణామ్"

ఆ బ్రహ్మ ఏదియో తెలిసికొనియే సర్వభావమును పొందినచో, ఆ తెలిసికొనినది ఏది, అను ప్రశ్న రాగా, ప్రత్యుత్తరమును ఈ శ్రుతి చెప్పుచున్నది.

బ్రహ్మశబ్దముచే నభిప్రేతమగు విషయము —

"బ్రహ్మవా ఇద మగ్రఅసీత్" –

వృత్తికారులు ఇట్లు వ్యాఖ్యానము చేయుచున్నారు. "బ్రహ్మ" అనగా ఇచట అపరబ్రహ్మను గ్రహింపవలెను. అపరబ్రహ్మ యనగా హిరణ్యగర్భుడు. ఈ హిరణ్యగర్భుడు "అహం బ్రహ్మాస్మి" అను ఆత్మవిజ్ఞానముచేత సర్వాత్మభావమును పొందెను అని చెప్పుటవలన, సర్వభావాపత్తి, విజ్ఞానసాధ్యము అని చెప్పుట సంగతము. బ్రహ్మశబ్దము చేత పరబ్రహ్మనే గ్రహించినచో, ఆయనకు సర్వభావాపత్తి స్వతస్సిద్ధమే గాని, విజ్ఞానసాధ్యము కాదు గదా ! కనుక, "బ్రహ్మవా ఇద మగ్ర ఆసీత్" అను చోట అపర (హిరణ్యగర్భ) బ్రహ్మనే గ్రహింపవలయును.

ఈ పక్షమున అరుచి (అసంతుష్టి) కలదు. ఏమనగా పరిచ్ఛిన్నుడగు హిరణ్యగర్భునకు, జ్ఞానముచేత సర్వభావము సాధ్యమైనను, ఆ జ్ఞానము సహజసిద్ధమేగాని, ఆచార్యోపదేశజన్యము, కాదు. "తస్మాత్ తత్సర్వ మభవత్" అను శ్రుతి సర్వాత్మభావము ఉపదేశాధీన జ్ఞానసాధ్యముగా వర్ణించుచున్నది. "తథా మనుష్యాణాం" అను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచనముచేత మనుష్యులకు బ్రహ్మవిద్యాఫలము ప్రకృతముగా శ్రుతి వర్ణించుచున్నది. కనుక, బ్రహ్మశబ్దము చేత అపరబ్రహ్మను గ్రహించుటకు వీలులేదు. మఱియేమనగా, భర్తృప్రపంచకారులు ఇట్లు చెప్పుచున్నారు. "బ్రహ్మవా ఇద మగ్ర ఆసీత్" అనుచోట, బ్రహ్మవిద్యను సంపాదించి, సర్వాత్మభావమును పొందగల బ్రాహ్మణుడు అని "బ్రహ్మ" శబ్దమునకు అర్థము. బ్రాహ్మణునకు అభ్యుదయ నిశ్శ్రేయస సాధనమగు వైదిక ధర్మమునందు విశేషముగా అధికారము కలదు. పరబ్రహ్మకు గాని, అపర బ్రహ్మకుగాని, యీ కల్పమునందు వైదిక కర్మాధికారము లేదు. కనుక, "సర్వజగ దాత్మక, హిరణ్యగర్భబ్రహ్మను నేను" అని అహంగ్రహోపాసనను కర్మసహితముగా అనుష్ఠించి, యీ లోకముననే (జీవించియుండగానే) హిరణ్యగర్భ బ్రహ్మ తాదాత్మ్య మును భావనాబలముచేత పొంది, బ్రహ్మలోకభోగములయందు గూడ విరక్తిగలిగి కామాది కర్మ బంధములు తొలగిన బ్రాహ్మణుడుబ్రహ్మవిద్యనే అభ్యసించుచు, దాని వలన ఇకముందు బ్రహ్మభావమును పొందును గనుక, బ్రహ్మశబ్దముచే గ్రహింపబడుచున్నాడు. "బ్రహ్మభావిజీవః బ్రహ్మశబ్దేన గృహ్యతే". "ఓదనం పచతి" "గృహస్థసదృశీం భార్యాం విందేత" మొదలగు వాక్యములలో తండులములయందు ఓదనశబ్దము, గృహస్థుడు కాబోపువానియందు గృహస్థశబ్దము "భావినీం వృత్తి మాశ్రిత్య"–ముందు రాబోపు స్థితి ననుసరించి శబ్దప్రయోగము ఉన్న రీతిగానే యిచటగూడ బ్రహశబ్దము బ్రహ్మభావమును పొందబోపు జ్ఞానకర్మసముచ్చయానుష్ఠాత యగు బ్రాహ్మణునియందు ప్రయుక్తమైనది.

ఇట్లు చెప్పుట సంగతము కాదు. ఏలయనగా, జ్ఞాన, కర్మసాధ్యమగు సర్వాత్మ భావము జన్యమగుటచే, అనిత్యము కావలసివచ్చును. మోక్షఫలము నిత్యమని సర్వ సమ్మతము. అనిత్యమగు కర్మఫలముతో సమాన మగును. "అహం బ్రహ్మాస్మి ఇతి", "తస్మాత్ తత్సర్వ మభవత్" అనుచోట అవిద్యాకృతమగు అసర్వత్వము అనగా, పరిచ్ఛిన్నత్వము బ్రహవిద్యచేత నివృత్తమగుటయే సర్వభావాపత్తి, ఇదియే బ్రహ్మ విద్యాఫలము అని వాక్యార్థమును వర్ణించినచో బ్రహ్మపదముచేత బ్రహ్మభావిపురుషుడు అను అర్థమును కల్పించుట అనావశ్యకము. బ్రహ్మవిద్యాధికారము గల మనుష్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లందఱును బ్రహ్మవిజ్ఞానమునకు పూర్వము కూడ వాస్తవముగా బ్రహ్మస్వరూపులే అయి యున్నారు అని అంగీకరించినట్లే కదా! శుక్తికయందు రజతమువలె, ఆకాశమునందు తలమలినతాదుల వలె బ్రహ్మయందు ఆరోపితమైన అబ్రహ్మత్వము, అసర్వత్వము, అనగా పరిచ్ఛిన్నత్వము బ్రహ్మవిద్యచేత నివృత్తమగును అని తలంచినపుడు "బ్రహ్మ వా ఇద మగ్ర ఆసీత్" అనుచోట, బ్రహ్మశబ్దమునకు ముఖ్యార్థమును గ్రహించినను, దోషము లేదు. శ్రుతి యథాభూతార్థమును చెప్పినట్లగును. ముఖ్యార్థమును గ్రహించుటకు బాధకము ఉన్నప్పుడే అముఖ్యార్థమును గ్రహింప వలయును. కనుక శ్రుతహాని, అశ్రుతకల్పనాదోషములను వారించుటకు బ్రహ్మ శబ్దముచేత ముఖ్యార్థమునే గ్రహింపవలయును. బ్రహ్మశావిబ్రాహ్మణుడు అను అముఖ్యార్థమును గ్రహించినందువలన ప్రయోజనము కూడ లేదు.

జీవునకు అబ్రహ్మత్వ, అసర్వత్వములు వాస్తవమై యున్నవి. అవి బ్రహ్మ విద్యచేత నివృత్తమగును. కనుక, బ్రహ్మపదమునకు బ్రహ్మ కాబోవునట్టి పురుషుడు అనగా బ్రాహ్మణుడు అని అర్థము చెప్పుటయే సమంజసముగా తోచుచున్నది అని, వాదించుట యుక్తము కాదు. ఎందువలననగా, జీవునకు అబ్రహ్మత్వము వాస్తవమైన పుడు వస్తుధర్మము మారదు గనుక, బ్రహ్మవిద్యచేత బ్రహ్మత్వము ఎట్లు ప్రాప్త మగును? బ్రహ్మవిద్య కూడ పారమార్థిక వస్తుస్వభావమును మార్చలేదు. విద్యచేత బ్రహ్మత్వము లభింపవలయుననిన, పూర్వానుభవసిద్ధమగు అబ్రహ్మత్వము అవిద్యా కృతము అని అంగీకరింపవలయును. కాన, పూర్వము గూడ బ్రహ్మత్వము కలిగి యుండియు, అవిద్యవలన బ్రహ్మత్వానుభవము లేక, సంసారదశలో నుండి, విద్యచేత అవిద్య నివృత్తము కాగా, స్వరూపసిద్ధమైన బ్రహ్మత్వమునే అనుభవించు చున్నాడు అని చెప్పుట యుక్తము. దీనివలన "బ్రహ్మ వా ఇదమగ్ర ఆసీత్" అను చోట బ్రహ్మభావమును పొందబోవు బ్రాహ్మణుడు అను వ్యాఖ్య చేయ నవసరము లేదని తెలియనగును.

పారమార్థికములయిన అబ్రహ్మత్వ, అసత్యముల నిషేధము :—

సరే! బ్రహ్మయందు అవిద్య ఎట్లు ఉపపన్నమగును? అవిద్య లేనిదే అబ్రహ్మత్వ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మును, అసర్వత్వమును (సంసారిత్వమును) ఆరోపించుకొనుట ఎట్లు సంగతము? అను ప్రశ్న సహజముగా కలుగును. అవిద్య యనగా అజ్ఞానము. అది "అహం అజ్ఞః" అని జీవులకు అనుభవసిద్ధము. ఇదికాక "తత్త్వమసి" మొదలగు వాక్యములచే బ్రహ్మవిద్య (జ్ఞానము) ప్రతిపాదింపబడుచున్నది. అజ్ఞానము లేనిచో, జ్ఞానోపదేశము సార్థకము కాదు. ఇది "శుక్తిక" యని ఉపదేశించునపుడు అంతకు పూర్వము శుక్తికయందు అజ్ఞానమును, రజతారోపణమును అంగీకరించుచున్నాము గదా! అట్లే "త్వం బ్రహ్మ" అను ఉపదేశము అబ్రహ్మత్వ, సంసారిత్వ ఆరోపణమును తెలియజేయుచున్నది. బ్రహ్మయందు అవిద్యకుగాని, అవిద్యాకృత కార్యమునకు గాని, ఆరోపణ లేనిచో, బ్రహ్మైకత్వోపదేశము ప్రసక్తము కాదు. ఇంతవఱకు అర్థాపత్తి ప్రమాణము చేతను సాక్షి అనుభవముచేతను, అనిర్వచనీయ అజ్ఞానము సాధింప బడినది. ఇపుడు అజ్ఞానమునందు ప్రమాణద్వయము ప్రదర్శింపబడును.

అజ్ఞానమునకు ప్రమాణము లభించినను, ఈ అజ్ఞానమునకు ఆశ్రయమెవ్వరు? శుద్ధమై స్వప్రకాశమైన బ్రహ్మయందు చీకటివంటి అజ్ఞానము సంభవము కాదు గదా! ఇచట అజ్ఞానమునకు శుద్ధ బ్రహ్మయే ఆశ్రయము అను నొక పక్షము, జీవుడే ఆశ్రయము అని మఱియొక పక్షము కలవు. శుద్ధ బ్రహ్మ, అజ్ఞానాశ్రయమైనను, భ్రాంతి గలది గాదు. భ్రాంతి యనగా మిథ్యాజ్ఞానము. ఈ అజ్ఞానము అనాదిగా సద్రూపమగు బ్రహ్మను ఆశ్రయించుకొని జీవభావమునకు కారణమైనది. మిథ్యా జ్ఞానము అవిద్యాకార్యమయిన అహంకార మేర్పడినతరువాత, జీవు నాశ్రయించును. అపుడే ఈ జీవుడు "నాన్యోఽతోఽస్తి విజ్ఞాతా" "తత్త్వమసి" ఇత్యాది శ్రుతుల వలన బ్రహ్మకంటె భిన్నుడు కాడు గనుక, బ్రహ్మకు భ్రాంతత్వము లేనపుడు జీవున కెట్లు వచ్చును? భ్రాంతత్వమే లేనపుడు, "తత్త్వమసి" అని శాస్త్రోపదేశముతో పని యేమి? మొదలగు ప్రశ్నలు ఉత్పన్నములగును. వీనికి సమాధానమును మనము జాగ్రతగా కనుగొనవలెను. ఏ జీవునకు బ్రహ్మాత్మస్వరూపానుభవము కలిగినదో, వానికి శాస్త్రోపదేశము ఆవశ్యకము కాదు. బ్రహ్మాత్మానుభవము కలుగకముందు అజ్ఞాన నివృత్తికై శాస్త్రోపదేశము సార్థక మగుచున్నది. జీవునియందు అబ్రహ్మత్వమే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లేనపుడు (బ్రహ్మత్వమే యున్నపుడు) దాని నివృత్తికై శాస్త్రాపేక్ష ఎందుకు ? అను ప్రశ్న యుక్తము కాదు. "నహి దృష్టే అనుపపన్నం నామ" అనుభవసిద్ధమగు అర్థమునందు ఉపపత్తి (యుక్తి) లేదని నిరాకరింపరాదు.

అజ్ఞానము, ఉపదేశవాక్యజన్యజ్ఞానముచేత తన్నివృత్తి, రెండును, అనుభవ సిద్ధములై యున్నవి. అనుభవము సర్వవాదులకు బలవత్తరమైన ప్రమాణము. హేతువాదముచేత అనుభవమును త్రోసిపుచ్చుటకు వీలులేదు. సూర్యప్రకాశమునందు గుడ్లగూబకు చీకటి అనుభవసిద్ధము. అట్లే విజ్ఞానఘన మగు బ్రహ్మయందు అజ్ఞానము కూడ అనుభవసిద్ధము. ఇదిగాక, స్వరూపజ్ఞానమునకును, అజ్ఞానమునకును విరోధము లేదు. మహావాక్యముల వలన కలిగిన అఖండ బ్రహ్మాకారవృత్తియందు ప్రతిఫలిత చైతన్యమే (వృత్త్యారూఢ స్వరూపజ్ఞానమే) అజ్ఞాననివర్తకము.

"పుణ్యో వై పుణ్యేన కర్మణా భవతి", "తం విద్యాకర్మణీ సమన్వారభేతే" "విజ్ఞానాత్మా పురుషః" మొదలగు శ్రుతిస్మృతుల వలన పరమాత్మకంటె విలక్షణుడు, సంసారస్వభావము కలవాడునగు జీవుడు తెలియవచ్చుచున్నాడు. "స ఏష నేతి నేతి", "అపహతపాప్మా విజరో విమృత్యుః" మొదలగు శ్రుతులు సంసారస్వభావము గల జీవులకంటె విలక్షణుడగు ఈశ్వరుని ప్రతిపాదించుచున్నవి. ఇదిగాక, జీవులు సంసారదుఃఖమును పోగొట్టుకొనుటకై ఈశ్వరుని ప్రార్థించుచున్నారు; ధ్యానము చేయుచున్నారు. ఈశ్వరునకు దుఃఖము లేదు. కనుక దుఃఖమును పోగొట్టుకొనుటకై ప్రవృత్తి, ప్రయత్నము లేదు. "అవాకీ అనాదరః ఈశ్వరః" అను శ్రుతి ఈశ్వరునకు దుఃఖ, తత్కారణములగు శరీరేంద్రియాదులను నిషేధించుచున్నది. జీవుడు పరమాత్మను అన్వేషించువాడు. అన్వేషింపబడువాడు పరమాత్మ. ఈ విధముగా కర్మ కర్తృభేదము నిర్దేశింపబడుట వలన, జీవుడు వేఱు, ఈశ్వరుడు వేఱు. మఱియు ముముక్షువులకు అర్చిరాది మార్గముచే బ్రహ్మలోకగమనము చెప్పబడుచున్నది. జీవేశ్వరులకు భేదమే లేకపోయినచో, గమనము ఎట్లు కుదురును ? జీవుడు గంత (గమనము చేయువాడు), గమ్యము బ్రహ్మలోకము (పరమాత్మ), అథవా స్వర్గము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దక్షిణోత్తరమార్గములు జీవునకు గంతవ్యదేశప్రాప్తికి శ్రుతియందు వర్ణింపబడినవి. జీవాత్మపరమాత్మభేదమును అంగీకరించినప్పుడే యిది యంతయు పొసగును. ఇదిగాక, కర్మజ్ఞానసాధనోపదేశము జీవునికొఱకు చేయబడుచున్నది. ఈ ఉపదేశము ఈశ్వరునకు చేయబడుటలేదు గదా! కనుక, అభ్యుదయ నిశ్శ్రేయస సాధనములగు కర్మజ్ఞానములందు అధికారము గల బ్రహ్మభావిపురుషుడే "బ్రహ్మైవేద మగ్ర ఆసీత్" అనుచోట బ్రహ్మశబ్దమునకు అర్థముగా, గ్రహింపవలయును అని భర్తృప్రపంచ కారులు అభిప్రాయపడుచున్నారు.

కాని, ఇది యుక్తము కాదు. "తత్త్వమసి" మొదలగు వాక్యములచేత,జీవునకు బ్రహ్మమే స్వరూపమని ఉపదేశింపబడుచున్నది. ఇది వ్యర్థము కావలసివచ్చును. ఏలయనగా, "బ్రహ్మవా ఇద మగ్ర ఆసీత్" "తత్ ఆత్మాన మేవ అవైత్" అను వాక్యముచేత సంసారియగు బ్రహ్మభావిపురుషుడు తనను తెలిసికొనుట చేత, సర్వాత్మభావమును పొందినచో సంసారి, ఆత్మను తెలిసికొనుటచేతనే, సర్వాత్మ భావఫలము సిద్ధమగుచుండగా పరబ్రహ్మస్వరూపోపదేశముతో, పని యేమి? బ్రహ్మోపదేశప్రాప్త విజ్ఞానమునకు ఏ పురుషార్థమునందును సాధనముగా వినియోగము చెప్పబడుటలేదు గదా!

"తత్త్వమసి" "అహం బ్రహ్మాస్మి" మొదలగు వాక్యములు జీవుని బ్రహ్మగా ఉపాసింపవలెను అను సంపదుపాసనాపరము, అనగా బ్రహ్మకాని జీవుని బ్రహ్మనుగా ధ్యానము చేయుట విధింపబడినదైనది. ఇది యుక్తము కాదు. సంపదుపాసనాస్థలమున ఉపాస్యమగు వస్తువు భిన్నమైనది స్పష్టముగా తెలియబడవలెను (జ్ఞాతము కావలెను). "అయమాత్మా బ్రహ్మ" "యత్సాక్షా దపరోక్షాద్బ్రహ్మ,య ఆత్మా" "బ్రహ్మవిదాప్నోతి పరం" "తస్మాద్వా ఏతస్మాదాత్మనః" మొదలగు శ్రుతులు బ్రహ్మాత్మశబ్దములను ఏకవిభక్త్యంతములుగా నుద్దేశించి యొకే వస్తువును ప్రతిపాదించుచున్నవి. బ్రహ్మయే ఆత్మ, ఆత్మయే బ్రహ్మ. ఘట, కలశ శబ్దములకు వలె అర్థభేదము లేదు. ఈవిధముగా ఆత్మ యగు జీవునకును, బ్రహ్మకును స్వరూపము ఒకటే అయినందున,

A1–25)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రహ్మత్వము ఆరోపితము కాదు. కాన, బ్రహ్మత్వము సంపదుపాసన అనుటకు వీలులేదు. ఈ బ్రహ్మోపదేశమునకు "బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి," "అభయంవై బ్రహ్మ ప్రాప్తోఽసి" మొదలగు శ్రుతులచే బ్రహ్మభావాపత్తి ఫలముగా, వినబడుచున్నది. ఆత్మయందు బ్రహ్మసంపత్తి ఉపాసనమైనచో, ఆత్మ బ్రహ్మకంటె భిన్నము గనుక బ్రహ్మభావాపత్తిఫలమునకు అవకాశము లేదు. శ్రుతివాక్యప్రామాణ్యముచేత యాగము వలన స్వర్గాదులు వచ్చినరీతిగానే బ్రహ్మోపాసనవలన బ్రహ్మభావము రావచ్చును అని తలంచుట గూడ యుక్తము కాదు. బ్రహ్మసంపత్తి యనగా బ్రహ్మాకారమానస ప్రత్యయము. అనగా ధ్యానాత్మకమైన అంతఃకరణవృత్తివిశేషము. ఇది వస్తు స్వభావమును మార్పజాలదు. జీవునియందు సంసారిస్వభావమును నివర్తింపజేసి, అసంసారి బ్రహ్మరూపమును ఇవ్వజాలదు. 'శాస్త్రం హి జ్ఞాపకం న కారకమ్'-శాస్త్రము ఉన్న విషయమును తెలియజేయునే గాని, నూతన రూపమును సృజించదు. అనగా బ్రహ్మత్వమునకు కారకము కాదు. అనగా బ్రహ్మత్వము రాదు. కనుక "తత్త్వమసి" మొదలగు వాక్యములయందు సంపదుపాసన నాశ్రయించి బ్రహ్మభావఫలము (సర్వాత్మభావము) నిరూపించుటకు వీలుపడదు.

"తత్త్వమసి" మొదలగు వాక్యములను బ్రహ్మస్వరూప-ఉపదేశపరములు అను సిద్ధాంత పక్షమున, జీవులకు బ్రహ్మస్వరూపము స్వాభావికము, జీవత్వము, సంసారిత్వము ఆరోపితము లగుటచే వాక్యజన్యజ్ఞానము మిథ్యాజ్ఞాననివర్తకము. కనుక అజ్ఞానకల్పితములగు జీవత్వ, సంసారిత్వములు నివృత్తమగుట, స్వాభావికమగు బ్రహ్మభావము అనుభవములో నుండుట ఉపపన్నమగును. ఉపాసన, క్రియ యగుటచే అజ్ఞాననివర్తకము కాజాలదు. జ్ఞానము కూడ (అఖండ బ్రహ్మాకార అంతఃకరణవృత్తి) మానస ప్రత్యయమయినను "జ్ఞాన మజ్ఞానస్య నివర్తకమ్" అను న్యాయము ననుసరించి, బ్రహ్మాజ్ఞాననివర్తకమై సర్వాత్మభావఫలమును చేకూర్చుచున్నది. "వస్తుతంత్రం భవేత్ జ్ఞానం" ఉన్నవస్తువును యథార్థముగా తెలిసికొనుట జ్ఞానము.

ఇచట భర్తృప్రపంచవాదులు సంసారియైన జీవునకు బ్రహ్మోపాసన వలన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తం యథా యథా ఉపాస్తే తథైవ భవతి" అను శ్రుతిచే మోక్షావస్థయందు బ్రహ్మసంపత్తి (బ్రహ్మయగుట) కలుగుచున్నది అను అభిప్రాయముతో బ్రహ్మశబ్దమునకు బ్రహ్మభావి యగు పురుషుడు అని వ్యాఖ్యానము చేసియున్నారు.

శంకరభగవత్పాదులు మహావాక్యజన్యజ్ఞానము వలన బ్రహ్మభావాపత్తి మోక్షము అని వివరించియున్నారు. ఆపత్తి, సంపత్తులకు గల భేదమేమనగా, బ్రహ్మభావాపత్తి యనగా పూర్వసిద్ధమగు బ్రహ్మభావమును అవిద్యావరణము చేత విస్మరించినవాడు విద్య (జ్ఞానము) చేత అవిద్యను (అజ్ఞానమును) నివర్తింపజేసికొనగా, స్వాభావికమగు బ్రహ్మస్వరూపమును పొందుట, లేక అనుభవించుట. బ్రహ్మసంపత్తి అనగా బ్రహ్మకాని సంసారి జీవుడు, ఉపాసనా (భావనా) బలముచే భ్రమరకీటన్యాయమున భ్రమరరూపమును పొందుట. భ్రమరమైన కీటమునకు భ్రమరసాదృశ్యమే వాస్తవము. భ్రమరత్వము ఔపచారికము. అటులనే బ్రహ్మోపాసన చేసిన జీవుడు బ్రహ్మసదృశుడై బ్రహ్మగా వ్యవహరింపబడును. బ్రహ్మత్వము ఔపచారికము. జీవత్వము వదలిపోదు. భాష్యకారవ్యాఖ్యానుసారము వాస్తవ బ్రహ్మత్వమే ప్రాప్తమగును. అవిద్యాకల్పిత మగు జీవత్వము నివృత్తమగును. కనుక, "బ్రహ్మ వా ఇద మగ్ర ఆసీత్" అనుచోట బ్రహ్మశబ్దముచేత సాధకుడుగా కల్పింపబడిన పరబ్రహ్మయే గ్రహింపదగును. బ్రహ్మ కాబోవునట్టి జీవుడు అను అర్థము గ్రాహ్యము కాదు.

"ఇష్టార్థబాధనాచ్చ" - ఉపనిషత్తులయందు బ్రహ్మవస్తువు సైంధవఘనమువలె బాహ్యాభ్యంతర రహితము, ఏకరసము, చిన్మాత్రస్వరూపము అని ప్రతిపాదింపబడుచున్నది. "ఇత్యనుశాసనమ్, ఏతావదేవ ఖలు అమృతత్వమ్" అని బ్రహ్మాత్మైకత్వజ్ఞానము అమృతత్వ (మోక్ష) సాధనముగా నిశ్చితమైనది. బ్రహ్మవస్తువు ఒక్కటే పరమార్థతత్త్వ మనియు బ్రహ్మకంటె వేఱుగా చేతనపదార్థముగాని, అచేతన (జడ) పదార్థముగాని లేదనియు, ఉపనిషత్సిద్ధాంతము. సంసారియగు జీవుని బ్రహ్మకంటె వేఱుగా ఉపాసకునిగా అంగీకరించినచో, "ఏకమేవాద్వితీయం బ్రహ్మ" అను ఇష్టమైన అర్థమునకు బాధ కల్పించినట్లగును. జీవబ్రహ్మభేదముతో శాస్త్రమును ప్రారం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధించి, జీవబ్రహ్మభేదముతో ఉపసంహారము చేయుటలో అసామంజస్యము శాస్త్రమునకు అంగీకరింపవలసివచ్చును.

"వ్యపదేశానుపపత్తేశ్చ" -బ్రహ్మపదముచేత సంసారియగు జీవుని గ్రహించి "ఆత్మానమేవ అవైత్" "అహంబ్రహ్మాస్మీతి" అని తనను తెలిసికొనెను అని చెప్పినచో, ఇది ఆత్మవిద్య యగునే గాని, బ్రహ్మవిద్యావ్యవహారము కుదరదు. ఒకవేళ "ఆత్మ" అను పదమునకు తనకంటె వేఱైన ఆత్మ అని అర్థము చెప్పినచో, "అహం బ్రహ్మాస్మి" అను ఉత్తరవాక్యము కుదరదు. తానే బ్రహ్మ అయినపుడు, "అహం బ్రహ్మాస్మి" అని చెప్పవచ్చును గాని, తనకంటె అన్యము ఉపాస్యమైనపుడు "అయం అస్తి" (ఇతడు ఉన్నాడు) అని వ్యవహారము ఉండవలెను గాని, "అహం అస్మి" (నేను ఉన్నాను) అను వాక్యప్రయోగము పొసగదు.

"అహం బ్రహ్మాస్మి ఇతి ఆత్మానమేవ అవైత్" అను శ్రుతివలన నిశ్చితముగ "ఆత్మైవ బ్రహ్మ" ఆత్మవస్తువే బ్రహ్మ అయియున్నది అని తెలియవచ్చుచున్నందున, ఇది బ్రహ్మవిద్య యనెడి వ్యవహారము ఉపపన్నమగును. అట్లు కానిచో, ఇది సంసారవిద్యయగునే కాని, బ్రహ్మవిద్య కాదు. ఒకనికే బ్రహ్మత్వ, అబ్రహ్మత్వ (జీవత్వ) ములు రెండును వాస్తవములు కానేరవు. విరుద్ధములగు తమః ప్రకాశములు రెండును, సూర్యునకు ఉపపన్నములు కావు గదా! ఒకవేళ, జీవుడు మొదట సంసారియు, తరువాత బ్రహ్మయు నయినందున, బ్రహ్మవిద్యావ్యవహారము యుక్తమే అని సమర్థించుటకు పూనుకొనినచో, జీవునకు సంసారిరూపము అంగీకరింపబడుటవలన బ్రహ్మవిద్యావ్యవహారమువలెనే సంసారివిద్య అను వ్యవహారము కూడ అంగీకరింపవలసియుండును. సంసారివిద్య లేదు అని చెప్పుటకు తగిన కారణము కనిపించదు. అర్ధజరతీయ న్యాయము కూడ ప్రసక్తమగును. ఇదిగాక, జీవుడు సంసారియా, బ్రహ్మయా (అసంసారియా)? అని వినువారికి సంశయము కలుగును. నిశ్చయజ్ఞానము పురుషార్థసాధనముగా శాస్త్రమునందు అంగీకరింపబడినది గాని, సంశయజ్ఞానము అంగీకరింపబడలేదు. "యస్య స్యాత్అద్ధా న విచికిత్సాఽస్తి" "సంశయాత్మా వినశ్యతి" అను శ్రుతిస్మృతులు సంశయగ్రస్తమైన వాక్యార్థము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పురుషార్థసాధనము కాదు అని నిరాకరించుచున్నవి. కాన,పరహితమును కోరువాడు సంశయమునకు తావిచ్చునట్లుగా వాక్యార్థమును వర్ణింపరాదు.

"బ్రహ్మ వా ఇదమగ్ర ఆసీత్" అనుచోట పరబ్రహ్మకే సాధకత్వమును కల్పించి, ఆత్మజ్ఞానముచేత సర్వాత్మభావఫలమును వర్ణించుట యుక్తమా, అను ఆక్షేపము తగదు. ఏలయనగా, పరబ్రహ్మకు సాధకత్వమును శాస్త్రమే చెప్పుచున్నది గాని, మేము కల్పించినది కాదు. కనుక, సిద్ధమగు పరబ్రహ్మ సాధకుడగుట ఎట్లు అని శాస్త్రమునే ఆక్షేపించినట్లగును. బ్రహ్మకు సాధకత్వము న్యూనత చేకూర్చును అను భావముతో విపరీతకల్పన చేసి శాస్త్రార్థపరిత్యాగము చేయరాదు. "అక్షమా భవతః కేయం సాధకత్వప్రకల్పనే కిం న పశ్యసి సంసారం తత్రైవ అజ్ఞాన కల్పితమ్" బ్రహ్మయందు సాధకత్వమును కల్పించినంతమాత్రమున, మీరు ఎందుకు సహింపజాలరు ? సమస్త ప్రపంచము (నానాత్వము) అద్వితీయ బ్రహ్మయందు కల్పితమే గదా ! "ఏకధైవ అనుద్రష్టవ్యమ్," "నేహ నానాఽస్తి కించన" "యత్రహి ద్వైతమివ భవతి" "ఏకమేవాద్వితీయమ్" మొదలగు శ్రుతులు సమస్త ద్వైతలోక వ్యవహారము బ్రహ్మయందు కల్పిత మనియు, బ్రహ్మవస్తువు ఒక్కటే పరమార్థ మనియు బోధించుటవలన, ఈ సాధకత్వకల్పన అసమంజసము కాదు. కనుక, "బ్రహ్మవై" — సృజించి, ప్రాణిదేహములలో ప్రవేశించిన బ్రహ్మయే, ఇదం — శరీరమునందు ప్రత్యగాత్మరూపముగా గ్రహింపబడు చున్నదై, అగ్రే — బ్రహ్మాత్మ సాక్షాత్కారమునకు పూర్వము కూడ, బ్రహ్మైవ — సర్వాత్మక బ్రహ్మగానే, ఆసీత్— ఉండెను.

కాని, బ్రహ్మాత్మసాక్షాత్కారమునకు పూర్వము "నేను బ్రహ్మను కాను, పరిచ్ఛిన్నుడను" అని తలంచి, "నేను కర్తను, భోక్తను, సుఖదుఃఖములను అనుభవించువాడను, సంసారిని (జీవుడను)" అని జీవధర్మములను ఆరోపించుకొనుచున్నాడు. వాస్తవముగా సంసారివిలక్షణుడు, సర్వాత్మకుడైన బ్రహ్మయే అయియున్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తదాత్మానమేవ అవైత్"

అపుడు పూర్వసుకృతము చేతను, దైవయోగము వలనను, దయాస్వభావము గల ఆచార్యుడు లభించి "తత్త్వమసి" అని నీవు సంసారివి, కర్త, భోక్త, సుఖ దుఃఖములు కలవాడవు కావు, అసంసారివి, పరిపూర్ణుడవు, చిన్మాత్రుడవు, ఆనంద స్వరూపుడవు అని ఉపదేశించినంతనే అవిద్యారోపిత కర్తృత్వ భోక్తృత్వ సుఖ దుఃఖాది విశేషవర్జితమగు ఆత్మనే (కేవల శుద్ధ ఆత్మనే) సాక్షాత్కరించుకొనెను.

ఆత్మస్వరూప వివేచనము :-

మీరు బ్రహ్మ ఆత్మను తెలిసికొనెను అని చెప్పుచున్నారు. ఆ ఆత్మ ఎటుల ఉండును ? (ఆత్మ స్వభావ మేమి ?)అను ప్రశ్నరాగా, సమాధానము చెప్పుచున్నారు. ఆత్మవస్తువు తెలియదా ? ఆత్మయే దేహములయందు ప్రవేశించి ప్రాణ,అపాన,వ్యాన, ఉదాన, సమాన వృత్తులను (ఉచ్ఛ్వాసనిఃశ్వాసాదులను) సలుపుచున్నది. కొమ్ము పట్టు కొని "ఇది గోవు" అనియు, అది "అశ్వము అనియు" చూపినట్లుగా, ప్రత్యక్షముగా ఆత్మను చూపరేమి ? అని అడిగినచో చూచువాడు, వినువాడు, తెలిసికొనువాడు ఆత్మయే గదా ! అని సమాధానము చెప్పుదురు. ఇచట గూడ దర్శన శ్రవణాది క్రియలు కనబడుచున్నవే గాని, ద్రష్ట, శ్రోత యగు ఆత్మ కనిపించుటలేదు గదా ! క్రియయే కర్త కాదు. నడచుట అను క్రియ నడచువాడు కాడు, ఛేదనక్రియ ఛేదించు వాడు కాదు. కనుక, ఆత్మను గురించి యింకను వివరింపవలసియున్నది అనినచో, "దృష్టేః ద్రష్టా" "శ్రుతేః శ్రోతా" "మతేర్మంతా" "విజ్ఞాతా సః ఆత్మా" అని చెప్పుదుము. ఇట్లు చెప్పినను ద్రష్టయగు ఆత్మయొక్క స్వరూపము స్పష్టముగా బోధపడుటలేదు. ఇదివరకు "ఘటస్య ద్రష్టా ఆత్మా" అని చెప్పియున్నారు. ఇప్పుడు "దృష్టేర్ద్రష్టా" అని వివరించుచున్నారు. ఈ వాక్యములలో దృశ్యములు మార్చ బడినవేగాని, ద్రష్టృస్వరూపము వివరింపబడలేదని యనిన, ఇచట విశేషము కలదు. "ఘటస్య ద్రష్టా" అని చెప్పినపుడు ఘటాకారవృత్తిని ధరించిన అంతఃకరణసహిత చైతన్యస్వరూపుడు,సవికారుడైన ప్రమాతయగు ఆత్మ యని అర్థము. "దృష్టే ర్ద్రష్టా"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుచోట కూటస్థ చిన్మాత్రస్వరూపుడు సాక్షియునగు ఆత్మ తన సన్నిధానమాత్రము చేత బుద్ధివృత్తులను ప్రకాశింపజేయువాడు అని అర్థము. "దృష్టే ర్ద్రష్టా" అనుచోట రెండు దృష్టులు ప్రస్తావింపబడినవి. షష్ఠ్యంత 'దృష్టేః' పదము చేత అనిత్యదృష్టి చెప్పబడుచున్నది. 'ద్రష్టా'అను పదముచేత నిత్యదృష్టి గల సాక్షి,ఆత్మ బోధింపబడు చున్నాడు. అనిత్యదృష్టులన్నియు అంతఃకరణవృత్తులు; సాక్షిభాస్యములు. సాక్షిదృష్టి చైతన్యస్వరూపము.

"ఘటస్య ద్రష్టా" అనునపుడు దృశ్యము, అనిత్యము నగు చాక్షుషవృత్తి భాసించుచున్నది. "దృష్టే ర్ద్రష్టా" అనునపుడు "ద్రష్టా" అను పదముచేత నిత్య, స్వప్రకాశ, దృష్టిరూప సాక్షి యగు ఆత్మ భాసించుచున్నాడు. అంధుడు జాగ్రదవస్థ యందు చాక్షుషవృత్తిరూప అనిత్యదృష్టి లేనివాడైనను, స్వప్నమున, ఘటాదులను చూడగలుగుటచే, అంధునకు స్వప్నమునం దున్న ఆ దృష్టి నిత్యమైనదిగా అంగీకరింప వలయును. "నహి ద్రష్టుః దృష్టేః విపరిలోపో విద్యతే" అను శ్రుతి, ద్రష్టయొక్క నిత్యదృష్టియందు ప్రమాణమై యున్నది. అనిత్యదృష్టి ప్రకాశ్య మగుటచే నిత్యదృష్టి యొక్క అపేక్ష కలదు గాని, నిత్యదృష్టి స్వప్రకాశ మగుటచే మఱియొక దృష్టి యొక్క అపేక్ష లేదు. ద్రష్ట ఆత్మ అని వ్యవహరించుచున్నను,స్వప్నజాగరములందు బుద్ధివృత్తులు ఉదయించుటతోడనే ప్రకాశింపజేయుచుండుట వలన దృష్టిస్వరూపమే అయియున్నది. అనగా, తాను, ప్రకాశస్వరూపమును వదలిపెట్టలేదు.అగ్నికి ఔష్ణ్యము వలెనే దృష్టి, ద్రష్టయగు ఆత్మకు (సాక్షికి) స్వరూపమై యున్నది. జ్ఞాన (ప్రకాశ) స్వరూపుడు ఆత్మ యని భావము.

కాణాదులు (తార్కికులు) ఆత్మకు దృష్టిని (జ్ఞానమును) గుణముగా అంగీ కరింతురు. ఆత్మ ద్రష్ట యనగా జ్ఞానమునకు (దృష్టికి) ఆశ్రయమైనపుడు చేతనుడు అనియు, జ్ఞానము కలుగనపుడు అచేతనుడు, లేక జడుడు అనియు, వారి భావము. అది ఉపనిషత్సమ్మతము కాదు. విషయేంద్రియసంయోగము వలన ఆత్మయందు జ్ఞాన మను గుణము ఉత్పన్నమగునని తార్కికుల వాదము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తత్ ఆత్మానమేవ అవైత్"

ఆ బ్రహ్మ ఆరోపితమగు అనిత్యదృష్టిని వదలిపెట్టి, తననే, అనగా నిత్య దృగ్రూపమగు స్వరూపమును తెలిసికొనెను.

"న విజ్ఞాతేః విజ్ఞాతారం విజానీయాః" అను శ్రుతి, విజ్ఞాత యగు ఆత్మను తెలిసికొనలేరు అని చెప్పుచున్నదిగదా! ఇచట ఆత్మను తెలిసికొనెను అని చెప్పుట యెటుల ఉపపన్నము? అనినచో, ఆ వాక్యమునకు, ఆత్మ జ్ఞేయము (జ్ఞానవిషయము) కాదు అని అర్థము. "ఆత్మానమేవ అవైత్" అను ప్రకృతవాక్యమున "దృష్టేర్ద్రష్టా" అను రూపమున నిత్యదృష్టిరూపముగా ఆత్మను వర్ణించినదే కాని, జ్ఞానవిషయమునుగా చెప్పుటలేదు. ఆత్మ నిత్య స్వప్రకాశమగుటచే, ప్రకాశకమగు మఱియొక వస్తువు యొక్క అపేక్ష (ఆకాంక్ష) లేదు. దృష్టిని ద్రష్ట భాసింపజేయును గాని, ద్రష్టను దృష్టి భాసింపజేయలేదు. తనను తాను ప్రకాశింపజేసికొనుట (గ్రాహ్య గ్రాహక భావము) కూడ లేదు. నిరంశమగు ఆత్మయందు గ్రాహ్యగ్రాహకరూపమైన అంశ ద్వయము సంభవము కాదు గదా! కనుక "ఆత్మానమేవ అవైత్" అనగా ఆత్మను విషయముగా చేసికొనెను అను అర్థము కాదు. మఱియేమనగా, "అహం బ్రహ్మాస్మి ఇతి" నేను దృష్టికి ద్రష్ట యగు ఆత్మను. సాక్షాదపరోక్ష సర్వాంతర క్షుత్పిపాసాద్యతీత, స్థూలత్వ అణుత్వాది వర్జిత బ్రహ్మస్వరూపుడను. సంసారిని కాను అని అవిషయ బ్రహ్మగా తెలిసికొనెను అని అర్థము.

"తస్మాత్ తత్సర్వమభవత్"

ఈవిధముగా తెలిసికొనుటవలన నేను బ్రహ్మను కాను, పరిచ్ఛిన్నుడను, దేహమునకు పరిమితమైనవాడను అను అబ్రహ్మత్వారోపము, దాని కార్యమగు అసర్వత్వము నివృత్తము కాగా, సర్వము తానే అను సర్వాత్మభావరూపమైన ఆత్మ జ్ఞానఫలము ప్రాప్తమాయెను.

కనుక, వెనుక మనుష్యులు ఏ బ్రహ్మవిద్యచేత సర్వాత్మభావము పొంద వలెను అని తలంచుచున్నారో, ఆ బ్రహ్మ తనను తెలిసికొనెనా? లేదా, అను ప్రశ్నకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జవాబు యిప్పుడు చెప్పినట్లైనది. ఆ బ్రహ్మ (అవిద్యక సాధకత్వముకలది-సాధకుడు) తనను తెలిసికొనియే సర్వము ఆయెను అని సిద్ధించినది.

"తత్ యోయో దేవానాం ప్రత్యబుద్ధ్యత సఏవ తదభవత్ తథా ఋషీణాం తథా మనుష్యాణాం" —

అదేవిధముగా దేవతలలోగాని, ఋషులలోగాని, మనష్యులలో గాని ఎవరు "అహం బ్రహ్మాస్మి" అని కేవలాత్మను తెలిసికొందురో వారెవ్వరైనను ఆత్మజ్ఞాన మహిమచేత సర్వాత్మభావ ఫలమును పొందెదరు.

అయితే దేవతలు, ఋషులు, మనుష్యులు జ్ఞానము చేత ముక్తిని (సర్వాత్మ భావఫలమును) పొందెదరు అని చెప్పినపుడు మోక్షావస్థయందు దేవతలు, ఋషులు, మనుష్యులను వ్యవహారము మిగిలియుండునా అనుప్రశ్న ఉదయించుచున్నది.లోకము నందు "శుకో ముక్తః" "వామదేవో ముక్తః" అను వ్యవహారము కలదు. కాని బ్రహ్మ భావమును (ముక్తిని) పొందిన తరువాత దేవ, ఋషి, మనుష్య, శుక, వామ దేవాది వ్యవహారము సంగతము కాదు. పరిపూర్ణ బ్రహ్మయందు ఉపాధి దృష్టిచేత దేవాది వ్యవహారము ఎట్లు ఉపపన్నమగును. కనుక సాధకావస్థయందు ఉన్న దేవాది వ్యవహారము ఫలావస్థయందు ఔపచారికముగా చేయబడినది అని గ్రహింపవల యును. ముక్తుడగు పురుషుడు నేను అసంగ సచ్చిదానంద పరిపూర్ణ బ్రహ్మ స్వరూపుడను అని భావించునే కాని మనుష్యుడను, ఋషిని, దేవుడను అని వాస్త వముగా తలంపడు. లోకులు ఉపాధి దృష్టిచే అట్లు వ్యవహరింతురు. ఒకప్పుడు జీవన్ముక్తులగు మహానుభావులు కూడ వ్యుత్థానదశయందు లోకానుగ్రహము కొఱకు పూర్వవ్యవహారము (సాధకావస్థ యందలి) చేసినచో, అది బాధితానువృత్తి మిథ్యాత్వ నిశ్చయముతో కూడినది అని తెలియవలయును. "పురః పురుష ఆవిశత్" అను శ్రుతి సర్వశరీరములయందు బ్రహ్మయే ప్రవేశించెనని యిదివఱకు చెప్పియున్నాము. ప్రవే శించినవాడు బ్రహ్మయే అయి యుండియు ప్రతిబోధము (స్వరూప జ్ఞానము) నకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూర్వము నేను దేవుడను, ఋషిని, మనుష్యుడను అని వ్యవహరించి స్వరూప జ్ఞానానంతరము సర్వము తానయ్యెనని సారాంశము.

బ్రహ్మవిద్యచేత దేవతాదులకు సార్వాత్మ్య ప్రతిపాదనము.

"తత్హ ఏతత్ పశ్యన్ ఋషి: వామదేవ: ప్రతిపేదే అహం మనురభవం సూర్యశ్చేతి."

ఈ బ్రహ్మవిద్యకు సర్వభావాపత్తి, అనగా సర్వాత్మభావము ఫలము, అను విషయమును దృఢపరచుటకై శ్రుతి యీ మంత్రములను ఉదహరించుచున్నది.

ఎట్లనగా, ఆ బ్రహ్మ యీ ఆత్మను "అహమస్మి"—నేను అయితిని అని చూచుచు, ఈ బ్రహ్మదర్శనము వలననే, వామదేవు డను ఋషి "నేను మనువునైతిని", "సూర్యుడనైతిని" అను అర్థము గల మంత్రములను దర్శించెను గదా!

జ్ఞానము వలన ముక్తికలుగును అను విషయమును ఈ అర్థవాద (ఆఖ్యాయిక) తెలుపుచున్నది. "తత్ ఏతత్ పశ్యన్" అను పదములచే బ్రహ్మవిద్య పరామర్శింపబడుచున్నది. "అహం మనురభవం సూర్యశ్చ" అను వచనము చేత బ్రహ్మవిద్యాఫలమగు సర్వాత్మభావము పరామర్శింపబడుచున్నది. "పశ్యన్ప్రతిపేదే" అను ప్రయోగము వలన బ్రహ్మవిద్యకు (బ్రహ్మాత్మసాక్షాత్కారమునకు), సర్వాత్మభావ ఫలమునకు వ్యవధానము లేదనియు కేవలబ్రహ్మవిద్యయే మోక్షసాధన మనియు చూపబడినది. "భుంజానః తృప్యతి" అను వాక్యమున భోజనసమనంతరమే తృప్తి (క్షున్నివృత్తి) కలిగినట్లుగా, విలంబము లేకయే, బ్రహ్మవిద్యానంతరము ఇహలోకమునందే జీవించి యుండగనే సర్వాత్మభావఫలము (మోక్షము) లభ్యమగుచున్నది. దీనివలన జీవన్ముక్తి సూచితము.

"తదిదమపి ఏతర్హి య ఏవం వేద అహం బ్రహ్మాస్మీతి స ఇదగ్ం సర్వం భవతి"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ యీ బ్రహ్మను, సర్వప్రాణిదేహములయందు ప్రవేశించి, దర్శనశ్రవణాదులచే గోచరమగు ఆత్మను ఈ వర్తమానకాలమునందు నయితము విషయాభిలాష వీడి "అహం బ్రహ్మాస్మి" అని భ్రాంతివిజ్ఞానారోపిత విశేషరూపములను దూరము చేసి కొనినవాడును సంసార ధర్మములతో స్పృశింపబడని పరిపూర్ణమగు కేవలాత్మనే తెలిసి కొనువాడు గూడ, ఈ బ్రహ్మవిజ్ఞానము వలన అవిద్యాకృతమగు పరిచ్ఛిన్నభావమును వీడి, సర్వాత్మభావమును పొందును. మహాప్రభావశాలురగు వామదేవాదులయందుగాని, అల్పశక్తిసంపన్నులగు వర్తమానకాలమునందలి మనుష్యులయందుగాని, బ్రహ్మ స్వరూపమునకుగాని, బ్రహ్మవిజ్ఞానమునకుగాని ఏమాత్రము భేదము లేదు. అనగా, బ్రహ్మవిజ్ఞానము సర్వకాలములయందు, అందఱకు నియతఫలమును ఇచ్చును.

"తస్యహ న దేవాశ్చ నాభూత్యా ఈశతే ఆత్మాహ్యేషాం స భవతి"—

నేటి కాలపు మనుజులకు బ్రహ్మవిద్యాఫలము లభించదేమో? అను శంకను, ఈ శ్రుతి తీర్చుచున్నది. వెనుక చెప్పినవిధముగా, బ్రహ్మజ్ఞానము సంపాదించినవానికి సర్వాత్మభావఫలము రాకుండునట్లు అడ్డుపడుటకు ఎంత శక్తి గల దేవతలు గూడ సమర్థులు కారు. ఇక, తక్కినవారు అడ్డుపడలేరు అని చెప్పవలసిన పని యేమున్నది!

బ్రహ్మవిద్యాప్రాప్తియందు దేవాదులు విఘ్నకారకు లను శంకకు సమాధానము —

ఇచట, మనుజులు బ్రహ్మవిద్యాఫలమును పొందుటకు దేవతలు విఘ్నము కలిగింతు రేమో ? అను శంకకు కారణమేమి ? ఈ ప్రశ్నకు సమాధానము చెప్ప బడుచున్నది. మనుజులు పుట్టుకతోనే ఋషులకు, దేవతలకు, పితరులకు ఋణపడి యున్నారు. "బ్రహ్మచర్యేణ ఋషిభ్యః, యజ్ఞేన దేవేభ్యః, ప్రజయా పితృభ్యః" అను శ్రుతి బ్రహ్మచర్యముతో (వేదాధ్యయనముతో) ఋషిఋణమును, యజ్ఞముచే దేవఋణమును, పుత్రునిచే పితృ ఋణమును తీర్చుకొనవలయునని చెప్పుచున్నది. ఋణపడినవారు, తమకు హవిస్సులను ఇచ్చి సేవించునట్టి మనుష్యులు కర్మమార్గమును వదలిపెట్టుటకు, బ్రహ్మవిద్యలో ప్రవేశించుటకు ఇచ్చగింపరుగదా! "యథా పశురేవం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేవానామ్" అను శ్రుతి మనుష్యులను పశుదృష్టాంతముచే దేవతలకు భోగ్య మగు వారినిగా వర్ణించు చున్నది. "అథో అయం వా ఆత్మా సర్వేషాం భూతానాం లోకః" అను శ్రుతి, మనుష్యదేహము సర్వప్రాణిభోజ్యముగా చెప్పుచున్నది. దేవతలు తమకు సేవ చేయుటకొఱకై మనుష్యులకు విఘ్నములు (బ్రహ్మవిద్యలో) కలిగించుట శంకింపబడుచున్నది. ఋణమిచ్చినవారు తీసికొనినవారిని ప్రభువులు భృత్యులను అభివృద్ధి నొందనీయక, విఘ్నములను కల్పించుట లోకమున చూచుచున్నాము. ఆ దేవతలు తమ శరీరములను కాపాడుకొనునట్లు పశుప్రాయులైన మనుజులను కాపాడుకొనుచున్నారు. ఒక్కొక్క పురుషుడు అనేక పశువులతో సమానము. కనుక, మనుష్యులు బ్రహ్మవిద్యను నేర్చుట దేవతలకు అభిమతము కాదు. మనుష్యులు కర్మమార్గమునందు ఉండుటయే దేవతలకు సమ్మతము. బ్రహ్మవిద్య నేర్చినవాడు పారతంత్ర్యమును వీడి స్వతంత్రుడగును. ఇతరులకు భోజ్యము కాడు.పశుత్వము నివృత్తమగును. ఈ కారణములచే బ్రహ్మవిద్యాఫలప్రాప్తికి దేవతలు విఘ్నము చేయుదురా? అను శంకకు అవకాశ మేర్పడుచున్నది. ఇదిగాక, మనుజులకంటె దేవతలు అధిక శక్తి సామర్థ్యములు కలవారు కదా !

అటులయిన, పుణ్యకర్మఫలవిషయమున గూడ మనుజులకు విఘ్నము కలిగించుట దేవతలకు మంచినీరు త్రాగుటవలె సులభము కదా ! అపుడు ఫలసంశయము కలిగినప్పుడు ఫలము తప్పక లభించునను విశ్వాసము లేనందున, అభ్యుదయ నిశ్శ్రేయససాధన కర్మానుష్ఠానములయందు మనుజులు ప్రవర్తింపరు. ఈశ్వరుడు అచింత్య శక్తి కలవాడు గనుక, విఘ్నము కలిగించుటకు ఆయనకు సామర్థ్యము కలదు. ఆయనను అడిగెడివారు లేరుగదా ! అట్లే కాలము, కర్మ, మంత్రము, ఓషధి, తపస్సు - వీని ప్రభావము వలన నొకప్పుడు ఫలము లభింపవచ్చును, లేక లభింపక పోవచ్చును. శాస్త్రమున, లోకమున ఇది ప్రసిద్ధమై యున్నది. కనుక, దేవతలు విఘ్నము చేయగలరు అని అంగీకరించినచో, శాస్త్రానుష్ఠానమున విశ్వాసము కుదరదు అను ఆక్షేపము ప్రాప్త మగుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దీనికి సమాధానము ఏమన, లోకమున దధి కావలసినవారు క్షీరమును సంగ్రహించుచున్నారు. కారణము లేనిదే, కార్యము ఉత్పన్నము కాదు. బీజాది భేదముల వలన అంకురాది భేదములు (వేఱువేఱు వృక్షములు) ఏర్పడుచున్నవి. ప్రాణులు సుఖదుఃఖములను తరతమభావముతో అనుభవించు చున్నారు. కారణము లేనిదే జగద్వైచిత్ర్యము గాని, సుఖఃదుఃఖఫలభేదముగాని పొసగదు. కనుక, సుఖ దుఃఖకారణము జీవుల పుణ్య పాప కర్మ అయి యున్నది. ఈ పక్షమున వేదము, స్మృతి, న్యాయము (యుక్తి) అంగీకరించుటయే గాక, లోకము కూడ అంగీకరించు చున్నది. "కర్మ హ ఏవ తదూచతుః" అను శ్రుతి, "కర్మణా బధ్యతే జంతుః" మొదలగు స్మృతులు ఈ విషయమునే చెప్పుచున్నవి. ఇంద్రాది దేవతలు, ఈశ్వరుడు, కాలము, పుణ్యపాపకర్మల యొక్క ఫలమును మార్పు చేయరు. అనగా సుఖ మివ్వ వలసినచోట దుఃఖమును కలిగించుట, రావలసిన ఫలము తగ్గించుట గాని చేయరు. మానవులు చేయు శుభాశుభకర్మలు దైవ, కాల, ఈశ్వర సాహాయ్యము చేతనే ఏర్పడు చున్నవి. కర్మ, క్రియారూపము గనుక (క్రియా జనకం కారకమ్) అనేక కారకాపేక్ష కలది యగును. క్రియాఫలమును ఇచ్చుటకు గూడ దైవ, ఈశ్వరాదులు అనుగుణము గానే యుందురు. కేవల కర్మ దైవకాలేశ్వరాదుల అపేక్ష లేక ఫలమిచ్చుటకు సమ ర్థము కాదు. కాన, కర్మాచరణమున ఫలము లభించునో, లేదో అని సంశయింప పని లేదు. పాపపుణ్యకర్మ అవశ్యము ఫలము నిచ్చును అని విశ్వసింపవచ్చును. కాని, కొన్ని స్థలములయందు కాలేశ్వరాదులకు లోబడి కర్మ వర్తించును. ఒకప్పుడు కర్మ ప్రాధాన్యము వహించును. వాని వాని సామర్థ్యమును ఆ యా సందర్భములలో త్రోసి పుచ్చుట వలను పడదు. కర్మ, కాల, దైవ, ద్రవ్యాదుల స్వభావమును విచారించినపుడు ఒకటి ప్రధానము, తక్కినవి గుణభూతములు(అంగములు లేక అప్రధానములు)అగు చుండును. కాని, ఏది ఎప్పుడు ప్రధానమో, ఎప్పుడు గుణభావము పొందునో, నియ తము కానందున, తెలిసికొనుట కష్టము. అందువలననే జనులు మోహము నొందు చున్నారు. కొందఱు కర్మయే సుఖదుఃఖ ఫలప్రాప్తికి కారణ మనియు, మఱి కొందఱు దైవ మనియు, ఇతరులు కాల మనియు, మఱికొందఱు ద్రవ్యాది పదార్థ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వభావ మనియు, ఇవి అన్నియు చేరి కారణము లగునని పలువురు అభిప్రాయపడు చున్నారు. కర్మప్రాధాన్యము నంగీకరించి, "పుణ్యో వై పుణ్యేన కర్మణా భవతి పాపః పాపేన" మొదలగు వేద స్మృతి వాదములు ప్రవృత్తములైనవి. వీనిలో నొకటి ప్రాధాన్యమును వహించినప్పుడు, తక్కిన వానికి ప్రాధాన్యశక్తి స్తంభించునే గాని, సహకారము లేకపోదు. అంత మాత్రముచేత పాపపుణ్య కర్మ ఫలము నిచ్చును అను విషయమున అవిశ్వాసము కలుగదు.

ఈ విధముగ శాస్త్రన్యాయములచేత కర్మప్రాధాన్యము నిర్ధారిత మైనందున, శాస్త్రీయ కర్మానుష్ఠానము ఉపపన్న మగును.

ప్రకృతమున "తస్మాత్ ఏషాం (దేవానాం) తన్న ప్రియం యదేతత్ మనుష్యా విద్యుః" - మనుష్యులు బ్రహ్మవిద్య నేర్చుట దేవతలకు సమ్మతము కాదు. "యథాహ వై స్వాయ లోకాయ అరిష్టిమిచ్ఛేత్ ఏవం హ ఏవంవిదే సర్వాణి భూతాని అరిష్టి మిచ్ఛంతి" - తన శరీర రక్షణమును కోరుకొనిన విధముగానే సర్వ ప్రాణి భోగ్యమగు మనుష్యుని, అందఱు రక్షించుకొనుటను కోరుకొందురు అను శ్రుతివచనములచే మనుష్యులు బ్రహ్మవిద్య నేర్చుకొనుటకు దేవతలు విఘ్న మాచరింతురా ? అను శంకకు అవకాశము కలుగుచున్నది. దీనికి సమాధానవచనమే "ఆత్మా హి ఏషాం సహ భవతి" - ఈ బ్రహ్మవేత్త యీ దేవతలకు స్వరూపమే అగుచున్నాడు గదా ! దేవతలు బ్రహ్మవిద్యాఫలమునకు విఘ్నమును కలిగింపలేరు. ఏలయన, విద్యాసమనంతరమే అవిద్య నివృత్తమగుట, బ్రహ్మస్వరూపము ప్రాప్తమగుట సిద్ధించుచున్నది. మధ్య వ్యవధానము లేదు. లోకమున, చక్షురింద్రియమునకు వెలుతురు తోడగుటతోడనే తత్కాలమునందే యెదుట నున్న రూపము అభివ్యక్త మగుచున్నది. అట్లే, ఆత్మజ్ఞాన సమకాలముననే అజ్ఞానము నివర్తించుచున్నది. దీపము వెలుగుటతోడనే చీకటి పోయి తత్కార్యము నివృత్త మగునటుల బ్రహ్మజ్ఞానము కలిగినంతనే, అజ్ఞానకార్యమగు పరిచ్ఛిన్న భావము నివృత్త మగును. సర్వాత్మభావఫలము ప్రాప్తమగును. సాధనమునకు, ఫలమునకు వ్యవధానము లేక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పోవుటచే బ్రహ్మవిద్యాఫలమునందు దేవతలు విఘ్నము కలిగింపజాలరు. కాలాంతరితమగు స్వర్గ, పశు, పుత్రాది ఐశ్వర్యఫలమునందు ఒకవేళ దేవతలు విఘ్నము కలిగించుటకు పూనుకొని సఫలురగుదురేమో కాని, బ్రహ్మవిద్యయందు అట్లు కాదు. ఇదిగాక, ఆ దేవతలకు బ్రహ్మవేత్త స్వరూపభూతుడైనందున, తమకు తాము ప్రతికూలురు కారు. కాన, విఘ్నాచరణమునకు వారు ప్రయత్నింపరు. ఆత్మవిద్యాఫలము దేశకాలనిమిత్త వ్యవధానము లేక, విద్యాప్రాప్తికాలముననే లభించుటచే దేవతలు కూడ బ్రహ్మసర్వభావమును నిరోధించుటకు సమర్థులు కారు.

అవిద్యానివృత్తియందు విద్యావృత్తిసామర్థ్య వివేచనము :-

"అథ యః అన్యాం దేవతా ముపాస్తే అన్యోఽసౌ అన్యోఽహ మస్మీతి న స వేద యథా పశుః ఏవం స దేవానామ్".

ఇచట "ఆత్మేత్యేవ ఉపాసీత" అను శ్రుతిలో "ఉపాసీత" అను శబ్దమువలన ఆత్మజ్ఞానసంతతి అనగా తైలధారవలె అవిచ్ఛిన్న మానస విద్యాప్రత్యయప్రవాహము అవిద్యానివృత్తికొఱకు ఆవశ్యకమైనదా ? లేక ఒకమారు బ్రహ్మజ్ఞానము కలిగినను, అజ్ఞానము నివృత్తమగునా ? మహావాక్యముల వలన బ్రహ్మజ్ఞానము కలిగినను, ఆకలి దప్పికలచే ఆహారపానీయాదులయందు ప్రవృత్తి కలుగుచున్నందున అజ్ఞానము శేషించి యున్నదని ఒప్పుకొనక తప్పదుగాన మరణకాలమునకు పూర్వమునందలి విద్యాప్రత్యయమే అవిద్యానివర్తకమా ? అను సంశయము కలుగుచున్నది.

ఇచట ఆత్మజ్ఞానము వలన అజ్ఞానము నివృత్తమగును అని అంగీకరింపవలయునుగాని, అవిచ్ఛిన్న జ్ఞానసంతతినియమము లేదు. అట్లే మరణకాలమునకు పూర్వమునందున్న జ్ఞానమే అజ్ఞాననివర్తకము అనియు భావింపరాదు. అంత్యజ్ఞానము అజ్ఞాననివర్తక మని చెప్పుదురు. కాని, మొదటి జ్ఞానమునకు అజ్ఞాననివర్తక సామర్థ్యము లేదు అని చెప్పుటలో తగిన హేతువు కనిపింపదు. రెండు జ్ఞానములు ఆత్మవస్తువునే విషయముగా చేసికొనుచున్నవి. మొదటి జ్ఞానము అజ్ఞాననివర్తకము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాజాలనిచో, అంత్యజ్ఞానము గూడ, అజ్ఞానమును నివర్తింపజేయజాలదు. కనుక, అవిచ్ఛిన్న జ్ఞానసంతతి అవిద్యానివర్తకము అని చెప్పినచో, జీవన్ముక్తి సంభవింప నేరదు. జీవన్ముక్తునకు జీవననిమిత్తముగా భిక్షాటనాదులయందు ప్రవృత్తి లేకపోవలసి వచ్చును. ఆకలి, ఆహారమునందు రాగము ఉండగా, "అహం బ్రహ్మాస్మి" అను అవిచ్ఛిన్న జ్ఞానసంతతి విరుద్ధము గదా! విద్యాసంతతివలన జీవనాది ప్రత్యయము (ఆహార అన్వేషణాదులు) కలుగనేరదు అని చెప్పుటకు గూడ వీలు లేదు. వ్యుత్థానమున, జ్ఞానికి గూడ శరీరధారణమాత్రోపయుక్తమగు ప్రత్యయము అనుభవసిద్ధమై యున్నది. జ్ఞానసంతతి అజ్ఞాననివర్తకమని చెప్పువారు జ్ఞానపరంపరకు కారణత్వమును చెప్పిరే గాని, ఎన్ని జ్ఞానముల యొక్క (సంఖ్య) పరంపరయో సంఖ్యా నిర్దేశము చేయుటలేదు. అట్లు చేయుట సాధ్యము కాదు. శాస్త్రప్రమాణముచే అవిద్యా నివర్తకమగు జ్ఞానసంఖ్యను నిర్ధారణ చేయుటకు వీలులేనందున, ఆ ఆత్మజ్ఞానము మొదటిదైనను, మరణకాలసమీపమునదైనను, అజ్ఞాననివర్తకము అని అంగీకరింప వలయును. ఏ ఆత్మజ్ఞానము (మొదటిదిగాని, అంత్యముగాని) అజ్ఞాననివర్తకము కాజాలదు అని అంగీకరించినచో "తస్మాత్ తత్సర్వ మభవత్" "భిద్యతే హృదయ గ్రంథిః" "తత్ర కో మోహః కః శోకః" మొదలగు ఫలశ్రుతులు విరోధించును. ఇవియు అర్థవాదములే అనినచో సర్వశాఖోపనిషత్తులు అర్థవాదములు కావలసి వచ్చును. ఉపనిషత్తు లన్నియు ఆత్మజ్ఞానము వలన అజ్ఞానము నివృత్తమగునని ఏకరీతిగా బోధించుచున్నవి. ఆత్మవస్తువు అహంప్రత్యయగమ్యము (నేను అను భావమునందు స్ఫురించునది). ఉపనిషత్తులు ప్రత్యక్షసిద్ధమగు ఆత్మవస్తువునకు అనువాదకము లగుటచే అర్థవాదత్వము సమ్మతమే అనినచో, దీనికి సమాధానము వెనుక చెప్పియున్నాము. అహంప్రత్యయ గమ్యమగు ఆత్మ ప్రమాత, కర్త, భోక్త, సుఖి, దుఃఖి, సంసారియై యున్నాడు. ఉపనిషత్తులయందు క్షుత్పిపాసాద్యతీత, అసంసారి, పరిపూర్ణ, అసంగ, ఆత్మయొక్క యథార్థస్వరూపము ప్రతిపాదింపబడుచున్నది. ఇది కాక, ఔపనిషదాత్మతత్త్వజ్ఞానము వలన అవిద్య, శోక, మోహ, భయ, దుఃఖాది దోషనివృత్తిరూపమగు ఫలము ప్రత్యక్షసిద్ధమై యున్నది. కనుక, ఆత్మజ్ఞానము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అజ్ఞానమును నశింపజేయునని గ్రహింపవలయునేగాని, ఆ ఆత్మజ్ఞానము మొదటిదా చివరిదా, అవిచ్ఛిన్న సంతతిలోనిదా, కాదా ? యను ప్రశ్న అనావశ్యకము.

అజ్ఞాన నివర్తకమగు ఆత్మజ్ఞానమునే ఆత్మవిద్య, లేక బ్రహ్మవిద్య యని అంగీకరింతుము. మరణపూర్వకాలమందు అజ్ఞానము నివర్తింపనివారి జ్ఞానము పరోక్షముగా నుండును. అందుచేత అపరోక్ష సాక్షాత్కార విద్యారూపమును ధరింప లేదు. జీవించి యుండగనే, అపరోక్ష సాక్షాత్కారమును అంగీకరించి జీవన్ముక్తి ఫల శ్రుతులు "అత్ర బ్రహ్మ సమశ్నుతే" అను సద్యోముక్తి శ్రుతులు ప్రవృత్తము లైనవి.

కొందఱు బ్రహ్మాత్మజ్ఞానముచే అజ్ఞానము నశించినపుడు మిథ్యాజ్ఞాన క్షుత్పిపాస, ఆహారాన్వేషణాదులు సంభవింపవు గనుక, శరీరము నిలచి యుండుటకు వీలులేదు; జీవన్ముక్తిగాని, సద్యోముక్తిగాని శరీరము నిలిచి యుండగా సంభవము గాదు అని తలంచుచున్నారు. కాని, అది యుక్తము కాదు. ఏలయనగా, ప్రారబ్ధ కర్మాధీన దేహమునందే జ్ఞానము కలిగినది. ఆ ప్రారబ్ధ కర్మదేహమును ఇచ్చి మరణము వఱకు ఫలారంభమును ప్రారంభము చేసియున్నది. కావున, ప్రారబ్ధకర్మకు ఆత్మజ్ఞానమునకు విరోధము లేదు. ఆత్మజ్ఞానమునకు శరీరముద్వారా ప్రారబ్ధ కర్మ ఉపజీవ్యము (ఆశ్రయము) అయి యున్నది. ఈ పారబ్ధ కర్మ ఆ శరీరము నిలుచుటకు మాత్రము అవిద్యావేశమును, ఆ శరీర స్థితికి అవసరమగు ఆహారాన్వేషణ ప్రయత్నమును (విపరీత ప్రత్యయరాగాది దోషములను) మాత్రము సమర్థించును. కనుక జ్ఞానము కలిగిన తరువాత గూడ ప్రారబ్ధకర్మఫలము అనువర్తించుచున్నది. ఇది అంగీకరింపనిచో, జీవన్ముక్తి శాస్త్రముతో విరోధ మేర్పడును. ధనుస్సునుండి విడువబడిన బాణము, లక్ష్యమును భేదించిన తరువాత గూడ వేగానుసారము కొంత దూరము పయనించుటను ఇందులకు దృష్టాంతముగా చూపుచున్నారు. "భోగేన తు ఇతరే క్షపయిత్వా" అను బాదరాయణసూత్రము కూడ "ప్రారబ్ధం భోగతో నశ్యేత్" అను సిద్ధాంతమునే ప్రతిపాదించుచున్నది. కాని జీవన్ముక్తునకు దేహాది వ్యవహారము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతిభాసమాత్రము, మిథ్యాత్వనిశ్చయము ఉండును. ఈవిధముగా ప్రారబ్ధకర్మ ఫల పర్యంతము నశింపకపోయినను, ఆత్మజ్ఞానము చేత తక్కినకర్మలు (సంచిత, ఆగామి) కర్మలు నశించుచున్నవి. ఉపాదానమగు అజ్ఞానము నశించినందున, తత్కార్యమగు కర్మాశయము (అనగా అహంకారము) దగ్ధమగుచున్నది. కనుక, దేహమున్నను, అజ్ఞుడగు సంసారి జనుని వలె విపరీత ప్రత్యయదోషములకు లోను కాడు. శుక్తితత్త్వజ్ఞానము కలవానికి విపరీత రజతప్రత్యయము మరల కలుగనేరదు గదా! ఒకప్పుడు దిగ్విభాగము తెలిసినవానికి గూడ తూర్పును పడమరగా గ్రహించుట చూచుచున్నాము గదా! అనినచో, అది పురుషదోషమై యున్నది. అనిర్దోషమగు శ్రుతి సమ్యగ్ జ్ఞానముచేత మోహము నివృత్తమగును అని చెప్పుచున్నందున మనము శాస్త్రము ప్రమాణముగా గ్రహింపవలయునే గాని, త్రోసిపుచ్చరాదు.

ఈవిధముగా చెప్పుటచేత సమ్యక్జ్ఞానము కలిగినతోడనే ఉపాదానకారణమగు అజ్ఞానము నశించినందున, అజ్ఞానకార్యమగు శరీరము ఎందుకు పడిపోలేదు అను ప్రశ్న పరిహరింపబడినది. దేవతలు విద్యాఫలప్రాప్తికి విఘ్నము కలిగింపలేరు అని చెప్పునట్టి "తస్య న దేవాశ్చ న అభూత్యై ఈశతే" అను శ్రుతివలననే ఆత్మజ్ఞానోత్పత్తికి పూర్వముగాని, అదేసమయమున గాని, తరువాతగాని చేసిన కర్మలు జన్మాంతరసంచితములగు కర్మలు గాని, ఫలమునిచ్చుటకు ప్రారంభింపని కర్మ లన్నియు ఆత్మజ్ఞానమువలన నశించునని సిద్ధమగుచున్నది. "క్షీయంతే చాస్య కర్మాణి" ఇతని కర్మలు నశించుచున్నవి. "తస్య తావదేవ చిరమ్" - జ్ఞానియొక్క విదేహ ముక్తికి దేహపాతమే విలంబము, "సర్వే పాప్మానః ప్రదూయంతే" - సర్వపాపములు నశించుచున్నవి, "తం విదిత్వా న లిప్యతే కర్మణా పాపకేన"- పరమాత్మను తెలిసికొనినవాడు పాపకర్మచే స్పృశింపబడడు, "ఏవ ముహైవ ఏతే న తరతః నైనం కృతాకృతే తపతః"- ఇతనిని పాపపుణ్యములు తపింపచేయవు. పాపము చేసితి నని గాని, పుణ్యము చేయలేదని గాని అనుకొనడు. "నబిభేతి కుతశ్చన" - ఎవరికిని భయపడడు మొదలగు శ్రుతులు, "జ్ఞానాగ్నిః సర్వకర్మాణి భస్మసాత్కురుతే" మొదలగు స్మృతులును జ్ఞానముచేత ప్రారబ్ధకర్మాతిరిక్త కర్మలు నివర్తించును అని చెప్పుటవలన జీవన్ముక్తి, ప్రమాణసిద్ధమైనది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కర్మలకు అవిద్యావద్విషయత్వ ప్రదర్శనము :-

"జాయమానో హ వై త్రిభిః ఋణవా జాయతే బ్రహ్మచర్యేణ ఋషిభ్యః యజ్ఞేన దేవేభ్యః ప్రజయా పితృభ్యః" అను శ్రుతివలన దేవతలకు మనుష్యులు ఋణపడినందున బ్రహ్మవిద్యకై ప్రయత్నించువారు హవ్యకవ్యాదులను ఇచ్చుట మాని విద్యామార్గములో ప్రవర్తించుట ఇంద్రాది దేవతలకు సమ్మతము కాదుగాన, అమృతత్వ (మోక్ష) ప్రాప్తికి విఘ్నము చేయుదురు. ఉత్తమర్ణుడు (ఋణము నిచ్చిన వాడు) అధమర్ణుని (ఋణము తీసికొనినవానిని) బాధించినటుల ప్రతిబంధకము కల్పింతురు అను వాదము కూడ సరియైనది కాదు. అవిద్యావంతుడు ఋణి యగును. అతడు కర్తృభావముండుటచే వైదికకర్మలను ఆచరింపవలసిన వాడగును. ఒకవేళ వైదిక కర్మలు చేయకపోయినను రాగద్వేషాదివశుడై లౌకికకర్మలను ఆచరించు చుండును. విద్యావంతుడు అనన్యమగు సద్వస్తువును, అనగా అద్వయమగు ఆత్మ తత్త్వమును దర్శించుటవలన అహంకార కర్తృత్వాదులను కలిగియుండడు. కర్తృత్వమే లేనందున, దైవ పితృ కర్మలు చేయు ప్రసక్తి రాదు. కనుక ఋణి కాడు. అవిద్యాదశయందు "యత్ర అన్యదివ స్యాత్" అను శ్రుతి ననుసరించి అవిద్యచేత కర్తృ, కర్మ, క్రియాకారక ఫలభేదము దృష్టమగుచున్నది. అందుచేత దేవర్షులకు, పితరులకు అవిద్యావంతుడు ఋణపడుచున్నాడని ఆ శ్రుతి తాత్పర్యము. "తత్కేన కం పశ్యేత్" అను శ్రుతి కేవలాత్మవిదునకు క్రియాకారక నిషేధముచే కర్మాసంభవమును చూపుచున్నది.

ఈ ఋణిత్వము అవిద్యావంతునికే అను విషయమును అనంతర గ్రంథము స్పష్టము చేయుచున్నది.

"అథ యః అన్యాం దేవతా ముపాస్తే అన్యోఽసౌ అన్యోఽహ మస్మీతి న స వేద యథా పశు రేవం స దేవానాం యథాహ వై బహవః పశవః మనుష్యం భుంజుః ఏవం ఏకైకః పురుషః దేవాన్ భునక్తి ఏకస్మిన్నేవ పశౌ ఆదీయమానే అప్రియం భవతి కిము బహుషు తస్మాత్ ఏషాం తన్నప్రియం యదేతత్ మనుష్యా విద్యుః".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఆత్మేత్యేవోపాసేత" అను వాక్యము విద్యాసూత్రము. ఆత్మవస్తువు ఒక్కటే యథార్థము అను జ్ఞానము విద్య, తత్ఫలము మోక్షము అని పూర్వము చెప్పబడినది.

అనంతరము భేదదర్శనము, అవిద్యావిషయము, సంసార స్థితిహేతువు ప్రదర్శింపబడు చున్నది. ఎవడు అద్వయ బ్రహ్మాత్మతత్త్వమును తెలిసికొనక, తాను వేఱు, దేవత వేఱు అను భేదభావముతో తనకు ఇష్టమగు దేవతను (అగ్నీంద్రాదులను) స్తుతి, నమస్కార, గంధ, పుష్పాదిపూజ, నైవేద్య, చిత్తైకాగ్రత, ధ్యాన, ప్రదక్షిణాదులచే నుపాసించునో, ఈ దేవుడు నాకంటె వేఱైనవాడు, గొప్పవాడు, ఫలము నిచ్చువాడు, నేను ఆయనకంటె భిన్నమైన వాడను, భృత్యునివలెను, ఋణివలెను సేవ చేయవలసినవాడను అని తలంచునో, అతడు తత్త్వము తెలిసినవాడు కాడు. అనగా, అవిద్యావంతుడు. ఇంతియే కాదు, అతడు దేవతలకు పశువువలె భారవహన, క్షీరదోహనాది ఉపకారముల చేత భోగ్యమగురీతిగా సేవాధర్మముచే (అనేక ఉపకార కృత్యములచే) భోజ్య మగును, దేవతలకు కావలసిన పనులను చేసి పెట్టవలసినవాడు అయియుండును. వర్ణాశ్రమాది విభాగముతో గూడిన ధర్మములు, దేవతోపాసనలు ఈ అవిద్యావంతునకే వర్తించును. ఈ ఫలముగానే, మనుష్యత్వము మొదలుకొని, బ్రహ్మలోకాంతమగు ఉత్కర్షఫలము, స్థావరాంతమగు అపకర్షఫలము ప్రాప్త మగుచున్నవి. ఈ రెండును సంసారదశలోనివే అయియున్నవి. "అథ త్రయో వావ లోకాః" మొదలగు ఉత్తర గ్రంథముచే ఈ విషయము నిరూపింపబడుచున్నది. బ్రహ్మవిద్యాఫలము సర్వాత్మభావాపత్తి అను విషయము సంగ్రహముగా చూపబడినది. ఈ ఉపనిషత్తు అంతయు "విద్య, అవిద్య" అను విభాగముతో ఫలభేదమును ప్రదర్శించుచు వేదాంత శాస్త్రమునకు బ్రహ్మాత్మవిద్యయందు తాత్పర్యము అని నిరూపించు చున్నది. ఈ విషయమును ముందు వివరింతుము. కనుక, అవిద్యావంతుడగు పురుషుని గూర్చి విఘ్నమును కలిగించుటకుగాని, అనుగ్రహించుటకుగాని, దేవతలు సమర్థులగుచున్నారు అను విషయము ఈ శ్రుతిచేత ప్రదర్శింపబడు చున్నది. లోకమున గోవులు, అశ్వములు మొదలగు పశువులు యజమానుడగు మనుష్యునకు భోగార్థము ఎట్లు ఉపయోగపడుచున్నవో, అట్లే యీ అవిద్యావంతుడగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనుష్యుడు బహు పశువులవలె దేవతలకు, పితృాదులకు ఉపభోగమునకై ఉపయోగ పడుచున్నాడు.

అవిద్వాంసునియందే దేవతల నిగ్రహానుగ్రహ సామర్థ్యము :-

ఈ యింద్రాదులు నాకంటె భిన్నులు—ఎక్కువ శక్తిసామర్థ్యములు కలవారు, ప్రభువులు. నేను భృత్యునివలె స్తుతి, నమస్కార, పూజాదులచే వీరిని ఆరాధించి, వారు ఇచ్చునట్టి అభ్యుదయఫలమును, నిశ్శ్రేయసఫలమును పొందగలను అని అవిద్యావంతుడగు పురుషుడు తలంచుచుండును. లోకమున బహు పశువులు గల యజమానికి ఒక పశువు వ్యాఘ్ర, వృకాదులచే అపహరింపబడినను, చాల కష్టముగా తోచును. ఇటుల కాగా, బహుపశుస్థానీయుడగు మనుష్యుడు బ్రహ్మవిద్యచే పశుభావమునుండి దూరమగుట దేవతలకు అప్రియముగా నుండుననుటలో ఆశ్చర్య మేమున్నది ! అను గీతలయందు పూజ్యుడగు వ్యాసమహర్షి "క్రియాపద్ధిర్హి కౌంతేయ దేవలోకః సమావృతః నచైతదిష్టం దేవానాం మర్త్యైరుపరివర్తనమ్" అన్జనా! దేవలోకము కర్మనిష్ఠులచే నిండియుండును. మనుష్యులు బ్రహ్మవిద్యచే దేవతల నధిగమించుటనే (ఉత్కర్షను) వారు సహింపరు అని భావము. ఇందువలన దేవతలు హవ్యకవ్యాదులచే ఉపభోగ్యులగు మానవులు తమను మించకుండుటకై బ్రహ్మవిజ్ఞానమునకు విఘ్నమాచరింపతలంతురు.

"ఏకస్మిన్నేవ పశౌ ఆదీయమానే" అనుచోట ఏవకారమునందు కాకుస్వరము గలదు. "కాకుః స్త్రియాం వికారో యః శోకభీత్యాదిభిః ధ్వనేః" అను అమర నిఘంటువు వలన భయాదినిమిత్తముగ కలుగు ధ్వనివికారమునకు "కాకుః" అని పేరు. దీనివలన వచ్చు విశేషార్థ మేమన, బ్రహ్మవిద్యను అభిలషించు వ్యక్తి దేవతలు అనుకూలముగా నుండునట్లు ఆరాధించినచో, సద్బుద్ధిని, భక్తిశ్రద్ధలను అనుగ్రహింతురు. వారికి ప్రతికూలముగా వర్తించినవారిని విఘ్నములచే బాధింతురు. కనుక, ముముక్షుజనులు దేవారాధనపరులై భక్తిశ్రద్ధలతో బ్రహ్మవిద్యను ఏమరుపాటు లేక, సంపాదించుకొనవలయును. ఈ విషయమును "దేవాప్రియవాక్యము" కాకుస్వరముచే సూచించుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రా. బ్రహ్మవా ఇద మగ్ర ఆసీ దేకమేవ తదేకగ్ం సన్నవ్యభవత్ తచ్ఛ్రేయోరూప మత్యసృజత క్షత్రం యాన్యేతాని దేవత్రా క్షత్రాణీన్ద్రో వరుణః సోమో రుద్రః పర్జన్యో యమో మృత్యు రీశాన ఇతి తస్మాత్క్షత్రాత్పరం నాస్తి తస్మాద్బ్రాహ్మణః క్షత్రియ మధస్తా దుపాస్తే రాజసూయే క్షత్ర ఏవ తద్యశో దధాతి సైషా క్షత్రస్య యోని ర్యద్బ్రహ్మ తస్మా ద్యద్యపి రాజా పరమతాం గచ్ఛతి బ్రహ్మైవా న్తత ఉపనిశ్రయతి స్వాం యోనిం య ఉ ఏనగ్ం హిన స్తి స్వాగ్ం స యోని మృచ్ఛతి స పాపీయాన్ భవతి యథా శ్రేయాగ్ంసగ్ం హిగ్ంసిత్వా. ౧౧

స నైవ వ్యభవత్ స విశ మసృజత యాన్యేతాని దేవజాతాని గణశ ఆఖ్యాయంతే వసవో రుద్రా ఆదిత్యా విశ్వేదేవా మరుత ఇతి. ౧౨

స నైవ వ్యభవత్ స శౌద్రం వర్ణ మసృజత పూషణ మియం వై పూషేయగ్ం హీదగ్ం సర్వం పుష్యతి యదిదం కించ. ౧౩

స నైవ వ్యభవ త్తచ్ఛ్రేయోరూప మత్యసృజత ధర్మం తదేతత్క్షత్రస్య క్షత్రం యద్ధర్మ స్తస్మాద్ధర్మాత్పరం నాస్త్యథో అబలీయాన్ బలీయాగ్ంస మాశగ్ంసతే ధర్మేణ యథా రాజ్ఞైవం యో వై స ధర్మ స్సత్యం వై త త్తస్మాత్సత్యం వద న్త మాహు ర్ధర్మం వదతీతి ధర్మంవా వద న్తగ్ం సత్యం వదతీత్యేతద్ధ్యేవైత దుభయం భవతి. ౧౪

తదేతద్బ్రహ్మ క్షత్రం విట్ఛూద్ర స్తదగ్నినైవ దేవేషు బ్రహ్మా భవ ద్బ్రాహ్మణో మనుష్యేషు క్షత్రియేణ క్షత్రియో వై శ్యేన వైశ్యః శూద్రేణ శూద్ర స్తస్మాదగ్నావేవ దేవేషు లోక మిచ్ఛన్తే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రాహ్మణో మనుష్యేష్వేతాభ్యాగ్ం హి రూపాభ్యాం బ్రహ్మాభవత్
అథ యో హ వా అస్మాల్లోకాత్స్వం లోక మదృష్ట్వా ప్రైతి
స ఏన మవిదితో న భునక్తి యథా వేదో వాఽననూక్తోఽన్యద్వా
కర్మాకృతం యది హ వా అప్యనేవంవి న్మహత్పుణ్యం కర్మ
కరోతి తద్ధాస్యాన్తతః క్షీయత ఏవాత్మాన మేవ లోక ముపాసీత
స య ఆత్మానమేవ లోక ముపాస్తే న హాస్య కర్మ క్షీయతే
అస్మాద్ధ్యేవాత్మనో యద్యత్కామయతే తత్తత్సృజతే. ౧౫

శం. భా. సూత్రిత శ్శాస్త్రార్థః. "ఆత్మేత్యేవోపాసీతేతి. తస్యచ వ్యాచిఖ్యాసితస్య సార్థవాదేన "తదాహు ర్యద్బ్రహ్మవిద్యయే" త్యాదినా సమ్బన్ధ ప్రయోజనే అభిహితే. అవిద్యాయాశ్చ సంసారాధికారత్వముక్తం "అథ యోఽన్యాం దేవతా ముపాస్త" ఇత్యాదినా. తత్రావిద్వాన్ ఋణీ పశువ ద్దేవాదికర్మ కర్తవ్యతయా పరతంత్ర ఇత్యుక్తమ్. కింపున ర్దేవాదికర్మ కర్తవ్యత్వే నిమిత్తమ్. వర్ణా ఆశ్రమాశ్చ. తత్ర కే వర్ణా ఇత్యత ఇదమారభ్యతే - యన్నిమిత్తసమ్బన్ధేషు కర్మ స్వయం పరతంత్ర ఏవాధికృత స్సంసారీ త్యేతస్యైవార్థస్య ప్రదర్శనాయ. అగ్నిసర్గానంతర మిన్ద్రాదిసర్గో నోక్తః - అగ్నేస్తు సర్గః ప్రజాపతేః సృష్టిపరిపూరణాయ ప్రదర్శితః. అయం చేన్ద్రాదిసర్గ స్తత్రైవ ద్రష్టవ్యః - తచ్ఛేషత్వాత్. ఇహతు స ఏవాభిధీయతేఽ విమషః కర్మాధికార హేతుప్రదర్శనాయ.

బ్రహ్మవా ఇదమగ్ర ఆసీత్. యదగ్నిం సృష్ట్వా అగ్నిరూపాపన్నం బ్రహ్మ - బ్రాహ్మణజాత్యభిమానా ద్బ్రహ్మేత్యభిధీయతే. వై - ఇదం - క్షత్రాదిజాతం బ్రహ్మైవ - అభిన్న మాసీత్. ఏక మేవ - నాసీత్ క్షత్రాదిభేదః. తత్ - బ్రహ్మైకం - క్షత్రాదిపరిపాలయిత్రాదిశూన్యం సన్నవ్యభవత్ - న విభూతవత్. కర్మణే నాలమాసీ దిత్యర్థః. తత స్తత్ - బ్రహ్మ బ్రాహ్మణోఽస్మి మమేత్థం కర్తవ్యమితి బ్రాహ్మణజాతినిర్వర్త్య కర్మచికీర్షయాఽఽత్మనః కర్మకర్తృత్వవిభూత్యై శ్రేయో రూపం - ప్రశస్తరూప మత్యసృజత - అతిశయేనాసృజత - సృష్టవాన్ తత్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కింపున స్తత్ - యత్సృష్టమ్. క్షత్రం - క్షత్రియజాతిః. తద్వ్యక్తిభేదేన ప్రదర్శ యతి - యాన్యేతాని-ప్రసిద్ధాని లోకే దేవత్రా - దేవేషు. క్షత్రాణీతి-జాత్యాఖ్యాయాం పక్షే బహువచన స్మరణా ద్వ్యక్తిబహుత్వాద్వా భేదోపచారేణ బహువచనమ్.

కాని పున స్తానీతి. ఆహ - తత్రాభిషిక్తా ఏవ విశేషతో నిర్దిశ్యన్తే- ఇన్ద్రః- దేవానాం రాజా. వరుణః - యాదసామ్. సోమః - బ్రాహ్మణానామ్. రుద్రః - పశూనామ్. పర్జన్యః - విద్యుదాదీనామ్. యమః - పితౄణామ్. మృత్యుః - రోగా దీనామ్. ఈశానః - భాసామ్ ఇత్యేవమాదీని దేవేషు క్షత్రాణి. తదన్విన్ద్రాది క్షత్ర దేవతాధిష్ఠితాని మనుష్యక్షత్రాణి సోమ సూర్య వంశ్యాని పురూరవః ప్రభృతీని సృష్టా న్యేవ ద్రష్టవ్యాని - తదర్థ ఏవ హి దేవక్షత్ర సర్గః ప్రస్తుతః. యస్మాద్బ్రహ్మణాఽ తిశయేన సృష్టం క్షత్రం - తస్మాత్ క్షత్రాత్పరం నాస్తి - బ్రాహ్మణజాతేరపి నియన్తృ. తస్మాద్బ్రాహ్మణః - కారణభూతః క్షత్రియస్య క్షత్రియ మధస్తాద్వ్యవస్థిత స్సన్నుపరిస్థిత ముపాస్తే. క్వ. రాజసూయే. క్షత్ర ఏవ తత్ - ఆత్మీయం యశః - ఖ్యాతిరూపం బ్రహ్మేతి దధాతి - స్థాపయతి. రాజసూయాభిషిక్తేనాసన్ద్యాం స్థితేన రాజ్ఞా ఆమన్త్రితో బ్రహ్మన్నితి ఋత్విక్ పున స్తం ప్రత్యాహ త్వం రాజన్, బ్రహ్మా సీతి - తదేత దభిధీయతే క్షత్ర ఏవ తద్యశో దధాతీతి. సైషా - ప్రకృతా క్షత్రస్య యోనిరేవ - యద్బ్రహ్మ. తస్మాద్యద్యపి రాజా పరమతాం - రాజసూయాభిషేక గుణం గచ్ఛతి - ఆప్నోతి. బ్రహ్మైవ - బ్రాహ్మణజాతిమేవా న్తతః - అన్తే. కర్మ పరిసమాప్తా వుపనిశ్రయతి స్వాం యోనిం - పురోహితం నిధత్త ఇత్యర్థః. యస్తు పున ర్బలాభిమానా త్స్వాం యోనిం - బ్రాహ్మణజాతిం బ్రాహ్మణమ్. య ఉ ఏవం హిన స్తి న్యగ్భావేన పశ్యతి. స్వాం - ఆత్మీయామేవ స యోని మృచ్ఛతి - స్వం ప్రసవం విచ్ఛినత్తి - వినాశయతి. స ఏతత్కృత్వా పాపీయాన్ - పాపతరో భవతి. పూర్వమపి క్షత్రియః పాప ఏవ - క్రూరత్వాత్. ఆత్మప్రసవహింసయా సుతరామ్. యథా లోకే శ్రేయాంసం - ప్రశ స్తతరం హింసిత్వా - పరిభూయ పాపతరో భవతి- తద్వత్. ౧౧

క్షత్రే సృష్టేఽపి స నైవ వ్యభవత్ - కర్మణే బ్రహ్మ తథా న వ్యభవత్. విత్తోపార్జయితు రభావాత్. స విశ మసృజత కర్మసాధన విత్తోపార్జనాయ కఃపున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రసౌ విట్. యాన్యేతాని దేవజాతాని - స్వార్థే నిష్ఠా. య ఏతే దేవజాతిభేదా ఇత్యర్థః. గణశః - గణం గణ మాఖ్యాయన్తే - కథ్యన్తే. గణప్రాయా హి విశః. ప్రాయేణ సంహతా హి విత్తోపార్జనే సమర్థాః - నైకైకశః. వసవోఽష్టసఙ్ఖ్యో గణః. తథైకాదశ రుద్రాః. ద్వాదశాదిత్యాః. విశ్వేదేవా స్త్రయోదశ విశ్వాయా అపత్యాని - సర్వే వా దేవాః. మరుత స్సప్త సప్త గణాః. ౧౨

స పరిచారకాభావా త్పునరశక్త నైప వ్యభవత్. స శౌద్రం వర్ణ మసృజత - శూద్ర ఏప శౌద్రః. స్వార్థే వృద్ధిః. కః పున రసౌ శూద్రో వర్ణః - య స్సృష్టః. పూషణం - పుష్యతీతి పూషా. కః పునరసౌ పూషేతి. విశేషత స్తం నిర్దిశతి - ఇయం - పృథివీ పూషా. స్వయమేవ నిర్వచనమాహ - ఇయంహీదం సర్వం పుష్యతి - పుష్ణాతి యదిదం కించ. ౧౩

స చతురః సృష్ట్వాఽపి వర్ణా న్నైప వ్యభవత్ - ఉగ్రత్వాత్క్షత్ర స్యానియతా శఙ్కయా. తచ్ఛ్రేయోరూప మత్యసృజత. కిం తత్. ధర్మమ్. తదేతత్ - శ్రేయో రూపం సృష్టం క్షత్రస్య క్షత్రం - క్షత్రస్యాపి నియన్తృ. ఉగ్రాదప్యుగ్రమ్. యద్ధర్మః- యో ధర్మః. తస్మాత్ - క్షత్రస్యాపి నియన్తృత్వా ద్ధర్మాత్పరం నాస్తి - తేన హి నియమ్యన్తే సర్వే. తత్కథ మితి. ఉచ్యతే - అథో - అప్యబలీయాన్ - దుర్బల తరో బలీయాంసం - ఆత్మనో బలవత్తర మప్యాశంసతే - కామయతే జేతుం ధర్మేణ బలేన. యథా లోకే రాజ్ఞా సర్వబలవత్తమేనాపి కుటుమ్బికః - ఏవమ్. తస్మాత్ సిద్ధం ధర్మస్య సర్వబలవత్తరత్వా త్సర్వనియన్తృత్వమ్. యో పై స ధర్మః- వ్యవహారలక్షణో లౌకికై ర్వ్యవహ్రియమాణః. సత్యం పై తత్ - సత్య మితి యథా శాస్త్రార్థతా. స ఏవానుష్ఠీయమానో ధర్మనామా భవతి. శాస్త్రార్థత్వేన జ్ఞాయమానస్తు సత్యం భవతి. యస్మాదేవం - తస్మాత్సత్యం - యథాశాస్త్రం వద న్తం వ్యవహార కాల ఆహుః సమీపస్థా ఉభయవివేకజ్ఞాః ధర్మం వదతీతి- ప్రసిద్ధం లౌకికం న్యాయం వదతీతి. తథా విపర్యయేణ ధర్మం వా - లౌకికం వ్యవహారం వద న్త మాహుః

A1-28)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సత్యం వదతి - శాస్త్రాదనపేతం వదతీతి. ఏతత్ - యదుక్త ముభయం - జ్ఞాయమాన మనుష్ఠీయమానం చ. తద్ధర్మ ఏవ భవతి. తస్మాత్ స ధర్మో జ్ఞానానుష్ఠాన లక్షణః శాస్త్రజ్ఞా నితరాంశ్చ సర్వానేవ నియమయతి. తస్మాత్ స క్షత్రస్యాపి క్షత్రమ్. అత స్తదభిమానోఽవిద్వాం స్తద్విశేషానుష్ఠానాయ బ్రహ్మక్షత్ర విట్ఛూద్ర నిమిత్తవిశేష మభిమన్యతే. తానిచ నిసర్గత ఏవ కర్మాధికారనిమిత్తాని. ౧౪

తదేతత్ - చాతుర్వర్ణ్యం సృష్టం బ్రహ్మక్షత్రం విట్ఛూద్ర ఇత్యుత్తరార్థ ఉపసంహారః. యత్తత్స్రష్టృ బ్రహ్మ - తదగ్నినైవ - నాన్యేన రూపేణ దేవేషు బ్రహ్మ - బ్రాహ్మణజాతి రభవత్. బ్రాహ్మణః - బ్రాహ్మణస్వరూపేణ మనుష్యేషు బ్రహ్మాభవత్. ఇతరేషు వర్ణేషు వికారాన్తరం ప్రాప్య క్షత్రియేణ క్షత్రియోఽభవదిన్ద్రాదిదేవతాధిష్ఠితః. వైశ్యేన వైశ్యః. శూద్రేణ శూద్రః యస్మాత్ క్షత్రాదిషు వికారాపన్న మగ్నౌ బ్రాహ్మణ ఏవ చావికృతం స్రష్టృ బ్రహ్మ. తస్మాదగ్నావేవ దేవేషు - దేవానాం మధ్యే లోకం - కర్మఫల మిచ్ఛన్త్యగ్నిసమ్బద్ధం కర్మ కృత్వేత్యర్థః. తదర్థమేవ హి తద్బ్రహ్మ కర్మాధికరణత్వేనాగ్నిరూపేణ వ్యవస్థితం - తస్మా త్తస్మిన్నగ్నౌ కర్మ కృత్వా తత్ఫలం ప్రార్థయన్త ఇత్యేతదుపపన్నమ్.

బ్రాహ్మణే మనుష్యేషు మనుష్యాణాం మధ్యే కర్మఫలేచ్ఛాయాం నాగ్న్యాది నిమిత్త క్రియాపేక్షా. కిం తర్హి. జాతిమాత్రస్వరూప ప్రతిలమ్భేనైవ పురుషార్థసిద్ధిః. యత్రతు దేవాధీనా పురుషార్థసిద్ధిః - తత్రైవాగ్న్యాదిసమ్బద్ధ క్రియాపేక్షా - స్మృతేశ్చ "జప్యేనైవ తు సంసిద్ధ్యే ద్బ్రాహ్మణో నాత్ర సంశయః, కుర్యా దన్య న్నవా కుర్యాన్మైత్రో బ్రాహ్మణ ఉచ్యతే" ఇతి. పారివ్రాజ్యదర్శనాచ్చ. తస్మాద్బ్రాహ్మణత్వ ఏవ మనుష్యేషు లోకం - కర్మఫల మిచ్ఛన్తి - యస్మాదేతాభ్యాం హి బ్రాహ్మణాగ్ని రూపాభ్యాం కర్మకర్త్రధికరణరూపాభ్యాం యత్స్రష్టృ బ్రహ్మ సాక్షాదభవత్.

అత్ర తు పరమాత్మలోక మగ్నౌ బ్రాహ్మణే చేచ్ఛన్తీతి కేచిత్. తదసత్ - అవిద్యాధికారే కర్మాధికారార్థం వర్ణవిభాగస్య ప్రస్తుతత్వాత్. పరేణచ విశేషణాత్. యదిహ్యత్ర లోకశబ్దేన పర ఏవాత్మోచ్యేత - పరేణ విశేషమనర్థకం స్యాత్స్వం లోక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మదృష్ట్వేతి. స్వలోకవ్యతిరిక్తశ్చే దగ్న్యధీనతయా ప్రార్థ్యమానః ప్రకృతో లోకః- తత స్స్వమితి యుక్తం విశేషణమ్. ప్రకృత పరలోకనివృత్త్యర్థత్వా త్స్వత్వేన చావ్యభిచారా త్పరమాత్మలోకస్య. అవిద్యాకృతానాం చ స్వత్వవ్యభిచారాత్. బ్రవీతి చ కర్మకృతానాం వ్యభిచారం క్షీయత ఏవేతి.

బ్రహ్మణా సృష్టా వర్ణాః కర్మార్థం, తచ్చ కర్మ - ధర్మాఖ్యం సర్వానేవ కర్త వ్యతయా నియన్తృపురుషార్థసాధనంచ. తస్మా త్తేనైవచే త్కర్మణా స్వో లోకః - పరమాత్మాఖ్యో ఽ విదితోఽపి ప్రాప్యతే - కిం తస్యైవ పదనీయత్వేన క్రియత ఇత్యత ఆహ - అథేతి పూర్వపక్ష వినివృత్త్యర్థః. యః కశ్చిత్ హ వై అస్మాత్ - సాంసారికా త్పిణ్డగ్రహణలక్షణా దవిద్యాకామకర్మహేతుకా దగ్న్యధీనకర్మాభిమాని తయా వా బ్రాహ్మణజాతిమాత్ర కర్మాభిమానితయా వా అగన్తుకా దస్వరూపభూతా ల్లోకా త్స్వం లోకం - ఆత్మాఖ్యం ఆత్మత్వేనావ్యభిచారిత్వాత్. అదృష్ట్వాఽహం బ్రహ్మాస్మీతి ప్రైతి - మ్రియతే. సః యద్యపి స్వో లోకః-అవిద్యయా వ్యవహితోఽస్వ ఇవాజ్ఞాత ఏనం సఙ్ఖ్యాపూరణ ఇవ లౌకిక ఆత్మా న భునక్తి - న పాలయతి శోక మోహ భయాది దోషాపనయేన.

యథాచ లోకే వేదోఽనుక్తః - అనధీతః కర్మాద్యవబోధకత్వేన న భున క్త్యన్యద్వా-లౌకికం కృష్యాది కర్మాకృతం-స్వాత్మనానభివ్యఞ్జిత మాత్మీయఫలప్రదా నేన న భునక్తి, - ఏవ మాత్మా స్వో లోకః స్వేనైవ నిత్యాత్మస్వరూపేణానభి వ్యఞ్జితోఽవిద్యాదిప్రహాణేన న భునక్త్యేవ.

నను కిం స్వలోకదర్శననిమిత్త పరిపాలనేన - కర్మణః ఫలప్రాప్తిధ్రౌవ్యా ద్దిష్టఫలనిమిత్తస్య చ కర్మణో బాహుళ్యా త్తన్నిమిత్తం పాలన మక్షయం భవిష్యతి. తన్న - కృతస్య క్షయవత్త్వా దిత్యేతదాహ - యదిహ వై - సంసారేఽద్భుతవ త్కశ్చిన్మహాత్మాఽప్యనేవంవిత్ - స్వం లోకం యథోక్తేన విధినాఽవిద్వాన్మహత్ - బహ్వాశ్వమేధాది పుణ్యం కర్మేష్టఫలమేవ నైరన్తర్యేణ కరో త్యనేనైవాన న్త్యం మమ భవిష్యతీతి.తత్-కర్మ హ అస్య-అవిద్యావతోఽవిద్యాజనిత కామహేతుత్వా త్స్వప్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దర్శన విభ్రమోద్భూత విభూతివదన్తతః - అన్తే ఫలోపభోగస్య క్షీయత ఏవ. తత్కారణయో రవిద్యాకామయో శ్చలత్వా త్తత్కృతక్షయ ధ్రౌవ్యోపపత్తిః తస్మాన్న పుణ్యకర్మఫలపాలనానన్త్యాశాఽస్త్యేవ.

అత ఆత్మానమేవ - స్వం లోకమ్. ఆత్మానమితి స్వలోక మిత్యస్మిన్నర్థే. స్వం లోకమితి ప్రకృతత్వా దిహ చ స్వశబ్దస్యాప్రయోగాత్, ఉపాసీత. స య ఆత్మానమేవ లోకముపాస్తే - తస్య కిమితి. ఉచ్యతే - నహాస్య కర్మ క్షీయతే కర్మాభావాదేవేతి నిత్యానువాదః. యథాఽవిదుషః కర్మక్షయలక్షణం సంసారదుఃఖం సన్తతమేవ - న తథా తదస్య విద్యత ఇత్యర్థః. "మిథిలాయాం ప్రదీప్తాయాం న మే దహ్యతి కించ"నేతి యద్వత్.

స్వాత్మలోకోపాసకస్య విదుషో విద్యాసంయోగా త్కర్మైవ న క్షీయత ఇత్యపరే వర్ణయన్తి. లోకశబ్దార్థం చ కర్మసమవాయినం ద్విధా పరికల్పయన్తి కిల - ఏకో వ్యాకృతావస్థః కర్మాశ్రయో లోకో హిరణ్యగర్భాఖ్యః. తం కర్మసమవాయినం లోకం వ్యాకృతం పరిచ్ఛిన్నం య ఉపాస్తే - తస్య కిల పరిచ్ఛిన్నకర్మాత్మదర్శినః కర్మ క్షీయతే. తమేవ కర్మసమవాయినం లోక మవ్యాకృతావస్థం కారణరూప మాపాద్య యస్తూపాస్తే - తస్యాపరిచ్ఛిన్న కర్మాత్మదర్శిత్వా త్తస్య చ కర్మ న క్షీయత ఇతి.

భవతీయం శోభనా కల్పనా - నతు శ్రౌతీ. స్వలోకశబ్దేన ప్రకృతస్య పరమాత్మనోఽభిహితత్వాత్. స్వం లోకమితి ప్రస్తుత్య స్వశబ్దం విహాయాత్మశబ్దప్రక్షేపేణ పునస్తస్యైవ ప్రతి నిర్దేశా దాత్మానమేవ లోక ముపాసీతేతి - తత్ర కర్మసమవాయి లోకకల్పనాయా అనవసర ఏవ.

పరేణచ కేవలవిద్యావిషయేణ విశేషణాత్ "యేషాం నోఽయ మాత్మాఽయం లోక"ఇతి. పుత్రకర్మాపరవిద్యాకృతేభ్యో హి లోకేభ్యో విశినష్టి అయ మాత్మా నో లోకఇతి. నహాస్య కేనచ న కర్మణా లోకో మీయతే ఏషోఽస్య పరమలోక ఇతి చ. తై స్సవిశేషణై రస్యైకవాక్యతా యుక్తా - ఇహాపి స్వం లోకమితి విశేషణ దర్శనాత్. అస్మాత్కామయత ఇత్యయుక్తమితి చేత్. ఇహ స్వో లోకః పరమాత్మా-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తదుపాసనా త్సఏవ భవతీతి స్థితే యద్యత్కామయతే తత్తదస్మాదాత్మనః సృజత ఇతి తదాత్మప్రాప్తివ్యతిరేకేణ ఫలవచన మయుక్తమితి చేన్న - స్వలోకోపాసన స్తుతిపరత్వాత్. స్వస్మాదేవ లోకా త్సర్వమిష్టం సమ్పద్యత ఇత్యర్థః. నాన్య దతః ప్రార్థనీయం - ఆప్తకామత్వాత్. "ఆత్మతః ప్రాణ ఆత్మత ఆశా" ఇత్యాది శ్రుత్యన్తరేణ యథా. సర్వాత్మభావప్రదర్శనార్థో వా-పూర్వవత్. యదిహి పర ఏవాత్మా సంపద్యతే - తదా యుక్తోఽస్మాద్ధ్యేవాత్మన ఇత్యాత్మశబ్దప్రయోగః స్వస్మాదేవ ప్రకృతాత్మనో లోకా దిత్యేవమర్థః. అన్యథాఽవ్యాకృతావస్థాత్ కర్మణో లోకాదితి సవిశేషణ మవక్ష్యత్ ప్రకృత పరమాత్మలోకవ్యావృత్తయే వ్యాకృతావస్థావ్యావృత్తయే చ. నహ్యస్మిన్ ప్రకృతే విశేషితేఽశ్రుతా న్తరాలావస్థా ప్రతిపత్తుం శక్యతే. ౧౫

"బ్రహ్మవా ఇదమగ్ర ఆసీత్ ఏకమేవ తత్ ఏకగ్ం సత్ న వ్యభవత్ తత్ శ్రేయోరూపం అత్యసృజత క్షత్రం యాన్యేతాని దేవ త్రా క్షత్రాణి ఇంద్రః వరుణః, సోమో రుద్రః పర్జన్యో యమః మృత్యు రీశానః ఇతి తస్మాత్ క్షత్రాత్ పరం నాస్తి".

భా. ప్ర. "ఆత్మేత్యేవోపాసీత" అను వాక్యముచే శాస్త్రార్థము సూత్రితము. శాస్త్రార్థ మనగా బ్రహ్మవిద్యయే. "తత్ యో యో దేవానాం" మొదలుకొని "తదాహుః బ్రహ్మ విద్యయా" అను అర్థవాదముచేత శాస్త్రమునకు సంబంధప్రయోజనములు చెప్పబడినవి. జ్ఞానము సాధనము, సర్వాత్మభావము సాధ్యము (ఫలము). కనుక, సాధ్య సాధనభావసంబంధము జ్ఞానఫలములకు చెప్పబడినది. "అథ యః అన్యాం దేవతా ముపాస్తే" మొదలగు గ్రంథముచే వైరాగ్యము ఉదయింపనంతదనుక మనుజుడు అవిద్వజ్జనుడైనంతున, దేవ, ఋషి, పితృ ఋణములను తీర్చుటకై వైదికకర్మలను, భిన్నదేవతోపాసనలను చేయుచు పరతంత్రుడు అగును అని చెప్పబడినది.

బ్రాహ్మణాది వర్ణసృష్టి :

కర్మాచరణమునకు నిమిత్తములు, బ్రాహ్మణాదివర్ణములు, బ్రహ్మచర్యాది ఆశ్రమములు అయి యున్నవి. ముందు వర్ణధర్మములను చెప్పుటకు శ్రుతి ఉపక్రమించుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇదివరకు అగ్నిసృష్టి చెప్పబడినది. ఇంద్రాదిసృష్టి యిచట చెప్పబడుచున్నది. ఈ సృష్టివర్ణనము కర్మాధికారప్రదర్శనమునకై యున్నది.

"బ్రహ్మవా ఇదమగ్ర ఆసీత్" - క్షత్రాది సృష్టికి పూర్వము బ్రహ్మ యొకడె యుండెను. అనగా అగ్నిసృష్టి జరిగినందున అగ్నిరూపమును పొందిన బ్రహ్మగానే (బ్రాహ్మణజాతియే) క్షత్రియజాతిరూపముతో ప్రకటముగాక బ్రహ్మరూపముగనే యుండెను. క్షత్రజాతి యుద్భవించలేదు అని భావము.

"తత్ ఏకగ్ంసత్ న వ్యభవత్"-

ఆ బ్రహ్మ యొక్కడే క్షత్రియులు - పరిపాలకులు లేకపోవుటచే చక్కగా వైదికకర్మ నాచరించుటకు సమర్థుడు కాకపోయెను.

"తత్ శ్రేయోరూపం అత్యసృజత క్షత్రం -

అప్పుడు నేను బ్రాహ్మణుడను, బ్రాహ్మణజాతిధర్మములను నేను అనుష్ఠింపవలయును. ఈ ధర్మానుష్ఠానమునకై శ్రేయోరూపమగు పరిపాలకమైన క్షత్రవర్ణము ఆవశ్యకము అని తలంచి, ఆ బ్రహ్మ, క్షత్రియజాతిని సృజించెను. మనుష్యులలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణము లున్నట్లు, దేవతలలోగూడ నాలుగు వర్ణములవారు ఉన్నారు. అగ్ని బ్రాహ్మణుడు. ఇంద్రుడు, వరుణుడు సోముడు, రుద్రుడు, పర్జన్యుడు, యముడు, మృత్యువు, ఈశానుడు -ఈదేవతలు క్షత్రియులు. ఇంద్రుడు దేవతలకు రాజు, వరుణుడు జలాధిపతి, సోముడు (చంద్రుడు) బ్రాహ్మణులకు అధిపతి. ఇట్లే పశుపులకు రుద్రుడు, విద్యుత్తులకు (గ్రహ, నక్షత్రములకు) పర్జన్యుడు, పితరులకు యముడు, రోగములకు మృత్యువు, కాంతులకు ఈశానుడు అధిపతులు. వీరు దేవతలలో క్షత్రియులు.మనుష్యులలో క్షత్రియులు సూర్య, చంద్ర వంశపురాజులు, పురూరవుడు మొదలగువారు.మనుష్యక్షత్రియులు కూడ దేవక్షత్రియులచే అధిష్ఠింపబడియుందురు. ఈ విధముగా బ్రహ్మచేత క్షత్రజాతి సృజింపబడినందున క్షత్రియజాతి ఉత్కృష్టమైనది. దానికంటె శ్రేష్ఠమైనది మరియొకటి లేదు. ఇది బ్రాహ్మణజాతిని గూడ శాసించునట్టిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తస్మాత్ బ్రాహ్మణః క్షత్రియ మధస్తాత్ ఉపాస్తే రాజసూయే క్షత్రఏవ తద్యశో దధాతి సైషా క్షత్రస్యయోనిః యద్బ్రహ్మ తస్మాత్ యద్యపి రాజా పరమతాం గచ్ఛతి బ్రహ్మైవ అంతతః ఉపనిశ్రయతి స్వాం యోనిమ్".

అందువలన బ్రాహ్మణుడు క్షత్రియుడు రాజసూయయాగము చేయునపుడు రాజు పల్లకి (ఉన్నతాసనము) నందుండి "బ్రహ్మన్" అని పిలువగా బ్రాహ్మణుడు క్రింద ఉండియే ఆ క్షత్రియుని ఉపాసించుచున్నాడు. ఆ యశస్సును "త్వం బ్రహ్మ అసి" అని క్షత్రియునకు చేకూర్చుచున్నాడు. ఈ బ్రాహ్మణజాతి, క్షత్రియజాతి ఉద్భవమునకు కారణమైనది. రాజసూయ యాగమున రాజు అభిషేకముచే శ్రేష్ఠత్వమును పొందినను చివరకు బ్రాహ్మణునే ఆశ్రయించుచున్నాడు.

"య ఉ ఏనగ్ం హినస్తి స్వాం స యోనిం ఋచ్ఛతి స పాపీయాన్ భవతి యథా శ్రేయాంసం హిత్వా"

ఏ క్షత్రియుడైతే, బలము కలదు గదా అని బ్రాహ్మణజాతిని తిరస్కార భావముతో చూచునో (హింసించునో), ఆ క్షత్రియుడు తన జాతికే (వంశమునకు) అనర్థమును కలిగించుకొనుచున్నాడు. సద్గుణములు కలవారిని హింసించినటుల మిక్కిలి పాపాత్మ డగుచున్నాడు. క్షత్రియధర్మమైన క్రౌర్యమునకుతోడు మఱింత పాపము చేకూరుచున్నది.

"స నైవ వ్యభవత్ సవిశమ్ఽసృజత యాని ఏతాని దేవజాతాని గణశః ఆఖ్యాయంతే వసవో రుద్రా ఆదిత్యా విశ్వేదేవా మరుత ఇతి"

ఆ బ్రహ్మ కర్మానుష్ఠానమునకు బ్రాహ్మణుని, నియామకునిగా చేసి క్షత్రియుని సృజించినను తలంచిన పనిని నెరవేర్చుటకు సమర్థుడు కాకపోయెను. అప్పుడు వైశ్య జాతిని సృజించెను. కర్మసాధనమైన విత్తమును ఆర్జించుటకొఱకు వైశ్యజాతి ఆవశ్యక మాయెను. దేవతలలో గణములుగా నుండువారు వైశ్యులు. అష్ట వసువులు ఏకాదశ రుద్రులు, ద్వాదశ ఆదిత్యులు, అనంత విశ్వేదేవులు, సప్త మరుత్తులు-వీరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గణదేవతలు; సంఘీభావముతో నుందురు. సంఘీభావము కలవారే సాధారణముగా ధనమును ఆర్జింపకలుగుచున్నారు.

"స నైవ వ్యభవత్. స శౌద్రం వర్ణం అసృజత పూషణం యం వై పూషా ఇయం హి ఇదగ్ం సర్వం పుష్యతి యదిదం కించ"

అయినను, పరిచారకులు లేనందున, సృష్టివ్యవహారము సరిగా జరుగలేదు. అపుడు బ్రహ్మ, "పూష" యను శూద్రవర్ణమును సృజించెను. ఈ పృథివియే యిచట పూషదేవత; సూర్యుడు కాదు. పృథివివలననే జీవరాశి ఆహారాదులద్వారా పోషింపబడుచున్నది. పరిచర్యకొఱకు పృథివి దేవతగా గల శూద్రవర్ణము సృజింపబడినది.

ధర్మోత్పత్తి - తత్స్వరూప వర్ణనము :-

"స నైవ వ్యభవత్ తత్ శ్రేయోరూపం అత్యసృజత ధర్మం తదేతత్ క్షత్రస్య క్షత్రం యద్ధర్మః తస్మాత్ ధర్మాత్ పరం నాస్తి అథో అబలీయాన్ బలీయాంసం ఆశంసతే ధర్మేణ యథా రాజ్ఞా".

బ్రహ్మదేవుడు నాలుగు వర్ణములను సృజించియు, సృష్టివ్యవహారము సక్రమముగా నడచుటకై మఱియొకటి ఆవశ్యకమని తలంచెను. చాతుర్వర్ణ్యసృష్టితో సృష్టికార్యము పూర్తియైనటుల తలంచలేదు. ఏలయన, ఉగ్రమగు క్షత్రియజాతిని నియామకముగా సృజించితిని. ఈ క్షత్రియజాతి తన హద్దులను దాటి స్వేచ్ఛగా ప్రవర్తింపవచ్చును. కనుక, ఈ క్షత్రియజాతిని నియమింపగల మఱియొక ప్రశస్తమగు నియామక వస్తువు ఆవశ్యకమని తలంచెను.

అదియే ధర్మము. ఆ యీ ధర్మము "క్షత్రస్య క్షత్రం" క్షత్రియునకు గూడ, నియామకము. కావున, క్షత్రియులు కూడ ధర్మానుసారము నడచుకొనుచు పరిపాలింపవలయును గాని, నిరంకుశముగా ఇచ్ఛవచ్చినట్లు నడచుకొనరాదు. కనుక, ధర్మము కంటె ఉత్కృష్టమైనది మఱియొకటిలేదు. ఎట్లనగా, దుర్బలుడు కూడ, ధర్మముచేత బలవంతుని జయించుటను కోరుచున్నాడు. రాజునాశ్రయించి దుర్బలుడు బలశాలి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నుండి రక్షణను పొందుచున్నాడు. ఒకప్పుడు ధర్మబలముచేత రాజును గూడ జయింపగలుగు చున్నాడు.

"ఏవం యో వై స ధర్మః సత్యం వై తత్ తస్మాత్ సత్యం వదంతం ఆహుః ధర్మం వదతీతి ధర్మంవా వదంతం సత్యం వదతీతి ఏతద్ధి ఏవ ఏతదుభయం భవతి".

లోకమున ఇది ధర్మము అని యేది వ్యవహరింపబడుచున్నదో, అది "సత్యము" అయియున్నది. శాస్త్రానుసారము ఆచరింపబడునట్టి క్రియాకలాపము ధర్మము అని, వ్యవహరింపబడును. శాస్త్రమునందు చెప్పబడిన విషయమును లోకమునకు వ్యవహారకాలమున తెలియజేయునపుడు సత్యమును చెప్పుచున్నాడు అని యందురు. దీనినిబట్టి శాస్త్రముచేత తెలియజేయబడుచున్నపుడు "సత్యం వదతి" అనియు ఆచరింపబడునపుడు "ధర్మం చరతి" అనియు వ్యవహారము. ఒకే వస్తువును ధర్మ, సత్యనామములతో వ్యవహరించుట వలన, ధర్మము సత్యమై యున్నది. అనుష్ఠానలక్షణము ధర్మ మనియు, జ్ఞానలక్షణము సత్య మనియు వేఱువేఱు శబ్దములతో వ్యవహారము ఉన్నది. ధర్మము చెప్పెడివానిని సత్యము చెప్పుచున్నాడనియు, సత్యము చెప్పెడివానిని ధర్మము చెప్పుచున్నాడనియు, ఉభయవ్యవహారము సత్యబలముచే ధర్మమునకు ప్రబలత్వము నిరూపించుటకై చెప్పబడినది. కనుక "క్షత్రస్య క్షత్రం యద్ధర్మః" క్షత్రియునికి గూడ నియామకము ధర్మమైయున్నది. ఈ చాతుర్వర్ణ్యములవారు ఆ యా వర్ణములకు చెప్పిన ధర్మములను అనుష్ఠించుటకు అధికారము కలిగియున్నారు.

ఆత్మోపాసన యొక్క యావశ్యకత :

"తదేతత్ బ్రహ్మ క్షత్రం విట్ శూద్రః తదగ్నినైవ దేవేషు బ్రహ్మ అభవత్ బ్రాహ్మణో మనుష్యేషు క్షత్రియేణ క్షత్రియో వైశ్యేన వైశ్యః శూద్రేణ శూద్రః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తస్మాత్ అగ్నావేవ దేవేషు లోక మిచ్ఛంతే బ్రాహ్మణే మనుష్యేషు ఏతాభ్యాం హి రూపాభ్యాం బ్రహ్మ అభవత్".

ఈవిధముగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రవర్ణములు సృజింపబడినవి. బ్రహ్మ, దేవతలలో అగ్నిరూపమును ధరించెను. మనుష్యులలో బ్రాహ్మణుడాయెను. అనగా సృష్టికర్త మొదట సాక్షాత్తుగా అగ్నిరూపమును దేవతలలోను, బ్రాహ్మణ రూపమును మనుష్యులలోను ధరించెను.

తరువాత దేవతలలో క్షత్రియుడగు ఇంద్రునిచేత అధిష్ఠితమైన క్షత్రియజాతి గణదేవతలచేత అధిష్ఠితమైన వైశ్యజాతి, పృథివీదేవతచేత అధిష్ఠితమైన శూద్ర వర్ణము ఉద్భవించినవి. కనుక, దేవతలవలన పనులు కావలసినవారు బ్రహ్మచేత సాక్షాత్తుగా దేవతలలో మొట్టమొదట సృజింపబడిన అగ్నియందు హోమాదులు చేసి దేవతానుగ్రహఫలమును పొందవలయును. అటులనే మనుష్యలోకమున ఆయురారోగ్య, ఐశ్వర్యాదిఫలమును కోరువారు బ్రాహ్మణునియందు జపదానాదుల చేత ఇష్టసిద్ధిని పొందవలయును. అగ్ని హోమద్రవ్యమునకు (చరు, పురోడాశ, ఆజ్య, దధి, క్షీరాదులు) అధికరణముగను, బ్రాహ్మణుడు జపాదికర్తగను, ప్రతిగ్రహీతగను ఉపయోగపడుచున్నాడు. స్రష్ట యగు బ్రహ్మ యీ అగ్ని, బ్రాహ్మణరూపములను సాక్షాత్తుగా ధరించినవాడాయెను.

కొందఱు ఈ వాక్యమున "లోక మిచ్ఛంతే" అనుచోట, కర్మఫలమును కోరు చున్నారు అని అర్థము చెప్పక, పరమాత్మలోకమును అగ్నియందును, బ్రాహ్మణుని యందును కోరుచున్నారు అని వ్యాఖ్యానము చేసియున్నారు. అది సరికాదు. ఇది వర్ణవిభాగ పూర్వకముగ అవిద్యావంతునకు కర్మానుష్ఠానము చెప్పునట్టి ప్రకరణమై యున్నది. కర్మఫలముగా పరమాత్మలోకము రాదు. తరువాత వాక్యమునందు "స్వం లోకం" అని ఆత్మలోకప్రస్తావనము ఉన్నది. ఇచటనే "లోక" శబ్దముచేత పరమాత్మలోక మని అర్థము చెప్పినచో, తరువాతి వాక్యమునందు లోకమునకు విశేషణముగా "స్వం" అను విశేషణము వ్యర్థము కావలసివచ్చును. ఇచట అగ్నిమొక్క-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుగ్రహముతో ప్రార్థింపబడు లోకము ఆ స్వలోకము కంటె భిన్నమైనదని చెప్పబడ వలెను. కనుక ఇచట లోకము పరలోక మనియు, అచట స్వలోకము పరమాత్మలోక మనియు గ్రహింపవలయును. అవిద్యాకృతములగు లోకములకు స్వత్వముండదు, కర్మకృతమగు ఫలము క్షీణించిపోవును అని ముందు చెప్పబడుచున్నది. ౧౪

"అథ యో హ వా అస్మాత్ లోకాత్..........ఆత్మనః యద్యత్కామయతే తత్తత్సృజతే" –

బ్రహ్మచేత కర్మకొఱకై నాలుగు వర్ణములు సృజింపబడినవి. ఆ కర్మకు ధర్మము అని పేరు (ఆ కర్మ ధర్మమే). ఇది (ఈ ధర్మము) అందఱకు కర్తవ్య మును నిరూపించుచు నియామకము. నియామకుడగు క్షత్రియుడు గూడ ధర్మబద్ధుడై పరిపాలింపవలయును. ఇదిగాక, అర్థ కామ మోక్ష పురుషార్థములకు గూడ సాధనమై యున్నది. కనుక, ఆ కర్మ (ధర్మ) చేతనే పరమాత్మలోకము కూడ తెలియబడక పోయినను, పొందవచ్చును గదా ! ఆత్మవస్తువే అందఱకు తెలిసికొనదగినది "తదేతత్ పదనీయ మస్య సర్వస్య" ఆత్మజ్ఞానము చేతనే అనర్థము తొలగిపోయి పరమ పురుషార్థమగు మోక్షము పొందబడును అని యేల చెప్పుచున్నారు ? అను పూర్వపక్షము రాగా, "అథ యోహ వా" మొదలుకొని సిద్ధాంతభూతమగు అర్థము చెప్పబడుచున్నది. "యత్కృతకం తదనిత్యమ్" కర్మఫలము నిత్యము కాదు అని వేద, లోకన్యాయసిద్ధము.

ఒకడు యీ లోకమునుండి అనగా అవిద్యాకామకర్మల వలన శరీరమును ధరించి సంసారదశలో అగ్న్యధీనమగు కర్మలను గాని, బ్రాహ్మణజాతి మాత్ర విహిత కర్మలను గాని, నేను బ్రాహ్మణుడను, శ్రోత్రియుడను అను భావముతో చేయుచుండును. ఆగంతుకము (మధ్యలో వచ్చినది), అస్వరూపభూతము నగు లోకమునుండి, "స్వం లోకం" ఆత్మలోకమును తెలిసికొనకయే చనిపోవును. అతడు ఆ ఆత్మ తెలియబడనందున, అవిద్యావ్యవధానముచే స్వలోకమైనను, తనది కానిది వలె అయినందున "దశమోఽస్మి" పదవవాడను నేను అని తెలియని లౌకికాత్మవలె,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ పరమాత్మ కూడ అజ్ఞాతమైనందున, ఇతనిని రక్షింపదు. శోక మోహ భయాది దోషములు వీడిపోవు. అధ్యయనము చేయబడని వేదము కర్మస్వరూపమును బోధింపక, కాపాడదు. లోకమున, లౌకికమగు కృషి వాణిజ్య సేవాదికర్మ ఆచరింపబడక తన ఫలము నిచ్చి కాపాడదు. ఆ రీతిగనే యీ ఆత్మస్వలోకముకూడ, విద్యచేత నిత్యాత్మ స్వరూపముతో అభివ్యక్తము కానంతవఱకు అవిద్యా శోక మోహ భయ దుఃఖాదు లను పోగొట్టి కాపాడదు. ఆత్మస్వలోకదర్శనమే ఆత్యంతిక దుఃఖనివృత్తిని (మోక్ష మును) కలిగించి కాపాడును. కనుక, "జ్ఞానాదేవ ముక్తిః న కర్మణా" జ్ఞానము వలననే ముక్తి కలుగును గాని, కర్మవలన కాదు అను సిద్ధాంతము ప్రదర్శింపబడినది.

కర్మకాండయందు ఇష్టప్రాప్తికై అనేక కర్మలు విహితములై యున్నవి. విహిత కర్మలను అనుష్ఠించుట వలన స్వర్గ పశు పుత్ర ఐశ్వర్యాది ఫలము నిశ్చయ ముగా లభించుచున్నది. అటులనే, ధర్మాత్మకమగు విహిత కర్మవలననే మోక్షఫలము లభింపగూడదా? ఆ ధర్మమే అక్షయమగు నిత్య సుఖరూపమగు మోక్షము నొసంగును అనుచు (కర్మవాదులు) చేయు శంకకు శ్రుతి సమాధానము చెప్పుచున్నది. ఈ సంసారమున (ప్రపంచములో) ఒకానొక మహాత్ముడు ఆశ్చర్యకరముగా బహు పుణ్యకర్మలను చేసి యుండవచ్చును. అట్టివాడు కూడ ఈ ఆత్మను తెలిసికొననిచో, ఎన్ని పుణ్యకర్మలు నిరంతరము చేసినను, అవి అవిద్యాకామజనితములే. కావున, స్వప్నదర్శన విభూతులవలె ఫలోపభోగము నిచ్చి క్షీణించునే గాని, అక్షయ మోక్ష ఫలము నీయజాలవు. కనుక, పుణ్యకర్మలచే అనంతఫలమును ఆశింపరాదు.

ఆత్మరూపమగు లోకమునే ఉపాసింపవలయును. ఇతనికి కర్మ క్షీణింపదు. జ్ఞానికి కర్మాభావము స్వతస్సిద్ధమైనందున కర్మక్షయము అనువాదమాత్రము. అజ్ఞానికి కర్మ, ఫలము నిచ్చి క్షయము నొంది సంసారదుఃఖమునకు కారణమైనటుల, జ్ఞానికి కర్మక్షయము సంసారదుఃఖమునకు కారణము కాదు. "మిథిలాయాం ప్రదీప్తాయాం న మే దహ్యతి కించన" - మిథిలానగరము తగలబడిపోయినను, నాది పోయినది ఏమియు లేదు అనినటుల, ఆత్మజ్ఞాని, ఏది క్షయమైనను దుఃఖపడు, ఆత్మస్వరూపా నందము ననుభవించుచు తృప్తుడగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇచట భర్తృప్రపంచకారులు మఱియొక విధముగా వ్యాఖ్యానొనర్చుచున్నారు. వారి అభిప్రాయమున, స్వాత్మలోకోపాసకునకు ఉపాసనాబలముచే కర్మ క్షీణింపక, అక్షయ ఫలము నిచ్చును. కేవల కర్మానుష్ఠానపరుల కర్మమే క్షీణించును. మఱియు స్వాత్మలోకోపాసన అను స్థలమున, "లోక" శబ్దమునకు వ్యాకృతావస్థలో నున్న కర్మాశ్రయ హిరణ్యగర్భలోకము, అవ్యాకృత కారణరూప ఆత్మలోకము అని భావము. "వ్యాకృతావస్థః హిరణ్యగర్భోఽహం" అని ఉపాసన చేసినవానికి కర్మ క్షీణించును. "అవ్యాకృతం కారణమేవ అహం" అను ఉపాసన చేసినవానియొక్క కర్మ క్షీణింపదు. అనగా, సర్వదా ఫలము నిచ్చుచుండును. "యః పునః అవ్యాకృతావస్థా ముపాస్తే తస్య ఆత్మైవ కర్మ భవతి" - కారణ అవ్యాకృత ఉపాసన చేసినవాని యొక్క కర్మ ఆత్మయే యగును. కనుక, కర్మక్షయము లేదు. ఈ విధముగా అతడు బ్రహ్మవేత్తయు, కర్మియు నగుచున్నాడు. జ్ఞానకర్మ సముచ్చయానుష్ఠానము చేత మోక్షము. వీరి జ్ఞానము ఉపాసనయే అయి యున్నది.

కాని, ఇది వక్కాని కల్పనయే గాని, శ్రుతివాక్యములనుండి వచ్చిన అర్థము కాదు. ఇచట స్వలోకశబ్దము చేత పరమాత్మలోకము విద్యచేత చెప్పబడినది. "లోక మిచ్ఛంతే" అనుచోట, అనాత్మలోకము కర్మఫలభోగము చెప్పబడినదే గాని, అవ్యాకృత కారణోపాసన ప్రసక్తి లేదు. పరవిద్యావిషయమున "యేషాం నోఽయం ఆత్మాఽయం లోకః" అని ఆత్మలోకము ప్రస్తావింపబడుచున్నది. పుత్ర, కర్మ, అపరవిద్యల వలన మనుష్య, పితృ, దేవలోకములు, భోగభూములు కేవల లోక శబ్దము చేతనే చెప్పబడుచున్నవి. ఈ ఆత్మలోకము "నహాస్య కేనచన కర్మణా లోకో మీయతే ఏషోఽస్య పరమో లోకః" అని కర్మసాధ్యము కాదు అని చెప్పబడినది. ఈ పూర్వాపరగ్రంథమును పర్యాలోచన చేయగా, ఇచట గూడ, "స్వం లోకం" అను చోట "స్వ" శబ్దము ఆత్మార్థకము గనుక, ఆత్మలోకము అనియే అర్థము చెప్పవలెను, కర్మఫలమగు అవ్యాకృతావస్థ యగు కారణరూపమును గ్రహింపరాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

“అస్మాద్ధ్యేవ ఆత్మనః యల్ కామయతే తత్తత్సృజతే”—

ఈ ఆత్మలోకమునుండియే యేది కోరుకొనునో, దానిని సృజించుకొనుచున్నాడు. జ్ఞానము చేత (ఆత్మోపాసనచేత) పరమాత్మయే అగుచున్నాడు గదా! ఆయనకు కోరికలు, సృష్టియు సంగతములు కావు గదా ? అని ప్రశ్నింపవచ్చును. కాని, యిది ఆత్మలోక ఉపాసనాస్తుతిపరము. “ఆత్మైవేదం సర్వమ్” కనుక సర్వము సంపన్న మగును అని భావము. అతడు ఆత్మవస్తువుకంటె భిన్నమైన దేనిని ప్రార్థింపడు.

ఆప్తకాముడు “ఆత్మతః ప్రాణః ఆత్మతః ఆశా” అను రీతిగా, ఛాందోగ్యము నందు, చేసిన సృష్టివర్ణనము వలె ఇచటగూడ సృష్టివర్ణనము సర్వాత్మభావప్రదర్శనార్థ మనియు చెప్పవచ్చును. ఇచట “అస్మాద్ధ్యేవ ఆత్మనః” అను “ఆత్మ” శబ్దప్రయోగము వలన పరమాత్మ అని అర్థము గ్రహించుటయే యుక్తము. పూర్వవ్యాఖ్యానము నను సరించినచో, “అవ్యాకృతావస్థాత్ కర్మణః లోకాత్” అని చెప్పవలసియుండును. శ్రుతియందు “లోకమిచ్ఛంతే” అను చోట కర్మాశ్రయమైన హిరణ్యగర్భలోక పర్యంతము కర్మఫలభోగభూమి, “స్వం లోకమ్” అను చోట, బ్రహ్మాత్మవిద్యాఫల మగు పరమాత్మలోకము రెండే చెప్పబడినవిగాని, అవ్యాకృతావస్థ యగు కారణ రూపము బోధింపబడుటలేదు.

౧౬. అథో అయం వా ఆత్మా సర్వేషాం భూతానాం లోకః స
యజ్జుహోతి యద్యజతే తేన దేవానాం లోకోఽథ యదను
బ్రూతే తేన ఋషీణా మథ యత్పితృభ్యో నిపృణాతి యత్ప్రజా
మిచ్ఛతే తేన పితౄణా మథ యన్మనుష్యాన్వాసయతే య
దేభ్యోఽశనం దదాతి తేన మనుష్యాణా మథ యత్పశుభ్య
స్తృణోదకం విన్దతి తేన పశూనాం యదస్య గృహేషు శ్వాపదా
వయాగ్ం స్యాపిపీలికాభ్య ఉపజీవన్తి తేన తేషాం లోకో
యథాహ వై స్వాయలోకాయారిష్టి మిచ్ఛేదేవగ్ం హైవం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విదే సర్వాణి భూతాన్యరిష్టి మిచ్ఛన్తి తద్వా ఏతద్విదితం మీమాగ్ంసితమ్. ౧౬

ఆత్మైవేద మగ్ర ఆసీ దేక ఏవ సోఽకామయత జాయా మే స్యా దథ ప్రజాయేయాథ విత్తం మే స్యా దథ కర్మ కుర్వీయేత్యేతావాన్ వై కామో నేచ్ఛగ్ంశ్చ నాతో భూయో విన్దే త్తస్మాద ప్యేతర్హ్యేకాకీ కామయతే జాయా మే స్యా దథ ప్రజాయేయాథ విత్తం మే స్యా దథ కర్మ కుర్వీయేతి స యావదప్యేతేషా మేకైకం న ప్రాప్నోత్యకృత్స్న ఏవ తావన్మన్యతే తస్యోకృత్స్నతా మన ఏవాస్యాత్మా వాగ్జాయా, ప్రాణః ప్రజా చక్షుర్మానుషం విత్తం చక్షుషా హి తద్విన్దతే శ్రోత్రం దైవగ్ం శ్రోత్రేణ హి తచ్ఛృణోత్యాత్మై వాస్య కర్మాత్మనా హి కర్మ కరోతి స ఏష పాఙ్క్తో యజ్ఞః పాఙ్క్తః పశుః పాఙ్క్తః పురుషః పాఙ్క్తమిదగ్ం సర్వం యదిదం కించ తదిదగ్ం సర్వమాప్నోతి య ఏవం వేద. ౧౭

ఇతి చతుర్థం బ్రాహ్మణమ్

శం. భా. అథో అయం వా ఆత్మా అత్రావిద్వాన్ వర్ణాశ్రమాద్యభిమానో ధర్మేణ నియమ్యమానో దేవాదికర్మకర్తవ్యతయా పశువత్పరతన్త్ర ఇత్యుక్తమ్. కాని పున స్తాని కర్మాణి - యత్కర్తవ్యతయా పశువత్పరతన్త్రో భవతి. కే వా తే దేవాదయః - యేషాం కర్మభిః పశువదుపకరోతీతి తదుభయం ప్రపఞ్చయతి.

అథో ఇత్యయం వాక్యోపన్యాసార్థః. అయం - యః ప్రకృతో గృహీ కర్మాధికృతోఽవిద్వాన్ శరీరేన్ద్రియ సఙ్ఘాతాదివిశిష్టః పిణ్డః - ఆత్మేత్యుచ్యతే. సర్వేషాం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేవాదీనాం పిపీలికాన్తానాం భూతానాం లోకః - భోగ్య ఆత్మేత్యర్థః. సర్వేషాం వర్ణాశ్రమాదివిహితైః కర్మభి రుపకారిత్వాత్.

కైః పునః కర్మవిశేషై రుపకుర్వన్ కేషాం భూతవిశేషాణాం లోక ఇతి. ఉచ్యతే - సః-గృహీ యజ్జుహోతి యద్యజతే - యాగః - దేవతా ముద్దిశ్య స్వత్వపరిత్యాగః. సఏవాఽఽసేచనాధికో హోమః. తేన - హోమయాగలక్షణేన కర్మణాఽవశ్యకర్తవ్యత్వేన దేవానాం పశువత్పరతన్త్రత్వేన ప్రతిబద్ధ ఇతి లోకః. అథ యదనుబ్రూతే - స్వాధ్యాయ మధీతేఽహరహః. తేన ఋషీణాం లోకః. అథ య త్పితృభ్యో నిపృణాతి-ప్రయచ్ఛతి పిణ్డోదకాది యచ్చ ప్రజా మిచ్ఛతే-ప్రజార్థ ముద్యమం కరోతి. ఇచ్ఛా చోత్పత్త్యుపలక్షణార్థా. ప్రజాం చోత్పాదయతీత్యర్థః. తేన - కర్మణా ఽవశ్యకర్తవ్యత్వేన పితౄణాంలోకః పితౄణాం భోగ్యత్వేన పరతన్త్రో లోకః. అథ యన్మనుష్యాన్ వాసయతే భూమ్యుదకాది దానేన గృహే, యచ్చ తేభ్యో వసద్భ్యో ఽవసద్భ్యో వాఽర్థిభ్యోఽశనం దదాతి-తేన మనుష్యాణామ్. అథ యత్పశుభ్య స్తృణోదకం విన్దతి లమ్భయతి తేన పశూనామ్. యదస్య గృహేషు శ్వాపదా వయాంసిచ పిపీలికాభి స్సహ కణ బలిభాణ్డ క్షాళనాద్యుపజీవన్తి - తేన తేషాం లోకః.

యస్మా దయ మేతాని కర్మాణి కుర్వన్నుపకరోతి దేవాదిభ్యః - తస్మాద్యథా హ వై లోకే స్వాయ లోకాయ - స్వస్మై దేహాయారిష్టిం - అవినాశం స్వభావాప్రచ్యుతి మిచ్ఛేత్ - స్వస్వభావప్రచ్యుతిభయా త్పోషణరక్షణాదిభిః సర్వతః పరిపాలయేత్. ఏవం హ ఏవంవిదే - సర్వభూతభోగ్యోఽహమనేన ప్రకారేణాఽవశ్య మృణివత్ప్రతి కర్తవ్య ఇత్యేవ మాత్మానం పరికల్పితవతే సర్వాణి భూతాని - దేవాదీని యథోక్తా న్యరిష్టిం - అవినాశ మిచ్ఛన్తి - స్వత్వాప్రచ్యుత్యై సర్వతః సంరక్షన్తి కుటుమ్బిన ఇవ పశూన్. తస్మాదేషాం తన్న ప్రియ మిత్యుక్తమ్. తద్వై ఏతత్ - తదేత ద్యథోక్తానాం కర్మణా మృణవదవశ్యకర్తవ్యత్వం పఞ్చమహాయజ్ఞప్రకరణే విదితం కర్తవ్యతయా, మీమాంసితం, విచారితం చావదానప్రకరణే. ౧౬

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం.భా.ఆత్మైవేద మగ్ర ఆసీత్. బ్రహ్మవిద్వాంశ్చేత్-తస్మాత్పృథగ్భావాత్క_ర్తవ్యతా బన్ధనరూపా ప్రాప్తిముచ్యతే. కేనాయం కారితః కర్మబన్ధనాధికారేఽవశ ఇవ ప్రవర్తతే-న పున స్తద్విమోక్షణోపాయే విద్యాధికార ఇతి. నను_క్తం దేవా రక్షన్తీతి. బాఢమ్. కర్మాధికారే స్వగోచరారూఢానేవ తేఽపి రక్షన్తి - అన్యథాఽకృతాభ్యాగమ కృతనాశ ప్రసఙ్గాత్. నతు సామాన్య పురుషమాత్రం విశిష్టాధికారానారూఢమ్. తస్మాద్భవితవ్యం తేన - యేన ప్రేరితో ఽవశ ఏవ బహిర్ముఖీ భవతి స్వస్మాల్లోకాత్. నన్వవిద్యా సా - అవిద్యావాన్ హి బహిర్ముఖీభూతః ప్రవర్తతే. సా ఽపి నైవ ప్రవర్తికా - వస్తు స్వరూపావరణాత్మికా హి సా. ప్రవర్తకబీజత్వం తు ప్రతిపద్యతే - అన్ధత్వమివ గర్తాదిపతనప్రవృత్తిహేతుః. ఏవం తర్హి ఉచ్యతామ్. కిం. యత్ప్రవృత్తిహేతురితి. తదిహాభిధీయతే - ఏషణా - కామ స్సః. స్వాభావిక్యా మవిద్యాయాం చ వర్తమానా బాలాః ప్రవర్తన్తే - "పరాఞ్చః కామా ననుయ" న్తీతి కాఠకశ్రుతౌ. స్మృతౌ "కామ ఏష" ఇత్యాది, మానవేచ సర్వా ప్రవృత్తిః కామహేతుక్యేవేతి, స ఏషోఽర్థః సవిస్తరః ప్రదర్శ్యత ఇహా అధ్యాయపరి సమాప్తేః.

ఆత్మైవేద మగ్ర ఆసీత్ - ఆత్మైవ - స్వాభావికోఽవిద్వాన్ కార్యకరణ సఙ్ఘాతలక్షణో వర్ణీ అగ్రే - ప్రాగ్దారసమ్బన్ధా దాత్మేత్యభిధీయతే. తస్మాదాత్మనః పృథగ్భూతం కామ్యమానం జాయాది భేదరూపం నాసీత్ - సఏవైక ఆసీత్ - జాయాద్యేషణాబీజభూతా విద్యావానేకఏవాసీత్. స్వాభావిక్యా స్వాత్మని కర్త్రాదికారక క్రియా ఫలాత్మకతాఽధ్యారోపలక్షణయా ఽవిద్యావాసనయా వాసితః సోఽకామయత-కామితవాన్.

కథం. జాయా-కర్మాధికారహేతుభూతా మే - మమ కర్తు స్స్యాత్. తయా వినాఽహమనధికృత ఏవ కర్మణి - అతః కర్మాధికారసమ్పత్తయే భవేజ్జాయా. అథాహం ప్రజాయేయ. ప్రజారూపేణాహ మేవోత్పద్యేయ. అథ విత్తం మే స్యా త్కర్మసాధనం గవాదిలక్షణమ్. అథాహ మభ్యుదయ నిశ్శ్రేయససాధనం కర్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుర్వీయ - యేనాహ మన్యుణో భూత్వా దేవాదీనాం లోకాన్ ప్రాప్నుయాం-తత్కర్మ కుర్వీయ.

కామ్యాని చ పుత్ర విత్త స్వర్గాది సాధనాని.ఏతావాన్ వై కామః-ఏతావద్విషయ పరిచ్ఛిన్న ఇత్యర్థః. ఏతావానేవహి కామయితవ్యో విషయః - యదుత జాయా పుత్ర విత్తకర్మాణి. సాధనలక్షణైషణా. లోకాశ్చ త్రయో మనుష్యలోకః పితృలోకో దేవలోక ఇతి ఫలభూతా స్సాధనైషణాయాశ్చాస్యాః. ఏతదర్థా హి జాయా పుత్ర విత్త కర్మలక్షణా సాధనైషణా. తస్మాత్ సైకైవైషణా - యా లోకైషణా. సైవ సత్యేషణా సాధనాపేక్షేతి ద్విధా. అతోఽవధారయిష్యతి ఉభే హ్యేతే ఏషణే ఏవేతి.

ఫలార్థత్వా త్సర్వారమ్భస్య లోకైషణార్థ ప్రాప్త్యైవేత్యేతావాన్ వై - ఏతావానేవ కామ ఇత్యవధ్రియతే. భోజనేఽభిహితే తృప్తి ర్నహి పృథగభిధేయా - తదర్థత్వాద్భోజనస్య. తే ఏతే ఏషణే సాధ్యసాధనలక్షణే కామః - యేన ప్రయుక్తోఽవిద్వా నవశ ఏవ కోశకారవదాత్మానం వేష్టయతి - కర్మమార్గ ఏవాత్మానం ప్రణిదధ ద్బహిర్ముఖీభూతో న స్వం లోకం ప్రతిజానాతి. తథాచ తైత్తిరీయకే "అగ్నిముగ్ధో హైవ ధూమతాన్తః స్వం లోకం న ప్రతిజానాతీతి.

కథంపున రేతావత్త్వ మవధార్యతే - కామానా మనన్తత్వాత్. అనన్తాహి కామా ఇత్యేతదాశఙ్క్య హేతుమాహ - యస్మా న్నేచ్ఛంశ్చ న - ఇచ్ఛన్నపి అతః - అస్మాత్ఫలసాధనలక్షణాద్భూయః - అధికతరం న విన్దేత్. నహి లోకే ఫలసాధన వ్యతిరిక్తం దృష్ట మదృష్టం వా లబ్ధవ్య మస్తి. లబ్ధవ్య విషయో హి కామః - తస్య చైతద్వ్యతిరేకేణాభావా ద్యుక్తం వక్తు మేతావాన్ వై కామ ఇతి ఏతదుక్తం భవతి - దృష్టార్థ మదృష్టార్థం వా సాధ్యసాధనలక్షణ మవిద్యావత్పురుషాధికారవిషయ మేషణా ద్వయం కామః - అతోఽస్మాద్విదుషా వ్యుత్థాతవ్యమితి.

యస్మాదేవ మవిద్వా నాత్మకామీ పూర్వం కామయామాస - తథా పూర్వ తరోఽపి. ఏషా లోకస్థితిః - ప్రజాపతే రైచ్ఛమేవ సర్గ ఆసీత్ - సోఽబిభే దవిద్యయా. తతః కామప్రయుక్త ఏకాక్యరమమాణోఽరత్యపఘాతాయ స్త్రియ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మైచ్ఛత్తాం సమభవ, త్తత స్సోఽయమాసీ దితి హ్యుక్తమ్. తస్మా త్తత్సృష్టా పేత్యన్యా - ఏతస్మిన్నపి కాలే ఏకాకీ సన్ ప్రాగ్దారక్రియాతః కామయతే జాయా మే స్యా దథ ప్రజాయేయ అథ విత్తం స్యా దథ కర్మ కుర్వీయేతి, ఉక్తార్థం వాక్యమ్. సః ఏవం కామయమాన స్సమ్పాదయంశ్చ జాయాదీన్ యావత్సమస్తాన్, స ఏతేషాం - యథోక్తానాం జాయాదీనాం ఏకైకమపి న ప్రాప్నోతి - అకృత్స్నః అసమ్పూర్ణోఽహమిత్యేవ తావదాత్మానం మన్యతే. పారిశేష్యా త్సమస్తానేవైతాన్ సమ్పాదయతి యదా - తదా తస్య కృత్స్నతా.

యదా తు నశక్నోతి కృత్స్నతాం సమ్పాదయితుం- తదాఽస్యాకృత్స్నత్వమ్. తదాఽస్య కృత్స్నత్వసమ్పాదనాయాహ - తస్య - ఉక్తస్యాకృత్స్నత్వాభిమానినః కృత్స్నతేయ మేవం భవతి. కథం అయం కార్యకరణసఙ్ఘాతః ప్రవిభజ్యతే. తత్ర మనోఽనువృత్తిహేతర త్సర్వం కార్యకరణజాతమితి మనఃప్రధానత్వా దాత్మైవాత్మా. యథా జాయాదీనాం కుటుమ్బపతి రాత్మైవ - తదనుకారిత్వా జ్జాయాదిచతుష్టయస్య - ఏవ మిహాపి మన ఆత్మా పరికల్ప్యతే కృత్స్నతాయై. తథా వాగ్జాయా - మనోఽను వృత్తిత్వ సామాన్యాన్వాచః. వాగితి - శబ్దశ్చోదనాదిలక్షణో మనసా శ్రోత్రాది ద్వారేణ గృహ్యతేఽవధార్యతే ప్రయుజ్యతేచేతి మనసో జాయేవ వాక్.

తాభ్యాంచ వాఙ్మనసాభ్యాం జాయాపతిస్థానీయాభ్యాం ప్రసూయతే ప్రాణః కర్మార్థమితి ప్రాణః ప్రజేవ. తత్ర ప్రాణచేష్టాదిలక్షణం కర్మ చక్షుర్దృష్ట విత్త సాధ్యం భవతీతి చక్షుర్మానుషం విత్తమ్. తద్ద్వివిధం విత్తమ్. మానుష మితరచ్చ. అతో విశినష్టి ఇతరవిత్తనివృత్త్యర్థం మానుషమితి. గవాది హి మనుష్యసమ్బన్ధి విత్తం చక్షుర్గ్రాహ్యం కర్మ సాధనమ్. తస్మా త్తత్స్థానీయం తేన సమ్బన్ధా చ్చక్షుర్మానుషం విత్తమ్. చక్షుషా హి - యస్మాత్తత్ - మానుషం విత్తం విన్దతే - గవాద్యుపలభత ఇత్యర్థః.

కింపున రితరద్విత్తం శ్రోత్రం దైవం దేవవిషయత్వా ద్విజ్ఞానస్య విజ్ఞానం దైవం విత్తమ్. తదిహ శ్రోత్రమేవ సమ్పత్తివిషయమ్.. కస్మాత్. శ్రోత్రేణ హి -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యస్మాత్తత్ - దైవం విత్తం విజ్ఞానం శృణోతి. అతః శ్రోత్రాధీనత్వా ద్విజ్ఞానస్య శ్రోత్రమేవ తదితి. కింపున రేతై రాత్మాదివిత్తాన్తై రిహ నిర్వర్త్యం కర్మేతి. ఉచ్యతే - ఆత్మైవ-ఆత్మేతి శరీర ముచ్యతే. కథంపున రాత్మా కర్మస్థానీయోఽస్య. కర్మ హేతుత్వాత్. కథం కర్మహేతుత్వమ్. ఆత్మనా హి - శరీరేణ యతః కర్మ కరోతి. తస్యాకృత్స్నత్వాభిమానినః ఏవం కృత్స్నతాసమ్పన్నా - యథా బాహ్య జాయాది లక్షణా - ఏవమ్. తస్మాత్ స ఏష పాఙ్క్తః-పఞ్చభి ర్నిర్వృత్తః పాఙ్క్తో యజ్ఞో దర్శన మాత్రనిర్వృత్తోఽకర్మిణోఽపి.

కథంపున రస్య పఞ్చత్వసమ్పత్తిమాత్రేణ యజ్ఞత్వమ్. ఉచ్యతే - యస్మా ద్బాహ్యోఽపి యజ్ఞః పశుపురుషసాధ్యః- సచ పశుః పురుషశ్చ పాఙ్క్త ఏవ-యథోక్త మన ఆది పఞ్చత్వయోగాత్. తదాహ - పాఙ్క్తః పశుః - గవాదిః. పాఙ్క్తః పురుషః. పశుత్వేఽప్యస్య విశేషః పురుషస్యేతి పృథక్ పురుషగ్రహణమ్. కిం బహునా - పాఙ్క్తమిదం సర్వం కర్మసాధనం ఫలంచ యదిదం కించ. సర్వమేవం పాఙ్క్తం యజ్ఞ మాత్మానం య స్సమ్పాదయతి - స తదిదం సర్వం జగదాత్మత్వేన ఆప్నోతి - య ఏవం వేద. ౧౭

ఇతి చతుర్థబ్రాహ్మణభాష్యమ్.

అవిద్వాంసుడయిన జీవుడు చేయు కర్మలు దేవతోపకారకములు

అథో అయం వా ఆత్మా సర్వేషాం భూతానాం లోకః .... తద్వా ఏతత్ విదితం మీమాంసితమ్”

అథో — కర్మఫలప్రదర్శన వాక్యము ప్రదర్శింపబడుచున్నది.

ఆత్మజ్ఞానమునకు పూర్వము అవిద్యావంతుడు వర్ణాశ్రమాభిమానముతో ధర్మముచేత నియమింపబడి దేవాదికర్మలను అవశ్యము చేయవలసినవాడై పశువు వలె పరతంత్రుడు అని చెప్పబడినది. ఇపుడు ఆ కర్మలు, ఎవరికి పరంత్రుడై పశువు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

FORWARDED FREE OF COST WITH
THE COMPLIMENTS OF THE
DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA,
NEW DELHI.
Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వలె ఉపకరించునో, ఆ రెండు విషయములు ఈఖండిక యందు వివరింపబడు చున్నవి.

గృహ్యకర్మాధికారము గల ఈ అవిద్యావంతుడు, దేహేంద్రియ సంఘాతమునే ఆత్మగా తలంచుచు, సర్వభూతములకు అనగా దేవతలు మొదలుకొని చీమలవఱకు భోగ్యముగా నున్నాడు. వర్ణాశ్రమాది ధర్మముల చేత వారందఱకు ఉపకారి యగు చున్నాడు. గృహస్థుడు యాగహోమములచేత దేవతలకు ఉపకరించుచున్నాడు. "దేవతోద్దేశేన ద్రవ్యత్యాగః యాగః హవిషః ప్రక్షేపః హోమః" "న మమ" వఱకు యాగము. అగ్నియందు హవిస్సునుంచుట హోమము. నిత్యము వేదా ధ్యయనము చేత ఋషులను సంతోషపరచుచున్నాడు. పిండోదక దానాదులచేత, సంతతి చేతను పితృదేవతలను సంతృప్తి పరచుచున్నాడు. వీరు కాక మనుష్యులకు నివాస మిచ్చియు, ఆహార మిచ్చియు అతిథిపూజ చేయుచున్నాడు.

వీరుగాక, గవాది పశువులకు గడ్డి, నీరు లభింపజేసియు, పశు పక్షి పిపీలి కాదులకు అన్నకణ, బలి, భాండక్షాళనాదులచే నుపకరించుచున్నాడు. ఈ విధముగా దేవయజ్ఞ, బ్రహ్మ (ఋషి) యజ్ఞ, పితృయజ్ఞ, మనుష్యయజ్ఞ, భూతయజ్ఞములను అనుష్ఠించి వారికి భోగ్య మగుచున్నాడు.లోకమున జనులు తన దేహమునకు నాశము లేకుండ రక్షణను కోరుకొందురు. అదేవిధముగ ఈ గృహస్థుని క్షేమమును సర్వ భూతములు (దేవాదులు) కోరుకొందురు. కుటుంబి పశువులను పోషించుకొనుచు కాపాడుకొను విధమున ఈ దేవాదులు కూడ, ఋషి వలె ఉపకారము చేయు గృహస్థుయొక్క క్షేమమును అరయుచుందురు. కనుకనే, "తస్మాదేషాం తన్న ప్రియమ్" అనుచోట, మనుష్యులు బ్రహ్మవిద్య నధ్యయనము చేసి, స్వతంత్రులై తమకు ఉపకరింపక తప్పించుకొనిపోవుట దేవతలకు ఇష్టముకాదు అని చెప్పబడినది. పంచమహాయజ్ఞప్రకరణమున దేవాదులకు ఋణపడినవానివలె గృహస్థు అవశ్యము ఈ యజ్ఞములను ఆచరింపవలెను అని తెలుపబడినది, విచారింపబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రవృత్తి బీజ వివేచనము —

"ఆత్మైవ ఇద మగ్ర ఆసీత్ ఏక ఏవ సోఽకామయత .... స ప్రాప్నోతి అకృత్స్న ఏవ తావన్మన్యతే" —

బ్రహ్మను తెలిసికొనినచో, అపహతపాప్మ అనగా పరతంత్ర కర్తవ్య భావ రూపమగు బంధము నుండి ముక్తుడగును. కాని, బంధనరూపమగు తత్కర్మాను ష్ఠానమునందు అవశుడైనట్లు ఎవనిచేత ప్రేరేపింపబడి ప్రవర్తించుచున్నాడు? బంధవిముక్తిసాధనమగు బ్రహ్మవిద్యయందు, తదుపాయమగు శ్రవణాదులయందు ఏల ప్రవర్తించుటలేదు ? అను విషయము విచారింపబడుచున్నది.

దేవతలు తమకొఱకై మనుష్యులను కర్మమార్గములందు ప్రవర్తింపజేయుచు, కాపాడుచున్నారు అని యింతకుముందు చెప్పబడినది గదా! అపును, హవ్యకవ్యాదుల నిచ్చు గృహస్థులను మాత్రమే దేవతలు రక్షింపగలరు. వైదిక కర్మాధికారములేని సాధారణ మానవుల సందటను రక్షించుటకు పూనుకొనరు. అట్లు కానిచో, అకృతా భ్యాగమము (చెయ్యనివారికి ఫలము నిచ్చుట), కృతవిప్రనాశము (చేసిన వారికి ఫలము నివ్వక పోవుట) సంప్రాప్తించును. దేవతలైనను, ప్రాణికర్మానుసారముగనే ఫలము నొసగెదరు. కనుక సాధారణ జనుల కర్మప్రవృత్తికి (ఆత్మలోకమునుండి బహిర్ముఖుడగుటకు) కారణమును చెప్పవలసి యున్నది.

అవిద్య (అజ్ఞానము) బహిర్ముఖుడగుటకు కారణముగా చెప్పవచ్చును గదా! అనిన, అది బహిర్ముఖప్రవృత్తికి సాక్షాత్తుగా కారణము కాదు. వస్తుస్వరూపమును ఆవరించుటయే అజ్ఞానస్వభావము. అంధత్వము (గ్రుడ్డితనము) గర్తమున పడుటకు, ముండ్ల త్రొక్కుటకు పరంపరయా కారణమైనను, ప్రవృత్తికి కారణమును వేఱుగా చెప్పవలయును. అట్లే, బహిర్ముఖప్రవృత్తికి కారణ మేమి ? అను విషయము ఇచట చెప్పబడుచున్నది. "ఏతావాన్ వై కామః" కోరిక (ఏషణ) యే ప్రవృత్తికి కారణము. అవిద్యవలన కామము జనించును. ఆ కోరికల వలననే మనుజులు ఆ యా పనుల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యందు ప్రవర్తించుచున్నారు. "పరతః కామాన్ అనుయంతి బాలాః" అను శ్రుతియు "కామ ఏష క్రోధ ఏషః" – అను స్మృతియు ప్రవృత్తికారణము కామమని పేర్కొనినవి. "అకామతః క్రియా కాచిత్ దృశ్యతే నేహ కస్యచిత్ యద్యద్ధి కురుతే జంతుః తత్తత్కామస్య చేష్టితమ్ -లోకిక లేనిదే ఏ పనియు చేయరు. ప్రాణి ఏ పని చేసినను, అది కామప్రేరణ చేతనే జరుగుచున్నది అని మనుస్మృతిలో గూడ చెప్పబడినది. ఈ విషయము సవిస్తరముగా అధ్యాయపరిసమాప్తి వఱకు ప్రదర్శింపబడును.

"ఆత్మైవేద మగ్ర ఆసీత్" – ఇచట ఆత్మశబ్దము చేత అవిద్యావంతుడు, దేహేంద్రియ సంఘాతమునందు అభిమానము కల బ్రహ్మచారి అను అర్థము గ్రహింపవలెను. అగ్రే — వివాహమునకు పూర్వము ఇదం — ఈ జాయా పుత్ర విత్తాదికము లేకుండెను. ఏక ఏవ — తానొక్కడే, ఏషణాత్రయ వాసనాసహితమైన అవిద్యతో ఒక్కడుగానే, ఆసీత్ — ఉండెను. సః అకామయత" - ఆ బ్రహ్మచారి స్వాభావికమగు కర్తృ కర్మ క్రియా వాసనా సహితుడై, "జాయా మే స్యాత్"- నాకు గృహ్యకర్మాధికారము కలుగుటకు భార్య యుండవలయును అని తలంచినవాడాయెను. గృహ్యకర్మలయందు, భార్యాభర్తలకు సహాధికారము గనుక, భార్యను పరిగ్రహించు వఱకు తనకు కర్మాధికారము లేనందున, గృహ్యధర్మానుష్ఠానమునకై భార్య కావలయును అని కోరుకొనెను. "అథ ప్రజాయేయ" -పిమ్మట సత్సంతానరూపముగా నేను జన్మింపవలయునని తలంచెను. "అథ విత్తం మే స్యాత్" - తరువాత ఋత్విక్, దక్షిణ, సంభార ద్రవ్యసంపత్తికై ధనము కావలయునని కోరుకొనెను."అథ కర్మ కుర్వీయేతి" - అటు పిమ్మట అభ్యుదయ నిశ్శ్రేయస సాధనమగు కర్మను ఆచరింతును. దీనిచేత దేవర్షి పిత్రాది ఋణములను తీర్చుకొని దేవాదిలోకములకేగి భోగములను అనుభవింతును. పుత్ర, విత్త, స్వర్గాది సాధనములగు కామ్యకర్మలను గూడ ఆచరింతును అని తలంచెను. "ఏతావాన్ వై కామః" - కామ్యములయిన, విషయములు, జాయా పుత్ర విత్త కర్మలు ఎవరు కోరుకొనినను, ఇవియే అయి యున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జాయా పుత్ర విత్త కర్మైషణ, సాధనైషణ అయి యున్నది. దీనికి ఫలము మనుష్యలోక, పితృలోక, దేవలోకములు అయి యున్నవి. ఫలముకొఱకే సాధనమును కోరుకొందురు. కనుక, సాధన సాధ్య ఏషణలను రెంటిని "ఏతావానేవ కామః" అనుచు "కోరిక" అని ఒకటిగా చెప్పబడినది. ఈ కామము చేత ప్రేరితుడై అజ్ఞాని అవశుడై కర్మలయందు ప్రవర్తించుచు, పట్టుపురుగు తన దారములను తాను చుట్టుకొనునట్లుగా తన కర్మలచే తాను బంధమును చుట్టుకొనును. ఈవిధముగా కర్మమార్గమునందు దృష్టిని ఏకాగ్రము చేసి, బహిర్ముఖుడై ఆత్మలోకమును తెలిసికొనలేకున్నాడు. "అగ్నిముగ్ధో హైవ ధూమతాంతః స్వం లోకం న ప్రతిజానాతి" అని తైత్తిరీయశ్రుతి అగ్నియే హోమాదిద్వారమున నాకు శ్రేయస్సాధన మగుచున్నది. ఆత్మజ్ఞానము శ్రేయస్సాధనము కాదు అని తలంచుచు, దేహావసానమున ధూమాదిమార్గమున స్వర్గలోకమునకు వెళ్ళి సుఖపడుదు నని తలంచుచు ఆత్మలోకమును తెలిసికొనలేకున్నాడు అని చెప్పుచు, కర్మమార్గమునందు ప్రవృత్తికి కామము (భోగాభిలాష) కారణముగా పేర్కొనబడినది.

"ఇచ్ఛంశ్చ నాతో భూయో విందేత్" - ఇష్టమున్నను, లేకపోయినను ఇంతకంటె అధికముగా ఫలమును ఎవరును పొందలేరు. కోరికలు, ఎన్నియున్నను, అవి దృష్టఫలములు కావచ్చును, అదృష్టఫలములు కావచ్చును. అవి వెనుక చెప్పిన సాధ్యసాధన రూపములయిన ఏషణలలోనే అంతర్భవించుచున్నవి. కనుక, "ఏతావాన్ వై కామః" అని నిర్దేశించుట జరిగినది. ఏషణాద్వయము "కామ" శబ్దమునకు అర్థముగా గ్రహింపవలయును. బ్రహ్మవిద్యాఫలము కోరెడివారు ఈ ఏషణలను జయించి, వైరాగ్యవంతులు కావలసియుండును. ఈకాలమున, కామవాసనలు గల అవిద్యావంతుడగు బ్రహ్మచారి భార్యాపుత్రవిత్తాదులను కోరుకొనినట్లుగనే, యింతకు పూర్వము గూడ, కోరుకొనుచుండెను. ఇదే లోకస్థితి (మర్యాద). సృష్ట్యాదియందు ప్రజాపతి గూడ, అవిద్యచే భయపడి యేకాకిగా నుండుటకు కలతనొంది కామప్రేరితుడై ఆ మనోవికలత్వమును పోగొట్టుకొనుటకై స్త్రీని కోరి మిథునభావమునొంది సృష్టిని విస్తరింపజేసె నని చెప్పబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తస్మాదప్యేతర్హి ఏకాకీ కామయతే జాయా మే స్యాత్ అథ ప్రజాయేయ, అథ విత్తం మే స్యాత్ అథ కర్మ కుర్వీయేతి స యావదపి ఏతేషాం న ప్రాప్నోతి అకృత్స్న ఏవ తావన్మన్యతే"—

కనుక,ఆ ప్రజాపతి సృష్టిలో ఈ కాలమునందు గూడ భార్యాపరిగ్రహమునకు పూర్వము భార్య కావలెను, పుత్రులు కావలెను, ధనము కావలయును,దేవాదికర్మలను చేయవలయును అని తలంచుచున్నారు.

అతడు ఈవిధముగా కోరుకొనుచు భార్యా పుత్ర విత్తాదులను సంపాదించి, పరిపూర్ణుడను అని తలంచుచున్నాడు. వీనిలో నేది లోపించినను,తాను అపరిపూర్ణుడను అని తలంచుచున్నాడు.

"తస్యో కృత్స్నతా,మన ఏవ అస్య ఆత్మా వాగ్జాయా ప్రాణః ప్రజా........ యదిదం కించ తదిదం సర్వ మాప్నోతి య ఏవం వేద".

ఇప్పుడు పరిపూర్ణత కొఱకై సంపదుపాసన చెప్పబడుచున్నది.

నేను పరిపూర్ణుడను కాను, అని అనుకొనువానికి పరిపూర్ణత్వము ఇటుల సంభవించును. ఎటులనగా, ఈ దేహేంద్రియసంఘాతమునందు మనస్సు,వాక్కు,ప్రాణము, చక్షుస్సు, శ్రోత్రము శరీము ఉన్నవి. యజ్ఞమునకు యజమానుడు, పత్ని, పుత్రుడు గోహిరణ్యాది ధనము దేవతావిజ్ఞానము, క్రియ అను ఐదు అంశములు కలవు.ఇపుడు పరిపూర్ణత కొఱకై మనస్సును యజమానునిగను, వాక్కును యజమానపత్నిగను, ప్రాణమును పుత్రునిగను, చక్షుశ్శ్రోత్రములను విత్తముగను, శరీరమును క్రియ (కర్మ) గను, ఉపాసింపవలెను. దేహేంద్రియ సంఘాతమున మనస్సు ప్రాధాన్యము వహించుచున్నది.కావున మనస్సు ఆత్మగా కుటుంబయజమానునివలె పేర్కొనబడినది. జాయా పుత్ర విత్త కర్మలు మనస్సు ననుసరించి ప్రవర్తించుటచే మనస్సు ప్రధానము గనుక, ఆత్మగా కల్పింపబడెను. వాక్కు అనగా శబ్దము; చోదనావాక్యము. శ్రుతి వాక్యము మనస్సుచేత శ్రోత్రము ద్వారా గ్రహింపబడుచున్నది గనుక, భార్యవంటిది. ఈ మనోవాక్కుల చేతనే కర్మానుష్ఠానమునకై ప్రాణచేష్ట ప్రవర్తించును గనుక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాణము పుత్రుడు. గోహిరణ్యాది మానుషవిత్తము చక్షురింద్రియముచే గ్రహింపబడుచున్నది గనుక, చక్షురింద్రియమే గవాదిధనముగా పేర్కొనబడినది. ఇక దేవతా విజ్ఞానరూపమగు దైవవిత్తము శ్రోత్రేంద్రియము ద్వారా సంపాదింపబడుచున్నది గనుక, శ్రోత్రము దైవవిత్తముగా పేర్కొనబడినది. శరీరముచేత యాగాది కర్మ అనుష్ఠింపబడుచున్నది గనుక, శరీరమే కర్మగా ఉపాసనకొఱకు చెప్పబడినది. ఈవిధముగా అధ్యాత్మయజ్ఞము ప్రాఙ్క్త-యజ్ఞము అయినది. పఙ్క్తి-చ్ఛందస్సులో పాదమునకు అక్షరములు ఐదు ఉండును. బాహ్య యజ్ఞమునందు గూడ యజమానుడు బ్రహ్మ, హోత, అధ్వర్యుడు, ఉద్గాత-నలుగురు ప్రధాన ఋత్విక్కులు, యజమానుడు కలసి ఐదుగురు ఉందురు.

బాహ్య యజ్ఞమునకు కావలసిన జాయా పుత్ర విత్తములు పర్యాప్తముగా లేక పోవుటవలన పూర్ణత్వము లభింపనివారు కూడ, మనో వాక్ప్రాణ, చక్షుశ్శ్రోత్ర శరీరములయందు యజమానపత్నీ పుత్ర విత్త కర్మభావన చేసి పూర్ణత్వమును సంపాదించుకొనవలెను. యజ్ఞము పశు, పురుష సాధ్యము. ఆ పశువు, పురుషుడును పంచభూతములచే ఏర్పడినవారు గనుక పాఙ్క్త సంజ్ఞ గలవారగుచున్నారు. గవాదులవలె పురుషులు కూడ పాశబద్ధులై పశుత్వసామ్యము కలిగియున్నను, కర్మాధికారయోగ్యత బుద్ధివికాసములను బట్టి వేఱుగా గ్రహించుట జరిగినది. ఈ సమస్త చరాచర ప్రపంచము పంచభూతములచే నేర్పడినదే గనుక,ఈ జగత్తంతయు,పాఙ్క్తమే అగుచున్నది. సాధ్యసాధనాత్మకమగు ఈజగత్తు అంతయు సూత్రాత్మను నేనై యున్నాను అని సర్వాత్మయగు సూత్రాత్మను ప్రత్యగాత్మయందు అనుసంధానము చేసినవాడు (ఉపాసకుడు) సర్వాత్మభావమును పొందుచున్నాడు.

చతుర్థ బ్రాహ్మణము సమాప్తము.

అథ పంచమం బ్రాహ్మణమ్

(బా. యత్సప్తాన్నాని మేధయా తపసాఽజనయత్పితా. ఏక మస్య సాధారణం ద్వే దేవా నభాజయత్. త్రీణ్యాత్మనేఽకురుత పశుభ్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏకం ప్రాయచ్ఛత్.తస్మిన్సర్వం ప్రతిష్ఠితం యచ్చ ప్రాణితి యచ్చ న. కస్మాత్తాని న క్షీయన్తేఽద్యమానాని సర్వదా యో వై తామక్షితిం వేద సోఽన్నమత్తి ప్రతీకేన. స దేవానపి గచ్ఛతి స ఊర్జ ముపజీవతీతి శ్లోకాః. ౧

యత్సప్తాన్నాని మేధయా తపసాఽజనయత్పితేతి మేధయా హి తపసాఽ జనయత్పితా. ఏక మస్య సాధారణ మితీద మేవాస్య తత్సాధారణ మన్నం యదిద మద్యతే. స య ఏతదుపాస్తే న స పాప్మనో వ్యావర్తతే మిశ్రగ్ంహ్యేతత్. ద్వే దేవా నభాజయదితి హుతం చ ప్రహుతంచ తస్మాద్దేవేభ్యో జుహ్వతి ప్ర చ జుహ్వత్యథో ఆహు ర్దర్శపూర్ణమాసావితి. తస్మాన్నేష్టియాజుక స్స్యాత్. పశుభ్య ఏకం ప్రాయచ్ఛదితి తత్పయః. పయో హ్యేవాగ్రే మనుష్యాశ్చ పశవశ్చోపజీవన్తి తస్మాత్కుమారం జాతం ఘృతం వై వాగ్రే ప్రతిలేహయన్తి స్తనం వాఽనుధాపయన్త్యథ వత్సం జాతమాహు రతృణాద ఇతి. తస్మిన్సర్వం ప్రతిష్ఠితం, యచ్చ ప్రాణితి యచ్చ నేతి పయసి హీదగ్ం సర్వం ప్రతిష్ఠితం యచ్చ ప్రాణితి యచ్చ న. తద్యదిద మాహుః సంవత్సరం పయసా జుహ్వ దప పునర్మృత్యుం జయతీతి న తథా విద్యా ద్యదహరేవ జుహోతి తదహః పునర్మృత్యు మపజయ త్యేవంవిద్వాన్సర్వగ్ం హి దేవేభ్యోఽన్నాద్యం ప్రయచ్ఛతి కస్మాత్తాని న క్షీయంతేఽద్యమానాని సర్వదేతి పురుషో వా అక్షితిః స హీదమన్నం పునః పునర్జనయతే, యోవై తా మక్షితిం వేదేతి పురుషో వా అక్షితిః స హీద మన్నం ధియా ధియా జనయతే కర్మభి ర్యద్ధైతన్న కుర్యాత్క్షీయేత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హ సోఽన్నమత్తి ప్రతీకేనేతి ముఖం ప్రతీకం ముఖేనేత్యేతత్.
దేవానపిగచ్ఛతి స ఊర్జ ముపజీవతీతి ప్రశగ్ంసా. ౨

శం. భా. యత్సప్తాన్నాని మేధయా. అవిద్యాప్రస్తుతా. తత్రావిద్వానన్యాం దేవతా ముపాస్తేఽన్యోఽసావన్యోఽహ మస్మీతి వర్ణాశ్రమాభిమానః కర్మకర్తవ్యతయా నియతో జుహోత్యాది కర్మభిః కామప్రయుక్తో దేవాదీనా ముపకుర్వన్ సర్వేషాం భూతానాం లోక ఇత్యుక్తమ్. యథా చ స్వకర్మభి ర్యేనైకేన సర్వై ర్భూతై రసౌ లోకో భోజ్యత్వేన సృష్టః. ఏవ మసావపి జుహోత్యాది పాఙ్క్తకర్మభిః సర్వాణి భూతాని సర్వంచ జగదాత్మభోజ్యత్వేనాసృజత. ఏవమేకైకః స్వకర్మవిద్యానిరూప్యేణ సర్వస్య జగతో భోక్తా భోజ్యం చ సర్వస్య సర్వః కర్తా కార్యం చేత్యర్థః. ఏతదేవ చ విద్యాప్రకరణే మధువిద్యాయాం వక్ష్యామః. సర్వం సర్వస్య కార్యం మధ్విత్యాత్మైకత్వవిజ్ఞానార్థమ్. యదసౌ జుహోతీత్యాదినా పాఙ్క్తేన కామ్యేన కర్మణాఽఽత్మభోజ్యత్వేన జగ దసృజత విజ్ఞానేన చ - తజ్జగత్సర్వం సప్తధా ప్రవిభజ్యమానం కార్యకారణత్వేన సప్తాన్నాన్యుచ్యన్తే - భోజ్యత్వాత్. తేనాసౌ పితా తేషా మన్నానామ్. ఏతేషా మన్నానాం సవినియోగానాం సూత్రభూతాః సఙ్క్షేపతః ప్రకాశకత్వా దిమే మన్త్రాః.

యత్సప్తాన్నాని యదజనయ దితి క్రియావిశేషణమ్. మేధయా - ప్రజ్ఞయా, విజ్ఞానేన, తపసా చ - కర్మణా. జ్ఞానకర్మణీ ఏవహి మేధాతపశ్శబ్దవాచ్యే - తయోః ప్రకృతత్వాత్. నేతరే మేధాతపసే - అప్రకరణాత్. పాఙ్క్తం హి కర్మ జాయాది సాధనమ్. య ఏవం వేదేతి చానన్తరమేవ జ్ఞానం ప్రకృతమ్. తస్మాన్న ప్రసిద్ధయో ర్మేధాతపసో రాశఙ్కా కార్యా. అతో యాని యత్సప్తాన్నాని జ్ఞానకర్మభ్యాం జనితవాన్ పితా - తాని ప్రకాశయిష్యామ ఇతి వాక్యశేషః. ౧

తత్ర మన్త్రాణా మర్థ స్తిరోహితత్వా త్ప్రాయేణ దుర్విజ్ఞేయో భవతీతి తదర్థ వ్యాఖ్యానాయ బ్రాహ్మణం ప్రవర్తతే. తత్ర యత్సప్తాన్నాని మేధయా తపసాఽజనయత్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పితేత్యస్య కోఽర్థ ఉచ్యత ఇతి హి శబ్దేనైవ వ్యాచష్టే ప్రసిద్ధార్థావద్యోతకేన. ప్రసిద్ధో హ్యస్య మన్త్రస్యార్థ ఇత్యర్థః. యదజనయదితి చానువాదస్వరూపేణ మన్త్రేణ ప్రసిద్ధార్థతైవ ప్రకాశితా. అతో బ్రాహ్మణ మవిశఙ్క్యైవాహ - మేధయా హి తపసాఽజనయత్పితేతి.

నను కథం ప్రసిద్ధతాస్యార్థస్యేతి. ఉచ్యతే - జాయాది కర్మాన్తానాం లోకఫల సాధనానాం పితృత్వం తావత్ ప్రత్యక్షమేవ, అభిహితం చ "జాయా మే స్యా" దిత్యాదినా. తత్ర చ దైవం విత్తం - విద్యా కర్మ పుత్రశ్చ ఫలభూతానాం లోకానాం సాధనం స్రష్టృత్వం ప్రతీత్యభిహితం వక్ష్యమాణం చ ప్రసిద్ధమేవ.

తస్మాద్యుక్తం వక్తుం మేధయేత్యాది. ఏషణాహి ఫలవిషయా ప్రసిద్ధైవచ లోకే. ఏషణా చ జాయాదీత్యుక్తం "ఏతావాన్వై కామ" ఇత్యనేన. బ్రహ్మవిద్యా విషయే చ సర్వైకత్వాత్కామానుపపత్తేః. ఏతేనాశాస్త్రీయ ప్రజ్ఞా తపోభ్యాం స్వాభావికాభ్యాం జగత్స్రష్టృత్వ ముక్తమేవ భవతి.

స్థావరాన్తస్య చానిష్టఫలస్య కర్మవిజ్ఞాన నిమిత్తత్వాత్. వివక్షితస్తు శాస్త్రీయ ఏవ సాధ్యసాధనభావః - బ్రహ్మవిద్యావిధిత్సయా తద్వైరాగ్యస్య వివక్షితత్వాత్ - సర్వో హ్యయం వ్యక్తావ్యక్తలక్షణ స్సంసారోఽశుద్ధోఽనిత్యః సాధ్యసాధనరూపో దుఃఖోఽవిద్యావిషయ ఇత్యేతస్మా ద్విరక్తస్య బ్రహ్మవిద్యాఽఽరబ్ధవ్యేతి.

తత్రాన్నానాం విభాగేన వినియోగ ఉచ్యతే - ఏకమస్య సాధారణమితి మన్త్ర పదం తస్య వ్యాఖ్యానం ఇదమేవాస్య తత్సాధారణ మన్నమిత్యుక్తమ్. అస్య - భోక్తృ సముదాయస్య. కింతత్ యదిద మద్యతే - భుజ్యతే సర్వైః ప్రాణిభి రహన్యహని తత్సాధారణం - సర్వభోక్త్రర్థ మకల్పయత్పితా సృష్ట్వాఽన్నమ్.

స య ఏతత్సాధారణం సర్వప్రాణభృత్స్థితికరం భుజ్యమాన మన్న ముపాస్తే- తత్పరో భవతీత్యర్థః. ఉపాసనం హి నామ తాత్పర్యం దృష్టం లోకే గురుముపాస్తే రాజాన ముపాస్త ఇత్యాదౌ. తస్మా చ్ఛరీరస్థిత్యర్థా న్నోపభోగప్రధానః - నాదృష్టార్థ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కర్మప్రధాన ఇత్యర్థః. సః - ఏవంభూతో న పాప్మనః - అధర్మాద్వ్యావర్తతే - న విముచ్యత ఇత్యేతత్. తథాచ మన్త్రవర్ణః "మోఘమన్నం విన్దత" ఇత్యాదిః. స్మృతిరపి "నాత్మార్థం పాచయేదన్నమ్" "అప్రదాయైభ్యో యో భుఙ్క్తే స్తేన ఏవ సః" "అన్నాదే భ్రూణహా మార్ష్టి ఇత్యాదిః.

కస్మాత్పునః పాప్మనో న వ్యావర్తతే. మిశ్రం హ్యేతత్ - సర్వేషాం హి స్వం తదప్రవిభక్తం - యత్ప్రతిదినం భుజ్యతే - సర్వభోజ్యత్వాదేవ. యో ముఖే ప్రక్షిప్యమాణోఽపి గ్రాసః పరస్య పీడాకరో దృశ్యతే-మమేదం స్యాదితి హి సర్వేషాం తత్రాశా, ప్రతిబద్ధా. తస్మాన్న పర మపీడయిత్వా గ్రసితుమపి శక్యతే. "దుష్కృతం హి మనుష్యాణా" మిత్యాది స్మరణాచ్చ.

గృహిణా వైశ్వదేవాఖ్యమన్నం యదహన్యహని నిరూప్యత ఇతి కేచిత్.తన్న. సర్వభోక్తృసాధారణత్వం వైశ్వదేవాఖ్యస్యాన్నస్య. తన్న సర్వప్రాణభృద్భుజ్యమానాన్నవత్ ప్రత్యక్షమ్. నాపి యదిదమద్యత ఇతి తద్విషయం వచన మనుకూలమ్. సర్వప్రాణభృద్భుజ్యమానాన్నాన్తఃపాతిత్వాచ్చ వైశ్వదేవాఖ్యస్య యుక్తం శ్వచాణ్డాలాద్యాద్యస్యాన్నస్య గ్రహణం వైశ్వదేవవ్యతిరేకేణాపి శ్వచాణ్డాలాద్యాద్యన్నదర్శనాత్తత్ర యుక్తం యదిద మద్యత ఇతి వచనమ్.

యదిహి తన్నగృహ్యేత సాధారణశబ్దేన -పిత్రాఽసృష్టత్వావినియుక్తత్వే తస్య ప్రసజ్యేయాతాం. ఇష్యతే హి తత్సృష్టత్వం తద్వినియుక్తత్వం చ సర్వస్యాన్న జాతస్య. నచ వైశ్వదేవాఖ్యం శాస్త్రోక్తం కర్మ కుర్వతః పాప్మనోఽవినివృత్తిర్యుక్తా. నచ తస్య ప్రతిషేధోఽస్తి. నచ మత్స్యబన్ధనాదికర్మవత్ స్వభావజుగుప్సిత మేతత్ - శిష్టనిర్వర్త్యత్వాత్. అకరణేచ ప్రత్యవాయశ్రవణాత్. ఇతరత్ర చ ప్రత్యవాయోపపత్తేః. "అహమన్న మన్న మదన్త మద్మి" ఇతి మన్త్రవర్ణాత్.

ద్వే దేవా నభాజయదితి మన్త్రపదం యే ద్వే అన్నే సృష్ట్వా దేవానభాజయత్. కే తే ద్వే ఇతి. ఉచ్యతే - హుతంచ హుతమిత్యగ్నౌ హవనమ్. ప్రహుతం-హుత్వా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బలిహరణమ్. యస్మాద్ద్వే ఏతే అన్నే హుత ప్రహుతే దేవా నభాజయత్పితా - తస్మా దేత ర్హ్యపి గృహిణః కాలే దేవేభ్యో జుహ్వతి - దేవేభ్య ఇదమన్న మస్మాభిర్దీయమాన మితి మన్వానాః జుహ్వతి ప్రజుహ్వతి చ - హుత్వాచ బలిహరణం చ కుర్వత ఇత్యర్థః. అన్యో - అప్యన్యే ఆహుః - ద్వే అన్నే పిత్రా దేవేభ్యః ప్రత్తే న హుత ప్రహుతే కింతర్హి దర్శపూర్ణమాసావితి. ద్విత్వశ్రవణావిశేషా దన్యత్ర ప్రసిద్ధత్వా చ్చ హుతప్రహుతే ఇతి ప్రథమః పక్షః.

యద్యపి ద్విత్వం హుతప్రహుతయో స్సమ్భవతి -తథాఽపి శ్రౌతయోరేవ తు దర్శపూర్ణమాసయో ర్దేవాన్నత్వం ప్రసిద్ధతరం - మన్త్రప్రకాశితత్వాత్. గుణప్రధాన ప్రాప్తౌ చ ప్రధానే ప్రథమతరాఽవగతిః - దర్శపూర్ణమాసయోశ్చ ప్రాధాన్యం హుత ప్రహుతాపేక్షయా. తస్మా త్తయోరేవ గ్రహణం యుక్తం ద్వే దేవానభాజయదితి.

యస్మా ద్దేవార్థ మేతే పిత్రా ప్రక్లృప్తే దర్శపూర్ణమాసాఖ్యే అన్నే తస్మా త్తయో ర్దేవార్థత్వావిఘాతాయ నేష్టియాజుకః - ఇష్టియజనశీలః. ఇష్టిశబ్దేన కిల కామ్యా ఇష్టయః శాతపథీయం ప్రసిద్ధి రతాచ్ఛీల్యప్రత్యయప్రయోగా త్కామ్యేష్టి యజన ప్రధానో న స్యా దిత్యర్థః.

పశుభ్య ఏకం ప్రాయచ్ఛదితి - యత్పశుభ్య ఏకం ప్రాయచ్ఛత్పితా - కింపున స్తదన్నం తత్పయః. కథం పున రపగమ్యతే పశవోఽస్యాన్నస్య స్వామిన ఇత్యత ఆహ - పయోహి అగ్రే - ప్రథమం యస్మాన్మనుష్యాశ్చ పశవశ్చ పయ ఏవోప జీవ న్తీత్యుచితం హి తేషాం తదన్నం అన్యథా కథం తదేవాగ్రే నియమేనోప జీవేయుః.

కథమగ్రే తదేవోపజీవ న్తీతి. ఉచ్యతే - మనుష్యాశ్చ పశవశ్చ యస్మా త్తేనై వాన్నేన వర్తన్తేఽద్యత్వేఽపి - యథా పిత్రా ఆదౌ వినియోగః కృతః - తస్మా త్కుమారం - బాలం జాతం ఘృతంవా త్రైవర్ణికా జాతకర్మణి జాతరూపసంయుక్తం ప్రతిలేహయన్తి - ప్రాశయన్తి స్తనంవాఽనుధాపయన్తి - పశ్చాత్పాయయన్తి. యథా సమ్భవ మన్యేషాం స్తనమేవాగ్రే ధాపయన్తి మనుష్యేభ్యోఽన్యేషాం పశూనామ్. అథ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వత్సం జాత మాహుః కియత్పరిమాణో వత్స ఇత్యేవం పృష్టా స్సన్తో౽తృణాద ఇతి. నాద్యాపి తృణమత్త్యతీవ బాలః - పయసైవాద్యాపి వర్తత ఇత్యర్థః.

యచ్చాగ్రే జాతకర్మాదౌ ఘృత ముపజీవన్తి యచ్చేతరే పయ ఏవ - తత్సర్వథా౽పి పయ ఏవోపజీవన్తి - ఘృతస్యాపి పయోవికారత్వా త్పయస్త్వమేవ. కస్మాత్పున స్సప్తమం సత్ పశ్వన్నం చతుర్థత్వేన వ్యాఖ్యాయతే. కర్మసాధనత్వాత్. కర్మ హి పయస్సాధనాశ్రయ మగ్నిహోత్రాది. తచ్చ కర్మ సాధనం విత్తసాధ్యం వక్ష్యమాణస్యాన్నత్రయస్య సాధ్యస్య. యథా దర్శపూర్ణమాసౌ పూర్వోక్తావన్నే. అతః కర్మాపేక్షత్వాత్కర్మణా సహ పిణ్డీకృత్యోపదేశః.

సాధనత్వావిశేషాదర్థసమ్బన్ధా దానన్తర్య మకారణమితి చ. వ్యాఖ్యానప్రతిపత్తిసౌకర్యాచ్చ. సుఖం హి నైరన్తర్యేణ వ్యాఖ్యాతుం శక్యన్తే౽న్నాని, వ్యాఖ్యాతాని చ సుఖం ప్రతీయన్తే.

తస్మిన్ సర్వం ప్రతిష్ఠితం యచ్చ ప్రాణితి యచ్చ నేత్యస్య కో౽ర్థ ఇతి. ఉచ్యతే - తస్మిన్ - పశ్వన్నే పయసి సర్వం - అధ్యాత్మాధిభూతాధిదైవలక్షణం కృత్స్నం జగత్ప్రతిష్ఠితం యచ్చ ప్రాణితి - ప్రాణచేష్టావత్. యచ్చ న - స్థావరం శైలాది. తత్రచ హిశబ్దేనైవ ప్రసిద్ధ్యవద్యోతకేన వ్యాఖ్యాతమ్.

కథం పయోద్రవ్యస్య సర్వప్రతిష్ఠాత్వమ్. కారణత్వోపపత్తేః. కారణత్వం చాగ్నిహోత్రాది కర్మసమవాయిత్వం అగ్నిహోత్రాద్యాహుతి విపరిణామాత్మకం చ జగత్కృత్స్నమితి శ్రుతిస్మృతివాదాః శతశో వ్యవస్థితాః. అతో యుక్తమేవ హిశబ్దేన వ్యాఖ్యానమ్. యత్తద్బ్రాహ్మణాన్తరేష్విదమాహుః - సంవత్సరం పయసా జుహ్వ దప పునర్మృత్యుం జయతీతి -సంవత్సరేణ కిల త్రీణి షష్టిశతాన్యాహుతీనాం - తేషచ ఆహుతీనాం సప్త చ శతాని వింశతిశ్చేతి యాజుష్మతీరిష్టకా అభిసమ్పద్యమానాః సంవత్సరస్య చాహోరాత్రాణి సంవత్సర మగ్నిం ప్రజాపతి మాప్నువన్తి.

ఏవం కృత్వా సంవత్సరం జుహ్వదపజయతి పునర్మృత్యుం - ఇతః ప్రేత్య దేవేషు సమ్భూతః పునర్మ్రియత ఇత్యర్థః. ఇత్యేవం బ్రాహ్మణవాదా ఆహుః - న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తథా విద్యాత్ - న తథా ద్రష్టవ్యమ్. యదహరేవ జుహోతి- తదహః పునర్మృత్యు మపజయతి - న సంవత్సరాభ్యాస మపేక్షతే ఏవం విద్వాన్ సన్ - యదుక్తం పయసి హీదం సర్వం ప్రతిష్ఠితం - పయ ఆహుతివిపరిణామాత్మకత్వా త్సర్వస్యేతి. తదేకేనైవాహ్నా జగదాత్మత్వం ప్రతిపద్యతే. తదుచ్యతే - అపజయతి పునర్మృత్యుం - పునర్మరణం సకృన్మృత్వా - విద్వాన్ శరీరేణ వియుజ్య స సర్వాత్మా భవతి - న పునర్మరణాయ పరిచ్ఛిన్నం శరీరం గృహ్ణాతీత్యర్థః.

కఃపునస్తేషు సర్వాత్మప్రాప్త్యా మృత్యు మపజయతీతి. ఉచ్యతే - సర్వం - సమస్తంహి - యస్మాద్దేవేభ్యః సర్వేభ్యోఽన్నాద్యం - అన్నమేవ తదద్యంచ. సాయం ప్రాత రాహుతిప్రక్షేపేణ ప్రయచ్ఛతి. తద్యుక్తం సర్వ మాహుతిమయ మాత్మానం కృత్వా సర్వదేవాన్నరూపేణ సర్వైర్దేవై రేకాత్మభావం గత్వా సర్వదేవమయో భూత్వా పునర్న మ్రియత ఇతి. అప్యేతదప్యుక్తం బ్రాహ్మణేన బ్రహ్మ వై స్వయంభు స్తపో ఽతప్యత తదైక్షత న వై తపస్యానన్త్య మస్తి హన్తాహం భూతేష్వాత్మానం జుహవాని భూతాని చాత్మనీతి తత్సర్వేషు భూతేష్వాత్మానం హుత్వా భూతాని చాత్మని సర్వేషాం భూతానాం శ్రైష్ఠ్యం స్వారాజ్య మాధిపత్యం పర్యైదితి.

కస్మాత్తాని న క్షీయన్తేఽద్యమానాని సర్వదేతి - యదా పిత్రాన్నాని సృష్ట్వా సప్త పృథక్పృథగ్భోక్తృభ్యః ప్రత్తాని - తదా ప్రభృత్యేవ తైర్భోక్తృభి రద్యమానాని - తన్నిమిత్తత్వా త్తేషాం స్థితేః. సర్వదా - నైరన్తర్యేణ. కృత క్షయోపపత్తేశ్చ యుక్త స్తేషాం క్షయః. నచ తాని క్షీయమాణాని - జగతోఽవిభ్రష్టరూపేణైవావస్థానదర్శనాత్. భవితవ్యం చాక్షయకారణేన - తస్మాత్ కస్మాత్పున స్తాని న క్షీయన్త ఇతి ప్రశ్నః.

తస్యేదం ప్రతివచనం - పురుషో వా అక్షితిః - యథాఽసౌ పూర్వ మన్నానాం స్రష్టాఽసీత్పితా మేధయా జాయాదిసమ్బద్ధేన చ పాఙ్క్తకర్మణా భోక్తా చ - తథా యేభ్యో దత్తాన్యన్నాని తేఽపి తేషా మన్నానాం భోక్తారోఽపి సన్తః పితర ఏవ మేధయా తపసా చ జనయన్తి తాన్యన్నాని. తదేత దభిధీయతే -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పురుషో వై- యోఽన్నానాం భోక్తా సోఽక్షితిః - అక్షయహేతుః. కథ మస్యాక్షితిత్వ మితి. ఉచ్యతే - స హి - యస్మాదిదం - భుజ్యమానం సప్తవిధం కార్యకారణ లక్షణం క్రియాఫలాత్మకం పునఃపునః - భూయోభూయో జనయతే - ఉత్పాదయతి ధియా ధియా - తత్తత్కాలభావిన్యా తయా తయా ప్రజ్ఞయా, కర్మభిశ్చ - వాఙ్మనః కాయచేష్టితైః, యత్ - యది హ్యేతత్సప్తవిధ మన్న ముక్తం - క్షణమాత్రమపి నకుర్యాత్ప్రజ్ఞయా కర్మభిశ్చ. తతో విచ్ఛిద్యేత - భుజ్యమానత్వాత్సాతత్యేన క్షీయేత హ. తస్మా ద్యథైవాయం పురుషో భోక్తాన్నానాం నైరన్తర్యేణ యథాప్రజ్ఞం యథా కర్మ చ కరోత్యపి - తస్మాత్పురుషోఽక్షితిః - సాతత్యేన కర్తృత్వాత్. తస్మా ద్భుజ్యమానా న్యప్యన్నాని న క్షీయన్త ఇత్యర్థః.

అతః ప్రజ్ఞాక్రియాలక్షణ ప్రబన్ధారూఢః సర్వలోక స్సాధ్యసాధనలక్షణః క్రియాఫలాత్మకః సంహతానేక ప్రాణికర్మ వాసనాసన్తానావష్టబ్ధత్వాత్ క్షణికోఽశుద్ధోఽసారో నదీస్రోతః ప్రదీపసన్తానకల్పః కదళీస్తమ్భవ దసారః ఫేన మాయా మరీచ్యమ్బు స్వప్నాదిసమ స్తదాత్మగతదృష్టీనా మవికీర్యమాణో నిత్య స్సార వానివ లక్ష్యతే. తదేత ద్వైరాగ్యార్థ ముచ్యతే ధియా ధియా జనయతే కర్మభి ర్యద్ధై తన్న కుర్యాత్ క్షీయేత హేతి. విరక్తానాం హి తస్మాద్బ్రహ్మవిద్యాఽఽరబ్ధవ్యా చతుర్థప్రముఖేనేతి.

యో వై తా మక్షితిం వేదేతి - వక్ష్యమాణాన్యపి త్రీణ్యన్నా న్యస్మిన్నవసరే వ్యాఖ్యాతాన్యేవేతి కృత్వా తేషాం యాథాత్మ్యవిజ్ఞానఫల ముపసంహ్రియతే. యో వై తా మక్షితిం - అక్షయహేతుం యథోక్తం వేద - పురుషో వా అక్షితి స్స హీద మన్నం ధియా ధియా జనయతే కర్మభిర్యద్ధై తన్నకుర్యాత్ క్షీయేత హేతి. సోఽన్నమత్తి ప్రతీకేనేత్యస్యార్థ ఉచ్యతే - ముఖం - ముఖ్యత్వమ్. ప్రాధాన్య మిత్యేతత్. ప్రాధాన్యేనైవాన్నానాం పితుః పురుషస్యాక్షితిత్వం యో వేద - సోఽన్నమత్తి. నాన్నం ప్రతి గుణభూతస్సన్- యథాఽజ్ఞ స్తథా విద్వా నన్నానా మాత్మభూతో భోక్తైవ భవతి- న భోజ్యతా మాపద్యతే. స దేవానపి గచ్ఛతి స ఊర్జ ముపజీవతి దేవానపి గచ్ఛతి - దేవాత్మభావం ప్రతిపద్యతే. ఊర్జం-అమృతం సోపజీవతీతి యదుక్తం సా ప్రశంసా- నాపూర్వార్థోఽన్యోఽస్తి. ౨

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సప్తాన్నసృష్టి - తద్విభాగము -

"యత్ సప్తాన్నాని మేధయా తపసా అజనయత్పితా అపిగచ్ఛతి స ఊర్జ ముపజీవతి ఇతి శ్లోకాః"

భా.ప్ర. "యః అన్యాం దేవతాం ఉపాస్తే" అను వాక్యముతో దేవతాభేదదర్శనము ప్రస్తావింపబడినది. ఆ భేదదర్శనమునకు "న స వేద" అని అవిద్య కారణముగా ప్రదర్శింపబడినది. వర్ణాశ్రమాభిమానముతో యాగహోమాది కర్మలను భోగాభిలాషతో అనుష్ఠించువారుకూడ దేవతలకు ఉపకరించుచు, వారికి, సర్వభూతములకు భోగ్యమై యున్నారు. లోకములయందు నివసించు ప్రాణులయొక్క కర్మానుసారముగనే భోగ్య సంపద యేర్పడుచున్నది. ఒకచోట చేరిన ప్రాణులుకూడ, ఒకరికొకరు భోగ్యమగు చున్నారు. ఈవిధముగా నిఖిల ప్రాణులకు కర్మానుసారముగ కర్తృ కార్య రూపము భోక్తృ భోగ్య రూపము రెండును, ఏర్పడుచున్నవి. అవిద్యావంతుడు హోమాది వైదిక కర్మలను అనుష్ఠించుటచేతను, అగ్నీంద్రాది దేవతావిజ్ఞానము చేతను తనకు భోజ్యముగా జగత్తును సృజించెను. ఆ జగత్తు ఏడువిధములుగా విభజింపబడి కార్య కారణరూపముతో నున్నదని ఈ సప్తాన్నబ్రాహ్మణమున చెప్పబడుచున్నది. కావున, భోజ్యసృష్టికి కారణభూతుడు (తండ్రి) జ్ఞానకర్మానుష్ఠాత అయి యున్నాడు.ఆ సప్తాన్న ములకు వినియోగమును సూత్రప్రాయముగా ఈమంత్రములు ప్రకాశింపజేయుచున్నవి.

పితా - ప్రజాపతి, మేధయా-ప్రజ్ఞచేతను, అనగా విజ్ఞానముచేతను, తపసా - కర్మచేతను, సప్త అన్నాని - ఏడు అన్నములను, యత్ అజనయత్ - ఏవిధముగా సృజించెనో, ఆ సప్తాన్నములను వివరించెదము.

పూర్వకల్పమునందు విహిత ప్రతిషిద్ధ జ్ఞానకర్మలను అనుష్ఠించినవారు కర్మ ద్వారా ఉత్తర కల్పసృష్టికి కారణభూతులైన సర్వప్రాణులును, పితృశబ్దము చేత వివక్ష చేసి చెప్పబడుచున్నారు. ఉత్తరసృష్టి ప్రాణికర్మాధీనము అని వాని భావము. ఇచట మేధాశబ్దమునకు గ్రంథార్థధారణాశక్తి అను ప్రసిద్ధమైన అర్థము గ్రహింపబడ లేదు. అట్లే "తపసా" అను పదము చేత కృచ్ఛ్ర చాంద్రాయణాది తపస్సు గ్రహింప బడలేదు. సృష్టిప్రకరణమున, జాయా పుత్ర విత్తసాధ్యమగు కర్మయు, "య ఏవం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేద"అని జ్ఞానము కారణముగా పేర్కొనబడుటచే, "మేధా"పదము చేత జ్ఞానము, "తపః" పదముచేత కర్మ అను అర్థములు గ్రహింపబడినవి. ౧

"యత్ సప్తాన్నాని మేధయా తపసాఽజనయత్పితేతి మేధయాహి తపసాఽజనయత్పితా ఏకమస్య సాధారణ మితి ఇదమేవాస్య తత్సాధారణం అన్నం యదిద మద్యతే స ఏతదుపాస్తే న స పాప్మనో వ్యావర్తతే మిశ్రం హ్యేతత్" -

పూర్వ మంత్రముయొక్క అర్థము ఈబ్రాహ్మణము చేత వ్యాఖ్యానింపబడు చున్నది. "పితా" అను పదము చేత జాయా, పుత్ర, విత్త, కర్మసాధనములు గల స్రష్ట ప్రసిద్ధముగా చెప్పబడుచున్నాడు. దైవవిత్తము జ్ఞానము, ఉపాసన, విద్య అను నామములతో వ్యవహరింపబడుచున్నది. విద్య (ఉపాసన) చేత దేవలోకజయము, కర్మచేత పితృలోకజయము, పుత్రునిచేత మనుష్యలోకజయము ఫలముగా చెప్పబడు చున్నవి. "సోఽకామయత జాయా మే స్యాత్ అథ ప్రజాయేయ అథ విత్తం మే స్యాత్ అథ కర్మ కుర్వీయ ఇతి ఏతావాన్ వై కామః"అను గ్రంథముచేత దారా, పుత్ర, విత్తైషణలు కలవారికే సంసారమునందు ప్రవృత్తి, ఇహలోక పరలోకఫలభోగము వర్ణింపబడినవి. అద్వితీయ బ్రహ్మవస్తువునందు మిథ్యాజ్ఞానజనిత రాగము సంభ వింపదు గనుక, బ్రహ్మాత్మజ్ఞానముచేత పొందదగిన మోక్షమునందు విషయరాగ స్వరూపమైన కామమునకు అవకాశము లేదు. కనుక "ఏతావాన్ వై కామః" అని అవిద్యావిషయమున భోగభూమియందు కామము పరిమితమైనదిగా వర్ణింపబడినది. మఱియు "కామః" అని ఏకవచనముచేత స్వాభావిక విషయాభిలాషలు గూడ గ్రహింపబడినవి. శాస్త్రీయ జ్ఞానకర్మల చేత ఊర్ధ్వలోకభోగములు సంప్రాప్తములు కాగా, స్వాభావిక (అశాస్త్రీయ) జ్ఞాన కర్మలచేత స్థావరాంత అనిష్టఫలప్రాప్తి కలుగు చున్నది. ఈవిధముగా శాస్త్రీయ, అశాస్త్రీయ జ్ఞానకర్మలు రెండును సృష్టికి, భోగము నకు కారణమగుచున్నవి. ఇచట శాస్త్రీయ జ్ఞానకర్మఫలమును ప్రతిపాదించుచున్నారు.

ఉపనిషత్తునందు మోక్షసాధనముగా బ్రహ్మవిద్యను చెప్పదలచి ఆ బ్రహ్మ విద్యకు సాధనముగా వైరాగ్యమును బోధించుటకై శాస్త్రీయ జ్ఞానకర్మలను శ్రుతి నిరూపించుచున్నది. శాస్త్రీయ జ్ఞానకర్మానుష్ఠానము చేయగా వ్యాకృత, అవ్యాకృత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లక్షణమగు ఈ సంసారము (ప్రపంచము) అంతయు ఫలసాధనములతో నిండి, మలినమై (దోషభూయిష్ఠమై), అనిత్యమై దుఃఖమును కలిగించుచు అవిద్యాపరిధి లోనిది అని తెలియగలడు. దానివలన ఇహాముత్రార్థ ఫలభోగవిరాగము కలిగి బ్రహ్మ విద్యను సంపాదించి మోక్షము పొందగలడు. అశాస్త్రీయ జ్ఞానకర్మలను ఎన్ని నాళ్లు అనుష్ఠించినను వైరాగ్యము కలుగనేరదు గనుక, బ్రహ్మవిద్యకు ఉపయోగింపదు. ఈకారణముచేతనే బ్రహ్మవిద్యాంగముగా శాస్త్రీయ జ్ఞానకర్మలను శ్రుతి ముందు ప్రతిపాదించుచున్నది.

ఇపుడు సప్తాన్నములను విభజించి వానికి వినియోగము చెప్పబడుచున్నది. "ఏకమస్య సాధారణమ్ - సర్వప్రాణులు ప్రతిదినము భుజించు ఆహారము సాధారణ మయి యున్నది. అనగా దేవతలకు, పితరులకు, మనుష్యులకు, పశు, కీట, పక్షి, పిపీలికాదులకు గూడ శరీరము నిలుచుటకై యీ అన్నము సృజింపబడినది. కనుక, మనము తీసికొను ఆహారములో కొంత సంవిభాగము చేసి యితర ప్రాణులకు నందియ్యవలెను. అట్లుగాక తానొక్కడే తన శరీరభోగమునకై యీ అన్నమును సేవించుచు అదృష్టార్థకర్మయందు వినియోగించడో అతడు పాపమునుండి విము క్తుడు కాడు. "మోఘమన్నం విందతే" - దేవతానివేదనము లేక, అన్నమును స్వీకరించినవాడు జ్ఞానదుర్బలుడు అని శ్రుతి చెప్పుచున్నది. "న ఆత్మార్థం పాచయే దన్నం అప్రదాయాన్యేభ్యః యే భుక్తే స్తేన ఏవ సః" మొదలగు స్మృతులు తనకు మాత్రమే అన్నము వండుకొనరాదనియు, ఇతర ప్రాణులకు పెట్టక, భుజించిన వాడు ఇతరుల సొత్తును హరించినవాడే యనియు చెప్పుచున్నవి. అన్నదానము వలన పాపపరిమార్జన మగుననియు "అన్నాదేః భ్రూణహా మార్ష్టి" అని స్మృతి చెప్పుచున్నది. ఎందువలననగా, ఈ అన్నము మిశ్రమమైనది. ఇతరులకు గూడ దానియందు భాగము కలదు. ఇతరులకు పెట్టకపోయిన, ఆ భాగమును హరించినట్లే కదా! మనము నోటిలో పెట్టుకొను కబళము (ఆహారము) మీద ఇతర ప్రాణులదృష్టి పడును. వారికి వ్యథ కలిగించును. నాకు, ఈ ఆహారము లభించిన బాగుండు నను ఆశ కలుగును. కనుక, మన ఆహారములో కొలదియైనను, మరియొక ప్రాణికి విభజించి యిచ్చుట యుక్తము. "దుష్కృతం హి మనుష్యాణాం అన్న మాశ్రిత్య తిష్ఠతి" మానవుల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యొక్క పాపము వారి అన్నమును ఆశ్రయించి యుండును అను స్మృతి కూడ ఇతరులకు అన్నమును విభజించి యివ్వనిచో, పాపము వచ్చును అని బోధించు చున్నది. కొందఱు ఈ సాధారణ అన్నమును వివరించుచు, గృహస్థ వైశ్వదేవ అన్నము అని వ్యాఖ్యానించిరి. అది సర్వసాధారణము కాదు.

వైశ్వదేవాన్నము కూడ "యదిద మద్యతే" అందఱి చేత ఏది తినబడు చున్నదో - అని చెప్పుటవలన సర్వప్రాణులచే సాధారణముగా భుజింపబడు అన్నములో చేరును. వైశ్వదేవాన్నము కంటె వేఱుగా శ్వ (కుక్క), చండా లాదులచే భుజింపబడు అన్నము కూడ, ఇచట గ్రహించుట యుక్తము. అట్లు కానిచో, ఆ అన్నసృష్టి వినియోగములను చెప్పని దోషము వాటిల్లును. ప్రజాపతిచే ప్రాణులందఱకు వారి కర్మానుసారము అన్నము సృజింపబడినది అనియే కదా యీ ప్రకరణమున చెప్పవలసి యున్నది. ఇదిగాక, ఈ సాధారణాన్నమును వైశ్వదేవాన్న ముగా గ్రహించినచో, "న స పాప్మనో వ్యావర్తతే" వాడు పాపము నుండి విముక్తుడు కాడు. అనగా పాపసంబంధము చెప్పబడుచున్నది. శాస్త్రోక్తమైన వైశ్వదేవకర్మ చేయువానికి పాపసంబంధము యుక్తము కాదు. నిషేధించిన పని చేసినపుడు గదా, పాపము వాటిల్లును. మఱియు మత్స్యబంధనకర్మ వలె వైశ్వదేవకర్మ జుగుప్సితము, నింద్యము కాదు. శిష్టులు ఆచరించుచున్నారు. వైశ్వదేవము చేయని యెడల ప్రత్య వాయము (అనర్థము) చెప్పబడుచున్నది. కనుక, "సాధారణ మన్నమ్" వైశ్వ దేవాన్నమని చెప్పరాదు. దేవ, మనుష్య, పశు, పిపీలికాది సాధారణమైన అన్నమునే గ్రహింపవలయును. "అహమన్నం అన్నం అదంత మద్మి" - ఇతరులకు పెట్టక, నన్ను తినువానిని అన్నమగు నేను భక్షింతును అనురీతిగా తనకొఱకే అన్నమును వినియోగించువానికి ప్రత్యవాయము కూడ చెప్పబడినది.

"ద్వే దేవాన్ అభాజయదితి హుతం చ ప్రహుతంచ తస్మాత్ దేవేభ్యో జుహ్వతి ప్రచజుహ్వతి అథో ఆహుః దర్శపూర్ణమాసావితి తస్మాత్ న ఇష్టియాజుకః స్యాత్" -

ప్రజాపతి మఱియు రెండు అన్నములను సృజించి దేవతల కిచ్చెను. ఆ రెండు అన్నములు హుతము, ప్రహుతము అని చెప్పబడుచున్నవి. దేవతలకై అగ్నియందు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యిచ్చు అన్నము, లేదా ద్రవ్యము హుతము అను సంజ్ఞ కలది. హోమానంతరము చేయబడు బలిహరణము ప్రహుతము. గృహస్థులు ఈ ప్రస్తుతకాలము నందును, ఈ అన్నములను; అనగా హుత ప్రహుతములను ఇచ్చుచున్నారు. అథో ఆహుః దర్శపూర్ణమాసావితి - మఱికొందఱు ప్రజాపతిచేత దేవతలకు ఇవ్వబడిన రెండు అన్నములు హుత ప్రహుతములు కావు, దర్శపూర్ణమాసాన్నములు అని చెప్పుచున్నారు. హుత ప్రహుతములు ఔపాసనాగ్నియందు ఇవ్వబడునవి స్మృత్యుక్తములు. దర్శపూర్ణమాసాన్నములు శ్రౌతములు. శ్రుతిచే వివరింపబడు అన్నములనే గ్రహించునపుడు శ్రుతిప్రాధాన్యము ననుసరించి దర్శపూర్ణమాసాన్నములనే గ్రహించుట యుక్తము.

అనంతర వాక్యము "తస్మాత్ న ఇష్టియాజుకః స్యాత్" కనుక, కామ్యేష్టి యజన స్వభావము కలవాడు కాకూడదు అని నిషేధించుటలో దేవప్రధానములగు దర్శపూర్ణమాసలను అవశ్యము అనుష్ఠింపవలెనని తెలియును. కనుక, నిత్యములగు దర్శపూర్ణమాసాన్నములు దేవతల కిచ్చిన అన్నద్వయముగా గ్రహింపనగును.

"పశుభ్య ఏకం ప్రాయచ్ఛదితి తత్పయః పయోహ్యేవ అగ్రే మనుష్యాశ్చ పశవశ్చ ఉపజీవంతి తస్మాత్ కుమారం జాతం ఘృతం వైవ అగ్రే ప్రతిలేహయంతి స్తనం వా అనుధాపయంతి" -

ప్రజాపతి పశువుల కొఱకు ఒక అన్నమును సృజించెను. అది పయస్సు - అనగా క్షీరము. మొదట ఆహారముగా క్షీరమునే మనుష్యులును, పశువులును స్వీకరించి జీవించుచున్నారు. మనుష్యులు కూడ, చతుష్పాద పశువులు కాకపోయినను, ద్విపాద పశువులుగా శ్రుతి పేర్కొనినది. కనుక, పశువుల కొఱకు సృష్టమైన పయస్సు అను అన్నము మనుష్యులకు గూడ చెందును. నేటికిని, మనుష్యులును, పశువులును పయస్సు అను అన్నముతోనే జీవించుచున్నారు. పిల్లవాడు పుట్టినపుడు, త్రైవర్ణికులు జాతకర్మ సంస్కారము చేయుచు, బంగారముతో నేతిని ఆస్వాదింపజేయుచున్నారు. అథవా, స్తన్యమును ఇప్పించుచున్నారు. పశువులను తల్లిపాలు త్రాగునట్లు చేయుచున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అథ వత్సం జాత మాహుః అతృణాద ఇతి తస్మిన్ సర్వం ప్రతిష్ఠితమ్ యచ్చ ప్రాణితి యచ్చ నేతి పయసి ఇదం సర్వం ప్రతిష్ఠితం యచ్చ ప్రాణేతి యచ్చ న."

దూడ పుట్టిన తరువాత పయస్సు ఎంత అని ప్రశ్నించినపుడు "అతృణాదః" గడ్డితరుటలేదు, పాలలోనే జీవించుచున్నది యనెడి భావముతో సమాధానము చెప్పుచున్నారు. జాతకర్మ సంస్కారమునందు ఘృతలేహన మొనర్చినను, ఆ ఘృతము క్షీరము యొక్క వికారమే గనుక, పయస్సును ఆశ్రయించి జీవించుచున్నారు అనుట యుక్తమే అయి యున్నది.

సప్తాన్న బ్రాహ్మణము ప్రజాపతి ఏడు అన్నములను సృజించెను అని చెప్పి, మొదటిది సాధారణ అన్నము, దేవతలకు రెండు అన్నములు - హుత ప్రహుతములు లేదా దర్శపూర్ణమాసాన్నములు, "త్రీణి ఆత్మని అకురుత మనో వాచం ప్రాణం" అను ఆత్మాన్నములను చెప్పిన తరువాత పశ్వన్నమును ఏడవదిగా చెప్పవలసి యున్నది. కాని, ముందు నాల్గవ అన్నముగా పశ్వన్నమగు పయస్సును చెప్పుటకు కారణ మేమి ? అను ప్రశ్నకు సమాధానము చెప్పబడుచున్నది. పయస్సు కర్మానుష్ఠానమునకు సాధనమై యున్నది. అగ్నిహోత్రాది కర్మ విత్తసాధ్యమై ముందు చెప్పబోవు అన్నత్రయమునకు సాధనమై యున్నది. వైదిక కర్మానుష్ఠానమునకు ఫలముగా మనోవాక్ ప్రాణములు (అన్నత్రయము) చెప్పబడు చున్నవి. పయస్సు లేనిదే దర్శపూర్ణమాసాది కర్మానుష్ఠానము సాధ్యము కాదు. కనుక కర్మాపేక్షకమైన పయస్సును (ఏడవ దానిని) అర్థక్రమము ననుసరించి ముందు వ్యాఖ్యానము చేయుట జరుగుచున్నది.

"వ్యాఖ్యాన ప్రతిపత్తి సౌకర్యాచ్చ" - ఈ అన్నములలో సాధనములు మూడు. ఈ పయస్సు సాధనములలోనిది. కనుక మొదటి మూడింటితోపాటు ఈ పయస్సును గూర్చి వ్యాఖ్య చేయుట, గ్రహించుట సుకరము అను అభిప్రాయముతో పాఠక్రమము నతిక్రమించి పశ్వన్నమగు పయస్సు నాల్గవదిగా బ్రాహ్మణమునందు వ్యాఖ్యానము చేయబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తస్మిన్ సర్వం ప్రతిష్ఠితం యచ్చ ప్రాణితి యచ్చన" -

దీని వ్యాఖ్యానమే "పయసి ఇదం సర్వం ప్రతిష్ఠితం యచ్చ ప్రాణితి యచ్చ న" పశ్వన్నమగు పయస్సునందే అధ్యాత్మ అధిభూత, అధిదేవ లక్షణమగు సమస్త జగత్తు ప్రతిష్ఠితమై యున్నది. ప్రాణసంచారము గలిగి హితాహితచేష్టలు గల జంగమములు, స్థావరములగు పర్వతాదులు ఈ పయస్సుమీదనే ఆధారపడియున్నవి. ఎట్లనగా, అగ్నిహోత్రాదికర్మయందు పయస్సు ఆహుతిద్రవ్యమై యున్నది. శ్రుతి స్మృతులు ఆహుతిద్రవ్యమే అంతరిక్షమున ప్రవేశించి పర్జన్య వ్రీహ్యాది క్రమముగా ప్రజోత్పత్తికి కారణ మగుచున్నదని తెలుపుచున్నవి. "అగ్నౌ ప్రాస్తా ఆహుతిః సమ్యక్ ఆదిత్య ముపతిష్ఠతే, ఆదిత్యాజ్జాయతే వృష్టిః. వృష్టేరన్నం తతః ప్రజాః" ఇతి స్మృతిః. ౧

"తత్ యదిదమాహుః సంవత్సరం పయసా జుహ్వత్ అప పునః మృత్యుం జయతీతి న తథా విద్యాత్ యదహరేవ జుహోతి తదహః పునర్మృత్యుం అపజయతి ఏవం విద్వాన్ సర్వం హి దేవేభ్యః అన్నాద్యం ప్రయచ్ఛతి".

కొందరు సంవత్సరకాలము పయస్సుతో అగ్నిహోత్రము చేసినచో, అప మృత్యువును జయింతురు అని చెప్పుచున్నారు.అట్లు కాదు. ఏ రోజున పయసా అగ్ని హోత్రముచేయునో, ఆరోజునే, అపమృత్యువును జయించును. సంవత్సరకాలము నిరంతరము చేసిననేగాని, అపమృత్యుజయము కలగదని లేదు. కాని "పయసి ఇదం సర్వం ప్రతిష్ఠితమ్" - ఈజగత్తంతయు, ఆహుతిపరిణామమే అని తెలిసినవాడు (అనగా ఉపాసన చేయువాడు) కావలయును.

సంవత్సరమునకు మూడువందల యఱువది రోజులు సాయం ప్రాతఃకాల ఆహుతులు ప్రతిదినము రెండు కలవు. కనుక, ఏడువందల యిరువది ఆహుతులు అగుచున్నవి. అహోరాత్రములు ఏడువందలయిరువది. ప్రతిదినము ఈ ఆహుతులను అగ్నిచయనమున యాజుష్మతీష్టకలనుగా ధ్యానము చేయుచు, యజమానుడు "అహ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మగ్నిః సంవత్సరః ప్రజాపతిః" నేను అగ్నిస్వరూపుడను, సంవత్సరాత్మకుడను ప్రజాపతిని అను ఉపాసనతో సంవత్సరకాలము పయసా అగ్నిహోత్రము చేసినవారు మనుష్యలోకమున శరీరము వాలించినతరువాత దేవతాభావమును పొంది, ఇహ లోకమున మరల మర్త్య శరీరమును గ్రహింపరు. మృత్యుజయమునకు కారణ మేమనిన, ఈ యజమానుడు దేవతలకు అదనీయమగు (తినదగు) అన్నమును ఆహుతి రూపముగా ఆత్మభావముతో ఇచ్చుచున్నాడు. అందువలన, సర్వదేవతామయుడగుచు, సర్వభూతములలో శ్రేష్ఠత్వమును పొందుటవలన మర్త్యులు అనుభవించు మరణము అతనికి ఉండదు. ఈవిధముగ మృత్యుజయము సిద్ధించును.

"బ్రహ్మ వై స్వయంభుః తపోఽతప్యత తదైక్షత .... స్వారాజ్యం, ఆధిపత్యం పర్యైత్" అను బ్రాహ్మణము ఉపాసనాసహిత కర్మానుష్ఠానము వలన శ్రేష్ఠత్వ స్వారాజ్య ఆధిపత్యములను ఫలములనుగా పేర్కొనుచున్నది.

"కస్మాత్ తాని న క్షీయంతే అద్యమానాని సర్వదా ఇతి స ఊర్జముపజీవతి ఇతి ప్రశంసా" —

ప్రజాపతి (హిరణ్యగర్భ బ్రహ్మ) సప్తాన్నములను సృజించి, భోక్తలగు వారికి ఇవ్వగా, శరీరధారణమునకై ఆ యన్నములను భుజించినపుడు, ఈ సృష్టిలోని పదార్థము నశింపవలసియుండగా అక్షయముగా కనపడుచున్నవి, కారణమేమి ? అను ప్రశ్నకు సమాధానముగా "పురుషో వా అక్షితిః" అని చెప్పబడుచున్నది. ప్రజాపతి వలెనే సృష్టిలోని పురుషులు కూడ తమ మేధా, తపస్సుల చేత మరల అన్నములను సృజించుచున్నారు. అందువలన వెనుకటి ప్రజాపతిచే సృజింపబడిన అన్నము భుక్తమైనను, ఆ స్థానమున ఇప్పటి పురుషులచే సృజింపబడిన అన్నములు సిద్ధములగుచున్నవి. ఆ కారణమున, ప్రవాహన్యాయము ననుసరించి, అనగా వెనుకటి నీరు పోయినను తత్స్థానమున పైనుంచి నీరు వచ్చి చేరినట్లుగా నూతనాన్నసృష్టి జరుగుచుండును. కాన, సృష్టి అక్షయముగా నున్నది. భోక్త యగు పురుషుడు నిరంతరము తన ప్రజ్ఞాకర్మలచే సృష్టి చేయుచుండుటచేత "అక్షితిః" అని పిలువబడుచున్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇందువలన ప్రజ్ఞాకర్మసముదాయముతో సర్వలోకములు సాధ్య సాధన రూపమును పొందుచు క్రియాఫలాత్మకములై ప్రాణికర్మవాసనలచే దృఢబద్ధములై క్షణికములైనను నిత్యములవలెను, నిస్సారములైనను సారము కలవిగను, అశుద్ధములైనను శుద్ధములవలెను కన్పట్టుచున్నవి. నదీప్రవాహమువలెను, దీపకళిక వలెను, కదళీస్తంభము వలెను, ఫేన (నురుగ) మృగతృష్ణా జల (ఎండమావి) స్వప్నపదార్థ సదృశమైన యీలోకము ప్రపంచభోగతృష్ణ గలవారికి సత్యముగాను, స్థిరముగాను కన్పట్టుచున్నది. "యస్థైతన్న కుర్యాత్ క్షీయేత హ" - భోక్త యగు పురుషుడు తన ప్రజ్ఞాకర్మలచే అన్నములను మరల సృజింపనిచో, ప్రజాపతిచేత మొదట సృజింపబడిన అన్నము దేవమనుష్యాదులచే భుక్తము అగుచున్నందున క్షీణించి యుండెడిది. భోగముచేత అన్నము క్షీణించుచున్నది అని చెప్పుట వైరాగ్యము కొఱకై యున్నది. షష్ఠాధ్యాయమునుండి బ్రహ్మవిద్య ప్రారంభింపబడుచున్నందున, అధికారలక్షణమునా ముందు వైరాగ్యమును (కర్మఫలక్షయమును వర్ణించుటచే) సూచించుట జరిగినది. విరక్తులకు బ్రహ్మవిద్య ఫలసంధాయక మను విషయము బోధింపబడినది.

"యో వై తాం అక్షితిం వేద సోఽన్నమత్తి" - ఈవిధముగా ప్రజ్ఞాకర్మల చేత పురుషుడు అక్షితి అగుచున్నాడని తెలిసికొని, ఉపాసన చేయువాడు భక్ష్యము, భోజ్యము నగు అన్నమును ముఖముతో (ప్రాధాన్యముతో) తినును. ముఖముతో, అనగా భోక్తృభావము ప్రాధాన్యము వహించును. మఱియొకరికి భోజ్యుడు కాడు. ఉపాసనారహితులైన ప్రాకృత జనులు అన్నమునకై పరితపించునట్లు, సేవకభావమును పొందునట్లు ఈఉపాసకుడు పరితపింపడు, కింకరుడును కాడు.

ఇతడు దేవాత్మభావమును పొందును. అమృతమగు అన్నమును ఆశ్రయించి, జీవించును. ఇది ప్రశంసావచనము. ౨

బ్రా. త్రీణ్యాత్మనేఽకురుతేతి మనో వాచం ప్రాణం తా
న్యాత్మనే కురుతాన్యత్ర మనా అభూవం నాదర్శమన్యత్ర మనా
అభూవం మాశ్రౌషమితి మనసా హ్యేవ పశ్యతి మనసా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శృణోతి, కామ స్సఙ్కల్పో విచికిత్సా శ్రద్ధాఽశ్రద్ధా ధృతి
రధృతి ర్హ్రీ ర్ధీ ర్భీరిత్యేతత్సర్వం మన ఏవ తస్మాదపి పృష్ఠత
ఉపస్పృష్టో మనసా విజానాతి యః కశ్చ శబ్దో వాగేవ సా.
ఏషాహ్యన్తమాయత్తైషా హి న ప్రాణోఽపానో
వ్యాన ఉదాన స్సమానోఽన ఇత్యేతత్సర్వం ప్రాణ ఏవైత
న్మయో వా అయమాత్మా వాఙ్మయో మనోమయః
ప్రాణమయః. ౩

త్రయో లోకా ఏతఏవ వాగేవాయం లోకో మనో
ఽన్తరిక్షలోకః ప్రాణోఽసౌ లోకః. ౪

త్రయో వేదా ఏత ఏవ వాగేవర్గ్వేదో మనో యజు
ర్వేదః ప్రాణ స్సామవేదః. ౫

దేవాః పితరో మనుష్యా ఏత ఏవ వాగేవ దేవా మనః
పితరః ప్రాణో మనుష్యాః. ౬

పితా మాతా ప్రజైత ఏవ మన ఏవ పితా వాఙ్మాతా ప్రాణః
ప్రజా. ౭

విజ్ఞాతం విజిజ్ఞాస్య మవిజ్ఞాత మేత ఏవ యత్కించ విజ్ఞాతం
వాచ స్తద్రూపం వాగ్ధి విజ్ఞాతా వాగేనం తద్భూత్వాఽవతి. ౮

యత్కించ విజిజ్ఞాస్యం మనస స్తద్రూపం మనో హి విజ్ఞాస్యం
మన ఏనం తద్భూత్వాఽవతి. ౯

యత్కించావిజ్ఞాతం ప్రాణస్య తద్రూపం ప్రాణో హ్యవి
జ్ఞాతః ప్రాణ ఏనం తద్భూత్వాఽవతి. ౧౦

తస్యై వాచః పృథివీ శరీరం జ్యోతీరూపమయ మగ్ని
స్తద్యావత్యేవ వాక్తావతీ పృథివీ తావానయమగ్నిః. ౧౧

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అథైతస్య మనసో ద్యౌశ్శరీరం జ్యోతీరూప మసావాదిత్య స్తద్యావదేవ మన స్తావతీ ద్యౌ స్తావా నసావాదిత్యస్తౌ మిథునగ్ం సమైతాం తతః ప్రాణోఽజాయత స ఇన్ద్రః స ఏషోఽసపత్నో ద్వితీయో వై సపత్నో నాస్య సపత్నో భవతి య ఏవం వేద. ౧౨

అథైతస్య ప్రాణస్యాప శ్శరీరం జ్యోతీరూప మసౌ చంద్ర స్తద్యావానేవ ప్రాణ స్తావత్య ఆప స్తావానసౌ చన్ద్ర స్త ఏతే సర్వ ఏవ సమా స్సర్వేఽనంతాః స యో హైతానంతవత ఉపాస్తేఽన్తవ న్తగ్ం స లోకం జయత్యథ యో హైతా ననన్తా నుపాస్తేఽన న్తగ్ం స లోకం జయతి. ౧౩

స ఏష సంవత్సరః ప్రజాపతిః షోడశకల స్తస్య రాత్రయ ఏవ పఞ్చదశకలా ధ్రువై వాస్య షోడశీ కలా స రాత్రిభి రేవాఽఽచ పూర్యతేఽపచక్షీయతే సోఽమావాస్యాగ్ం రాత్రి మేతయా షోడశ్యా కలయా సర్వమిదం ప్రాణభృదనుప్రవిశ్య తతః ప్రాత ర్జాయతే తస్మా దేతాగ్ం రాత్రిం ప్రాణభృతః ప్రాణం న విచ్ఛింద్యా దపికృకలాసస్యైతస్యా ఏవ దేవతాయా అపచిత్యై. ౧౪

శం. భా. పాఙ్క్తస్య కర్మణః ఫలభూతాని యాని త్రీణ్యన్నాని ఉపక్షిప్తాని-తాని కార్యత్వా ద్విస్తీర్ణవిషయత్వాచ్చ పూర్వేభ్యోఽన్నేభ్యః పృథగుత్కృష్టాని. తేషాం వ్యాఖ్యానార్థ ఉత్తరో గ్రన్థ ఆబ్రాహ్మణపరిసమాప్తేః. త్రీణ్యాత్మనేఽకురుతేతి-కోఽస్యార్థ ఇతి. ఉచ్యతే - మనో వాక్ప్రాణా ఏతాని త్రీణ్యన్నాని. తాని - మనో వాచం ప్రాణంచాత్మనే - ఆత్మార్థ మకురుత - కృతవాన్ సృష్ట్వాదౌ పితా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తేషాం మనసోఽస్తిత్వం స్వరూపంచ ప్రతి సంశయ ఇత్యత ఆహ - అస్తి తావన్మనః శ్రోత్రాది బాహ్యకరణవ్యతిరిక్తం - యత ఏవం ప్రసిద్ధం - బాహ్యకరణ విషయాత్మసమ్బన్ధే సత్యప్యభిముఖీభూతం విషయం న గృహ్ణాతి. కిం దృష్టవానసీదం రూపమిత్యుక్తో వదతి - అన్యత్ర మే గతం మన ఆసీత్ - సోఽహ మన్యత్ర మనా ఆసం - నాదర్శమ్. తథేదం శ్రుతవానసి మదీయం వచ ఇత్యుక్తోఽన్యత్ర మనా అభూవం - నాశ్రౌషం - న శ్రుతవానస్మీతి. తస్మాద్యస్యాసన్నిధౌ రూపాది గ్రహణ సమర్థస్యాపి సతశ్చక్షురాదేః స్వస్వవిషయసమ్బన్ధే రూపశబ్దాదిజ్ఞానం న భవతి. యస్య చ భావేభవతి, - తదన్యదస్తి మనోనామాన్తఃకరణం సర్వకరణ విషయోపయోగీ త్యవగమ్యతే. తస్మాత్సర్వోహి లోకో మనసా హ్యేవ పశ్యతి మనసా శృణోతి - తద్వ్యగ్రత్వే దర్శనాద్యభావాత్.

అస్తిత్వే సిద్ధే మనసః స్వరూపార్థ మిద ముచ్యతే - కామః స్త్రీవ్యతికరా భిలాషాదిః. సఙ్కల్పః-ప్రత్యుపస్థిత విషయవికల్పనం శుక్ల నీలాదిభేదేన. విచికిత్సా - సంశయజ్ఞానమ్. శ్రద్ధా - అదృష్టార్థేషు కర్మస్వాస్తిక్యబుద్ధి ర్దేవతాదిషు చ. అశ్రద్ధా - తద్విపరీతా బుద్ధిః. ధృతిః- ధారణమ్. దేహాద్యవసాదే ఉత్తమ్భనమ్. అధృతిః - తద్విపర్యయః. హ్రీః - లజ్జా. ధీః - ప్రజ్ఞా. భీః భయమ్. ఇత్యేతత్ - ఏవమాదికం సర్వం మన ఏవ - మనసోఽన్తఃకరణస్య రూపాణ్యేతాని. మనోఽస్తిత్వం ప్రతి అన్యచ్చ కారణ ముచ్యతే - తస్మాన్మనోనామా స్త్యన్తఃకరణమ్. - యస్మాచ్చక్షుషో హ్యగోచరే పృష్ఠతోఽ ప్యుపస్పృష్టః కేనచి ద్ధస్తస్యాయం స్పర్శః - జానోరయ మితి వివేకేన ప్రతిపద్యతే. యదివివేకకృన్మనోనామ నాస్తి - తర్హిత్వఙ్మాత్రేణ కుతో వివేకప్రతిపత్తి స్స్యాత్. యత్తద్వివేకప్రతిపత్తికారణం తన్మనః.

అస్తి తావన్మనః, స్వరూపం చ తస్యాధిగతమ్. త్రీణ్యన్నానీహ ఫలభూతాని కర్మణాం మనోవాక్ప్రాణాఖ్యాని అధ్యాత్మ మధిభూత మధిదైవం చ వ్యాచిఖ్యాసితాని. తత్రాధ్యాత్మికానాం వాఙ్మనఃప్రాణానాం మనో వ్యాఖ్యాతమ్. అథేదానీం వాగ్వక్తవ్యే త్యారమ్భః - యఃకశ్చి ల్లోకే శబ్దః - ధ్వని స్తాల్వాది వ్యఙ్గ్యః ప్రాణిభి ర్వర్ణాది లక్షణ ఇతరోవా వాదిత్రమేఘాదినిమిత్తం సర్వో ధ్వనిర్వాగేవ సా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇదం తావ ద్వాచస్స్వరూప ముక్తమ్. అథ తస్యాః కార్య ముచ్యతే-ఏషా-వాగ్ఘి - యస్మాదన్తం - అభిధేయావసానమ్. అభిధేయ నిర్ణయమాయత్తా- అనుగతా. ఏషా పునః స్వయం నాభిధేయవత్ప్రకాశ్యా - అభిధేయప్రకాశికైవ - ప్రకాశాత్మకత్వాత్ - ప్రదీపాదివత్. నహి ప్రదీపాదిప్రకాశః ప్రకాశాన్తరేణ ప్రకాశ్యతే - తద్వద్వాక్ప్రకాశికైవ - స్వయం న ప్రకాశ్యేత్యనవస్థాం శ్రుతిః పరిహరతి - ఏషాహి న ప్రకాశ్యా - ప్రకాశకత్వ మేవ వాచః కార్యమిత్యర్థః.

అథ ప్రాణ ఉచ్యతే - ప్రాణః - ముఖనాసికాసఞ్చార్యా హృదయవృత్తిః - ప్రణయనాత్ప్రాణః. అపనయనాన్మూత్రపురీషాదే రపానః - అధోవృత్తిః ఆనాభిస్థానః. వ్యానః - వ్యాయమనకర్మా వ్యానః - ప్రాణాపానయోః సన్ధి ర్వీర్యవత్కర్మహేతుశ్చ. ఉదానః - ఉత్కర్షోర్ధ్వగమనాది హేతు రాపాదతలమస్తకస్థాన ఊర్ధ్వవృత్తిః. సమానః - సమం నయనా ద్భుక్తస్య పీతస్య చ. కోష్ఠస్థానోఽన్నపక్తా. అన ఇతి - ఏషాం వృత్తివిశేషాణాం సామాన్యభూతా సామాన్యదేహచేష్టసమ్బన్ధినీ వృత్తిః. ఏవం యథోక్తం ప్రాణాదివృత్తిజాత మేతత్సర్వం ప్రాణ ఏవ.

ప్రాణ ఇతి - వృత్తిమా నాధ్యాత్మికోఽన ఉక్తః. కర్మచాస్య వృత్తిభేద ప్రదర్శనేనైవ వ్యాఖ్యాతమ్. వ్యాఖ్యాతాన్యాధ్యాత్మికాని మనోవాక్ప్రాణాఖ్యాన్యన్నాని. ఏతన్మయః - ఏతద్వికారః. ప్రజాపత్యై రేతైర్వాఙ్మనఃప్రాణైరారబ్ధః. కోఽసౌ. అయం - కార్యకరణసఙ్ఘాత ఆత్మా పిణ్డ ఆత్మస్వరూపత్వేనాభిమతోఽవివేకిభిః. అవిశేషేణైతన్మయ ఇత్యుక్తస్య విశేషణం వాఙ్మయో మనోమయః ప్రాణమయ ఇత్యభిప్రాయస్పష్టీకరణమ్. ౩

తేషా మేవ ప్రాజాపత్యానా మన్నానా మాధిభౌతికో విస్తారోఽభిధీయతే - త్రయో లోకాః - భూర్భువః స్వరిత్యాఖ్యాః ఏతఏవ - వాఙ్మనః ప్రాణాః. తత్ర విశేషః - వాగేవాయం లోకః. మనోఽన్తరిక్షలోకః. ప్రాణోఽసౌ లోకః. ౪

తథా త్రయో వేదా ఇత్యాదీని వాక్యాని ఋజ్వర్థాని. ౫, ౬, ౭

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విజ్ఞాతం విజిజ్ఞాస్య మవిజ్ఞాత మేత ఏవ. తత్ర విశేషః - యత్కించ విజ్ఞాతం - విస్పష్టం జ్ఞాతమ్. వాచ స్తద్రూపమ్. తత్ర స్వయమేవ హేతు మాహ - వాగ్ఘి విజ్ఞాతా - ప్రకాశాత్మకత్వాత్. కథ మవిజ్ఞాతా భవేత్ యాఽన్యానపి విజ్ఞాపయతి. వాచైవ సమ్రాడ్బన్ధుః ప్రజ్ఞాయత ఇతి హి వక్ష్యతి. వాగ్విశేషవిద ఇదం ఫల ముచ్యతే - వాగేవైనం - యథోక్త వాగ్విభూతివిదం తత్ - విజ్ఞాతం భూత్వా అవతి - పాలయతి. విజ్ఞాతరూపేణైవాస్యాన్నం భోజ్యతాం ప్రతిపద్యత ఇత్యర్థః. ౮

తథా యత్కించావిస్పష్టం విస్పష్టం జ్ఞాతు మిష్టం - విజిజ్ఞాస్యమ్. తత్సర్వం మనసో రూపం, మనో హి - యస్మాత్సన్దిహ్యమానాకారత్వా ద్విజిజ్ఞాస్యమ్. పూర్వవన్మనో విభూతివిదః ఫలం - మన ఏనం తత్ - విజిజ్ఞాస్యం భూత్వాఽవతి - విజ్ఞాస్య స్వరూపేణైవాన్నత్వ మాపద్యతే. ౯

తథా యత్కించావిజ్ఞాతం - విజ్ఞానాగోచరం నచ సన్దిహ్యమానమ్. ప్రాణస్య తద్రూపం ప్రాణో హ్యవిజ్ఞాతః - అవిజ్ఞాతరూపో హి - యస్మాత్ప్రాణః - అనిరుక్తశ్రుతేః. విజ్ఞాత విజిజ్ఞాస్యావిజ్ఞాతభేదేన వాఙ్మనః ప్రాణవిభాగే స్థితే త్రయో లోకా ఇత్యాదయో వాచనికా ఏవ. సర్వత్ర విజ్ఞాతాది రూపదర్శనా ద్వచనాదేవ తస్య నియమః స్మర్తవ్యః. ప్రాణ ఏనం తద్భూత్వాఽవతి - అవిజ్ఞాతరూపేణైవాస్య ప్రాణోఽన్నం భవతీత్యర్థః. శిష్యపుత్రాదిభిః సన్దిహ్యమానా అవిజ్ఞాతోపకారా ఆచార్య పిత్రాదయో దృశ్యన్తే - తథా మనః ప్రాణయోరపి సన్దిహ్యమానా విజ్ఞాతయో రన్నత్వోపపత్తిః. ౧౦

వ్యాఖ్యాతో వాఙ్మనః ప్రాణానా మాధిభౌతికో విస్తారః. అథాయ మాధిదైవికార్థ ఆరమ్భః. తస్యై - తస్యాః వాచః ప్రజాపతే రన్నత్వేన ప్రస్తుతాయాః పృథివీ శరీరం - బాహ్య ఆధారః. జ్యోతీరూపం - ప్రకాశాత్మకం కరణం పృథివ్యా ఆధేయ భూతం అయం - పార్థివోఽగ్నిః. ద్విరూపా హి ప్రజాపతే ర్వాక్ - కార్య మాధారోఽప్రకాశః, కరణం చాధేయం ప్రకాశః, తదుభయం పృథివ్యగ్నీ వాగేవ ప్రజాపతేః. తత్ - తత్ర యావత్యేవ యావత్పరిమాణైవాధ్యాత్మాధిభూతభేదభిన్నా సతీ వాగ్భవతి. తత్ర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సర్వస్యాధారత్వేన పృథివీ వ్యవస్థితా తావత్యేవ భవతి కార్యభూతా. తావానయమ్. అగ్నిరాధేయః కరణరూపో జ్యోతీరూపేణ పృథివీ మనుప్రవిష్టః తావానేవ భవతి. సమాన ముత్తరమ్. ౧౧

అథైతస్య - ప్రాజాపత్యాన్నోక్తస్యైవ మనసో ద్యౌః - ద్యులోక శ్శరీరం - కార్యమాధారః. జ్యోతిరూపం కరణ మాధేయోఽసావాదిత్యః. తత్ర యావత్పరిమాణ మేవాధ్యాత్మ మధిభూతం వా మనః - తావతీ - తావద్విస్తారా. తావత్పరిమాణా మనసో జ్యోతీరూపస్య కరణస్యాధారత్వేన వ్యవస్థితా ద్యౌః. తావా నసావాదిత్యో జ్యోతీరూపం కరణమాధేయమ్. తౌ - అగ్న్యాదిత్యౌ వాఙ్మనసే ఆధిదైవికే మాతా పితరౌ మిథునం - మైథునమ్. ఇతరేతర సంసర్గం సమైతాం - సజ్గచ్ఛేతామ్. మనసా ఆదిత్యేన ప్రసూతం పిత్రా వాచాఽగ్నినా మాత్రా ప్రకాశితం, కర్మ కరిష్యామీత్యన్తరారోదస్యోః. తతః - తయోరేవ సజ్గమనాత్ప్రాణః - వాయు రజాయత పరిస్పన్దాయ కర్మణే. యో జాతః - స ఇన్ద్రః - పరమేశ్వరః. న కేవల మిన్ద్ర ఏవ - అసపత్నః - అవిద్యమానః సపత్నో యస్య. కఃపున స్సపత్నో నామ - ద్వితీయో వై - ప్రతిపక్షత్వేనోపగతో ద్వితీయ స్సపత్న ఇత్యుచ్యతే. తేన ద్వితీయత్వేఽపి సతి వాఙ్మనసేన సపత్నత్వం భజేతే - ప్రాణం ప్రతి గుణభావోపగతే ఏవ హి తే అధ్యాత్మమివ. తత్ర ప్రాసజ్గికాసపత్న విజ్ఞానఫలమిదం - నాస్య-విదుష స్సపత్నః- ప్రతిపక్షో భవతి - య ఏవం యథోక్తం ప్రాణ మసపత్నం వేద. ౧౨

అథైతస్య -ప్రాకృతస్య ప్రాజాపత్యాన్నస్య ప్రాణస్య. న ప్రజోక్తస్యానన్తర నిర్దిష్టస్య. ఆప శ్శరీరం - కార్యం కరణాధారః పూర్వవత్. జ్యోతీరూప మసౌ చన్ద్రః. తత్ర యావానేవ ప్రాణః - యావత్పరిమాణోఽధ్యాత్మాదిభేదేషు. తావద్వ్యాప్తిమత్య ఆప స్తావత్పరిమాణాః. తావానసౌ చన్ద్ర ఆధేయ స్తాస్వప్స్వనుప్రవిష్టః కరణభూతోఽధ్యాత్మ మధిభూతంచ తావద్వ్యాప్తిమానేవ. తాన్యేతాని పిత్రా పాఙ్క్తేన కర్మణా సృష్టాని త్రీణ్యన్నాని వాఙ్మనఃప్రాణాఖ్యాని. అధ్యాత్మ మధిభూతం చ జగత్సమస్త మేతై ర్వ్యాప్తం నైతేభ్యోఽన్యదస్తి కార్యాత్మకం కారణాత్మకం వా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమస్తాని త్వేతాని ప్రజాపతిః. త ఏతే - వాఙ్మనః ప్రాణాః సర్వ ఏవ సమాః - తుల్యాః వ్యాప్తిమన్తః. యావత్ప్రాణిగోచరం సాధ్యాత్మాధిభూతం వ్యాప్య వ్యవస్థితాః. అత ఏవానన్తాః - యావత్సంసారభావినో హి తే. న హి కార్యకరణ ప్రత్యాఖ్యానేన సంసారోఽవగమ్యతే - కార్యకరణాత్మకా హి త ఇత్యుక్తమ్. స యః - కశ్చిద్ ధ ఏతాన్ - ప్రజాపతే రాత్మభూతానన్తవతః - పరిచ్ఛిన్నానధిభూతరూపేణాధ్యాత్మ రూపేణ వోపాస్తే - స చ తదుపాసనానురూపమేవ ఫల మన్తవన్తం లోకం జయతి- పరిచ్ఛిన్న ఏవ జాయతే. నైతేషా మాత్మభూతో భవతీత్యర్థః. అథ పునరో హైతా ననన్తాన్ - సర్వాత్మకాన్ - సర్వప్రాణ్యాత్మభూతా నపరిచ్ఛిన్నానుపాస్తే - సోఽనన్త మేవ లోకం జయతి. ౧౩

పితా పాఙ్క్తేన కర్మణా సప్తాన్నాని సృష్ట్వా త్రీణ్యన్నాన్యాత్మార్థ మకరో దిత్యుక్తమ్. తాన్యేతాని పాఙ్క్తకర్మఫలభూతాని వ్యాఖ్యాతాని. తత్ర కథం పునః పాఙ్క్తస్య కర్మణః ఫలమేతానీతి. ఉచ్యతే - యస్మా త్తేష్వపి త్రిష్వన్నేషు పాఙ్క్తతాఽవగమ్యతే. విత్తకర్మణోరపి తత్ర సమ్భవాత్. తత్ర పృథివ్యగ్నీ మాతా. దివాదిత్యౌ పితా. యోఽయ మనయో రన్తరా ప్రాణః - స ప్రజేతి వ్యాఖ్యాతమ్. తత్ర విత్తకర్మణీ సమ్భావయితవ్యే ఇత్యారమ్భః.

స ఏష సంవత్సరః యోఽయం త్ర్యన్నాత్మా ప్రజాపతిః ప్రకృతః - స ఏష సంవత్సరాత్మనా విశేషతో నిర్దిశ్యతే. షోడశకలః - షోడశ కలాః - అవయవా అస్య సోఽయం షోడశకలః. సంవత్సరః - సంవత్సరాత్మా. కాలరూపః. తస్యచ - కాలాత్మనః ప్రజాపతేః రాత్రయ ఏవ - అహోరాత్రాణి. తిథయ ఇత్యర్థః. పఞ్చదశకలాః. ధ్రువైవ - నిత్యా వ్యవస్థితా అస్య - ప్రజాపతేః షోడశీ-షోడశానాం పూరణీ కలా. సః రాత్రిభిరేవ - తిథిభిః కలోక్తాభి రాపూర్యతే చాపక్షీయతే చ. ప్రతిపదాద్యాభిర్హి చన్ద్రమాః ప్రజాపతిః శుక్లపక్షే ఆపూర్యతే-కలాభి రుపచీయమానాభి ర్వర్ధతే యావత్సమ్పూర్ణమణ్డలః పౌర్ణమాస్యామ్. తాభిరేవాపచీయమానాభిః కలాభి రపక్షీయతే కృష్ణపక్షే యావద్ధ్రువైకా కలా వ్యవస్థితాఽమావాస్యాయామ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సః - ప్రజాపతిః కాలాత్మా అమావాస్యాం - అమావాస్యాయాం రాత్రిం - రాత్రౌ యా వ్యవస్థితా ధ్రువా కలోక్తా - ఏతయా షోడశ్యా కలయా సర్వమిదం ప్రాణభృత్ - ప్రాణిజాత మనుప్రవిశ్య - యదపః పిబతి, యచ్చౌషధీ రశ్నాతి, - తత్సర్వ మేవౌషధ్యాత్మనా సర్వం వ్యాప్యామావాస్యాం రాత్రి మవస్థాయ తతః - అపరేద్యుః ప్రాతర్జాయతే ద్వితీయయా కలయా సంయుక్తః ఏవం పాఙ్క్తాత్మకోఽసౌ ప్రజాపతిః. దివాదిత్యౌ మనః పితా - పృథివ్యగ్నీ వాగ్జాయా మాతా - తయోశ్చ ప్రాణః ప్రజా. చాన్ద్రమస్య స్తిథయః కలాః విత్తం - ఉపచయాపచయధర్మిత్వా ద్విత్తవత్ - తాసాం చ కలానాం కాలావయవానాం జగత్పరిణామహేతుత్వం కర్మ. ఏవ మేష కృత్స్నః ప్రజాపతి ర్జాయా మే స్యా దథ ప్రజాయేయాథ విత్తం మే స్యా దథ కర్మ కుర్వీయే త్యేషణానురూప ఏవ పాఙ్క్తస్య కర్మణః ఫలభూత స్సంవృత్తః - కారణానువిధాయి హి కార్యమితి లోకేఽపి స్థితిః.

యస్మా దేష చన్ద్ర ఏతాం రాత్రిం సర్వప్రాణిజాత మనుప్రవిష్టో ధ్రువయా కలయా వర్తతే - తస్మాద్ధేతోరేతాం - అమావాస్యాం రాత్రిం ప్రాణభృతః - ప్రాణినః ప్రాణం న విచ్ఛిన్ద్యాత్ - ప్రాణినం న ప్రమాపయేదిత్యేతదపి కృకలాసస్య - కృకలాసో హి పాపాత్మా స్వభావేనైవ హింస్యతే ప్రాణిభి ర్దృష్టోఽప్యమఙ్గళ ఇతి కృత్వా. నను ప్రతిషిద్ధైవ ప్రాణిహింసా. "న హింస్యాత్ సర్వాభూతా న్యన్యత్ర తీర్థేభ్య" ఇతి. బాఢమ్. ప్రతిషిద్ధా, తథాఽపి నామావాస్యాయా అన్యత్ర ప్రతిప్రసవార్థం వచనమ్. హింసాయాః కృకలాసవిషయే వా. కిం తర్హి. ఏతస్యాః. సోమదేవతాయా అపచిత్యై - పూజార్థమ్. ౧౪

"త్రీణి ఆత్మన అకురుత ఇతి మనోవాచంప్రాణం................"

ఇత్యేతత్సర్వం మన ఏవ -

భా. ప్ర. సప్తాన్నములలో సాధనభూతములగు నాలుగు అన్నములను చెప్పిన తరువాత పాఙ్క్తకర్మకు ఫలభూతములగు మూడుఅన్నములను ఇపుడు ఇచట చెప్పుచున్నారు. ఈ యన్నములు విస్తృతమైన విషయము కలవి, పూర్వాన్నముల కంటె విలక్షణములు, ఉత్కృష్టములు అయి యున్నవి. ఈ అన్నత్రయవివరణము ఈ బ్రాహ్మణము చివరివఱకు నుండును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రజాపతి ఆత్మార్థము (తనకొఱకు) అన్నత్రయమును సృజించుకొనె నని చెప్పబడినది. మనస్సు, వాక్కు, ప్రాణము అన్నత్రయము అయి యున్నవి.

మనస్సు అనునది ఒకటి యున్నదా? దానికి స్వరూపమేమి ? అను సంశయము కొందఱకు కలుగుచున్నది. దానికి శ్రుతియే సమాధానము చెప్పుచున్నది. నా మనస్సు ఎచటనో యున్నది, మిమ్ములను చూడలేదు. నామనస్సు ఎచటనో యున్నది, మీమాట వినలేదు అని జనులు వ్యవహరించుచున్నారు. దీనినిబట్టి చూచువాడు కంటిముందు వస్తువు సమీపమున నున్నను, ఒకానొక గ్రహణశక్తిగల వస్తువు చక్షురింద్రియముతో చేరినపుడే కన్ను చూడగలుగుచున్నది, చెవి వినగలుగుచున్నది.

నిజముగా విచారించిన చక్షురింద్రియముద్వారా మనస్సే చూచుచున్నది. శ్రోత్రేంద్రియముద్వారా మనస్సే వినుచున్నది. ఈ మనస్సు అంతఃకరణము (లోపల నున్న యింద్రియము). ద్రష్టయగు పురుషుడు వాస్తవముగా మనస్సు చేతనే చూచుచున్నాడు, మనస్సు చేతనే వినుచున్నాడు. రూపశబ్దాదిజ్ఞానము మనస్సు పనిచేయనిది కలుగమిగనుక, అన్వయ వ్యతిరేకములచే ("యత్సత్త్వే యత్సత్త్వం యదభావే యదభావః—అన్వయవ్యతికములు.")అంతరింద్రియము అనగా మనస్సు'ఒకటియున్నది అని అంగీకరింపవలయును. ఆ మనస్సుయొక్క స్వరూపమును ఇపుడు వివరించుచున్నారు. జలము బుద్బుదాకారము ధరించినటుల మనస్సు అనేక వృత్తిరూపములను ధరించును. ఆ వృత్తులను పేర్కొనుచున్నారు. కోరిక, సంకల్పము, సంశయము, శ్రద్ధ (ఆస్తిక్యబుద్ధి) అశ్రద్ధ, దేహాదిధారణము (దేహమునిలబడుట) అధృతి, లజ్జ, ప్రజ్ఞ, భయము మొదలగు మనస్సుయొక్క పరిణామములు, అనగా మనోభావములు వృత్తులు అని పిలువబడును. ఆ వృత్తులు కలది అంతఃకరణము, అనగా మనస్సు. వృత్తి, వృత్తిమత్తులకు అభేదవ్యవహారమును "సర్వం మన ఏవ" అను శ్రుతి చేసినది. ఈవృత్తులకు ఆశ్రయము మనస్సు. అది బాహ్యేంద్రియముల మీద అధికారము గలది, ముఖ్యమైనది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తస్మాదపి పృష్ఠత ఉపస్పృష్టః మనసా విజానాతి"—

ఎవరైనను వెనుకనుండి వచ్చి తాకినపుడు వారు కంటికి కనుపించకపోయినను, ఇది ఫలానావారి చెయ్యి, యీస్పర్శ మోకాలునకు చెందినది అని వివిక్తముగా శరీరావయవ స్పర్శను గుర్తించుచున్నాడు. త్వగింద్రియమువలన శీతోష్ణాది స్పర్శజ్ఞానము కలుగవచ్చునేగాని హస్త పాద జాన్వాదిస్పర్శ అను వివేకము కలుగనేరదు. ఆ వివేకజ్ఞానము మనస్సువలననే కలుగుచున్నది.

"యః కశ్చ శబ్దో వాగేవ సా ఏషా హి అంతమాయత్తా ఏషా హి న" —

ఆధ్యాత్మికములగు మనోవాక్ప్రాణములలో మనస్సును గుఱించి చెప్పిన తరువాత వాక్కును గుఱించి చెప్పబడుచున్నది. లోకమున ధ్వని, వర్ణాత్మకమగు ఏ శబ్దమైనను వాక్కే అగుచున్నది. మేఘ, వాదిత్రాది (వాద్యములు) ధ్వని, ప్రాణులచే ఉచ్చరింపబడు అకారాదివర్ణములు వాక్కుగా గ్రహింపదగును. వర్ణాత్మక శబ్దమువలన అభిధేయార్థము ప్రకాశింపబడును. శబ్దము ప్రకాశకమై యున్నది. ప్రకాశకమగు దీపము మఱియొక దీపముచే ప్రకాశింపబడనట్లు అర్థప్రకాశకమగు శబ్దముగూడ ప్రకాశకమేగాని మఱియొకదానిచేత ప్రకాశింపజేయబడదు. వాక్కునకు అర్థప్రకాశనము కార్యమై యున్నది.

"ప్రాణోఽపానః వ్యాన ఉదానః సమానః అనః ఇత్యేతత్సర్వం ప్రాణ ఏవ ఏతన్మయో వా అయమాత్మా వాఙ్మయః మనోమయః ప్రాణమయః"

మనోవాగన్నములను గూర్చి చెప్పినతరువాత ప్రాణమును గూర్చి యిపుడు చెప్పబడుచున్నది. ప్రాణము వృత్తిభేదముచే అయిదు నామములతో చెప్పబడుచున్నది. ఇవి ప్రాణాపాన వ్యానోదాన సమానములు. ప్రాణవాయువు హృదయదేశమునుండి ముఖ నాసికల ద్వారా సంచరించుచున్నది. అపానవాయువు మూత్ర పురీషాది విసర్గమునకు హేతువగుచు, అధస్సంచారము కలదై నాభిస్థానమునుండి బయలుదేరుచున్నది. వ్యాన వాయువు ప్రాణాపాన వాయువులను నియమించి బలముతో చేయు పనికి కారణమగుచున్నది. ఉదానవాయువు దేహపుష్టికి, ఊర్ధ్వగమనమునకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కారణమగుచు, ఆపాదతలమస్తకము స్థానము గలది. సమానవాయువు అహార పానీయములను సమముగా చేసి రసాత్మకముగా పరిణతి చెందుటకు ఉపయోగపడు చున్నది. "అనః" అను నామము పంచప్రాణములకు సాధారణ నామము. వృత్తిభేద ప్రదర్శనముచే ప్రాణము యొక్క కృత్యము తెలుపబడినది. ఇంతవఱకు ఆధ్యాత్మి కములైన మనోవాక్ప్రాణములు అను అన్నములు వివరింపబడినవి. దేహేంద్రియ సంఘాతమున ఆత్మాభిమానము కల పురుషుడు ఏతన్మయుడు. అనగా, వాఙ్మయుడు, మనోమయుడు, ప్రాణమయుడు అయియున్నాడు. ౩

ప్రాజాపత్యములయిన అన్నముల ఆధిభౌతిక విస్తారము –

"త్రయో లోకాః ఏత ఏవ వాగేవాయం లోకః మనోఽంతరిక్షలోకః ప్రాణో సౌఽ లోకః" –

ప్రజాపతి తనకొఱకు సృజించుకొనిన యీ వాఙ్మనఃప్రాణముల యొక్క ఆధిభౌతిక విస్తారము చెప్పబడుచున్నది. ఈ మూడును మూడు లోకములై యున్నవి. ఈ మనుష్యలోకము వాక్కుగాను, అంతరిక్షలోకము మనస్సుగాను, ప్రాణము ద్యులోకముగాను ఉన్నవి. ౪

"త్రయో వేదా ఏత ఏవ వాగేవ ఋగ్వేదః మనో యజుర్వేదః ప్రాణ స్సామవేదః" –

ఈ వాగాదులు వేదత్రయాత్మకములు. వాక్కు ఋగ్వేదము. మనస్సు యజు ర్వేదము. ప్రాణము సామవేదము. ౫

"దేవాః పితరో మనుష్యాః ఏత ఏవ వాగేషా దేవాః మనః పితరః ప్రాణో మనుష్యాః" –

ఈ వాగాదులే దేవ పితృ మనుష్యరూపముగా నున్నారు. వాక్కు దేవతలు, మనస్సు పితరులు, ప్రాణము మనుష్యులు. ౬

"పితా మాతా ఏత ఏవ మన ఏవ పితా వాఙ్మాతా ప్రాణః ప్రజా" –

ఈ వాగాదులే, పితృ, మాతృ పుత్రరూపములుగా నున్నారు. మనస్సు తండ్రి, వాక్కు తల్లి, ప్రాణము పుత్రుడు. ౭

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"విజ్ఞాతం విజిజ్ఞాస్యం అవిజ్ఞాతం ఏత ఏవ యత్కించ విజ్ఞాతం వాచ స్తద్రూపం వాక్ హి విజ్ఞాతా వాక్ ఏవం తద్భూత్వా అవతి". —

తెలియబడినది, తెలిసికొనవలసినది. తెలియబడనిది యీ వాఙ్మనఃప్రాణములే అయి యున్నవి. విస్పష్టముగా తెలియబడినది వాక్కుయొక్క రూపమై యున్నది. వాక్కు అర్థమును ప్రకాశింపజేయును. తాను తెలిసికొననిదే యితరులకు తెలియ జెప్పుట సాధ్యము కాదు. "వాచైవ సమ్రాట్ బంధుః ప్రజ్ఞాయతే" అని ముందు చెప్పబడబోవుచున్నది. మనము మాటలచేతనే యితరులను బంధువులనుగా చేసికొనగలము. వాక్కుచేత తెలియబడిన వస్తువు మనకు ఉపయోగపడుచున్నది. కనుక వాక్కే విజ్ఞాతృరూపములో నుండి మనకు అన్నము (భోజ్యము) అగుచున్నది. ౮

"యత్కించ విజిజ్ఞాస్యం మనస స్తద్రూపం మనోహి విజ్ఞాస్యం మన ఏవం తద్భూత్వా అవతి". —

మనకు విస్పష్టముగా తెలియని వస్తువును తెలిసికొనవలయునని యుండును. అది మనస్సుయొక్క రూపము. సంకల్ప వికల్పములతో సందేహ గోచరమగు వస్తువు మనస్సుచే జిజ్ఞాస్య మగును. అది మనస్సుయొక్క విభూతి. ఈ మనస్సే ఆ జిజ్ఞాస్యరూపమును పొంది తరువాత మనకు ఉపకరించుచున్నది. దేవతాధర్మాదుల గూర్చి విచారణ చేసి మనము ఫలమును పొందగలుగుచున్నాము. ౯

"యత్కించ అవిజ్ఞాతం ప్రాణస్య తద్రూపం ప్రాణో హ్యవిజ్ఞాతః ప్రాణ ఏనం తద్భూత్వా అవతి". —

ఏది మనకు తెలియబడలేదో, సందేహగోచరముగూడ కాలేదో, అది ప్రాణము యొక్క రూపమై యున్నది. ప్రాణము స్పష్టముగాగాని, అస్పష్టముగాగాని, కనబడదుగదా! శ్రుతి ప్రాణమును అనిర్వచనీయమని చెప్పినది. ఈ అవిజ్ఞాతరూపములోనున్న ప్రాణము అవిజ్ఞాతముగానే ఉండియు మనకు అన్నము (భోగ్యము) అగుచున్నది. అనగా దేహేంద్రియవ్యాపారమునకు ఉపయోగపడుచున్నది. కొందఱు తెలియబడకుండగనే ఉపకారము చేయువారు కలరు. శిష్యులకు గురువులు, పుత్రాదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లకు పుత్రాదులు అట్టివారు. ఈ శిష్య, పుత్రాదులు పెద్దవారైన తరువాతగాని, ఆచార్య, పుత్రాదులవలన తాము ఎంత ఉపకారము పొందిరో గ్రహింపలేరు. ఈవిధముగా వాఙ్మనః ప్రాణముల యొక్క ఆధిభౌతిక రూపము వివరింపబడినది. ఉపపత్తి కనిపించని స్థలమునగూడ శ్రుతిపచనము ననుసరించి వాఙ్మనఃప్రాణముల యందు లోక, వేదాది దృష్టి (ఉపాసన) చేయవలయును. ౧౦

ప్రాజాపత్యములయిన అన్నముల ఆధిదైవికార్థవివరణము —

"తస్యై వాచః పృథివీ శరీరం జ్యోతీరూపం అయమగ్నిః తత్ యావత్యేవ వాక్ తావతీ పృథివీ తావానయ మగ్నిః"

వాఙ్మనఃప్రాణములకు ఆధిభౌతికరూపము వ్యాఖ్యానించిన పిమ్మట యిపుడు ఆధిదైవిక రూపము చెప్పబడుచున్నది. ఆ వాక్కునకు పృథివి శరీరము. అగ్ని జ్యోతీరూపము, అనగా అధిదేవత. వాగింద్రియమునకు పృథివి శరీరమనగా, వర్ణాభివ్యక్తికి స్థానములగు కంఠతాల్వాదులయందున్న పృథివ్యంశము ఆధారము అని అర్థము. వాగింద్రియమునకు అధిష్ఠాతృదేవతాస్వరూపము అగ్ని అయి యున్నది. ఈ వాక్కు ఎంత పరిమాణము కలదో, పృథివి అంత పరిమాణము కలది. అగ్నియు అంత పరిమాణము కలవాడు. ఇచట వాక్కు యొక్క ఆధిదైవిక రూపమునకు అధ్యాత్మ, అధిభూతరూపములు అంశములుగా గ్రహించి సమాన పరిమాణత్వము చెప్పబడినది. ౧౧

"అథ ఏతస్య మనసః ద్యౌః శరీరం జ్యోతీరూప మసౌ ఆదిత్యః ……… నాస్య సపత్నో భవతి య ఏవం వేద"

వాగన్నము తరువాత మనస్సునకు శరీరము, అధిష్ఠాతృదేవతారూపము అని చెప్పబడుచున్నది. అనంతరము ఈ మనస్సునకు ద్యులోకము (హృదయాకాశము) శరీరము. ఆదిత్యుడు అధిష్ఠానదేవత. ఈ మనస్సు ఎంత పరిమాణము గలదో, ఆ ద్యులోకము గూడ అంత పరిమాణము గలది. ఆదిత్యుడును అంత పరిమాణము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గలవాడు. అగ్న్యాదిత్యరూపములలో నున్న వాఙ్మనస్సులే మిథునము. మాతాపితరులుగా కలసిరి. అందు ఆదిత్యరూపమున మనస్సు తండ్రిగాను అగ్నిరూపమున వాక్కు తల్లిగాను అయిరి. అపుడు పరిస్పందలక్షణమగు ప్రాణవాయువు జనించెను. ఆ ప్రాణమే ఇంద్రుడు. అనగా పరమేశ్వరుడు, ప్రధానమైనవాడు. ఆ యీ ప్రాణము శత్రురహితము. రెండవవాడు ఉన్నప్పుడు గదా శత్రువు ఉండుట. వాఙ్మనస్సులు రెండును ప్రాణమును గూర్చి ప్రతిపక్షభావమును వహింపవు. మాతాపితరులకు పుత్రాపరమును గూర్చి ఏకాభిప్రాయముతో గుణభావమును (పోషకభావమును) వహింతురు. ఈ విధముగా ప్రాణము శత్రురహితము అని తెలిసినవాడు లోకమున శత్రువులు లేనివాడు అగును. అందఱును, మిత్రులుగానే యుందురు. ఎవరితోను ప్రతిస్పర్ధ యుండదు.

ఆత్మార్థములయిన అన్నములను అంతవత్తులుగా, అనంతవత్తులుగా నుపాసించుట వలన ఫలము –

"అపైతస్య ప్రాణస్య ఆప శ్శరీరం జ్యోతీరూప మసౌ చంద్రః ....
అనంతా నుపాస్తే అనంతగ్ం స లోకం జయతి" –

ప్రజాపతి తనకొఱకు సృజించుకొనిన మూడు అన్నములలోని ప్రాణమునకు జలము శరీరము. చంద్రుడు అధిష్ఠానదేవత. ప్రాణము ఎంత పరిమాణము కలదో అంత పరిమాణము కలవి జలములు, అంత పరిమాణము కలవాడు చంద్రుడు అయి యున్నాడు. ఆదిత్యాధిష్ఠితమైన మనస్సుతోను అగ్న్యధిష్ఠితమైన వాక్కుతోను పంచవృత్తులు గల ప్రాణవాయుసంచారముచే శరీరప్రవృత్తి (వ్యాపారము) జరుగుచున్నది. ఈ వాఙ్మనఃప్రాణము లను మూడు అన్నములను ప్రజాపతి పాఙ్క్తకర్మచేత సృజించెను. అధ్యాత్మము, అధిభూతము నగు జగత్తు అంతయు ఈ వాఙ్మనఃకాయములతో వ్యాప్తమైనది. ఈ వాఙ్మనఃకాయములు మూడును చేరి ప్రజాపతి స్వరూపము అగుచున్నది. ఇవి అన్నియు సర్వప్రాణులయందు సమములు, సమానమైన వ్యాప్తిగలవి, అనంతములు. సంసారదశ యున్నంతవఱకు అనువర్తించునవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శరీరేంద్రియ మనఃప్రాణములు లేనపుడు సంసారస్వరూపము కానరాదు. ఎపడు, ఈ వాఙ్మనఃప్రాణములను పరిచ్ఛిన్న పరిమాణము కలవానినిగా గ్రహించునో వానికి అల్పమైన ఫలమే ప్రాప్తించును. ఎపడు అధ్యాత్మ అధిభూత రూపములతో సయి తము అనంతములనుగా ఉపాసించునో అతడు అనంతమగు ఫలమును (సర్వప్రాణి ఆత్మభావమును) పొందును. అనగా అనంతలోకమును (హిరణ్యగర్భలోకమును) జయించును.

అన్నత్రయరూపుడయిన ప్రజాపతియొక్క షోడశకళాత్మక స్వరూపనిరూపణము -

"స ఏష సంవత్సరః ప్రజాపతిః షోడశకలః ఏతస్యా ఏవ దేవతాయా అపచిత్యై"—

ప్రజాపతి పాఙ్క్తకర్మచేత సప్తాన్నములను సృజించి, తనకొఱకు మూడు అన్నములను సృజించుకొనెను అని చెప్పబడినది. ఈ మూడు అన్నములు పాఙ్క్త-కర్మకు ఫలములై యున్నవి. ఇపుడు ఆ మూడింటియందు పాఙ్క్తత్వము (ఐదిం టితో ఏర్పడుట) చెప్పబడుచున్నది. పృథివ్యగ్నులు తల్లిగాను, ద్యులోకాదిత్యులు తండ్రిగాను, ప్రాణము పుత్రుడుగాను మూడు రూపములు ఇంతకుముందు చెప్పబడి యున్నవి. ఇక విత్తము, కర్మ అను రెంటిని చెప్పినచో పాఙ్క్తత్వము సిద్ధించును. కనుక, ఆ విత్తకర్మలను నిరూపించుటకు ఉత్తరగ్రంథము ప్రారంభ మగుచున్నది.

"స ఏష సంవత్సరః ప్రజాపతిః షోడశకలః" —

ఆ యీ ప్రజాపతి సంవత్సరకాలస్వరూపుడు, పదునాఱు కళలు కలవాడు (చంద్రుడు). ఆ ప్రజాపతికి రాత్రులే పదునైదు కళలు. పదునాఱవ కళ స్థిరమైనది. ఈ ప్రజాపతి చంద్రరూపములో శుక్లపక్షమున పాడ్యమినుండి పూర్ణిమవఱకు ఆ యా తిథులయందు వృద్ధి చెందుచుండును. కృష్ణపక్షపాడ్యమి మొదలుకొని, అమావాస్య వఱకు క్రమముగా కళలు తగ్గుచుండును. అమావాస్యనాడు ఈ ప్రజాపతి పదునాఱవది యగు ధ్రువకళతో సమస్తప్రాణులను ప్రవేశించును, ఆహారపానీయము లను ఓషధి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రూపముతో అమావాస్యారాత్రిసమయమున ఉండి మరునాడు రెండవకళతో ప్రాతః కాలమున ఉద్భవించును. అనగా పాడ్యమినాడు రెండవకళ కలవాడగును. అమావాస్యనాడు షోడశకళాపరిశిష్టుడుగ నుండును. ఆ ప్రజాపతికి ద్యులోక ఆదిత్య మనస్సులు పితృరూపమనియు, పృథివీ అగ్ని వాక్ జాయా మాతృస్వరూప మనియు ఆ వాఙ్మనస్సులకు ప్రాణము పుత్రు డనియు చెప్పబడినది. ఇప్పుడు చంద్రకళలు శుక్లపక్ష, కృష్ణపక్ష తిథులు విత్తముగా చెప్పబడుచున్నవి. ధనమునందు వృద్ధి క్షయము లున్నట్లుగనే యీ చంద్రకళలయందు గూడ వృద్ధిక్షయములు కానవచ్చుట చేత విత్తముగా చెప్పబడుచున్నది. కాలావయవములగు ఈ కళలు ప్రపంచ పరిణామమునకు హేతువులు. వాని వ్యాపారమే కర్మ. ఈవిధముగా "జాయా మే స్యాత్ అథ ప్రజాయేయ అథ విత్తం మే స్యాత్ అథ కర్మ కుర్వీయ" అను ఏషణలకు తగినట్లుగా ఈప్రజాపతి పాఙ్క్త కర్మకు ఫలరూపముగా ఏర్పడినవాడు. కార్యము కారణమును అనుసరించి యుండునుగదా ! కర్మ పాఙ్క్తము గనుక, కర్మఫలభూతుడగు ప్రజాపతిగూడ పాఙ్క్తస్వరూపుడు.

అమావాస్యనాడు ధ్రువకళతో చంద్రుడు ఓషధులయందు ప్రవేశించి సస్యాది వృద్ధికి కారణమగుచున్నాడు. కావున, ఆనాడు ఏ ప్రాణిని హింసింపరాదు. తొండను గూడ చంపరాదు. పాపస్వభావము గల తొండను చూచినంతమాత్రముననే అమంగళమని యెంచి కొందఱు హింసించుటకు పూనుకొందురు. అమావాస్యనాడు దానినిగూడ హింసించరాదు. మఱియొకనాడు హింసింపవచ్చును అని దాని భావము కాదు. "మా హింస్యాత్ సర్వా భూతాని" - ఏ ప్రాణులను హింసింపరాదు అను సాధారణ నిషేధము హింసయందు అనువర్తించుచునేయున్నది. అమావాస్యనాడు హింసించిన, మఱింత దోషమని భావము. అమావాస్యనాడు హింసించకపోవుట యీ సోమదేవతను పూజించుట యగును. ఆనాడు హింసించినచో, సోమదేవత యెడల అపచారము చేసినట్లగును.

"నానృతం వదేత్" అను వచనము సామాన్యరూపముగా నుండగా దర్శ పూర్ణమాస ప్రకరణమున మరల "నానృతం వదేత్" అను వచనము కలదు. దర్శ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూర్ణమాసాతిరిక్త కర్మలయందు అనృతవదనమునకు అభ్యనుజ్ఞ లేదు. సాధారణ వచనము పురుషార్థ మనియు, విశేషవచనము క్రత్వర్థ మనియు నిర్ణయము. అన్యత్ర అనృతవదనమున కిది ప్రతిప్రసవము కాదు.

"బాధక బాధనం ప్రతిప్రసవః". అట్లే, అమావాస్యనాడు తొండనుగూడ చంపరాదనుట "మా హింస్యాత్" అను సాధారణనిషేధమును బాధింపదు.

బ్రా. యో వై స సంవత్సరః ప్రజాపతిః షోడశకలోఽయ మేవ స యోఽయ మేవంవిత్పురుష స్తస్య విత్తమేవ పఞ్చదశకలా ఆత్మైవాస్య షోడశీ కలా స విత్తేనై వాపూర్యతే ఽపచక్షీయతే తదేతన్నభ్యం యదయ మాత్మా ప్రధిర్విత్తం తస్మాద్యద్యపి సర్వజ్యానిం జీయత ఆత్మనా చే జ్జీవతి ప్రధినాగా దిత్యేవాహుః. ౧౫

అథ త్రయో వావ లోకా మనుష్యలోకః పితృలోకో దేవలోక ఇతి సోఽయం మనుష్యలోకః పుత్రేణై వ జయ్యో నాన్యేన కర్మణా పితృలోకో విద్యయా దేవలోకో దేవలోకో వై లోకానాగ్ం శ్రేష్ఠ స్తస్మాద్విద్యాం ప్రశగ్ంసన్తి. ౧౬

అథాతః సమ్ప్రత్తి ర్యదా ప్రైష్యన్మన్యతేఽథ పుత్ర మాహ త్వం బ్రహ్మ త్వం యజ్ఞ స్త్వం లోక ఇతి స పుత్రః ప్రత్యాహాహం బ్రహ్మాహం యజ్ఞోఽహం లోక ఇతి యద్వై కించానూ క్తం తస్య సర్వస్య బ్రహ్మేత్యేకతా, యేవై కేచ యజ్ఞా స్తేషాగ్ం సర్వేషాం యజ్ఞ ఇత్యేకతా యేవై కేచ లోకా స్తేషాగ్ం సర్వేషాం లోక ఇత్యేకతై తావద్వా ఇదగ్ం సర్వమేతన్మా సర్వగ్ం సన్నయమితోఽభునజదితి తస్మాత్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుత్ర మనుశిష్టం లోక్య మాహు స్తస్మాదేన మనుశాసతి
స యదై వంవిదస్మా ల్లోకాత్ప్రైత్యథై భిరేవ ప్రాణై స్సహ
పుత్ర మావిశతి, స యద్యనేన కించిదక్ణయా కృతం భవతి
తస్మాదేనగ్ం సర్వస్మాత్పుత్రో ముఞ్చతి తస్మాత్పుత్రో నామ
స పుత్రేణై వాస్మింల్లోకే ప్రతితిష్ఠత్యథై న మేతే దైవాః ప్రాణా
అమృతా ఆవిశన్తి. ౧౭

పృథివ్యై చైన మగ్నేశ్చ దైవీ వాగావిశతి సా వై దైవీ
వాగ్యయా యద్యదేవ వదతి తత్తద్భవతి. ౧౮

దివశ్చైన మాదిత్యాచ్చ దైవం మన ఆవిశతి తద్వై
దైవం మనో యేనానన్ద్యేవ భవత్యథో న శోచతి. ౧౯

అద్భ్యశ్చైనం చన్ద్రమసశ్చ దైవః ప్రాణ ఆవిశతి సవై
దైవః ప్రాణో యస్సఞ్చరగ్ంశ్చాసఞ్చరగ్ంశ్చ న వ్యథతే
ఽథో న రిష్యతి స ఏవంవిత్సర్వేషాం భూతానా మాత్మా
భవతి యథై షా దేవతై వగ్ం స యథై తాం దేవతాగ్ం
సర్వాణి భూతాన్యవన్త్యేవగ్ం హైవంవిదగ్ం సర్వాణి
భూతాన్యవన్తి, యదు కించేమాః ప్రజాః శోచన్త్యమై
వాసాం తద్భవతి పుణ్యమేవాముం గచ్ఛతి నహా వై దేవా
న్పాపం గచ్ఛతి. ౨౦

శం. భా. యోవై సః - పరోక్షభిహిత స్సంవత్సరః ప్రజాపతిః షోడశ కలః - స వైవాత్యన్తం పరోక్షో మన్తవ్యః - యస్మా దయమేవ సః - ప్రత్యక్ష ఉపలభ్యతే. కోఽసావయమ్. యోయథోక్తం త్ర్యన్నాత్మకం ప్రజాపతి మాత్ర భూతం స ఏవంవిత్పురుషః. కేన సామాన్యేన ప్రజాపతిరితి, తదుచ్యతే- తస్య -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏవంవిదః పురుషస్య గవాదివిత్తమేవ పఞ్చదశకలాః - ఉపచయాపచయధర్మిత్వాత్. తద్విత్తసాధ్యం చ కర్మ తస్య కృత్స్నతాయై. ఆత్మైవ - పిణ్డ ఏవాస్య విదుషః షోడశీ కలా - ధ్రువస్థానీయా. స చన్ద్రవద్విత్తేనాపూర్యతే చాపక్షీయతేచ - తదేత ల్లోకే ప్రసిద్ధమ్. తదేతన్నభ్యమ్. నాభ్యై హితం నభ్యం. నాభిం వాఽర్హతీతి. కిం తత్. యదయం - యోఽయ మాత్మా - పిణ్డః. ప్రధిర్విత్తం - పరివార స్థానీయం బాహ్యం చక్రస్యేవారనేమ్యాది. తస్మా ద్యద్యపి సర్వజ్యానిం - సర్వస్వాప హరణం జీయతే - హీయతే. గ్లానిం ప్రాప్నోతీతి. ఆత్మనా - చక్రనాభిస్థానీయేన చేత్ - యది జీవతి - ప్రధినా - బాహ్యేన పరివారేణాయమగాత్ - క్షీణోఽయమ్. యథా చక్ర మరనేమివిముక్తం - ఏవ ముహుః. జీవంశ్చే దరనేమిస్థానీయేన విత్తేన పునరుపచీయత ఇత్యభిప్రాయః ౧౫

ఏవం పాఙ్క్తేన దైవవిత్తవిద్యాసంయుక్తేన కర్మణా త్ర్యన్నాత్మకః ప్రజాపతి ర్భవతీతి వ్యాఖ్యాతమ్. అనన్తరం చ జాయాదివిత్తం పరివారస్థానీయ మిత్యుక్తమ్. తత్ర పుత్రకర్మాపరవిద్యానాం లోకప్రాప్తి సాధనత్వమాత్రం సామాన్యే నావగతం-న పుత్రాదీనాం లోకప్రాప్తిఫలం ప్రతి విశేషసమ్బన్ధనియమః. సోఽయం పుత్రాదీనాం సాధనానాం సాధ్యవిశేషసమ్బన్ధో వక్తవ్య ఇత్యుత్తరఖణ్డికా ప్రణీయతే- అథేతి వాక్యోపన్యాసార్థః. త్రయో వా వేత్యవధారణార్థః. త్రయ ఏవ శాస్త్రోక్త సాధనార్హా లోకాః - న న్యూనాః - నాధికా వా. కే త ఇతి. ఉచ్యతే - మనుష్య లోకః పితృలోకో దేవలోక ఇతి. తేషాం సోఽయం మనుష్యలోకః పుత్రేణైవ సాధనేన జయ్యః - జేతవ్యః - సాధ్యః. యథాచ పుత్రేణ జేతవ్యః - తదోత్తరత్ర వక్ష్యామః. నాన్యేన కర్మణా - విద్యయా వేతి వాక్యశేషః. కర్మణా - అగ్నిహోత్రాది లక్షణేన కేవలేన పితృలోకో జేతవ్యః - న పుత్రేణ నాపి విద్యయా. విద్యయా దేవలోకః - న పుత్రేణ నాపి కర్మణా. దేవలోకో వై లోకానాం త్రయాణాం శ్రేష్ఠః- ప్రశస్యతమః. తస్మా త్తత్సాధనత్వా ద్విద్యాం ప్రశంసన్తి. ౧౬

ఏవం సాధ్యలోకత్రయ ఫలభేదేన వినియుక్తాని పుత్ర కర్మ విద్యాఖ్యాని త్రీణి సాధనాని. జాయాతు పుత్రకర్మార్థత్వా న్న పృథక్సాధనమితి పృథఙ్నాభిహితా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విత్తంచ కర్మసాధనత్వా న్న పృథక్సాధనమ్. విద్యాకర్మణో ర్లోకజయహేతుత్వం స్వాత్మప్రతిలాభేనైవ భవతీతి ప్రసిద్ధమ్. పుత్రస్య త్వక్రియాత్మకత్వా త్కేన ప్రకారేణ లోకజయహేతుత్వ మితి న జ్ఞాయతే - అత స్తద్వక్తవ్య మిత్యథ - అనన్తర మారభ్యతే. సమ్ప్రత్తిః - సమ్ప్రదానమ్. సమ్ప్రత్తిరితి వక్ష్యమాణస్య కర్మణో నామధేయమ్. పుత్రేహి స్వాత్మవ్యాపార సమ్ప్రదానం కరో త్యనేన ప్రకారేణ పితా - తేన సమ్ప్రత్తిసంజ్ఞిక మిదం కర్మ. తత్కస్మి న్కాలే కర్తవ్యమితి. ఆహ - స పితా యదా - యస్మిన్కాలే ప్రైష్యన్ - మరిష్యన్, మరిష్యామీత్యరిష్టాదిదర్శనేన మన్యతే - అథ - తదా పుత్ర మాహూయాహ- త్వం బ్రహ్మ త్వం యజ్ఞః త్వం లోక ఇతి. సః - ఏవముక్తః ప్రత్యాహ. సతు పూర్వమేవానుశిష్టో జానాతి మయైతత్కర్తవ్యమితి - తేనాహ - అహం బ్రహ్మాహం యజ్ఞోఽహం లోక ఇతి ఏతద్వాక్యత్రయమ్.

ఏతస్యార్థ స్తిరోహిత ఇతి మన్వానా శ్రుతి ర్వ్యాఖ్యానాయ ప్రవర్తతే - యద్వై కించ - యత్కించ శిష్టమనూక్త మధీత మనధీతంచ. తస్య సర్వస్యైవ బ్రహ్మేత్యేతస్మిన్ పదే ఏకతా - ఏకత్వమ్. యోఽధ్యయనవ్యాపారో మమ కర్తవ్య ఆసీ దేతావన్తం కాలం వేదవిషయః - స ఇత ఊర్ధ్వం త్వం బ్రహ్మ - త్వత్కర్తృ కోఽస్త్విత్యర్థః. తథా యేపై కేచ యజ్ఞాః అనుష్ఠేయా స్సన్తో మయాఽనుష్ఠితా శ్చానమష్ఠితాశ్చ - తేషాం సర్వేషాం యజ్ఞ ఇత్యేతస్మిన్ పద ఏకత్వమ్. మత్క- ర్తృకా యజ్ఞాయ ఆసన్ - త ఇత ఊర్ధ్వం త్వం యజ్ఞః - త్వత్కర్తృకా భవన్తి త్యర్థః. యేపై కేచ లోకా మయా జేతవ్యాస్సన్తో జితా అజితాశ్చ - తేషాం సర్వేషాం లోక ఇత్యేతస్మిన్పదే ఏకతా. ఇత ఊర్ధ్వం త్వం లోకః - త్వయా జేతవ్యాస్తే. ఇత ఊర్ధ్వం మయాఽధ్యయన యజ్ఞ లోకజయ కర్తవ్యక్రతు స్త్వయి సమర్పితః - అహం తు ముక్తోఽస్మి కర్తవ్యతాబన్ధనవిషయాత్క్రతోః. స చ సర్వం తథైవ ప్రతిపన్నవాన్ పుత్రః - అనుశిష్టత్వాత్.

తత్రేమం పితురభిప్రాయం మన్వానా ఆచష్టే శ్రుతిః - ఏతావత్ - ఏత త్పరిమాణం వై ఇదం సర్వం - యద్గృహిణా కర్తవ్యమ్. యదుత వేదా అధ్యే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తవ్యా యజ్ఞా యష్టవ్యా లోకాశ్చ జేతవ్యాః. ఏ తన్మా సర్వం సన్నయం సర్వం హీనం భారం మదధీనం మత్తోపచ్ఛిద్యాత్మని నిధాయేతః అస్మాల్లోకా న్మా - మా మభునజత్ - పాలయిష్యతీతి లడర్థే లట్. ఛన్దసి కాలనియమా భావాత్. తస్మాదేవం సమ్పన్నః పుత్రః పితర మస్మాల్లోకా త్కర్తవ్యతాబన్ధనతో మోచయిష్యతి - తస్మా త్పుత్ర మనుశిష్టం లోక్యం - లోకహితం పిత రాహు ర్బ్రాహ్మణాః. అత ఏవ హ్యేనం పుత్ర మనుశాసతి లోక్యోఽయం నః స్యాదితి పితరః.

సః - పితా యదా - యస్మిన్కాలే ఏవం విత్ - పుత్రసమర్పిత కర్తవ్యతా క్రతు రస్మాల్లోకాత్ప్రైతి - మ్రియతే. అథ - తదా ఏభిరేవ - ప్రకృతై ర్వాఙ్మనః ప్రాణైః పుత్ర మావిశతి - పుత్రం వ్యాప్నోతి. అధ్యాత్మపరిచ్ఛేద హేత్వపగమా త్పితుర్వాఙ్మనఃప్రాణాః స్వేనాధిదైవికేన రూపేణ పృథివ్యగ్న్యర్కాద్యాత్మనా భిన్న ఘటప్రకాశవ త్సర్వ మావిశ న్తి - తైః ప్రాణై స్సహ పితాఽప్యావిశతి - వాఙ్మనః ప్రాణాత్మభావితత్వాత్పితుః. అహ మస్మ్యనన్తా వాఙ్మనః ప్రాణా అధ్యాత్మాది భేద విస్తారా ఇత్యేవం భావితో హి పితా - తస్మా త్తత్ప్రాణానువృత్తిత్వం పితుర్భవతీతి యుక్త ముక్త మేభి రేవ ప్రాణైస్సహ పుత్ర మావిశతీతి. సర్వేషాం హ్యసావాత్మా భవతి పుత్రస్య చ. ఏతదు క్తం భవతి - యస్య పిత రేవమనుశిష్టః పుత్రో భవతి - సోఽస్మిన్నేవ లోకే వర్తతే పుత్రరూపేణ. నైవ మృతో మ న్తవ్య ఇత్యర్థః. తథాచ శ్రుత్య న్తరే "సోఽస్యాయ మితర ఆత్మా పుణ్యేభ్యః ప్రతిధీయత" ఇతి.

అథేదానీం పుత్రనిర్వచన మాహ - సః పుత్రో యది — కదాచిదనేన - పిత్రా అక్ష్ణయా - కోణచ్ఛిద్రతోఽ న్తరాఽకృతం భవతి కర్తవ్యం - తస్మాత్-కర్తవ్యతా రూపా త్పిత్రాఽకృతా త్సర్వస్మాల్లోకప్రాప్తి ప్రతిబన్ధరూపా త్పుత్రో ముఞ్చతి - మోచయతి తత్సర్వం స్వయ మనుతిష్ఠన్ పూరయిత్వా. తస్మాత్ - పూరణేన త్రాయతి పితరం యస్మాత్ - తస్మాత్పుత్రో నామ. ఇదం తత్పుత్రత్వం - యత్పితు శ్ఛిద్రం పూరయిత్వా త్రాయతి. సః - పితైవంవిధేన పుత్రేణ మృతోఽపి సన్నమృతోఽస్మి న్నేవ లోకే ప్రతితిష్ఠతి. ఏవమసౌ పితాపుత్రేణేమం మనుష్యలోకం జయతి. న తథా విద్యాకర్మభ్యాం దేవలోకపితృలోకౌ - స్వరూపలాభసత్తామాత్రేణ. నహి విద్యాకర్మణీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వరూపలాభ వ్యతిరేకేణ పుత్రపద్వ్యాపారాన్తరాపేక్షయా లోకజయ హేతుత్వం ప్రతిపద్యేతే. అథ కృతసమ్ప్రత్తికం పితర మేన మేతే - వాగాదయః ప్రాణా దైవాః - హైరణ్యగర్భా అమృతాః - అమరణధర్మాణ ఆవిశన్తి. ౧౭

కథమితి. వక్ష్యతి - పృథివ్యై చైన మిత్యాది. ఏవం పుత్రకర్మాపరవిద్యానాం మనుష్యలోక పితృలోక దేవలోక సాధ్యార్థతా ప్రదర్శితా శ్రుత్యా స్వయమేవ. అత్ర కేచిద్వావదూకాః శ్రుత్యుక్త విశేషార్థానభిజ్ఞా స్సన్తః పుత్రాదిసాధనానాం మోక్షార్థతాం వదన్తి. తేషాం ముఖాపిధానం శ్రుత్యేదం కృతమ్. జాయా మే స్యాదిత్యాది పాఙ్క్తం కామ్యం కర్మేత్యుపక్రమేణ, పుత్రాదీనాం చ సాధ్యవిశేష వినియోగోపసంహారేణ చ. తస్మాదృణశ్రుతి రవిద్వద్విషయా - న పరమాత్మవిద్యావిషయేతి సిద్ధమ్. వక్ష్యతి చ కిం ప్రజయా కరిష్యామో యేషాం నోఽయ మాత్మాఽయం లోక ఇతి.

కేచిత్తు పితృలోక దేవలోకజయోఽపి పితృలోకదేవలోకాభ్యాం వ్యావృత్తి రేవ - తస్మాత్పుత్రకర్మాపరవిద్యాభిః సముచ్చిత్యానుష్ఠితాభి స్త్రిభ్య ఏతేభ్యో లోకేభ్యో వ్యావృత్తః పరమాత్మవిజ్ఞానేన మోక్ష మధిగచ్ఛతీతి పరమ్పరయా మోక్షార్థాన్యేవ పుత్రాది సాధనానీచ్ఛన్తి. తేషామపి ముఖాపిధానాయైవ మేవ శ్రుతి రుత్తరా కృతసమ్ప్రత్తికస్య పుత్రిణః కర్మిణ స్త్ర్యన్నాత్మవిద్యావిదః ఫలప్రదర్శనాయ ప్రవృత్తా.

నచేద మేవ ఫలం మోక్షఫలమితి శక్యం వక్తుం - త్ర్యన్నసమ్బన్ధాత్, మేధా తపః కార్యత్వాచ్చాన్నానామ్. పునఃపున ర్జనయత ఇతి దర్శనాత్, యద్ధైత న్న కుర్యాత్ క్షీయేత హేతి చ క్షయశ్రవణాత్, శరీరం జ్యోతీరూపమితి చ కార్యకరణ త్వోపపత్తేః, త్రయంవా ఇదమితి చ నామరూప కర్మాత్మత్వేనోపసంహారాత్. న చేద మేవ సాధనత్రయం సంహతం సత్కస్యచిన్మోక్షార్థం, కస్యచిత్ త్ర్యన్నాత్మఫల మిత్యస్మాదేవ వాక్యా దవగన్తుం శక్యమ్. పుత్రాదిసాధనానాం త్ర్యన్నాత్మఫల దర్శనే నైవోపక్షీణత్వాద్వాక్యస్య.

A1–36)

FORWARDED FREE OF COST WITH
THE COMPLIMENTS OF THE
DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA,
N W. DELHI.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పృథివ్యై - పృథివ్యాశ్చ ఏన మగ్నేశ్చ దైవీ - అధిదైవాత్మికా వాగేనం-కృత సమ్ప్రవృత్తిక మావిశతి. సర్వేషాంహి వాచ ఉపాదానభూతా దైవీ వాక్ పృథివ్యగ్ని లక్షణా. సాహ్యాధ్యాత్మికాసఙ్గాదిదోషై ర్నిరుద్ధా. విదుష స్తద్దోషాపగమే ఆవరణభఙ్గ ఇవోదకం ప్రదీపప్రకాశవచ్చ వ్యాప్నోతి. తదేతదుచ్యతే పృథివ్యా అగ్నేశ్చైనం దైవీ వాగావిశతీతి. సాచ దైవీవాగనృతాదిదోషరహితా శుద్ధా - యయా వాచా దైవ్యా యద్యదేవ ఆత్మనే పరస్మైవా వదతి - తత్తద్భవతి. అమోఘాఽప్రతిబద్ధాఽస్య వాగ్భవతీత్యర్థః. ౧౮

తథా - దివశ్చైనం ఆదిత్యాచ్చ దైవం మన ఆవిశతి. తచ్చ దైవం మనః - స్వభావనిర్మలత్వాత్. యేన మనసాఽసావానన్ద్యేవ భవతి - సుఖ్యేవ భవతి. అథో - అపి న శోచతి - శోకాదినిమిత్తాసంయోగాత్. ౧౯

తథా - అద్భ్యశ్చైనం చన్ద్రమసశ్చ దైవః ప్రాణ ఆవిశతి. సవై దైవః ప్రాణః కిం లక్షణ ఇతి. ఉచ్యతే - య స్సఞ్చరన్ - ప్రాణిభేదేషు. అసఞ్చరన్ - సమష్టి వ్యష్టిరూపేణ. అథవా - సఞ్చరన్ జఙ్గమేషు. న సఞ్చరన్ స్థావరేషు. న వ్యథతే - న దుఃఖనిమిత్తేన భయేన యుజ్యతే. అథో - అపి న రిష్యతి - న వినశ్యతి. న హింసా మాపద్యతే. స యో యథోక్త మేవం వేత్తి త్ర్యన్నాత్మదర్శనం - సర్వేషాం భూతానా మాత్మా భవతి - సర్వేషాం భూతానాం ప్రాణో భవతి, సర్వేషాం భూతానాం మనో భవతి, వాగ్భవతీత్యేవం సర్వభూతాత్మతయా సర్వజ్ఞో భవతీత్యర్థః. సర్వ కృచ్చ. యథైషా పూర్వసిద్ధా హిరణ్యగర్భదేవతా - ఏవమేవ నాస్య సర్వజ్ఞత్వే సర్వకృత్త్వే వా క్వచిత్ప్రతిఘాతః. కించ - స ఇతి దార్ష్టాన్తికనిర్దేశః. కిఞ్చ యథైతాం హిరణ్యగర్భదేవతా మిజ్యాదిభి స్సర్వాణి భూతాన్యవన్తి - పాలయన్తి - పూజయన్తి ఏవం హైవంవిదం సర్వాణి భూతాన్యవన్తి - ఇజ్యాదిలక్షణాం పూజాం సతతం ప్రయుఞ్జత ఇత్యర్థః.

అథేదమాశఙ్క్యతే - సర్వప్రాణినా మాత్మా భవతీత్యుక్తమ్. తస్యచ సర్వప్రాణికార్యకరణాత్మకత్వే సర్వప్రాణిసుఖదుఃఖై స్సమ్బధ్యేత ఇతి. తన్న -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అపరిచ్ఛిన్నబుద్ధిత్వాత్. పరిచ్ఛిన్నాత్మబుద్ధీనాం హ్యాక్రోశాదౌ దుఃఖసమ్బన్ధో దృష్టో ఒనేనాహ మాక్రుష్ట ఇతి. అస్యతు సర్వాత్మనో య ఆక్రుశ్యతే, యశ్చాక్రోశతి, - తయో రాత్మత్వబుద్ధివిశేషాభావా న్న తన్నిమిత్తం దుఃఖ ముపపద్యతే. మరణ దుఃఖవచ్చ - నిమిత్తాభావాత్. యథాహి కస్మింశ్చిన్మృతే కస్యచిద్దుఃఖ ముత్పద్యతే మమాసౌ పుత్రో భ్రాతా చేతి పుత్రాదినిమిత్తమ్. తన్నిమిత్తాభావే తన్మరణదర్శినో ఒపి నైవ దుఃఖ ముపజాయతే. తథేశ్వరస్యాపరిచ్ఛిన్నాత్మనో మమతాది దుఃఖనిమిత్త మిథ్యాజ్ఞానాది దోషాభావా న్నైవ దుఃఖ ముపజాయతే. తదేతదుచ్యతే - యత్ ఉ కించ - యత్కించేమాః ప్రజాః శోచన్తి - అమైవ - సహైవ ప్రజాభి స్తత్ - శోకాదినిమిత్తం దుఃఖం సంయుక్తం భవత్యాసాం ప్రజానాం పరిచ్ఛిన్నబుద్ధి జనితత్వాత్. సర్వాత్మనస్తు కేన సహ కిం సంయుక్తం భవే ద్వియుక్తం వా. అముంతు ప్రాజాపత్యే పదే వర్తమానం పుణ్యమేవ - శుభమేవ ఫల మభిప్రేతం పుణ్యమితి. నిరతిశయం హి తేన పుణ్యం కృతం తేన తత్ఫలమేవ గచ్ఛతి నహ వై దేవాన్ పాపం గచ్ఛతి - పాపఫలస్యావసరాభావాత్ పాపఫలం దుఃఖం న గచ్ఛతీత్యర్థః. ౨౦

అన్నోపాసకుడే షోడశకలాత్మక సంవత్సరరూప ప్రజాపతి -

"యోవై స సంవత్సరః ప్రజాపతిః షోడశకలః అయమేవ సః ఆత్మనా చేత్ జీవతి ప్రధినాగాత్ ఇత్యేవ ఆహుః" —

ఇదివఱకు ఏ ప్రజాపతి షోడశకలపురుషుడు (చంద్రుడు) గా పరోక్షముగా చెప్పబడియున్నాడో, ఆ ప్రజాపతియే "అహం షోడశకలః సంవత్సరః ప్రజాపతిః అస్మి" నేనే ఆప్రజాపతిని అను ఉపాసన - అహంగ్రహోపాసన చేసిన పురుషరూప ముతో ప్రత్యక్షముగా నున్నాడు. ఆ షోడశకల ప్రజాపతి నుపాసించువానికి గవాది ధనము హెచ్చుతగ్గులతో నుండును గనుక, ఆ విత్తమే పంచదశకళలు. ఆ విత్తము చేత పరిపూర్ణత్వము కొఱకై ఇతడు కర్మ నాచరించును. ఇతని శరీరమే ధ్రువ స్థానీయమగు షోడశీ కళ అయియున్నది. శరీరమున్నచో ధనమును పెంపొందించుకొన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచ్చును. ఒకప్పుడు ధనము అపక్షయము నొందవచ్చును. బండిచక్రమునకు నాభి (చక్రపిండిక) వలె ఈ శరీర మున్నది. విత్తము ఆకుల వలెను, నేమి (ఇరుసు) వలెను ఉండును. ఎంత కృశించినను శరీరముతో జీవించియున్నచో ధనమును సంపాదించి వృద్ధి పొందవచ్చును.

లోకత్రయప్రాప్తి సాధనములు - దేవలోకశ్రేష్ఠత్వనిరూపణము -

“అథ త్రయో వావ లోకాః మనుష్యలోకః పితృలోకః దేవలోక ఇతి సోఽయం మనుష్యలోకః పుత్రేణైవ జయ్యః నాన్యేన కర్మణా పితృలోకః విద్యయా దేవలోకః దేవలోకో వై లోకానాగ్ం శ్రేష్ఠః తస్మాత్ విద్యాం ప్రశంసన్తి” -

ఇచట పుత్రునిచే మనుష్యలోకజయము, కర్మచే పితృలోకజయము, విద్యచే దేవలోకజయము చెప్పబడుచున్నవి. జాయావిత్తములు పుత్రార్థము, కర్మానుష్ఠానార్థము అయియున్నవి. కాన, పరివారస్థానీయము లగుటచే ప్రత్యేకలోకములు ఫలముగా చెప్పబడలేదు. పుత్రకర్మ, అపరవిద్యాసాధనములకు ఫలభూతములైన లోకములు మూడే అయియున్నవి. అందు పుత్రునిచేతనే మనుష్యలోకజయమును సంపాదింపవలెను. మఱియొక సాధనముచేత అనగా కర్మచేతగాని, విద్యచేతగాని మనుష్యలోకజయము సాధ్యము కాదు. శేష కర్మానుష్ఠానము చేత పుత్రుడు తండ్రికి సద్గతిని ప్రసాదించునను విషయము ముందు చెప్పబడబోవుచున్నది. అగ్నిహోత్రాది కర్మలచే పితృలోకమును జయింపనగును. పితృలోకజయము పుత్రునిచేతగాని, విద్యచేతగాని, లభ్యమగునదికాదు. విద్యచేత దేవలోకము జయింపబడును. ఇది పుత్రునిచేతగాని, కర్మచేతగాని సాధ్యము కాదు. ఈ దేవలోకమే లోకత్రయమునందు శ్రేష్ఠమైనది. కనుక దేవలోక సాధనమగు విద్యను ప్రశంసించుచున్నారు. పుత్రునిచే కలుగు మనుష్యలోకజయములో భోగము గూడ ప్రాప్తమగును. ౧౫

సంప్రత్తికర్మ - తత్ఫలము -

“అథాతః సంప్రత్తిః యదా ప్రైష్యన్ మన్యతే .... ఏతే వైవాః ప్రాణాః అమృతా ఆవిశన్తి” –

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈవిధముగా పుత్రుడు, కర్మ, విద్య అనెడు మూడు సాధనములు యథా క్రమముగా మనుష్యలోక, పితృలోక, దేవలోకములను జయించుటకు సాధనము లుగా పేర్కొనబడినవి.

(జాయా) భార్య అయితే పుత్రార్థము, ధర్మానుష్ఠానార్థము స్వీకరింపబడినది. అందుచే ఏ లోకమునకును స్వతంత్రసాధనముగా చెప్పబడలేదు. అటులనే విత్తము గూడ కర్మసాధనమై ఉపయోగపడుచున్నదే గాని, స్వతంత్ర లోకసాధనము కాదు. విద్యాకర్మలకు లోకజయహేతుత్వము స్వరూపలాభముచేతనే సిద్ధించును. పుత్రుడు క్రియాస్వరూపుడు కాడు గనుక, స్వరూపలాభము చేతనే (పుత్రుడు కలిగినంతమాత్రముననే) లోకజయమునకు కారణ మగుట యెట్లు? ఈ విషయము చెప్పుటకై యీ ఖండిక ప్రారంభ మగుచున్నది.

అనంతరము, సంప్రత్తి (సంప్రదానము) అనుపేరు గల కర్మ ఆరంభింపబడు చున్నది. తండ్రి కుమారునకు తాను చేయక మిగిలియున్న పనులను అప్పగించు చున్నాడు. కాన, ఈకర్మకు సంప్రత్తికర్మ అని పేరు.

ఆ తండ్రి మరణకాలము ఆసన్నమైన దని అరిష్ట, దుస్స్వప్నాది దర్శనము చేత గ్రహించినపుడు పుత్రుని పిలిచి యీవిధముగా చెప్పుచున్నాడు- "త్వం బ్రహ్మ, త్వం యజ్ఞః త్వం లోకః ఇతి" – నీవే వేదము, నీవే యజ్ఞము, నీవే లోకము అని తండ్రి చెప్పగా, ఆ పుత్రుడు "అహం బ్రహ్మ, అహం యజ్ఞః, అహం లోకః"- నేనే వేదమును, నేనే యజ్ఞమును, నేనే లోకమును అని ప్రత్యుత్తర మిచ్చుచున్నాడు. ఈ వాక్యములకు అర్థమును శ్రుతియే వ్యాఖ్యానించుచున్నది. "యద్వై కించ అనూక్తం తస్య సర్వస్య బ్రహ్మ ఇత్యేకతా" – బ్రహ్మ అనగా వేదము. నేను ఏ వేదమును అధ్యయనము చేసితినో, లేక అధ్యయనము చేయకపోయితినో, ఆ వేద భాగమును మిగిలినవానిని నీవు అధ్యయనము చేసి పూర్తిచేయవలయును అని తండ్రి చెప్పగా, "సరే" అని పుత్రుడు అంగీకరించుచున్నాడు. ఇటులనే, "యేవై కే చ యజ్ఞాః తేషాం సర్వేషాం యజ్ఞ ఇత్యేకతా" – నేను ఇదివరలో ఏ యజ్ఞముల నను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ష్ఠించితినో, అనుష్ఠింపబడక మిగిలియున్నవో, ఆ యజ్ఞములను ఇకముందు నీవు అనుష్ఠింపవలయును అని తండ్రి చెప్పగా పుత్రుడు సరే యని అంగీకరించెను. "యేవై కేచ లోకాః తేషాం సర్వేషాం లోక ఇత్యేకతా" — నేను ఇదివఱకు ఏ లోకములను సాధనములచేత జయించితినో, ఏలోకములు సాధింపబడక ఉన్నవో, ఆ లోకములను ఇకముందు నీవు సాధనానుష్ఠానముచేసి జయింపవలెను. ఇకముందు అధ్యయన, యజ్ఞ, లోకజయకర్తవ్య సంకల్పభారమును నీకు అప్పగించుచున్నాను. నేను కర్తవ్యతాబంధ సంకల్పమునుండి విముక్తుడ నగుచున్నాను. ఈ విధముగా తండ్రి అనుశాసనము చేయగా, పుత్రుడు సమ్మతించెను. "ఏతావద్వా ఇదగ్ంం సర్వమ్" గృహస్థు అయినవాడు వేదాధ్యయనము చేయవలయును, యజ్ఞములను చేయవలయును, లోకములను జయింపవలయును అని శ్రుతి గృహస్థధర్మమును సంగ్రహించి చెప్పినది. "ఏతన్మా సర్వం సన్ అయం ఇతో అభునజత్ ఇతి తస్మాత్ పుత్రం అనుశిష్టం లోక్యమాహుః"— ఈ సమస్త భారమును నానుండి తీసికొని తనపై వేసికొని యీ లోకమునుండి నన్ను ఎందువలన రక్షింపగలడో, అందువలన అనుశిష్టుడగు (వినేయుడగు) పుత్రుడు తండ్రికి ఉత్తమ లోకములకు సాధనమైనవాడుగా (బ్రహ్మ విదులైన బ్రాహ్మణులు) చెప్పుచున్నారు. కనుకనే, పుత్రుడు సద్గతికి కారకుడని పితరులు తలంచుచున్నారు, పుత్రులు నడచుకొనవలసినవిధమును బోధించుచున్నారు.

ఈవిధముగా తెలిసినవాడయిన ఆ తండ్రి పుత్రునకు భారము నప్పగించి మరణము చెందునప్పుడు ఈప్రాణములతో (ప్రకృతములగు వాఙ్మనఃప్రాణములతో) పుత్రుని ఆవేశించుచున్నాడు. అనగా స్థూలశరీరపరిచ్ఛేదము తొలగిపోయి, ఆధిదైవిక రూపముతో అనంతములగు వాఙ్మనఃప్రాణములను చేరి, ఆ ప్రాణములతో పుత్ర ప్రాణాదులతో చేరి పుత్రుడుగా నుండును. ఏ తండ్రికి ఇట్టి పుత్రుడు లభించునో, ఆ పుత్రరూపమున తండ్రి గూడ ఈ లోకమున నుండును. ఆ తండ్రి చనిపోయినట్లు భావింపదగదు. ఈ విషయమును "సోఽస్యాయం ఇతర ఆత్మా పుణ్యేభ్యః ప్రతిధీయతే" అని ఐతరేయశ్రుతి పుణ్యవశముచేత పుత్రుడు తండ్రికి ప్రతినిధిగా ఉన్నాడని చెప్పుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"స యద్యనేన కించి దక్ష్ణయా కృతం భవతి తస్మాదేనం సర్వస్మాత్ పుత్రో ముంచతి తస్మాత్ పుత్రో నామ సః పుత్రేణైవ అస్మిన్లోకే ప్రతితిష్ఠతి" -

తండ్రి ఒకప్పుడు తాను చేయు పనులలో లోపము (పనికిరాని వస్తువులను దానము చేయుట మొదలగునవి) చేసినను, పుత్రుడు తన తండ్రి వదలివేసిన కర్తవ్యమును తాను చక్కగా ఆచరించి లోకప్రాప్తిప్రతిబంధము నుండి తండ్రికి విముక్తిని కలిగించు చున్నాడు.

ఆ తండ్రి చనిపోయినను, ఇటువంటి పుత్రుని వలన ఈ లోకమున ఆయన బ్రతికియే యున్నాడు. కర్తవ్య కర్మానుష్ఠానముచేత, తండ్రిని రక్షించుచున్నాడు గాన, అతడు పుత్రుడనబడుచున్నాడు. (పూరణేన త్రాయతే స పితరం యస్మాత్ తస్మాత్ పుత్రో నామ.) ఈ విధముగా తండ్రికి పుత్రునిచేత మనుష్యలోక జయము చెప్పబడినది. విద్యాకర్మలచేత దేవలోక పితృలోకములు ప్రాప్తములగునే గాని, పుత్రునిచే మనుష్యలోకము చేకూరినట్లు విద్యాకర్మల వలన మనుష్యలోకజయము సాధ్యము కాదు.

"అథ ఏనం ఏతే దైవాః ప్రాణాః అమృతాః ఆవిశంతి" -

తరువాత హిరణ్యగర్భునికి చెందిన అమరణ స్వభావము గల వాగాది ప్రాణములు ఈ తండ్రిని ఆవేశించును. ఈవిధముగా పుత్ర కర్మకు, అపరవిద్యా సాధనములకు మనుష్యలోక, పితృలోక, దేవలోకములు సాధ్యములు (ఫలములు) అని శ్రుతిచేతనే స్వయముగా ప్రదర్శింపబడినది.

ఏవంస్థితే, కొందరు పైదికులే అతిగా మాట్లాడువారు శ్రుతిచే బోధింపబడిన విశేషములగు అర్థములను గ్రహింపనివారై పుత్రాదిసాధనములకు మోక్షమును ఫలముగా వర్ణించు చున్నారు. ఋణత్రయాపాకరణ బోధక శ్రుతి స్మృతులను ఉదహరించు చున్నారు. "ఋణాని త్రీణ్యపాకృత్య మనో మోక్షే నివేశయేత్" అను స్మృతి, "జాయమానో హ వై ఋణవా త్రిభిః జాయతే" అను శ్రుతియు పుత్రాదులకు ఋణమును తీర్చుటను బోధించుచున్నవే గాని, మోక్షసాధనత్వమును చెప్పుటలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇచట గూడ "జాయా మే స్యాత్ అథ ప్రజాయేయ, అథ విత్తం మే స్యాత్ అథ కర్మ కుర్వీయ" ఇత్యాది శ్రుతులు పాఙ్క్తకర్మతో ఉపక్రమించి మనుష్యలోక, పితృలోక, దేవలోక జయము ఫలముగా వర్ణించినవేగాని, మోక్షసాధనముగా పేర్కొనలేదు. మోక్షము పరవిద్యావిషయమై యున్నది. విరక్తునకు పరవిద్యయందు అధికారము. ఋణాపాకరణబోధక శ్రుతిస్మృతులు అవిరక్త విషయములు. ఈ విషయమునే "కిం ప్రజయా కరిష్యామః యేషాం నః అయం ఆత్మా అయం లోకః" అను శ్రుతి ముందు చెప్పబోవుచున్నది.

మఱికొందఱు పితృలోక, దేవలోక జయము, అనగా తత్ఫలభోగమునుండి నివృత్తుడగుట, ఆ ఫలమును అతిక్రమించుట యనియు, అందువలన ఈ పుత్ర కర్మ అపరవిద్యాసాధనములను విడివిడిగా గాక, సముచ్చయానుష్ఠానము చేసినవారు లోకత్రయఫలమునుండి వ్యావృత్తులై పరమాత్మజ్ఞానము చేత మోక్షమును పొందు చున్నారు గనుక పరంపరగా పుత్రాదిసాధనములు గూడ మోక్షసాధనములై యున్న వని చెప్పుదురు. ఇదియును యుక్తముగా లేదు. ఏలయనగా, సంప్రత్తికర్మ చే పుత్రుని అనుశాసనము చేసిన తండ్రికి వాఙ్మనఃప్రాణాత్మకమైన అన్నత్రయరూప ఆత్మోపాసన చేసినవానికి ఈఫలము (సూత్రాత్మభావము) చెప్పబడుచున్నది. ఇదియే మోక్షఫలము కాదు. పైగా తపఃకార్యములైన ఈ అన్నములు సంసారదశలోనివే అయి యున్నవి. "పునః పునర్జనయతే యద్ధ్యేత న్నకుర్యాత్ క్షీయేత" అని యీ అన్నములకు ఉత్పత్తి, నాశములు చెప్పబడినవి. ఇదిగాక, "శరీరం జ్యోతీరూపం" అని యీ వాగాది అన్నములకు ఆయతనమగు పృథివ్యాది శరీరము, ఆధిదైవికమగు అగ్న్యాదిజ్యోతిరూపము, అనగా ఇంద్రియాధిష్ఠాతృ దేవతారూపము,కార్యకరణములు అనగా శరీరేంద్రియములు వర్ణింపబడినవి. "త్రయం వా ఇదం" అని నామరూప కర్మత్రయము యొక్క ఉపసంహారము చేయబడినది గావున, సంసారదశాంతర్భూత మగు సూత్రాత్మభావమే ఫలముగా వర్ణింపబడినదిగాని,వీనికి ముక్తి ఫలము కాదు.ఈ సాధనములే అవిరక్తుడగు అజ్ఞునకు సూత్రాత్మభావఫలము నిచ్చును,విరక్తునకు ముక్తి ఫలము నిచ్చును అని చెప్పుట గూడ సంగతము కాదు. ఒకే వాక్యము ఒకరికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సూత్రాత్మభావమును, మఱియొకటికి మోక్షమును ఫలముగా అర్థమును చెప్పినచో, వాక్యభేదదోషము వాటిల్లును. కనుక, పుత్రాదిసాధనములకు సూత్రాత్మభావమే ఫలము అని తెలియనగును. ౧౬

సంపత్తికర్మను చేయు కర్తయందు, వాగాదిప్రాణములు ఆవేశించు విధము -

"పృథివ్యై చైనం అగ్నేశ్చ దైవీ వాక్ ఆవిశతి సా వై దైవీ వాక్ యయా యద్యదేవ వదతి తత్తద్ భవతి" –

సూత్రాత్మయొక్క ఆధిదైవికమగు వాక్కు, పృథివ్యగ్నులవలన సంప్రత్తి కర్మ చేసిన తండ్రిని ఆవేశించుచున్నది. అందఱి వాక్కునకు పృథివ్యగ్నిరూపమగు యీ దైవీవాక్కు మూలమై యున్నది. ఆధ్యాత్మిక ఆసంగాదిదోషములచే వ్యక్తుల యందు ఆ వాక్కు ఆవృతమై, నిరుద్ధమై యున్నది. ఉపాసకుడు ఆసంగాది దోషములను ఉపాసనామహిమచే జయించినందున, ఆవరణభంగము కలుగును. అంత ప్రదీప ప్రకాశమువలె, ఉదకమువలె ఆ దైవీవాక్కు వ్యాపక భావముతో ప్రకాశించుచున్నది. దైవీవాక్కు శుద్ధమైనది, అనృతాది దోషవర్జితమైనది. అట్టి వాక్కు ఈ ఉపాసకుని ఆవేశించును గాన, ఈ ఉపాసకుడు ఏది పలుకునో, అటులనే జరుగును. ఇతని వాక్కు అమోఘము. ౧౭

"దివశ్చైనం ఆదిత్యాచ్చ దైవం మనః ఆవిశతి తద్వై దైవం మనః యేన ఆనందీ ఏవ భవతి అథో న శోచతి."

సూత్రాత్మ యొక్క దైవీ మనస్సు ద్యులోక, ఆదిత్యుల వలన ఈ ఉపాసకుని ఆవేశించును. దైవీమనస్సు, స్వభావముచే నిర్మలమైనది. అట్టి శుద్ధమైన మనస్సు ఈఉపాసకుని ఆవేశించినందున, ఇతడు సదా ఆనందముతో నుండును. శోకింపడు. ఉపాసనామహిమచే మనస్సు పరిచ్ఛేదభావమును వీడి, శుద్ధమగు సూత్రాత్మ,మనస్సుతో ఏకమగుటవలన, సర్వదా సుఖముగనే యుండునుగాని, దుఃఖింపడు. ౧౮

A1–37)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అద్భ్యః చ ఏనం చంద్రమసశ్చ దైవః ప్రాణః ఆవిశతి .... సహ వై దేవాన్ పాపం గచ్ఛతి."

సూత్రాత్మయొక్క దైవీప్రాణము జలము వలనను, చంద్రుని వలనను ఈ ఉపాసకుని ఆవేశించును. దైవీప్రాణము ఎట్టిదనగా, పశు, పక్షి మనుష్యాదులయందు సంచరించుచు, సమష్టివ్యష్టిరూపముగా స్థావర జంగమములయందు నివసించుచు, తాను దుఃఖములను, భయమును పొందదు, నశింపదు, హింసకు లోను కాదు. ఈవిధముగా దైవీప్రాణమును తెలిసినవాడు సర్వభూతములకు ప్రాణ మగుచున్నాడు, సర్వభూతములకు మనస్సు అగుచున్నాడు, సర్వభూతములకు వాక్కు అగుచున్నాడు. ఈ హిరణ్యగర్భదేవత వలెనె యీ ఉపాసకుడు గూడ సర్వజ్ఞుడును, సర్వకర్తయు నగును. హిరణ్యగర్భదేవతను సర్వప్రాణులు ఎట్లు పూజింతురో, అట్లే యీ త్ర్యన్నాత్మవిదుని గూడ పూజింతురు.

"సర్వేషాం భూతానాం ఆత్మా" - సర్వప్రాణులకు ఆత్మభూతుడగుచున్నాడని చెప్పుటవలన, ఆ ప్రాణులయొక్క దుఃఖములు, పాపములు ఈ ఉపాసనకుని స్పృశించునా? దుఃఖ మనుభవింపవలసినవాడగునా? అని శంకింప బని లేదు. దుఃఖకారణము (పరిచ్ఛేదభావము) లేదు గనుక, వారి దుఃఖమును అనుభవింపడు. వ్యష్టి ప్రాణుల యొక్క దుఃఖ భయాదులు వారితోనే యుండును. సర్వాత్మభావము పొందిన వీనికి ఎవరితోను, వియోగము లేదు గనుక, శోకము లేదు. కావున, హిరణ్యగర్భ పదము లభించిన ఉపాసకులను పుణ్యమే (పుణ్యఫలమగు సుఖమే) చెందును గాని, దేవభావమును పొందినవారికి పాపము అంటదు. రాగద్వేషములుగాని, దుఃఖకారణ మగు మిథ్యాజ్ఞానముగాని అహంకార మమకారములుగాని (దోషములు) లేనందున, అతడు పాపఫలమగు దుఃఖమును అనుభవింపడు. ౨౦

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రా. అథాతో వ్రతమీమాగ్ంసా ప్రజాపతిర్హ కర్మాణి ససృజే తాని సృష్టాన్యన్యోఽన్యేనాస్పర్ధన్త వదిష్యామ్యేవాహమితి వాగ్దధ్రే ద్రక్ష్యామ్యహమితి చక్షుః శ్రోష్యామ్యహమితి శ్రోత్ర మేవ మన్యాని కర్మాణి యథాకర్మ తాని మృత్యుః శ్రమో భూత్వోపయేమే తాన్యాప్నో త్తాన్యాప్త్వా మృత్యురవారున్ధ త్తస్మాచ్ఛ్రామ్యత్యేవ వాక్ శ్రామ్యతి చక్షుః శ్రామ్యతి శ్రోత్ర మథేమమేవ నాప్నో ద్యోఽయం మధ్యమః ప్రాణ స్తాని జ్ఞాతుం దధ్రిరే. అయం వై నః శ్రేష్ఠో యస్సఞ్చరగ్ం శ్చాసఞ్చరగ్ంశ్చ న వ్యథతే న రిష్యతి హన్తాస్యైవ సర్వే రూప మసామేతి త ఏతస్యైవ సర్వే రూప మభవగ్ం స్తస్మా దేత ఏతేనాఖ్యాయన్తే ప్రాణా ఇతి తేనహ వావ తత్కుల మాచక్షతే యస్మిన్కులే భవతి య ఏవం వేద య ఉ హైవంవిదా స్పర్ధతే ఽనుశుష్య హైవాన్తతో మ్రియత ఇత్యధ్యాత్మమ్. ౨౧

అథాధిదైవతం జ్వలిష్యామ్యేవాహ మిత్యగ్నిర్దధ్రే తప్స్యామ్యహ మిత్యాదిత్యో భాస్యామ్యహమితి చన్ద్రమా ఏవ మన్యా దేవతా యథాదేవతగ్ం స యథైషాం ప్రాణానాం మధ్యమః ప్రాణ ఏవమేతాసాం దేవతానాం వాయుః మ్లోచన్తి హ్యన్యా దేవతా న వాయుః సైషాఽనస్తమితా దేవతా యద్వాయుః. ౨౨

అథైష శ్లోకో భవతి యతశ్చోదేతి సూర్యోఽస్తం యత్ర చ గచ్ఛతీతి ప్రాణాద్వా ఏష ఉదేతి ప్రాణేఽస్తమేతి తం దేవాశ్చక్రిరే ధర్మగ్ం స ఏవాద్య స ఉ శ్వ ఇతి యద్వా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏతేఽమ్రియన్తాథ్రియన్త తదేవాప్యద్య కుర్వన్తి, తస్మాదేక
మేవ వ్రతం చరేత్ప్రాణ్యాచ్చైవాపాన్యాచ్చ నేన్మా
పాప్మా మృత్యు రాప్నువదితి యద్యుచరేత్సమాపిపయిషే
త్తేనో ఏతస్యై దేవతాయై సాయుజ్యగ్ం సలోకతాం
జయతి. ౨౩

ఇతి పఞ్చమం బ్రాహ్మణమ్

అథ షష్ఠం బ్రాహ్మణమ్

బ్రా. త్రయం వా ఇదం నామ రూపం కర్మ తేషాం నామ్నాం
వాగిత్యేత దేషాముక్థమతో హి సర్వాణి నామాన్యుత్తిష్ఠన్తి,
ఏతదేషాగ్ం సామైతద్ధి సర్వై ర్నామభి స్సమమేతదేషాం
బ్రహ్మైతద్ధి సర్వాణి నామాని బిభర్తి ౧

అథ రూపాణాం చక్షురిత్యేత దేషాముక్థమతో హి సర్వాణి
రూపాణ్యుత్తిష్ఠ న్త్యేతదేషాగ్ం సామైతద్ధి సర్వైర్రూపై స్సమ
మేతదేషాం బ్రహ్మైతద్ధి సర్వాణి రూపాణి బిభర్తి. ౨

అథ కర్మణా మాత్మేత్యేత దేషా ముక్థమతో హి సర్వాణి
కర్మాణ్యుత్తిష్ఠన్త్యేతదేషాగ్ం సామైతద్ధి సర్వైః కర్మభిః
సమమేత దేషాం బ్రహ్మైతద్ధి సర్వాణి కర్మాణి బిభర్తి తదేత
త్త్రయగ్ం సదేకమయ మాత్మాఽఽత్మో ఏక స్సన్నేతత్త్రయం
తదేతదమృతగ్ం సత్యేన చ్ఛన్నం ప్రాణో వా అమృతం నామ
రూపే సత్యం తాభ్యా మయం ప్రాణశ్ఛన్నః. ౩

ఇతి షష్ఠం బ్రాహ్మణమ్

ఇతి బృహదారణ్యకే ప్రథమోఽధ్యాయః

సమాప్తః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం. భా. త ఏతే సర్వ ఏవ సమా స్సర్వేఽనన్తా ఇత్యవిశేషేణ వాఙ్మనః ప్రాణానా ముపాసన ముక్తం నాన్యతమగతో విశేష ఉక్తః. కిమేవమేవ ప్రతిపత్తవ్యం - కింవా విచార్యమాణే కశ్చిద్విశేషో వ్రతం - ఉపాసనం ప్రతిప్రతిపత్తుం శక్యత ఇతి. ఉచతే -

అథాతః - అనన్తరం వ్రతస్య - ఉపాసనస్య మీమాంసా - ఉపాసనకర్మ విచారణేత్యర్థః. ఏషాం ప్రాణానాం కస్య కర్మ వ్రతత్వేన ధారయితవ్యమితి మీమాంసా ప్రవర్తతే. తత్ర ప్రజాపతిః హ శబ్దః కిలార్థే. ప్రజాపతిః కిల ప్రజాః సృష్ట్వా కర్మాణి- కరణాని వాగాదీని. కర్మార్థాని హి తానీతి కర్మాణీత్యుచ్యన్తే. ససృజే - సృష్టవాన్వాగాదీని కరణానీత్యర్థః. తాని పునః సృష్టాన్యన్యోఽన్యేన - ఇతరేతర మస్పర్ధన్త - స్పర్ధాం - సఙ్ఘర్షం చక్రుః. కథమ్? వదిష్యామ్యేవ- స్వవ్యాపారాద్వదనా దనుపరతైవాహం స్యామితి వాగ్వ్రతం దధ్రే - ధృతవతీ. యద్యన్యోఽపి మత్సమోఽస్తి స్వవ్యాపారా దనుపరన్తుం శక్తః - సోఽపి దర్శయత్వాత్మనో వీర్యమితి. తథా ద్రక్ష్యామ్యహమితి చక్షుః. శ్రోష్యా మ్యహమితి శ్రోత్రమ్. ఏవమన్యాన్యపి కర్మాణి - కరణాని యథాకర్మ - యద్యద్యస్య కర్మ యథాకర్మ. తాని - కరణాని మృత్యుః - మారకః శ్రమః - శ్రమరూపీ భూత్వా ఉపయమే - సఙ్జగ్రాహ.

కథమ్. తాని - కరణాని స్వవ్యాపారే ప్రవృత్తాన్యాప్నోత్ - శ్రమరూపేణాత్మానం దర్శితవాన్. ఆప్త్వా చ తాన్యవారున్ధత్ - అవరోధం కృతవాన్ మృత్యుః. స్వకర్మభ్యః ప్రచ్యావితవానిత్యర్థః. తస్మాదద్యత్వేఽపి వదనే స్వకర్మణి ప్రవృత్తా వాక్ శ్రామ్యత్యేవ - శ్రమరూపిణా మృత్యునా సంయుక్తా స్వకర్మతః ప్రచ్యవతే. తథా శ్రామ్యతి చక్షుః. శ్రామ్యతి శ్రోత్రమ్. అథేమమేవ - ముఖ్యం ప్రాణం నాప్నోత్ - న ప్రాప్తవాన్ మృత్యుః శ్రమరూపీ. యోఽయం మధ్యమః ప్రాణః - తమ్. తేనాద్యత్వేఽపి అశ్రాన్త ఏవ కర్మణి ప్రవర్తతే. తాని ఇతరాణి కరణాని తం జ్ఞాతుం దధ్రిరే - ధృతవన్తి మనః. అయం వై నః - అస్మాకం మధ్యే శ్రేష్ఠః - ప్రశస్యతమః. అభ్యధికః. యస్మాద్యః సఞ్చరంశ్చాసఞ్చరంశ్చ న వ్యథతే, అథో న రిష్యతి, హన్తేదానీం అస్యైవ - ప్రాణస్య సర్వే వయం రూప మసామ - ప్రాణమాత్మత్వేన ప్రతిపద్యేమహి. ఏవం వినిశ్చిత్య త ఏతస్యైవ సర్వే రూప మభవన్ -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాణరూపమేవాత్మత్వేన ప్రతిపన్నాః ప్రాణవ్రతమేవ దధ్రిరే అస్మద్వ్రతాని న మృత్యోర్వారణాయ పర్యాప్తానీతి.

యస్మాత్ప్రాణస్య రూపేణ రూపవన్తీతరాణి చలనాత్మనా, స్వేన చ ప్రకాశాత్మనా, నహి ప్రాణా దన్యత్ర చలనాత్మకత్వోపపత్తిః. చలన వ్యాపార పూర్వకా హ్యేవహి సర్వదా స్వవ్యాపారేషు లక్ష్యన్తే. తస్మాదేతే - వాగాదయః ఏతేన - ప్రాణాభిధానేనాఖ్యాయన్తే - అభిధీయన్తే ప్రాణా ఇత్యేవమ్. య ఏవం ప్రాణాత్మతాం సర్వకరణానాం, వేత్తి ప్రాణశబ్దాభిధేయత్వం చ - తేన హ వావ - తేనైవ విదుషా తత్కుల మాఖ్యాత మాచక్షతే లౌకికాః - యస్మిన్ కులే స విద్వాన్ జాతో భవతి - తత్కులం విద్వన్నామ్నైవ ప్రథితం భవతి అముష్యేదం కులమితి - యథా తాపత్య ఇతి. య ఏవం - యథోక్తం వేదవాగాదీనాం ప్రాణస్వరూపతాం ప్రాణాఖ్యత్వంచ - తస్యైతత్ఫలమ్. కించ - యఃకశ్చిత్ ఉహ ఏవంవిదా - ప్రాణాత్మదర్శినా స్పర్ధతే తత్ప్రతిపక్షీ సన్ - సోఽస్మిన్నేవ శరీరేఽనుశుష్యతి - శోష ముపగచ్ఛతి. అనుశుష్య హైవ - శోషం గత్వైవాన్తతః - అన్తే మ్రియతే. న సహసాఽనుపద్రుతో మ్రియతే. ఇతి - ఏవముక్త మధ్యాత్మం ప్రాణాత్మదర్శన మిత్యుక్తోపసంహారోఽధిదైవత ప్రదర్శనార్థః. ౨౧

అథ - అనన్తర మధిదైవతం - దేవతావిషయం దర్శన ముచ్యతే. కస్య దేవతావిశేషస్య వ్రతధారణం శ్రేయ ఇతి మీమాంస్యతే. అధ్యాత్మవత్సర్వం జ్వలిష్యామ్యేవాహ మిత్యగ్నిర్దధ్రే-తప్స్యామ్యహ మిత్యాదిత్యః-భాస్యా మ్యహమితి చన్ద్రమాః - ఏవ మన్యా దేవతాః యథాదైవతమ్. సః - దృష్టాన్తోఽధ్యాత్మం వాగాదీనా మేషాం ప్రాణానాం మధ్యే మధ్యమః ప్రాణో మృత్యునా నాప్తః, స్వకర్మణో న ప్రచ్యావితః - స్వేన ప్రాణవ్రతేనాభగ్నవ్రతో, యథా - ఏవమేతాసా మగ్న్యాదీనాం దేవతానాం వాయురపి. మ్లోచన్తి - అస్తంయన్తి. స్వకర్మభ్య ఉపరమన్తే యథాఽధ్యాత్మం వాగాదయోఽన్యాదేవతాః- అగ్న్యాద్యాః. న వాయు రస్తంయాతి - యథా మధ్యమః ప్రాణః. అతః సైషాఽనస్తమితా దేవతా యద్వాయుః - యోఽయం వాయుః. ఏవ మధ్యాత్మ మధిదైవంచ మీమాంసిత్వా నిర్ధారితం వాయ్వాత్మనో వ్రత మభగ్నమితి. ౨౨

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అథైతస్యైవార్థస్య ప్రకాశక ఏవ శ్లోకః - మన్త్రో భవతి. యతశ్చ - యస్మాద్వాయో రుదేతి - ఉద్గచ్ఛతి సూర్యోఽధ్యాత్మంచ చక్షురాత్మనా ప్రాణా దస్తం చ యత్ర - వాయౌ ప్రాణే చ గచ్ఛత్యపర సన్ధ్యాసమయే స్వాపసమయే చ పురుషస్య, తం దేవాః తం ధర్మం దేవా శ్చక్రిరే - ధృతవన్తో వాగాదయోఽగ్న్యాదయశ్చ ప్రాణవ్రతం వాయువ్రతం పురా విచార్యచ సఏవాద్య - ఇదానీం, శ్వోఽపి - భవిష్యత్యపి కాలేఽనువర్త్యతేఽనువర్తిష్యతే చ దేవై రిత్యభిప్రాయః. తత్రేమం మన్త్రం సఙ్క్షేపతో వ్యాచష్టే బ్రాహ్మణమ్. ప్రాణాద్వా ఏష సూర్య ఉదేతి ప్రాణేఽస్తమేతి.

తం దేవాశ్చక్రిరే ధర్మం స ఏవాద్య స ఉ శ్వ ఇత్యస్య కోఽర్థ ఇతి. ఉచ్యతే - యద్వై ఏతే వ్రత మముష్మి - అముష్మిన్కాలే వాగాదయోఽగ్న్యాదయశ్చ ప్రాణవ్రతం వాయువ్రతం చాధ్రియన్త - తదేవాద్యాపి కుర్వన్తి - అనువర్తన్తేఽనువర్తిష్యన్తే వ్రతం తయో రభగ్నమేవ. యత్తు వాగాదివ్రతం చ తద్భగ్నమేవ - తేషా మస్తమనకాలే చ వాయౌ ప్రాణే చ నిమ్లుక్తిదర్శనాత్.

అథైతదన్యత్రోక్తమ్ -"యదా వై పురుషః స్వపితి ప్రాణం తర్హి వాగప్యేతి ప్రాణం మనః ప్రాణం చక్షుః ప్రాణం శ్రోత్రం యదా ప్రబుధ్యతే ప్రాణాదేవాధి పునర్జాయన్త ఇత్యధ్యాత్మం అథాధిదైవతం యదావా అగ్నిరనుగచ్ఛతి వాయుం తర్హ్యనూద్వాతి తస్మాదేన ముదవాసీ దిత్యాహు ర్వాయుం హ్యనూద్వాతి యదాదిత్యోఽస్తమేతి వాయుం తర్హి ప్రవిశతి వాయుం చన్ద్రమా వాయౌ దిశః ప్రతిష్ఠితాః వాయో రేవాధి పునర్జాయన్త ఇతి.

యస్మాదేతదేవ వ్రతం వాగాదిష్వగ్న్యాదిషు చానుగతం - యదేతద్వాయోశ్చ ప్రాణస్య చ పరిస్పన్దాత్మకత్వం సర్వై ర్దేవై రనువర్త్యమానం వ్రతం - తస్మాదన్యోఽప్యేకమేవ వ్రతం చరేత్.కిం తత్.ప్రాణ్యాత్-ప్రాణనవ్యాపారం కుర్యాత్.అపాన్యాత్-అపానన వ్యాపారం చ. నహి ప్రాణాపాన వ్యాపారస్య ప్రాణనాపాననలక్షణస్యోపరమోఽస్తి. తస్మాత్తదేవైకం వ్రతం చరేద్ధిత్వేన్ద్రియాన్తరవ్యాపారం. నేన్మా మాం పాప్మా మృత్యుః - శ్రమరూపీ ఆప్నవత్ - నాప్నుయాత్. నేచ్ఛబ్దః పరిభయే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యద్యహ మస్మా ద్వ్రతా త్ప్రచ్యోష్యామ్యహం - గ్రస్త ఏవాహం మృత్యునేత్యేవం త్రస్తో ధారయే త్ప్రాణవ్రత మిత్యభిప్రాయః. యది - కదాచిదు చరేత్ - ప్రారభేత ప్రాణవ్రతం - సమాపిపయిషేత్ - సమాపయితు మిచ్ఛేత్ - యది హ్యస్మా ద్వ్రతా దుపరమేత్ - ప్రాణః పరిభూతః స్యా ద్దేవాశ్చ - తస్మాత్సమాపయే దేవ.

తేన ఉ - తేనానేన వ్రతేన - ప్రాణాత్మప్రతిపత్త్యా - సర్వభూతేషు వాగాదయో ఽగ్న్యాదయశ్చ మదాత్మకా ఏవాయం ప్రాణ ఆత్మా సర్వపరిస్పన్దకృ దేవమ్. తేనానేన వ్రతధారణేనైతస్యా ఏవ ప్రాణదేవతాయాః సాయుజ్యం - సంయుగ్భావ మేకాత్మత్వం సలోకతాం - సమానలోకతాం వా. ఏకస్థానత్వం విజ్ఞానమాన్ద్యాపేక్ష మేతత్. జయతి - ప్రాప్నోతీతి. ౨౩

ఇతి పఞ్చమబ్రాహ్మణభాష్యమ్.

యదేత దవిద్యావిషయత్వేన ప్రస్తుతం సాధ్యసాధనలక్షణం వ్యాకృతం జగత్ప్రాణాత్మప్రాప్త్యన్త ముత్కర్షవదపి ఫలమ్. యచ్చైతస్య వ్యాకరణాత్ప్రాగవస్థా ఽవ్యాకృతశబ్దవాచ్యా వృక్షబీజవత్ - సర్వ మేత త్త్రయమ్. కిం తత్త్రయమితి. ఉచ్యతే - నామ రూపం కర్మ చేతి - అనాత్మైవ. నాత్మా - యత్సాక్షా దపరోక్షాద్బ్రహ్మ. తస్మా దస్మాద్విరజ్యేతే త్యేవమర్థ స్త్రయంవా ఇత్యాద్యారమ్భః. నహ్యస్మా దనాత్మనో ఽవ్యావృత్త చిత్త స్యాత్మాన మేవ లోక మహం బ్రహ్మాస్మీత్యుపాసితుం బుద్ధిః ప్రవర్తతే - బాహ్యప్రత్యగాత్మప్రవృత్త్యో ర్విరోధాత్. తథా కాఠకే —

“పరాఞ్చి ఖాని వ్యతృణ త్స్వయంభూ స్తస్మాత్పరాఙ్పశ్యతి నాన్తరాత్మన్, కశ్చిద్ధీరః ప్రత్యగాత్మాన మైక్ష దావృత్తచక్షు రమృతత్వ మిచ్ఛన్” ఇత్యాది.

కథం పున రస్య వ్యాకృతావ్యాకృతస్య క్రియాకారణఫలాత్మనః సంసారస్య నామరూపకర్మాత్మతైవ - న పున రాత్మత్వ మిత్యేత త్సమ్భావయితుం శక్యత ఇతి. అత్రోచ్యతే - తేషాం నామ్నాం - యదుపన్యస్తానాం వాగితి శబ్దసామాన్య ముచ్యతే. యః కశ్చ శబ్దో వాగేవ సేత్యుక్తత్వాత్ వాగిత్యేతస్య శబ్దస్య యోఽర్థ శ్శబ్ద సామాన్యమాత్రం - ఏతదేషాం - నామవిశేషాణా ముక్థం - కారణం. ఉపాదానం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సైన్ధవ లవణ కణానామివ సైన్ధవాచలః. తదాహ - అతోహి - అస్మాన్నామ సామాన్యాత్ సర్వాణి నామాని-యజ్ఞదత్తో దేవదత్త ఇత్యేవమాది ప్రవిభాగాన్యుత్తిష్ఠన్తి- ఉత్పద్యన్తే. ప్రవిభజ్యన్తే లవణాచలాదివ లవణకణాః. కార్యంచ కారణేన అవ్యతిరిక్తమ్. తథా - విశేషాణాం చ సామాన్యేఽన్తర్భావాత్.

కథం సామాన్యవిశేషభావ ఇతి. ఏతత్ - శబ్దసామాన్యమేషాం - నామ విశేషాణాం సామ - సమత్వాత్సామ సామాన్య మిత్యర్థః. ఏతద్ధి - యస్మాత్సర్వై ర్నామభి రాత్మవిశేషైః సమమ్. కించ - ఆత్మలాభావిశేషాచ్చ నామవిశేషాణామ్. యస్యచ యస్మా దాత్మలాభో భవతి - స తేనావిభక్తో దృష్టః - యథా ఘటాదీనాం మృదా. కథం నామవిశేషాణాం ఆత్మలాభో వాచ్య ఇతి. ఉచ్యతే - యత ఏతదేషాం- వాక్ఛబ్దవాచ్యం వస్తు బ్రహ్మ - ఆత్మా. తతో హ్యాత్మలాభో నామ్నాం - శబ్దవ్యతిరిక్త స్వరూపానుపపత్తేః. తత్ప్రతిపాదయతి - ఏతత్ - శబ్దసామాన్యం హి - యస్మా చ్ఛబ్దవిశేషాన్ - సర్వాణి నామాని బిభర్తి - ధారయతి స్వరూపప్రదానేన. ఏవం కార్యకారణత్వోపపత్తేః, సామాన్యవిశేషోపపత్తే రాత్మప్రదానోపపత్తేశ్చ నామవిశేషాణాం శబ్దమాత్రతా సిద్ధా. ఏవ ముత్తరయోరపి సర్వం యోజ్యం యథోక్తమ్. ౧

అథేదానీం రూపాణాం - సితాసితప్రభృతీనాం చక్షురితి-చక్షుర్విషయసామాన్యం చక్షుశ్శబ్దాభిధేయమ్. రూపసామాన్యమ్. ప్రకాశ్యమాత్ర మభిధీయతే. అతోహి సర్వాణి రూపాణ్యుత్తిష్ఠన్తి. ఏతదేషాం సామ - ఏతద్ధి సర్వై రూపైస్సమం ఏతదేషాం బ్రహ్మ - ఏతద్ధి సర్వాణి రూపాణి బిభర్తి. ౨

అథేదానీం సర్వకర్మవిశేషాణాం - మననదర్శనాత్మకానాం చలనాత్మకానాం చ క్రియాసామాన్యమాత్రేఽన్తర్భావ ఉచ్యతే. కథం. సర్వేషాం కర్మవిశేషాణా మాత్మా- శరీరం సామాన్యమ్. ఆత్మా - ఆత్మనః కర్మాత్మేత్యుచ్యతే. ఆత్మనా హి - శరీరేణ కర్మ కరోతీత్యుక్తమ్. శరీరే చ సర్వం కర్మాభివ్యజ్యతే - అతస్తాత్స్థ్యా త్తచ్ఛబ్దం కర్మ కర్మసామాన్యమాత్రం సర్వేషాముక్థ మిత్యాది పూర్వవత్.

తదేతత్-యథోక్తం నామ రూపం కర్మ త్రయం ఇతరేతరాశ్రయ మితరేత రాభివ్యక్తికారణ మితరేతరప్రలయం సంహతం త్రిదణ్డవిష్టమ్భవత్సదేకమ్. కేనాత్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నైకత్వమితి. ఉచ్యతే-అయమాత్మా-అయం పిణ్డః కార్యకారణాత్మసఙ్ఘాతః. తథాఽన్నత్రయే వ్యాఖ్యాతః ఏతన్మయోవా అయమాత్మేత్యాదినా. ఏతావద్ధీదం సర్వం వ్యాకృతమవ్యాకృతం చ - యదుత నామ రూపం కర్మేతి. ఆత్మా ఉ ఏకోఽయం కార్యకరణసఙ్ఘాత స్సన్నధ్యాత్మాధిభూతాధిదైవభావేన వ్యవస్థిత ఏతదేవ త్రయం నామ రూపం కర్మేతి.

తదేతత్-వక్ష్యమాణ మమృతం సత్యేన ఛన్నమితి. ఏతస్య వాక్యస్యార్థమాహ ప్రాణోవాఽమృతమ్. కరణాత్మకోఽన్తరుపష్టమ్భక ఆత్మభూతోఽమృతః - అవినాశీ. నామరూపే సత్యం కార్యాత్మకే శరీరావస్థే. క్రియాత్మకస్తు ప్రాణ స్తయోరుపష్టమ్భకో బాహ్యాభ్యాం శరీరాత్మకాభ్యా ముపజనాపాయధర్మిభ్యాం మర్త్యాభ్యాం ఛన్నోఽప్రకాశీకృతః. ఏతదేవ సంసారసతత్త్వ మవిద్యావిషయం ప్రదర్శితమ్. అత ఊర్ధ్వం విద్యావిషయ ఆత్మాఽధిగన్తవ్య ఇతి చతుర్థ ఆరభ్యతే. ౩

ఇతి షష్ఠ బ్రాహ్మణభాష్యమ్
ఇతి శ్రీ గోవిందభగవత్పూజ్యపాద శిష్య
పరమహంస పరివ్రాజకాచార్యస్య
శ్రీశంకరభగవతః కృతౌ
బృహదారణ్యకభాష్యే
ప్రథమోఽధ్యాయః

వ్రతమీమాంస - అధ్యాత్మప్రాణదర్శనము –

"అథాతో వ్రతమీమాగ్ంసా .... అన్తతో మ్రియత ఇత్యధ్యాత్మమ్".

"త ఏతే సర్వ ఏవ సమాః సర్వేఽనంతాః" అని వాఙ్మనఃప్రాణముల యొక్క ఉపాసనము సాధారణముగా చెప్పబడినది. వానిలో గల విశేషము చెప్పబడలేదు. కాపున ఇంతమాత్రము తెలిసికొనిన, చాలునా ? మరియేదైనను విశేషము తెలిసికొనవగినది యీ మూడింటిలో కలదా ? యను జిజ్ఞాస కలుగగా, ఇపుడు ప్రాణమునందు విశేషమును చూపి, వ్రతము చెప్పబడుచున్నది.

అనంతరము అవశ్యకర్తవ్యమగు ఉపాసనము యొక్క మీమాంస, అనగా విచారము ప్రారంభమగుచున్నది. పూర్వము ప్రజాపతి ప్రజలను సృజించి, వచనాది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాపారములకొఱకై వాగాది ఇంద్రియములను సృజించెను. ఆ ఇంద్రియములు ఒక వానితో నొకటి సంఘర్షణ పడెను. మాట్లాడుట, చూచుట, వినుట మొదలగు తమ పనులే ఉత్కృష్టమైనపని,మఱియొకరు ఆ పని చేయజాలరని, ఎడతెగకుండా ఆ పని తామే చేయగలమని అభిమానమును వహించెను. కాని,కొలది సమయము మాట్లాడిన తరువాత వాగింద్రియమును మృత్యుపు శ్రమరూపముగా ఆవేశించెను.తరువాత,వాక్కు మాట్లాడలేకపోయెను. ఇట్లే చక్షురింద్రియము, శ్రోత్రేంద్రియము కూడ దర్శన శ్రవణాదులయందు మృత్యుపు వలన శ్రమనొంది తమ తమ పనులను,అనగా చూచుటను, వినుటను చేయజాలక పోయినవి. ఇట్లే, తక్కిన ఇంద్రియములు గూడ తమ తమ వ్యాపారములయందు శ్రమను పొందినవాయెను. పిమ్మట, శరీరములోపల సంచరించు ప్రాణము వ్యానకార్యము శరీరమునందు ఎల్లప్పుడు చేయుచున్నను, శ్రమ నొందక పోయెను. అప్పుడు వాగాది ఇంద్రియములు మృత్యుపును వారించుటకు మధ్యమ ప్రాణమే (శరీరాంతస్సంచారి వాయుపు) సమర్థమైనది, మనము సమర్థులము కాము అని గ్రహించినవి. మనకు మన పనులు చేయుటకు తగిన శక్తిని, చలనమును, ప్రకాశమును ఈ ప్రాణమే యిచ్చుచున్నది. కనుక, మన అందఱిలో ఈ ప్రాణము శ్రేష్ఠమైనది.ప్రాణులయందు వాయురూపముగా సంచరించుచున్నను,స్థావరములయందు సంచరించుచున్నట్లు కనబడకపోయినను బాధ నొందదు, నాశము నొందదు. కాన, మనము ఈ ప్రాణము యొక్క రూపమునే ధరింతము అని ఆ వాగాదులు ప్రాణ స్వరూపములైనవి. అందువలన, నేడు వాక్, ఘ్రాణాది ఇంద్రియములు ప్రాణ సంజ్ఞచే వ్యవహరింపబడుచున్నవి. ఎవడైతే యీవిధముగ ప్రాణము యొక్క శ్రేష్ఠత్వమును తెలిసికొని, ప్రాణాత్మోపాసన చేయునో అతని వంశము అతని పేరుతో ప్రసిద్ధినొందును. (రాఘవ, యాదవాది నామములు రఘు, యదు ప్రసిద్ధ క్షత్రియ నామాంకితములు). ఎవడైతే యీప్రాణోపాసకునితో వైరము పెట్టుకొనునో అతడు క్రమముగా శోషించి మరణము చెందును. ఇంతవఱకు అధ్యాత్మప్రాణోపాసనము చెప్పబడినది. ౨౧

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆధిదైవత ప్రాణదర్శనము -

"అథాధిదైవతం జ్వలిష్యామ్యేవ అహం ఇత్యగ్నిః .... సైషా అనస్తమితా దేవతా యద్వాయుః"

అనంతరము దేవతావిషయదర్శనము చెప్పబడుచున్నది. ఏ దేవత యొక్క వ్రతధారణము శ్రేయస్కరమో, విచారింపబడుచున్నది. అధ్యాత్మమునందు వలెనే దేవతలయందు గూడ అగ్ని, నేను సర్వమును దహింపచేయుదును, గొప్పవాడను అను అభిమానము కలవాడాయెను. నేను ఎండ కాయుదు నని ఆదిత్యుడు గర్వించెను. నేను ప్రకాశింతునని చంద్రుడు తలచెను. ఈ దేవతలందరు అధ్యాత్మమున వాగాది ఇంద్రియములవలె మృత్యువుచే శ్రమకు లోనైరి. అధ్యాత్మమున మధ్యమ ప్రాణము వలెనే దేవతలలో వాయుదేవత శ్రమ నొందక పోయెను. ఇతర దేవతలు (సూర్యచంద్రాదులు) అస్తమించినను, వాయుదేవత అస్తమించదు. ఎప్పుడును గాలి వీచుచునే యుండును. మృత్యువు వలన శ్రమకు లోను కాలేదు. ప్రాణవ్రతము వలెనే వాయుదేవతావ్రతము కూడ భగ్నము కాలేదు. ౨౨

ప్రాణవ్రత ప్రస్తుతి -

"అథ ఏష శ్లోకో భవతి యతశ్చోదేతి సూర్యః .... ఏతస్యై దేవతాయై సాయుజ్యం సలోకతాం జయతి" —

అనంతరము ఈ అర్థమును తెలియజేయు మంత్రము ప్రవృత్త మగుచున్నది. ఏ వాయువునుండి ప్రాతఃకాలమున సూర్యుడు ఉదయించునో, ఏ వాయువునందు సాయంకాలమున అస్తమించునో, ఆ వాయువే అధ్యాత్మమున ప్రాణమై యున్నది. చక్షురాదులు అధ్యాత్మమున ప్రాణమునుండియే బయలుదేరి ప్రాణమునందే అస్తమించుచున్నవి (నిద్రపోవునపుడు ఇంద్రియములు ప్రాణములో చేరును). కనుక, అధ్యాత్మమున వాగాదులు ప్రాణవ్రతమును, అధిదైవతమున అగ్న్యాదులు వాయువ్రతమును ధరించినవి.(తప్పక చేయవలసిన పని)అ ధర్మమే నేడు వర్తించుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భవిష్యత్తునందు గూడ అనువర్తించగలదు. ఆ కాలమున వాగాదులు, అగ్న్యాదులు ఆచరించిన ప్రాణవ్రతమును, వాయువ్రతమును నేడు కూడ వాగాదులు అనుసరించు చున్నవి.

వాగాదులు, అగ్న్యాదులు భగ్నవ్రతులగుట, ప్రాణవాయువులు వ్రతభంగము లేకయే నేడును వర్తించుట చూచుచున్నాము. దేవతలు పూర్వమునందు ఆచరించిన ఆ వ్రతమునే నేడు గూడ ఆచరింపనగును. ప్రాణన, అపానన వ్యాపారము గల ప్రాణదేవతను ఉపాసింపవలెను. పాపము, శ్రమ, మృత్యువు నన్ను గ్రహింపకుండు గాక యను భావముతో ప్రాణవ్రతమును ధరింపవలెను. ప్రాణోపాసనను ధరించిన వాడు పూర్తి చేయవలెను, మధ్యలో చాలింపరాదు. అట్లు చాలించిన ప్రాణదేవతకు పరాభవము చేసినట్లగును. అగ్న్యాదిదేవతలు గూడ ప్రాణోపాసనను చేయవలెను. ఈ వ్రతధారణముచేత ప్రాణదేవతోపాసకునకు సాయుజ్యముగాని, సాలోక్యముగాని ఉపాసనాతారతమ్యమునుబట్టి లభించును. ఉపాసనోత్కర్షవలన సాయుజ్యము, ఉపాసనాపకర్షవలన సాలోక్యము పొందును.

పంచమ బ్రాహ్మణము సమాప్తము.

షష్ఠ బ్రాహ్మణము

పూర్వోక్త అవిద్యోపసంహారము -

"త్రయం వా ఇదం నామ రూపం కర్మ తే బ్రహ్మైతద్ధి సర్వాణి నామాని బిభర్తి" _

అవిద్యాగోచరము, సాధ్యసాధనలక్షణము ప్రాణాత్మ (సూత్రాత్మ) ప్రాప్తి పర్యంతము ఉత్కృష్టఫలము గల వ్యాకృతజగత్తు, వృక్షమునకు బీజమువలె దాని కారణమగు అవ్యాకృత జగత్తు-ఇది యంతయు నామరూపకర్మత్రయాత్మకము, ఆత్మ వ్యతిరిక్తము (ఆత్మవస్తువు కాదు). "యత్సాక్షా దపరోక్షాద్బ్రహ్మ" - ఆత్మ అవ్యవ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హిత అపరోక్ష బ్రహ్మస్వరూపమై యున్నది. బ్రహ్మస్వరూపమగు ఆత్మవస్తువును తెలిసికొనుటకొఱకు అనాత్మజగద్విషయములనుండి విరక్తి నొందవలయును అని తెలియజేయుటకై యీ బ్రాహ్మణము ప్రారంభ మగుచున్నది.

అనాత్మభోగ్యపదార్థములనుండి చిత్తము మరలనివానికి ఆత్మలోక, బ్రహ్మోపాసనమునందు బుద్ధి ప్రవర్తింపదు. బాహ్యవిషయదృష్టి గలవానికి అంతర్ముఖత, ఆత్మవిచారణ యందు ప్రవృత్తి కలుగనేరదు. "పరాంచి ఖాని వ్యతృణత్ స్వయంభూః తస్మాత్ పరాఙ్పశ్యతి నాంతరాత్మన్ కశ్చిద్ధీరః ప్రత్యగాత్మాన మైక్షత్ ఆవృత్తచక్షుః అమృతత్వ మిచ్ఛన్" "బ్రహ్మదేవుడు ఇంద్రియములను బాహ్యశబ్దాది విషయములయందు ప్రవర్తించునటుల సృజించి, హింసించెను. కనుక బాహ్యేంద్రియములు అంతరాత్మను చూడలేవు. అమృతత్వమును కోరునట్టి ఒకానొక వివేకి విషయముల నుండి ఇంద్రియములను మరలించుకొని ప్రత్యగాత్మను దర్శించుచున్నాడు" అని కఠోపనిషత్తు బాహ్యప్రవృత్తి, ప్రత్యగాత్మప్రవృత్తి ఏకకాలమునందు పొసగవని చెప్పుచున్నది.

క్రియాకారక ఫలాత్మకమగు వ్యాకృతావ్యాకృత జగత్తు సంసారదశలోనిది. అది నామరూపకర్మాత్మకమే. ముఖ్యాత్మస్వరూపము దీనికి లేదు అని తెలిసికొనుట ఎట్లు? అని ప్రశ్న రాగా ఈవిధముగా సమాధానమీయబడుచున్నది. "తేషాం నామ్నాం వాగిత్యేకతా" - లోకవ్యవహారములోనున్న నామముల కన్నింటికి వాక్కునందు అంతర్భావము. ఇచట వాక్కు అనగా, శబ్దసామాన్యము. ఇది నామవిశేషములకు కారణము. సైంధవాచలము(ఉప్పుకొండ)నుండి లవణకణములవలె శబ్దసామాన్యము నుండి యజ్ఞదత్త దేవదత్తాది విశేషనామములు ఉద్భవించును. కార్యము కారణము కంటె భిన్నము కాదు. మఱియు విశేషశబ్దములు సామాన్యశబ్దము (నాదము) నందు అంతర్భవించును. ఈనాదాత్మకమగు సామాన్యశబ్దము సర్వవిశేషశబ్దములయందు సమముగా వ్యాపించును. "ఏతదేషాం బ్రహ్మ" ఈ శబ్దసామాన్యము విశేషశబ్దము లన్నింటికి స్వరూపము నిచ్చునది. మృత్తు, ఘట శరావాదులకు స్వరూపము నిచ్చునటుల, సామాన్యశబ్దమే నిఖిల విశేషశబ్దములకు స్వరూపము నిచ్చి ధరించుచున్నది. ఈ విధముగా కార్యకారణభావము చేతను, సామాన్య విశేషభావముచేతను ఆత్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(స్వరూప) ప్రదత్వము చేతను విశేషనామముల కన్నింటికి శబ్దసామాన్యమునందు అంతర్భావము సిద్ధించినది.

అథ రూపాణాం చక్షుః ఇత్యేతత్ .... సర్వాణి రూపాణి బిభర్తి"

తరువాత రూపమును గుఱించి చెప్పబడుచున్నది. "రూపాణాం చక్షుః" చక్షురింద్రియము అన్ని రూపములను గ్రహించును గనుక, చక్షుశ్శబ్దము రూప సామాన్యమునందు ప్రయోగింపబడినది. అనగా, బుద్ధికి గోచర మగునదంతయు రూప మని గ్రహింపవలెను. (ప్రకాశ్యమాత్రం రూపమ్). శుక్ల, నీల, పీతాది విశేషరూపము లన్నియు రూపసామాన్యమునుండి యుద్భవించును. రూపసామాన్యము రూపవిశేషములయందు సమముగా వ్యాపించును. ఈ రూపసామాన్యము రూపవిశేషము లన్నింటికి స్వరూపము నిచ్చుచు, ఆ రూపవిశేషములను ధరించుచున్నది. కనుక, రూపవిశేషములకు రూపసామాన్య ప్రకాశ్యమాత్రత్వము సిద్ధించుచున్నది. ౧

"అథ కర్మణాం ఆత్మేతి ఏతదేషాం .... ప్రాణఉశ్ఛన్నః —

పిమ్మట, యిపుడు సర్వకర్మవిశేషములకు క్రియాసామాన్యము (స్పందనము) నందు అంతర్భావము చెప్పబడుచున్నది. మనన, దర్శన, శ్రవణాది క్రియలకు చలనాత్మక క్రియలకు శరీరము చే నిర్వర్తింపబడు కర్మసామాన్యము కారణము. ఇచట "ఆత్మ" శబ్దమునకు శరీరము అని అర్థమైనను, "మంచాః క్రోశంతి" అను చోట "మంచ" పదముచే మంచస్థ పురుషుని గ్రహించి నటుల శరీరస్థ కర్మ సామాన్యమును అర్థముగా గ్రహింపవలెను. ఈ కర్మసామాన్యము నిఖిల క్రియా విశేషములయందు సమముగా వ్యాపించును. ఇది క్రియావిశేషములకు స్వరూపప్రదము. కనుక, పూర్వమువలెనే క్రియావిశేషములను క్రియాసామాన్యముగా గ్రహింపవలెను.

ఈ నామ రూప కర్మ త్రయము ఒకదాని నొకటి ఆశ్రయించి యుండును. ఒకదాని కొకటి అభివ్యక్తికారణ మగును. ఒకదాని నాశమునకు మఱియొకటి కారణ మగును. ఈ మూడును కలసియుండి త్రిదండ విష్టంభము వలె ఏక కార్యమును నిర్వహించును (త్రిదండవిష్టంభమనగా మూడు చిన్న వెదురు కఱ్ఱలను త్రికోణా కారముగా కట్టి పైన ఒక వస్తువునకు ఆధారముగా ఏర్పరచు సాధనము). కనుక ఈ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడును ఒకటియైనవి. అదే యీ దేహేంద్రియ సంఘాతము అన్నత్రయ వ్యాఖ్యాన సందర్భమున "ఏతన్మయః వా అయమాత్మా వాఙ్మయః మనోమయః ప్రాణమయః" అని వివరింపబడినది. ఈ సమస్త చరాచర ప్రపంచము వ్యాకృతము, అవ్యాకృతము, నామ రూప కర్మ త్రయాత్మకము, దేహేంద్రియ సంఘాతముగా ఏకరూపము, అధ్యాత్మ, అధిభూత, అధిదైవభావముతో నిలచియున్నది.

ఆ యీ అమృతము సత్యముచేత ఆవృతమైనది. ఇచట ప్రాణమే అమృతము. సత్యమనగా, నామరూపములు. ఈ అమృత స్వరూపమగు ప్రాణము నామరూపములచే ఆవృతమైనది. క్రియాత్మకమగు ప్రాణము శరీరమునకు ఉపష్టంభక మగుచు త్వగాది సప్తధాతుమయ శరీరముచే ఆవృతమైనది. ప్రాణమునకు అమృతత్వ మెట్లనిన, స్థూలశరీరము నశించినను, ప్రాణము సూక్ష్మశరీరములో చేరి పరలోక గమనాదులను చేయును. కనుక సాపేక్షమగు (ఎక్కువ కాలముండునట్టి) అమృతత్వము చెప్ప బడినది. మరియు ఇచట ప్రాణశబ్దము చేత అపంచీకృత పంచమహాభూత సమష్టి సూత్రాత్మ స్వరూపము, నామరూపములచేత అనగా పంచీకృత పంచమహాభూత సమష్టివిరాట్ శరీరముచేత ఆవృతమైనది. సూక్ష్మశరీర సమష్టి అభిమాని ప్రాణాత్మక హిరణ్యగర్భత త్త్వము స్థూలవిరాట్ శరీరముచేత ఆవృతమైనది అని అర్థము గూడ గ్రహింపనగును. ఇదియంతయు అవిద్యావిషయమగు సంసారస్వభావముగా ప్రదర్శిత మైనది. ఇటు పిమ్మట విద్యావిషయమగు ఆత్మ దర్శింపదగినవాడు అని నాలుగవ అధ్యాయము ప్రారంభింపబడుచున్నది.

శ్రీ గోవింద భగవత్పూజ్యపాదశిష్యులు
పరమహంస పరివ్రాజకాచార్యులు నగు
శ్రీ శంకర భగవత్పాదుల
కృతియయిన
బృహదారణ్యకోపనిష ద్భాష్యమందలి
ప్రథమాధ్యాయమునకు
భావప్రకాశికాఽఽఖ్యవివరణము
సమాప్తము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

FORWARDED FREE OF COST WITH
THE COMPLIMENTS OF THE
DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA,
NEW DELHI.

ప్రథమాధ్యాయార్థ సా సంగ్రహము

ప్రథమ బ్రాహ్మణము

భారతావనికి వేదములు పరమేశ్వరవరప్రసాదములు. అవి ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వణవేదము అని చతుర్విధములు. ఋగ్యజుస్సామ మంత్రత్రయాత్మకముగా "త్రయీ" నామముతో వ్యవహృతములు. అందు యజుర్వేదము శుక్ల - కృష్ణ శాఖలతో విభక్తము.

ఈ బృహదారణ్యకోపనిషత్తు శుక్లయజుశ్శాఖకు చెందినది. ఈ ఉపనిషత్తు ఎనిమిది అధ్యాయములు కలది. శ్రీ శంకరభగవత్పాదులు "ఉషా వా అశ్వస్య మేధ్యస్య శిరః" అని మొదలైన తృతీయాధ్యాయమునుండి "బ్రహ్మణే నమః" అను వచనముతో పరిసమాప్త మగుచున్న షడధ్యాయి గ్రంథమునకు బ్రహ్మవిద్యాపరముగా భాష్యమును రచించినారు.

ఉపనిషత్క్రమముచే తృతీయాధ్యాయమైనను, శంకరభాష్యానుసారముగా ఇది "ప్రథమాధ్యాయము" అని పేర్కొనబడుచున్నది. "భావప్రకాశిక" నామముతో నొప్పారునట్టి యీ అనువాదము భాష్యానుసారి యగుటచే అధ్యాయార్థ సంగ్రహము కూడ ప్రథమాధ్యాయము, ద్వితీయాధ్యాయము, తృతీయాధ్యాయము, చతుర్థాధ్యాయము, పంచమాధ్యాయము, షష్ఠాధ్యాయము అను విభాగములతో ప్రవర్తించును.

ఈ బృహదారణ్యకోపనిషత్తు ప్రారంభమగుటకు పూర్వము అశ్వమేధక్రతువు చెప్పబడినది. దానికి బ్రహ్మలోకప్రాప్తి ఫలము. కనుక పుణ్యకర్మలలో అశ్వమేధ క్రతువు ఉత్తమము. ఆ అశ్వమేధ క్రతువును అనుష్ఠించుటకు క్షత్రియులకే యధికారము. ఇతరులు ఆ క్రతుఫలమును పొందవలయుననిన, ఈ ఉపనిషత్తులో చెప్పిన విధముగా ఉపాసన చేసినచో, బ్రహ్మలోకమును పొందగలరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేదవిహిత కర్మోపాసనలు అభ్యుదయము ఫలముగా గలవి. మోక్షమునకై బ్రహ్మవిద్య ఆవశ్యకము అని తెలియజేయుటకు ఇచట కర్మోపాసనప్రస్తావన చేయబడినది.

ఈ అధ్యాయమునందు మొదట అశ్వమేధవిజ్ఞానము (ఉపాసన) ఉపదేశింప బడినది. ఈ క్రతువునందు అశ్వము ప్రధానాంగము. అశ్వనామముతోనే క్రతువు గూడ చిహ్నితమైనది.

యజ్ఞార్థమగు అశ్వముయొక్క శిరస్సు ఉషఃకాలముగా, నేత్రము సూర్యుడుగా, ఈరీతిగా ఉపాసింపవలయును. ఉపాసన అనగా ధ్యానమే.

ఈ అశ్వావయవములయందు కాలదేవతాదులను (ఉషఃకాల, సూర్యదేవతాదులను) విధించుటవలన, అశ్వమునందు ప్రజాపతి (హిరణ్యగర్భ బ్రహ్మ) దృష్టి (ఉపాసన) చేయవలయును అని చెప్పినట్లయినది.

అశ్వమునకు ముందు సువర్ణపాత్ర, వెనుక రజతపాత్ర మహిమ సంజ్ఞ కలవి యుంచబడును. ఆ సువర్ణ, రజత గ్రహ (పాత్ర)ములయందు అహోరాత్ర దృష్టి చేయవలయును. ఈ సువర్ణ, రజత గ్రహ స్థాపనము అశ్వవిభూతిగా వర్ణింపబడుటచే, ఇందు అశ్వోపాసనమే ప్రధానమైనది.

ద్వితీయ బ్రాహ్మణము

అశ్వమేధ క్రతువునకు అగ్ని సాధనము. ఆ అగ్నియొక్క ఉపాసనము ద్వితీయ బ్రాహ్మణమున చెప్పబడినది.

ప్రళయానంతరము అపంచీకృత పంచమహాభూత సమష్టిరూపముగ హిరణ్యగర్భ తత్త్వము మొదట ప్రకటమగును. అతడే ప్రజాపతి. ఆ ప్రజాపతి శరీరము నుండి స్థూల ప్రపంచము శరీరముగా గల విరాట్ ఉద్భవించును. ఆ విరాట్ అగ్ని, ఆదిత్య, వాయురూపములను ధరించును. హిరణ్యగర్భుడు (ప్రజాపతి) సుఖసాధన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మగు అర్చనము చేయుటవలన జలము, దానినుండి అగ్ని యుద్భవించినది. అందు వలన జలమునకు, అగ్నికి "అర్క" అను సంజ్ఞ ఏర్పడినది. అశ్వమేధక్రతువు నందలి అగ్నితో అగ్ని - అర్క సంజ్ఞలు గల విరాట్ పురుషుని అభేదముగా ధ్యానము చేయుట యిచట అగ్నియొక్క ఉపాసనము అయియున్నది. ఆ విరాట్ పురుషుడు హిరణ్యగర్భతత్త్వమునుండి ప్రకటమైనవాడే గనుక, ప్రాణము (హిరణ్య గర్భుడు) అయి యున్నాడు. సంవత్సరకాలానంతరము విరాట్పురుషుడు ఆవిర్భవించెను. మృత్యురూపుడగు హిరణ్యగర్భుడు అతనిని ఆకలిచే మ్రింగబోయి, విత్తనమువలె నున్న విరాట్పురుషుడు గ్రసింపబడినచో, ఆహారము స్వల్పమే యగును అని తలంచెను. ఆ విరాట్పురుషుని శరీరమునుండి స్థావర జంగమములు విస్తరించెను. తరువాత, ఈ సమస్త జగత్తు ఆ హిరణ్యగర్భునకు అన్నము ఆయెను. దీనిచే ప్రజాపతికి అదితి (అత్తా - భోక్తా) నామము కలిగెను.ఎవడు అదితినామముతో ఆ ప్రజాపతిని ప్రత్యగాత్మ రూపముగా ధ్యానము చేయునో, ఆ ఉపాసకుడు సర్వాత్మ ప్రజాపతి భావమును పొంది తాను భోక్తృభావములోనే యుండును. మఱియొకరికి కింకరునివలె ఆజ్ఞానువర్తియై భోగ్యవస్తువుగా నుండడు.

అశ్వ, అశ్వమేధ నామ నిర్వచనము :-

ఆ ప్రజాపతి కల్పాదియందు పెద్ద యజ్ఞమును తలపెట్టెను. మహత్కార్య మగుటచే సాధారణ జనుని వలె అలసట నొందెను. తపస్సు చేసెను. అపుడు యశో వీర్యములు అనగా, చక్షురాదీంద్రియములు ఉత్క్రమణము చేసెను. అపుడు శరీరము ఉబ్బిపోయెను (అశ్వయత్). ప్రాణోత్క్రమణానంతరము కూడ ప్రజాపతి ఆ శరీరమునందు మనసు (ఆసక్తి) కలవాడాయెను. "సోఽకామయత మేధ్యం మే ఇదం స్యాత్" - ఈ శరీరము యజ్ఞార్హమగు గాక ! అని తలంచి మరల ఇంద్రియ ములతో ప్రవేశించెను. అందువలన, ప్రజాపతి అశ్వనామము కలవాడాయెను. ఆ శరీరము యజ్ఞార్హము, పవిత్రము ఆయెను. క్రతువునకు అశ్వమేధ నామము ఏర్పడి నది. క్రత్వంగమగు అశ్వము, అశ్వమేధ క్రతువు, ఆ క్రతుసాధనమగు అగ్ని,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రజాపతి స్వరూపమే. జగత్తును ప్రకాశింపజేయుచున్నట్టి సూర్యుడు క్రతుఫలస్వరూపు డగుటచే అశ్వమేధమే అయి యున్నాడు. క్రతుసాధనమైన అగ్నియు ఫలమైన సూర్యుడును ఒకే దేవత (మృత్యువు, హిరణ్యగర్భుడు) నుండి వచ్చినవారు గనుక ఏకదేవతాస్వరూపులు.

ఎవరు నేనే మృత్యు సంజ్ఞ గల ప్రజాపతిని, అశ్వమేధమునందలి ఏకదేవతను, నా రూపములగు అశ్వాగ్నులచే ఈ క్రతువు అనుష్ఠింపబడుచున్నది అని ఉపాసన చేయుదురో (తెలిసి కొందురో) వారు అపమృత్యువునకు పాల్పడరు. మరణా నంతరము హిరణ్యగర్భ రూపముతో నుందురు. అగ్ని, ఆదిత్యాది దేవతలు గూడ ఈ హిరణ్యగర్భుని అంశలే గనుక, ఆయా దేవతాభావమును పొందుదురు.

తృతీయ బ్రాహ్మణము

ప్రజాపతికి దేవతలు, అసురులు కుమారులై యున్నారు. దేవతలు చిన్నవారు. అసురులు జ్యేష్ఠులు. వారిమధ్య లోకముల విషయమున వివాదము వచ్చెను. దేవతలు దుర్బలు లగుట వలన ఉద్గీథముచేత బలమును సంపాదించి జయింప దలంచిరి. ఉద్గీథ మనగా, సామవేద ప్రయోక్త (ఉద్గాత) చేయు గాన కర్మ. ఆ దేవతలు వాక్, ప్రాణ, చక్షు శ్రోత్ర మనో దేవతలను ప్రార్థించిరి. అసురులు ఆ వాగాదిదేవతలకు భాషణాది విషయములయందు అభిమానమును కలిగించి వారిని శక్తివిహీనులనుగా చేసిరి. ఆ దోషము వాగాదులయందు ఇప్పటికిని కనిపించుచుండును. అపుడు దేవతలు ఆస్యము నందున్న ముఖ్యప్రాణమును ఉద్గానమును చేయ ప్రార్థించిరి. అప్పుడును అసురులు ప్రాణదేవతకు ఆసంగదోషమును కలిగించుటకు ప్రయత్నించిరి. కాని, ప్రాణదేవత స్వార్థదోషము లేనిదగుటచే, శిలను తాకిన మట్టిగడ్డ వలె అసురులే చెల్లాచెదరై నశించిరి. ప్రాణోపాసన చేత దేవతలు జయమును పొందిరి.

ఇచట, దేవతలు అనగా శాస్త్రీయ కర్మజ్ఞానభావిత మనోవృత్తులు. అసురు లనగా, దృష్టప్రయోజన లౌకిక కర్మజ్ఞానజనిత మనోవృత్తులు. దేవతలు చిన్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వారనగా, శుభవృత్తులు తక్కువగా నుండును, అసురులు జ్యేష్ఠలనగా రాజస తామస వృత్తు లధికముగా నుండునని తెలియవలెను. ఈ దైవాసుర వృత్తులకు ఎపుడును పోరు జరుగుచునే యుండును. వాక్కు ఒకప్పుడు శుభ వృత్తులను జయించును. అపుడు ఆసురవృత్తులు పరాభూతములగును. మఱియొకప్పుడు, ఆసురవృత్తులు జయించును. సాత్త్విక వృత్తులు పరాభూతము లగును.

"య ఏవం వేద" – ఎవడు దేవాసురాఖ్యాయికా మూలకముగా, ఈ ముఖ్య ప్రాణము యొక్క మహత్త్వమును తెలిసికొని ప్రాణోపాసనావిధిని గుర్తించి ఉపాసన చేయునో, అతడు సూత్రాత్మ (విరాట్) భావమును పొందును, శత్రువులు పరాభూతు లగుదురు.

ముఖ్యప్రాణము స్వార్థము లేక శరీరేంద్రియాదులకు సర్వోపకారకమై యుండును. తీసికొనిన ఆహారమును రసముగా పరిణతము చేసి, శరీరేంద్రియములకు శక్తిని చేకూర్చుచుండును. కనుక, ముఖ్యప్రాణము గుణసంపదతో విరాజిల్లు చున్నది. శ్రుతియందు నిర్దేశింపబడిన గుణములతో ప్రాణదేవతను ఉపాసింప వలయును. లోకమున సాధారణ జనులు దేహాత్మభావములో నుందురు. దేవతో పాసనవలన జీవించి యుండగానే ఉపాస్యదేవతాభావములో నుండి, తరువాత ఉపాస్య దేవతాస్వరూపమును పొందుదురు. "సః అయాస్యః ఆంగిరసః" – ఆ ప్రాణము "అయం ఆస్యే" – ఇది ముఖమునందు అని దృష్టమగుచున్నది. అంగానాం రసః – కరచరణాద్యవయవములు, చక్షురాది ఇంద్రియములు అంగములు. ప్రాణము రస ప్రధానము. శరీరమున ఈ అవయవములలో-ఇంద్రియములలో నొకటి లోపించినను ప్రాణమున్నంతవఱకు ఇతరావయవములతో శరీరము పని చేయగలుగును. ప్రాణము ఉత్క్రమణము చేసినపుడు ఎన్ని యున్నను ఆ శరీరము దేనికిని కొరగాదు. కనుక, ప్రాణము ముఖ్యము. అయాస్యత్వము, ఆంగిరసత్వము అను గుణములు కలది. "ఏష ఉ ఏవ బృహస్పతిః" – నామరూపకర్మత్రయములో స్థూలశరీరము ప్రత్యక్ష ముగా కనిపించుటచే, రూపాత్మకము. జ్ఞానక్రియాశక్తి గల ఇంద్రియములు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కర్మాత్మకములు. ఆ రెంటికి ప్రాణము ఆత్మ అని చెప్పబడినది. ఇపుడు "బృహస్పతిః" అను శబ్దముచే ఋగ్యజుస్సామరూపమగు నామరాశికిగూడ ప్రాణము ఆత్మ యని చెప్పబడుచున్నది. ప్రాణశక్తి లేనిదే, మంత్రోచ్చారణము చేయజాలడు. కనుక, ప్రాణము ఋక్కులకు ఆత్మ. "ఏష ఉ ఏవ బ్రహ్మణస్పతిః" — ఈ ప్రాణమే యజుర్మంత్రములకు ఆత్మ. ఈ విధముగా బృహస్పతిత్వ ధర్మముతోను, బ్రహ్మణస్పతిత్వ ధర్మముతోను ప్రాణమును ఉపాసింపవలయును. "ఏష ఉ ఏవ సామ" — ఈ ప్రాణమే సామము. సా+అమ. "సా" అను శబ్దము స్త్రీలింగసర్వనామ మగుటచే, సర్వస్త్రీలింగశబ్దముల యొక్క అర్థమును బోధించును. "అమ" శబ్దము సర్వ పుంలింగశబ్దముల అర్థమును బోధించును. "సామ" శబ్దమునకు వాగుపసర్జనప్రాణము అని అర్థము. సామమంత్రము వాక్ప్రాణాధీనము.

ప్రాణమునకు సామత్వమును శ్రుతి మరియొక విధముగా కూడ ప్రతిపాదించు చున్నది. "సమః ప్లుషిణా సమో మశకేన, సమో నాగేన సమ ఏభి స్త్రిభిర్లోకైః సమో అనేన సర్వేణ" — ఈ ప్రాణము చెదలు, చీమ, దోమ, ఏనుగు మొదలగు శరీరముల యందు సమముగా నున్నది. లోకత్రయమునందు విరాడ్రూపమున సమానముగా నున్నది. ఇటులనే సమస్త జగత్తునందు హిరణ్యగర్భరూపమున సమానముగానున్నది. భేదము ఎంతమాత్రము లేదు. ప్రతి శరీరమునందు ప్రాణము తన పూర్ణరూపముతో ఉండుటవలన, ప్రాణమునకు "సామ" సంజ్ఞ ప్రసిద్ధమయినది.

ఈ సామగానము చేయునపుడు, సుస్వరము, అనగా కంఠమాధుర్యము సువర్ణత్వము, (వర్ణముల స్పష్టోచ్చారణము) ఆవశ్యకములు. వాక్కు గానమునకు ప్రతిష్ఠ (ఆధారము) అయి యున్నది. ఈ గుణములతో ప్రాణదేవతను ఉపాసింప వలయును.

ప్రాణోపాసనమును ఉపదేశించిన తరువాత, మూడు మంత్రములు జపము చేయునిమిత్తము యజమానికి నిర్దేశింపబడుచున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. "అసతో మా సద్గమయ 2. తమసో మా జ్యోతిర్గమయ 3. మృత్యోర్మాఽమృతం గమయ".

ఈ మంత్రములకు శ్రుతియే వ్యాఖ్యాన మొనర్చినది. మృత్యువనగా, పుట్టుకతో రాగద్వేషవశమున చేయునట్టి కర్మలు, స్వాభావికములు. ఇవి స్వేచ్ఛాప్రవృత్తి వలన పశు పక్షి స్థావరాది హీనజన్మలకు కారణమైనందున, "అసత్" అని వ్యవహరింపబడినవి. "సత్" అనగా శాస్త్రమువలన సంపాదించిన పుణ్యకర్మవిజ్ఞానములు. ఇవి అమరత్వమునకు (దేవభావమునకు) కారణములు. మొదటి రెండు మంత్రముల చేతను స్వాభావిక ప్రవృత్తినుండి శాస్త్రీయ కర్మానుష్ఠాన దేవతావిజ్ఞానములయందు ప్రవృత్తి గలవానిగా చేయును అను అర్థము లభించును. మూడవ మంత్రము ఫలభూతమగు హిరణ్యగర్భబ్రహ్మ దేవతాభావమును పొందింపుము అని బోధించు చున్నది.

ఈ మంత్రములకు కర్మోపాసనాపరముగా వెనుక చెప్పిన యర్థమేగాక, స్వతంత్రముగా బ్రహ్మజ్ఞానప్రకరణమున గూడ వినియోగము కలదు. "సత్" — "జ్యోతిః" "అమృతమ్" అను పదములు బ్రహ్మయందు ప్రయుక్తములగుచున్నవి. బ్రహ్మ సచ్చిదానందలక్షణము. "అసతో మా సద్గమయ" అసత్యమగు జగద్వ్యవహారమునుండి నన్ను శాశ్వతస్థితి గల పరమాత్మస్వరూపమును పొందింపుము. అనగా శాశ్వతస్థితిని చేర్చుము అని భావము. "తమసో మా జ్యోతిర్గమయ" - చీకటిలో నుండి నన్ను, వెలుగులోనికి తీసుకొనిపొమ్ము అని సాధారణముగా అర్థమైనను, అజ్ఞానదశలోనుండి (జడస్వభావమునుండి) నన్ను, స్వప్రకాశ చిన్మాత్ర పరమాత్మ స్వరూపమును చేర్పుము అను అర్థభావన చేయవలెను."మృత్యోర్మాఽమృతంగమయ" దుఃఖములోనుండి నన్ను ఆనందస్వరూపుడగు బ్రహ్మను (పరమాత్మను) చేర్చుము. ఈ మూడు మంత్రముల చేత శాశ్వతస్థితి, స్వప్రకాశ నిత్యజ్ఞానస్వరూపము, పరమానందములగు బ్రహ్మలక్షణములు ప్రార్థింపబడుచున్నవి. ఈ మూడు మంత్రములకు అభ్యారోహమంత్రములని ప్రసిద్ధి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కేవలప్రాణోపాసన చేసినను, ఉపాసకుడు ప్రాణదేవతాత్మభావమును పొందును. సర్వకర్మఫలములు ఈ ప్రాణదేవతాత్మభావమునందు అంతర్భవించును. మనస్సుతో దేవతాసమీపమున ఉండుట, (చింతనమే) ఉపాసన. జీవించియుండగనే ఉపాసకుడు దేవతాభావములో నుండును.

చతుర్థ బ్రాహ్మణము

జ్ఞాన కర్మ ఫలోత్కర్ష వర్ణనము

"ఆత్మైవేద మగ్ర ఆసీత్" పూర్వము జ్ఞానకర్మసముచ్చయానుష్ఠానము వలన కేవల ప్రాణోపాసన చేతను హిరణ్యగర్భపదప్రాప్తి వర్ణింపబడినది. ఆ హిరణ్యగర్భుడు (ప్రజాపతి)జగత్తుయొక్క సృష్టి స్థితి సంహారములయందు స్వాతంత్ర్యము, ఇతర జీవానుగ్రహము కలిగియున్నాడు. సమస్తాగ్ర భువనములయందు శ్రేష్ఠుడు అని ఈ బ్రాహ్మణమున వర్ణింపబడుచున్నది. ఇట్టి ఉన్నతపదమునకు సాధనములు జ్ఞాన కర్మలు అని స్తుతి సిద్ధించును. అయినను ముఖ్యవిషయము, ఈ హిరణ్యగర్భపదవి గూడ సంసారదశలోనిదే అని తెలియజేయుట అభిమతమయి యున్నది.

ఈ జగత్తు, సృష్టికి పూర్వము ప్రజాపతి (హిరణ్యగర్భుడు) గనే యుండెను. అతడు శిరస్సు, హస్తములు, పాదములు గల శరీరమును ధరించెను. విరాట్స్వరూపుడాయెనని భావము. పరికించి చూచి, నేనెవరు? ఏమి చేయవలయును ? అని ఆలోచన చేసెను. అందువలన "అహం" (నేను) నామము కలవాడాయెను. నేటికిగూడ ఆయన సృష్టిలోని జనుడు నీవెవరు ? అని ప్రశ్నించినపుడు "అహం" (నేను) అని ముందు చెప్పి, తరువాత "దేవదత్తుడను" అని విశేషనామమును పేర్కొనును. ఈ ప్రజాపతి, పూర్వజన్మయందు సత్కర్మానుష్ఠానము, దేవతోపాసనలలో తక్కిన జీవులను అధిగమించి పాపములను పోగొట్టుకొని, "పురుషః" అను నామము కలవాడాయెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ ప్రజాపతి విరాట్ శరీరమును ధరించిన తరువాత, భయపడెను. ఒంటరి వాడు ఏకాలమున గూడ భయపడుచున్నాడు గదా! తరువాత, ఆలోచించెను. నాకంటె మఱియెవ్వరును లేరుగదా! ఎందుకు భయపడవలెను? అని అనుకొనెను. పూర్వజన్మసుకృతము, పరమేశ్వరోపాసనల వలన ఉపదేశము లేకయే స్ఫురణరూపముగా తత్త్వజ్ఞాన ముదయించి, భయము నివృత్తమైనది యని, సూచితము.

ఆ ప్రజాపతి యొంటరిగా నున్నందున, అసంతృప్తితోనుండి, అన్యసాహచర్యము కోరుకొనెను. తానే, పతి-పత్నీరూపములను ధరించెను. పతనము వలన పతి-పత్ని సంజ్ఞలు కలిగినవి. పూర్ణ ఏకత్వభావముతో నుండనేరక, పతి-పత్నీ రూపములను గ్రహించెనని భావము. ఒక శరీరమునుండియే స్త్రీ-పురుష శరీరములు ఏర్పడుటచేత సగభాగము స్త్రీ రూపమునను, సగభాగము మఱియొక పుంరూపము నయి యున్నారు. ఉద్వాహ (వివాహ) విధిచే స్త్రీ-పురుషులు ఒకరినొకరు చేరినపుడు, పూర్ణరూపమును ధరించు చున్నారు. ఆ ప్రజాపతి యొక్క పురుషభాగము మనువు: స్త్రీ భాగము శతరూప. ఈ శతరూప, మనువుల నుండియే మనుష్య సంతతి వర్ధిల్లినది. ఇటులనే, గో, వృషభములు మొదలగు మిథునముల సృష్టి, మేకలు, గొఱ్ఱెలు, చీమల వఱకు సృష్టి జరిగెను. ఆ ప్రజాపతి ఈ విధముగా సమస్త జగత్తును సృజించి, నేనే ఈ సృష్టిని, సృష్టిరూపమును ధరించితిని అని అనుకొనెను. దానిచే "సృష్టి" నామము కలవాడాయెను.

చాతుర్వర్ణ్య సృష్టి

ఆ ప్రజాపతి, తరువాత బ్రాహ్మణాది వర్ణములను, అనుగ్రాహకులగు అగ్న్యాది దేవతలను సృజించెను. "ఆగ్నేయో వై బ్రాహ్మణః" అను శ్రుతిచే బ్రాహ్మణవర్ణమునకు అనుగ్రాహకమగు దేవత అగ్ని, ముఖమునుండి పుట్టుటచే ముఖ వీర్యుడు, వాక్కు చేత సామర్థ్యము గలవాడు. తరువాత, బలమునకు ఆశ్రయమగు క్షత్రియజాతిని ప్రజాపతి సృజించెను. "ఐంద్రం క్షత్రం బాహువీర్యమ్" క్షత్రియులకు ఇంద్రుడు దేవత. భుజపరాక్రమము, వారి ధర్మము. అదేవిధముగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రజాపతి ఊరువులనుండి వైశ్యజాతిని సృజించెను. కృషి, గోరక్షణ, వాణిజ్యములు వీరి ధర్మములు. వసువులు మొదలగు గణదేవతలు అనుగ్రాహక దేవతలు. తరువాత పూష (పృథివీ) దేవతగా గల శూద్రజాతిని సృజించెను. పరిచర్య వీరి ధర్మము. సృజింపబడిన దేవతలందఱును, సృష్టికర్త యగు ప్రజాపతి యొక్క స్వరూపులై యున్నారు.

ఈ ప్రకరణమున అభిమతమైన అర్థము ఇది : "కార్యము కారణము కంటె వేఱు కాదు" అను న్యాయము ఇచట అనుసరింపబడినది. యాజ్ఞికులు కర్మానుష్ఠాన కాలమున, అగ్నిని, వరుణుని మొదలగు దేవతలను వేఱువేఱు హవిస్సులతో ఆరాధించుచున్నారు. నామ, స్తోత్ర, క్రియారూపాదులచే ఆ యా దేవతలు భిన్నులు అని తలంచుచున్నారు. ఆ భిన్నదేవతాభావము యుక్తమైనదికాదు. "ఏతస్యైవ సా విసృష్టిః ఏష హ సర్వే దేవాః" ఆ దేవతాసృష్టి యంతయు ప్రజాపతిదే అయి యున్నది. అగ్ని, ఇంద్రాది దేవతలందఱును ప్రాణసంజ్ఞ గల ఈప్రజాపతినుండి బయల్వెడలి నందున, సర్వాత్మకుడు ప్రజాపతి. దేవతలందఱును ఏక ప్రజాపతిస్వరూపులు.

ఇచట యాజ్ఞికుల నానాదేవతాకర్మవాదమును నిరాకరించి, ఏకదేవతావాదము-ప్రజాపతి ఒక్కడే దేవత యని చెప్పినట్లయినది. ఈ ప్రాణోపాసనాప్రకరణమున ప్రాణమునకు (హిరణ్యగర్భునకు) చెప్పిన సర్వదేవతాస్వరూపము, ముందు బ్రహ్మ విద్యాప్రకరణములో "ఏకమేవాద్వితీయం బ్రహ్మ" "బ్రహ్మైవేదం సర్వమ్" అని చెప్పబోవు సర్వాత్మక, ఏక, అద్వయ, పరమార్థబ్రహ్మతత్త్వమును గ్రహించుటకు ఉపయోగపడుచున్నది.

ఇచట హిరణ్యగర్భతత్త్వమును గుఱించి విచారణ ప్రారంభమగుచున్నది. ఈ హిరణ్యగర్భుడు పరమాత్మయా? (ఈశ్వరుడా ?) లేక జీవుడా? అను సంశయము కలుగుచున్నది. కొందఱు హిరణ్యగర్భుడు ఈశ్వరకోటికి చెందినవాడని అభిప్రాయ పడుచున్నారు. మఱికొందఱు సంసారజీవకోటికి చెందినవాడని తలంచుచున్నారు. శ్రుతి స్మృతులు అచటచట ఈ రెండు అభిప్రాయములకు తావిచ్చుచున్నవి. ఒకరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యందే విరుద్ధములగు ఈశ్వరత్వ-జీవత్వములు, అసంసారిత్వ-సంసారిత్వములు ఉపపన్నములు కావు. కనుక, సమన్వయమునకై ప్రయత్నింపవలయును.

శ్రుతి స్మృతిప్రమాణముల ననుసరించి హిరణ్యగర్భునియందు జీవత్వమును, ఈశ్వరత్వమును రెంటిని అంగీకరింతుము. కాని, జీవత్వము ఉపాధివశమున ఏర్పడును. ఆ జీవునకే సంసారిత్వము. కావున సంసారిత్వము ఔపాధికము. ఇక ఈశ్వరత్వము నిరుపాధికము. కనుక అసంసారిత్వము వాస్తవము.ఈరీతిగనే హిరణ్యగర్భునకు ఏకత్వము వాస్తవము. అగ్నీన్ద్రాది దేవతారూపములతో నానాత్వము ఔపాధికము అని గ్రహించునది.ఈవిధమైన సమన్వయమునకు "ఆసీనో దూరం వ్రజతి" "ధ్యాయతీవ లేలాయతీవ" మొదలగు శ్రుతులు ప్రమాణములు. విరుద్ధ ధర్మములలో నొకటి స్వాభావికము, రెండవది ఔపాధికము. ఆత్మకు కూటస్థత్వము (ఆసీనత్వము) స్వాభావికము. దూరగమనము మనస్సు అను ఉపాధిచే ఏర్పడినది. ఇటులనే హర్షాహర్షములు. హిరణ్యగర్భునకు నిరుపాధిక ఆత్మస్వరూపమున, అసంసారిత్వము స్వాభావికము, వాస్తవము. సంసారిత్వము ఉపాధివశమున ఏర్పడుటచే అవాస్తవము.

హిరణ్యగర్భుడు సమష్టిజీవుడు గదా ! వ్యష్టిజీవులు సుఖదుఃఖానుభవముచేత సంసారులు గదా ! సమష్టిజీవుడైన హిరణ్యగర్భునకు గూడ సంసారిత్వమే స్వాభావికము,అని చెప్పుట న్యాయము గదా!అని సందేహింపవలసిన పని లేదు.ఏలన- "తత్త్వమసి"ఇత్యాది శ్రుతుల వలన,సర్వజీవులకు అసంసారిత్వమే వాస్తవ మనియు, సంసారిత్వము, బుద్ధ్యుపాధికల్పితమనియు, "తద్గుణసారత్వాత్ తద్వ్యపదేశః ప్రాజ్ఞవత్"అను న్యాయముచేత బాదరాయణమహర్షి నిర్ణయము చేసియున్నారు.

అయినచో, వ్యష్టిజీవులమైన మనకును, సమష్టిజీవుడైన హిరణ్యగర్భునకును భేదమేమి ? ఆయనను మనము ఏల ఉపాసింపవలయును ? అను ప్రశ్న ఉదయించుచున్నది. దీనికి ప్రత్యుత్తరము చెప్పబడుచున్నది. సమష్టిజీవుడగు హిరణ్యగర్భుని ఉపాధి, జన్మసిద్ధమైన ధర్మ, జ్ఞాన,వైరాగ్య,ఐశ్వర్యములతో అత్యంత విశుద్ధమైనది. వ్యష్టి జీవుల ఉపాధి రాగ, ద్వేష, ఈర్ష్యాసూయాదులతో అతిమలిన మైనది. ఈ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాలిన్య బాహుళ్యమునుబట్టి బహు స్థలములయందు వ్యష్టి జీవులను సంసారులుగా వర్ణించు చున్నారు. సమష్టి జీవుడగు హిరణ్యగర్భునియందు ఉపాధివిశుద్ధి ననుసరించి ఈశ్వరగుణములు ఆవిర్భవించుటచేత ఆయనను ఈశ్వరకోటికి చేర్చినారు. కొలది స్థలములయందు మాత్రమే ఆయనకు ఉపాధికృతముగా సంసారిత్వము చూపబడినది. ఉపాధి తారతమ్యము యొక్క ఉత్కర్షాపకర్షలనుబట్టి అపకృష్టోపాధి గల వ్యష్టి జీవులకు, ఉత్కృష్టోపాధిగల సమష్టిజీవ హిరణ్యగర్భుడు ఉపాస్యుడగుచున్నాడు. విద్యచేత ఉపాధులనుండి పృథక్కరించి (వేఱుచేసి) - కేవల ఆత్మస్వరూపమును దర్శించినపుడు వ్యష్టి - సమష్టి జీవులిరువురును, ఏక పరమాత్మస్వరూపులే యని శ్రుతి స్మృతులు బోధించుచున్నవి.

తార్కికులు తమ బుద్ధిబలముచేత ఆత్మతత్త్వమును నిరూపించుటకు పూనుకొని కొందఱు ఆత్మ ఉన్నాడనియు, మఱికొందఱు లేడనియు, కర్త యనియు, అకర్త యనియు విరుద్ధములుగా ఊహలు చేసి, శాస్త్రార్థమును వ్యాకుల మొనర్చినారు. "నైషా తర్కేణ మతి రాపనేయా" తర్కబలముచేత ఆత్మతత్త్వము తెలియబడదు. ధర్మాచరణము, ఈశ్వరోపాసనము కలిగి, గర్వాహంకారవర్జితులై జిజ్ఞాసతో తత్త్వమును గ్రహించుటకు ఎవరు పూనుకొందురో, వారు దేవతాతత్త్వ విషయమగు శాస్త్రార్థము నిశ్చితముగా తెలియగలరు.

ప్రజాపతి అగ్న్యాది దేవతలను సృజించెను అని చెప్పబడెను. వారు ఆకలి కలిగి యుండుటచే "అత్తా" (భోక్తా) భోక్తృ స్వరూపులు. వారికి ఆహారము కావలసి యున్నందున, ఇపుడు భోజ్యమగు అన్నము చెప్పబడుచున్నది. ద్రవాత్మకమగు సోమరసము వారికి ఆహారముగా సృజింపబడినది. ద్రవాత్మకమగు జలము చేతనే ఆహారసమృద్ధి కలుగును గాన, సర్వప్రాణులు భుజించునట్టి యన్నము సోమమే. భుజించువారందఱును అగ్నిస్వరూపులే యని తెలియనగును. ఈ జగత్తు భోక్తృ భోగ్యాత్మకము గనుక, అగ్నీషోమాత్మకము. ఇట్టి జగత్తు ప్రజాపతి స్వరూప మని భావించి ఉపాసించువాడు దేహపాతానంతరము ప్రజాపతిభావమును పొందును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రజాపతి సృష్టిలో అగ్న్యాది దేవతాసృష్టి ఉత్కృష్టమైనది. సృష్టి ప్రజాపతి స్వరూపము. ఈ ప్రజాపతినే (హిరణ్యగర్భునే) వేదోక్తములగు జ్ఞాన కర్మ సాధనములచేత ఉపాసించినవారు హిరణ్యగర్భలోకమును చేరుదురు. దివ్యసుఖము లను అనుభవించుదురు. హిరణ్యగర్భుడు పదునాల్గు భువనములకు అధిపతి యగుటచే, ఆయన అనుగ్రహము వలన నిఖిల లోకభోగములను ఉపాసకులు అను భవించుదురు.

ఈ భువనములలో ఎవరు ఏ సుఖము ననుభవించినను, సంసార దశలోనివారే అయి యున్నారు. నామరూపములతో అభివ్యక్తమైన ఈ జగత్తు వ్యాకృతము. ఇది కర్మ జ్ఞాన సాధనసంపన్నమై సుఖదుఃఖ ఫలసహితమై నిండి యున్నది. వృక్షము నకు బీజము కారణమయిన రీతిగా ఈ స్థూల జగత్తునకు సూక్ష్మకారణావస్థ ఒకటి యున్నది. ఇది అవ్యాకృతము. ప్రళయకాలమున సృష్టియంతయు జీవులును, పాప పుణ్యకర్మలును, ఈ అవ్యాకృతమున చేరును. సృష్టికాలము వచ్చినంతనే, ఆ అవ్యా కృత జగత్తు నామరూపములతో వ్యక్తమై, వ్యాకృత జగత్తుగా మారును. వ్యాకృతము మరల అవ్యాకృతములో చేరును. ఒకే జగత్తు వ్యాకృత - అవ్యాకృత అవస్థ లతో మారుచున్నది. వ్యాకృత జగత్తు సంసారవృక్షము కాగా, అవ్యాకృత జగత్తు దానికి మూలము, బీజము అయి యున్నది. వైరాగ్యము చేతను, బ్రహ్మవిద్య చేతను "అసంగశస్త్రేణ దృఢేన ఛిత్వా" సమూలముగా ఈ సంసారవృక్షమును ఛేదించి, పరమ పురుషార్థమును సాధింప వలయును అని చెప్పుటకై బ్రహ్మవిద్యాప్రకరణము ప్రారంభ మగుచున్నది.

హిరణ్యగర్భపదప్రాప్తికి సాధనములగు కర్మజ్ఞానములలోని జ్ఞానము ఉపాసనమై యున్నది. దానివలన సంసారదుఃఖమునకు ఆత్యంతిక నివృత్తి లేదు. బ్రహ్మవిద్యలోని విద్య ఆ ఉపాసన కంటె భిన్నము. ఇది ప్రమాణవస్తుతంత్రమగు తత్త్వజ్ఞానము, ముక్తిసాధనము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తద్ధేదం తర్హి అవ్యాకృత మాసీత్"

ఆ యీ అవ్యాకృత జగత్తు నామరూపములతో ప్రకటమాయెను. ఇది కర్మ కర్తరి ప్రయోగము. సృష్టికర్త యగు పరమేశ్వరుడు ప్రాణికర్మానుసారముగా సృష్టికి ఉన్ముఖముగా నున్న అవ్యాకృత జగత్తునుండి నామరూపాత్మకమగు స్థూల జగత్తును సృజించెను అని యర్థము. అచేతన మగు అవ్యాకృతము స్వతంత్రముగా స్థూల జగత్తును సృజించినది అని అర్థము చెప్పరాదు. జడమగు అవ్యాకృతము జ్ఞాన శక్తి లేనిదగుట వలన విచిత్ర భోగ్య సృష్టిని చేతన సహాయము లేనిదే స్వతంత్ర ముగా చేయజాలదు. సృష్టికర్త యగు పరమేశ్వరుని నిరూపించుటకై నిఖిల శాస్త్ర ములు ప్రవృత్తములయినవి. ప్రధానముగా వేదాన్త శాస్త్రము ఆరంభింపబడినది. ఆ పరమేశ్వరుడు రాగాది దోషములు లేనందున, శుద్ధుడు. అవిద్యావరణము లేని వాడగుటచే బుద్ధుడు. అనగా చిద్రూపుడు, అనర్థములగు దుఃఖాదులను అనుభవించని వాడగుటచే నిత్యముక్తుడు (ఆనంద స్వరూపుడు), ప్రళయ కాలమునందు గూడ నున్నవాడు. ఆ పరమేశ్వరుడు తనలో చేరియున్న అవ్యాకృత నామరూపములను సృష్టిసమయమున విశేషనామరూపములతో అభివ్యక్తము చేసి, బ్రహ్మాది స్తంబ పర్యన్త దేహములయందు అనగా హిరణ్యగర్భ బ్రహ్మదేహము మొదలుకొని, సస్యదేహము వఱకు అన్ని దేహములయందు ప్రవేశించి యున్నాడు. ఈ దేహముల యందే జీవులు ఆకలి దప్పికలు కలిగి, సుఖదుఃఖ కర్మఫలముల ననుభవించు చున్నారు.

"స ఏష ఇహ ప్రవిష్టః ఆనఖాగ్రేభ్యః"

ఇపుడు ప్రవేశ శ్రుతి విచారింపబడుచున్నది. "ఆ పరమేశ్వరుడే యీ మనుష్య దేహములయందు నఖశిఖపర్యన్తము వ్యాపించి, ప్రవేశించి యున్నాడు" అని చెప్పబడినది. సర్వవ్యాపకుడగు పరమాత్మ చిన్నదేహములో ఎట్లు ప్రవేశించగల్గును? ఆకాశము సర్వవ్యాపకము. అది దేహమున ప్రవేశించినది యని చెప్పము. అదివఱకే అచట ఆకాశమున్నది. అటులనే, పరమాత్మ సర్వగతుడగుటచే నూతనముగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇపుడు ఆ దేహములయందు ప్రవేశించుట లేదు గదా! యను ఆక్షేపము వచ్చు చున్నది. విచారణ చేసి, ప్రవేశ శ్రుతి తాత్పర్యమును వివరింపవలసి యున్నది.

ఆత్మ, వ్యాకృతకార్యమగు దేహమునందు చేతనరూపముతో కానవచ్చు చున్నాడు. గృహమునందు కనిపించిన దేవదత్తుడు, అంతకు ముందే, ఆ గృహమున ప్రవేశించియున్నాడు అని యనుకొందుము. ఈ ఆత్మ, శరీరము లోపల బుద్ధియందు ప్రతిబింబరూపముగా దర్శన మిచ్చుచు, తన చైతన్యప్రకాశమును దేహమునంతకు అందించుచున్నందున, ఆత్మ ప్రవేశించినట్లు శ్రుతి వర్ణించినది. "నాన్యదతోఽస్తి ద్రష్టృ" అను శ్రుతిచే జీవుడు పరమాత్మకంటె అన్యుడు కాడు అని తెలియనగును. కనుక, వాస్తవ ప్రవేశము లేదనియే గ్రహింపవలెను. కొందఱు ఈ జీవుడు పరమాత్మయొక్క వికారము, అంశ, అవయవము అను భావము కలిగి యున్నారు. పరమాత్మ నిర్వికారుడు, నిరంశుడు, నిరవయవుడు నగుటచేత ఆ పక్షములు సంగత ములు గావు.

జీవుడు పరమాత్మస్వరూపుడే యగుచో, కర్మోపాసనావాక్యప్రామాణ్యము ననుసరించి, జీవునకు ఇహలోక పరలోక గమనాగమనములు, అనేక శరీర పరిగ్రహము ఎట్లు కుదురును? అను శంకింపబనిలేదు. బుద్ధి ప్రధానముగా గల సూక్ష్మ (లింగ) శరీరము ఆ జీవునకు ఉపాధి. ఆ ఉపాధి యొక్క గమన - ఆగమనములచే, తాదాత్మ్యాభిమానము గల జీవునికి పరలోక గమనాగమనములు చెప్పబడినవి. ఆత్మ ఆకాశమువలె వ్యాపక మగుటచే, స్వస్వరూపముచేత ఎచటను ప్రవేశించుట లేదు. అఖండమైన ఆత్మతత్త్వము అదివఱకే అచట ఉన్నందున, ప్రవేశక్రియ ఔపచారికము.

శ్రుతికి వాస్తవప్రవేశమును వర్ణించుటలో తాత్పర్యము లేదు. ఆత్మసాక్షా త్కారమునకు "బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి" యని బ్రహ్మభావము (నిర్దుఃఖ నిరతిశయ సుఖస్వరూపస్థితి) ఫలముగా వర్ణింపబడినది. "ఆ యాత్మసాక్షాత్కారము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేహములో చేయదగియున్నది" అని యుపదేశించుటకై ప్రవేశశ్రుతి ప్రవృత్తమై యున్నది.

"ఆత్మేత్యేవోపాసీత"

ఆ పరమాత్మ ప్రాణిదేహములయందు మంగలికత్తి ఒఱయందువలె, కాష్ఠము నందు అగ్నివలె, శిరస్సునుండి నఖాగ్రముపఱకు తన చైతన్యప్రకాశముతో వ్యాపించి యున్నాడు. జాగ్రత్స్వప్నములయందు ఉచ్ఛ్వాస నిశ్శ్వాసలక్షణమైన ప్రాణక్రియా సామాన్యరూపముతోను, దర్శన శ్రవణాది రూపమగు విశేషక్రియారూపముతోను కనిపించుచున్నాడు. సుషుప్తియందు కేవల "ప్రాణన" క్రియాసామాన్యరూపముతోనే కనిపించుచున్నాడు. ఆ ఆత్మను ప్రాకృతజనులు దర్శించుటలేదు. ఈ ఆత్మదర్శనము అప్రస్తుతము అని భావింపరాదు. సృష్ట్యాది వాక్యములన్నియు ఆత్మదర్శనార్థమై ప్రవృత్తములైనవి. మోక్షసాధన మగుటచే ఈఆత్మదర్శనము ప్రకృతము, ముఖ్యము అయి యున్నది.

ఈ ఆత్మ, ప్రాణనక్రియచే ప్రాణమనియు, భాషణక్రియచే వాక్ అనియు, దర్శనక్రియచే చక్షుస్సనియు, శ్రవణక్రియచే శ్రోత్ర మనియు, ఆలోచనాక్రియచే మనస్సు అనియు, విశేషరూపముతో గోచరించుచున్నాడు. ఈ ప్రాణాదినామములు కర్మనామములు. ఈ నామములు ఆత్మయొక్క ఏకాంశము మాత్రమే తెలియజేయు చున్నవి. ఇంతమాత్రము తెలిసినవాడు అంశజ్ఞానము గలవాడే గాని, పరిపూర్ణ వస్తు జ్ఞానము కలవాడు కాడు. కనుక "ఆత్మేత్యేవోపాసీత" - ఆత్మయొక్క కృత్స్న (సమస్త) రూపమును ఉపాసింపవలయును.

ఇచట, ఉపాసనము అనగా జ్ఞానము అని గ్రహింపవలయును. "ఆప్నోతీతి ఆత్మా" వెనుక చెప్పిన ప్రాణన, దర్శన, శ్రవణాది విశేషములను వ్యాపించు చున్నాడు గనుక, ఆత్మ. ఈ ఆత్మ ప్రాణము, చక్షుస్సుమొదలగు ఉపాధుల ధర్మము లను ప్రకాశింపజేయుచు, తాను స్వస్వరూపముతో (ఉపాధివినిర్ముక్త వస్తుమాత్ర రూపముతో) ప్రకాశించుచున్నాడు. ఈ ఆత్మ "కృత్స్నః" - పరిపూర్ణుడు. ఈ ఆత్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యందే ప్రాణాది విశేషాత్మలు ఏకమగుచున్నవి. ఈ నిరుపాధిక పరిపూర్ణ ఆత్మజ్ఞానమును సంపాదింపవలయును అని భావము.

"ఉపాసీత" - ఉపాసన చేయవలయును. అని లిఙ్ ప్రత్యయశ్రవణమువలన విధ్యర్థము స్ఫురించుచున్నది. అపూర్వవిధి, నియమవిధి, పరిసంఖ్యావిధి యని విధి మూడు విధములు. ఇది అపూర్వవిధి కాదు. "యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ" "కతమ ఆత్మా" "యోఽయం విజ్ఞానమయః" మొదలగు శ్రుతులచే ఆత్మవస్తుజ్ఞానము ఇది వఱకే కలిగియున్నది. కనుక ఆత్మోపాసనను అపూర్వముగా విధింప నవసరములేదు. ఎవరు ఆత్మస్వరూప ప్రతిపాదకవాక్యముల వలన ఆత్మజ్ఞానమును సంపాదింపలేదో, వారిని గుఱించి యీవిధి ప్రసరించినది అనినచో, నియమవిధి యగుచున్నది. కొందఱు "యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ", "తత్త్వమసి" మొదలగు స్వరూపసమర్పక వాక్యములవలన పరోక్షజ్ఞానమే కలుగును. తరువాత ఉపాసన చేయవలయును. ఉపాసనానంతరము ఆత్మసాక్షాత్కారము కలుగును అని అనుచున్నారు. కాని, స్వరూపవాక్యముల వలననే అపరోక్ష సాక్షాత్కారము అనుభవసిద్ధము, సంప్రదాయ సమ్మతము అయియున్నది. సాక్షాత్కారము కల్గుటతోడనే అజ్ఞాననివృత్తిచే స్వరూప సుఖానుభూతి శోకమోహభయనివృత్తిరూప ఫలము సిద్ధించుచున్నది. కొందఱు ఆత్మ జ్ఞానము కలిగినను చిత్తవృత్తినిరోధమును చేయవలసియుండునని అభిప్రాయపడు చున్నారు. కాని, చిత్తవృత్తినిరోధము మోక్షసాధనముగా వేదాన్తములయందు పేర్కొనబడలేదు. బ్రహ్మాత్మైకత్వజ్ఞానము గలవానికి చిత్తవృత్తినిరోధము అప్రయత్నముగనే కలుగును.

"విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత" అను శ్రుతివచనము వలన తత్త్వమస్యాది వాక్య జ్ఞానానంతరము ఉపాసన చేయవలయును అను అర్థము వచ్చుచున్నది గదా! అని భావింపరాదు. క్షుధాది దోషము వలన జ్ఞానప్రవృత్తిదౌర్బల్యము (ఆత్మ విస్మరణము) కలిగినపుడు ఆత్మోపాసన (ఆత్మవిజ్ఞాన స్మృతిసంతతి) త్యాగ, వైరాగ్య, శమాది సాధనబలముచే నియమింపబడుచున్నది. ఇదియు "తత్త్వమసి" వాక్యము వలన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరోక్ష జ్ఞానము కలుగును అని అంగీకరించి చెప్పినమాటయే గాని, ముఖ్య పక్షము కాదు. "తత్త్వమసి" వాక్యము వలన అపరోక్ష జ్ఞానమే కలుగును అను ముఖ్య పక్షమున, అపరోక్ష జ్ఞానానంతరము ఉపాసనతో పని యుండదు.కావున "ఆత్మేత్యేవో పాసీత" యనుచోట "ఉపాస్తిః — జ్ఞానమ్" ఉపాసన యనగా జ్ఞానము అని అర్థము చెప్పవలెను. జ్ఞానము వస్తుతన్త్ర మగుటచే విధిగోచరము కాదు. వేదాన్తములు విధి సంస్పర్శ లేకుండగనే శుద్ధ సిద్ధ బ్రహ్మ ప్రతిపాదకములై ప్రమాణము లగు చున్నవి.

"ఆత్మేత్యేవోపాసీత" యనుచోట "ఇతి" శబ్దము వినబడుచున్నది. కనుక, అనాత్మ యగు ప్రాణమును గాని, అవ్యాకృతమును గాని, ఆత్మ యని ఉపాసింప వలయు నని కొందఱు తలంచు చున్నారు. ఆ విధముగా అర్థము చేయరాదు. "ఆత్మానమేవ అవైత్" అని స్పష్టముగా ముందు ఆత్మవేదనమే పేర్కొనబడినది. కాని ఆత్మ, మనస్సునకు గూడ గోచరము కాదు. కనుక, ఆత్మయందు ఉపాసనా విషయత్వము ఆరోపితము అని తెలియజేయుటకై "ఇతి" శబ్దము ప్రయుక్తము. అయినదని తెలియనగును.

"ఆత్మేత్యేవోపాసీత" అను వాక్యములో "ఏవ" యను అవధారణార్థక శబ్దము వినబడుచున్నది. దాని వలన ఆత్మవిజ్ఞానమునే సంపాదింప వలయును, అనాత్మవిజ్ఞానముతో పని లేదు అని అర్థము వచ్చుచున్నది. రెండును తెలిసికొన దగినవే గదా యనిన, అటుల కాదు. "తదేతత్పదనీయ మస్య సర్వస్య యదయ మాత్మా అనేన హి ఏతత్సర్వం వేద" అని శ్రుతి యుపదేశించు చున్నది. ఆత్మ తత్త్వమే అందఱకు తెలిసికొన దగినది ఆత్మయందు అనాత్మవస్తుసమూహ మంతయు కల్పితము. అందువలన, అది ఆత్మరూపముగనే తెలియబడినది. కావున, ఆత్మ జ్ఞానమునందే అనాత్మ జ్ఞానము సంతతము క్రోడీకరింపబడినది. ఆత్మ ఒక్కడే పరమార్థము. "ఏకమేవాద్వితీయమ్" అని ఆత్మతత్త్వము స్ఫురించిన కాలముననే, అనాత్మపదార్థములు ఆత్మయందు లీనమగును. వేఱుగా అవి అస్తిత్వము కలిగి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యుండవు. తప్పిపోయిన పశువును అడుగుల జాడనుబట్టి వెదకి కనుగొనునురు. ఆ రీతిగనే ఆత్మను అన్వేషించి, సాక్షాత్కరించుకొని, ఖ్యాతిని, మోక్షమును పొందును. ఆత్మలాభమే ఉత్కృష్టమగు లాభము. ఇచట జ్ఞానలాభములు భిన్నములు కావు. ఆత్మజ్ఞానముచే సమీపముననే యున్న ఆత్మయొక్క యథార్థ స్వరూపము అజ్ఞానముచే అప్రాప్తమయినదానివలె నున్నది. అజ్ఞానము తొలగిపోవుట తోడనే లభించినదని చెప్పబడినది.

"తదేతత్ప్రేయః పుత్రాత్ ప్రేయో విత్తాత్, ప్రేయః అన్యస్మాత్ సర్వస్మాత్ అన్తరతరం యదయమాత్మా" - "ఆత్మ పుత్రునికంటెను, ధనముకంటెను, తక్కిన అన్నింటికంటెను మిక్కిలి ప్రియమైనది. నిరతిశయప్రేమాస్పదము ఆత్మతత్త్వము" అని శ్రుతి ముక్తకంఠముతో చెప్పుచున్నది.

"ఆత్మానమేవ ప్రియ ముపాసీత" ఎవనికి బుద్ధిమాంద్యముచే ఆత్మసాక్షాత్కార విలంబ మగుచున్నదో, అతడు ప్రియగుణముతో ఆత్మను ఉపాసింపవలయును.

"బ్రహ్మ వా ఇదమగ్ర ఆసీత్" "తదాత్మానమేవావైత్" - "అహంబ్రహ్మాస్మీతి" "తస్మాత్తత్సర్వమభవత్" "తత్ యో యో దేవానాం ప్రత్యబుధ్యత స ఏవ తదభవత్ తథా ఋషీణాం తథా మనుష్యాణామ్".

బ్రహ్మ ఒక్కటే మొదట యుండెను. ఆయన "అహం బ్రహ్మాస్మి" యని ఆత్మనే (తననే) తెలిసికొనెను. సర్వాత్మభావమును పొందెను. ఇటులనే దేవతలలో గాని, ఋషులలోగాని, మనుష్యులలోగాని "అహం బ్రహ్మాస్మి" యని ఎవరు ఆత్మను తెలిసికొందురో, వారు సర్వాత్మభావమును పొందగలరు.

ఇచట బ్రహ్మ అనగా అపరబ్రహ్మ - హిరణ్యగర్భుడు అని గ్రహింపవలయును. ఆత్మవిజ్ఞానము చేత సర్వాత్మభావము సాధ్యముగా చెప్పబడినది. పరబ్రహ్మనే గ్రహించినచో, సర్వాత్మభావము స్వతఃసిద్ధమే గాని విజ్ఞానసాధ్యము కాదు గదా! యని వృత్తికారులు అభిప్రాయపడుచున్నారు. దేవతలకు, ఋషులకు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనుష్యులకు ఆత్మజ్ఞానము ఆచార్యోపదేశజన్యము. హిరణ్యగర్భబ్రహ్మకు పరమేశ్వరుని కృపవలన పుట్టుకతోనే వచ్చినది. కనుక,ఒకే వాక్యమున ఏకరూపముగు జ్ఞానము సర్వాత్మభావసాధనముగా చెప్పినట్లు కాదు.

ఇక భర్తృప్రపంచకారులు బ్రహ్మశబ్దముచేత బ్రహ్మ కాబోవునట్టి జీవుడు, వివేక, వైరాగ్య, శమాది సాధనసంపత్తి గల బ్రాహ్మణుడు అని వివరించినారు. వీరి మతమున వైదికకర్మ, జ్ఞాన (ఉపాసన) సాధ్యమగు సర్వాత్మభావము (మోక్షము) జన్యమగుటచే అనిత్యము కావలసివచ్చును. మోక్షఫలము నిత్యమని సర్వసమ్మతము. అవిద్యానివృత్తి ద్వారా సర్వాత్మభావము (అనగా అవిద్యాకృతమగు అసర్వత్వము నివృత్తమగుట) ఫలము అని వాక్యార్థమును వర్ణించినచో, బ్రహ్మభావిపురుషుడు అని వివరింప నవసరములేదు. మనుష్యులందఱును, బ్రహ్మవిజ్ఞానమునకు పూర్వము గూడ వాస్తవముగా బ్రహ్మస్వరూపులే గదా! కనుక, బ్రహ్మశబ్దమునకు ముఖ్యార్థమును గ్రహించినను, దోషము లేదు. మఱియు భర్తృప్రపంచకారులు సంసారియైన జీవునకు బ్రహ్మోపాసన వలన మోక్షావస్థయందు బ్రహ్మసంపత్తి (బ్రహ్మమగుట) వర్ణింతురు. శ్రీశంకరభగవత్పాదులు మహావాక్యజన్యజ్ఞానము వలన బ్రహ్మభావాపత్తి మోక్షము అని వివరించియున్నారు. భ్రమరకీటక న్యాయమున, కీటకము భయముచే భ్రమరరూపము నొందుట సంపత్తి. అచట కీటకము భ్రమరసదృశమే గాని, జాతి సదృశము కాదు. భ్రమరత్వము ఔపచారికము. విద్యచే అవిద్యాకల్పితమగు అబ్రహ్మస్వరూపమును (సంసారిత్వమును) నివృత్తము చేసికొని, స్వరూపమగు బ్రహ్మను పొందుట బ్రహ్మభావాపత్తి. దీనియందు వాస్తవ బ్రహ్మత్వమే ప్రాప్తమగును. "ఏకమేవాద్వితీయం బ్రహ్మ" యను ఇష్టార్థము సిద్ధించును.

కాని, పరబ్రహ్మకే సాధకత్వమును కల్పించి, ఆత్మజ్ఞానముచేత సర్వాత్మభావ ఫలమును వర్ణించుట యుక్తమా ? యను ఆక్షేపము తగదు. సమస్తప్రపంచము అద్వితీయబ్రహ్మయందు కల్పితమైనపుడు, సాధకత్వకల్పనమును మీరు ఎందుకు సహింపలేరు ? పరబ్రహ్మకు సాధకత్వము గూడ శాస్త్రమే చెప్పుచున్నది. మేము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కల్పించినది కాదు. బ్రహ్మసాక్షాత్కారమునకు పూర్వము సర్వాత్మక బ్రహ్మగానే యుండి అజ్ఞానావరణముచే "నేను బ్రహ్మను కాను, పరిచ్ఛిన్నుడను, సుఖదుఃఖముల ననుభవించువాడను" అని జీవధర్మములను ఆరోపించుకొనుచున్నాడు. అజ్ఞానము - "అహ మజ్ఞః" యని అనుభవసిద్ధము. అజ్ఞానము లేనిదే జ్ఞానోపదేశము వ్యర్థము. కనుక, అర్థాపత్తిప్రమాణసిద్ధము గూడ అయియున్నది. కాని, అది వస్తువు కాదు, జ్ఞాననివర్త్యము.

దేవతలు, ఋషులు, మనుష్యులు జ్ఞానముచేత ముక్తిని పొందెదరు అని చెప్పినపుడు అసంగ సచ్చిదానంద పరిపూర్ణ బ్రహ్మస్వరూపులుగా నున్నారు అను భావమే కాని, నేను మనుష్యుడను, ఋషిని, దేవుడను అను ఉపాధిప్రయుక్త వ్యవహారమును వాస్తవముగా తలంపరు.

"తదుహ ఏతత్ పశ్యన్ ఋషిః వామదేవః ప్రతిపేదే అహం మనుః అభవన్ సూర్యశ్చ" వామదేవఋషి బ్రహ్మను దర్శించుచు "నేను మనువును, సూర్యుడను అయితిని" అని సర్వాత్మభావానుభవము పొందెను. బ్రహ్మదర్శనకాలము నకు, సర్వాత్మభావప్రాప్తిఫలమునకు వ్యవధానము లేదు అని చెప్పుటవలన జీవన్ముక్తి సూచితము. దేవతలు గూడ బ్రహ్మవిద్యాఫలము రాకుండునట్లు చేయుటకు సమర్థులు కారు. "అథ యః అన్యాం దేవతా ముపాస్తే అన్యోఽసౌ అన్యోఽహ మస్మీతి న స వేద యథా పశుః ఏవం స దేవానామ్" ఎవడు అద్వయ బ్రహ్మాత్మతత్త్వమును తెలిసికొనక, తాను వేఱు, దేవత వేఱు అను భేదభావముతో దేవత నుపాసించునో, అతడు తత్త్వమును తెలిసినవాడు కాడు. పశువు వలె దేవతలకు ఉపయోగపడు చున్నాడు.

"ఆత్మేత్యేవోపాసీత" అను వాక్యము విద్యాసూత్రము. ఆత్మవస్తువు ఒకటే యథార్థము అను జ్ఞానము విద్య. దాని ఫలము మోక్షము. వైరాగ్యము వలన ఆత్మ జ్ఞాన మలవడును. ఆ వైరాగ్యము కలుగువఱకు మనుజుడు అవిద్వజ్జను డయినందున, దేవ, ఋషి, పితృ ఋణములను తీర్చుటకై వైదిక కర్మలను, భిన్న దేవతోపాసన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లను చేయుచుండును. కర్మాచరణమునకు నిమిత్తములు బ్రాహ్మణాది వర్ణములు, బ్రహ్మచర్యాది ఆశ్రమములు అయి యున్నవి.

"తత్ శ్రేయోరూపం అత్యసృజత ధర్మం తదేతత్ క్షత్రస్య క్షత్రమ్" క్షత్ర వర్ణము పరిపాలించునది. ఆ క్షత్రియులు గూడ ధర్మదృష్టితో పాలింపవలయును. "ధర్మమే సత్యము. సత్యమే ధర్మము." అవిద్యావంతునకు వర్ణవిభాగ పూర్వకముగా ఆ యా ధర్మములు చెప్పబడినవి. కర్మకాండయందు ఇష్టప్రాప్తికై అనేక కర్మలు విహితములై యున్నవి. వానిని అనుష్ఠించుట వలన శాస్త్రానుసారముగా స్వర్గ, పశు, పుత్ర, ఐశ్వర్యాది ఫలములు నిశ్చయముగా కలుగును. ఆత్మలోకము, అనగా మోక్షము ప్రాప్తము కాదు. గృహస్థుడు యాగ, హోమములచే దేవతలను, వేదాధ్య యనముచేత ఋషులను సంతుష్టులను జేయును.పిండోదక దానాదుల చేతను, సంతతి చేతను పితృదేవతలను సంతృప్తి పరచుచున్నాడు. అతిథులకు నివాస మిచ్చియు, ఆహార మొసగియు మనుష్యులను సంతోషపరచుచున్నాడు. గవాది పశువులకు గడ్డి, నీరు లభింపజేసి పశు, పక్షి, పిపీలికాదులకు అన్నకణ, బలిభాండ క్షాళనాదులచే ఉపకరించుచున్నాడు.

"ఆత్మైవేదమగ్ర ఆసీత్ ఏక ఏవ" సాధారణ జనులకు కర్మలయందు ప్రవృత్తికి కారణము చెప్పబడుచున్నది. అజ్ఞానము బహిర్ముఖ ప్రవృత్తికి దూరముగా కారణమైనను, సాక్షాత్తుగా కారణము కాదు. కోరికయే ప్రవృత్తికి సాక్షాత్కారణము. కోరిక లేనిదే ఎవరును ఏ పనియు చేయరు. ఈ విషయమే ఈ అధ్యాయపరిసమాప్తి యందు ప్రదర్శింపబడు చున్నది.

"ఆత్మా ఏవ" ఇచట ఆత్మశబ్దము చేత అవిద్యావంతుడు, దేహేన్ద్రియ సంఘాతమునందు అభిమానము గల బ్రహ్మచారి యని అర్థమును గ్రహింప వలయును. "అగ్రే" వివాహమునకు పూర్వము, "ఇదం" భార్యావిత్త పుత్రాదులు లేక "ఏక ఏవ" తానొక్కడే (ఏషణాత్రయవాసనలతో) "ఆసీత్" ఉండెను. "భార్య కావలయును" అని అనుకొనెను. పిమ్మట పుత్రులు, విత్తము కావలయును, పిమ్మట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విత్తసాధ్యమగు గవాది సాధనములతో అభ్యుదయ - నిఃశ్రేయస సాధనమగు కర్మను (ధర్మమును) ఆచరింపవలయును అని తలంచెను. "ఏతావాన్ వై కామః" ఈ కోరికయే ప్రవృత్తికి కారణము. జాయాపుత్రవిత్తకర్మైషణ, సాధనైషణ అయి యున్నది. దీనికి ఫలము మనుష్యలోక, పితృలోక, దేవలోకములు. ఈ కర్మలచే పట్టుపురుగు తన దారములను తాను చుట్టుకొనునట్లుగా తనకు బంధము తానే చుట్టుకొనుచున్నాడు. కర్మమార్గమునందు దృష్టిని నిలిపి, ఆత్మలోకమును తెలిసికొనలేక పోవుచున్నాడు.

ఈ కాలమున, కామవాసనలు గల అవిద్యావంతుడగు బ్రహ్మచారి భార్యాపుత్ర విత్తాదులను కోరుకొనినట్లుగనే, ఇంతకు పూర్వము కూడ, ఇట్లే జరుగుచుండెను. ఇది లోకమర్యాద. ఈవిధముగా కోరుకొనుచు భార్యా పుత్ర విత్తాదులను సంపాదించి, పరిపూర్ణుడను అని తలంచుచున్నాడు. వీటిలో ఏ ఒకటి లోపించినను, తాను అపరిపూర్ణుడ ననియే భావించుచున్నాడు.

కొందఱకు వివాహము కాకపోవచ్చును. అపుడు పరిపూర్ణతకై సంపదుపాసన చెప్పబడుచున్నది.

మానవుని దేహేన్ద్రియసంఘాతమునందు మనస్సు, వాక్కు, ప్రాణము, చక్షుస్సు, శ్రోత్రము, శరీరము ఉన్నవి. యజ్ఞమునకు యజమానుడు, పత్ని, పుత్రుడు, గోహిరణ్యాది ధనము దేవతావిజ్ఞానము, యాగ హోమాదిక్రియ అను ఐదుఅంశములు గలవు. అతడు మనస్సును యజమానుడుగను, వాక్కును యజమానపత్నిగను, ప్రాణమును పుత్రునిగను, చక్షుశ్శ్రోత్రములను విత్తముగను, శరీరమును క్రియ (కర్మ) గను ఉపాసింపవలయును. ఈవిధముగా అధ్యాత్మయజ్ఞము పాంక్తయజ్ఞమైనది. పంక్తిశ్ఛందస్సులో పాదమునకు అక్షరములు అయిదు ఉండును. బాహ్య యజ్ఞమునకు గూడ యజమానుడు, బ్రహ్మ, హోత, అధ్వర్యుడు, ఉద్గాత, అగ్నీధ్రుడు ప్రధాన ఋత్విక్కులు, (యజమానుడుకలిసి) అయిదుగురుందురు. బాహ్య యజ్ఞమునకు కావలసిన జాయా పుత్ర విత్తాదులు లోపించినందున, పూర్ణత్వమునకై

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ ఉపాసన చేయవలయును "పంక్తి" యనగా అయిదు. యజ్ఞపశువు, పురుషుడును, పంచభూతములచే ఏర్పడినవారు. కనుక, పాంక్త సంజ్ఞ కలవారు. ఈ సమస్త చరాచరప్రపంచము పంచభూతములచే ఏర్పడినదే గనుక పాంక్తము అగుచున్నది. ఈ చరాచరాత్మక మగు ప్రపంచము సాధ్యసాధనాత్మకమగు ప్రజాపతి (సూత్రాత్మ) యొక్క శరీరము. "ఆ సూత్రాత్మను నేనే" అయియున్నాను అని ప్రత్యగాత్మయందు అనుసంధానము చేసిన ఉపాసకుడు సర్వాత్మక సూత్రాత్మభావము నొందుచున్నాడు.

పంచమ బ్రాహ్మణము

సప్తాన్న బ్రాహ్మణము

"యత్ సప్తాన్నాని మేధయా తపసా అజనయత్ పితా"

ప్రాణుల కర్మానుసారము భోక్తృ, భోజ్యరూపమగు సృష్టి జరిగినది. వర్ణాశ్రమాభిమానముతో యాగహోమాది కర్మలను భోగాభిలాషతో అనుష్ఠించువారు ఇచట "పితా" యని వ్యవహరింపబడుచున్నారు. "కామః" అను ఏకవచనముచే స్వాభావిక విషయాభిలాషలు గూడ గ్రహింపబడినవి. శాస్త్రీయ జ్ఞానకర్మలచే ఊర్ధ్వ లోకములు సంప్రాప్తము లగుచున్నవి. స్వాభావిక (అశాస్త్రీయ) జ్ఞానకర్మలచే స్థావరాన్త జన్మరూప అనిష్టఫలప్రాప్తి కలుగుచున్నది. ప్రకృతము శాస్త్రీయజ్ఞానకర్మ ఫలమును ప్రతిపాదించుచున్నారు. శాస్త్రీయజ్ఞానకర్మానుష్ఠానము చేయగా, ప్రపంచము ఫలసాధనములతో గూడినది. దోషభూయిష్ఠమై, దుఃఖమును కలిగించుచున్నది, అవిద్యాపరిధిలోనిది యని తెలియుగలము.దానివలన ఇహాముత్రార్థ ఫలభోగవిరాగము కలిగి, బ్రహ్మవిద్యను సంపాదించి, మోక్షమును పొందగలడు. స్వాభావిక (అశాస్త్రీయ) జ్ఞాన కర్మలను ఎన్ని రోజులు అనుష్ఠించినను, వైరాగ్యము కలుగ నేరదు. కనుక, అవి బ్రహ్మ విద్యకు ఉపయోగింపవు. ఈ కారణముచే శాస్త్రీయ జ్ఞానకర్మ ఫలమును శ్రుతి ప్రతిపాదించు చున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పితా - ప్రజాపతి, మేధయా - ప్రజ్ఞచేతను, తపసా - కర్మచేతను, సప్తాన్నాని - ఏడు అన్నములను, అజనయత్ - సృజించెను. సర్వప్రాణులు ప్రతిదినము భుజించు ఆహారము సాధారణము. దేవతలకు, పితరులకు, మనుష్యులకు, పశు, కీట, పక్షి పిపీలికాదులకు గూడ శరీరము నిలుచుటకై ఈ అన్నము సృజింపబడినది. ఇది సాధారణమగుటచే మఱియొక ప్రాణికి కొంతయిచ్చి తాను భుజింపవలయును. "ద్వే దేవాన్ అభాజయత్" హోమ ద్రవ్యము, బలిహరణము, హుత - ప్రహుతములు - ఈ రెండు అంగములను సృజించి, దేవతలకిచ్చెను. "పశుభ్యః ఏకం ప్రాయచ్ఛత్ తత్పయః" ప్రజాపతి పశువులకొఱకు పయస్సు (క్షీరము) అను అన్నము సృజించి యిచ్చెను. మనుష్యులు గూడ ద్విపాద పశువులే గనుక, క్షీరము ఆహారము గావచ్చును. మొదట తల్లిపాలు త్రాగుట ప్రసిద్ధము. "త్రీణి ఆత్మని అకురుత, మనో వాచం ప్రాణమితి" ప్రజాపతి తనకొఱకై మనస్సు, వాక్కు, ప్రాణము అను మూడు అన్నములను సృజించుకొనెను. ఈ మనోవాక్ప్రాణములు వైదిక కర్మానుష్ఠాన ఫలము. ప్రజాపతి ఈ సప్తాన్నములను సృజించి, భోక్తలగువారికి ఇవ్వగా, శరీరధారణమునకై ఆ అన్నములను భుజించినపుడు, భోగ్యపదార్థములు తరిగిపోవలసియుండగా, అక్షయముగా కనబడుచున్నవేమి ? అను ప్రశ్నకు "పురుషో వా౽క్షితిః" అని సమాధానము చెప్పబడినది. నేటి పురుషులు కూడ, తమ జ్ఞానకర్మలచే భోగ్యజాతసృష్టిని చేయుచున్నందున, నదీప్రవాహమువలె సృష్టి అక్షయముగను, భోగదృష్టి గలవారికి సత్యముగను, స్థిరముగను, కన్పట్టుచున్నది. ప్రజాపతి తనకొఱకు సృజించుకొనిన మనస్సు, వాక్కు, ప్రాణము అను అన్నత్రయము ముఖ్యమైనది. ప్రజాపతి వీని యందు ఆత్మాభిమానము కలిగి మనోమయుడు, వాఙ్మయుడు, ప్రాణమయుడు అగుచున్నాడు. ఈ మూడును మూడు లోకములు. వాక్కు మనుష్యలోకము, మనస్సు అంతరిక్షలోకము, ప్రాణము ద్యులోకము. ఇట్లే వాక్కు ఋగ్వేదము. మనస్సు యజుర్వేదము, ప్రాణము సామవేదము. ఆవిధముగానే వాక్ దేవతలు, మనస్సు పితరులు, ప్రాణము మనుష్యులు. ఈ వాగాదులే పితృ, మాతృ, పుత్రరూపములుగా

A1-42)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గూడ నున్నారు. మనస్సు తండ్రి, వాక్కు తల్లి, ప్రాణము పుత్రుడు. ఈ వాఙ్మనః ప్రాణము లను మూడు అన్నములను ప్రజాపతి పాంక్త కర్మచేత సృజించెను. అధ్యాత్మము, అధిభూతమునగు జగత్తు అంతయు ఈ వాఙ్మనః కాయములతో వ్యాప్త మైనది. ఈ మూడును చేరి ప్రజాపతి స్వరూపము అగుచున్నది. ఎవడు ఈ ప్రజాపతిని అధ్యాత్మ, అధిభూత రూపములతో అనంతముగా నుపాసించునో, అతడు అనంత ఫలమును పొందును.

"అథ త్రయో వావ లోకాః మనుష్యలోకః పితృలోకః దేవలోక ఇతి." పుత్ర, కర్మ అపరవిద్యాసాధనములకు ఫలము చెప్పబడుచున్నది.

పుత్రుని వలన మనుష్యలోకజయము కలుగును. శేష కర్మానుష్ఠానముచేత పుత్రుడు తండ్రికి సద్గతిని కలిగించును. మఱియు మనుష్యలోకమున ఉపచారభోగ ములు గూడ లభ్యమగును. అగ్నిహోత్రాది కర్మలచే పితృలోకము జయింపబడును. అపరవిద్య (దేవతోపాసన) చే దేవలోకము సంప్రాప్తమగును. వీనిలో విద్యను ప్రశంసింతురు. ఈ అన్నత్రయాత్మకుడగు ప్రజాపతి (హిరణ్యగర్భ) దేవత నుపాసించినవారు సర్వప్రాణులకు ఆత్మభూతులగుదురు. వారిని పాపము స్పృశిం పదు. వారు సుఖమును అనుభవింతురు.

"అథాతో వ్రతమీమాంసా" ప్రజాపతి వాగాదిప్రాణములను సృజించెను. అవి "నేను గొప్ప - నేను గొప్ప" యని స్పర్ధతో ఎల్లప్పుడు మాట్లాడెదను, చూచె దను అని ప్రతిజ్ఞ చేసినవే కాని, అవి అలసట నొందెను. శరీరములోపల సంచరించు వాయురూపమగు ముఖ్యప్రాణము వ్రతభంగము లేక, తన ఆ కృత్యమును చేయు చున్నది. ఆ ప్రాణము యొక్క అనుగ్రహముచేతనే వాగాది ఇంద్రియములు పని చేయుచున్నవి. కనుక, ముఖ్యప్రాణోపాసన చేయవలయును. అగ్ని, ఆదిత్యాది దేవతారూపములలో గూడ వాయుదేవతయే సూర్యోదయాస్తమయములకు కారణ మగుట చేత శ్రేష్ఠమైనది. ఎవరు అధ్యాత్మ అధిదైవములయందు ప్రాణవాయువు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యొక్క ఉపాసన చేయుచుందురో, వారు ఉపాసనాతారతమ్యమునుబట్టి సాయుజ్యమును గాని, సాలోక్యమును గాని పొందుదురు. ఉపాసనయొక్క ఉత్కర్షవలన సాయుజ్యము (సమానభోగైశ్వర్యము) ఉపాసనయొక్క అపకర్షవలన సాలోక్యము లభించునని గ్రహింపవలయును.

పంచమ బ్రాహ్మణం సమాప్తము

షష్ఠ బ్రాహ్మణము

నామ రూప కర్మ బ్రాహ్మణము

"త్రయం వా ఇదం నామ రూపం కర్మ" ఈ జగత్తు మన కిపుడు కనిపించునది, దీనికి పూర్వావస్థయగు అవ్యాకృతము, నామరూపకర్మత్రయాత్మకము. అనాత్మయే అయి యున్నది. ఆత్మస్వరూపము "యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ"యని బ్రహ్మస్వరూపమైనది. ఈ వ్యాకృత - అవ్యాకృత జగత్తు కంటె విలక్షణమైనది. అనాత్మనుండి చిత్తము మరలి, అంతర్ముఖమైనపుడు ఆత్మోపాసనయందు బుద్ధి ప్రవర్తించును. వైరాగ్యము ఉదయించుటకై అనాత్మయగు జగత్స్వరూపము వివరింపబడుచున్నది.

"నామ" - యజ్ఞదత్త దేవదత్త మొదలగు విశేషనామములు శబ్దసామాన్యమునందు అంతర్భవించును. "రూప" నీల పీతాది రూపములు రూప సామాన్యమునందన్తర్భవించును. సామాన్యము విశేషములకు కారణము, ఆత్మ (స్వరూప) ప్రదమై యున్నది. జగత్తు వివిధ నామరూపములతో నిండినది. "కర్మ" అనగా క్రియ. దర్శన, శ్రవణాదులు, చలనాది క్రియలు క్రియావిశేషములై యున్నవి. ఈ క్రియావిశేషములు శరీరమునందు అభివ్యక్త మగుచున్నవి. కనుక, సర్వకర్మలకు శరీరము సామాన్యముగా కారణముగా కర్మ శబ్దముచేత గ్రహింపబడినది. ఈ శరీరమునందు పని చేయుచున్న ఇంద్రియములు వాక్కు, చక్షుస్సు మొదలైనవి మనస్సు అన్నియు కలిసి కర్మశబ్దముచేత గ్రహింపబడును. ఈ శరీరాత్మ దేహేన్ద్రియ సంఘాత రూపము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక జగత్తు అంతయు ఈ నామరూప కర్మత్రయాత్మకమే. ఈ దేహేంద్రియ సంఘాతమునందు లోపల ఉండి శరీరమునకు విధారకమైనది ప్రాణము. ఇది అమృతస్వరూపము. నామరూపములు సత్యములు, కార్యాత్మకములగు బాహ్య స్థూల నామరూపములచే క్రియాత్మకమగు ఈ ప్రాణము కప్పబడినది. స్థూలశరీరము నశించినను ప్రాణము సూక్ష్మశరీరములో చేరి పరలోక గమనాదులను చేయును గాన, ప్రాణమునకు అమృతత్వము చెప్పబడినది. ఇచట ప్రాణశబ్దముచేత అపంచీకృత పంచమహాభూత సమష్టి సూత్రాత్మ స్వరూపము, నామరూపములచేత, అనగా పంచీకృత పంచమహాభూత సమష్టి విరాట్ శరీరముచేత ఆవృతమైనది. సూక్ష్మశరీర సమష్టి అభిమాని ప్రాణాత్మక హిరణ్యగర్భ తత్త్వమున స్థూలవిరాట్ శరీరముచే ఆవృతమైనది. ఇది యంతయు, అవిద్యావిషయమగు సంసారస్వభావముగా అనాత్మగా ప్రదర్శితమైనది. ఇటు పిమ్మట విద్యావిషయమగు ఆత్మ దర్శింపదగినవాడు అని తరువాతి అధ్యాయము ప్రారంభింపబడు చున్నది.

షష్ఠ బ్రాహ్మణము సమాప్తము

ప్రథమాధ్యాయార్థ సార సంగ్రహము సమాప్తము

మెట్రో ప్రింటర్స్, తెనాలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బృహదారణ్యకోపనిషత్

భావప్రకాశికాఽఽఖ్యా

ఆంధ్రానువాద సహిత శంకరభాష్య సమలంకృతా

ద్వితీయాధ్యాయము

భావప్రకాశిక:

"తర్క వ్యాకరణ వేదాన్త శాస్త్రాలంకార"

బ్రహ్మశ్రీ సూరి రామకోటి శాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

This Book is Published with the Financial Assistance of
Tirumala Tirupati Devasthanams
under their Scheme
"Aid to Publish Religious Books"

కాపీలు : 1000

స్వామ్యములు : గ్రంథకర్తవి

శుక్లనామ సంవత్సర కార్తీకము,
నవంబరు, 1989

ప్రాప్తిస్థానము :

1. శ్రీ సూరి రామకోటి శాస్త్రి
1-10-219, అశోక్‌నగర్
హైదరాబాదు - 500 020

2. శ్రీ పి. నారాయణ రావు
6-3-596/52/1, వెంకటరమణ నగర్
హైదరాబాదు - 500 004

విజయశ్రీ ప్రింటర్స్, గాంధీనగర్ - నెహ్రూరోడ్, తెనాలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్వితీయాధ్యాయము

విషయానుక్రమణిక

ప్రథమ బ్రాహ్మణము

		పేజి
1.	అవతారిక	4
2.	గార్గ్య అజాతశత్రు సంవాదము	6
3.	ఆదిత్యుడే బ్రహ్మయని గార్గ్య ప్రతిపాదనము-అజాతశత్రు ప్రత్యాఖ్యానము	9
4.	చంద్రమండలాంతర్గత బ్రహ్మప్రతిపాదనము	10
5.	ఆకాశ బ్రహ్మోపదేశము - ప్రత్యుత్తరము	10
6.	వాయువే బ్రహ్మయని ఉపదేశము - అజాతశత్రు సమాధానము	13
7.	అగ్ని, జలముల యందు బ్రహ్మభావన - సమాధానము	14
8.	ఆదర్శ బ్రహ్మ ప్రతిపాదనము-సమాధానము	14
9.	అనురణన ధ్వనిని, దిగధిష్ఠాన దేవతను బ్రహ్మగా నుపాసించుట-సమాధానము	15
10.	ఛాయామయ పురుషుడు బ్రహ్మయని ప్రతిపాదించుట-సమాధానము	15
11.	ఆత్మయందు బ్రహ్మోపాసనము-సమాధానము	22
12.	గార్గ్యుడు అజాతశత్రువును ముఖ్య బ్రహ్మను ఉపదేశింపుడని వేడుకొనుట	22
13.	అజాతశత్రువు ముఖ్య బ్రహ్మోపదేశము చేయుట	23
14.	ప్రాణము బ్రహ్మ కాదని ప్రతిపాదించుట	24
15.	ఆదిత్యాది బ్రహ్మలకంటె విలక్షణమైన బ్రహ్మాస్తిత్వ ప్రదర్శనము	27
16.	విజ్ఞానమయాత్మస్థానము-"స్వపితి" శబ్ద నిర్వచనము	33
17.	స్వప్నవృత్తి స్వరూపము	38
18.	సుషుప్తి స్వరూపము	40
19.	జగదుత్పత్తి-ఊర్ణనాభి, అగ్నివిస్ఫులింగ దృష్టాంతము	58
20.	కారణాత్మ స్వరూప విచారము	61
21.	జీవాత్మయే సృష్టికర్తయని పూర్వపక్షి చేసిన నిరీశ్వరవాదనిరూపణము	62
22.	సిద్ధాంతి చేసిన సేశ్వర వాదోపన్యాసము	64
23.	వ్యాధకుల సంవర్ధిత రాజకుమార దృష్టాంతము - బ్రహ్మాత్మభావ ప్రదర్శనము	71
24.	ద్వైతమతోపన్యాసము-ఖండనము	74

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

25. తార్కిక మతోపన్యాసము-తద్దూషణము 80
26. విచారోపసంహారము 82

ద్వితీయ బ్రాహ్మణము

27. శిశు సంజ్ఞ గల మధ్యమ ప్రాణవర్ణనము 86
28. మధ్యమ ప్రాణరూప శిశువు యొక్క నేత్రాగ్గంతములైన సప్తాక్షితులు 88
29. శ్రోత్రాది ప్రాణసహితముగా శిరస్సునందు చమస దృష్టి 91
30. శ్రోత్రాదుల యందు సప్తర్షి దృష్టి 91

తృతీయ బ్రాహ్మణము

31. బ్రహ్మ యొక్క మూర్తామూర్త విభాగ పూర్వకముగ
మూర్తరూప వివరణము 97
32. విశేషణ సహితముగా అమూర్తరూపము-తద్రసవర్ణనము 98
33. అధ్యాత్మ మూర్తామూర్త విభాగపూర్వక మూర్తవర్ణనము 99
34. భర్తృప్రపంచ మతోపన్యాసము-తన్నిరసనము 106

చతుర్థ బ్రాహ్మణము

35. యాజ్ఞవల్క్య మైత్రేయీ సంవాదము 115
36. సంన్యాసమునకు బ్రహ్మవిద్యాంగత్వము 116
37. మతాంతర నిరాసము 126
38. సర్వము ఆత్మాభిన్నము 126
39. పరమాత్మ నిఃశ్వసితము అయిన ఋగ్వేదాదులు పరమాత్మాభిన్నములు 134
49. పరమార్థము వ్యవహారాతీతము 145

పంచమ బ్రాహ్మణము

41. మధుబ్రాహ్మణము 152
42. పృథివ్యాదులయందు మధు దృష్టి 154
43. బ్రహ్మవిద్యా స్తుతిలింగ ప్రతిపాదనము 167

షష్ఠ బ్రాహ్మణము

44. మధువిద్యాసంప్రదాయప్రవర్తక ఆచార్యపరంపర 178
45. ద్వితీయాధ్యాయార్థ సారసంగ్రహము 181

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి దేవతాభ్యో నమః

శ్రీ గురుభ్యో నమః

బృహదారణ్యకోపనిషత్

భావప్రకాశికాఽఽఖ్యా

ఆంధ్రానువాద సహిత శంకరభాష్య సమలంకృతా

ద్వితీయాధ్యాయః

శంకర భాష్యమ్

అవతారికా

ఆత్మేత్యేవోపాసీత-తదన్వేషణే చ సర్వ మన్విష్టం స్యాత్. తదేవ చాత్మ తత్త్వం సర్వస్మా త్ప్రియస్త్వా దన్వేష్టవ్యం "ఆత్మాన మేవావైదహం బ్రహ్మాస్మి" త్యాత్మతత్త్వ మేకం విద్యావిషయమ్. యస్తు భేదదృష్టివిషయః-సః "అన్యోఽసా వన్యోఽహమస్మీతి న స వేదే"త్యవిద్యావిషయః.

"ఏకధైవానుద్రష్టవ్యం" "మృత్యోః స మృత్యు మాప్నోతి య ఇహ నానేవ పశ్యతీ"త్యేవమాదిభిః ప్రవిభక్తౌ విద్యావిద్యావిషయౌ సర్వోపనిషత్సు. తత్ర చ యోఽవిద్యావిషయః-స సర్వ ఏవ సాధ్యసాధనాది భేదవిశేషవినియోగేన వ్యాఖ్యాత ఆతృతీయాధ్యాయ పరిసమాప్తేః. స చ వ్యాఖ్యాతోఽవిద్యావిషయః సర్వ ఏవ ద్విప్రకారః - అన్తఃప్రాణ ఉపష్టమ్భకో గృహస్యేవ స్తమ్భాదిలక్షణః ప్రకాశకోఽ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మృతః బాహ్యశ్చ కార్యలక్షణోఽప్రకాశక ఉపజనాపాయధర్మక స్తృణ కుశ మృత్తికా సమో గృహాస్యేవ సత్యశబ్దవాచ్యో మర్త్యః. తేనామృతశబ్దవాచ్యః ప్రాణ శ్ఛన్న ఇతి చోపసంహృతః.

స ఏవ చ ప్రాణో బాహ్యాధారభేదే ష్వనేకధా విస్తృతః. ప్రాణ ఏకో దేవ ఇత్యుచ్యతే తస్యైవ బాహ్యః పిణ్డ ఏక స్సాధారణో విరాడ్వైశ్వానర ఆత్మా పురుష విధః ప్రజాపతిః కో హిరణ్యగర్భ ఇత్యాదిభిః పిణ్డప్రధానైః శబ్దై రాఖ్యాయతే సూర్యాది ప్రవిభక్తకరణః. ఏకం చానేకం బ్రహ్మైతావదేవ - నాతఃపర మస్తి. ప్రత్యేకం చ శరీరభేదేషు పరిసమాప్తం చేతనావత్కర్తృ భోక్తృ చేతి. అవిద్యా విషయ మేవాత్మత్వేనోపగతో గార్గ్యో బ్రాహ్మణో వక్తోపస్థాప్యతే. తద్విపరీతాత్మ దృగజాతశత్రుః శ్రోతా.

ఏవం హి యతః పూర్వపక్ష సిద్ధాన్తాఖ్యాయికారూపేణ సమర్ప్యమాణోఽర్థః శ్రోతు శ్చిత్తస్య వశమేతి - విపర్యయే హి తర్కశాస్త్రవ త్కేవలార్థానుగమవాక్యై స్సమర్ప్యమాణో దుర్జ్ఞేయ స్స్యాత్ - అత్యన్త సూక్ష్మత్వా ద్వస్తునః. తథా చ కాఠకే "శ్రవణాయాఽపి బహుభిర్యో న లభ్య" ఇత్యాది వాక్యైః సుసంస్కృత దేవబుద్ధి గమ్యత్వం, సామాన్యమాత్ర బుద్ధ్యగమ్యత్వం చ సప్రపఞ్చం దర్శితమ్. "ఆచార్య వాన్ పురుషో వేద" "ఆచార్యాద్ధైవ విద్యేతి" చ ఛాన్దోగ్యే. "ఉపదేక్ష్యన్తి తే జ్ఞానం జ్ఞానిన స్తత్త్వదర్శిన" ఇతి చ గీతాసు. ఇహాపి చ శాకల్య యాజ్ఞవల్క్య సంవాదేనాతిగహ్వరత్వం మహతా సంరమ్భేణ బ్రహ్మణో వక్ష్యతి. తస్మా చ్ఛిష్ట ఏవాఖ్యాయికారూపేణ పూర్వపక్షసిద్ధాన్తరూప మాపాద్య ఏవం వస్తుసమర్పణార్థ మస్యారమ్భః.

ఆచారవిధ్యుపదేశార్థశ్చ-ఏవ మాచారవతో ర్వక్తృ శ్రోత్రో రాఖ్యాయికాను గతోఽర్థోఽవగమ్యతే. కేవల తర్కబుద్ధి నిషేధార్థా చాఖ్యాయికా-"నైషా తర్కేణ మతి రాపనేయా," "న తర్కశాస్త్ర దగ్ధాయేతి" శ్రుతి స్మృతిభ్యామ్. శ్రద్ధా చ బ్రహ్మ విజ్ఞానే పరమం సాధన మిత్యాఖ్యాయికార్థః-తథాహి గార్గ్యాజాతశత్ర్వో రతీవ శ్రద్ధా లుతా దృశ్యతే ఆఖ్యాయికాయామ్. "శ్రద్ధావాన్ లభతే జ్ఞాన" మితి చ స్మృతిః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అథ ప్రథమం బ్రాహ్మణమ్

హరిః ఓమ్. దృప్త బాలాకి ర్హానూచానో గార్గ్య ఆస సహోవా
చాజాతశత్రుం కాశ్యం బ్రహ్మ తే బ్రవాణీతి సహోవాచా
జాతశత్రుః సహస్ర మేతస్యాం వాచి దద్మో జనకో జనక ఇతి
వై జనా ధావ న్తీతి. ౧

శం. భా. తత్ర పూర్వపక్ష వాద్యవిద్యావిషయ బ్రహ్మవిద్దృప్తబాలాకిః-దృప్తః-గర్వితః. అసమ్యగ్బ్రహ్మవిజ్ఞత్వాదేవ. బలాకాయా అపత్యం బాలాకిః. దృప్తశ్చాసౌ బాలాకి శ్చ దృప్త బాలాకిః. హ శబ్ద ఐతిహ్యార్థ ఆఖ్యాయికాయామ్. అనూచానః - అనువచనసమర్థః. వక్తా వాగ్మీ. గార్గ్యో గోత్రతః. ఆస-బభూవ క్వచిత్కాలవిశేషే. సః హ ఉవాచాజాతశత్రునామానం కాశ్యం-కాశిరాజమభిగమ్య బ్రహ్మ తే బ్రవాణీతి-తే-తుభ్యంబ్రహ్మ బ్రవాణి-కథయాని. సః-ఏవముక్తోఽజాతశత్రు రువాచ-సహస్రం గవాం సః దద్మః తస్యాం వాచి-యో మాం ప్రత్యవోచో బ్రహ్మతే బ్రవాణీతి.తావన్మాత్ర మేవ గోసహస్రప్రదానే నిమిత్త మిత్యభిప్రాయః. సాక్షాద్బ్రహ్మకథనమేవ నిమిత్తం కస్మా న్నాపేక్షతే సహస్రదానే-బ్రహ్మ తే బ్రవాణీతి ఇయమేవ తు వాఙ్నిమిత్త మపేక్షత ఇతి. ఉచ్యతే-యతః శ్రుతిరేవ రాజ్ఞోఽభిప్రాయ మాహ-జనకో దాతా జనకః శ్రోతేతి వై తస్మిన్వాక్యద్వయే, పదద్వయ మభ్యస్యతే జనకో జనక ఇతి. వై శబ్దః ప్రసిద్ధావద్యోతనార్థః. జనకో దిత్సుర్జనకః శుశ్రూషరితి బ్రహ్మ శుశ్రూషవో వివక్షవః ప్రతిజిఘృక్షవశ్చ జనా ధావన్తీతి-అభిగచ్ఛన్తి. తస్మా త్తత్సర్వం మయ్యపి సమ్భావితవానసీతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఓమ్

శ్రీ రమా సహిత సత్యనారాయణ దేవతాభ్యో నమః

శ్రీ గురుభ్యో నమః

బృహదారణ్యకోపనిషత్

భావప్రకాశికాఽఽఖ్య

ఆంధ్రానువాద సహిత శంకరభాష్య సమలంకృతా

ద్వితీయాధ్యాయః

భావప్రకాశిక

అవతారిక :

"ఆత్మేత్యేవోపాసీత" - ఆత్మను గురించి తెలిసికొనవలెను.

ఇది విద్యా సూత్రము. ఆత్మను అన్వేషించి తెలిసికొన్నచో సర్వము వెదకి తెలిసికొనినట్లగును. ఆత్మతత్త్వమే పరమ ప్రేమాస్పదము. కావున, పరమానందలాభము కొఱకు ఆత్మవిచారణ చేయదగును. "ఆత్మాన మేవావైత్", "అహం బ్రహ్మాస్మీతి" మొదలగు గ్రంథముచే విద్యావిషయమగు ఆత్మతత్త్వము సర్వాత్మభావఫలము గలదని ప్రదర్శింపబడినది. "అన్యోఽసౌ అన్యోఽహ మస్మి ఇతి, న స వేద" అని భేదదృష్టి విషయము చూపబడినది. భేదదృష్టికి కారణము అవిద్య అయి యున్నది. "ఏకధైవానుద్రష్టవ్యమ్" ఏకరూపముగానే ఆత్మతత్త్వమును దర్శింపవలెను. "మృత్యోః స మృత్యు మాప్నోతి య ఇహ నానేవ పశ్యతి" 'ఎవడు ఆభాసరూపమగు నానాత్వమును (భేదమును) దర్శించునో, అతడు మరణమునుండి మరణము పొందును. అనగా జనన మరణ పరంపరాదుఃఖమును అనుభవించును' మొదలగు శ్రుతులచే నిఖిల ఉపనిషత్తులందును విద్యావిషయము,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవిద్యావిషయము విభాగపూర్వకముగా చూపబడినవి. ఆ రెంటిలో అవిద్యావిషయము సాధ్య సాధనాది భేదముతో తృతీయాధ్యాయము చివరివఱకు వివరింపబడినది. ఆ అవిద్యావిషయము అంతయు రెండు విధములుగా నున్నది. గృహమునకు స్తంభాదుల వలె లోపల ఉండునట్టి ప్రాణము ప్రకాశకము, అమృతస్వభావము కలది. సూక్ష్మశరీర సమష్టిరూపము, కారణస్వరూపము మొదటిది. ఇక (రెండవది) కార్యస్వభావము కలది. ప్రకాశరహితము, ఉత్పత్తి నాశములు కలది; గృహమునకు తృణ (గడ్డి) కాశ (రెల్లు) మృత్తికారూపముతో పోలిక గలది; బాహ్యమైనది. స్థూలశరీరరూపమై సత్య మని వ్యవహరింపబడునట్టిది. నశించు స్వభావము కలిగిన యీ స్థూలశరీరము చేత అమృతశబ్దముతో వ్యవహరింపబడు ప్రాణము ఆవృతమైనది. "తదేత దమృతం సత్యేన చ్ఛన్నం" అని పూర్వాధ్యాయాంతమున ఉపసంహారము చేయబడినది. ఆ ప్రాణమే పశు పక్షి మనుష్యాది దేహములందు, సూర్యచంద్రాదులందు అనేకరూపముగా విస్తృతమైనది. "ప్రాణ ఏకో దేవః". పదునాలుగు లోకములందు వ్యాపించిన యీ ప్రాణమే 'ఏకో దేవః' అని కీర్తింపబడినది. ఆ ప్రాణము యొక్క బాహ్యశరీరము పంచీకృత పంచమహాభూత సమష్టిరూపము. విరాట్, వైశ్వానరః, ఆత్మా, పురుషవిధః, ప్రజాపతిః, కః(బ్రహ్మ), హిరణ్యగర్భః మొదలగు ఉపాధిశరీర ప్రధాన నామములచే 'అగ్నిర్మూర్ధా చక్షుషీ చంద్రసూర్యౌ' అగ్నిదేవుడు శిరస్సు, చంద్రసూర్యులు కన్నులు అను నానారూపములతో ఇంద్రియాధిష్ఠాన దేవతారూపముగా అనేకావయవములతో కీర్తింపబడినది. ఏకము, అనేకము అగు బ్రహ్మతత్త్వము ఈ ప్రాణమే అయియున్నది. ప్రాణరూపమగు ఈ బ్రహ్మతత్త్వము కంటె మఱియొకటి ఉత్కృష్టమైనది లేదు. ఈ ప్రాణతత్త్వము ప్రతి శరీరమునందును తన పూర్తిరూపముతో నుండును.

ఇది చైతన్యము కలది. కర్తయు, భోక్తయు నయి యున్నది. కర్మోపాసనా ఫలము లన్నియు ఈ ప్రాణతత్త్వమునందే లభించును. విరాట్ శరీరుడగు ఈ హిరణ్యగర్భుడే పరతత్త్వము అని, అవిద్యావిషయమునే ఆత్మనుగా పొరబడిన గార్గ్యుడను బ్రాహ్మణుడు వక్తగా ప్రవేశపెట్టబడుచున్నాడు. అనాత్మ విపరీతమగు ఆత్మతత్త్వమును తెలిసిన అజాతశత్రువు శ్రోత. ఈ విధముగా పూర్వపక్ష సిద్ధాంతములను ఆఖ్యాయికారూపమున శ్రుతి సమర్పించుచున్నది. కథాసంవాదరూపమున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బోధింపబడు విషయము శ్రోత మనస్సునందు హత్తుకొనును. అట్లుగాక తర్కశాస్త్రము నందువలె ప్రతిపాద్యార్థమును బోధించు వాక్యములచేతనే తత్త్వమును బోధించుటకు పూనుకొన్నచో, అది దుర్గ్రాహ్య మగును. ఆత్మతత్త్వము అత్యంత సూక్ష్మమైనది. ఈ విషయము కఠోపనిషత్తునందు "శ్రవణాయాపి బహుభిర్యో న లభ్యః" మొదలగు వాక్యములచే చక్కని సంస్కారము గల సాత్త్విక బుద్ధిచేతనే గ్రహింప దగినది అనియు, రాజస, తామసబుద్ధులకు గోచరము కాదనియు విస్తరించి చెప్ప బడినది. "ఆచార్యవాన్ పురుషో వేద" "ఆచార్యాద్ధ్యేవ విద్యా" మొదలగు ఛాందోగ్య శ్రుతి, "ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానినః తత్త్వదర్శినః" అను గీతాస్మృతియు గురుముఖ ముగా విద్య నేర్వవలెనుఅని చెప్పినవి. ఈ బృహదారణ్యకోపనిషత్తునందుగూడ శాకల్య యాజ్ఞవల్క్యసంవాదమున బ్రహతత్త్వము మిక్కిలి గహనమైనదని చెప్పబడును. కనుక, ఆఖ్యాయికారూపమున పూర్వపక్షసిద్ధాంతములతో ప్రతిపాద్యమగు ఆత్మ తత్త్వమును సమర్పించుటకు ఈ అధ్యాయము ప్రారంభ మగుచున్నది. ఆచారవిధిని గ్రహించుటకు గూడ ఈ ఆఖ్యాయిక తోడ్పడును. బ్రాహ్మణుని వద్ద క్షత్రియుడు నేర్చుకొనునపుడు, ఉపసదనవిధిని పాటించవలయు ననియు, ఆపత్కాలమున క్షత్రియుని వద్ద బ్రాహ్మణుడు విద్యను నేర్చుకొనునపుడు శ్రద్ధమాత్రము చాలును అనియు బోధింపబడినది. ఇదిగాక, ఆత్మతత్త్వము కేవల తర్కగమ్యము కాదు అని గూడ తెలియుచున్నది. బ్రహ్మవిజ్ఞానమును సంపాదించుటకు శ్రద్ధ పరమ సాధనమని ఆఖ్యాయిక యొక్క అర్థము. ఇచ్చట గార్గ్యుడు, అజాతశత్రువు శిష్యా చార్యు లిరువురు శ్రద్ధాళువులు. 'శ్రద్ధావాన్ లభతే జ్ఞానం' అని భగవద్గీత కూడ బ్రహ్మవిద్య నభ్యసించుటకు శ్రద్ధ ముఖ్యసాధన మని బోధించుచున్నది.

గార్గ్య-అజాతశత్రు సంవాదము :

'దృప్తబాలాకిః హ అనూచానః గార్గ్య ఆస జనకో జనక ఇతి నై జనాః ధావంతీతి' -

పూర్వము గర్గవంశుడు, బలాకాపుత్రుడు బ్రహ్మవేత్తనను అభిమానము కలవాడు, వేదాధ్యయన సంపన్నుడు, వక్తయు నగు నొక బ్రాహ్మణుడు ఉండెను. ఆ బ్రాహ్మణుడు ఒకానొక సమయమున కాశీరాజగు అజాతశత్రువు వద్దకు వెళ్ళి నీకు నేను బ్రహ్మను గురించి చెప్పుదునని పలికెను. అప్పుడు ఆ అజాతశత్రువు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇట్లనెను. లోకములో జనులు జనకుడు జనకుడు, అని పరుగిడుచున్నారు. నీవు నావద్దకు వచ్చి యీ మాట అనినంతనే గోసహస్రమును దానము చేయుచున్నాను. నన్ను దాతగాను, విద్యాశుశ్రూషువుగాను గౌరవించితివి. ౧

బ్రా. సహోవాచ గార్గ్యో య ఏసావాదిత్యేన పురుష ఏత
మేవాహం బ్రహ్మోపాస ఇతి సహోవాచాజాతశత్రు ర్మా
మైతస్మిన్ సంవదిష్ఠా అతిష్ఠాః సర్వేషాం భూతానాం మూర్ధా
రాజేతి వా అహ మేత ముపాస ఇతి స య ఏతమేవ ముపాస్తే
ఽతిష్ఠాః సర్వేషాం భూతానాం మూర్ధా రాజా భవతి. ౨

సహోవాచ గార్గ్యో య ఏవాసౌ చన్ద్రే పురుష ఏత
మేవాహం బ్రహ్మోపాస ఇతి సహోవాచాజాత శత్రు ర్మా
మైతస్మిన్ సంవదిష్ఠా బృహన్పాండరవాసాః సోమో రాజేతివా
అహ మేత ముపాస ఇతి స య ఏత మేవ ముపాస్తేఽహరహ
ర్హ సుతః ప్రసుతో భవతి నాస్యాన్నం క్షీయతే. 3

సహోవాచ గార్గ్యో య ఏవాసౌ విద్యుతి పురుష ఏత
మేవాహం బ్రహ్మోపాస ఇతి సహోవాచాజాతశత్రు ర్మా
మైతస్మిన్ సంవదిష్ఠా స్తేజస్వీతి వా అహమేత ముపాస ఇతి
స య ఏత మేవ ముపాస్తే తేజస్వీ హ భవతి తేజస్వినీ హాస్య
ప్రజా భవతి. ౪

సహోవాచ గార్గ్యో య ఏవాయ మాకాశే పురుష ఏత
మేవాహం బ్రహ్మోపాస ఇతి సహోవాచాజాతశత్రు ర్మా
మైతస్మిన్ సంవదిష్ఠాః పూర్ణ మప్రవ ర్తీతి వా అహమేత
ముపాస ఇతి స య ఏతమేవ ముపాస్తే పూర్యతే హ
ప్రజయా పశుభి ర్నాస్యాస్మాల్లోకాత్ప్రజోద్వ ర్తతే. ౫

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం. భా. ఏవం రాజానం శుశ్రూషు మభిముఖీభూతం సః హ ఉవాచ గార్గ్యః య ఏవాసావాదిత్యే చక్షుషి చైకోఽభిమానీ, చక్షుర్ద్వారేణ హ హృది ప్రవిష్టోఽహం భోక్తా కర్తా చేత్యవస్థితః, ఏతమేవాహం బ్రహ్మ పశ్యా మ్యస్మిన్ కార్యకరణ సఙ్ఘాతే-ఉపాసే. తస్మాత్తమహం పురుషం బ్రహ్మ తుభ్యం బ్రవీ మ్యుపాస్వేతి. సః-ఏవ ముక్తః ప్రత్యువాచాజాతశత్రుః-మా మా. మామేతి హస్తేన వినివారయన్, ఏతస్మిన్-బ్రహ్మణి విజ్ఞేయే మా సంవదిష్ఠాః. మామేత్యాబాధనార్థం ద్విర్వచనమ్. ఏవం సమానే విజ్ఞానవిషయ ఏవావయో రస్మా నజ్ఞానవత ఇవ దర్శయతా బాధితాః స్యావః-అతో మా సంవదిష్ఠాః-మా సంవాదం కార్షీ రస్మిన్ బ్రహ్మణి. అన్యచ్చేజ్జానాసి-తద్బ్రహ్మ వక్తు మర్హసి-న తు యన్మయా జ్ఞాయత ఏవ అథచే న్మన్యసే-జానీషే త్వం బ్రహ్మమాత్రం-నతు తద్విశేషణోపాసనఫలానీతి-తన్న మన్తవ్యం - యతః సర్వమేత దహం జానే-యద్బ్రవీషి. కథం. అతిష్ఠాః-అతీత్య సర్వాణి భూతాని తిష్ఠతీత్యతిష్ఠాః. సర్వేషాం చ భూతానాం మూర్ధా-శిరః. రాజేతి వై-రాజా దీప్తిగుణోపేతత్వాత్. ఏతై ర్విశేషణై ర్విశిష్ట మేతద్బ్రహ్మాస్మిన్ కార్యకరణసఙ్ఘాతే కర్తృభోక్తృ చేత్యహ మేతముపాస ఇతి. ఫల మప్యేవంవిశిష్టోపాసకస్య-స య ఏత మేవ ముపాస్తే-అతిష్ఠాః సర్వేషాం భూతానాం మూర్ధా రాజా భవతి. యథా గుణోపాసనమేవ హి చ ఫలమ్, "తం యథాయథోపాసతే తదేవ భవ"తీతి శ్రుతేః. ౨

సంవాదేనాదిత్యబ్రహ్మణి ప్రత్యాఖ్యాతేఽజాతశత్రుణా చన్ద్రమసి బ్రహ్మాన్తరం ప్రతిపేదే గార్గ్యః-య ఏవాసౌ చన్ద్రే మనసిచైకః పురుషో భోక్తా కర్తా చేతి పూర్వవద్విశేషణమ్. బృహన్-మహాన్. పాణ్డరం-శుక్లం వాసో యస్య సోఽయం పాణ్డరవాసాః-అప్శరీరత్వా త్ప్రాణస్య. యస్మాచ్చన్నభూతోఽభిషూయతే లతాత్మకో యజ్ఞే-త మేకీకృత్యైత మేవాహం బ్రహ్మోపాసే. యథోక్తగుణం య ఉపాస్తే-తస్యాహరహస్సోమోఽభిషుతో యజ్ఞే, ప్రసుతశ్చ వికారేష, అన్నంచాస్య న క్షీయతేఽన్నాత్మకోపాసకస్య. ౩

తథా విద్యుతి త్వచి హృదయేచైకా దేవతా. తేజస్వీతి విశేషణం స్యాః. తత్ఫలం-తేజస్వీ హ భవతి, తేజస్వినీహాస్య ప్రజా భవతి, విద్యుతాం బహుత్వస్యాఙ్గీకరణా దాత్మని ప్రజాయాం చ ఫలబాహుళ్యమ్. ౪

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం. భా. తథా ఆకాశే హృద్యాకాశే చైకా. పూర్ణ మప్రవర్తిచేతి విశేషణ ద్వయం పూర్ణత్వవిశేషణఫల మిదమ్. పూర్యతే హ ప్రజయా పశుభిః. అప్రవర్తి విశేషణఫలమ్. నాస్యాస్మాల్లోకా త్ప్రజోద్వర్తత ఇతి-ప్రజా-సన్తానావిచ్ఛిత్తిః. ౩

ఆదిత్యుడే బ్రహ్మ యని గార్గ్య ప్రతిపాదనము-అజాతశత్రు ప్రత్యాఖ్యానము :

'సహోవాచ గార్గ్యః య ఏవ అసౌ ఆదిత్యే పురుషః .... భూతానాం మూర్ధా రాజా భవతి'—.

భా. ప్ర. అపుడు తననుండి రాజగు అజాతశత్రువు బ్రహ్మవిద్యను గ్రహించుటకు అభిముఖుడుగా నుండుట చూచి ఆ గార్గ్యుడు పలికెను. సూర్యమండలమునందును, చక్షుస్సునందును అభిమానము గల ఏ ఆదిత్యదేవత గలదో, ఆ దేవతయే బ్రహ్మ. ఆ ఆదిత్యబ్రహ్మయే చక్షుస్సు ద్వారా హృదయమునందు ప్రవేశించి కర్తగాను, భోక్తగాను ప్రత్యగాత్మరూపమున నుండును. ఈ దేహేంద్రియసంఘాతమున ఆ ఆదిత్యబ్రహ్మనే ప్రత్యగాత్మాభేదముతో (ఆదిత్యో బ్రహ్మాహ మస్మి) అని ఉపాసించుచున్నాను. కనుక నీవు కూడ ఆ ఆదిత్యబ్రహ్మను ప్రత్యగభేదముతో ఉపాసన చేయుము అని చెప్పెను. అపుడు అజాతశత్రువు 'వలదు వలదు' అని వారించి, ఈ ఆదిత్యబ్రహ్మను గురించి నాకు ఇంతకు పూర్వమే తెలియును. ఈ బ్రహ్మ విజ్ఞానము మన యిరువురికి సమానమై యున్నది. మాకు తెలియని విషయమును నీవు చెప్పుటలేదు. వక్త అయినవాడు శ్రోతకు తెలియని విషయమును బోధించవలయును. మరియొక బ్రహ్మ తెలిసియున్నచో, ఆ బ్రహ్మను గురించి ఉపదేశింపుము. నీవు చెప్పిన యీ ఆదిత్యబ్రహ్మ సర్వప్రాణులకంటె ఉత్కృష్టమై సర్వభూతములకు శిరస్సుగాను, రాజుగాను ఉన్నది. ఎవడు ఈ అతిష్ఠాత్వ, శిరస్త్వ, రాజత్వగుణములతో ఆదిత్యుని బ్రహ్మగా ఉపాసించునో, అతడు సర్వభూతములను అతిశయించి శిరస్సుగాను, రాజుగాను గౌరవింపబడుచున్నాడు అని పలికెను. ఏ గుణములతో దేవతను ఉపాసించునో, ఉపాసకుడు ఆ గుణములు కలవాడగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చంద్రమండలాంతర్గత బ్రహ్మ ప్రతిపాదనము - అజాతశత్రు సమాధానము :

'సహోవాచ గార్గ్యః య ఏవ అసౌ చంద్రే పురుషే .... నాస్యాన్నం క్షీయతే'—

అజాతశత్రుపు, సంవాదమున ఆదిత్యబ్రహ్మను నిరాకరించిన తరువాత గార్గ్యుడు చంద్రమండలమునందును, మనస్సునందును అభిమాని యగు దేవత కర్తగాను, భోక్తగాను ప్రత్యగాత్మరూపమున నున్నాడు (చంద్రః బ్రహ్మ అహమస్మి) అని చంద్రబ్రహ్మను ప్రత్యగభేదముతో ఉపాసన చేయుమని ఉపదేశించెను. అపుడు ఈ బ్రహ్మ కూడ నాకు తెలియును. ఈ బ్రహ్మ మహత్వము కలవాడు, తెల్లని వస్త్రము కలవాడు, సోమలతారూపముగా గూడ ఉన్నవాడు. ఈ ధర్మములతో నేను ఈ చంద్రబ్రహ్మను ఉపాసనము చేయుచున్నాను. ఈ దేవతానుగ్రహము వలన ఉపాసకుడు ప్రకృతి వికృతి యాగములను చక్కగా అనుష్ఠించును. అక్షయమగు అన్నము పొందును అని యజాతశత్రుపు పలికెను. ౩

విద్యుదభిమాని దేవత బ్రహ్మ, అని ప్రతిపాదనము-సమాధానము :

'సహోవాచ గార్గ్యః య ఏవ అసౌ విద్యుతి పురుషః .... తేజస్వీహ అస్య ప్రజా భవతి'—

అపుడు గార్గ్యుడు విద్యుత్తునందును, త్వక్కునందును, హృదయమునందును ఏ దేవత కలదో, ఆ దేవతను నేను బ్రహ్మగా ఉపాసించుచున్నాను అనెను. ఆ మాట విని, అజాతశత్రుపు ఈ బ్రహ్మను గూడ నేను తేజస్విత్వధర్మముతో ఉపాసించుచున్నాను. ఎవరు ఈ విద్యుద్బ్రహ్మను ఉపాసింతురో, వారి సంతతి తేజస్సుతో నొప్పును. విద్యుత్తులు బహురూపములు గాన, బహుసంతానవంతుడు కూడ అగును. ౪

ఆకాశబ్రహ్మోపదేశము - ప్రత్యుత్తరము :

'సహోవాచ గార్గ్యః య ఏవాఽయ మాకాశే పురుషః .... పశుభిః నాస్య అస్మాల్లోకాత్ ప్రజోద్వర్తతే'—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తరువాత గార్గ్యుడు ఆకాశహృదయాధిష్ఠానదేవతను బ్రహ్మగా ఉపాసించు చున్నాను అనెను. అపుడు అజాతశత్రుపు ఈ బ్రహ్మ పూర్ణము, అవిచ్ఛిన్నము. ఈ ధర్మములతో నేను ఆకాశబ్రహ్మను ఉపాసించుచున్నాను. ఎవరు ఈ ఆకాశ బ్రహ్మోపాసన చేయుదురో, వారికి ప్రజా పశు సమృద్ధియు, అవిచ్ఛిన్న పుత్రపౌత్ర పరంపరయు కలుగును అని అజాతశత్రుపు ప్రత్యుత్తరమిచ్చెను. ౫

బ్రా. సహోవాచ గార్గ్యో య ఏవాయం వాయౌ పురుష ఏత మేవాహం బ్రహ్మోపాస ఇతి సహోవాచాజాతశత్రు ర్మా మైతస్మిన్ సంవదిష్ఠా ఇంద్రో వైకుంఠోఽపరాజితా సేనేతి వా అహ మేత ముపాస ఇతి స య ఏత మేవ ముపాస్తే జిష్ణుర్హాప రాజిష్ణు ర్భవ త్యన్యత స్త్యజాయి. ౬

సహోవాచ గార్గ్యో య ఏవాయ మగ్నౌ పురుష ఏత మేవాహం బ్రహ్మోపాస ఇతి సహోవాచాజాతశత్రు ర్మామై తస్మిన్ సంవదిష్ఠా విషాసహిరితి వా అహ మేత ముపాస ఇతి స య ఏత మేవ ముపాస్తే విషాసహిర్హ భవతి విషాసహిర్హాస్య ప్రజా భవతి. ౭

సహోవాచ గార్గ్యో య ఏవాయ మప్సు పురుష ఏత మేవా హం బ్రహ్మోపాస ఇతి సహోవాచాజాతశత్రు ర్మామై తస్మిన్ సంవదిష్ఠాః ప్రతిరూప ఇతి వా అహ మేత ముపాస ఇతి. స య ఏత మేవ ముపాస్తే ప్రతిరూపగ్ం హైవైన ముప గచ్ఛతి నాప్రతిరూప మథో ప్రతిరూపోఽస్మాజ్జాయతే. ౮

సహోవాచ గార్గ్యో య ఏవాయ మాదర్శే పురుష ఏత మేవాహం బ్రహ్మోపాస ఇతి సహోవాచాజాతశత్రు ర్మా మైతస్మిన్ సంవదిష్ఠా రోచిష్ణురితి వా అహ మేత ముపాస ఇతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స య ఏతమేవ ముపాస్తే రోచిష్ణుర్హ భవతి రోచిష్ణు ర్హాస్య ప్రజా భవత్యథో యై స్సన్నిగచ్ఛతి సర్వాగ్ంస్తా నతి రోచతే. ౯

సహోవాచ గార్గ్యో య ఏవాయం యన్తం పశ్చా చ్ఛబ్దోఽనూదేత్యేత మేవాహం బ్రహ్మోపాస ఇతి సహోవాచాజాతశత్రు ర్మామైతస్మిన్ సంవదిష్ఠా అసురితి వా అహ మేత ముపాస ఇతి స ఏతమేవ ముపాస్తే సర్వాగ్ం హై వాస్మింల్లోక ఆయు రేతి నైనం పురాకాలా త్ప్రాణో జహాతి. ౧౦

సహోవాచ గార్గ్యో యఏవాయం దిక్షు పురుష ఏత మేవాహం బ్రహ్మోపాస ఇతి సహోవాచాజాతశత్రు ర్మామై తస్మిన్ సంవదిష్ఠా ద్వితీయోఽనపగ ఇతి వా అహమేత ముపాస ఇతి స య ఏత మేవ ముపాస్తే ద్వితీయవాన్ హా భవతి నాస్మాద్గణ శ్ఛిద్యతే. ౧౧

సహోవాచ గార్గ్యో యఏవాయం ఛాయామయః పురుష ఏతమేవాహం బ్రహ్మోపాస ఇతి సహోవాచాజాతశత్రు ర్మామైతస్మిన్ సంవదిష్ఠా మృత్యు రితి వా అహమేత ముపాస ఇతి స య ఏతమేవ ముపాస్తే సర్వాగ్ం హైవాస్మిన్ లోక ఆయు రేతి నైనం పురాకాలాన్మృత్యు రాగచ్ఛతి. ౧౨

శం. భా. తథా వాయౌ ప్రాణే హృది చైకా. విశేషణం - ఇన్ద్రః - పరమేశ్వరః వైకుణ్ఠః-అప్రసహ్యః. పరై రజితపూర్వా-అపరాజితా సేనా.మరుతాం గణత్వప్రసిద్ధేః. ఉపాసనఫల మపి-జిష్ణుర్హ-జయనశీలః. అపరాజిష్ణుః-న చ పరై ర్జితస్వభావో భవతి. అన్యత స్త్యజాయీ-అన్యతస్త్యానాం-సపత్నానాం జయనశీలో భవతి. ౬

అగ్నౌ వాచి హృది చైకా. విశేషణం-విషాసహిః-మర్షయితా పరేషామ్. అగ్నిబాహుళ్యా త్ఫలబాహుళ్యం పూర్వవత్. ౭

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అప్సు రేతసి హృది చైకా. విశేషణం-ప్రతిరూపః-అనురూపః. శ్రుతిస్మృత్య ప్రతికూల ఇత్యర్థః. ఫలం ప్రతిరూపం-శ్రుతిస్మృతిశాసనానురూప మేవ ఏన ముప గచ్ఛతి-ప్రాప్నోతి. న విపరీత మన్యచ్చ. అస్మా త్తథావిధ ఏవోపజాయతే. ౮

ఆదర్శే ప్రసాదస్వభావే చాన్యత్ర ఖడ్గాదౌ హార్దే చ సత్త్వశుద్ధి స్వాభావ్యే చైకా. విశేషణం-రోచిష్ణుః-దీప్తిస్వభావః. ఫలంచ తదేవ. రోచనాధార బాహుళ్యా త్ఫలబాహుళ్యమ్. ౯

య న్తం-గచ్ఛ న్తం య ఏవాయం శబ్దః పృష్ఠతోఽనూదేతి, అధ్యాత్మం చ జీవనహేతుః ప్రాణః-త మేకీకృత్యాహ. అసుః-ప్రాణః. జీవనహేతురితి గుణః. తస్య ఫలం-సర్వ మాయు రస్మిన్ లోకే ఏతీతి-యథోపాత్తం కర్మణాఽఽయుః కర్మఫలపరిచ్ఛిన్న కాలాత్పురా-పూర్వం రోగాదిభిః పీడ్యమాన మప్యేనం ప్రాణో న జహాతి. ౧౦

దిక్షు కర్ణయో ర్హృది చైకా-అశ్వినౌ దేవా వవియుక్తస్వభావౌ. గుణ స్తస్య ద్వితీయవ త్త్వ మనపగత్వం-అవియుక్తతాచాన్యోన్యం,-దిశా మశ్వినో శ్చైపం ధర్మి త్వాత్. తదేవ చ ఫల ముపాసకస్య గణావిచ్ఛేదో ద్వితీయవ త్త్వం చ. ౧౧

ఛాయాయాం-బాహ్యే తమస్యధ్యాత్మే చావరణాత్మకేఽజ్ఞానే హృది చైకా దేవతా. విశేషణం-మృత్యుః. ఫలం సర్వం పూర్వవత్. మృత్యోరనాగమే రోగాది పీడాభావో విశేషః. ౧౨

వాయువే బ్రహ్మ యని ఉపదేశము-అజాతశత్రు సమాధానము :

'సహోవాచ గార్గ్యః య ఏవాయం వాయౌ పురుషే .... జిష్ణుర్హ అపరాజిష్ణుః భవతి అన్యత స్త్యజాయీ'—

భా. ప్ర. తరువాత గార్గ్యుడు వాయువునందు, ప్రాణమునందు ఉన్న దేవతను నేను బ్రహ్మగా ఉపాసించుచున్నాను అని చెప్పెను. అంత, అజాతశత్రువు ఇట్లు పలికెను. ఈ వాయుబ్రహ్మ నాకు తెలిసినవాడే. ఈయన ఇంద్రుడు (పర మేశ్వరుడు), వైకుంఠుడు, సహింప నలవి కానివాడు. ఈయన సేన (మరుద్గణము) పరాజితము కాదు. ఈ వాయుబ్రహ్మను ఉపాసనము చేసినవారు జయశీలురు, ఇతరులచేతిలో నోడిపోనివారు, శత్రువులను జయించువారు నగుదురు. ౯

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అగ్ని, జలములందు బ్రహ్మ భావన-సమాధానము

'సహోవాచ గార్గ్యః యఏవాయ మగ్నౌ పురుషే .... విషాసహిర్నా అస్య ప్రజా భవతి'—

అపుడు గార్గ్యుడు ఇట్లు పలికెను. నేను అగ్నియందును, ఆత్మయందును, వాక్కునందును బ్రహ్మను ఉపాసించుచున్నాను. ఆ మాట విని, అజాతశత్రువు ఈ అగ్నిబ్రహ్మను విషాసహిత్వగుణముతో నేను ఉపాసించుచున్నాను. ఇట్లు ఉపాసించినవారు తమయందును, తమసంతతియందును దీప్తాగ్ని (జఠరాగ్ని మాంద్యము లేకపోవుట) కలవారగుదురు. 'విషసహి' అనగా హానిస్సును భస్మము చేయుచు సహించువాడు. ఈ అగ్నిబ్రహ్మవిజ్ఞానము కూడ నాకు ఇంతకుపూర్వమే పరిచిత మైనది. క్రొత్త విషయమును నీవు చెప్పలేదు అని అజాతశత్రువు పలికెను. ౭

'సహోవాచ గార్గ్యః యఏవాయ మప్సు పురుషః .... స అప్రతిరూపం అథో ప్రతిరూపో అస్మాజ్జాయతే'

తరువాత గార్గ్యుడు జలమునందు, హృదయమునందు (రేతస్సునందు) బ్రహ్మను ఉపాసించుచున్నా ననెను. అపుడు అజాతశత్రువు ఇదియు నాకు తెలిసినదే. ప్రతిరూపత్వధర్మముతో ఆ బ్రహ్మను నేను ఉపాసించుచున్నాను. బింబము ననుసరించి ప్రతిబింబ మున్నటుల శ్రుతి స్మృతి శాసనముల ననుసరించి యీ ఉపాసకుడు ఫలమును పొందును. పుత్ర కళత్రాదులు ఇతనికి అనుకూలురుగా నుందురు. శాస్త్రానుసారముగా నడచుకొను పుత్రుడు కలుగును. ౮

ఆదర్శ బ్రహ్మ ప్రతిపాదనము - సమాధానము :

'సహోవాచ గార్గ్యః యఏవాయ మాదర్శే పురుషః .... సన్నిగచ్ఛతి సర్వాన్ తాన్ అతిరోచతే'

తరువాత గార్గ్యుడు అద్దమునందు ప్రతిబింబించిన పురుషుని బ్రహ్మగా ఉపాసించుచున్నా ననెను. అపుడు అజాతశత్రువు రోచిష్ణుత్వధర్మముతో ఈ ఆదర్శ బ్రహ్మను నేను ఉపాసించుచున్నాను. ఎవరు ఇట్లు ఉపాసింతురో, వారు తేజస్సుతో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రకాశించుచుందురు. వారి సంతతి గూడ ప్రకాశించును. ఈ ఉపాసకుడు ఎవరిని కలియునో, వారందరిని మించి ప్రకాశించువాడగును. ఈ ఆదర్శబ్రహ్మ కూడ నాకు పరిచితమే అనెను.

అనురణన ధ్వనిని, దిగధిష్ఠాన దేవతను బ్రహ్మగా నుపాసించుట-సమాధానము :

'సహోవాచ గార్గ్యః యఏవాయం ....
ఆయురేతి నైనం పురాకాలాత్ ప్రాణో జహాతి'

తరువాత గార్గ్యుడు శబ్దము వెంట వచ్చు ప్రతిధ్వనిని బ్రహ్మగా ఉపాసించుచున్నాను అనెను. అపుడు అజాతశత్రువు ఈ బ్రహ్మను ప్రాణముగా నేను ఉపాసించుచున్నాను. ఇట్లు ఉపాసించువాడు పూర్ణాయుర్దాయము ననుభవించును. అకాల మరణమును పొందడు. ౧౦

'సహోవాచ గార్గ్యః యఏవాయం దిక్షు పురుషః ....
ద్వితీయవాన్ భవతి నాస్మాద్గణః ఛిద్యతే'

తరువాత గార్గ్యుడు దిక్కులందు, కర్ణములందు, హృదయమునందు అధిష్ఠించియున్న దేవతను (అశ్వినీదేవతలు) బ్రహ్మనుగా ఉపాసించుచున్నాను అని చెప్పెను. అపుడు అజాతశత్రువు ఇట్లు పలికెను. ఈ బ్రహ్మ సద్వితీయుడు, విచ్ఛేదము లేనివాడు. సజ్జనభృత్యపరివారము ఈ ఉపాసకుని వీడక యుండును. ౧౧

ఛాయామయ పురుషుడు బ్రహ్మయని ప్రతిపాదించుట-సమాధానము

'సహోవాచ గార్గ్యః యఏవాయం ఛాయామయః పురుషః ....
అస్మిన్ లోకే ఆయురేతి నైనం పురాకాలాత్ మృత్యురాగచ్ఛతి'

తరువాత గార్గ్యుడు ఛాయామయపురుషుని బ్రహ్మగా ఉపాసించుచున్నాననెను. ఆ బ్రహ్మను గూడ మృత్యురూపముగా ఉపాసన చేయుచున్నానని అజాతశత్రువు పలికెను. మృత్యువును గూడ బ్రహ్మగా ఉపాసించుటవలన రోగాదిబాధలు లేక దీర్ఘాయుష్యము ఫలమై యున్నది. ౧౨

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రా. సహోవాచ గార్గ్యో య ఏవాయ మాత్మని పురుష ఏతమేవాహం బ్రహ్మోపాస ఇతి సహోవాచాజాతశత్రు ర్మామైతస్మిన్ సంవదిష్ఠా ఆత్మన్వీతి అహ మేత ముపాస ఇతి స య ఏతమేవ ముపాస్తే ఆత్మన్వీహ భవ త్యాత్మన్వినీ హాస్య ప్రజా భవతి స హ తూష్ణీమాస గార్గ్యః. ౧౩

సహోవాచాజాతశత్రు రేతావన్నూ౩ ఇత్యేతావద్ధీతి నైతావతా విదితం భవతీతి సహోవాచ గార్గ్య ఉపత్వాయానీతి. ౧౪

సహోవాచాజాతశత్రుః ప్రతిలోమం చైతద్యద్బ్రాహ్మణః క్షత్రియ ముపేయా ద్బ్రహ్మ మే వక్ష్యతీతి వ్యేవత్వా జ్ఞపయిష్యామీతి తం పాణావాదా యోత్తస్థౌ తౌ హ పురుషగ్ం సుప్త మాజగ్మతు స్తమేతై ర్నామభి రామన్త్రయాం చక్రే బృహత్పాణ్డరవాసః సోమరాజన్నితి స నోత్తస్థౌ. ౧౫

శం. భా. ఆత్మని-ప్రజాపతౌ బుద్ధౌ చ హృదిచైకా. ఆత్మన్వీహ భవతి-ఆత్మవాన్ భవతి. ఆత్మన్వినీహాస్య ప్రజా భవతి-బుద్ధిబహుళత్వా త్ప్రజాయాం సమ్పాదన మితి విశేషః. స్వయం పరిజ్ఞాతత్వేనైవం క్రమేణ ప్రత్యాఖ్యాతేషు బ్రహ్మసు స గార్గ్యః సంక్షీణబ్రహ్మవిజ్ఞానోఽప్రతిభాసమానోత్తర స్తూష్ణీ మవాకిర్వా ఆస. ౧౩

తం తథాభూత మాలక్ష్య గార్గ్యం సహోవాచాజాతశత్రుః - ఏతావన్నూ ఇతి-కిమేతావద్బ్రహ్మ నిర్జ్ఞాతం-ఆహోస్వి దధిక మప్యస్తీతి. ఇతర ఆహ-ఏతావద్ధీతి నైతావతావిదితేన బ్రహ్మ విదితం భవతీత్యాహాజాతశత్రుః-కిమర్థం గర్వితోఽసి బ్రహ్మ తే బ్రవాణీతి. కిమేతావద్విదితం విదితమేవ న భవతీతి. ఉచ్యతే-న-ఫలవద్విజ్ఞానశ్రవణాత్. నచార్థవాదత్వమేవ వాక్యానా ముపగన్తుం శక్యం-అపూర్వవిధాన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరాణి హి వాక్యాని ప్రత్యుపాసనోపదేశం లక్ష్యన్తే 'అతిష్ఠాః సర్వేషాం భూతానా' మిత్యాదీని. తదనురూపాణి చ ఫలాని సర్వత్ర శ్రూయన్తే విభక్తాని. అర్థవాదత్వే ఏతదసమఞ్జసమ్. కథం తర్హి నైతావతా విదితం భవతీతి. నైష దోషః-అధికృతాపేక్షత్వాత్. బ్రహ్మోపదేశార్థం హి శుశ్రూషవేఽజాతశత్రవే అముఖ్యబ్రహ్మవిద్గార్గ్యః ప్రవృత్తః- స యుక్త ఏవ ముఖ్య బ్రహ్మవిదా అజాతశత్రుణాఽముఖ్యబ్రహ్మవిద్గార్గ్యో వక్తుం-యన్ముఖ్యం బ్రహ్మ వక్తుం ప్రవృత్త స్త్వం -తన్న జానీష ఇతి. యద్యముఖ్యబ్రహ్మవిజ్ఞానమపి ప్రత్యాఖ్యాయేత-తదైతావతేతి న బ్రూయాత్-న కించిజ్జ్ఞాతం త్వయేత్యేవం బ్రూయాత్-తస్మా ద్భవ త్యేతావ త్త్వ విద్యావిషయే బ్రహ్మణి. ఏతావద్విజ్ఞానద్వారత్వాచ్చ పరబ్రహ్మవిజ్ఞానస్య యుక్తమేవ వక్తుం నైతావతా విదితం భవతీతి. అవిద్యావిషయే విజ్ఞేయత్వం నామ రూప కర్మాత్మకత్వం చైషాం తృతీయేఽధ్యాయే ప్రదర్శితమ్. తస్మా న్నైతావతా విదితం భవతీతి బ్రువతా అధికం బ్రహ్మ జ్ఞాతవ్య మస్తీతి దర్శితం భవతి. తచ్చానుపసన్నాయ న వక్తవ్య మిత్యాచారవిధిజ్ఞో గార్గ్యః స్వయమేవాహోపత్వాయానీతి - ఉపగచ్ఛానీతి త్వాం యథాఽన్యః శిష్యో గురుమ్. ౧౪

సహోవాచాఽజాతశత్రుః - ప్రతిలోమం - విపరీతం చ తత్. కిం తత్ ? యద్బ్రాహ్మణః-ఉత్తమవర్ణః ఆచార్యత్వేఽధికృత స్సన్ క్షత్రియం-అనాచార్యస్వభావ ముపేయాత్-ఉపగచ్ఛే చ్ఛిష్యవృత్త్యా బ్రహ్మ మే వక్ష్యతీతి. ఏతదాచారవిధిశాస్త్రేషు నిషిద్ధం-తస్మా త్తిష్ఠత్వ మాచార్య ఏవ సన్-విజ్ఞాపయిష్యా మ్యేవ త్వా మహం-యస్మిన్ విదితే బ్రహ్మ విదితం భవతి, య త్తన్ముఖ్యం బ్రహ్మ వేద్యం, తం-గార్గ్యం సలజ్జ మాలక్ష్య విస్రమ్భజననాయ పాణౌ-హస్తే ఆదాయ-గృహీత్వో త్తస్థౌ - ఉత్థితవాన్. తౌ హ-గార్గ్యాజాతశత్రూ పురుషం సుప్తం రాజగృహప్రదేశే క్వచిదాజగ్మతుః-ఆగతౌ. తం చ పురుషం సుప్తం ప్రాప్యైతైర్నామభిః-బృహన్, పాణ్డరవాసః సోమరాజన్నిత్యేతై రామన్త్రయాఞ్చక్రే. ఏవ మామన్త్ర్యమాణోఽపి సః - సుప్తో నో త్తస్థౌ. త మప్రతిబుధ్యమానం పాణినాఽఽపేషం-ఆపిష్యపిష్య బోధయాం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చకార-ప్రతిబోధితవాన్. తేన సహోత్తస్థౌ. తస్మాద్యో గార్గ్యేణాభిప్రేతః - నాసావస్మిన్ శరీరే కర్తా భోక్తా బ్రహ్మేతి.

కథంపున రిద మవగమ్యతే-సుషుప్త పురుషగమన తత్సమ్బోధనానుత్థానై ర్గార్గ్యాభిమతస్య బ్రహ్మణోఽబ్రహ్మత్వం జ్ఞాపితమితి. జాగరితకాలే యో గార్గ్యాభిప్రేతః పురుషః కర్తా భోక్తా బ్రహ్మ-సన్నిహితః కరణేషు యథా, తథా అజాతశత్ర్వభిప్రేతోఽపి తత్స్వామీ భృత్యేష్వివ రాజాసన్నిహిత ఏవ-కింతు భృత్యస్వామినో ర్గార్గ్యాజాతశత్ర్వభిప్రేతయో ర్యద్వివేకావధారణకారణం, తత్సజ్ఞీకర్ణత్వా దనవధారితవిశేషమ్. యద్ద్రష్టృత్వమేవ భోక్తుః న దృశ్యత్వం యచ్చాభోక్తు ర్దృశ్యత్వమేవ-నతు ద్రష్టృత్వం, తచ్చోభయ మిహ సజ్ఞీకర్ణత్వా ద్వివిచ్య దర్శయితుమశక్యమితి సుషుప్త పురుషగమనమ్.

నను సుప్తేఽపి పురుషే విశిష్టై ర్నామభి రామన్త్రితో భోక్తైవ ప్రతిపత్స్యతే-నాభోక్తేతి నైవ నిర్ణయ స్స్యాదితి న-నిర్ధారిత విశేషత్వా ద్గార్గ్యాభిప్రేతస్య. యో హి సత్యేన ఛన్నః ప్రాణాత్మాఽమృతో వాగాదిష్వన స్తమితో నిమ్లోచత్సు. యస్యాపః శరీరం పాణ్డరవాసా, యశ్చాసపత్నవాన్, యశ్చ బృహన్ యశ్చ సోమో రాజా షోడశకలః. స స్వవ్యాపారారూఢో యథా నిర్జ్ఞాత ఏవాన స్తమితస్వభావ ఆస్తే-నచాన్యస్య కస్యచిద్వ్యాపార స్తస్మిన్ కాలే గార్గ్యేణాభిప్రేయతే తద్విరోధినః. తస్మాత్స్వనామభి రామన్త్రితేన ప్రతిబోద్ధవ్యం-నచ ప్రత్యబుధ్యత-తస్మాత్ పారిశేష్యా ద్గార్గ్యాభిప్రేతస్యాభోక్తృత్వం బ్రహ్మణః.

భోక్తృస్వభావ శ్చే ద్భుఞ్జీతైవ స్వం విషయం ప్రాప్తం-నహి దగ్ధృస్వభావః ప్రకాశయితృ స్వభావస్సన్ వహ్ని స్తృణోలపాదిదాహ్యం స్వవిషయం ప్రాప్తం న దహతి, ప్రకాశ్యం చ న ప్రకాశయతి. నచే ద్దహతి ప్రకాశయతి చ ప్రాప్తం స్వం విషయం నాసౌ వహ్ని ర్దగ్ధా ప్రకాశయితా చేతి నిశ్చీయతే. యథాఽసౌ ప్రాప్తశబ్దాదివిషయోపలబ్ధృస్వభావశ్చే ద్గార్గ్యాభిప్రేతః ప్రాణః-బృహన్ పాణ్డరవాసా ఇత్యేవమాది శబ్దం స్వం విషయ ముపలభేత-యథా ప్రాప్తం తృణోలపాదివహ్ని ర్దహే త్ప్రకాశయే చ్చావ్యభిచారేణ-తద్వత్. తస్మాత్ప్రాప్తానాం శబ్దాదీనా మప్రతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బోధా దభోక్తృస్వభావ ఇతి నిశ్చీయతే. నహి యస్య యః స్వభావో నిశ్చితః, స తం వ్యభిచరతి కదాచిదపి, అతః సిద్ధం ప్రాణస్యాభోక్తృత్వమ్.

సమ్బోధనార్థ నామవిశేషేణ సమ్బన్ధాగ్రహణా దప్రతిబోధ ఇతి చేత్. స్యాదేతత్-యథా బహుష్వాసీనేషు స్వనామవిశేషేణ సమ్బన్ధాగ్రహణా న్మామయం సమ్బోధయతీతి-శృణ్వన్నపి సమ్బోధ్యమానో విశేషతో న ప్రతిపద్యేత-తథేమాని బృహన్నిత్యేవమాదీని మమ నామానీత్యగృహీత సమ్బన్ధత్వా త్ప్రాణో న గృహ్ణాతి సమ్బోధనార్థం శబ్దం- న త్వవిజ్ఞాతృత్వాదేవేతి చేత్. న-దేవతాభ్యుపగమేఽగ్రహణానుపపత్తేః. యస్యహి చన్ద్రాద్యభిమానినీ దేవతాఽధ్యాత్మం ప్రాణో భోక్తాఽభ్యుపగమ్యతే-తస్య తయా సంవ్యవహారాయ విశేషనామ్నా సమ్బోధోఽవశ్యం గృహీతవ్యః-అన్యథా ఆహ్వానాదివిషయే సంవ్యవహారోఽనుపపన్న స్స్యాత్.

వ్యతిరిక్తపక్షేఽప్యప్రతిపత్తే రయుక్తమితి చేత్. యస్యచ ప్రాణవ్యతిరిక్తో భోక్తా-తస్యాపి బృహన్నిత్యాది నామభిః సమ్బోధనే బృహత్త్వాదినామ్నాం తదా తద్విషయత్వా త్ప్రతిపత్తిర్యుక్తా- నచ కదాచిదపి బృహత్త్వాదిశబ్దైః సమ్బోధితః ప్రతిపద్యమానో దృశ్యతే-తస్మాత్ అకారణ మభోక్తృత్వేన సమ్బోధనాప్రతిపత్తిరితీతి చేత్. న-తద్వత స్తావన్మాత్రాభిమానానుపపత్తేః. యస్య ప్రాణవ్యతిరిక్తో భోక్తా-స ప్రాణాదికరణవాన్ ప్రాణీ. తస్య న ప్రాణదేవతామాత్రేఽభిమానః-యథా హస్తే, తస్మాత్ ప్రాణనామసమ్బోధనే కృత్స్నాభిమానినో యుక్తైవాప్రతిపత్తిః-నతు ప్రాణస్యాసాధారణ నామసంయోగే. దేవతాత్మత్వానభిమానా చ్చాత్మనః. స్వనామప్రయోగేఽప్య ప్రతిపత్తిదర్శనా దయుక్త మితి చేత్. సుషుప్తస్య యల్లౌకికం దేవదత్తాదినామ-తేనాపి సమ్బోధ్యమానః కదాచి న్న ప్రతిపద్యతే సుషుప్తః-తథా భోక్తాఽపి సన్ ప్రాణో న ప్రతిపద్యేత ఇతి చేత్. న-ఆత్మప్రాణయోః సుప్తాసుప్తత్వవిశేషోపపత్తేః. సుప్తత్వా త్ప్రాణగ్రస్తతయోపరతకరణ ఆత్మా స్వం నామ ప్రయుజ్యమానసుపి న ప్రతిపద్యతే-నతు తదసుప్తస్య ప్రాణస్య భోక్తృత్వే ఉపరతకరణత్వం సమ్బోధనాగ్రహణం వా యుక్తమ్. అప్రసిద్ధ నామభిః సమ్బోధనమయుక్తమితి చేత్. సన్తి హి ప్రాణవిషయాణి ప్రసిద్ధాని ప్రాణాదినామాని - తా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్యాపోహ్యప్రసిద్ధై ర్బృహత్త్వాదినామభిః సమ్బోధన మయుక్తం-లౌకికస్యాపోహాత్-తస్మా ద్భోక్తురేవ సతః ప్రాణస్యాప్రతిపత్తిరితి చేత్. న-దేవతాప్రత్యాఖ్యానార్థత్వాత్. కేవల సమ్బోధనమాత్రాప్రతిపత్త్యైవాసుప్తస్యాధ్యాత్మికస్య ప్రాణస్యాభోక్తృత్వే సిద్ధే యచ్చన్ద్రదేవతావిషయై ర్నామభిః సమ్బోధనం-తచ్చన్ద్రదేవతా ప్రాణోఽస్మిన్ శరీరే భోక్తేతి గార్గ్యస్య విశేషప్రతిపత్తి నిరాకరణార్థమ్. నహి తల్లౌకికనామ్నా సమ్బోధనే శక్యం కర్తుమ్.

ప్రాణప్రత్యాఖ్యానేన ప్రాణగ్రస్తత్వా త్కరణాన్తరాణాం ప్రవృత్త్యనుపపత్తే ర్భోక్తృత్వాశఙ్కాఽనుపపత్తిః. దేవతాన్తరాభావాచ్చ. నను అతిష్ఠా ఇత్యాద్యాత్మనీత్యన్తేన గుణవద్దేవతాభేదస్య దర్శితత్వా దయుక్తమితి చేన్న-తస్య ప్రాణ ఏవైకత్వాభ్యుపగమాత్, సర్వప్రతిష్వరనాభినిదర్శనేన. 'సత్యేన చ్ఛన్నః ప్రాణో వాఽమృత' మితి చ ప్రాణబాహ్యస్యాన్యస్యానభ్యుపగమా ద్భోక్తుః, 'ఏష ఉ హ్యేవ సర్వే దేవాః కతమ ఏకో దేవ ఇతి ప్రాణ ఇతి' చ సర్వదేవానాం ప్రాణ ఏవైకత్వోపపాదనాచ్చ.

తథా కరణభేదేష్వనాశఙ్కా-దేహభేదేష్వివ స్మృతిజ్ఞానేచ్ఛాది ప్రతిసన్ధానానుపపత్తేః. నహ్యన్యదృష్టం అన్యః స్మరతి జానాతీచ్ఛతి ప్రతిసన్దధాతి వా. తస్మాన్న కరణభేదవిషయే భోక్తృత్వాశఙ్కా విజ్ఞానమాత్రవిషయా వా కదాచి దప్యుపపద్యతే.

నను సఙ్ఘాత ఏవాస్తు భోక్తా-కిం వ్యతిరిక్త కల్పనయేతి. న-ఆపేషణే విశేషదర్శనాత్. యది హి ప్రాణశరీరసఙ్ఘాతమాత్రో భోక్తా స్యాత్-సఙ్ఘాతమాత్రవిశేషాత్సదా పిష్టస్యానాపిష్టస్య చ ప్రతిబోధే విశేషో న స్యాత్. సఙ్ఘాతవ్యతిరిక్తే తు పునర్భోక్తరి సఙ్ఘాత సమ్బన్ధవిశేషానేకత్వా త్పేషణాపేషణకృత వేదనాయాః, సుఖ దుఃఖ మోహ మధ్యమాధమోత్తమ కర్మఫలభేదోపపత్తేశ్చ విశేషో యుక్తః-నతు సఙ్ఘాతమాత్రే సమ్బన్ధకర్మఫలభేదానుపపత్తే ర్విశేషో యుక్తః.

తథా శబ్దాది పటు మాన్ద్యాది కృతశ్చ. అస్తిచాయం విశేషః-యస్మాత్స్పర్శమాత్రే ణాప్రతిబుధ్యమానం పురుషం సుప్తం పాణినాఽఽపేషం-ఆపేష్యాపేష్య బోధయాఞ్చకార అజాతశత్రుః-తస్మా ద్య ఆపేషణేన ప్రతిబుబుధే జ్వలన్నివ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్ఫురన్నివ కుతశ్చిదాగత ఇవ, ఏకదాంచ పూర్వవిపరీతం బోధచేష్టాకార విశేషాదిమత్త్వేన ఆపాదయన్-సోఽన్యోఽస్తి గార్గ్యాభిమత బ్రహ్మభ్యో వ్యతిరిక్త ఇతి సిద్ధమ్.

సంహతత్వాచ్చ పారార్థ్యోపపత్తిః ప్రాణస్య. గృహస్య స్తమ్భాదివ చ్ఛరీరస్యాన్త రుపష్టమ్భకః ప్రాణశ్శరీరాదిభి స్సంహత ఇత్యవోచామ, అరనేమివచ్చ, నాభిస్థానీయ ఏతస్మిన్ సర్వమితి చ-తస్మాద్గృహాదివత్ స్వావయవసముదాయ జాతీయ వ్యతిరిక్తార్థం సంహన్యత ఇత్యేవ మవగచ్ఛేమహి.

స్తమ్భ కుడ్య తృణ కాష్ఠాది గృహావయవానాం స్వాత్మజన్మోపచయాపక్షయ వినాశనామాకృతి కార్యధర్మ నిరపేక్షలబ్ధసత్తాది తద్విషయ ద్రష్టృ శ్రోతృ మన్తృ విజ్ఞాత్రర్థత్వం దృష్ట్వా మన్యామహే తత్సఙ్ఘాతస్య-తథా ప్రాణాద్యవయవానాం తత్సఙ్ఘాతస్య చ స్వాత్మజన్మోపచయాపక్షయ వినాశనామాకృతికార్య ధర్మనిరపేక్ష లబ్ధ సత్తాది తద్విషయ ద్రష్టృ శ్రోతృ మన్తృ విజ్ఞాత్రర్థత్వం భవితు మర్హతి.

దేవతాచేతనావత్త్వే సమత్వాత్ గుణభావానుపగమ ఇతి చేత్. ప్రాణస్య విశిష్టై ర్నామభి రామన్త్రణదర్శనా చ్చేతనావత్త్వ మభ్యుపగతమ్. చేతనావత్త్వే చ పారార్థ్యోపగమః సమత్వా దనుపపన్న ఇతి చే న్న-నిరుపాధికస్య కేవలస్య విజిజ్ఞాపయిషితత్వాత్.

క్రియాకారకఫలాత్మకతా హ్యాత్మనో నామరూపోపాధిజనితాఽవిద్యాధ్యారోపితా-తన్నిమిత్తో లోకస్య క్రియాకారక ఫలాభిమానలక్షణః సంసారః. స నిరుపాధికాత్మస్వరూప విద్యయా నివర్తయితవ్య ఇతి తత్స్వరూప విజిజ్ఞాపయిషయోపనిషదారమ్భః. 'బ్రహ్మ తే బ్రవాణి' 'నైతావతా విదితం భవతీతి' చోపక్రమ్య 'ఏతావదరే ఖల్వమృతత్వ' మితి చోపసంహారాత్. నహ్యతోఽన్యద న్తరాళే వివక్షిత ముక్తం వాఽస్తి-తస్మా దనవసరః సమత్వాత్ గుణభావానుపగమ ఇతి చోద్యస్య.

విశేషవతో హి సోపాధికస్య సంవ్యవహారార్థో గుణగుణిభావః-న విపరీతస్య. నిరుపాఖ్యో హి విజిజ్ఞాపయిషిత స్సర్వస్యా ముపనిషది. స ఏష నేతినేతీత్యుపసంహారాత్-తస్మాదాదిత్యాది బ్రహ్మభ్య ఏతేభ్యో విజ్ఞానమయేభ్యో విలక్షణోఽన్యోఽస్తి విజ్ఞానమయ ఇత్యేతత్సిద్ధమ్. ౧౩

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆత్మయందు బ్రహ్మోపాసనము - సమాధానము :

'సహోవాచ గార్గ్యః యఏవాయమాత్మని పురుషః ....
ఆత్మన్వినీ ఇహ అస్య ప్రజా భవతి స హ తూష్ణీ మాస గార్గ్యః'.

భా. ప్ర. తరువాత గార్గ్యుడు ఆత్మయందు, బుద్ధియందు, హృదయము నందు అధిష్ఠించియున్న దేవతను బ్రహ్మగా నేను ఉపాసించుచున్నాను అని పలికెను. అపుడు అజాతశత్రువు ఈ బ్రహ్మవిజ్ఞానము కూడ ఇంతకుముందు నాకు తెలిసినదే. ఈ బ్రహ్మను ప్రశస్తమైన శరీరేంద్రియ బుద్ధులు కలవానినిగా నేను ఉపాసించు చున్నాను. ఇట్లు ఉపాసించినవాడు తానేగాక తన సంతతియు, ప్రశస్త శరీరేంద్రియ మనోబుద్ధులు కలది యగును అని పలికెను. అంతట, గార్గ్యుడు మాటాడలేక పోయెను. అతని బ్రహ్మవిజ్ఞానము రాజునకు గలదు గాన, తరువాత మాటాడుట స్ఫురించలేదు. మౌనము వహించెను. ౧౩

గార్గ్యుడు అజాతశత్రువును, ముఖ్యబ్రహ్మను ఉపదేశించుడని వేడు కొనుట :

'సహోవాచ అజాతశత్రుః ఏతావన్నూ౩ఇత్యేతావద్ధీతి నైతావతా విదితం భవతీతి సహోవాచ గార్గ్యః ఉపత్వాయానీతి'

అపుడు తల దించుకొనియున్న గార్గ్యుని సంబోధించి అజాతశత్రువు ఇట్లు పలికెను. ఇంతమాత్రమేనా, బ్రహ్మ నీచేత తెలియబడినది. బ్రహ్మను గురించి పూర్తిగా తెలియకుండగనే 'నీకు నేను బ్రహ్మను గురించి చెప్పెదను' అని గర్వముతో ఎట్లు పలికితివి? అని రాజు పల్కగా, 'ఏతావద్ధీ' నాకు ఇంతమాత్రమే తెలియునని గార్గ్యుడు పలికెను. అప్పుడు ఇంతమాత్రము తెలియుట బ్రహ్మను తెలిసినట్లు కాదు అని, అజాతశత్రువు గార్గ్యుని బ్రహ్మవిజ్ఞానమును త్రోసిపుచ్చెను. అపుడు గార్గ్యుడు, నేను విద్యాగ్రహణము కొఱకు ఉపసదనవిధితో మిమ్ములను ఆశ్రయించుచున్నాను, నాకు ముఖ్యబ్రహ్మను ఉపదేశింపుడు అని అజాతశత్రువును ప్రార్థించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇచట గార్గ్యుడు గ్రహించిన విజ్ఞానము బ్రహ్మవిజ్ఞానమే కాదా? లేక ఆ బ్రహ్మవిజ్ఞానము కూడ గ్రహింపతగినదేనా? అను శంక కలుగుచున్నది. ఇచట గార్గ్యుని బ్రహ్మవిజ్ఞానము ఉపాసనారూపమై యున్నది. ప్రతి ఉపాసనమునకు ఫలశ్రుతి కనిపించుచున్నది. కనుక, గార్గ్యుని బ్రహ్మవిజ్ఞానము కూడ అపరబ్రహ్మ విజ్ఞానముగా ఉపాదేయమే యగును. ఆ వాక్యము లన్నియు అర్థవాదములుగా త్రోసిపుచ్చరాదు. ప్రతి ఉపాసనకు సంబంధించిన ఉపదేశవాక్యమునందును ఆ యా గుణములతో సఫలమైన అపూర్వ విధులు కన్పట్టుచున్నవి. కనుక, ఆ వాక్యములు అర్థవాదము లనుట అసమంజసము.

కాని, 'న ఏతావతా విదితం భవతి'-ఇంతమాత్రముచేత బ్రహ్మ తెలియబడి నట్లు కాదు అని అజాతశత్రువు ఏల నిరాకరించెను? అను ప్రశ్న ఉదయించు చున్నది. ఇది దోషము కాదు. గార్గ్యుడు అముఖ్యబ్రహ్మను ఉపాసించుచు ముఖ్య బ్రహ్మజ్ఞానము లేకనే అజాతశత్రువు వద్దకు వచ్చి 'నేను నీకు బ్రహ్మను ఉపదేశించెద' నని పలికెను. అజాతశత్రువు గార్గ్యునికంటె అధిక విజ్ఞానము కలవాడు, ముఖ్య బ్రహ్మవేత్త అయియున్నందున, ముఖ్యబ్రహ్మను నీవు తెలిసికొనలేదు అనెను. అంతేకాని, గార్గ్యుని అముఖ్యబ్రహ్మవిజ్ఞానమును సంవాదమున అంగీకరించినాడు, త్రోసిపుచ్చలేదు. కనుకనే. 'ఏతావతా'—ఇంతమాత్రముచేత పూర్తిగా తెలిసినట్లు కాదు అని అనెనే గాని, నీకు ఏమియు తెలియదని అనలేదు. కావున, గార్గ్యుని ఆదిత్యాది బ్రహ్మవిజ్ఞానము కూడ, అవిద్యావిషయమున అభ్యుదయఫలావహమై యున్నది. మఱియు నిష్కామముగా ఆ ఉపాసనము చేసినపుడు, ముఖ్యబ్రహ్మ విజ్ఞానమునకు గూడ చిత్తైకాగ్రత ద్వారా ఉపయోగపడును. కనుక, 'న ఏతావతా విదితం భవతి' అను వాక్యమునకు ఇంకను ముఖ్యబ్రహ్మను తెలిసికొనవలసి యున్నదనియే భావము. ౧౪

అజాతశత్రువు ముఖ్యబ్రహ్మోపదేశము చేయుట :

'సహోవాచ అజాతశత్రుః ప్రతిలోమం వై తత్ ....
తం పాణినాఽఽపేషం బోధయాంచకార సహ ఉత్తస్థౌ'

అపుడు అజాతశత్రువు ఇట్లు నుడివెను—బ్రాహ్మణుడు విద్యకొఱకు ఉపసదనవిధితో క్షత్రియుని ఆశ్రయించుట విపరీతము, ధర్మశాస్త్ర విరుద్ధము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్షత్రియుడే, విద్యకై బ్రాహ్మణుని ఉపసదనము చేయవలయును. ఆపత్కాలమున క్షత్రియుడే బ్రాహ్మణునకు విద్యను ఉపదేశింపవలసి వచ్చినపుడు, ఉపసదనము లేకయే నేను నీకు విన్నవింతును అని పలికి ఆ గార్గ్యుని చేయి పట్టుకొని అజాతశత్రువు లేచి నిలబడెను. తరువాత వారిరువురును ద్వారదేశమున నిద్ర పోవుచున్న పురుషుని వద్దకు వచ్చిరి. అప్పుడు అజాతశత్రువు ఆ సుప్త పురుషుని 'బృహన్, పాండరవాసః, సోమరాజన్' అను నామములతో పిలిచెను. అతడు లేవలేదు. అపుడు రాజు వానిని చేతితో తట్టి లేపెను. ఆ సుప్త పురుషుడు నిద్ర లేచెను.

ప్రాణము బ్రహ్మ కాదని ప్రతిపాదించుట :

దీనివలన తెలియవచ్చుచున్న దేమన, గార్గ్యుడు శరీరమున ఏది బ్రహ్మగా తలంచెనో, అది ముఖ్యబ్రహ్మ కాదు. ప్రాణమే బ్రహ్మ యని గార్గ్యుడు తలంచెను. నిద్రపోవునపుడు కూడ, ప్రాణము ఉచ్ఛ్వాస నిఃశ్వాసములతో పని చేయుచున్నది గనుక మేలుకొనియే యున్నది. ఇచట బ్రహ్మ యనగా ఆత్మ.

ఆ ప్రాణమే చంద్రునియందు 'బృహన్, పాండరవాసః, సోమః, రాజన్' అను నామములతో గార్గ్యునిచేత ఉపాసింపబడినది. ఇవి ప్రాణనామములే కనుక, అజాతశత్రువు ఈ నామములతో పిలిచినపుడు సుషుప్తి సమయమున గూడ ప్రాణము ఈ సంబోధనములకు మారుపలుకవలసి యున్నది. అట్లు జరుగలేదు గనుక, ప్రాణము బ్రహ్మ (ఆత్మ) కాదు.

జాగ్రత్కాలమునందు గూడ ప్రాణము పని చేయుచున్నది. ఆ ప్రాణమే ఆత్మ (బ్రహ్మ), కర్తా, భోక్తా అని గార్గ్యుడు భావించియున్నాడు. ఆ సమయము ననే, ముఖ్యబ్రహ్మ (చేతనాత్మ) కూడ ఉన్నది. కనుక, జాగ్రదవస్థలోనే ప్రాణము ముఖ్య బ్రహ్మ కాదు. ఇది భృత్యుని వంటిది. చేతనాత్మ యజమానుని వంటిది. అదే బ్రహ్మము అని బోధించవచ్చు గదా? సుప్తపురుషుని వద్దకు పోవుట యేల? అను శంకకు సమాధానము ఈయబడుచున్నది. జాగరిత కాలమున ఇంద్రియములు, మనోబుద్ధులు కూడ పని చేయుచుండును. దృశ్యములు (పరావభాస్యములు కూడ (చక్షురాదులు) ద్రష్టలుగా భాసించుచుండును. కనుక, క్రియాశ్రయ కర్తృత్వ భోక్తృత్వములు సంకీర్ణములైనవి. ఇచట బ్రహ్మకు (ఆత్మకు) ద్రష్టత్వమే కాని,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దృశ్యత్వము లేదనియు, అభోక్తలగు ప్రాణాదులకు దృశ్యత్వమే కాని, ద్రష్టృత్వము లేదనియు వివేచనము చేసి చూపుట అభిమతము. అందుచేత బ్రహ్మోపదేశమునకు అజాతశత్రువు గార్గ్యుని, సుప్తపురుషుని వద్దకు తీసుకొని వెళ్ళెను.

'బృహన్' మొదలగు నామములతో సుప్తపురుషుని పిలిచినపుడు ప్రాణము మారుపలుకనట్లుగానే, బ్రహ్మ కూడ పలుకలేదు కదా! ఆ పేరు గలవాడే మారు పలుకును, ఆ పేరు లేనివాడు పలుకడు అను నిర్ణయ మెట్లు? అనిన 'సత్యేన ప్రాణః చృన్నః అమృతః ఆత్మా' అని గార్గ్యుని అభిప్రాయమైనందున, తన పేరు పెట్టి పిలిచినపుడు మేలుకొనవలయును గదా! అట్లు మేలుకొనలేదు గనుక, ప్రాణము 'బృహన్, పాండరవాసః' మొదలగు నామములకు భోక్త (వ్యవహార విషయము) కాదని తేలుచున్నది. అగ్ని తనకు విషయమగు తృణమును దహించును. సూర్యుడు జగత్తును ప్రకాశింపజేయును. ఈ వహ్ని సూర్యులు దహన, ప్రకాశములను చేయనిచో వారు అగ్ని, సూర్యులు కారని అనవలసి యుండును. అట్లే యీ ప్రాణము బృహన్నిత్యాది సంబోధనశబ్దములు తనవి అనుకొని వ్యవహరించుట కనపడ నందున, ఆ శబ్దములకు భోక్త ప్రాణము కాదు.

నలుగురు కూర్చున్నపుడు, పేరుపెట్టి పిలిచినను ఆ పేరు తనది అని గుర్తించనివాడు మారు పలకడు. అట్లే యీ ప్రాణము బృహన్నిత్యాది నామములతో సంబంధమును గ్రహించనందున, పలుకలేదేగాని, విజ్ఞాతృత్వము, అనగా చేతనాత్మత్వము లేకపోవుటవలన కాదు అని సమర్థించుటకు గూడ వీలుపడదు. ఈ ప్రాణమునకు ఆదిత్య చంద్రాది దేవతాభావము చెప్పుచున్నారు. దేవతలకు జ్ఞానశక్తి అధికముగా నున్నందున, వ్యవహారమునకు విశేషనామములను గ్రహించినపుడు సంబోధనము తమను పిలుచుచున్నారు అని తెలిసికొనుట యుక్తమగును.

అట్లుగాక, దేవతలకు జ్ఞానవిశేషము నంగీకరింపనిచో దేవతాహ్వాన యాగ స్తుతి నమస్కార హవిర్భోగ ఫలప్రదానాది వ్యవహారము కుదరదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాణవ్యతిరిక్త బ్రహ్మపక్షమున గూడ ఎవరును పలుకుటలేదు కదా! బృహన్, పాండరవాసః, సోమరాజన్ అను నామములతో పిలిచినపుడు తనను పిలిచినట్లు ప్రాణాతిరిక్తమగు ఆత్మ (బ్రహ్మ) కూడ భోక్తృభావమును ప్రదర్శించుట లేదు గదా? కనుక, పలుకనంతమాత్రమున ప్రాణము భోక్త (బ్రహ్మ) కాదను నిర్ణయము తగదు అని ప్రాణబ్రహ్మవాది, వాదించినను అది యుక్తము కాదు. ప్రాణబ్రహ్మవాది యగు గార్గ్యమతమున ప్రాణనామములతో పిలచినప్పుడు సుషుప్తి సమయమున ప్రాణము పని చేయుచున్నదిగాన, పలుకవలసియుండెను. ప్రాణవ్యతిరిక్త బ్రహ్మవాది యగు అజాతశత్రుమతమున ప్రాణ, శరీర, ఇంద్రియాదులు కలవాడు ఆత్మ (బ్రహ్మ) అగుటచే శరీరావయవములగు హస్తాంగుళులవలె ప్రాణము ఏకదేశము, ఒక అంశము అయి యున్నదేగాని, ప్రాణవ్యతిరిక్త ఆత్మ కృత్స్న స్వరూపముగా లేదు. శరీరమునందు హస్తశబ్దవ్యవహారము చేయునపుడు ఆ శరీరము ఎట్లు వ్యవహారము కాదో, అట్లే ఏకదేశప్రాణనామములచే ప్రాణవ్యతిరిక్త బ్రహ్మ తాను భోక్తగా భావించదు. సమష్ట్యభిమానము కలవానికి అవయవశబ్దసంబోధనము వర్తించదు. ప్రాణమునకు ఆదిత్యాది దేవతాస్వరూపాభిమాన మున్నట్లుగ ముఖ్యబ్రహ్మకు అనగా ఆత్మకు ఆదిత్యాదిదేవతలు నా స్వరూపము, లేక, అంశ అను అభిమానము ఉండదు. కావున, బృహన్, పాండరవాసః అని యీ చంద్రదేవతానామములచే సంబోధించినపుడు, పలుకవలసిన యవసరము లేదు. లోకమున దేవదత్తుడు నిద్రపోయినపుడు 'దేవదత్తా!' అని పిలిచినను కొండొకసమయమున పలుకుట లేదు కదా! అట్లే, 'బృహన్' ఇత్యాది నామములతో పిలచినను, ప్రాణము పలుకలేదు అని సమాధానము చెప్పుదుము. కనుక, ప్రాణబ్రహ్మవాదము యుక్తమే అగును అని అనుటకు వీలు లేదు. దృష్టాంతము సరిగా లేదు. దేవదత్తుడు నిద్రపోయి యున్నాడు. అతని యింద్రియము లన్నియు ప్రాణములో లీనమైనవి. శబ్దమును గ్రహించు శ్రోత్రేంద్రియము పని చేయుట లేదు. కనుక, నిద్రపోయిన దేవదత్తుడు పలుకకపోవచ్చును. ఈ ప్రాణబ్రహ్మ నిద్రపోలేదు కదా! యజమానుడైన ప్రాణబ్రహ్మ పని చేయుచున్నపుడు, ఇంద్రియములు నిద్రపోవుట, సంబోధించినపుడు పలుకకబోవుట యుక్తము కాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాణమునకు ప్రసిద్ధ నామములుండగా వాటితో పిలవక అప్రసిద్ధములగు ఈ బృహన్ పాండరవాసః మొదలగు నామములతో పిలుచుట గార్గ్యాభిమతమైన దేవతానిరాకరణ కొఱకు అని గ్రహింపవలెను. ఆదిత్యచంద్రాదులు చక్షురాది ఇంద్రియములందు అధిష్ఠానదేవతలుగా ఉండి ఆ యింద్రియముల చేత పని జరుగుటకు ఉపయోగపడుచున్నను వారు ఈ శరీరమున భోక్తలు కారు. కనుక, గార్గ్యునికి అభిమతమైన ప్రాణబ్రహ్మ సుప్త పురుషునందు భోక్త కాదని అజాతశత్రువు చేత ప్రదర్శింపబడినది. ప్రాణమే బ్రహ్మ కానపుడు, ప్రాణాధీనములగు ఇతర ఇంద్రియములు బ్రహ్మ కావు అని వేఱుగా చెప్పనవసరము లేదు.

ఆదిత్యాది బ్రహ్మదులకంటె విలక్షణమైన విజ్ఞానమయ బ్రహ్మాస్తిత్వ ప్రదర్శనము.

ఆదిత్య చంద్రాది దేవతలు ప్రాణదేవతకంటె భిన్నమైనవారుకారు. 'ఏష ఉ హ్యేవ సర్వే దేవాః కతమ ఏకో దేవః ఇతి ప్రాణ ఇతి' అను శ్రుతి నిఖిల దేవతలకు ప్రాణదేవతాస్వరూపమును చెప్పుచున్నది. ప్రాణమునకు బ్రహ్మత్వమును నిరాకరించినప్పుడు తదంశభూతులైన దేవతలకు గూడ బ్రహ్మత్వమును నిరాకరించినట్లే యని గ్రహింపవలెను.

చక్షురాదీంద్రియములకు ప్రత్యేకముగా బ్రహ్మత్వమును అంగీకరింపవచ్చును గదా అనియు శంకింపరాదు. ఎవనిని నిన్న చూచితినో, వానిని నేడు స్పృశించుచున్నాను, వినుచున్నాను, మాట్లాడుచున్నాను అను దర్శన, స్పర్శన, శ్రవణ భాషణాది వ్యవహారము అనే కేంద్రీయవ్యాపారము ఒకనిచేతనే అనుభవింపబడుచున్నది. అందువలన ఒక్కొక్క యింద్రియము సమస్త శరీరవ్యవహారమును నడుపజాలదు. శరీరభేదమున అనుభవము ఒకరికి, స్మరణము మఱియొకరికి రానట్లు, ఏకేంద్రియజ్ఞానమును ఇతరేంద్రియములు స్మరించలేవు. కనుక జ్ఞానేచ్ఛ, ప్రయత్న, అనుభవ, స్మరణాదులకు భోక్త యగు బ్రహ్మను (ఆత్మను) అంగీకరింపవలయును. క్షణికమగు బుద్ధి కూడ శరీరవ్యవహారమును నిర్వహించలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేహేంద్రియ సంఘాతమే భోక్తగా అంగీకరించవచ్చును గదా! ఈ బ్రహ్మ కల్పన దేనికి? అనియు ప్రశ్నింపరాదు. ఆ సుప్త పురుషుని శరీరమును ఇటు నటు నొక్కి కదిలించక పూర్వము కూడ ఆ దేహేంద్రియసంఘాతమే యున్నది. అప్పుడు అతడు పలకలేదు. పేషణానంతరము ఆ సంఘాతమున విశేషరూపము ఏర్పడెను. ఎవరో మేల్కొని చైతన్యదీప్తితో అనేక స్ఫురణములతో ఎక్కడ నుండియో వచ్చినట్లు, ఆ శరీరమును పరుండుటకు భిన్నముగా కూర్చుండుట, నిలుచుండుట, ఇష్టమగు విషయములను గ్రహించుట, హితప్రాప్తికై అహిత నివృత్తికై ఆ యా చేష్టలను ఆచరించుట మొదలగు విశేషరూపముతో చూచు చున్నాము. ఇది కేవల సంఘాతధర్మము కాదు. దేహేంద్రియసంఘాత వ్యతిరిక్త మగు బ్రహ్మను అంగీకరించినచో, పేషణ, ఆపేషణకృత మగు సుఖదుఃఖాద్యనుభవము కర్మఫలభేదానుసారముగా ఉపపన్న మగును. సంఘాతమునకు ఇదివఱకు చేసిన కర్మ లేదు గనుక, కర్మసాపేక్షముగా సుఖదుఃఖానుభవభేదము సమర్థించుటకు వీలుపడదు. అట్లే, ఒకే సంఘాతమునందు శబ్దస్పర్శాదులలో పటుత్వ మాంద్యాది భేదములు సంఘాతవాదికి కుదరవు. కనుక, దేహేంద్రియసంఘాతము బ్రహ్మ (ఆత్మ) కాదు. దీనివలన గార్గ్యునికి అభిమతమగు (ఆదిత్యాది) ప్రాణబ్రహ్మ కంటె వేఱుగ ముఖ్యమైన మఱియొక బ్రహ్మ తెలిసికొనవలసియున్నది. ఇదిగాక, ప్రాణము దేహేంద్రియములతో చేరియున్నది. అనేక వస్తువులు ఒకచోట ప్రోగుబడినపుడు అవి వానికంటె భిన్నమైన మఱియొక భోక్తకు ఉపయోగపడుటకు ఒకచోట కూడినవి అని తెలియనగును. మట్టి, యిటుక, స్తంభములు, కొయ్యలు మొదలగునవి గృహనిర్మాణమునకై గృహస్వామి యొక్క భోగమునకు ఒకచోటకు చేరును. ఈ ప్రాణము కూడ గృహనిర్మాణమున స్తంభాదులవలె శరీరములోపల నుండి ఈ శరీరమును నిలబెట్టుచున్నది.

ఈ ప్రాణము బండిచక్రము యొక్క నాభికుండము వలె బండి ఆకులకు చక్రము చివరిభాగమునకు ఆధారముగా నున్నదని యిదివఱకు చెప్పబడినది. కనుక, గృహమునకు స్తంభ కుడ్య తృణ కాష్ఠాది అవయవముల కంటె వేఱుగా సంఘాత వ్యతిరిక్తుడగు యజమానుడు ఉన్నట్లుగానే, ఈ శరీరేంద్రియ ప్రాణములతో గూడిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంఘాతమునందు ఆ దేహేంద్రియ ప్రాణవ్యతిరిక్తముగ ద్రష్ట, శ్రోత, మంత, విజ్ఞాత యయిన బ్రహ్మ, (భోక్త యగు ఆత్మ) ఉన్నాడని అంగీకరించుట న్యాయము. ఈ సంఘాతావయవములకు ఉన్న జన్మ, నాశ, ఆకార కార్యధర్మములు ఈ భోక్త యగు ఆత్మకు వర్తించవు. స్వయముగానే యీ సత్తాస్ఫురణములు కలవాడు. జన్మక్షయాది వికారములు లేనివాడు. అయిన, ప్రాణము ఆదిత్యాది చేతనదేవతా రూపము అని చెప్పియున్నారు కదా! మఱియొక చేతనునికి ఈ చేతన ప్రాణదేవత ఎట్లు గుణభావమును పొందును? ఒక దీపము మఱియొక దీపమునకు ప్రకాశ రూపమున సమాన మగుటచే అంగభావమును పొందదు గదా! అని సంశయింప నవసరము లేదు. శ్రుతియందు నిరుపాధిక చేతనతత్త్వము కేవలము ఉపదేశింప బడుటకు అభిప్రేతమైనది. క్రియాకారక ఫలరూపములతో సోపాధిక చేతనవ్యవహారము అవిద్యాజనితమై యున్నది. ఆ అవిద్యామూలకముగానే క్రియాకారకఫలాత్మకమగు సంసారము సోపాధికాత్మచేత అనుభవింపబడుచున్నది. స్వామిభృత్య భేదవ్యవహారము, అంగాంగిభావము ఉపాధివశముననే కేవలాత్మయందు కలుగుచున్నది. ఉపనిషత్తు నిరుపాధిక బ్రహ్మాత్మతత్త్వమును బోధించుటకు ప్రవృత్తమైనది. 'బ్రహ్మ తే బ్రవాణి' అను ఉపక్రమము 'నైతావతా విదితం భవతి' అను వచనము 'ఏతావదరే ఖల్వమృతత్త్వం' అను ఉపసంహారము శుద్ధబ్రహ్మస్వరూపమునందు తాత్పర్యమును తెలియజేయుచున్నవి. కనుక, ఒక శరీరమున చేతన ప్రాణదేవత భోక్త్రాత్మకు, మఱియొకచేతనునికి ఎట్లు గుణభావము పొందు నను ప్రశ్నకు తావు లేదు. ఆదిత్యాది దేవతలు భోక్త్రాత్మశరీరమునందు ప్రాణేంద్రియాదులు పని చేయుటకు ఉపయోగపడునే గాని, భోక్తలు కారు. సోపాధికులైన చేతనులకు వ్యవహార కాలమున ఉపాధిద్వయ ముండుటచే గుణగుణిభావము యుక్తమే యగును. నిరుపాధికాత్మతత్త్వమును గ్రహించిన తరువాత వ్యవహారాతీతమగు అఖండ బ్రహ్మతత్త్వమునందు ప్రవేశించుట వలన భేదవ్యవహారప్రసక్తి లేదు. ఈ విధముగా ఆదిత్యాది బ్రహ్మలకంటె విలక్షణుడైన విజ్ఞానమయుడు మఱియొకడు ఉన్నాడని తేలినది. ౧॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సహోవాచాజాతశత్రుర్యత్రైష ఏతత్సుప్తోఽభూద్య ఏవ విజ్ఞానమయః పురుషః క్వైష తదాఽభూత్కుత ఏత దాగా దితి తదుహ న మేనే గార్గ్యః. ౧౬

సహోవాచాజాతశత్రు ర్యత్రైష ఏతత్సుప్తోఽభూ ద్య ఏష విజ్ఞానమయః పురుష స్తదేషాం ప్రాణానాం విజ్ఞానేన విజ్ఞానమాదాయ య ఏషోఽన్తర్హృదయ ఆకాశ స్తస్మిఞ్ఛేతే తాని యదా గృహ్ణా త్యథ హైతత్పురుషః స్వపితి నామ తద్గృహీత ఏవ ప్రాణో భవతి గృహీతా వాక్ గృహీతం చక్షు ర్గృహీతగ్ం శ్రోత్రం గృహీతం మనః. ౧౭

శం. భా. స ఏవ మజాతశత్రు ర్వ్యతిరిక్తాత్మాఽస్తిత్వం ప్రతిపాద్య గార్గ్య మువాచ-యత్ర-యస్మిన్కాలే ఏష విజ్ఞానమయః పురుష ఏతత్-స్వపనం సుప్తోఽభూత్ప్రాక్పాణిపేషప్రతిబోధాత్. విజ్ఞానం-విజ్ఞాయతేఽనేనేత్యన్తఃకరణం బుద్ధి రుచ్యతే. తన్మయః-తత్ప్రాయో విజ్ఞానమయః. కింపున స్తత్ప్రాయత్వమ్. తస్మిన్నుపలభ్యత్వం తేన చోపలభ్యత్వ ముపలబ్ధృత్వం చ. కథంపున ర్మయటోఽనేకార్థత్వే ప్రాయార్థ తైవావగమ్యతే. 'స వా అయ మాత్మా బ్రహ్మవిజ్ఞానమయో మనోమయ' ఇత్యేవ మాదౌ ప్రాయార్థ ఏవ ప్రయోగదర్శనా త్పరవిజ్ఞాన వికారత్వస్యాప్రసిద్ధత్వా ద్య ఏష విజ్ఞానమయ ఇతి ప్రసిద్ధపదానువాదా దవయవోపమార్థయో శ్చాత్రాసమ్భవా త్పారిశేష్యా త్ప్రాయార్థతైవ. తస్మాత్సఙ్కల్ప వికల్పాద్యాత్మక మన్తఃకరణం-తన్మయ ఇత్యేతత్. పురుషః-పురి శయనాత్.

క్వైవ తదాఽభూదితి ప్రశ్నః స్వభావ జిజ్ఞాపయిషయా. ప్రాక్ప్రతిబోధా త్క్రియాకారక ఫలవిపరీతస్వభావ ఆత్మేతి కార్యాభావేన దిదర్శయిషితమ్. నహి ప్రాక్ప్రతిబోధా త్కర్మాదికార్యం సుఖాదికం చ న గృహ్యతే. తస్మా దకర్మ ప్రయుక్తత్వాత్ తథా స్వాభావ్య మేవాత్మనోఽవగమ్యతే-యస్మిన్ స్వాభావ్యే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభూత్, యతశ్చ స్వాభావ్యా త్ప్రచ్యుత స్సంసారీ స్వభావవిలక్షణ ఇతి. ఏత ద్వివక్షయా పృచ్ఛతి గార్గ్యం ప్రతి భానరహితం బుద్ధివ్యుత్పాదనాయ క్వైష తదాఽభూ త్కుత ఏతదాగాదితి. ఏతదుభయం గార్గ్యేణైవ ప్రష్టవ్య మాసీత్-తథాఽపి గార్గ్యేణన పృష్టమితి నోదాస్తేఽజాతశత్రుః-ఏవేతి ప్రవర్తతే-జ్ఞాపయిష్యా మ్యేవేతి ప్రతిజ్ఞాతత్వాత్. ఏవమసౌ వ్యుత్పాద్యమానోఽపి గార్గ్యో యత్రైష ఆత్మాఽభూత్ప్రాక్ప్రతిబోధా ద్యతశ్చైత దాగమన మాగాత్, - ఉభయం న వ్యుత్పేదే ఏవ వక్తుంవా ప్రష్టుంవా గార్గ్యో హ న మేనే-న జ్ఞాతవాన్. ౧౬

సహోవాచాజాతశత్రు ర్వివక్షితార్థ సమర్పణాయ. యత్రైవ ఏతత్సుప్తోఽభూ ద్య ఏష విజ్ఞానమయః పురుషః క్వైష తదాఽభూత్ కుత ఏత దాగాదితి యద పృచ్ఛామ-తచ్ఛృణూచ్యమానం యత్రైషఏతత్సుప్తోఽభూత్-తదా-తస్మిన్కాలే ఏషాం-వాగాదీనాం ప్రాణానాం విజ్ఞానేన-అన్తఃకరణగతాభివ్యక్త విశేషవిజ్ఞానేనోపాధి స్వభావ జనితేనాదాయ విజ్ఞానం-వాగాదీనాం స్వస్వ విషయగత సామర్థ్యం గృహీత్వా య ఏషోఽన్తః-మధ్యే హృదయే హృదయస్థాకాశో యః. ఆకాశశబ్దేన పర ఏవ స్వ ఆత్మోచ్యతే. తస్మిన్ స్వ ఆత్మన్యాకాశే శేతే స్వాభావికేఽసాంసారికే. న కేవల ఆకాశ ఏవ శ్రుత్యన్తరసామర్థ్యాత్ 'సతా సోమ్య తదా సమ్పన్నో భవ'తీతి. లిఙ్గో పాధిసమ్బన్ధకృతం విశేషాత్మస్వరూప ముత్సృజ్యావిశేషే స్వాభావిక ఆత్మన్యేవ వర్తత ఇత్యభిప్రాయః. యదా శరీరేన్ద్రియాధ్యక్షతా ముత్సృజతి-తదాఽసౌ స్వాత్మని వర్తత ఇతి కథ మవగమ్యతే? నామప్రసిద్ధ్యా. కాఽసౌ నామప్రసిద్ధిరితి. ఆహ - తాని-వాగాదివిజ్ఞానాని యదా-యస్మిన్కాలే గృహ్ణాతి-ఆదత్తే. అథ-తదా-హ ఏత త్పురుషః స్వపితి నామ-ఏతన్నామాస్య పురుషస్య తదా ప్రసిద్ధం భవతి. గౌణ మేవాస్య నామ భవతి-స్వమేవాత్మాన మపీతి-అపిగచ్ఛతీతి స్వపితీత్యుచ్యతే. సత్యమ్-స్వపితీతి నామప్రసిద్ధ్యా ఆత్మనః సంసార ధర్మవిలక్షణం రూప మవగమ్యతే-నత్వత్ర యుక్తిర స్తీత్యాశఙ్క్యాహ-తత్-తత్ర స్వాపకాలే గృహీత ఏవ ప్రాణో భవతి - ప్రాణ ఇతి ఘ్రాణేన్ద్రియమ్. వాగాదిప్రకరణాత్. వాగాదిసమ్బన్ధే హి సతి తదుపాధి త్వా దస్య సంసారధర్మిత్వం లక్ష్యతే-వాగాదయ శ్చోపసంహృతా ఏవ తదా తేన. కథం? గృహీతా వాక్. గృహీతం చక్షుః. గృహీతం శ్రోత్రమ్. గృహీతం మనః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తస్మాదుపసంహృతేషు వాగాదిషు క్రియాకారక ఫలాత్మతాభావాత్ స్వాత్మస్థ ఏవాత్మా భవతీ త్యవగమ్యతే. ౧౭

'సహోవాచ అజాతశత్రుః .... తదుహ న మేనే గార్గ్యః'

భా. ప్ర. ఆ అజాతశత్రువు ఈవిధముగా దేహేంద్రియ ప్రాణవ్యతిరిక్త మగు ఆత్మయున్నదని నిరూపించి, గార్గ్యునితో పలికెను. ఈ విజ్ఞానమయుడగు ఆత్మ నిద్రపోయినపుడు ఎచ్చట ఉండెను? తట్టి లేపినతరువాత ఎచటనుండి వచ్చెను? అని ప్రశ్నించెను. ఆ ప్రశ్నలకు భావము, ఉత్తరమును స్ఫురింపక గార్గ్యుడు ఊరకుండెను.

ఇచట విజ్ఞానమయు డనగా, బుద్ధి ఉపాధిగా గలవాడు. విజ్ఞాన మనగా బుద్ధి. దానియందు ప్రతిఫలించిన ఆత్మ, ఆ బుద్ధిధర్మములనే తన యందు ఆపాదించు కొను సంసారి జీవుడు అని అర్థము గ్రహించవలెను. అంతేకాని, 'విజ్ఞానం బ్రహ్మ తద్వికారః జీవః' విజ్ఞాన మనగా బ్రహ్మ, ఆ బ్రహ్మయొక్క వికారము జీవు డని అర్థము చెప్పరాదు. నిరవయవమగు బ్రహ్మకు జీవుడు వికారము కానేరడు. కనుక 'మయట్' ప్రాచుర్యార్థకము. బహుళములైన బుద్ధిధర్మములను తాదాత్మ్యాభి ధ్యానచే తనయందు ఆరోపించుకొను చేతనాత్మ విజ్ఞానమయుడు, శరీరమునందున్న వాడు కనుక 'పురి శయనాత్ పురుషః' పురుషసంజ్ఞ కలిగినవాడు.

ఈ ప్రశ్నలు వేయుటలో అజాతశత్రువు యొక్క అభిప్రాయము బుద్ధి స్ఫురణము లేని గార్గ్యుని, బ్రహ్మవిజ్ఞానసంపన్నునిగా చేయుటకొఱకై యున్నది. సుషుప్తిసమయమున, ఏ పనియు చేయుటలేదు, ఏ కర్మఫలమును అనుభవించుట లేదు. కనుక, అచట ఆత్మ, స్వభావముతో ప్రకాశించుచున్నాడు. జాగ్రత్స్వప్నములు వచ్చుటతోడనే, స్వభావమునుండి ప్రచ్యుతుడై దేహేంద్రియప్రాణాది వ్యాపారమును, ఉపాధిధర్మమును ఆరోపించుకొని, స్వభావవిలక్షణుడుగా సంసారిగా కన్పట్టు చున్నాడు. ఈవిధముగా ఆత్మతత్త్వమును సుప్తపురుషుని ఆధారముగా చేసికొని, బోధించుట కుపక్రమించెను. ఇచట 'క్వ ఏష తదాఽభూత్' ఈ నిద్రించిన పురుషుడు ఎచ్చట ఉండెను? అని అధికరణ (ఆధారము) ప్రశ్న అయియున్నది. 'కుత ఏత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్వాగాత్' అను ప్రశ్న అపాదాన (అవధి) ప్రశ్న అయి యున్నది. నిజముగా ఈ రెండు ప్రశ్నలను శిష్యుడైన గార్గ్యుడే వేయవలసియుండగా స్ఫురించక గార్గ్యుడు అడుగలేదు. శిష్యుడు అడుగలేదు కదా! అని, ఆచార్యుడైన అజాతశత్రువు ఔదా సీన్యమును వహింపక, అనుగ్రహముతో తానే ఆ ప్రశ్నలను అందించి వానికి ఉత్తరమును తానే చెప్పుటకు మొదలుపెట్టుచున్నాడు. ౧౬

విజ్ఞానమయాత్మ స్థానము-'స్వపితి' శబ్దనిర్వచనము :

సహోవాచ అజాతశత్రుః యత్రైష ఏతత్సుప్తః అభూత్ ....
గృహీతం శ్రోత్రం గృహీతం మనః'

ఆ అజాతశత్రువు ఇట్లు పలికెను. ఈ విజ్ఞానమయపురుషుడు సుషుప్తిదశను చేరుకొనినపుడు వాగాదీంద్రియముల యొక్క శబ్దాదివిజ్ఞానమును అంతఃకరణము నందు అభివ్యక్తమగు విశేషవిజ్ఞానముతో వాగాదీంద్రియ విషయగ్రహణ సామర్థ్య మును తీసికొని హృదయమధ్యమున నున్న ఆకాశమును చేరుకొని, ఆ ఆకాశము నందే శయనించుచున్నాడు. ఇచట ఆకాశ మనగా, తన స్వరూపమగు పరమాత్మయే అయి యున్నది. ఆ పరమాత్మ అసంసారస్వభావము కలవాడు 'సతా సౌమ్య తదా సంపన్నో భవతి' అను మఱియొక శ్రుతి కూడ జీవుడు సుషుప్తిసమయమున పరమాత్మతో కలియుచున్నాడు (పరమాత్మయందుండును) అని చెప్పుచున్నది. అనగా ఈ జీవునకు లింగశరీరోపాధిసంబంధము కలుగనంతవరకు అసంసారి స్వభావముతో పరమాత్మస్వరూపుడే అయి యున్నాడు. సూక్ష్మశరీరోపాధిసంబంధము (అభిమానము) వచ్చిన తరువాత కర్తృ, భోక్తృ, సంసారి విశేష ఆత్మస్వరూప మును ధరించుచున్నాడు. శరీరేంద్రియములకు అధ్యక్షుడగుచున్నాడు. సుషుప్తి సమయమున సూక్ష్మశరీరసంబంధము వీడగానే, సంసారివిశేషాత్మస్వరూపమును, శరీరేంద్రియాధ్యక్షతను వదలిపెట్టి తన స్వరూపమైన పరమాత్మయందే యుండును. ఇదిగాక, ఇతనికి గల 'అయం స్వపితి' స్వపితి అను నామము యొక్క ప్రసిద్ధిచేత గూడ, అసంసారి యగు పరమాత్మ యొక్క స్వభావము విదిత మగుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎప్పుడు (సుషుప్త్యవస్థయందు) వాగాది విజ్ఞానములను ఆ యింద్రియముల యొక్క సామర్థ్యమును తాను తీసికొనునో, అప్పుడు ఈ పురుషుడు 'స్వపితి' అని వ్యవహరింపబడుచున్నాడు. 'స్వం అపి ఏతి' తన సహజరూపమునే (ఆత్మనే) చేరుచున్నాడు, లయము చెందుచున్నాడు. అసంసారి పరమాత్మ స్వరూపముతో ప్రకట మగుచున్నాడు అను అర్థముచే ఆత్మకు సంసారధర్మవిలక్షణస్వభావము తెలియబడుచున్నది. సుషుప్తికాలమున ఘ్రాణేంద్రియము గ్రహింపబడును. వాగింద్రియము గ్రహింపబడును. చక్షురింద్రియము, శ్రోత్రేంద్రియము, మనస్సు గ్రహింపబడుచున్నవి. ఈ యింద్రియములు పని చేయుచున్నపుడే ఆత్మయందు క్రియాకారక ఫలభావము, సంసారిత్వము గోచరించును. ఉపాధివినిర్ముక్త దశయందు ఆత్మ అసంసారి స్వభావుడే అయియున్నాడు. ౧౭

బ్రా. స యత్రైతత్స్వప్న్యయా చరతి తే హాస్య లోకాస్తదుతేవ మహారాజో భవత్యుతేవ మహాబ్రాహ్మణ ఉతేవోచ్చావచం నిగచ్ఛతి స యథామహారాజో జానపదాన్ గృహీత్వా స్వే జనపదే యథాకామం పరివర్తత ఏవమేవైష ఏతత్ప్రాణాన్ గృహీత్వా స్వే శరీరే యథాకామం పరివర్తతే. ౧౮

అథ యదా సుషుప్తో భవతి యదా న కస్య చన వేద హితా నామ నాడ్యో ద్వాసప్తతి సహస్రాణి హృదయాత్పురీతత మభిప్రతిష్ఠన్తే తాభిః ప్రత్యవసృప్య పురీతతి శేతే స యథా కుమారో వా మహారాజో వా మహాబ్రాహ్మణో వాఽతిఘ్నీ మానన్దస్య గత్వా శయీతైవ మేవైష ఏతచ్ఛేతే. ౧౯

శం. భా. నను దర్శనలక్షణాయాం స్వప్నావస్థాయాం కార్య కరణవియోగేఽపి సంసారధర్మిత్వ మస్య దృశ్యతే-యథా చ జాగరితే సుఖీ దుఃఖీ బన్ధు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వియుక్తః శోచతి ముహ్యతే చ. తస్మా చ్ఛోకమోహ ధర్మవానేవాయమ్, నాస్య శోకమోహాదయః సుఖదుఃఖాదయశ్చ కార్యకరణసంయోగజనిత భ్రాన్త్యధ్యారోపితా ఇతి. న-మృషాత్వాత్. సః-ప్రకృత ఆత్మా యత్ర-యస్మిన్కాలే దర్శనలక్షణయా స్వప్నయా-స్వప్నవృత్త్యా చరతి-వర్తతే. తదా తే హ అస్య లోకాః-కర్మఫలాని. కే తే. తత్-తత్ర ఉత-అపి మహారాజ ఇవ భవతి. సోఽయం మహారాజత్వ మేవ జాగరిత ఇవ. తథా మహాబ్రాహ్మణ ఇవ. ఉత ఇవ-అపి ఉచ్చావచం - దేవత్వాది. అవచం చ-తిర్యక్త్వాది. ఉచ్చమివావచమివ నిగచ్ఛతి.

మృషైవ మహారాజత్వాదయోఽస్య లోకాః-ఇవ శబ్దప్రయోగా ద్వ్యభిచార దర్శనాచ్చ. తస్మాన్న బన్ధువియోగాదిజనిత శోకమోహాదిభిః స్వప్నే సమ్బధ్యత ఏవ. నను చ యథా జాగరితే జాగ్రత్కాలావ్యభిచారిణో లోకాః-ఏవం స్వప్నేఽపి తేఽస్య మహారాజత్వాదయో లోకాః స్వప్నకాలభావినః స్వప్నకాలవ్యభిచారిణ ఆత్మ భూతా ఏవ-నత్వవిద్యాధ్యారోపితా ఇతి. నను చ జాగ్రత్కార్యకరణాత్మత్వం దేవతాత్మత్వం చావిద్యాధ్యారోపితం న పరమార్థ ఇతి వ్యతిరిక్త విజ్ఞానమయాత్మ ప్రదర్శనేన దర్శితమ్. తత్కథం దృష్టాన్తత్వేన స్వప్నలోకస్య మృత ఇవోజ్జీవి ష్యన్ ప్రాదుర్భవిష్యతి. సత్యం-విజ్ఞానమయే వ్యతిరిక్తం కార్యకరణ దేవతాత్మత్వ ప్రదర్శన మవిద్యాధ్యారోపితం శుక్తికాయామివ రజతత్వదర్శన మిత్యేతత్సిధ్యతి వ్యతిరిక్తాత్మాస్తిత్వ ప్రదర్శనన్యాయేనైవ-న తు తద్విశుద్ధిపరతయైవ న్యాయ ఉక్త ఇతి అసన్నపి దృష్టాన్తో జాగ్రత్కార్యకరణ దేవతాత్మత్వదర్శనలక్షణం పునరుద్భా వ్యతే. సర్వోహి న్యాయః కించిద్విశేషణ మపేక్షమాణోఽపునరుక్తీభవతి.

న తావత్స్వప్నే అనుభూత మహారాజత్వాదయో లోకా ఆత్మభూతాః - ఆత్మనోఽన్యస్య జాగ్రత్ప్రతిబిమ్బభూతస్య లోకస్య దర్శనాత్. మహారాజ ఏవ తావ ద్వ్యస్త సుప్తాసు ప్రకృతిషు పర్యఙ్కే శయానః స్వప్నాన్పశ్య న్నుపసంహృత కరణం పున రుపగతప్రకృతిం మహారాజ మివాత్మానం జాగరిత ఇవ పశ్యతి యాత్రాగతం భుఞ్జానమివ చ భోగాన్-న చ తస్య మహారాజస్య పర్యఙ్కే శయానా ద్వితీయోఽన్యః ప్రకృత్యుపేతో విషయే పర్యటన్నహని లోకే ప్రసిద్ధోఽసి-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యమసౌ సుప్తః పశ్యతి. నచోపసంహృతకరణస్య రూపాదిమతో దర్శన ముపపద్యతే. నచ దేహే దేహాన్తరస్య తత్తుల్యస్య సమ్భవోఽస్తి-దేహస్థస్యైవ హి స్వప్న ప్రదర్శనమ్.

సను పర్యఙ్కే శయానః పథి ప్రవృత్త మాత్మానం పశ్యతి. స బహిః స్వప్నాన్ పశ్యతి ఇత్యేతదాహ-స మహారాజో జానపదాన్-జనపదే భవాన్ రాజోప కరణభూతాన్ భృత్యా సన్యాంశ్చ గృహీత్వా-ఉపాదాయ స్వే ఆత్మీయఏవ జయాది నోపార్జితే జనపదే యథాకామం-యో యః కామోఽస్య యథాకామమ్. ఇచ్ఛాతో పరివర్తత ఇత్యర్థః. ఏవమేవ ఏషః-విజ్ఞానమయః. ఏతదితి క్రియావిశేషణమ్. ప్రాణాన్ గృహీత్వా-జాగరితస్థానేభ్యః ఉపసంహృత్య స్వే శరీరే-స్వఏవ దేహే. న బహిః. యథాకామం పరివర్తతే-కామకర్మభ్యా మున్భాసితాః పూర్వానుభూత వస్తు సదృశీ ర్వాసనా అనుభవతీత్యర్థః. తస్మాత్స్వప్నే మృషాఽధ్యారోపితా ఏవాత్మ భూతత్వేన లోకా అవిద్యమానా ఏవ సన్తః. తథా జాగరితేఽపీతి ప్రత్యేతవ్యమ్. తస్మాద్విశుద్ధోఽక్రియాకారక ఫలాత్మకో విజ్ఞానమయ ఇత్యేతత్సిద్ధమ్. యస్మా ద్దృశ్యన్తే ద్రష్టుర్విషయభూతాః క్రియాకారకఫలాత్మకాః కార్యకరణలక్షణా లౌకికా స్తథా స్వప్నేఽపి. తస్మా దన్యోఽసౌ దృశ్యేభ్యః స్వప్నజాగరితలోకేభ్యో ద్రష్టా విజ్ఞానమయో శుద్ధః. ౧౮

దర్శనవృత్తౌ స్వప్నే వాసనారాశే ర్దృశ్యత్వా దతద్ధర్మతేతి విశుద్ధతాఽవగతా. ఆత్మన స్తత్ర 'యథాకామం పరివర్తత' ఇతి కామవశాత్పరివర్తన ముక్తమ్. ద్రష్టు ర్దృశ్యసమ్బన్ధ శ్చాస్య స్వాభావిక ఇత్యశుద్ధతా శఙ్క్యతే-అత స్తద్విశుద్ధ్యర్థమాహ-అథ యదా సుషుప్తో భవతి-యదా స్వప్న్యయా చరతి-తదాఽప్యయం విశుద్ధ ఏవ. అథ-పునర్యదా-హిత్వా దర్శనవృత్తిం స్వప్నం యదా-యస్మిన్కాలే సుషుప్తః. సుష్ఠు సుప్తః సంప్రసాదం స్వాభావ్యం గతో భవతి-సలిలమివాన్యసమ్బన్ధకాలుష్యం హిత్వా స్వాభావ్యేన ప్రసీదతి. కదా సుషుప్తో భవతి. యదా-యస్మిన్కాలే న కస్యచ న-న కించనేత్యర్థః. వేద-విజానాతి. కస్యచన వా శబ్దాదేః సమ్బన్ధి వస్త్వన్తరం కించన వేదేత్యధ్యాహార్యమ్. పూర్వంతు న్యాయ్యమ్. సుప్తేతు విశేషజ్ఞానాభావస్య వివక్షి తత్వాత్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏవంతావ ద్విశేషవిజ్ఞానాభావే సుషుప్తో భవతీత్యుక్తమ్. కేన పునః క్రమేణ సుషుప్తో భవతీతి. ఉచ్యతే-హితానామ-హితఫలప్రాప్తినిమిత్తత్వా న్నాడ్యో హితా ఉచ్యన్తే. హితా ఇత్యేవం నామ్న్యో నాడ్యః-సిరాః దేహస్యాన్నరస విపరిణామభూతాః. తాశ్చ ద్వాసప్తతి సహస్రాణి-ద్వే సహస్రేఽధికే సప్తతిశ్చ సహస్రాణి. తాని ద్వాసప్తతి సహస్రాణి నాడీనాం హృదయాత్-హృదయం నామ మాంసపిణ్డః. తస్మాన్మాంసపిణ్డా త్పుణ్డరీకాకారాత్. పురీతతం హృదయపరివేష్టన మాచక్షతే. తదుపలక్షితం శరీర మిహ పురీతచ్ఛబ్దేనాభిప్రేతమ్. పురీతత మభిప్రతిష్ఠన్త ఇతి-శరీరం కృత్స్నం వ్యాప్నువన్త్యోఽశ్వత్థపర్ణరాజయ ఇవ బహిర్ముఖాః ప్రవృత్తా ఇత్యర్థః.

తత్ర బుద్ధే రన్తఃకరణస్య హృదయం స్థానమ్. తత్ర బుద్ధితన్త్రాణి చేతరాణి బాహ్యాని కరణాని. తేన బుద్ధిః కర్మవశాచ్ఛ్రోత్రాదీని తాభి ర్నాడీభి ర్మత్స్యజాలవత్కర్ణ శష్కుల్యాది స్థానేభ్యః ప్రసారయతి, ప్రసార్య చాధితిష్ఠతి జాగరితకాలే. తాం విజ్ఞానమయోఽభివ్యక్త స్వాత్మ చైతన్యావభాసతయా వ్యాప్నోతి, సఙ్కోచనకాలే చ తస్యా అనుసఙ్కుచతి. సోఽస్య విజ్ఞానమయస్య స్వాపః. జాగ్రద్వికాసానుభవో భోగః-బుద్ధ్యుపాధి స్వభావానువిధాయీ హి సః-చన్ద్రాది ప్రతిబిమ్బ ఇవజలాద్యనువిధాయీ. తస్మాత్తస్యాః బుద్ధే ర్జాగ్రద్విషయాయా స్తాభి స్తాభి ర్నాడీభిః ప్రత్యవసర్పణమను ప్రత్యవసృప్య పురీతతి-శరీరే శేతే-తిష్ఠతి. తప్తమివ లోహపిణ్డమవిశేషేణ సంవ్యాప్యాగ్నివచ్ఛరీరం సంవ్యాప్య వర్తత ఇత్యర్థః. స్వాభావిక ఏవ స్వాత్మని వర్తమానోఽపి కర్మానుగత బుద్ధ్యనువృత్తిత్వా త్పురీతతి శేత ఇత్యుచ్యతే. నహి సుషుప్తికాలే శరీరసమ్బన్ధోఽస్తి-తీర్ణోహి తదా సర్వాన్ శోకాన్ హృదయస్యేతి వక్ష్యతి.

సర్వసంసారదుఃఖవియుక్తేయ మవస్థేత్యత్ర దృష్టాన్తః-స యథా కుమారో వా-అత్యన్తబాలో వా మహారాజో వా-అత్యన్త వశ్యప్రకృతి ర్యథోక్తకృత్ మహాబ్రాహ్మణో వా-అత్యన్త పరిపక్వ విద్యావినయసమ్పన్నోఽతిఘ్నీం - అతిశయేన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుఃఖం హన్తీత్యతిఘ్నీ ఆనన్దస్యావస్థా-సుఖావస్థా. తాం ప్రాప్య-గత్వా శయీత-ఆపతిష్ఠేత. ఏషాంచ కుమారాదీనాం స్వభావస్థానాం సుఖం నిరతిశయం ప్రసిద్ధం లోకే-విక్రియమాణానాం హి తేషాం దుఃఖం న స్వభావః-తేన తేషాం స్వాభావిక్యవస్థా దృష్టాన్తత్వేనోపాదీయతే-ప్రసిద్ధత్వాత్. న తేషాం స్వాప ఏవాభిప్రేతః - స్వాపస్య దార్ష్టాన్తికత్వే న వివక్షితత్వా ద్విశేషేహి సతి దృష్టాన్త దార్ష్టాన్తికభేదః స్యాత్ - తస్మాన్న తేషాం స్వాపో దృష్టాన్తః. ఏవమేవ-యథాఽయం దృష్టాన్తః. ఏషః-విజ్ఞానమయః ఏతత్-శయనం శేత ఇతి. ఏతచ్ఛబ్దః క్రియావిశేషణార్థః. ఏవమయం స్వాభావికే స్వ ఆత్మని సర్వసంసారధర్మాతీతో వర్తతే స్వాపకాల ఇతి. ౧౯

స్వప్నవృత్తి స్వరూపము :

స యత్ర ఏతత్ స్వప్నయ్యా చరతి తేహాస్య లోకాః ....
స్వే శరీరే యథాకామం పరివర్తతే.

భా. ప్ర. స్వప్నావస్థయందు శరీరేంద్రియసంబంధము లేకపోయినను జాగ్రదవస్థయందువలె సుఖమును, దుఃఖమును, బంధువియోగముచే శోకమోహాదు లను అనుభవించుచున్నట్లు ఈ ఆత్మ కనబడుచున్నాడు. కనుక, జీవాత్మకు సంసా రము స్వాభావికమే, ఔపాధికము కాదు అని యేల భావించరాదు ? అను ఆశంకకు సమాధానము ఈ ఖండిక యందు ఈయబడుచున్నది.

ఆ ఆత్మ స్వప్నదర్శనవృత్తితో నున్న సమయమున, ఇతని యొక్క కర్మ ఫలములు (లోకములు) ఉత్పన్నములగును. అవి యేవన, మహాబ్రాహ్మణుని వలెను, దేవతలవలెను, పశ్వాదులవలెను అగును. జాగ్రత్తునందు మహారాజు కాకపోయినను తాను మహారాజు నని స్వప్నానుభవము కలిగియున్నాడు. ఇట్లే, మహాబ్రాహ్మణత్వ, దేవతాత్వములను గూడ స్వప్నమునందు అనుభవించినను తిరిగి జాగ్రద్దశలో వాటిని వదలిపెట్టుచున్నాడు. కనుక, ఆ మహారాజత్వాదులు మిథ్యా భూతములు. లేనివాటినే అనుభవించితిని అని గ్రహించుచున్నాడు. ఆ విధముగానే స్వప్నమున అనుభవించిన సుఖ, దుఃఖ, శోక, మోహాదులు కూడ జాగ్రత్కాలము నందు అనువర్తించవు. అందువలన మిథ్యాభూతములు. ఈ సుఖదుఃఖసంసారము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వాభావికమైనచో, తిరిగి జాగ్రదవస్థయందును అనువర్తించవలసి యుండును. అట్లు జరుగుటలేదు గనుక, అనుస్యూతమగు ఆత్మ అసంసారియే. ఆత్మకు సంసారము స్వాభావికము కాదు.

పూర్వము విజ్ఞానమయుడు ఆత్మ అని నిరూపించు సందర్భమున జాగ్రత్కాలమునందు శరీర ఇంద్రియాత్మత్వము, దేవతాత్మత్వము, అవిద్య అధ్యారోపితమే గాని, యథార్థము కాదు అని నిరూపింపబడినది. అచటనే, శరీరేంద్రియ దేవతా వ్యతిరిక్త ఆత్మస్వరూపము తెలియబడినందున, మరల నిచట ఆ విషయమునే స్వప్నదృష్టాంతముచే చనిపోయినవానిని బ్రతికించినట్లుగా తిరిగి అదే ప్రశ్న వేయుట యేల? నిజమే! దేహద్వయమునుండి వివేకము ఆత్మకు పూర్వము చూపబడినది. కాని, ఆ ఆత్మ శుద్ధమైనది. అసంసారిస్వభావము కలది అను విషయము స్పష్టముగా పేర్కొనబడలేదు. ఇచట, స్వప్నసత్యత్వశంకతో మిథ్యాత్వమును మహారాజాది దృష్టాంతముల ద్వారా నిరూపించి మిథ్యాభూతములగు జాగ్రత్స్వప్న వ్యవహార స్పర్శ లేనివాడు ఆత్మ అని, విశుద్ధి స్పష్టముగా ప్రదర్శింపబడినది. స్వప్నమిథ్యాత్వ మెట్లన, మహారాజే రాత్రిసమయమున ప్రజలు, సచివాదులు నిద్రించియుండగా ప్రక్కమీద పరుండి స్వప్నమును చూచును.

చక్షురాదీంద్రియములు ఉపసంహారము చేయబడినను, కలలో గూడ తాను మహారాజు, సచివులు, సేనాపతులు, జాగ్రత్కాలమునందు వలె పరివృతులైనట్లు, చైత్రయాత్రకు బయలుదేరి ఆ భోగములను అనుభవించుచున్నట్లు కల గనును. ఆ సమయమున ప్రక్కమీద మహారాజు ఒక్కడే. రెండవ మహారాజు లేడు, పరివారము లేదు, పర్యటనము లేదు. స్వప్నమే యథార్థమైనచో ఇంద్రియములు పనిచేయకయే, గమన, దర్శన సంభాషణాది వ్యవహారము ఉపపన్నము కాదు గదా! ఇదిగాక, దేహము లోపల ఈ స్వప్నమును చూచుచున్నాడు. అక్కడ కనబడిన రథగజాదులు, పరివారము దేహము లోపల పట్టరు గదా! పరుండినవాడు మార్గమున పయనించుట గూడ యథార్థ మెట్లగును? కనుక, స్వప్నపదార్థము లన్నియు కల్పితములు, మిథ్యాభూతములు. అట్లే, జాగ్రత్పదార్థములు కూడ స్వప్నమునందు అనువర్తించకపోవుట వలన, దృశ్యములగుట వలన మిథ్యాభూతములే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ మహారాజు తన భృత్యులను, అధికారులను వెంట తీసికొని పరాక్రమముచే జయించిన దేశమునందు యథేష్టముగా సంచారము చేయును. ఆ విధముగానే యీ విజ్ఞానమయుడగు ఆత్మ ఇంద్రియములను జాగ్రత్ స్థానములనుండి ఉపసంహారముచేసి తన శరీరమునందే లోపల కామకర్మవాసనారూపములను అనుభవించును. దేహమునుండి వెలుపలకు వచ్చి జాగ్రత్పదార్థములను చూచుట లేదు. లోపల తాను చూచిన వస్తువులకు తగిన చోటు లేదు. కాలభేదము కూడ (రాత్రి పరుండిన వాడు పగటి సమయమున విహారము చేయుచున్నట్లు కూడ) కనపడును. ఈవిధముగా స్వప్నపదార్థ మిథ్యాత్వము గ్రహించిన మీదట 'జాగ్రత్ప్రపంచో మిథ్యా, దృశ్యత్వాత్ స్వప్నప్రపంచవత్' అని జాగ్రత్పదార్థములకు గూడ మిథ్యాత్వము తెలియవలెను. దీనివలన ఆత్మ విజ్ఞానమయుడు, విశుద్ధుడు, వాస్తవముగా క్రియాకారక ఫలసంబంధము లేనివాడు అని సిద్ధించుచున్నది. ౧౮

సుషుప్తి స్వరూపము :

'అథ యదా సుషుప్తో భవతి ....
ఆనందస్య గత్వా శయీత ఏవ మేవైషః ఏతచ్ఛేతే'.

స్వప్నమునందు కనిపించిన పదార్థములు వాసనారూపములు అయినందున వాస్తవముగా ఆ పదార్థములతో ఆత్మకు సంబంధము లేదు అని విశుద్ధత ప్రదర్శింపబడినది కాని 'యథా కామం పరివర్తతే' అని చెప్పుటవలన ద్రష్టృ దృశ్యసంబంధము గోచరించుటచే అది ఆత్మకు స్వాభావికము అని తలంచినపుడు మరల అవిశుద్ధి శంకకు అవకాశము ఏర్పడుచున్నది. దానిని నివారించుటకై యీ ఖండిక ప్రవృత్తమైనది.

అనంతరము; అనగా స్వప్నదర్శనము ఆగిపోయిన తరువాత, ఆత్మ గాఢముగ అంతఃకరణ వృత్తిరహిత స్థితిని, ప్రసన్నతను, ఆత్మస్వభావస్థితిని పొందును. బురదనీరు తేరుకొనినట్లు విషయసంబంధ కాలుష్యమును వీడి స్వభావస్థితిని పొందును. బాహ్యవిషయములను గాని, ఆంతర మనోవృత్తులనుగాని కలిగియుండడు. ఏ విషయమును గ్రహింపడు. అపుడు ఆ ఆత్మ (విజ్ఞానమయుడు) శరీరము లోపల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హృదయదేశము నుండి దూరముగా ప్రసరించిన 'హిత' సంజ్ఞ గల డెబ్బదిరెండు వేల నాడులనుండి వెనుదిరిగి 'పురీతత్' వేష్టనము కల శరీరదేశమందు శయనించును. బాలుడు, మహారాజు, పరిపక్వ విజ్ఞాన వినయసంపద గల మహాబ్రాహ్మణుడు ఎట్లు పరమ సుఖమును అనుభవింతురో, ఆ విధముగా ఈ విజ్ఞానమయుడు ఆ సుషుప్తి సమయమున దుఃఖస్పర్శ లేక పరమానందమును అనుభవించుచు పరుండును. స్వాభావికమగు ఆత్మస్వరూపమున నున్నందున సంసారధర్మములకు అతీతుడుగా నుండును.

వివరణము : శరీరమునందు అన్నరస పరిణామములైన డెబ్బదిరెండు వేలనాడులు (శిరలు) కలవు. ఇవి హృదయదేశము నుండి శరీరము క్రిందికి, పైకి సర్వత్ర వ్యాపించి యుండును. ఈ నాడులు జీవునకు హితమును కూర్చుచున్నవి గనుక 'హిత' అను సంజ్ఞ కలవి. హృదయము బుద్ధికి (అంతఃకరణమునకు) స్థానము. శ్రోత్రాదీంద్రియము లన్నియు ఈ బుద్ధి చెప్పినట్లు నడుచుకొనును. బుద్ధి యీ యింద్రియములను జీవకర్మానుసారముగ నాడుల ద్వారా ఇంద్రియగోళస్థానముల వద్దకు వచ్చి జాలరి వలను విసరివేసినట్లు, విషయదేశములకు ఈ యింద్రియములను విసరివేయును. ఇంద్రియములద్వారా విషయాకారవృత్తి ధరించిన బుద్ధి విజ్ఞానమయ ఆత్మచైతన్యాభాసవ్యాప్త మగును. ఇది జాగ్రత్కాలభోగమై యున్నది. ఇక, స్వప్నమునందు బాహ్యేంద్రియములు విషయమును గ్రహించవు. అంతఃకరణమే లోపల నిఖిల విషయరూపములను ధరించి సాక్షిచైతన్యాభాస్య మగును. ఈ దశ యందు బాహ్యేంద్రియవృత్తి సంకోచము జరుగును. సుషుప్తిసమయమున బాహ్య విషయములనుండి వెనుదిరిగి శరీరదేశమునకు చేరుకొని, తాను గూడ వృత్తిరహిత మగును. ఆ సమయమున తప్త లోహపిండము (కాలిన యినుప ముద్ద) అగ్నిచే వ్యాప్తమైనట్లు శరీరము ఆత్మచైతన్యవ్యాప్తమై యుండును. కాని, బుద్ధి వృత్తి రహితమైనందున, బుద్ధిద్వారక శరీసంబంధము లేదు. 'పురీతతి శేతే' అను వచనము సుషుప్తిసమయమున ఆత్మకు వ్యవహారహేతువగు బుద్ధిసంబంధము తొలగిపోయినది అని చెప్పుచున్నది. ఆ సమయమున, బుద్ధివలన కలుగు శోక,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుఃఖాది సంసార ధర్మములు వాటబడినవి, అనగా అనుభవించుటలేదు. అపుడు ఆత్మ, స్వభావముతో ప్రకట మగుచున్నది.

ఈ సుషుప్తాత్మకు దృష్టాంతములుగా జాగ్రద్దశలోనే ఎక్కువగా సుఖ మనుభవించు బాల, మహారాజ, మహాబ్రాహ్మణులు ఈయబడినారు. లోకమునందు వీరు అధిక సుఖమును అనుభవించువారుగా ప్రసిద్ధులు. అంతేకాని, వారు నిద్ర పోయినపుడు దృష్టాంతములుగా పేర్కొనబడలేదు. ఇంతవఱకు 'క్వ ఏషః తదా అభూత్' అను ప్రశ్నకు సమాధాన మీయబడినది. మఱియు ఈ విజ్ఞానమయుడు స్వభావముచే విశుద్ధుడు, అసంసారి అనియు చెప్పబడినది.

బ్రా. స యథోర్ణనాభి స్తన్తునోచ్చరే ద్యథాఽగ్నేః క్షుద్రా విస్ఫులిఙ్గా వ్యుచ్చర న్త్యేవ మేవాస్మా దాత్మనః సర్వే ప్రాణా స్సర్వే లోకా స్సర్వే దేవా స్సర్వాణి భూతాని వ్యుచ్చర న్తి తస్యోపనిషత్సత్యస్య సత్యమితి ప్రాణా వై సత్యం తేషా మేష సత్యమ్.

ఇతి ప్రథమం బ్రాహ్మణమ్

శం. భా. క్వైషదాభూదిత్యస్య ప్రతివచన ముక్తమ్. అనేన చ ప్రశ్న నిర్ణయేన విజ్ఞానమయస్య స్వభావతో విశుద్ధి రసంసారిత్వం చోక్తమ్. 'కుత ఏత దాగా' దిత్యస్య ప్రశ్నస్య అపకరణార్థ ఆరంభః. నను యస్మిన్ గ్రామే నగరే వా యో భవతి-సోఽన్యత్ర గచ్ఛం స్తత ఏవ గ్రామా న్నగరాద్వా గచ్ఛతి, నాన్యతః. తథా సతి క్వైష తదాఽభూ దిత్యేతావానేవాస్తు ప్రశ్నః-యత్రాభూ త్తత ఏవాగమనం ప్రసిద్ధం స్యాత్-నాన్యత ఇతి 'కుత ఏత దాగా' దితి ప్రశ్నో నిరర్థక ఏవ; కిం శ్రుతి రుపాలభ్యతే భవతా. న కిం తర్హి ద్వితీయస్య ప్రశ్నస్యార్థా న్తరం శ్రోతుమిచ్ఛామి-అత ఆనర్థక్యం చోదయామి.

ఏవంతర్హి కుత ఇత్యపాదానార్థతా న గృహ్యతే-అపాదానార్థత్వే హి పున రుక్తతా-నాన్యార్థత్వే. అస్తు తర్హి నిమిత్తార్థః ప్రశ్నః-'కుత ఏతదాగాత్'-కిం నిమిత్త మిహాగమన మితి. న నిమిత్తార్థతాఽపి-ప్రతివచనవైరూప్యాత్. ఆత్మనశ్చ సర్వస్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జగతోఽగ్నివిస్ఫులిఙ్గాదివదుత్పత్తిః ప్రతివచనే శ్రూయతే-నహి విస్ఫులిఙ్గానాం విద్రవణేఽగ్ని ర్నిమిత్తం-అపాదానమేవ తు సః-తథా పరమాత్మా విజ్ఞానమయస్యాత్మనోఽపాదానత్వేన శ్రూయతే 'అస్మాదాత్మన' ఇత్యేతస్మిన్వాక్యే-తస్మాత్ప్రతివచనే వైలోమ్యాత్కృత ఇతి ప్రశ్నస్య నిమిత్తార్థతా న శక్యతే వర్ణయితుమ్.

నన్వపాదానపక్షేఽపి పునరుక్తతాదోషః స్థిత ఏవ. నైష దోషః-ప్రశ్నాభ్యామాత్మని క్రియాకారక ఫలాత్మతాపోహస్య వివక్షితత్వాత్. ఇహహి విద్యాఽవిద్యా విషయా వుపన్యస్తౌ-'ఆత్మేత్యేవోపాసీత', 'ఆత్మానమేవావైత్', 'ఆత్మానమేవ లోక ముపాసీతేతి' విద్యావిషయః. తథాఽవిద్యావిషయశ్చ పాఙ్క్తం కర్మ తత్ఫలం చాన్న త్రయం నామరూపకర్మాత్మకమితి. తత్రావిద్యావిషయే వక్తవ్యం సర్వముక్తమ్. విద్యావిషయస్త్వాత్మా కేవల ఉపన్యస్తో న నిర్ణీతః. తన్నిర్ణయాయ చ 'బ్రహ్మ తే బ్రవా'ణీతి ప్రక్రాన్తం 'జ్ఞాపయిష్యా' మీతి చ-అత స్తద్బ్రహ్మవిద్యావిషయభూతం జ్ఞాపయితవ్యం యాథాత్మ్యతః. 'తస్యచ యాథాత్మ్యం క్రియాకారక ఫలభేదశూన్య మత్యన్తవిశుద్ధ మద్వైత మిత్యేతద్వివక్షితమ్. అత స్తదనురూపౌ ప్రశ్నా వుత్థాప్యేతే శ్రుత్యా 'క్వైష తథాఽభూ త్కుత ఏత దాగా' దితి.

తత్ర-యత్ర భవతి-తదధికరణమ్. యద్భవతి - తదధికర్తవ్యమ్. తయో శ్చాధికరణాధి కర్తవ్యయో ర్భేదో దృష్టో లోకే. తథా-యత ఆగచ్ఛతి-తదపాదానమ్. య ఆగచ్ఛతి-స కర్తా తస్మా దన్యో దృష్టః. తథాఽఽత్మా క్వాప్యభూదన్యస్మిన్నన్యః-కుతశ్చి దాగా దన్యస్మా దన్యః కేనచి ద్భిన్నే సాధనాన్తరేణే త్యేవం లోకవత్ప్రాప్తా బుద్ధిః-సా ప్రతివచనేన నివర్తయితవ్యేతి. నాయమాత్మాఽన్యోఽన్యత్రాభూత్-అన్యో వాఽన్యస్మా దాగతః-సాధనాన్తరం వాఽఽత్మనోఽస్తి. కిం తర్హి. స్వాత్మన్యేవాభూత్. "స్వమాత్మాన మపీతో భవతి, సతా సోమ్య తదా సమ్పన్నో భవతి, ప్రాజ్ఞేనాత్మనా సమ్పరిష్వక్తః పర ఆత్మని సమ్ప్రతిష్ఠత' ఇత్యాది శ్రుతిభ్యః. అత ఏవ నాన్యోఽస్మా దాగచ్ఛతి. తచ్ఛ్రుత్యైవ ప్రదర్శ్యతే 'అస్మాదాత్మన' ఇతి. అత వ్యతిరేకేణ వస్త్వన్తరాభావాత్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నన్వస్తి ప్రాణాద్వ్యతిరిక్తం వస్త్వన్తరమ్. న-ప్రాణాదే స్తత ఏవ నిష్పత్తేః. తత్కథమితి. ఉచ్యతే. తత్ర దృష్టాన్తః-స యథా లోకే ఊర్ణనాభిః. ఊర్ణనాభిః - లూతాకీటః. ఏక ఏవ ప్రసిద్ధః సన్ స్వాత్మా ప్రవిభక్తేన తన్తునా ఉచ్చరేత్-ఉద్గచ్ఛేత్ నచాస్తి తస్యోద్గమనే స్వతోఽతిరిక్తం కారకాన్తరమ్. యథా చైకరూపా దేకస్మా దగ్నేః క్షుద్రాః-అల్పా విస్ఫులిఙ్గాః-త్రుటయోఽగ్న్యవయవాః వ్యుచ్చరన్తి-వివిధం నానావోచ్చరన్తి. యథేమౌ దృష్టాన్తౌ కారకభేదాభావేఽపి ప్రవృత్తిం దర్శయతః ప్రాక్ప్రవృత్తేశ్చ స్వభావత ఏకత్వం,ఏవమేవాస్మా దాత్మనః-విజ్ఞానమయస్య ప్రాక్ప్రతిబోధా ద్యత్స్వరూపం-తస్మాదిత్యర్థః. సర్వే ప్రాణాః-వాగాదయః. సర్వే లోకాః-సర్వాణి కర్మఫలాని. సర్వే దేవాః-ప్రాణలోకాధిష్ఠాతారోఽగ్న్యాదయః. సర్వాణి భూతాని-బ్రహ్మాదిస్తమ్బపర్యన్తాని. సర్వ ఏత ఆత్మాన ఇత్యస్మిన్ పాఠే ఉపాధిసమ్పర్కజనిత ప్రబుధ్యమాన విశేషాత్మాన ఇత్యర్థః. వ్యుచ్చరన్తి. యస్మాదాత్మనః స్థావరం జఙ్గమం జగదిద మగ్నివిస్ఫులిఙ్గవ ద్వ్యుచ్చరత్యనిశం, యస్మిన్నేవ చ ప్రలీయతే జలబుద్బుదవ ద్యదాత్మకం చ వర్తతే స్థితికాలే-తస్యాస్యాత్మనో బ్రహ్మణః ఉపనిషత్-ఉప-సమీపం నిగమయతీతి అభిధాయకః శబ్ద ఉపనిష దిత్యుచ్యతే. శాస్త్రప్రామాణ్యా దేతచ్ఛబ్దగతో విశేషోఽవసీయతే ఉపనిగమయితృత్వం నామ. కాసా వుపనిషదితి. ఆహ - సత్యస్య సత్యమితి. సాధితా సర్వత్ర చోపనిష దలౌకికార్థత్వా ద్దుర్విజ్ఞేయార్థేతి తదర్థ మాచష్టే ప్రాణా వై సత్యం తేషా మేష సత్యమితి ఏతస్యైవ వాక్యస్య వ్యాఖ్యానాయోత్తరం బ్రాహ్మణద్వయం భవిష్యతి. భవతు తావ దుపనిషద్వ్యాఖ్యానాయోత్తరం బ్రాహ్మణద్వయమ్. తస్యోపనిషదిత్యుక్తమ్. తత్ర న జానీమః కిం ప్రకృతస్యాత్మనో విజ్ఞానమయస్య పాణిపేషణోత్థితస్య సంసారిణః శబ్దాదిభుజ ఇయ ముపనిషత్-ఆహోస్విదసంసారిణః కస్యచిత్. కిఞ్చాతః యది సంసారిణః-తదా సంసార్యేవ విజ్ఞేయః-తద్విజ్ఞానాదేవ సర్వప్రాప్తిః-స ఏవ బ్రహ్మశబ్దవాచ్యః-తద్విద్యైవ బ్రహ్మశబ్దవాచ్యః-తద్విద్యైవబ్రహ్మవిద్యేతి. అథాసంసారిణః-తదా తద్విషయా విద్యా బ్రహ్మవిద్యా-తస్మాచ్చ బ్రహ్మవిజ్ఞానా త్సర్వభావాపత్తిః-సర్వ మేతచ్ఛాస్త్రప్రామాణ్యా ద్భవిష్యతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కింత్వస్మిన్పక్షే 'అత్మేత్యేవోపాసీత', 'ఆత్మాన మేవావైదహం బ్రహ్మాస్మీ'తి పరబ్రహ్మైకత్వ ప్రతిపాదికాః శ్రుతయః కుప్యేరన్. సంసారిణ శ్చాన్యస్యాభావ ఉపదేశానర్థక్యాత్. యత ఏవం పణ్డితానా మప్యేత స్మహామోహస్థాన మనుక్తప్రతి వచనప్రశ్నవిషయమ్. అతో యథాశక్త్యా బ్రహ్మవిద్యాప్రతిపాదకవాక్యేషు బ్రహ్మ విజిజ్ఞాసూనాం బుద్ధివ్యుత్పాదనాయ విచారయిష్యామః.

న తావ దసంసారీ పరః-పాణిపేషణ ప్రతిబోధితా చ్ఛబ్దాదిభుజోఽవస్థాన్తర విశిష్టా దుత్పత్తిశ్రుతేః. న ప్రకాసితాశనాయావజ్జితః పరో విద్యతే. కస్మాత్ యస్మాద్బ్రహ్మ జ్ఞాపయిష్యామీతి ప్రతిజ్ఞాయ సుప్తం పురుషం పాణిపేషం బోధ యిత్వా తం శబ్దాదిభోక్తృత్వవిశిష్టం దర్శయిత్వా తస్యైవ స్వప్నద్వారేణ సుషుప్త్యాఖ్య మవస్థాన్తర మున్నీయ తస్మాదేవాత్మనః సుషుప్త్యవస్థావిశిష్టా దగ్నివిస్ఫులిఙ్గోర్ణ నాభిదృష్టాన్తాభ్యా ముత్పత్తిం దర్శయతి శ్రుతిరేవ అస్మాదాదిత్యాదినా. నచాన్యో జగదుత్పత్తి కారణ మన్తరాళే శ్రుతోఽస్తి. విజ్ఞానమయస్యైవ హి ప్రకరణమ్.

సమానప్రకరణేచ శ్రుత్యన్తరే కౌషీతకి నామాదిత్యాది పురుషాన్ ప్రస్తుత్య 'సహోవాచ యోవై బాలాక ఏతేషాం పురుషాణాం కర్తా యస్య చైతత్కర్మ స వై వేదితవ్య' ఇతి ప్రబుద్ధస్యైవ విజ్ఞానమయస్య వేదితవ్యతాం దర్శయతి నార్థాన్త రస్య. తథాచ 'ఆత్మనస్తు కామాయ సర్వం ప్రియంభవ'తీత్యుక్త్వా య ఏవాత్మా ప్రియః ప్రసిద్ధః-తస్యైవ ద్రష్టవ్య శ్రోతవ్య మన్తవ్య నిదిధ్యాసితవ్యతాం దర్శయతి. తథాచ విద్యోపన్యాసకాలే 'ఆత్మేత్యేవోపాసీత' 'తదేతత్ప్రేయః పుత్రాత్ప్రేయో విత్తాత్ప్రేయః', 'తదాత్మానమేవావైదహం బ్రహ్మాస్మీ'త్యేవమాది వాక్యా నా మానులోమ్యం స్యా త్పరాభావే. వక్ష్యతి చ 'ఆత్మానం చేద్విజానీయా దయ మస్మీతి పూరుష'ఇతి. సర్వవేదాన్తేషు చ ప్రత్యగాత్మవేద్యతైవ ప్రదర్శ్యతేఽహ మితి-న బహిర్వేద్యతాశబ్దాదివ త్ప్రదర్శ్యతేఽసౌ బ్రహ్మేతి. తథా కౌషీతకి నామేవ 'న వాచం విజిజ్ఞాసీత వక్తారం విద్యా'దిత్యాదినా వాగాదికరణై ర్వ్యాపృతస్య కర్తు రేవ వేదితవ్యతాం దర్శయతి.

అవస్థాన్తరవిశిష్టోఽసంసారీతి చేత్. అథాపి స్యాత్-యో జాగరితే శబ్దాది భుగ్ విజ్ఞానమయః-స ఏవ సుషుప్త్యాఖ్య మవస్థాన్తరం గతోఽసంసారీ పరః ప్రకా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సితాఽన్యస్యాదిరితి చేత్. న-అదృష్టత్వాత్. నహ్యేవంధర్మకః పదార్థో దృష్టోఽన్యత్ర వైనాశికసిద్ధాన్తాత్. నహి లోకే గౌస్తిష్ఠన్వా గచ్ఛన్వా గౌర్భవతి, శయానస్త్వశ్వాదిజాత్యన్తరమితి న్యాయాచ్చ. యద్ధర్మకో యః పదార్థః ప్రమాణేనావగతో భవతి-స దేశకాలావస్థాన్తరేష్వపి తద్ధర్మక ఏవ భవతి. స చే త్తద్ధర్మకత్వం వ్యభిచరతి-సర్వః ప్రమాణవ్యవహారో లుప్యేత. తథాచ న్యాయవిదః సాఙ్ఖ్యమీమాంసకాదయోఽసంసారిణోఽభావం యుక్తిశతైః ప్రతిపాదయన్తి.

సంసారిణోఽపి జగదుత్పత్తి స్థితి లయ క్రియా కర్తృత్వవిజ్ఞానస్యాభావాదయుక్తమితి చేత్. యన్మహతా ప్రపఞ్చేన స్థాపితం భవతా శబ్దాదిభుక్సంసార్యేవావస్థాన్తరవిశిష్టో జగత ఇహ కర్తేతి. తదసత్. యతో జగదుత్పత్తి స్థితి లయ క్రియా కర్తృత్వ విజ్ఞానశక్తి సాధనాభావః సర్వలోకప్రత్యక్షః సంసారిణః-స కథ మస్మదాదిస్సంసారీ మనసాఽపి చిన్తయితు మశక్యం పృథివ్యాది విన్యాసవిశిష్టం జగన్నిర్మను యాత్-అతోఽయుక్తమితిచేత్. న-శాస్త్రాత్. శాస్త్రం సంసారిణః 'ఏవమే వాస్మాదాత్మన' ఇతి జగదుత్పత్త్యాది దర్శయతి-తస్మాత్సర్వం శ్రద్ధేయమితి స్యాదయమేకః పక్షః.

"యస్సర్వజ్ఞః సర్వవిత్" "యోఽశనాయా పిపాసే అత్యేతి" "అసఙ్గో నహి సజ్జతే" "ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే" "యస్సర్వేషు భూతేషు తిష్ఠన్నన్తర్యామ్యమృతః" "స యస్తాన్ పురుషా న్నిరూహ్యాత్యక్రామత్" "సవా ఏష మహానజ ఆత్మా" "ఏష సేతు ర్విధరణః" "సర్వస్య వశీ సర్వస్యేశానః" "య ఆత్మాఽపహతపాప్మా విజరో విమృత్యుః" "తత్తేజోఽసృజత" "ఆత్మా ఇద మేకఏవాగ్ర ఆసీత్" "న లిప్యతే లోకదుఃఖేన బాహ్యః" ఇత్యాది శ్రుతిశతేభ్యః. స్మృతేశ్చ 'అహం సర్వస్య ప్రభవో మత్తస్సర్వం ప్రవర్తత" ఇతి, పరోఽస్త్యసంసారీ. శ్రుతిస్మృతిన్యాయేభ్యశ్చ స చ కారణం జగతః.

నను ఏవ మేవాస్మాదాత్మన ఇతి సంసారిణ ఏవోత్పత్తిం దర్శయతీత్యుక్తమ్. న-"య ఏషోఽన్తర్హృదయ ఆకాశ" ఇతి పరస్య ప్రకృతత్వాత్ "అస్మాదాత్మన" ఇతి యుక్తః పరస్యైవ పరామర్శః క్వైషతదాఽభూదిత్యస్య ప్రశ్నస్య ప్రతివచనత్వేనాకాశశబ్దవాచ్యః పర ఆత్మోక్తః 'యఏషోఽన్తర్హృదయ ఆకాశ స్తస్మిన్ శేత" ఇతి, "సతా సోమ్య తదా సమ్పన్నో భవతి" "అహరహర్గచ్ఛన్త్య ఏతం బ్రహ్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లోకం విన్దన్తి", "ప్రాజ్ఞేనాత్మనా సమ్పరిష్వక్తః" "పరే ఆత్మని సమ్ప్రతిష్ఠిత" ఇత్యాది శ్రుతిభ్య ఆకాశశబ్దః పర ఆత్మేతి నిశ్చీయతే. "దహరోఽస్మిన్నన్తర ఆకాశ" ఇతి ప్రస్తుత్య తస్మిన్నేవాత్మశబ్దప్రయోగాచ్చ ప్రకృత ఏవ ఆత్మా. తస్మాద్యుక్త మేవాస్మా దాత్మన ఇతి పరమాత్మన ఏవ సృష్టిరితి. సంసారిణః సృష్టిస్థితి సంసార జ్ఞానసామర్థ్యాభావం చావోచామ. అతఏవ "ఆత్మేత్యేవోపాసీత" "ఆత్మానమేవావైదహం బ్రహ్మాస్మీ"తి బ్రహ్మవిద్యా ప్రస్తుతా. బ్రహ్మవిషయంచ బ్రహ్మవిజ్ఞానమితి. "బ్రహ్మ తే బ్రవాణీతి" "బ్రహ్మ జ్ఞాపయిష్యామీతి" చారబ్ధమ్. తత్రేదానీ మసంసారి బ్రహ్మ జగతః కారణ మశనాయాద్యతీతం నిత్యముక్త బుద్ధ శుద్ధ స్వభావం-తద్విపరీతశ్చ సంసారీ. తస్మాదహం బ్రహ్మాస్మీతి న గృహ్ణీయాత్. పరం హి దేవ మీశానం నికృష్ట స్సంసార్యాత్మత్వేన స్మరన్ కథం న దోషభాక్స్యాత్- తస్మాన్నాహం బ్రహ్మాస్మీతి యుక్తమ్.

తస్మాత్పుష్పోదకాఞ్జలి స్తుతి నమస్కార బల్యుపహార స్వాధ్యాయ ధ్యాన యోగాదిభి రారాధయిషేత. ఆరాధనేన విదిత్వా సర్వేశిత్ర బ్రహ్మ భవతి. న పున రసంసారి బ్రహ్మ సంసార్యాత్మత్వేన చిన్తయే దగ్నిమివ శీతత్వేనాకాశమివ మూర్తిమత్త్వేన. బ్రహ్మాత్మత్వప్రతిపాదకమపి శాస్త్ర మర్థవాదో భవిష్యతి. సర్వ తర్కశాస్త్ర లోకన్యాయై శ్చైవ మవిరోధస్స్యాత్.

న-మన్త్రబ్రాహ్మణ వాదేభ్య స్తస్యైవ ప్రవేశశ్రవణాత్. 'పురశ్చక్ర' ఇతి ప్రకృత్య "పురః పురుష ఆవిశ"దితి, "రూపం రూపం ప్రతిరూపో బభూవ తదస్య రూపం ప్రతిచక్షణాయ" "సర్వాణి రూపాణి విచిత్య ధీరో నామాని కృత్వాఽభివదన్ యదాస్తే"ఇతి సర్వశాఖాసు సహస్రశో మన్త్రవాదాః సృష్టికర్తురేవాసంసారిణః శరీరప్రవేశం దర్శయన్తి. తథా బ్రాహ్మణవాదాః "తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్" "స ఏత మేవ సీమానం విదార్యైతయా ద్వారా ప్రాపద్యత" "సేయం దేవ తేమా స్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనాఽను ప్రవిశ్య" "ఏష సర్వేషు భూతేషు గూఢోత్మా న ప్రకాశత" ఇత్యాద్యాః. సర్వశ్రుతిషు చ బ్రహ్మణ్యాత్మశబ్దప్రయోగా దాత్మశబ్దస్య చ ప్రత్యగాత్మాభిధాయకత్వాత్, 'ఏష సర్వభూతాన్తరాత్మా'ఇతి"చ శ్రుతేః,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరమాత్మవ్యతిరేకేణ సంసారిణోఽభావాత్ "ఏక మేవాఽద్వితీయం" "బ్రహ్మై వేదం" "ఆత్మైవేద" మిత్యాది శ్రుతిభ్యో యుక్త మేవాహం బ్రహ్మాస్మీ త్యవధార యితుమ్.

యద్యైవం స్థిత శ్శాస్త్రార్థః-తదా పరమాత్మన స్సంసారిత్వం-తథాచ సతి శాస్త్రానర్థ క్యమ్. అసంసారిత్వే చోపదేశానర్థక్యమ్. స్పష్టో దోషః ప్రాప్తః. యది తావత్పర మాత్మా సర్వభూతాన్తరాత్మా సర్వశరీర సమ్పర్కజనిత దుఃఖాన్యనుభవతీతి స్పష్టం పరస్య సంసారిత్వం ప్రాప్తమ్. తథాచ పరస్యాసంసారిత్వప్రతిపాదికాః శ్రుతయః కుప్యేరన్ స్మృతయశ్చ సర్వేచ న్యాయాః. అథ కథంచి త్ప్రాణశరీర సమ్బన్ధజై ర్దుఃఖై ర్నసమ్బధ్యత ఇతి శక్యం ప్రతిపాదయితుం-పరమాత్మన స్సాధ్యపరిహార్యా భావా దుపదేశానర్థక్యదోషో న శక్యతే నివారయితుమ్.

అత్ర కేచిత్పరిహార మాచక్షతే. పరమాత్మా న సాక్షా ద్భూతేష్వనుప్రవిష్టః స్వేన రూపేణ. కిన్తర్హి. వికారభావ మాపన్నో విజ్ఞానాత్మత్వం ప్రతిపేదే. స చ విజ్ఞానాత్మా పరస్మా దన్యోఽనన్యశ్చ. యేనాన్యః-తేన సంసారిత్వసమ్బన్ధీ. యేనా నన్యః-తేనాహం బ్రహ్మేతి ధారణార్థః. ఏవం సర్వ మవిరుద్ధం భవిష్యతీతి.

తత్ర విజ్ఞానాత్మనో వికారపక్షే ఏతా గతయః. పృథివీద్రవ్యవదనేకద్రవ్య సమాహారస్య పరమాత్మనః ఏకదేశవిపరిణామో విజ్ఞానాత్మా ఘటాదివత్. పూర్వసంస్థానా వస్థస్య వా పరస్యైకదేశో విక్రియతే కేశోషరాదివత్. సర్వ ఏవ వా పరః పరిణ మేత్ క్షీరాదివత్. తత్ర సమానజాతీయానేక ద్రవ్యసమూహస్య కశ్చిద్ద్రవ్యవిశేషో విజ్ఞానాత్మత్వం ప్రతిపద్యతే యదా-తదా సమానజాతీయత్వా దేకత్వ ముపచరిత మేవ- నతు పరమార్థతః. తథాచ సతి సిద్ధాన్తవిరోధః.

అథ నిత్యాయుతసిద్ధావయవానుగతోఽవయవీ పర ఆత్మా-తస్య తదవస్థస్యైక దేశో విజ్ఞానాత్మా సంసారీ-తథ్యాపి సర్వావయవానుగతత్వా దవయవిన ఏవావయవగతో దోషో గుణో వేతి విజ్ఞానాత్మన స్సంసారిత్వదోషేణ పర ఏవాత్మా సమ్బధ్యత ఇతీయ మప్యనిష్టా కల్పనా. క్షీరవత్సర్వపరిణామపక్షే సర్వశ్రుతి స్మృతికోపః. సచానిష్టః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

“నిష్కలం నిష్క్రియం శాన్తమ్” “దివ్యో హ్యమూర్తః పురుషః స బాహ్యాభ్యన్తరో హ్యజః” “ఆకాశవత్సర్వగతశ్చ నిత్యః” “సవా ఏష మహానజ ఆత్మాఽమరోఽజరోఽమృతః” “న జాయతే కదాచిత్” “అవ్యక్తోఽయ”మిత్యాది శ్రుతిస్మృతిన్యాయవిరుద్ధా ఏతే సర్వే పక్షాః. అచలస్య పరమాత్మైకదేశపక్షే విజ్ఞానాత్మనః కర్మఫలవ ద్దేశసంసరణానుపపత్తిః పరస్య వా సంసారిత్వ మిత్యుక్తమ్.

పరస్యైకదేశోఽగ్నివిస్ఫులిఙ్గవత్ స్ఫుటితో విజ్ఞానాత్మా సంసరతీతి చేత్. తథాఽపి పరస్యావయవస్ఫుటనేన క్షతప్రాప్తి స్తత్సంసరణే చ పరమాత్మప్రదేశాన్తరావయవవ్యూహే ఛిద్రతాప్రాప్తి రవ్రణత్వవాక్యవిరోధశ్చ. ఆత్మావయవభూతస్య విజ్ఞానాత్మన స్సంసరణే పరమాత్మశూన్యప్రదేశాభావా దవయవాన్తరనోదనవ్యూహనాభ్యాం హృదయశూలేనేవ పరమాత్మనో దుఃఖిత్వప్రాప్తిః.

అగ్నివిస్ఫులిఙ్గాది దృష్టాన్తశ్రుతే ర్న దోష ఇతి చేన్న-శ్రుతేర్జ్ఞాపకత్వాత్. న శాస్త్రం పదార్థా నన్యథాకర్తుం ప్రవృత్తమ్. కిన్తర్హి. యథాభూతానా మజ్ఞాతానాం జ్ఞాపనే. కించాతః శృణ్వతో యద్భవతి. యథాభూతా మూర్తామూర్తాది పదార్థధర్మా లోకే ప్రసిద్ధాః. తద్దృష్టాన్తోపాదానేన తదవిరోధ్యేవ వస్త్వన్తరం జ్ఞాపయితుం ప్రవృత్తం శాస్త్రం, న లౌకికవస్తువిరోధిజ్ఞాపనాయ లౌకిక మేవ దృష్టాన్త ముపాదత్తే. ఉపాదీయమానోఽపి దృష్టాన్తోఽనర్థకః స్యాత్-దార్ష్టాన్తికాసఙ్గతేః. నహ్యగ్నిశ్శీతః. ఆదిత్యో న తపతీతి వా దృష్టాన్తశతేనాపి ప్రతిపాదయితుం శక్యమ్. ప్రమాణాన్తరేణ అన్యథాధిగతత్వా ద్వస్తునః.

న చ ప్రమాణం ప్రమాణాన్తరేణ విరుధ్యతే. ప్రమాణాన్తరావిషయ మేవ హి ప్రమాణాన్తరం జ్ఞాపయతి. నచ లౌకికపద పదార్థాశ్రయణ వ్యతిరేకేణాగమేన శక్య మజ్ఞాతం వస్త్వన్తర మవగమయితుమ్. తస్మాత్ప్రసిద్ధన్యాయ మనుసరతా న శక్యః పరమాత్మనః సావయవాంశాంశిత్వకల్పనా పరమార్థతః ప్రతిపాదయితుమ్. “క్షుద్రా విస్ఫులిఙ్గాః” “మమైవాంశ” ఇతి శ్రూయతే స్మర్యతే చేతి చేన్న-ఏకత్వ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రత్యయార్థపరత్వాత్. అగ్నేర్హి విస్ఫులిఙ్గో౽గ్నిరేవే త్యేకత్వప్రత్యయార్హో దృష్టో లోకే-తథాచాంశోంశినై కత్వప్రత్యయార్హః. తత్రైవం సతి విజ్ఞానాత్మనః పరమాత్మ వికారాంశత్వవాచకా శ్శబ్దాః పరమాత్మైకత్వ ప్రత్యయాధిత్సవః. ఉపక్రమోపసంహారాభ్యాం చ, సర్వాసు హ్యుపనిషత్సు పూర్వమేకత్వం ప్రతిజ్ఞాయ దృష్టాన్తై ర్హేతుభిశ్చ పరమాత్మనో వికారాంశాదిత్వం జగతః ప్రతిపాద్య పునరేకత్వ ముపసంహరతి. తద్యథా-ఇహైవ తావత్ 'ఇదం సర్వం యదయమాత్మేతి' ప్రతిజ్ఞాయోత్పత్తిస్థిలయ హేతుదృష్టాన్తై ర్వికార వికారిత్వా ద్యేకత్వ ప్రత్యయహేతూన్ ప్రతిపాద్యానన్తరం 'అబాహ్య మయమాత్మా బ్రహ్మే'త్యుపసంహరిష్యతి. తస్మాదుపక్రమోపసంహారాభ్యామయ మర్థో నిశ్చీయతే-పరమాత్మైకత్వ ప్రత్యయద్రఢిమ్నే ఉత్పత్తి స్థితి లయ ప్రతిపాదకాని వాక్యానీతి. అన్యథా వాక్యభేదప్రసఙ్గాచ్చ.

సర్వోపనిషత్సు హి విజ్ఞానాత్మనః పరమాత్మనైకత్వప్రత్యయో విధీయత ఇత్యవిప్రతిపత్తి స్సర్వేషా ముపనిషద్వాదినామ్. తద్విధ్యేకవాక్యయోగేచ సమ్భవత్యుత్పత్త్యాది వాక్యానాం వాక్యాన్తరత్వ కల్పనాయాం న ప్రమాణమస్తి. ఫలాంతరంచ కల్పయితవ్యం స్యాత్. తస్మాదుత్పత్త్యాది శ్రుతయ ఆత్మైకత్వప్రతిపాదనపరాః.

అత్రచ సంప్రదాయవిదః ఆఖ్యాయికాం సంప్రచక్షతే-కశ్చిత్కిల రాజపుత్రో జాతమాత్ర ఏవ మాతాపితృభ్యా మపవిద్ధో వ్యాధగృహే సంవర్ధితః. సో౽ముష్య వంశ్యతా మజానన్ వ్యాధజాతిప్రత్యయో వ్యాధజాతికర్మాణ్యేవానువర్తతే-న రాజాస్మీతి రాజజాతికర్మాణ్యనువర్తతే. యదా పునః కశ్చిత్పరమ కారుణికో రాజపుత్రస్య రాజశ్రీప్రాప్తియోగ్యతాం జానన్నముష్యపుత్రతాం బోధయతి-న త్వం వ్యాధః - అముష్యరాజ్ఞః పుత్రః-కథంచి ద్వ్యాధగృహ మనుప్రవిష్ట ఇతి. స ఏవంబోధిత స్త్యక్త్వా వ్యాధజాతిప్రత్యయకర్మాణి పితృపైతామహీ మాత్మనః పదవీ మనువర్తతే రాజా౽హమస్మీతి. తథా౽పి కిలాయం పరస్మా దగ్నే(స్ఫులిఙ్గాదివ త్తజ్జాతిరేవ'విభక్త ఇహ దేహేన్ద్రియాదిగహనే ప్రవిష్టో౽సంసారీ సన్ దేహేన్ద్రియాది సంసారధర్మ మనువర్తతే-దేహేన్ద్రియసఙ్ఘాతో౽స్మి-కృశః స్థూలః సుఖీ దుఃఖీతి పరమాత్మతా మజానన్నాత్మనః. న త్వ మేతదాత్మకః-పరమేవ బ్రహ్మాస్యసంసారీతి ప్రతిబోధిత ఆచార్యేణ హిత్వైషణాత్రయానువృత్తిం బ్రహ్మైవాస్మీతి ప్రతిపద్యతే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అత్ర రాజపుత్రస్య రాజప్రత్యయవ ద్బ్రహ్మప్రత్యయో దృఢీభవతి-విస్ఫులిఙ్గ వదేవ త్వం పరస్మాద్బ్రహ్మణో భ్రష్ట ఇత్యుక్తే విస్ఫులిఙ్గస్య ప్రాగగ్నే ర్భ్రంశా దగ్న్యైకత్వదర్శనాత్. తస్మా దేకత్వప్రత్యయదార్ఢ్యాయ సువర్ణ మణి లోహాగ్ని విస్ఫులిఙ్గదృష్టాన్తాః నోత్పత్త్యాదిభేద ప్రతిపాదనపరాః. సైన్ధవఘనవ ద్త్వ్రజ్ఞప్త్యైక రసనై రన్తర్యాపథారణాత్, 'ఏకధైవానుద్రష్టవ్య'మితి చ, యది చ బ్రహ్మణ శ్చిత్ర పటవ ద్వృక్షసముద్రాదివ చ్చోత్పత్త్యా ద్యనేకధర్మవిచిత్రతా విజిగ్రాహయిషితా - ఏక రసం సైన్ధవఘనవ దనన్తర మబాహ్య మితి నోపసమహరిష్యత్, 'ఏకధైవాను ద్రష్టవ్య' మితిచ, న ప్రయోక్ష్యత 'య ఇహ నానేవ పశ్యతీ'తి నిన్దావచనం చ.

తస్మాదేకరూపైకత్వ ప్రత్యయదార్ఢ్యాయైవ సర్వవేదాన్తేషు ఉత్పత్తి స్థితి లయాది కల్పనాః-న తత్ప్రత్యయకరణాయ. న చ నిరవయవస్య పరమాత్మనోఽ సంసారిణః సంసార్యేకదేశకల్పనా న్యాయ్యా-స్వతోఽదేశత్వాత్పరమాత్మనః. అదేశస్య పరస్యైకదేశ సంసారిత్వకల్పనాయాం పర ఏవ సంసారీతి కల్పితం భవేత్.

అథ పరోపాధికృత ఏకదేశః పరస్య ఘట కరకా ద్యాకాశవత్. న తదా తత్ర వివేకినాం పరమాత్మైకదేశః పృథక్సంవ్యవహారభాగితి బుద్ధి రుత్పద్యతే. అవివేకినాం వివేకినాం చోపచరితా బుద్ధి ర్దృష్టేతి చేన్న-అవివేకినాం మిథ్యాబుద్ధిత్వా ద్వివేకినాం చ సంవ్యవహారమాత్రావలమ్బనార్థత్వాత్.

యథా కృష్ణో రక్తశ్చాకాశ ఇతి వివేకినామపి కదాచిత్కృష్ణతా రక్తతా చాకాశస్య సంవ్యవహారమాత్రావలమ్బనార్థత్వం ప్రతిపద్యత ఇతి న పరమార్థతః కృష్ణో రక్తో వా ఆకాశో భవితు మర్హతి. అతో న పణ్డితైః బ్రహ్మస్వరూప ప్రతి పత్తివిషయే బ్రహ్మణోఽంశాంశ్యేకదేశైకదేశి వికార వికారిత్వకల్పనా కార్యా-సర్వ కల్పనాపనయనార్థసారపరత్వా త్సర్వోపనిషదామ్. అతో హిత్వా సర్వకల్పనా మాకాశ స్యేవ నిర్విశేషతా ప్రతిపత్తవ్యా. "ఆకాశవత్సర్వగతశ్చ నిత్యః", "న లిప్యతే లోకదుఃఖేన బాహ్యః" ఇత్యాది శ్రుతిశతేభ్యః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాత్మానం బ్రహ్మవిలక్షణం కల్పయే దుష్ణాత్మక ఇవాగ్నౌ శీతైకదేశం ప్రకాశాత్మకే వా సవితరి తమ ఏకదేశం-సర్వకల్పనాపనయనార్థసారపరత్వా త్సర్వోపనిషదామ్. తస్మాన్నామరూపోపాధినిమిత్తా ఏవాత్మ న్యసంసారధర్మిణి సర్వే వ్యవహారాః-"రూపం రూపం ప్రతిరూపో బభూవ" "సర్వాణి రూపాణి విచిత్య ధీరో నామాని కృత్వాఽభివదన్యదాస్తే" ఇత్యేవమాది మన్త్రవర్ణేభ్యః. న స్వత ఆత్మనః సంసారిత్వమలక్తకాద్యుపాధిసంయోగజనిత రక్తస్ఫటికాది బుద్ధివద్భ్రాన్తి రేవ-న పరమార్థతః.

"ధ్యాయతీవ లేలాయతీవ" "న కర్మణా వర్ధతే నో కనీయాన్" "న కర్మణా లిప్యతే పాపకేన" "సమం సర్వేషు భూతేషు తిష్ఠన్తమ్" "శుని చైవ శ్వపాకే చ" ఇత్యాది శ్రుతిస్మృతిన్యాయేభ్యః పరమాత్మనోఽసంసారిత్వైవ-అత ఏకదేశః-వికారః-శక్తిర్వా-విజ్ఞానాత్మాఽన్యోవేతి వికల్పయితుం నిరవయవత్వాభ్యుపగమే విశేషతో న శక్యతే. అంశాది శ్రుతిస్మృతివాదా శ్చైకత్వార్థాః-నతు భేదప్రతిపాదకాః - వివక్షితార్థైకవాక్యయోగా దిత్యవోచామ.

సర్వోపనిషదాం పరమాత్మైకత్వజ్ఞానపరత్వే అథ కిమర్థం తత్ప్రతికూలోఽర్థో విజ్ఞానాత్మభేదః పరికల్ప్యత ఇతి. కర్మకాణ్డప్రామాణ్యవిరోధ పరిహారాయేత్యేకే. కర్మప్రతిపాదకాని హి వాక్యాన్యనేక క్రియాకారక ఫలభోక్తృ కర్త్రాశ్రయాణి-విజ్ఞానాత్మభేదాభావే హ్యసంసారిణ ఏవ పరమాత్మన ఏకత్వే కథ మిష్టఫలాసు క్రియాసు ప్రవర్తయేయు రనిష్టఫలాభ్యో వా క్రియాభ్యో నివర్తయేయుః. కస్య వా బద్ధస్య మోక్షాయోపనిషదారభ్యేత. అపిచ. పరమాత్మైకత్వవాదిపక్షే కథం పరమాత్మైకత్వోపదేశః, కథంవా తదుపదేశగ్రహణఫలమ్. బద్ధస్య హి బన్ధనాశాయోపదేశః-తదభావే ఉపనిషచ్ఛాస్త్రం నిర్విషయమేవ.

ఏవం తర్హ్యుపనిషద్వాదిపక్షస్య కర్మకాణ్డవాదిపక్షేణ చోద్యపరిహారయో స్సమానః పన్థాః-యేన భేదాభావే కర్మకాణ్డం నిరాలమ్బన మాత్మానం న లభతే ప్రామాణ్యం ప్రతి-తథోపనిషదపి. ఏవం తర్హి యస్య ప్రామాణ్యే స్వార్థవిఘాతో నాస్తి, తస్యైవ కర్మకాణ్డస్యాస్తు ప్రామాణ్యమ్. ఉపనిషదాం తు ప్రామాణ్యే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కల్పనాయాం స్వార్థవిఘాతో భవేదితి మాభూత్ప్రామాణ్యమ్. నహి కర్మకాణ్డం ప్రమాణం సదప్రమాణం భవితు మర్హతి-నహి ప్రదీపః ప్రకాశ్యం ప్రకాశయతి, న ప్రకాశయతి చేతి.

ప్రత్యక్షాది ప్రమాణవిప్రతిషేధాచ్చ. న కేవల ముపనిషదో బ్రహ్మైకత్వం ప్రతిపాదయన్త్యః స్వార్థవిఘాతం కర్మకాణ్డప్రామాణ్యవిఘాతం చ కుర్వన్తి-ప్రత్యక్షాది నిశ్చిత భేదప్రతిపత్త్యర్థైః ప్రమాణైశ్చ విరుధ్యన్తే. తస్మా దప్రామాణ్య మేవోపనిషదా మన్యార్థతా వాఽస్తు-నత్వేవ బ్రహ్మైకత్వ ప్రతిపత్త్యర్థతా.

న-ఉక్తోత్తరత్వాత్, ప్రమాణస్య హి ప్రమాణత్వ మప్రమాణత్వంవా ప్రమోత్పాదనానుత్పాదననిమిత్తమ్. అన్యథా చేత్-స్తమ్భాదీనాం ప్రామాణ్యప్రసఙ్గా చ్ఛబ్దాదౌ ప్రమేయే. కించాతః. యది తావదుపనిషదో బ్రహ్మైకత్వ ప్రతిపత్తిప్రమాం కుర్వన్తి-కథ మప్రమాణం భవేయుః. న కుర్వన్త్యేవేతి చేత్-యథాగ్ని శ్శీతమితి. సభ వా నేవం వదన్ వక్తవ్యః-ఉపనిషత్ప్రామాణ్య ప్రతిషేధార్థం భవతో వాక్య ముపనిషత్ప్రామాణ్యప్రతిషేధం కిం న కరోత్యేవ-అగ్నిర్వా రూపప్రకాశమ్. అథ కరోతి. యది కరోతి-భవతు తదా ప్రతిషేధార్థం ప్రమాణం భవద్వాక్య మగ్నిశ్చ రూపప్రకాశకో భవేత్. ప్రతిషేధవాక్యప్రామాణ్యే భవత్యేవోపనిషదాం ప్రామాణ్యమ్. అత్ర భవన్తో బ్రువన్తు కః పరిహార ఇతి.

నన్వత్ర ప్రత్యక్షా మద్వాక్య ఉపనిషత్ప్రామాణ్య ప్రతిషేధార్థ ప్రతిపత్తిః అగ్నౌ చ రూపప్రకాశనప్రతిపత్తిః ప్రమా. తర్హి భవతః ప్రద్వేషో బ్రహ్మైకత్వ ప్రత్యయే ప్రమాం ప్రత్యక్షం కుర్వన్తీషు ఉపనిషత్సు ఉపలభ్యమానాసు. ప్రతిషేధా నుపపత్తేః. శోక మోహాది నివృత్తిశ్చ ప్రత్యక్షం ఫలబ్రహ్మైకత్వప్రతిపత్తి పారమ్పర్యజనిత మిత్యవోచామ, తస్మాదుక్తోత్తరత్వా దుపనిషదం ప్రత్యప్రామాణ్య శఙ్కా తావన్నాస్తి.

యచ్చోక్తం స్వార్థవిఘాతకరత్వా దప్రామాణ్య మితి-తదపి న - తదర్థ ప్రతిపత్తే ర్బాధకాభావాత్. నహ్యుపనిషద్భ్యః బ్రహ్మైకమేవాద్వితీయం, నైవచేతి ప్రతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పత్తిరస్తి-యథాఽగ్నిరుష్ణశ్శీతశ్చే త్యస్మాద్వాక్యా ద్విరుద్ధార్థద్వయ ప్రతిప్రత్తిః. అభ్యుపగమ్య చైత దవోచామ-నతు వాక్యప్రామాణ్యసమయ ఏష న్యాయః - యదుతైకస్య వాక్యస్యానేకార్థత్వమ్. సతి చానేకార్థత్వే స్వార్థశ్చ స్యా త్తద్విఘాత కృచ్చ విరుద్ధోఽన్యోఽర్థః-నత్వేతద్వాక్యప్రమాణకానాం విరుద్ధం చైకం వాక్య మనేక మర్థం ప్రతిపాదయతీత్యేష సమయః.

అద్వైకత్వాద్ధ్యేకవాక్యతా. నచ కానిచి దుపనిషద్వాక్యాని బ్రహ్మైకత్వప్రతిషేధం కుర్వన్తి. యత్తు లౌకికం వాక్య మగ్నిరుష్ణశ్శీతశ్చేతి-న తత్రైకవాక్యతా-తదేక దేశస్య ప్రమాణాన్తర విషయానువాదిత్వాత్. అగ్నిశ్శీత ఇత్యేతదేకం వాక్యం-అగ్నిరుష్ణఇతి తు ప్రమాణాన్తరానుభవస్మారకం, నతు స్వయ మర్థావబోధకమ్. అతో నాగ్నిశ్శీత ఇత్యనేనైకవాక్యతా-ప్రమాణాన్తరానుభవ స్మారణేనైవోపక్షీణ త్వాత్. యత్తు విరుద్ధార్థ ప్రతిపాదక మిదం వాక్యమితి మన్యతే, తచ్ఛీతోష్ణపదార్థా మగ్నిపద సామానాధికరణ్య ప్రయోగనిమిత్తా భ్రాన్తిః-నత్వేవైకస్య వాక్యస్యా నేకార్థత్వం లౌకికస్య వైదికస్య వా.

యచ్చోక్తం కర్మకాణ్డ ప్రామాణ్యవిఘాతకృదుపనిషద్వాక్య మితి - తన్న - అన్యార్థత్వాత్. బ్రహ్మైకత్వప్రతిపాదనపరా హ్యుపనిషదో నేష్టార్థప్రాప్త్తి సాధనోప దేశం తస్మిన్వా పురుషనియోగం, వారయన్తి-అనేకార్థత్వానుపపత్తేరేవ. న చ కర్మ కాణ్డవాక్యానాం స్వార్థే ప్రమా నోత్పద్యతే. అసాధారణే చే త్స్వార్థే ప్రమా ముత్పాదయతి వాక్యమ్. కుతోఽన్యేన విరోధ స్స్యాత్. బ్రహ్మైకత్వే నిర్విషయత్వా త్ప్రమా నోత్పద్యతఏవేతి చే న్న-ప్రత్యక్షత్వాత్ప్రమాయాః. "దర్శపూర్ణమాసాభ్యాం స్వర్గకామో యజేత" "బ్రాహ్మణో న హన్తవ్య" ఇత్యేవమాదివాక్యేభ్యః ప్రత్యక్షా ప్రమా జాయమానా సా నైవ భవిష్యతి-యద్యుపనిషదో బ్రహ్మైకత్వం బోధ యిష్యన్తీత్యనుమానమ్. నచానుమానం ప్రత్యక్షవిరోధే ప్రామాణ్యం లభతే. తస్మా దసదేవైతద్గీయతే ప్రమైవ నోత్పద్యత ఇతి.

అపిచ-యథాప్రాప్తస్యైవావిద్యాప్రత్యుపస్థాపితస్య క్రియాకారక ఫలస్యా శ్రయణే నేష్టానిష్ట ప్రాప్తి పరిహారోపాయసామాన్యే ప్రవృత్తస్య తద్విశేష మజానత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్తదాచక్షాణా శ్రుతిః క్రియాకారకఫలభేదస్య లోకప్రసిద్ధస్య సత్యతా మసత్యతాం వా నాచష్టే. నచ వారయితీష్టానిష్ట ఫలప్రాప్తిపరారోపాయ-విధిపరత్వాత్. యథా కామ్యేషు ప్రవృత్తా శ్రుతిః కామానాం మిథ్యాజ్ఞానప్రభవత్వే సత్యపి యథాప్రాప్తానేవ కామానుపాదాయ తత్సాధనాన్యేవ విధత్తే-నతు కామానాం మిథ్యాజ్ఞాన ప్రభవత్వా దనర్థహాపత్వంచేతి న విదధాతి-తథా నిత్యాగ్నిహోత్రాదిశాస్త్రమపి మిథ్యాజ్ఞానప్రభవం క్రియాకారకభేదం యథాప్రాప్త మేవాదాయేష్టవిశేషప్రాప్తి మనిష్టవిశేషపరిహారం వా కిమపి ప్రయోజనం పశ్యదగ్నిహోత్రాదీని కర్మాణి విధత్తే-నావిద్యాగోచరాసద్వస్తు విషయమితి న ప్రవర్తతే. యథా కామ్యేషు. నచ పురుషా న ప్రవర్తేరన్నవిద్యావన్తః దృష్టత్వాత్ యథా కామినః.

విద్యావతామేవ కర్మాధికార ఇతి చేన్న-బ్రహ్మైకత్వవిద్యాయాం కర్మాధికార విరోధస్యోక్తత్వాత్. ఏతేన బ్రహ్మైకత్వే నిర్విషయత్వా దుపదేశేన తద్గ్రహణ ఫలాభావదోషపరిహార ఉక్తో వేదితవ్యః. పురుషేచ్ఛారాగాదివైచిత్ర్యాచ్చ. అనేకాహి పురుషాణాం ఇచ్ఛా, రాగాదయశ్చ దోషా విచిత్రాః. తతశ్చ బాహ్యవిషయ రాగాద్యపహతచేతసో న శాస్త్రం నివర్తయితుం శక్తమ్, నాపి స్వభావతో బాహ్య విషయ విరక్త చేతసో విషయేషు ప్రవర్తయితుం శక్తమ్. కింతు శాస్త్రాదేతావదేవ భవతి-ఇదమిష్టసాధన మిదమనిష్టసాధన మితి సాధ్యసాధనసమ్బన్ధవిశేషాభివ్యక్తిః-ప్రదీపాదివ తమసి రూపాదివిజ్ఞానమ్. నతు శాస్త్రం భృత్యానివ బలాన్నివర్తయతి నియోజయతి వా. దృశ్యన్తే హి పురుషా రాగాదిగౌరవా చ్ఛాస్త్రమప్యతిక్రామన్తః.

తస్మాత్పురుషమతివైచిత్ర్య మపేక్ష్య సాధ్యసాధన సమ్బన్ధవిశేషా ననేకధోప దిశతి. తత్ర పురుషాః స్వయమేవ యథారుచి సాధనవిశేషేషు ప్రవర్తన్తే, శాస్త్రంతు సవితృప్రదీపాదివ దుదాస్త ఏవ. తథా కస్యచిత్పరోఽపి పురుషార్థోఽపురుషార్థవ దవభాసతే-యస్య యథావభాసః-స తథారూపం పురుషార్థం పశ్యతి. తదనురూపాణి సాధనాన్యుపాదిత్సతే. తథాచార్థవాదోఽపి - "త్రయః ప్రాజాపత్యాః ప్రజాపతౌ పితరి బ్రహ్మచర్యమూషు" రిత్యాదిః. తస్మా న్న బ్రహ్మైకత్వం జ్ఞాపయిష్యన్తో వేదాన్తా విధిశాస్త్రబాధకాః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నచ విధిశాస్త్ర మేతావతా నిర్విషయం స్యాత్. నాప్యుక్త కారకాదిభేదం విధిశాస్త్ర ముపనిషదాం బ్రహ్మైకత్వం ప్రతి ప్రామాణ్యం నివర్తయతి. స్వవిషయ శూరాణి హి ప్రమాణాని శ్రోత్రాదివత్. తత్ర పణ్డితంమన్యాః కేచిత్స్వచిత్తవశాత్సర్వం ప్రమాణ మితరేతరవిరుద్ధం మన్యన్తే. తథా ప్రత్యక్షత ఉపలభ్యన్తే-బ్రహ్మైకత్వం బ్రువతాం ప్రత్యక్షవిరోధ స్స్యాత్. తథా శ్రోత్రాదిభిః శబ్దాద్యుపలబ్ధారః, కర్తారశ్చ ధర్మాధర్మయోః, ప్రతిశరీరం భిన్నా అనుమీయన్తే-సంసారిణః. తత్ర బ్రహ్మైకత్వం బ్రువతా మనుమానవిరోధశ్చ. తథాచాగమవిరోధం చ వదన్తి-'గ్రామకామో యజేత' 'పశుకామో యజేత' 'స్వర్గకామో యజేతే' త్యేవమాదివాక్యేభ్యో గ్రామ పశు స్వర్గాదికామా స్తత్సాధనాద్యనుష్ఠాతారశ్చ భిన్నా అవగమ్యన్తే.

అత్రోచ్యతే-తే కుతర్కదూషితాన్తఃకరణాః బ్రాహ్మణాదివర్ణాపసదాః అనుకమ్పనీయా ఆగమార్థవిచ్ఛిన్నసమ్ప్రదాయబుద్ధయ ఇతి. కథం. శ్రోత్రాదిద్వారైః శబ్దాదిభిః ప్రత్యక్షత ఉపలభ్యమానైః బ్రహ్మణ ఏకత్వం విరుధ్యత ఇతి వదన్తో వక్తవ్యాః-కిం శబ్దాదీనాం భేదేనాకాశైకత్వం విరుధ్యత ఇతి. అథ న విరుధ్యతే-న తస్మిన్ ప్రత్యక్షవిరోధః.

యచ్చోక్తం ప్రతిశరీరం శబ్దాద్యుపలబ్ధారో ధర్మాధర్మయోశ్చ కర్తారో భిన్నా అనుమీయన్తే-తథాచ బ్రహ్మైకత్వే అనుమానవిరోధ ఇతి. భిన్నాః కైరనుమీయన్త ఇతి ప్రష్టవ్యాః. అథ యది బ్రూయుః సర్వైరస్మాభి రనుమానకుశలైరితి-కే యూయ మనుమానకుశలా ఇత్యేవం పృష్టానాం కిముత్తరమ్? శరీరేన్ద్రియ మన ఆత్మసు చ ప్రత్యేక మనుమానకౌశలప్రత్యాఖ్యానే శరీరేన్ద్రియ మనస్సాధనా ఆత్మనో వయ మనుమానకుశలాః-అనేకకారకసాధ్యత్వా త్క్రియాణామితి చేత్. ఏవం తర్హ్యనుమానకౌశలే భవతా మనేకత్వప్రసఙ్గః.

అనేకకారకసాధ్యా హి క్రియేతి భవద్భిరేవాభ్యుపగతమ్. తత్రానుమానం చ క్రియా-సా శరీరేన్ద్రియ మన ఆత్మసాధనైః కారకై రాత్మకర్తృకా నిర్వర్త్యత ఇత్యేతత్ప్రతిజ్ఞాతమ్. తత్ర వయ మనుమానకుశలా ఇత్యేవంవదద్భిః శరీరేన్ద్రియ మన ఆత్మానః ప్రత్యేకం వయ మనేక ఇత్యభ్యుపగతం స్యాత్. అహో అనుమాన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కౌశలం దర్శిత మపుచ్ఛశృంగై స్తార్కికబలీవర్దైః. యోహ్యాత్మానమేవ న జానాతి-స కథం మూఢ స్తద్గతం భేద మభేదం వా జానీయాత్.

తత్ర కిమనుమినోతి కేనవా లింగేన న హ్యాత్మనః స్వతోభేదప్రతిపాదకం కించిల్లిఙ్గ మస్తి-యేన లిఙ్గేనాత్మభేదం సాధయేత్. యాని లిఙ్గాన్యాత్మభేదసాధనాయ నామరూపవన్త్యుపన్యస్యన్తి తాని నామరూపగతాన్యుపాధయ ఏవాత్మనో ఘట కరకాపవరక భూచ్ఛిద్రాణీవాఽఽకాశస్య. యదాఽఽకాశస్య భేదలిఙ్గం పశ్యతి - తదాఽఽత్మనోఽపి భేదలిఙ్గం లభేత సః. నహ్యాత్మనః పరతోఽపి విశేష మభ్యుపగచ్ఛద్భి స్తార్కికశతైరపి భేదలిఙ్గ మాత్మనో దర్శయితుం శక్యతే. స్వతస్తు దూరాదపనీత మేవ-అవిషయత్వాదాత్మనః.

యద్యత్పర ఆత్మధర్మత్వేనాభ్యుపగచ్ఛతి-తస్య తస్య నామరూపాత్మకత్వాభ్యుపగమాన్నామరూపాభ్యాం చాత్మనోఽన్యత్వాభ్యుపగమాత్. "ఆకాశో హ వై నామరూపయో ర్నిర్వహితా తే మదన్తరా తద్బ్రహ్మే"తి శ్రుతేః. "నామరూపే వ్యాకరవా"ణీతిచ. ఉత్పత్తి ప్రలయాత్మకేహి నామరూపే-తద్విలక్షణంచ బ్రహ్మ అతోఽనుమానస్యైవా విషయత్వా త్కుతోఽనుమానవిరోధః. - ఏతేనాగమవిరోధః ప్రత్యుక్తః.

యదుక్తం బ్రహ్మైకత్వే యస్యా ఉపదేశో, యస్య చోపదేశగ్రహణఫలం-తదభావా దేకత్వోపదేశానర్థక్యమితి-తదపి న-అనేకకారకసాధ్యత్వా త్క్రియాణాం క శ్చోద్యో భవతి. ఏకస్మిన్ బ్రహ్మణి నిరుపాధికే నోపదేశో, నోపదేష్టా, నచోప దేశగ్రహణఫలం-తస్మా దుపనిషదాం చానర్థక్య మిత్యేత దభ్యుపగత మేవ. అథానేక కారకవిషయానర్థక్యం చోద్యతే. న-స్వతోఽభ్యుపగమవిరోధా దాత్మవాదినామ్.

తస్మాత్తార్కిక చాట భటరాజాప్రవేశ్య మభయం దుర్గ మిద మల్పబుద్ధ్య గమ్యం శాస్త్రం గురుప్రసాదరహితైశ్చ-"కస్తం మదామదం దేవం మదన్యో జ్ఞాతు మర్హతి" "దేవై రత్రాపి విచికిత్సితం పురా" "నైషా తర్కేణ మతిరాపనేయా", వరప్రసాదలభ్యత్వ శ్రుతిస్మృతివాదేభ్యశ్చ, "తదేజతి తన్నైజతి తద్దూరే తద్వద న్తికే" ఇత్యాది విరుద్ధధర్మసమవాయిత్వ ప్రకాశక మన్త్రవర్ణేభ్యశ్చ. గీతాసు చ "మత్స్థాని

FORWARDED FREE OF COST WITH
THE COMPLIMENTS OF THE
DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA,
NEW DELHI

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సర్వభూతా"నీత్యాది. తస్మాత్పరబ్రహ్మవ్యతిరేకేణ సంసారీ నామ నాన్యద్వస్త్వన్తర మస్తి-తస్మా త్సూచ్యతే "బ్రహ్మవా ఇద మగ్రఆసీత్ తదాత్మాన మేవా వై దహం బ్రహ్మాస్మీ"తి, "నాన్యదతోఽస్తి ద్రష్టృ నాన్యదతోఽస్తి శ్రోతృ" ఇత్యాది శ్రుతి శతేభ్యః. తస్మాత్పరస్యైవ బ్రహ్మణః సత్యస్య సత్యం నామోపనిషత్పరా.

ఇతి ప్రథమ బ్రాహ్మణ భాష్యమ్.

జగదుత్పత్తి-ఊర్ణనాభి, అగ్ని విస్ఫులింగ దృష్టాంతము :

'స యథోర్ణనాభిః తంతునా ఉచ్చరేత్ యథా అగ్నేః క్షుద్రాః విస్ఫులింగాః .... ప్రాణా వై సత్యం తేషామేష సత్యమ్'.

భా. ప్ర. ఇపుడు 'కుత ఏత దాగాత్' (ఎక్కడ నుండి యితడు బయలు దేరి వచ్చెను ?) అను రెండవ ప్రశ్నకు సమాధానముగా యీ ఖండిక ఆరంభింప బడుచున్నది.

లోకమున గ్రామములోగాని, నగరములో గాని నివసించుచు పురుషుడు మరి యొకచోటికి (గ్రామాంతరమునకు) బయలుదేరి వెళ్ళినపుడు ఆ గ్రామ నగరముల నుండే బయలుదేరి తిరిగివచ్చును. కనుక, మరల ఎచ్చటనుండి వచ్చె ? నను ప్రశ్న అసంగతము, వ్యర్థము. శ్రుతియందు రెండవ ప్రశ్న కనబడుచున్నది. శ్రుతిని నిందిం చుట తాత్పర్యమా ? కాదు. ఆ రెండవ ప్రశ్నలోని భావమును తెలిసికొనదలచు చున్నాను. అయితే, 'ఎక్కడనుండి' అనునది అవధి ప్రశ్న అని గ్రహింపవలెను. తెలిసిన విషయమును మరల ప్రశ్నించినపుడు పునరుక్తిదోషము వచ్చును కదా! అట్లైనచో 'కుతః' అను పదమునకు ఎందువలన ? అని కారణప్రశ్నగా అర్థమును వర్ణింతుము. అదియు సరిగాదు. ప్రతివచనము కారణమును చెప్పుటలేదు. 'ఆత్మనః' (ఆత్మనుండి) అని అవధినే చెప్పుచున్నది. "యథావహ్నేరివ విస్ఫులింగాః వ్యుచ్చరంతి" అగ్నినుండి విస్ఫులింగములు ఉద్భవించినట్లు ఆత్మనుండియే సర్వ ప్రాణములు, సర్వలోకములు, సర్వదేవతలు, సర్వభూతములు పుట్టినవి అని వర్ణిం చుట వలన 'ఆత్మనః' అనునది అపాదానపంచమి, అవధిబోధకము అనియే అంగీ కరింపవలెను. విస్ఫులింగములకు వహ్ని అపాదానమే కాని, నిమిత్తము కాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మఱి, యీ అపాదానపక్షమునే స్వీకరించినపుడు, పునరుక్తిదోషము తిరిగి వచ్చుచున్నది. ఎట్లు? దీనికి సమాధానము ఈవిధముగా గ్రహింపనగును. ఈ రెండు ప్రశ్నల వలన ఆత్మస్వభావము క్రియాకారక ఫలవర్జితము అనియు, అవిద్యాకల్పిత ద్వైతముచే వినిర్ముక్తమగు అఖండ బ్రహ్మస్వరూప మనియు ప్రతిపాదించుట యిష్టము. అందువలన పునరుక్తిదోషము లేదు.

ఈ ఉపనిషత్తునందు విద్యావిషయము, అవిద్యావిషయము ప్రస్తావింపబడినవి. "ఆత్మేత్యేవోపాసీత" "ఆత్మానమేవావైత్" "ఆత్మానమేవ లోకముపాసీత" మొదలగు శ్రుతులు విద్యావిషయములు. ఇక అవిద్యావిషయ మేదనగా పాఙ్క్తకర్మ, దాని ఫలమగు అన్నత్రయము, నామరూపకర్మలు. అవిద్యావిషయమున చెప్పవలసిన దంతయు తృతీయాధ్యాయమున చెప్పబడినది. విద్యావిషయమగు ఆత్మమాత్రము కేవలము ఉదహరింపబడినదేగాని, చర్చాపూర్వకముగా నిర్ణయము చేయబడలేదు. 'బ్రహ్మతే బ్రవాణి' అని మొదలుపెట్టబడినది. 'జ్ఞాపయిష్యామి'-తెలిపెదను అని అజాతశత్రువు పలుకుటయే గాని, ఆత్మ యథార్థస్వరూపము ఇంతవఱకు బోధించ లేదు. కనుక, ఆ బ్రహ్మవస్తువును యథార్థస్వరూపముతో తెలుపవలసి యున్నది. బ్రహ్మయొక్క యథార్థస్వరూప మనగా, క్రియాకారక ఫలభేదశూన్యము, అత్యంత విశుద్ధము నగు అద్వైతమే. ఇది ఉపనిషత్తునందు వివక్షితము. దాని కనుగుణముగా ఈ రెండు ప్రశ్నలు "క్వైష తదాఽభూత్? కుత ఏత దాగాత్" అను ప్రశ్నలు లేవదీయబడినవి. ఈ విజ్ఞానమయ (సుప్త)పురుషుడు సుషుప్తిసమయమున ఎచట నుండెను? ఇది మొదటి ప్రశ్న. ఎచట అనునది అధికరణమును ప్రశ్నించుచున్నది. ఏది పైన యుండునో, అది ఆధేయము. అధికరణ మనగా ఆధారము. ఆధారాధేయములకు భేదము లోకమునందు చూడబడుచున్నది. ఉదా: బల్లమీద పుస్తకము ఉన్నది అని చెప్పినపుడు బల్ల వేఱు, పుస్తకము వేఱు. ఇవి భిన్నములు. 'భూమౌ జనా వసంతి, సింహః గుహాయాం వసతి, అరణ్యే మృగా స్సంచరంతి' మొదలగునవి ఆధారాధేయ భేదమునకు ఉదాహరణములు. అట్లే, 'కుత ఏత దాగాత్?' ఎక్కడ నుండి అని అపాదాన ప్రశ్న. ఏది వచ్చినదో, అది కర్త. అపాదాన కర్తృకార్యములకు గూడ భేదమే కనబడుచున్నది. 'గ్రామా దాగతః దేవ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దత్తః' అనునది ఉదాహరణము. కనుక, ఆత్మ సుషుప్తిసమయమున తనకంటె భిన్నమైనవానియందు చేరి, తాను ఆ ఆధారము కంటె భిన్నమైనవాడుగానే యున్నాడు. అట్లే, ఎక్కడనుండి వచ్చెను ? అని అడిగినపుడు తనకంటె భిన్నమైన వ్యక్తినుండి, ప్రదేశమునుండి భిన్నమైన సాధనములతో వచ్చుచున్నాడు అను భావము సాధారణముగా లోకదృష్టితో ప్రాప్తమగుచున్నది. ఆ భేదబుద్ధిని నివర్తింపజేయవలసియున్నది. అజాతశత్రు ప్రతివచనములో ఆ ఆధారాధేయభేదబుద్ధి త్రోసివుచ్చబడుచున్నది. నిద్రపోయినపుడు ఈ ఆత్మ మఱియొకచోటికి ఎచటికిని వెళ్ళలేదు. తనయందే తాను ఉండెను. అట్లే, సుషుప్తినుండి జాగరమునకు వచ్చునపుడు మఱి ఎచటనుండియో జాగరమునకు రాలేదు. ఏ సాధనమును స్వీకరించలేదు. తననుండే తాను వచ్చెను. అను విషయము 'స్వాత్మన్యేవ అభూత్' 'స్వమాత్మానం అపీతో భవతి' 'సతా సౌమ్య తదా సంపన్నో భవతి' 'ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తః' 'పర ఆత్మని సంప్రతిష్ఠతే' మొదలగు శ్రుతుల వలన నిచట ఆధారాధేయములకు భేదము లేదు, ఆత్మ ఆత్మయందే ప్రతిష్ఠితము అని బోధింపబడినది.

ఇచట కూడ 'అస్మాదాత్మనః సర్వే ప్రాణాః సర్వే లోకాః సర్వే దేవాః సర్వాణి భూతాని వ్యుచ్చరంతి' (బయలుదేరి వచ్చుచున్నవి) అని ఆత్మయే పరమార్థ తత్త్వము, ఆత్మకంటె వేఱుగా మఱియొక వస్తువులేదు అని ఆత్మాద్వైతమే ప్రతిపాదింపబడినది.

ఆత్మనుండి ప్రాణాదులు పుట్టినవని చెప్పుచున్నారు గదా! ఆత్మకంటె ఆ ప్రాణాదులు భిన్నములే కదా! అన్నచో, అట్లు కాదు. ఆత్మనుండియే ప్రాణాదులు పుట్టుచున్నవి గనుక అవి ఆత్మస్వరూపములే. ఎట్లనగా, లోకమున సాలీడు ఒక్కటే తన శరీరముతో చేరియున్న దారములను వెలికితీసి గూడుగా అల్లి, తన లోనికే ఉపసంహరించుకొనును. అచట ఆ దారము ఆ సాలీడు దేహమునందు అంతర్లీనమై యున్నదే. అట్లే, యీ ప్రాణాదిసృష్టి అంతయు ఆత్మనుండియే వెలువడినదగుటచే ఆత్మయందు అంతర్లీనమై యున్నందున ఆత్మవస్తువు ఒక్కటే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని తెలియుచున్నది. అట్లే, అగ్నినుండి చిన్న చిన్న మిణుగురులు (అల్పవహ్ని కణములు) వేఱువేఱు దిశలకు చెదిరి పడుచున్నను, ఆ విస్ఫులింగము లన్నియు వహ్నిస్వరూపములే. అట్లే యీ ఆత్మనుండి, అనగా విజ్ఞానమయుని తత్త్వసాక్షాత్కారమునకు పూర్వమున్న స్వరూపమునుండి వాగాదీంద్రియములు అన్నియు నిఖిల కర్మఫలములు, ఆ యా లోకములకు, ఇంద్రియములకు అధిష్ఠాతలగు అగ్న్యాది దేవతలు, బ్రహ్మాది స్తంబపర్యంత నిఖిలప్రాణులు ఉద్భవించుచున్నారు. తిరిగి జల బుద్బుదము జలములో లయము చెందినట్లు, ఆ ఆత్మయందే జగత్తు లయమగును. స్థితికాలమునందుగూడ ఆ ఆత్మయందే ఆత్మరూపముగానే జగత్తు ఉన్నది. ఆ యీ ఆత్మయే బ్రహ్మ. ఆ బ్రహ్మను గురించి చెప్పు శబ్దమే ఉపనిషత్తు. సమీపమునకు నిశ్చయముగా చేర్చునది అని 'ఉపనిషత్' శబ్దమునకు అర్థము. ఆ శబ్దము ఏదనగా, 'సత్యస్య సత్యం'-సత్యమైన వ్యావహారిక ప్రపంచమునకు కారణమైన బ్రహ్మ (ఆత్మ) పరమార్థసత్యము. శాస్త్రప్రామాణ్యముచే ఈ శబ్దమునందు గల విశేషమును గ్రహింపనగును. ఈ నామమునకు అర్థమును శ్రుతియే వ్యాఖ్యానించుచున్నది. 'ప్రాణా వై సత్యం తేషామేష సత్యం' ప్రాణములే (జగత్తు) మొదటి సత్యము. బ్రహ్మ అంతకంటె పరమ సత్యము. ఈ విషయమును వివరించుటకు తరువాతి రెండు బ్రాహ్మణములు ప్రవృత్తములైనవి.

కారణాత్మ స్వరూపవిచారము :

ఇచట కారణమగు ఆత్మయొక్క స్వరూపము విచారింపబడుచున్నది. ఆచార్యుడగు అజాతశత్రువు సుప్తపురుషుని వద్దకు తీసికొనివెళ్ళి, పేరుతో పిలచి చేతితో తట్టి లేపి ఆత్మోపదేశము చేసినాడుకదా ! ఈ ఉపదేశింపబడిన ఆత్మ, శబ్దాది విషయభోగము కల సంసారి జీవాత్మయా ? లేక అసంసారి పరమాత్మయా ? దీనివలన ఏమి ప్రయోజనము ? అని ప్రశ్నించుచో సంసారియగు జీవాత్మయైనచో, జీవాత్మవిజ్ఞానముచేతనే సర్వప్రాప్తి, సర్వాత్మభావఫలము, జీవునకే బ్రహ్మశబ్ద వ్యవహారము, జీవాత్మవిద్యయే బ్రహ్మవిద్య అని చెప్పినట్లగును. అట్లుగాక, అసంసారి పరమాత్మ ఆత్మశబ్దముచే గ్రహించినపుడు పరమాత్మవిద్యయే బ్రహ్మవిద్య యగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ పరమాత్మ బ్రహ్మవిజ్ఞానము వలననే సర్వాత్మభావఫలము లభించును. కాని, యీ పక్షమున "ఆత్మేత్యేవోపాసీత", "ఆత్మానమేవావైత్", "అహం బ్రహ్మాస్మీ"తి మొదలగు పరబ్రహ్మైకత్వప్రతిపాదక శ్రుతులు విరోధించును. సంసారియైన జీవుడే, మఱియొకడు లేనపుడు ఉపదేశము ఎవరికి చేయబడుచున్నది. ఆ ఉపదేశము వ్యర్థము కదా! ఈ విషయమున పండితులు గూడ మహామోహమునకు గుఱియై భ్రాంతి నొందుచున్నారు. ఇట్టి ప్రశ్న ప్రతిపచనములు ఎచటను కానరావు. కనుక, నా శక్తికొలది బ్రహ్మవిద్యాప్రతిపాదక వాక్యములందు బ్రహ్మజిజ్ఞాసువులకు బుద్ధి వ్యుత్పాదనమునకై విచారమును ప్రవర్తింపజేయుదును.

జీవాత్మయే సృష్టికర్త యని పూర్వపక్షి చేసిన నిరీశ్వరవాద నిరూపణము :

ఇచట మూడు పక్షములు ప్రదర్శింపబడుచున్నవి. అందు మొదటి పక్షము జీవుడే సృష్టికర్త. జీవునికంటె వేఱుగా ఈశ్వరుడనువాడు లేడు. చేతితో తట్టి, కుదిపి లేపబడిన సుప్తపురుషాత్మనుండి ప్రాణ, లోక, దేవ, భూతసృష్టి వర్ణింపబడినది. జగన్నియామకుడు, క్షుత్పిపాసాది వర్జితుడు నగు పరమాత్మ జీవునికంటె వేఱుగా లేడు. ఈ జీవుడే బ్రహ్మ. "బ్రహ్మ జ్ఞాపయిష్యామి" అని ప్రతిజ్ఞ చేసి వానిని మేల్కొలిపి స్వప్నసుషుప్త్యవస్థలు వర్ణించి అవస్థావిశిష్టుడైన ఊర్ణనాభి, అగ్నివిస్ఫులింగ దృష్టాంతములచే 'అస్మాదాత్మనః' ఈ ఆత్మనుండియే జగదుత్పత్తిని శ్రుతి వర్ణించినది. మధ్యలో అసంసారి ఈశ్వరుని ప్రస్తావన తీసికొనిరాలేదు. ఇది జ్ఞానమయుని ప్రకరణమై యున్నది. ఇట్లే కౌషీతక బ్రాహ్మణోపనిషత్తునందు గూడ "యో వై బాలాకే ఏతేషాం పురుషాణాం కర్తా యస్య చ ఏతత్కర్మ స వై వేదితవ్యః" అని విజ్ఞానమయునే తెలిసికొనవలసినదని చెప్పబడినదేగాని, ఈశ్వరుని తెలిసికొనవలసినదని చెప్పలేదు (జగద్వాచిత్వాధికరణ పూర్వపక్షన్యాయమున). మఱియు "ఆత్మనస్తు కామాయ సర్వం ప్రియం భవతి" అని ఆత్మ పరమ ప్రేమాస్పదముగా (భోక్తగా) వర్ణించి "ఆత్మావాఽరే ద్రష్టవ్యః" అని జీవాత్మనే దర్శింపతగినదిగా శ్రుతి చూపుచున్నది. "ఆత్మేత్యేవోపాసీత" "తదేతత్ ప్రేయః పుత్రాత్"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తదాత్మాన మేవావైత్" "అహం బ్రహ్మాస్మీ"తి మొదలగు వాక్యములు పరమాత్మ భేదమునకు అనుకూలముగా నున్నవి. జీవాత్మపరముగానే చక్కగా సమన్వయము అగుచున్నవి. "ఆత్మానంచే ద్విజానీయాత్ అయమస్మీతి పూరుషః" అని ప్రత్యగాత్మ రూపముగానే, (అహం ప్రత్యయములో) బ్రహ్మను తెలిసికొనవలెను అని శ్రుతులు చెప్పుచున్నవి గాని, ఇతడు బ్రహ్మ (ఈశ్వరుడు) అని బోధించుటలేదు. 'అహ'మ్మని వ్యవహరించువాడు జీవుడే కదా! అట్లే కౌషీతక బ్రాహ్మణోపనిషత్తు నందు "న వాచం విజిజ్ఞాసీత వక్తారం విద్యాత్" అని వక్త అయిన జీవునినే, ఇంద్రియములతో వ్యవహరించువానినిగ తెలిసికొనవలయును అని చెప్పబడినది. కనుక సంసారి యగు జీవాత్మయే సృష్టికర్తగా ఇచట ప్రతిపాదింపబడుచున్నాడు.

సుషుప్త్యవస్థావిశిష్టు డయిన ఆత్మ అసంసారియే కదా! ఆ అవస్థను వర్ణించిన తరువాత సృష్టివర్ణన యుండుటవలన అసంసారి, నియామకుడు నగు పరమాత్మ, జీవునికంటె భిన్నుడైన సృష్టికర్త కావచ్చుగదా! అని అనరాదు. జాగ్రత్స్వప్న అవస్థాద్వయమునందు సంసారియైన ఆత్మ సుషుప్తి యను అవస్థాంతరమును పొందిన నంతమాత్రమున జీవాత్మ కాక, ఈశ్వరుడు (పరమాత్మ) ఎట్లగును ? అవస్థాభేదము చేత వ్యక్తి మారడు. నడచుచు నిలుచున్నప్పుడు ఉన్న గోవు పరుండినంతమాత్రమున అశ్వము కాదు. ప్రమాణము చేత వస్తువు యొక్క ధర్మము గ్రహించిన తరువాత ఆ స్వాభావిక ధర్మము మఱియొక దేశమున, మఱియొక కాలమున, మఱియొక అవస్థయందు మారదు. ఒకవేళ మాఱినచో ఆ ధర్మము ఆ వస్తువునకు స్వాభావికము కాదనియే తెలియవలెను. కనుక, జాగ్రత్స్వప్నములయందు సంసారి యైన జీవుడు సుషుప్త్యవస్థయందు అసంసారి పరమాత్మ కానేరడు. ఈశ్వరుడు లేడు అను వాదమును న్యాయవిశారదులైన సాంఖ్యులు, మీమాంసకులు, లోకాయతులు కూడ అంగీకరించుచున్నారు. యుక్తులచేత నిరీశ్వరత్వమును స్థాపించుచున్నారు. మహాప్రయత్నము చేసి సంసారి, శబ్దాదివ్యవహారమునకు లోనైనవాడు అవస్థాంతర విశిష్టుడగు జీవాత్మయే జగత్తునకు కర్త అని చెప్పుట సంగతము కాదు. సాధారణ జీవునకు జగదుత్పత్తి స్థితిలయములను గూర్చి సమగ్రమైన విజ్ఞానముగాని, సామర్థ్యము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాని, సాధనసంపదగాని లేకపోపుట మనము ప్రత్యక్షముగా చూచుచున్నాము. సంసారస్వభావము గల మనవంటి జీవుల ఊహకు గూడ అందని రచనతో గూడిన పృథివీ, గిరి, నదీ, సముద్ర, గ్రహ నక్షత్రాదులతో గూడిన యీ జగత్తును ఎట్లు నిర్మించగలుగుదురు? కనుక, జీవుడు స్రష్ట యనుట యుక్తము కాదని ఎవరైన పలికినచో, అది యుక్తము కాదు. "అస్మాదాత్మనః ప్రాణాః లోకాః" అనుచు శాస్త్రము సంసారి యగు జీవుని నుండియే జగదుత్పత్తి జరిగినట్లు చూపుచున్నది. అందువలన శాస్త్రప్రామాణ్యముచే జీవుడు స్రష్ట అను యభిప్రాయము విశ్వసింపదగును, ఇది యొక పక్షము.

సిద్ధాంతి చేసిన సేశ్వరవాదోపన్యాసము :

ఇక సేశ్వరవాదము. 'య స్సర్వజ్ఞః సర్వవిత్' (ఎవడు సామాన్యవిశేష రూపములతో సర్వము తెలిసినవాడో) 'యో అశనాయా పిపాసే ఆత్యేతి' (ఎవడు ఆకలి దప్పికలను అతిక్రమించునో) 'అసంగో నహి సజ్జతే' (అసంగస్వభావము కలవాడో) 'ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే' (ఎవరియొక్క ఆజ్ఞకు లోబడి సూర్య చంద్రాదులు ధరింపబడి లోకము కొఱకు ప్రకాశించుచున్నారో) 'య స్సర్వేషు భూతేషు తిష్ఠన్ అంతర్యామ్యమృతః' (ఎవడు సర్వప్రాణులయందు అంతర్యామిగా నున్నాడో) 'స వా ఏష మహా నజ ఆత్మా' 'ఏష సేతు ర్విధరణః' 'సర్వస్య వశీ' 'సర్వస్య ఈశానః' 'య ఆత్మా అపహతపాప్మా విజరో విమృత్యుః' 'తత్తేజోఽసృజత' 'ఆత్మావా ఇదమేక ఏవాగ్ర ఆసీత్' 'న లిప్యతే లోకదుఃఖేన బాహ్యః' మొదలగు శ్రుతిశతములు 'అహం సర్వస్య ప్రభవః' 'మత్త స్సర్వం ప్రవర్తతే' అను స్మృతియు అసంసారి యగు పరమాత్మ (ఈశ్వరుడు) ఉన్నాడని ప్రతిపాదించు చున్నవి. ఆ యీశ్వరుడే జగత్తునకు కారణము అన శ్రుతిస్మృతి న్యాయముల వలన సిద్ధించుచున్నది.

ఓయీ! 'ఏవమేవ అస్మాదాత్మనః ప్రాణాః' అని పూర్వము ఉదహరించిన శ్రుతి, సంసారియగు జీవాత్మనుండియే సృష్టిని వర్ణించుచున్నది గదా! అట్లనరాదు. ఆ శ్రుతి కూడ పరమాత్మనుండియే సృష్టిని ప్రతిపాదించుచున్నది. ఎట్లనగా,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'య ఏషోఽన్తర హృదయ ఆకాశః తస్మిన్ శేతే' అను వచనముచే సుషుప్తి సమయమున జీవుడు ఆకాశశబ్దితమగు పరమాత్మయందు విశ్రాంతిని అనుభవించుచున్నాడు అని చెప్పబడియున్నది. ఆవిధముగా పరమాత్మ ప్రకృతమైనది. కనుక, 'అస్మాదాత్మనః' అనెడి యీ సృష్టివాక్యములో గూడ ఆకాశశబ్దముతో గ్రహించిన పరమాత్మనే 'అస్మాత్' అను సర్వనామముచేత పరామర్శ చేసి, 'అస్మాదాత్మనః' ఈ పరమాత్మ వలన అని అర్థము చెప్పవలయును. శ్రుతియందు అనేక స్థలములలో ఆకాశశబ్దము పరమాత్మపరముగా ప్రయుక్తమైనది.

'య ఏషః అంతర్హృదయ ఆకాశః తస్మిన్ శేతే' అను శ్రుతి ఆకాశశబ్దము పరమాత్మబోధకము అనుటకు ఉదాహరణము. 'సతా సోమ్య తదా సంపన్నో భవతి' 'అహరహర్గచ్ఛంత్యః' 'ఏతం బ్రహ్మలోకం న విందంతి' 'ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తః' 'పరే ఆత్మని సంప్రతిష్ఠితః' మొదలగు శ్రుతులు జీవుడు సుషుప్తిసమయమున పరమాత్మయందు ప్రతిష్ఠితుడు అను విషయమును చెప్పుచున్నవి. 'దహరః అస్మిన్నంతరాకాశః' అని ఆకాశమును ప్రస్తావించి 'ఏష ఆత్మా అపహతపాప్మా విజరో విమృత్యుః విశోకః విజిఘత్సః అపిపాసః సత్యకామః సత్యసంకల్పః అని ఆత్మశబ్దప్రయోగము చేయుటచేత ఆకాశశబ్దము పరమాత్మపరమై యున్నది. ప్రకృతమున 'అస్మాదాత్మనః' అనుచోట గూడ పరమాత్మనే గ్రహించి ప్రాణాది సృష్టిని వర్ణించవలయును. సంసారి యగు జీవాత్మకు సృష్టిస్థితిసంహార జ్ఞాన సామర్థ్యములు లేవని వెనుక చెప్పియున్నాము.

ఇచట 'ఆత్మేత్యేవోపాసీత' 'ఆత్మానమేవావైత్' 'అహంబ్రహ్మాస్మీతి' అను వాక్యములయందు బ్రహ్మవిద్య ప్రస్తుతమైనది. బ్రహ్మవిషయమగు బ్రహ్మజ్ఞానము 'బ్రహ్మ తే బ్రవాణి' 'బ్రహ్మ జ్ఞాపయిష్యామి' అని ఆరంభింపబడినది. అచట బ్రహ్మ అసంసారి, జగత్కారణము, క్షుత్పిపాసాద్యతీతము, నిత్య శుద్ధ బుద్ధ ముక్త స్వభావము నయి యున్నది. ఇక, జీవుడు తద్విరుద్ధ స్వభావము కలవాడు, సంసారి, జగత్తుకు కారణముకాడు, ఆకలి దప్పికలు ఉన్నవి, అనిత్యుడు, బద్ధుడు, జడుడు (తెలియనివాడు), మలినుడు, నికృష్టుడు, సంసారి యగు జీవుడు శ్రేష్ఠుడు, ప్రభువు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(నియామకుడు) నయిన పరమాత్మను 'అహంబ్రహ్మాస్మి' అని అభేదముతో గ్రహింపరాదు. నేను బ్రహ్మను కాను, అనుకొనుటే యుక్తము. కనుక, పుష్ప, అంజలి, స్తుతి, నమస్కార, ప్రదక్షిణ, బలి, ఉపహార, స్వాధ్యాయ, ధ్యానయోగాదులచే ఆరాధింపవలయును. ఆవిధముగా ఆరాధించి జ్ఞానమును పొంది, బ్రహ్మ యగును. అంతియకాని, అసంసారి బ్రహ్మను, సంసారి ఆత్మగా అనుకొనరాదు. అట్లు అనుకొనుట నిప్పు చల్లగా ఉన్నది, ఆకాశము ఆకారము గలది అని అనుకొనినట్లు ఉండును. 'తత్త్వమసి' ఇత్యాది శాస్త్రము బ్రహ్మాత్మత్వమును ప్రతిపాదించుచున్నను, అర్థవాదము, అనగా జీవాత్మను స్తుతించుట కొఱకు చెప్పిన మాట యని అనుకొనవలెనేగాని నిజముగా జీవాత్మ బ్రహ్మ కాదు. జీవేశ్వరులకు భేద మంగీకరించుటే యుక్తము. తర్కశాస్త్ర లోకన్యాయములతోగూడ విరోధము లేకుండును. ఇంతవఱకు ఉపనిషత్తులు తటస్థుడైన ఈశ్వరుని ప్రతిపాదించుచున్నవి అను పక్షము ప్రదర్శింపబడినది.

ఈశ్వరుడు తటస్థుడు; అనగా కులాలుని వలె కార్యమునకు బహిర్భూతముగ గూడ (నిమిత్త కారణము) కర్త మాత్రమే. సంసారి యగు జీవుడు జగత్కర్త యగు ఈశ్వరునికంటె భిన్నమైనవాడు అని అంగీకరించుటే అయి యున్నది. కాని, ఇది శ్రుతిసమ్మతము కాదు. మంత్రబ్రాహ్మణవాదములు పరమాత్మయే బ్రహ్మాదిస్తంబపర్యంత ప్రాణిదేహములందు జీవరూపముగా ప్రవేశించె నని చెప్పుచున్నవి. 'పురశ్చక్రే' అని మొదలిడి 'పురః పురుష ఆవిశత్' 'రూపం రూపం ప్రతిరూపో బభూవ' 'తదస్య రూపం ప్రతిచక్షణాయ' 'సర్వాణి రూపాణి విచిత్య ధీరః నామాని కృత్వా అభివదన్ యదాస్తే' మొదలగు మంత్రవాదములు వేలకొలది సర్వశాఖలయందు సృష్టికర్త యగు పరమాత్మయే శరీరములో ప్రవేశించినాడు, జీవరూపముగా నున్నాడు అని తెలుపుచున్నవి. అట్లే బ్రాహ్మణవాదములు కూడ 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్' 'స య ఏతమేవ సీమానం విదార్య ఏతయా ద్వారా ప్రాపద్యత' 'సేయం దేవతా' 'ఇమా స్తిస్రో దేవతాః' 'అనేన జీవేన ఆత్మనా అనుప్రవిశ్య' 'ఏష సర్వేషు భూతేషు గూఢోఽఽత్మా న ప్రకాశతే' మొదలగు వాక్యములు పర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాత్మయే దేహోపాధులయందు ప్రవేశించినట్లు స్పష్టముగా పేర్కొనుచున్నవి. శ్రుతులలో అంతట బ్రహ్మయందు ఆత్మశబ్దము ప్రయోగించుట వలనను, ఆత్మశబ్దము ప్రత్యగాత్మను (అహంప్రత్యయవేద్యుడగు జీవుని) బోధించుట వలనను, 'ఏష సర్వభూతాంతరాత్మా' అను శ్రుతివలన పరమాత్మకంటె వేఱుగ మఱియొక ఆత్మ, సంసారి లేనందువలనను, 'ఏకమేవాద్వితీయం' 'బ్రహ్మైవేదం' 'ఆత్మైవేదం' మొదలగు శ్రుతులవలనను 'అహంబ్రహ్మాస్మి' అని బ్రహ్మాత్మత్వమును ప్రత్యగాత్మలందఱు బ్రహ్మస్వరూపులని ఉపనిషత్తాత్పర్యనిర్ణయమును గ్రహించుట యుక్తము.

బ్రహ్మాత్మైక్యమే శాస్త్రార్థము (శాస్త్రమునందు ప్రతిపాదించువిషయము) అగుచో, అపుడు పరమాత్మ సంసారి కావలసివచ్చును. జీవాభేదమున్నను, అసంసారి యనుచో, సంసారి యగు జీవుడు కూడ పరమాత్మాభేదముచే అసంసారి కావచ్చును. అట్లైనచో, శాస్త్రము వ్యర్థము. కనుక శాస్త్రమునందు సాధనోపదేశములు నిరుపయోగము అను దోషములు వచ్చుచున్నవి. పరమాత్మ సర్వభూతాంతరాత్మ అయినచో, సర్వశరీరములయందు దుఃఖమును అనుభవించును. కావున, పరమాత్మ సంసారి యగుట నిశ్చయము. అపుడు పరమాత్మ అసంసారి, అని ప్రతిపాదించు శ్రుతులు, స్మృతులు, న్యాయములు విరోధించును. ఒకవేళ అతిప్రయాసతో ప్రాణ శరీర సంబంధకృతములగు దుఃఖములు పరమాత్మను స్పృశించవని సమర్థించుటకు చూచినను, జీవుడు పరమాత్మ అయినపుడు తాను సాధించవలసినది యేదియు నుండదు. (సుఖము స్వతస్సిద్ధమైనందున) పోగొట్టుకొనవలసిన దుఃఖము ఉండదు. అందువలన సుఖప్రాప్తికి గాని, దుఃఖనివృత్తికి గాని శాస్త్రోక్తసాధనోపదేశము ప్రయోజనరహితము అను దోషమును వారించుకొనుట సాధ్యము కాదు.

ఇచట కొందఱు ఈ విధముగ పరిహారమును చెప్పుదురు. పరమాత్మ సాక్షాత్తుగా తన నిజరూపముతో భూతములయందు ప్రవేశించలేదు. ఆయన వికారభావము పొంది జీవుడాయెను. ఆ జీవరూపముతో ఈ భూతములయందు, ప్రవేశించెను. ఆ విజ్ఞానాత్మ (జీవుడు) పరమాత్మ కంటె భిన్నుడు, అభిన్నుడు కూడ అగుచున్నాడు. భేదాంశము చేత అతడు సంసారమును అనుభవించును. అభేదాంశము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేత 'అహం బ్రహ్మాస్మి' అని ధారణ చేసి ముక్తుడగును. ఈ విధముగా చెప్పినచో విరోధము పరిహరింపబడును.

కాని, యీ విజ్ఞానాత్మ పరమాత్మయొక్క వికార మను పక్షములో ముందు చెప్పబోవు విధములలో నేదియో యొకటి కావలసియుండును. పరమాత్మ పృథివీ ద్రవ్యమువలె అనేక ద్రవ్యస్వరూపము, సావయవము. పృథివి యందలి యేకదేశ మగు మృత్తు, ఘట శరావాది రూపము ధరించినట్లు పరమాత్మైకదేశమున పశు పక్షి మనుష్యాది పరిణామము ఏర్పడి విజ్ఞానాత్మ యగును. లేక, పురుషశరీరము పూర్వాకారముతో నుండగనే, నఖ కేశాదులు బయలుదేరినట్లు, భూమి యందలి ఏకదేశమున ఊషర మేర్పడినట్లు పరమాత్మయొక్క ఏకదేశవికారమే జీవుడు అనునది రెండవ కల్పము.

క్షీరము దధిరూపమున, స్వర్ణము ఆభరణరూపమున పూర్తిగా పరిణమించినట్లు పరమాత్మ పూర్తిగా జీవరూపముగా పరిణమించుట - ఇది మూడవ కల్పము. ఈ సర్వ పక్షములలో నేదియో యొక దోషము సంప్రాప్తించుచున్నది.

పృథివీద్రవ్యము వలె సమానజాతీయ అనేక ద్రవ్యసమూహము పరమాత్మ అను కల్పమున, వృక్షసమూహము వనము అనురీతిగా చెప్పినను, వృక్షములకంటె వేఱుగా వస్తువు సమూహము కాదు. కావున పరమాత్మ ఒక్కడు అనుట ముఖ్యార్థము నందు గ్రహించుటకు వీలులేదు. పరమాత్మ యొక్కడే అని అందఱు అంగీకరింతురు గాని, నానాత్వమును ఎవరును అంగీకరింపరు. అవయవ సముదాయము నందు అవయవి వలె (పరమాణుసముదాయమునందు ఘటమువలె) పరమాత్మ ఉన్నాడు, ఆ పరమాత్మయొక్క ఏకదేశము విజ్ఞానాత్మయగు సంసారి యగును అని చెప్పినచో, అవయవదోషగుణములు అవయవికి సంక్రమించునట్లు జీవాత్మసంసారిత్వ దోషము పరమాత్మకు ఆపాదించును. కావున, ఈ ద్వితీయ కల్పముగూడ సరి కాదు.

క్షీరము సర్వము దధిగా పరిణమించునట్లు పరమాత్మ పూర్తిగా జీవరూపమును ధరించెను అను మూడవ కల్పము శ్రుతి స్మృతి విరుద్ధము. 'నిష్కలం నిష్క్రియం శాంతమ్' 'దివ్యో హ్యమూర్తః పురుషః స బాహ్యాభ్యంతరో హ్యజః'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఆకాశవత్సర్వగతశ్చ నిత్యః' 'స వా ఏష మహానజ ఆత్మా' 'అమరః అజరః 'అమృతః' 'న జాయతే మ్రియతే వా కదాచిత్' 'అవ్యక్తోఽయం అచింత్యోఽయం అవికార్యోఽయ ముచ్యతే' మొదలగు స్మృతిశ్రుతులకు, న్యాయమునకు (యుక్తికి) గూడ విరుద్ధముగా పైన చెప్పిన పక్షము ఉండుటచే అంగీకారయోగ్యములు కావు. కూటస్థుడు (కదలనివాడు) అగు పరమాత్మ యొక్క ఏకదేశమగు జీవుడు కర్మఫల మనుభవించు స్థానాంతరమునకు కదలివెళ్ళుట పొసగదు. ఇదియుగాక, పరమాత్మ సంసారి కావలసివచ్చును. అగ్నినుండి విస్ఫులింగము వలె పరమాత్మనుండి విజ్ఞానాత్మ యగు జీవుడు పగిలి ముక్కలుగా విడిపోయి సంసారము ననుభవించు చున్నాడు అని చెప్పినచో, పరమాత్మకు అవయవము చెదరినపుడు క్షతము, లేక వ్రణము సంప్రాప్త మగును. ఎచ్చటనుండి యీ జీవుడు కదలి కర్మఫలము ననుభవించుటకు వెళ్ళునో, అచట, పరమాత్మకు ఛిద్రము (రిక్తప్రదేశము) ఏర్పడవలసి యుండును. ఆ వెళ్ళిన ప్రదేశము గూడ పరమాత్మయే యగుటచే ఫల మనుభవించుటకు వచ్చిన విజ్ఞానాత్మయొక్క యొత్తిడి, ఉబ్బిపోవుట, గుండెనొప్పి వలె దుఃఖము పరమాత్మకు ప్రాప్తమగును. 'యథా వహ్నే ర్విస్ఫులింగా వ్యుచ్చరంతి' అను శ్రుతి పరమాత్మనుండి జీవులు బయలుదేరి పుట్టుచున్నారు అని చెప్పుటవలన దోషము లేదు అని యనరాదు. తెలియని విషయమును బోధించుటకు వేదము బయలుదేరినదిగాని, పరమార్థస్వభావమును మార్చుటకు బయలుదేరలేదు. (శాస్త్రం హి జ్ఞాపకం న కారకం) శాస్త్రము తెలియజెప్పునేగాని, నూతన సృష్టి చెయ్యదు.

శాస్త్రము, లోకమున పదార్థములు ఏ ధర్మములు గలవిగా ప్రసిద్ధమగునో, వాని ననుసరించి దృష్టాంతములు చూపి అపరిచితమైన విషయములను బోధించునుగాని, మూర్తామూర్త పదార్థములకు స్వభావవిరుద్ధమైన ధర్మములను చెప్పుటకు పూనుకొనదు. అగ్ని చల్లగా ఉండును. సూర్యుడు ప్రకాశించడు అను విరుద్ధ విషయమును దృష్టాంతములచే ప్రతిపాదించుటకు పూనుకొనదు. ప్రత్యక్షప్రమాణముచే అగ్ని ఉష్ణముగాను, ఆదిత్యుడు ప్రకాశకుడుగాను అనుభవసిద్ధము. ఒక ప్రమాణమునకు గోచరమగు విషయమునందు దానికి వ్యతిరేకముగా మఱియొక ప్రమాణము జోక్యము చేసికొనదు. కనుక, పరమాత్మ అసంసారి, పరమాత్మైకదేశ విజ్ఞానాత్మ సంసారి అని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిరూపించుట సాధ్యము కాదు. జీవుడు పరమాత్మకు అవయవము అని గాని, అంశ యనిగాని వాస్తవముగా వర్ణించుటకు వీలులేదు. పరమాత్మ నిరవయవుడు, అఖండస్వరూపుడైయున్నాడు. అటులయినచో, 'క్షుద్రా విస్ఫులింగాః' 'మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతనః' అను శ్రుతిస్మృతులు జీవుడు పరమాత్మకు అవయవము అని, అంశయని ప్రతిపాదించుచున్నవి గదా యనినచో, అట్లు కాదు. ఆ శ్రుతిస్మృతుల యందు అంశాంశిభావమును, అవయవావయవి భావమును కల్పన చేసి విస్ఫులింగము వహ్నిస్వరూపమే (దాహకము, ప్రకాశకము) యని గ్రహించినట్లుగా నిరంశ, నిరవయవ పరమాత్మైకత్వమును జీవునకు గ్రహింపచేయుటకై ఆ శ్రుతిస్మృతులు ప్రవృత్తము లైనవి. వాస్తవముగా అవయవము, అంశ కలవాడు పరమాత్మ అయినచో, అనిత్యుడు కావలసివచ్చును. ఉపనిషత్తు లన్నింటియందును మొదట ఏకత్వమును ప్రతిజ్ఞ చేసి, యనేకదృష్టాంత హేతూపన్యాసముచే పరమాత్మనుండి జగత్తు వికారాంశరూపముగా వెలువడినదని మధ్యలో ప్రతిపాదించి, మరల అంతమున ఏకత్వముతోనే ఉపసంహారము చేయబడుచున్నది. ఉపక్రమ ఉపసంహారములు వాక్యతాత్పర్యమును గ్రహించుటకు ప్రమాణము (లింగము). ఎట్లనగా, ఇచటనే 'ఇదం సర్వం యదయమాత్మా' అని సర్వాత్మత్వమును ప్రతిజ్ఞ చేసి ఉత్పత్తి, స్థితి, లయ, హేతు దృష్టాంతములచే వికార వికారిత్వాది భావమును, ఏకత్వమును గ్రహించుట కొఱకు వర్ణించి, అనంతరము 'అబాహ్యం అయ మాత్మా బ్రహ్మ' యని ఉపసంహారము చేయబోవుచున్నది. కనుక, ఉపక్రమోపసంహారములనుబట్టి పరమాత్మైకత్వ గ్రహణార్థమై సృష్టి స్థితి లయవాక్యములు ప్రవృత్తములైనవని నిశ్చయింపబడుచున్నది. ఉపనిషత్తులకు పరమాత్మ (బ్రహ్మ) స్వరూపనిరూపణమునందే తాత్పర్యముగాని, సృష్టి స్థితి లయప్రతిపాదనమునందు తాత్పర్యము లేదు. ఉత్పత్త్యాది వాక్యములు అవాంతర వాక్యములై ప్రధాన పరమాత్మైకత్వప్రతిపాదక వాక్యములతో ఏకవాక్యత పొంది అర్థబోధకము లగుచున్నవి. జగదుత్పత్తి స్థితి వాక్యములు కూడ స్వతంత్రములు, స్వార్థమునందు తాత్పర్యముగలవి యనినచో, వాక్యభేదదోషము వాటిల్లును. ఇదిగాక, సృష్టివాక్యాది జ్ఞానమునకు వేఱుగా ఫలము కల్పింపవలసి యుండును. కనుక ఉత్పత్తి స్థితి లయ శ్రుతులు ఆత్మైకత్వ ప్రతిపాదనపరములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాధకుల సంవర్ధిత రాజకుమారదృష్టాంతము - బ్రహ్మాత్మభావ ప్రదర్శనము :

ఈ విషయమున సంప్రదాయము తెలిసినవారు ఒక కథను చెప్పుదురు. పూర్వము ఒక రాజకుమారుడు పుట్టుకతోడనే యేదో కారణము వలన తల్లిదండ్రులకు దూరము చేయబడి వ్యాధ (కిరాత) గృహమున పెరుగుచుండెను. అతడు ఏ వంశమువాడో తెలియక, వ్యాధవంశజుడ ననుకొనుచు మాంసవిక్రయాది కర్మలను చేయుచుండెను. రాజవంశోచిత కర్మలను ఆచరించుటవదలివేసెను. అట్లుండగా, ఒకనాడు పరమ దయాశాలి యగు నొక మహానుభావుడు ఇతడు రాజకుమారుడు, రాజ్యలక్ష్మికి అధికారము కలవాడు అని తెలిసినవాడు అచట కేతెంచెను. అంత ఆయన అతనిని సంబోధించి నాయనా! నీవు వ్యాధుడవు కావు, ఫలానా రాజుగారి కుమారుడవు, దుర్దైవవశమున వ్యాధగృహమున ప్రవేశించితివి అని తెలిపెను. ఆ మాటలు విని, విచారించి, తాను రాజు (కుమారుడ) నని తెలిసికొని వ్యాధజాతికర్మలను మాని, వంశపరంపరాగతమగు క్షత్రియజాతి మార్గమును (ధర్మమును) అనుసరించెను. ఆవిధముగానే, ఈ జీవుడు అగ్నివిస్ఫులింగమువలె పరమాత్మనుండి విడివడి (మఱచిపోయి)నట్లుగా పరమాత్మజాతికి చెందినవాడై యుండియు, దేహేంద్రియాది గంభీరవనమున ప్రవేశించి తాను నిజముగా అసంసారి పరమాత్మస్వరూపుడయ్యును దేహేంద్రియాది సంసారధర్మమును అనుసరించుచున్నాడు. తాను పరమాత్మనని తెలియక మనుష్యుడను, సన్నగా నున్నాను, లావుగానున్నాను, సుఖమును, దుఃఖమును అనుభవించుచున్నానని దేహేంద్రియసంఘాతమునే తన స్వరూపముగా భావించుచున్నాడు. తరువాత సుకృతవిశేషముచేత తత్త్వవిదుడగు ఆచార్యునిచేత 'నీవు పరబ్రహ్మస్వరూపుడవు, సంసారివి కావ'ని ఉపదేశింపబడినవాడై ఏషణాత్రయమును వదలి బ్రహ్మాత్మభావమును అనుభవించసాగును. కథ యందుకిరాతగృహసంవర్ధిత రాజపుత్రునకు రాజప్రత్యయము (నేను రాజునను భావము) వలె జీవునకు గూడ నేను పరప్రహ్మ నను ప్రత్యయము దృఢ మగును. వహ్నినుండి విస్ఫులింగము వలె పరబ్రహ్మనుండి నీవు విడివడితి వని చెప్పినపుడు విస్ఫులింగము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విడివడుటకు పూర్వము, అగ్నిస్వరూపమే యని గ్రహించినట్లు జీవుడు దేహములో ప్రవేశించుటకు పూర్వము, పరబ్రహ్మస్వరూపుడే యను భావము దృఢమగును. ఈ బ్రహ్మాత్మైకత్వజ్ఞానదార్ఢ్యము కొఱకై శ్రుతియందు సువర్ణ, మణి, లోహాగ్ని, విస్ఫులింగదృష్టాంతములు ఈయబడినవి.

అంతియకాని, యీ ఉత్పత్త్యాది (ప్రవేశ, నియమన) వర్ణనము జీవునకు పరమాత్మ కంటె భేదమును చెప్పుటకు కాదు. ఏలయనగా 'సైంధవఘనవత్ ప్రజ్ఞానఘనః' అని నిరంతర చిదేకతాన (చైతన్యైకరస) స్వరూపుడే యని అఖండ బ్రహ్మస్వరూపుడుగా ఆత్మను శ్రుతి ప్రతిపాదించుచున్నది. 'ఏకధైవ అనుద్రష్టవ్యమ్' అను శ్రుతి గూడ పరమాత్మస్వరూపుడుగానే దర్శించవలెను అని చెప్పుచు, జీవాత్మ పరమాత్మభేదము వివక్షితము కాదని తెలుపుచున్నది. బ్రహ్మవస్తువు చిత్రపటము వలెను, వృక్షమువలెను, సముద్రాదుల వలెను ఉత్పత్తి మొదలగు అనేక విచిత్ర ధర్మములు కలది యని బోధించుట యిష్టమైనచో, 'ఏకరసం, సైంధవఘనవత్' 'అనంతరం, అబాహ్యం' అని ఉపసంహారము చేసెయుండెడిది కాదు. 'ఏకధైవాను ద్రష్టవ్యమ్' అని కూడ ప్రయోగించి యుండెడిది కాదు. మఱియు 'మృత్యు స్స మృత్యు మాప్నోతి య ఇహ నానేవ పశ్యతి' అని నానాత్వమును (భేదమును) నిందించెడిది గూడ కాదు. కనుక, వేదాంతమునందు ఉత్పత్తి స్థితి లయకల్పనలు (వర్ణనలు) బ్రహ్మైకత్వ ప్రత్యయదార్ఢ్యము కొఱకేగాని, వాస్తవముగా సృష్టి స్థితి లయములు జరిగినవి అని, జీవజగత్తులలో నానాత్వమును ప్రతిపాదించుట కొఱకు కాదు. నిరవయవుడు. అసంసారియు నగు పరమాత్మకు సంసారి యగు జీవుడు ఏకదేశ మనుకల్పన గూడ యుక్తము కాదు. అపుడు పరమాత్మగూడ సంసారి యని అంగీకరించినట్లగును. పరమాత్మైకకదేశమగు జీవాత్మకు సంసారము స్వాభావికము కాదు గాని, శరీరేంద్రియాది ఉపాధికృతము. ఘటాకాశ, కరక (కమండలు) ఆకాశములు, అల్పములు అనినచో, అపుడు వివేకము కలవారికి జీవుడు పరమాత్మస్వరూపుడే యని తెలిసి నందున, ఏకదేశము, భిన్నము అను వ్యవహారము, అట్టి బుద్ధియు కలుగనేరదు. అవివేకులు, వివేకులు గూడ, ఆకాశము నీలవర్ణము కలది, ఎట్టిగా నున్నది అని రూపరహితాకాశమును వ్యవహరించినటుల జీవుడు పరమాత్మకు ఏకదేశము,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేఱు అని వ్యవహరించ వచ్చుకదా! అనినచో, వివేకులు తెలిసి వ్యవహరించు చున్నారు. వారి వ్యవహారమే ఔపచారికము. అవివేకులు భ్రాంతిచే వ్యవహరించు చున్నారు. కనుక, వారిరువురికి బుద్ధిభేదము కలదు. వీరి వ్యవహారము వలన ఆకాశమునకు నీల రక్తరూపములు రావు. అట్లే, వివేకులు నిరవయవుడు, నిత్యుడు నగు పరమాత్మకు జీవుడు ఏకదేశము, అంశ, వికారము అను కల్పనలకు తావు ఈయరు. జీవుడు పూర్తిగా పరబ్రహ్మస్వరూపుడే యని ఏకత్వమునే శ్రుతివాక్యముల వలన గ్రహింపవలయును. ఉపనిషత్తు లన్నియు అంశాంశిభావము మొదలగు కల్పనల నన్నిటిని త్రోసిపుచ్చి నిర్విశేష బ్రహ్మవస్తువునే ప్రతిపాదించుచున్నవని గ్రహించవలెను.

'ఆకాశవ త్సర్వగతశ్చ నిత్యః', 'న లిప్యతే లోకదుఃఖేన బాహ్యః' మొదలగు పెక్కుశ్రుతులు నిర్విశేషత్వమునే బోధించుచున్నవి. ఉష్ణస్వరూపుడగు అగ్నియందు ఏకదేశమున శీతము కల్పించరాదు. ఆ రీతిగా అసంసారి యగు బ్రహ్మయందు ఎకదేశమున సంసారి ఆత్మ యని కల్పించరాదు. ప్రకాశస్వరూపుడగు సూర్యుని యందు ఏకదేశమున చీకటిని కల్పించరాదు. కనుక, స్వచ్ఛమైన స్ఫటికమునందు జపాకుసుమ సన్నిధానముచే లౌహిత్యము తోచుచున్నట్లు అసంసారి యగు నాత్మ యందు నామరూపోపాధినిమిత్తముగా అహం కర్తా, భోక్తా, సుఖీ, దుఃఖీ అను సంసారధర్మము మిథ్యాభూతముగా ప్రతీతమగుచున్నది. ఆ ప్రతీతి ననుసరించియే సర్వవ్యవహారములు నడుచుచున్నవి. 'రూపం రూపం ప్రతిరూపో బభూవ' 'సర్వాణి రూపాణి విచిత్య ధీరః నామాని కృత్వాఽభివదన్ యదాస్తే' మొదలగు మంత్రవర్ణములు ఈ విషయమునే చెప్పుచున్నవి. ఆత్మకు స్వతః సంసారిత్వము లేదు. లత్తుక మొదలగు ఉపాధుల యొక్క సంయోగవశమున 'రక్తస్ఫటికము' అను బుద్ధివలె సంసారి ఆత్మ (అహం) అను బుద్ధి భ్రాంతిరూపమే, యథార్థజ్ఞానము కాదు. 'ధ్యాయతీవ లేలాయతీవ' 'న కర్మణా వర్ధతే నో కనీయాన్' 'న కర్మణా లిప్యతే పాతకేన' 'సమం సర్వేషు తిష్ఠంతం' 'శునిచైవ శ్వపాకేచ' మొదలగు శ్రుతిస్మృతులు, న్యాయములు కూడ పరమాత్మను అసంసారిగా ప్రదిపాదించుచున్నవే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాని, సంసారిత్వమును అంగీకరించుటలేదు. పరమాత్మ నిరవయవుడు అని అంగీకరించినపుడు ఆ పరమాత్మకు ఏకదేశము (అంశ), వికారము, లేదా శక్తి, విజ్ఞానాత్మ (జీవుడు) అయి ఉన్నాడు, లేదా అత్యంతము భిన్నుడు అని వికల్పించుట యెంతమాత్రము యుక్తము కాదు.

'పాదోఽస్య విశ్వా భూతాని' 'మమైవాంశో జీవలోకే' 'అంశో నానావ్యపదేశాత్' 'సర్వ ఏతే ఆత్మనో వ్యుచ్చరంతి' మొదలగు శ్రుతి స్మృతివాదములు ఏకత్వగ్రహము కొఱకే గాని, సృష్ట్యాది భేదప్రతిపాదనము కొఱకు కాదు. సృష్టివాక్యములకు 'ఏకమేవాద్వితీయం' 'తత్త్వమసి' మొదలగు బ్రహ్మవాక్యములతో ఏకవాక్యత కుదురుచుండగా, సర్వోపనిషత్తులకు పరమాత్మైకత్వమునందే తాత్పర్యమను నిర్ణయము వలన అద్వైతమే తత్త్వమగును. అందుకు విరుద్ధముగా పరమాత్మ వేఱు, విజ్ఞానాత్మలగు జీవులు వేఱు అను భేదము కల్పించరాదు. జీవాత్మ పరమాత్మ భేదము సిద్ధాంతముగా గ్రహించరాదు. బ్రహ్మాత్మైకత్వజ్ఞానమే సమ్యగ్జ్ఞానము. ఇది అజ్ఞానమును నివర్తింపజేసి ద్వైతభావమును నశింపజేయును. జీవపరమాత్మ అభేదము జ్ఞానకల్పితమే కాని, వస్తుభూతము కాదు.

ద్వైత మతోపన్యాసము - ఖండనము :

కొందఱు జీవాత్మ పరమాత్మభేదమును అంగీకరింపనిచో, కర్మకాండ ప్రామాణ్యమునకు విరోధము వచ్చునని తలంతురు. ఎట్లనగా, యాగ హోమ దానాది కర్మప్రతిపాదకవాక్యము లన్నియు స్వర్గ పశు పుత్ర ఐశ్వర్యాది భోగములను గోరు కర్తలను, దేవతా ఋత్విక్ ద్రవ్య క్రియాదులను ఆశ్రయించి ప్రవృత్తమైనవి. ఆ యా ఫలములను కోరి వైదికకర్మలను అనుష్ఠించు విజ్ఞానాత్మలగు యజమానులు భిన్నభిన్నులు, సంసారస్వభావము కలవారై యున్నారు. వీరందఱు ఏకపరమాత్మస్వరూపులే అయినచో, ఇష్టఫలసాధనములగు కర్మలయందు ప్రవృత్తిగాని, అనిష్టఫలములగు క్రియలనుండి నివృత్తిగాని సంభవింపనేరదు. పరమాత్మ నిష్క్రియుడు గదా! ఇష్టానిష్టప్రాప్తిపరిహారములకై సాధనాన్వేషణము అసంసారియగు పరమాత్మకు సంగతము కాదు. కనుక "ప్రవృత్తిర్వా నివృత్తిర్వా నిత్యేన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృతకేన వా పుంసాం యేనోపదిశ్యేత తచ్ఛాస్త్ర మితి కథ్యతే" అని ప్రవర్తకము గాను, నివర్తకముగాను చెప్పబడిన కర్మకాండశాస్త్రము నాచరించువారు లేనందున అప్రమాణము కావలసివచ్చును. మఱియు వేదాంతశాస్త్రము మాత్రము ఎట్లు ప్రమాణ మగును? బద్ధుడైన జీవుడున్నచో, అతనికి బంధనివృత్తికై సాధనమును వేదాంతశాస్త్రము ఉపదేశించి సార్థకమగుచున్నది. ఇపుడు బద్ధజీవుడే లేనపుడు, ఈ పరమాత్మైకత్వోపదేశము ఎవరికి చేయబడుచున్నది? ఆ ఉపదేశఫలమును ఎవరు పొందుచున్నారు? ఈ రెండును లేకపోవుటచే అధికారి యగు శిష్యుడు లేనందున, ఉపనిషచ్ఛాస్త్రము అప్రమాణ మగుచున్నది. ఉపనిషత్ప్రామాణ్యము కొఱకై పరమాత్మయందు కల్పిత భేదముచే శిష్యాచార్య ఉపదేశవ్యవహారము కుదురును గనుక, అట్లే కల్పితభేదము నాశ్రయించి జీవులు కర్మానుష్ఠానము చేయ వచ్చును. కావున, కర్మకాండప్రామాణ్యము గూడ సిద్ధించుచున్నది. కర్మకాండము జీవాత్మపరమాత్మభేదము నంగీకరించి ప్రవృత్తమైనది. బ్రహ్మకాండము అభేదమును బోధించుచున్నది. భేదాభేదములు విరుద్ధములు గనుక (ఒకే వస్తువు భిన్నమో, లేక అభిన్నమో కావలయును గాని, వికల్పము సంభవించదు.) కాండద్వయమునందు నొక కాండమునకే ప్రామాణ్యమును అంగీకరింపవలెను. అట్లనిన, స్వార్థవిఘాతుక మగు బ్రహ్మకాండకు ప్రామాణ్యము నంగీకరించుటకంటె కర్మకాండకే ప్రామాణ్యము నంగీకరించుట యుక్తము. శిష్యాచార్యశాస్త్రభేదము ప్రవృత్తమైన బ్రహ్మకాండము ఉపజీవ్యమగు నా భేదమునకే విఘాతమును కల్గించుచున్నది. కర్మకాండము భేదము నాశ్రయించి ప్రవృత్తమైనది. అది ఆ భేదము నంగీకరించుచున్నదే గాని, విఘాత మును కలిగించుటలేదు. దీపము వస్తువును ప్రకాశింపచేయుచున్నది. ప్రకాశింప చేయుట లేదు అనుట విరుద్ధము. అట్లే కర్మకాండ ప్రమాణము, అప్రమాణము అనరాదు.

స్వార్థవిఘాతుకము నగుటచే బ్రహ్మకాండము అప్రమాణమైనను, ఆ కాండము అప్రమాణమైనంతమాత్రమున కర్మకాండముగూడ అప్రమాణము కావలసిన పని లేదు. ఉపనిషత్తులు బ్రహ్మైకత్వమును ప్రతిపాదించుచున్నవి అని చెప్పుటచే స్వార్థ విఘాతము, కర్మకాండప్రామాణ్యవిఘాతము, ఇవిగాక ప్రత్యక్షాది నిఖిల ప్రమాణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విరోధము ప్రాప్త మగుచున్నది. భేదమును ఆలంబనముగా చేసికొనియే ప్రత్యక్షాది ప్రమాణములు ప్రమేయమునందు ప్రసరించును. కనుక, కర్మకాండప్రామాణ్యముచే విజ్ఞానాత్మభేదమును అంగీకరింపవలయును. అంతేగాని, ఉపనిషత్తులు బ్రహ్మైకత్వమున ప్రమాణములుగా స్వీకరింపరాదు. స్వాధ్యాయవిధిగృహీతమైన వేద భాగములోని ఉపనిషత్తులకు అప్రామాణ్యము ఇష్టము కానిచో, అన్యార్థత్వమును (కర్తృదేవతా ప్రకాశనపరత్వమును కర్మాంగముగ) కల్పించుకొన వలయును. ఉపనిషద్వాక్యముల వలన బ్రహ్మాత్మైకత్వప్రమ కలుగనేరదు.

ఈవిధముగా ద్వైతిమతము ననుసరించి, పూర్వపక్షము రాగా, అద్వైత సిద్ధాంతము ప్రతిపాదింపబడుచున్నది. ఇదివఱకు దీనికి సమాధానము కొంతవఱకు చెప్పియున్నాము. ప్రమాణ మనగా, ప్రమాకరణము. యథార్థజ్ఞానమును కలిగించు వాక్యము ప్రమాణ మగుచున్నది. యథార్థజ్ఞానమును కలిగించలేని వాక్యము అప్రమాణము. 'వహ్నిః శీతః' అను వాక్యము ప్రమాణము కాదు. ఉపనిషద్వాక్యములు బ్రహ్మైకత్వజ్ఞానప్రమను (యథార్థానుభవమును) కలిగించుచున్నందున, అప్రమాణము లెట్లగును? ఉపనిషత్తులు యథార్థజ్ఞానమును కలిగించుటలేదు. కనుక, అప్రమాణములు అని మీరనినచో, మీ వాక్యము ప్రమాణమగునా కాదా? మీ నిషేధ వాక్యమే ప్రమాణ మగుచో, అపౌరుషేయ వేదవాక్యము ఎట్లు ప్రమాణము కాకుండును? ప్రత్యక్షప్రమాణసాహాయ్యముచే మేము ఉపనిషత్తులు ప్రమాణము కాదనుచున్నాము. అగ్ని రూపమును ప్రకాశింపచేయును. ఇది అందఱకు సమ్మతము అనినచో, ఉపనిషత్తులు బ్రహ్మైకత్వానుభవమును ప్రత్యక్షముగా కలిగించుచుండగా ఉపనిషత్తులమీద ద్వేషమెందుకు? ఉపనిషత్తులు ప్రమాణములు కావు అని నిషేధించుట యుక్తము కాదు. శోక మోహ భయాదినివృత్తి రూప ప్రత్యక్షఫలము, బ్రహ్మాత్మైకత్వజ్ఞానము వలన అజ్ఞాననివృత్తి ద్వారా కలుగుచున్నది. ఆ జ్ఞానము సాక్షాత్కారరూపము కాక, అపాతజ్ఞానమైనచో శ్రవణ మననాదుల ద్వారా పరంపరయా ఆ ఫలము సిద్ధించుచున్నది. కనుక, ఉపనిషత్తులు బ్రహ్మాత్మైకత్వమును స్వార్థమునందు ప్రమాజ్ఞానమునే కలిగించుచున్నవి. కనుక ప్రమాణములే అయియున్నవి. అప్రామాణ్య శంకకు తావు లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపనిషత్తులు స్వార్థవిఘాతుకములు గనుక అప్రమాణములు అని కర్మవాదులు చెప్పియున్నారు. అదియు యుక్తము కాదు. ఉపనిషద్వాక్యములనుండి అర్థబోధ కలుగుచున్నది, బాధకము లేదు. స్వార్థవిఘాత మేమున్నది? 'ఏకమేవాద్వితీయం బ్రహ్మ' 'నచ అద్వితీయం బ్రహ్మ' అని చెప్పియున్నచో, విరుద్ధార్థబోధ వలన అప్రామాణ్యము శంకింపవచ్చును. 'అగ్నిః ఉష్ణః శీతశ్చ' అను వాక్యమును బోధించుచున్నది, గనుక, అప్రమాణమైనట్లు బ్రహ్మ అద్వితీయము, సద్వితీయము అని విరుద్ధముగా చెప్పియున్నచో, ప్రమాణము కాదని అనవచ్చును. కొన్ని ఉపనిషత్తులు బ్రహ్మైకత్వమును, మరికొన్ని ఉపనిషత్తులు ఆ ఏకత్వనిషేధమును చేయుట లేదు. 'అగ్నిః ఉష్ణః శీతశ్చ' అను వాక్యము కూడ, విరుద్ధార్థద్వయ బోధపమని అంగీకరించి, దృష్టాంతముగా నిచ్చితిమిగాని, ఆ వాక్యము కూడ, 'అగ్నిః ఉష్ణః' అను అంశము ప్రత్యక్షసిద్ధార్థమును అనువదించుచున్నది. శిశిర ఋతువునందు అగ్ని చల్లగానుండును అను అర్థము ఒక్కటే ఆ వాక్యమునందు ప్రతిపాద్యము. కనుక, ఆ వాక్యము గూడ అప్రమాణము కాదు. 'అర్థైకత్వాత్ ఏకం వాక్యం సాకాంక్షం చేత్ విభాగే స్యాత్' అని వాక్యము ఏకార్థప్రతిపాదకమని వాక్యన్యాయవిదులు చెప్పుచున్నారు. సృష్ట్యాదివాక్యములకు బ్రహ్మవాక్యములతో ఏకవాక్యత ఉండుటచే బ్రహ్మప్రతిపాదనమునందే తాత్పర్యము చెప్పవలెనుగాని, భేదప్రతిపాదనమునందు తాత్పర్యము చెప్పజనదు. బ్రహ్మైకత్వమును ప్రతిషేధించునట్టి ఉపనిషద్వాక్యములు లేవు గనుక, ఏకత్వప్రతిపాదక శ్రుతులకు అప్రామాణ్యము ప్రసక్తము గాదు. 'అగ్నిః ఉష్ణః శీతశ్చ' అను లౌకిక వాక్యమునందు ఏకవాక్యత లేదు. 'ఉష్ణ' అను పదము అనువాదకము. ఉష్ణత్వము శీతత్వము ఒకే అగ్నియందు బోధింపబడు చున్నవని అగ్నిపద సమానవిభక్త్యంతముగా 'శీతః, ఉష్ణః' అని ప్రయోగించుటవలన, ఏకవాక్యమని భ్రాంతి పొందుచున్నారు. ఒక వాక్యము లౌకికమైనను, వైదికమైనను ఒకే అర్థమును చెప్పునుగాని, అనేకార్థములను చెప్పదు.

కర్మకాండప్రామాణ్యమునకు ఉపనిషద్వాక్యములు విఘాతము కలిగించు చున్నవి అనుటయు సరి కాదు. కాండద్వయవాక్యములు తమ తమ అర్థమును

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బోధించుచున్నవే గాని ఒకదానితో నొకటి విరోధించుటలేదు. ఉపనిషత్తులు బ్రహ్మ వస్తువు ఒక్కటే సత్యమని ప్రతిపాదించుచున్నవి. కర్మకాండవాక్యములు ఇష్ట ప్రాప్తిసాధనముల నుపదేశించి, పురుషుని ప్రవర్తింపచేయుచున్నవి. బ్రహ్మవాక్యములు కర్మకాండబోధకములైన ఇష్టసాధనములయందు ప్రవృత్తిని వారించుటలేదు. బ్రహ్మప్రతిపాదనము అను నొక అర్థము చెప్పినతరువాత యాగాది క్రియాప్రవృత్తి కారణమునిమిత్తము మఱియొక అర్థము చెప్పుటకు వీలు లేదని చెప్పియున్నాము.

బ్రహ్మవస్తువు ఒక్కటే యథార్థమని ఉపనిషత్తులు బోధించినపుడు యాగాది క్రియలకు అసత్యత్వము వచ్చును గనుక, కర్మకాండవాక్యముల వలన యాగ హోమాది ప్రమాజ్ఞానము కలుగదేమో? అని శంకింప పని లేదు. 'దర్శపూర్ణ మాసాభ్యాం స్వర్గకామో యజేత' 'బ్రాహ్మణో న హంతవ్యః' ఇత్యాది వాక్యములచే ప్రత్యక్షముగ ప్రమాత్మకజ్ఞానము కలుగుచుండగ, ప్రమాత్మకజ్ఞానము కలుగదని అనుమానింప నవసరములేదు. ప్రత్యక్షము ప్రబలము. మఱియు అవిద్యాదశ యందు క్రియాకారకఫలములను ఆశ్రయించి, యిష్టానిష్టప్రాప్తి పరిహార ఉపాయములను బోధించు కర్మకాండ ఆ యా సాధనములను అనుష్ఠించువారికి ఆయా ఫలములు అవశ్యము లభించునని చెప్పుటయందే శ్రుతి తాత్పర్యముగాని, క్రియాఫల సత్యత్వాసత్యత్వ నిరూపణమునకు పూనుకొనలేదు. కామ్య కర్మలయందు మానవులకు కోరికల ననుసరించి ప్రవృత్తి కలుగుచున్నది. కోరికలు అజ్ఞాన మిథ్యాజ్ఞానజనితములైనను, ఆ యభీష్టములను సాధించుకొనుటకు సాధనములను శ్రుతి విధించుచున్నది. స్వర్గ పశు పుత్రాది కామనలు మిథ్యాజ్ఞానకృతములు కదా యని సాధనలు విధించుట మానలేదు. అట్లే, నిత్యాగ్నిహోత్రాది శాస్త్రము కూడ మిథ్యాజ్ఞానజనితమైన క్రియాకారకభేదమును లోకసిద్ధమైనదానిని ఆశ్రయించి అగ్నిహోత్రాది కర్మలను విధించుచున్నది. అవిద్యాగోచరములు కదా యని అవిద్యాఫలసాధనములగు కర్మలను విధించుట మానలేదు. క్రియాకారకఫలములు అవిద్యాఫలసాధనములని తెలిసినంతమాత్రమున, కామ్య కర్మలయందు వలె నిత్యకర్మలయందు గూడ, అవిద్యావంతులగు పురుషులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రవర్తించుట చూచుచున్నారము. 'జ్ఞాత్వా కర్మాణి కుర్వీత' అని విధి యుండుటచే, విద్యావంతులకే గదా కర్మాధికారము అని శంకింప పని లేదు. అచట ద్రవ్యదేవతా విజ్ఞానము కర్మానుష్ఠానమున కపేక్షిత మని చెప్పబడినదే గాని, బ్రహ్మాత్మైకత్వ జ్ఞానము కర్మప్రవృత్తిహేతువని చెప్పబడలేదు. అవిద్యావంతులు కర్మాధికారు లనియు, విద్యావంతులు (విరక్తులు) బ్రహ్మవిద్యయందు అధికారులనియు అధికారి భేదముచే వ్యవస్థ చేయబడినందున, కర్మకాండకు విషయము లేకపోలేదు. మానవు లకు కోరికలు అనేకములు. రాగాదిదోషములు గూడ విచిత్రములు. బాహ్య విషయాసక్తి కలవారు అనేకులున్నారు. వారియెడ కర్మకాండశాస్త్రము చరితార్థ మగును. అందఱును బాహ్యవిషయవైరాగ్యము కలవారు కారు. ఇదిగాక, శాస్త్రము విషయమును బోధించునే గాని, ప్రవర్తించవలయునని, నివర్తించవలయునని చెప్పదు. దీపము వస్తువును ప్రకాశింపచేసినటుల ఇది యిష్టసాధనము, ఇది అనిష్ట సాధనము అని మాత్రమే బోధించును.

భృత్యులను శాసించినట్లు శాస్త్రము బలత్కారముగ మానవులను ప్రవృత్తి పరులనుగా చేయదు. శాస్త్రము తెలిసినను, ఉత్కట రాగద్వేషాదుల వలన శాస్త్రము నుల్లంఘించు మనుజులు కనిపించుచున్నారు. పురుషబుద్ధివైచిత్ర్యము ననుసరించి అనేక ఫలసాధనములను అనేకవిధములుగా శాస్త్రము ఉపదేశించుచును. పురుషులు తమంతట వారి యిచ్ఛానుసారము ఆ యా సాధనములయందు ప్రవర్తించుదురు. శాస్త్రము సూర్యదీపాదులవలె ఉదాసీనముగా నుండును. ఒకనికి పరమ పురుషార్థము కూడ అపురుషార్థముగా తోచును. ఎవరికి ఎట్లు తోచునో, ఏది కావలయు ననుకొందురో దానినే పురుషార్థముగా తలంచుదురు. దాని కనుగుణముగా సాధనము లను గ్రహించుదురు. పురుషాభిప్రాయానుసారముగ పురుషార్థమును గ్రహించుట 'త్రయః ప్రాజాపత్యాః ప్రజాపతౌ పితరే బ్రహ్మచర్యమూషుః' అను ఆఖ్యాయికార్థ వాదములో స్పష్టమగుచున్నది. బ్రహ్మదేవునివద్దకు దేవతలు వెళ్ళి ఉపదేశింపుడనగా బ్రహ్మ 'ద' అని ఉపదేశించెను. దమము అను అర్థమును వారు గ్రహించిరి. అసురులకు గూడ 'ద' అనియే బ్రహ్మ ఉపదేశించెను. వారు దయ యని అర్థమును గ్రహించిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనుష్యులకు గూడ బ్రహ్మ 'ద' అనియే ఉపదేశించెను. వీరు దానము అను అర్థమును గ్రహించిరి. లోభులకు దాన మని అర్థమైనది. క్రూరులకు దయ యని అర్థమైనది. భోగులకు దమము అని అర్థమైనది. ఇట్లే మానవులు తమ అభిప్రాయానుసారగముగ తమ యిష్టప్రాప్తికి సాధనములగు కర్మలయందు ప్రవర్తింతురు. విధిశాస్త్రము వ్యర్థము, నిర్విషయము కాదు. ఆ విధిశాస్త్రము ఉపనిషత్తులకు బ్రహ్మైకత్వమును గూర్చిన ప్రామాణ్యమును నివారింపదు. శ్రోత్రాదీంద్రియములు శబ్దాదివిషయములను నియతముగా గ్రహించునట్లు విధిశాస్త్ర, ఉపనిషచ్ఛాస్త్రములు తమ తమ విషయములను ప్రతిపాదించును.

తార్కికమతోపన్యాసము-తద్దూషణము :

ఈవిధముగ బ్రహ్మైకత్వము ఉపనిషత్తులయందు ప్రతిపాదింపబడుచుండగా కొందఱు పండితమ్మన్యులు (తాము పండితుల మనుకొనువారు) తమ చిత్తానుసారముగ కాండద్వయప్రతిపాదితార్థము అంతయు ప్రమాణవిరుద్ధము, పరస్పరవిరుద్ధము అని తలంచుచున్నారు. అట్లే బ్రహ్మైకత్వమున ప్రత్యక్షాదివిరోధమును ప్రశ్నించుచున్నారు. ఎట్లనగా, శబ్దాదివిషయములు శ్రోత్రాదీంద్రియములచే గ్రహింబడునవి భిన్నములుగా (శబ్ద స్పర్శ రూప రస గంధములు వేఱుగా) గ్రహింపబడుచున్నవి గదా! బ్రహ్మ ఏకము అని చెప్పెడివారికి ఈ ప్రత్యక్షవిరోధము స్పష్టము. అట్లే శ్రోతాదీంద్రియములతో శబ్దాదివిషయములను గ్రహించు జీవాత్మలు, పాపపుణ్యకర్మలను చేయు జీవులు ప్రతిశరీరమున భిన్నమైనవారుగా అనుమానప్రమాణముచేత తెలియబడుచున్నారు.

ఒక్కొక్క శరీరములో ఒక్కొక్క జీవుడు వేఱుగా నుండి సుఖదుఃఖాది తారతమ్యమును అనుభవించుచుండగా, ఈ సంసారులైన జీవులకు బ్రహ్మతో ఏకత్వము చెప్పుట అనుమానప్రమాణ విరుద్ధము. అదేవిధముగా ఈ బ్రహ్మైకత్వమున ఆగమవిరోధము కూడ కలదు. 'గ్రామకామో యజేత', 'యజేత స్వర్గకామః' 'చిత్రయా యజేత పశుకామః' మొదలగు వాక్యముల వలన గ్రామ, పశు, స్వర్గాది భిన్నఫలములను కోరి, ఆ ఫలసాధనములను అనుష్ఠించువారు వేఱువేఱుగ నున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ శ్రుతివాక్యములు కర్త్రాత్మభేదమును అంగీకరించి ప్రవృత్తములగుటచే బ్రహ్మైకత్వ సిద్ధాంతముతో విరోధించుచున్నవి.

వీరు తర్కముచే ఆత్మభేదమును అంగీకరించువారు. వీరి తర్కము శ్రుతి సమ్మతము కాదు. వీరు కుతర్కముతో మనస్సులను మలిన మొనర్చుకొనినవారు, ఆగమార్థ సంప్రదాయము నెఱుంగనివారు. ఉత్తములగు చాతుర్వర్ణ్యమువారు వీరిని చూచి జాలిపడదగినవారు. ఎట్లనగా, శ్రోత్రాదియింద్రియములచే శబ్దాదివిషయములు ప్రత్యక్షముగా గ్రహింపబడినంతమాత్రమున బ్రహ్మ ఏకము అని చెప్పుటకు విరోధ మేమున్నది? నానాశబ్దముల వలన ఆకాశ ఏకత్వమునకు భంగము కలుగదుగదా! అట్లే కార్యములగు శబ్దాదివిషయములు భిన్నమైనను, కారణమగు బ్రహ్మ ఏకము కావచ్చును. ఈ విధముగా ప్రత్యక్షవిరోధము పరిహరింపబడినది. ఇక ఆత భేదము అనుమానప్రమాణసిద్ధము అను విషయము విచారింతము. ప్రతి శరీరమున ఆత్మలు భిన్నులు అని ఎవరు అనుమానప్రమాణముచేత తెలిసికొనుచున్నారు? అను మానప్రమాణమునుగుఱించి బాగుగా తెలిసిన మేమందఱము (తార్కికులు,సాంఖ్యులు, పూర్వమీమాంసకులు) అనినచో, మీరనగా ఎవ్వరు? శరీరేంద్రియ, మనస్సులు గల ఆత్మలు అని గదా మీ అభిప్రాయము. శరీరముగాని, యింద్రియములుకాని, మనస్సు గాని, ఆత్మగాని ప్రత్యేకము అనుమానకౌశలము కలది కాదు గదా! ఇక క్రియలు అనేక కారకసాధ్యములు గనుక, శరీరేంద్రియ మనోవ్యాపారముతో గూడిన ఆత్మ లను అనుమానకుశలులుగా చెప్పవలసియుండును. ఈ అనుమానమున ప్రత్యేకము శరీరాదులయొక్క వ్యాపారము అవసరమైనందున, అన్నింటికి ఆత్మత్వము అంగీక రింపవలసియుండును. ఒక శరీరమునందున్న ఆ ఆత్మయొక్క అవాంతరవ్యాపారము అనుమానమునందు అపేక్షితమైనందున నొక ఆత్మయే అనేకములు కావలసివచ్చును. ఆత్మస్వరూపమే తెలియనివాడు ఆ ఆత్మయందు భేదములుగాని, అభేదములుగాని ఎట్లు తెలిసికొనును? ధర్మిజ్ఞానమే లేనివాడు ధర్మములను ఎట్లు గ్రహించును? 'ఆత్మా ఆత్మప్రతియోగిక భేదవాన్-వస్తుత్వాత్ ఘటవత్' అని అనుమానముచేత ఆత్మభేదమును సాధించుటకు పూనుకొందురు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విచారోపసంహారము :

లోకమునందు ఘటములు అనేకము లున్నట్లు, శరీరములయందు ఆత్మలు అనేకులు ఉన్నారని వారి భావము. కాని, ఘటము ప్రత్యక్షమైనట్లు, ఆత్మ ప్రత్యక్షమగునది కాదు. శరీరములయందు ఆత్మభేదమును సాధించుటకు తగిన హేతువులు లేవు. ఏ సుఖదుఃఖభేదములను తీసికొని ఆత్మభేదమును సాధింపదలచుచున్నారో, ఆ సుఖ దుఃఖములు నామరూప ఉపాధి అంతఃకరణగతము లగుటచే అంతఃకరణ భేదమును సాధించగలవే గాని, ఆత్మభేదమును సాధింపలేవు. ఘట కరక భూచ్ఛిద్రములు (ఆకాశము) ఆకాశభేదమును కలిగింపలేవు. ఆత్మభేదమును సాధించుటకు ఏ యే హేతువులను వెదకి తీసికొని వచ్చి ప్రయత్నింతురో, ఆ హేతువులు నామరూపఉపాధిగతములే గాని, ఆత్మగతములు కావు. స్థూల కృశ గౌరాది గుణభేదములు శరీరభేదమునకు ఉపయోగపడునే గాని, ఆత్మభేదమును సాధించలేవు. ఈవిధముగా ఉపాధుల వలన ఆత్మభేదము సిద్ధించదని తెలిసిన పిమ్మట, స్వరూపధర్మమునుబట్టి భేదమును చూపుటకు ప్రయత్నించిన, నదియు కుదరనేరదు. ఆత్మ అవిషయము, ఇంద్రియగ్రాహ్యము కాదు. నామరూపముల కంటె అన్యము (విలక్షణము); అనుమాన ప్రమాణమునకు గోచరము కాదు. కనుక, అనుమానప్రమాణముచే విరోధము లేదు. దీనిచేతనే ఆగమవిరోధము గూడ పరిహరింపబడినది. పూర్వము కర్మకాంకవాక్యములకు, బ్రహ్మకాండవాక్యములకు అధికారిభేదముచే వ్యవస్థ చేసి విరోధమును పరిహరించి యున్నాము. గ్రామ, పశు, స్వర్గాది ఫలకామన కలవారు అవిద్యాదశలో ఉపాధిభేదము చేత కర్మలను అనుష్ఠించుదురు. కావున, ఉపనిషత్తులయందు ప్రతిపాదించు నిరుపాధిక ఆత్మైకత్వమునకు ఆ వాక్యములు విరోధములు గావు. మఱియు, ఎవరికి బ్రహ్మైకత్వము ఉపదేశింతురో, ఎవరు ఆ ఉపదేశగ్రహణఫలమును పొందుదురో, అట్టి శిష్యాచార్యులు అనేకులు లేనందున, బ్రహ్మైకత్వసిద్ధాంతమునందు ఉపదేశానర్థక్యము అని కూడ, శంక చేయరాదు. బ్రహ్మైకత్వ సాక్షాత్కారానంతరము (విద్యాదశ యందు) నిరుపాధిక బ్రహ్మస్వరూపస్థితిలో శాస్త్ర శిష్య ఆచార్యభేదము మిగిలియుండదు. సాక్షాత్కారమునకు పూర్వము అవిద్యాదశయందు శిష్యాచార్యభేదము ఔపాధికముగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నంగీకరించుట వలన, శాస్త్రము సఫల మగుట వలన ఆనర్థక్యము లేదు. జ్ఞానార్థము శాస్త్రము సార్థక మను విషయము ఆత్మవాదులందఱు అంగీకరించుచున్నారు. వేదాంతశాస్త్రము తార్కికుల బుద్ధికి చొరరానిది, దుర్గమమైనది, అభయమైనది. అల్ప బుద్ధులకు అంతుపట్టునది కాదు. గుర్వనుగ్రహము చేత గ్రహింపదగినదే గాని, స్వతంత్రబుద్ధితో ఈ శాస్త్రవిషయము గ్రాహ్యము కాదు. దేవతానుగ్రహము కూడ నుండవలెను.

'కస్తం మదామదం దేవం మదన్యో జ్ఞాతు మర్హతి, నో' 'దేవైరత్రాపి విచికిత్సితం పురా నైషా తర్కేణ మతి రాపనీయా' 'యమైవ ఏష వృణుతే తేన లభ్యః' 'ధాతుః ప్రసాదాత్ మహిమాన మాత్మనః' 'తదేజతి తన్నైజతి తద్దూరే తద్వదంతికే' 'మత్స్థాని సర్వభూతాని' మొదలగు శ్రుతిస్మృతులు శాస్త్ర ఆచార్య దేవతా ఈశ్వరపరప్రసాదలభ్యము బ్రహ్మాద్వైతము అని బోధించుచున్నవి. కనుక 'బ్రహ్మ వా ఇద మగ్ర ఆసీత్' 'తదాత్మాన మేవావైత్' 'అహంబ్రహ్మాస్మీతి,' 'నాన్యదతోఽస్తి ద్రష్టృ నాన్యదతోఽస్తి శ్రోతృ' మొదలగు అనేక శ్రుతులు పర బ్రహ్మకంటె వేఱుగా సంసారి యగు అన్యమగు మఱియొక వస్తువు లేదు అని సమీచీనముగా చెప్పబడినది. కనుక పరబ్రహ్మకే 'సత్యస్య సత్యం' అను రహస్య నామము వర్తించుచున్నది.

ప్రథమ బ్రాహ్మణము సమాప్తము.

అథ ద్వితీయ బ్రాహ్మణమ్.

బ్రా. యోహవై శిశుగ్ం సాధానగ్ం సప్రత్యాధానగ్ం సస్థూణాగ్ం సదామం వేద సప్త హ ద్విషతో భ్రాతృవ్యా నవరుణద్ధి, అయం వావ శిశు ర్యోఽయం మధ్యమః ప్రాణ స్తస్యేదమేవాధాన మిదం ప్రత్యాధానం ప్రాణః స్థూణాన్నం దామ. ౧

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రా. తమేతాః సప్తాక్షితయ ఉపతిష్ఠన్తే తద్యా ఇమా అక్షన్లోహిన్యో రాజయ స్తాభిరేనగ్ం రుద్రోఽన్వాయత్తోఽథ యా అక్షన్నాప స్తాభిః పర్జన్యో యా కనీనికా తయాఽఽదిత్యో యత్కృష్ణం తేనాగ్ని ర్యచ్ఛుక్లం తేనేన్ద్రోఽధరయైనం వర్తన్యా పృథివ్యన్వాయత్తా ద్యౌరుత్తరయా నాస్యాన్నం క్షీయతే య ఏవం వేద. ౨

శం. భా. బ్రహ్మ జ్ఞాపయిష్యామీతి ప్రస్తుతమ్. తత్ర యతో జగజ్జాతం, యన్మయం, యస్మింశ్చ లీయతే-తదేకం-బ్రహ్మేతి జ్ఞాపితమ్. కిమాత్మకం పున స్తజ్జగజ్జాయతే లీయతే చ. పఞ్చభూతాత్మకమ్. భూతాని చ నామరూపాత్మకాని-"నామరూపే సత్య" మిత్యపి హ్యుక్తమ్. తస్య సత్యస్య పఞ్చభూతాత్మకస్య సత్యం బ్రహ్మ. కథంపున ర్భూతాని సత్యమితి-మూర్తామూర్త బ్రాహ్మణమ్. మూర్తా మూర్త భూతాత్మకత్వాత్ కార్యకరణాత్మకాని భూతాని ప్రాణా అపి సత్యమ్. తేషాం కార్యకరణాత్మకానాం భూతానాం సత్యత్వ నిర్దిధారయిషయా బ్రాహ్మణద్వయ మారభ్యతే. సైవోపనిషద్వ్యాఖ్యా. కార్యకరణ సత్యత్వావధారణ ద్వారేణ హి సత్యస్య సత్యం బ్రహ్మావధార్యతే. అత్రోక్తమ్. "ప్రాణా వై సత్యం తేషా మేష సత్య" మితి. తత్ర కే ప్రాణాః, కియన్తో వా ప్రాణవిషయా ఉపనిషదః, కా ఇతి చ బ్రహ్మోపనిషత్ప్రసంగేన కరణానాం స్వరూప మవధారయతి-పథిగత కూపారామాద్యవధారణవత్.

యోహ వై శిశుం సాధానం సప్రత్యాధానం సస్థూణం సదామం వేద-తస్యేదం ఫలమ్. కిం తత్ ? సప్త-సప్తసఙ్ఖ్యాకాన్ హ-ద్విషతః-ద్వేషకర్తౄన్ భ్రాతృవ్యాన్-భ్రాతృవ్యా హి ద్వివిధా భవన్తి-ద్విషన్తోఽద్విషన్తశ్చ. తత్ర ద్విషన్తో యే భ్రాతృవ్యాః-తాన్ ద్విషతో భ్రాతృవ్యా నవరుణద్ధి. సప్త యే శీర్షణ్యాః ప్రాణాః విషయోపలబ్ధిద్వారాణి-తత్ప్రభవా విషయరాగాః సహజత్వా ద్భ్రాతృవ్యాః. తే హ్యస్య స్వాత్మస్థాం దృష్టిం విషయవిషయాం కుర్వన్తి-తేన తే ద్వేష్టారో భ్రాతృవ్యాః-ప్రత్యగాత్మేక్షణ ప్రతిషేధ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరత్వాత్. కాఠకే చోక్తమ్. "పరాఞ్చి ఖాని వ్యతృణత్స్వయంభూ స్తస్మాత్పరాఙ్పశ్యతి నాన్తరాత్మ"న్నిత్యాది. తత్ర యః శిశ్వాదీన్ వేద-తేషాం యాథాత్మ్యమవధారయతి, స ఏతాన్ భ్రాతృవ్యా నవరుణద్ధి-అపావృణోతి. వినాశయతి.

తస్మై ఫలశ్రవణేనాభిముఖీభూతాయాఽఽహ-అయం వావ శిశుః. కోఽసౌ. యోఽయం మధ్యమః ప్రాణః-శరీరమధ్యే యః ప్రాణో లింగాత్మా, యః పఞ్చధా శరీరమావిష్టో బృహన్పాణ్డరవాసః సోమరాజ న్నిత్యుక్తః యస్మిన్వాఙ్మనఃప్రభృతీని కరణాని విషక్తాని పడ్వీశ శఙ్కునిదర్శనాత్-స ఏష శిశురివ విషయే ష్వితరకరణవ దపటుత్వా చ్ఛిశుః సాధాన మిత్యుక్తమ్. కిం పున స్తస్య శిశో ర్వత్సస్థానీయస్య కరణాత్మన ఆధానమ్. తస్యేద మేవ-శరీర మాధానం కార్యాత్మకమ్. ఆధీయతేఽస్మిన్నిత్యాధానమ్. తస్య హి శిశోః ప్రాణస్యేదం శరీర మధిష్ఠానమ్. అస్మిన్ హి కరణాన్యధిష్ఠితాని లబ్ధాత్మకా న్యుపలబ్ధిద్వారం భవన్తి-నతు ప్రాణమాత్రే విషక్తాని-తథాహి దర్శిత మజాతశత్రుణా - ఉపసంహృతేషు కరణేషు విజ్ఞానమయో నోపలభ్యతే. శరీరదేశే వ్యూఢేషు తు కరణేషు విజ్ఞానమయ ఉపలభ్యమాన ఉపలభ్యతే-తచ్చ దర్శితం పాణిపేషప్రతిబోధనేన.

ఇదం ప్రత్యాధానం-శిరః- ప్రదేశవిశేషేషు ప్రతి ప్రత్యాధీయత ఇతి ప్రత్యాధానమ్. ప్రాణః స్థూణా-అన్నపానజనితా శక్తిః ప్రాణో బలమితి పర్యాయాః. బలావష్టమ్భో హి ప్రాణోఽస్మిన్ శరీరే--"స యత్రాయ మాత్మాఽబల్యం న్యేత్య సంమోహమివేతి దర్శనాత్. యథా వత్సః స్థూణావష్టమ్భః-ఏవమ్. శరీరపక్షపాతీ వాయుః ప్రాణః స్థూణేతి కేచిత్. అన్నం దామ-అన్నంహి భుక్తం త్రేధా పరిణమతే-యః స్థూలః పరిణామః-స ఏతద్ద్వయం భూత్వేమామప్యేతి మూత్రం చ పురీషంచ. యో మధ్యమో రస స్సారః-స లోహితాదిక్రమేణ స్వకార్యం శరీరం సాప్తధాతుక ముపచినోతి-స్వయోన్యన్నాగమే హి శరీర ముపచీయతే - అన్నమయత్వాత్. విపర్యయేఽపక్షీయతే-పతతి. య స్త్వణిష్ఠో రసోఽమృత మూర్జం ప్రభావ ఇతిచ కథ్యతే-సనాభే రూర్ధ్వం హృదయదేశ మాగత్య హృదయా ద్విప్రసృతేషు ద్వాసప్తతినాడీసహస్రే ష్వనుప్రవిశ్య యత్తత్కరణసంఘాతరూపం లింగం శిశు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంజ్ఞికం తస్య శరీరే స్థితికారణం భవతి బల ముపజనయ త్ప్రాణాఖ్యం తేనాన్న ముభయతః పాశవత్సదామవత్ ప్రాణశరీరయో ర్నిర్బన్ధనం భవతి. ౧

ఇదానీం తస్యైవ శిశోః ప్రత్యాధానే ఽభస్య చక్షుషి కాశ్చనోపనిషద ఉచ్యన్తే తమేతా స్సప్తాక్షితయ ఉపతిష్ఠన్తే తం-కరణాత్మకం ప్రాణం శరీరేఽన్నబన్ధనం చక్షుష్యర్థం ఏతాః-వక్ష్యమాణాః సప్త-సప్తసఙ్ఖ్యాకాః అక్షితయః-అక్షితిహేతుత్వాత్. ఉపతిష్ఠన్తే-యద్యపి మన్త్రకరణే తిష్ఠతి రుపపూర్వ ఆత్మనేపదీ భవతి-తథాఽపి సప్తదేవతాభిధానాని మన్త్రస్థానీయాని కరణాని తిష్ఠతేః-అతోఽత్రాప్యాత్మనేపదం న విరుద్ధమ్. కాస్తా అక్షితయ ఇతి. ఉచ్యన్తే-తత్-తత్ర యా ఇమాః-ప్రసిద్ధాః అక్షన్-అక్షిణీ లోహిన్యః-లోహితాః రాజయః-రేఖాః. తాభి ర్ద్వారభూతాభిరేనం మధ్యమం ప్రాణం రుద్రోఽన్వాయత్తః-అనుగతః. అథ యా అక్షన్-అక్షిణీ ఆపః - ధూమాది సంయోగేనాభివ్యజ్యమానాః. తాభిః-అద్భిః ద్వారభూతాభిః పర్జన్యః-దేవతాత్మాఽన్వాయత్తః-అనుగతః. ఉపతిష్ఠత ఇత్యర్థః. సహాఽన్నభూతోఽక్షితిః ప్రాణస్య-'పర్జన్యే వర్షత్యానన్దినః ప్రాణా భవన్తీ'తి శ్రుత్యన్తరాత్. యా కనీనికా-దృక్శక్తిః. తయా కనీనికయా ద్వారేణ ఆదిత్యో మధ్యమం ప్రాణ ముపతిష్ఠతే. యత్కృష్ణం చక్షుషి-తేనైన మగ్ని రుపతిష్ఠతే. యచ్ఛుక్లం చక్షుషి-తేనేన్ద్రః, అధరయా వర్తన్యా -పక్ష్మణా ఏనం పృథివ్యన్వాయత్తా-అధరత్వ సామాన్యాత్. ద్యౌరు త్తరయా-ఊర్ధ్వత్వ సామాన్యాత్. ఏతాః సప్తాన్నభూతాః ప్రాణస్య సన్తత ముపతిష్ఠన్తే ఇత్యేవం యో వేద-తస్యైతత్ఫలం నాస్యాన్నం క్షీయతే య ఏవం వేద. ౨

ద్వితీయ బ్రాహ్మణము.

శిశుసంజ్ఞ గల మధ్యమ ప్రాణవర్ణనము :

'యో హ వై శిశుగ్ం ప్రత్యాధానం ....
ప్రత్యాధానం ప్రాణః స్థూణాన్నం దామ.'

భా. ప్ర. 'బ్రహ్మ జ్ఞాపయిష్యామి' అని 'నేను నీకు బ్రహ్మను గుఱించి చెప్పెదనని ప్రసంగము ఆరంభమైనది. దేనినుండి జగత్తు పుట్టినదో, దేనిలో నున్నదో, దేని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యందు లయమగుచున్నదో, ఆ వస్తువు అఖండము, ఏకము, బ్రహ్మ అని తెలుపబడినది. మఱియు ఆ జగత్తు పంచభూతములతో నేర్పడినది. ఆ భూతములు నామరూపాత్మకములు, ఆ నామరూపములు సత్యము అనియు చెప్పబడినది. ఆ సత్యమైన పంచభూతాత్మక జగత్తునకు పరమ సత్యముగా బ్రహ్మ 'సత్యస్య సత్యం' అను నామముచేత చెప్పబడినది. కాని, ఆ పంచభూతములు సత్యములు ఎట్టివో, వివరింపబడలేదు. ఈ పంచభూతములు మూర్తము అని, అమూర్తములని ద్వివిధములు. పృథివీ జల తేజస్సులు మూర్తములు. వాయు, ఆకాశములు, అమూర్తములు. శరీరేంద్రియములు, ప్రాణములు ఆ మూర్తామూర్త భూతముల చేతనే యేర్పడుచున్నవి. వానియొక్క సత్యత్వమును నిర్ధారణ చేయుట కొఱకు బ్రాహ్మణద్వయము ఆరంభింపబడుచున్నది. బ్రహ్మకు రహస్యనామ మగు 'సత్యస్య సత్యం' అను ఉపనిషత్తు శరీరేంద్రియ సత్యత్వనిరూపణము ద్వారా వ్యాఖ్యానింపబడుచున్నది. 'ప్రాణా వై సత్యం తేషా మేష సత్యం' అని వెనుక చెప్పబడినది. అచట ప్రాణము లనగా నెవ్వియో, తద్విషయకములైన ఉపనిషత్తులను బ్రహ్మోపనిషత్ప్రసంగముచే వివరింపబడుచున్నది. ఇది ప్రాసంగికము. గ్రామాంతరము వెళ్ళువానికి మార్గమధ్యమున కూపారామాదులను తెలిసికొనుట వంటిది.

ఎవడైతే శిశువును ఆధాన ప్రత్యాధానములతోను, స్థూణ దామములతోను తెలిసికొనునో, అతడు తనను ద్వేషించునట్టి యేడుగురు సవతితల్లి సోదరులను నశింపచేయును. శరీరమునందలి మధ్యమ ప్రాణము (శరీరములోపల సంచరించు ప్రాణవాయువు) ఈ శిశువై యున్నది. ఆ శిశువునకు ఈ శరీరమే ఆధానము, అనగా అధిష్ఠానము (స్థానము). ఈ శిరస్సు ప్రత్యాధానము. అన్నపానముల వలన గలిగిన శక్తి (బలము) స్థూణ (స్తంభము) అన్నము శరీరమునందు నిలచుటకు కారణము.

'ప్రాణః స్థూణా' అనుచోట, ప్రాణశబ్దమునకు బలము అను అర్థము కాక, శరీరమున సంచరించు వాయువు అని కొందఱు అర్థము చెప్పుచున్నారు. ప్రాణము శరీరమునందున్నపుడే ఇంద్రియములు పని చేయగలుగును. కనుక, ప్రాణస్థితికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శరీరము ఆధానముగా చెప్పబడినది. ప్రత్యాధానముగా శిరస్సు చెప్పబడినది. ఇంద్రియములు ఈ శిరస్సునందే ఆ యా ప్రదేశములయందు అనగా నేత్రాదిగోళకములయందు ఉండి పని చేయుచున్నవి. కనుక, శిరస్సు ప్రత్యాధానము అను నామముతో బరగుచున్నది. వత్సము (దూడ) స్తంభమునకు కట్టివేయబడినట్లు, శిశు వగు ప్రాణము శరీరాశ్రితము. 'అన్నం దామ'-భుజించిన ఆహారము మూడు విధములుగా పరిణమించును. (1) స్థూలపరిణామము మూత్రపురీషములుగా పోవును. (2) మధ్యమ భాగము అన్నరససారము, రక్తమాంసాది రూపముగా శరీరమును వృద్ధిచేయును. చర్మము, రక్తము, మాంసము, మేధస్సు, మజ్జ, అస్థి (ఎముక) శుక్రము లనెడి సప్తధాతువులతో ఉన్న శరీరము ఈ అన్నరసము వలననే వృద్ధి నొందుచున్నది. ఆహారము లభించనపుడు కృశించును. (3) ఇక, సూక్ష్మమైన రసము అమృతము, ఊర్జము, ప్రభావము అని పిలవబడును. ఆ రసము నాభినుండి హృదయదేశమునకు వచ్చి అచటినుండి డెబ్బదిరెండువేల నాడుల ద్వారా శరీర మంతయు వ్యాపించి ఇంద్రియసంఘాతరూపమగు లింగశరీరము, శిశుసంజ్ఞ గల ప్రాణము శరీరమునందు ఉండుటకు ఆ సూక్ష్మ శరీరము పని చేయుటకు కారణ మగుచున్నది. ఈ అన్నరసము ఇచ్చిన బలమే 'ప్రాణః స్థూణా' అనుచోట ప్రాణశబ్దార్థముగా ముఖ్యపక్షముగా మొదట వ్యాఖ్యానము చేయబడినది. 'అన్నం దామ' అనగా ఆహారము బంధసరజ్జువు వలె ప్రాణశరీరములను రెంటిని బంధించి యుంచుచున్నది.

మధ్యమ ప్రాణరూప శిశువు యొక్క నేత్రాంతర్గతము లయిన సప్తాక్షితులు :

'తమేతాః సప్త అక్షితయః ఉపతిష్ఠంతే ....
నాస్యాన్నం క్షీయతే య ఏవం వేద.'

ఇపుడు ఆ ప్రాణశిశువునకు చక్షుస్సునందు కొన్ని ఉపనిషత్తులు, అనగా ఉపాసనలు చెప్పబడుచున్నవి. ఆ యీ కరణాత్మకమగు ప్రాణమును చక్షుస్సునందు ముందుచెప్పబోవునట్టి యేడు అక్షితులు (అక్షయకారణములు) ఉపస్థానము (స్తుతి) చేయుచున్నవి. 'ఆదిత్యం గాయత్ర్యా ఉపతిష్ఠతే' మంత్రముతో స్తుతించునపుడే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఉపతిష్ఠతే' అను ఆత్మనేపదప్రయోగము ఉండును. ప్రకృతమున రుద్రాదిదేవతా నామములు ఏడు మంత్రస్థానీయములు. కంటియందు ప్రసిద్ధముగా కనిపించునట్టి ఎఱ్ఱని రేఖలతో ఈ ప్రాణమును రుద్రుడు ఆరాధించుచున్నాడు. ఆ కంటియందే పొగ క్రమ్మినపుడు వచ్చు కన్నీటిధారలతో పర్జన్యదేవత ఉపాసించుచున్నాడు. మేఘము వర్షించగా, ప్రాణములు ఆహ్లాదము నొందుచున్నవి. ఆ కంటియందే కనుగ్రుడ్డునందు గల దర్శనశక్తి చేత ఆదిత్యుడు ఈ ప్రాణమును ఉపాసించుచున్నాడు. ఇట్లే, కృష్ణవర్ణముతో అగ్ని, శుక్లవర్ణముతో ఇంద్రుడు, క్రిందిరెప్పతో పృథివీదేవత, పై రెప్పతో ద్యులోకదేవత-యీ ఏడుగురు అన్నభూతములై ప్రాణమును ఎల్లప్పుడు ఉపాసించుచున్నారు. ఎవరు ఈ ప్రాణోపాసనను తెలిసికొందురో, వారికి అన్న సమృద్ధి కలుగును. ౨

బ్రా. తదేష శ్లోకో భవతి అర్వాగ్బిలశ్చమస ఊర్ధ్వబుధ్న స్తస్మిన్యశో నిహితమ్. విశ్వరూపం తస్యాఽఽసత ఋషయః సప్త తీరే వాగష్టమీ బ్రహ్మణా సంవిదానేతి. అర్వాగ్బిల శ్చమస ఊర్ధ్వబుధ్న ఇతీదం తచ్ఛిర ఏష హ్యర్వాగ్బిల శ్చమస ఊర్ధ్వబుధ్న స్తస్మిన్యశో నిహితం విశ్వరూప మితి ప్రాణా వై యశో నిహితం విశ్వరూపం ప్రాణా నేతదాహ తస్యాసత ఋషయః సప్త తీర ఇతి ప్రాణా వా ఋషయః ప్రాణానేత దాహ వాగష్టమీ బ్రహ్మణా సంవిదానేతి వా గ్ఘ్యష్టమీ బ్రహ్మణా సంవిదత్తే. 3

ఇమావేవ గౌతమభరద్వాజా వయమేవ గౌతమోఽయం భరద్వాజ ఇమావేవ విశ్వామిత్ర జమదగ్నీ అయమేవ విశ్వామిత్రోఽయం జమదగ్ని రిమావేవ వసిష్ఠ కశ్యపా వయమేవ వసిష్ఠోఽయం కశ్యపో వాగేవాత్రి ర్వాచాహ్యన్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మద్యతేఽత్తిర్హ వై నామైత ద్యదత్రిరితి సర్వస్యాత్తా భవతి
సర్వమస్యాన్నం భవతి య ఏవం వేద. ౪

ఇతి ద్వితీయ బ్రాహ్మణమ్.

శం. భా. తత్రైతస్మిన్నర్థే ఏష శ్లోకః-మన్త్రో భవతి అర్వాగ్బిలశ్చమస ఇత్యాదిః. తత్ర మన్త్రార్థ మాచష్టే శ్రుతిః-అర్వాగ్బిలశ్చమస ఊర్ధ్వబుధ్న ఇతి. కఃపున రసౌ అర్వాగ్బిలశ్చమస ఊర్ధ్వబుధ్నః? ఇదం తచ్ఛిరః-చమసాకారం హి తత్. కథం? ఏషహ్యర్వాగ్బిలః-ముఖస్య బిలరూపత్వాత్. శిరసో బుధ్నాకారత్వా దూర్ధ్వబుధ్నః. తస్మిన్ యశో నిహితం విశ్వరూపమితి యథా సోమ శ్చమసే-ఏవం తస్మిన్ శిరసి విశ్వరూపం-నానారూపం యశః నిహితం-స్థితం భవతి. కింపున స్తద్యశః? ప్రాణా వై యశో విశ్వరూపం ప్రాణాః-శ్రోత్రాదయో వాయవశ్చ మరుతః సప్తధా తేషు ప్రసృతాః యశ ఇత్యేతదాహ మన్త్రః. శబ్దాదిజ్ఞానహేతుత్వాత్. తస్యాసత ఋషయః సప్తతీర ఇతి-ప్రాణాః-పరిస్పన్దాత్మకాః. త ఏవ చ ఋషయః ప్రాణా నేతదాహ మన్త్రః. వాగష్టమీ బ్రహ్మణా సంవిదానేతి బ్రహ్మణా సంవాదం కుర్వత్యష్టమీ భవతి. తద్ధేతుమాహ వాగ్ఘ్యష్టమీ బ్రహ్మణా సంవిదత్తే ఇతి. ౩

కేపున స్తస్య చమసస్య తీరే ఆసతే ఋషయ ఇతి. ఇమావేవ గౌతమ భరద్వాజౌ కర్ణౌ. అయమేవ గౌతమోఽయం భరద్వాజః దక్షిణశ్చోత్తరశ్చ. విపర్యయేణ వా. తథా చక్షుషీ ఉపదిశన్నువాచ ఇమావేవ విశ్వామిత్రజమదగ్నీ. దక్షిణం విశ్వామిత్రః-ఉత్తరం జమదగ్నిః. విపర్యయేణ వా. ఇమావేవ వసిష్ఠకశ్యపౌ నాసికే ఉపదిశన్నువాచ. దక్షిణః పుటో భవతి వసిష్ఠః ఉత్తరః కశ్యపః. పూర్వవద్వా. వాగేవాత్రిః-అదనక్రియాయోగా త్సప్తమః. వాచా హ్యన్న మద్యతే - తస్మా దత్తిర్హవై-ప్రసిద్ధం నామైత దత్త్రృత్వా దత్తిరితి. అత్తిరేవ సన్ యదత్రి రుచ్యతే-పరోక్షేణ. సర్వస్యైతస్యాన్నజాతస్య ప్రాణస్యాత్రినిర్వచనవిజ్ఞానా దత్తా భవతి అత్రైవ భవతి-నాముష్మి న్నన్యేన పునః ప్రత్యపద్యత ఇత్యేతదుక్తం భవతి-సర్వ మస్యాన్నం భవతి. య ఏవ మేతద్యథోక్తం ప్రాణమాహాత్మ్యం వేద-స ఏవం మధ్యమః ప్రాణో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భూత్వా అథానప్రత్యాథానగతో భోక్తైవ భవతి-న భోజ్యమ్. భోజ్యాద్వ్యావర్తత ఇత్యర్థః.

ఇతి ద్వితీయ బ్రాహ్మణభాష్యమ్.

శ్రోత్రాది ప్రాణసహితముగా శిరస్సునందు చమసదృష్టి :

'తదేష శ్లోకో భవతి అర్వాగ్బిలః ....
అష్టమీ బ్రహ్మణా సంవిదత్తే'-

భా. ప్ర. ఆ యీ ప్రాణవిషయమున ఈ మంత్రము ప్రవృత్తమైనది. 'అర్వాగ్బిలః-సంవిదానేతి' శ్రుతియే యీ మంత్రార్థమును వ్యాఖ్యానము చేయుచున్నది. 'అర్వాగ్బిలః చమస ఊర్ధ్వబుధ్నః' అనగా ఈ శిరస్సు అని గ్రహించవలెను. సోమమును గ్రహించు చమసపాత్ర పైన బిలము గలిగి ప్రక్కన పిడి యుండును. ఈ శిరస్సు అను చమసపాత్ర, బిలము (నోరు) క్రింద ప్రేక్ష్య, పైన స్థూల మూలభాగము కలిగి యున్నది. దీనియందు యశస్సు నిక్షిప్తమైనది. 'ప్రాణా వై యశః' ఇంద్రియములే (వాయువులు కూడ) బహురూపముతో ఏడు విధములుగా ప్రసరించి యశస్సును చేకూర్చుచున్నవి. అనగా శబ్దాదిజ్ఞానమును కలిగించుచున్నవి. ౩

ఈ శిరస్సమీపమున సప్త ఋషులు ఉందురు. సప్త ప్రాణములే ఋషులై యున్నవి. 'సప్త శీర్షణ్యాః ప్రాణాః' రెండు చెవులు, రెండు కన్నులు, రెండు నాసారంధ్రములు, ఆస్యము (నోరు) - ఈ యేడును సప్త ప్రాణములుగా, సప్త ఋషులుగా శ్రుతి పేర్కొనుచున్నది. 'వాక్ అష్టమీ బ్రహ్మణా సంవిదానా' బ్రహ్మతో సంవాదము చేయు వాక్కు ఎనిమిదవ ప్రాణమై యున్నది. ఆస్యమునందు రసనేంద్రియము రసమును గ్రహించుటకు, వాగింద్రియము సంభాషణమునకు ఉపయోగపడుచున్నందున, ఆస్యమును రసనావాక్కులనుగా గ్రహింపవలయును.

శ్రోత్రాదులయందు సప్తర్షిదృష్టి :

'ఇమావేవ గౌతమ భరద్వాజౌ ....
అన్నం భవతి య ఏవం వేద'-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భా. ప్ర. ప్రాణదేవతకు 'అర్వాగ్బిలః చమస ఊర్ధ్వబుధ్నః' అని శిరస్సును విలక్షణమైన చమసపాత్రగా చెప్పి, దాని సమీపమున సప్తఋషులు కలరని చెప్పబడినది. ఇపుడు ఆ సప్తఋషు లెవ్వరో, యీ మంత్రమునందు చెప్పబడుచున్నది. శిరస్సునందున్న రెండు కర్ణములు గౌతమ, భరద్వాజులు. అట్లే, రెండు కన్నులు విశ్వామిత్ర, జమదగ్నులు, అదేవిధముగ, రెండు నాసిక (రంధ్రము)లు వసిష్ఠకశ్యపులు. వాక్కు అత్రి. ముఖము (వాక్కు) చేతనే అన్నము తినబడుచున్నది గనుక అత్రిః = అత్తా = తినువాడు. ఈ విధముగా వాక్కునకు అత్రిసంజ్ఞ యొప్పును. ఈ రీతిగా శిరస్సునందున్న కర్ణ, అక్షి, నాసికా, వాక్కులను సప్త ఋషులనుగా భావించి ప్రాణదేవతోపాసన చేసినవాడు భోగ్యసంపద సమృద్ధిగా కలవాడగును. ఇతరులకు తాను భోజ్యుడు (భృత్యుడు) కాడు.

ద్వితీయ బ్రాహ్మణము సమాప్తము.

అథ తృతీయం బ్రాహ్మణమ్.

బ్రా. ద్వేవావ బ్రహ్మణో రూపే మూర్తం చైవామూర్తం చ
మర్త్యంచామృతం చ స్థితం చ యచ్చ సచ్చ త్యచ్చ. ౧

తదేతన్మూర్తం యదన్యద్వాయోశ్చాన్తరిక్షాచ్చైతన్మర్త్య మేతత్స్థిత మేత త్సత్తస్యైతస్య మూర్తస్యైతస్య మర్త్యస్యైతస్య స్థితస్యైతస్య సత ఏష రసో య ఏష తపతి సతో హ్యేష రసః. ౨

అథామూర్తం వాయుశ్చాన్తరిక్షం చైత దమృత మేత ద్యదేతత్త్య త్తస్యైతస్యామూర్తస్యైతస్యామృతస్యైతస్య యత ఏతస్య త్యస్యైష రసో య ఏష ఏతస్మిన్మణ్డలే పురుషస్త్యస్య హ్యేష రస ఇత్యధిదైవతమ్. 3

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అథాద్యాత్మ మిదమేవ మూర్తం యదన్యత్ప్రాణాచ్చ
యశ్చాయమన్తరాత్మన్నాకాశ ఏతన్మర్త్య మేతత్స్థిత
మేతత్సత్తస్యైతస్య మూర్తస్యైతస్య మర్త్యస్యైతస్య
స్థితస్యైతస్య సత ఏష రసో యచ్చక్షుః సతో హ్యేష
రసః. ౪

అథామూర్తం ప్రాణశ్చ యశ్చాయ మంతరాత్మ
న్నాకాశ ఏతదమృత మేతద్యదేత త్త్యత్తస్యైతస్యామూర్త
స్యైతస్యామృతస్యైతస్య యత ఏతస్య త్యస్యైష రసో
యోఽయం దక్షిణేఽక్షన్ పురుష స్తస్య హ్యేష రసః ౫

శం. భా. తత్ర 'ప్రాణా వై సత్య' మిత్యుక్తమ్. యాః ప్రాణా ముపనిషదః-తా బ్రహ్మోపనిషత్ప్రసఙ్గేన వ్యాఖ్యాతాః. ఏతే తే ప్రాణా ఇతి చ. తే కిమాత్మకాః-కథంవా తేషాం సత్యత్వ మితి వక్తవ్యమితి పఞ్చభూతానాం సత్యానాం కార్యకరణాత్మకానాం స్వరూపావధారణార్థ మిదం బ్రాహ్మణ మారభ్యతే-యదుపాధి విశేషాపనయద్వారేణ నేతి నేతీతి బ్రహ్మణః సత్యత్వం నిర్దిధారయిషితమ్. తత్ర ద్విరూపం బ్రహ్మ-పఞ్చభూతజనిత కార్యకరణసమ్బద్ధం మూర్తామూర్తాఖ్యం మర్త్యామృతస్వభావం తజ్జనిత వాసనారూపం చ సర్వజ్ఞం సర్వశక్తి సోపాఖ్యం భవతి క్రియాకారక ఫలాత్మకం చ సర్వవ్యవహారాస్పదమ్. తదేవ బ్రహ్మ విగతసర్వోపాధి విశేషం సమ్యగ్దర్శనవిషయ మజ మజర మమృత మభయం వాఙ్మనసయో రప్యవిషయ మద్వైతత్వాత్ 'నేతి నేతీ'తి నిర్దిశ్యతే. తత్ర యదపోహద్వారేణ నేతి నేతీతి నిర్దిశ్యతే బ్రహ్మ-తే ఏతే ద్వే వావ. వావ శబ్దోఽవధారణార్థః. ద్వే ఏవేత్యర్థః. బ్రహ్మణః-పరమాత్మనో రూపే-రూప్యతే యాభ్యా మరూపం పరం బ్రహ్మవిద్యాధ్యారోపణాభ్యామ్. కే తే ద్వే? మూర్తం చైవ-మూర్తమేవ చ. తథా అమూర్తం చైవ-అమూర్తమేవ చేత్యర్థః. అన్తర్భీత స్వాత్మవిశేషణే మూర్తామూర్తే ద్వే ఏవేత్యవధార్యేతే. కాని పునస్తాని విశేషణాని మూర్తామూర్తయోరితి. ఉచ్యన్తే -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మర్త్యం చ మర్త్యం మరణధర్మి. అమృతంచ - తద్విపరీతం. స్థితం-పరిచ్ఛిన్నం. గతిపూర్వకం యత్ స్థాస్ను. యచ్చ-యాతీతి యత్-వ్యాపి. అపరిచ్ఛిన్నం స్థిత విపరీతం. సచ్చ-సదిత్యన్యేభ్యో విశేష్యమాణాసాధారణధర్మవిశేషవత్. త్యచ్చ-తద్విపరీతం. త్యదిత్యేవ సర్వదా పరోక్షాభిధానార్హమ్. ౧

తత్ర చతుష్టయవిశేషణవిశిష్టం మూర్తం-తథాఽమూర్తం చ. కాని మూర్త విశేషణాని-కాని చేతరాణీతి. విభజ్యన్తే-తదేతన్మూర్తం మూర్ఛితావయవమ్. ఇతరేత రానుప్రవిష్టావయవం, ఘనం, సంహతమిత్యర్థః. కిం తత్. యదన్యత్. కస్మా దన్యత్. వాయోశ్చాన్తరిక్షాచ్చ భూతద్వయాత్. పరిశేషా త్పృథివ్యాది భూతత్రయమ్. ఏతన్మర్త్యం-యదేతత్-మూర్తాఖ్యం భూతత్రయమ్. ఇదం మర్త్యం-మరణధర్మి. కస్మాత్. యస్మాత్స్థిత మేతత్, పరిచ్ఛిన్నం హ్యర్థాన్తరేణ సమ్ప్రయుజ్యమానం విరుధ్యతే-యథా ఘట స్తమ్భకుడ్యాదినా. తథా మూర్తం స్థితం-పరిచ్ఛిన్న మర్థాన్తర సంబన్ధి. తతోఽర్థాన్తరవిరోధా న్మర్త్యమ్. ఏతత్సత్-విశేష్యమాణాసాధారణధర్మవత్. తస్మాద్ధి పరిచ్ఛిన్నం పరిచ్ఛిన్నత్వాన్మర్త్యమ్. అతో మూర్తం, మూర్తత్వాద్వా మర్త్యమ్. మర్త్యత్వాత్ స్థితమ్. స్థితత్వాత్ సత్. అతోఽన్యోన్యావ్యభిచారా చ్చతుర్ణాం ధర్మాణాం యథేష్టం విశేషణవిశేష్యభావో హేతుహేతుమద్భావశ్చ దర్శ యితవ్యః. సర్వథాఽపి తు భూతత్రయం చతుష్టయవిశేషణవిశిష్టం మూర్తం రూపం బ్రహ్మణః. తత్ర చతుర్ణా మేకస్మిన్ గృహీతే విశేషణే ఇతరద్గృహీత మేవ విశేషణ మిత్యాహ-తస్యైతస్య మూర్తస్యైతస్య మర్త్యస్యైతస్య స్థితస్యైతస్య సతః చతుష్టయ విశేషణస్య భూతత్రయస్యేత్యర్థః. ఏష రసః-సార ఇత్యర్థః. త్రయాణాం హి భూతానాం సారిష్ఠ స్సవితా. ఏతత్సారాణి త్రీణి భూతాని-యత ఏతత్కృత విభజ్య మాన రూపవిశేషణాని భవన్తి. ఆధిదైవికస్య కార్యస్యైతద్రూపం - యత్సవితా - యదేతన్మణ్డలం తపతి. సతః భూతత్రయస్య హి యస్మాదేవ రస ఇత్యేతద్గృహ్యతే-మూర్తో హ్యేష సవితా తపతి సారిష్ఠశ్చ. యత్త్వాధిదైవికం కరణం మణ్డల స్యాభ్యన్తరం-తద్వక్ష్యామః.

౨

అథామూర్తం అథ-అధునాఽమూర్త ముచ్యతే. వాయుశ్చాన్తరిక్షంచ-యత్పరి శేషితం భూతద్వయం ఏతదమృతం అమూర్తత్వా దస్థితమ్. అతోఽవిరుధ్యమానం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కేనచిత్-అమృతం-అమరణధర్మి. ఏతద్యత్-స్థితవిపరీతం వ్యాపి అపరిచ్ఛిన్నమ్. యస్మాద్యదేత దన్యేభ్యోఽప్రవిభజ్యమానవిశేషం-అత స్త్యం-త్యదితి పరోక్షాభిధానార్హమేవ. పూర్వవత్. తస్యైతస్యామూర్తస్యైతస్యామృతస్యైతస్య యత ఏతస్య త్యస్య-చతుష్టయవిశేషణస్యామూర్తస్యైష రసః. కోఽసౌ. య ఏష ఏతస్మిన్మణ్డలే పురుషః కరణాత్మకో హిరణ్యగర్భః ప్రాణ ఇత్యభిధీయతే యః-స ఏషః అమూర్తస్య భూతద్వయస్య రసః-పూర్వవత్సారిష్ఠః. ఏతత్పురుషసారం చామూర్తం భూతద్వయం-హైరణ్యగర్భలిఙ్గారమ్భాయ హి భూతద్వయాభివ్యక్తి రవ్యాకృతాత్. తస్మాత్తాదర్థ్యా త్తత్సారం భూతద్వయమ్. త్యస్య హ్యేష రసః యస్మా ద్యో మణ్డలస్థః పురుషః-మణ్డలవ న్నగృహ్యతే సారశ్చ భూతద్వయస్య-తస్మాద స్తి మణ్డలస్థస్య పురుషస్య భూతద్వయస్య చ సాధర్మ్యమ్. తస్మాద్యుక్తం ప్రసిద్ధవద్ధేతూపాదానం త్యస్య హ్యేష రస ఇతి.

రసః-కారణం హిరణ్యగర్భవిజ్ఞానాత్మా చేతన ఇతి కేచిత్. తత్ర చ కిల హిరణ్యగర్భ విజ్ఞానాత్మనః కర్మ వాయ్వన్తరిక్షయోః ప్రయోక్తృ. తత్కర్మ వాయ్వన్తరిక్షాధారం సదన్యేషాం భూతానాం ప్రయోక్తృ భవతి తేన స్వకర్మణా వాయ్వన్తరిక్షయోః ప్రయోక్తేతి తయోః రసః కారణ ముచ్యత ఇతి.

తన్న-మూర్త రసేనాతుల్యత్వాత్. మూర్తస్య తు భూతత్రయస్య రసో మూర్తమేవ మణ్డలం దృష్టం భూతత్రయ సమానజాతీయం న చేతనః. తథాఽమూర్తయోరపి భూతయో స్తత్సమాన జాతీయేనైవామూర్తరసేన యుక్తం భవితుం-వాక్యప్రవృత్తే స్తుల్యత్వాత్. యథాహి మూర్తామూర్తే చతుష్టయ ధర్మవతీ విభజ్యేతే-తథా రస రసవతోరపి మూర్తామూర్తయోః తుల్యేనైవ న్యాయేన యుక్తో విభాగః-నచార్ధవైశసమ్. మూర్తరసేఽపి మణ్డలాధిప శ్చేతనో వివక్ష్యత ఇతి చేత్. అత్యల్పమిదముచ్యతే-సర్వత్రైవ తు మూర్తామూర్తయోః బ్రహ్మరూపేణ వివక్షితత్వాత్. పురుషశబ్దోఽచేతనేఽనుపపన్న ఇతి చేత్. న-పక్షపుచ్ఛాదివిశిష్టస్యైవ లిఙ్గస్య పురుషశబ్దదర్శనాత్. నవా ఇత్థం సన్తః శక్ష్యామః ప్రజాః ప్రజనయితు మిమాన్ సప్త పురుషానేకం పురుషం కరవామేతి త ఏతాన్ సప్తపురుషానేకం పుర[illegible]మకుర్వ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న్నిత్యాదౌ, అన్నరసమయాదిషుచ ప్రత్యన్తరేషు పురుషశబ్దప్రయోగాత్, ఇత్యధిదైవత మిత్యుక్తోపసంహారః అధ్యాత్మవిభాగో క్త్యర్థః. ౩

అథ-అధునాఽధ్యాత్మం-మూర్తామూర్తయోః విభాగ ఉచ్యతే. కిం తన్మూర్తమ్. ఇదమేవ. కించేదం. యదన్యత్ప్రాణాచ్చ-వాయోః యశ్చాయమన్తః-అభ్యన్తర ఆత్మ న్యాకాశః ఖం శరీరస్థం, చ యః ప్రాణః-ఏతద్ద్వయం వర్జయిత్వా యదన్యచ్ఛరీరా రమ్భకం భూతత్రయం-ఏతన్మర్త్య మిత్యాది సమాన మన్యత్పూర్వేణ ఏతస్య సత ఏష రసో యచ్చక్షురితి ఆధ్యాత్మికస్య శరీరారమ్భకస్య కార్యస్యైష రసః-సారః. తేనహి సారేణ సారవదిదం శరీరం సమస్తం-యథాధిదైవత మాదిత్యమణ్డలేన. ప్రాథమ్యాచ్చ. 'చక్షుషీ ఏవ ప్రథమే సమ్భవత' ఇతి. 'తేజో రసో నిరవర్తతాగ్ని' రితి లిఙ్గాత్. తైజసం హి చక్షుః. ఏతత్సార మాధ్యాత్మికం భూతత్రయమ్. సతో ఏష రస ఇతి మూర్తత్వసారత్వే హేత్వర్థః. ౪

అథ-అధునాఽమూర్త ముచ్యతే. యత్పరిశేషితం భూతద్వయం - ప్రాణశ్చ యశ్చాయ మన్తరాత్మన్నాకాశః-ఏత దమూర్తమ్. అన్యత్పూర్వవత్. ఏతస్య త్యస్యైష రసః-సారః. యోఽయం దక్షిణేఽక్షన్పురుషః. దక్షిణేఽక్షన్నితి విశేషగ్రహణం శాస్త్రప్రత్యక్షత్వాత్. లిఙ్గస్య హి దక్షిణేఽక్ష్ణి విశేషతోఽధిష్ఠాతృత్వం శాస్త్రస్య ప్రత్యక్షం-సర్వశ్రుతిషు తథా ప్రయోగదర్శనాత్. త్యస్య హ్యేవ రస ఇతి-పూర్వవత్ విశేషతోఽగ్రహణా దస్యామూర్తత్వసారత్వే హేత్వర్థః. ౫

తృతీయ బ్రాహ్మణము

'ద్వేవావ బ్రహ్మణో రూపే మూర్తంచైవ అమూర్తంచ మర్త్యం చ అమృతం చ స్థితం చ యచ్చ సత్ చ త్యత్ చ'

భా. ప్ర. పూర్వము 'సత్యస్య సత్యం, ప్రాణా వై సత్యం, తేషా మేష సత్యం' అని ప్రాణములు సత్యముగాను, బ్రహ్మ 'సత్యస్య సత్యం' పరమ సత్యము గాను వ్యాఖ్యానము చేయబడినది. కొన్ని ప్రాణోపనిషత్తులు రుద్రాదినామములతో చెప్పబడినవి. ఇప్పుడు ఆ ప్రాణములు ఏ స్వరూపము కలవో, వాటికి సత్యత్వ మెటులనో చెప్పవలయునని యీ బ్రాహ్మణము ఆరంభింపబడుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంచభూతములు, వానిచే ఏర్పడిన శరీర ఇంద్రియములు ప్రాణసంజ్ఞ కలవి సత్యములై యున్నవి. ఇవి పరమ సత్యమగు బ్రహ్మను గ్రహించుటకు ఉపాధులుగా నున్నవి. ఈ ఉపాధిద్వారమున నిషేధముఖముగా 'నేతి నేతి' అను శ్రుతులచే పరమార్థసత్యమగు పరబ్రహ్మస్వరూపము నిర్ధారణ చేయబడును.

బ్రహ్మయొక్క మూర్తామూర్త విభాగపూర్వకముగ మూర్తరూప వివరణము :

బ్రహ్మకు రెండే రూపములు గలవు. ఒకటి మూర్తము. భూతత్రయాత్మకము (పృథివి, జల, అగ్ని భూతములు). మఱియొక రూపము అమూర్తము. అనగా రూపరహితములగు వాయు, ఆకాశములు. ఈ పంచభూతములతో ఏర్పడిన శరీరేంద్రియములతో చేరి యున్న బ్రహ్మ సోపాధికము. క్రియాకారకఫల వాసనా రూపములతో సర్వ వ్యవహారములకు ఆస్పదమై సవిశేష బ్రహ్మవస్తువై యున్నది. అజము, అజరము, అమృతము, అభయము, అవాఙ్మానసగోచరము నగు నిరుపాధిక బ్రహ్మ 'నేతి నేతి' శ్రుతులచే సమ్యగ్దర్శనమునకు విషయమై యున్నది.

'రూప్యతే అనేనేతి రూపం' బ్రహ్మను గ్రహించుటకు లక్షణమగు ఆరోపిత ధర్మము రూపమై యున్నది. మూర్తామూర్త రూపద్వయము బ్రహ్మను గ్రహించుటకు ఉపయోగపడును. కనుక, రూప మను సంజ్ఞ కలిగినది. బ్రహ్మవస్తువు అరూపమై యున్నది. అరూపమగు బ్రహ్మను చక్షురాది ఇంద్రియముల ద్వారా గ్రహించుటకు వీలుపడదు. కనుక, మూర్తామూర్త పంచభూతముల ద్వారా ఆ బ్రహ్మను తెలిసికొనుటకు ప్రయత్నింపవలయును. అందుకై మూర్తామూర్త బ్రాహ్మణము ప్రవృత్తమైనది. మూర్తము మర్త్యము, స్థితము, సత్. అమూర్తము అమృతము. యత్, త్యత్, నశించుట, పరిచ్ఛిన్నత, ఇంద్రియగ్రాహ్యత మూర్త ధర్మములు. అమృతత్వము, వ్యాపిత్వము, పరోక్షత్వము అమూర్త ధర్మములు. ౧

'తదేతన్మూర్తం యదన్యత్ ....
య ఏష తపతి సతో హ్యేష రసః'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మర్త్యత్వ, స్థితత్వ, సత్త్వ ధర్మములు గల మూర్తము వాయు, ఆకాశముల కంటె భిన్నమైనది. అనగా పృథివ్యాది భూతత్రయరూపము. బ్రహ్మయొక్క యీ మూర్తరూపసారమే ఆకాశమున ప్రకాశించు సూర్యుడయి యున్నాడు (సూర్య మండలము).

౨

విశేషణ సహితముగా అమూర్తరూపము-తద్రసవర్ణనము :

'అథామూర్తం వాయుశ్చ అంతరిక్షం చ ....
తస్య హి ఏష రసః ఇత్యధిదైవతమ్'

ఇపుడు అమూర్తము చెప్పబడుచున్నది. మిగిలిన రెండు భూతములు వాయు, ఆకాశములు అమృతస్వభావము కలవి, వ్యాపకములు, పరోక్షములు. ఈ అమూర్త భూతముల సారమే ఆదిత్యమండలాంతర్గత పురుషుడు, ఆధిదైవికరూపమున సార భూతుడు. ఈ వాయ్వాకాశముల చేతనే హిరణ్యగర్భశరీరము అవ్యాకృతమునుండి యేర్పడును. కనుక, ఈ భూతద్వయము మిక్కిలి సారమైనదిగా చెప్పబడినది. ఆదిత్యమండలము కనిపించునే గాని, ఆ మండలమునందున్న పురుషుడు చూడ బడుటలేదు. వాయ్వాకాశ భూతద్వయము కూడ కంటికి కనిపించదు. కనుక, ఆదిత్య మండలాంతర్గత పురుషునకు, వాయ్వాకాశభూతద్వయమునకు పోలిక కలదు.

'య ఏష ఏతస్మిన్ మండలే పురుషః తస్య హ్యేషరసః' అనుచోట హిరణ్య గర్భ విజ్ఞానాత్మ చేతనుడు అని కొందఱు ఇట్లు వ్యాఖ్యానము చేసిరి. 'చేతనుడైన ఆ హిరణ్యగర్భుని యొక్క కర్మ, వాయ్వాకాశములకు ప్రయోజకము. ఆ వాయు, అంతరిక్షముల ద్వారా తక్కిన భూతములకు గూడ ఆ కర్మ ప్రయోజక మగుటచే హిరణ్యగర్భదేహమునకు పంచభూతాత్మకత్వము కుదురుచున్నది.' ఇది సరిగాదు. ఏల యనగా, మూర్త రససారముగా ఆదిత్యమండలము సమానజాతీయముగ చెప్పబడినది. చేతనుడు గ్రహింపబడలేడు. అట్లే అమూర్త రసము (సారము) లింగశరీరాత్మకమగు హిరణ్యగర్భప్రాణము అని చెప్పుట యుక్తమే. కాని, యీ వాక్యమునందు విజాతీయుడగు చేతనుని గ్రహించుట యుక్తము కాదు. మూర్తామూర్త ధర్మములు జడధర్మములుగానే చెప్పబడినవి. కనుక, మూర్త రసము జడము (ఆదిత్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మండలము), అమూర్తరసము చేతనము అని చెప్పుట యుక్తము గాదు. పోనిండు, మూర్తరసము గూడ మండలాధిపతి యగు చేతనుడే (సూర్యదేవత) అని గ్రహించి నపుడు, రెండు స్థలములయందును చేతనునే గ్రహించినట్లైనది గదా అనినచో, చేతనకార్యము లగుటచేత మూర్తామూర్తములను చేతనములుగా గ్రహింపలయును. అపుడు సర్వము (సమస్త జగత్తు) చేతనకార్యమే గనుక, ప్రత్యేకముగా సూర్య, హిరణ్య గర్భులను రసములనుగా పేర్కొనుట సమంజసము గాదు. లింగశరీరమును పురుష శబ్దముతో గ్రహించుట యుక్తమా? అని సందేహింపవలసిన పని లేదు. 'న వా ఇత్థం సంతః శక్ష్యామః ప్రజా ప్రజనయితుం ఇమాన్ సప్తపురుషాన్ ఏకం పురుషం కరవామ' అను శ్రుతియందు త్వక్, చక్షు శ్రోత్ర జిహ్వా వాఙ్మనస్సు లను సప్త పురుషులను ఏకపురుషునిగా, సంహతలింగశరీరముగా కార్యనిర్వాహము కొఱకు చేసినట్లు లింగశరీరమునందు పురుషశబ్దప్రయోగము కనబడుచున్నది. ౩

అధ్యాత్మ మూర్తామూర్త విభాగపూర్వక మూర్తవర్ణనము :

'అథాధ్యాత్మం ఇదమేవ మూర్తం ....
యచ్చక్షుః సతో హ్యేష రసః'

భా. ప్ర. ఇపుడు అధ్యాత్మమున మూర్తామూర్త విభాగము ప్రదర్శింప బడుచున్నది. శరీరము లోపల ఉన్న ఆకాశము ప్రాణముల కంటె అన్యమగు శరీర నిర్మాణమునకు కారణమగు భూతత్రయము పూర్వమునందు చెప్పబడిన మర్త్యత్వాది ధర్మములు కలది. ఈ ఆధ్యాత్మిక భూతత్రయసారమే చక్షుస్సు (గోళకములు) 'శశ్వత్ వై రేతసః సిక్తస్య చక్షుషీ ఏవ ప్రథమం సంభవతః' అని బ్రాహ్మణము. తేజస్సారమగు చక్షుస్సు రసశబ్దముచే గ్రహింపబడినది. అధిభూతమున ఆదిత్య మండలము సారమని చెప్పబడినట్లుగానే, అధ్యాత్మమున చక్షుస్సు మూర్తత్రయ సారముగా చెప్పబడుచున్నది (ఆదిత్యుడు అనుగ్రాహక దేవతగా). 'ఆదిత్యః చక్షు ర్భూత్వా అక్షిణీ ప్రావిశత్' అని శ్రుతి చెప్పుచున్నది. ౪

'అథామూర్తం ప్రాణశ్చ యశ్చాయ మన్తరాత్మన్ ....
తస్య హ్యేష రసః'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇక, యిపుడు అమూర్తము చెప్పబడుచున్నది. శరీరమున ప్రాణము, ఆకాశము ఈ భూతద్వయము యత్, త్యత్, అమృతం, అను ధర్మములు కలవి. ఈ అమూర్తభూతద్వయసారము కుడికంటియందున్న పురుషుడై యున్నాడు. లింగశరీరమునందు చక్షురింద్రియము చేరి యున్నది. దానికి కుడికన్ను విశేష అధిష్ఠానస్థానము. శాస్త్రప్రత్యక్షసిద్ధము. లింగశరీరము కుడికంటియందు చక్షు రింద్రియము ద్వారా విశేషముగా పని చేయును అని దాని భావము. ఇచట కూడ, పురుషశబ్దము చేత లింగశరీరమే గ్రహింపబడుచున్నది. స్థూల, సూక్ష్మ శరీరములలో సూక్ష్మశరీరము ప్రధానమైనది, సారభూతమైనది. ౫

బ్రా. తస్య హైతస్య పురుషస్య రూపమ్. యథా మాహారజనం వాసో యథా పాణ్డ్వావికం యథేన్ద్రగోపో యథాఽగ్న్యర్చి ర్యథాపుణ్డరీకం యథా సకృద్విద్యుత్తగ్ం సకృద్విద్యుత్తేవ హ వా అస్య శ్రీర్భవతి య ఏవం వేదా థాత ఆదేశో నేతి నేతి న హ్యేతస్మాదితి నేత్యన్యత్పర మస్త్యథ నామధేయగ్ం సత్యస్య సత్యమితి ప్రాణా వై సత్యం తేషా మేష సత్యమ్. ౬

ఇతి తృతీయం బ్రాహ్మణమ్.

శం. భా. బ్రహ్మణ ఉపాధిభూతయో ర్మూర్తామూర్తయోః కార్య కరణవిభాగేనాధ్యాత్మాధిదైవతయో రుపాధిభూతయో ర్విభాగో వ్యాఖ్యాతః సత్యశబ్ద వాచ్యయోః. అథేదానీం తస్య హైతస్య పురుషస్య-కరణాత్మనో లిఙ్గస్య రూపం వక్ష్యామో వాసనామయం మూర్తామూర్తవాసనావిజ్ఞానమయసంయోగజనితం విచిత్రం పటభిత్తిచిత్రవ న్మాయేన్ద్రజాల మృగతృష్ణికోపమం సర్వవ్యామోహాస్పదం - ఏతావ న్మాత్రమేవాత్మేతి విజ్ఞానవాదినో వైనాశికా యత్ర భ్రాన్తాః-ఏతదేవ వాసనారూపం పటరూపవదాత్మనో ద్రవ్యస్య గుణ ఇతి నైయాయికా వైశేషికాశ్చ సమ్ప్రతిపన్నాః- ఇదమాత్మార్థం త్రిగుణం స్వతన్త్రం ప్రధానాశ్రయం పురుషార్థేన హేతునా ప్రవర్తత ఇతి సాఙ్ఖ్యాః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఔపనిషదంమన్యా అపి కేచిత్ప్రక్రియాం రచయన్తి-మూర్తామూర్తరాశిరేకః, పరమాత్మరాశి రుత్తమః, తాభ్యా మన్యోఽయం మధ్యమః కిల తృతీయః కర్తా భోక్తా విజ్ఞానమయే నాఽనాతశత్రుప్రతిబోధితేన సహవిద్యాకర్మపూర్వ ప్రజ్ఞాసముదాయః ప్రయోక్తృ కర్మరాశిప్రయోజ్యః పూర్వోక్తో మూర్తామూర్త ప్రయోజకః భూతరాశి స్సాధనం చేతి.

తత్ర చ తార్కికైః స్సహ సన్ధిం కుర్వన్తి. లిఙ్గాశ్రయశ్చైషః కర్మరాశి రిత్యుక్త్వా పున స్తత స్త్రస్యన్తః సాంఖ్యభయాత్-సర్వః కర్మరాశిః పుష్పాశ్రయ ఇవ గన్ధః పుష్పవియోగేఽపి పుటతైలాశ్రయో భవతి-తద్వల్లిఙ్గవియోగేఽపి పరమాత్మైకదేశ మాశ్రయతి-స పరమాత్మైకదేశః కిలాన్యత ఆగతేన గుణేన కర్మణా సగుణో భవతి నిర్గుణోఽపి. స న కర్తా భోక్తా బధ్యతే ముచ్యతే చ విజ్ఞానాత్మేతి వైశేషికచిత్త మప్యనుసరన్తి. స చ కర్మరాశి ర్భూతరాశే రాగన్తుకః. స్వతో నిర్గుణ ఏవ-పరమాత్మైకదేశత్వాత్. స్వత ఉత్థితాఽవిద్యాఽనాగన్తుకాఽప్యూషరవ దనాత్మధర్మ ఇత్యనయా సాఙ్ఖ్యచిత్త మనువర్తన్తే.

సర్వమేత త్తార్కికైః స్సహ సామఞ్జస్యకల్పనయా రమణీయం పశ్యన్తి-నోపనిషత్సిద్ధాన్తం సర్వన్యాయవిరోధం చ పశ్యన్తి. కథం ఉక్తా ఏవ తావత్సావయవత్వే పరమాత్మనః సంసారిత్వ సవ్రణత్వ కర్మఫలదేశ సంసరణానుపపత్త్యాదయో దోషాః. నిత్యభేదే చ విజ్ఞానాత్మనః పరేణైకత్వానుపపత్తిః. లిఙ్గమేవేతి చేత్ పరమాత్మన ఉపచరితదేశత్వే న కల్పితం ఘట కరక భూచ్ఛి ద్రాకాశాదివత్ - తదా లిఙ్గవియోగేఽపి పరమాత్మదేశాశ్రయణం వాసనాయాః.

అవిద్యాయాశ్చ స్వత ఉత్థాన మూషరవ దిత్యాది కల్పనానుపపన్నైవ. నచ వాఽన్య దేశవ్యతిరేకేణ వాసనాయా వస్త్వన్తర సఞ్చరణం మనసాఽపి కల్పయితుం శక్యమ్. నచ శ్రుతయోఽనుగచ్ఛన్తి. 'కామ స్సఙ్కల్పో విచికిత్సా' 'హృదయే హ్యేవ రూపాణి' 'ధ్యాయతీవ లేలాయతీవ' 'కామా యేఽస్య హృది శ్రితాః' 'తీర్ణోహి తదా సర్వాన్ శోకాన్ హృదయే' ఇత్యాద్యాః. నచాసాం శ్రుతీనాం శ్రుతాదన్యార్థాన్తరకల్పనా న్యాయ్యా-ఆత్మనః పరబ్రహ్మత్వోపపాదనార్థపరత్వా దాసా మేతావ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న్మాత్రార్థోపక్షయత్వాచ్చ సర్వోపనిషదామ్. తస్మాచ్ఛ్రుత్యర్థకల్పనాకుశలాః సర్వ ఏవోపనిషదర్థ మన్యథా కుర్వన్తి. తథాఽపి వేదార్థశ్చేత్స్యాత్-కామం భవతు-న మే ద్వేషః.

న చ "ద్వేవావ బ్రహ్మణో రూపే" ఇతి రాశిత్రయాపత్తేః సమఞ్జసమ్. యదా తు మూర్తామూర్తే తజ్జనితవాసనాశ్చ మూర్తామూర్తే ద్వే రూపే, బ్రహ్మచ రూపి తృతీయం, నవాన్యచ్చతుర్థ మస్తిరాశే,-తద్వైత దనుకూల మవధారణం 'ద్వే ఏవ బ్రహ్మణో రూపే' ఇతి. అన్యథా బ్రహ్మైకదేశస్య విజ్ఞానాత్మనో రూపే ఇతి కల్ప్యం-పరమాత్మనో వా విజ్ఞానాత్మద్వారేణేతి. తదా చరూపే ఏవేతి ద్వివచన మసమఞ్జసం-రూపాణీతి వా సనాభి స్సహ బహువచనం యుక్తతరం స్యాత్-ద్వేచ మూర్తామూర్తే. వాసనాశ్చ తృతీయ మితి.

అథ మూర్తామూర్తే ఏవ పరమాత్మనో రూపే-వాసనాస్తు విజ్ఞానాత్మన ఇతి చేన్న-తదా విజ్ఞానాత్మద్వారేణ విక్రియమాణస్య పరమాత్మన ఇతీయం వాచోయుక్తి రనర్థికా స్యాత్-వాసనాయా అపి విజ్ఞానాత్మద్వారస్యావిశిష్టత్వాత్. నచ వస్తు వస్త్వన్తరద్వారేణ విక్రియత ఇతి ముఖ్యయా వృత్త్యా శక్యం కల్పయితుమ్. నచ విజ్ఞానాత్మా పరమాత్మనో వస్త్వన్తరం-తథా కల్పనాయాం సిద్ధాన్తహానాత్. తస్మా ద్వేదార్థమూఢానాం స్వచిత్తప్రభవా ఏవమాదికల్పనా అక్షరబాహ్యాః. నహ్యక్షరబాహ్యో వేదార్థః-వేదార్థోపకారీ వా-నిరపేక్షత్వా ద్వేదస్య ప్రామాణ్యం ప్రతి. తస్మాద్రాశిత్రయకల్పనాఽసమఞ్జసా.

యోఽయం దక్షిణేఽక్షన్ పురుష ఇతి లింగాత్మా ప్రస్తుతోఽధ్యాత్మే, అధిదైవే చ. 'య ఏష ఏతస్మిన్మణ్డలే పురుష' ఇతి-తస్యేతి ప్రకృతోపాదానత్వాత్ స ఏవోపాదీయతే-యోఽసౌ త్యస్యామూర్తస్య రసః-నతు విజ్ఞానమయః. నను విజ్ఞానమయస్యైవైతాని రూపాణి కస్మాన్నభవన్తి-విజ్ఞానమయస్యాపి ప్రకృతత్వా త్తస్యేతి చ ప్రకృతోపాదానాత్, నైవం విజ్ఞానమయస్యారూపిత్వేన విజిజ్ఞాపయిషితత్వాత్. యదిహి తస్యైవ విజ్ఞానమయస్యైతాని మహారజనాదీని రూపాణి స్యుః-తస్యైవ. 'నేతి నేతి' ఇత్యనాఖ్యేయరూపతయా ఆదేశో న స్యాత్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నను అన్యస్యైవాసావాదేశః-నతు విజ్ఞానమయస్యేతి. న-షష్ఠాన్తే ఉపసంహారాత్. 'విజ్ఞాతార మరే కేన విజానీయా' దితి విజ్ఞానమయం ప్రస్తుత్య, స ఏష నేతి నేతీతి. విజ్ఞాపయిష్యా మీతి చ ప్రతిజ్ఞాయా అర్థవత్త్వాత్. యదిచ విజ్ఞానమయస్యైవాసంవ్యవహార్య మాత్మస్వరూపం జ్ఞాపయితు మిష్టం స్యాత్ ప్రధ్వస్త సర్వోపాధివిషయమ్. తత ఇయం ప్రతిజ్ఞార్థవతీ స్యాత్-యేనాసౌ జ్ఞాపతో జానాత్యాత్మాన మేవాహం బ్రహ్మాస్మీతి. శాస్త్రనిష్ఠాం ప్రాప్నోతి, న బిభేతి కుతశ్చనేతి. అథ పునరన్యో విజ్ఞానమయః-అన్యః నేతి నేతీతి వ్యపదిశ్యతే-తదా అన్యదదో బ్రహ్మాన్యోఽహమస్మీతి విపర్యయో గృహీత స్స్యాత్-న, 'ఆత్మాన మేవావై దహం బ్రహ్మాస్మీ'తి. తస్మాత్తస్య హైతస్య-లిఙ్గపురుషస్యైవైతాని రూపాణి.

సత్యస్య చ సత్యే పరమాత్మస్వరూపే వక్తవ్యే నిరవశేషం సత్యం వక్తవ్యం-సత్యస్య చ విశేషరూపాణి వాసనాః-తాసా మిమాని రూపాణ్యుచ్యన్తే. ఏతస్య పురుషస్య-ప్రకృతలిఙ్గాత్మన ఏతాని రూపాణి. కాని తానీతి. ఉచ్యన్తే-యథా లోకే మహారజనం-హరిద్రా. తయా రక్తం మాహారజనం యథా వాసో లోకే - ఏవం స్త్ర్యాదివిషయసంగే తాదృశం వాసనారూపం రఞ్జనాకార ముత్పద్యతే చిత్తస్య - యేనాసౌ పురుషో రక్త ఇత్యుచ్యతే వస్త్రాదివత్. యథాచ లోకే పాణ్డ్వాదికమ్. అవేరిదమావికం-ఊర్ణాది. యథా చ ఏత దాపాణ్డురం భవతి-తథాఽన్యద్వాసనారూపమ్. యథా చ లోకే ఇన్ద్రగోపోఽత్యన్తరక్తో భవతి-ఏవ మస్య వాసనారూపమ్. క్వచిద్విషయవిశేషాపేక్షయా రాగస్య తారతమ్యం - క్వచిత్పురుషచిత్తవృత్త్యపేక్షయా. యథా చ లోకేఽగ్న్యర్చిర్భాస్వరం భవతి-తథా క్వచిత్కస్యచిద్వాసనారూపం భవతి. యథా పుణ్డరీకం శుక్లం-తద్వదపి చ వాసనారూపం కస్యచిద్భవతి. యథా సకృద్విద్యుత్తః యథా లోకే సకృద్విద్యోతనం సర్వతః ప్రకాశకం భవతి తథా జ్ఞానప్రకాశ వివృద్ధ్యపేక్షయా కస్యచి ద్వాసనారూప ముపజాయతే.

నైషాం వాసనారూపాణాం ఆది రన్తో మధ్య స్సఙ్ఖ్యావా, దేశః కాలో నిమిత్తం వాఽవధార్యతే-అసఙ్ఖ్యేయత్వా ద్వాసనాయాః. వాసనాహేతూనాం చానన్త్యాత్. తథాచ వక్ష్యతి షష్ఠే 'ఇదంమయోఽదోమయ' ఇత్యాది. తస్మాన్న స్వరూప సఙ్ఖ్యావధారణార్థా దృష్టాన్తాః యథా మాహారజనం వాస ఇత్యాదయః. కింతర్హి. ప్రకార ప్రదర్శ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నార్థాః-ఏవం ప్రకారాణి హి వాసనారూపాణీతి. యత్తు వాసనారూప మభిహిత మన్తే సకృద్విద్యోతనమివేతి-తత్కిల హిరణ్యగర్భస్యావ్యాకృతా త్ప్రాదుర్భవత స్తటిద్వత్సకృదేవ వ్యక్తిర్భవతీతి. తత్తదీయం వాసనారూపం హిరణ్యగర్భస్య యో వేద-తదస్య సకృద్విద్యుత్తా ఇవ-హ వా ఇత్యవధారణార్థః. ఏవమేవాస్య శ్రీః-ఖ్యాతి ర్భవతీత్యర్థః, యథా హిరణ్యగర్భస్యైవం-ఏతద్యథోక్తం వాసనారూపవత్త్వం యో వేద.

ఏవం నిరవశేషం సత్యస్య స్వరూప మభిధాయ త్తత్సత్యస్య సత్య మవోచామ-తస్యైవ స్వరూపావధారణార్థం బ్రహ్మణ ఇద మారభ్యతే - అథ-అనన్తరం. సత్యస్వరూప నిర్దేశానన్తరం యత్సత్యస్య సత్యం-తదేవావశిష్యతే యస్మాత్-అతః-తస్మాత్సత్యస్య సత్యం స్వం స్వరూపం నిర్దేక్ష్యామః. ఆదేశః-నిర్దేశో బ్రహ్మణః. కఃపున రసౌ నిర్దేశ ఇతి. ఉచ్యతే-నేతినేతీత్యేవం నిర్దేశః.

నను కథమాభ్యాం నేతినేతీతి శబ్దాభ్యాం సత్యస్య సత్యం నిర్దిదిక్షిత మితి. ఉచ్యతే-సర్వోపాధి విశేషాపోహేన. యస్మిన్నకశ్చిద్విశేషోఽస్తి నామ వా రూపం వా కర్మవా భేదోవా జాతిర్వా గుణో వా. తద్ద్వారేణ హి శబ్దప్రవృత్తిర్భవతి - నచైషాం కశ్చిద్విశేషో బ్రహ్మణ్యస్తి-అతో న నిర్దేష్టుం శక్యతే ఇదం తదితి. గౌరసౌ స్పన్దతే శుక్లో విషాణీతి యథా లోకే నిర్దిశ్యతే-తథా అధ్యారోపిత నామరూపకర్మ ద్వారేణ బ్రహ్మ నిర్దిశ్యతే-"విజ్ఞానమానన్దం బ్రహ్మ" "విజ్ఞానఘన ఏవ" "బ్రహ్మాత్మే" త్యేవ మాదిశబ్దైః. యదా పునః స్వరూపమేవ నిర్దిదిక్షితం భవతి నిరస్త సర్వోపాధి విశేషం-తదా న శక్యతే కేనచిదపి ప్రకారేణ నిర్దేష్టుమ్. తదాఽయ మేవాభ్యుపాయః-యదుత ప్రాప్తనిర్దేశ ప్రతిషేధద్వారేణ నేతినేతీతి నిర్దేశః.

ఇదంచ నకారద్వయం వీప్సా వ్యాప్త్యర్థమ్. యద్యత్ప్రాప్తం-తత్తన్నిషిధ్యతే. తథాచ సత్యనిర్దిష్టా శఙ్కా బ్రహ్మణః పరిహృతా భవతి. అన్యథాహి నకారద్వయేన ప్రకృతద్వయప్రతిషేధే యదన్యత్ప్రకృతా త్ప్రతిషిద్ధద్వయాత్-తద్బ్రహ్మ - తన్న నిర్దిష్టం కీదృశం తు ఖల్విత్యాశఙ్కా న నివర్తిష్యతే. తథాచానర్థకశ్చ స నిర్దేశః-పురుషస్య వివిదిషాయా అనివర్తకత్వాత్. 'బ్రహ్మజ్ఞాపయిష్యా'మీతి చ వాక్య మపరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమాప్త్యర్థం స్యాత్. యదా తు సర్వదిక్కాలాది వివిదిషా నివర్తితా స్యా త్సర్వోపాధి నిరాకరణద్వారేణ-తదా సైన్ధవఘనవ దేకరసం ప్రజ్ఞానఘన మనన్తర మబాహ్యం సత్యస్య సత్య మహం బ్రహ్మాస్మీతి సర్వతో నివర్తతే వివిదిషా, ఆత్మన్యేవావస్థితా ప్రజ్ఞా భవతి, తస్మాద్వీప్సార్థం నేతినేతీతి నకారద్వయమ్.

నను మహతా యత్నేన పరికరబన్ధం కృత్వా కిం యుక్తమేవ న నిర్దేష్టం బ్రహ్మ. బాఢమ్. కస్మాత్. (నహి) యస్మాదితి నేత్యేతస్మాదితీతి వ్యాప్తవ్య ప్రకారద్వయ విషయా నిర్దిశ్యన్తే-యథా గ్రామో గ్రామో రమణీయ ఇతి. అన్యత్పరం నిర్దేశనం నాస్తి-తస్మాదయమేవ నిర్దేశో బ్రహ్మణః. యదుక్తం 'తస్యోపనిషత్సత్యస్య సత్య'మితి-ఏవంప్రకారేణ సత్యస్య సత్యం తత్పరం బ్రహ్మ-అతో యుక్తముక్తం నామధేయం బ్రహ్మణః. నామైవ నామధేయం. కిం తత్. 'సత్యస్య సత్యం ప్రాణా వై సత్యం తేషా మేష సత్య'మితి. ౬

ఇతి తృతీయ బ్రాహ్మణ భాష్యమ్

'తస్య హ ఏతస్య పురుషస్య రూపం ....
సత్యం తేషా మేష సత్యమ్'-

భా. ప్ర. బ్రహ్మకు ఉపాధులుగా (రూపములుగా) వర్ణింపబడిన మూర్తామూర్తములు శరీరేంద్రియవిభాగముతో అధ్యాత్మ, అధిదైవతములయందు 'సత్యస్య సత్య' మను నామములో మొదటి సత్యశబ్దమునకు 'ప్రాణా వై సత్యం' అని అర్థముగా చెప్పబడినది, వివరింపబడినది. ఇపుడు కరణస్వరూపమైన పురుషుని (లింగశరీరము) యొక్క రూపము చెప్పబడుచున్నది. ఈ లింగశరీరము వాసనా (సంస్కార) మయము, మూర్తామూర్త వాసనలతో జీవసంబంధము వలన ఏర్పడిన బుద్ధి యొక్క రూపమై యున్నది. ఇది విచిత్రము (నానారూపము). ఆత్మవలె ఏకరూపము కాదు. వస్త్రకుడ్యాదులయందలి చిత్రముల వలె నానారూపము. ఇంద్రజాలి, మృగమరీచికల వంటిది. అందరకు వ్యామోహము కల్గించునట్టిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ బుద్ధిరూపమే ఆత్మయని విజ్ఞానవాదులు, వైనాశికులు అనగా, బౌద్ధులు భ్రాంతి పొందియున్నారు. ఈ బుద్ధి యొక్క వాసనారూపమే పటమునకు రూపము వలె ఆత్మద్రవ్యమునకు గుణమని నైయాయికులు, వైశేషికులు (తార్కికులు) తలంచిరి. ఇది త్రిగుణము, స్వతంత్రము, ప్రధానాశ్రయము, ఆత్మకు భోగమోక్ష ప్రవర్తకము అని సాంఖ్యులు భ్రమ చెందిరి.

భర్తృప్రపంచ మతోపన్యాసము - తన్నిరసనము :

కొందఱు ఔపనిషదమ్మన్యులు, ఉపనిషదర్థమును బాగుగా నెఱిగినవారమని తలంచినవారు (భర్తృప్రపంచకారులు) ఇచట ఒక ప్రక్రియను రచించిరి. మూర్తామూర్తములు ఒక రాశి యనియు, పరమాత్మ ఉత్తమ రాశి యనియు ఆ రెండు రాసుల కంటె భిన్నముగా మధ్యలో మూడవ రాశి కర్తృ భోక్తృ విజ్ఞానమయ స్వరూపముతో విద్యాకర్మపూర్వప్రజ్ఞా సమునాయరూపము, ప్రయోజకము (జీవాత్మ) అని వచించిరి. మొదటి మూర్తామూర్తరాశి, జ్ఞానకర్మసాధనమగు శరీరేంద్రియ సమునాయము ప్రయోజక జీవాత్మ యొక్క విద్యాకర్మపూర్వప్రజ్ఞలకు ప్రయోజ్యము, అనగా ఫలభూతము (కార్యము). వీరు తార్కికులతో సంధిచేసికొనుచున్నారు. సాంఖ్యుల భయము వలన కర్మరాశి లింగాశ్రయము అని చెప్పి, తరువాత వైశేషికుల వలన భయపడి, ఆ కర్మరాశి యంతయు పుష్పాశ్రయమగు గంధము పుష్పములు దూరమైనను పుటపాకతైలము నాశ్రయించినటుల లింగశరీరము దూరమైనను, పరమాత్మ యొక్క ఏకదేశమును ఆశ్రయించును. ఆ ఏకదేశమే విజ్ఞానాత్మ. తాను స్వయముగా నిర్గుణుడైనను, లింగశరీరమునుండి సంక్రమించిన గుణముచే సగుణుడగుచున్నాడు. అట్లే, నిష్క్రియుడయ్యును, లింగశరీరకర్మచే కర్త యగుచు, భోక్తయై బంధమునకు లోనగుచున్నాడు, ముక్తిని పొందుచున్నాడు అని పర చిత్తమును అనుసరింతురు.

ఆ కర్మరాశి భూతరాశినుండి ఆగంతుకము. స్వతః విజ్ఞానాత్మ, పరమాత్మ యొక్క ఏకదేశ మగుటచే నిర్గుణుడే అయి యున్నాడు. తనంతట తాను వచ్చిన అవిద్య అనాది యగుటచే ఆగంతుకము కాకపోయినను, ఊషరము (చవిటినేల) వలె అనాత్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధర్మమే గాని, ఆత్మధర్మము కాదు అని సాంఖ్యచిత్తమును అనుసరించుచున్నారు. ఈ విధముగా ఇరువురు తార్కికుల అభిప్రాయమును స్వీకరించి విరోధము లేకుండా ఉపనిషదర్థమును సమంజసముగా వర్ణించితి మని తలంచి "తాని ఏతాని త్రీణి వస్తూని మూర్తామూర్తం మహారజనాదిరూపం ఆత్మతత్త్వ మితీ" అని పలికి, రాశిత్రయ కల్పనను రమణీయముగా భావించుచున్నారు. వీరు ఉపనిషత్సిద్ధాంతమును గాని, న్యాయవిరోధమును గాని చూడలేదు. పరమాత్మ యొక్క ఏకదేశము విజ్ఞానాత్మ అని చెప్పినపుడు, పరమాత్మకు సావయవత్వము, సంసారిత్వము, సవ్రణత్వము మొదలగు దోషములు వాటిల్లునని యిదివరకే చెప్పియున్నాము. విజ్ఞానాత్మకు పరమాత్మతో నిత్యభేదమునే అంగీకరించి వెనుకటి దోషములను పరిహరించుకొనదలచినను, పరైకత్వ (పరమాత్మతో ఏకత్వ) విరోధము కలుగును. పరమాత్మకు కల్పితమైన దేశము లింగశరీరము. ఘట, కరక, (కమండలు) భూచ్ఛిద్ర, ఆకాశవ్యవహారము వలె లింగశరీరముతో జీవవ్యవహారము ఉపపన్నము అని అంగీకరించినచో లింగశరీరము దూరమైనను, పరమాత్మ యొక్క ఏకదేశమును వాసన ఆశ్రయించును. అవిద్య పరమాత్మయందు ఊషరము వలె స్వతః ఉత్థితము మొదలగు కల్పనలు అనావశ్యకములు. వాసన ఆశ్రయమును వీడి, మరియొక వస్తువులోనికి సంచరింపదు. శ్రుతులు 'కామః సంకల్పో విచికిత్సా' 'హృదయే హ్యేవ రూపాణి' 'ధ్యాయతీవ లేలాయతీవ' 'కామా యే అస్య హృది శ్రితాః' 'తీర్ణో హి తథా సర్వాన్ శోకాన్ హృదయే' మొదలగునవి కామాదులను అంతఃకరణధర్మములనుగా చెప్పుచున్నవి గాని, ఆత్మధర్మములుగా అంగీకరించలేదు. ఈ శ్రుతులకు ఉన్న అర్థమును వదలి పెట్టి మరియొక అర్థమును కల్పించుట న్యాయ్యము కాదు. ఈ శ్రుతులన్నియు ఆత్మకు పరబ్రహ్మస్వరూపత్వమును ఉపపాదించుటకు బయలుదేరినవి. సర్వోపనిషత్తులు బ్రహ్మాత్మైకత్వమునందు పర్యవసన్నములు. కనుక, కల్పనలతో ఉపనిషదర్థమును మార్పుచేయుటకు ప్రయత్నింపరాదు. అట్లు చెప్పినను, వేదార్థమే కదా! అనినచో, మాకేమియు ద్వేషము లేదు, మీరు అట్లే చెప్పుకొనవచ్చును. 'ద్వే వావ బ్రహ్మణో రూపే' అని శ్రుతి యుండగా రాశిత్రయపక్షము సమంజసము కాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎప్పుడైతే మూర్తామూర్తములు ఒకరూపము, వానివలన కలిగిన వాసనలు రెండవ రూపము అని రూపి యగు బ్రహ్మకు అంగీకరింతుమో, అప్పుడే రెండే రూపములు అను అవధారణము కుదురును. మధ్యలో విజ్ఞానాత్మ యను మూడవది అంగీకరించినచో, బ్రహ్మకు రూపత్రయము అంగీకరించినట్లగును. పరమాత్మకే విజ్ఞానాత్మ ద్వారా యీ మూర్తామూర్తరూపములు అని వ్యాఖ్యానించినను, మూడవ రూపము ను వాసనలను వదలివేసినట్లగును. 'రూపాణి' అని బహువచనప్రయోగము యుక్తముగా నుండును. అట్లుకాక మూర్తామూర్తరూపములు రెండే పరమాత్మకు చెందినవి. వాసనలు విజ్ఞానాత్మకు చెందినవి అని చెప్పినచో, విజ్ఞానాత్మ ద్వారా అని చెప్పుట అనవసరము. మఱియు విజ్ఞానాత్మ పరమాత్మకంటె వేఱగు వస్తువు కాదు అను సిద్ధాంతమునకు భంగము వాటిల్లును. కనుక, ఈ రాశిత్రయకల్పన సమంజసము కాదు.

'యోఽయం దక్షిణేఽక్షిన్ పురుషః' అని అధ్యాత్మమున 'య ఏష ఏతస్మిన్ మండలే పురుషః' అని అధిదైవమున చెప్పబడిన లింగాత్మకే 'తస్య హ్యేతస్య పురుషస్య రూపం' అనుచోట తచ్ఛబ్దముచేత పరామర్శ చేసి, వాసనారూపము చెప్ప బడుచున్నది. ఈ లింగాత్మ అమూర్తరసమే కాని, విజ్ఞానమయుడు కాదు. ఎందు వలన విజ్ఞానమయుడు కాకూడదు? అని ప్రశ్నించినచో, విజ్ఞానమయుని రూపి బ్రహ్మగా 'బ్రహ్మ జ్ఞాపయిష్యామి' అని బ్రహ్మనుగా బోధించుట ప్రకృతము అయినందున, వాసనాశ్రయునిగా విజ్ఞానమయుని వర్ణింపరాదు. ఈ వాసనలు (మహారజనాది రూపములు) విజ్ఞానమయునివే అయినచో, 'నేతి నేతి' అని ఆదేశము కుదరదు. ఈ 'నేతి నేతి' అని ఆదేశము విజ్ఞానమయునికి కాదు, మఱియెవరికో అని చెప్పబూనుటయు యుక్తము కాదు. షష్ఠాధ్యాయాంతమున ఉపసంహారమునందు 'విజ్ఞాతార మరే కేన విజానీయాత్' అని విజ్ఞానమయుని ప్రస్తావించి 'స ఏష నేతి నేతి' అను ఉపసంహారము కావింపబడినది. 'విజ్ఞాపయిష్యామి' అను ప్రతిజ్ఞ కూడ విజ్ఞానమయునకు నిఖిల ఉపాధివినిర్ముక్త అవ్యవహార్య ఆత్మస్వరూపము బోధింప బడినపుడే 'బ్రహ్మ జ్ఞాపయిష్యామి' అను ప్రతిజ్ఞ అర్థవంతము అగును. అపుడే 'ఆత్మానమేవ అహం బ్రహ్మాస్మి' అని తెలిసికొని 'న బిభేతి కుతశ్చన' అను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభయప్రాప్తరూపమగు ముక్తిని పొందును. అట్లుగాక, విజ్ఞానమయుడు వేఱు, 'నేతి నేతి' అని ఉపదేశింపబడినవాడు వేఱు అగుచో, బ్రహ్మ కాని తనను 'అహం బ్రహ్మాస్మి' అని విపర్యయముగా గ్రహించి ముక్తిఫలము పొందకపోగా, అనర్థమును పొందవలసి వచ్చును. కనుక విజ్ఞానమయుడు బ్రహ్మయే (పరమాత్మయే) కాని, మూర్తామూర్త విషయవాసనాశ్రయుడు కాడు.

'తస్య హ ఏతస్య పురుషస్య'-ఆ యీ లింగపురుషునకు 'ఏతాని రూపాణి' యీ ముందు చెప్పబోవునట్టి రూపములు 'సత్యస్య సత్యం' అని పరమాత్మ స్వరూపము వ్యక్తమై (చెప్పవలసి) యున్నది. 'ప్రాణా వై సత్యమ్' అని మూర్తామూర్త పంచభూతములు మొదటి సత్యపదార్థముగా శ్రుతి పేర్కొనినది. వాసనారూపమును గూడ ఆ సత్యములో చేర్చి చెప్పినదేగాని, పూర్తిగా వ్యావహారిక సత్యమును చెప్పినటుల కాదు. కనుక, యిపుడు లింగపురుషాశ్రితమై వాసనారూపములు చెప్పబడుచున్నవి. 'యథా మహారజనం'-లోకమున పసుపుచేత వస్త్రము రంగు వేయబడినదగునో, అట్లే స్త్రీ స్రక్చందనాది విషయ సన్నిధానమున చిత్తము రంజిత మగును. అపుడు 'రక్తః పురుషః' అని వ్యవహరింపబడును. ఇట్లే, తెల్లని ధావళి, వర్షకాలమున ఎఱ్ఱటి పురుగులు, అగ్నిజ్వాల, తెల్లని పద్మము, తటకుమని మెఱిసిన మెఱుపు మొదలగునవి వాసనారూపములకు ఉదాహరణములు. ఈ చిత్త వాసనలు అసంఖ్యాకములు. అవ్యాకృతము (పరమేశ్వరుని) నుండి ప్రాదుర్భవించిన హిరణ్యగర్భునకు ఈ జగద్వాసనారూపము మెఱుపు మెఱసినట్లుగా మొదట స్ఫురించును. వాసనామయుడగు ఆ హిరణ్యగర్భుడు ఖ్యాతి గలవాడు. కనుక, ఈ విషయము తెలిసినవారు కూడ ఖ్యాతి నొందెదరు. ఈ హిరణ్యగర్భస్వరూపము షష్ఠ్యన్త సత్యపదార్థము.

'అథాత ఆదేశో నేతి నేతి నహ్యేతస్మాదితి నేతి అన్యత్పరమస్తి' - పిమ్మట 'సత్యస్య సత్యం'-పరమ సత్యమగు స్వస్వరూపమును నిర్దేశించి, చెప్పుచున్నాము. అతః-ఈ వ్యావహారిక సత్యజగత్తు వలన, ఈ జగత్తును ఆధారముగా చేసికొని 'నేతి నేతి ఆదేశః'-'నేతి నేతి' అని బ్రహ్మకు నిర్దేశము చెప్పబడినది. ఇది 'సత్యస్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సత్యం' అను వస్తువును బోధించును. ఎట్లనగా, 'నేతి' అనుచోట న+ఇతి అని పదవిభాగము. 'ఇతి' పదమునకు ఇదం=దృశ్యం అని అర్థము. 'నేతి నేతి' యనగా 'ఇదం న, ఇదం న' అని వీప్సతో నిఖిల దృశ్యనిషేధముచే ఉపలక్షిత స్వరూపము చెప్పబడుచున్నది. ఎచట నామము గాని, రూపముగాని, కర్మగాని, భేదముగాని, జాతిగాని, గుణముగాని, క్రియగాని-ఇట్టి విశేషములు లేవో, అట్టి నిర్విశేష బ్రహ్మ వస్తువు 'నేతి' శబ్దార్థము. లోకమునందు 'గౌః శుక్లః స్పందతే విషాణీ (కొమ్ములు గలది) మొదలగు శబ్దములు జాతిగుణసంబంధ క్రియావిశేషములచే అర్థమును బోధించుచున్నవి. బ్రహ్మయందు అట్టి విశేషములు లేవుగనుక, నిషేధముఖముగా నిరుపాధిక బ్రహ్మతత్త్వమును ఈ 'నేతి' శబ్దము బ్రహ్మను నిర్దేశించుచున్నది. 'విజ్ఞాన మానందం బ్రహ్మ' 'అయ మాత్మా బ్రహ్మ' 'విజ్ఞానఘన ఏవ' మొదలగు వాక్యముల యందు విధిముఖముగా బ్రహ్మను ఉపదేశించు స్థలములయందు గూడ ఆరోపిత ధర్మములతో, లక్షణద్వారా బ్రహ్మను బోధించుచున్నవే కాని, బ్రహ్మాత్మాది శబ్దములు కూడ సాక్షాత్తు (వాచ్యముగా) బ్రహ్మను బోధించలేవు. 'యతో వాచో నివర్తంతే' అను శ్రుతి యీ విషయమును చెప్పుచున్నది. ప్రకృతమున, ఈ 'నేతి నేతి' అను బ్రహ్మనిర్దేశమునందు 'న'కారద్వయము వ్యాప్త్యర్థకము. 'ఇతి' శబ్దము చేత ప్రాప్తమైన దృశ్యమును సర్వమును నిషేధించుట 'యద్యద్దృశ్యం తత్తన్న భవతి' అనినట్లుగా గ్రహింపవలయును.

'నిత్యవీప్సయోః' అను సూత్రము చేత వీప్సార్థమునందు 'న, న' అని ద్విత్వము వచ్చినందున, ఈ అర్థము లభించినది. అట్లు కాక, ఒక 'నేతి' శబ్దమునకు 'ఇదం న' మూర్తరూపము కాదు, అను అర్థమును గ్రహించి, మఱియొక 'నేతి' శబ్దమునకు 'అమూర్తం న' అమూర్తరూపము కాదు అని అర్థము గ్రహించి గాని, లేదా, మొదటి 'నేతి' శబ్దమునకే మూర్తామూర్త రూపద్వయనిషేధము చేసి రెండవ 'నేతి' శబ్దమునకు పురుషసార లింగశరీర వాసనారూపమును నిషేధించుట అను అర్థమును చెప్పినచో బ్రహ్మకు మఱియొక రూపము ఏదైన నున్నదేమో యను సందేహము తీరదు. వీప్సార్థమును గ్రహించి 'యత్ యత్ దృశ్యం (ఇదం) తత్తన్న (బ్రహ్మ)' అని నిఖిల దృశ్యనిషేధోపలక్షితమయిన అవిషయ ఆత్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వరూపముగా బ్రహ్మను బోధించుట యుక్తమగును. 'స ఏష నేతినేత్యాత్మా' అను వాక్యములో 'ఆత్మ' శబ్దము నిఖిల దృశ్యనిషేధముతో (అభావముతో) పర్యవసానము చేయక, అవిషయ స్వప్రకాశ ఆత్మస్వరూపముగా బ్రహ్మను గ్రహించవలయును అని బోధించినదైనది. 'బ్రహ్మ జ్ఞాపయిష్యామి' అను వాక్యప్రారంభము కూడ సంగత మగును. దృశ్యాభావమును బోధించినంతమాత్రమున వాక్యము నిరాకాంక్షము గాదు. భావరూపవస్తువును ఉపదేశింపవలసి యుండును. 'ఇది సర్పము కాదు' అని నిషేధించినను, ఆ వస్తువు ఏది ? అని ఆకాంక్ష రాగా, రజ్జువు అని చెప్పినప్పుడే వాక్యము పరిసమాప్త మగుచున్నది. అట్లే, దృశ్యమగు విషయమును నిషేధించి నంత మాత్రమున వాక్యపరిసమాప్తి కాదు. అయిన, ఏది ? అను ప్రశ్న వచ్చి నప్పుడు, అవిషయ స్వప్రకాశ ఆత్మరూపమే బ్రహ్మ అని 'నేతినేత్యాత్మా' అను వాక్యము పర్యవసితమైన అర్థము కలది. ఆత్మరూపముగా బ్రహ్మను తెలిసికొనిన పిమ్మట, జిజ్ఞాస (ఆకాంక్ష) నివృత్త మగును. ఈ విధముగ సర్వోపాధులను నిరాకరించుట ద్వారా ప్రజ్ఞానఘనము, ఏకరసము, బాహ్యాంతర విభాగరహితము, సత్యసత్యము నగు బ్రహ్మ నేను అయి యున్నాను అని అనుభూతి కలుగును. అపుడే అన్నివిధముల దేశకాల ఉపాధి జిజ్ఞాస నివర్తించుచున్నది. ఆత్మయందే ప్రజ్ఞ స్థిరమై నెలకొనుచున్నది. కనుక, 'నేతి నేతి' అను 'న'కారద్వయము వీప్సార్థము (వ్యాప్త్యర్థకము) గానే గ్రహింపవలయును.

ఎంతో సన్నాహముతో బ్రహ్మను ఉపదేశించెదను అని పూనుకొని చివరకు 'నేతి నేతి' అని యీ విధముగా బ్రహ్మను నిర్దేశించుట యుక్తమా ? అని సందే హింప బని లేదు. బ్రహ్మను బోధించుటకు ఇంతకంటె మఱియొక మార్గము లేదు. శుద్ధమగు బ్రహ్మ నిర్విశేష మగుటచే జాతి గుణ క్రియాసంబంధములతో బోధించుట సాధ్యపడదు. కనుక, మనకు పరిచితమగు దృశ్యమును నిషేధించుట ద్వారా అధిష్ఠానభూతములుగా 'నేతి నేతి' వాక్యము చేత బ్రహ్మను బోధించుట జరిగినది. ఈ విధముగా ఓం తత్, సత్, బ్రహ్మ, ఆత్మ, మొదలైన నిర్దేశముల కంటె 'నేతి' అను నిర్దేశమే బ్రహ్మను గ్రహించుటకు సన్నిహితమైనది. 'సత్యస్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సత్యమ్' అను ఉపనిషత్తు కూడ వ్యావహారిక సత్యములకంటె శ్రేష్ఠమైన పరమార్థ సత్యముగా పరబ్రహ్మను బోధించుచున్నది. ఈవిధముగా 'సత్యస్య సత్య'మ్మను నామధేయము 'ప్రాణా వై సత్యం తేషా మేష సత్యం' అను వివరణముతో యుక్తమైనది. ౬

తృతీయ బ్రాహ్మణము సమాప్తము.

అథ చతుర్థం బ్రాహ్మణమ్.

బ్రా. మైత్రేయీతి హోవాచ యాజ్ఞవల్క్య ఉద్యాస్యన్వా అరేఽహ మస్మాత్ స్థానా దస్మి హన్త తేఽనయా కాత్యాయన్యాఽన్తం కరవాణీతి. ౧

సాహోవాచ మైత్రేయీ, యన్నుమ ఇయం భగోః సర్వాపృథివీ విత్తేన పూర్ణా స్యాత్కథం తేనామృతాస్యామితి నేతి హోవాచ యాజ్ఞవల్క్యో యథైవోపకరణవతాం జీవితం తథైవ తే జీవితగ్ం స్యాదమృతత్వస్య తు నాశాస్తి విత్తేనేతి. ౨

శం. భా. ఆత్మేత్యేవోపాసీత-తదేతత్ప్రేయః పుత్రాదే రిత్యుపన్యస్తస్య వాక్యస్య వ్యాఖ్యానవిషయే సమ్బన్ధప్రయోజనే అభిహితే 'తదాత్మాన మేవావైదహం బ్రహ్మాస్మీ'తి తస్మాత్తత్సర్వ మభవదితి. ఏవం ప్రత్యగాత్మా బ్రహ్మవిద్యాయా విషయ ఇత్యేత దుపన్యస్తమ్. అవిద్యాయాశ్చ విషయః 'అన్యోఽసావన్యోఽహ మస్మీతి న స వేదే'త్యారభ్య చాతుర్వర్ణ్య ప్రవిభాగాదినిమిత్త పాఙ్క్తకర్మ సాధ్యసాధనలక్షణో బీజాఙ్కురవ ద్వ్యాకృతావ్యాకృతస్వభావో నామరూపకర్మాత్మక స్సంసారః 'త్రయం వా ఇదం నామరూపం కర్మే' త్యుపసంహృతః. శాస్త్రీయ ఉత్కర్షలక్షణో బ్రహ్మలోకాన్తః, అధోభావశ్చ స్థావరాన్తోఽశాస్త్రీయః, పూర్వమేవ ప్రదర్శితః 'ద్వయాహే'త్యాదినా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏతస్మా దవిద్యావిషయా ద్విరక్తస్యాస్య ప్రత్యగాత్మవిషయ బ్రహ్మవిద్యాయా మధికారః కథంనామ స్యాదితి తృతీయేఽధ్యాయే ఉపసంహృత స్సమస్తోఽవిద్యా విషయః. చతుర్థే తు బ్రహ్మవిద్యావిషయం ప్రత్యగాత్మానం 'బ్రహ్మ తే బ్రవాణీ'తి 'బ్రహ్మ జ్ఞాపయిష్యా'మీతి చ ప్రస్తుత్య తద్ద్వహ్మైక మద్వయం సర్వవిశేషశూన్యం క్రియాకారక ఫలస్వభావ సత్యశబ్దవాచ్యాశేషభూత ధర్మప్రతిషేధద్వారేణ నేతి నేతీతి జ్ఞాపితమ్.

అస్యాః బ్రహ్మవిద్యాయా అఙ్గత్వేన సన్న్యాసో విధిత్సితః - జాయా పుత్ర విత్తాదిలక్షణం పాఙ్క్తం కర్మ అవిద్యావిషయం యస్మా న్నాత్మప్రాప్తిసాధనమ్. అన్యసాధనం హ్యన్యస్మై ఫలసాధనాయ ప్రయుజ్యమానం ప్రతికూలం భవతి - నహి బుభుక్షా పిపాసానివృత్త్యర్థం ధావనం గమనం వా సాధనమ్. మనుష్యలోక పితృలోక దేవలోక సాధనత్వేన హి పుత్రాదిసాధనాని శ్రుతాని-నాత్మప్రాప్తిసాధ నత్వేన-విశేషితత్వాచ్చ. నచ బ్రహ్మవిదో విహితాని-కామ్యత్వశ్రవణాత్ 'ఏతావాన్ వై కామ' ఇతి, బ్రహ్మవిదశ్చాప్తకామత్వా దాప్తకామస్య కామానుపపత్తేః, 'యేషాం నోఽయమాత్మాఽయం లోక' ఇతి చ శ్రుతేః.

కేచిత్తు బ్రహ్మవిదోఽప్యేషణాసమ్బన్ధం వర్ణయన్తి. తైర్బృహదారణ్యకం న శ్రుతం-పుత్రాద్యేషణానా మవిద్వద్విషయత్వం, విద్యావిషయేచ 'యేషాం నోఽయ మాత్మాఽయం లోక' ఇత్యతః, 'కిం ప్రజయా కరిష్యామ' ఇతి, ఏష విభాగః తైర్నశ్రుతః శ్రుత్యాకృతః. సర్వక్రియాకారక ఫలోపమర్దస్వరూపాయాం చ విద్యాయాం సత్యాం సహకార్యేణావిద్యయా అనుత్పత్తిలక్షణశ్చ విరోధ స్తై ర్నవిజ్ఞాతో, వ్యాసవాక్యంచ తై ర్న శ్రుతమ్. కర్మవిద్యాస్వరూపయో ర్విద్యావిద్యాత్మకయోః ప్రతికూలవర్తనం విరోధః.

"యదిదం వేదవచనం కురు కర్మ త్యజేతి చ ।
కాం గతిం విద్యయా యాన్తి కాంచ గచ్ఛన్తి కర్మణా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏతద్వై శ్రోతు మిచ్ఛామి తద్భవాన్ ప్రబ్రవీతు మే ।
ఏతావన్యోన్య వైరూప్యే వర్తేతే ప్రతికూలతః ॥”

ఇత్యేవం పృష్టస్య ప్రతివచనేన—

“కర్మణా బధ్యతే జన్తు ర్విద్యయా విముచ్యతే ।
తస్మాత్కర్మ న కుర్వన్తి యతయః పారదర్శినః ॥”

ఇత్యేవ మాదివిరోధః ప్రదర్శితః.

తస్మా న్నసాధనాన్తరసహితా బ్రహ్మవిద్యా పురుషార్థసాధనం సర్వవిరోధాత్ సాధననిరపేక్షైవ పురుషార్థసాధన మితి పారివ్రాజ్యం సర్వసాధన సన్న్యాసలక్షణ మఙ్గత్వేన విధిత్స్యతే-ఏతావదేవామృతత్వసాధన మిత్యవధారణాత్, షష్ఠసమాప్తౌ లిఙ్గాచ్చ కర్మీ సన్ యాజ్ఞవల్క్యః ప్రవవ్రాజేతి.

మైత్రేయ్యై చ కర్మసాధనరహితాయై సాధనత్వేనామృతత్వస్య బ్రహ్మవిద్యోపదేశా ద్విత్తనిన్దావచనాచ్చ. యదిహ్యమృతత్వసాధనం కర్మ స్యాత్-విత్తసాధ్యం పాఙ్క్తం కర్మేతి తన్నిన్దావచన మనిష్టం స్యాత్. యది తు పరిత్యాజయిషితం కర్మ-తతో యుక్తా తత్సాధననిన్దా. కర్మాధికారనిమిత్త వర్ణాశ్రమాది ప్రత్యయోపమర్దాచ్చ ‘బ్రహ్మ తం పరదాత్’ ‘క్షత్రం తం పరదా’ దిత్యాదేః. నహి బ్రహ్మక్షత్రాద్యాత్మప్రత్యయోపమర్దే బ్రాహ్మణేనేదం కర్తవ్యం క్షత్రియేణేదం కర్తవ్య మితి విషయాభావా దాత్మానం లభతే విధిః. యస్యైవ పురుషస్యోపమర్దితః ప్రత్యయో బ్రహ్మక్షత్రాద్యాత్మవిషయః-తస్య తత్ప్రత్యయ సన్న్యాసా త్తత్కార్యాణాం కర్మణాం కర్మసాధనానాం చార్థప్రాప్తశ్చ సన్న్యాసః. తస్మాదాత్మజ్ఞానాఙ్గత్వేన సన్న్యాసవిధిత్సయైవాఖ్యాయికేయ మారభ్యతే. మైత్రేయీతి హోవాచ యాజ్ఞవల్క్యః మైత్రేయీం స్వాం భార్యా మామన్త్రితవాన్ యాజ్ఞవల్క్యో నామ ఋషిః. ఉద్యాస్యన్-ఊర్ధ్వం యాస్యన్ పారివ్రాజ్యాఖ్య మాశ్రమా న్తరం వై. అరే ఇతి సమ్బోధనమ్. అహ మస్మాత్-గార్హస్థ్యాత్స్థానాత్-ఆశ్రమా దూర్ధ్వం గన్తు మిచ్ఛన్నస్మి భవామి. అతో హన్తానుమతిం ప్రార్థయామి తే-తవ. కిం వాన్యత్-తవానయా ద్వితీయయా భార్యయా కాత్యాయన్యా అన్తం-విచ్ఛేదం కరవాణి పతిద్వారేణ. యువయో ర్మయా సమ్బధ్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మానయో ర్యస్సమ్బన్ధ ఆసీత్-తస్య సమ్బన్ధస్య విచ్ఛేదం కరవాణి. ద్రవ్యవిభాగం కృత్వా విత్తేన సంవిభజ్య యువాం గమిష్యామి. ౧

సా-ఏవముక్తాఽఽహ ఉవాచ. యత్-యది. ను ఇతి వితర్కే. మే-మమ ఇయం పృథివీ భగోః-భగవన్ సర్వా-సాగరపరిక్షిప్తా విత్తేన-ధనేన పూర్ణా స్యాత్. కథం-న కథంచనేతి క్షేపార్థః. ప్రశ్నార్థో వా. తేన-పృథివీపూర్ణవిత్తసాధ్యేన కర్మ ణాగ్నిహోత్రాదినాఽమృతా కిం స్యామితి వ్యవహితేన సమ్బన్ధః. ప్రత్యువాచ యాజ్ఞవల్క్యః. కథమితి. యది క్షేపార్థం-అనుమోదనం నేతి హోవాచ యాజ్ఞ వల్క్య ఇతి. ప్రశ్నశ్చేత్-ప్రతివచనార్థమ్. నైవ స్యా అమృతా. కింతర్హి. యథైవ లోకే ఉపకరణవతాం - సాధనవతాం జీవితం సుఖోపాయభోగసమ్పన్నం-తథైవ- తద్వదేవ తవ జీవితం స్యాత్ అమృతత్వస్య తు నాఽఽశా మనసాఽప్యస్తి విత్తేన- విత్తసాధ్యేన కర్మణేతి. ౨

యాజ్ఞవల్క్య మైత్రేయీ సంవాదము :

> 'మైత్రేయీతి హోవాచ యాజ్ఞవల్క్య ఉద్యాస్యన్వా ....
> స్థానాదస్మి హ న్తతేఽనయా కాత్యాయన్యాన్తం కరవాణీతి'

భా. ప్ర. 'ఆత్మేత్యేవోపాసీత' అను వాక్యముచే సూత్రప్రాయముగా ఆత్మతత్త్వము తెలిసికొనదగినది అని చెప్పబడినది. ఏలయనగా, ఈ ఆత్మ, పుత్ర దార ధనాదులకంటె మిక్కిలి ప్రేమాస్పదమైనది అని వ్యాఖ్యానము చేయబడినది. ఇచట విద్య సాధనమనియు, ముక్తి సాధ్యము (ఫలము) అనియు 'తదాత్మాన మేవావైత్' 'అహం బ్రహ్మాస్మీతి' 'తస్మాత్ తత్సర్వ మభవత్' అను వాక్యములచే సాధన, ప్రయోజన, సంబంధములు చెప్పబడినవి. ఈవిధముగా విద్యకు విషయము ప్రత్యగాత్మ అని కూడ నిర్దేశింపబడినది. ఇక, అవిద్యావిషయమును చెప్పుచు 'అన్యోఽసౌ, అన్యోఽహ మస్మి ఇతి న స వేద' అని ప్రారంభించి, చాతుర్వర్ణ్య విభాగముతో పాంక్తకర్మ సాధ్యసాధన లక్షణములతో బీజాంకురముల వలె అనాదిగా వ్యాకృతావ్యాకృత స్వభావముతో ప్రవర్తించునట్టి నామరూపకర్మాత్మక సంసారము 'త్రయం వా ఇదం నామ రూపం కర్మ' అని ఉపసంహారము చేయబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంన్యాసమునకు బ్రహ్మవిద్యాంగత్వము :

శాస్త్రీయ కర్మఫలము ఉత్కర్షతో గూడినదనియు, బ్రహ్మలోకాంత మనియు, అశాస్త్రీయ స్వాభావిక కర్మఫలము స్థావరాంత మనియు, అధోభావమనియు, పూర్వమే ప్రదర్శింపబడినది. ఈ ద్వివిధ కర్మఫలమునందు విరక్తుడగువానికి ప్రత్యగాత్మవిషయకమైన బ్రహ్మవిద్య యందు అధికారమని నిరూపించుటకు అవిద్యావిషయము ప్రదర్శింపబడినది. చతుర్థాధ్యాయమునందు బ్రహ్మవిద్యావిషయమగు ప్రత్యగాత్మను ప్రస్తావించి, సర్వవిశేషశూన్యము, క్రియాకారక ఫలస్వభావ వర్జితము నగు అద్వయబ్రహ్మ 'నేతి నేతి' అను నిషేధద్వారమున నిఖిలభూత ధర్మనిషేధపూర్వకముగా బోధింపబడినది.

ఈ బ్రహ్మవిద్యకు అంగముగా సంన్యాసము విధించుట అభిప్రేతమై యున్నది. జాయా, పుత్ర, విత్తాది లక్షణము గల పాఙ్క్త కర్మ అవిద్యా విషయము. ఆత్మప్రాప్తిసాధనము కాదు. కనుక, ప్రతికూలమై యున్నది. ఆకలి, దప్పికలు కలిగినపుడు ఆ క్షుత్పిపాసాశాంతికై పరుగెత్తుట, నడచుట సాధనములు కావు. ఆహారము తీసికొనుట, జలపానము చేయుట సాధనములై యున్నవి. అట్లే, పుత్రాదిసాధనములు మనుష్యలోక, పితృలోక, దేవలోకప్రాప్తిసాధనములే కాని, ఆత్మప్రాప్తిసాధనములు కానేరవు. ఆ సాధనములు కామన కలవారికే విహితములు. నిష్కామునకు (విరక్తునకు) బ్రహ్మవిద్యయందు అధికారము. 'యేషాం నోఽయం ఆత్మాఽయం లోకః' అను శ్రుతిచే బ్రహ్మజ్ఞానము కోరువారికి ఏషణలు, అనగా కోరికలు, పుత్రాదిసాధనములు నిరాకరింపబడుచున్నవి.

మతాంతర నిరాసము :

కొందఱు (జ్ఞానకర్మసముచ్చయవాదులు) బ్రహ్మజ్ఞానికి గూడ పుత్ర విత్త దారేషణాసంబంధము ఉండవచ్చును అని అభిప్రాయపడుచున్నారు. జ్ఞానకర్మ సముచ్చయానుష్ఠానము వలన మోక్షము లభించును అని వారి అభిప్రాయము. కాని, వారు బృహదారణ్యకమును వినలేదు. బృహదారణ్యకమున, పుత్రాద్యేషణలు అవిద్వజ్జనవిషయ మనియు, వారికే కర్మానుష్ఠాన మనియు, విద్యావిషయమున పుత్రాది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాధనములతో పని లేదనియు స్పష్టముగా విభాగము ప్రదర్శింపబడినది. విద్య (జ్ఞానము) సర్వక్రియాకారక ఫలభావమును నివారించును. జ్ఞానము లభించినంతనే అవిద్య గాని, అవిద్యాకార్యమగు కర్తృ కర్మ క్రియాకారక ఫలభోగము గాని, ఉత్పన్నము కాదు. ఈవిధముగా జ్ఞానకర్మలకు విరోధము, నివర్త్య నివర్తక భావము ఉండుటచే, ఆ జ్ఞానకర్మలను సముచ్చితముగా అనుష్ఠించుట సంభవము కాదు.

"యదిదం వేద వచనం కురు కర్మ త్యజేతి చ।
కాం గతిం విద్యయా యాన్తి కాంచ గచ్ఛంతి కర్మణా॥
ఏతద్వై శ్రోతు మిచ్ఛామి తద్భవాన్ ప్రబ్రవీతు మే।
ఏతౌ అన్యోన్య వైరూప్యే వర్తేతే ప్రతికూలతః॥"

వైదిక కర్మను అనుష్ఠింపుము, కర్మసంన్యాసము చేయుము అని రెండు వచనములు వినిపించుచున్నవి. ఈ రెండు వచనములు విరుద్ధములుగా కనపడుచున్నవి. విద్యచేత ఏ ఫలమును పొందుదురు? కర్మచేత ఏ ఫలమును పొందుదురు? అని శిష్యుడు ప్రశ్నించెను. అంత వ్యాసుడు-

"కర్మణా బధ్యతే జంతుః విద్యయా చ విముచ్యతే।
తస్మాత్ కర్మ న కుర్వంతి యతయః పారదర్శినః॥"

అని సమాధానము చెప్పుచు కర్మ, బంధహేతువైన దనియు, విద్యయే ముక్తిసాధన మనియు చెప్పెను. కనుక, కేవల బ్రహ్మవిద్యయే మోక్షసాధనము. జ్ఞానమునకు ఫలమును కలిగించుటలో పుత్రకర్మాదిసాధనాపేక్ష లేదు. కర్తృభావముతో అనుష్ఠించు కర్మలతో, అకర్తృభావముతో నుండు జ్ఞానమునకు విరోధము ఉన్నందున, సర్వసాధన సంన్యాసలక్షణమగు పారివ్రాజ్యము (సంన్యాసము) బ్రహ్మవిద్యకు అంగముగా ఈ మైత్రేయీబ్రాహ్మణమున విధింపబడుచున్నది. 'ఏతావదేవ అమృతత్వసాధనం' అని కేవల బ్రహ్మాత్మజ్ఞానమే మోక్షసాధనముగా పేర్కొనబడుటచేత, జ్ఞానకర్మసముచ్చయానుష్ఠానము మోక్షసాధన మను పక్షము యుక్తము కాదు. షష్ఠాధ్యాయాంతమున "కర్మీ సన్ యాజ్ఞవల్క్యః ప్రవవ్రాజ" అను వచనముచే యాజ్ఞవల్క్యునకు పారివ్రాజ్యము చెప్పబడినందున, కర్మసహిత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జ్ఞానము ముక్తి హేతువు కాదు. కర్మాధికారము లేని మైత్రేయికి అమృతత్వసాధన మగు బ్రహ్మవిద్యను ఉపదేశించినందున, మోక్షప్రాప్తికి కర్మాపేక్ష లేదు. 'అమృతత్వస్య తు నాఽఽశాస్తి విత్తేన' అను వచనముచేత విత్తసాధ్యమగు కర్మచే మోక్షమును ఆశించరాదు అను కర్మనింద కూడ కనిపించుచున్నది. కర్మ కూడ మోక్షమునకు సాధనము అయినచో, ఆ కర్మ విత్తసాధ్యము గనుక, ఈ నిందా వచనము పొసగదు. కర్మత్యాగము అభిమతమైనపుడు కర్మనింద ఉపపన్న మగు చున్నది. వైదిక కర్మాధికారమునకు బ్రహ్మక్షత్రాది వర్ణాశ్రమాభిమానము నిమిత్తమై యున్నది. ఆత్మతత్త్వజ్ఞానముచే బ్రాహ్మణత్వాద్యభిమానము తొలగిపోయినందున, 'వసంతే వసంతే బ్రాహ్మణో జ్యోతిషా యజేత, గ్రీష్మే రాజన్యః, శరది చ వైశ్యః, మొదలగు విధులు అధికారి లభించనందున, జ్ఞాని యెడల ప్రసరించవు. కర్మ నిమిత్తమైన బ్రాహ్మణత్వాద్యభిమానము నివృత్తమైనందున, సర్వకర్మసంన్యాసము జ్ఞానికి అర్థాత్తు ప్రాప్తము.

ఈ సంన్యాసము విద్వత్సంన్యాసము, వివిదిషాసంన్యాసము అని రెండు విధములు. యాజ్ఞవల్క్యాదులు విద్వత్సంన్యాసముచే విక్షేపరహితమగు జీవన్ముక్తి సుఖమును అనుభవింతురు. ఇక, 'సంన్యస్య శ్రవణం కుర్యాత్' అను విధి నను సరించి వివిదిషాసంన్యాసము తీసికొనినవారు శ్రవణ, మనన, నిదిధ్యాసనములను విక్షేపరహితముగా అనుష్ఠించుచు, విద్యాపరిపాకమును బడయగలరు. కనుక, ఈ ప్రకరణమున మోక్షసాధనజ్ఞానాంగముగ సంన్యాసమును విధింపదలచి ఆఖ్యాయిక ప్రారంభింపబడుచున్నది.

మైత్రేయీతి హోవాచ .... కరవాణీతి'

యాజ్ఞవల్క్యుడను ఋషి తన భార్య యగు మైత్రేయిని పిలిచి యిట్లు చెప్పెను-ఓ మైత్రేయీ! నేను గృహస్థాశ్రమము నుండి పై ఆశ్రమమును (సంన్యాసాశ్రమమును) స్వీకరింపదలంచుచున్నాను. కనుక, నీ అనుమతిని కోరుచున్నాను. మఱియు నేను సంపాదించిన ధనమును కాత్యాయినికి (రెండవ భార్య), నీకు విభజించి యిత్తును.

అపుడు మైత్రేయి యిట్లు పలికెను. ౧

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'సాహోవాచ మైత్రేయీ నాఽఽశాస్తి విత్తేనేతి'

ఓ పూజ్యుడా! సముద్రపరివృతమైన యీ భూమి ధనముతో నిండినను, ఆ పుష్కల ధనసాధ్యకర్మచేత నేను మోక్షమును పొందగలనా? అని ప్రశ్నించెను. యాజ్ఞవల్క్యుడు 'నేతి హోవాచ' కాదనెను. అనగా ధనముచేతగాని, కర్మచేతగాని మోక్షము రాదనెను. ధనముచే భోగోపకరణములను సంపాదించుకొనినవారి జీవితము ఎట్లుండునో, అట్లే నీ జీవితము ఐహిక సుఖభోగసంపన్న మగును. మోక్షమును మాత్రము ఈ విత్తము చేత ఆశింపరాదు అని సమాధానముచెప్పెను.-౨

బ్రా, సాహోవాచ మైత్రేయీ యేనాహం నామృతా స్యాం కిమహం తేన కుర్యాం యదేవ భగవాన్వేద తదేవ మే బ్రూహీతి. ౩

సహోవాచ యాజ్ఞవల్క్యః ప్రియా బతారే నః సతీ ప్రియం భాషస ఏహ్యాస్స్వ వ్యాఖ్యాస్యామి తే వ్యాచక్షాణస్య తు మే నిదిధ్యాసస్వేతి. ౪

సహోవాచ న వా అరే పత్యుః కామాయ పతిః ప్రియో భవత్యాత్మనస్తు కామాయ పతిః ప్రియో భవతి న వా అరే జాయాయై కామాయ జాయా ప్రియా భవత్యాత్మనస్తు కామాయ జాయా ప్రియా భవతి, న వా అరే పుత్రాణాం కామాయ పుత్రాః ప్రియా భవన్త్యాత్మనస్తు కామాయ పుత్రాః ప్రియా భవన్తి, న వా అరే విత్తస్య కామాయ విత్తం ప్రియం భవత్యాత్మనస్తు కామాయ విత్తం ప్రియం భవతి, నవా అరే బ్రహ్మణః కామాయ బ్రహ్మ ప్రియం భవత్యాత్మనస్తు కామాయ బ్రహ్మ ప్రియం భవతి, నవా అరే క్షత్రస్య కామాయ క్షత్రం ప్రియం భవత్యాత్మనస్తు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కామాయ క్షత్రం ప్రియం భవతి, నవా అరే లోకానాం కామాయ లోకాః ప్రియా భవన్త్యాత్మనస్తు కామాయ లోకాః ప్రియా భవన్తి, నవా అరే దేవానాం కామాయ దేవాః ప్రియా భవన్త్యాత్మనస్తు కామాయ దేవాః ప్రియా భవన్తి, నవా అరే భూతానాం కామాయ భూతాని ప్రియాణి భవన్త్యాత్మనస్తు కామాయ భూతాని ప్రియాణి భవన్తి, నవా అరే సర్వస్య కామాయ సర్వం ప్రియం భవత్యాత్మనస్తు కామాయ సర్వం ప్రియం భవత్యాత్మా వా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యో మైత్రేయ్యాత్మనో వా అరే దర్శనేన శ్రవణేన మత్యా విజ్ఞానేనేదగ్ం సర్వం విదితమ్. ౫

శం. భా. సాహోవాచ మైత్రేయీ-ఏవముక్తా ప్రత్యువాచ మైత్రేయీ. యద్యేవం-యేనాహం నామృతా స్యాం-కిమహం తేన-విత్తేన కుర్యామ్. యదేవ భగవాన్ కేవల మమృతత్వసాధనం వేద-తదేవామృతత్వసాధనం మే - మహ్యం బ్రూహి.

సహోవాచ యాజ్ఞవల్క్యః-ఏవం విత్తసాధ్యేఽమృతత్వసాధనే ప్రత్యాఖ్యాతే యాజ్ఞవల్క్యః స్వాభిప్రాయసమ్పత్తౌ తుష్ట ఆహ-సహోవాచ. ప్రియా-ఇష్టా. బతే త్యనుకమ్పాహ. అరే-మైత్రేయి. నః-అస్మాకం పూర్వమపి ప్రియా సతీ - భవతీ ఇదానీం ప్రియమేవ-చిత్తానుకూలం భాషసే. ఏహి. ఆస్స్వ-ఉపవిశ. వ్యాఖ్యాస్యామి-యత్తే-తవేష్ట మమృతత్వసాధన మాత్మజ్ఞానం కథయిష్యామి. వ్యాచక్షాణస్యతు మే-మమ వ్యాఖ్యానం కుర్వతో నిదిధ్యాసస్వ-వాక్యాన్యర్థతో నిశ్చయేన ధ్యాతుమిచ్ఛేతి. ౪

సహోవాచ-అమృతత్వసాధనం వైరాగ్య ముపదిదిక్షుః. జాయా పతి పుత్రాదిభ్యో విరాగ ముత్పాదయతి తత్సంన్యాసాయ న వై వైశబ్దః ప్రసిద్ధస్మరణార్థః. ప్రసిద్ధమేవ తల్లోకే. పత్యుః-భర్తుః కామాయ-ప్రయోజనాయ జాయాయాః పతిః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రియో న భవతి. కింతర్హి. ఆత్మనస్తు కామాయ-ప్రయోజనాయైవ భార్యాయాః పతిః ప్రియో భవతి. తథా నవా అరే జాయాయై ఇత్యాది సమాన మన్యత్. నవా అరే పుత్రాణామ్. నవా అరే విత్తస్య. నవా అరే బ్రహ్మణః. నవా అరే క్షత్రస్య నవా అరే లోకానామ్. నవా అరే దేవానామ్. నవా అరే భూతానామ్. నవా అరే సర్వస్య. పూర్వం పూర్వం యథాఽఽసన్నే ప్రీతిసాధనే వచనం తత్ర తత్రేష్ట తరత్వా ద్వైరాగ్యస్య. సర్వగ్రహణ ముక్తానుక్తార్థమ్. తస్మాల్లోకప్రసిద్ధ మేతత్. ఆత్మైవ ప్రియః-నాన్యత్. 'తదేతత్ప్రేయః పుత్రా' దిత్యుపన్యస్తం-తస్యైతద్వృత్తి స్థానీయం ప్రపఞ్చితమ్. తస్మా దాత్మప్రీతిసాధనత్వా ద్గౌణీ అన్యత్ర ప్రీతిః - ఆత్మ న్యేవ ముఖ్యా. తస్మాదాత్మావా అరే ద్రష్టవ్యః-దర్శనార్హః దర్శనవిషయ మాపాదయి తవ్యః. శ్రోతవ్యః-పూర్వమాచార్యతః ఆగమతశ్చ. పశ్చాన్మన్తవ్యః - తర్కతః. తతో నిదిధ్యాసితవ్యః-నిశ్చయేన ధ్యాతవ్యః. ఏవం హ్యసౌ దృష్టో భవతి శ్రవణ మనన నిదిధ్యాసన సాధనై ర్నిర్వర్తితైః. యదైకత్వ మేతాన్యుపగతాని - తదా సమ్యగ్దర్శనం బ్రహ్మైకత్వవిషయం ప్రసీదతి-నాన్యథాశ్రవణమాత్రేణ. యద్బ్రహ్మ క్షత్రాదికర్మనిమిత్తం వర్ణాశ్రమాదిలక్షణ మాత్మన్యవిద్యయాఽధ్యారోపిత ప్రత్యయ విషయం క్రియాకారక ఫలాత్మక మవిద్యాప్రత్యయవిషయం రజ్జ్వామివ సర్ప ప్రత్యయః-తదుపమర్దార్థ మాహ-ఆత్మని ఖలు అరే-మైత్రేయి. దృష్టే శ్రుతే మతే విజ్ఞాతే ఇదం సర్వం విదితం భవతి. ౫

'సాహోవాచ మైత్రేయీ యేనాహం నామృతా స్యాం కిమహం తేన కుర్యాం
యదేవ భగవాన్వేద తదేవ మే బ్రూహీతి'

భా.ప్ర. అపుడు మైత్రేయి యిట్లు పలికెను. అమృతత్వమునకు (మోక్షమునకు) సాధనము కాని ధనముతో (కర్మతో) నాకు పని యేమి? నేను ఆ ధనమును ఏమి చేసికొందును? పూజ్యులగు తమరు అమృతత్వసాధన మేదియో, దానిని నాకు ఉపదేశింపుడు అని పలికెను. ౩

'సహోవాచ యాజ్ఞవల్క్యః ప్రియా బతారే ....
నిదిధ్యాసస్వేతి'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భా. ప్ర. మైత్రేయి ఆ విధముగా విత్తమును నిరాకరించి అమృతత్వ సాధనము కోరినపుడు, సంతోషించి భార్య యగు మైత్రేయితో యాజ్ఞవల్క్యు డిట్లనెను. ఓ మైత్రేయీ! ఇదివఱకు గూడ నాకు ప్రియముగ (అనుకూలముగ) సంచరించితివి. ఇపుడు గూడ మనస్సుకు నచ్చునటుల మాట్లాడుచున్నావు అని ప్రశంసించి రమ్ము! నాదగ్గర కూర్చుండుము. నీకు మోక్షోపాయమును వివరింతును. నేను వ్యాఖ్యానము చేయుచుండగా శ్రద్ధతో నా వాక్యముల యొక్క అర్థమును నిశ్చయముగా గ్రహించుటకు ఏకాగ్ర మనస్కురాలవు కమ్ము. ౪

'సహోవాచ నవా అరే పత్యుః కామాయ ....
విజ్ఞానేనేదం సర్వం విదితమ్'

ఆ యాజ్ఞవల్క్యుడు మోక్షసాధనమైన ఆత్మజ్ఞానోపదేశమునకు పూర్వము వైరాగ్యము ఆవశ్యకము గాన, మొదట ఈ విధముగా పలికెను- ఓ మైత్రేయీ! భార్యకు భర్త తన సుఖము కొఱకే ప్రియుడగుచున్నాడుగాని, భర్తసుఖము కొఱకే కాదు. అట్లే, భర్తకు భార్య అతని సుఖము కొఱకే యిష్ట మగుచున్నది గాని, భార్యసుఖము కొఱకే గాదు. ఇట్లే పుత్రులు, విత్తము సుఖసాధనము లన్నియు తమ సుఖము కొఱకు ఉపయోగపడునపుడు మాత్రమే ప్రియము లగుచున్నవి.

'నవా అరే బ్రహ్మణః కామాయ బ్రహ్మ ప్రియం ....
విజ్ఞానేనేదగ్ం సర్వం విదితమ్'

అదేవిధముగా బ్రాహ్మణులు, క్షత్రియులు, లోకములు, దేవతలు, భూతములు, అన్నియు తమకు ప్రీతిగలిగించువఱకు ప్రియములై యున్నవి. ఆత్మప్రీతికరములు కానిచో, వానియందు ప్రేమ యుండదు. ఆత్మయందు అందఱకు నిరతిశయ ప్రేమ గలదు. పుత్రాదులయందు సాపేక్ష ప్రేమ యగుటచే ముఖ్యప్రీతి కానేరదు. కనుకనే 'తదేతత్ ప్రేయః పుత్రాత్' అని పూర్వము నిరతిశయ ప్రేమాస్పదత్వము ఉండుటచేత ఆత్మ పరమానందస్వరూపుడు అని చెప్పబడినది. దాని వివరణము ఇచట చేయబడినది. కనుక, మోక్షము (అమృతత్వము)నకై ఆత్మ, సాక్షాత్క రించుకొన దగినవాడు. ఆత్మతత్త్వసాక్షాత్కారము చేతనే మోక్షము లభించును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్యః'- మొదట ఆచార్యముఖముగా వేదాంతవాక్యశ్రవణమును చేయవలెను. ఇచట శ్రవణ మనగా వినుట అను అర్థము మాత్రమే కాదు. సమస్త వేదాంతవాక్యములకు అద్వితీయ బ్రహ్మను ప్రతి పాదించుటయందే తాత్పర్యము అను నిర్ణయమునకు అనుకూలమైన మానస వ్యాపారము శ్రవణమై యున్నది. తరువాత యుక్తులతో (దృష్టాంతములతోను) శ్రుతార్థమును అనుచింతనము చేయవలెను. ఇదియే మననము. అటుపిమ్మట నిది ధ్యాసనము చేయవలెను. అనగా, ఏకాగ్రమనస్సుతో, నిశ్చయముతో ధ్యానము చేయ వలయును. ఇట్లు చేయగా ఆత్మ సాక్షాత్కరించును. ఆత్మసాక్షాత్కారమునకు శ్రవణ, మనన, నిదిధ్యాసనములు సాధనములు అని భావము. కాని, ఈ శ్రవణ మనన నిది ధ్యాసనములు సమప్రధానములు (ఆగ్నేయాది యాగముల వలె) అని భావింపరాదు. శాస్త్రప్రమేయమగు బ్రహ్మయందు వేదాంతవాక్యములు ప్రమాణములగుటచే వేదాంత వాక్యవిచారాత్మకమగు శ్రవణము ప్రధానము(అంగి), మనన నిదిధ్యాసనములు ప్రమేయ అసంభావన, విపరీతభావనల ప్రతిబంధకములను నివర్తింపజేయున వగుటచే అంగ భావమును పొందుచున్నవి. ఈ శ్రవణాదులు అనేకపర్యాయములు సముచ్చితముగా అనుష్ఠింపబడినపుడు, ఆత్మసాక్షాత్కారసామగ్రి (కారణసముదాయము) పుష్కల ముగా నుండును. కనుక, తత్త్వజ్ఞానము అవగతిపర్యంతము సిద్ధించును. మనన నిదిధ్యాసనములు లేనపుడు శ్రవణమాత్రము చేత తత్త్వజ్ఞానము కలిగినను, పరోక్ష ముగా నుండునేగాని, అవగతిపర్యంతము (అపరోక్షసాక్షాత్కారము) కానేరదు. మననాదులు చేయనంతన ప్రతిబంధము తొలగిపోదు గనుక, ఆ జ్ఞానము ఫలవంత మవదు.

ప్రతిబంధము లేనివారికి మనన నిదిధ్యాసనములు అవసరము కావు గదా యనినచో, వారికి కేవల శ్రవణమాత్రముచేతనే బ్రహ్మాత్మాపరోక్ష సాక్షాత్కారము సిద్ధించును.

ఓ మైత్రేయీ ! ఈ ఆత్మదర్శనము చేతను, శ్రవణ మనన నిదిధ్యాసనముల చేతను ఈ బ్రహ్మక్షత్రాదిజగత్తు అంతయు విదితమగును (తెలియబడును).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆత్మయే బ్రహ్మక్షత్రాది జగద్రూపమును ధరించినది. ఈ బ్రాహ్మణులు' క్షత్రియులు మొదలగువారు వర్ణాశ్రమకర్మములను బ్రాహ్మణత్వ, బ్రహ్మచారిత్వాద్యభిమానమునతో అనుష్ఠించుచున్నారు. ఆత్మయందు అనాది అనిర్వచనీయ అవిద్యచే స్వరూపావరణము కలిగి, 'అహం బ్రాహ్మణః క్షత్రియః, బ్రహ్మచారీ, గృహస్థః' అను మిథ్యాప్రత్యయము(భ్రాంతిజ్ఞానము)కలుగును. అందువలన ఆ బ్రాహ్మణత్వాద్యభిమానముకలవారికి ఈ కర్మలు(వర్ణాశ్రమధర్మములు) అనుష్ఠించుటకై ఏర్పడినవి. ఆత్మ తత్త్వవిద్య చేత అవిద్య నివృత్తమైనపుడు, అవిద్యారోపిత బ్రాహ్మణత్వ, బ్రహ్మచారిత్వాది ధర్మములు నివృత్తములై ఆత్మ యొక్కటే కేవలముగా మిగిలియుండును. కావున, రజ్జుతత్త్వసాక్షాత్కారానంతరము ఇదివరలో చూచిన సర్పము రజ్జువుగా విదితమగును. ఆరోపిత ప్రపంచము నివృత్తమై కేవలాత్మదర్శనము కలుగును. ౫

బ్రా. బ్రహ్మ తం పరాదాద్యోఽన్యత్రాత్మనో బ్రహ్మ వేద క్షత్రం తం పరాదాద్యోఽన్యత్రాత్మనః క్షత్రం వేద లోకాస్తం పరాదుర్యోఽన్యత్రాత్మనో లోకాన్వేద దేవాస్తం పరాదుర్యోఽన్యత్రాత్మనో దేవాన్వేద భూతాని తం పరాదుర్యోఽన్యత్రాత్మనో భూతాని వేద సర్వం తం పరాదాద్యోఽన్యత్రాత్మనః సర్వం వేదేదం బ్రహ్మేదం క్షత్రమిమే లోకా ఇమే దేవా ఇమాని భూతానీదగ్ం సర్వంయదయమాత్మా. ౬

స యథా దున్దుభేర్హన్యమానస్య న బాహ్యాఞ్ఛబ్దాఞ్ఛక్నుయాద్గ్రహణాయ దున్దుభేస్తు గ్రహణేన దున్దుభ్యాఘాతస్య శబ్దో గృహీతః. ౭

స యథా శఙ్ఖస్య ధ్మాయమానస్య న బాహ్యాఞ్ఛబ్దాఞ్ఛక్నుయాద్గ్రహణాయ శఙ్ఖస్య తు గ్రహణేన శఙ్ఖధ్మస్య వా శబ్దో గృహీతః. ౮

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రా. స యథావీణాయై వాద్యమానాయై న బాహ్యాఞ్ఛబ్దాన్ శక్నుయా ద్గ్రహణాయ వీణాయై తు గ్రహణేన వీణావాదస్య వా శబ్దో గృహీతః. ౯

శం. భా. కను కథ మన్యస్మిన్ విదితేఽన్యద్విదితం భవతి. నైష దోషః-నహ్యాత్మవ్యతిరేకేణాన్యత్కించిదస్తి. యద్యస్తి-న తద్విదితం స్యాత్. నత్వన్యదస్తి-ఆత్మైవతు సర్వమ్. తస్మాత్సర్వ మాత్మని విదితే విదితం స్యాత్. కథం పునరాత్మైవ సర్వమితి. ఏతచ్ఛ్రావయతి-బ్రహ్మ-బ్రాహ్మణజాతి స్తం పురుషం పరాదాత్-పరాదధ్యాత్. పరాకుర్యాత్. కం యోఽన్యత్రాత్మనః - ఆత్మస్వరూప వ్యతిరేకేణ. ఆత్మైవ న భవతీయం బ్రాహ్మణజాతిరితి తాం యో వేద-తం పరాదధ్యాత్ సా బ్రాహ్మణజాతి రనాత్మస్వరూపేణ మాం పశ్యతీతి పరమాత్మా హి సర్వేషా మాత్మా. తథా-క్షత్రం-క్షత్రియజాతిః. తథా-లోకాః దేవాః భూతాని సర్వమిదం బ్రహ్మేతి' యాన్యనుక్రాన్తాని యాన్యనుక్రాన్తాని-సర్వాణ్యాత్మైవ-యదయమాత్మా-యోఽయమాత్మా ద్రష్టవ్యః శ్రోతవ్య ఇతి ప్రకృతః. యస్మా దాత్మనో జాయతే, ఆత్మన్యేవ లీయతే, ఆత్మమయం చ స్థితికాలే-ఆత్మవ్యతిరేకేణాగ్రహణా దాత్మైవ సర్వమ్. ౬

కథం పునరిదానీ మిదం పరమాత్మైవేతి గృహీతుం శక్యతే. చిన్మాత్రాను గమా త్సర్వత్ర చిత్స్వరూపతైవేతి గమ్యతే. తత్ర దృష్టాన్త ఉచ్యతే. యత్స్వరూప వ్యతిరేకాగ్రహణం యస్య-తస్య తదాత్మత్వమేవ లోకే దృష్టమ్. స యథా-స ఇతి దృష్టాన్తో లోకే యథా. దున్దుభేః-భేర్యాదేర్హన్యమానస్య-తాడ్యమానస్యదణ్డాదినా న బాహ్యాన్ శబ్దాన్-బహిర్భూతాన్ శబ్దవిశేషాన్. దున్దుభిశబ్దసామాన్యా న్నిష్క్రాన్తా న్దున్దుభిశబ్దవిశేషా న్నశక్నుయా ద్గ్రహణాయ-గ్రహీతుమ్. దున్దుభేస్తు గ్రహణేన-శబ్దసామాన్యవిశేషణత్వేన దున్దుభిశబ్దాః ఏత ఇతి శబ్దవిశేషా గృహీతా భవన్తి - దున్దుభిశబ్దసామాన్యవ్యతిరేకేణాభావా త్తేషామ్. దున్దుభ్యాఘాతస్య వా-దున్దుభే రాహననం-ఆఘాతః. దున్దుభ్యాఘాతవిశిష్టస్య శబ్దసామాన్యస్య గ్రహణేన తద్గతా విశేషా గృహీతా భవన్తి. న తు తఏవ నిర్భిద్య గ్రహీతుం శక్యన్తే విశేషరూపేణాభావాత్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తేషాం తథా ప్రజ్ఞానవ్యతిరేకేణ స్వప్నజాగరితయో ర్నకశ్చిద్వస్తువిశేషో గృహ్యతే- తస్మాత్ప్రజ్ఞాన వ్యతిరేకేణాభావో యుక్త స్తేషామ్. ౭

తథా- స యథా శంఖస్య ధ్మాయమానస్య-శబ్దేన సంయోజ్యమానస్య. ఆపూర్యమాణస్య న బాహ్యాన్ఛబ్దాన్ శక్నుయా దిత్యేవమాది పూర్వవత్. ౮

తథా-వీణాయై వాద్యమానాయై-వీణాయా వాద్యమానాయాః. అనేకదృష్టాన్తో పాదాన మిహ సామాన్య బహుత్వఖ్యాపనార్థమ్. అనేకేహి విలక్షణా శ్చేతనాచేతన రూపాః సామాన్యవిశేషాః-తేషాం పారమ్పర్యగత్యా యథైకస్మి న్మహాసామాన్యేఽ న్త ర్భావః-తథా ప్రజ్ఞానఘనే. కథం నామ ప్రదర్శయితవ్య ఇతి. దున్దుభి శబ్ద వీణా శబ్దసామాన్యవిశేషాణాం యథా శబ్దత్వేఽ న్తర్భావః ఏవం స్థితికాలే తావత్సామాన్య విశేషావ్యతిరేకా ద్బ్రహ్మైకత్వం శక్య మవగన్తుమ్. ౯

సర్వము ఆత్మాభిన్నము :

'బ్రహ్మ తం పరాదాద్యోఽన్యత్రాత్మనో బ్రహ్మ వేద ....
సర్వం యదయ మాత్మా'

భా. ప్ర. 'ఆత్మని విదితే సర్వం విదితం భవతి'-ఆత్మను తెలిసికొనినచో అంతయు (జగత్తు) తెలిసికొనినట్లగును అని చెప్పియున్నారు. కాని ఆత్మను, తెలిసికొనినచో పటము తెలియబడదు గదా? అను ప్రశ్న రాగా, ఈ ఖండికద్వారా సమాధానము చెప్పబడుచున్నది. ఘటమును తెలిసికొనినచో, పటము తెలియబడదను మాట నిజమే! కాని, ఆత్మను తెలిసికొనినచో, జగత్తు అట్లు కాదు. పటము ఘటముకంటె వేరైనట్లు జగత్తు ఆత్మకంటె వేఱు కాదు; ఆత్మయే అయియున్నది. కనుక, ఆత్మను తెలిసినపుడు ఈ జగత్తు ఆత్మస్వరూపముగా తెలియబడుచున్నది. ఈ జగత్తు అంతయు ఆత్మస్వరూపమే యనువిషయము ఇచట వివరింపబడుచున్నది.

ఎవడు బ్రాహ్మణజాతిని ఆత్మకంటె వేఱుగా (అనాత్మగా) తలంచునో, ఆ పురుషుని బ్రాహ్మణజాతియే నిరాకరించును. అనగా, ఆత్మనుండియే బ్రాహ్మణ,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్షత్రియ, లోక, దేవ, భూతాది సృష్టి బయలుదేరినది. కనుక, యీ సృష్టి యంతయు ఆత్మస్వరూపమే అయి యున్నది. మృత్తునుండి బయలుదేరిన ఘట శరావాదులు మృదాత్మకములే కదా! ఈ విధముగా బ్రాహ్మణాది వర్ణములవారు ఆత్మస్వరూపులై యుండగా, ఆత్మ కాదు అనుకొనుట అపరాధమగును. అందువలన ఆ బ్రాహ్మణ ధర్మము ఆ పురుషుని మిథ్యాభిమానినిగా నెంచి నిరాకరించుచున్నది. బ్రాహ్మణ ధర్మానుష్ఠాన ముఖ్యఫలము అతడు పొందుటలేదు. ఇట్లే క్షత్రియజాతి, లోకములు, దేవతలు సర్వభూతములు అన్నియు బ్రహ్మాత్మస్వరూపములై యుండగా, పరమాత్మ కంటె వేఱుగా ఈ క్షత్రాదులు ఉన్నారనుకొనుట పొరపాటు. స్థితికాలమున గూడ జగత్తు అంతయు పరమాత్మస్వరూపముగానే యున్నది. అట్లు గ్రహింపక విపరీత ముగా గ్రహించినందున క్షత్రాదిధర్మములు కూడ ఆ పురుషుని ఉద్ధరింపవు• కాన, 'ఆత్మైవేదం సర్వం'-ఈ జగత్తు అంతయు ఆత్మస్వరూపము అని చెప్పబడినది.

'స యథా దుందుభే ర్హన్యమానస్య ....
శబ్దో గృహీతః'

ఈ సమస్త ప్రపంచము స్థితికాలమున, ఆత్మస్వరూపము అని గ్రహించుట యెట్లు వీలగునో ఇపుడు చెప్పబడుచున్నది.

దుందుభిని దండముతో తాడనము చేసినపుడు మ్రోగును. ఆ భేరీశబ్దము వినబడుచుండగా, ఇతర శబ్దములు వినబడవు. అదియును గాక, దుందుభి మ్రోగించువాడు దండతాడన భేదముచే అనేక దుందుభి శబ్దవిశేషములను అభి వ్యక్తము చేసినను ఆ విశేషశబ్దములు దుందుభిశబ్దములే అని గ్రహింపబడుచున్నవి. అనగా దుందుభిశబ్దవిశేషములు దుందుభిశబ్దసామాన్యమునందు అంతర్భవించు చున్నవి. అట్లే 'ఘటః స్ఫురతి', 'పటః స్ఫురతి' ఘటము ప్రకాశించుచున్నది. పటము ప్రకాశించుచున్నది అను వ్యవహారమున స్ఫురణ (ప్రకాశము) లక్షణము గల ఆత్మ రూపముగానే ఘటపటాదులు గోచరించుచున్నవి. అనగా ఆత్మస్ఫురణసహాయము లేనిదే, ఘటాదులు ప్రకాశించుటలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అట్లే, జగత్తు అంతయు ఆత్మస్ఫురణము చేతనే ప్రకాశించుచున్నది. కావున, స్ఫురణ (జ్ఞానప్రకాశ) లక్షణము ఆత్మస్వరూపమై యున్నది. స్వప్నజాగరముల యందు ప్రజ్ఞానవ్యతిరిక్తముగా ఏ వస్తువయినను, గ్రహించబడుటలేదు. కాన, జగత్తు ప్రజ్ఞాన (ఆత్మ) స్వరూపము. ౭

'స యథా శఙ్ఖస్య ....
శఙ్ఖధ్మస్య వా శబ్దో గృహీతః'

దుందుభిదృష్టాంతము వలెనే శంఖశబ్దవిశేషము లన్నియు శంఖశబ్ద సామాన్యమునందు అంతర్భవించుచున్నవి. ౮

'స యథా వీణాయై ....
వీణావాదస్య వా శబ్దో గృహీతః'

అదేవిధముగా, వీణావాదనమునందు వీణాశబ్దవిశేషము లన్నియు వీణాశబ్ద సామాన్యమునందు అంతర్భూతము లగుచున్నవి. సృష్టియందు విలక్షణములయిన చేతనాచేతన సామాన్యవిశేషములు అనేకము లుండుటవలన దుందుభి, శంఖ, వీణా దృష్టాంతములు అనేకములు ఈయబడినవి. ఈ శబ్దము లన్నియు శబ్దసామాన్యము నందు అంతర్భవించును. ఆ శబ్దసామాన్యము బ్రహ్మకంటె వ్యతిరిక్తము కాదు. కాన, అనుమానప్రమాణముచే 'ఆత్మైవేదం సర్వం' అని గ్రహించుటకు వీలగును అని భావము. ౯

బ్రా. స యథాఽఽర్ద్రైధాగ్నే రభ్యాహితా త్పృథ గ్ధూమా వినిశ్చరం త్యేవం వా అరేఽస్య మహతో భూతస్య నిశ్వసితమేత ద్యదృగ్వేదో యజుర్వేదః సామవేదోఽ థర్వాఙ్గిరస ఇతిహాసః పురాణం విద్యా ఉపనిషదః శ్లోకాః సూత్రాణ్యనువ్యాఖ్యానాని వ్యాఖ్యానా న్యస్యైవైతాని సర్వాణి నిశ్వసితాని. ౧౦

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రా. స యథా సర్వాసా మపాగ్ం సముద్ర ఏకాయన మేవగ్ం సర్వేషాగ్ం స్పర్శానాం త్వగేకాయన మేవగ్ం సర్వేషాగ్ం రసానాం జిహ్వైకాయన మేవగ్ం సర్వేషాగ్ం గన్ధానాగ్ం నాసికైకాయన మేవగ్ం సర్వేషాగ్ం రూపాణాం చక్షురేకాయన మేవగ్ం సర్వేషాగ్ం శబ్దానాగ్ం శ్రోత్రమేకాయన మేవగ్ం సర్వేషాగ్ం సఙ్కల్పానాగ్ం మన ఏకాయన మేవగ్ం సర్వాసాగ్ం విద్యానాగ్ం హృదయ మేకాయన మేవగ్ం సర్వేషాగ్ం కర్మణాగ్ం హస్తావేకాయన మేవగ్ం సర్వేషా మానన్దానా ముపస్థ ఏకాయన మేవగ్ం సర్వేషాగ్ం విసర్గాణాగ్ం పాయు రేకాయన మేవగ్ం సర్వేషా మధ్వనాగ్ం పాదావేకాయన మేవగ్ం సర్వేషాగ్ం వేదానాగ్ం వాగేకాయనమ్. ౧౧

స యథా సైన్ధవఖిల్య ఉదకే ప్రాస్త ఉదక మేవాను విలీయేత న హాస్యోద్గ్రహణాయేవ స్యాత్ యతో యత స్త్వాద దీత లవణ మేవై వంవాం అర ఇదం మహద్భూత మనన్త మపారం విజ్ఞానఘన ఏవ, ఏతేభ్యో భూతేభ్యః సముత్థాయ తాన్యేవానువినశ్యతి న ప్రేత్య సంజ్ఞా౽స్తీత్యరే బ్రవీమీతి హోవాచ యాజ్ఞవల్క్యః. ౧౨

శం. భా. ఏవ ముత్పత్తికాలే ప్రాగుత్పత్తే ర్బ్రహ్మైవేతి శక్యమవగన్తుమ్. యథా౽గ్నే ర్విస్ఫులిఙ్గ ధూమాఙ్గారార్చిషం ప్రాగ్విభాగా దగ్నిరేవేతి భవత్యగ్న్యేకత్వం-ఏవం జగన్నామరూపవికృతం ప్రాగుత్పత్తేః ప్రజ్ఞానఘన ఏవేతి యుక్తం గృహీతు మిత్యేత దుచ్యతే-స యథా ఆర్ద్రైధాగ్నేః-ఆర్ద్రైధోభి రభ్యాహితో౽గ్ని రార్ద్రైధాగ్నిః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తస్మా దభ్యాహితా త్పృథగ్ధూమాః-పృథక్-నానాప్రకారమ్. ధూమగ్రహణం విస్ఫులిఙ్గాదిప్రదర్శనార్థమ్.ధూమవిస్ఫులిఙ్గాదయో వినిర్గచ్ఛన్తి.ఏవం-యథాఽయందృష్టాన్తః. అరే-మైత్రేయి. అస్య-పరమాత్మనః ప్రకృతస్య మహతో భూతస్య నిశ్వసిత మేతత్-నిశ్వసితమివ నిశ్వసితమ్. యథాఽప్రయత్నేనైవ పురుషనిశ్వాసో భవతి- ఏవం వా అరే. కిం తన్నిశ్వసితమివ తతో జాత మితి. ఉచ్యతే-యదృగ్వేదో యజుర్వేదః సామవేదోఽథర్వాఙ్గిరసః-చతుర్విధం మన్త్రజాతమ్. ఇతిహాస ఇత్యుర్వశీ పురూరవసోః సంవాదః. 'ఉర్వశీ హాప్సరా' ఇత్యాది బ్రాహ్మణమేవ. పురాణం- 'అసన్వా ఇదమగ్ర ఆసీ'దిత్యాది. విద్యా-దేవజనవిద్యా. వేద స్సోఽయం ఇత్యాదిః. ఉపనిషదః-ప్రియమిత్యేత ముపాసీతేత్యాద్యాః. శ్లోకాః-బ్రాహ్మణప్రభవా మన్త్రాః తదేతే శ్లోకా ఇత్యాదయః. సూత్రాణి వస్తుసఙ్గ్రహవాక్యాని వేదే. యథా ఆత్మేత్యేవోపాసీతేత్యాదీని. అనువ్యాఖ్యానాని-మన్త్రవివరణాని. వ్యాఖ్యానాని-అర్థవాదాః. అథవా - వస్తుసఙ్గ్రహవాక్యవిచారణా న్యనువ్యాఖ్యానాని. యథా చతుర్థాధ్యాయే ఆత్మేత్యేవోపాసీతేత్యస్య యథా వా, 'అన్యోఽసావన్యోఽహమస్మీతి' 'న స వేద యథా పశురేవ' మిత్యస్యాయ మేవాధ్యాయశేషః. మన్త్రవివరణాని వ్యాఖ్యానాని. ఏవ మష్టవిధం బ్రాహ్మణమ్.

ఏవం మన్త్రబ్రాహ్మణయోరేవ గ్రహణమ్. నియతరచనావతో విద్యమానస్యైవ వేదస్యాభివ్యక్తిః పురుష నిశ్వాసవత్. నచ పురుషబుద్ధిప్రయత్నపూర్వకః-అతః ప్రమాణం నిరపేక్ష ఏవ స్వార్థే. తస్మాద్యత్తేనోక్తం తత్తథైవ ప్రతిపత్తవ్య మాత్మనశ్శ్రేయః ఇచ్ఛద్భిః జ్ఞానం వా కర్మ వేతి. నామప్రకాశవశా హి రూపస్య విక్రియా వ్యవస్థా. నామరూపయోరేవహి పరమాత్మోపాధిభూతయో ర్వ్యాక్రియమాణయోః సలిల ఫేనవ త్తత్త్వాన్యత్వేనానిర్వక్తవ్యయోః సర్వావస్థయోః సంసారత్వ మిత్యతో నామ్న ఏవ నిశ్వసితత్వముక్తమ్. తద్వచనేనైవేతరస్య నిశ్వసితత్వసిద్ధేః. అథవా-సర్వస్య ద్వైతజాతస్యావిద్యావిషయత్వ ముక్తం 'బ్రహ్మ తం పరాదాత్' 'ఇదం సర్వం యదయమాత్మే'తి. తేన వేదస్యాప్రామాణ్య మాశఙ్క్యతే. తదాశఙ్కానివృత్త్యర్థ మిదముక్తం - పురుషనిశ్వాసవదప్రయత్నోత్థితత్వా త్ప్రమాణం వేదః-న యథాఽన్యో గ్రన్థ ఇతి. ౧౦

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం.భా. కింవాన్యత్-న-కేవలం స్థిత్యుత్పత్తికాలయోరేవ ప్రజ్ఞానఘనవ్యతిరేకేణా భావాజ్జగతో బ్రహ్మత్వమ్. ప్రళయకాలేచ జలబుద్బుద ఫేనాదీనామివ సలిలవ్యతిరేకేణా భావః-ఏవం ప్రజ్ఞానవ్యతిరేకేణ తత్కార్యాణాం నామరూపకర్మణాం తస్మిన్నేవ లీయమానానా మభావః. తస్మాదేకమేవ బ్రహ్మ ప్రజ్ఞానఘన మేకరసం ప్రతిపత్తవ్య మిత్యత ఆహ-ప్రళయప్రదర్శనాయ దృష్టాన్తః. స ఇతి దృష్టాన్తః. యథా - యేన ప్రకారేణ సర్వాసాం-నదీ వాపీ తటాకాదిగతానా మపాం సముద్రః - అబ్ధిరేకాయనం-ఏకగమనం, ఏకప్రలయః. అవిభాగప్రాప్తిరిత్యర్థః. యథాఽయం దృష్టాన్తః-ఏవం సర్వేషాం స్పర్శానాం-మృదు కర్కశ కఠిన పిచ్ఛిలాదీనాం వాయో రాత్మభూతానాం త్వగేకాయనమ్. త్వగితి-త్వగ్విషయం స్పర్శసామాన్యమాత్రమ్. తస్మిన్ ప్రవిష్టః స్పర్శవిశేషః ఆప ఇవ సముద్రం తద్వ్యతిరేకేణాభావభూతా భవన్తి. తస్యైవ హి తే సంస్థానమాత్రా ఆసన్. తథా తదపి స్పర్శసామాన్యమాత్రం త్వక్ఛబ్దవాచ్యం మనస్సఙ్కల్పే మనోవిషయసామాన్యమాత్రే త్వగ్విషయ ఇవ స్పర్శవిశేషః ప్రవిష్టం తద్వ్యతిరేకేణాభావభూతం భవతి. ఏవం మనోవిషయోఽపి బుద్ధివిషయ సామాన్యమాత్రే ప్రవిష్టః తద్వ్యతిరేకేణాభావభూతో భవతి. విజ్ఞానమాత్రమేవ భూత్వా ప్రజ్ఞానఘనే పరే బ్రహ్మణి ఆప ఇవ సముద్రే ప్రలీయతే. ఏవం పరమ్పరా క్రమేణ శబ్దాదౌ సహ గ్రాహకేణ కరణేన ప్రలీనే ప్రజ్ఞానఘనే ఉపాధ్యభావాత్ సైన్ధవఘనవత్ ప్రజ్ఞానఘన మేకరస మనన్తర మపారం నిరన్తరం నిరఞ్జనం బ్రహ్మ వ్యవతిష్ఠతే.తస్మా దాత్మైవైక మద్వయమితి ప్రతిపత్తవ్యమ్. తథా-సర్వేషాంగన్ధానాం-పృథివీవిశేషాణాం నాసికే-ఘ్రాణవిషయసామాన్యమ్. తథా-సర్వేషాం రసానాం - అబ్విశేషాణాం జిహ్వేన్ద్రియ విషయసామాన్యమ్. తథా రూపాణాం-తేజోవిశేషాణాం చక్షుర్విషయసామాన్యమ్. తథా శ్రోత్రాదివిషయసామాన్యం పూర్వవత్. తథా శ్రోత్రాదివిషయ సామాన్యానాం మనోవిషయసామాన్యే సఙ్కల్పే. మనోవిషయ సామాన్యస్యాపి బుద్ధివిషయసామాన్యే విజ్ఞానమాత్రే. విజ్ఞానమాత్రం భూత్వా పరస్మిన్ ప్రజ్ఞానఘనే ప్రలీయతే. తథా కర్మేన్ద్రియాణాం విషయాః వచనాదానగమన విసర్గానన్దవిశేషా స్తత్క్రియాసామాన్యేష్వేవ ప్రవిష్టా న విభాగ్యా భవన్తి సముద్ర ఇవాబ్విశేషాః. తాని చ సామాన్యాని ప్రాణమాత్రమ్. ప్రాణశ్చ ప్రజ్ఞానమాత్రమ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏవం 'యోవై ప్రాణ స్సా ప్రజ్ఞా యా వై ప్రజ్ఞా స ప్రాణ' ఇతి కౌషీతకినోఽధీయతే. నను సర్వత్ర విషయస్యైవ ప్రలయోఽభిహితః-నతు కరణస్య - తత్ర కోఽభిప్రాయ ఇతి. బాఢమ్. కింతు విషయసమానజాతీయం కరణం మన్యతే శ్రుతిః-నతు జాత్యన్తరమ్. విషయస్యైవ స్వాత్మగ్రాహకత్వేన సంస్థానాన్తరం కరణం నామ-యథా రూపవిశేషస్యైవ సంస్థానం ప్రదీపః కరణం సర్వరూప ప్రకాశనే. ఏవం సర్వవిషయవిశేషాణామేవ స్వాత్మవిశేషప్రకాశకత్వేన సంస్థానాన్తరాణి కరణాని-ప్రదీపవత్. తస్మా న్న కరణానాం పృథక్ప్రలయే యత్నః కార్యః-విషయ సామాన్యాత్మకత్వా ద్విషయ ప్రలయేనైవ ప్రలయః సిద్ధో భవతి కరణానామితి. ౧౧

తత్ర ఇదం సర్వం యదయ మాత్మేతి ప్రతిజ్ఞాతమ్. తత్ర హేతు రభిహితః ఆత్మసామాన్యత్వ మాత్మజత్వ మాత్మప్రలయత్వం చ తస్మా దుత్పత్తి స్థితి ప్రలయ కాలేషు ప్రజ్ఞానవ్యతిరేకేణాభావా త్ప్రజ్ఞానాం 'బ్రహ్మైవాత్మైవేదం సర్వ'మితి ప్రతిజ్ఞాతం యత్-తత్తర్కతః సాధితమ్. స్వాభావికోఽయం ప్రలయ ఇతి పౌరాణికా వదన్తి. యస్తు బుద్ధిపూర్వకః ప్రలయో బ్రహ్మవిదాం బ్రహ్మవిద్యా నిమిత్తః అయ మాత్యన్తిక ఇత్యాచక్షతే అవిద్యానిరోధద్వారేణ యో భవతి - తదర్థోఽయం విశేషారమ్భః. తత్ర దృష్టాన్త ఉపాదీయతే. 'స యథేతి సైన్ధవఖిల్యః' సిన్ధోర్వికారః సైన్ధవః. సిన్ధుశబ్దేనోదక మభిధీయతే-స్యన్దనా త్సిన్ధు రుదకమ్. తద్వికార స్తత్ర భవో వా, సైన్ధవశ్చాసౌ ఖిల్యశ్చేతి సైన్ధవఖిల్యః. ఖిల ఏవ ఖిల్యః. స్వార్థే యత్ప్రత్యయః. ఉదకే-సిన్ధౌ స్వయోనౌ ప్రాప్తః ప్రక్షిప్తః ఉదకమేవ విలీయమాన మనువిలీయేత. యత్తద్భౌమతేజస స్సంపర్కా త్కాఠిన్యప్రాప్తిః ఖిల్యస్య స్వయోనిసంపర్కా దపగచ్ఛతి -తదుదకస్య విలయనమ్. తదను సైన్ధవఖిల్యో విలీయత ఇత్యుచ్యతే. తదేతదాహ - ఉదకమేవానువిలీయేతేతి. నహ నైవాస్య - ఖిల్యస్యోద్గ్రహణాయ-ఉద్ధృత్య పూర్వవద్గ్రహణాయ. గృహీతుం నైవ సమర్థః కశ్చిత్స్యా త్సునిపుణోఽపి. ఇవ శబ్దోఽనర్థకః. గ్రహణాయ నైవ సమర్థః కస్మాత్. యతో యతః-యస్మాద్యస్మా ద్దేశా త్తదుదక మాదదీత-గృహీత్వా స్వాదయేత్. లవణాస్వాదమేవ తదుదకం-నతు ఖిల్యభావః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యథాఽయం దృష్టాన్తః-ఏవమేవ ఖు అరే-మైత్రేయి. ఇదం-పరమాత్మాఖ్యం మహద్భూతమ్. యస్మాన్మహతో భూతా దవిద్యయా పరిచ్ఛిన్నా సతీ కార్యకరణోపాధి సమ్బన్ధాత్ ఖిల్యభావ మాపన్నాఽసి, మర్త్యా జన్మమరణాశనాయా పిపాసాది సంసార ధర్మవత్యసి, నామరూపకార్యాత్మికాఽముష్యాన్వయాహమితి. స ఖిల్యభావ స్తవ కార్యకరణభూతోపాధి సంపర్కభ్రాన్తిజనితో మహతి భూతే స్వయోనౌ మహా సముద్రస్థానీయే పరమాత్మ న్యజరేఽమరేఽభయే శుద్ధే సైన్ధవఘనవ దేకరసే ప్రజ్ఞానఘనేఽనన్తేఽపారే నిరన్తరేఽవిద్యాజనిత భ్రాన్తిభేదవర్జితే ప్రవేశితః. తస్మిన్ ప్రవిష్టే స్వయోనిగ్రస్తే ఖిల్యభావేఽవిద్యాకృతే భేదభావే ప్రణాశితే ఇదమేక మద్వైతం మహద్భూతమ్. మహచ్చ తద్భూతం చ మహద్భూతం సర్వమహ త్తరత్వా త్తదాకాశాది కారణత్వాచ్చ. భూతం-త్రిష్వపి కాలేషు స్వరూపావ్యభిచారా త్సర్వదైవ పరినిష్పన్నమితి త్రైకాలికో నిష్ఠాప్రత్యయః.

అథవా-భూతశబ్దః పరమార్థవాచీ. మహచ్చ పారమార్థికం చేత్యర్థః. లౌకికం తు యద్యపి మహద్భవతి స్వప్నమాయాకృతం హిమవదాది పర్వతోపమం న పర మార్థవస్తు. అతో విశినష్టి-ఇదంచ మహచ్చ తద్భూతం చేతి. అనన్తం - నాస్యాన్తో విద్యత ఇత్యనన్తమ్. కదాచిదాపేక్షికం స్యాదిత్యతో విశినష్టి-అపారమితి విజ్ఞప్తిః-విజ్ఞానమ్. విజ్ఞానంచ తద్ఘనశ్చేతి విజ్ఞానఘనః. ఘనశబ్దో జాత్యన్తరప్రతిషేధార్థః-యథా సువర్ణఘనోఽయోఘన ఇతి. ఏవశబ్దోఽవధారణార్థః. నాన్యజ్జాత్యన్తర మన్తరాళే విద్యత ఇత్యర్థః.

యదీద మేక మద్వైతం పరమార్థతః స్వచ్ఛం సంసారదుఃఖాసమ్పృక్తం-కిం నిమిత్తోఽయం ఖిల్యభావః ఆత్మనో జాతో మృత స్సుఖీ దుఃఖీ అహం మమే త్యేవమాదిలక్షణోఽనేకసంసారధర్మోపద్రుత ఇతి ఉచ్యతే-ఏతేభ్యో భూతేభ్యః-యాన్యేతాని కార్యకరణవిషయాకారపరిణతాని నామరూపాత్మకాని సలిల ఫేన బుద్బుదోపమాని స్వచ్ఛస్య పరమాత్మనః సలిలోపమస్య, యేషాం విషయపర్యన్తానాం ప్రజ్ఞానఘనే బ్రహ్మణి పరమార్థవివేకజ్ఞానేన ప్రవిలాపన ముక్తం నదీసముద్రవత్-ఏతేభ్యః-హేతుభూతేభ్యో భూతేభ్యః సత్యశబ్దవాచ్యేభ్య స్సముత్థాయ-సైన్ధవఖిల్యవత్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యథాఽద్భ్యస్సూర్యచన్ద్రాదిప్రతిబిమ్బో యథావా స్వచ్ఛస్య స్ఫటికస్యాలక్తకాద్యుపాధిభ్యో రక్తాదిభావః-ఏవం కార్యకరణభూత భూతోపాధిభ్యో విశేషాత్మఖిల్యభావేన సముద్గత్య, యేభ్యో భూతేభ్య ఉత్థితః-తాని యదా కార్యకరణ విషయాకారపరిణతాని భూతాన్యాత్మనో విశేషాత్మఖిల్యహేతుభూతాని శాస్త్రాచార్యోపదేశేన బ్రహ్మవిద్యయా నదీసముద్రవత్ప్రవిలాపితాని వినశ్యన్తి సలిల ఫేన బుద్బుదాదివత్-తేషు వినశ్యత్సు స ఏవ విశేషాత్మఖిల్యభావో వినశ్యతి-యథోదకాలక్తకాది హేత్వపనయే సూర్యచన్ద్రస్ఫటికాది ప్రతిబిమ్బో వినశ్యతి. చన్ద్రాదిస్వరూపమేవ పరమార్థతో వ్యవతిష్ఠతే-తద్వత్ప్రజ్ఞానఘన మనన్త మపారం స్వచ్ఛం వ్యవతిష్ఠతే. న తత్ర ప్రేత్య విశేషసంజ్ఞాఽస్తి కార్యకరణసఙ్ఘాతేభ్యో విముక్తస్యేతి. ఏవమరే-మైత్రేయి. బ్రవీమి నాస్తి విశేషసంజ్ఞేత్యహ మసా వముష్యపుత్రో మమేదం క్షేత్రం ధనం సుఖీ దుఃఖీత్యేవమాదిలక్షణా-అవిద్యాకృతత్వా త్తస్యాః, అవిద్యాయాశ్చ బ్రహ్మవిద్యయా నిరన్వయతో నాశిత్వా త్కుతో విశేషసంజ్ఞానసంభవో బ్రహ్మవిదశ్చైతన్యస్వభావస్థితస్య. శరీరావస్థితస్యాపి విశేషసంజ్ఞా నోపపద్యతే - కింపునః కార్యకరణవిముక్తస్య సర్వత ఇతి హ ఉవాచ-ఉక్తవాన్ కిల పరమార్థదర్శనం మైత్రేయ్యై భార్యాయై యాజ్ఞవల్క్యః. ౧౨

పరమాత్మ నిఃశ్వసితము లయిన ఋగ్వేదాదులు పరమాత్మాభిన్నములు :

'స యథార్ద్రైధాగ్నేః .... సర్వాణి నిశ్వసితాని'

భా. ప్ర. స్థితికాలమున జగత్తు బ్రహ్మ (ఆత్మ) స్వరూపము అని తెలిసికొనిన విధముగానే, ఉత్పత్తికాలమునందుగూడ ఉత్పత్తికి పూర్వము ఈ జగత్తు బ్రహ్మస్వరూపము అని తెలిసికొనవచ్చును. ఎట్లనగా, తడిసిన కట్టెలతో గూడిన అగ్నినుండి ఊదుట, విసరుట వలన ధూమములు (పొగలు) వేలువేలుగా బయలువెడలునట్లు, ఓ మైత్రేయీ! పరమార్థభూతుడు, వ్యాపకుడు నయిన ఈ పరమాత్మయొక్క నిఃశ్వాసమే ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వాణ వేదము, ఇతిహాసము, పురాణము, విద్యలు (ఉపాసనలు) ఉపనిషత్తులు (రహస్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నామములు-సత్యస్య సత్యం మొదలగునవి), శ్లోకములు (మంత్రములు), సూత్రములు, మంత్రవివరణాత్మకమగు వ్యాఖ్యానములు, అనువ్యాఖ్యానములు అనగా అర్థవాదములు, లేక వస్తుసంగ్రాహక వాక్యములు-ఇవి అన్నియు ఈ ఆత్మయొక్క నిఃశ్వాసములు.

పరమాత్మనుండి నిఃశ్వాసన్యాయమున అప్రయత్నముగా బయలువెడలిన ప్రమాణగ్రంథము, అపౌరుషేయవేదమై యున్నది. పౌరుషేయములగు రామాయణ భారతాది గ్రంథములు పరమాత్మనుండి నిఃశ్వాసన్యాయమున బయలువెడలినవి కావు.

'అస్య మహతో భూతస్య నిఃశ్వసితం ఏతత్ యత్ ఋగ్వేదః యజుర్వేదః సామవేదః అథర్వాఙ్గిరసః' అను శ్రుతి నిఃశ్వసిత శ్రుతి అయియున్నది. 'నిఃశ్వసితమివ నిఃశ్వసితం'. పురుషుని శరీరమునందు నిఃశ్వాసము ప్రయత్నము లేకయే (ఈషత్ప్రయత్నముతో) ఎట్లు బయలువెడలుచున్నదో, అట్లే పరమాత్మనుండి అప్రయత్నముగా నాలుగు వేదములు ఆవిర్భవించినవి. ఇచట వేదపదము చేత 'మంత్రబ్రాహ్మణయో ర్వేదనామధేయం' అను లక్షణము ననుసరించి మంత్రభాగమును బ్రాహ్మణ భాగమును - రెంటిని గ్రహింపవలసియున్నది. అయినను, మంత్రభాగము మాత్రమే గ్రహింపబడుచున్నది. (1) ఇతిహాసః (2) పురాణం (3) విద్యా (4) ఉపనిషదః (5) శ్లోకాః (6) సూత్రాణి (7) అనువ్యాఖ్యానాని (8) వ్యాఖ్యానాని అనునవి వేదములోని అష్టవిధ బ్రాహ్మణములై యున్నవి. అంతియేకాని, ఇతిహాస పురాణాది శబ్దముల చేత లోకప్రసిద్ధములు, పౌరుషేయములు నయిన భారతాది ఇతిహాసములు గాని, అష్టాదశ పురాణములుగాని, బ్రహ్మసూత్రములు గాని గ్రహింపబడవు. ఏల యనగా, వ్యాసాది మహామునులచే నవి బుద్ధిపూర్వకముగా ప్రణీతములైనందున, అవి 'అస్య మహతో భూతస్య నిఃశ్వసితం' అని ఉపక్రమమున చెప్పబడిన పరమాత్మ నిఃశ్వాస స్థానీయములు కావు. కనుక, వేదాంతర్గతమగు బ్రాహ్మణభాగములే 'ఊర్వశీ అప్సరాః' మొదలగు ఊర్వశీ-పురూరవస్సంవాదాది రూపమైన ఇతిహాసము 'అసద్వా ఇదమగ్ర ఆసీత్' అను పురాణవాక్యము గ్రహింపదగును. నృత్య గీతల్యాది విద్యలు కూడ వేదోక్తములు, గ్రాహ్యములు. 'ఆత్మేత్యేవోపాసీత'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొదలగు వస్తుసంగ్రాహక వాక్యములు సూత్రములు. వ్యాఖ్యానములు కూడ మంత్రార్థవివరణవేదభాగములే. కనుక, మంత్రబ్రాహ్మణాత్మకములైన వేదములే పరమాత్మ నిఃశ్వాసములని యీ ఖండికయొక్క తాత్పర్యము.

పూర్వమీమాంసకులు వేదము అపౌరుషేయము, స్వతఃప్రమాణము అని వచింతురు. వేదశబ్దములు నిత్యములు. ఈశ్వరుడు కూడ కర్త కాడు. అవి స్వతః సిద్ధములు, అని వారి అభిప్రాయము. ఇచట శ్రుతిలో పరమాత్మనుండి ఆవిర్భవించినట్లు చెప్పబడుటచే భారత రామాయణాదుల వలె జీవకర్తృకములు కాకపోయినను, పరమేశ్వరుడు వేదప్రవర్తకుడు గాన, కర్తగా వేదాంతులు అంగీకరించుచున్నారు. అయినను, వేదములు అపౌరుషేయములని వేదాంతులు కూడ అంగీకరించుదురు. భారత రామాయణాది పౌరుషేయ గ్రంథములకంటె వేదములు విలక్షణములు. పూర్వకల్పమునందున్న ఆనుపూర్వితోనే అనంతర కల్పములయందు గూడ పరమేశ్వరుడు బ్రహ్మకు వేదమును స్ఫురింపజేసి ప్రవర్తకుడగుచున్నాడు. సర్వకల్పములయందు వేదము ఏకరూపముగా సమానమైన ఆనుపూర్వితో నున్నది. బుద్ధిపూర్వకప్రణీతము గాదు. 'అర్థం బుద్ధ్వా శబ్దరచనా' అను న్యాయము ప్రకారము ప్రమాణాంతరాపేక్షచే గ్రహించిన విషయముతో వేదశబ్దరచన పరమేశ్వరుడు చేయలేదు. అందువలన, బుద్ధిపూర్వకప్రణీతములగు భారత రామాయణాదులయందు చేయబడు పౌరుషేయ వ్యవహారము వేదమునందు చేయరాదు. కనుక, అపౌరుషేయములు అబాధితార్థకములగుటచేతను, ప్రమాణాంతరాపేక్ష లేకపోవుటచేతను స్వతః ప్రమాణములై యున్నవి.

అందువలన, వేదము చేత ఏది చెప్పబడినదో, దానిని అట్లే గ్రహించుట శ్రేయస్కాములగువారు చేయదగినపని. అనగా, కాండద్వయమునందు చెప్పిన కర్మను, జ్ఞానమును యథాతథముగా ప్రమాణభూతముగా స్వీకరింపదగినది. పురుష (జీవ) వచనములయందు సంభావితములగు భ్రమ, ప్రమాద, విప్రలిప్సా, కరణాపాటవములు మొదలగు దోషములు వేదమునందు లేవు.

ఇచట, వేదసృష్టివర్ణనముతో నామప్రపంచసృష్టి చెప్పబడినది. నామరూపాత్మకమగు జగత్తులో రూపప్రపంచసృష్టి చెప్పబడలేదు. అయినను, రూపసృష్టి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నామపూర్వకము గనుక, నామసృష్టిని చెప్పుట చేతనే రూపసృష్టిని గూడ చెప్పినట్లు భావింపవలెను. ఈ నామరూపములు పరమాత్మకు ఉపాధిభూతములు. అవి ప్రలయమున అనభివ్యక్తముగా నుండి సృష్టిసమయమున అభివ్యక్తములగును. అనిర్వచనీయములగు ఈ వ్యాకృత, అవ్యాకృత నామరూపములే సంసారమై (ప్రపంచమై) యున్నవి. నామము (శబ్దము)నకు నిఃశ్వసితత్వమును చెప్పుటచే రూపమునకు గూడ నిఃశ్వసితత్వము సిద్ధించును. అందువలన కార్యమగు నామరూప ప్రపంచమునకు 'ఇదం సర్వం యదయ మాత్మా' అని కారణ పరమాత్మస్వరూప త్వము చెప్పినట్లైనది. లేక, వేదము గూడ సృష్టిలోనిదే గనుక, అప్రామాణ్యశంక కలుగగా, పురుషనిఃశ్వాసన్యాయమును ప్రవర్తింపజేసి వేదము ప్రమాణము అని సమర్థింపబడినది. ప్రతిబింబము మిథ్యాభూతమైనను, సత్యమైన బింబస్వరూపమును గ్రహింపజేసినటుల, వేదము నిఃశ్వాసన్యాయమున పరమేశ్వరునిచే ప్రవర్తింపజేయ బడుటచే తత్త్వావేదకత్వము (యథార్థమును బోధించుట)నకు భంగము కలుగదు.

'స యథా సర్వాసా మపాగ్ం ....
సర్వేషాగ్ం వేదానాగ్ం వాగేకాయనమ్'

పూర్వము జగత్తు యొక్క స్థితికాలమున, ఉత్పత్తికాలమున 'ఆత్మైవేదం సర్వం' అని ప్రజ్ఞానఘనమగు ఆత్మకంటె వేఱుగా జగత్తు లేదు గనుక, జగత్తునకు ఆత్మ (బ్రహ్మ) స్వరూపత్వము ప్రతిపాదింపబడినది. ఇపుడు ప్రళయకాలమునందు గూడ ఆత్మ (బ్రహ్మ) కంటె వేఱుగా జగత్తు లేదు అను విషయము దృష్టాంతముల ద్వారా నిరూపింపబడుచున్నది.

జలమునుండి ఉద్భవించిన బుద్బుద (బుడగ) ఫేన (నురుగు) తరంగాదులు జలమునందే లీనమగుచున్నవి. అట్లే ప్రజ్ఞానరూపమగు ఆత్మనుండి ఉద్భవించిన కార్యములు, నామరూప కర్మలు (జగత్తు) ఆత్మయందే లయము చెందుచున్నవి. కనుక, ఏకము, ప్రజ్ఞానఘనము, చిదేకరసము నగు ఆత్మ (బ్రహ్మ) తెలిసికొన దగినది. ఎట్లనగా, సమస్త జలములకు అనగా నదీ వాపీ తటాకాదిగత జలములకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సముద్రమే ఏకాయనము (ఒకే గమ్యస్థానము). అనగా, సముద్రజలమున ఏకమై తిరిగి విభజించి తీసుకొనుటకు వీలులేకుండా కలసియున్నవి. ఇచట సముద్రపదము చేత జలసామాన్యమును గ్రహింపవలెను. జలవిశేషములు జలసామాన్యమునందు అంతర్భూతములని భావము. అట్లే మధుర ఆమ్ల లవణ కటు కషాయ తిక్త రసములకు జిహ్వ ఏకాయనము. అట్లే మృదు, కర్కశ, కఠిన, పిచ్ఛిల (నున్నని) స్పర్శలకు త్వక్ (స్పర్శసామాన్యము) ఏకాయనము. అన్ని గంధములకు నాసిక (గంధసామాన్యము) ఏకాయనము. అన్ని శుక్లాది రూపములకు, చక్షువు (రూపసామాన్యము) ఏకాయనము. ఇట్లే, సర్వసంకల్పములకు మనస్సు ఏకాయనము. సర్వవిద్యలకు హృదయము ఏకాయనము. సర్వకర్మలకు హస్తములు ఏకాయనము. అన్ని ఆనందములకు ఉపస్థ ఏకాయనము. ఇట్లే సర్వవిసర్గములకు పాయువు ఏకాయనము. సర్వమార్గములకు (గమనములకు) పాదములు ఏకాయనము. సర్వ వేదములకు వాక్కు ఏకాయనము.

ఇచట జల, స్పర్శ, రస, గంధ, రూప, శబ్ద విశేషములకు తత్సామాన్యములయందు అంతర్భావము. నదీజలము సముద్రములో అంతర్భూతమైనట్లు చెప్పబడినది. ఈ సామాన్యములు మనస్సుయొక్క స్పందనముచే విదితములు గనుక, అవి సంకల్పము కంటె వేఱుగా లేవు. అనగా, మనోమాత్రములు అని భావము. మనస్సు బుద్ధ్యధీనము గనుక, ఆ సంకల్పాత్మక మనస్సు విజ్ఞానమాత్రమగు బుద్ధి కంటె వేఱుగా లేదు. విజ్ఞానమాత్రమైన ఆ బుద్ధి ప్రజ్ఞానఘనమగు పరబ్రహ్మయందు నదీజలము సముద్రములో వలె లీనమగుచున్నది. ఈవిధముగా, ప్రలయకాలమున శబ్దాది విషయములు, ఇంద్రియములు, మనోబుద్ధులు ప్రజ్ఞానఘన మగు బ్రహ్మయందు లీనమైనందున ఉపాధులు లేవు. కాపున, అపుడు సైంధవఘనము వలె ఏకరసము, అనంతము, అపారము, నిరంతరము, నిరంజనము నగు బ్రహ్మగా నుండును. అదియే ఆత్మ. కనుక, అద్వయమగు ఆత్మతత్త్వమును గ్రహింపవలెను. ప్రలయమునందు సర్వజగత్తు బ్రహ్మయందు లయమగుచున్నది. బ్రహ్మయొక్కడే మిగిలి యుండును. అదియే ఆత్మ. 'ఇదం సర్వం యదయ మాత్మా' అని ప్రలయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాలమున గూడ ఆత్మకంటె వేఱుగా జగత్తు లేదు. కనుక, సర్వము ఆత్మస్వరూపమే అని దృష్టాంతములతో చెప్పబడినది.

ఈ ప్రలయము స్వాభావికము (ప్రకృతిని ఆశ్రయించినది) అని పౌరాణికులు చెప్పుచున్నారు. బ్రహ్మవేత్తలకు బ్రహ్మవిద్యానిమిత్తముగా బుద్ధిపూర్వకమగు ప్రలయము ఏది కలదో, అది ఆత్యంతిక ప్రలయము (మరల రానిది) అనియు, చెప్పుచున్నారు. ఇపుడు బ్రహ్మవిద్యచే అవిద్యానివృత్తిద్వారమున గలుగునట్టి యీ ఆత్యంతిక ప్రలయమును నిరూపించుటకు దృష్టాంతము ఈయబడుచున్నది. ౧౧

'స యథా సైన్ధవఖిల్య ఉదకే ....
బ్రవీమీతి హోవాచ యాజ్ఞవల్క్యః'

లవణఖండము ఉదకమునందుంచబడినదై ద్రవీభవించి కఠిన భావమును కోల్పోవును (లయముచెందును). ఇతఃపూర్వము భూతేజస్సంపర్కము వలన సముద్రజలమే కఠిన భావమును (గడ్డ కట్టుకొనుటను) పొందియుండెను. ఆ ఉప్పు కల్లు తిరిగి తన ఉత్పత్తిస్థానమగు ఉదకసంపర్కము వలన విలీనమగుచున్నది. కరిగిన తరువాత ఇంతకుముందు వేసిన ఉప్పుకల్లును నీటిలోనుంచి పైకి తీయుటకు వీలుపడదు. (ఎంతటి నిపుణుడును తిరిగి ఉప్పుకల్లును పైకితీయుటకు సమర్థుడు కాడు.)

ఆ జలమును ఏవైపునుండి తీసినను క్షారముగానే యుండును. కాఠిన్య ముండదు. అదేవిధముగా ఓ మైత్రేయీ! పరమాత్మనుండి అవిద్యవలన పరిచ్ఛిన్నులవై దేహేంద్రియాది ఉపాధిసంబంధవశమున నేను మనుష్యస్త్రీని, జనన మరణ క్షుత్పిపాసాది సంసారధర్మము కలదానను, నామరూప కార్యములు స్వరూపముగా కలదానను, ఈ వంశమునందు పుట్టినదానను! అని భావించుచుంటివి. అదియే నీకు ఖిల్యభావము. నీకు దేహేంద్రియ ఉపాధిసంపర్కము భ్రాంతిజనితము. పరమాత్మస్వరూపము నీకు కారణభూతము. అది అనంతసాగరము వంటిది. అది జరామరణభయవర్జితము, శుద్ధము, సైంధవఘనము వలె ఏకరసము, ప్రజ్ఞానఘనము,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనంతము, అపారము, నిరంతరము నయినది. విద్యచేత అవిద్యను నివర్తింప జేయుట ద్వారా భ్రాంతిభేదవర్జిత మగు ఆ పరమాత్మస్వరూపమునందే నీవు ప్రవేశ పెట్టబడితివి. అవిధముగా అవిద్యాకృతమగు ఖిల్యభావము (భేదభావము) నశింపగా, ఈ అఖండము, అద్వైతము అన్నిటికంటె గొప్పది. ఆకాశాదులకు గూడ కారణము. సర్వకాలముల యందు సత్తావంతము, దేశకాల వస్తుపరిచ్ఛేదరహితము. అపారము, ఛిద్రనము (లోహాంతరామిశ్రిత సువర్ణపిండము వలె) నయిన స్వరూపమే నీవు అయియున్నావు.

నేను పరమాత్మనుండి పుట్టితిని, చనిపోవుచున్నాను, సుఖపడుచున్నాను దుఃఖించుచున్నాను, నేను, నాది మొదలగు సంసారధర్మములచే జనము ఉపద్రవమునకు లోనగుచున్న నిమిత్తమును శ్రుతి చెప్పుచున్నది. సలిలమువంటి స్వచ్ఛమైన పరమాత్మయందు ఫేన బుద్బుదాదులకువలె దేహేంద్రియ విషయాకారముగా పరిణతములైన ఈ నామరూపములకు ప్రజ్ఞానఘనమగు బ్రహ్మయందు వివేకజ్ఞానముచేత నదీసముద్ర న్యాయమున ప్రవిలాపనము చెప్పబడినది. నిమిత్తభూతము లయిన ఈ భూతముల నుండి సైంధవఖిల్యము వలె ఉత్థితమై సూర్యచంద్రాది ప్రతిబింబరూపములవలెను, స్వచ్ఛ స్ఫటికమునకు అలక్తక (లక్క) జపాకుసుమ ఉపాధిసన్నిధానముచే అరుణిమాది (రక్తాది) భావమువలె దేహేంద్రియ భూతోపాధివిశేషాభిమానముచే కఠిన భావము (ఖిల్యభావము, పరిచ్ఛిన్నభావము)తో ఉత్థితులై అ దేహేంద్రియ విషయాకారముగా పరిణతములైన భూతములు, శాస్త్రాచార్యోపదేశ జనిత మగు బ్రహ్మవిద్యచేతను నదీసముద్రన్యాయమున పరమాత్మలో చేరి, సలిల ఫేన బుద్బుదాదులవలె నశించును. అపుడు ఆ భూత శరీరాది నాశముతోపాటు ఈ ప్రతిబింబకల్పుడగు జీవుడు గూడ నశించుచున్నాడు. ఉపాధిధర్మము లయిన ఆరుణ్యాదులు, జలప్రతిబింబ కంపనాదులు ఉపాధి నశించుటతోడనే నశించి పరమార్థ స్వచ్ఛ స్ఫటిక చంద్ర స్వరూపమే మిగిలినట్లుగా స్వచ్ఛము, అనంతము, అపారము నగు ప్రజ్ఞానఘన స్వరూపముతోనే యుండును.

దేహేంద్రియాదులనుండి విడిపడినవానికి విశేషసంజ్ఞ యుండదు. నేను ఫలానావారి పుత్రుడను, ఇది నా పొలము, నా ధనము, సుఖిని, దుఃఖిని మొదలగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంసారవ్యవహారము ఉండదు. బ్రహ్మవేత్త అయిన మహానుభావుడు చైతన్య స్వభావమునందు ఉండుటచేత అతనికి వ్యక్తివిశేషసంజ్ఞ సంభవము కాదని చెప్పుచున్నాను. శరీరమునందు ఉన్నప్పుడే సుషుప్త్యవస్థయందు విశేషసంజ్ఞ లేనపుడు సర్వతోముక్తుడై అశరీరుడైనవానికి విశేషసంజ్ఞ లేదను విషయము వేఱుగా చెప్పనవసరము లేదు. ఈవిధముగా యాజ్ఞవల్క్యుడు భార్య యగు మైత్రేయికి ఉపదేశించెను. ౧౨

బ్రా. సాహోవాచ మైత్రేయ్యత్రైవ మా భగవానమూముహ న్న ప్రేత్య సంజ్ఞాఽస్తీతి సహోవాచ యాజ్ఞవల్క్యో నవా అరేఽహం మోహం బ్రవీమ్యలం వా అర ఇదం విజ్ఞానాయ. ౧౩

యత్రహి ద్వైతమివ భవతి తదితర ఇతరం పశ్యతి తదితర ఇతరం జిఘ్రతి తదితర ఇతరగ్ం శృణోతి తదితర ఇతర మభివదతి తదితర ఇతరం మనుతే ఇతరం విజానాతి యత్ర వా అస్య సర్వమాత్మైవాభూ త్తత్కేన కం జిఘ్రే త్తత్కేన కం పశ్యే త్తత్కేన కగ్ం శృణుయా త్తత్కేన కమభివదే త్తత్కేన కం మన్వీత తత్కేన కం విజానీయాత్, యేనేదగ్ం సర్వం విజానాతి తం కేన విజానీయాత్ విజ్ఞాతార మరే కేన విజానీయాదితి.

ఇతి చతుర్థం బ్రాహ్మణమ్.

శం. భా. ఏవం ప్రతిబోధితా సాఽఽహ కిల ఉవాచ-ఉక్తవతీ మైత్రేయీ. అత్రైవ-ఏతస్మిన్నేవైకస్మి న్వస్తుని బ్రహ్మణి విరుద్ధధర్మవత్త్వ మాచక్షాణేన భగవతా మమ మోహః కృతః. తదాహ-అత్రైవ మా భగవాన్-పూజావానమూముహత్-మోహంకృతవాన్. కథం తేన విరుద్ధధర్మవత్త్వ ముక్తమితి. ఉచ్యతే-పూర్వం విజ్ఞానఘనఏవేతి ప్రతిజ్ఞాయ పునః న ప్రేత్య సంజ్ఞాఽస్తీతి. కథం విజ్ఞానఘన ఏవ-కథంవా న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రేత్య సంజ్ఞాఽస్తీతి. నహ్యేష శీతశ్చాగ్ని రేవైకో భవతి-అతో మూఢాఽస్మ్యత్ర. సహోవాచ యాజ్ఞవల్క్యః. నవా అరే మైత్రేయి. అహం మోహనం బ్రవీమి - మోహనం వాక్యం బ్రవీమీత్యర్థః. నను కథం విరుద్ధధర్మత్వ మవోచో విజ్ఞానఘనం సంజ్ఞాభావంచ. న మయేద మేకస్మిన్ ధర్మిణి అభిహితం-త్వయైవేదం విరుద్ధధర్మత్వేన ఏకం వస్తు పరిగృహీతం భ్రాన్త్యా- నతు మయోక్తమ్. మయాత్విదముక్తమ్. యస్తు అవిద్యాప్రత్యుపస్థాపితః కార్యకరణసమ్బన్ధ్యాత్మనః ఖిల్యభావః - తస్మిన్ విద్యయా నాశితే తన్నిమిత్తా విశేషసంజ్ఞా శరీరాదిసమ్బన్ధినీ అన్యత్వదర్శనలక్షణా సా కార్యకరణసంఘాతోపాధౌ ప్రవిలాపితే నశ్యతి-హేత్వభావాత్.

ఉదకాద్యాధార నాశాదివ చన్ద్రాది ప్రతిబిమ్బః, తన్నిమిత్తశ్చ ప్రకాశాదిః. న పునః పరమార్థచన్ద్రాదిత్య స్వరూపానాశవ దసంసారి బ్రహ్మస్వరూపస్య విజ్ఞానఘనస్య నాశః-తద్విజ్ఞానఘన ఇత్యుక్తమ్. స ఆత్మా సర్వస్య జగతః పరమార్థతో భూతనాశా న్న వినాశీ-వినాశీ త్వవిద్యాకృత ఖిల్యభావః - 'వాచారమ్భణం వికారో నామధేయ' మితి శ్రుత్యన్తరాత్. అయంతు పారమార్థికోఽవినాశీ వా అరే అయమాత్మా. అతోఽలం-పర్యాప్తం వై అరే ఇదం-మహద్భూతం అనన్తమపారం యథా వ్యాఖ్యాతం విజ్ఞానాయ-విజ్ఞాతుమ్. "నహి విజ్ఞాతు ర్విజ్ఞాతే ర్విపరిలోపో విద్యతే అవినాశిత్వా'దితి హి వక్ష్యతి. ౧౩

కథంతర్హి ప్రేత్య సంజ్ఞా నాస్తీతి. ఉచ్యతే-శృణు. యత్ర-యస్మిన్నవిద్యాకల్పితే కార్యకరణసఙ్ఘాతోపాధిజనితే విశేషాత్మని ఖిల్యభావే హి-యస్మాద్ద్వైతమివ-పరమార్థతోఽద్వైతే బ్రహ్మణి ద్వైతమివ-భిన్నమివ వస్త్వన్తర మాత్మన ఉపలక్ష్యతే. నను ద్వైతేనోపమీయమానత్వాత్ ద్వైతస్య పారమార్థికత్వమితి. న - 'వాచారమ్భణం వికారో నామధేయ' మితి శ్రుత్యన్తరాత్, 'ఏకమేవాద్వితీయమ్', 'ఆత్మైవేదం సర్వ'మితి చ. తత్-తత్ర యస్మాద్ద్వైతమివ - తస్మాదేవేతరోఽసౌ పరమాత్మనః ఖిల్యభూత ఆత్మా పరమార్థచన్ద్రాదే రివోదక చన్ద్రాది ప్రతిబిమ్బ ఇతరః-ద్రష్టా ఇతరేణ-చక్షురాదికరణేనేతరత్ - ద్రష్టవ్యం రూపాదికం పశ్యతి. ఇతర ఇతరమితి కారకప్రదర్శనార్థమ్. పశ్యతీతి క్రియాఫలయోరభిధానం యథా ఛినత్తీతి. యథోద్యమ్యోద్యమ్య నిపాతనం ఛేదస్య చ. ద్వైధీభావశ్చే త్యుభయం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భిన్నత్తీత్యేకేనైవ శబ్దేనాభిధీయతే-క్రియావసానత్వాత్ఫలానాం, క్రియావ్యతిరేకేణ చ తత్ఫలస్యానుపలమ్భాత్. ఇతరో ఘ్రాతా ఇతరేణ ఘ్రాణేనేతరం ఘ్రాతవ్యం జిఘ్రతి. తథా. సర్వం పూర్వవద్విజానాతి. ఇయ మవిద్యావదవస్థా.

యత్ర తు బ్రహ్మవిద్యయా అవిద్యానాశ ముపగమితా - తత్రాత్మవ్యతిరేకే ణాన్యస్యాభావః. యత్ర వై అస్య-బ్రహ్మవిదః సర్వం - నామరూపాద్యాత్మన్యేవ ప్రవిలాపితం ఆత్మైవ సంవృత్తమ్. యత్రైవ మాత్మైవాభూత్. తత్-తత్ర కేన కరణేన కం ద్రష్టవ్యం కః పశ్యేత్. తథా జిఘ్రేత్. విజానీయాత్. సర్వత్రహి కారకసాధ్యా క్రియా -అతః కారకాభావేఽనుపపత్తిః క్రియాయాః-క్రియాఽభావేచ ఫలాభావః. తస్మాదవిద్యాయామేవ సత్యాం క్రియాకారక ఫలవ్యవహారః-న బ్రహ్మ విదః-ఆత్మత్వాదేవ సర్వస్య. నహ్యాత్మవ్యతిరేకేణ కారకం క్రియాఫలం వాఽస్తి. నచానాత్మా సన్ సర్వమాత్మైవ భవతి కస్యచిత్-తస్మా దవిద్యయైవానాత్మత్వం పరికల్పితం-నతు పరమార్థత ఆత్మవ్యతిరేకేణాస్తి కించిత్. తస్మాత్పరమార్థాత్మైకత్వ ప్రత్యయే క్రియాకారక ఫలప్రత్యయానుపపత్తిః. అతో విరోధా ద్బ్రహ్మవిదః క్రియాణాం తత్సాధనానాం చాత్యన్తమేవ నివృత్తిః. కేన కమితి క్షేపార్థం వచనం ప్రకారాన్తరానుపపత్తి ప్రదర్శనార్థమ్. కేనచిదపి ప్రకారేణ క్రియాకరణాది కారకాను పపత్తేః. కేనచిత్కించి త్కశ్చి త్కథంచి న్న పశ్యేదేవేత్యర్థః.

యత్రాప్యవిద్యావస్థాయా మన్యోఽన్యం పశ్యతి-తత్రాపి యేనేదం సర్వం విజానాతి తం కేన విజానీయాత్-యేన విజానాతి-తస్య కరణస్య విజ్ఞేయే వినియుక్త త్వాత్. జ్ఞాతుశ్చ జ్ఞేయే ఏవహి జిజ్ఞాసా-నాత్మని. నచాగ్నేరివాత్మాఽఽత్మనో విషయః. నచావిషయే జ్ఞాతుర్జ్ఞాన ముపపద్యతే. తస్మాద్యేనేదం సర్వం విజానాతి-తం విజ్ఞాతారం కేన కరణేన కోవాఽన్యో విజానీయాత్. యదా తు పునః పరమార్థవివేకినో బ్రహ్మవిదో విజ్ఞాతైవ కేవ లోఽద్వయో వర్తతే-తం విజ్ఞాతార మరే కేన విజానీయాదితి. ౧౪

ఇతి చతుర్థ బ్రాహ్మణ భాష్యమ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'సాహోవాచ మైత్రేయ్యత్రైవ ....

అర ఇదం విజ్ఞానాయ'

భా. ప్ర. అపుడు మైత్రేయి యిట్లనెను. ఇచ్చటనే పూజ్యులగు మీరు నాకు మోహమును కలిగించుచున్నారు. మొదట విజ్ఞానఘనుడు ఆత్మ అని చెప్పియున్నారు. ఇపుడు 'న ప్రేత్య సంజ్ఞాఽస్తి' దేహాదిసంఘాతము నుండి విడివడిన వానికి సంజ్ఞ (జ్ఞానము) యుండదు అని చెప్పుచున్నారు. ఒకే ఆత్మ విజ్ఞానము కలవాడు, విజ్ఞానము లేనివాడు ఎట్లగును? ఒకే అగ్ని ఉష్ణము, శీతము కాదు గదా! కనుక, మీ మాటలు నాకు అర్థమగుట లేదు అని మైత్రేయి పలికెను. ఆ మాటలు విని యాజ్ఞవల్క్యుడు ప్రత్యుత్తరమిచ్చెను. ఓ మైత్రేయీ! నేను మోహపరముగ విరుద్ధములగు వచనములను చెప్పలేదు. పరమార్థభూతము, అనంతము, అపారము నగు పరమాత్మస్వరూపమును తెలిసికొనుటకు నా మాటలు సరిగానే యున్నవి.

నీవు పొరపాటుగా గ్రహించితివి. అవిద్యాదశయందు దేహేంద్రియ సంఘాత లక్షణ మగు ఉపాధి యుండగా ఉదకాధారమునందు చంద్రాది ప్రతిబింబన్యాయమున అంతఃకరణము నందు ఆత్మప్రతిబింబ (ఆభాస) రూపమున నున్న జీవుడు, విషయేంద్రియ సంపర్కము వలన 'రూపం పశ్యామి, శబ్దం శ్రుణోమి' అను విశేష విజ్ఞానము కలవాడగును. విద్యచేత అవిద్యానివృత్తిద్వారా దేహేంద్రియ సంఘాత రూప మగు అవిద్యాకార్యోపాధి ప్రవిలాపితమైనది. (కరగిపోయినది. నశించినది, లీనమైనది). కాగా, భేదదర్శనలక్షణమగు శబ్దస్పర్శరూపాది విశేషసంజ్ఞ నశించును. ఉదకాధారము నశించునపుడు చంద్రాది ప్రతిబింబము నశించినను ఆకాశమున పరమార్థచంద్రాదిత్యాది స్వరూపము నశింపక యుండునటుల, విషయవిశేష విజ్ఞానమునకు ఆశ్రయుడగు చిదాభాసుడు, తదాశ్రితమగు విషయవిశేషస్ఫురణము నశించినను, అసంసారి బ్రహ్మస్వరూపము విజ్ఞానఘనము ఆత్మకు మిగిలియే యున్నదిగాని నశించలేదు. అనగా ఆత్మకు అవిద్యాకృతమగు ఖిల్యభావము విద్యచేత నశించుటచే 'స ప్రేత్య సంజ్ఞాఽస్తి' విషయవిశేషవిజ్ఞానము లేదు అని చెప్పబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆత్మకు అవిద్యోపాధికృత భిల్యభావము కాక ఏ పారమార్థిక బ్రహ్మస్వరూపము కలదో, దానినిబట్టి 'విజ్ఞానఘన ఏవ' 'మహద్భూత మనంత మపారం' అని చెప్ప బడినది. అంతఃకరణవృత్తిజ్ఞానము నశించినది. ఆత్మస్వరూపజ్ఞానము నిత్యము బ్రహ్మరూపముగా ప్రకాశించుచున్నదే గాని, నశించుటలేదు అని భావము.

పరమార్థము వ్యవహారాతీతము :

'యత్ర హి ద్వైతమివ భవతి ....
విజ్ఞాతార మరే కేన విజానీయాదితి'

'ప్రేత్య సంజ్ఞా నాస్తి' అను వచనము వివరింపబడుచున్నది.

అవిద్యాదశయందు దేహేంద్రియ సంఘాతోపాధి వలన విశేషాత్మ (వ్యక్తి) రూపమగు భిల్యభావము ప్రాప్తమగును. పరమార్థముగా అద్వైతమైన బ్రహ్మ యందు కల్పితము (ఆభాసరూపము) అగు ద్వైతము వస్త్వంతరమువలె తోచును. ఆ దశయందు తాను పరమాత్మనుండి భిల్యభూతుడై పరమార్థచంద్రునినుండి ఉదక చంద్ర ప్రతిబింబము వలె ఇతరుడగుచు ద్రష్టయై తనకంటె భిన్నము, ద్రష్టవ్యమగు రూపాదికమును చక్షురింద్రియముచేత చూచుచున్నాడు. అట్లే ఘ్రాత యగుచు ఘ్రాణేంద్రియముచేత గంధమును ఆఘ్రాణించుచున్నాడు. అప్పుడే శ్రోతయై (భిన్నమగు) శబ్దమును వినుచున్నాడు. ఆ అవిద్యాదశయందే భిల్యభావముచేత ఇతరు డగుచు వాక్కుతో సంభాషించుచున్నాడు. ఇతరుడై భిన్నమగు విషయను ఆలోచించు చున్నాడు. అట్లే ఆ అవిద్యాదశలోనే పరమాత్మకంటె అన్యునివలె అగుచు బుద్ధి చేత భిన్నమగు విషయములను తెలిసికొనుచున్నాడు, నిశ్చయించుచున్నాడు.

ఏ పరమార్థ (విద్యా) దశయందు వీనికి సర్వము ఆత్మస్వరూపముగా గోచరించెనో, అవిద్యాకల్పితమగు ద్వైతము కర్తృ కర్మ క్రియాకారక ఫల ప్రత్యయము నివృత్తమాయెనో, ఆ విద్యాదశయందు దేనితో దేనిని ఆఘ్రాణించును, దేనితో దేనిని చూచును, దేనితో దేనిని వినును, దేనితో ఏది మాట్లాడును, దేనితో దేనిని ఆలోచించును, దేనితో దేనిని తెలిసికొనును, నిశ్చయించును ? అనగా కేవల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆత్మానుభవమునందు అవిద్యాకల్పితమగు కర్తృ కర్మ క్రియాఫలరూపమగు ద్వైతము భాసింపదు. కర్త, ఇంద్రియములు, విషయములు, వృత్తులు, (దర్శన, శ్రవణాదులు) ఉండవు. ఈ క్రియాకారక ఫలవ్యవహారము అవిద్యాదశయందే గాని, బ్రహ్మవేత్తకు వ్యవహారము, భేదదర్శనము లేవు. ఆత్మతత్త్వస్ఫురణమే గాని కర్తృత్వాద్యభిమానము, ద్రష్టృ దృశ్యాది విభాగము భాసింపవు.

ఈవిధముగా కైవల్యావస్థయందు సంజ్ఞాభావమును గ్రహింపవలయును. అవిద్యావస్థయందు గూడ ఏ ఆత్మతో సర్వమును తెలిసికొనునో, ఆ సాక్షిస్వరూపుడగు ఆత్మ, ఇంద్రియములచేత గ్రహింపబడువాడు కాడు. ఇంద్రియములు జ్ఞేయ విషయమున ప్రసరించును గాని, జ్ఞాత (సాక్షి) యందు ప్రసరింపనేరవు. సాక్షిస్వరూపుడగు ఆత్మ తనకు తాను విషయము కాడు. అగ్నికి దాహ్యములగు తృణాదులు విషయములు గాని, తాను కాదు గదా! అగ్నిచే అగ్ని ఎట్లు దహింపబడదో, అట్లే ఆత్మచే ఆత్మ జ్ఞేయము కాడు. కనుక, ఏ ఆత్మస్వరూపముచేత సర్వమును తెలిసికొనునో, ఆ విజ్ఞాతను ఓ మైత్రేయీ! ఏ ప్రమాణముతో తెలిసికొనును? అనగా ఆత్మ అప్రమేయుడు, స్వప్రకాశుడు, అద్వయబ్రహ్మస్వరూపుడై యున్నాడు.

'యత్రహి ద్వైతమివ భవతి' అను ఈ శ్రుతి ద్వైతమిథ్యాత్వమును అనువదించుచున్నది. 'వాచారంభణం వికారో నామధేయం' అను శ్రుతి, వికారమగు ద్వైతము నామమాత్రమే, సత్తాశూన్యము, పారమార్థికము కాదు అని చెప్పుటవలన 'ద్వైతమివ' అనుచోట 'ఇవ' శబ్దము సాదృశ్యార్థకము కాదు. 'శుక్తిః రజత మివ అభాత్' (శుక్తి రజతమువలె తోచెను) అనుచోట 'ఇవ' శబ్దము కల్పితత్వ (ఆభాసత్వ) ద్యోతకము. కనుక, ఇచట ద్వైతమును ఉపమానముగా చెప్పినందున సత్య మని భ్రమింపరాదు. ఒకవేళ 'ఇవ' శబ్దము చేత సాదృశ్యమునే గ్రహించినను స్వప్నద్వైతము వంటిది జాగ్రద్ద్వైతమని భావము. అపుడు స్వప్నద్వైతము అవిద్యాకల్పితము. కనుక, జాగ్రద్ద్వైతముకూడ అవిద్యాకల్పితము అని తేలుచున్నది. 'ఇతర ఇతరం పశ్యతి' అను వచనము అవిద్యాకల్పిత భిల్యభావము ఏర్పడిన తరువాత భేదదర్శనమును అనువదించుచున్నది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పశ్యతి, జిఘ్రతి, శృణోతి మొదలగు క్రియాపదములయందు దర్శనాది వ్యాపార రూపమగు క్రియయే కాక, క్రియాజన్యఫలము కూడ బోధింపబడుచున్నది. "ఫల వ్యాపారయోః ధాతుః" అని అభియుక్తవచనము. భినత్తి, ఛినత్తి మొదలగు క్రియాపద ప్రయోగములయందు (ఉద్యమ్య, నిపత్య, ద్వైధీభావం కరోతి) ఉద్యమన, నిపతన వ్యాపారము, ద్వైధీభావ (రెండుగా అగుట) ఫలము రెండును స్ఫురించుచున్నవి గదా! క్రియాజనకములు కర్తృకర్మాదికారకములు. ఈవిధముగా కర్తృ కరణ కర్మాది కారక క్రియాఫలవ్యవహారము అవిద్యాదశలోనిది. 'యత్ర వా అస్య సర్వ మాత్మైవ అభూత్'—అని సర్వము ఆత్మస్వరూపముగా అనుభూతి కలుగుచోట, 'కేన కం జిఘ్రేత్' మొదలగు వాక్యములచే క్రియాకారక ఫలప్రత్యయ వ్యవహారము నిరాకరింప బడుచున్నది. ఇచట 'కిం' శబ్దము ఆక్షేపార్థకము. నిష్క్రియాత్మదర్శనము వలననే కైవల్యము (మోక్షము). 'విజ్ఞాతార మరే కేన విజానీయాత్' అను వాక్యమునందు 'విజ్ఞాతారమ్' అను శబ్దముచేత, పూర్వము (అవిద్యాదశలో) విజ్ఞాతగా ఉన్నవాడు ఇపుడు (విద్యాదశలో) విజ్ఞానస్వరూపుడు (స్వరూపజ్ఞానము), కైవల్యావస్థయందు బ్రహ్మమై యున్నాడు అని అర్థము. సుషుప్త్యవస్థయందు అతడు సాక్షి అని గ్రహింవ వలెను. కాని అవిద్యాదశయందు అంతఃకరణవృత్తి జ్ఞానమునకు ఆశ్రయుడు అని గ్రహింపరాదు.

చతుర్థ బ్రాహ్మణము సమాప్తము.

అథ పంచమం బ్రాహ్మణమ్

మధు బ్రాహ్మణమ్

బ్రా. ఇయం పృథివీ సర్వేషాం భూతానాం మధ్వస్యై పృథివ్యై సర్వాణి భూతాని మధు యశ్చాయ మస్యాం పృథివ్యాం తేజోమయోఽమృతమయః పురుషో యశ్చాయ మధ్యాత్మగ్ం శారీర స్తేజోమయోఽమృతమయః పురుషోఽయ మేవ స యోఽయమాత్మేద మమృత మిదం బ్రహ్మేదగ్ం సర్వమ్. ౧

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇమా ఆప స్సర్వేషాం భూతానాం మధ్వాసా మపాగ్ం సర్వాణి భూతాని మధు యశ్చాయ మాస్వప్సు తేజో మయోఽ మృతమయః పురుషో యశ్చాయ మధ్యాత్మగ్ం రైతస స్తేజోమయోఽమృతమయః పురుషో ఽ యమేవ స యోఽయ మాత్మేద మమృత మిదం బ్రహ్మేదగ్ం సర్వమ్. ౨

అయమగ్ని స్సర్వేషాం భూతానాం మధ్వస్యాగ్నేః సర్వాణి భూతాని మధు యశ్చాయమస్మి న్నగ్నౌ తేజో మయోఽమృతమయః పురుషో యశ్చాయ మధ్యాత్మం వాఙ్మయ స్తేజోమయోఽమృతమయః పురుషోఽయ మేవ స యోఽయమాత్మేద మమృత మిదం బ్రహ్మేదగ్ం సర్వమ్. ౩

అయం వాయు స్సర్వేషాం భూతానాం మధ్వస్య వాయోః సర్వాణి భూతాని మధు యశ్చాయ మస్మిన్వాయౌ తేజో మయోఽమృతమయః పురుషో యశ్చాయ మధ్యాత్మం ప్రాణ స్తేజోమయోఽమృతమయః పురుషోఽయ మేవ స యోఽయమాత్మేద మమృత మిదం బ్రహ్మేదగ్ం సర్వమ్. ౪

అయమాదిత్య స్సర్వేషాం భూతానాం మధ్వస్యాదిత్యస్య సర్వాణి భూతాని మధు యశ్చాయ మస్మిన్నాదిత్యే తేజో మయోఽమృతమయః పురుషో యశ్చాయ మధ్యాత్మం చాక్షుష స్తేజోమయోఽమృతమయః పురుషోఽయ మేవ స యోఽయమాత్మేద మమృతమిదం బ్రహ్మేదగ్ం సర్వమ్. ౫

ఇమా దిశ స్సర్వేషాం భూతానాం మధ్వాసాం దిశాగ్ం సర్వాణి భూతాని మధు యశ్చాయ మాసు దిక్షు తేజో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మయోఽమృతమయః పురుషో యశ్చాయ మధ్యాత్మగ్ం
శ్రౌత్రః ప్రాతిశ్రుత్క స్తేజోమయోఽమృతమయః పురుషోఽయ
మేవ స యోఽయమాత్మేద మమృతమిదం బ్రహ్మేదగ్ం
సర్వమ్. ౬

అయం చన్ద్రః సర్వేషాం భూతానాం మధ్వస్య చన్ద్రస్య
సర్వాణి భూతాని మధు యశ్చాయ మస్మిగ్ంశ్చన్ద్రే తేజో
మయోఽమృతమయః పురుషో యశ్చాయ మధ్యాత్మం
మానస స్తేజోమయోఽమృతమయః పురుషోఽయ మేవ స
యోఽయమాత్మేద మమృత మిదం బ్రహ్మేదగ్ం సర్వమ్. ౭

ఇయం విద్యుత్సర్వేషాం భూతానాం మధ్వస్యై విద్యుతే
సర్వాణి భూతాని మధు యశ్చాయ మస్యాం విద్యుతి
తేజోమయోఽమృతమయః పురుషో యశ్చాయ మధ్యాత్మం
తైజస స్తేజోమయోఽమృతమయః పురుషోఽయ మేవ స
యోఽయ మాత్మేద మమృత మిదం బ్రహ్మేదగ్ం సర్వమ్. ౮

అయగ్ం స్తనయిత్నుః సర్వేషాం భూతానాం మధ్వస్య
స్తనయిత్నోః సర్వాణి భూతాని మధు యశ్చాయమస్మిగ్ం
స్తనయిత్నౌ తేజోమయోఽమృతమయః పురుషో యశ్చాయ
మధ్యాత్మగ్ం శాబ్ద స్సౌవర స్తేజోమయోఽమృతమయః
పురుషోఽయ మేవ స యోఽయమాత్మేద మమృత మిదం
బ్రహ్మేదగ్ం సర్వమ్. ౯

అయ మాకాశ స్సర్వేషాం భూతానాం మధ్వస్యా
కాశస్య సర్వాణి భూతాని మధు యశ్చాయ మస్మిన్నాకాశే
తేజోమయోఽమృతమయః పురుషో యశ్చాయ మధ్యాత్మగ్ం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హృద్యాకాశ స్తేజోమయోఽమృతమయః పురుషోఽయ మేవ
స యోఽయమాత్మేద మమృత మిదం బ్రహ్మేదగ్ం సర్వమ్. ౧౦

శ. భా. యత్కేవలం కర్మనిరపేక్ష మమృతత్వే సాధనం, తద్వక్తవ్య మితి మైత్రేయీబ్రాహ్మణ మారబ్ధమ్. తచ్చాత్మజ్ఞానం సర్వసంన్యాసాంగవిశిష్టమ్. ఆత్మని చ విజ్ఞాతే సర్వ మిదం విజ్ఞాతం భవతి. ఆత్మా చ ప్రియః సర్వస్మాత్ తస్మాదాత్మా ద్రష్టవ్యః. స చ శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్య ఇతి చ దర్శన ప్రకారా ఉక్తాః. తత్ర చ శ్రోతవ్యః - ఆచార్యాగమాభ్యామ్. మన్తవ్యః తర్కతః తత్రచ తర్క ఉక్తః- 'ఆత్మైవేదం సర్వ'మితి ప్రతిజ్ఞాతస్య హేతువచనం ఆత్మైకసామాన్యత్వ మాత్మైకోద్భవత్వ మాత్మైకప్రళయత్వం చ. తత్రాయం హేతు రసిద్ధ ఇత్యాశఙ్క్యతే ఆత్మైకసామాన్యోద్భవ ప్రళయాఖ్యః - తదాశఙ్కానివృత్త్యర్థ మేతద్బ్రాహ్మణ మారభ్యతే.

యస్మా త్పరస్పరోపకార్యోపకారభూతం జగత్సర్వం పృథివ్యాది-యచ్చ లోకే పరస్పరోపకార్యోపకారకభూతం - తదేకకారణపూర్వక మేవ సామాన్యాత్మక మేకప్రళయం చ దృష్టమ్. తస్మా దిదమపి పృథివ్యాదిలక్షణం జగత్పరస్పర కార్యకారణత్వాత్ తథాభూతం భవితు మర్హతి. ఏష హ్యర్థోఽస్మిన్ బ్రాహ్మణే ప్రకాశ్యతే. అథవా- ఆత్మైవేదం సర్వ మితి ప్రతిజ్ఞాతస్యాత్మోత్పత్తి స్థితిలయత్వం హేతు ముక్త్వా పునరాగమప్రధానేన మధుబ్రాహ్మణేన ప్రతిజ్ఞాతస్యార్థస్య నిగమనం క్రియతే. తథాహి నైయాయికై రుక్తం 'హేత్వపదేశా త్ప్రతిజ్ఞాయాః పునర్వచనం నిగమన'మితి. అన్యై ర్వ్యాఖ్యాతం-ఆదున్దుభిదృష్టాన్తా చ్ఛ్రోతవ్యార్థం ఆగమవచనమ్. ప్రాఙ్మధుబ్రాహ్మణా న్మన్తవ్యార్థ ముపపత్తిప్రదర్శనేన. మధుబ్రాహ్మణేన తు నిదిధ్యాసనవిధి రుచ్యత ఇతి. సర్వథాఽపి తు యథాఽఽగమే నావధారితం-తర్కత స్తథైవ మన్తవ్యమ్. యథా తర్కతో మతస్య తర్కాగమాభ్యాం నిశ్చితస్య తథైవ నిదిధ్యాసనం క్రియత ఇతి పృథఙ్నిదిధ్యాసనవిధి రనర్థక ఏవ. తస్మాత్పృథక్ప్రకరణ విభాగోఽనర్థక ఇత్యస్మదభిప్రాయః శ్రవణ మనన నిదిధ్యాసనానామితి. సర్వథాఽపి త్వధ్యాయద్వయస్యార్థోఽస్మిన్ బ్రాహ్మణ ఉపసంహ్రియతే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇయం పృథివీ-ప్రసిద్ధా సర్వేషాం భూతానాం మధు - సర్వేషాం బ్రహ్మాది స్తమ్బపర్యన్తానాం భూతానాం-ప్రాణినాం మధు-కార్యం. మధ్వివ మధు. యథైకో మధ్వపూపోఽనేకై ర్మధుకరై ర్నిర్వర్తితః - ఏవమియం పృథివీ సర్వభూతనిర్వర్తితా. తథా-సర్వాణి భూతాని పృథివ్యై-పృథివ్యా అస్యాః మధు-కార్యమ్. కించ-యశ్చాయం పురుషోఽస్యాం పృథివ్యాం తేజోమయః- చిన్మాత్రప్రకాశమయోఽమృతమయః - అమరణధర్మా పురుషః, యశ్చాయ మధ్యాత్మం శారీరః - శరీరే భవః-పూర్వవత్తేజోమయోఽమృతమయః పురుషః. సచ లిఙ్గాభిమానీ. స చ సర్వేషాం భూతానా ముపకారకారణత్వేన మధు . సర్వాణి చ భూతాన్యస్య మధు. చ శబ్దసామర్థ్యాత్. ఏవమేతచ్చతుష్టయం తావదేకం సర్వభూతకార్యం-సర్వాణి చ భూతాన్యస్య కార్యమ్. అతోఽస్యైకకారణపూర్వకతా. యస్మా దేకస్మాత్కారణా దేతజ్జాతం- తదేవైకం పరమార్థతో బ్రహ్మ - ఇతరత్కార్యం వాచారమ్భణం వికారో నామధేయమాత్రమిత్యేష మధుపర్యాయాణాం సర్వేషా మర్థస్సఙ్క్షేపతః. అయమేవ సః-యోఽయం ప్రతిజ్ఞాతః 'ఇదం సర్వం యదయమాత్మే'తి. ఇద మమృతం - యన్మైత్రేయ్యై అమృతత్వసాధనముక్త మాత్మవిజ్ఞానం - ఇదం తదమృతమ్. ఇదం బ్రహ్మ - యత్ బ్రహ్మ తే బ్రవాణి, జ్ఞాపయిష్యా మీత్యధ్యాయాదౌ ప్రకృతం, యద్విషయాచ విద్యా బ్రహ్మవిద్యేత్యుచ్యతే, ఇదం సర్వం - యస్మా ద్బ్రహ్మణో విజ్ఞానాత్సర్వం భవతి. ౧

తథా ఆపః. అధ్యాత్మం రేతస్త్వపాం విశేషతోఽవస్థానమ్. ౨

తథాఽగ్నిః వాచ్యగ్నేర్విశేషతోఽవస్థానమ్. ౩

తథా వాయుః. అధ్యాత్మం ప్రాణః. భూతానాం శరీరారమ్భకత్వేనోపకారా న్మధుత్వమ్. తదన్తర్గతానాం తేజోమయామృతమయాదీనాం కరణత్వేనోపకారా న్మధుత్వం తథా చోక్తం 'తస్యై వాచః పృథివీ శరీరం జ్యోతీరూపమయ మగ్ని'రితి. ౪

తథాఽఽదిత్యో మధు. చక్షురధ్యాత్మమ్. ౫

తథా దిశో మధు. దిశాం యద్యపి శ్రోత్ర మధ్యాత్మం - శబ్ద ప్రతిశ్రవణవేళాయాం తు విశేషత స్సన్నిహితో భవతీత్యధ్యాత్మం ప్రాతిశ్రుత్కః - ప్రతిశ్రుత్కాయాం - ప్రతిశ్రవణవేళాయాం భవః ప్రాతిశ్రుత్కః. ౬

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తథా చన్ద్రః. అధ్యాత్మం మానసః. ౭

తథా విద్యుత్. త్వక్తేజసి భవ స్తైజసోఽధ్యాత్మమ్. ౮

తథా స్తనయిత్నుః. శబ్దే భవః శాబ్దోఽధ్యాత్మం యద్యపి - తథాఽపి స్వరే విశేషతో భవతీతి సౌవరోఽధ్యాత్మమ్. ౯

తథాఽఽకాశః. అధ్యాత్మం హృదయాకాశః - హృదయమ్. ౧౦

పంచమ బ్రాహ్మణము

మధు బ్రాహ్మణము

'ఇయం, పృథివీ, సర్వేషాం భూతానాం ....
బ్రహ్మేదగ్ం సర్వమ్'

భా. ప్ర. మైత్రేయీ బ్రాహ్మణమునందు అమృతత్వసాధనము "అమృతత్వస్య తు నాశాఽఽస్తి విత్తేన" అను వాక్యముచే కర్మనిరపేక్షము, కేవలాత్మజ్ఞానము (ఆత్మా వాఽరే ద్రష్టవ్యః) (సన్యాసాంగవిశిష్టము) ఉపదేశింపబడినది. ఆత్మ తెలియబడినచో, సర్వమును తెలియబడినదగును. ఆత్మ అన్నిటికంటె, ప్రేమాస్పదమైనది. కనుక, 'ఆత్మా ద్రష్టవ్యః' అని చెప్పబడెను. ఆ ఆత్మదర్శనమునకు 'శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్యః' అని శ్రవణ, మనన, నిదిధ్యాసనములు ఉపాయములుగా చెప్పబడినవి. ఆచార్యాగమానుసారముగ శ్రవణము చేయవలయును.

'మంతవ్య' :- యుక్తులతోను, దృష్టాంతములతోను (తర్కముతో) మననము చేయవలయును అనియు చెప్పబడినది. 'ఆత్మైవేదం సర్వం' అను ప్రతిజ్ఞకు హేతువుగా ఆత్మ ఒక్కటియే సర్వవిశేషములకు సామాన్యరూప మనియు, ఆత్మ నుండియే సర్వము ఉత్పన్నమైనదనియు, ఆత్మయందే సర్వము ప్రలయము నొందు ననియు చెప్పబడినది. ఆ హేతువు అసిద్ధము (జగత్తువందు లేదు) అను ఆశంక రాగా, తన్నివృత్తికొఱకై యీ బ్రాహ్మణము ఆరంభింపబడుచున్నది. ఏలయనగా, పృథివ్యాదిరూపముగు ఈ జగత్తు అంతయు పరస్పరము ఉపకార్య ఉపకారక భావముతో నున్నది. లోకమున పరస్పర ఉపకార్య ఉపకారక భావములో నున్న వస్తుజాతము ఏక కారణమునుండి ఉద్భవించి, దానియందే యుండి (సామాన్యాత్మకమై) దానియందే ప్రలయము చెందుట దృష్టము (స్వప్నమునందు). అటులనే,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జాగ్రత్తునందుగూడ పృథివీ జలాది రూపమగు జగత్తు పరస్పర ఉపకార్య ఉపకారక మగుచు నొకే కారణమునుండి ఉద్భవింపదగును. ఈ అర్థము ఈ బ్రాహ్మణమున ప్రకాశింప జేయబడుచున్నది.

అథవా, 'ఆత్మైవేదం సర్వమ్' అను ప్రతిజ్ఞకు ఆత్మోత్పత్తి స్థితి లయత్వమును హేతువుగా చెప్పి, ఆగమప్రధానమైన మధుబ్రాహ్మణముచే ప్రతిజ్ఞ చేయబడిన అర్థమునకు నిగమనము (ఉపసంహారము) చేయబడుచున్నది. నైయ్యాయి కులు "హేత్వపదేశాత్ ప్రతిజ్ఞాయాః పునర్వచనం నిగమనమ్" అని నిగమనమునకు లక్షణమును చెప్పిరి. "ప్రతిజ్ఞా, హేతు, ఉదాహరణ, ఉపనయ, నిగమనాని పంచావ యవాః న్యాయః" - వారు పంచావయవ వాక్యములను న్యాయ మందురు. [పర్వతో వహ్నిమానితి ప్రతిజ్ఞా, ధూమవత్త్వాత్ ఇతి హేతుః; యో యో ధూమవాన్ వహ్ని మాన్ యథా మహానసః (వంటయిల్లు) ఇతి ఉదాహరణమ్; తథాచాయం ఇతి ఉపనయః, తస్మాత్ తథా ఇతి నిగమనవాక్యమ్]

కొందఱు (భర్తృప్రపంచకారులు) ఇట్లు వ్యాఖ్యానించిరి. "ఆత్మా వాఽరే ద్రష్టవ్యః" అను వాక్యము మొదలుకొని దుందుభిదృష్టాంతము వఱకు 'శ్రోతవ్యః' అని చెప్పిన శ్రవణనిరూపణార్థమైన ఆగమవచనము. తరువాత దుందుభిదృష్టాంతము మొదలుకొని యీ మధుబ్రాహ్మణమునకు పూర్వమువఱకు 'మంతవ్యః' అని చెప్ప బడిన మననమును నిరూపించుటకై ఉపపత్తి ప్రదర్శనపరమగు గ్రంథము. మధు బ్రాహ్మణము 'నిదిధ్యాసితవ్యః' అను విధి ననుసరించి నిదిధ్యాసనము కొఱకై యేర్పడినది. ఈవిధముగా వారు శ్రవణ, మనన, నిదిధ్యాసనములను విభజించి విధి పరముగా వ్యాఖ్యానము చేసియున్నారు.

"శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్యః" అనుచోట 'తవ్య' ప్రత్యయము వినబడుచున్నను, విధ్యర్థమును స్వీకరింపక "ఆత్మా వాఽరే ద్రష్టవ్యః" అని చెప్ప బడిన ఆత్మసాక్షాత్కారమునకు అన్వయ వ్యతిరేకముల చేతనే వేదాంత వాక్య శ్రవణము ప్రాప్తమగుచున్నందున, శ్రవణవిధి అపేక్షితము కాదు. మననము గూడ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతిబంధనివృత్తికై అర్థాత్తు ప్రాప్తమగుచున్నది, విధిని అపేక్షించదు. ఈవిధముగా శ్రవణ మననములచేత నిశ్చితమైన అర్థమును అపరోక్షానుభవమును కలిగించుట కొఱకు విపరీత భావనానివృత్తికై నిదిధ్యాసనము ప్రాప్తమైనది. అందువలన 'అప్రాప్తేః విధిః' అను న్యాయము నిదిధ్యాసనమునందు గూడ ప్రవర్తింపదు. కనుక "శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్యః" అనునవి విధ్యాభాసములని కొందఱు (వాచస్పతిమిశ్రాదులు) తలంచుచున్నారు. వివరణప్రస్థానమున 'శ్రోతవ్యః' అనుచోట శ్రవణనియమవిధి ఉన్నది. ఎట్లైనను, పూర్వము అధ్యాయద్వయమునందు చెప్పబడిన అర్థమే ఈ మధు బ్రాహ్మణమున ఉపసంహారము చేయబడుచున్నది.

పృథివ్యాదులయందు మధుదృష్టి :

'ఇయం పృథివీ సర్వేషాం భూతానాం మధు అమృతమయః పురుషః' ప్రసిద్ధమగు ఈ భూమి బ్రహ్మాది స్తంబపర్యంతప్రాణులకు మధువు వలె నున్నది. మధు కోశము (తేనెతుట్టె) అనేక మధుకరములచే నానాపుష్పముల నుండి మకరందమును తీసికొనిరాబడి నిర్మింపబడును. ఇట్లే, భూమిమీద నివసించు ప్రాణులచే వారి వారి కర్మలకు భోగ్యముగా ఈ పృథివి నిర్మింపబడినది. ఇట్లే, యీ భూమికి గూడ సర్వప్రాణులు ఉపభోగ్యములై మధువు (తేనె) గా నున్నవి. దీనివలన పరస్పరము ఉపకార్య ఉపకారక భావము చెప్పబడినది. ఈ పృథివి యందు చిన్మాత్రప్రకాశ స్వరూపుడు, అమరుడు నగు ఏ పురుషుడు కలడో, అట్లే, అధ్యాత్మమున శరీరము నందు తేజోమయుడు, అమృతమయుడునగు పురుషుడు ఎవడు కలడో, అతడు కూడ, సర్వభూతములకు ఉపకారము కలిగించుచున్నందున, మధువై యున్నాడు. అట్లే, యీ పురుషునకు ఆ భూతములు కూడ మధువై యున్నవి అని శ్రుతి చెప్పుచున్నది.

ఈ విధముగా అన్యోన్యము ఒకదాని కొకటి ఉపకారము చేసికొనుచు, నొకచోట చేరియున్న యీ నాలుగును, ఏదియో నొక కారణము నుండి సృజింపబడి ఒకచోట చేరియుండవలయును. 'స యోఽయ మాత్మా' - ఆ కారణమే ఆత్మవస్తువై యున్నది. "ఇదమమృతం ఇదం బ్రహ్మ ఇదగ్ం సర్వమ్" - ఇదియే పరమార్థ భూతమగు బ్రహ్మ. ఇదియే సమస్తమైన చరాచరజగత్తు అయి యున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇచట జగత్కారణ మయిన బ్రహ్మవస్తువు అమృతము, సత్యము అనియు, కార్యమైన జగత్తు 'వాచారభణం వికారో నామధేయమ్' అను శ్రుతి ననుసరించి నామమాత్రమే గాని, సత్యము కాదు గనుక, అనృత మనియు, ఆ బ్రహ్మయే "ఇదం సర్వం యదయమాత్మా" ఆత్మవస్తువనియు, 'ఇదమమృతమ్' అను వచనము చేత అమృతత్వసాధనము ఆత్మజ్ఞాన మనియు యాజ్ఞవల్క్యుడు మైత్రేయికి ఉపదేశించెను. గార్గ్య అజాతశత్రు సంవాదమున "బ్రహ్మ తే బ్రవాణి" "జ్ఞాపయిష్యామి" అని ప్రకృతమగు, బ్రహ్మ యీ ఆత్మయే అయియున్నది. ఆత్మవిద్యయే బ్రహ్మవిద్య అని భావము. 'ఇదగ్ం సర్వమ్' అను వచనము చేత విద్యాఫలము సర్వాత్మభావమని చెప్పబడినది. ౧

'ఇమా ఆప స్సర్వేషాం భూతానాం ....

బ్రహ్మేదగ్ం సర్వమ్.

పృథివి సర్వభూతములకు మధువు. ఆ పృథివికి సర్వభూతములు మధువు అను రీతిగానే, జలము (4-5-2), అగ్ని, (4-5-3), వాయువు (4-5-4) ఆదిత్యుడు (4-5-5), దిక్కులు (4-5-6), చంద్రుడు (4-5-7), విద్యుత్తు (4-5-8), స్తనయిత్నువు (పర్జన్యుడు 4-5-9), ఆకాశము (4-5-10) మధువుగా గ్రహింపనగును. ౨-౧౦

అధ్యాత్మమున రేతస్సునందు జలము విశేషముగా నుండును. "ఆపః రేతో భూత్వా శిశ్నం ప్రావిశన్" అని శ్రుతి. అట్లే, వాక్కునందు అగ్ని విశేషరూపముగా నుండును. వాయువు అధ్యాత్మమున ప్రాణరూపముగా నుండి, శరీరమునకు ఉపకారక మగును. ఈ ప్రాణము అన్నింటికి (కరణములకు) ఉపకారకము.

అట్లే, ఆదిత్యుడు చక్షుస్సునందు ఉండును. "ఆదిత్యః చక్షుర్భూత్వా అక్షిణీ ప్రావిశత్" అను శ్రుతి ఆదిత్యుని చక్షురింద్రియానుగ్రాహక దేవతగా పేర్కొనుచున్నది. దిక్కులకు అధ్యాత్మమున శ్రోత్రము స్థానము. ప్రతిధ్వని విను సమయమున 'ప్రాతిశ్రుత్కము' అని ఆ శ్రోత్రము పేర్కొనబడినది. అట్లే,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చంద్రుడు మనస్సునందు, విద్యుత్తు త్వక్కునందు, స్తనయిత్నుపు శబ్దము (సుస్వరము) నందు, ఆకాశము హృదయాకాశమునందు విశేషరూపముతో నుండును. ౧౦

బ్రా. అయం ధర్మ స్సర్వేషాం భూతానాం మధ్వస్య ధర్మస్య సర్వాణి భూతాని మధు యశ్చాయ మస్మిన్ ధర్మే తేజోమయోఽమృతమయః పురుషో యశ్చాయ మధ్యాత్మం ధార్మ స్తేజోమయోఽమృతమయః పురుషోఽయమేవ సయోఽయ మాత్మేద మమృత మిదం బ్రహ్మేదగ్ం సర్వమ్. ౧౧

ఇదగ్ం సత్యగ్ం సర్వేషాం భూతానాం మధ్వస్య సత్యస్య సర్వాణి భూతాని మధు యశ్చాయ మస్మిన్సత్యే తేజోఽమయో మృతమయః పురుషో యశ్చాయ మధ్యాత్మగ్ం సాత్య స్తేజోమయోఽమృతమయః పురుషోఽయమేవ స యోఽయమాత్మేద మమృతమిదం బ్రహ్మేదగ్ం సర్వమ్. ౧౨

శం. భా. ఆకాశాన్తాః పృథివ్యాదయో భూతగణా దేవతాగణాశ్చ కార్యకరణసంఘాతాత్మాన ఉపకుర్వన్తో మధు భవన్తి ప్రతిశరీరిణ మిత్యుక్తం యేన తే ప్రయుక్తాః శరీరిభిః సమ్బధ్యమానా మధుత్వేనోపకుర్వన్తి - తద్వక్తవ్యమితీద మారభ్యతే - అయం ధర్మః అయమిత్యప్రత్యక్షోఽపి ధర్మః కార్యేణ తత్ప్రయుక్తేన ప్రత్యక్షేణ వ్యపదిశ్యతే అయం ధర్మ ఇతి ప్రత్యక్షవత్. ధర్మశ్చ-వ్యాఖ్యాతః శ్రుతిస్మృతిలక్షణః క్షత్రాదీనామపి నియన్తా జగతో వైచిత్ర్యకృత్-పృథివ్యాదీనాం పరిణామహేతుత్వాత్. ప్రాణిభి రనుష్ఠీయమానరూపశ్చ - తేన చాయం ధర్మఇతి ప్రత్యక్షేణ వ్యపదేశః. సత్యధర్మయో శ్చాభేదేన నిర్దేశః కృతః శాస్త్రాచారలక్షణయోః. ఇహతు భేదేన వ్యపదేశః ఏకత్వే సత్యపి దృష్టాదృష్టభేదరూపేణ కార్యారమ్భకత్వాత్. యస్త్వదృష్టోఽపూర్వాఖ్యో ధర్మః - సామాన్య విశేషాత్మనాఽదృష్టేన రూపేణ కార్య మారభతే. సామాన్యరూపేణ పృథివ్యాదీనాం ప్రయోక్తా భవతి - విశేషరూపేణ చాధ్యాత్మం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కార్యకరణసఙ్ఘాతస్య. తత్ర పృథివ్యాదీనాం ప్రయోక్తరి యశ్చాయ మస్మిన్ ధర్మే తేజోమయః. తథాఽధ్యాత్మం కార్యకరణసఙ్ఘాతకర్తరి ధర్మే భవో ధార్మః. ౧౧

తథా దృష్టేనానుష్ఠీయమానేనాచారరూపేణ సత్యాఖ్యో భవతి స ఏవ ధర్మః. సోఽపి ద్విప్రకార ఏవ - సామాన్యవిశేషాత్మరూపేణ. సామాన్యరూపః పృథివ్యాది సమవేతః. విశేషరూపః కార్యకరణసఙ్ఘాతసమవేతః. తత్ర పృథివ్యాదిసమవేతే వర్తమానః క్రియారూపే సత్యే. తథాఽధ్యాత్మం కార్యకరణసఙ్ఘాతసమవేతే సత్యే భవః సాత్యః. 'సత్యేన వాయురావా'తీ తి శ్రుత్యన్తరాత్. ౧౨

అయం ధర్మ స్సర్వేషాం భూతానాం ....
అమృతమిదం బ్రహ్మేదగ్ం సర్వమ్.'

భా. ప్ర. పృథివి మొదలుకొని ఆకాశపర్యంతము భూతగణములు, దేవతాగణములు శరీరేంద్రియ సంభూతరూపములై ఉపకరించుచు, ప్రతి శరీరికి(జీవునకు) మధు వగుచున్నవి అని చెప్పబడినది. దేనిచే ప్రేరేపింపబడి యీ పృథివ్యాదులు శరీరులకు మధువుగా నుపయోగపడుచున్నవో, దానిని చెప్పుటకై యీ గ్రంథము ఆరంభింప బడుచున్నది. ఈ ధర్మము సర్వభూతములకు (ప్రాణులకు) మధువై యున్నది. ఈ ధర్మమునకు సర్వభూతములు మధువై యున్నవి. ఇచట ధర్మశబ్దము చేత శ్రుతి స్మృతులచేత ప్రతిపాదింపబడినట్టియు, 'క్షత్రస్య క్షత్రం' అన్నట్లుగా, క్షత్రియులకు గూడ నియామకమైన జగద్వైచిత్ర్యమునకు కారణమైన ధర్మము గ్రహింపబడు చున్నది. ఇదియే పృథివ్యాది పరిణామమునకు హేతువై యున్నది. ధర్మము ఇంద్రియప్రత్యక్షము కాకపోయినను, కార్యరూపముతో ప్రత్యక్ష మగుచున్నది గనుక, 'అయం' అని నిర్దేశింపబడినది. ఆ ధర్మమే ప్రాణులచేత అనుష్ఠింపబడి నపుడు 'సత్యమ్' అని వ్యవహరింపబడును. 'యో వై స ధర్మః సత్యం వై తత్' అని సత్య, ధర్మములను అభేదముగా వ్యవహరించుట గూడ గలదు. కాని యిచట సత్యధర్మములను వేఱు వేఱుగా పేర్కొనుటచేత శాస్త్రోక్తరూపముతో ధర్మము అనియు, అనుష్ఠింపబడిన ఆచరణరూపముతో సత్య మనియు వ్యవహారము. ఈ ధర్మము దృష్టరూపమైన కార్యములకు ఆరంభక మగును. అదృష్టరూపముగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లుండి అపూర్వ మను పేరుతో సామాన్య విశేషరూపములచే అదృష్టకార్యారంభకము అగును. సామాన్యరూపముగా శరీరులకు (అందఱకు) సాధారణముగా ఉపయోగపడు పృథివ్యాది సృష్టికి కారణమగును. అధ్యాత్మమున దేహేంద్రియ సంఘాతమునకు విశేషరూపముగా ఆ యా జీవులకు మాత్రమే ఉపయోగపడు సృష్టికి ప్రయోజక మగును. ఈ విధముగా పృథివ్యాదులకు ప్రయోజకమగు సాధారణధర్మమునందు తేజోమయపురుషుడు కలడు. అట్లే అధ్యాత్మమున దేహేంద్రియ సంఘాతమునకు ప్రయోజకమగు విశేషధర్మమునందు తేజోమయ పురుషుడు కలడు. ఆ పురుషుడు 'ధార్మః' అని పిలువబడును. ౧౧

'ఇదగ్ం సత్యగ్ం సర్వేషాం భూతానాం ....
బ్రహ్మేదగ్ం సర్వమ్'

ఆ ధర్మమే ఆచరింపబడుచు, చూడబడినపుడు సత్య మగును. అదియు సామాన్య విశేషరూపములచేత రెండు విధములు, పృథివ్యాదుల యందున్న సత్యము సామాన్యరూపము. దేహేంద్రియ సంఘాతము నందున్న సత్యము విశేషరూపము. ఈ సత్యమునందున్న తేజోమయ పురుషుడు 'సాత్యః' అని పిలువబడును. 'సత్యేన వాయు రావాతి' అని శ్రుతి చెప్పుచున్నది. ౧౨

బ్రా. ఇదం మానుషగ్ం సర్వేషాం భూతానాం మధ్వస్య మానుషస్య సర్వాణి భూతాని మధు యశ్చాయ మస్మి న్మానుషే తేజోమయోఽమృతమయః పురుషో యశ్చాయ మధ్యాత్మం మానుష స్తేజోమయోఽమృతమయః పురుషోఽయమేవ స యోఽయ మాత్మేద మమృతమిదం బ్రహ్మేదగ్ం సర్వమ్. ౧౩

అయమాత్మా సర్వేషాం భూతానాం మధ్వస్యాత్మనః సర్వాణి భూతాని మధు యశ్చాయ మస్మిన్నాత్మని తేజోమయోఽమృతమయః పురుషో యశ్చాయమాత్మా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తేజోమయోఽమృతమయః పురుషోఽయమేవ సయోఽయ
మాత్మేదమమృత మిదం బ్రహ్మేదగ్ం సర్వమ్. ౧౪

స వా అయమాత్మా సర్వేషాం భూతానా మధిపతి
స్సర్వేషాం భూతానాగ్ం రాజా తద్యథా రథనాభౌ చ
రథనేమౌ చారాః సర్వే సమర్పితా ఏవమేవాస్మి న్నాత్మని
సర్వే ప్రాణా స్సర్వే లోకా స్సర్వే దేవా స్సర్వాణి
భూతాని సర్వ ఏత ఆత్మాన స్సమర్పితాః. ౧౫

ఇదం వై తన్మధు దధ్యఙ్ఙాథర్వణో౽శ్విభ్యా మువాచ
తదేతదృషిః పశ్యన్నవోచత్ తద్వాం నరాసనయేదగ్ం
స ఉగ్ర మావిష్కృణోమి తన్యతు ర్న వృష్టిం, దధ్యఙ్
హ యన్మధ్వాఽథర్వణో వామశ్వస్య శీర్ష్ణా ప్రయదీ
మువాచేతి. ౧౬

శం. భా ధర్మసత్యాభ్యాం ప్రయుక్తోఽయం కార్యకరణసఙ్ఘాతవిశేషః. స యేన జాతివిశేషణసంయుక్తో భవతి - స జాతివిశేషో మానుషాదిః. తత్ర మానుష్యాదిజాతివిశిష్టా ఏవ సర్వే ప్రాణినికాయాః పరస్పరోపకార్యోపకారకభావేన వర్తమానా దృశ్యన్తే - అతో మానుషాదిజాతిరపి సర్వేషాం భూతానాం మధు. తత్ర మానుషాదిజాతిరపి బాహ్యా ఆధ్యాత్మికాచే త్యుభయధా నిర్దేశభాగ్భవతి. ౧౩

యస్తు కార్యకరణసఙ్ఘాతో మానుషాదిజాతివిశిష్టః - సోఽయమాత్మా సర్వేషాం భూతానాం మధు. నన్వయం శరీరశబ్దేన నిర్దిష్టః పృథివీపర్యాయ ఏవ. న - పార్థివాంశస్యైవ తత్ర గ్రహణాత్. ఇహతు సర్వాత్మా ప్రత్యస్తమితాధ్యాత్మాధిభూతాధిదైవాది సర్వవిశేషః సర్వభూతదేవతాగుణవిశిష్టః కార్యకరణసఙ్ఘాతః సోఽయమాత్మేత్యుచ్యతే, తస్మిన్నస్మిన్నాత్మని తేజోమయోఽమృతమయః పురుషోఽమూర్తరసః సర్వాత్మకో నిర్దిశ్యతే. ఏకదేశేన తు పృథివ్యాదిషు నిర్దిష్టః - అత్రాధ్యాత్మవిశేషాభావాత్ స న నిర్దిశ్యతే. యస్తు పరిశిష్టో విజ్ఞానమయో, యదర్థోఽయం దేహలిఙ్గసఙ్ఘాతః, ఆత్మా స యశ్చాయ మాత్మేత్యుచ్యతే. ౧౪

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యస్మిన్నాత్మని పరిశిష్టో విజ్ఞానమయోఽన్త్యే పర్యాయే ప్రవేశితః - సోఽయమాత్మా, తస్మిన్నవిద్యాకృత కార్యకరణసఙ్ఘాతోపాధివిశిష్టే బ్రహ్మవిద్యయా పరమార్థాత్మని ప్రవేశితే స ఏవ ముక్తోఽనన్తరోఽబాహ్యః కృత్స్నః ప్రజ్ఞానఘనభూతః సర్వేషాం భూతానామయమాత్మా సర్వైరుపాస్యః సర్వేషాం భూతానామధిపతిః - సర్వభూతానాం స్వతన్త్రః. న కుమారామాత్యవత్. కింతర్హి. సర్వేషాం భూతానాం రాజా. రాజత్వవిశేషణమధిపతిరితి. భవతి కశ్చిద్రాజోచితవృత్తిమాశ్రిత్య రాజా - న త్వధిపతిః - అతో విశినష్ట్యధిపతిరితి. ఏవం సర్వభూతాత్మా విద్వాన్ బ్రహ్మవిన్ముక్తో భవతి. యదుక్తం 'బ్రహ్మవిద్యయా సర్వం భవిష్యన్తో మనుష్యా మన్యన్తే కిము తద్బ్రహ్మావేద్యస్మాత్తత్సర్వ మభవదితీదం తద్వ్యాఖ్యాతమ్. ఏవమాత్మానమేవ సర్వాత్మత్వేనాచార్యాగమాభ్యాం శ్రుత్వా మత్వా తర్కతో విజ్ఞాయ సాక్షాదేవం - యథా మధుబ్రాహ్మణే దర్శితం-తస్మాద్బ్రహ్మవిజ్ఞానాదేవంలక్షణాత్-పూర్వమపి బ్రహ్మైవ సదవిద్యయా అబ్రహ్మాసీత్సర్వమేవ చ సదసర్వమాసీత్తాం త్వవిద్యామస్మాద్విజ్ఞానాత్ తిరస్కృత్య బ్రహ్మవిద్బ్రహ్మైవ సన్ బ్రహ్మాఽభవత్సర్వం సత్సర్వమభవత్.

పరిసమాప్తః శాస్త్రార్థః - యదర్థః ప్రస్తుతః, తస్మిన్నేతస్మిన్ సర్వాత్మభూతే బ్రహ్మవిది సర్వాత్మని సర్వం జగత్సమర్పితమిత్యేతస్మిన్నర్థే దృష్టాన్త ఉపాదీయతే. తద్యథా రథనాభౌ చ రథనేమౌ చారాః సర్వే సమర్పితా ఇతి ప్రసిద్ధోఽర్థః. ఏవమేతస్మిన్నాత్మని - పరమాత్మభూతే బ్రహ్మవిది సర్వాణి భూతాని - బ్రహ్మాదిస్తమ్బపర్యన్తాని సర్వే దేవాః - అగ్న్యాదయః సర్వే లోకాః - భూరాదయః సర్వే ప్రాణాః-వాగాదయః సర్వ ఏత ఆత్మానః-జలచన్ద్రవత్ప్రతిశరీరానుప్రవేశితా అవిద్యాకల్పితాః. సర్వం జగదస్మిన్ సమర్పితమ్. యదుక్తం బ్రహ్మవిద్వామదేవః ప్రతిపేదే 'అహం మనురభవం సూర్యశ్చేతి'-స ఏష సర్వాత్మభావో వ్యాఖ్యాతః స ఏష విద్వాన్ బ్రహ్మవిత్సర్వోపాధిః సర్వాత్మా సర్వం భవతి, నిరుపాధిర్నిరుపాఖ్యోఽనన్తరోఽబాహ్యః కృత్స్నః ప్రజ్ఞానఘనోఽజోఽజరోఽమృతోఽభయోఽచలో నేతి నేత్యస్థూలోఽనణురిత్యేవం విశేషణో భవతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తమేత మర్థ మజానన్త స్తార్కికాః, కేచిత్పణ్డితమ్మన్యా శ్చాగమవిదః, శాస్త్రార్థం విరుద్ధం మన్యమానా వికల్పయన్తో మోహ మగాధ ముపయాన్తి. తమేతమర్థ మేతౌ మన్త్రావనువదతః 'అనేజదేకం మనసో జవీయః' 'తదేజతి తన్నైజ'తీతి. తథా చ తైత్తిరీయకే 'యస్మాత్పరం నాపరమస్తి కించిత్' 'ఏతత్సామగాయన్నాస్తే అహమన్న మహ మన్న మహమన్న' మిత్యాది. తథాచ ఛాన్దోగ్యే 'జక్షన్క్రీడన్రమమాణః' 'స యది పితృలోకకామః' 'సర్వగన్ధః సర్వరసః' 'సర్వజ్ఞః సర్వవి'దిత్యాది. ఆథర్వణేచ 'దూరాత్సుదూరే తదిహాన్తికేచ'. కఠవల్లీష్వపి 'అణోరణీయా న్మహతో మహీయాన్' 'క స్తం మదామదం దేవం' 'తద్ధావతోఽన్యా నత్యేతి తిష్ఠ'దితిచ. తథా గీతాసు 'అహం క్రతురహం యజ్ఞః' 'పితామహస్య జగతః' 'నాదత్తే కస్యచిత్పాపం' 'సమం సర్వేషు భూతేషు' 'అవిభక్తం విభక్తేషు' 'గ్రసిష్ణు ప్రభవిష్ణు చే'త్యేవ మాద్యాగమార్థం విరుద్ధమివ ప్రతిభాన్తం మన్యమానాః స్వచిత్తసామర్థ్యా దర్థనిర్ణయాయ వికల్పయన్తోఽస్త్యాత్మా - నాస్త్యాత్మా - కర్తా - అకర్తా, ముక్తః - బద్ధః, క్షణికో విజ్ఞానమాత్రం, శూన్యంచే త్యేవం వికల్పయన్తో న పార మధిగచ్ఛన్తి - అవిద్యాయా విరుద్ధధర్మదర్శిత్వా త్సర్వత్ర. తస్మా త్త్రయ ఏవ శ్రుత్యాచార్యదర్శిత మార్గానుసారిణః - తఏవావిద్యాయాః పార మధిగచ్ఛన్తి తఏవ చాస్మాన్మోహసముద్రా దగాధా దుత్తరిష్యన్తి - నేతరే స్వబుద్ధికౌశలానుసారిణః. ౧౩

పరిసమాప్తా బ్రహ్మవిద్యాఽమృతత్వసాధనభూతా - యాం మైత్రేయీ పృష్టవతీ భర్తారం యదేవ భగవా నమృతత్వసాధనం వేద - తదేవ మే బ్రూహీతి. ఏతస్యా బ్రహ్మవిద్యాయాః స్తుత్యర్థేయమాఖ్యాయికా ఆనీతా. తస్యా ఆఖ్యాయికాయాః సఙ్క్షేపతోఽర్థప్రకాశనార్థావేతౌ మన్త్రౌ భవతః. ఏవంహి మన్త్రబ్రాహ్మణాభ్యాం స్తుతత్వా దమృతత్వ సర్వప్రాప్త్యాదిసాధనత్వం బ్రహ్మవిద్యాయాః ప్రకటీకృతం రాజమార్గ ముపనీతం భవతి. యథా ఆదిత్య ఉద్యన్ శార్వరం తమోఽపనయతీతి - తద్వత్. అపిచైవం స్తుతా బ్రహ్మవిద్యా - యా ఇన్ద్రేణాభిరక్షితా - సా దుష్ప్రాపా దేవైరపి - యస్మాదశ్విభ్యామపి దేవభిషగ్భ్యా మిన్ద్రాభిరక్షితా విద్యా మహతాఽఽయాసేన ప్రాప్తా. బ్రాహ్మణస్య శిరశ్ఛిత్త్వా అశ్వ్యం శిరః ప్రతిసన్ధాయ తస్మిన్నిన్ద్రేణ ఛిన్నే పునః స్వశిర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏవ ప్రతిసన్ధాయ తేన బ్రాహ్మణస్య స్వశిరసైవోక్తాఽశేషా బ్రహ్మవిద్యా శ్రుతా-తస్మాత్తతఃపరతరం కించిత్పురుషార్థసాధనం నభూతం న భావి వా-కుత ఏవ వర్తమానమితి· నాతఃపరా స్తుతి రస్తి.

అపిచైవం స్తూయతే బ్రహ్మవిద్యా - సర్వపురుషార్థానాం కర్మహి సాధనమితి లోకే ప్రసిద్ధం - తచ్చ కర్మవిత్తసాధ్యం తేనాశాఽపి నాస్త్యమృతత్వస్య - తదిద మమృతత్వం కేవలయాఽఽత్మవిద్యయా కర్మనిరపేక్షయా ప్రాప్యతే - యస్మాత్కర్మ ప్రకరణే వక్తుం ప్రాప్తాఽపి సతీ ప్రవర్గ్యప్రకరణే కర్మప్రకరణా దుత్తీర్య కర్మణా విరుద్ధత్వా త్కేవలసన్న్యాస సహితాఽభిహితాఽమృతత్వసాధనాయ,తస్మా న్నాతఃపరం పురుషార్థసాధన మస్తి. అపిచైవం స్తుతా బ్రహ్మవిద్యా-సర్వోహి లోకో ద్వన్ద్వారామః- 'సవై నైవ రేమే తస్మాదేకాకీ న రమతే' ఇతి శ్రుతేః. యాజ్ఞవల్క్యో లోకసాధారణోఽపి సన్నాత్మజ్ఞానబలాత్ భార్యాపుత్ర విత్తాది సంసారరతిం పరిత్యజ్య ప్రజ్ఞాన తృప్త ఆత్మరతిర్బభూవ. అపిచైవం స్తుతా బ్రహ్మవిద్యా - యస్మాద్యాజ్ఞవల్క్యేన సంసారమార్గా ద్వ్యుత్తిష్ఠతాఽపి ప్రియాయై భార్యాయై ప్రీత్యర్థమేవాభిహితా - 'ప్రియం భాషస ఏహ్యాస్వేతి' లిఙ్గాత్.

అత్రేయం స్తుత్యర్థా ఆఖ్యాయికేత్యవోచామ· కా పున స్సా ఆఖ్యాయికేతి. ఉచ్యతే - ఇదమిత్యనన్తరనిర్దిష్టం వ్యపదిశతి - బుద్ధౌ సన్నిహితత్వాత్ - వై శబ్దః స్మరణార్థః. తదిత్యాఖ్యాయికానిర్వృత్తం ప్రకరణాన్తరాభిహితం పరోక్షం వై శబ్దేన స్మారయ న్నిహ వ్యపదిశతి. యత్తత్ప్రవర్గ్యప్రకరణే సూచితం - నావిష్కృతం మధు - తదిదం మధ్విహానన్తరం నిర్దిష్టం 'ఇయం పృథివీ'త్యాదినా. కథం తత్ర ప్రకరణాన్తరే సూచితమ్. దధ్యఙ్ హ వా ఆఖ్యా మాథర్వణో మధు నామ బ్రాహ్మణ మువాచ.

తదేనయోః ప్రియం ధామ, తదేవైనయో రేతేనోపగచ్ఛతి. సహోవాచేన్ద్రేణ వా ఉక్తోఽస్మ్యేతచ్చే దన్యస్మా అనుబ్రూయా స్తత ఏవ తే శిరశ్ఛిన్ద్యామితి, తస్మాద్వై బిభేమి యద్వై మే స శిరో న ఛిన్ద్యా త్తద్వాముపనేష్య ఇతి. తౌహోచతు రావాం త్వా తస్మాత్త్రాస్యావహే ఇతి. కథం మా త్రాస్యేథే ఇతి. యదా నావుపనేష్యసే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అథ తే శిరశ్ఛిత్వాఽన్యత్రాఽఽహృత్యోపనిధాస్యావః, అథాశ్వస్య శిర ఆహృత్య తత్తే ప్రతిధాస్యావః. తేన నావనువక్ష్యసి. స యదా నావనువక్ష్యసి, అథ తే తదిన్ద్రః శిర శ్ఛేత్స్యతి. అథ తే స్వశిర ఆహృత్య తత్తే ప్రతిధాస్యావ ఇతి. తథేతి తౌ హోపనిన్యే. తౌ యదోపనిన్యే. అథాస్య శిరశ్ఛిత్వాఽన్యత్రోపనిదధతుః. అథాశ్వస్య శిర ఆహృత్య తద్ధాస్య ప్రతిదధతుః. తేన హాఽఽభ్యా మనూవాచ. స యదాఽఽభ్యా మనూవాచాథాస్య తదిన్ద్రః శిరశ్చిచ్ఛేద. అథాస్య స్వం శిర ఆహృత్య తద్ధాస్య ప్రతిదధతురితి. యావత్తు ప్రవర్గ్య కర్మాంగభూతం మధు-తావదేవ తత్రాభిహితం-నతు కక్ష్య మాత్మజ్ఞానాఖ్యమ్. తత్ర యా ఆఖ్యాయికాఽభిహితా - సేహ స్తుత్యర్థా ప్రదర్శ్యతే - ఇదంవై తన్మధు దధ్యఙ్ఙాథర్వణోఽనేన ప్రవక్ష్చేనాశ్విభ్యా మువాచ,

తదేతదృషిః తదేతత్కర్మ ఋషిః - మన్త్రః పశ్యన్ - ఉపలభమానోఽవోచత్- ఉక్తవాన్. కథం. తద్దంస ఇతి వ్యవహితేన సమ్బన్ధః. దంస ఇతి కర్మణో నామధేయమ్. తచ్చ దంసః కిం విశిష్టమ్. ఉగ్రం, క్రూరమ్. వాం - యువయోః. హే నరా-నరాకారౌ అశ్వినౌ. తచ్చ కర్మ కిన్నిమిత్తమ్. సనయే - లాభాయ. లాభలుబ్ధోహి లోకేఽపి క్రూరం కర్మ ఆ చరతి. తథైవైతౌ ఉపలభ్యేతే - యథా లోకే. తదావిః - ప్రకాశం కృణోమి-కరోమి. యద్రహసి భవద్భ్యాం కృతమ్. కిమివేతి. ఉచ్యతే - తన్యతుః - పర్జన్యః. న - ఇవ. నకారస్తూపరిష్టా దుపచారః ఉపమార్థీయో వేదే-నప్రతిషేధార్థః. యథా - అశ్వం న - అశ్వమివేతి యద్వత్. తన్యతురివ వృష్టిం - యథా పర్జన్యో వృష్టిం ప్రకాశయతి స్తనయిత్న్వాది శబ్దైః - తద్వదహం యువయోః క్రూరం కర్మావిష్కృణోమీతి సమ్బన్ధః. నన్వశ్వినోః స్తుత్యర్థౌ కథమిమౌ మన్త్రౌ స్యాతాం - నిన్దావచనౌ హీమౌ. నైష దోషః - స్తుతిరేవైషా - న నిన్దావచనౌ. యస్మాదీదృశ మప్యతిక్రూరం కర్మ కుర్వతో ర్యువయో ర్న లోమచ హీయత ఇతి. నచాన్యత్ కించిద్ధీయత ఏవేతి, స్తుతావేతౌ భవతః. నిన్దాం ప్రశంసాం హి లౌకికాః స్మరన్తి.తథా ప్రశంసారూపా చ నిన్దా లోకే ప్రసిద్ధా. దధ్యఙ్నామా ఆథర్వణః. హ ఇతి అనర్థకో నిపాతః. యన్మధు-కక్ష్య మాత్మజ్ఞానలక్షణం. అథ్వరణో వాం - యువాభ్యా మశ్వస్య శీర్ష్ణా - శిరసా ప్ర యదీముం వాచ - యత్ ప్రోవాచ మధు. ఈమితి అనర్థకో నిపాతః. ౧౬

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఇదం మానుషగ్ం సర్వేషాం భూతానాం. ....
బ్రహ్మేదగ్ం సర్వమ్'

భా. ప్ర. ధర్మసత్యములతో నడచుచున్న దేహేంద్రియసంఘాతవిశేషమే మనుష్యజాతి. ఈ మానవులందఱు పరస్పరము ఒకరి కొకరు ఉపకారము చేసికొనుచు, నడచుకొనుచున్నారు. కనుక, మనుష్యజాతి గూడ సర్వభూతములకు మధువై యున్నది. ఈ మనుష్యజాతియందు గూడ తేజోమయపురుషుడు కలడు. ఈ మనుష్యజాతియు బాహ్య అధ్యాత్మిక భేదముతో ద్వివిధము. తన దేహేంద్రియ సంఘాతము ఆంతరము. ఇతరుల దేహేంద్రియ సంఘాతము బాహ్యము. ౧౩

'అయమాత్మా సర్వేషాం భూతానాం ....
బ్రహ్మేదగ్ం సర్వమ్'

మానుషత్వాది జాతితో గూడిన యీ దేహేంద్రియసంఘాతము ఆత్మ అయి యున్నది. ఇది సర్వభూతములకు మధువు. పూర్వము పృథివీపర్యాయమున శారీర శబ్దముతో నిర్దేశింపబడినవాడు పార్థివాంశ మాత్రమే అయి యున్నాడు. ఇచ్చట, ఆత్మశబ్దముచేత అధ్యాత్మ, అధిభూత, అధిదైవాది సర్వవిశేషరహితము సర్వభూత దేవతాగుణవిశిష్టము నగు కార్యకరణసంఘాతము ఆత్మగా చెప్పబడుచున్నది. ఈ ఆత్మయందు తేజోమయుడు, అమృతమయుడు నగు పురుషుడు ఆమూర్త రస స్వరూపుడు,సర్వాత్మకుడుగా నిర్దేశింపబడినాడు. ఇంతకుపూర్వము పృథివ్యాదులయందు ఏకదేశముగా నిర్దేశింపబడినవానిని వదలిపెట్టి మిగిలిన విజ్ఞానమయుడు, ఎవనికొఱకు దేహలింగసంఘాతము ఏర్పడినదో ఆ ఆత్మ 'యశ్చాయ మాత్మా' అని యిచట నిర్దేశింపబడుచున్నది. ౧౪

ఆత్మయొక్క సర్వాధిపతిత్వ, సర్వాశ్రయత్వ నిరూపణము:

'స వా అయమాత్మా సర్వేషాం భూతానామధిపతిః ....
భూతాని సర్వ ఏత ఆత్మాన స్సమర్పితాః'

ఏ ఆత్మయందు పరిశిష్టుడయిన విజ్ఞానమయుడు, అంత్యపర్యాయమున ప్రవేశపెట్టబడెనో, అతడే యీ ఆత్మ. అవిద్యవలన ఏర్పడిన దేహేంద్రియ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంఘాత ఉపాధితో కూడుకొనిన ఆ ఆత్మయందు బ్రహ్మవిద్యచేత పరమార్థాత్మప్రవేశ పెట్టబడెను; అందువలన పరమార్థ ఆత్మస్వరూపముగా గుర్తింపబడగా, వెనుక చెప్పబడిన బాహ్య ఆభ్యంతర విభాగరహితుడు, పరిపూర్ణుడు, ప్రజ్ఞానఘనుడు నయి సర్వభూతములకు స్వరూపభూతుడై అందఱిచేతను ఉపాసింపదగినవాడు అగుచున్నాడు. సర్వభూతములకు అధిపతిగా, సర్వభూతములకు రాజుగా స్వతంత్రుడై ప్రకాశించు చున్నాడు. ఈ విధముగా సర్వభూతాత్మయగు జ్ఞాని బ్రహ్మవేత్త అయి ముక్తుడగు చున్నాడు. ఇదివఱకు "బ్రహ్మవిద్యయా సర్వం భవిష్యంతః మనుష్యా మన్యంతే కిము తద్బ్రహ్మావైత్ యస్మాత్ తత్సర్వ మభవత్" అని చెప్పబడినది, వ్యాఖ్యానింప బడినది. ఈ విధముగా అతడే సర్వాత్మగా ఆచార్య ఆగమముల వలన విని, యుక్తులతో మననము చేసి, మధుబ్రాహ్మణమునందు దర్శింపబడిన విధముగా బ్రహ్మను సాక్షాత్కరించుకొనెడినాడు ఇట్టి బ్రహ్మవిజ్ఞానము వలన పూర్వముగూడ బ్రహ్మయే అయియుండియు అవిద్యచేత అబ్రహ్మ (బ్రహ్మకానివాడు) ఆయెను. (నేను బ్రహ్మను కాను అని అనుకొనెను). సర్వము తానే అయి యుండియు పరిచ్ఛిన్నుడను, దేహమునకు పరిమితమైన స్వరూపము కలవాడను అని తలంచుచు అసర్వముగా నుండెను. ఇపుడు ఈ విజ్ఞానము వలన ఆ అవిద్యను త్రోసివుచ్చి బ్రహ్మవిదుడై ఇదివఱకు గూడ బ్రహ్మ అయి యుండియు బ్రహ్మ ఆయెను. (నేను బ్రహ్మను అను అనుభవము కలవాడు ఆయెను.) ఇదివఱకే సర్వాత్మకుడై యుండియు మధ్యలో అవిద్యచేత అసర్వుడను, పరిచ్ఛిన్నుడను అని అనుకొని విద్యచేత అవిద్య నివృత్తము కాగా, స్వతస్సిద్ధమగు సర్వాత్మభావమును పొందెను.

శాస్త్రార్థము పరిసమాప్తమయినది. అనగా శాస్త్రమునకు బ్రహ్మాత్మైక్యము విషయమనియు, సర్వాత్మభావము ప్రయోజనమనియు నిరూపింపబడినది. సర్వాత్మభూతుడగు ఈ బ్రహ్మజ్ఞానియందు సమస్తమైన జగత్తు బండిచక్రముయొక్క నాభికుండమునందు నేమి వలె, దారుకాష్ఠమునందు బండిచక్రపు ఆకుల వలె సర్వభూతములు అనగా బ్రహ్మాది స్తంబపర్యంత ప్రాణులు, సర్వదేవతలు అనగా అగ్ని, ఇంద్రాదులు, సర్వలోకములు అనగా భూరాది లోకములు, సర్వప్రాణములు (వాగాది ఇంద్రియములు), సర్వ ఆత్మలు జలచంద్రన్యాయమున ప్రతి శరీరమునందు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రవేశించిన ఆవిద్యాకల్పితులు (ఆత్మలు) ఈ జగత్తు అంతయు ఈ బ్రహ్మవేత్త యందే బ్రహ్మస్వరూపుడగుటచేత సుశ్లిష్టమై యున్నది. నిఖిల జగదాధారుడు బ్రహ్మవేత్త అగుచున్నాడు. ఇదివఱకు బ్రహ్మవేత్త యగు వామదేవుడు 'నేనే మనువును, సూర్యుడను అయితిని' అని స్వరూపానుభవము కలవాడు ఆయెను అని ఏది చెప్పబడెనో ఆ యీ సర్వాత్మభావము వివరింపబడినది. ఈ విధముగా తెలిసికొనిన బ్రహ్మవేత్త సర్వోపాధికుడగుచు సర్వాత్మభూతుడు, సర్వస్వరూపుడు అగుచున్నాడు. అవిద్యాకల్పితమైన ఉపాధియందు విద్యచేత అవిద్యను, ఉపాధ్యభిమానమును పరిత్యజించి నిరుపాధికు డగుచున్నాడు. నిరుపాధికత్వము తాత్త్వికము. అవిద్యాకల్పితమగు ద్వైతప్రపంచమునకు అధిష్ఠానమగు బ్రహ్మను ప్రత్యగాత్మగా దర్శించినవాడు సర్వోపాధికుడు. ప్రపంచస్ఫురణ యుండును గాని, ఆ ప్రపంచము అవిద్యాకల్పిత మని దృఢనిశ్చయముతో అధిష్ఠానభూతమగు బ్రహ్మతో ప్రత్యగాత్మానుసంధానము చేయువాడు సర్వోపాధికుడు, సర్వాత్మ అయి ఉన్నాడు.

ఇక నిరుపాధిక స్వరూపములో ప్రపంచభావ ముండదు. ఆ నిరుపాధిక స్వరూపము నిరుపాఖ్యము, అనగా ఏ శబ్దమునకుగాని, ఏ వృత్తిజ్ఞానమునకుగాని విషయము కానిది. స్వప్రకాశము, బాహ్యాంతర విభాగరహితము, పరిపూర్ణము, ప్రజ్ఞానఘనము, జరామరణ భయవర్జితము, కూటస్థము (నిర్వికారము) 'నేతి నేతి, 'అస్థూలః అనణుః' ఈ రీతిగా ప్రపంచధర్మ నిషేధ ముఖముగా తెలియదగినది. ఈ నిరుపాధిక తత్త్వమునందు సర్వాత్మత్వమును బాధసామానాధికరణ్యముచే గ్రహింపవలయును.

ఆ యీ అర్థమును తెలియజాలక తార్కికులు, మేము పండితులము అనుకొనునట్టి కొందఱు ఆగమవేత్తలు శాస్త్రార్థము విరుద్ధముగా నున్నదని తలంచినవారై అనేక వికల్పములను చేయుచు అగాధమగు మోహమునకు గుఱియై యున్నారు. వారి మోహమునకు అజ్ఞానమే కారణమై యున్నది. శ్రుతి స్మృతులు బ్రహ్మకు సోపాధిక, నిరుపాధిక రూపములయందు ప్రమాణములై యున్నవి. 'అనేజదేకం మనసో జవీయః' ఒక వస్తువు కలదు, మనస్సుకంటె వేగము కలది. 'తదేజతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తస్మైజతి' 'యస్మాత్పరం నాపరమస్తి కించిత్' 'ఏతత్సామగాయన్నాస్తే' 'అహమన్న మహమన్నమ్' అని తైత్తిరీయము. ఛాందోగ్యమున 'జక్షన్ క్రీడన్ రమమాణః' 'స యది పితృలోకకామః' 'సర్వగంధః సర్వరసః' 'సర్వజ్ఞః సర్వవిత్' 'సత్యకామ స్సత్యసంకల్పః' మొదలగునవి. ఆథర్వణమున, 'దూరాత్సుదూరే తదిహాంతికే చ' అని కఠవల్లులయందు 'అణోరణీయాన్ మహతో మహీయాన్' 'కస్తం మదామదం దేవం' 'తద్ధావతో అన్యానత్యేతి తిష్ఠతు' అట్లే గీతయందు 'అహం క్రతు రహం యజ్ఞః' 'పితాఽహ మస్య జగతః' 'నాదత్తే కస్యచిత్పాపం' 'సమం సర్వేషు భూతేషు' 'అవిభక్తం విభక్తేషు' మొదలగునవి 'ద్వేవావ బ్రహ్మణో రూపే' - బ్రహ్మకు సోపాధిక నిరుపాధిక రూపద్వయము కలదు అనుటయందు ప్రమాణములు.

ఇట్లుండగా, వేదమునందు, స్మృతులయందు విరుద్ధమగు అర్థము ప్రతిపాదింప బడినట్లు తలంచి తమ బుద్ధిబలముతో సమన్వయమునకు, అర్థనిర్ణయమునకు రాజాలక వారు వికల్పములకు లోనైరి.

ఆత్మ ఉన్నదని కొందఱు, లేదని కొందఱు, కర్త యని, బద్ధుడని, ముక్తుడని, క్షణిక విజ్ఞాన మని, శూన్య మని పలు రీతులుగా వికల్పించుచు అవిద్యచేత విరుద్ధ ధర్మదర్శనము చేయుచు ఆత్మతత్త్వమును చేరలేకున్నారు. కనుక యీ ఆత్మ తత్త్వవిషయమున వేదముచేతను, ఆచార్యునిచేతను చూపబడిన మార్గమును అనుసరించుచున్నవారే అవిద్యయొక్క అవతలి ఒడ్డుకు చేరగలరు. ఈ అగాధమగు మోహ సముద్రము నుండి దాటవేయగలరు. తమ బుద్ధికౌశలములనే ఆధారముగా చేసికొనిన యితరులు అవిద్యయొక్క అవతలిఒడ్డును చేరలేరు; ఇతరులను తరింపజేయజాలరు.

బ్రహ్మవిద్యా స్తుతిలింగ ప్రతిపాదనము :

'ఇదం వై తన్మధు దధ్యఙ్ఙాథర్వణోఽశ్విభ్యామువాచ ....
శీర్ష్ణా ప్ర యదీమువాచేతి'

మైత్రేయి అడిగిన మోక్షసాధనమగు బ్రహ్మవిద్య పరిసమాప్తమైనది. ఈ బ్రహ్మవిద్యాస్తుతికై దధ్యఙ్ ఆథర్వణాఖ్యాయిక తీసికొనిరాబడినది. ఈ ముందు చెప్ప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బోవు మంత్రములు రెండును ఆధ్యాయికార్థమును సంగ్రహముగా ప్రతిపాదించును. ఈ విధముగా మంత్రబ్రాహ్మణముల చేత స్తుతింపబడిన బ్రహ్మవిద్య సూర్యుడు ఉదయించుటతోడనే అంధకారము పోయినట్లు మోక్షసాధనముగా రాజమార్గమునకు తీసికొని రాబడుచున్నది.

మఱియు ఈ విద్య ఇంద్రరక్షితమై దేవతలకు గూడ దుర్లభమై యున్నది. ఈ విద్య సర్వలోకవైద్యులగు అశ్వనీదేవతల చేత గూడ మహాప్రయాసతో సంపాదింపబడినది. వారు బ్రాహ్మణుని శిరస్సు ఛేదించి అశ్వశిరస్సును సంధించిరి. ఈ బ్రహ్మవిద్యను పొంది యింద్రుడు ఆ అశ్వశిరచ్ఛేదము చేయగానే తిరిగి ఆ బ్రాహ్మణ శిరస్సును సంధించి ఉజ్జీవింపచేసి అతిశ్రమతో ఈ విద్య సంపాదింపబడినది. కనుక ఇంతకంటె పరమ పురుషార్థసాధనము మఱియొకటి ఇంతకు పూర్వములేదు, ముందు రాబోదు, వర్తమానకాలమున అసలే లేదు అని స్తుతింపబడినటులయినది. మఱియు లోకమున సర్వపురుషార్థములకు సాధనముగా కర్మ ప్రసిద్ధమైనది. ఆకర్మ ధనసాధ్యము. ఆ ధనముచేత అమృతత్వమును ఆశించిన, ప్రయోజనము లేదు. కర్మనిరపేక్షమగు కేవల ఆత్మవిద్య చేతనే అమృతత్వము (మోక్షము) పొందబడును. ఏలయనగా, కర్మప్రకరణమున ప్రాప్తమైన యీ అధ్యాయిక ఆ ప్రవర్గ్యకర్మప్రకరణమునుండి యిచటికి బ్రహ్మవిద్యాప్రకరణమునకు తీసికొనిరాబడినది.

సంన్యాస సహిత మగు బ్రహ్మవిద్యయే అమృతత్వసాధన మగుటచే కర్మచేత అమృతత్వము లభించదు అని సూచింపబడినది. మఱియు లోకమున జనులు అందఱు ద్వంద్వారాములై యున్నారు. 'స వై నైవ రేమే తస్మాత్ ఏకాకీ న రమతే' అను శ్రుతి 'ఒంటరిగా నున్నప్పుడు తోచదు, భార్యాపుత్రాదులను కోరును' అని చెప్పుచున్నది. యాజ్ఞవల్క్యముని లోకములోని వాడయ్యును ఆత్మజ్ఞానబలము వలన భార్యాపుత్ర విత్తాది సంసారమునందు ప్రీతిని వదలి ప్రజ్ఞానతృప్తుడై ఆత్మతృప్తుడాయెను. మఱియు యాజ్ఞవల్క్యుడు గృహస్థాశ్రమము నుండి సంన్యాసాశ్రమము స్వీకరింపబోవుచు భార్య యగు మైత్రేయికి 'ప్రియం భాషసే ఏహి ఆస్స్వ' అమృతత్వసాధనము నుపదేశింపుడని కోరినపుడు 'ప్రియముగా మాటలాడుచున్నావు, రమ్ము, కూర్చుండుము' అని చెప్పి ప్రీతితో నుపదేశించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రహ్మవిద్యాస్తుతికై ప్రవర్గ్య కర్మప్రకరణము నుండి తీసికొని రాబడిన అఖ్యాయిక యిది - 'ఇయం పృథివీ సర్వేషాం భూతానాం మధు' అని ఇంతకు పూర్వము నిర్దేశింపబడినది, ప్రవర్గ్య ప్రకరణములో సూచింపబడినది, దధ్యఙ్ మహర్షి అశ్వినీదేవతలకు చెప్పినది అఖ్యాయిక యందలి మధువిద్య అయి యున్నది. ఈ మధువిద్య ఆ ప్రవర్గ్యప్రకరణమున సూచింపబడినది.

"దధ్యఙ్ హవా ఆథ్యామాథర్వణో మధునామ ....
స్వం శిర ఆహృత్య తద్దాస్య ప్రతిదధతు రితి"

అథర్వపుత్రుడగు దధ్యఙ్ మహర్షి ఈ అశ్వినీదేవతలకు మధుబ్రాహ్మణమును చెప్పెను. అది వారికి ప్రీత్యాస్పదమై యుండెను. వారు ప్రార్థింపగా మహర్షి యిట్లు చెప్పెను - 'ఇతరులకు ఈ మధుబ్రాహ్మణము చెప్పినచో నీ శిరస్సును ఛేదింతును' అని ఇంద్రుడు చెప్పినవాడాయెను. కావున నేను భయపడుచున్నాను. నా శిరచ్ఛేదము జరగనిచో మిమ్మలను శిష్యులనుగా పరిగ్రహించి మధువిద్యను ఉపదేశింతు ననెను. అపుడు అశ్వినీదేవతలు నిన్ను మేము రక్షింతుము అని పలికిరి. ఎట్లు రక్షింపగలరు? అని ప్రశ్నింపగా మేము ప్రాణదాతలము. ముందు నీ శిరస్సుఛేదించి మఱియొకచోట జాగ్రత్తగా నుంచెదము. అశ్వశిరస్సును తీసికొనివచ్చి సంధించెదము. అపుడు మాకు విద్య నుపదేశింపుడు. ఇంద్రుడు వచ్చి ఆ శిరస్సును ఛేదించును. తరువాత మేము నీ నిజశిరస్సును తిరిగి సంధించి బ్రతికింతుము. అందుకు అంగీకరించి మహర్షి మధువిద్య నుపదేశింపగా ఇంద్రుడు వచ్చి అశ్వశిరచ్ఛేదము చేసిన తరువాత మహర్షియొక్క శిరస్సును ఆ శరీరమునకు అశ్వినీదేవతలు మరల సంధించిరి.

ప్రవర్గ్య కర్మప్రకరణమున కర్మాంగమగు మధువు మాత్రమే చెప్పబడినదిగాని రహస్యమగు ఆత్మజ్ఞానలక్షణమగు మధువు అచట చెప్పబడి యుండలేదు. ఇచట ఆత్మజ్ఞానాఖ్యమగు మధువిద్యను చెప్పి విద్యాస్తుతి కొఱకు ఆ అఖ్యాయిక యిక్కడకు తీసుకొని రాబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అథర్వపుత్రుడగు దధ్యఙ్ మహర్షి ఈ మధువిద్యను అశ్వినీదేవతలకు ఉపదేశించెను. ఆ యీ ఋషి (ఋషి మంత్రవాచకము) ఈ కర్మను చూచి యీ విధముగా పలికెను. ఓ అశ్వినీదేవతలారా! ఉగ్రమగు మాయొక్క 'దంస' అను పేరుగల కర్మను లాభము కొఱకు (స్వార్థముకొఱకు) చేసితిరి. మేఘుడు ఉరుములచేత వర్షమును ప్రకటించురీతిగా నేను మీ క్రూర కర్మను లోకమున వెల్లడిచేయుదును.

ఈ మంత్రము అశ్వినీదేవతలను నిందించుచున్నట్లు కనబడుచున్నది గదా, స్తుతి యెట్లగును? అని సందేహింప పని లేదు. ఇంతటి క్రూరకర్మ ఆచరించినను విద్యాప్రభావము చేత మేలు కలిగినది, నష్టమేమియు జరుగలేదు అని మధువిద్యను గ్రహించినందుకు అశ్వినీ దేవతలు స్తుతింపబడినవారే అగుచున్నారు. లోకమునందు గూడ కొన్ని నిందావచనములు ప్రశంసాపరములుగా కలవు.

'కస్తేయ మవికస్తే నయసే పాసినో దివమ్' - ఓ జాహ్నవీ! నీకు మతి పోయినదా, పాపాత్ములను గూడ స్వర్గమునకు తీసికొనిపోవుచున్నావు అని పైకి నిందించినట్లు కనబడినను, అది స్తుతివాక్యమే అయి యున్నది. అట్లే కొన్ని వాక్యములు ప్రశంసించినట్లు కనబడినను నిందాపర్యవసానము అగును.

ఆథర్వణుడగు దధ్యఙ్ మహర్షి మీకు అశ్వశిరస్సుతో ఈ విద్యను చెప్పుట ఆ క్రూర కర్మ.

బ్రా. ఇదం వై తన్మధు దధ్యఙ్ఙాథర్వణోఽశ్విభ్యాముವాచ తదేతదృషిః పశ్యన్నవోచత్ ఆథర్వణాయాశ్వినా దధీచేఽశ్వ్యగ్ం శిరః ప్రత్యైరయతం, స వాం మధు ప్రవోచదృతాయన్ త్వాష్ట్రం యద్దస్రావపి కక్ష్యం వా మితి. ౧౭

ఇదం వై తన్మధు దధ్యఙ్ఙాథర్వణోఽశ్విభ్యా ముವాచ తదేతదృషిః పశ్యన్నవోచత్ పురశ్చక్రే ద్విపదః పురశ్చక్రే చతుష్పదః, పురః స పక్షీ భూత్వా పురః పురుష ఆవిశదితి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సవా అయం పురుషః సర్వాసు పూర్షు పురి శయో నైనేన కించ
నానావృతం నైనేన కించ నాసంవృతమ్. ౧౮

ఇదం వై తన్మధు దధ్యఙ్ఙాథర్వణోఽశ్విభ్యా మువాచ
తదేతదృషిః పశ్యన్నవోచత్ రూపగ్ం రూపం ప్రతిరూపో
బభూవ తదస్య రూపం ప్రతిచ క్షణాయ, ఇన్ద్రో మాయాభిః
పురురూప ఈయతే యుక్తాహ్యస్య హరయః శతాదశేతి
అయం వై హరయోఽయం దశచ సహస్రాణి బహూని
చానన్తానిచ తదేతద్బ్రహ్మాపూర్వ మనపర మనన్తర
మబాహ్య మయ మాత్మా బ్రహ్మ సర్వానుభూ రిత్యను
శాసనమ్. ౧౯

ఇతి పంచమం బ్రాహ్మణమ్

శం. భా. ఇదం వై తన్మధు ఇత్యాది పూర్వవత్ మన్త్రాన్తరప్రదర్శనార్థమ్. తథాఽన్యో మన్త్ర స్తామేవాఖ్యాయికా మనుస్మరతిస్మ. ఆథర్వణోఽన్యో విద్యత ఇతి. అతో విశినష్టి దధ్యఙ్ఙామాథర్వణః. తస్మై దధీచే ఆథర్వణాయ. హే అశ్వినావితి మన్త్రదృశో వచనమ్. అశ్వ్యం - అశ్వస్య స్వభూతం శిరః. బ్రాహ్మణస్య శిరసి ఛిన్నేఽశ్వస్య శిర శ్ఛిత్వా ఈదృశ మతిక్రూరం కర్మ కృత్వా అశ్వ్యం శిరో బ్రాహ్మణం ప్రతి ఐరయతం - గమితవన్తౌ యువామ్. స చ - ఆథర్వణో వాం - యువాభ్యాం తన్మధు ప్రవోచత్-యత్పూర్వం ప్రతిజ్ఞాతం వక్ష్యామీతి. స కిమర్థమేవం జీవితసన్దేహ మారుహ్య ప్రావోచదితి. ఉచ్యతే - ఋతాయన్ - యత్పూర్వం ప్రతిజ్ఞాతం - సత్యం తత్పరిపాలయితు మిచ్ఛన్. జీవితాదపి హి సత్యధర్మపరిపాలనా గురుతరేత్యేతరస్య లిఙ్గమేతత్. కిం తన్మధు ప్రావోచదితి. ఉచ్యతే - త్వాష్ట్రం - త్వష్టా - ఆదిత్యః. తస్య సమ్బన్ధి. యజ్ఞస్య శిరశ్ఛిన్నం త్వష్టాఽభవత్ - తత్ప్రతిసన్ధానార్థం ప్రవర్గ్యం కర్మ. తత్ర ప్రవర్గ్యకర్మాఙ్గభూతం యద్విజ్ఞానం - తత్త్వాష్ట్రం మధు. యజ్ఞస్య శిరశ్ఛేదన ప్రతిసన్ధానాదివిషయం దర్శనం త్వాష్ట్రం యన్మధు. హే దస్రౌ - దస్రౌ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వితి పరబలానాం ఉపక్షయితారౌ. శత్రూణాం వా హింసితారౌ. అపిచ - న కేవలం త్వాష్ట్రమేవ మధుకర్మసమ్బన్ధి యువాభ్యా మవోచత్ - అపిచ కక్ష్యం - గోప్యం. రహస్యం పరమాత్మసమ్బన్ధి యద్విజ్ఞానం మధు మధుబ్రాహ్మణేనోక్తం అధ్యాయద్వయ ప్రకాశితం - తచ్చ వాం - యువాభ్యాం ప్రావోచ దిత్యనువర్తతే. ౧౭

ఇదంవై తన్మధ్వితి పూర్వవత్. ఉక్తౌ ద్వౌ మన్త్రౌ ప్రవర్గ్య సమ్బన్ధ్యాఖ్యాయికోపసంహర్తారౌ. ద్వయోః ప్రవర్గ్యకర్మార్థయో రధ్యాయయోరర్థః ఆఖ్యాయికాభూతాభ్యాం మన్త్రాభ్యాం ప్రకాశితః-బ్రహ్మవిద్యార్థయో స్త్వధ్యాయయోరర్థ ఉత్తరాభ్యామృగ్భ్యాం ప్రకాశయితవ్య ఇత్యతః ప్రవర్తతే. యత్కక్ష్యం చ మధు ఉక్తవాన్ అథర్వణో యువాభ్యా మిత్యుక్తమ్. కింపున స్తన్మధ్వితి. ఉచ్యతే - పురశ్చక్రే పురః - పురాణి శరీరాణి యత ఇయ మవ్యాకృత వ్యాకరణప్రక్రియా - స పరమేశ్వరో నామరూపే అవ్యాకృతే వ్యాకుర్వాణః ప్రథమం భూరాదీన్లోకాన్ సృష్ట్వా చక్రే - కృతవాన్ - ద్విపదః - ద్విపాదుపలక్షితాని మనుష్యశరీరాణి. తథా - పురః - శరీరాణి చక్రే చతుష్పదః - చతుష్పాదుపలక్షితాని పశుశరీరాణి. పురః-పురస్తాత్సః-ఈశ్వరః పక్షీ - లిఙ్గశరీరం భూత్వా పురః - శరీరాణి పురుష ఆవిశదితి. అస్యార్థమాచష్టే శ్రుతిః-సవా అయం పురుషః సర్వాసు పూర్షు - సర్వశరీరేషు పురి శయః - పురి శేత ఇతి పురిశయ స్సన్ పురుష ఇత్యుచ్యతే. స ఏనేన - అనేన కించన - కించిదపి అనావృతం - అనాచ్ఛాదితమ్. తథా - నైనేన కించనాసంవృతం-అన్తరనను ప్రవేశితం బాహ్యభూతేనాన్తర్భూతేన చ నానావృతమ్. ఏవం స ఏవ నామరూపాత్మనాఽన్తర్బహిర్భావేన కార్యకరణరూపేణ వ్యవస్థితః. పురశ్చక్రే ఇత్యాది మన్త్రః సఙ్క్షేపతః ఆత్మైకత్వ మాచష్ట ఇత్యర్థః. ౧౮

ఇదం వై తన్మధ్విత్యాది పూర్వవత్ - రూపం రూపం ప్రతిరూపో బభూవ. రూపం రూపం ప్రతిరూపః - రూపాన్తరం బభూవేత్యర్థః. ప్రతిరూపః - అనురూపో వా. యాదృక్సంస్థానౌ మాతాపితరౌ - తత్సంస్థాన స్తదనురూప ఏవ పుత్రో జాయతే.నహి చతుష్పదో ద్విపాద్వా జాయతే - ద్విపదోవా చతుష్పాత్. స ఏవ హి పరమేశ్వరో నామరూపే వ్యాకుర్వాణో రూపం రూపం ప్రతిరూపో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బభూవ. కిమర్థం పునః ప్రతిరూప మాగమనం తస్యేతి. ఉచ్యతే - తదస్య - ఆత్మనో రూపం ప్రతిచక్షణాయ - ప్రతిఖ్యాపనాయ. యది హి నామరూపే న వ్యాక్రియేతే - తదాఽస్యాత్మనో నిరుపాధికం రూపం ప్రజ్ఞానఘనాఖ్యం న ప్రతిఖ్యాయేత. యదా పునః కార్యకరణాత్మనా నామరూపే వ్యాకృతే భవతః - తదాఽస్య రూపం ప్రతి ఖ్యాయేత. ఇన్ద్రః - పరమేశ్వరో మాయాభిః. - ప్రజ్ఞాభిః. నామరూపభూత తత్కృత మిథ్యాభిమానైర్వా, న తు పరమార్థతః. పురురూపః. - బహురూపః ఈయతే - గమ్యతే ఏకరూప ఏవ ప్రజ్ఞానఘన స్స న్నవిద్యాప్రజ్ఞాభిః. కస్మాత్పునః కారణాత్ యుక్తా - రథ ఇవ వాజినః స్వవిషయప్రకాశనాయ హి - యస్మాదస్య హరయః - హరణా దిన్ద్రియాణి. శతా - శతాని. దశచ. ప్రాణిభేదబాహుళ్యాత్ శతాని దశ చ భవన్తి. తస్మాదిన్ద్రియవిషయబాహుళ్యా త్తత్ప్రకాశనాయైవ చ యుక్తాని తాని - నాత్మప్రకాశనాయ. 'పరాఞ్చి ఖాని వ్యతృణ త్స్వయంభూ'రితి హి కాఠకే. తస్మాత్తైరేవ విషయస్వరూపైరీయతే - న ప్రజ్ఞానఘనైకరసేన స్వరూపేణ.

ఏవం తర్హ్యయ మన్యః పరమేశ్వరః - అన్యే హరయ ఇత్యేవం ప్రాప్తే ఉచ్యతే - అయం వై హరయోఽయం వై దశచ సహస్రాణి బహూని చానన్తానిచ, ప్రాణిభేదస్యానన్త్యాత్. కిం బహునా - తదేతద్బ్రహ్మ - య ఆత్మాఽపూర్వం - నాస్య కారణం పూర్వం విద్యత ఇతి అపూర్వమ్. నాస్యాపరం కార్యం విద్యత ఇత్యనపరమ్. నాస్య జాత్యన్తర మన్తరాళే విద్యత ఇత్యనన్తరమ్. అబాహ్యం - తథా బహిరస్య నవిద్యత ఇత్యబాహ్యమ్. కింపున స్తన్నిరన్తరం బ్రహ్మ. అయమాత్మా. కోఽసౌ. యః ప్రత్యగాత్మా ద్రష్టా శ్రోతా మన్తా బోద్ధా విజ్ఞాతా సర్వానుభూః - సర్వాత్మనా సర్వ మనుభవతీతి సర్వానుభూః. ఇతి - ఏతదనుశాసనమ్. సర్వవేదాన్తోప దేశః. ఏష సర్వవేదాన్తానా ముపసంహృతోఽర్థః. ఏత దమృత మభయమ్. పరి సమాప్తశ్చ శాస్త్రార్థః. ౧౯

ఇతి పంచమ బ్రాహ్మణభాష్యమ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఇదం వై తన్మధు దధ్యఙ్ఙాథర్వణోఽశ్విభ్యామువాచ ....
యద్వ్రాసవప కక్ష్యం వామితి'

భా. ప్ర. ఈ రెండవ మంత్రము గూడ వెనుకటి మంత్రమునే అనుసరించు చున్నది. మంత్రము అశ్వినీదేవతలను సంబోధించి, మీరు క్రూరకర్మ చేసి అశ్వ శిరమును సంధించితిరి. ఆ ఋషి తన వాక్యమును పరిపాలించుకొనుటకొఱకు జీవిత సందేహములో నుండి కూడ మీకు మధువిద్యను చెప్పెను. మఱియు ప్రవర్గ్య కర్మాంగ మగు మధువిద్యనే కాక, రహస్యమగు పరమాత్మసంబంధి విజ్ఞానరూపమైన మధు విద్యను గూడ మీకు ఉపదేశించెను. ౧౭

'ఇదంవై తన్మధు దధ్యఙ్ఙాథర్వణోఽశిభ్యామువాచ ....
నై నేన కించనాసంవృతమ్'

పూర్వము ఉదహరించిన రెండు మంత్రములు ప్రవర్గ్య కర్మకు సంబంధించిన ఆఖ్యాయికయొక్క ఉపసంహారరూపములు. ఇపుడు బ్రహ్మవిద్యకు సంబంధించిన అర్థమును ప్రకాశింపజేయుటకొఱకు ఈ అనంతర మంత్రములు (ఋక్కులు) ప్రవృత్తములైనవి. ఆథర్వణుడగు దధ్యఙ్ మహర్షి ఏ రహస్యవిజ్ఞానరూపమైన మధువును ఉపదేశించెనో, ఆ యీ మధువిద్యను మంత్రము దర్శించి యిట్లు పలికెను. ఆ పర మేశ్వరుడు రెండు పాదములు గల మనుష్యాది శరీరములను, భూరాది లోకసృష్ట్య నంతరము సృజించెను. అట్లే నాల్గు పాదములు గల పశ్వాదిశరీరములను సృజించెను. ఆ ఈశ్వరుడే, పక్షి (లింగశరీరము) అయి స్థూలశరీరములను ప్రవేశించెను. ఆ యీ పరమేశ్వరుడు సర్వశరీరములయందు శయనించి (వ్యాపించి) యున్నవాడు కావున, 'పురుషసంజ్ఞ' కలవాడాయెను.

ఈ పరమేశ్వరునిచే లోపల ప్రవేశింపబడని వస్తువు లేదు. ఈ పరమాత్మచేత వెలుపల నుండి వ్యాపింపబడని (ఆచ్ఛాదితముకాని) వస్తువు లేదు. అనగా జగత్తునకు బాహ్యాభ్యంతరములయందు వ్యాపించి పరమేశ్వరుడు ఉన్నాడు. ఆయన శరీర, ఇంద్రియ రూపమును (కార్యరూపమును) ధరించి యున్నాడు. ౧౮

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఇదంవై తన్మధు దధ్యఙ్ఙాథర్వణో౽శ్విభ్యామువాచ ....
అయమాత్మా బ్రహ్మ సర్వానుభూరిత్యనుశాసనమ్'

'ఇదంవై తన్మధు' అను ఈ మంత్రము కూడ బ్రహ్మవిద్యా ప్రదర్శనపరమై యున్నది. ఆథర్వణుడగు దధ్యఙ్మహర్షి అశ్వినీదేవతలకు చెప్పిన ఆ యీ మధు విద్యను మంత్రము కనుగొని యిట్లు చెప్పెను. ఆ యీ పరమేశ్వరుడు ప్రతి రూపమునందును (ఉపాధియందును) ప్రతిరూపమును (ప్రతిబింబరూపమును) పొందినవాడాయెను. అథవా, మాతాపితరులు ఎట్టి రూపము కలవారగుదురో, జనించిన కుమారుడు ఆ రూపము కలవాడైనటులనే నామరూపవ్యాకరణసమయమున తాను స్వతః నిరుపాధికుడయినను, ఆ వ్యాకృత నామరూపాకృతి కలవాడు ఆయెను. ఈ పరమాత్మ యొక్క తత్త్వమును ప్రకాశింపజేయుట కొఱకై ఆ యా ఉపాధు లయందు వ్యాకృతావస్థలో తన రూపమును ప్రకటనము చేసికొనిన వాడాయెను. పరమేశ్వరుడు తన మాయాశక్తులచేత మనుష్య దేవ, పశు, పక్ష్యాది నానా రూపము లను ధరించినవాడుగా భాసించుచున్నాడు. తాను ప్రజ్ఞానఘనుడు, ఏకరూపుడునై యుండియు మాయాశక్తుల చేత నానా రూపములను ధరించినవానివలె కన్పట్టు చున్నాడు. ఈ పరమేశ్వరునకు విషయములను ప్రకాశింపజేయుటకై ఇంద్రియములు నూఱులు (అనేకము), పదులును కలవు. అవి ఆత్మను ప్రకాశింపజేయలేవు. 'పరాంచి ఖాని వ్యతృణత్ స్వయంభూః' బ్రహ్మదేవుడు ఇంద్రియములను విషయాభి ముఖ మగునట్లు హింసించెను (సృజించెను.).

ఈ పరమేశ్వరుడే వందలు, వేలు, పదులు అనంతములుగా నున్న ఇంద్రియ ములై యున్నాడు. ఆ యీ పరమేశ్వరుడే బ్రహ్మ, ఆత్మ. కారణము లేనివాడు, కార్యము లేనివాడు. లోపల మఱియొక పదార్థము లేనివాడు, వెలుపల మఱియొక పదార్థము లేనివాడు. ఇతడే ఆత్మ, ద్రష్ట, శ్రోత, మంత, బోద్ధ, విజ్ఞాత, సర్వమును అనుభవించువాడు, సర్వాత్మకుడు. 'ఇదియే సర్వవేదాంతోపదేశము. నిఖిల వేదాంత ముల యొక్క అర్థము ఉపసంహరింపబడినది. ఇదియే అమృతము, అభయము నయి యున్నది. శాస్త్రార్థము పరిసమాప్తము.

పంచమ బ్రాహ్మణము సమాప్తము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అథ షష్ఠం బ్రాహ్మణమ్

బ్రా. అథ వగ్ంశః పౌతిమాష్యో గౌపవనా ద్గౌపవనః పౌతి
మాష్యా త్పౌతిమాష్యో గౌపవనా ద్గౌపవనః కౌశికా త్కౌశికః
కౌణ్డిన్యా త్కౌణ్డిన్యః శాణ్డిల్యాచ్ఛాణ్డిల్యః కౌశికాచ్చ
గౌతమాచ్చ గౌతమః. ౧

ఆగ్నివేశ్యా దాగ్నివేశ్యః శాణ్డిల్యాచ్చానభిమ్లాతా చ్చాన
భిమ్లాత ఆనభిమ్లాతా దానభిమ్లాత ఆనభిమ్లాతా దానభి
మ్లాతో గౌతమా ద్గౌతమః సైతవప్రాచీనయోగ్యాభ్యాగ్ం
సైతవప్రాచీనయోగ్యౌ పారాశర్యా త్పారాశర్యో భార
ద్వాజా ద్భారద్వాజో భారద్వాజాచ్చ గౌతమాచ్చ గౌతమో
భారద్వాజా ద్భారద్వాజః పారాశర్యా త్పారాశర్యో బైజ
వాపాయనా ద్బైజవాపాయనః కౌశికాయనేః కౌశికాయనిః.

ఘృతకౌశికా ద్ఘృతకౌశికః పారాశర్యాయణా త్పారా
శర్యాయణః పారాశర్యా త్పారాశర్యో జాతూకర్ణ్యా జ్జాతూ
కర్ణ్య ఆసురాయణాచ్చ యాస్కా చ్చాసురాయణ స్త్రైవణే
స్త్రైవణి రౌపజన్ధనే రౌపజన్ధని రాసురే రాసురి ర్భారద్వాజా
ద్భారద్వాజ ఆత్రేయా దాత్రేయో మాణ్డే ర్మాణ్డి ర్గౌతమా
ద్గౌతమో గౌతమా ద్గౌతమో వాత్స్యా ద్వాత్స్యః
శాణ్డిల్యా చ్ఛాణ్డిల్యః కైశోర్యా త్కాప్యా త్కైశోర్యః
కాప్యః కుమారహారితా త్కుమారహారితో గాలవా ద్గాలవో
విదర్భీకౌణ్డిన్యా ద్విదర్భీకౌణ్డిన్యో వత్సనపాతో బాభ్రవా
ద్వత్సనపాద్బాభ్రవః పథ స్సౌభరా త్పన్థా స్సౌభరో౽
యాస్యా దాఙ్గిరసా దయాస్య ఆఙ్గిరస ఆభూతే స్త్వాష్ట్రా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దాభూతి స్త్వాష్ట్రో విశ్వరూపా త్త్వాష్ట్రా ద్విశ్వరూప స్త్వాష్ట్రోఽశ్విభ్యా మశ్వినౌ దధీచ ఆథర్వణా ద్దధ్యఙ్ఙాథ ర్వణోఽథర్వణో దైవా దథర్వా దైవో మృత్యోః ప్రాధ్వగ్ంసనా న్మృత్యుః ప్రాధ్వగ్ంసనః ప్రధ్వగ్ంసనాత్ప్రధ్వగ్ంసనః ఏకఋషే రేకఋషి ర్విప్రచిత్తే ర్విప్రచిత్తి ర్వ్యష్టే ర్వ్యష్టి స్సనారోః సనారు స్సనాతనాత్సనాతన స్సనకాత్సనకః పరమేష్ఠినః పరమేష్ఠీ బ్రహ్మణో బ్రహ్మ స్వయమ్భు బ్రహ్మణే నమః.

ఇతి షష్ఠం బ్రాహ్మణమ్.

ఇతి ద్వితీయాధ్యాయ స్సమాప్తః.

హరిః ఓం తత్సత్.

శం. భా. అథేదానీం బ్రహ్మవిద్యార్థస్య మధుకాణ్డస్య వంశః స్తుత్యర్థో బ్రహ్మవిద్యాయాః. మన్త్రశ్చాయం స్వాధ్యాయార్థో జపార్థశ్చ. తత్ర వంశ ఇవ వంశః. యథా వేణుర్వంశః పర్వణః పర్వణో హి భిద్యతే - తద్వదగ్రాత్ప్రభృత్యామూల ప్రాప్తే రయం వంశః. అధ్యాయ చతుష్టయస్యాచార్యపరమ్పరాక్రమో వంశ ఇత్యుచ్యతే. తత్ర ప్రథమాన్తః శిష్యః. పఞ్చమ్యన్త ఆచార్యః.

పరమేష్ఠీ - విరాట్ - బ్రహ్మణః - హిరణ్యగర్భాత్ - తతః పరమాచార్య పరమ్పరా నాస్తి. యత్పునర్బ్రహ్మ - తన్నిత్యం స్వయంభు. తస్మై బ్రహ్మణే స్వయంభువే నమః.

ఇతి ద్వితీయాధ్యాయే షష్ఠబ్రాహ్మణ భాష్యమ్.

ఇతి శ్రీగోవిన్దభగవత్పూజ్యపాదశిష్యస్య పరమహంస పరివ్రాజకాచార్యస్య శ్రీశఙ్కరభగవతః కృతౌ బృహదారణ్యకభాష్యే ద్వితీయోఽధ్యాయః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

షష్ఠ బ్రాహ్మణము.

మధు విద్యా సంప్రదాయప్రవర్తక ఆచార్యపరంపర :-

'అథ వంశః పౌతిమాష్యో గౌపవనాత్ .... గౌతమః
అగ్నివేశ్యాత్ .... కౌశికాయనిః
ఘృతకౌశికాత్ .... పరమేష్ఠీ బ్రహ్మణః
బ్రహ్మ స్వయంభు బ్రహ్మణే నమః.

భా. ప్ర. బ్రహ్మవిద్యాప్రతిపాదకమగు మధుకాండమునకు విద్యావంశము అనగా గురుశిష్యపరంపర బ్రహ్మవిద్యాస్తుతి కొఱకై ఇపుడు చెప్పబడుచున్నది. ఈ మంత్రము స్వాధ్యాయ, జపములకొఱకు అయి యున్నది. వంశః ఇవ వంశః - వెదురునందు పర్వములవలె అగ్రము మొదలుకొని మూలము వఱకు జన్మవంశమునందు పితాపుత్రులు, విద్యావంశమునందు గురుశిష్యులు పేర్కొనబడుదురు. పౌతిమాష్యః గౌపవనాత్-పౌతిమాష్యుడు గౌపవనుని వలన విద్య నభ్యసించెను. ప్రథమాంత పదము శిష్యుని, పంచమ్యంతపదము ఆచార్యుని బోధించును.

ఆ గౌపవనుడు పౌతిమాష్యుని వలనను, పౌతిమాష్యుడు గౌపవనుని వలనను, గౌపవనుడు కౌశికుని వలనను, కౌశికుడు కౌండిన్యుని వలనను, కౌండిన్యుడు శాండిల్యుని వలనను, శాండిల్యుడు కౌశికుడు, గౌతముడు అను ఆచార్యద్వయము వలనను, గౌతముడు అగ్నివేశ్యుని వలనను, అగ్నివేశ్యుడు శాండిల్యుడు, ఆనభిమ్లాతుడు అను ఇరువురు ఆచార్యుల వలనను, ఆనభిమ్లాతుడు ఆనభిమ్లాతునివలనను, ఆనభిమ్లాతుడు ఆనభిమ్లాతుని వలనను, ఆనభిమ్లాతుడు గౌతముని వలనను, గౌతముడు సైతవ, ప్రాచీనయోగ్యుల వలనను, సైతవ, ప్రాచీనయోగ్యులు పారాశర్యుని వలనను, పారాశర్యుడు భైజవాపాయనుని వలనను, భైజవాపాయనుడు కౌశికాయని వలనను, కౌశికాయని ఘృతకౌశికుని వలనను, ఘృతకౌశికుడు పారాశర్యాయనుని వలనను, పారాశర్యాయనుడు పారాశర్యుని వలనను, పారాశర్యుడు జాతూకర్ణుని వలనను, జాతూకర్ణుడు ఆసురాయణుని వలనను మఱియు యాస్కుని వలనను, ఆసురాయణుడు త్రైవణి వలనను, త్రైవణి ఔపజంధని వలనను, ఔపజంధని ఆసురి వలనను, ఆసురి భారద్వాజుని వలనను, భారద్వాజుడు ఆత్రేయుని వలనను,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆత్రేయుడు మాండి వలనను, మాండి గౌతముని వలనను, గౌతముడు గౌతముని వలనను, గౌతముడు వాత్స్యుని వలనను, వాత్స్యుడు శాండిల్యుని వలనను, శాండిల్యుడు కైశోర్య కాప్యుని వలనను, కైశోర్యకాప్యుడు కుమారహారితుని వలనను, కుమారహారితుడు గాలవుని వలనను, గాలవుడు విదర్భీకౌండిన్యుని వలనను, విదర్భీకౌండిన్యుడు వత్సనపాతుడగు బాభ్రవుని వలనను, వత్సనపాత బాభ్రవుడు సౌభరపథుని వలనను, సౌభరపథుడు అయాస్య ఆంగిరసుని వలనను, అయాస్య ఆంగిరసుడు త్వాష్ట్రుడగు ఆభూతి వలనను, త్వాష్ట్రాభూతి త్వాష్ట్ర విశ్వరూపుని వలనను, త్వాష్ట్ర విశ్వరూపుడు అశ్వినీదేవతల వలనను, అశ్వినీదేవతలు ఆథర్వణుడగు దధ్యఙ్ మహర్షి వలనను, దధ్యఙ్ ఆథర్వణుడు దైవాథర్వుని వలనను, దైవుడు ప్రాధ్వంసన మృత్యువు వలనను, ప్రాధ్వంసన మృత్యువు ప్రధ్వంసనుని వలనను, ప్రధ్వంసనుడు ఏకర్షి వలనను, ఏకర్షి విప్రచిత్తి వలనను, విప్రచిత్తి వ్యష్టివలనను, వ్యష్టి సనారుపు వలనను, సనారువు సనాతనుని వలనను, సనాతనుడు సనకుని వలనను, సనకుడు పరమేష్ఠి (విరాట్) వలనను, పరమేష్ఠి, హిరణ్యగర్భ బ్రహ్మ వలనను బ్రహ్మవిద్యను గ్రహించిరి. బ్రహ్మ స్వయంభువు. ఆ హిరణ్యగర్భ బ్రహ్మ పరమేశ్వరానుగ్రహముచే బుద్ధియందు స్వయముగా భాసించిన వేదములు కలవాడు. మఱియొక ఆచార్యుడు ఆయనకు లేడు. 'బ్రహ్మణే నమః - వేదమునకు, వేదరూపముగానున్న పరబ్రహ్మకు (పరమేశ్వరునికి) నమస్కారము.

షష్ఠ బ్రాహ్మణము సమాప్తము

హరిః ఓం తత్సత్.

శ్రీ గోవింద భగవత్పూజ్యపాద శిష్యులు
పరమహంస పరివ్రాజకాచార్యులు నగు
శ్రీ శంకర భగవత్పాదుల
కృతి యగు
బృహదారణ్యకోపనిషద్భాష్యమునందలి
ద్వితీయాధ్యాయమునకు
భావప్రకాశికాఽఽఖ్య వివరణము సమాప్తము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్వితీయాధ్యాయార్థసార సంగ్రహము

ప్రథమ బ్రాహ్మణము

అజాతశత్రు బ్రాహ్మణము

"ఆత్మేత్యేవోపాసీత"

ఆత్మను గురించి తెలిసికొనవలెను. "ఏకధైవానుద్రష్టవ్యమ్" ఏకరూపము గానే, ఆత్మతత్త్వమును దర్శింపవలయును. ఈ ఆత్మతత్త్వము బ్రహ్మవిద్యావిషయము. సాధ్య సాధనాది భేదముతో పూర్వాధ్యాయమున అవిద్యావిషయము వివరింపబడినది. ఆ అవిద్యావిషయములు రెండు విధములు. మొదటిది - గృహమునకు స్తంభాదులవలె లోపల నుండునట్టి ప్రాణము. అమృతస్వభావము కలది, సూక్ష్మశరీర సమష్టిరూపము, ప్రకాశము కలది. రెండవది-ప్రకాశరహితము, ఉత్పత్తి నాశములు కలది, గృహము నకు గడ్డి, రెల్లు మొదలగు ఆచ్ఛాదనములతో పోలిక గలది. స్థూలశరీరరూపమై సత్యమని వ్యవహరింపబడునట్టిది. ఈ స్థూల శరీరముచేత అమృతమైన ఆంతర ప్రాణము ఆచ్ఛాదితమై యున్నది. ఆ ప్రాణమే పశు, పక్షి, మనుష్యాది దేహముల యందు, సూర్యచంద్రాదులయందు అనేకరూపములుగా విస్తృతమైయున్నది. "ప్రాణ ఏకో దేవః" పదునాల్గు భువనములను వ్యాపించినది ఈ ప్రాణమే 'ఏకో దేవః' అని కీర్తింపబడినది. ఆ ప్రాణము యొక్క బాహ్యశరీరమే విరాట్ - పంచీకృత పంచ మహాభూత సమష్టిరూపము "అగ్నిర్మూర్ధా చక్షుషీ చంద్ర సూర్యౌ" - 'అగ్నిదేవుడు శిరస్సు: చంద్రసూర్యులు నేత్రములు అను నానారూపములలో వర్ణింపబడినది. ఏకము, అనేకము నగు బ్రహ్మతత్త్వము ఈ ప్రాణమే. దీనికంటె మఱియొకటి ఉత్కృష్ట మైన బ్రహ్మతత్త్వము లేదు. ఇది చైతన్యము కలది. కర్తయు, భోక్తయు నయి యున్నది. కర్మోపాసనాఫలితము లన్నియు, ఈ ప్రాణతత్త్వమునందే లభిం చును. విరాట్‌శరీరుడగు ఈ హిరణ్యగర్భుడే పరతత్త్వము అని అవిద్యావిషయమునే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రహ్మ (ఆత్మ) తత్త్వముగా పొరబడిన గార్గ్యు డను బ్రాహ్మణుడు వక్తగా, ఆత్మ తత్త్వము తెలిసిన అజాతశత్రువు శ్రోతగా ప్రవేశ పెట్టబడుచున్నారు.

ఒకనాడు, విద్యాగర్వితుడగు గార్గ్యుడు కాశిరాజగు అజాతశత్రువు పద్దకు వెళ్ళి, "బ్రహ్మ తే బ్రవాణి" - నీకు నేను బ్రహ్మను గుఱించి చెప్పుదును" అని పలికెను. అందులను, 'జనకుడు, జనకుడు' అని పరుగిడుచున్నారు, నీవు నాయొద్దకు వచ్చి గౌరవించితివి, గోసహస్రమును దానము చేయుచున్నాను. బ్రహ్మతత్త్వమును వివరింపుము అని అజాతశత్రువు పలికెను. సూర్యమండలమునందును చక్షుస్సునందును, అభిమానము గల ఆదిత్యదేవతయే బ్రహ్మ. "ఆదిత్యో బ్రహ్మాహమస్మి" యని ఆ ఆదిత్యబ్రహ్మనే ప్రత్యగాత్మాభేదముతో నేను ఉపాసించుచున్నాను అని, గార్గ్యుడు చెప్పెను. అంత, అజాతశత్రువు ఈ బ్రహ్మ నాకు తెలిసినదే. సర్వప్రాణులకంటె ఉత్కృష్టమై, సర్వభూతములకు శిరస్సుగాను, రాజుగాను ఈ ఆదిత్యబ్రహ్మ యున్నది అని పలికెను.

తరువాత, గార్గ్యుడు చంద్రమండలమునందును, మనస్సునందును అభిమాని యగు దేవతను బ్రహ్మగా నేను ఉపాసించుచున్నాను అని పలుకగా, ఈ దేవత కూడ మహత్త్వము కలవాడు, తెల్లని వస్త్రము కలవాడు, సోమలతారూపుడు ("బృహన్ పాండరవాసాః సోమ రాజా") అని ఈ చంద్రబ్రహ్మను నేను ఉపాసనము చేయుచున్నాను. మఱియొక బ్రహ్మను ఉపదేశింపు మని, అజాతశత్రువు పలికెను.

ఇట్లే గార్గ్యుడు విద్యుత్తునందు, ఆకాశమునందు, వాయువునందు, అగ్నియందు, జలమునందు, ఆదర్శము (అద్దము) నందు అనురణనమునందు, (మార్గమున పయనించునపుడు వెనుకనుండి గతిభేదముచే వినబడునట్టి ధ్వని.) దిక్కులయందు, ఛాయయందు, బుద్ధి (ఆత్మ) యందు అభిమానము గల దేవతలను బ్రహ్మగా నేను ఉపాసించుచున్నాను అని గార్గ్యుడు క్రమముగా ఆ యా బ్రహ్మోపాసనములను చెప్పెను. అపుడు అజాతశత్రువు ఈ బ్రహ్మవిజ్ఞానమునుగూడ పూర్వమే నాకు తెలియునని వివరించెను. అంతట, గార్గ్యుడు మౌనమును వహించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అపుడు అజాతశత్రువు ఇంతియేనా! బ్రహ్మను గుఱించి నీకు తెలిసినది? ఇంతమాత్రము తెలియుట బ్రహ్మ తెలిసినట్లు కాదు అని పలుకగా - గార్గ్యుడు ముఖ్యబ్రహ్మను ఉపదేశింపుడని అజాతశత్రువును ప్రార్థించెను.

ఇచట, గార్గ్యుని బ్రహ్మవిజ్ఞానము ఉపాసనారూపము, అపర బ్రహ్మవిజ్ఞానమై యున్నది. ఆ ఆదిత్యాది బ్రహ్మవిజ్ఞానము అవిద్యావిషయము. అందువలన మోక్ష సాధనము కాదు. అయినను, అభ్యుదయఫలావహము. మఱియు నిష్కామముగా ఆ ఉపాసనలను చేసినపుడు చిత్తైకాగ్రత ద్వారా అది ముఖ్యబ్రహ్మవిజ్ఞానమునకు గూడ ఉపయోగపడును.

అజాతశత్రువు గార్గ్యుని చేయి పుచ్చుకొని, ద్వారదేశమున నిద్రపోవుచున్న పురుషునివద్దకు తీసికొనిపోయెను. రాజు ఆ సుప్తపురుషుని "బృహన్ పాండరవాసః, సోమరాజన్" అను నామములతో పిలిచెను. అతడు నిదురలేవలేదు. చేతితో తట్టి లేపెను. అతడు నిద్రనుండి మేల్కాంచెను.

గార్గ్యుడు బ్రహ్మగా ఉపాసించిన ఆదిత్యాదులందఱును ప్రాణస్వరూపులై యున్నారు. ఆ ప్రాణము నిద్రించు సమయమున గూడ, ఉచ్ఛ్వాస నిఃశ్వాసములతో పని చేయును. అది దేవతారూపము. అందుచేత చేతనారూపమై యుండును. కనుక, నిద్రపోవుచున్న పురుషుని పేరుతో (దేవదత్తాది నామములతో) పిలచినపుడు లేచి కూర్చుండును. చంద్రదేవతకు సంబంధించిన బృహన్, పాండరవాసః; సోమరాజన్, అను నామములతో ప్రాణమే గార్గ్యుని చేత ఉపాసింపబడినది. కాన, ఇవి ప్రాణ నామములే. ఈ నామములతో పిలచినపుడు సుషుప్తిసమయమున ప్రాణము మారు పలుకలేదు. కనుక, ప్రాణము బ్రహ్మ (ఆత్మ) కాదు. గార్గ్యునికి అభిమతమైన ప్రాణబ్రహ్మ సుప్తపురుషుని శరీరమున భోక్త గాదని అజాతశత్రువుచేత ప్రదర్శింపబడినది. ప్రాణమే బ్రహ్మ కానపుడు, ప్రాణాధీనములగు ఇతరేంద్రియములు బ్రహ్మ స్వరూపములు కావని వేఱుగా చెప్పనవసరము లేదు. కొందఱు దేహేంద్రియ సంఘాతమునే భోక్తగా (ఆత్మగా) అంగీకరింపవచ్చునని తలంచుచురు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాని, అది యుక్తము కాదు. ఏలన, ఆ సుప్త పురుషుని శరీరమును ఇటు నటు తట్టి కదల్పకముందు గూడ అది దేహేంద్రియసంఘాతమే అయి యున్నది. అపుడు పలుకలేదు. పేషణానంతరము (చేతితో ఇటు నటు కదిలించిన పిదప) ఆ సంఘాతమున విశేషరూపము ఏర్పడెను. ఎవరో, చైతన్యదీప్తితో అనేక స్ఫురణములతో ఎచ్చటినుండియో వచ్చినట్లు, పరుండుటకు భిన్నముగా కూర్చుండుట, నిలుచుండుట, ఇష్టమగు విషయముల గ్రహించుట, హితప్రాప్తికై, అహిత నివృత్తికై ఆ యా చేష్టల నాచరించుట మొదలగు విశేషరూపములతో ఆ దేహేంద్రియ సంఘాతమును చూచుచున్నాము. ఈ వ్యవహారమంతయు కేవల సంఘాతధర్మము కాదు. సంఘాత వ్యతిరిక్తమగు బ్రహ్మను (ఆత్మను) అంగీకరించినచో, ఉపపన్న మగును. గృహనిర్మాణమునకు మట్టి, ఇటుక, స్తంభము, కొయ్యలు మొదలగునవి గృహస్వామికొఱకు ఒకచోట యుండును. ఆ విధముగా శరీర సంఘాత నిర్మాణము నందు శరీరావయవములు, కర్మేంద్రియములు, జ్ఞానేంద్రియములు యజమానియగు సంఘాతవ్యతిరిక్త బ్రహ్మయొక్క భోగమునకై ఒకచోట చేరినవి. ఈ ప్రాణము కూడ గృహనిర్మాణమున స్తంభములవలె, శరీరము లోపల ఉండి, శరీరమును నిలబెట్టుచున్నది. ఈ భోక్త యగు ఆత్మయే స్వతః సత్తాస్ఫురణములు కలవాడు. జన్మక్షయాది వికారములు లేనివాడు. ఈ ఆత్మయే బ్రహ్మ.

"బ్రహ్మ తే బ్రవాణి" యను ఉపక్రమము సోపాధిక బ్రహ్మ వివరణముతో ప్రారంభమైనది. అయినను. "నైతావతా విదితం భవతి" అను అజాతశత్రువచనము చేత నిరుపాధిక శుద్ధ బ్రహ్మస్వరూపమునందలి తాత్పర్యమును "ఏతావదరే ఖలు అమృతత్వమ్" అను ఉపసంహారము తెలియజేయుచున్నది. ఈ విధముగా ఆదిత్యాది బ్రహ్మలకంటె విలక్షణుడైన విజ్ఞానమయుడు మఱియొకడు (సంఘాత వ్యతిరిక్తుడు-ఆత్మ) యున్నాడని తెలిసెను.

అపుడు అజాతశత్రువు గార్గ్యుని ప్రశ్నించెను-నిద్రనుండి లేచి కూర్చున్న ఈ విజ్ఞానమయపురుషుడు సుషుప్తిసమయమున ఎచట యుండెను? మరల ఎచటనుండి తిరిగి వచ్చెను?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గార్గ్యునకు ఆ ప్రశ్న యందలి భావము బోధపడలేదు. అజాతశత్రువు ఆ ప్రశ్నలకు సమాధానము తానే చెప్ప నారంభించెను. "య ఏష అన్తర్హృదయ ఆకాశః తస్మిన్ శేతే"-హృదయాకాశమున శయనించుచున్నాడు. ఇచట ఆకాశమనగా తన స్వరూపమగు పరమాత్మయే అయియున్నది. సుషుప్తి సమయమున "సతాసౌమ్య తదా సంపన్నో భవతి" అను శ్రుతి జీవుడు పరమాత్మతో కలియుచున్నాడని చెప్పు చున్నది. సుషుప్తియందు జీవాత్మకు స్థూల సూక్ష్మ శరీరోపాధిసంబధము (అభిమానము) వీడి, అసంసారి స్వభావముతో ప్రకటమగుచున్నాడు. అదియే, జీవునకు స్వస్వరూపము. "అయం స్వపితి" ఇతడు నిద్రబోవుచున్నాడు అను "స్వపితి" నామము చేత గూడ జీవాత్మకు అసంసారి పరమాత్మ స్వభావము విదిత మగుచున్నది. ఇంతవఱకు ఉపాధి వినిర్ముక్త దశయందు ఆత్మ "అసంసారి స్వభావుడు" అని నిరూపింపబడినది.

అజాతశత్రువు గార్గ్యుని, బ్రహ్మవిజ్ఞానసంపన్నునిగా చేయుటకు పూనుకొనెను. ఆత్మ జాగ్రత్స్వప్నములయందు దేహేంద్రియ మనోవ్యాపారముచే ఉపాధి ధర్మమును ఆరోపించుకొని, సంసారిగా కన్పట్టుచున్నాడు. కాని, సుషుప్తిసమయమున ఏ పనియు చేయుటలేదు, ఏకర్మఫలమును అనుభవించుటలేదు. కావున, అచట ఆత్మ, స్వభావ ముతో ప్రకాశించుచున్నాడు అని, సుప్తపురుషుని ఆధారముగా చేసికొని, ఆత్మతత్త్వ మును బోధించెను.

కాని, శరీరేంద్రియ సంబంధము లేకపోయినను, స్వప్నావస్థయందు జాగ్ర దవస్థయందు వలెనే ఆత్మ, సుఖదుఃఖములను అనుభవించుచున్నట్లు కన్పట్టుచున్నాడు. కనుక, జీవాత్మకు సంసారము స్వాభావికమే. ఔపాధికము కాదు అని యేల భావింప రాదు? అని శంకింపరాదు. స్వప్నమున మహారాజుగా, కల గాంచును, భోగముల ననుభవించును. అవి జాగ్రత్కాలమునందు అనువర్తింపవు గదా! ఈ సుఖ దుఃఖ సంసారము స్వాభావిక మయినచో, ఆత్మతోబాటు ఆ సుఖదుఃఖములు జాగ్రదవస్థ యందును అనువర్తింపవలసి యుండును. అట్లు జరుగుటలేదు. కనుక, అనుస్యూత మగు ఆత్మ, అసంసారియే. ఆత్మకు సంసారము స్వాభావికము కాదు. ఇచట స్వప్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదార్థములు మిథ్యాభూతములు, సత్యములుకావు అని నిరూపించి, మిథ్యాభూతములగు వ్యవహారములతో సంస్పర్శ లేనివాడు ఆత్మ యని విశుద్ధి స్పష్టముగా ప్రదర్శింపబడినది. స్వప్నమున కన్పట్టిన వస్తువులు రథ గజాదులు శరీరము లోపల ఇముడుటకు తావు లేదు. కాన, అవి యథార్థములు కావు, కల్పితములు అని చెప్పబడినవి. ఆ విధముగానే జాగ్రత్పదార్థములు గూడ స్వప్నమునందు అనువర్తించుటలేదు. అవి దృశ్యములు. అందువలన మిథ్యాభూతములే యని గ్రహింపవలయును. దీనివలన ఆత్మ, విజ్ఞానమయుడు, విశుద్ధుడు, వాస్తవముగా క్రియాకారక సంబంధము లేనివాడు అని స్పష్టమగుచున్నది.

"అథ యథా సుషుప్తో భవతి" స్వప్నదర్శనము ఆగిపోయిన తరువాత, అన్తఃకరణము వృత్తిరహిత మగును. ఆత్మ, విషయసంబంధ కాలుష్యమును వీడి, స్వభావస్థితిని పొందును. బాలుడు, మహారాజు, పరిపక్వవిజ్ఞాన సంపన్నుడయిన మహాబ్రాహ్మణుడు ఏరీతిగా పరమ సుఖము ననుభవింతురో, ఆరీతిగానే ఈ విజ్ఞానమయుడు సుషుప్తి సమయమున దుఃఖబాహ్యుడై పరమానందము ననుభవించుచు పరుండును. అపుడు స్వాభావికమగు ఆత్మస్వరూపమున నున్నందున, సంసారధర్మాతీతుడుగా నుండును. ఈ సుషుప్తాత్మకు దృష్టాంతములుగా జాగ్రద్దశలోనే ఎక్కువగా సుఖమనుభవించు బాల, మహారాజ, బ్రాహ్మణులను పేర్కొనవచ్చును. ఇంతవఱకు "క్వ ఏషః తదాఽభూత్" అను ప్రశ్నకు సమాధానము ఈయబడినది. మఱియు, ఈ విజ్ఞానమయుడు స్వభావముచేత విశుద్ధుడు, అసంసారి యనియు, చెప్పబడినది. ఇకమీదట "కుతః ఏతదాగాత్" ఎచట నుండి ఇతడు బయలుదేరివచ్చెను ? అను రెండవ ప్రశ్నకు ప్రత్యుత్తరముగా తరువాతి ఖండిక ప్రారంభమగుచున్నది.

వెళ్లిన స్థానమునుండియే, తిరిగివత్తురు గదా! తెలిసిన విషయమును మరల ప్రశ్నించుటలో భావమేమి ? నిజమే. లోకమున గ్రామాంతరమునుండి తిరిగివచ్చునపుడు అవధిభూతమగు గ్రామము వేఱు, తిరిగివచ్చునట్టి వ్యక్తి వేఱు అని స్ఫురించును. ఇచట పూర్వము "క్వ ఏష తదాఽభూత్" అను ప్రశ్నకు తనయందే తాను చేరెనని, ఆధార ఆధేయములకు భేదములేదని చెప్పబడినది. అటులనే తననుండియే తాను తిరిగి వచ్చుచున్నాడు అని సమాధానము చెప్పుటలో ఆత్మస్వభావము క్రియాకారకఫలవర్జితము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనియు అవిద్యాకల్పిత ద్వైతముచే వినిర్ముక్తమగు అఖండబ్రహ్మస్వరూపమనియు ప్రతిపాదించుట అభిమతము. ఆత్మయొక్క యథార్థస్వరూపము అత్యంత విశుద్ధమగు అద్వయ బ్రహ్మయే యని "బ్రహ్మ జ్ఞాపయిష్యామి" యని పలికిన అజాతశత్రువు ఆత్మ తత్త్వమునే బ్రహ్మగా బోధించుటజరిగినది. సాలీడు తన శరీరములో నుండి దారమును వెలికి తీసి, గూడును సృజించినటుల, పెద్ద వహ్నికణమునుండి విస్ఫులింగములు (మిణుగురులు) బయల్వెడలినటుల, ఈ ఆత్మనుండియే ప్రాణములు, (వాగాదీంద్రియ ములు) లోకములు, దేవతలు, సర్వభూతములు ఉద్భవించుచున్నవి. ఆ ఆత్మకు "సత్యస్య సత్యమ్" అని రహస్యనామము (ఉపనిషత్) అయియున్నది. "ప్రాణా వై సత్యమ్, తేషా మేష సత్యమ్" ప్రాణములు (జగత్తు) మొదటి సత్యము కాగా, కారణమగు బ్రహ్మ అంతకంటె పరమ సత్యము. ఆత్మనుండి ప్రాణాదులు పుట్టినవని చెప్పుటలో తాత్పర్యము - ఈ జగత్తు కార్యము, కారణాత్మకము గనుక, ఆత్మ స్వరూపమే యని, ఆత్మాద్వయమును ప్రతిపాదించుటయై యున్నది.

అజాతశత్రువు సుప్తపురుషునివద్దకు గార్గ్యుని తీసుకొనివెళ్ళి, ఆత్మోపదేశము చేసినాడు గదా! ఈ ఆత్మ, విషయభోగముల ననుభవించు సంసారి యగు జీవాత్మయా? లేక అసంసారి పరమాత్మయా? అను ప్రశ్న ఉదయించుచున్నది. ఇచట మూడు పక్షములు గలవు. అందు మొదటి పక్షము-జీవుడే సృష్టికర్త. జీవునికంటె వేఱుగా ఈశ్వరుడనువాడు లేడు. అజాతశత్రువు ఉపదేశించినది కూడ జీవాత్మనే. ఇక రెండవ పక్షము-అల్పజ్ఞానశక్తి గల జీవాత్మ గిరి, నదీ, సముద్ర, గ్రహ, నక్షత్రాదు లతో గూడిన ఈ జగత్తును సృజింపజాలడు. "యః సర్వజ్ఞః సర్వవిత్" ఎవడు సర్వజ్ఞుడో, సూర్యచంద్రాదులు కూడ, ఎవరి యాజ్ఞకు లోనై వర్తించుచుందురో, అట్టి ఈశ్వరుడు (పరమాత్మ) జగత్తుయొక్క సృష్టి స్థితి లయములకు కారణమై యున్నాడు. "ఆత్మేత్యేవోపాసీత" "అస్మాదాత్మనః సర్వే ప్రాణాః" అను స్థలముల యందు ఆత్మశబ్దముచేత పరమాత్మనే గ్రహింపవలయును. ఆ ఈశ్వరుని పుష్పాంజలి, స్తుతి, నమస్కార, ప్రదక్షిణ, ధ్యానాదులచే ఆరాధింపవలయును. జీవుడు ఈశ్వరుని కంటె భిన్నమైనవాడు అనునది రెండవపక్షము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇక మూడవ పక్షము - "పురశ్చక్రే ద్విపదః" "రూపం రూపం ప్రతిరూపో బభూవ," "అనేన జీవేనాత్మనా అనుప్రవిశ్య" మొదలగు శ్రుతులు పరమాత్మయే బ్రహ్మాది స్తంబపర్యంత ప్రాణిదేహములయందు జీవరూపముగా ప్రవేశించెను అని చెప్పుచున్నవి. దేహములయందు "నేను" అని వ్యవహరింపబడు ప్రత్యగాత్మ స్వరూపుడగు శివుడు సర్వాంతర్యామి, పరమాత్మస్వరూపుడే. పరమాత్మ కంటె వేఱుగా మఱియొక ఆత్మ లేదు. "నాన్యోఽతోఽస్తి ద్రష్టా" యను శ్రుతి ఈవిషయమును చెప్పుచున్నది. శ్రుతులయందు అంతట బ్రహ్మయందు ఆత్మశబ్దము ప్రయోగింపబడుట వలన, ఆత్మ బ్రహ్మస్వరూపుడే అయి యున్నాడు. జీవాత్మ పరమాత్మ భేదము శ్రుతి సమ్మతము కాదు. కనుక ప్రత్యగాత్మలందఱును బ్రహ్మ (పరమాత్మ) స్వరూపులని ఉపనిషత్తాత్పర్యముగా గ్రహించుట యుక్తము.

అటులయినచో, జీవుని సంసారదుఃఖము పరమాత్మకు ప్రాప్తించునుగదా! మఱియు, జీవులందఱును పరమాత్మయే అయినచో, శ్రవణాది సాధనోపదేశము నిరుపయోగ మగును.

కొందఱు ఈ దోషములను పరిహరించుటకై జీవుడు పరమాత్మయొక్క వికారము, లేక ఏకదేశము, అంశ యని పరమాత్మతో కొంత భేదము నంగీకరించి సమాధానము చెప్పుటకు ప్రయత్నించుచున్నారు. కాని "తత్త్వమసి" ఇత్యాది శ్రుతుల యందు జీవునకు పరమాత్మయొక్క పూర్ణస్వరూపముతో ఏకత్వమే చెప్పబడినది. ఉప నిషత్తులయందు "ఏకమేవాద్వితీయమ్" "ఆత్మైవేదం సర్వమ్" మొదలగు వాక్యములచే ఆత్మైకత్వమునందే తాత్పర్యము కన్పట్టుటచే ఈషణ్మాత్రమయినను, భేదమునకు తావు లేనందున వికార, అంశ, అవయవపక్షములు యుక్తములు కావు. అటులయినచో పరమాత్మకు అనిత్యత్వము వాటిల్లును. బోయ కులమునందు దైవవశమున చేరి, పెరిగిన రాజకుమారుడు విజ్ఞుడు చేసిన ఉపదేశము వలన, తాను రాజకుమారుడనని గ్రహించి, రాజ్యమునకు వచ్చి, పరిపాలన చేసెను. ఆ విధముగా దేహేంద్రియ సంఘాతమునందు జేరి పెరిగి, పరమాత్మభావన మఱచిపోయిన జీవుడు ఆచార్యోపదేశానంతరము "నేను పరమాత్మస్వరూపుడను" అని గ్రహించి సుఖాను భవమును (పరమానందమును) అనుభవించుచున్నాడు అని గ్రహించినచో, భేదమునకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తాపు లేని స్వరూపైకత్వము సిద్ధించునున్నది. ఆత్మభేదము లేకయే శరీరాన్తఃకరణ ఉపాధి భేదము చేత సుఖదుఃఖాది వ్యవహారవ్యవస్థ ఉపపన్నమగును. ఆత్మైకత్వ సిద్ధాంతమునకు విరోధము లేదు. ఈ ఆత్మైకత్వ సాక్షాత్కారమునకు పూర్వము కర్మకాండప్రామాణ్యము కలదు. అనగా పాపపుణ్యకర్మానుసారముగా నియతములగు ఫలములను (పశు,పుత్ర, ఐశ్వర్యాదులను) జీవులు అనుభవింతురు. - ఈ మూడవ పక్షమున ఈశ్వరుడున్నాడు, జీవులును ఉన్నారు. ఒకే ఆత్మనుండి ఉపాధిభేదముచే రూపములు ఏర్పడినవి. పరమాత్మయే జీవాత్మ. ఆత్మతత్త్వమున భేదము లేదు. ఆ ఆత్మైకత్మమును గ్రహించుటవలన, పరమ పురుషార్థము లభించును. "అయమాత్మా బ్రహ్మ"-ఈ ఆత్మయే బ్రహ్మ. ఈ పరబ్రహ్మకే "సత్యస్య సత్యమ్" అను రహస్యనామము వర్తించును.

ప్రథమ బ్రాహ్మణము సమాప్తము.

ద్వితీయ బ్రాహ్మణము.

శిశు బ్రాహ్మణము.

"యో హ వై శిశుం సాధానం సప్రత్యాధానం సస్థూణం సదామం వేద"

బ్రహ్మను గురించి తెలిపెదను అని అజాతశత్రువు చెప్పియున్నాడు. ఆ బ్రహ్మకే "సత్యస్య సత్యమ్" అను నామమని, ప్రాణములు సత్యము, వెనుక చెప్పబడినది. బ్రహ్మోపనిషత్ ప్రసంగమున, ప్రాసంగికముగ ప్రాణము యొక్క ఉపనిషత్తులు గూడ చెప్పబడుచున్నవి.

ఎవడైతే ఈ శిశువును ఆధాన ప్రత్యాధానములతోను, స్థూణదామములతోను తెలిసికొనునో, అతడు తనను ద్వేషించు (ఏడుగురు) శత్రువులను నశింపజేయు చున్నాడు. శరీరమునందలి ప్రాణవాయువే ఈ శిశువు. శరీరమే ఆధానము (స్థానము). శిరస్సు ప్రత్యాధానము (గోళక స్థానము). ప్రాణశక్తి (బలము) స్థూణము (స్తంభము). అన్నము దామ. అనగా బంధన రజ్జువు.

ప్రాణము శరీరమునందున్నప్పుడే ఇంద్రియములు పనిచేయగల్గును. ఆహారము ప్రాణస్థితికి, శరీరధారణమునకు రెంటికిని ఉపయోగపడుచు బంధించుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ ప్రాణ శిశువునకు చక్షుస్సునందు కొన్ని ఉపనిషత్తులు అనగా ఉపాసనలు చెప్పబడుచున్నవి. రుద్రుడు కంటియందు ప్రసిద్ధముగా కన్పించునట్టి ఎఱ్ఱని రేఖలతో ఈ ప్రాణమును ఆరాధించుచున్నాడు. ఆ కంటియందే పొగ గ్రమ్మినపుడు వచ్చు కన్నీటిధారలతో పర్జన్యదేవత ప్రాణము నుపాసించుచున్నాడు. ఇటులనే దర్శనశక్తి చేత ఆదిత్యుడు, కృష్ణవర్ణముతో అగ్ని, శుక్ల వర్ణముతో ఇంద్రుడు, క్రింది రెప్పతో పృథివీదేవత ఈ ఏడుగురు ప్రాణమును ఎల్లప్పుడు ఉపాసించుచున్నారు. ఈ శిరస్సమీపమున సప్త ఋషులున్నారు. సప్తప్రాణములే సప్త ఋషులు. రెండు చెవులు, రెండు కన్నులు, రెండు నాసారంధ్రములు, ఆస్యము (నోరు) ఈ ఏడును సప్త ప్రాణములు. వాక్కు ఎనిమిదవ ప్రాణము. ప్రాణదేవతకు శిరస్సునందున్న రెండు కర్ణములు గౌతమ- భరద్వాజులు, రెండు కన్నులు విశ్వామిత్ర-జమదగ్నులు, రెండు నాసికారంధ్రములు వశిష్ఠ- కశ్యపులు, వాక్కు అత్రి, ఈ విధముగా ప్రాణదేవతో పాసన చేసినవాడు భోగ్యసంపత్ సమృద్ధి గలవాడగును.

ద్వితీయ బ్రాహ్మణము సమాప్తము.

తృతీయ బ్రాహ్మణము

మూర్తామూర్త బ్రాహ్మణము

"ద్వే వావ బ్రహ్మణో రూపే మూర్తం చైవ అమూర్తం చ."

పూర్వము "సత్యస్య సత్యమ్" "ప్రాణా వై సత్యమ్" "తేషా మేష సత్యమ్" అని ప్రాణములు సత్యములుగాను, బ్రహ్మ సత్యముగాను, (పరమ సత్యము) చెప్ప బడినది. ఇపుడు ఆ ప్రాణముల స్వరూపములు ఎట్టివో, వాటికి సత్యత్వ మెటులనో చెప్పబడుచున్నది.

పంచభూతములు, వానిచే ఏర్పడిన శరీరేంద్రియములు, ప్రాణసంజ్ఞ కలవి. ఇవి సత్యములు. పరమసత్యమగు బ్రహ్మను గ్రహించుటకు ఉపాధులుగా నున్నవి. ఈ ఉపాధిద్వారమున నిషేధముఖముగా "నేతి నేతి" యని శ్రుతిచే పరమార్థ సత్యమగు పరబ్రహ్మస్వరూపము నిర్ధారణ చేయబడుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రహ్మకు రెండే రూపములు కలవు. ఒకటి మూర్తము-భూతత్రయాత్మకము. (పృథివీ, జల, అగ్నిభూతములు). రెండవ రూపము అమూర్తము అనగా, వాయువు, ఆకాశములు. ఈ పంచభూతములతో ఏర్పడిన శరీరేంద్రియములతో చేరియున్న బ్రహ్మ సోపాధికము. క్రియాకారకఫల వాసనారూపములతో సర్వ వ్యవహారములకు ఆస్పదమైనది సవిశేషబ్రహ్మవస్తువై యున్నది. ఇక అజరము, అమృతము, అభయము, అవాఙ్మనసగోచరము నగు నిరుపాధిక బ్రహ్మ 'నేతి నేతి' శ్రుతులచే సమ్యగ్దర్శనమునకు విషయమై యున్నది.

"రూప్యతేఽనేనేతి రూపం లక్షణమ్" - బ్రహ్మను గ్రహించుటకు ఆరోపిత మగు ఈ మూర్తామూర్తరూపద్వయము ఉపయోగపడుచున్నది. బ్రహ్మవస్తువు స్వతః, అరూపమై యున్నది. అరూపమగు బ్రహ్మ చక్షురాదీంద్రియములచే గ్రహించుటకు వీలుపడదు. కనుక, మూర్తామూర్త పంచభూతముల ద్వారా ఆ బ్రహ్మను తెలిసికొనుటకు ప్రయత్నింపవలయును.

మూర్తమునకు మర్త్యత్వము, పరిచ్ఛిన్నత్వము, ఇంద్రియగ్రాహ్యత్వము అనునవి ధర్మములు. అమూర్తమునకు అమృతత్వము, వ్యాపిత్వము, పరోక్షత్వము అనునవి ధర్మములు. మూర్తరూపసారమే ఆకాశమున ప్రకాశించుచున్న సూర్య మండలము. అమూర్తసారము ఆదిత్యమండలార్గత పురుషుడు (హిరణ్యగర్భ శరీరము). కొందఱు హిరణ్యగర్భవిజ్ఞానాత్మ, చేతనుడు అని వ్యాఖ్యానము చేసిరి. లింగశరీరాత్మక మయిన హిరణ్యగర్భచేతనోపాధిని గ్రహించుట యుక్తము. భూతములు జడములు గనుక, వాని సారము జడమగు శరీరము (మండలము) గా గ్రహించుట యుక్తము. శరీరమునందు గూడ, పురుషశబ్దప్రయోగము "య ఇమాన్ సప్త పురుషాన్ ఏకం పురుషం కరవామ" అను శ్రుతి యందు కలదు. త్వక్, చక్షుస్, శ్రోత్ర, జిహ్వా, ఘ్రాణ, వాఙ్మనస్సులు - సప్త పురుషులు, ఏక పురుషునిగా లింగ శరీరముగా కార్యనిర్వహణకొఱకు చేసినట్లు లింగశరీరమునందు పురుషశబ్ద ప్రయోగము కన్పించుచున్నది. అధ్యాత్మము (శరీరమున) మూర్తసారము చక్షువు. (గోళకము). అమూర్తసారము ప్రాణము. ప్రాణము లింగశరీరములో చేరినది. స్థూల సూక్ష్మ శరీరములలో సూక్ష్మశరీరము ప్రధానమైనది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తస్య హ ఏతస్య పురుషస్య రూపం యథా మహారజనం వాసః యథా పాండ్వావికం, యథేంద్రగోపః యథాఽగ్న్యర్చిః యథా పుణ్డరీకం, యథా సకృ ద్విద్యుత్........అథాత ఆదేశః నేతి నేతి....సత్యస్య సత్యమ్ ఇతి ప్రాణావై సత్యమ్. తేషా మేష సత్యమ్".

ఇపుడు కరణస్వరూపమైన ప్రాణము (లింగశరీరము) యొక్క రూపము చెప్పబడుచున్నది. ఈ లింగశరీరము వాసనా (సంస్కార) మయము. మూర్తామూర్త వాసనలతో జీవసంబంధముచే నేర్పడిన బుద్ధియొక్క రూపమై యున్నది. ఇది విచిత్రము (నానారూపము.). ఆత్మవలె ఏకరూపము కాదు. పత్ర కుడ్యాదులయందు చిత్రములవలె నానారూపములతో నుండును. అందఱకు వ్యామోహము కలిగించుచున్నది.

ఈ బుద్ధిరూపమే ఆత్మ (ప్రధానము) యని బౌద్ధులు, ఆత్మ, ద్రవ్యమునకు గుణమని తార్కికులు, గుణత్రయాత్మకమయిన ప్రధానమును ఆశ్రయించునది, ఆత్మకు భోగ, మోక్షము లొసంగునది యని సాంఖ్యులు భ్రమ చెందిరి. మఱికొందఱు మఱియొక ప్రక్రియను రచించి, ఇదియే ఉపనిషదర్థమని వ్యాఖ్యానించిరి.

మూర్తామూర్తములు ఒక రాశి. పరమాత్మ ఉత్తమ రాశి. ఆ రెండు రాశులకంటె భిన్నముగా మధ్యలో మూడవ రాశి కర్తృ భోక్తృ విజ్ఞానమయుడు, విద్యా కర్మ పూర్వప్రజ్ఞాసముదాయరూపుడు. ఈ జీవాత్మ యొక్క విద్యాకర్మపూర్వప్రజ్ఞల వలననే మూర్తామూర్తరాశి మొదటిది యేర్పడును. పరమాత్మైకదేశమే విజ్ఞానాత్మ. తాను స్వయముగా నిర్గుణుడైనను, పుష్పములు దూరమైనను, పుష్పాశ్రయమగు గంధము పుటపాకతైలమును సంక్రమించినటుల, లింగశరీరమునుండి సంక్రమించిన గుణముచే సగుణుడు అగుచున్నాడు. అటులనే, నిష్క్రియుడయ్యును, లింగశరీర కర్మచే కర్త యగుచు, భోక్తయై బంధమునకు లోనగుచున్నాడు. విద్యచే అవిద్యను నివర్తింపజేసి కొని ముక్తిని పొందుచున్నాడు.

ఈ రాశిత్రయ కల్పనము ఆపాతరణీయముగా కన్పించినను, ఉపనిషత్తునందు చెప్పబడలేదు. న్యాయవిరోధమును గూడ వారు గమనించలేదు. పరమాత్మైకదేశము విజ్ఞానాత్మ యని చెప్పినపుడు పరమాత్మకు సావయవత్వ, సంసారిత్వాది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దోషములు ప్రసక్తములగును. విజ్ఞానాత్మకు పరమాత్మతో భేదమునే అంగీకరించినచో, పరమాత్మ - జీవాత్మల ఏకత్వ సిద్ధాంతమునకు విరోధము కల్గును. లింగశరీరమునుండి పుష్పగంధ పుటపాక తైలన్యాయమున గుణములు సంక్రమించుట గూడ యుక్తము కాదు. ద్రవ్యమును వీడి, గుణము స్వతంత్రముగా మఱియొక స్థానమును ప్రవేశింపదు. తైలమునందు గంధాశ్రయపుష్ప రేణువులు నైరంతర్యముగా ఉండును. కనుక, స్వతః నిర్గుణుడైన విజ్ఞానాత్మ, లింగశరీరము వలన సగుణుడు కానేరడు. మఱియు బ్రహ్మకు మూర్తామూర్తరూపములు రెండే చెప్పబడినవి. ఈ విజ్ఞానాత్మనుగూడ, ప్రత్యేకరాశిగా అంగీకరించినచో, పరమాత్మకు మూడురూపములు చెప్పవలసి యుండును. కనుక, వాసనాశ్రయము అమూర్త రసమగు లింగశరీరమే గాని, విజ్ఞానాత్మ కాదు. మఱియు "బ్రహ్మ జ్ఞాపయిష్యామి" యని బ్రహ్మను బోధించుట ప్రకృతమున ప్రసక్తము. ఈ విజ్ఞానాత్మనే రూపి (బ్రహ్మ)గా "విజ్ఞాతార మరే కేన విజానీయాత్, య ఏష నేతి నేతి" యని ఉపసంహారము చేయుట కన్పడుచున్నది. వాసనాశ్రయుడే విజ్ఞానాత్మ యయినచో, సంసారియగు జీవునకు శుద్ధ బ్రహ్మ స్వరూపత్వము పొసగదు. "ఆత్మాన మేవ అహం బ్రహ్మాస్మి న బిభేతి కుతశ్చన" యని బ్రహ్మాత్మైక్యముగాని, అభయప్రాప్తిరూప ఫలము గాని సంగతము కాదు. కాన, వాసనాశ్రయము లింగశరీరమే.

"యథా మహారజనమ్" - లోకమున పసుపు చేత వస్త్రము రంగు చేయబడినటుల, స్రక్చందనాది విషయ సన్నిధానమున చిత్తము రంజితమగును. అపుడు "రక్తః పురుషః" యని వ్యవహరింపబడును. ఇట్లే తెల్లని ధావళి, వర్షాకాలమున ఎఱ్ఱని పురుగులు, అగ్నిజ్వాల, తెల్లని పద్మము, తళుకుమని మెఱసిన మెఱపు మొదలైనవి వాసనారూపములకు ఉదాహరణములు. ఈ చిత్తవాసనలు అసంఖ్యాకములు. అవ్యాకృతమునుండి ప్రాదుర్భవించిన హిరణ్యగర్భునకు ఈ జగద్వాసనారూపము మెఱుపు మెఱసినట్లుగా మొదట స్ఫురించును. ఉపాధిప్రాధాన్యముతో వాసనామయుడగు ఆ హిరణ్యగర్భుడు ఖ్యాతి గలవాడు. ఈ విషయమును తెలిసికొనినవారు గూడ ఖ్యాతి నొందెదరు. "ప్రాణా వై సత్యమ్" అనుచోట ప్రాణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శబ్దముచేత చతుర్దశ భువనాత్మకుడగు హిరణ్యగర్భుడు (నిఖిల జగదాత్మకుడు) గ్రహింపబడుచున్నాడు. "సత్యస్య సత్యమ్" - పరబ్రహ్మనామధేయమునందు "సత్యస్య" యను షష్ఠ్యన్తమగు 'సత్య'పదమునకు అర్థము ఈ హిరణ్యగర్భ స్వరూపము.

"అథాఽత ఆదేశో నేతి నేతి నహ్యేతస్మాదితి నేతి అన్యత్పరమస్తి" - ఇచట పరమ సత్యమగు పరబ్రహ్మ స్వరూపము "నేతి నేతి" యని నిర్దేశించి చెప్పబడుచున్నది. ఈ జగత్తు వ్యావహారిక సత్యము కాగా ఈ జగత్తును ఆధారముగా చేసికొని పరబ్రహ్మ వస్తువు నిర్దేశింపబడినది. ఎట్లనగా - "నేతి" యనుచోట న + ఇతి అని పదవిభాగము. 'ఇతి' పదమునకు "ఇదం దృశ్యమ్" అని అర్థము. 'నేతి నేతి' యనగా, 'ఇదం న, ఇదం న,' - ఇది కాదు ఇది కాదు అని వీప్సతో ద్విరుక్తితో నిఖిల దృశ్య నిషేధముచే ఉపలక్షితమగు స్వరూపము చెప్పబడుచున్నది. నామరూప, కర్మభేద, గుణక్రియారహితమైన, విశేషములు లేని నిర్విశేష బ్రహ్మవస్తువు 'నేతి' శబ్దార్థము.

'నేతి నేతి' యను బ్రహ్మనిర్దేశమునందు నకారద్వయము వ్యాప్త్యర్థకము. "యత్ యత్ దృశ్యం తత్ తత్ న" అని నిఖిల దృశ్యనిషేధముతో అవిషయ, స్వప్రకాశ ఆత్మస్వరూపమే బ్రహ్మగా బోధింపబడుచున్నది. దృశ్యాభావము మాత్రమే బోధింపబడలేదు. మహాసన్నాహముతో బ్రహ్మను ఉపదేశించెదనని పూనుకొని, 'నేతి నేతి' యని ఈ విధముగా బ్రహ్మను నిర్దేశించుట యుక్తమా ? అని సందేహింపనవసరములేదు. బ్రహ్మను బోధించుటకు ఇంతకంటె మఱియొక మార్గము లేదు. శుద్ధమగు బ్రహ్మ దృశ్యనిషేధమునకు అధిష్ఠానముగా బోధింపబడినది. "సత్యస్య సత్యమ్" అను ఉపనిషత్తు కూడ వ్యావహారిక సత్య (ప్రాణ) ముల కంటె శ్రేష్ఠమైన పరమార్థసత్యముగా పరబ్రహ్మను బోధించుచున్నది.

తృతీయ బ్రాహ్మణము సమాప్తము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అథ చతుర్థ బ్రాహ్మణము

మైత్రేయీ బ్రాహ్మణము

మైత్రేయీ యాజ్ఞవల్క్య సంవాదము లోకోత్తరముగా ఇందు వర్ణింపబడినది. ఆత్మవస్తువు పుత్ర, దార, ధనాదుల కంటె మిక్కిలి ప్రేమాస్పదమైనది. "ఆత్మా వాఽరే ద్రష్టవ్యః" అని ఆత్మదర్శనమే ముక్తిసాధనము అని చెప్పబడుచున్నది. పూర్వము "అన్యోఽసౌ అన్యోఽహమస్మి న స వేద" అని ప్రారంభించి, అవిద్యా విషయమగు చాతుర్వర్ణ్యవిభాగరూపమైన పాంక్త కర్మ, దేవతోపాసనలక్షణములతో నామ రూప కర్మాత్మక సంసారస్వభావము వర్ణింపబడినది. శాస్త్రీయ కర్మఫలము ఉత్కర్షతో కూడినదై బ్రహ్మలోకాన్తము, అపకర్షతో కూడినదై స్థావరాన్తమునయి యుండును. ఆ కర్మఫలమునందు వైరాగ్యము గలవానికే బ్రహ్మవిద్యయందు అధికారము అని యిచట వివరింపబడుచున్నది. కొందఱు, బ్రహ్మజ్ఞానికి గూడ పుత్ర, విత్త, దారేషణలు ఉండవచ్చునని అభిప్రాయపడుచున్నారు. బృహదారణ్యకము ఆ యభిప్రాయమును సమ్మతింపదు. మఱియు ఈ మైత్రేయీ బ్రాహ్మణమున బ్రహ్మ విద్యకు అంగముగా పారివ్రాజ్యము (సంన్యాసము) విధింపబడుచున్నది. షష్ఠాధ్యాయాన్తమున "కర్మీ సన్ యాజ్ఞవల్క్యః "ప్రవవ్రాజ" యని విద్వాంసుడగు యాజ్ఞవల్క్యుడు పారివ్రాజ్యమును స్వీకరించినట్లు చెప్పబడినది. కనుక, కర్మసహితజ్ఞానము ముక్తిహేతువు కాదు. మఱియు (గృహ్య) కర్మాధికారము లేని మైత్రేయికి అమృతత్వ (మోక్ష) సాధనమగు బ్రహ్మవిద్య ఉపదేశింపబడినది. కనుక మోక్షప్రాప్తికి కర్మాపేక్ష లేదు. కేవల జ్ఞానమే సాధనము. "న కర్మణా అమృతత్వస్య తు నాశాఽస్తి విత్తేన" అను వచనము కర్మ, మోక్షమునకు సాధనము గాదని స్పష్టముగా పేర్కొనుచున్నది. మోక్షసాధన జ్ఞానాంగముగా సంన్యాసమును విధింపదలచి ఆఖ్యాయిక ప్రారంభింప బడుచున్నది.

యాజ్ఞవల్క్య మహర్షి భార్య యగు మైత్రేయిని పిలిచి, "నేను సంన్యాసాశ్రమమును స్వీకరింప దలంచుచున్నాను. నేను సంపాదించిన ధనమును కాత్యాయని (రెండవ భార్య) కి, నీకు విభజించి యిత్తుననెను. అపుడు మైత్రేయి ధనముచే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అమృతత్వము (నిర్దుఃఖ పరమ సుఖము) లభించునా? యని ప్రశ్నించెను. యాజ్ఞవల్క్యుడు "నేతి హోవాచ"—లభించదనెను. అయిన, అట్టి సుఖమును చేకూర్చునట్టి జ్ఞానధనమును ప్రసాదింపుడని మైత్రేయి ప్రార్థించెను. అంత యాజ్ఞవల్క్యుడు సంతోషించి శ్రద్ధగా వినుము అని ఆత్మవిద్యను ఉపదేశించెను. "నవాఽరే పత్యుః కామాయ పతిః ప్రియో భవతి ఆత్మనస్తు కామాయ పతిః ప్రియో భవతి" మొదలగు వచనములచే "ఓ మైత్రేయీ! భార్యకు భర్త తనసుఖము కొఱకే ప్రియుడగుచున్నాడు. అట్లే భర్తకు భార్య అతని సుఖముకొఱకే యిష్టమగుచున్నది. ఇట్లే పుత్రులు, విత్తము, సుఖసాధనములన్నియు తమ సుఖముకొఱకు ఉపయోగపడినపుడు మాత్రమే ప్రియములగుచున్నవి" అని ఆత్మమహత్త్వమును మొదట వివరించి, విద్యకు వైరాగ్యము (విషయవిరక్తి) ఆవశ్యకము అని బోధించెను. "ఆత్మా వాఽరే ద్రష్టవ్యః శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః మైత్రేయి!" ఇది ఉపదేశ వాక్యము. అమృతత్వమునకై ఆత్మ సాక్షాత్కరించుకొనదగినవాడు. అని యుపదేశించెను. ఆత్మ తత్త్వ సాక్షాత్కారము చేతనే మోక్షము లభించును. ఆ ఆత్మ సాక్షాత్కారమునకై "శ్రోతవ్యః" మొదట ఆచార్యముఖముగా వేదాన్తవాక్య శ్రవణము చేయవలయును. ఇచట, శ్రవణమనగా - వినుట యను అర్థము మాత్రమే కాదు. సమస్త వేదాంత వాక్యములకు అద్వితీయ బ్రహ్మవస్తువును ప్రతిపాదించుటయందే తాత్పర్యము అను నిర్ణయమునకు అనుకూలమైన మానస వ్యాపారము శ్రవణమై యున్నది. ఇక, మననము అనగా, యుక్తులతోను, దృష్టాంతములతోను వినిన అర్థమును చింతనము చేయుట. పిమ్మట నిదిధ్యాసనము చేయవలయును. ఏకాగ్రమైన మనస్సుతో నిశ్చలముగా చేయు ధ్యానము, లేక జ్ఞానాభ్యాసము నిదిధ్యాసనము. ఆత్మ సాక్షాత్కారమునకు శ్రవణ మనన నిదిధ్యాసనములు మూడును సాధనములు. ఇందు శ్రవణము ప్రధానము. అవసరమైనవారు మనన నిదిధ్యాసనములను చేయవలసి యుండును. మహానుభావులగువారికి శ్రవణ మాత్రము చేతనే బ్రహ్మాత్మాపరోక్ష సాక్షాత్కారము కలుగుననుట సమ్మతమే. "ఆత్మనో వాఽరే దర్శనేన శ్రవణేన మత్యా విజ్ఞానేన ఇదం సర్వం విదితమ్" ఆత్మదర్శనముచేత ఈ బ్రహ్మక్షత్రాదిరూపమగు జగత్తంతయు తెలియబడును. ఇచట, ఆత్మను తెలిసికొనినచో, జగత్తు ఎట్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలియబడును ? ఘటమును తెలిసికొనినచో, పటము తెలియబడదు గదా! యను ప్రశ్న ఉదయించుచున్నది. అవును, ఘటమును తెలిసికొనినచో, పటము తెలియబడని మాట నిజమే. కాని ఆత్మను తెలిసికొనినచో, జగత్తు అట్లు కాదు. జగత్తు ఆత్మనుండియే ఆవిర్భూతమగుటవలన, ఆత్మకంటె వేఱు కాదు; ఆత్మ స్వరూపమే యని వివరింపబడుచున్నది. "స యథా దుందుభేః హన్యమానస్య న బాహ్యాన్ శబ్దాన్ శక్నుయాత్ గ్రహణాయదుందుభేస్తు గ్రహణేన దుందుభ్యాఘాతస్య వా శబ్దో గృహీతః" దుందుభిని (పెద్ద నగారాను) దండముతో తాడనము చేసినపుడు పెద్ద శబ్దమగును. ఆ శబ్దము వినబడుచుండగా, ఇతరశబ్దములు వినబడవు. అదిగాక, దుందుభి మ్రోగించువాడు దండతాడన భేదములచే వీరరసాదులకు అనుగుణములగు అనేక శబ్దవిశేషములను అభివ్యక్తము చేయును. ఆ శబ్దవిశేషము లన్నియు దుందుభి శబ్ద సామాన్యమునందు అంతర్భవించుచున్నవి. అట్లే 'ఘటః స్ఫురతి, పటః స్ఫురతి' ఘటము ప్రకాశించుచున్నది, పటము ప్రకాశించుచున్నది అను వ్యవహారమున స్ఫురణ లక్షణము గల ఆత్మరూపముగానే ఘట పటాదులు గోచరించుచున్నవి. ఆత్మస్ఫురణసహాయము లేనిదే ఘటాదులు ప్రకాశించుటలేదు. అట్లే జగత్తంతయు ఆత్మస్ఫురణము చేతనే ప్రకాశించుచున్నది. కనుక జగత్తు ప్రజ్ఞాన ఆత్మస్వరూపము. ఇట్లే, శంఖ, వీణాదృష్టాంతములు "ఆత్మైవేదం సర్వమ్" అని గ్రహించుటకు ఈయబడినవి.

"స యథా ఆర్ద్రైధాగ్నేః అభ్యాహితాత్ పృథక్ ధూమాః వినిశ్చరన్తి ఏవం వాఽరే అస్య మహతో భూతస్య నిఃశ్వసిత మేతత్ యదృగ్వేదో యజుర్వేదః సామవేదః అథర్వాంగిరసః ఇతిహాస పురాణం విద్యా ఉపనిషదః శ్లోకాః సూత్రాణి అనువ్యాఖ్యానాని". తడి కట్టెలతో కూడిన అగ్నినుండి ఊదుట విసురుట వలన విలక్షణమగు ధూమములు వేఱుగా బయల్వెడలినట్లు, ఓ మైత్రేయీ, పరమార్థ భూతుడైన పరమాత్మనుండి నిఃశ్వాస న్యాయమున ఋగ్వేదాదులు ఉద్భవించినవి.

పూర్వమీమాంసకులు వేదము అపౌరుషేయము స్వతః ప్రమాణము అని వచించుదురు. వేద శబ్దములు నిత్యములు, ఈశ్వరుడు సయితము కర్త కాడు. స్వతః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సిద్ధమని వారి అభిప్రాయము. ఇచట, శ్రుతిలో పరమాత్మ నుండి వేదము లావిర్భవించినట్లు చెప్పబడినది. పరమేశ్వరుడు వేదప్రవర్తకుడు. కనుక కర్తగా వేదాంతు లంగీకరించుచున్నారు. అయినను, వేదములు అపౌరుషేయములని వేదాంతులు కూడ అంగీకరించుచున్నారు. భారత-భాగవత, రామాయణాదులు వ్యాస వాల్మీకి విరచితము లగుటంజేసి, పౌరుషేయ గ్రంథములే. వేదములు వానికంటె గూడ విలక్షణములు, పరమేశ్వరుడు పూర్వకల్పమునందున్న వేదమునే ఆ ఆనుపూర్వితోనే తరువాతి కల్పమునందు హిరణ్యగర్భబ్రహ్మకు స్ఫురింపజేసి ప్రవర్తకు డగుచున్నాడు. ప్రమాణాంతరముతో అర్థమును గ్రహించి, చేసిన శబ్దరచనలు కావు. కనుక అపౌరుషేయములు, అబాధితార్థము లగుటచేతను, ప్రమాణాంతరాపేక్ష లేకపోవుట చేతను వేదములు స్వతఃప్రమాణములు. అందువలన, వేదముచేత ఏది చెప్పబడినదో, దానిని అట్లే గ్రహించుట శ్రేయస్కాములు చేయదగిన కార్యము. అనగా కాండ ద్వయమునందును చెప్పిన కర్మను, జ్ఞానమును ఉన్నది యున్నట్లుగా ప్రమాణభూతముగా స్వీకరింపనగును. పురుష (జీవ) వచనములయందు సంభావితములగు భ్రమ, ప్రమాద,విప్రలిప్సా (వంచన), కరణాపాటవములు మొదలగు దోషములు వేదమునందు లేవు.

ఇచట వేదసృష్టివర్ణనముతో నామసృష్టి చెప్పబడుచున్నది. నామరూపాత్మకమగు జగత్తులో రూపప్రపంచ సృష్టి చెప్పబడలేదు. అయినను రూపసృష్టి నామపూర్వకము గనుక, నామసృష్టిని చెప్పుటచేతనే రూపసృష్టిని కూడ చెప్పినట్లు భావింపనగును. "ఇదం యదయ మాత్మా" కార్యమగు ఈ నామరూపాత్మక ప్రపంచమునకు కారణమయిన పరమాత్మస్వరూపత్వము చెప్పినటులయినది. లేక, వేదము సృష్టిలోనిదైనను నిఃశ్వాసన్యాయమున ప్రవర్తించినందున, ప్రతిబింబము మిథ్యాభూతమైనను, సత్యమైన బింబస్వరూపమును గ్రహింపజేసినటుల, తత్త్వావేదనమునకు (యథార్థతత్త్వమును బోధించుటకు) భంగము వాటిల్లదు.

"స యథా సర్వాసాం సముద్రః ఏకాయనమ్" పూర్వము జగత్తుయొక్క స్థితికాలమున, ఉత్పత్తికాలమున జగత్తు ప్రజ్ఞానఘనమగు ఆత్మకంటె వేఱుగా లేదు అని జగత్తునకు ఆత్మస్వరూపత్వము ప్రతిపాదింపబడినది. ఇపుడు ప్రళయమునందు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గూడ, ఆత్మకంటె వేఱుగా జగత్తు లేదని నిరూపింపబడుచున్నది. జలమునుండి ఉద్భవించిన బుద్బుదములు జలమునందే లీనమగుచున్నవి. అట్లే, ఆత్మనుండి ఉద్భవించిన జగత్తు ఆత్మయందే లయమగుచున్నది. సమస్త జలములు సముద్రమునే చేరుచున్నవి. అట్లే, మధురామ్లాది రసములు రససామాన్యమునందును, సంకల్పములు మనస్సునందును, మనస్సు బుద్ధియందును, బుద్ధి పరబ్రహ్మయందును లీనమగుచున్నవి. ఈ విధముగా ప్రలయకాలమున శబ్దాది విషయములు, ఇంద్రియములు, మనోబుద్ధులు, ప్రజ్ఞానఘనమగు బ్రహ్మయందు లీనమైనందున, ఉపాధులు లేవు. కాని, అపుడు సైంధవ ఘనము (ఉప్పుకల్లు)వలె ఏకరసము, అనంతము, అపారము, నిరంతరము, నిరంజనమునగు బ్రహ్మ యొకటే యున్నది. అదియే ఆత్మ. కనుక, అద్వయమగు ఆత్మతత్త్వమును గ్రహింపనగును. ఈ ప్రలయము స్వాభావికము (ప్రకృతిని ఆశ్రయించినది). బ్రహ్మవేత్తలు బ్రహ్మవిద్యానిమిత్తముగా బుద్ధిపూర్వక మగు ప్రలయము ఏది కలదో, అది ఆత్యంతికము (తిరిగి మరల రానిది) అని చెప్పుచున్నారు. ఇప్పుడు బ్రహ్మవిద్యచే అవిద్యానివృత్తిద్వారమున కలుగు ఆత్యంతిక ప్రలయమును నిరూపించుటకు దృష్టాంత మీయబడుచున్నది.

"స యథా సైంధవఖిల్య ఉదకే ప్రాస్తః ఉదకమేవ అనులీయేత న హాస్య ఉద్గ్రహణా ఏవ స్యాత్ యతో యతస్తు ఆదదీత లవణమేవ, ఏవం వా అరే ఇదం మహద్భూతం అనంత మపారం విజ్ఞానఘన ఏవ."

ఉప్పుకల్లు ఉదకమునందు ఉంచిన, ద్రవీభవించి కఠినభావమును కోల్పోవును. ఇదివఱకు సముద్రజలమే భూతేజస్సంపర్కము వలన కఠిన భావమును పొందినది. ఉత్పత్తి స్థానమగు ఉదకముయొక్క సంపర్కము వలన తిరిగి ద్రవజలరూపమే ధరించినది. ద్రవీభవించిన తరువాత ఆ సైంధవఖిల్యమును (ఉప్పురాయిని) ఎంతటి నిపుణుడును పైకి తీయలేడు. కాని ఆ జలమును ఎటువైపునుండి తీసినను ఉప్పగానే యుండును.కాఠిన్యము లేక, ద్రవరూపముననే యుండును. అవిధముగానే ఓమైత్రేయీ! నీవు పరమాత్మనుండి ఆవిర్భవించితివి. అవిద్యచేత పరిచ్ఛిన్నురాలివై దేహేంద్రియోపాధి సంబంధవశమున, నేను మనుష్యస్త్రీని, జనన మరణ క్షుత్పిపాసాది సంసార ధర్మములు కలదానను; ఈ వంశమునందు పుట్టినదానిని' అని భావించుచున్నావు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీకు ఖిల్యభావము (పరిచ్ఛిన్న భావము) విద్యచేత అవిద్య, దానివలన కలిగిన దేహేంద్రియాభిమానము నివృత్తము కాగా, ఆ పరమాత్మస్వరూపమునందే ప్రవేశింతువు. ఆ పరమాత్మస్వరూపము విజ్ఞానఘనము, దేశకాల వస్తు పరిచ్ఛేద రహితము, ఈ భౌతిక దేహేంద్రియాభిమానముచే పరిచ్ఛిన్నభావమును పొందినవాడు శాస్త్రాచార్యోపదేశ జనితమగు బ్రహ్మవిద్య వలన నదీసముద్ర న్యాయమున పరమాత్మలో చేరి, ఆ దేహేంద్రియాదులతోబాటు ఈ జీవుడు (ప్రతిబింబకల్పుడు) నశించును అటుపిమ్మట, వ్యక్తి విశేషజ్ఞానముండదు అని యాజ్ఞవల్క్యుడు మైత్రేయికి ఉపదేశించెను. అపుడు మైత్రేయి, విజ్ఞానఘనుడు విశేషజ్ఞానము లేకయుండుట యెట్లు? అని ప్రశ్నించెను. అవిద్యాదశయందు దేహేంద్రియోపాధి యుండుటచే రూపమును చూచుచున్నాను, శబ్దమును వినుచున్నాను అని విషయ విశేషవిజ్ఞానము జీవునకు కలిగినది. విద్యచే ప్రజ్ఞానఘన బ్రహ్మస్వరూపము ప్రాప్తమైనది. రూపదర్శన, శబ్ద శ్రవణ రూపమగు అన్తఃకరణవృత్తిజ్ఞానము నశించినది. అందువలన విజ్ఞానఘనుడు విశేషజ్ఞానరహితుడై యుండునని యాజ్ఞవల్క్యుడు సమాధానము చెప్పెను.

"యత్ర హి ద్వైతమివ భవతి" విద్యాదశయందు కేవలాత్మ, చిత్ప్రకాశముతో అద్వైతము (అఖండము) గానే ప్రకాశించును. అవిద్యాదశయందు దేహేంద్రియాహంకారాదులేర్పడి, ఆభాసద్వైతవ్యవహారము జరుగుచున్నది. కర్తృ కర్మ క్రియాఫల రూపమగు ద్వైతభావము ఏర్పడుచున్నది. బ్రహ్మవేత్తకు ఆత్మతత్త్వ స్ఫురణమే గాని, అవిద్యాకృతమగు భేదదర్శనము ఉండదు. ఆ ఆత్మ, స్వయం ప్రకాశమే గాని, ఇంద్రియగోచరము కాదు. "విజ్ఞాతార మరే కేన విజానీయాత్" "తెలిసికొనువానిని ఏ ప్రమాణముచేత తెలిసికొనును? ఆత్మ అప్రమేయుడని భావము. ఇచ్చట "విజ్ఞాతారం" అను పదముచే పూర్వము అవిద్యాదశలో "విజ్ఞాత"గా నున్నవాడు అని అర్థము. ఇపుడు విద్యాదశలో విజ్ఞానస్వరూపుడే, సాక్షి స్వరూపుడు, వృత్తిజ్ఞానమునకు ఆశ్రయుడు కాడు. విద్యచే అవిద్య నివృత్తము కాగా ఆత్మ, జ్ఞానానంద బ్రహ్మస్వరూపముగా ప్రకాశించినది. కనుక, కైవల్యావస్థయందు ఆత్మ (జీవుడు) ప్రజ్ఞానఘనుడుగానే యున్నాడు.

చతుర్థ బ్రాహ్మణము సమాప్తము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పఞ్చమ బ్రాహ్మణము

మధు బ్రాహ్మణము

"ఇయం పృథివీ సర్వేషాం భూతానాం మధు అస్యై పృథివ్యై సర్వాణి భూతాని మధు" ప్రసిద్ధమగు ఈ భూమి, ఇందు నివసించు ప్రాణులకు మధువు వలె నున్నది. అనేక మధుకరములచే నానాపుష్పములనుండి మకరందమును తీసికొనివచ్చి నిర్మింప బడును. ఇట్లే భూమిమీద వసించు ప్రాణులవలన వారి వారి కర్మల ననుసరించి భోగ్యముగా ఈ పృథివి నిర్మింపబడినది. ఇట్లే, ఈభూమికి కూడ సర్వప్రాణులు ఉపభోగ్యములై మధువుగా నున్నారు. దీనివలన పరస్పరము ఒకరికొకరు ఉపకారము చేసికొనుచున్నారు అని చెప్పబడినది. మఱియు ఈ 'పృథివియందు తేజోమయ పురుషుడు దేవతాశరీరుడు కలడు. అధ్యాత్మమున స్థూల శరీరముతోటి లింగశరీరాభి మాని పురుషుడు కలడు. ఆ దేవతలకు, లింగశరీరాభిమానము గల పురుషులకు పరస్పరము ఉపకార్యోపకారభావము గలదు. వీరు ఒకే కారణమునుండి జనించిన వారు. ఆ కారణమగు వస్తువే పరమార్థమగు బ్రహ్మ. అదియే ఆత్మ. కనుక ఆత్మ విద్యయే బ్రహ్మవిద్య. ఈ బ్రాహ్మణమున రెండు అధ్యాయముల అర్థము ఉపసంహా రము చేయబడుచున్నది.

పృథివి వలెనే జలము, అగ్ని, వాయువు, ఆదిత్యుడు, దిక్కులు, చంద్రుడు, విద్యుత్తు, స్తనయిత్నువు (పర్జన్యుడు - మేఘుడు), ఆకాశములను మధువులుగా గ్రహింపదగును. పృథివి మొదలుకొని ఆకాశపర్యంతము భూతగణములే. దేవతా గణములు, దేహేంద్రియ సంఘాతరూపములో నున్న జీవులకు ఉపకరించుచు మధువగుచున్నవని చెప్పబడుచున్నది. ఈ పృథివ్యాదులను జీవులకు ఉపకరించు నటుల ప్రేరేపించునది ధర్మము. ఈ ధర్మము సర్వభూతములకు మధువు. "యో వై ధర్మః సత్యం వై తత్" ఆ ధర్మమే ఆచరణరూపములో సత్యమని వ్యవహరింప బడును. ఈ ధర్మమునందును - సత్యమునందును తేజోమయపురుషుడు గలడు. ఈ ధర్మ, సత్యములవలననే లోకవ్యవహారము నడచుచున్నది. "ఇదం మానుషం సర్వేషాం భూతానాం మధు, అస్య మానుషస్య సర్వాణి భూతాని మధు అయమేవ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సః యోఽయమాత్మా ఇద మమృతం ఇదం బ్రహ్మ ఇదగ్ం సర్వమ్” మనుష్యజాతి ఆన్తరము, బాహ్యము అని ద్వివిధము. తన దేహేంద్రియసంఘాతము ఆన్తరము. ఇతరుల దేహేన్ద్రియసంఘాతము బాహ్యము.

“స వాఽయమాత్మా సర్వేషాం భూతానా మధిపతిః సర్వేషాం భూతానాం రాజా తద్యథా రథనాభౌచ, రథనేమౌచ అరా స్సర్వే సమర్పితాః ఏవవమే అస్మిన్నాత్మని సర్వాణి భూతాని సర్వే దేవాః సర్వే లోకాః సర్వే ప్రాణాః సర్వే ఏతే ఆత్మానః సమర్పితాః.”

ఆ యీ ఆత్మ బ్రహ్మవిద్యచేత పరమార్థాత్మయందు ప్రవేశపెట్టబడగా, (పరమార్థాత్మ స్వరూపముగా గుర్తింపబడగా) సర్వభూతములకు అధిపతిగాను, రాజుగాను, స్వతంత్రుడై ప్రకాశించుచున్నాడు. బ్రహ్మవిద్యచే సర్వాత్మభావము (మోక్షము) ను పొందుచున్నాడు. శాస్త్రార్థము పరిసమాప్తమైనది. అనగా శాస్త్రము నకు బ్రహ్మాత్మైక్యము విషయము అనియు, సర్వాత్మభావము ప్రయోజన మనియు నిరూపింపబడినది.

సర్వాత్మభూతుడగు ఈ బ్రహ్మజ్ఞానియందు సమస్తమైన జగత్తు బండి చక్రము నాభికుండమునందలి నేమి చక్రపు ఆకులవలె సర్వభూతములు ఉన్నవి. అనగా బ్రహ్మాదిస్తంబపర్యంత ప్రాణులు సర్వదేవతలు, అగ్ని ఇంద్రాదులు, సర్వలోకములు, సర్వేన్ద్రియములు, అన్ని ఆత్మలు జలచంద్రన్యాయమున ప్రతి శరీరమునందు ప్రవేశించిన అవిద్యాకల్పితులగు ఆత్మలు [బ్రహ్మవేత్త బ్రహ్మ స్వరూపుడగుటచే] సుశ్లిష్టమై యున్నవి. నిఖిల జగదాధారుడు బ్రహ్మవేత్త యగు చున్నాడు. వాసుదేవుడు మాతృగర్భమునందు ఉన్న సమయముననే “నేను మనువును, సూర్యుడను అయితిని” అని స్వరూపానుభవము కలవాడాయెనని చెప్పబడినది. ఆ సర్వాత్మభావమే యిట, వివరింపబడినది. ఈ విధముగా తెలిసికొనిన బ్రహ్మవేత్త సర్వోపాధికుడగుచు సర్వాత్మభూతుడు, సర్వ స్వరూపుడును అగుచున్నాడు. అవిద్యా కల్పితమైన ఉపాధియందు అభిమానమును పరిత్యజించి, నిరుపాధికుడగుచున్నాడు. నిరుపాధిక స్వరూపము తాత్త్వికము (యథార్థము), అవిద్యాకల్పితమగు ద్వైత ప్రపంచమునకు అధిష్ఠానమగు బ్రహ్మను ప్రత్యగాత్మగా దర్శించినవాడు సర్వో పాధికుడు. ఇతనికి ప్రపంచస్ఫురణ యుండును గాని, ఆ ప్రపంచము అవిద్యాకల్పిత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మను దృఢ నిశ్చయముతో అధిష్ఠానభూతము బ్రహ్మతో ప్రత్యగాత్మానుసంధానము చేయుచు సర్వోపాధికుడు, సర్వాత్మ అయియున్నాడు. ఇక, నిరుపాధిక స్వరూపములో ప్రపంచభానము ఉండదు. ఆ నిరుపాధిక స్వరూపము నిరుపాఖ్యము. అనగా, ఏ శబ్దమునకుగాని, ఏ వృత్తి జ్ఞానమునకు గాని, విషయము కానిది. అది స్వప్రకాశము, బాహ్యాన్తర విభాగరహితము, పరిపూర్ణము, ప్రజ్ఞానఘనము, జరామరణ భయ వర్జితము, కూటస్థము (నిర్వికారము), నేతి నేతి, అస్థూలం, అనణు ఈ రీతిగా ప్రపంచధర్మ నిషేధముఖముగా తెలియదగినది. ఈ నిరుపాధిక తత్త్వమునందు ఆ సర్వాత్మత్వమును బాధసామానాధికరణ్యముచే గ్రహింపవలయును. అనగా ఏది, సర్వాత్మకముగా భాసించినదో, అది నిరుపాధికతత్త్వమే యని భావము.

ఆ యీ అర్థమును తెలియజాలక, తార్కికులు, మేము పండితుల మని అనుకొనువారు, శాస్త్రార్థము విరుద్ధముగా నున్నదని తలంతురు. వారు అనేక వికల్పములను చేయుచు అగాధమగు మోహమునకు గురి యగుచున్నారు. వారి మోహమునకు అజ్ఞానమే కారణమై యున్నది. శ్రుతి స్మృతులు బ్రహ్మకు సోపాధిక, నిరుపాధిక రూపములయందు ప్రమాణములై యున్నవి. "అనేజదేకం మనసో జవీయః" (ఒక వస్తువు కలదు. అది కదలదు, మనస్సుకంటె వేగము గలది.) "జక్షన్ క్రీడన్ రమమాణః సర్వగంధః సర్వరసః" "అణోరణీయాన్ మహతో మహీయాన్" "అహంక్రతురహం యజ్ఞః" "సమం సర్వేషు భూతేషు" "అవిభక్తం విభక్తేషు" "ద్వే వావ బ్రహ్మణో రూపే" మొదలగునవి బ్రహ్మకు సోపాధిక నిరుపాధిక రూపద్వయము కలదనుటయందు ప్రమాణములు. ఇట్లుండగా, వేదము నందును స్మృతులయందును విరుద్ధమగు అర్థము ప్రతిపాదింపబడినదని భ్రమించి, తమ బుద్ధిబలముతో సమన్వయమునకు, అర్థనిర్ణయమునకు రాజాలక వారు వికల్పములకు లోనయిరి.

ఆత్మ ఉన్నదని కొందఱు, లేదని మఱికొందఱు కర్తయని, అకర్తయని, బద్ధుడని, ముక్తుడని, క్షణిక విజ్ఞానమని, శూన్యమని పలురీతులుగా వికల్పించుచు ఆత్మతత్త్వమును చేరలేకున్నారు. వేదముచేతను, ఆచార్యుని చేతను చూపబడిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మార్గమును ఎవరు అనుసరించుచున్నారో, వారే అవిద్యకు ఆవతలి యొడ్డుకు చేరగలరు. అగాధమగు మోహసముద్రమును దాటగలరు.

"ఇదం వై తత్ మధు దధ్యఙ్ ఆథర్వణః అశ్విభ్యా మువాచ"

మైత్రేయి అడిగిన మోక్షసాధనమగు బ్రహ్మవిద్య పరిసమాప్తమైనది. ఈ బ్రహ్మవిద్యాస్తుతికై దధ్యఙ్ ఆథర్వణాఖ్యాయిక తీసికొనిరాబడినది. పూర్వము అశ్వినీదేవతలు అథర్వపుత్రుడగు దధ్యఙ్ మహర్షి యొద్దకు పోయి, మధువిద్యను ఉపదేశింపుడని ప్రార్థించిరి. అపుడు మహర్షి ఇట్లు చెప్పెను. ఎవరికైనను, రహస్యమగు ఈ మధువిద్యను ఇచ్చినచో, నీ శిరస్సును ఛేదింతును అని ఇంద్రునిచే చెప్పబడినది. అపుడు అశ్వినీదేవతలు ఇట్లనిరి - భయపడవలదు, మేము స్వర్గలోక వైద్యులము, ప్రాణప్రదాతలము. కనుక ముందే నీ శిరస్సును ఛేదించి, దూరముగా భద్రపరచి, అశ్వశిరస్సును సంయోజిత మొనర్తుము. ఆ శిరస్సుతో మాకు విద్యనుపదేశింపుడు. ఇంద్రుడు వచ్చి ఆ శిరస్సును ఛేదించును. అపుడు జాగ్రత్తపరచిన మీ శిరస్సును తెచ్చి సంధింతుము అని ప్రార్థించిరి. అంత, వారిమాటను అంగీకరించి, మహర్షి అశ్వినీదేవతలకు మధువిద్యను ఉపదేశించెను. ఇంద్రుడు వచ్చి ఆ అశ్వ శిరమును ఛేదింపగా అశ్వినీదేవతలు మహర్షి శిరస్సును సంధించి ఆయనను సజీవునిగా చేసిరి. ఈ విధముగా ఎంతో శ్రమతో దేవతలు ఈ మధు (బ్రహ్మ) విద్యను సంపాదించినందున, బ్రహ్మవిద్య మహాఫలము గలది, ప్రశస్తమైనది. ఇచట మధువిద్య ఆత్మవిద్యయే అయి యున్నది.

"ఇదం వై తన్మధుం దధ్యఙ్ఙాథర్వణః అశ్విభ్యా మువాచ తదేత దృషిః పశ్యన్నవోచత్ పురశ్చక్రే ద్విపదః పురశ్చక్రే చతుష్పదః పుర స్స పక్షీ భూత్వా పురః పురుష ఆవిశత్ ...."

పూర్వము ప్రవర్గ్య కర్మ ప్రకరణమున కర్మాంగమగు మధువు చెప్పబడినది. ఇపుడిచట ఆత్మజ్ఞానలక్షణమగు మధువు చెప్పబడుచున్నది. పరమేశ్వరుడు రెండు పాదములు గల మనుష్యాది శరీరములను భూరాదిలోక సృష్ట్యనంతరము సృజించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అట్లే, నాల్గు పాదములుగల పక్ష్యాది శరీరములను సృజించెను. ఆ యీశ్వరుడే పక్షి (లింగ) శరీరమై స్థూల శరీరములలో ప్రవేశించెను. ఈ పరమేశ్వరుడు సర్వ శరీరములయందు వ్యాపించి యున్నవాడు. కావున, పురుషసంజ్ఞ గలవాడాయెను. ఈ పరమేశ్వరునిచేత లోపల ప్రవేశింపబడని వస్తువు లేదు. వెలుపలనుండి వ్యాపింప బడని వస్తువు లేదు. పరమేశ్వరుడు జగత్తు లోపల - వెలుపల వ్యాపించియున్నాడు. సర్వ శరేంద్రియ రూపములను, కార్య కారణరూపమును ధరించియున్నాడు.

'ఇదం వై తన్మధు దధ్యఙ్ ఆథర్వణః అశ్విభ్యా మువాచ తదేత దృషిః పశ్యన్నవోచత్ రూపం రూపం ప్రతిరూపో బభూవ తదస్యరూపం ప్రతిచక్షణాయ ఇంద్రో మాయాభిః పురురూప ఈయతే యుక్తాహ్యస్య హరయః శతాదశేతి అయం వై దశ చ సహస్రాణి బహూని చ అనన్తాని చ తదేతద్బ్రహ్మ అపూర్వ మనపర మనంతర మబాహ్య మయ మాత్మా బ్రహ్మ సర్వానుభూః ఇత్యనుశాసనమ్".

పరమేశ్వరుడు ప్రతి రూపమునందును (ఉపాధియందును) ప్రతిరూపమును (ప్రతిబింబరూపమును) పొందినవాడాయెను. లేదా, మాతాపితరు లెట్టి రూపములు కలవారగుదురో, జనించినవారు గూడ అట్టి రూపములు కలవారే యగుచున్నారు. పరమేశ్వరుడు గూడ మనుష్య, దేవ, పశు, పక్ష్యాది దేహములయందు తన మాయా శక్తిచే ఆ యా రూపములు ధరించినవాడుగా వ్యాకృతావస్థయందు భాసించుచున్నాడు. ఈ పరమేశ్వరునకు విషయములను ప్రకాశింపజేయుటకై ఇంద్రియములు నూఱులును పదులును గలవు. కాని, అవి ఆత్మను ప్రకాశింపజేయలేవు. ఈ పరమేశ్వరుదే బ్రహ్మ, ఆత్మ. కారణము లేనివాడు, కార్యము లేనివాడు. లోపల మఱియొక పదార్థము లేనివాడు. ఇతడే ప్రత్యగాత్మ, ద్రష్ట, శ్రోత, మన్త, బోద్ధ, విజ్ఞాత, సర్వమును అనుభవించువాడు. సర్వాత్మకుడు. ఇదియే సర్వవేదాన్తోపదేశము. ఇదియే అమృతము, అభయము. శాస్త్రార్థము పరిసమాప్తము.

పంచమ బ్రాహ్మణము సమాప్తము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

షష్ఠ బ్రాహ్మణము

వంశ బ్రాహ్మణము

అథ వంశః పౌతిమాష్యో గౌపవనాత్ .... గౌతమః

అగ్నివేశ్యాత్ .... కౌశికాయనః

ఘృతకౌశికాత్ .... పరమేష్ఠీ బ్రహ్మణః

బ్రహ్మ స్వయంభు బ్రహ్మణే నమః.

బ్రహ్మవిద్యాప్రతిపాదకమగు మధుకాండమునకు విద్యావంశము (గురు - శిష్యపరంపర) బ్రహ్మవిద్యాస్తుతి కొఱకై చెప్పబడుచున్నది. ముందుగా శిష్యుని పేరు, పిదప, గురువుపేరు పేర్కొనబడుచున్నవి.

పౌతిమాష్యుడు, - గౌపవనుడు; పౌతిమాష్యుడు, - గౌపవనుడు; కౌశికుడు, - కౌండిన్యుడు; శాండిల్యుడు, - కౌశికుడు, గౌతముడు ;

అగ్నివేశ్యుడు - శాండిల్యుడు, ఆనభిమ్లాతుడు; గౌతముడు - సైతవప్రాచీన యోగ్యులు, పారాశర్యుడు - భారద్వాజుడు; గౌతముడు - భారద్వాజుడు; పారాశర్యుడు - బైజవాపాయనుడు; కౌశికాయని - ఘృతకౌశికుడు; పారాశర్యాయణుడు - పారాశర్యుడు; జాతూకర్ణ్యుడు - ఆసురాయణుడు; త్రైవణి - ఔపజంధని; ఆసురి - భారద్వాజుడు; ఆత్రేయుడు - మాండి; గౌతముడు - వాత్స్యుడు; శాండిల్యుడు - కైశోర్యుడు; కాప్యుడు - కుమారహారితుడు; గాలవుడు - విదర్భి కౌండిన్యుడు; వత్సనపాత్ - బాభ్రవుడు; పన్థ - సౌభర; అయాస్యాంగిరసుడు - ఆభూతి; త్వాష్ట్రుడు - విశ్వరూపుడు; అశ్వినులు - దధీచి (దధ్యఙ్), అథర్వదైవుడు - మృత్యువు; ప్రధ్వంసనుడు - ఏకర్షి; విప్రచిత్తి - వ్యష్టి; సనారువు - సనాతనుడు; సనగుడు - పరమేష్ఠి (విరాట్); బ్రహ్మ (హిరణ్యగర్భబ్రహ్మ) - బ్రహ్మ స్వయంభు.

ఆ హిరణ్యగర్భ బ్రహ్మకు ఉపదేశించిన గురువు లేడు. సృష్ట్యాదియందు పరమేశ్వరానుగ్రహముచే బుద్ధియందు స్వయముగా భాసించిన వేదవిద్యలు గలవాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆయనకు మఱియొక ఆచార్యుడు - ఉపదేశకుడు లేడు. జగద్గురువు అయిన పరమేశ్వరుడే ఆయనకు ఆచార్యుడు.

"స్వయంభు బ్రహ్మణే నమః"

పరబ్రహ్మకు (పరమేశ్వరునికి) నమస్కారము.

వేదమునకు నమస్కారము.

వేదరూపముగానున్న పరమేశ్వరునికి నమస్కారము.

విద్యాసంప్రదాయమును ప్రవర్తింపజేసిన హిరణ్యగర్భబ్రహ్మకు నమస్కారము.

షష్ఠ బ్రాహ్మణము సమాప్తము

ద్వితీయాధ్యాయార్థ సారసంగ్రహము పరిసమాప్తము

ఓం తత్సత్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బృహదారణ్యకోపనిషత్

భావప్రకాశికాఽఽఖ్యా

ఆంధ్రానువాద సహిత శంకరభాష్య సమలంకృతా

తృతీయాధ్యాయము

FORWARDED FREE OF COST WITH
THE COMPLIMENTS OF THE
DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA,
NEW DELHI.



భావప్రకాశిక:
"తర్క వ్యాకరణ వేదాన్త శాస్త్రాలంకార"
బ్రహ్మశ్రీ సూరి రామకోటి శాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

This Book is Published with the Financial Assistance of
Tirumala Tirupati Devasthanams
under their Scheme
"Aid to Publish Religious Books"

కాపీలు : 1000

స్వామ్యములు : గ్రంథకర్తవి

శుక్లనామ సంవత్సర కార్తీకము,
నవంబరు, 1989

ప్రాప్తిస్థానము :

1. శ్రీ సూరి రామకోటి శాస్త్రి
1-10-219, అశోక్‌నగర్
హైదరాబాదు - 500 020

2. శ్రీ పి. నారాయణ రావు
6-3-596/52/1, వెంకటరమణ నగర్
హైదరాబాదు - 500 004

విజయశ్రీ ప్రింటర్స్, గాంధీనగర్ - నెహ్రూరోడ్, తెనాలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తృతీయాధ్యాయము

విషయానుక్రమణిక

ప్రథమ బ్రాహ్మణము

పేజి

1. యాజ్ఞవల్క్యీయ కాండము 6

2. సర్వశ్రేష్ఠు డయిన బ్రహ్మవేత్తకు గోసహస్రమును దానమిత్తునని జనకమహారాజు ప్రకటించుట 7

3. యాజ్ఞవల్క్యుడు గోవులను తీసికొని వెళ్ళవలసినదని శిష్యుల నాజ్ఞాపించుట 8

4. కర్మసాధనముల యందలి ఆసక్తిని అధిగమించు ఉపాయము 8

5. తిథ్యాదిరూప కాలము వలన అతిముక్తి నిరూపణము 14

6. అతిముక్తుల వర్ణనాంతరము సంపదుపాసనాప్రదర్శనము 15

7. హోమసంబంధు లయిన ఆహుతులు-తత్ఫలములు 19

ద్వితీయ బ్రాహ్మణము

8. యాజ్ఞవల్క్య ఆర్తభాగ సంవాదము 24

9. ప్రాణాదీంద్రియముల, గంధాది విషయముల గ్రహత్వ, అతిగ్రహత్వ నిరూపణము 31

10. బ్రహ్మవేత్తయొక్క ప్రాణాదులు స్వస్వరూపమునందు లీనమగును 34

11. ఇంద్రియాభిమాని దేవతలు నివృత్తు లయినపుడు అస్వతంత్ర కర్త యగు పురుషుని స్థితివర్ణనము 39

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తృతీయ బ్రాహ్మణము

12. యాజ్ఞవల్క్య భుజ్యు సంవాదము 52

చతుర్థ బ్రాహ్మణము

13. యాజ్ఞవల్క్య ఉషస్త సంవాదము 69

పంచమ బ్రాహ్మణము

14. యాజ్ఞవల్క్య కహోల సంవాదము 83

షష్ఠ బ్రాహ్మణము

15. యాజ్ఞవల్క్య గార్గి సంవాదము 99

సప్తమ బ్రాహ్మణము

16. యాజ్ఞవల్క్య ఉద్దాలక సంవాదము 105

అష్టమ బ్రాహ్మణము

17. గార్గి ప్రశ్నలకు యాజ్ఞవల్క్యుని సమాధానము 128

నవమ బ్రాహ్మణము

18. యాజ్ఞవల్క్య శాకల్య సంవాదము 145
19. యాజ్ఞవల్క్యుని శాపము వలన శాకల్యుని శిరస్సు పతనమగుట 164
20. తృతీయాధ్యాయార్థసారసంగ్రహము 181

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ రమా సహిత సత్యనారాయణ దేవతాభ్యో నమః

శ్రీ గురుభ్యో నమః

బృహదారణ్యకోపనిషత్

భావప్రకాశికాఽఽఖ్య

ఆంధ్రానువాద సహిత శంకరభాష్య సమలంకృతా

తృతీయాధ్యాయః

ప్రథమం బ్రాహ్మణమ్

హరిః ఓమ్. జనకో హ వైదేహో బహుదక్షిణేన యజ్ఞేనేజే తత్ర హ కురుపాంచాలానాం బ్రాహ్మణా అభిసమేతా బభూవు స్తస్య హ జనకస్య వైదేహస్య విజిజ్ఞాసా బభూవ కస్స్విదేషాం బ్రాహ్మణానా మనూచానతమ ఇతి సహ గవాగ్ం సహస్ర మవరురోధ దశ దశ పాదా ఏకైకస్యాః శృంగయో రాబద్ధా బభూవుః ౧

తాన్ హోవాచ బ్రాహ్మణా భగవన్తో యో వో బ్రహ్మిష్ఠః స ఏతా గా ఉదజతామితి, తే హ బ్రాహ్మణా నదధృషు రథ హ యాజ్ఞవల్క్యః స్వమేవ బ్రహ్మచారిణ మువా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చైతాః సోమ్యోదజసా మశ్రవ ఇతి తా హోదాచకార తే హ బ్రాహ్మణాశ్చుక్రుధుః కథం నో బ్రహ్మిష్ఠో బ్రువీతేత్యథ హ జనకస్య వైదేహస్య హోతాఽశ్వలో బభూవ స హైనం పప్రచ్ఛ త్వం ను ఖలు నో యాజ్ఞవల్క్య బ్రహ్మిష్ఠో ఽసీ3ఇతి స హోవాచ నమో వయం బ్రహ్మిష్ఠాయ కుర్మో గోకామా ఏవ వయగ్ంస్మ ఇతి తగ్ంహ తత ఏవ ప్రష్టుం దధ్రే హోతాఽశ్వలః. ౨

యాజ్ఞవల్క్యేతి హోవాచ యదిదగ్ం సర్వం మృత్యునాఽఽప్తగ్ం మృత్యునాఽభిపన్నం కేన యజమానో మృత్యో ర్రాప్తి మతిముచ్యత ఇతి హోత్ర ర్త్విజాగ్నినా వాచా వాగ్వై యజ్ఞస్య హోతా తద్యేయం వాక్ సోఽయ మగ్నిః స హోతా స ముక్తి స్సాఽతిముక్తిః. ౩

శంకర భాష్యమ్

జనకో హ వైదేహ ఇత్యాది యాజ్ఞవల్కీయం కాణ్డ మారభ్యతే. ఉపపత్తి ప్రధానత్వా దతిక్రాన్తేన మధుకాణ్డేన సమానార్థత్వేఽపి సతి న పునరుక్తతా, మధుకాణ్డం హ్యాగమప్రధానమ్. ఆగమోపపత్తీ హ్యాత్మైకత్వ ప్రకాశనాయ ప్రవృత్తే శక్నుతః కరతలగత బిల్వమివ దర్శయితుమ్-'శ్రోతవ్యో మన్తవ్య' ఇతి హ్యుక్తమ్. తస్మా దాగమార్థస్యైవ పరీక్షాపూర్వకం నిర్ధారణాయ యాజ్ఞవల్కీయం కాణ్డ ముపపత్తిప్రధాన మారభతే. ఆఖ్యాయికా తు విజ్ఞానస్తుత్యర్థా, ఉపాయ విధిపరా వా. ప్రసిద్ధో హ్యుపాయో విద్వద్భిః శాస్త్రేషు చ దృష్టో దానమ్. దానేన హ్యుపనమన్తే ప్రాణినః. ప్రభూతం హిరణ్యం గోసహస్రదానం చేహోపలభ్యతే-తస్మా దన్యపరేణాపి శాస్త్రేణ విద్యాప్రాప్త్యుపాయ దానప్రదర్శనార్థా ఆఖ్యాయికాఽఽరబ్ధా. అపిచ-తద్విద్యసంయోగః, తైశ్చ సహవాదకరణం, విద్యాప్రాప్త్యుపాయో న్యాయవిద్యాయాం దృష్టః-తచ్చాస్మిన్నధ్యాయే ప్రాబల్యేన ప్రదర్శ్యతే. ప్రత్యక్షా చ విద్వత్సంయోగే ప్రజ్ఞావృద్ధిః. తస్మా ద్విద్యాప్రాప్త్యుపాయ ప్రదర్శనార్థైవాఖ్యాయికా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జనకో నామ హ-కిల సమ్రాట్ రాజా బభూవ విదేహానామ్. తత్ర భవో యః-స వైదేహః. స చ బహుదక్షిణేన యజ్ఞేన-శాఖాన్తరప్రసిద్ధో బహుదక్షిణో నామ యజ్ఞః. అశ్వమేధో వా దక్షిణాబాహుళ్యా ద్బహుదక్షిణ ఇహోచ్యతే. తేనేజే-అయజత్. తత్ర-తస్మిన్యజ్ఞే నిమన్త్రితాః దర్శనకామా వా కురూణాం దేశానాం పాఞ్చాలానాం చ బ్రాహ్మణాః. తేషు హి విదుషాం బాహుళ్యం ప్రసిద్ధమ్. అభిసమేతాః-అభిసఙ్గతా బభూవుః. తత్ర మహాన్తం విద్వత్సముదాయం దృష్ట్వా అథ తస్య హ-కిల జనకస్య యజమానస్య కో ను ఖల్వత్ర బ్రహ్మిష్ఠ ఇతి విశేషేణ జ్ఞాతు మిచ్ఛా-విజిజ్ఞాసా బభూవ. కథం? కస్విత్-కోను ఖల్వేషాం బ్రాహ్మణానాం అనూచానతమః-సర్వ ఇమేఽనూచానాః-కస్స్విదేషాం అతిశయేనానూచానతమ ఇతి. సహానూచానతమ విషయోత్పన్నజిజ్ఞాస స్సన్ తద్విజ్ఞానోపాయార్థం గవాం సహస్రం ప్రథమ వయసా మవరురోధ-గోష్ఠేఽవరోధం కారయామాస. కిం విశిష్టా స్తా గావోఽవరుద్ధా ఇతి. ఉచ్యతే-పలచతుర్భాగః-పాద స్సువర్ణస్య. దశ దశ పాదా ఏకైకస్యాః గోః శృఙ్గయో రాబద్ధా బభూవుః. పఞ్చ పఞ్చ పాదా ఏకైకస్మిన్ శృఙ్గే. ౧

గా ఏవ మవరుధ్య బ్రాహ్మణాం స్తాన్ హ ఉవాచ-హే బ్రాహ్మణాః భగవన్త ఇత్యామన్త్ర్య-యో వః యుష్మాకం బ్రహ్మిష్ఠః-సర్వే యూయం బ్రాహ్మణాః-అతిశయేన యుష్మాకం బ్రహ్మిష్ఠః. స ఏతా గా ఉదజతాం-ఉత్కాలయతు స్వగృహం ప్రతి. తేహ బ్రాహ్మణా న దధృషుః తేహ-కిలైవముక్తాః బ్రాహ్మణాః బ్రహ్మిష్ఠతా మాత్మనః ప్రతిజ్ఞాతుం న దధృషుః-న ప్రగల్భాః సంవృత్తాః. అప్రగల్భభూతే ష్వథ యాజ్ఞవల్క్యః స్వం-ఆత్మీయమేవ బ్రహ్మచారిణం-అన్తేవాసిన మువాచ-ఏతాః-గాః హే సోమ్య ఉదజ-ఉద్గమయాస్మద్గృహాన్ ప్రతి. హే సామశ్రవః-సామవిధిం హి శృణోతి. అతోఽర్థాచ్చతుర్వేదో యాజ్ఞవల్క్యః. తాః-గాః హ ఉదాచకార-ఉత్కాలితవా నాచార్యగృహం ప్రతి. యాజ్ఞవల్క్యేన బ్రహ్మిష్ఠ పణస్వీకరణే నాత్మనో బ్రహ్మిష్ఠతా ప్రతిజ్ఞాతేతి తేహ చుక్రుధుః-క్రుద్ధవన్తః బ్రాహ్మణాః. తేషాం క్రోధాభిప్రాయ మాచష్టే-కథం నః-అస్మాక మేకైకప్రధానానాం బ్రహ్మిష్ఠోఽస్మీతి బ్రవీతేతి. అథ హ-ఏవం క్రుద్ధేషు బ్రాహ్మణేషు జనకస్య-యజమానస్య హోతా-ఋత్విక్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అశ్వలో నామ బభూవ-ఆసీత్. స ఏనం-యాజ్ఞవల్క్యం బ్రహ్మిష్ఠాభిమానీ రాజ్ఞాత్ర యత్వాచ్చ ధృష్టో యాజ్ఞవల్క్యం పప్రచ్ఛ-పృష్టవాన్. కథం? యాజ్ఞవల్క్యేతి హోవాచ. త్వం ను ఖలు నో యాజ్ఞవల్క్య బ్రహ్మిష్ఠోఽసీ3ఇతి. ప్లుతి ర్భర్త్సనార్థా. సహోవాచ యాజ్ఞవల్క్యః-నమస్కుర్మో వయం బ్రహ్మిష్ఠాయ. ఇదానీం గోకామాః స్మో వయమితి. బ్రహిష్ఠప్రతిజ్ఞం సన్తం తత ఏవ బ్రహ్మిష్ఠ పణస్వీకరణా త్ప్రష్టుం దధ్రే-ధృతవాన్ మనో హోతాఽశ్వలః. ౨

యాజ్ఞవల్క్యేతిహోవాచ తత్ర మధుకాణ్డే పాఙ్క్తేన కర్మణా దర్శనసముచ్చితేన యజమానస్య మృత్యోరత్యయో వ్యాఖ్యాత ఉద్గీథప్రకరణే సంక్షేపతః తస్యైవ పరీక్షా విషయోఽయమితి తద్గతదర్శనవిశేషార్థోఽయం విశేష ఆరభ్యతే. యదిదం-సాధనజాతం సరస్య కర్మణ ఋత్విగగ్న్యాది. మృత్యునా-కర్మలక్షణేన స్వాభావికా సఙ్గసహితేనాప్తం, న కేవలం వ్యాప్తం-అభిపన్నంచ మృత్యునా-వశీకృతంచ. కేన దర్శనలక్షణేన సాధనేన యజమానో మృత్యోరాప్తి మతీత్య-మృత్యుగోచరత్వ మతిక్రమ్య ముచ్యతే-స్వతన్త్రో మృత్యో రవశ్యో భవతీత్యర్థః. ననూద్గీథ ఏవాభిహితం-యేనాతిముచ్యతే ముఖ్యప్రాణాత్మదర్శనేనేతి. బాఢమ్. ఉక్తం-యోఽనుక్తో విశేష స్తత్ర-తదర్థోఽయ మారమ్భ ఇత్యదోషః.

హోత్రర్త్విజాఽగ్నినా వాచేత్యాహ యాజ్ఞవల్క్యః. ఏతస్యార్థం వ్యాచష్టే-కః పున ర్హోతా యేన మృత్యు మతిక్రామతీతి. ఉచ్యతే-వాగ్వై యజ్ఞస్య-యజమానస్య. 'యజ్ఞో వై యజమాన' ఇతి శ్రుతేః. యజ్ఞస్య-యజమానస్య యా వాక్-సైవ హోతాఽధియజ్ఞే. కథం తత్-తత్ర యా ఇయం వాగ్యజ్ఞస్య-యజమానస్య. సోఽయం-ప్రసిద్ధోఽగ్ని రధిదైవతమ్. తదేతత్ అన్నప్రకరణే వ్యాఖ్యాతమ్. సచ-అగ్నిర్హోతా-'అగ్నిర్వై హోతేతి'శ్రుతేః. యదేతద్యజ్ఞస్య సాధనద్వయం-హోతా చర్త్విగధియజ్ఞం, మధ్యాత్మం చ వాక్, ఏత దుభయం సాధనద్వయం పరిచ్ఛిన్నం మృత్యునాఽఽప్తం-స్వాభావికాజ్ఞానాసఙ్గప్రయుక్తేన కర్మణా-మృత్యునా ప్రతిక్షణ మన్యథాత్వ మాపద్యమానం వశీకృతమ్. తదనేనాధిదైవతరూపేణాగ్నినా దృశ్యమానం యజమానస్య మృత్యో రతిముక్తయే భవతి. తదేతదాహ స ముక్తిః సః-హోతాఽగ్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ర్ముక్తిః. అగ్నిస్వరూపదర్శనమేవ ముక్తిః. యదైవ సాధనద్వయ మగ్నిరూపేణ పశ్యతి-తదానీమేవహి స్వాభావికా దాసఙ్గాన్మృత్యో ర్విముచ్యతే ఆధ్యాత్మికాత్, పరిచ్ఛిన్నరూపా దాధిభౌతికాచ్చ. తస్మాత్ సః-హోతాఽగ్నిరూపేణ దృష్టా ముక్తిః-ముక్తిసాధనం యజమానస్య.

సాఽతిముక్తిః యైవచ ముక్తిః-సాఽతిముక్తిః, అతిముక్తిసాధన మిత్యర్థః. సాధనద్వయస్య పరిచ్ఛిన్నస్య యాఽధిదేవతారూపేణ అపరిచ్ఛిన్నేనాగ్నిరూపేణ యా దృష్టిః-సా ముక్తిః. యాఽసౌ ముక్తి రధిదేవతాదృష్టిః-సైవాధ్యాత్మాధిభూత పరిచ్ఛేద విషయాసఙ్గాస్పదం మృత్యు మతిక్రమ్యాధిదేవతాత్వస్య-అగ్నిభావస్య ప్రాప్తిః యా ఫలభూతా-సాఽతిముక్తి రిత్యుచ్యతే. తస్యా అతిముక్తే ర్ముక్తిరేవ సాధనమితి కృత్వా సాఽతిముక్తిరిత్యాహ. యజమానస్య హ్యతిముక్తి ర్వాగాదీనా మగ్న్యాది భావ ఇత్యుద్గీథప్రకరణే వ్యాఖ్యాతమ్. తత్ర సామాన్యేన ముఖ్యప్రాణదర్శనమాత్రం న ముక్తిసాధన ముక్తం-న తద్విశేషో వాగాదీనా మగ్న్యాదిదర్శనమ్. ఇహ విశేషో వర్ణ్యతే. మృత్యుప్రాప్త్యతిముక్తిస్తు సైవ ఫలభూతా యోద్గీథబ్రాహ్మణేన వ్యాఖ్యాతా 'మృత్యు మతిక్రాన్తో దీప్యత' ఇత్యాద్యా. ౩

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఓమ్

శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి దేవతాభ్యో నమః

శ్రీ గురుభ్యో నమః

బృహదారణ్యకోపనిషత్

భావప్రకాశికాఽఽఖ్య

ఆంధ్రానువాద సహిత శంకరభాష్య సమలంకృతా

తృతీయాధ్యాయః

భావప్రకాశిక

యాజ్ఞవల్క్యీయకాండము :

'జనకో హ వైదేహో బహుదక్షిణేన .... శృంగయోరాబద్ధా బభూవుః'

భా. ప్ర. 'జనకో హ వైదేహః' మొదలుకొని యాజ్ఞవల్క్యీయ కాండము ఆరంభింపబడుచున్నది. ఇతఃపూర్వము మధుకాండము బ్రహ్మవిద్యా ప్రతిపాదకముగా వ్యాఖ్యానము చేయబడినది. ఈ యాజ్ఞవల్క్యకాండము కూడ బ్రహ్మవిద్యను ప్రతిపాదించుటకే ప్రవృత్త మగుచున్నది. అయినను, పునరుక్తిదోషము లేదు. మధుకాండము ఆగమప్రధానము, ఈ కాండము ఉపపత్తిప్రధానము. ఆత్మైకత్వమును ప్రకాశింపజేయుటకు ప్రవృత్తములైన ఆగమము, ఉపపత్తి (యుక్తి-దృష్టాంతము) ఈ రెండును అరచేతిలోని మారేడుకాయవలె ఆత్మతత్త్వమును ప్రకాశింపజేయుటకు సమర్థములైనవి. 'శ్రోతవ్యో మంతవ్యః' అను ఆశ్రుతి గమమూలక మగు శ్రవణమును, యుక్తిపూర్వక మగు మననమును విధించుచున్నది. తత్త్వజ్ఞానమునకు వేదాంతవాక్యములే ప్రమాణములైనను తదర్థవిచారణ (పరీక్ష) పూర్వకమగు నిర్ణయమునందు ఉపపత్తి ఉపకరణ మగుచు తత్త్వంపదార్థ పరిశోధన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్వారా ఆత్మతత్త్వ సాక్షాత్కారమునకు హేతువు అగుచున్నది. కనుక, ఉపపత్తి ప్రధానమగు యాజ్ఞవల్క్యకాండము ఆరంభమగుచున్నది.

జనక విద్వనాఖ్యాయిక విజ్ఞానస్తుతికై ప్రవృత్తమైనది. సువర్ణసహిత గోసహస్ర దక్షిణచే విద్వత్పూజ ప్రస్తావింపబడినందున, బ్రహ్మవిజ్ఞానము మహోత్కృష్టము, మహాభాగ్యసంపన్నము అని స్తుతి చేయబడినది. మఱియు విద్యాగ్రహణము నకు ఉపాయమును తెలియజేయుటకై ఆఖ్యాయిక ప్రవృత్తమైనది అనియు గ్రహించ వచ్చును. 'గురుశుశ్రూషయా విద్యా పుష్కలేన ధనేన వా, అథవా విద్యయా విద్యా చతుర్థీ నోపలభ్యతే' అని విద్యాగ్రహణోపాయములలో ధనదానము ఉపాయముగా ప్రసిద్ధమైనది. 'దానే సర్వం ప్రతిష్ఠితమ్' అని శ్రుతి కూడ దానమును ప్రశంసించు చున్నది. ఈ ఆఖ్యాయిక వలన, మఱియొక విశేషము తెలియవచ్చుచున్నది. 'తద్విద్యసంయోగః'-విద్యావిశారదులు ఒకచోట సమావేశమై చర్చించుకొనుచు, ప్రశ్న ప్రతివచనములచే వాదము చేసి తత్త్వనిర్ణయమును చేయుదురు.

చర్చల వలన ప్రజ్ఞావృద్ధి కలుగును. ఈ పద్ధతి న్యాయవిద్య యందు ప్రసిద్ధమై యున్నది. బ్రహ్మవిద్యావిచారమునందు గూడ విద్వత్సమావేశములందు జ్ఞానాభివృద్ధి అనుభవసిద్ధము. కనుక, విద్యాప్రాప్తికి ఉపాయమును ప్రదర్శించుటకై ఈ ఆఖ్యాయిక బయలుదేరినది.

సర్వశ్రేష్ఠుడయిన బ్రహ్మవేత్తకు గోసహస్రమును దానమిత్తునని జనక మహారాజు ప్రకటించుట :

విదేహదేశాధిపతి యగు జనకచక్రవర్తి బహుదక్షిణాయజ్ఞమును లేక, దక్షిణాబాహుళ్యము కల అశ్వమేధయాగమును చేయుటకు తలపెట్టెను. ఆ యజ్ఞము నకు కురు పాంచాలదేశముల నుండి మహావిద్వాంసులు విచ్చేసిరి. ఆహూతులై కొందఱు, యజ్ఞసందర్శనార్థమై మఱికొందఱు సభను అలంకరించిరి. ఆ విద్వ త్సమునాయమును చూచి యజమానుడగు జనకచక్రవర్తికి వీరిలో బ్రహ్మిష్ఠుడెవరో, తెలిసికొనవలయు నని కోరిక జనించెను. అపుడు యజ్ఞశాలయందు గోసహస్రమును శృంగములందు ఒక్కొక్క శృంగమునకు అయిదు పాదముల (లోపముల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాల్గవభాగము, పాదము) సువర్ణమును పత్రముతో ధరింపచేసి గోష్ఠమున నిలబెట్టెను. ౧

యాజ్ఞవల్క్యుడు గోవులను తీసికొని వెళ్ళవలసినదని శిష్యుల నాజ్ఞాపించుట :

'తాన్ హోవాచ బ్రాహ్మణా భగవన్తో .... ప్రష్టుం దధ్రే హోతాఽశ్వలః'

విదేహదేశాధిపతి యగు జనకుడు ఆవిధముగా గోసహస్రమును గోశాల యందు ఉంచి (కట్టివేయించి) ఆ విద్వాంసులతో ఇట్లనెను. పూజ్యులగు ఓ బ్రాహ్మణోత్తములారా! మీలో బ్రహ్మిష్ఠులైనవారు ఈ గోవులను గృహమునకు తీసికొని వెళ్ళుడు. అపుడు సభలోనున్న విద్వాంసులగు బ్రాహ్మణు లెవ్వరును ముందుకు రాకపోయిరి. పిమ్మట, యాజ్ఞవల్క్యుడు తనదగ్గర సామవేదమును అధ్యయనము చేయు బ్రహ్మచారిని (శిష్యుని) పిలిచి సౌమ్యుడా! ఈ ఆవులను మన ఇంటికి తోలుకొనిపొమ్ము అని పలికెను. ఆ శిష్యుడు అట్లే, గోవులను యాజ్ఞవల్క్యుని గృహమునకు తోలుకొనిపోయెను.

కర్మసాధనములందలి ఆసక్తిని అధిగమించు ఉపాయము :

అపుడు సభలోనున్న బ్రాహ్మణులు కృద్ధులైరి. మాకంటె నీవు బ్రహ్మిష్ఠుడవా? మేము విద్యావంతులము ఇందరము ఉండగా 'నేను బ్రహ్మిష్ఠుడను' అని యెట్లు చెప్పనగును? అని కృద్ధులైరి. ఆ బ్రాహ్మణులలో యజమాను డగు జనకునకు హోత (ఋగ్వేదప్రయోక్త) యగు అశ్వలుడు ఉండెను. ఆ అశ్వలుడు తాను బ్రహ్మిష్ఠుడ నని అభిమానము కలవాడగుటచేతను, రాజాశ్రయము వలనను, ముందుగా ఈ యాజ్ఞవల్క్యుని విద్యయందు ప్రశ్నించుటకు పూనుకొనెను. యాజ్ఞవల్క్యా! మేమందరము ఉండగా నీవు బ్రహ్మిష్ఠుడవా? యని ప్రశ్నించెను. అపుడు యాజ్ఞవల్క్యుడు ఇట్లు సమాధానము చెప్పెను. మేము బ్రహ్మిష్ఠునకు నమస్కారము చేయుదుము. ఇప్పుడు మాకు గోవులు కావలసివచ్చినవి. అపుడు, బ్రహ్మిష్ఠపణముగ సువర్ణసహితగోవులను తీసికొనినందులకు హోత యగు అశ్వలుడు యాజ్ఞవల్క్యుని ప్రశ్నించుట మొదలిడెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'యాజ్ఞవల్క్యేతి హోవాచ యదిదగ్ం సర్వం .... స ముక్తి స్సాఽతిముక్తిః'

మధుకాండమునందు ఉపాసనాసముచ్చితమగు పాఙ్క్తకర్మచేత యజమానునకు మృత్యువును అతిక్రమించుట ఉద్గీథప్రకరణమున సంక్షేపముగా వ్యాఖ్యానము చేయబడినది. ఆ ఉద్గీథదర్శనసందర్భముననే ముఖ్యప్రాణాత్మ యొక్క ఉపాసనమునకు అంగముగా, వాగాదులకు అగ్న్యాదిదేవతాస్వరూపోపాసనము ఇచట చెప్పబడుచున్నది.

యాజ్ఞవల్క్య! మనుష్యునకు స్వర్గ పశు పుత్రాది ఫలసాధనమగు వైదికకర్మ తత్సాధనజాత మగు ఋత్విక్, అగ్న్యాదులు అంతయు స్వాభావిక ఆసంగలక్షణ మృత్యువు చేత సంబద్ధమైనది (స్పృశింపబడినది), ఆ మృత్యువుచే వశము చేసికొనబడినది. యజమానుడు ఏ సాధనవిశేషము చేత ఆ మృత్యుగోచరత్వమును అతిక్రమించి ముక్తుడగును? యాజ్ఞవల్క్యుడు ఈ ప్రశ్నకు 'హోత్రా ఋత్విజా అగ్నినా వాచా' అని ప్రత్యుత్తర మిచ్చెను. శ్రుతియే ఆ వాక్యమునకు అర్థమును వివరించుచున్నది. యజమానుని యొక్క వాక్కు హోత, ఆ ఈ వాక్కు అగ్నిదేవతాధిష్ఠానము గాన, అగ్నిస్వరూపమై యున్నది.

ఆ హోతయే, అగ్నిరూపముగా ఉపాసింపబడినప్పుడు యజమానునకు ముక్తిసాధనమై యున్నాడు. ఆ అగ్నిదృష్టి వలన విషయాసంగదోషలక్షణ మగు మృత్యువును జయించి అగ్నిదేవతాభావ ప్రాప్తిరూపమగు అతిముక్తిని యజమానుడు పొందును.

ఈ శ్రుతిలో 'యజ్ఞస్య' అను పదమునకు 'యజ్ఞో వై యజమానః' అను శ్రుతివలన యజమానుడు అని అర్థము. అధ్యాత్మమున వాక్కుగా, అధియజ్ఞమున హోతగా, అధిదైవతమున 'అగ్నిర్వై హోతా' అను శ్రుతి ననుసరించి అగ్నిగా భావించవలయును అని చెప్పబడినది. ఉపాసన లేని కేవల కర్మను ఆచరించువారు విషయాసంగరూపమగు మృత్యువునకు లోనగుదురు. ముందు చెప్పినరీతిగా అగ్న్యుపాసనము చేసిన యజమానుడు విషయాసంగలక్షణమగు మృత్యువును జయించి అగ్న్యాది దేవతాభావమును పొందును. ఉద్గీథప్రకరణమున ముఖ్యప్రాణదర్శనము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాత్రమే ముక్తిసాధనముగా చెప్పబడియున్నది. అచట చెప్పిన విషయము ఇచట వాగాదులకు అగ్న్యాదిదేవతాదృష్టి అంగముగా వర్ణింపబడినది. 'మృత్యు మతిక్రాంతో దీప్యతే'—అను ఫలమే దీనికి ఫలమై యున్నది. ౩

బ్రా. యాజ్ఞవల్క్యేతి హోవాచ యదిదగ్ం సర్వ మహో
రాత్రాభ్యా మాప్తగ్ం సర్వ మహోరాత్రాభ్యా మభిపన్నం
కేన యజమానోఽహోరాత్రయోరాప్తి మతిముచ్యత ఇత్య
ధ్వర్యుణర్త్విజా చక్షుషాఽఽదిత్యేన చక్షుర్వై యజ్ఞ
స్యాధ్వర్యు స్తద్యదిదం చక్షుః సోఽసావాదిత్యః సోఽధ్వర్యుః
స ముక్తిః సాఽతిముక్తిః ౪

యాజ్ఞవల్క్యేతి హోవాచ యదిదగ్ం సర్వం పూర్వ
పక్షాపరపక్షాభ్యా మాప్తగ్ం సర్వం పూర్వపక్షాపరపక్షా
భ్యా మభిపన్నం కేన యజమానః పూర్వపక్షాపరపక్షయో
రాప్తి మతిముచ్యత ఇత్యుద్గాత్రర్త్విజా వాయునా ప్రాణేన
ప్రాణో వై యజ్ఞస్యోద్గాతా తద్యోఽయం ప్రాణ స్స వాయుః
స ఉద్గాతా స ముక్తిః సాఽతిముక్తిః. ౫

యాజ్ఞవల్క్యేతి హోవాచ యదిద మన్తరిక్ష మనారంభణ
మివ కేనాఽఽక్రమేణ యజమానః స్వర్గం లోక మాక్రమత
ఇతి బ్రహ్మణర్త్విజా మనసా చంద్రేణ మనో వై యజ్ఞస్య
బ్రహ్మ తద్యదిదం మనః సోఽసౌ చంద్రః స బ్రహ్మ స ముక్తిః
సాఽతిముక్తి రిత్యతిమోక్షా అథ సంపదః. ౬

యాజ్ఞవల్క్యేతి హోవాచ కతిభి రయ మద్యర్గ్భి ర్హోతాఽ
స్మిన్యజ్ఞే కరిష్యతీతి తిసృభిరితి కతమా స్తా స్తిస్ర ఇతి
పురోనువాక్యా చ యాజ్యా చ శస్యైవ తృతీయా కిం
తాభిర్జయతీతి యత్కించేదం ప్రాణభృదితి. ౭

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం. భా. యాజ్ఞవల్క్యేతిహోవాచ-స్వాభావికా దజ్ఞానాసంగప్రయుక్తాత్ కర్మలక్షణాత్ మృత్యోః అతిముక్తి ర్వ్యాఖ్యాతా. తస్య కర్మణ స్సాసంగస్య మృత్యో రాశ్రయభూతానాం దర్శమాసాదికర్మసాధనానాం యో విపరిణామహేతుః కాలః-తస్మాత్కాలా త్పృథగతిముక్తి ర్వక్తవ్యేతీద మారభ్యతే. క్రియానుష్ఠాన వ్యతిరేకేణాపి ప్రాగూర్ధ్వంచ క్రియాయాః సాధనవిపరిణామహేతుత్వేన వ్యాపార దర్శనా త్కాలస్య-తస్మాత్పృథక్కాలా దతిముక్తి ర్వక్తవ్యేత్యత ఆహ-యదిదం సర్వ మహోరాత్రాభ్యా మాప్తం స చ కాలో ద్విరూపః - అహోరాత్రాదిలక్షణ స్తిథ్యాదిలక్షణశ్చ, తత్రాహోరాత్రాదిలక్షణా త్తావదతిముక్తిమాహ-అహోరాత్రాభ్యాం హి సర్వం, జాయతే వర్ధతే వినశ్యతి చ-తథా యజ్ఞసాధనం చ యజ్ఞస్య-యజమానస్య చక్షు రధ్వర్యుశ్చ, శిష్టాన్యక్షరాణి పూర్వవన్నేయాని. యజమానస్య చక్షు రధ్వర్యుశ్చ సాధనద్వయ మధ్యాత్మాధిభూతపరిచ్ఛేదం హిత్వాఽధిదైవతాత్మనా దృష్టం యత్-స ముక్తిః-సోఽధ్వర్యు రాదిత్యభావేన దృష్టో ముక్తిః-సైవ - ముక్తిరేవాతిముక్తిరితి పూర్వవత్. ఆదిత్యాత్మభావమాపన్నస్య హి నాహోరాత్రే సమ్భవతః. ౪

ఇదానీం తిథ్యాదిలక్షణా దతిముక్తి రుచ్యతే. యదిదం సర్వం అహోరాత్రయో రవిశిష్టయో రాదిత్యః కర్తా-న ప్రతిపదానాం తిథీనామ్. తాసాం తు వృద్ధిక్షయోపగమనేన ప్రతిపత్ప్రభృతీనాం చన్ద్రమాః కర్తా. అత స్తదాపత్త్యా పూర్వపక్షాపరపక్షాత్యయః-ఆదిత్యాపత్త్యాఽహోరాత్రాత్యయవత్. తత్ర యజమానస్య ప్రాణో వాయుః-స ఏవోద్గాతే త్యుద్గీథబ్రాహ్మణేఽవగతమ్. 'వాచా చ హ్యేవ స ప్రాణేన చోదగాయ' దితి చ నిర్ధారితమ్. 'అథైతస్య ప్రాణస్యాపః శరీరం జ్యోతీరూపమసౌ చన్ద్ర' ఇతి చ ప్రాణ వాయు చన్ద్రమసా మేకత్వా చ్చన్ద్రమసా వాయునా చోపసంహారే న కశ్చిద్విశేషః. ఏవంమన్యమానా శ్రుతి ర్వాయునాఽధిదైవతరూపేణోపసంహరతి. అపిచ-వాయునిమిత్తౌ హి వృద్ధిక్షయౌ చన్ద్రమసః-తేన తిథ్యాదిలక్షణస్య కాలస్యక ర్తురపి కారయితా వాయుః-అతో వాయు మాపన్న స్తిథ్యాదికాలా దతీతో భవతీత్యుపపన్నతరం భవతి. తేన శ్రుత్యన్తరే చన్ద్రరూపేణ దృష్టి ర్ముక్తి రతిముక్తిశ్చ-ఇహతు-కాణ్వానాం సాధనద్వయస్య తత్కారణరూపేణ వాయ్వాత్మనా దృష్టి ర్ముక్తి రతిముక్తిశ్చేతి న శ్రుత్యోర్విరోధః. ౫

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం. భా. మృత్యోః కాలా దతిముక్తి ర్వ్యాఖ్యాతా యజమానస్య. సోఽతిముచ్యమానః కేనావష్టమ్భేన పరిచ్ఛేదవిషయం మృత్యు మతీత్య ఫలం ప్రాప్నోతి-అతిముచ్యత ఇతి. ఉచ్యతే-యదిదం-ప్రసిద్ధ మన్తరిక్షం - ఆకాశోఽనారమ్భణం - అనాలమ్బనం. ఇవశబ్దా దస్త్యేవ తదాలమ్బనం-తత్తు న జ్ఞాయత ఇత్యభిప్రాయః. యత్తు తదజ్ఞాయమాన మాలమ్బనం-తత్సర్వనామ్నా కేనేతి పృచ్ఛ్యతే. అన్యథా ఫలప్రాప్తే రసమ్భవాత్. యేనావష్టమ్భేన-ఆక్రమేణ యజమానః కర్మఫలం ప్రతిపద్యమానోఽతిముచ్యతే-కింతదితి ప్రశ్నవిషయః. కేనాక్రమేణ యజమానః స్వర్గలోక మాక్రమత ఇతి-స్వర్గం లోకం-ఫలం ప్రాప్నోతి-అతిముచ్యత ఇత్యర్థః. బ్రహ్మణర్త్విజా మనసా చన్ద్రేణేతి అక్షరన్యాసః పూర్వవత్. తత్రాధ్యాత్మం యజ్ఞస్య-యజమానస్య యదిదం-ప్రసిద్ధం మనః-సోఽసౌ చన్ద్రోఽధిదైవమ్. మనోఽధ్యాత్మం చన్ద్రమా అధిదైవతమితి హి ప్రసిద్ధమ్. స ఏవ చన్ద్రమా బ్రహ్మర్త్విక్. తేనాధిభూతం బ్రహ్మణః పరిచ్ఛిన్నం రూప మధ్యాత్మం చ మనసః, ఏతద్ద్వయ మపరిచ్ఛిన్నేన చన్ద్రమసో రూపేణ పశ్యతి-తేన చన్ద్రమసా మనసాఽవలమ్బనేన కర్మఫలం స్వర్గలోకం ప్రాప్నోతి-అతిముచ్యత ఇత్యభిప్రాయః. ఇతీత్యుపసంహారార్థం వచనమ్. ఇతి - ఏవంప్రకారాః మృత్యో రతిమోక్షః. సర్వాణి హి దర్శనప్రకారాణి యజ్ఞాఙ్గవిషయాణ్యస్మిన్నవసర ఉక్తానీతి కృత్వోపసంహారః-ఇత్యతిమోక్షః. ఏవం ప్రకారా అతిమోక్ష ఇత్యర్థః. అథ సమ్పదః అథ-అధునా సమ్పద ఉచ్యన్తే. సమ్పన్నామ - కేనచిత్సామాన్యేనాగ్నిహోత్రాదీనాం కర్మణాం ఫలవతాం తత్ఫలాయ సమ్పాదనం సమ్పత్. ఫలస్యైవ వా. సర్వోత్సాహేన ఫలసాధనానుష్ఠానే ప్రయతతాం కేనచిద్వైగుణ్యేనాసమ్భవః. తదిదానీం ఆహితాగ్ని స్సన్యత్కించిత్కర్మాగ్నిహోత్రాదీనాం యథాసమ్భవ మాదాయ-ఆలమ్బనీకృత్య కర్మఫలవిద్వత్తాయాం సత్యాం యత్కర్మఫలకామో భవతి-తదేవ సమ్పాదయతి. అన్యథా రాజసూయాశ్వమేధ పురుషమేధ సర్వమేధ లక్షణానా మనధికృతానాం త్రైవర్ణికానా మప్యసమ్భవా త్తేషాం తత్పాఠః స్వాధ్యాయార్థ ఏవ కేవల స్స్యాత్-యది తత్ఫలప్రాప్త్యుపాయః కశ్చన న స్యాత్. తస్మా త్తేషాం సమ్పదైవ తత్ఫలప్రాప్తిః. తస్మాత్సమ్పదామపి ఫలవత్త్వం-అత స్సమ్పద ఆరభ్యన్తే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం. భా. యాజ్ఞవల్క్యేతిహోవాచ-అభిముఖీకరణాయ.కతిభి రయ మద్యాస్మిన్యజ్ఞే-కతిభిః ఋగ్భిః-కతిసంఖ్యాభిః ఋగ్జాతిభి రయం హోతా-ఋత్విగస్మిన్యజ్ఞే కరిష్యతి-శస్త్రం శంసతి. ఆహేతరః-తిసృభిః ఋగ్జాతిభిరితి. ఉక్తవన్తం ప్రత్యాహేతరః-కతమా స్తా స్తిస్ర ఇతి. సంఖ్యేయవిషయోఽయం ప్రశ్నః-పూర్వస్తు సఙ్ఖ్యావిషయః. పురోనువాక్యాచ-ప్రాక్ ప్రయోగకాలాద్యాః ప్రయుజ్యన్తే ఋచః-సర్గాతిః - పురోనువాక్యే తుచ్యతే. యాగార్థం యాః ప్రయుజ్యన్తే ఋచః-సర్గాతిర్యాజ్యా. శస్త్రార్థం యాః ప్రయుజ్యన్తే ఋచః-సర్గాతిః శస్యా. సర్వాస్తు యాః కాశ్చనర్చః - తాః స్తోత్రియా వా అన్యా వా సర్వా ఏతాస్వేవ తిసృషు ఋగ్జాతి ష్వన్తర్భవన్తి. కిం తాభిర్జయతీతి. యత్కించేదం ప్రాణభృదితి. అతశ్చ సంఖ్యాసామ్యానాత్ కించి త్ప్రాణభృజ్జాతం తత్సర్వం జయతి. తత్సర్వం ఫలం సంపాదయతి సంఖ్యా సామాన్యేన. ౭

'యాజ్ఞవల్క్యేతి హోవాచ యదిదగ్ం సర్వమహోరాత్రాభ్యామ్ ....
సోఽధ్వర్యుః స ముక్తిః సాఽతిముక్తిః.'

భా. ప్ర. అశ్వలుడు యాజ్ఞవల్క్యుని మరల ప్రశ్నించెను. ఓ యాజ్ఞవల్క్య! ఈ సమస్త కర్మసాధనజాతము అహోరాత్రములతో వ్యాప్తమైనది, అహోరాత్రవశమై యున్నది. యజమానుడు ఈ అహోరాత్రాది లక్షణమగు కాలమును అతిక్రమించి దేనిచే ముక్తుడగును? అపుడు యాజ్ఞవల్క్యుడు 'అధ్వర్యుణా, ఋత్విజా, చక్షుషా, ఆదిత్యేన' అని ప్రత్యుత్తర మిచ్చెను. శ్రుతి ఆ వాక్యమును వివరించుచున్నది. యజమానునియొక్క చక్షస్సే అధ్వర్యుడు (యజుర్వేదప్రయోక్త) ఆ చక్షుస్సునకు అధిష్ఠానదేవత ఆదిత్యుడు. కనుక, ఆ చక్షుస్సునందు ఆదిత్యదృష్టి ముక్తి (ముక్తిసాధనము). అదియే అతిముక్తి. ఆ చక్షురాదిత్య ఉపాసనాఫలము ఆదిత్యదేవతాత్మభావము. ఆదిత్యునకు అహోరాత్రము లుండవు గనుక, ఉపాసకుడగు యజమానుడు అహోరాత్రకాలము నతిక్రమించుచున్నాడు. ౪

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిథ్యాదిరూప కాలము వలన అతిముక్తినిరూపణము :

'యాజ్ఞవల్క్యేతి హోవాచ యదిదగ్ం సర్వం పూర్వపక్షాపరపక్షాభ్యామ్ ....
స ఉద్గాతా స ముక్తిః సాఽతిముక్తిః.'

కాలము రెండువిధములు. అహోరాత్రరూపము. పాడ్యమి, విదియ మొదలగు తిథిరూపము. వృద్ధిక్షయములు లేని అహోరాత్రములకు కారణభూతుడగు ఆదిత్యుని ఉపాసించుటవలన ముక్తి, అతిముక్తి చెప్పబడినవి. ఇపుడు వృద్ధిక్షయ సహితములైన పాడ్యమి, విదియ మొదలగు తిథులకు కారకుడైన చంద్రుని ఉపాసించుటవలన, శుక్లపక్ష, కృష్ణపక్ష కాలమునుండి ముక్తి, అతిముక్తి చెప్పబడుచున్నవి.

ఓ యాజ్ఞవల్క్యుడా! అని సంబోధించి అశ్వలుడు మరల ప్రశ్నించెను. యజమానుడు దేనిచేత పూర్వపక్ష, అపరపక్ష కాలములను జయించి (అతిక్రమించి) అతిముక్తుడగుచున్నాడు? అపుడు యాజ్ఞవల్క్యుడు, 'ఉద్గాత్రర్త్విజా వాయునా ప్రాణేన' అని ప్రత్యుత్తరమిచ్చెను.

యజమానుని ప్రాణము-వాయువే, ఉద్గాత యని ఉద్గీథబ్రాహ్మణమున తెలియబడినది. ఉద్గానము ప్రాణశక్తిచేతను, వాక్కుచేతను చేయబడునని నిర్ధారణ చేయబడినది. ఈ ప్రాణమునకు శరీరము జలము, జ్యోతీరూపమగు చంద్రుడు అధిదైవము. కనుక, ప్రాణము, వాయువు; చంద్రుడు ఏకమే. కావున, చంద్రునితో ఉపసంహారము చేసినను, వాయువుతో ఉపసంహారము చేసినను భేదమేమియు లేదు. ఇట్లు తలంచి, శ్రుతి కాణ్వశాఖలో వాయువును అధిదేవతగా ఉపసంహారము చేసినది. మాధ్యందినశాఖయందు చంద్రునితో ఉపసంహారము చేయబడినది. శ్రుతిద్వయము సమబలము గనుక, చంద్రదృష్టి చేసినను, వాయుదృష్టి చేసినను మృత్యుతరణము అను ఫలము లభించు ననుటలో సందేహము లేదు. చంద్రునకు వృద్ధిక్షయములు వాయువు వలన ఏర్పడును. కాన, వాయుదృష్టి చేసినను తిథ్యాదికాలమునకు అతీతుడై ముక్తిని, అతిముక్తిని పొందవచ్చును. 'తుల్యబలవిరోధే వికల్పః' అను న్యాయముచే రెండు శ్రుతులకు విరోధము లేదని గ్రహింపవలెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కేవల కర్మాచరణ వలన విషయాసంగ ముండుటచే మృత్యుతరణము సాధ్యము కాదు. సర్వపదార్థముల యొక్క ఉత్పత్తి, వృద్ధి, వినాశలక్షణ పరిణామ ములకు కారణమైన అహోరాత్ర శుక్ల అపరపక్ష కాలజయమునకు ఆదిత్యదృష్టి వాయు (చంద్ర) దృష్టి (ఉపాసన) సాధనములుగా చెప్పబడినవి. ఈ ఉపాసన ఎవరు చేయవలయును ? అని విచారింపగా హోత, అధ్వర్యుడు, ఉద్గాత ఈ ఋత్వి క్కులు ఉపాసన చేసిన, ఫలము యజమానునకు లభించును. ఋత్విక్కులు కూడ ఫలమును పొందుదురు.

అతిముక్తుల వర్ణనానంతరము సంపదుపాసనాప్రదర్శనము :

'యాజ్ఞవల్క్యేతి హోవాచ యదిదమన్తరిక్షమ్ ....
సాఽతిముక్తి రిత్యతిమోక్షా అథ సంపదః'

మరల అశ్వలుడు యాజ్ఞవల్క్య ! ఈ అంతరిక్షము (ఆకాశము) ఆధారము లేనిదివలె కనబడుచున్నది. యజమానుడు దేనిని ఆధారముగా చేసికొని స్వర్గ లోకమునకు పోయి సుకృత కర్మఫలమును అనుభవించును ? అని ప్రశ్నించెను. అపుడు యాజ్ఞవల్క్యుడు 'బ్రహ్మణ ర్త్విజా మనసా చంద్రేణ' అని ప్రత్యుత్తర మిచ్చెను. మనస్సే యజ్ఞమునకు (యజమానునకు) బ్రహ్మ. ఈ మనస్సే ఆ చంద్రుడు. అతడే బ్రహ్మ. అతడే ముక్తి. అదియే అతిముక్తి. ఈ విధముగానే అతిముక్తు లుండును. తరువాత సంపదుపాసనలు ప్రారంభింపబడుచున్నవి.

అధ్యాత్మమున యజమానుని యొక్క మనస్సు, అధిదైవమున చంద్రుడు, అధిభూతమున బ్రహ్మ అనెడి ఋత్విక్కు - యజమానునకు స్వర్గలోకప్రాప్తికి సాధనములై యున్నారు. అనగా బ్రహ్మ అను ఋత్విక్కు యజమానుని యొక్క మనస్సును, తనను వ్యాపకమగు చంద్రదేవతారూపముగా ఉపాసింపవలయును. ఇట్లే త్వగాది ఇంద్రియములను వాయ్వాది దేవతారూపముగా ఉపాసించుట అతిముక్తి సాధనములు.

ఇటుపిమ్మట, సంపదుపాసనలు చెప్పబడుచున్నవి. ఆహితాగ్ని అగ్నిహోత్రాది కర్మలను అనుష్ఠించుచు ఆ కర్మలయందు ఉత్కృష్టములైన అశ్వమేధాది క్రతుభావన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'సంపత్' అను ఉపాసన యగుచున్నది. రాజసూయ, అశ్వమేధాది క్రతువులను ఆచరించుటకు త్రైవర్ణికులందఱకు అధికారము లేదు. స్వాధ్యాయపాఠమున అందఱును ఆ ప్రకరణమును అధ్యయనము చేయుచున్నారు. ఆ కర్మఫలమును గూడ తెలిసికొనుచున్నారు. అట్టివారు ఆ క్రతుఫలము కావలెను అను కోరిక గలిగినప్పుడు ఈ సంపదుపాసన చేతనే ఆ కర్మఫలమును పొందవలసియున్నది. కనుక కర్మలే కాక, కేవల సంపదుపాసనలు కూడ, ఫలదాయకము లగుటచే నవి ఆరంభింపబడుచున్నవి.

'యాజ్ఞవల్క్యేతి హోవాచ కతిభి రయ మద్యర్గ్భిః ....
యత్కించేదం ప్రాణభృదితి.'

అశ్వలుడు ప్రశ్నించుచున్నాడు. యాజ్ఞవల్క్య! యజ్ఞమునందు హోత (ఋగ్వేద ప్రయోక్త) ఎన్ని ఋక్కులతో శస్త్రములు (స్తోత్రములు) చెప్పును? 'తిసృభిః'-మూడింటిచేత అని యాజ్ఞవల్క్యుడు బదులు చెప్పెను. 'కతమాః తిస్ర ఇతి'-ఆ మూడు ఏవి? 'పురోనువాక్యా, యాజ్యా, శస్యా' అనునవి. తక్కిన ఋక్కులన్నియు స్తోత్రియములు గాని, మఱి యేవైననుగాని, యీ మూడింటిలోనే అంతర్భవించును. హవిష్ప్రదానమునకు పూర్వము చెప్పబడు ఋక్కు పురోనువాక్యా. యజ (హవిష్ప్రదానము చేయుము) అను ప్రేష. తరువాత హవిష్ప్రదానము కొఱకై వినియోగించు ఋక్కు యాజ్యా. గానము లేకుండా, దేవతాస్తుతి కొఱకై వినియోగించు ఋక్కు శస్యా. గానముతో చేయు ఋక్కు స్తోత్రము (అప్రగీతం శస్త్రం ప్రగీతం ఋగ్జాతం స్తోత్రమ్). ఈ ఋక్కులచే దేనిని జయించును? అని ప్రశ్నింపగా లోకత్రయమును (సమస్త ప్రాణిజాతమును) జయించును అని సమాధానము చెప్పెను.

బ్రా. యాజ్ఞవల్క్యేతి హోవాచ కత్యయ మద్యాధ్వర్యు రస్మిన్యజ్ఞ ఆహుతీ ర్హోష్యతీతి తిస్ర ఇతి కతమా స్తా స్తిస్ర ఇతి యా హుతా ఉజ్జ్వల న్తి యా హుతా అతినేదంతే యా హుతా అధిశేర తే కిం తాభి ర్జయతీతి యా హుతా ఉజ్జ్వల న్తి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేవలోక మేతాభి ర్జయతి దీప్యత ఇవ దేవలోకో యా హుతా అతినేదంతే పితృలోక మేవ తాభిర్జయత్యతీవ హి పితృలోకో యా హుతా అధిశేరతే మనుష్యలోక మేవ తాభిర్జయత్యధ ఇవ హి మనుష్యలోకః. ౮

యాజ్ఞవల్క్యేతిహోవాచ కతిభి రయ మద్య బ్రహ్మ యజ్ఞం దక్షిణతో దేవతాభి ర్గోపాయతీ త్యేకయేతి కతమా సైకేతి మన ఏవేత్యనన్తం వై మనోఽనన్తా విశ్వేదేవా అనన్త మేవ స తేన లోకం జయతి. ౯

యాజ్ఞవల్క్యేతిహోవాచ కత్యయ మద్యోద్గాతాఽస్మిన్యజ్ఞే స్తోత్రియాః స్తోష్యతీతి తిస్ర ఇతి కతమాస్తాస్తిస్ర ఇతి పురోనువాక్యాచ యాజ్యా చ శస్యైవ తృతీయా కతమ స్తా యా అధ్యాత్మమితి ప్రాణ ఏవ పురోఽనువాక్యాఽపానో యజ్యా వ్యానః శస్యా కిం తాభిర్జయతీతి పృథివీలోక మేవ పురోనువాక్యయా జయత్యన్తరిక్షలోకం యాజ్యయా ద్యులోకగ్ం శస్యయా తతో హ హోతాఽశ్వల ఉపరరామ. ౧౦

ఇతి ప్రథమం బ్రాహ్మణమ్.

శం. భా. యాజ్ఞవల్కేతి హోవాచేతి పూర్వవత్. కత్యయ మద్యాధ్వర్యు రస్మిన్యజ్ఞ తస్మిన్యజ్ఞ ఆహుతీ ర్హోష్యతీతి కత్యాహుతిప్రకారాః. తిస్ర ఇతి. కతమాస్తాస్తిస్ర ఇతి పూర్వవత్. ఇతర ఆహ - యా హుతా ఉజ్జ్వలన్తి - సమిదాజ్యాహుతయః యా హుతాతినేదన్తే అతీవ శబ్దం కుర్వన్తి మాంసాద్యాహుతయః. యా హుతా అధిశేరతే - అధి అధ్యధోగత్వా భూమేః. అధిశేరతే - పయస్సోమా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హుతయః. కిం తాభి ర్జయతీతి తాభిః ఏవం నిర్వ_ర్తితాభి రాహుతిభిః కిం జయతీతి. యా ఆహుతయో హుతాః ఉజ్జ్వల_న్తి - ఉజ్జ్వలనయుక్తా ఆహుతయో నిర్వ_ర్తితాః. ఫలంచ దేవలోకాఖ్య ముజ్జ్వలమేవ తేన సామాన్యేన. యా మయా ఏతా ఉజ్జ్వల_న్త్య ఆహుతయో నిర్వ_ర్త్యమానాః - తా ఏతాః సాక్షాద్దేవలోకస్య కర్మఫలస్య రూపం - దేవలోకాఖ్యం ఫలమేవ మయా నిర్వ_ర్త్యత ఇత్యేవం సమ్పాదయతి. యా హుతా అతినేద_న్తే ఆహుతయః పితృలోకమేవ తాభిర్జయతి కుత్సితశబ్ద క_ర్తృత్వసామాన్యేన. పితృలోకసమ్బద్ధాయాం హి సంయమన్యాం పుర్యాం వైవస్వతేన యాత్యమానానాం హా హతాః స్మ ముఞ్చముఞ్చేతి శబ్దో భవతి. తదాఽవదానాహుతయః. తేన పితృలోక సామాన్యా త్పితృలోక ఏవ మయా నిర్వ_ర్త్యత ఇతి సంపాదయతి. యా హుతా అధి శేరతే-మనుష్యలోక మేవ తాభి ర్జయతి భూమ్యుపరిసంబంధసామాన్యాత్. అధ ఇవ హ్యధ ఏవ హి మనుష్యలోకః ఉపరితనాన్ సాధ్యాన్ లోకానపేక్ష్య. అథవా-అధో గమనం - అధ ఏవ మపేక్ష్య. అతో మనుష్యలోక ఏవ మయా నిర్వ_ర్త్యత ఇతి సమ్పాదయతి పయస్సోమాహుతినిర్వ_ర్తనకాలే. ౮

యాజ్ఞవల్క్యేతిహోవాచేతి - పూర్వవత్. అయ మృత్విగ్బ్రహ్మా దక్షిణతో బ్రహ్మాసనే స్థిత్వా యజ్ఞం గోపాయతి. కతిభి ర్దేవతాభి ర్గోపాయతీతి. ప్రాసఙ్గిక మేతద్బహువచనమ్. ఏకయాహి దేవతయా గోపాయత్యసౌ. ఏవం జ్ఞాతే బహువచనేన ప్రశ్నో నోపపద్యతే స్వయం జానతః - తస్మాత్పూర్వయోః ఖణ్డికయోః ప్రశ్నప్రతి వచనేషు కతిభిః కతి తిసృభి స్తిస్ర ఇతి ప్రసఙ్గం దృష్ట్వేహాపి బహువచనేనైవ ప్రశ్నో పక్రమః క్రియతే. అథవా - ప్రతివాదివ్యామోహార్థం బహువచనమ్. ఇతర ఆహ, ఏకయేతి ఏకా సా దేవతా-యయా దక్షిణతః స్థిత్వా బ్రహ్మాసనే యజ్ఞం గోపాయతి. కతమా సైకేతి. మన ఏవేతి మన స్సా దేవతా-మనసాహి బ్రహ్మా వ్యాప్రియతే ధ్యానే నైవ. "తస్య యజ్ఞస్య మనశ్చ వాక్చ వ_ర్తనీ తయో రన్యతరాం మనసా సంస్కరోతి బ్రహ్మా" ఇతి శ్రుత్య_న్తరాత్. తేన మన ఏవ దేవతా - తయా మనసా హిగో పాయతి బ్రహ్మా యజ్ఞమ్. తచ్చ మనో వృ_త్తిభేదేనాన_న్తమ్. వై శబ్దః ప్రసిద్ధావద్యోతకః. ప్రసిద్ధం మనస ఆన_న్త్యమ్. తదనన్యాభిమానినో దేవాః. అన_న్తా వై విశ్వేదేవాః- 'సర్వేదేవా యత్రైకం భవన్తీ'త్యాది శ్రుత్య_న్తరాత్. తేనాఽన_న్త్యసామాన్యా దన_న్త మేవ స తేన లోకం జయతి. ౯

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యాజ్ఞవల్క్యేతి హోవాచేతి పూర్వవత్. కతి స్తోత్రియాః స్తోష్యత్యయ ముద్గాతా. స్తోత్రియా నామ ఋక్సామసముదాయః కతిపయానామృచామ్. స్తోత్రియా వా శస్యా వా యాః కాశ్చన ఋచః - తా స్సర్వా స్తిస్ర ఏవేత్యాహ - తాశ్చ వ్యాఖ్యాతాః పురోను వాక్యా చ యాజ్యా చ శస్యైవ తృతీయేతి. తత్ర పూర్వముక్తం యత్కించేదం ప్రాణభృత్సర్వం జయతీతి తత్కేన సామాన్యేనోచ్యతే కతమా స్తా స్తిస్ర ఋచో యా అధ్యాత్మం భవ స్తీతి. ప్రాణ ఏవ పురోనువాక్యా-పశబ్దసామాన్యాత్. అపానో యాజ్యా. అనన్తర్యాత్. అపానేన హి ప్రత్తం హవి ర్దేవతా గ్రసన్తి, యాగశ్చ ప్రదానమ్. వ్యానః శస్యా. 'అప్రాణన్నపాన న్నృచమభివ్యాహరతీతి శ్రుత్యన్తరాత్. కిం తాభిర్జయతీతి వ్యాఖ్యాతమ్. తత్ర విశేషసంబంధసామాన్య మనుక్త మిహోచ్యతే- సర్వమన్యద్వ్యాఖ్యాతమ్. లోకసంబంధ సామాన్యేన పృథివీలోకమేవ పురోను వాక్యయా జయతి. అన్తరిక్షలోకం యాజ్యయా మధ్యమత్వసామాన్యాత్. ద్యులోకం శస్యయా - ఊర్ధ్వత్వసామాన్యాత్. తతో హ - తస్మాదాత్మనః ప్రశ్ననిర్ణయా దసౌ హోతాశ్వల ఉపరరామ నాయమస్మగ్గోచర ఇతి. ౧౦

ఇతి ప్రథమ బ్రాహ్మణ భాష్యమ్

హోమసంబంధులయిన ఆహుతులు - తత్ఫలములు

'యాజ్ఞవల్క్యేతి హోవాచ ....
ఇవహి మనుష్యలోకః'

భా. ప్ర. అశ్వలుడు మరల ప్రశ్నించెను. యజ్ఞమున అధ్వర్యుడు (యజుర్వేద ప్రయోక్త) ఎన్ని ఆహుతులను హోమము చేయును? తిస్రః - మూడు, అని యాజ్ఞవల్క్యుడు బదులు చెప్పెను. కతమాః తిస్ర ఇతి - ఆ మూడు ఎవ్వి? ఏవి అగ్నియందు హోమము చేయగా జ్వాలతో పైకి ఎగసి ప్రకాశించునో, అవి ఒకవిధమగు సమిధాజ్యాహుతులు. ఇవికాక 'హృదయస్య అగ్రే అవద్యతి అథ జిహ్వాయ అధి వక్షసః' అనురీతిగా అవదానము చేసి హోమము చేసిన మాంసాద్యాహుతులు మిక్కిలి శబ్దము చేయునట్టివి రెండవ విధమయినవి. ఇవియును గాక, 'ఐంద్రం దధ్యమావాస్యాయామ్' పయస్సోమాహుతులు అగ్నిలో వ్రేల్చగా భూమిని చేరునవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ విధమైన ఆహుతులు అయి యున్నవి. ఉజ్జ్వలనము కల సమిధాద్యాహుతులచే దేవలోకమును జయించును. శబ్దముచేయు మాంసాద్యాహుతులచే పితృలోకమును జయించును. (ఇచటనే యముని సంయమినీపురమున జీవుల ఆక్రందనములు వినిపించుచుండును.) పయస్సోమాహుతులచే మనుష్యలోకమును జయించును. అనగా, ఆ యా ఆహుతులచేత ఆ లోకఫలములు, లేక భోగములు ప్రాప్తము
లగును. మనుష్యలోకము అధోగమనము కలది. ౭

'యాజ్ఞవల్క్యేతి హోవాచ కతిభి రయ మద్య బ్రహ్మా యజ్ఞం ....
విశ్వేదేవా అనంతమేవ స తేన లోకం జయతి'

అశ్వలుడు మరల ప్రశ్నించుచున్నాడు. యాజ్ఞవల్క్య ! యజ్ఞమున బ్రహ్మాసనము నందుండి (ఆహవనీయమునకు దక్షిణముగా) బ్రహ్మ యను ఋత్విక్కు ఎందఱు దేవతలచేత యజ్ఞమును రక్షించుచున్నాడు. ఏకయా - ఒకే దేవతచేత అని యాజ్ఞవల్క్యుడు సమాధానము చెప్పెను. ఎందఱు అను ప్రశ్న క్రమాయాతము గాని, యాజ్ఞవల్క్యుని వ్యామోహపెట్టుటకుగాని అయి యుండును అని తలంచవలెను. ఆ దేవత యేది? అని మరల ప్రశ్నించెను. మన ఏవేతి - మనస్సే ఆ దేవత అని ప్రత్యుత్తరము. ఇచట బ్రహ్మ యను ఋత్విక్కు మౌనముగా ఉండి మనస్సుతో ధ్యానము చేయుటచేత యజ్ఞమును కాపాడుచున్నాడు అని భావము. 'తస్య యజ్ఞస్య మనశ్చ వాక్చ వర్తనీ తయో రన్యతరాం మనసా సంస్కరోతి బ్రహ్మా' అను శ్రుతి వలన బ్రహ్మ, మనస్సుచేతనే వాక్కును, యజ్ఞప్రయోగమును సంస్కరించుచున్నాడు అని తెలియుచున్నది.

ఇచట సంపదుపాసన యేదన, 'అనన్తం వై మనః అనన్తా విశ్వేదేవాః' మనస్సు అసంఖ్యాకమైన వృత్తులు కలది గనుక, అనంతము. విశ్వేదేవతలుకూడ 'సర్వే దేవా యత్రైకం భవంతి' అను శ్రుతిచే అసంఖ్యాకులుగా నున్నారు. కనుక మనస్సునందు విశ్వేద్దేవదృష్టి సంపదుపాసన అయియున్నది. 'అనంతమేవ స తేన లోకం జయతి'-ఆ ఉపాసకుడు ఈ సంపదుపాసనచే అనంతలోకమును జయించును. ౮

'యాజ్ఞవల్క్యేతి హోవాచ కత్యయ మద్యోద్గాతాఽస్మిన్యజ్ఞే ....
హోతాఽశ్వల ఉపరరామ.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మరల అశ్వలుడు ప్రశ్నించెను. యాజ్ఞవల్క్యా! యజ్ఞమున ఉద్గాత (సామవేద ప్రయోక్త) ఎన్ని ఋక్కులతో స్తోత్రము చేయును? 'తిస్రః' - మూడు అని సమాధానము చెప్పెను. 'కతమా స్తాః' - అవి ఎవ్వి? పురోనువాక్యా, యాజ్యా, మూడవది శస్యా. ఈ మూడింటిచే ప్రాణులందఱిని (లోకత్రయమును) జయించు నని పూర్వము చెప్పబడినది. అది యెటులనో, ఇపుడు చెప్పబడుచున్నది. ఎటులనగా, అధ్యాత్మమున ప్రాణమే పురోనువాక్యా, అపానమే యాజ్యా, వ్యానమే శస్యా. ప్రాణమునకు, పురోనువాక్యకు 'ప'కారము సాధారణధర్మము. అపానమునకు యాజ్యకు ఆనంతర్యము సాధారణ ధర్మము. అపానము చేతనే హవిస్సు ఇవ్వబడు చున్నది. యాగ మనగా హవిస్సు నిచ్చుటయే. ఆ హవిస్సును దేవతలు భక్షించు చున్నారు. వ్యానమే శస్యా. శస్త్రము చెప్పునపుడు ప్రాణాపానవృత్తులు అరికట్ట బడును. వీనిచే ఏ లోకమును జయించును అనిన, ప్రాణమునందు, పురోనువాక్య యందు పృథివీలోకదృష్టి చేయుటవలన భూలోకమును జయించును. అపాన, యాజ్యల యందు అంతరిక్షలోకదృష్టి చేయుటవలన అంతరిక్షలోకమును జయించును. భూలోకమునకు, ద్యులోకమునకు మధ్య అంతరిక్ష లోకము కలదు గదా! వ్యానము నందు, శస్య యందు ద్యులోకదృష్టిచేయుట వలన ద్యులోకమును జయించును.

ఈ విధముగా అశ్వలుడు వేసిన ప్రశ్నలన్నింటికి సరియైన ప్రత్యుత్తరమును యాజ్ఞవల్క్యుడు ఇచ్చుటవలన ఈ యాజ్ఞవల్క్యుడు మనకు లొంగునట్టివాడు కాడు అని తలంచి మరల ప్రశ్నించుట మాని, యూరకుండెను. ౧౦

ప్రథమ బ్రాహ్మణము సమాప్తము.

అథ ద్వితీయం బ్రాహ్మణమ్

బ్రా. అథ హైనం జరత్కారవ ఆర్తభాగః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యేతి హోవాచ కతి గ్రహాః కత్యతిగ్రహా ఇతి అష్టౌ గ్రహా అష్టావతిగ్రహా ఇతి యే తేఽష్టౌ గ్రహా అష్టావతిగ్రహాః కతమే త ఇతి. ౧

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం. భా. ఆఖ్యాయికాసంబంధః ప్రసిద్ధ ఏవ. మృత్యో రతిముక్తి ర్వ్యాఖ్యాతా కాలలక్షణాత్ కర్మలక్షణాచ్చ. కఃపున రసౌ మృత్యుః-యస్మా దతిముక్తి ర్వ్యాఖ్యాతా. స చ స్వాభావికాజ్ఞానాసంగాస్పదోఽధ్యాత్మాదిభూత విషయపరిచ్ఛిన్నో గ్రహాతిగ్రహలక్షణో మృత్యుః తస్మాత్పరిచ్ఛిన్నరూపా న్మృత్యో రతిముక్తస్య రూపాణ్యగ్న్యాదిత్యాదీ న్యుద్గీథప్రకరణే వ్యాఖ్యాతాని. అశ్వలప్రశ్నే చ తద్గతో విశేషః కశ్చిత్. తచ్చైతత్కర్మణాం జ్ఞానసహితానాం ఫలమ్. ఏతస్మాత్సాధ్యసాధన రూపాత్ సంసారాన్మోక్షః కర్తవ్య ఇత్యతో బన్ధనరూపస్య మృత్యో స్స్వరూప ముచ్యతే-బన్ధస్య హి మోక్షః కర్తవ్యః.

యదప్యతిముక్తస్య స్వరూపముక్తం, తత్రాపి గ్రహాతిగ్రహాభ్యా మవినిర్ముక్త ఏవ మృత్యురూపాభ్యామ్. తథాచోక్తం-'అశనాయా హి మృత్యుః ఏష ఏవ మృత్యు' రితి. ఆదిత్యస్థం పురుష మఙ్గీకృత్యాహ 'ఏకో మృత్యు ర్బహవ' ఇతి చ. తదాత్మ భావాపన్నో హి మృత్యోరాప్తి మతిముచ్యత ఇత్యుచతే. న చ తత్ర గ్రహాతిగ్రహా మృత్యురూపౌ న స్తః-అథైతస్య మనసో ద్యౌః శరీరం జ్యోతీరూప మసావాదిత్యః. మనశ్చ గ్రహః - స కామేనాతిగ్రాహేణ గృహీత ఇతి, వక్ష్యతి ప్రాణో వై గ్రహః సోఽపానేనాతిగ్రాహేణేతి, వాగ్వై గ్రహ స్సనామ్నాతిగ్రాహేణేతి చ. తథా త్ర్యన్న విభాగే వ్యాఖ్యాత మస్మాభిః. సువిచారితం చైత ద్యదేవ ప్రవృత్తికారణం, తదేవ నివృత్తికారణం న భవతీతి.

కేచిత్తు సర్వమేవ నివృత్తికారణం మన్యన్తే. అతః కారణా త్పూర్వస్మా త్పూర్వస్మా న్మృత్యోర్ముచ్యతే-ఉత్తర ముత్తరం ప్రతిపద్యమానో వ్యావృత్త్యర్థ మేవ ప్రతిపద్యతే-నతు తాదర్థ్య మిత్యత ఆద్వైతక్షయాత్ సర్వం మృత్యుః. ద్వైతక్షయే తు పరమార్థతో మృత్యోరాప్తి మతిముచ్యతే అతశ్చాపేక్షికీ గౌణీ ముక్తి రన్తరాళే.

సర్వ మేతదేవ మబార్హ్ణదారణ్యకమ్. నను సర్వైకత్వమోక్షః-'తస్మాత్తత్సర్వ మభవ'దితి శ్రుతేః. బాఢమ్. భవత్యేతదపి. నతు 'గ్రామకామో యజేత' 'పశుకామో యజేతే'త్యాది శ్రుతీనాం తాదర్థ్యమ్. యది హ్యద్వైతార్థత్వ మేవాసాం - గ్రామ పశు స్వర్గాద్యర్థత్వం నాస్తీతి గ్రామ పశు స్వర్గాదయో న గృహ్యేరన్. గృహ్యన్తే తు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కర్మఫల వైచిత్ర్యవిశేషః. యదిచ వైదికానాం కర్మణాం తాదర్థ్యమేవ - సంసార ఏవ నాభవిష్యత్.

అథ తాదర్థ్యేఽప్యనునిష్పాదిత పదార్థస్వభావః సంసార ఇతి చేత్ - యథాచ రూపదర్శనార్థ ఆలోకే సర్వోఽపి తత్రస్థః ప్రకాశ్యత ఏవ. న-ప్రమాణానుపపత్తేః. అద్వైతార్థత్వే వైదికానాం కర్మణాం విద్యాసహితానా మన్యస్యానునిష్పాదితత్వే ప్రమాణానుపపత్తిః - న ప్రత్యక్షం, నానుమాన మతఏవచ నాగమః. ఉభయ మేకేన వాక్యేన ప్రదర్శ్యత ఇతి చేత్ - కుల్యాప్రణయనాలోకాదివత్. తన్నైవం - వాక్య ధర్మానుపపత్తేః. నచైకవాక్యగతస్యార్థస్య ప్రవృత్తినివృత్తిసాధనత్వ మవగన్తుం శక్యతే. కుల్యాప్రణయనాలోకావా వర్థస్య ప్రత్యక్షత్వా దదోషః.

యదప్యుచ్యతే మన్త్రై, అస్మిన్నర్థే దృష్టా ఇతి - అయమేవ తు తావదర్థః ప్రమాణాగమ్యః. మన్త్రాః పునః కిమస్మిన్నర్థే - ఆహోస్వి దన్యస్మిన్నర్థ ఇతి మృగ్య మేతత్. తస్మాద్గ్రహాతిగ్రహలక్షణో మృత్యుర్బన్ధః - తస్మాన్మోక్షో వక్తవ్య ఇత్యత ఇద మారభ్యతే.

నచ జానీమో విషయసన్ధావివాన్తరాలేఽవస్థాన మర్ధజరతీయకౌశలమ్. యత్తు మృత్యో రతిముచ్యత ఇత్యుక్త్వా గ్రహాతిగ్రహావుచ్యేతే-తత్త్వర్థసమ్బన్ధా త్సర్వోఽయం సాధ్యసాధనలక్షణో బన్ధః - గ్రహాతిగ్రహావినిర్మోకాత్. నిగడేహి జ్ఞాతే నిగడితస్య మోక్షాయ యత్నః కర్తవ్యో భవతి - తస్మాత్తాదర్థ్యేనారమ్భః.

అథహైనం హ శబ్ద ఐతిహ్యార్థః. అథ-అనన్తరం. అశ్వలే ఉపరతే ప్రకృతం యాజ్ఞవల్క్యం జరత్కారుగోత్రః - జారత్కారవః ఋతభాగస్యాపత్యం - ఆర్తభాగః పప్రచ్ఛ. యాజ్ఞవల్క్యేతి హోవాచేత్యభిముఖీకరణాయ. పూర్వవత్ప్రశ్నః కతి గ్రహాః కత్యతిగ్రహా ఇతి శబ్దో వాక్యపరిసమాప్త్యర్థః. తత్రనిర్జ్ఞాతేషు వా గ్రహాతిగ్రహేషు ప్రశ్నః స్యాత్-అనిర్జ్ఞాతేషు వా. యది తావద్గ్రహా అతిగ్రహాశ్చ నిర్జ్ఞాతాః- తదా తద్గతస్యాపి గుణస్య సఙ్ఖ్యాయా నిర్జ్ఞాతత్వా త్కతి గ్రహాః కత్యతిగ్రహా ఇతి సఙ్ఖ్యావిషయః ప్రశ్నో నోపపద్య తే. అథానిర్జ్ఞాతాః-తదా సఙ్ఖ్యేయవిషయప్రశ్న ఇతి కే గ్రహాః కేఽతిగ్రహాః ఇతి ప్రష్టవ్యం-నతు కతి గ్రహాః కత్యతిగ్రహాః ఇతి ప్రశ్నః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అపిచ-నిర్జ్ఞాతసామాన్యకేషు చ విశేషవిజ్ఞానాయ ప్రశ్నో భవతి-యథా కతమేఽత్రకఠాః కతమేఽత్ర కాలాపా ఇతి. నచాత్ర గ్రహాతిగ్రహా నామ పదార్థాః కేచన లోకే ప్రసిద్ధాః-యేన విశేషార్థః ప్రశ్నః స్యాత్. నను చ అతిముచ్యత ఇత్యుక్తమ్. గ్రహగృహీతస్య హి మోక్షః - స ముక్తిః సాఽతిముక్తిరితి హి ద్విరుక్తమ్. తస్మాత్ప్రసిద్ధా గ్రహా అతిగ్రహాశ్చ. నను తత్రాపి చత్వారో గ్రహా అతిగ్రహాశ్చ నిర్జ్ఞాతాః వాక్చక్షుః ప్రాణ మనాంసి-తత్ర కతీతి ప్రశ్నో నోపపద్యతే - నిర్జ్ఞాతత్వాత్. న-అనవధారణార్థత్వాత్. నహి చతుష్టత్వం తత్ర వివక్షితం - ఇహ తు గ్రహాతిగ్రహదర్శనే అష్టత్వ గుణవివక్షయా కతీతి ప్రశ్న ఉపపద్యత ఏవ. తస్మాత్, స ముక్తిః సాఽతిముక్తిరితి ముక్త్యతిముక్తీ ద్విరుక్తే గ్రహాతిగ్రహా అపి సిద్ధాః. అతః కతిసఙ్ఖ్యాకా గ్రహాః - కతివా అతిగ్రహా ఇతి పృచ్ఛతి. ఇతర ఆహ - అష్టౌ గ్రహా అష్టావతిగ్రహా ఇతి యే తే అష్టౌ గ్రహా అభిహితాః - కతమే తే నియమేన గ్రహీతవ్యా ఇతి. ౧

యాజ్ఞవల్క్య ఆర్తభాగ సంవాదము :

> 'అథహైనం జారత్కారవ ఆర్తభాగః పప్రచ్ఛ ....
> అష్టావతిగ్రహాః కతమే త ఇతి'

భా. ప్ర. జనక విద్వత్సభలో అశ్వలప్రశ్నానంతరము జరత్కారు గోత్రజుడు ఋతభాగపుత్రుడు ప్రశ్నించుచున్నాడు.

ఓ యాజ్ఞవల్క్య! గ్రహములు ఎన్ని? అతిగ్రహములు ఎన్ని? 'అష్టౌ గ్రహాః అష్టౌ అతిగ్రహాః' - ఎనిమిది గ్రహములు, ఎనిమిది అతిగ్రహములు అని యాజ్ఞవల్క్యుడు ప్రత్యుత్తర మిచ్చెను. 'కతమే తే?' - అవి ఎవ్వి? అని మరల ఆర్తభాగుడు ప్రశ్నించెను.

ఈ ఆఖ్యాయికలో యాజ్ఞవల్క్యుడు విద్యాప్రకర్ష వలన పూజనీయుడు అని చెప్పుచు విద్య స్తుతింపబడుచున్నది. ఇదివఱకు కాల కర్మ లక్షణమగు మృత్యువు నుండి అతిముక్తి వివరింపబడినది. ఇపుడు ఆ మృత్యుస్వరూపము ప్రశ్నింపబడుచున్నది. అనాదిసిద్ధమగు అజ్ఞానమువలన కలిగిన ఆసంగమునకు ఆశ్రయమగు అధ్యాత్మ, అధిభూత గ్రహాతిగ్రహములే, అనగా ఇంద్రియములు, విషయములే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మృత్యుస్వరూపమై యున్నవి. అగ్న్యాదిత్యాదిదృష్టిచే మృత్యువును అతిక్రమించిన వానికి అగ్ని, ఆదిత్యాది దేవతారూపము, హిరణ్యగర్భపదము, కర్మజ్ఞానఫలము చెప్పబడినది. ఈ కర్మఫలమంతయు సాధ్యసాధనరూపముతో సంసారదశలోనిదే గనుక, బంధనరూప మగుచున్నది. మోక్షమును గుఱించి చెప్పుటకు ముందు బంధ స్వరూపము వివరింపవలయును. కనుక, ఇంద్రియవిషయములే (గ్రహాతిగ్రహములే) ఆ బంధము (మృత్యువు) అని యిచట చెప్పబడుచున్నది. అగ్న్యాది దేవతా భావమును, సూత్రాత్మభావమును (హిరణ్యగర్భపదమును) పొందినవారు కూడ, ఈ విషయేంద్రియములకు వశులగుచున్నారు. గనుక, బంధమునకు లోనైనవారే. సూత్రాత్మపదము కూడ, ప్రవృత్తికర్మఫలమే అయినందున సంసారదశలోనిదే అయియున్నది. నివృత్తిఫలము మోక్షమైయున్నది. ఏది ప్రవృత్తికారణమో, అది నివృత్తికారణము కాజాలదు. ప్రవృత్తిధర్మఫలమగు అభ్యుదయము హిరణ్యగర్భ పదపర్యంతము అయియున్నది. కర్మఫలవిరక్తుడైనవాడే సంన్యాసపూర్వక బ్రహ్మాత్మ జ్ఞాననిష్ఠ చేత మోక్షమును (బ్రహ్మాత్మస్వరూపావస్థానమును) బడయగలుగుచున్నాడు. ఈ విషయము పూర్వము విచారింపబడి నిరూపితమైనది.

కొందఱు సమస్తమైన కర్మయు నివృత్తికారణముగా (మోక్షసాధనముగా) భావించుచున్నారు. 'జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత' అను వాక్యము దేహాత్మ భావనివృత్తిపరము అని తలంచుచున్నారు.

"చమసేనాపః ప్రణయేత్ గోదోహనేన పశుకామస్య" అను వాక్యము అధికృతాధికారపరమగుచు స్వతంత్రాధికారనివృత్తిపరము. నిత్య నైమిత్తిక విధుల యందు ఫలశ్రుతి లేకపోయినను, ఆ వాక్యములు రాగద్వేషవశములైన స్వాభావిక నివృత్తిపరములు అయి ఉన్నవి. 'బ్రాహ్మణో న హంతవ్యః' 'న సురాం పిబేత్' ఇత్యాది నిషేధవాక్యములు సాక్షాత్తుగా స్వాభావికప్రవృత్తి నివర్తకములై యున్నవి. ఈ విధముగా కర్మకాండమంతయు, నివృత్తిబోధన ద్వారా, మోక్షపరమై యున్నది. మనుష్యులు వైదిక కర్మానుష్ఠానముచేత దేవతారూపమును పొంది, మనుష్యదేహం

FORWARDED FREE OF COST WITH
THE COMPLIMENTS OF THE
DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA,
NEW DELHI.
CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రియ సంఘాతరూపమగు మృత్యువునుండి విడివడుచున్నారు. ప్రజాపతిపదమును పొంది, పూర్వపూర్వదేహేంద్రియ సంఘాతమునుండి నివృత్తులగుచున్నారు. ఈ విధముగా ప్రాసాదారోహణన్యాయమున సుకృతాతిశయముచేత హిరణ్యగర్భపదమును పొందినను, అదియే పరమ ఫలమని శ్రుతితాత్పర్యము కాదు. ఆ హిరణ్యగర్భపద భోగము అనుభవించిన తరువాత ఆ భోగమునుండి విరక్తుడగుచు జ్ఞానముచే ద్వైత క్షయము కాగా, పరమముక్తిని (పరమాత్మరూపముగా నుండుటను) పొందుచున్నాడు. కావున, మనుష్యభావము నధిగమించిన పిమ్మట, అంతమున పరమాత్మస్వరూపావ స్థానము లభించువఱకు మధ్యలో ఏ యే పదములను (దేవతాభావములను) పొంది సుఖములను అనుభవించుచున్నాడో, అవి గౌణ ముక్తులయి ఉన్నవి. ముఖ్యమగు ముక్తి పరమాత్మస్వరూపావస్థానమే అని, వారు కర్మకాండను నివృత్తిపరముగా వ్యాఖ్యానము చేయుచున్నారు.

ఇదంతయు, బృహదారణ్యకమునందు ప్రతిపాదితము కాదు. ఊహ మాత్రముచే రచింపబడినది. బృహదారణ్యకశ్రుతిప్రమాణప్రతిపన్నము కాదు. 'తస్మాత్తత్సర్వ మభవత్' అను బృహదారణ్యకశ్రుతిచే సర్వైకత్వము మోక్షమని చెప్పబడియున్నది కదా, వారును ద్వైతక్షయముతో సర్వైకత్వమే పరమార్థము, మోక్షము అని నుడువుచున్నారు గదా! అనినచో, ఇది మాకు సమ్మతమే. కాని, 'గ్రామకామో యజేత', 'పశుకామో యజేత' అను శ్రుతులు ప్రవృత్తిపరములై యుండగా వానికి నివృత్తిపరములుగా వ్యాఖ్యానము చేయుట సమ్మతము కాదు.

ఆ కర్మకాండబోధక శ్రుతులు నివృత్తిపరములై అద్వైతబ్రహ్మప్రతిపాదనము కొఱకే ప్రవృత్తములైనచో, గ్రామ, పశు, స్వర్గాదిఫలములు ఆ కర్మలకు చెప్పుటకు వీలు లేదు. కాని, లోకమున గ్రామ, పశు, స్వర్గాదిఫలములను కోరి, ఆ కర్మలను అనుష్ఠించుచున్నారు, ఫలమును గూడ పొందుచున్నారు. ఒక వాక్యము ఒకే అర్థమును బోధించునుగాని, ఉభయార్థకము కాదు.

వైదిక కర్మలు అద్వైతము కొఱకే అయినచో, విధి నిషేధశాస్త్రముల వలన ధర్మాధర్మమూలకముగ సంసారమే లేకపోవలసి వచ్చును. సకల కర్మలు మోక్షమునే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రసాదించునుగదా! వైదిక కర్మలు ముఖ్యముగా మోక్షము కొఱకే అయినను, ఆనుషంగికముగా సంసారఫలము గూడ సంభవింపవచ్చును. అభిమత వస్తురూప దర్శనమునకై వెలిగించిన దీపప్రకాశము మనకు కావలసిన వస్తువులనే గాక, ఇతర వస్తువులను గూడ ప్రకాశింపజేయుచున్నది కదా! అట్లే, ఈ కర్మలు గూడ, మోక్షార్థము, సంసారార్థము గూడ కావచ్చును అని సమర్థించుకొనుటకు వీలులేదు. కర్మలు అద్వైతార్థము (బ్రహ్మనిమిత్తము) అనుటలో ప్రమాణము లేదు. కేవల కర్మలు అద్వైతార్థము కాకపోయినను, విద్యాసహితములగు కర్మలు మోక్షార్థము కావచ్చును గదా! అనియు, తలంచరాదు. అచట విద్య ఉపాసనారూపమై యున్నది. ఉపాసనాసహిత కర్మలు కూడ సంసారదశలోని హిరణ్యగర్భపదప్రాప్తికి సాధనము అగునేగాని, అద్వైతార్థము కానేరవు. ప్రత్యక్షముగాని, అనుమానప్రమాణముగాని, చివరకు ఆగమముగాని, సంసారము అంతరాళఫలముగా నిరూపించుటలేదు. కర్మవిధి వాక్యమే ఉభయఫలమును ప్రదర్శించును. సస్యముల కొఱకై నదీజలమును కాలువల ద్వారా తెచ్చుకొనినను, ఆ కాలువలు స్నాన, పానీయాదులకు గూడ ఉపయోగపడుచున్నవి గదా! ప్రాసాదశోభకై వెలిగించిన ప్రదీపములు వీథిలో సంచరించు వారి గమనాగమనములకు గూడ ఉపయోగపడుచున్నవి. వృక్షమూలమున, పాదులో నీరు పోయుట పర్ణ, పుష్ప, ఫలాది బహుప్రయోజనము కలది. అట్లే, కర్మకాండము ఐహికాముష్మిక భోగముల నిచ్చుచు, చివరకు మోక్షమునకు గూడ సాధనమై యున్నదని వారు తలంచుచున్నారు. ఈ వ్యాఖ్యానము వాక్యన్యాయ విరుద్ధము. ఒక వాక్యముచేత బోధింపబడిన అర్థమునకు ప్రవృత్తి, నివృత్తి ఫలద్వయ ప్రతిపాదనము (అనేకార్థత్వము) సంగతము కాదు. కాలువలు, దీపాలోకము, అనేక ప్రయోజనములను సాధించునవి చూపియున్నాము కదా అనినచో, అచట అనేక ప్రయోజనములు ప్రత్యక్షదృష్టము లగుటచే అంగీకరింతుము. 'అర్థైకత్వాదేకం వాక్యమ్' అను లక్షణముచే ఒక వాక్యమునకు మీమాంసాన్యాయము ననుసరించి అర్థద్వయమును చెప్పుట పలనుపడదు. 'విద్యాం చ అవిద్యాం చ యస్తద్వేదోభయగ్ం సహ, అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయా అమృత మశ్నుతే' మొదలగు మంత్రములు విద్యాకర్మలకు మోక్షార్థత్వమును చెప్పుచున్నవిగదా యనియు వాదింపరాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ మంత్రములు జ్ఞానకర్మసముచ్చయము మోక్షసాధనమని చెప్పుటకు ప్రవృత్తములు కాలేదు. కర్మలు స్వాభావిక ఆసంగదోషమును జయించుటకు, చిత్తశుద్ధికొఱకు ఉపయోగించును. అమృతత్వము (మోక్షము) కేవల విద్య చేతనే లభించును అని రాబోవు గ్రంథమున వివరింపబోవుచున్నాము. "కర్మణా బధ్యతే జంతుః విద్యయా తు ప్రముచ్యతే" అనియే సిద్ధాంతము. బంధహేతువులగు కర్మలకు మోక్షసాధనత్వము చెప్పజనదు.

కనుక, గ్రహాతిగ్రహ (ఇంద్రియ, విషయ) రూపమగు మృత్యువే బంధమై యున్నది. ఆ బంధమునుండి మోక్షము (విడివడుట) చెప్పవలసియున్నది. కనుక ఈ బ్రాహ్మణము ఆరంభింపబడుచున్నది. కర్మకాండము బంధము కొఱకు కాదు, ముక్తికి సాక్షాత్తు సాధనము కాదు, మనుష్యశరీరమునుండి పరమాత్మప్రాప్తి లక్షణమగు మోక్షఫలము వఱకు అంతరాళావస్థకు ఉపయోగపడునని వర్ణించుట యుక్తము కాదు. ఇది అర్ధజరతీయదోషగ్రస్తము. బంధమునకు, మోక్షమునకు గాక, మధ్యలోనుండుట దుర్ఘటము. క్రమముగా మోక్షమునందు ప్రవర్తింప జేయుటకు మధ్య, ఫలమును చూపుట అను మిషతో ఉత్తరోత్తర దేవాదిపదప్రాప్తిని (గౌణముక్తిని) శ్రుతి బోధించినది. 'స ముక్తిః సాఽతిముక్తిః'-అను వచనములు ఈ విషయమునే చెప్పుచున్నవి అనియు, తలంచరాదు. వెనుక చెప్పిన ఆ ముక్తి, అతిముక్తులు సాధ్యసాధన లక్షణబంధములోనివే అయి యున్నవి. ఇంద్రియములతో విషయములను గ్రహించుట బంధస్వభావమే అయియున్నది. మోక్షమును పొందుటకు బంధమును గుఱించి తెలిసికొనుట ఆవశ్యకము. కావున, బంధజ్ఞానార్థమై యీ గ్రంథారంభము చేయబడుచున్నది. లోకమున శృంఖలాబంధవిముక్తిని కోరువాడు ఆ బంధస్వరూపస్వభావములను తెలిసికొనుచున్నాడుగదా! ఇచట గ్రహము లెన్ని, అతిగ్రహములెన్ని, అవి ఎవ్వి? అని ప్రశ్నింపగా, ఎనిమిది అని సమాధానము ఇవ్వబడినది. పూర్వము వాక్ చక్షుః ప్రాణ మనస్సులను చెప్పియున్నారు. కాని, అచట నాలుగు, ప్రదర్శనార్థమై చెప్పబడినవి. ఇచట గ్రహాతిగ్రహములు అష్టత్వ గుణముతో వివరింపబడుచున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రా. ప్రాణో వై గ్రహః సో౽పానేనాతిగ్రాహేణ
గృహీతో౽పానేన హి గన్ధాన్ జిఘ్రతి. ౨

వాగ్వై గ్రహః స నామ్నాతిగ్రాహేణ గృహీతో వాచా
హి నామాన్యభివదతి. ౩

జిహ్వా వై గ్రహః స రసేనాతిగ్రాహేణ గృహీతో
జిహ్వయా హి రసాన్విజానాతి. ౪

చక్షుర్వై గ్రహః స రూపేణాతిగ్రాహేణ గృహీత
శ్చక్షుషా హి రూపాణి పశ్యతి. ౫

శ్రోత్రం వై గ్రహః స శబ్దేనాతిగ్రాహేణ గృహీతః
శ్రోత్రేణ హి శబ్దాన్ శృణోతి. ౬

మనో వై గ్రహః స కామేనాతిగ్రాహేణ గృహీతో
మనసా హి కామాన్కామయతే. ౭

హస్తౌ వై గ్రహః స కర్మణాతిగ్రాహేణ గృహీతో హస్తా
భ్యాగ్ం హి కర్మ కరోతి. ౮

త్వగ్వై గ్రహః స స్పర్శేనాతిగ్రాహేణ గృహీత స్త్వచా
హి స్పర్శాన్వేదయత ఇత్యేతే౽ష్టౌ గ్రహా అష్టావతిగ్రహాః. ౯

యాజ్ఞవల్క్యేతి హోవాచ యదిదగ్ం సర్వం మృత్యో
రన్నం కాస్విత్సా దేవతా యస్యా మృత్యురన్న మిత్యగ్నిర్వై
మృత్యుః సో౽పా మన్న మప పునర్మృత్యుం జయతి. ౧౦

యాజ్ఞవల్క్యేతి హోవాచ యత్రాయం పురుషో మ్రియత
ఉదస్మాత్ప్రాణాః క్రామన్త్యాహో ౩ నేతి నేతి హోవాచ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యాజ్ఞవల్క్యఽత్రైవ సమవనీయన్తే స ఉచ్ఛ్వయ
త్యాధ్మాయత్యాధ్మాతో మృత శ్శేతే. ౧౧

శం. భా. తత్రాహ ప్రాణో వై గ్రహః - ప్రాణ ఇతి ఘ్రాణ ముచ్యతే ప్రకరణాద్వాయుసహితః సోఽపానేనేతి-గన్ధేనేత్యేతత్. అపాన సచివత్వా దపానో గన్ధ ఉచ్యతే. అపానోపహృతం హి గన్ధం ఘ్రాణేన సర్వో లోకో జిఘ్రతి. తదేతదుచ్యతే-అపానేన హి గన్ధాన్ జిఘ్రతీతి. ౨

వాగ్వై గ్రహః వాచా హ్యధ్యాత్మపరిచ్ఛిన్నయా ఆసఙ్గవిషయాస్పదయా అసత్యానృతాసభ్య బీభత్సాదివచనేషు వ్యాపృతయా గృహీతో లోకః-అపహృతః. తేన వాక్ గ్రహః. స నామ్నాఽతిగ్రాహేణ గృహీతః సః-వాగాఖ్యో గ్రహో నామ్నా వక్తవ్యేన విషయేణాతిగ్రహేణ. అతిగ్రాహేణేతి దైర్ఘ్యం ఛాన్దసం నామ-వక్తవ్యార్థా హి వాక్-తేన వక్తవ్యేనార్థేన ప్రయుక్తా వాక్ తేన వశీకృతా. తేన తత్కార్య మకృత్వా నైవ తస్యాః మోక్షః-అతో నామ్నాఽతిగ్రహేణ గృహీతా వాగిత్యుచ్యతే. వక్తవ్యాసఙ్గేన హి ప్రవృత్తా సర్వానర్థైర్యుజ్యతే. సమాన మన్యత్. ఇత్యేతే - త్వక్పర్యన్తా అష్టౌ గ్రహాః, స్పర్శపర్యన్తాశ్చ ఏతేఽష్టావతిగ్రహా ఇతి. ౨-౯

ఉపసంహృతేషు గ్రహాతిగ్రహేషు ఆహ పునః యాజ్ఞవల్క్యేతి హోవాచ యదిదం సర్వం మృత్యోరన్నం-సర్వం జాయతే విపద్యతే చ గ్రహాతిగ్రహలక్షణేన మృత్యునా గ్రస్తమ్. కాస్విత్-కా ను స్యాత్ సా దేవతా-యస్యాః దేవతాయాః మృత్యు రప్యన్నం భవేత్-'మృత్యు ర్యస్యోపసేచన' మితి శ్రుత్యన్తరాత్. అయమభిప్రాయః ప్రష్టుః-యది మృత్యో ర్మృత్యుం వక్ష్యతి-అనవస్థా స్యాత్. అథ న వక్ష్యతి - అస్మాద్గ్రహాతిగ్రహలక్షణా న్మృత్యో ర్మోక్షో నోపపద్యతే. గ్రహాతిగ్రహ మృత్యు వినాశే హి మోక్షస్స్యాత్-స యది మృత్యోరపి మృత్యుః స్యాత్ - గ్రహాతిగ్రహ లక్షణస్య మృత్యోర్వినాశః. అతో దుర్వచనం ప్రశ్నం మన్వానః పృచ్ఛతి కాస్విత్ సా దేవతేతి. అస్తి తావన్మృత్యో ర్మృత్యుః. నన్వనవస్థా స్యాత్ తస్యాప్యన్యో మృత్యు రితి. నానవస్థా-సర్వమృత్యో ర్మృత్యన్తరానుపపత్తేః. కథం పున రవగమ్యతేఽస్తి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మృత్యోర్మృత్యురితి. దృష్టత్వాత్. అగ్నిస్తావత్ సర్వస్య దృష్టో మృత్యుః - వినాశకత్వాత్. సోఽద్భిర్భక్ష్యతే-సోఽగ్నిరపా మన్నమ్. గృహాణ తర్హ్యస్తి మృత్యోర్మృత్యురితి. తేన సర్వం గ్రహాతిగ్రహజాతం భక్ష్యతే మృత్యోర్మృత్యునా - తస్మిన్ బన్ధనే నాశితే మృత్యునా భక్షితే సంసారా న్మోక్ష ఉపపన్నో భవతి. బన్ధనం హి గ్రహాతిగ్రహలక్షణముక్తమ్. తస్మాచ్చ మోక్ష ఉపపద్యత ఇత్యేతత్ప్రసాధితమ్. అతో బన్ధమోక్షాయ పురుషప్రయాస స్సఫలో భవతి. అతోఽపజయతి పునర్మృత్యుమ్. ౧౦

పరేణ మృత్యునా మృత్యౌ నాశితే పరమాత్మదర్శనేన యోఽసౌ ముక్తో విద్వాన్-సోఽయం పురుషో యత్ర-యస్మిన్కాలే మ్రియతే ఉత్ - ఊర్ధ్వమస్మాత్-బ్రహ్మవిదో మ్రియమాణాత్ప్రాణాః-వాగాదయో గ్రహాః, నామాదయశ్చాతిగ్రహా వాసనారూపా అన్తస్థాః సప్రయోజకాః, క్రామన్త్యూర్ధ్వం-ఉత్క్రామన్తి. ఆహోస్విన్నేతి. నేతిహోవాచ యాజ్ఞవల్క్యః నోత్క్రామన్తి. అత్రైవ-అస్మిన్నేవ పరేణాత్మనా అవిభాగం గచ్ఛన్తి విదుషి కరణాని స్వయోనౌ పరబ్రహ్మసత్త్వే సమవనీయన్తే-ఏకీభావేన సమవసృజ్యన్తే ప్రలీయన్త ఇత్యర్థః. ఊర్మయ ఇవ సముద్రే. తథా చ శ్రుత్యన్తరం కలాశబ్దవాచ్యానాం ప్రాణానాం పరస్మిన్నాత్మని ప్రలయం దర్శయతి 'ఏవమేవాస్య పరిద్రష్టు రిమాః షోడశకలా పురుషాయణాః పురుషం ప్రాప్యాస్తం గచ్ఛ'న్తీతి. ఇతి పరేణాత్మనాఽవిభాగం గచ్ఛన్తీతి దర్శితమ్. న తర్హి మృతః సహి-మృతశ్చాయమ్. యస్మాత్ స ఉచ్ఛ్వయతి - ఉచ్ఛూనతాం ప్రతిపద్యతే. ఆధ్మాయతి-బాహ్యేన వాయునా పూర్యతే. దృతివదాధ్మాతో మృతశ్శేతే నిశ్చేష్టః. బన్ధననాశే ముక్తస్య న క్వచిద్గమనమితి వాక్యార్థః. ౧౧

ప్రాణాదీంద్రియముల, గంధాదివిషయముల గ్రహత్వ, అతిగ్రహత్వ నిరూపణము.

'ప్రాణో వై గ్రహః సోఽపానేనాతిగ్రాహేణ ....
గన్ధాన్ జిఘ్రతి'

భా. ప్ర. 'ప్రాణో వై గ్రహః'-ఇచట ప్రాణశబ్దమునకు ఘ్రాణము అని అర్థము. ప్రకరణము వలన వాయువుతో గూడినది అని గ్రహింపవలెను. ఘ్రాణము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నకు విషయము గంధము. అది అపానశబ్దముచేత చెప్పబడుచున్నది. ఈ విధముగా
గ్రహమగు ఘ్రాణేంద్రియము, అతిగ్రహమగు గంధము నిరూపింపబడినవి. ౨

'వాగ్వై గ్రహః స నామ్నాతిగ్రాహేణ గృహీతో వాచా హి నామాన్యభివదతి' ౩

'జిహ్వా వై గ్రహః స రసేనాతిగ్రాహేణ గృహీతో జిహ్వయా హి రసాన్విజానాతి' ౪

'చక్షుర్వై గ్రహః స రూపేణాతిగ్రాహేణ గృహీత శ్చక్షుషా హి రూపాణి పశ్యతి' ౫

'శ్రోత్రం వై గ్రహః స శబ్దేనేతిగ్రాహేణ గృహీతః శ్రోత్రేణ హి శబ్దాన్ శృణోతి'

'మనో వై గ్రహః స కామేనాతిగ్రాహేణ గృహీతో మనసా హి కామాన్కామయతే'

'హస్తౌ వై గ్రహః స కర్మణాతిగ్రాహేణ గృహీతో హస్తాభ్యాగ్ం కర్మ కరోతి' ౮

'త్వగ్వై గ్రహః స స్పర్శేనాతిగ్రాహేణ గృహీత స్త్వచా హి స్పర్శాన్వేదయత
ఇత్యేతేఽష్టౌ గ్రహా అష్టావతిగ్రహాః' ౯

భా. ప్ర. వాగింద్రియము గ్రహము. నామము (వచనము) అతిగ్రహము (విషయము). వాక్కుతో సాభిమానముగా లోకము అసత్య, అనృత, అసభ్య, బీభత్సాది వచనములను పలికి, బంధమునకు గురి యగుచున్నది. చెప్పదలచుకొనిన అర్థమును శబ్దముతో పేర్కొననిదే వాక్కు ఊరకుండదు. కనుక, ఆ యా యింద్రియములు విషయాభినివేశముతో ప్రవృత్తములై బంధమునకు గురిచేయు చున్నవి. ౩

జిహ్వేంద్రియము గ్రహము. మధురాది రసములు అతిగ్రహములు. ౪

చక్షురింద్రియము గ్రహము. శుక్ల, నీల, పీతాదిరూపములు (వర్ణములు) అతిగ్రహములు. ౫

శ్రోత్రేంద్రియము గ్రహము. శబ్దము అతిగ్రహము. ౬

మనస్సు గ్రహము. కామము అతిగ్రహము. ౭

హస్తములు గ్రహము. కర్మ (ఆదానప్రదానరూపకర్మ) అతిగ్రహము. ౮

త్వగింద్రియము గ్రహము. స్పర్శ అతిగ్రహము. ఘ్రాణ, వాక్, జిహ్వా, చక్షు, శ్రోత్ర, మనో, హస్త, త్వగింద్రియములు గ్రహసంజ్ఞ కలవి. గంధ, నామ, రస, రూప, శబ్ద, కామ, కర్మ, స్పర్శలు అతిగ్రహములై యున్నవి. ౯

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'యాజ్ఞవల్క్యేతి హోవాచ యదిదగ్ం సర్వం మృత్యో రన్నం .... పునర్మృత్యుం జయతి'

ఆర్తభాగుడు గ్రహాతిగ్రహప్రశ్నానంతరము మరల ప్రశ్నించుచున్నాడు. ఓ యాజ్ఞవల్క్యా! ఈ సమస్త జగత్తు మృత్యువునకు అన్నమే కదా! (మృత్యువు చేత గ్రహింపబడును గదా!) ఈ మృత్యువు గూడ ఏ దేవతకైనను అన్న మగునా? (మృత్యువునకు మృత్యువు కలదా ?) ఆ దేవత ఏది ? అపుడు యాజ్ఞవల్క్యుడు బదులుచెప్పెను. తృణాదులకు దాహక మగుటచే అగ్ని వాటిపాలిట మృత్యువు అగుచున్నది. ఆ అగ్ని, నీటిచేత చల్లారును. కనుక, అగ్నికి జలము మృత్యువై యున్నది. ఇట్లే సమస్త చరాచరప్రపంచమునకు ఏది మృత్యువో, ఆ మృత్యువునకు గూడ మృత్యువు కలదని గ్రహింపవలెను. ఈ విధముగా తెలిసికొనినవాడు అప మృత్యువును (అకాలమరణమును) జయించును.

ఇచట, మృత్యువునకు మృత్యువు కలదా? అని ప్రశ్నించు ఆర్తభాగుని అభిప్రాయమిది. ఆ మృత్యువునకు గూడ మఱియొక మృత్యువును చెప్పవలసి యుండును. అందువలన, అనవస్థానదోషము సంప్రాప్తించును. మృత్యువునకు మృత్యువు లేదనినచో, గ్రహాతిగ్రహలక్షణమైన మృత్యువునకు గూడ, మృత్యువు (నివారకము) ఉండదు. కావున, ఎల్లప్పుడు బంధము లోనే జీవుడు ఉండవలయును గాని, మోక్షమునకు అవకాశము లేదు. దీనికి సమాధానముగా యాజ్ఞవల్క్యుడు మృత్యువునకు మృత్యువు కలదను పక్షమునే స్వీకరించెను. 'మృత్యుః యస్యోప సేచనం'-అను శ్రుతిచే పరమేశ్వరుడే సంహర్త యగుటచే, సర్వమృత్యువై యున్నాడు. ఆయనకు మృత్యువు లేదు. మఱియు, ఇచట గ్రహాతిగ్రహలక్షణమగు సంసార బంధము మృత్యువుగా పేర్కొనబడినది. అందువలన, దీనికి మృత్యువు బ్రహ్మాత్మ జ్ఞానమై యున్నదని తెలియవలయును. ఈ బ్రహ్మాత్మజ్ఞానము చేత సంసారబంధము నివృత్తము కాగా, మృత్యుమృత్యువుగా పేర్కొనబడిన వృత్తిరూపమగు ఆత్మ జ్ఞానము కూడ నివృత్తమై ఆత్మరూపముగా పర్యవసించును. ఈవిధముగా మృత్యు తరణలక్షణ మగు మోక్షము ఉపపన్న మగుచున్నది. మోక్షము కొఱకై చేయు సాధనానుష్ఠాన ప్రయాస గూడ సఫల మగుచున్నది. ౧౦

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రహ్మవేత్త యొక్క ప్రాణాదులు స్వస్వరూపమునందు లీనమగును.

'యాజ్ఞవల్క్యేతి హోవాచ యత్రాయం పురుషో మ్రియత ....
సమవనీయన్తే స ఉచ్ఛ్వయత్యాధ్మాయత్యాధ్మాతో మృత శ్శేతే'

మరల ఆర్తభాగుడు ప్రశ్నించుచున్నాడు. ఓ యాజ్ఞవల్క్యా! పరమాత్మ దర్శన మను మృత్యువుచేత సంసారబంధ మనెడు మృత్యువు నశించును గదా! ముక్తుడైన యీ పురుషుడు చనిపోయినప్పుడు అతని శరీరమునుండి ప్రాణములు ఉత్క్రమణము చేయునా, లేక ఉత్క్రమణము చేయవా? యాజ్ఞవల్క్యుడు ఇటుల సమాధానము చెప్పెను. 'స ఇతి హ ఉవాచ'-పరమాత్మ దర్శనము కలవానికి, జ్ఞానికి ప్రాణములు ఉత్క్రమణము చెందవు. ఇచటనే ప్రాణములు (కరణములు) కారణ మగు పరబ్రహ్మస్వరూపమునందు లయము నొందును. తరంగములు సముద్రములో లయము చెందినటులే కారణమునందు లయమగును.

"ఏవమేవాస్య పరిద్రష్టుః ఇమాః షోడశకలాః పురుషాయణాః పురుషం ప్రాప్య అస్తం గచ్ఛంతి"-అను శ్రుతి యీ విషయమునే తెలుపుచున్నది. ఏకాదశేంద్రియములు, పంచ ప్రాణములు షోడశ కళలు అయియున్నవి. అయిన, ప్రాణోత్క్రమణము లేనందున ఇతడు, చనిపోవుట లేదా? అను సందేహము కలుగును. జ్ఞాని కూడ, చనిపోవును. శరీరము ఉబ్బును. నిశ్చేష్టుడై యుండును. ఇచట, 'న తస్య ప్రాణా ఉత్క్రామంతి' అను వాక్యమునకు పరలోకగమనార్థమై స్థూల శరీరమునుండి ప్రాణములు బయటకు వచ్చుట లేదనియే అర్థము. "అత్ర బ్రహ్మ సమశ్నుతే" అను శ్రుతిచే ఇచటనే బ్రహ్మస్వరూపమును పొందును. కావున, జ్ఞానికి పరలోకగమనము లేదు. ప్రాణాది కరణాపేక్షయు లేదు. జ్ఞానానంతరము బ్రహ్మ స్వరూపప్రాప్తిలక్షణమగు మోక్షము లభించుట వలన "అత్రైవ సమవనీయంతే" అని పరబ్రహ్మయందు లయము చెప్పబడినది. ౧౧

బ్రా. యాజ్ఞవల్క్యేతి హోవాచ యత్రాయం పురుషో మ్రియతే కిమేనం న జహాతీతి నామేత్యనన్తం వై నామానన్తా విశ్వేదేవా అనన్తమేవ స తేన లోకం జయతి. ౧౨

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రా. యాజ్ఞవల్క్యేతి హోవాచ యత్రాస్య పురుషస్య మృతస్యాగ్నిం వాగప్యేతి వాతం ప్రాణశ్చక్షురాదిత్యం మనశ్చన్ద్రం దిశః శ్రోత్రం పృథివీగ్ం శరీర మాకాశ మాత్మౌషధీర్లోమాని వనస్పతీన్కేశా అప్సు లోహితం చ రేతశ్చ నిధీయతే క్వాయం తదా పురుషో భవతీత్యాహ సోమ్య హస్త మార్తభాగావామేవైతస్య వేదిష్యావో న నావేతత్ సజన ఇతి. తౌ హోత్క్రమ్య మన్త్రయాఞ్చక్రాతే తౌ హ యదూచతుః కర్మహైవ తదూచతు రథ యత్ప్రశశగ్ంసతుః కర్మ హైవ తత్ప్రశశగ్ంసతుః పుణ్యో వై పుణ్యేన కర్మణా భవతి పాపః పాపేనేతి తతో హ జారత్కారవ ఆర్తభాగ ఉపరరామ. ౧౩

ఇతి ద్వితీయం బ్రాహ్మణమ్

శం. భా. ముక్తస్య కిం ప్రాణా ఏవ సమవనీయన్తే-ఆహోస్విత్ తత్ప్రయోజకమపి సర్వమ్. అథ ప్రాణా ఏవ న తత్ప్రయోజకం సర్వమ్. ప్రయోజకే విద్యమానే పునః ప్రాణానాం ప్రసఙ్గః. అథ సర్వమేవ కామకర్మాది - తతో మోక్ష ఉపపద్యత ఇత్యేవమర్థ ఉత్తరః ప్రశ్నః. యాజ్ఞవల్క్యేతిహోవాచ యత్రాయం పురుషో మ్రియతే కిమేనం న జహాతీతి. ఆహేతరః నామేతి సర్వం సమవనీయత ఇత్యర్థః. నామమాత్రం తు న లీయతే-ఆకృతిసమ్బన్ధాత్. నిత్యం హి నామ. అనన్తం వై నామ. నిత్యత్వ మేవానన్త్యం నామ్నః. తదానన్త్యాధికృతా అనన్తా వై విశ్వే దేవాః. అనన్తమేవ స తేన లోకం జయతి తన్నామానన్త్యాధికృతా న్విశ్వాన్దేవా నాత్మత్వేనోపేత్య తేనానన్త్యదర్శనేనానన్తమేవ లోకం జయతి. ౧౨

గ్రహాతిగ్రహరూపం బన్ధనముక్తం మృత్యురూపమ్. తస్య చ మృత్యోర్మృత్యుసద్భావా న్మోక్షోపపద్యతే. స చ మోక్షో గ్రహాతిగ్రహరూపాణా మిహైవ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రలయః ప్రదీపనిర్వాణవత్. యత్తద్గ్రహాతిగ్రహాఖ్యం బన్ధనం మృత్యురూపం-తస్య యత్ప్రయోజకం-తత్స్వరూపనిర్ధారణార్థ మిద మారభ్యతే యాజ్ఞవల్క్యేతి హోవాచ. అత్ర కేచిద్వర్ణయ న్తి-గ్రహాతిగ్రహస్య సప్రయోజకస్య వినాశేఽపి కిల న ముచ్యతే 'నామావశిష్టోఽవిద్యయోషరస్థానీయయా స్వాత్మప్రభవయా పరమాత్మనః పరిచ్ఛిన్నో భోజ్యాచ్చ జగతో వ్యావృత్తః ఉచ్ఛిన్న కామకర్మా అన్తరాళే ష్వవతిష్ఠతే. తస్య పరమాత్మైకత్వదర్శనేన ద్వైతదర్శన మపనేతవ్యమితి అతః పరం పరమాత్మదర్శన మారబ్ధవ్యమితి ఏవ ముపవర్గాభ్యా మన్తరాలావస్థాం పరికల్ప్యోత్తరగ్రన్థసమ్బన్ధం కుర్వన్తి.

తత్ర వక్తవ్యం-విశ్లేషు కరణేషు విదేహస్య పరమాత్మదర్శన శ్రవణ మనన నిదిధ్యాసనాని కథమితి. సమపనీతప్రాణస్య హి నామమాత్రావశిష్టస్యేతి తైరుచ్యతే. 'మృతస్యేత' ఇతి హ్యుక్తమ్. న మనోరథేనాప్యేతదుపపాదయితుం శక్యతే. అథ జీవన్నేవావిద్యామాత్రావశిష్టో భోజ్యాదపావృత్త ఇతి పరికల్ప్యతే-తత్తు కిం నిమిత్తమితి-వక్తవ్యమ్.సమస్తద్వైతైకత్వాత్మ ప్రాప్తినిమిత్తమితి యద్యుచ్యతే తత్పూర్వమేవ నిరాకృతమ్. కర్మసహితేన ద్వైతైకత్వాత్మదర్శనేన సమ్పన్నో విద్వాన్మృతః సమపనీతప్రాణో జగదాత్మత్వం హిరణ్యగర్భస్వరూపం వా ప్రాప్నుయాత్-అసమపనీతప్రాణో భోజ్యాజ్జీవన్నేవ వా వ్యావృత్తో విరక్తః పరమాత్మదర్శనాభిముఖస్స్యాత్.

నచోభయ మేకప్రయత్ననిష్పాద్యేన సాధనేన లభ్యమ్. హిరణ్యగర్భప్రాప్తిసాధనం చేత్ - న తతో వ్యావృత్తిసాధనమ్. పరమాత్మాభిముఖీకరణస్య భోజ్యావ్యావృత్తేః సాధనం చేత్-న హిరణ్యగర్భప్రాప్తిసాధనమ్. నహి యద్గతి సాధనం-తద్గతినివృత్తేరపి. అథ మృత్వా హిరణ్యగర్భం ప్రాప్య తతస్సమపనీత ప్రాణో నామావశిష్టః పరమాత్మజ్ఞానేఽధిక్రియతే - తతోఽస్మదాద్యర్థం పరమాత్మ జ్ఞానోపదేశోఽనర్థకస్స్యాత్. సర్వేషాం హి బ్రహ్మవిద్యా పురుషార్థాయోపదిశ్యతే - 'తద్యో యో దేవానా' మిత్యాద్యయా శ్రుత్యా. తస్మాదత్యన్త నికృష్టా శాస్త్ర బాహ్యైవేయం కల్పనా. ప్రకృతం వర్తయిష్యామః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తత్ర కేన ప్రయుక్తం గ్రహాతిగ్రహలక్షణం బన్ధన మిత్యేతన్నిర్ధిధారయిషయాఽఽహ - యత్రాస్య పురుషస్య-అసమ్యగ్దర్శినః శిరః పాణ్యాదిమతో మృతస్య వాగగ్ని మప్యేతి-వాతం ప్రాణోఽప్యేతి. చక్షురాదిత్య మప్యేతీతి సర్వత్ర సమ్బధ్యతే. మనశ్చన్ద్రమ్. దిశః శ్రోత్రమ్. పృథివీం శరీరమ్. ఆకాశమాత్మేతి అత్రాత్మాధిష్ఠానం హృదయాకాశ ముచ్యతే. స ఆకాశమప్యేతి. ఓషధీ రపియన్తి లోమాని. వనస్పతీ నపియన్తి కేశాః. అప్సు లోహితం రేతశ్చ నిధీయత ఇతి పునరావానలిఙ్గమ్. సర్వత్ర హి వాగాదిశబ్దేన దేవతాః పరిగృహ్యన్తే - నతు కరణాన్యేవాపక్రామన్తి ప్రాఙ్మోక్షాత్. తత్ర దేవతాభి రనధిష్ఠితాని కరణాని న్యస్తదాత్రాద్యుపమానాని విదేహశ్చ కర్తా పురుషోఽస్వతన్త్రః కిమాశ్రితో భవతీతి పృచ్ఛ్యతే యం తదా పురుషో భవతీతి క్వా కిమాశ్రిత స్తదా పురుషో భవతీతి. యమాశ్రయమాశ్రిత్య పునః కార్యకరణసఙ్ఘాత ముపాదత్తే, యేన గ్రహాతిగ్రహలక్షణబన్ధనం ప్రయుజ్యతే, తత్కిమితి ప్రశ్నః.

అత్రోచ్యతే-స్వభావయదృచ్ఛాకాల కర్మ దైవవిజ్ఞానమాత్ర శూన్యాని వాదిభిః పరికల్పితాని-అతోఽనేక విప్రతిపత్తిస్థానత్వా న్నైవం జల్పన్యాయేన వస్తునిర్ణయః. అత్ర వస్తునిర్ణయంచే దిచ్ఛసి-ఆహర సోమ్య హస్తమార్తభాగ హే. ఆవా మేవైతస్య-త్వత్పృష్టస్య వేదితవ్యం యత్-తద్వేదిష్యావః-నిరూపయిష్యావః. కస్మాత్. న నౌ-ఆవయో రేతద్వస్తు సజనే-జనసముదాయే నిర్ణేతుం న శక్యతే-అత ఏకాన్తం గమిష్యావో విచారణాయ.

తౌ హేత్యాది ప్రతివచనమ్. తౌ-యాజ్ఞవల్క్యార్తభాగావేకాన్తం గత్వా కిం చక్రతురితి. ఉచ్యతే-తౌ హ ఉత్క్రమ్య సజనా ద్దేశాన్మన్త్రయాఞ్చక్రాతే-ఆదౌ లౌకికవాదిపక్షాణా మేకైకం పరిగృహ్య విచారితవన్తౌ. తౌ హ విచార్య యదూచతు రపోహ్య పూర్వపక్షాన్ సర్వాన్-ఏతచ్ఛృణు. కర్మ హైవాశ్రయం-పునః పునః కార్యకరణోపాదాన హేతుం తత్-తత్రోచతుః-ఉక్తవన్తౌ న కేవలమ్. కాలకర్మ దైవేశ్వరేష్వభ్యుపగతేషు హేతుషు యత్ప్రశశంసతు స్తౌ-కర్మ హైతత్ప్రశశంసతుః. యస్మాన్నిర్ధారిత మేతత్కర్మప్రయుక్తం గ్రహాతిగ్రహాది కార్యకరణోపాదానం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పునః పునః-తస్మాత్పుణ్యో వై శాస్త్రవిహితేన పుణ్యేన కర్మణా భవతి. తద్విపరీతేన విపరీతో భవతి - పాపః పాపేనేతి. ఏవం యాజ్ఞవల్క్యేన ప్రశ్నేషు నిర్ణీతేషు తతోఽశక్య మ ప్రకమ్ప్యత్వా ద్యాజ్ఞవల్క్యస్య హ జారత్కారవ ఆ ర్తభాగ ఉపరరామ. ౧౩

ఇతి ద్వితీయ బ్రాహ్మణ భాష్యమ్.

'యాజ్ఞవల్క్యేతి హోవాచ యత్రాయం పురుషో మ్రియతే ....
అన న్తమేవ స తేన లోకం జయతి'

భా. ప్ర. ఆ ర్తభాగుడు మరల ప్రశ్నించుచున్నాడు. ఓ యాజ్ఞవల్క్య! ఈ విద్వాంసుడు (బ్రహ్మజ్ఞాని) మరణము చెందినప్పుడు ఇతనిని ఏది వదలిపెట్టక యుండును? 'నామ'-పేరుమాత్రమే అని యాజ్ఞవల్క్యుడు సమాధానము చెప్పెను. నామము లనంతములు (నిత్యములు). గోవ్యక్తులు నశించినను, గోత్వజాతి నిత్యము కదా! విశ్వేదేవతలు గూడ అనంతులే. అనగా అనేకులు. నామమునందు విశ్వే దేవదృష్టి (ఉపాసన) చేసినచో, అనంతలోకజయము లభించును.

'కిమేనం న జహాతి' అను ఆ ర్తభాగ ప్రశ్నయొక్క అభిప్రాయ మేమనగా, ప్రాణములు లయము చెందినను, వానికి ప్రయోజకమగు కామ కర్మాదులు మిగిలి యుండునా? ఒకవేళ మిగిలియే యున్నచో, మరల ప్రాణములు సృజింపవచ్చును గనుక, జ్ఞానికి సంసారబంధమునుండి విముక్తిలేదు అని భావము. నామము మాత్రమే వదలిపెట్టదు అను యాజ్ఞవల్క్యుని ప్రత్యుత్తరము యొక్క అభిప్రాయము ప్రాణాదులకు ప్రయోజకమగు కామ కర్మాదులు గూడ మిగిలి యుండవనియే యని తెలియవలయును. దేవదత్తుడు నామమాత్రావశేషుడు అనగా నశించువాడు, సర్వమును విడచిపెట్టినవాడు అనియే అర్థము. ఈ నామమాత్రావశేషత కూడ "శుకో ముక్తః" మొదలగు లోకవ్యవహారదృష్టివలన వ్యవహారము గాని, బ్రహ్మవేత్తకు తన దృష్టిచే నామమాత్రావశేషత గూడ లేదు. ౧౨

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంద్రియాభిమానిదేవతలు నివృత్తు లయినపుడు అస్వతంత్ర కర్త యగు పురుషుని స్థితివర్ణనము.

'యాజ్ఞవల్క్యేతి హోవాచ యత్రాస్య పురుషస్య మృతస్యాగ్నిం .... తతోహ జారత్కారవ ఆర్తభాగ ఉపరరామ'

ఆర్తభాగుడు మరల ప్రశ్నించుచున్నాడు. యాజ్ఞవల్క్యా! ఈ మనుష్యుడు చనిపోయినపుడు వాక్కు అగ్నిని చేరును. అట్లే, ప్రాణము వాయువును, నేత్రము ఆదిత్యుని, మనస్సు చంద్రుని, శ్రోత్రము దిక్కులను, శరీరము పృథివిని, హృదయాకాశము మహాకాశమును, రోమములు ఆకలితీర్చునట్టి, యాహారమునిచ్చు వరి, గోధుమలు మొదలగు ఓషధులను, కేశములు వనస్పతులను (మేడి, పనస - పూతలేకుండ కాయలు కాచు పెద్దచెట్లు), రక్తరేతస్సులు జలమును చేరుచున్నవి గదా! అపుడు ఈ మృత పురుషుడు దేనిమీద ఆధారపడి యుండును ? అని ప్రశ్నించెను. అపుడు యాజ్ఞవల్క్యుడు ఇట్లు పలికెను. 'ఓ సాధుపురుషుడా! ఆర్తభాగా! నీచేతిని అందిమ్ము. మనమిరువురము కలసి యీ విషయమును కనుగొందము. విచారించి తెలిసికొందము. జనసముదాయముతో నిండిన యీ ప్రదేశమునందు కాదు. ఏకాంతదేశమునకు పోయి చర్చించుదము' అని లేచి ఆర్తభాగుని తీసికొని ఏకాంతదేశమునకు వెళ్ళెను. వారిరువురు విచారించి చివరకు ఇట్లు నిర్ణయమునకు వచ్చిరి. 'కర్మహైత దూచతుః'-మృత పురుషునకు అతడు చేసిన సుకృత దుష్కృత కర్మయే ప్రధానమైన ఆలంబనము. ఆవిధముగా వారు కర్మనే ప్రశంసించిరి. పుణ్యకర్మను చేసినవాడు పుణ్యఫలమును, పరలోకసుఖమును, ఉత్తమ జన్మను పొందును. పాపాత్ముడు పాపఫలముగా నరకాదిదుఃఖమును అనుభవించును.

ఈవిధముగా ఆర్తభాగుని ప్రశ్నలకు యాజ్ఞవల్క్యుడు నిర్ణయములతో సమాధానము చెప్పగా, విద్యావిషయమున యాజ్ఞవల్క్యుని విచలితుని చేయజాలమనుకొని, జారత్కారవుడగు ఆర్తభాగుడు ప్రశ్నింపక యూరకుండెను.

ఈ బ్రాహ్మణమున గ్రహాతిగ్రహములు (ఇంద్రియవిషయములు) బంధనములనియు, మృత్యురూపములనియు ప్రదర్శించి, ఆ మృత్యువునకు గూడ మృత్యువు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉండుటవలన మోక్షము ఉపపన్నమగును అని ప్రదర్శితము. ప్రదీపనిర్వాణము వలె ఇంద్రియవిషయముల ప్రళయమే మోక్ష మనియు చెప్పబడెను. ఆ బంధమునకు ప్రయోజకము (కారణము) సుకృత, దుష్కృతకర్మ అని యీ ఖండిక యొక్క చివరి భాగమున నిర్ధారణ చేయబడినది.

'కిమేనం న జహాతి ఇతి, నామేతి' అను పూర్వఖండికావాక్యమునకు, 'యత్రాస్య పురుషస్య' అను ఈ ఖండికావాక్యమునకు తాత్పర్యమును కొందఱు (భర్తృ ప్రపంచకారులు) వేఱుగా వర్ణించుచున్నారు. ప్రయోజకమగు కర్మతో గూడ విషయేంద్రియములకు వినాశము కలిగినను, ముక్తిని పొందుటలేదు. నామావశిష్టుడై ఊషరస్థానీయమైన అవిద్యచేత పరిచ్ఛిన్నుడుగ కొంతకాలము జీవుడు ఉండును. అపరవిద్యాసహిత కర్మానుష్ఠానముచేత హిరణ్యగర్భపదమును పొంది, అనుభవ నీయములైన భోగములన్నిటిని, అనుభవించుటచే భోగ్యజాతమునుండి విరక్తుడగును. కర్మఫలమంతయు అనుభవించుటచేతను, అప్రాప్తమైన భోగములు లేకపోవుటచేతను కామకర్మలు నశించును. అటుపిమ్మట, పరవిద్య యగు పరమాత్మైకత్వదర్శనము చేత ద్వైతదర్శనమును పోగొట్టుకొని ముక్తిని పొందవలసియున్నది. బంధనాశా నంతరము, పరమాత్మ దర్శనమునకు పూర్వము అంతరాళమున (మధ్యలో) నొక దశ యున్నది. దీనినే అపవర్గము అందురు. ఈ అంతరాళావస్థనుండి మోక్షమును పొందుటకు సాధనమగు బ్రహ్మవిద్యను (పరమాత్మదర్శనమును) చెప్పుటకు అనంతర గ్రంథము ప్రవృత్తమైనది.

ఈ విధముగా ఇంద్రియ విషయకర్మలు నశించినపిమ్మట, అపవర్గ మను అంతరాళావస్థను కల్పించి, పరమాత్మదర్శన సాధనములను (శ్రవణ, మనన, నిదిధ్యాసనములను) అనుష్ఠింపవలయునని చెప్పుచున్నారు. కాని, ఇది సంగతము కాదు. దేహేంద్రియకర్మలు నశించినపిమ్మట, శ్రవణ మనన నిదిధ్యాసనములు చేయుట ఎట్లు? ప్రాణములు లయము చెంది నామమాత్రావశిష్టుడైనపుడు 'మృతశ్శేతే' అను శ్రుతి యుండగా ఎంత ప్రయత్నించినను, ఈ సాధనాభ్యాసము పొసగునది కాదు. పోనిండు. జీవించియుండగనే, అవిద్యామాత్రావశిష్టుడై భోగములనుండి వ్యావృత్తుడై శ్రవణాది సాధనములను అభ్యసించును అని శ్రుతికి అర్థము చెప్పుదుమనినను,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూర్వ మాచరించిన అపరవిద్యాకర్మలకు ప్రవృత్తిపరమగు భోగైశ్వరములు, భోగవ్యావృత్తి అను విరుద్ధఫలములు ఒకే సాధనమునకు చెప్పుటకు వీలుపడదని ఉభయార్థత్వమును నిరాకరించియున్నాము.

కర్మసహిత ద్వైత ఏకత్వ ఆత్మదర్శనముచేత (అపరవిద్యా కర్మసముచ్చయము చేత) ఉత్తమ భోగములను ఆశించువాడు ప్రాణోత్క్రమణానంతరము హిరణ్యగర్భస్వరూపమునైనను పొందవలెను, లేదా బ్రతికియుండగనే, ప్రాణోత్క్రమణమునకు పూర్వము భోగములనుండి నివృత్తుడై పరమాత్మదర్శనమునకు అభిముఖుడైనను కావలయును. అంతియే కాని, ఒకే ప్రయత్నముచేత హిరణ్యగర్భపదభోగము, పరమాత్మదర్శన రూపమైన అద్వైతముక్తి సంభవములు కావు. ఒకవేళ ముందు హిరణ్యగర్భపదమును పొందును, అచట శ్రవణ మననాదులచే పరమాత్మదర్శనము పొంది ముక్తుడగును అని చెప్పినచో, మనకు అందఱకు పరమాత్మోపదేశము నిరర్థక మగును. 'యో యో దేవానాం ప్రత్యబుధ్యత' అను శ్రుతి దేవతలకు, ఋషులకు, మనుష్యులకు అందఱకు పరమాత్మదర్శనముచే సర్వాత్మలక్షణమగు మోక్షఫలమును ఉపదేశించుచున్నది. కావున, అపవర్గ మను అంతరాళావస్థకు తావు లేదు. సాధనాభ్యాసము బ్రతికియుండగనే చేయవలయును. భోగసాధనములను అనుష్ఠించి మోక్షఫలమును ఆశింపరాదు. మఱియు పరమాత్మదర్శనమునకు పూర్వము కామకర్మలు పూర్తిగా నశించుట జరుగదు. అపవర్గ మనగా దుఃఖధ్వంస మనియు, మోక్షమనగా సుఖస్వరూప మనియు కాలభేదముచేత ముందు అపవర్గము, తరువాత మోక్షము అను వివేచనము కూడ సమ్మతము కాదు. కనుక, నామమాత్రావశిష్టత అనుచోట, మేము చేసిన వాఖ్యయే గ్రహింపదగినది.

“యత్రాస్య పురుషస్య” అనుచోట 'పురుష' శబ్దము చేత జ్ఞానిని గ్రహింపరాదు. ఉత్తరగ్రంథమున కర్మప్రశంస వలన అజ్ఞజనుడు మృతుడైనవాడు పురుషశబ్దార్థముగా గ్రహింపబడవలయును. 'అగ్నిం వాగప్యేతి' మొదలగు వాక్యములకు గూడ వాగాది అధిష్ఠానదేవతలు ఆ యింద్రియములనుండి తొలగి తమ యనుగ్రహమును ఉపసంహరించుకొందురు అని అర్థము. అంతియేకాని, వాగింద్రియమే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(సూక్ష్మశరీరమును) వదలిపెట్టిపోదు. దేవతానుగ్రహకృతమయిన ఇంద్రియ వ్యాపారము ఉండదని భావము. ఇంద్రియములు దేవతాధిష్ఠితములు కానపుడు మూలపడవేసిన కొడవలి మొదలగు పరికరములవలె అవి కార్యకరణ సమర్థములు కాజాలవు.

'క్వాయం తదా పురుషో భవతి' అనుచోట విదేహుడగు పురుషుడు (జీవుడు) మరణానంతరము అస్వతంత్రుడు గాన, దేనిని ఆశ్రయించి యుండును అను ప్రశ్న ఉన్నది. 'కర్మహైవ తదూచతుః' అని ప్రత్యుత్తరము. అపుడు జీవుడు కర్మను ఆశ్రయించి మరల దేహేంద్రియ సంఘాతమును స్వీకరించి గ్రహాతిగ్రహలక్షణమగు బంధమునందు ప్రవేశపెట్టబడుచున్నాడు.

ఇచట 'స్వభావము' అని లోకాయతులు, 'యదృచ్ఛ' ఇని మఱికొందఱు 'కాలము' అని జ్యోతిషవేత్తలు, 'కర్మ' అని మీమాంసకులు, 'దైవ' మని దేవతా కాండీయులు 'విజ్ఞాన' మాత్ర మని యోగాచారులు, 'శూన్య'మని మాధ్యమికులు, ఈరీతిగా పలువిధముల ఆ యాశ్రయమును పేర్కొనుచున్నారు. కావున, వివాదాస్పద మయిన యీ విషయమున జల్పన్యాయము పనికిరాదు. దానిలో నొకరునొకరు కాదనుటయే జరుగునుగాని వస్తునిర్ణయము జరుగదు. నీవు తత్త్వనిర్ణయము అభి లషించినచో, సౌమ్యుడవయిన ఓ ఆర్తభాగా! నీ చేతిని అందిమ్ము. మనమిరువురమే విజనప్రదేశమున కేగి విచారింతము. ఆవిధముగా యాజ్ఞవల్క్య, ఆర్తభాగులు ఏకాంతప్రదేశమునకు పోయి, లౌకికవాదుల పక్షముల నొక్కొక్కదానిని తీసికొని ఆ పక్షములందలి గుణదోషములను బాగుగా విచారణ చేసిరి. చివరకు సకల పక్షములకు తగిన స్థానము నొసంగుచు పూర్వపక్షముల నన్నింటిని త్రోసిపుచ్చి జీవుడు మాటిమాటికి దేహేంద్రియాదులను స్వీకరించుటకు అతడు చేసిన కర్మయే ప్రధానమని కర్మను ప్రశంసించిరి. దీనివలన ఇతరులు చెప్పిన కారణములను గూడ అంగీకరించినట్లైనది. కాలాదుల సహాయముతో జీవుడు చేసిన కర్మ పునర్జన్మకు హేతువగు నని భావము. ఈ విషయమే "పుణ్యో వై పుణ్యేన కర్మణా భవతి, పాపః పాపేన' అను శ్రుతి వచించుచున్నది. అనగా శేష కర్మచేత తిరిగి జన్మ లభించినపుడు పుణ్యకర్మ (బ్రాహ్మణ క్షత్రియ మనుష్యాది) ఉత్తమజన్మప్రాపక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనియు, శేషకర్మ క్రిమి కీట స్థావరాది హీనజన్మకు ప్రాపకమనియు నిర్ణయము చేయబడినది.

ఈవిధముగా యాజ్ఞవల్క్యుడు ఆర్తభాగ ప్రశ్నలకు ప్రత్యుత్తరమీయగా ఇక యాజ్ఞవల్క్యుని కదలింపలేము అని తలంచి జరత్కారువంశజుడు ఋతభాగుని పుత్రుడగు ఆ విద్వాంసుడు ప్రశ్నించుట మాని యూరకుండెను.

ద్వితీయ బ్రాహ్మణము సమాప్తము.

అథ తృతీయం బ్రాహ్మణమ్

బ్రా. అథహైనం భుజ్యుర్లాహ్యాయనిః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యేతిహోవాచ. మద్రేషు చరకాః పర్యవ్రజామ తే పతంజలస్య కాప్యస్య గృహానైమ తస్యాసీ ద్దుహితా గంధర్వగృహీతా తమపృచ్ఛామ కోఽసీతి సోఽబ్రవీ త్సుధన్వాఽఽఙ్గిరస ఇతి తం యదా లోకానామన్తా నపృచ్ఛా మథైన మబ్రూమ క్వ పారిక్షితా అభవన్నితి క్వ పారిక్షితా అభవన్సత్వా పృచ్ఛామి యాజ్ఞవల్క్య క్వ పారిక్షితా అభవన్నితి. ౧

బ్రా. సహోవాచోవాచ వై సోఽగచ్ఛన్వై తే తద్య త్రాశ్వమేధయాజినో గచ్ఛన్తీతి క్వ న్వశ్వమేధయాజినో గచ్ఛన్తీతి ద్వాత్రిꣳశతం వై దేవరథాహ్న్యాన్యయం లోక స్తꣳ సమన్తం పృథివీ ద్విస్తావత్పర్యేతి తాꣳ సమన్తం పృథివీం ద్విస్తావత్సముద్రః పర్యేతి తద్యావతీ క్షురస్య ధారా యావద్వా మక్షికాయాః పత్రం తావానన్తరేణాకాశ స్తానిన్ద్రః సుపర్ణో భూత్వా వాయవే ప్రాయచ్ఛ త్తాన్వాయు రాత్మని ధిత్వా తత్రాగమయ ద్యత్రాశ్వమేధయాజినోఽ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భవన్తి త్యేవమివ వై స వాయు మేవ ప్రశశగ్ంస తస్మా
ద్వాయురేవ వ్యష్టి ర్వాయు స్సమష్టి రపపునర్మృత్యుం
జయతి య ఏవం వేద తతో హ భుజ్యుర్లాహ్యాయని రుపరరామ. ...౨

అథ తృతీయ బ్రాహ్మణమ్

శం. భా. అథ హైనం భుజ్యు ర్లాహ్యాయనిః పప్రచ్ఛ గ్రహాతిగ్రహ లక్షణం బన్ధన ముక్తం-యస్మా త్సప్రయోజకా న్ముక్తో ముచ్యతే, యేన వా బద్ధః సంసరతి-స మృత్యుః. తస్మాచ్చ మోక్ష ఉపపద్యతే-యస్మాన్మృత్యో ర్మృత్యురస్తి. ముక్తస్య చ న గతిః క్వచిత్-సర్వోత్సాదో నామమాత్రావశేషః ప్రదీపనిర్వాణవదితి చావధృతమ్. తత్ర సంసరతాం ముచ్యమానానాం చ కార్యకరణానాం స్వకారణ సంసర్గే సమానే ముక్తానా మత్యన్తమేవ పున రనుపాదానం, సంసరతాం తు పునః పున రుపాదానం, యేన ప్రయుక్తానాం భవతి-తత్కర్మేత్యవధారితం విచారణ పూర్వకమ్. తత్క్షయే చ నామావశేషేణ సర్వోత్సాదో మోక్షః. తచ్చ పుణ్యపాపాఖ్యం కర్మ-పుణ్యో వై పుణ్యేన కర్మణా భవతి పాపః పాపేనే త్యవధారితత్వా దేతత్కృత స్సంసారః.

తత్రాపుణ్యేన స్థావరజఙ్గమేషు స్వభావదుఃఖబహులేషు నరక తిర్యక్ప్రేతాదిషు చ దుఃఖ మనుభవతి పునః పున ర్జాయమానో మ్రియమాణశ్చే త్యేతద్రాజవర్త్మ వత్సర్వలోకప్రసిద్ధమ్. యస్తు శాస్త్రీయః-'పుణ్యో వై పుణ్యేన కర్మణా భవ'తీతి తత్త్రైవాదరః క్రియతే ఇహ శ్రుత్యా. పుణ్యమేవ చ కర్మ సర్వపురుషార్థసాధన మితి సర్వే శ్రుతిస్మృతివాదాః-మోక్షస్యాపి పురుషార్థత్వా త్తత్సాధ్యతా ప్రాప్తా. యావద్యావ త్పుణ్యోత్కర్షః-తావత్తావత్ఫలోత్కర్షప్రాప్తిః-తస్మాదు త్తమేన పుణ్యోత్కర్షేణ మోక్షో భవిష్యతీత్యాశఙ్కా స్యాత్. సా నివర్తయితవ్యా జ్ఞానసహితస్య చ ప్రకృష్టస్య కర్మణ ఏతావతీ గతిః వ్యాకృత నామరూపాస్పదత్వాత్కర్మణ స్తత్ఫలస్య చ. న త్వకార్యే నిత్యేఽవ్యాకృతధర్మిణ్యనామరూపాత్మకే క్రియాకారక ఫలస్వభావవర్జితే కర్మణో వ్యాపారోఽస్తి యత్ర చ వ్యాపారః-స సంసార ఏవేతి. అస్యార్థస్య ప్రదర్శనాయ బ్రాహ్మణ మారభ్యతే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యత్తు కైశ్చిదుచ్యతే-విద్యాసహితం కర్మ నిరభిసన్ధి విషదధ్యాదివ త్కార్యాన్తర మారభత ఇతి. తన్న-అనారభ్యత్వా న్మోక్షస్య. బన్ధనాశ ఏవ హి మోక్షః-న కార్యభూతః. బన్ధనం చావిద్యేత్యవోచామ. అవిద్యాయాశ్చ న కర్మణా నాశ ఉపపద్యతే. దృష్టవిషయత్వాచ్చ కర్మసామర్థ్యస్య. ఉత్పత్త్యాప్తి వికార సంస్కారా హి కర్మసామర్థ్యస్య విషయః. ఉత్పాదయితుం ప్రాపయితుం వికర్తుం సంస్కర్తుం చ సామర్థ్యం కర్మణః-నాతో వ్యతిరిక్తవిషయోఽస్తి కర్మసామర్థ్యస్య. లోకేఽప్రసిద్ధత్వాత్. న చ మోక్ష ఏషాం పదార్థానా మన్యతమోఽవిద్యామాత్రవ్యవహిత ఇత్యవోచామ.

బాఢమ్. భవతు కేవలస్యైవ కర్మణ ఏవంస్వభావతా. విద్యాసంయుక్తస్య తు నిరభిసన్ధే ర్భవత్యన్యథా స్వభావః. దృష్టం హ్యన్యశక్తిత్వేన నిర్జ్ఞాతానామపి పదార్థానాం విషదధ్యాదీనాం విద్యామన్త్ర శర్కరాది సంయుక్తానా మన్యవిషయే సామర్థ్యం-తథా కర్మణోఽప్యస్త్వితి చే న్న-ప్రమాణాభావాత్. తత్ర హి కర్మణ ఉక్త విషయ వ్యతిరేకేణ విషయాన్తరే సామర్థ్యాస్తిత్వే ప్రమాణం న ప్రత్యక్షం నానుమానం నోపమానం నార్థాపత్తి ర్న శబ్దోఽస్తి.

నను ఫలాన్తరాభావే చోదనాన్యథాఽనుపపత్తిః ప్రమాణమితి. న హి నిత్యానాం కర్మణాం విశ్వజిన్న్యాయేన ఫలం కల్ప్యతే, నాపి శ్రుతం ఫలమస్తి. చోద్యన్తే చ తాని. పారిశేష్యా న్మోక్ష స్తేషాం ఫలమితి గమ్యతే. అన్యథా హి పురుషా న ప్రవర్తేరన్.

నను విశ్వజిన్న్యాయ ఏవాయాతః-మోక్షస్య ఫలస్య కల్పితత్వాత్. మోక్షే వాఽన్యస్మిన్వా ఫలేఽకల్పితే పురుషా న ప్రవర్తేరన్నితి మోక్షః ఫలం కల్ప్యతే శ్రుతార్థాపత్త్యా యథా విశ్వజితి. నన్వేవం సతి కథ ముచ్యతే విశ్వజిన్న్యాయో న భవతీతి. ఫలం కల్ప్యతే చ, విశ్వజిన్న్యాయశ్చ న భవతీతి విప్రతిషిద్ధ మభిధీయతే. మోక్షః ఫలమేవ న భవతీతి చే న్న-ప్రతిజ్ఞాహానాత్. కర్మ కార్యాన్తరం విషదధ్యాదివ చారభత ఇతి హి ప్రతిజ్ఞాతమ్. న చే న్మోక్షః కర్మణః కార్యం ఫలమేవ న భవతి ఇతి సా ప్రతిజ్ఞా హీయేత. కర్మకార్యత్వే చ మోక్షస్య స్వర్గాదిఫలేభ్యో విశేషో వక్తవ్యః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అథ కర్మకార్యం న భవతి-నిత్యానాం కర్మణాం ఫలం మోక్ష ఇత్యస్యాః వచనవ్యక్తేః కోఽర్థ ఇతి వక్తవ్యమ్. న చ కార్యఫలశబ్దభేదమాత్రేణ విశేషశ్శక్యః కల్పయితుమ్. అఫలం చ మోక్షో నిత్యైశ్చ కర్మభిః క్రియతే నిత్యానాం కర్మణాం ఫలం న కార్య మితి చైషోఽర్థో విప్రతిషిద్ధోఽభిధీయతే-యథాఽగ్నిశ్శీత ఇతి.

జ్ఞానవదితి చేత్. యథా జ్ఞానస్య కార్యం మోక్షో జ్ఞానేనాక్రియమాణోఽప్యుచ్యతే-తద్వత్కర్మకార్యత్వ మితి చే న్న-అజ్ఞాననివర్తకత్వాజ్జ్ఞానస్య. అజ్ఞానవ్యవధాననివర్తకత్వాజ్జ్ఞానస్య మోక్షో జ్ఞానస్య కార్య మిత్యుపచర్యతే. నతు కర్మణా నివర్తయితవ్య మజ్ఞానమ్. నచాజ్ఞానవ్యతిరేకేణ మోక్షస్య వ్యవధానాన్తరం కల్పయితుం శక్యం నిత్యత్వాన్మోక్షస్య, సాధకస్వరూపావ్యతిరేకాచ్చ-యత్కర్మణా నివర్త్యేత.

అజ్ఞానమేవ నివర్తయతీతి చే న్న-విలక్షణత్వాత్. అనభివ్యక్తి రజ్ఞాన మభివ్యక్తిలక్షణేన జ్ఞానేన విరుధ్యతే. కర్మ తు నాజ్ఞానేన విరుధ్యతే-తేన జ్ఞానవిలక్షణం కర్మ యది జ్ఞానాభావః-యది సంశయజ్ఞానం-యది విపరీతజ్ఞానం వోచ్యతేఽజ్ఞాన మితి-సర్వం హి తజ్జ్ఞానేనైవ నివర్త్యేత. నతు కర్మణాఽన్యతమేనాపి-విరోధాభావాత్.

అథాదృష్టం కర్మణా మజ్ఞాననివర్తకత్వం కల్ప్యమితి చే న్న-జ్ఞానేనాజ్ఞాననివృత్తౌ గమ్యమానాయా మదృష్టనివృత్తికల్పనాఽనుపపత్తేః. యథాఽవఘాతేన వ్రీహీణాం తుష నివృత్తౌ గమ్యమానాయా మగ్నిహోత్రాది నిత్యకర్మకార్యాఽదృష్టా న కల్ప్యతే తుషనివృత్తిః-తద్వదజ్ఞాననివృత్తిరపి నిత్యకర్మకార్యాఽదృష్టా న కల్ప్యతే. జ్ఞానేనవిరుద్ధత్వం చాసకృత్కర్మణా మవోచామ. యదవిరుద్ధం జ్ఞానం కర్మభిః-తద్దేవలోకప్రాప్తినిమిత్త మిత్యుక్తమ్. 'విద్యయా దేవలోకః' ఇతి శ్రుతేః.

కించాన్యత్-కల్ప్యే చ ఫలే నిత్యానాం కర్మాణాం శ్రుతానాం యత్కర్మభిర్విరుధ్యతే, ద్రవ్యగుణకర్మణాం కార్యమేవ న భవతి, కిం తత్కల్ప్యతాం యస్మిన్కర్మణః సామర్థ్యమేవ న దృష్టం-కిం వా యస్మిన్ దృష్టం సామర్థ్యమ్. యచ్చ కర్మణాం ఫల మవిరుద్ధం తత్కల్ప్యతామితి. పురుష ప్రవృత్తి జననాయావశ్యం చేత్కర్మఫలం కల్పయితవ్యమ్. కర్మావిరుద్ధవిషయ ఏవ శ్రుతార్థాపత్తేః క్షీణత్వా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న్నితో్య మోక్షః ఫలం కల్పయితుం న శక్యః తద్వ్యపధానాజ్ఞాననివృత్తిర్వా అవిరుద్ధత్వా దదృష్టసామర్థ్యవిషయత్వాచ్చేతి.

పారిశేష్యన్యాయాన్మోక్ష ఏవ కల్పయితవ్య ఇతి చేత్. సర్వేషాం హి కర్మణాం సర్వం చ ఫలమ్. నహ్యన్య దితర కర్మఫలవ్యతిరేకేణ ఫలం కల్పనాయోగ్య మస్తి. పరిశిష్టశ్చ మోక్షః. స చేష్టో వేదవిదాం ఫలమ్. తస్మాత్ స ఏవ కల్పయితవ్య ఇతి చే న్న-కర్మఫలవ్యక్తీనా మానన్త్యా త్పారిశేష్యన్యాయానుపపత్తేః.

నహి పురుషేచ్ఛావిషయాణాం కర్మఫలానా మేతావత్త్వం నామ కేనచి దసర్వజ్ఞేనావధృతం తత్సాధనానాం వా పురుషేచ్ఛానాం వా - అనియత దేశకాల నిమిత్తత్వాత్పురుషేచ్ఛావిషయసాధనానాం చ పురుషేష్టఫలప్రయుక్తత్వాత్. ప్రతి ప్రాణిచేష్టా వైచిత్ర్యాత్ఫలానాం తత్సాధనానాం చానన్త్యసిద్ధిః. తదానన్త్యాచ్చాశక్య మేతావత్త్వం పురుషైర్జ్ఞాతుమ్. అజ్ఞాతే చ సాధనఫలైతావత్త్వే కథం మోక్షస్య పరిశేషసిద్ధిరితి.

కర్మఫలజాతిపారిశేష్యమితి చేత్. సత్యపీచ్ఛావిషయాణాం తత్సాధనానాం చానన్త్యే కర్మఫలజాతిత్వం నామ సర్వేషాం తుల్యమ్. మోక్ష స్త్వకర్మఫలత్వా త్పరిశిష్టః స్యాత్. తస్మాత్పరిశేషా త్స ఏవ యుక్తః కల్పయితుమితి చే న్న-తస్యాపి నిత్య కర్మఫలత్వాభ్యుపగమే కర్మఫల సమానజాతీయత్వోపపత్తేః పరిశేషానుపపత్తిః. తస్మాదన్యథాఽప్యుపపత్తేః క్షీణా శ్రుతార్థాపత్తిః. ఉత్పత్త్యాప్తి వికార సంస్కారాణా మన్యతమమపి నిత్యానాం కర్మణాం ఫలముపపద్యేత ఇతి క్షీణా శ్రుతార్థాపత్తిః.

చతుర్ణా మన్యతమ ఏవ మోక్ష ఇతి చేత్. న తావదుత్పాద్యః-నిత్యత్వాత్. అత ఏవావికార్యః అసంస్కార్యశ్చాత ఏవ అసాధన ద్రవ్యాత్మకత్వాచ్చ. సాధ నాత్మకం హి ద్రవ్యం సంస్క్రియతే - యథా పాత్రాజ్యాది ప్రోక్షణాదినా. న చ సంస్క్రియమాణః సంస్కారనిర్వర్త్యో వా యూపాదివత్. పారిశేష్యాదాప్యః స్యాత్. నాప్యోఽపి-ఆత్మస్వభావత్వా దేకత్వాచ్చ.

ఇతరైః కర్మభి ర్వైలక్షణ్యా న్నిత్యానాం కర్మణాం తత్ఫలేనాపి విలక్షణేన భవితవ్యమితి చే న్న-కర్మత్వసాలక్షణ్యాత్సలక్షణం కస్మాత్ఫలం న భవతీతర కర్మఫలైః. నిమిత్తవైలక్షణ్యాదితి చే న్న. క్షామవత్త్యాదిభిః సమానత్వాత్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యథా హి గృహదాహాదౌ నిమిత్తే క్షామవత్యాదీష్టి ర్యథా ‘భిన్నే జుహోతి’, ‘స్కన్నే జుహోతీ’త్యేవమాదౌ నైమిత్తికేషు కర్మసు న మోక్షః ఫలం కల్ప్యతే. తైశ్చావిశేషా న్నైమిత్తికత్వేన జీవనాదినిమిత్తే చ శ్రవణాత్. తథా నిత్యానామపి న మోక్షః ఫలమ్.

ఆలోకస్య సర్వేషాం రూపదర్శనసాధనత్వే ఉలూకాదయ ఆలోకేన రూపం న పశ్యన్తీతి ఉలూకాదిచక్షుషో వైలక్షణ్యా దితరలోకచక్షుర్భి ర్న రసాదివిషయత్వం పరికల్ప్యతే-రసాదివిషయే సామర్థ్యస్యాదృష్టత్వాత్. సుదూరమపి గత్వా యద్విషయే దృష్టం సామర్థ్యం-తత్రైవ కశ్చిద్విశేషః కల్పయితవ్యః.

యత్పునరుక్తం విద్యామన్త్రశర్కరాది సంయుక్త విషదధ్యాదివ న్నిత్యాని కార్యాన్తర మారభన్త ఇతి. ఆరభ్యతాం విశిష్టం కార్యం-తదిష్టత్వా దవిరోధః. నిరభిసన్ధేః కర్మణో విద్యాసంయుక్తస్య విశిష్ట కార్యాన్తరారమ్భేన కశ్చిద్విరోధః. దేవయాజ్యాత్మయాజినో రాత్మయాజినో విశేషశ్రవణా ద్దేవయాజినః శ్రేయానాత్మయాజీత్యాదౌ, యదేవ విద్యయా కరోతీత్యాదౌ చ.

యస్తు పరమార్థదర్శనవిషయే మనునోక్త ఆత్మయాజిశబ్దః ‘సమం పశ్యన్నాత్మయాజీ’త్యత్ర-సమం పశ్యన్నాత్మయాజీ భవతీత్యర్థః. అథవా భూతపూర్వగత్యా.

ఆత్మయాజ్యాత్మసంస్కారార్థం నిత్యాని కర్మాణి కరోతి. ‘ఇదం మేఽనేనాఙ్గం సంస్క్రియత’ ఇతి శ్రుతేః. తథా ‘గార్భై ర్హోమై’ రిత్యాది ప్రకరణే కార్యకరణ సంస్కారార్థత్వం నిత్యానాం కర్మణాం దర్శయతి. సంస్కృతశ్చ య ఆత్మయాజీ తైః కర్మభిః-సమం ద్రష్టుం సమర్థో భవతి. తస్యేహ వా జన్మాన్తరే వా సమమాత్మదర్శన ముత్పద్యతే. సమం పశ్యన్ స్వారాజ్య మధిగచ్ఛతీత్యేషోఽర్థః. ఆత్మయాజిశబ్దస్తు భూతపూర్వగత్యా ప్రయుజ్యతే. జ్ఞానప్రయుక్తానాం హి నిత్యానాం కర్మణాం జ్ఞానోత్పత్తిసాధనత్వప్రదర్శనార్థమ్.

కించాన్యత్-

“బ్రహ్మ విశ్వసృజో ధర్మో మహానవ్యక్తమేవ చ ।
ఉత్తమాం సాత్త్వికీ మేతాం గతి మాహుర్మనీషిణః ॥”

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇతి చ. దేవసాక్షివ్యతిరేకేణ భూతాప్యయం దర్శయతి. భూతాన్యప్యేతివఙ్ఛప్తై. భూతాన్యత్యేతీతి పాఠం యే కుర్వన్తి-తేషాం వేదవిషయే పరిచ్ఛిన్న బుద్ధిత్వా చ దోషః.

నచార్థవాదత్వ మధ్యాయస్య-బ్రహ్మాన్తకర్మవిపాకార్థస్య తద్వ్యతిరిక్తాత్మ జ్ఞానార్థస్య చ కర్మకాణ్డోపనిషద్భ్యాం తుల్యార్థత్వదర్శనాత్. విహితాకరణ ప్రతిషిద్ధ కర్మణాం చ స్థావర శ్వసూకరాది ఫలదర్శనాత్. వాన్తాశ్యాది ప్రేతదర్శనాచ్చ.

నచ శ్రుతిస్మృతివిహిత ప్రతిషిద్ధవ్యతిరేకేణ విహితాని వా ప్రతిషిద్ధాని వా కర్మాణి కేనచిదవగన్తుం శక్యన్తే యేషా మకరణా దనుష్ఠానాచ్చ ప్రేత శ్వ సూకర స్థావరాదీని కర్మఫలాని ప్రత్యక్షానుమానాభ్యా ముపలభ్యన్తే. నచైషా మకర్మఫలత్వం కేనచిదభ్యుపగమ్యతే. తస్మాద్విహితాకరణ ప్రతిషిద్ధసేవానాం యథైతే కర్మవిపాకాః ప్రేత తిర్యక్స్థావరాదయః - తథోత్కృష్టేష్వపి బ్రహ్మాన్తేషు కర్మవిపాకత్వం వేదితవ్యమ్. తస్మాత్ 'స ఆత్మనో వపా ముదఖిదత్' 'సోఽరోదీద్యదరోదీ' దిత్యాదివన్నాభూతార్థవాదత్వమ్.

తత్రాప్యభూతార్థవాదత్వం మాభూదితి చేత్-భవత్వేవమ్. నచైతావతాఽస్య న్యాయస్య బాధో భవతి, నవాస్మత్పక్షో వా దుష్యతి. నచ 'బ్రహ్మా విశ్వసృజ' ఇత్యాదీనాం కామ్యకర్మఫలత్వం శక్యం వక్తుమ్. తేషాం దేవసాక్షితాయాః ఫలస్యోక్తత్వాత్. తస్మాత్సాభిసన్ధీనాం నిత్యానాం కర్మణాం సర్వమేధాశ్వమేధాదీనాం బ్రహ్మత్వాదీని ఫలాని.

యేషాం పునర్నిత్యాని నిరభిసన్ధీ న్యాత్మసంస్కారార్థాని క్రియన్తే - తేషాం జ్ఞానోత్పత్త్యర్థాని తాని. 'బ్రాహ్మీయం క్రియతే తను' రిత్యాది స్మరణాత్. తేషా మారాదుపకారకత్వా న్మోక్షసాధనాన్యపి కర్మాణి భవన్తీతి న విరుధ్యతే. యథాచాయ మర్థః-షష్ఠే జనకాఖ్యాయికాసమాప్తౌ వక్ష్యామః. యత్తు విషదధ్యాదివదిత్యుక్తం - తత్ర ప్రత్యక్షానుమానవిషయత్వా దవిరోధః. యస్త్వత్యన్తశబ్దగమ్యోఽర్థః - తత్ర వాక్యస్యాభావే తద్ధర్మప్రతిపాదకస్య న శక్యం కల్పయితుం విషదధ్యాదిసాధర్మ్యమ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సచ ప్రమాణాన్తర విరుద్ధార్థవిషయే శ్రుతేః ప్రామాణ్యం కల్ప్యతే - యథా శీతోఽగ్నిః క్లేదయతీతి. శ్రుతేస్తు తాదర్థ్యే వాక్యస్య ప్రమాణాన్తరస్యాఽఽభాసత్వమ్. యథా ఖద్యోతోఽగ్నిరితి. తలమలిన మన్తరిక్షమితి, బాలానాం యత్ప్రత్యక్షమపి-తద్విషయప్రమాణాన్తరస్య యథార్థత్వే నిశ్చితే నిశ్చితార్థమపి బాలప్రత్యక్షమాభాసీ భవతి.

తస్మాద్వేదప్రామాణ్యస్యావ్యభిచారాత్తాదర్థ్యే సతి వాక్యస్య తథాత్వం స్యాత్-నతు పురుషమతికౌశలమ్. నహి పురుషమతికౌశలాత్సవితా రూపం న ప్రకాశయతి-తథా వేదవాక్యాన్యపి నాన్యార్థాని భవన్తి. తస్మాన్న మోక్షార్థాని కర్మాణీతి సిద్ధమ్. అతః కర్మఫలానాం సంసారత్వ ప్రదర్శనాయైవ బ్రాహ్మణ మారభ్యతే.

అథ-అనన్తర ముపరతే జారత్కారవే భుజ్యురితి నామతః లహ్యస్యాపత్యం లాహ్యః. తదపత్యం లాహ్యాయనిః. పప్రచ్ఛ. యాజ్ఞవల్క్యేతి హోవాచ ఆదావుక్త మశ్వమేధదర్శనం, సమష్టివ్యష్టిఫలశ్చాశ్వమేధక్రతుః. జ్ఞానసముచ్చితో వా కేవలో జ్ఞానసమ్పాదితో వా సర్వకర్మణాం పరాకాష్ఠా-బ్రహ్మహత్యాశ్వమేధాభ్యాం న పరం పుణ్యపాపయో రితి హి స్మరన్తి. తేన హి సమష్టివ్యష్టిశ్చ ప్రాప్నోతి. తత్ర వ్యష్టయో నిర్జ్ఞాతాః అణ్డాన్తర్విషయా అశ్వమేధయాగఫలభూతాః మృత్యురస్యాత్మా భవత్యేతాసాం దేవతానా మేకో భవతీత్యుక్తమ్. మృత్యుశ్చాశనాయాలక్షణో బుద్ధ్యాత్మా సమష్టిః ప్రథమజో వాయు స్సూత్రం సత్యం హిరణ్యగర్భః. తస్య వ్యాకృతో విషయః-యదాత్మకం సర్వం ద్వైతైకత్వం, య స్సర్వభూతాన్తరాత్మా లిఙ్గ మమూర్తరసో యదాశ్రితాని సర్వభూతకర్మాణి, యః కర్మణాం కర్మసమ్బద్ధానాం చ విజ్ఞానానాం పరా గతిః-పరం ఫలమ్. తస్య కియాన్గోచరః-కియతీ వ్యాప్తిః సర్వతః పరిమణ్డలీభూతా-సా వక్తవ్యా. తస్యాముక్తాయాం సర్వ స్సంసారో బన్ధగోచర ఉక్తో భవతి. తస్య చ సమష్టి వ్యష్ట్యాత్మదర్శనస్యాలౌకికత్వ ప్రదర్శనార్థ మాఖ్యాయికా మాత్మనో వృత్తాం ప్రకురుతే. తేన చ ప్రతివాది బుద్ధిం వ్యామోహయిష్యామీతి మన్యతే.

మద్రేషు-మద్రా నామ జనపదాః. తేషు. చరకాః-అధ్యయనార్థం వ్రతచరణాచ్చరకాః. అధ్వర్యవో వా. పర్యవ్రజామ-పర్యటితవన్తః తే పతఞ్జలస్య తే -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వయం పర్యటన్తః పతఞ్జలస్య-నామతః. కాప్యస్య-కపిగోత్రస్య గృహానైమ-గతవన్తః. తస్యాసీద్దుహితా గన్ధర్వగృహీతా-గన్ధర్వేణ-అమానుషేణ సత్త్వేన కేనచి దావిష్టా. గన్ధర్వో వా-ధిష్ణ్యోఽగ్నిః ఋత్విగ్దేవతావిశిష్టవిజ్ఞానత్వా దవసీయతే. నహి సత్త్వమాత్రస్యేదృశం విజ్ఞాన ముపపద్యతే. తం సర్వే వయం పరివారితా స్సన్తోఽపృచ్ఛామ కోఽసీతి-కస్త్వమసి, కింనామా, కిం సతత్త్వః, సోఽబ్రవీద్గన్ధర్వః-సుధన్వా-నామతః. ఆఙ్గిరసః-గోత్రతః. తం యదా-యస్మిన్ కాలే లోకానా మన్తాన్-పర్యవసానాన్యపృచ్ఛామ-అథైవం-గన్ధర్వ మబ్రూమ - భువనకోశపరిమాణజ్ఞానాయ ప్రవృత్తేషు సర్వేష్వాత్మానం శ్లాఘయన్తః పృష్టవన్తో వయమ్. కథం. క్వ పారిక్షితా అభవన్నితి. స చ గన్ధర్వః సర్వ మస్మభ్య మబ్రవీత్. తేన దివ్యేభ్యో మయా లబ్ధం జ్ఞానం-తత్తవ నాస్తి-అతో నిగృహీతోఽసీత్యభిప్రాయః. సః-అహం విద్యాసమ్పన్నో లబ్ధాగమో గన్ధర్వాత్ త్వా-త్వాం పృచ్ఛామి యాజ్ఞవల్క్య. క్వ పారిక్షితా అభవన్. తత్త్వం కిం జానాసి-హే యాజ్ఞవల్క్య కథయ-పృచ్ఛామి క్వ పారిక్షితా అభవన్నితి. ౧

శం. భా. సహోవాచ యాజ్ఞవల్క్యః. ఉవాచ వై సః వైశబ్దః స్మరణార్థః. ఉవాచ వై స గన్ధర్వ స్తుభ్యం-అగచ్ఛన్వై తే-పారిక్షితా స్తత్-తత్ర. క్వ. యత్ర-యస్మిన్నశ్వమేధయాజినో గచ్ఛన్తీతి. నిర్ణీతే ప్రశ్న ఆహ-క్వను - కస్మిన్నశ్వమేధయాజినో గచ్ఛన్తీతి. తేషాం గతివివక్షయా భువనకోశపరిమాణమాహ-ద్వాత్రింశతం వై-ద్వే అధికే త్రింశద్ద్వాత్రింశతం వై దేవరథాహ్న్యాని. దేవః-ఆదిత్యః. తస్య రథో దేవరథః. తస్య రథస్య గత్యాఽహ్నా యావత్పరిచ్ఛిద్యతే దేశపరిమాణం-తద్దేవ రథాహ్న్యం. తద్ద్వాత్రింశద్గుణితం దేవరథాహ్న్యాని తావత్పరిమాణోఽయం లోకః-లోకాలోకగిరిణా పరిక్షిప్తః. యత్ర వైరాజం శరీరం, యత్ర చ కర్మఫలోపభోగః ప్రాణినాం, స ఏష లోకః. ఏతావాన్ లోకః-అతః పరమ లోకః. తం - లోకం సమన్తం-సమన్తతో లోకవిస్తారా ద్విగుణపరిమాణవిస్తారేణ పరిమాణేన తం లోకం పరిక్షిప్తా సర్వేతి పృథివీ. తాం పృథివీం తథైవ సమన్తం ద్విస్తావత్ - ద్విగుణేన పరిమాణేన సముద్రః పర్యేతి-యం ఘనోద మాచక్షతే పౌరాణికాః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తత్రాణ్డకపాలయో ర్వివరపరిమాణ ముచ్యతే-యేన వివరేణ మార్గేణ బహి ర్నిర్గచ్ఛన్తో వ్యాప్నువ న్త్యశ్వమేధయాజినః. తత్ర యావతీ-యావత్పరిమాణా క్షురస్య ధారా-అగ్రం, యావద్వా సౌక్ష్మ్యేణ యుక్తం మక్షికాయాః పత్రం-తావాన్ - తావత్పరిమాణోఽ న్తరేణ-మధ్యే అణ్డకపాలయోరాకాశః-ఛిద్రమ్. తేనాకాశేనేత్యేతత్. తాన్-పారిక్షితా నశ్వమేధయాజినః ప్రాప్తానిన్ద్రః-పరమేశ్వరః. యోఽశ్వమేధేఽ గ్నిశ్చిత స్సుపర్ణో, యద్విషయం దర్శనముక్తం 'తస్య ప్రాచీ దిక్శిర' ఇత్యాదినా సుపర్ణః-పక్షీ భూత్వా-పక్షపుచ్ఛాద్యాత్మకః సుపర్ణో భూత్వా వాయవే ప్రాయచ్ఛ న్మూర్తత్వా న్నాస్త్యాత్మనో గతి స్తత్రేతి. తాన్-పారిక్షితాన్ వాయు రాత్మని ధిత్వా-స్థాపయిత్వా, స్వాత్మభూతాన్కృత్వా తత్ర-తస్మిన్ అగమయత్. క్వ. యత్ర పూర్వేఽతిక్రాన్తాః పారిక్షితా అశ్వమేధయాజినో భవన్నితి. ఏవమివ వై ఏవమేవ సః-గన్ధర్వో వాయుమేవ ప్రశశంస పారిక్షితానాం గతిమ్.

సమాప్తా ఆఖ్యాయికా-తన్నిర్వృత్తం త్వర్థమాఖ్యాయికాతోఽపసృత్య స్వేన శ్రుతిరూపేణైవాచష్టేఽస్మభ్యమ్. యస్మాద్వాయుః స్థావరజఙ్గమానాం భూతానా మన్తరాత్మా, బహిశ్చ స ఏవ-తస్మా దధ్యాత్మాధిభూతాధిదైవభావేన వివిధాయా అష్టిః-వ్యాప్తిః స వాయురేవ. తథా సమష్టిః కేవలేన సూత్రాత్మనా వాయురేవ. ఏవం వాయుమాత్మానం సమష్టివ్యష్టిరూపాత్మకత్వేనోపగచ్ఛతి - య ఏవం వేద. తస్య కిం ఫలమితి. ఆహ-అపపునర్మృత్యుం జయతి సకృన్మృత్వా పునర్న మ్రియతే. తతః-ఆత్మనః ప్రశ్ననిర్ణయాత్ భుజ్యుర్లాహ్యాయని రుపరరామ. ౨

ఇతి తృతీయ బ్రాహ్మణ భాష్యమ్.

యాజ్ఞవల్క్య భుజ్యు సంవాదము :

'అథహైనం భుజ్యుర్లాహ్యాయనిః పప్రచ్ఛ ....
త్వా పృచ్ఛామి యాజ్ఞవల్క్య క్వ పారిక్షితా అభవన్నితి' ౧

భా. ప్ర. పిమ్మట లహ్యుని పౌత్రుడగు భుజ్యువను విద్వాంసుడు యాజ్ఞ వల్క్యుని ప్రశ్నించెను. ఓ యాజ్ఞవల్క్య! మేము అధ్యయనార్థము మద్రదేశమున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చరించితిమి. మేము కపిగోత్రజుడగు పతంజలుని గృహమున కేగితిమి. ఆయనకు ఒక పుత్రిక గలదు. ఆమెను గంధర్వుడు ఆవేశించెను. నీవెవ్వడవని మేము ప్రశ్నించితిమి. అపుడు ఆ గంధర్వుడు ఇట్లు చెప్పెను. నేను సుధన్వుడను నామము కలవాడను. ఆంగిరసగోత్రజుడను. అపుడు మేము ఆ గంధర్వుని 'క్వ పారిక్షితా అభవన్' అని ప్రశ్నించితిమి. అతడు మాప్రశ్నకు ప్రత్యుత్తరము అంతయు మాకు చెప్పెను. ఆవిధముగా దివ్యపురుషుని వలన నేను జ్ఞానము పొందితిని. ఆ ప్రశ్ననే నిన్ను అడుగుచున్నాను. ప్రత్యుత్తర మీయవలసినదని కోరుచున్నాను.

అవతారిక : గ్రహ అతిగ్రహ (ఇంద్రియ, విషయ) రూపమగు బంధము చెప్పబడినది. వానికి ప్రయోజకము పురాకృత కర్మ అయియున్నది. దేనినుండి విడివడి ముక్తుడగునో, దేనిచేత బద్ధుడై సంసారము ననుభవించునో, అది మృత్యువు. మృత్యువునకు గూడ మృత్యువు ఉండుటవలన మోక్షము ఉపపన్న మగును. ముక్తుడగువాడు ఎచటికిని (పరలోకమునకు) గమనము చేయనవసరము లేదు. ప్రదీపనిర్వాణము వలె ఆత్మజ్యోతి పరమాత్మయందు ఏకము కాగా, దేహేంద్రియాదుల నుండి విడివడి నామమాత్రావశేషుడుగా నుండును అని నిర్ధారణము చేయబడినది. ముక్తులు, సంసారులు దేహేంద్రియాదులు కలవారయి యుండగా శరీర ఇంద్రియ పరిగ్రహము మరల సంసారిజనులకు నుండును. ముక్తులకు మరల శరీరపరిగ్రహము లేదు. ఎందువలన? అని ప్రశ్నించెను. ముక్తులకు బ్రహ్మ విచారణ వలన కర్మక్షయ మయినందున మరల జన్మ లేదనియు, పుణ్యపాపకర్మ, సంసారిజనులకు మిగిలియుండుటచే 'పుణ్యో వై పుణ్యేన కర్మణా భవతి, పాపః పాపేన' అని మరల జన్మ, సంసారస్థితి చెప్పబడినది. పాపకర్మవశమున స్థావర జంగమసృష్టిలో దుఃఖబహుళమైన పశు పక్షి నరక ప్రేతాది జన్మలయందు దుఃఖ మనుభవించుచు మరల మరల జనన మరణములను అనుభవించునని రాజ మార్గమువలె సర్వలోకప్రసిద్ధము. 'పుణ్యో వై పుణ్యేన కర్మణా భవతి' అని శ్రుతి, శాస్త్రవిహితమైన ఆ పుణ్యకర్మయందు ఆదరమును చూపుచున్నది.

పుణ్యకర్మయే సర్వపురుషార్థసాధనమని శ్రుతి, స్మృతివాదములు కలవు. మోక్షము కూడ పురుషార్థమే గనుక, పుణ్యకర్మవలననే మోక్షము కూడ లభించునని,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సిద్ధించుచున్నది. పుణ్యము అతిశయించిన కొలది, అంతయధికముగా సుఖానుభవము లభించును. కావున, ఉత్తమ పుణ్యాతిశయముచే మోక్షము రావచ్చును అను ఆశంక కలుగుచున్నది. దానిని నివర్తింపజేయుటకు ఈ బ్రాహ్మణము ప్రారంభింపబడు చున్నది. కేవల కర్మకు గాని, ఉపాసనాసహిత కర్మకుగాని, వ్యాకృత నామరూపములు గల స్వర్గాదిలోకములయందు సుఖానుభవమే గాని, కార్యరహితము, నిత్యము, క్రియా కారక ఫలస్వభావవర్జితము, బ్రహ్మాత్మస్వరూపావస్థానలక్షణనగు మోక్షము నందు అది ప్రవర్తకము కాదు. అనగా మోక్షము కర్మసాధ్యము కాదు. ఏది కర్మఫలమో, అది సంసారమే అయి యున్నది.

కొందఱు ఇట్లు చెప్పుచున్నారు. కేవల కర్మ సంసారహేతువైనను, విద్యా సహిత మగు కర్మ మోక్షమును ప్రసాదింపగలదు. కేవల విషము మరణహేతువు. కేవల దధి (పెరుగు) జ్వర, అనారోగ్యములకు హేతువు అయినను, మంత్రసంయుక్త మగు విషము జీవనహేతువుగాను, శర్కరాసంయుక్తమగు దధి శరీరపుష్టికి హేతువు గాను కనబడుచున్నది గదా! కాని, యీ వాదము కూడ సరి కాదు. మోక్షము దేనికిని కార్యము కాదు. (అట్లైనచో, అనిత్యమగును) బంధనాశమే మోక్షము. బంధ మనగా అవిద్యయే యని చెప్పియున్నాము. అవిద్య, విద్యచే నశించునుగాని, కర్మచే నశించుట సంభవము కాదు. కర్మసామర్థ్యము ఉత్పత్తి, ప్రాప్తి, వికారము, సంస్కారముల యందు ప్రసరించును. అనగా కర్మకు ఫలము ఉత్పాద్యము (ఘటాదులు), వికార్యము (దధి, సోమరసాదులు), ప్రాప్యము (గ్రామముచేరుట) సంస్కార్యము (దర్పణమును శుభ్రపరచుట) - వీనియందు చూడబడుచున్నది. ఇంతకంటె కర్మసామర్థ్యమునకు మఱియొక విషయము లోకమున కనబడదు. మోక్షము ఈ నాల్గింటిలోను చేరదు. ఆత్మస్వరూపము నిత్యమగుటచే ఉత్పాద్యము కాదు, వికార్యము కాదు. అప్రాప్తము కాకపోవుటచే ప్రాప్యము కాదు. నిర్గుణము, శుద్ధ మగుటచే గుణాధానలక్షణమగు సంస్కారము కాని, శుద్ధము (నిర్దోషము) అగుటచే దోషాపనయము అను సంస్కారము గాని మోక్షమునకు వర్తింపదు. మఱి యేమన, అవిద్యామాత్రవ్యవధానముచే అనుభూతము కాని ఆత్మ యథార్థ స్వరూపము పూర్వసిద్ధమైనదే. విద్యచేత అవిద్యానివృత్తి కాగా (అనుభూతి)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుభవములోనికి వచ్చుచున్నది. అవిద్యానివృత్తి కొఱకు కేవల జ్ఞానమే మోక్ష సాధనము కాని, కర్మ మోక్షసాధనము కాదు.

విద్యా (ఉపాసన) సంయుక్తమగు కర్మకు మోక్షము ఫలము కావచ్చును గదా, అను శంక మిగిలి యున్నది. దానికి సమాధానము చెప్పుటకు ప్రమాణము లేదు. ఎట్లనగా! ఇదివఱలో కర్మకు సామర్థ్యము ఉత్పత్తి, ఆప్తి, వికారము, సంస్కారములయందు కలదు అని చెప్పబడినది. మఱియొక విషయమునందు సామర్థ్య మున్నది అని నిరూపించుటకు తగిన ప్రమాణము ప్రత్యక్షము గాని, అనుమానము గాని, ఉపమానము గాని, అర్థాపత్తిప్రమాణము గాని, శబ్దప్రమాణము గాని లేదు గదా! మోక్షము ఉత్పాద్యాది విలక్షణము గనుక, కర్మసాధ్యము కాదు. ఇచట అర్థాపత్తిప్రమాణమును తీసికొని మరల శంక చేయబడుచున్నది. అర్థాపత్తి ప్రమాణమునకు "పీనో దేవదత్తః దివా న భుంక్తే" - పుష్టిగా నున్న దేవదత్తుడు పగటియందు భుజింపడు అనుచోట పీనత్వముచే రాత్రిభోజనము కల్పింపబడు చున్నది. అటులనే, సంధ్యోపాసనాది నిత్యకర్మలయందు విధికి ఫలము శ్రూయమాణ మగుటలేదు. మోక్షఫలమునకు సాధనము నిర్దేశింపబడుటలేదు. ప్రయోజనము లేనిదే, నిత్యకర్మలయందు ప్రవృత్తి కలుగదు. కనుక, నిత్యకర్మలకు ఫలము మోక్షము ఫలముగా కల్పింపవలయును. 'విశ్వజితా యజేత' అనుచోట ఫలము వినబడనందున, స్వర్గము ఫలముగా కల్పింపబడుచున్నదిగదా! కనుక, విశ్వ జిన్న్యాయదృష్టాంతముచే నిత్యకర్మలకు మోక్షమును ఫలముగా కల్పింపవచ్చును గనుక, కర్మసాధ్యము మోక్షము అని వారి భావము. కాని, ఇది సంగతము కాదు. నిత్యకర్మవిధిస్థలమున విశ్వజిన్న్యాయము ప్రవర్తింపదు. స్వర్గఫలము ఉన్న స్థలమునందే విశ్వజిన్న్యాయము వర్తించును. కర్మవాదులు కూడ 'అహరహ స్సంధ్యా ముపాసీత' మొదలగు నిత్యకర్మవిధులయందు స్వర్గమును ఫలముగా కల్పింపరు. మోక్షమే ఫలమని వారి అభిప్రాయము. ఒకవిధముగా చూచిన, ఫలకల్పన యుండుటచే విశ్వజిన్న్యాయము సహకారినట్లయినది. నిత్యకర్మలకు ఫలము లేదు అని యొక పర్యాయము, మోక్షము ఫలము అని మఱియొక పర్యా యము విరుద్ధ వచనములను చెప్పుట యుక్తము గాదు. మోక్షము నిత్యకర్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాధ్యము, కార్యము అగునే కాని, ఫలము కాదు అనుటయు సరిగాదు. మోక్షమునకు నిత్యత్వము సిద్ధించుటకై అది ఫలము కాదు అని చెప్పుచున్నారు. కార్యత్వము అంగీకరించునపుడు మోక్షము నిత్య మెట్లగును? కార్య, ఫల శబ్దములు భిన్నములే గాని, వానియందు అర్థభేదము లేదు. కావున, కర్మసాధనముచే నిత్యమగు మోక్షము లభింపదు.

మీరు 'జ్ఞానాదేవ తు కైవల్యమ్' అని జ్ఞానసాధ్యము మోక్షమని చెప్పుచున్నారు గదా! జ్ఞానసాధ్యమైన మోక్షము నిత్యమైనచో, కర్మసాధ్యమైన మోక్షము గూడ ఏల నిత్యము కాకూడదని ప్రశ్నించుచున్నారు.

మేము జ్ఞానము వలన అజ్ఞాననివృత్తి సాధ్యము అని చెప్పుదుము. మోక్షమనగా అజ్ఞాననివృత్తి (ఉపలక్షిత) సహితమైన ఆత్మస్వరూపమే మోక్షమై యున్నది. ఆత్మ నిత్య మగుటచే మోక్షము నిత్యము. అజ్ఞాననివృత్తి జ్ఞానసాధ్య మగుటచే మోక్షమునందు జ్ఞానసాధ్య మను వ్యవహారము ఔపచారికము (అముఖ్య వ్యవహారము) అజ్ఞాననివృత్తి కర్మసాధ్యము కాకపోవుటచేత మోక్షము కర్మసాధ్య మనుట అసంగతము. 'జ్ఞాన మజ్ఞానస్య నివర్తకమ్'-జ్ఞానమే అజ్ఞానమును పోగొట్టునది. మోక్షము సాధకుని ఆత్మస్వరూపమై యున్నది. మోక్షమునకు అజ్ఞానము దక్క మఱియొక వ్యవధానము లేదు. కర్మకు, అజ్ఞానమునకు విరోధము లేదు. కనుక, కర్మచే అజ్ఞానము నివర్తింపదు. జ్ఞానమునకు, అజ్ఞానమునకు విరోధము కలదు. అజ్ఞాన మనునది సత్యజ్ఞానము లేకపోవుట. సంశయజ్ఞానము, విపరీతజ్ఞానము (భ్రాంతి) ఏదియైనను జ్ఞానము చేత నివర్తించుచున్నది. ఒకవేళ నిత్యకర్మలకు గూడ అజ్ఞానమును నివర్తింపజేయు సామర్థ్యమును కల్పించెద మనినచో, దృష్ట విరోధము అను దోషము రాగలదు. జ్ఞానముచే అజ్ఞాననివృత్తి దృష్టము. కర్మలతు అజ్ఞాననివృత్తి అదృష్టము, కల్ప్యము. అవహననము (దంచుట)నకు తుష (పొట్టు) నివృత్తి దృష్టఫలమునే చెప్పుదురేగాని, అగ్నిహోత్ర నిత్యకర్మకు అదృష్టఫలముగా కర్మవాదులు కూడ చెప్పరుకదా! విద్యాసహిత కర్మకు మోక్షము ఫలము కావచ్చును గదా! అనినచో, తద్విద్యాకర్మలతో విరోధము లేని ఉపాసన, కర్తృత్వాభావ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సహితము దేవలోక ప్రాప్తిహేతువు అయినదేగాని, బ్రహ్మాత్మవిద్య కాదు. ఇచట కర్తృత్వభావము ఉండదు గనుక, కర్మలతో సహభావము బ్రహ్మవిద్యకు లేదు.

నిత్యకర్మలకు ఫలము కల్పింపవలయుననిన, ఆ కర్మలకు సామర్థ్యము దురితక్షయమునందే గలదు. దానిని ఫలముగా కల్పింపవలయును గాని, విరుద్ధమగు ఫలమును అర్థాపత్తిప్రమాణముచే కల్పింపరాదు. అజ్ఞాననివృత్తియు గూడ ఫలముగా కల్పింపరాదు. ఒకవేళ సర్వకర్మలకు భిన్నభిన్నఫలములు చెప్పబడి యున్నవి గదా! ఏ కర్మకును మోక్షఫలమును చెప్పియుండలేదు. ఫలములలో మిగిలిన మోక్షమును ఫలశ్రుతి లేని నిత్యకర్మలకు ఫలముగా చెప్పుచున్నాము. మోక్షము మహాఫలమని వేదవిదులకు సమ్మతము గదా! యను వాదము చేసినచో, అదియును సరి కాదు. జీవులు కోరుకొనునట్టి ఫలములు అనంతములు. కావున, తత్పూర్వము చెప్పబడని ఫలమును దేనినైనను కల్పింపవచ్చును. మోక్ష మొక్కటియే మిగిలియున్నది అను పరిశేషన్యాయము వర్తింపదు. పురుషబుద్ధి వైచిత్ర్యము వలన కామనావిషయములగు ఫలములు అనంతము లగుటచే వాని సాధనములుగా మోక్షమునకు పరిశేషత్వ మెట్లు సిద్ధించును? ఆ కర్మఫలముగా మోక్షము మిగిలియున్నది అనుటయు సరికాదు. మోక్షము నిత్యకర్మఫలముగా అంగీకరించినప్పుడు అకర్మఫలముగా పరిశిష్టము ఎట్లగును? కనుక, అర్థాపత్తి ప్రమాణము మోక్షమునకు కర్మఫలత్వమును సమర్థింపజాలదు.

ఇదిగాక, నిత్యకర్మలకు శ్రుతార్థాపత్తి ప్రమాణముచే ఫలమును కల్పించు నపుడు, కర్మఫలములుగా ప్రసిద్ధములైన ఉత్పత్తి, ఆప్తి, వికారము, సంస్కారము అనువానిలో ఏదియైన నొకదానిని ఫలముగా కల్పింపవచ్చును. కనుక, మోక్షఫల కల్పనకు ఆ అర్థాపత్తి ప్రమాణము సమర్థము కాదు. ఈ మోక్షము ఆ నాలుగింటిలో నేదియో ఒకటి కావచ్చును అనుటయు గూడ పొసగదు. మోక్షము నిత్యమగుటచే ఉత్పాద్యము అని చెప్పుటకు వలనుపడదు. ఆవిధముగానే, వికార్యము, సంస్కార్యము కూడ కాదు. సాధనద్రవ్యములయందు మాత్రమే వికార సంస్కారములు కలుగును. యజ్ఞపాత్రలు, ఆజ్యము, వ్రీహిప్రోక్షణము తావృశములు, యూపము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గూడ తక్షణ అష్టాశ్రీకరణములచే సంస్కార్య మగుచున్నది. మోక్షము అట్టిది కాదు. ఇక, 'బ్రహ్మవిదాప్నోతి పరం' అని చెప్పుచున్నారు గనుక, మోక్షము ప్రాప్యము కావచ్చును అని కొందఱు తలంతురు. సగుణబ్రహ్మ వైకుంఠ కైలాసాది లోకముక్తి ఉపాసనాఫలము తాదృశమైనది కావచ్చును. కాని, బ్రహ్మాత్మ స్వరూపావస్థాన లక్షణజ్ఞానముక్తి అప్రాప్తప్రాప్తి కాదు. కాన, ప్రాప్యము కాదు. ఆత్మయే బ్రహ్మ కాన, కర్తృకర్మభేదము లేకపోవుటచే ఉత్తరదేశసంయోగరూప మగు ప్రాప్తి ఘటిల్లదు.

నిత్యకర్మలకును, ఇతర కర్మలకును వైలక్షణ్యము కలదు. కనుక, వాని ఫలము కూడ విలక్షణముగా నుండవలెను అను భావముతో నిత్యకర్మలకు మోక్షము ఫలమని చెప్పుచున్నాము అని యనుట గూడ సంగతము కాదు. నిత్యకర్మలు గూడ, కర్మలే గనుక, ఇతర కర్మఫలమువంటి ఫలమునే ఎందుకు చెప్పరాదు? 'యావజ్జీవం అగ్నిహోత్రం జుహుయాత్' అని నిత్యకర్మలకు నిమిత్తము విలక్షణ మైనందున, ఫలమును విలక్షణముగా చెప్పవలయును అనుటయు సరి కాదు. ఆహితాగ్నికి గృహదాహము జరిగినచో, క్షామవతీష్టి విధింపబడినది. అచట, మోక్షమును ఫలముగా కల్పింపలేదు. అట్లే 'భిన్నే జుహోతి, స్కన్నే జుహోతి' మొదలగు నైమిత్తిక కర్మలయందు మోక్షమునకు ఫలము కల్పింపబడుటలేదు. అగ్నిహోత్రాది నిత్యకర్మలయందు గూడ, జీవనము నిమిత్తముగా వర్ణింపబడుటచే నిత్యకర్మలు గూడ నైమిత్తిక కర్మలవంటివే. సాధారణముగా అందఱకు నీల పీతాది రూపములను గ్రహించుటకు ఆలోకము-వెలుతురు సాధనమైయున్నది. కాని, గుడ్లగూబలు చీకటిలోనె రూపమును చూడగలవు. ఉలూకచక్షువులు విలక్షణములు. అంతమాత్రముచేత ఆ చక్షువులకు ఎన్నడును లేని గంధాది గ్రహణసామర్థ్యము కల్పింపబడదు గదా! అట్లే, నిత్యకర్మలయందు వైలక్షణ్యమున్నను, దృష్టసామర్థ్య ఫలమునే కల్పింపవలయును గాని (కొంతవిశేషముతో) మోక్షఫలమునందు సామర్థ్యము లేని నిత్యకర్మలకు మోక్షమును ఫలముగా కల్పింపరాదు. విషదధ్యాదులు మరణజ్వర హేతువులైనను, మంత్రశర్కరాదియుతములైనచో, విలక్షణ జీవనపుష్టి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కార్యములను కలిగించుచున్నవి గదా! అనిన, దృష్టమగుటచే వానిని అంగీకరించుటలో విరోధము లేదు.

నిత్యకర్మలకు మోక్షము ఫలముగా ప్రత్యక్షప్రమాణసిద్ధము కాదు. కావున, ఆవిధముగా అంగీకరింపబడదు. 'దేవయాజి కంటె ఆత్మయాజి మిక్కిలి ప్రశంసింపదగినవాడు. 'యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి' అనుచోట, ఫలాభిసంధిరహితముగా విద్యాసంయుక్తమగు కర్మ నాచరించుటలో గూడ విరోధము లేదు. ఒకచోట, చిత్తశుద్ధి ఫలము, ఉపాసనారహితమైన కర్మకు బ్రహ్మలోకప్రాప్తిఫలము, విశిష్టకార్యములు అంగీకరింపదగినవే అయియున్నవి. కాని, అచట విద్యాశబ్దము పరమార్థదర్శనము అను అర్థమునందు ప్రయోగింపబడలేదు. ఆత్మయాజి శబ్దము కూడ, కామ్యకర్మలను ఆచరించు దేవయాజికంటె చిత్తశుద్ధ్యర్థము నిత్యకర్మల నాచరించు ఆత్మయాజి గొప్పవాడు అను విశేషమే చెప్పబడినదిగాని, మోక్షము ఫలముగా చెప్పబడలేదు. అయితే మనువు 'సమాపశ్యన్ ఆత్మయాజీ' అని చెప్పుటచే సమదర్శనమును గూడ (మోక్షఫలమునందుగూడ) ఆత్మయాజి శబ్దము ప్రయుక్తమై యున్నది అని కొందఱు చెప్పుదురు. అచట, ఆత్మయాజి శబ్దము నిత్యకర్మానుష్ఠాతృవిషయము కాదు అని వారి భావము. కాని-

> 'సర్వభూతేషు చాత్మానం సర్వభూతాని చాత్మని ।
> సంపశ్యన్ ఆత్మయాజీ వై స్వారాజ్య మధిగచ్ఛతి ॥'

అను ఆ వాక్యమున బ్రహ్మవేత్తయే (సమం-బ్రహ్మ) ఆత్మయాజి (ఆత్మ-మనస్సు) అగుచున్నాడు. వేఱుగా కర్మానుష్ఠానము అవసరము లేదు అని భావము. లేదా, ఇంతకు ముందు ఆత్మయాజి (చిత్తసంస్కారార్థము కర్మలను ఆచరించినవాడు) బ్రహ్మదర్శనమునందు సమర్థుడగును అని నిత్యకర్మలకు సంస్కారార్థత్వపక్షమున ఈ జన్మయందుగాని, జన్మాంతరమునందుగాని బ్రహ్మాత్మదర్శనము కలుగునని చెప్పబడినది. ఈవిధముగా చెప్పుటచే జ్ఞానము కొఱకు నిత్యకర్మలను ఆచరించినచో, అవి జ్ఞానోత్పత్తిసాధనము లగును అని చూపినట్లయినది. కాని, మోక్షసాధనములు కావు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కేవల జ్ఞానమే మోక్షసాధనము. విద్యా (ఉపాసన) యుక్తమగు కర్మ గూడ సంసారదశలోని ఫలమును (బంధమును) ఇచ్చునేగాని, మోక్షము నివ్వజాలదు అని చెప్పుటకు మఱియొక కారణము గూడ కలదు. "బ్రహ్మా (చతుర్ముఖః) విశ్వసృజః (మరీచ్యాదయః) ధర్మః (యమః) మహాన్ (సూత్రాత్మా) అవ్యక్తమేవచ (త్రిగుణాత్మికా ప్రకృతిః), ఉత్తమాం సాత్వికీ మేతాం గతి మాహుః మనీషిణః" సత్వగుణము చే జ్ఞానసముచ్చిత కర్మానుష్ఠానము చేయువారు చతుర్ముఖబ్రహ్మపదమును గాని, మరీచ్యాది ప్రజాపతిభావమునుగాని, ధర్మపదమును గాని, సూత్రాత్మభావమును గాని, ప్రకృతిలయమునుగాని పొందెదరు అని విద్యాయుక్తకర్మకు సంసారఫలమే చెప్పబడినది. అది కామ్యకర్మఫలము కావచ్చును గదా! అని శంకింపజనదు. "ప్రవృత్తం కర్మ సంసేవ్య దేవానామేతి సార్ష్టితాం" అని కామ్యకర్మలకు దేవతాసదృశమైన ఐశ్వర్యప్రాప్తిఫలము వేఱుగా చెప్పబడినది.

కావున, విద్యాయుక్తకర్మలకు 'భూతాన్యత్యేతి పంచ వై' అను వచనముచేత భూత లయమే ఫలముగాని, మోక్షము ఫలము గాదు. కొందఱు 'భూతాన్యత్యేతి పంచ వై' అని పాఠమును కల్పించి ముక్తియే సముచ్చయానుష్ఠానమునకు ఫల మను చున్నారు. వారు వేదవిషయమంతగా తెలిసినవారు కారు. వేదమునందు ఎచ్చటను విద్యాసముచ్చితమైన కర్మకు మోక్షము ఫలముగా చెప్పబడలేదు. కనుక, 'భూతాన్యత్యేతి పంచ వై' అను పాఠము అసంగతము.

'బ్రహ్మా విశ్వసృజః' అను వాక్యము అర్థవాదము, విధివాక్యము కాదు. పూర్వమీమాంసకులు దేవతలకు చతుర్థ్యంత మంత్రశబ్దమే (అగ్నయే, ఇంద్రాయ) స్వరూపమని, విగ్రహము లేదని, సాకార దేవతలు లేరు అని భావింతురు. కనుక, కర్మలకు బ్రహ్మాది దేవతాభావము ఫలము కానేరదు, మోక్షమే ఫలమని చెప్ప వచ్చును అని కర్మవాదులు అభిప్రాయపడుచున్నారు. వేదమునందు కర్మకాండము, బ్రహ్మాంత కర్మవిపాకము, ఉపనిషత్తులు ఆత్మజ్ఞానార్థము సమప్రమాణములుగా ప్రవృత్తములైనవి. 'బ్రహ్మా విశ్వసృజః' అను వాక్యము జీవకర్మవిపాక (పరిణామము) బ్రహ్మాంతఫలమును బోధించుటకే ప్రవృత్తమైనది. అర్థవాదము కాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విహితకర్మలను ఆచరింపక, నిషిద్ధకర్మలను ఆచరించువారికి స్థావర, శ్వ (కుక్క) శూకరాది జన్మలు వచ్చునని స్మృతులయందు పేర్కొనబడినది. వాంతభక్షణము చేయు ప్రేతలు గూడ కనబడుచున్నారు. వేదాధ్యయనము లేని స్త్రీ శూద్రాదులు కూడ బ్రహ్మ (బ్రాహ్మణ) గ్రహావేశము వలన వేదమంత్రములను పఠించువారు కనబడు చున్నారు. ఏ కర్మలకు ఏది ఫలమో, ప్రత్యక్ష, అనుమానములచే తెలిసికొనుటకు శక్యము కాదు. శ్రుతిస్మృతిసాహాయ్యముచేతనే ఆ యా కర్మలకు పరిణామదశ, ప్రేత తిర్యగ్ (పశు, పక్షి) స్థావరాది జన్మలు గాని, దేవాదిజన్మలు గాని, గ్రహించుట యుక్తము. కనుక 'బ్రహ్మ విశ్వసృజః' అను వాక్యము యథార్థఫలమునే వర్ణించు చున్నది. ఒకవేళ అర్థవాదమైనను, 'వజ్రహస్తః పురందరః' ఇత్యాదులవలె భూతార్థవాదమే యగును.

'స ప్రజాపతిః ఆత్మనో వపా ముదఖిదత్' సోఽరోదీత్ యదరోదీత్ తద్రుద్రస్య రుద్రత్వం' ఇత్యాది వాక్యములయందు వపోత్ఖనన, రుద్రరోదనాదులవలె అభూతార్థవాదము కాదు. బ్రహ్మదేవుడు తన వపనే తీసి హోమము చేయుట వపాహోమప్రాశస్త్యము కొఱకు చెప్పబడినదే గాని, అట్లు జరిగియుండదు అని భావము. అటులనే రుద్రరోదనము కూడ, రజత దక్షిణాదాననిషేధము కొఱకు కల్పింపబడినదే కాని, వాస్తవము కాదు. 'బ్రహ్మ విశ్వసృజః' అను వాక్యము తాదృశము కాదు.

బ్రహ్మదేవుడు తన మహిమచే తన వపనే తీసి హోమము చేసెను. రుద్రుడు గూడ నిజముగానే యేడ్చెను అని భూతార్థవాదముగానే ఏల చెప్పరాదు అని అందు రేమో, మాకు అభ్యంతరము లేదు. యథార్థవిషయమును చెప్పిన అర్థవాదమును భూతార్థవాదము అని చెప్పితిమి. దీనివలన మా పక్షమునకు ఎట్టి దోషము వాటిల్లదు.

'బ్రహ్మ విశ్వసృజః' అను వాక్యము కామ్య కర్మఫలమును చెప్పును అని అర్థము చేయరాదు. దేవసమానమైన ఐశ్వర్యము కామ్యకర్మలకు ఫలముగా వేఱు వాక్యములచేత చెప్పబడియున్నది. కనుక, ఫలాపేక్షతో చేయు అగ్నిహోత్ర,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంధ్యోపాసనాది నిత్యకర్మలకు, సర్వమేధ, అశ్వమేధాది క్రతువులకు బ్రహ్మత్వాదులే ఫలములై యున్నవి. ఎవరైతే, ఫలాపేక్షను వర్జించి చిత్తసంస్కారార్థమై నిత్యకర్మాదులను చేయుదురో, వారికి ఆ కర్మలు జ్ఞానోత్పత్తి కొఱకు ఉపయోగించును. "మహాయజ్ఞైశ్చ యజ్ఞైశ్చ బ్రాహ్మీయం క్రియతే తనుః" అను స్మృతి యీ విషయమునే చెప్పుచున్నది. కర్మలు జ్ఞానముద్వారా మోక్షమునకు ఆరాదుపకారకములై (దూరముగా ఉపకారము చేయునవై) సాధనములగుచున్నవి అని చెప్పినను, విరోధము లేదు. ముందు, నిత్యకర్మలను ఆచరించి, అనంతరము జ్ఞానమును మోక్షసాధనముగా గ్రహించుటలో దోషము లేదు. జ్ఞానకర్మలకు సహభావము విరుద్ధ మగుటచే అంగీకరింపబడదు. ఈ విషయమును షష్ఠాధ్యాయమున జనకాఖ్యాయికా సమాప్తి యందు వివరింతుము.

విష దధ్యాది దృష్టాంతముచే జ్ఞానకర్మసముచ్చయము మోక్షసాధనముగా ప్రతిపాదింపరాదు. శబ్దైకసమధిగమ్యమగు మోక్షవిషయమున విషదధ్యాదులతో పోల్చుట సరికాదు. శ్రుతివచనము జ్ఞానమే మోక్షసాధన మనుటకు ప్రమాణముగా లభించుచున్నది. జ్ఞానకర్మసముచ్చయవాదమునకు శ్రుతివచనము ప్రమాణముగా లభింపదు. ప్రమాణాంతర విరుద్ధమగు విషయమును బోధించుటకు శ్రుతి పూనుకొనదు. 'ఉష్ణః అగ్నిః దహతి' అని ప్రత్యక్షసిద్ధమై యుండగా, 'శీతో అగ్నిః క్లేదయతి'-అగ్ని చల్లగా నుండును, తడుపును అను వాక్య మెచ్చటను కానరాదు. కనుక 'యత్కృతకం తదనిత్యం' అను వ్యాప్తి (అనుమానము)తో కర్మఫలము అనిత్యముగా ప్రత్యక్షదృష్టమైనందున, నిత్యమగు మోక్షము కర్మఫలమని విరుద్ధముగా చెప్పుటకు శ్రుతి పూనుకొనదు.

ప్రత్యక్షాది ప్రమాణవిరుద్ధముగా శ్రుతి బోధింపదు అని చెప్పినచో, 'తత్త్వమసి' ఇత్యాది అద్వైతశ్రుతులు ఎట్లు పొసగును? అద్వైతము ప్రత్యక్షద్వైత విరుద్ధమే గదా! అను ప్రశ్న ఉదయించుచున్నది. ఇచట, ఒక విషయము చెప్పవలసియున్నది. కొన్ని ప్రత్యక్షములు శాస్త్రజ్ఞానముచేత బాధితములగును. ఆకాశము నీలముగా, మూకుడు బోర్లించినట్లు ఉన్నది, మిణుగురుపురుగు అగ్ని అని బాలురు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రత్యక్షముగా చూతురు. కాని, ఆ ఆకాశము, రూపము లేనిది, ఆకారము లేనిది, మిణుగురుపురుగు దహింపలేదు గనుక, అగ్ని కాదు అని పదార్థతత్త్వజ్ఞులు నిశ్చయించినపుడు బాలుర ప్రత్యక్షము త్రోసిపుచ్చబడుచున్నదే గాని, ప్రమాణముగా స్వీకరింపబడదు. అటులనే స్వతఃప్రమాణమగు వేదము ఉపక్రమాది షట్ లింగములతో అద్వితీయ బ్రహ్మయందు తాత్పర్యమును నిశ్చయించినపుడు అద్వైతము శాస్త్రప్రమాణముచే తెలియబడినందున, యథార్థమే యగును. కణాద, కపిలాది పురుషబుద్ధికౌశలకల్పితమగు ద్వైతము యథార్థము కానేరదు. సూర్యుడు రూపమును ప్రకాశింపజేయడు అని వాదించినంతమాత్రమున, అది యథార్థము కాదు. అట్లే' వేదవాక్యములు అన్యార్థబోధకములనుటయు సత్యదూరము. శ్రుతివాక్యములు అద్వైతమును బోధించుటకే ప్రవృత్తమైనవి. కనుక, కర్మలు మోక్షము నొసంగజాలవు. కాన, కర్మఫలము లన్నియు సంసారదశలోనివే యని చూపుటకు ఈ బ్రాహ్మణము ప్రారంభమైనది.

బృహదారణ్యకోపనిషత్తు ప్రారంభమునందు అశ్వమేధదర్శనము (ఉపాసన) చెప్పబడినది. అశ్వమేధక్రతువు సమష్టి, వ్యష్టిఫలము గలది. అగ్నీంద్రాది వ్యష్టి దేవతాభావముగాని, సమష్టి హిరణ్యగర్భబ్రహ్మదేవతాత్మభావము గాని, దానివలన కలుగును. ఈ ఫలమే ఉపాసనాసహితకర్మలకు గాని, కేవల ఉపాసనలకుగాని పరమావధిభూతఫలమై యున్నది. భ్రూణహత్యతో సమానమైన పాపముగాని' అశ్వమేధక్రతువుతో సమానమైన పుణ్యక్రతువుగాని లేదు అని స్మృతికారులు చెప్పుచున్నారు. ఆ అశ్వమేధక్రతువు వలన సమష్టివ్యష్టిదేవతాభావము లభించుచున్నది. బ్రహ్మాండము లోపల అగ్నీంద్రాదిదేవతలు వ్యష్టులుగా చెప్పబడుచున్నారు. 'మృత్యురస్య ఆత్మా భవతి' అను వచనముచేత ప్రథమ జీవుడు, నిఖిల జీవసమష్టి తత్త్వము, సూత్రాత్మయు నయిన హిరణ్యగర్భుడు చెప్పబడుచున్నాడు. ఆయనకు గూడ వ్యాకృతప్రపంచమే విషయమై యున్నది. అతడే సర్వభూతాంతరాత్మ, అమూర్తరసమగు లింగశరీరమై యున్నాడు. ద్వైతైకత్వ వ్యష్టిసమష్టి రూపమున ఈ జగత్తు అంతయు, హిరణ్యగర్భాంతమే. సర్వప్రాణికర్మలు ఆయననే ఆశ్రయించును. కర్మలకు, కర్మసంబద్ధ విజ్ఞానమునకు పరమ గతి యగు ఆ హిరణ్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గర్భుడు ఎంతవఱకు వ్యాపించియుండును? ఈ విషయము తెలిసికొనిన, సంసార మంతయు బంధగోచరమని తెలిసినట్లగును. ఈ అఖ్యాయికచే ఆ హిరణ్యగర్భ విజ్ఞానము అలౌకికము అని ప్రదర్శింపబడుచున్నది. దీనిచేత ప్రతివాది యగు యాజ్ఞవల్క్యుని బుద్ధిని వ్యామోహపరచి, ఓడిపోయితివి, జయము మాది అని ప్రకటించుట భుజ్యువు యొక్క ఉద్దేశ్యమై యున్నది. ఈవిధముగా "క్వ పారిక్షితాః అభవన్" అను ప్రశ్న ఉదయించినది. ౧

'సహోవాచోవాచ వై సోఽగచ్ఛన్ ....
తతో హ భుజ్యుర్లాహ్యాయని రుపరరామ'

భా. ప్ర. అపుడు యాజ్ఞవల్క్యుడు ఇట్లు ప్రత్యుత్తర మిచ్చెను. ఆ గంధర్వుడు నీకు ఏమి చెప్పెనో, చెప్పెదను వినుము. పారిక్షితులు 'ఎచటికి వెళ్ళుదురు?' అని ప్రశ్నించితివి. 'పరిక్షిత్' అనగా సమస్త దురితమును పోగొట్టు నట్టి అశ్వమేధయాగము. ఆ యాగమును చేసినవారు పారిక్షితులు. కనుక, అశ్వమేధ యాగము చేసినవారు ఎచటికి వెళ్ళుదురో, ఈ పారిక్షితులును అచటికే వెళ్ళెదరు. కాని, ఆ అశ్వమేధయాగమును చేసినవారు ఎచటికి వెళ్ళుదురు? అని మరల ప్రశ్న బయలుదేరుచున్నది. దానికి సమాధానము చెప్పెను. సూర్యుడు ప్రతిదినము ఎంత దేశమును ప్రమాణము చేయునో, దానికి ముప్పదిరెండురెట్లు పరిమాణము కలది యీ లోకము. దానిచుట్టును లోకాలోకపర్వతము పరివేష్టించి యున్నది. ఈ లోకమే విరాట్ శరీరము. ఇచటనే, ప్రాణులు కర్మఫలమును అనుభవింతురు. ఈ లోకము నకు తరువాత అలోకమే. సూర్యుని ప్రకాశము ప్రసరింపదు అని భావము. ఆ యీ లోకమునకు చుట్టును, ద్విగుణ పరిమాణముతో పృథివి వ్యాపించి యున్నది. ఇచట పృథివి అనగా సముద్ర నదీ పర్వతాదియుక్తములైన సూర్యచంద్రకిరణములు వ్యాపించు నట్టి ప్రదేశము. ఆ పృథివిచుట్టును రెట్టింపు పరిణామముతో సముద్రము ఉండును. దానినే పౌరాణికులు ఘనోదము అందురు. (ఇది మేఘజలముచే ఏర్పడిన అమృత సముద్రము) ఈ భువనకోశము మానవశిరస్సు వలె రెండు కపాలములతో ఏర్పడి నది. కపాలద్వయ మధ్యమున కత్తికొన అంచు, ఈగరెక్క ఎంత సూక్ష్మమైనవో,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంత సన్నని రంధ్రము (ఆకాశము లేక ఛిద్రము) కలదు. ఇంద్రుడు (చిత్యాగ్ని లేక చయనాగ్ని) పక్ష, పుచ్ఛములతో గూడిన శ్యేన (పక్షి) రూపముతో ఈ అశ్వమేధయాగము చేసినవారిని కొంత దూరము మోసికొనిపోవును. తరువాత తాను చొరరాని ప్రదేశము వచ్చుటచే వాయువునకు అందించును. ఆ వాయువు ఈ పారిక్షితులను (అశ్వమేధయాగము చేసినవారిని) తనయందుంచుకొని పూర్వము అశ్వమేధయాగము చేసినవారు ఉన్నచోటకు తీసికొని వెళ్ళును. వాయువు పారిక్షితులను బ్రహ్మలోకమునకు తీసికొని పోవుట చేత ఆ గంధర్వుడు వాయువునే ప్రశంసించెను.

ఆఖ్యాయిక పరిసమాప్తమైనది. శ్రుతి స్వయముగా ఇట్లు చెప్పుచున్నది. స్థావరజంగమ ప్రాణులకు వాయువు అంతరాత్మ అయియున్నకారణమున, బాహ్యమున గూడ ఆ వాయువే నిండియున్నకారణమున, అధ్యాత్మ, అధిభూత, అధిదైవ రూపములతో వ్యష్టిగాను (వివిధరూపములతో వ్యాపించిన), సమష్టిగాను అనగా సూత్రాత్మరూపమున ఆ వాయువే యున్నది. ఈ వాయువును, సమష్టి వ్యష్టి రూపముగాను, ఆత్మరూపముగాను ఉపాసించినవారికి అపమృత్యువు (అకాల మరణము) ఉండదు. మఱియు ఒక పర్యాయము మరణించిన తరువాత, పునరావృత్తి (మరల జననము) యుండదు. అందువలన, మరల చనిపోరు. ఈవిధముగా యాజ్ఞవల్క్యుడు భుజ్యుని ప్రశ్నకు సమాధానము చెప్పినందున లాహ్యాయని యగు ఆ భుజ్యువు ఊరకుండెను. ౨

తృతీయ బ్రాహ్మణము సమాప్తము.

అథ చతుర్థ బ్రాహ్మణమ్.

బ్రా. అథహైన ముషస్త శ్చాక్రాయణః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యేతిహోవాచ యత్సాక్షాదపరోక్షా ద్బ్రహ్మ య ఆత్మా సర్వాంతర స్తం మే వ్యాచక్ష్వేత్యేష త ఆత్మా సర్వాన్తరః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కతమో యాజ్ఞవల్క్య సర్వాన్తరో యోఽపానేనాపానీతి స త ఆత్మా సర్వాన్తరో యో వ్యానేన వ్యానీతి స త ఆత్మా సర్వాన్తర ఏష త ఆత్మా సర్వాన్తరో య ఉదానేనోదానితి స త ఆత్మా సర్వాన్తరః. ౧

సహోవాచోషస్తశ్చాక్రాయణో యథా విబ్రూయా దసౌ గౌరసావశ్వ ఇత్యేవ మేవైత ద్వ్యపదిష్టం భవతి యదేవ సాక్షాదపరోక్షాద్బ్రహ్మ య ఆత్మా సర్వాన్తర స్తం మే వ్యాచక్ష్వేత్యేష త ఆత్మా సర్వాన్తరః కతమో యాజ్ఞవల్క్య సర్వాన్తరః, న దృష్టేర్ద్రష్టారం పశ్యే ర్న శ్రుతేః శ్రోతారగ్ం శృణుయా న మతే ర్మన్తారం మన్వీథా న విజ్ఞాతే ర్విజ్ఞాతారం విజానీయాః, ఏష త ఆత్మా సర్వాన్తరోఽతోఽన్యదార్తం తతో హోషస్తశ్చాక్రాయణ ఉపరరామ. ౨

ఇతి చతుర్థం బ్రాహ్మణమ్.

శం. భా. అథ హైన ముషస్తశ్చాక్రాయణః పప్రచ్ఛ. పుణ్యాపాప ప్రయుక్తైః గ్రహాతిగ్రహైర్గృహీతః పునః పున ర్గ్రహాతిగ్రహం త్యజన్నుపాదద త్సంసరతీత్యుక్తమ్. పుణ్యస్య చ పర ఉత్కర్షో వ్యాఖ్యాతో వ్యాకృతవిషయః సమష్టి వ్యష్టిరూప ద్వైతైకత్వాత్మప్రాప్తిః. యస్తు గ్రహాతిగ్రహైర్గ్రస్తః సంసరతి-సోఽస్తివా నాస్త్య స్తిత్వే చ కిం లక్షణ ఇత్యాత్మన ఏవం వివేకాపగమాయోష స్తప్రశ్న ఆరభ్యతే. తస్య చ నిరుపాధిస్వరూపస్య క్రియాకారక వినిర్ముక్తస్వభావస్యాధిగమా ద్యథోక్తా ద్బన్ధనా ద్విముచ్యతే సప్రయోజకాత్. ఆఖ్యాయికాసమ్బన్ధస్తు ప్రసిద్ధః.

అథ హ ఏనం-ప్రకృతం యాజ్ఞవల్క్యం ఉషస్తః-నామతః. చక్రస్యాపత్యం చాక్రాయణః పప్రచ్ఛ. యద్బ్రహ్మ సాక్షాత్. అవ్యవహితం కేనచిద్ద్రష్టుః అపరోక్షాత్ అగౌణమ్. న శ్రోత్రబ్రహ్మాదివత్. కిం తత్. య ఆత్మా ఆత్మశబ్దేన ప్రత్యగాత్మా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉచ్యతే-తత్రాత్మశబ్దస్య ప్రసిద్ధత్వాత్. సర్వస్యాభ్యన్తరః - సర్వాన్తరః. యద్యః - శృఙ్గాభ్యాం ప్రసిద్ధ ఆత్మా బ్రహ్మేతి. తం-ఆత్మానం మే-మహ్యం వ్యాచక్ష్వేతి-విస్పష్టం శృఙ్గే గృహీత్వా యథా గాం దర్శయతి-తథా ఆచక్ష్వ. సోఽయ మిత్యేవం కథయ స్వేత్యర్థః.

ఏవముక్తః ప్రత్యాహ యాజ్ఞవల్క్యః-ఏష తే-తవ ఆత్మా సర్వాన్తరః - సర్వవిశేషణోపలక్షణార్థం సర్వాన్తరగ్రహణమ్. యత్సాక్షాత్ - అవ్యవహితం అప రోక్షాత్-అగౌణం బ్రహ్మ-బృహత్తమమాత్మా-సర్వస్య సర్వస్యాభ్యన్తరః. ఏతైర్గుణైః సమస్తైర్యుక్త ఏషః. కోఽసౌ, తవాత్మా-యోఽయం కార్యకరణసంఘాత స్తవ యేనాత్మనాఽఽత్మవాన్ స ఏష తవాత్మా. తవ-కార్యకరణసఙ్ఘాతస్యేత్యర్థః. తత్ర పిణ్డ స్తస్యాభ్యన్తరే లిఙ్గాత్మా కరణసఙ్ఘాత స్తృతీయో, యశ్చ సన్దిహ్యమానః - తేషు కతమో మే-మమాత్మా సర్వాన్తర స్త్వయా వివక్షిత ఇత్యుక్త ఇతర ఆహ-యః ప్రాణేన-ముఖనాసికాసఞ్చారిణా ప్రాణితి-ప్రాణచేష్టాం కరోతి. యేన ప్రాణః ప్రణీయత ఇత్యర్థః. స తే-తవ కార్యకరణస్యాత్మా విజ్ఞానమయః. సమానమన్యత్. యోఽపానేనాపానీతి. వ్యానేన వ్యానీతి-ఛాన్దసం దైర్ఘ్యమ్. సర్వాః కార్యకరణ సఙ్ఘాతగతాః ప్రాణనాదిచేష్టాః దారుయన్త్రస్యేవ యేన క్రియన్తే. నహి చేతనావద నధిష్ఠితస్య దారుయన్త్రస్యేవ ప్రాణనాదిచేష్టా విద్యన్తే. తస్మాద్విజ్ఞానమయేనాధిష్ఠితం విలక్షణేన దారుయన్త్రవత్ప్రాణనాదిచేష్టాం ప్రతిపద్యతే. తస్మాత్సోఽస్తి కార్యకరణ సఙ్ఘాతవిలక్షణః యశ్చేష్టయతి. ౧

సహోవాచోషస్త శ్చాక్రాయణః. యథా కశ్చిదన్యథా ప్రతిజ్ఞాయ పూర్వం పునర్విప్రతిపన్నో బ్రూయా దన్యథా అసౌ గౌరసావశ్వః-యశ్చలతి ధావతీతివా. పూర్వం ప్రత్యక్షం దర్శయామీతి ప్రతిజ్ఞాయ పశ్చాచ్చలనాది లిఙ్గైర్వ్యపదిశతి - ఏవమేవైతద్బ్రహ్మ ప్రాణనాదిలిఙ్గై ర్వ్యపదిష్టం భవతి త్వయా. కిం బహునా-త్యక్త్వా గోతృష్ణానిమిత్తం వ్యాజం యదేవ సాక్షాదపరోక్షాద్బ్రహ్మ, య ఆత్మా సర్వాంతరః-తం మే వ్యాచక్ష్వేతి. ఇతర ఆహ-యథా మయా ప్రథమం ప్రతిజ్ఞాత స్తవాత్మా ఏవంలక్షణ ఇతి-తాం ప్రతిజ్ఞా మనువర్త ఏవ. తత్తథైవ-యథోక్తంమయా.

యత్పునరుక్తం తమాత్మానం ఘటాదివద్విషయీ కుర్వితి-తదశక్యత్వా న్న క్రియతే. కస్మాత్పున స్తదశక్యమితి. ఆహ-వస్తుస్వాభావ్యాత్. కింపున స్తద్వస్తు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వాభావ్యమ్. దృష్ట్యాదిదష్టృత్వమ్. దృష్టేర్ద్రష్టా హ్యాత్మా. దృష్టిరితి ద్వివిధా భవతి-లౌకికీ పారమార్థికీచేతి. తత్ర లౌకికీ-చక్షుస్సంయుక్తాన్తఃకరణవృత్తిః. సా క్రియత ఇతి జాయతే వినశ్యతి చ. యాత్వాత్మనో దృష్టి రగ్న్యుష్ణప్రకాశాదివత్ - సా చ ద్రష్టుః స్వరూపత్వా న్న జాయతే న వినశ్యతి చ. క్రియమాణయోపాధిభూతయా సంసృష్టేవేతి వ్యపదిశ్యతే ద్రష్టేతి, భేదవచ్చ ద్రష్టా, దృష్టిరితి చ. యాऽసౌ లౌకికీ దృష్టి శ్చక్షుర్ద్వారా రూపోపరక్తా జాయమానైవ నిత్యయా ఆత్మ దృష్ట్యా సంసృష్టేవ తత్ప్రతిచ్ఛాయా-తయా వ్యాప్తైవ జాయతే, తథా వినశ్యతి చ. తేనోపచర్యతే ద్రష్టా సదా పశ్యన్నపి పశ్యతి న పశ్యతిచేతి. నతు పునర్ద్రష్టుర్దృష్టేః కదాచిదప్యన్యథాత్వం-తథాచ వక్ష్యతి షష్ఠే 'ధ్యాయతీవ లేలాయతీవ' 'నహి ద్రష్టు ర్దృష్టే ర్విపరిలోపో విద్యత' ఇతి చ.

తమిమ మర్థమాహ-లౌకిక్యా దృష్టేః కర్మభూతాయాః ద్రష్టారం-స్వకీయయా నిత్యయా దృష్ట్యా వ్యాప్తారం న పశ్యేః. యాऽసౌ లౌకికీ దృష్టిః కర్మభూతా - సా రూపోపరక్తా రూపాభివ్యఞ్జికా. నాత్మానం స్వాత్మనో వ్యాప్తారం మతేః - మనోవృత్తేః కేవలాయా వ్యాప్తారం ప్రత్యఞ్చం వ్యాప్నోతి. తస్మా త్తం ప్రత్యగాత్మానం దృష్టే ర్ద్రష్టారం న పశ్యేః. తథా శ్రుతేః శ్రోతారం న శృణుయాః. తథా మతేః-మనోవృత్తేః కేవలాయా వ్యాప్తారం న మన్వీథాః. తథా విజ్ఞాతేః - కేవలాయాత బుద్ధి వృత్తే ర్వ్యాప్తారం న విజానీయాః. ఏష వస్తునః స్వభావః-అతో నైవ దర్శయితుం శక్యతే గవాదివత్.

న దృష్టేర్ద్రష్టార మిత్యక్షరాణ్యన్యథా వ్యాచక్షతే కేచిత్. న దృష్టేః కర్తారం దృష్టిభేద మకృత్వా దృష్టిమాత్రస్య కర్తారం న పశ్యేరితి. దృష్టేరితి కర్మణి షష్ఠీ. సా దృష్టిః క్రియమాణా ఘటవత్కర్మ భవతి. ద్రష్టారమితి తృజన్తేన ద్రష్టు ర్దృష్టికర్తృత్వ మాచష్టే. తేనాసౌ దృష్టేర్ద్రష్టా-దృష్టేః కర్తేతి వ్యాఖ్యాతౄణా మభిప్రాయః.

తత్ర దృష్టేరితి షష్ఠ్యన్తేన దృష్టిగ్రహణం నిరర్థకమితి దోషం న పశ్యన్తి. పశ్యతాం వా పునరుక్త మసారః ప్రమాదపాఠ ఇతి వా నాదరః. కథంపునరాధిక్యమ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తృజన్తేనైవ దృష్టికర్తృత్వస్య సిద్ధత్వా ద్దృష్టేరితి నిరర్థకం-తదా ద్రష్టారం న పశ్యేరిత్యేతావదేవ వక్తవ్యమ్. యస్మాద్ధాతోః పరస్తృచ్ప్రయుజ్యతే-తద్ధాత్వర్థకర్తరి హి తృచ్ స్మర్యతే. గన్తారం భేత్తారం వా నయతీత్యేతావానేవ హి శబ్దః ప్రయుజ్యతే. నతు గతేర్గన్తారం భిదే ర్భేత్తార మిత్యనత్యర్థవిశేషే ప్రయోక్తవ్యః. నచార్థవాదత్వేన హాతవ్యం సత్యాం గతౌ. నచ ప్రమాదపాఠః-సర్వేషా మవిగానాత్. తస్మా ద్వ్యాఖ్యాతృణామేవ బుద్ధిదౌర్బల్యం-నాధ్యేతృప్రమాదః.

యథాత్వస్మాభి ర్వ్యాఖ్యాతం లౌకికదృష్టే ర్వివిచ్య నిత్యదృష్టివిశిష్ట ఆత్మా ప్రదర్శయితవ్యః-తథా కర్మకర్తృవిశేషణత్వేన దృష్టిశబ్దస్య ద్విప్రయోగ ఉపపద్యతే ఆత్మరూపనిర్ధారణాయ. 'న హి ద్రష్టు ర్దృష్టే'రితి చ ప్రదేశాన్తరవాక్యేనైవ మేకవాక్యతోపపన్నా భవతి. తథాచ 'చక్షూంషి పశ్యతి' 'శ్రోత్ర మిదం శ్రుత' మితి శ్రుత్యంతరేణైకవాక్యతోపపన్నా. న్యాయాచ్చ. ఏవమేవ హ్యాత్మనో నిత్యత్వ ముపపద్యతే విక్రియాభావే విక్రియావచ్చ నిత్యమితి చ విప్రతిషిద్ధమ్. 'ధ్యాయతీవ లేలాయతీవ' 'నహి ద్రష్టు ర్దృష్టే ర్విపరిలోపో విద్యతే' 'ఏష నిత్యో మహిమా బ్రాహ్మణస్యే'తి చ శ్రుత్యక్షరాణ్యన్యథా న గచ్ఛన్తి.

నను ద్రష్టా శ్రోతా మన్తా విజ్ఞాతే త్యేవమాదీన్యక్షరాణ్యాత్మనోఽవిక్రియత్వే న గచ్ఛంతీతి. న. యథాప్రాప్త లౌకికవాక్యానువాదిత్వా త్తేషాం నాత్మతత్త్వ నిర్ధారణార్థాని తాని. న దృష్టేర్ద్రష్టార మిత్యేవమాదీనా మన్యార్థానస్పృశా ద్యథోక్తార్థ పరత్వ మవగమ్యతే. తస్మాదనవబోధాదేవ హి విశేషణం పరిత్యక్తం దృష్టేరితి. ఏష త ఆత్మా సర్వైరుక్తై ర్విశేషణై ర్విశిష్టః. అతః, ఏతస్మాదాత్మనః అన్యదార్తం - కార్యం వా శరీరం, కరణాత్మకం వా లింగం. ఏతదేవైకమనార్త మవినాశి కూటస్థమ్. తతో హోషస్త శ్చాక్రాయణ ఉపరరామ. ౨

ఇతి చతుర్థ బ్రాహ్మణ భాష్యమ్.

యాజ్ఞవల్క్య ఉషస్త సంవాదము :

'అథ హైన ముషస్త శ్చాక్రాయణః పప్రచ్ఛ ....
ఏష త ఆత్మా సర్వాన్తరః'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భా, ప్ర. ఇదివఱకుపుణ్యాపాపవశమున గ్రహాతిగ్రహములచే (విషయేంద్రియము లచే) పట్టువడి జీవుడు అభిమానముతో వ్యవహరించుచు అనేక జన్మలను స్వీకరించి సంసారదశలో నుండును అని చెప్పబడినది. పుణ్యాఫలమునకు పరమావధి సమష్టివ్యష్టి రూపమగు వ్యాకృతప్రపంచమే. హిరణ్యగర్భలోకముగూడ వ్యాకృత ప్రపంచము లోనిదే. ఇపుడు ఆ విషయేంద్రియములతో గ్రహింపబడి సంసారదశను అను భవించువాడు ఒకడు ఉన్నాడా? లేడా? అని సంశయము కలుగుచున్నది. ఒకవేళ అట్టివాడు ఉన్నచో అతని లక్షణము ఏమైయున్నది? ఈవిధముగ దేహేంద్రియ సంఘాతము నుండి వేఱుగా ఆత్మను తెలిసికొనుటకై ఈ ఉషస్త ప్రశ్నము ఆరంభింప బడుచున్నది. నిరుపాధికుడును, క్రియాకారక వినిర్ముక్త స్వభావుడును అగు ఆ ఆత్మను చక్కగా తెలిసికొనుట వలన, బంధము నుండి దానికి కారణమగు అవిద్యాకామములతో గూడ విముక్తి నొందుచున్నాడు. ఈ ఆఖ్యాయిక శ్రమ లేకయే విషయమును తెలిసికొనుటకొఱకును, విద్యాస్తుతి కొఱకును ప్రవృత్తమైనది.

పిమ్మట, చక్రవంశీయుడగు ఉషస్తుడు ఈ యాజ్ఞవల్క్యుని ప్రశ్నించెను. ఓ యాజ్ఞవల్క్య! అని సంబోధించి, ఏ బ్రహ్మ, ద్రష్టకు (చూచువానికి) వ్యవ ధానములేనిది, ప్రత్యగాత్మ సర్వభూతమైనది, అట్లే శ్రోత్ర ఆదిత్యాది బ్రహ్మలవలె గౌణము కాక, ముఖ్యబ్రహ్మ అయియున్నదో, ఏది సర్వాంతరమగు ఆత్మవస్తువు అయి యున్నదో, అట్టి ఆత్మను నాకు విస్పష్టముగా చూపుము (వివరింపుము) అని పలికెను. అపుడు యాజ్ఞవల్క్యుడు ఇట్లు చెప్పెను- నీ ఆత్మయే ఆ సర్వాంతరుడు, ఆయనే, సాక్షాత్తు అపరోక్షమగు బ్రహ్మ అయి యున్నాడు. ఈ వచనము విని ఉషస్తుడు యాజ్ఞవల్క్య! ఆ సర్వాంతమగు ఆత్మ యీ స్థూలశరీరమా, లేక సూక్ష్మశరీరమా, లేక ఈ రెంటికంటె వేఱుగా మఱియొకటి కలదా? అని ప్రశ్నించెను.

అపుడు యాజ్ఞవల్క్యుడు ఎవడు శరీరమునందు సంచరించు (ఉచ్ఛ్వాస నిఃశ్వాసములు చేయు) చున్నాడో, అనగా జడమైన ప్రాణవాయువును తన యిచ్ఛాను సారము సంచరింపజేయుచున్నాడో, ఆ చేతనుడే సర్వాంతరుడగు ఆత్మ. ఇట్లే,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అపాన, వ్యాన, ఉదాన వాయుసంచారము చేయించువాడు (దేహేంద్రియ సంఘాత మును చేష్టకలదిగా చేయువాడు) ఆ సర్వాంతరుడగు చేతన ఆత్మ అయి యున్నాడు. చేతనుడు లేనిదే దారుయంత్రముగాని, రథాదులు గాని కదలనటుల, చేతనాత్మప్రేరణ లేనిదే దేహేంద్రియ సంఘాతము పని చేయజాలదు. ఆ సర్వాంతరాత్మయే నీ ఆత్మ అయి యున్నది. అనగా, దేహేంద్రియ సంఘాతవ్యతిరిక్తమగు చేతనాత్మ యొకటి కలదు. ౧

'సహోవాచోషస్త శ్చాక్రాయణో యథా విబ్రూయా దసౌ ....
తతోహోషస్తశ్చాక్రాయణ ఉపరరామ'

మరల చాక్రాయణుడగు ఉషస్తుడు ఇట్లు పలికెను. గోవును, అశ్వమును చూపెదను. ఇది గోవు, అది అశ్వము అని చెప్పుటకు మారుగా, ఏది కదలి నడచి పోవునో, అది గోవు, పరుగెత్తిపోవునది గుఱ్ఱము అని చెప్పినట్లున్నది. ప్రత్యక్ష ముగా చూపుటకు మారుగా గుర్తులతో చూపుట వలన ప్రయోజనమేమి? సాక్షా దపరోక్షబ్రహ్మ యొక్క సర్వాంతరాత్మస్వరూపమును చూపకయే, గోసహస్రమునందు తృష్ణతో ప్రవర్తించుచున్నావు. ఆ సర్వాంతరమగు ఆత్మను నాకు స్పష్టముగా వ్యాఖ్యానింపుము. ఇట్లు నిగ్గదీయగా యాజ్ఞవల్క్యుడు 'ఏష త ఆత్మా సర్వాన్తరః' అని మరల అదే ప్రత్యుత్తర మిచ్చెను. దీని భావమేమనగా, నేను ప్రతిజ్ఞానుసారము గనే ఆత్మవస్తువును వివరించితిని. నీవు ఘటపటాది బాహ్య వస్తువులవలె చూప వలసినదని కోరుచున్నావు. నేను ఆత్మను చూపెదనని చెప్పలేదు. ఆత్మ దృశ్యము కాదు. సర్వాన్తరమగుటచే ఎవరును చూపలేరు. ఆ వస్తువు యొక్క స్వభావము తాదృశము. "న దృష్టే ర్ద్రష్టారం పశ్యేః" దృష్టిని ప్రసరింపజేయు ద్రష్టను చూడలేవు.

ఇచట దృష్టి రెండు విధములుగా నున్నది. ఒకటి లౌకికము. మఱియొకటి పారమార్థికము. లౌకికదృష్టి అనగా, కంటితో విషయాకారము ధరించిన అంతః కరణవృత్తి. అది కృతిసాధ్యము గనుక, పుట్టును, నశించును. ఇదిగాక, ఆత్మకు, మఱియొక దృష్టి కలదు. అగ్నికి ఉష్ణప్రకాశముల వలె ద్రష్ట యగు ఆత్మకు అది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వరూపమై యున్నది. ఆ దృష్టి పుట్టదు, నశింపదు. కాన, నిత్యమైనది. అనిత్యమైన అంతఃకరణవృత్తిరూపమైన ఆ లౌకిక దృష్టి, నిత్యమగు ఈ స్వరూప దృష్టికి ఉపాధి యగుటచే కలసిపోయి, ఏకముగా నున్నటుల భాసించును. భాస్యమగు బుద్ధివృత్తికర్తృత్వముచే ఆ నిత్యదృష్టి ద్రష్ట యనియు వ్యవహరింపబడును, ఒకప్పుడు దృష్టియొక్క ద్రష్ట అని దృష్టిద్వయము భేదముతో వ్యవహరింపబడును. అంతఃకరణనివృత్తిరూపమగు చాక్షుషదృష్టి ఆత్మప్రతిబింబమును స్వీకరించి ఆభాసచ్ఛాయతో వ్యాప్తమగుటచే పుట్టుచున్నది, నశించుచున్నది అను వ్యవహారము, ఎప్పుడును చూచుచున్నాడు అను వ్యవహారము, చూచుచున్నను చూడలేదు అను వ్యవహారము అన్నియు ఉపపన్నము లగుచున్నవి. ద్రష్ట యగు ఆత్మయొక్క స్వరూపదృష్టికి మార్పు, నాశము ఎన్నడును లేదు. ఈ విషయము ఆఱవ అధ్యాయము నందు 'ధ్యాయతీవ' 'లేలాయతీవ' (బుద్ధి ధ్యానముచేయుచుండగా, ఆత్మ ధ్యానము చేయుచున్నట్లును, బుద్ధి చలించుచుండగా, ఆత్మ చలించుచున్నట్లును) "నహి ద్రష్టు ర్దృష్టే ర్విపరిలోపో విద్యతే" (ద్రష్టయొక్క స్వరూపదృష్టికి ఎన్నడును లోపము లేదు) అని చెప్పబడెను. ఆ యీ విషయమునే "న దృష్టే ర్ద్రష్టారం పశ్యేః" అను శ్రుతి వచించుచున్నది. లౌకిక దృష్టి ఆత్మదృష్టికి విషయము. (కర్మభూతము) లేక భాస్యము. ద్రష్టయొక్క స్వరూపదృష్టి స్వయంప్రకాశమే గాని, అనిత్యదృష్టికి విషయము కాదు. ఆత్మదృష్టిచే భాస్యమగు ఈ లౌకిక దృష్టి నీల పీతాది రూపము లను ప్రకాశింపజేయునే గాని, తనను వ్యాపించియున్న, తనకు ప్రకాశము నిచ్చిన ఆత్మస్వరూపదృష్టిని ప్రకాశింపజేయజాలదు. అనగా, మనోవృత్తి ద్రష్టయగు ప్రత్యగాత్మను ప్రకాశింపజేయజాలదు అని భావము.

"న శ్రుతేః శ్రోతారం శృణుయాః"-శ్రవణాత్మక మనోవృత్తి శబ్దాదివిషయము లను ప్రకాశింపజేయునే గాని, శ్రోతను ప్రకాశింపజేయజాలదు. "న మతేర్మన్తారం మన్వీథాః"-ఆలోచనారూపమగు మనోవృత్తి ఆలోచింపబడు విషయమును ప్రకాశింప జేయునే గాని, ఆలోచించువానిని ప్రకాశింపజేయజాలదు. ఇటులనే, "న విజ్ఞాతే ర్విజ్ఞాతారం విజానీయాః"-నిశ్చయాత్మకమగు బుద్ధివృత్తి నిశ్చయింపబడిన విషయమును

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రకాశింప జేయునే గాని, నిశ్చయించువానిని ప్రకాశింపచేయజాలదు. ఈ నీ ఆత్మ, ఆ నిత్య దృష్టిస్వరూపుడు, సర్వాంతరుడు. తద్భిన్నమగునది అంతయు, అనగా కార్యము (శరీరము) గాని, ఇంద్రియములుగాని నశ్వరములు. ఈ ఆత్మ యొక్క-టియే అనశ్వరము, కూటస్థము (నిర్వికారము).

ఇచట కొందఱు (భర్తృప్రపంచకారులు) 'న దృష్టే ర్ద్రష్టారం పశ్యేః' మొదలగు వాక్యములకు దృష్టిద్వయము (లౌకిక, పారమార్థిక) ను వివరించి చెప్పక, ఒకే దృష్టిని, స్వీకరించి దృష్టిని చూచువాడిని చూడలేవు, అనగా ద్రష్టను చూడలేవు, శ్రోతను వినలేవు అనురీతిగా వ్యాఖ్యానము చేసియున్నారు. 'న దృష్టే ర్ద్రష్టారం పశ్యేః' అనుచోట 'దృష్టేః' అను షష్ఠ్యంత దృష్టి పదముచేత నొక దృష్టియు, 'ద్రష్టారం' అనుచోట మరల యింకొక దృష్టియు పేర్కొనబడియున్నవి. వారు చెప్పిన అర్థమునే ఆ వాక్యమునకు స్వీకరించుచో, 'న ద్రష్టారం పశ్యేః' అని చెప్పినంత మాత్రము చేతనే ఆ యర్థము లభించును. 'దృష్టేః' అను షష్ఠ్యంతపద ప్రయోగము వ్యర్థము, లేదా పునరుక్తము నగును. అది ప్రమాదపాఠము కూడ కాదు. లోకమున 'గంతారం పశ్యేః' అని ప్రయోగింతురే గాని, 'గతే ర్గంతారం' అని ప్రయోగింపరు. ఇది అర్థవాదము అనుటకు గూడ వీలు లేదు. పూర్వము విధి యున్నప్పుడే అర్థవాదము ప్రవర్తించును. కనుక, వ్యాఖ్యాతల బుద్ధిదౌర్బల్యమే గాని అధ్యేతల ప్రమాదము లేదు. మేము దృష్టిద్వయమును వివరించి, సాక్షిదృష్టి యొకటియు, సాక్ష్యదృష్టి మఱి యొకటియు అని దృష్టిద్వయమునకు సార్థక్యమును వర్ణించినాము. ఇట్లు చేయుటచే సాక్ష్యమగు దృష్టికంటె సాక్షీ యగు ఆత్మయొక్క స్వరూపము వివిక్తముగా నిర్ధారిత మగును. 'నహి ద్రష్టు ర్దృష్టేః విపరిలోపో విద్యతే' అను మఱియొకచోట నున్న వాక్యముతో గూడ ఏకవాక్యత కుదురును. 'చక్షూంషి పశ్యతి' 'శ్రోత్రం శ్రుతం' మొదలగు శ్రుతులతో గూడ ఏకవాక్యత ఘటిల్లును. ఇది న్యాయమయి యున్నది. ఎట్లనగా, ఆత్మకు అనిత్యమగు దృష్టిని (పుట్టుచు, నశించునట్టిదానిని) మాత్రమే, అంగీకరించినచో ఆత్మ వికారము కలిగినవాడగును.

వికారము కల వస్తువు నిత్యమనుట విరుద్ధము. కనుక, ఆత్మ నిత్యత్వమును కోల్పోవలసివచ్చును. 'ధ్యాయతీవ లేలాయతీవ' 'నహి ద్రష్టు ర్దృష్టే ర్విపరిలోపో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విద్యతే' 'ఏష నిత్యో మహిమా బ్రాహ్మణస్య' అను శ్రుత్యక్షరములు సమన్వయింపవు. అయిన నిత్యదృష్టి స్వరూపుడే ఆత్మ యగుచో, 'ద్రష్టా, శ్రోతా, మంతా, విజ్ఞాతా' అను శ్రుతివచనములు ఆత్మకు దర్శన, శ్రవణాది వికారములను బోధించునవి సమన్వయింపవు గదా! అనినచో, ఆ వాక్యములు ఆత్మతత్త్వప్రతిపాదకములు కావు అనియే దానికి సమాధానము. అవి లోకసిద్ధవ్యవహారానువాదకములు. ఇచ్చట 'న దృష్టేర్ద్రష్టారం పశ్యేః' మొదలగు శ్రుతులు ఆత్మతత్త్వనిర్ధారణార్థమై ప్రవృత్తములు గనుక, ప్రబలము లయియున్నవి. అందువలన దృష్టిద్వయవిభాగముతోనే యీ శ్రుతిని సమన్వయము చేయవలెను. ఇతర వ్యాఖ్యానమునందు 'దృష్టేః' 'శ్రుతేః' ఇత్యాది పదములకు ఆనర్థక్యముగాని, పునరుక్తిగాని అంగీకరింపక తప్పదు.

'తతో హ ఉషస్తశ్చాక్రాయణ ఉపరరామ' - యాజ్ఞవల్క్యుడు ఇట్లు ప్రత్యుత్తర మిచ్చిన తరువాత చాక్రాయణుడగు ఉషస్తుడు ఊరకుండెను.

చతుర్థ బ్రాహ్మణము సమాప్తము.

అథ పంచమ బ్రాహ్మణమ్

బ్రా. అథహైనం కహోలః కౌషీతకేయః ప్రపచ్ఛ యాజ్ఞవల్క్యేతిహోవాచ యదేవ సాక్షాదపరోక్షాద్బ్రహ్మ య ఆత్మా సర్వాన్తరస్తం మే వ్యాచక్ష్వేత్యేష త ఆత్మా సర్వాన్తరః, కతమో యాజ్ఞవల్క్య సర్వాన్తరో యోఽశనాయాపిపాసే శోకం మోహం జరాం మృత్యుమత్యేతి. ఏతం వై తమాత్మానం విదిత్వా బ్రాహ్మణాః పుత్రైషణాయాశ్చ విత్తైషణాయాశ్చ లోకైషణాయాశ్చ వ్యుత్థాయ అథ భిక్షాచర్యం చరన్తి యా హ్యేవ పుత్రైషణా సా విత్తైషణా యా విత్తైషణా సా లోకైషణోభే హ్యేతే ఏషణే ఏవ భవతః, తస్మాద్బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్య బాల్యే న తిష్ఠాసేత్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాల్యం చ పాణ్డిత్యం చ నిర్విద్యాథ మునిరమౌనం చ మౌనం చ నిర్విద్యాథ బ్రాహ్మణః స బ్రాహ్మణః కేన స్యాద్యేన స్యాత్తేనేదృశ ఏవాతోఽన్యదార్తం తతో హ కహోలః కౌషీతకేయ ఉపరరామ. ౧

ఇతి పంచమం బ్రాహ్మణమ్.

శం. భా. బన్ధనం సప్రయోజక ముక్తమ్. యస్య బన్ధః-తస్యాప్యస్తిత్వ మధిగతం వ్యతిరిక్తత్వం చ. తస్యేదానీం బన్ధమోక్షసాధనం ససంన్యాస మాత్మజ్ఞానం వక్తవ్యమితి కహోలప్రశ్న ఆరభ్యతే-

అథ హ ఏనం కహోలః - నామతః. కుషీతకస్యాపత్యం - కౌషీతకేయః పప్రచ్ఛ. యాజ్ఞవల్క్యేతిహోవాచేతి పూర్వవత్. యదేవ సాక్షాదపరోక్షాద్బ్రహ్మ, య ఆత్మా సర్వాన్తరః, తం మే వ్యాచక్ష్వేతి-యం విదిత్వా బన్ధనాత్ప్రముచ్యతే. యాజ్ఞవల్క్య ఆహ-ఏష తే-తవాత్మా.

కిముషస్త కహోలాభ్యాం ఏక ఆత్మా పృష్టః-కింవా భిన్నావాత్మానౌ తుల్య లక్షణావితి. భిన్నావితి యుక్తం-ప్రశ్నయో రపునరుక్తత్వోపపత్తేః. యదిహ్యేక ఆత్మా ఉషస్త కహోల ప్రశ్నయో ర్వివక్షితః-తత్రైకేనైవ ప్రశ్నేనాధిగతత్వాత్తద్విషయో ద్వితీయః ప్రశ్నోఽనర్థక స్స్యాత్. నచార్థవాదరూపత్వం వాక్యస్య. తస్మాద్భిన్నా వేతావాత్మానౌ క్షేత్రజ్ఞ పరమాత్మాఖ్యావితి కేచిద్వ్యాచక్షతే.

తన్న-త ఇతి ప్రతిజ్ఞానాత్. ఏష త ఆత్మేతి హి ప్రతివచనే ప్రతిజ్ఞాతమ్. నచైకస్య కార్యకరణసఙ్ఘాతస్య ద్వావాత్మానా వుపపద్యేతే-ఏకో హి కార్యకరణసఙ్ఘాత ఏకేనాత్మనా ఆత్మవాన్. నచోషస్తస్యాన్యః-కహోలస్యాన్యో జాతితో భిన్న ఆత్మా భవతి-ద్వయో రగౌణత్వాత్మత్వ సర్వాన్తరత్వానుపపత్తేః. యద్యేక మగౌణం బ్రహ్మ ద్వయోః-ఇతరేణావశ్యం గౌణేన భవితవ్యమ్, తథాఽఽత్మత్వం సర్వాంతరత్వం చ-విరుద్ధత్వా త్పదార్థానామ్. యద్యేకం సర్వాంతరం బ్రహ్మ ఆత్మా ముఖ్యః-ఇతరేణాసర్వాంతరేణ అనాత్మనాఽముఖ్యేనావశ్యం భవితవ్యమ్. తస్మాదేకస్యైవ ద్విశ్శ్రవణం విశేషవివక్షయామ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యత్తు పూర్వోక్తేన సమానం ద్వితీయే ప్రశ్నాంతరే ఉక్తం - తావన్మాత్రం పూర్వస్యైవానువాదః-తస్యైవానుక్తః కశ్చిద్విశేషో వక్తవ్య ఇతి. కః పున రసౌ విశేష ఇతి. ఉచ్యతే-పూర్వస్మిన్ ప్రశ్నే అస్తి వ్యతిరిక్త ఆత్మా - యస్యాయం సప్రయోజకో బన్ధ ఉక్త ఇతి-ద్వితీయేతు తస్యైవాత్మనోఽశనాయాది సంసారధర్మాతీతత్వం విశేష ఉచ్యతే-యద్విశేషపరిజ్ఞానా త్సంన్యాస సహితా త్పూర్వోక్తా ద్బంధనా ద్విముచ్యతే. తస్మా త్ప్రశ్నప్రతివచనయో రేష త ఆత్మేత్యేవమంతయో స్తుల్యార్థతైవ.

నను కథ మేకస్యైవ ఆత్మనోఽశనాయాద్యతీతత్వం బద్ధత్వం చేతి విరుద్ధ ధర్మసమవాయిత్వమితి. న-పరిహృతత్వాత్. నామరూపవికార కార్యకరణలక్షణ సంఘాతోపాధిభేద సంపర్కజనిత భ్రాంతిమాత్రం హి సంసారిత్వ మిత్యసకృ దవోచామ, విరుద్ధశ్రుతివ్యాఖ్యానప్రసంగేన చ. యథా రజ్జుశుక్తికా గగనాదయః సర్ప రజత మలినా భవన్తి పరాధ్యారోపితధర్మవిశిష్టాః-స్వతశ్చ కేవలా ఏవ రజ్జుశుక్తికా గగనాదయః-నచైవం విరుద్ధ ధర్మసమవాయిత్వే పదార్థానాం కశ్చన విరోధః.

నామరూపోపాధ్యస్తిత్వే 'ఏక మేవాద్వితీయం' 'నేహ నానాఽస్తి కించనేతి' శ్రుతయో విరుధ్యేరన్నితి చేన్న-సలిల ఫేన దృష్టాంతేన పరిహృతత్వా న్మృదాది దృష్టాంతైశ్చ. యదా తు పరమార్థదృష్ట్యా పరమాత్మతత్త్వాత్ శ్రుత్యనుసారిభి రన్యత్వేన నిరూప్యమాణే నామరూపే మృదాది వికారవద్వస్త్వన్తరే తత్త్వతో న స్తః-సలిల ఫేన ఘటాది వికారవదేవ-తదా తదపేక్ష్య 'ఏకమేవాద్వితీయం' 'నేహ నానాఽస్తికించనే'త్యాది పరమార్థగోచరత్వం ప్రతిపద్యతే.

యదా తు స్వాభావిక్యాఽవిద్యయా బ్రహ్మస్వరూపం రజ్జు శుక్తికా గగన స్వరూపవదేవ స్వేన రూపేణ వర్తమానం కేనచి దస్పృష్టస్వభావమపి సన్నామ రూపకృత కార్యకరణోపాధిభ్యో వివేకేన నావధార్యతే, నామరూపోపాధిదృష్టిరేవచ భవతి స్వాభావికీ, - తదా సర్వోఽయం వస్త్వంతరాస్తిత్వవ్యవహారః. అస్తిచాయం భేదకృతో మిథ్యావ్యవహారః-యేషాం బ్రహ్మతత్త్వాదన్యత్వేన వస్తు విద్యతే, యేషాం చ నాస్తి. పరమార్థవాదిభిస్తు శ్రుత్యనుసారేణ నిరూప్యమాణే వస్తుని కిం తత్త్వ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తోఽస్తి వస్తు-కింవా నాస్తీతి-బ్రహ్మైకమేవాద్వితీయం సర్వసంవ్యవహారశూన్య మితి నిర్ధార్యతే. తేన న కశ్చిద్విరోధః. నహి పరమార్థావధారణనిష్ఠాయాం వస్త్వంతరాస్తిత్వం ప్రతిపద్యామహే-'ఏకమేవాద్వితీయం' 'అనంతరం మబాహ్య' మితి శ్రుతేః. నచ నామరూప వ్యవహారకాలే త్వవివేకినాం క్రియాకారక ఫలాదిసంవ్యవహారో నాస్తీతి ప్రతిషిధ్యతే. తస్మాత్ జ్ఞానాజ్ఞానే అపేక్ష్య సర్వ స్సంవ్యవహారః శాస్త్రీయో లౌకికశ్చ-అతో న కాచన విరోధశఙ్కా. సర్వవాదినా మప్యపరిహార్యః పరమార్థ సంవ్యవహారకృతో వ్యవహారః.

తత్ర పరమార్థాత్మస్వరూప మపేక్ష్య ప్రశ్నః పునః-కతమో యాజ్ఞవల్క్య సర్వాంతర ఇతి. ప్రత్యాహేతరః యోఽశనాయాపిపాసే. అశితుమిచ్ఛా అశనాయా. పాతుమిచ్ఛా పిపాసా. తే అశనాయాపిపాసే యోఽత్యేతీతి వక్ష్యమాణేన సమ్బన్ధః. అవివేకిభి స్తలమలవదివ గగనం గమ్యమానమేవ తలమలే అత్యేతి - పరమార్థత స్తాభ్యా మసంసృష్టస్వభావత్వాత్. తథా మూఢై రశనాయాపిపాసాదిమద్బ్రహ్మ గమ్యమానమపి క్షుధితోఽహం పిపాసితోఽహమితి-తే అత్యేత్యేవ-పరమార్థత స్తాభ్యామసంసృష్టస్వభావత్వాత్. 'న లిప్యతే లోకదుఃఖేన' ఇతి శ్రుతేః. అవిద్వల్లోకాధ్యారోపిత దుఃఖేనేత్యర్థః. ప్రాణైకధర్మత్వా త్సమాసకరణ మశనాయాపిపాసయోః.

శోకం మోహం శోక ఇతి-కామః. ఇష్టం వస్తూద్దిశ్య చింతయతో యదరమణం-త త్తృష్ణాభిభూతస్య కామబీజమ్. తేన హి కామో దీప్యతే. మోహ స్తు విపరీత ప్రత్యయప్రభవోఽవివేకో భ్రమః-సచావిద్యా సర్వస్యానర్థస్య ప్రసవబీజమ్. భిన్నకార్యత్వా త్తయోః శోకమోహయో రసమాసకరణమ్. తౌ మనోఽధికరణౌ. తథా శరీరాధికరణౌ జరాం మృత్యుం చాత్యేతి. జరేతి-కార్యకరణసంఘాతవిపరిణామో వలీపలితాదిలింగః. మృత్యు రితి. తద్విచ్ఛేదో విపరిణామావసానః. తౌ జరామృత్యూ శరీరాదికరణావత్యేతి.

యే తేఽశనాయాదయః ప్రాణ మనశ్శరీరాధికరణాః ప్రాణిష్వనవరతం వర్తమానా అహోరాత్రాదివ త్సముద్రోర్మివచ్చ ప్రాణిషు సంసార ఇత్యుచ్యతే. యోఽసౌ దృష్టేర్ద్రష్టేత్యాదిలక్షణః సాక్షాత్-అవ్యవహితోఽపరోక్షాత్-అగౌణః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సర్వాంతరః-ఆత్మా బ్రహ్మాదిసమ్బపర్యన్తానాం భూతానాం-అశనాయాపిపాసాదిభిః-సంసారధర్మైః సదా న స్పృశ్యత ఆకాశ ఇవ ఘనాదిమలైః. తమేతం వై-ఆత్మానం స్వం తత్త్వం విదిత్వా-జ్ఞాత్వా అయ మహమస్మి పరం బ్రహ్మ సదా సర్వసంసార వినిర్ముక్తం నిత్యతృప్త మితి. బ్రాహ్మణాః-బ్రాహ్మణానా మేవాధికారో వ్యుత్థానే-అతో బ్రాహ్మణగ్రహణమ్. వ్యుత్థాయ-వైపరీత్యేనోత్థానం కృత్వా కుత ఇతి. ఆహ-పుత్రైషణాయాః-పుత్రార్థా ఏషణా పుత్రైషణా. పుత్రేణేమం లోకం జయేయ మితి లోకజయసాధనం పుత్రం ప్రతీచ్ఛా-ఏషణా-దారసంగ్రహః. దారసంగ్రహ మకృత్వే త్యర్థః. విత్తైషణాయాశ్చ-కర్మసాధనస్య గవాదే రుపాదానం - అనేన కర్మ కృత్వా పితృలోకం జేష్యామీతి-విద్యాసంయుక్తేన వా దేవలోకం-కేవలయా వా హిరణ్య గర్భవిద్యయా దైవేన విత్తేన దేవలోకమ్.

దైవాద్విత్తాత్ వ్యుత్థానమేవ నాస్తీతి కేచిత్-యస్మా త్తద్బలేన హి కిల వ్యుత్థాన మితి. తదసత్. 'ఏతావాన్వై కామ' ఇతి పఠితత్వాత్ ఏషణామధ్యే దైవస్య విత్తస్య హిరణ్యగర్భాది దేవతావిషయమైవ విద్యా విత్తమిత్యుచ్యతే-దేవలోకహేతుత్వాత్. నహి నిరుపాధిక ప్రజ్ఞానఘనవిషయా బ్రహ్మవిద్యా దేవలోకప్రాప్తిహేతుః. 'తస్మా త్తత్సర్వ మభవత్' 'ఆత్మాహ్యేషాం స భవతీ' తి శ్రుతేః. తద్బలేన హి వ్యుత్థానం-ఏతం వై తమాత్మానం విదిత్వేతి విశేషవచనాత్. తస్మా త్త్రిభ్యోఽప్యేతేభ్యోఽనాత్మ లోకప్రాప్తిసాధనేభ్య ఏషణావిషయేభ్యో వ్యుత్థాయ. ఏషణా-కామః. 'ఏతావాన్వై కామ' ఇతి శ్రుతే. ఏతస్మిం త్రివిధేఽనాత్మలోకప్రాప్తిసాధనే తృష్ణా మకృత్వేత్యర్థః.

సర్వా హి సాధనేచ్ఛా ఫలేచ్ఛైవ. అతో వ్యాచష్టే.శ్రుతి ర్యేహ్యైవైషణేతి. కథం, యా హ్యేవ పుత్రైషణా-సా విత్తైషణా-అదృష్టఫలసాధనత్వతుల్యత్వాత్. యా విత్తైషణా కర్మభూతా-సా లోకైషణా - ఫలార్థైవ సా. సర్వః ఫలార్థప్రయుక్త ఏవ హి సర్వం సాధన ముపాదత్తే. అత ఏకైవైషణా. లోకైషణా యా, సా సాధనమంతరేణ సంపాదయితుం న శక్యత ఇతి. సాధ్యసాధనోభే హి-యస్మాదేతే ఏషణే ఏవ భవతః-తస్మాద్బ్రహ్మవిదో నాస్తి కర్మ, కర్మసాధనం వా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అతో యేఽతిక్రాంతా బ్రాహ్మణాః-సర్వం కర్మ, కర్మసాధనం చ సర్వం దేవపితృ మానుషనిమిత్తం యజ్ఞోపవీతాది తేన హి దైవం పిత్ర్యం మానుషం చ కర్మ క్రియతే - 'నివీతం మనుష్యాణా' మిత్యాది శ్రుతేః. తస్మాత్పూర్వే బ్రాహ్మణా బ్రహ్మవిదో వ్యుత్థాయ కర్మభ్యః కర్మసాధనేభ్యశ్చ యజ్ఞోపవీతాదిభ్యః పరమహంస పారివ్రాజ్యం ప్రతిపద్య భిక్షాచర్యం చరంతి. భిక్షార్థం చరణం - భిక్షాచర్యం చరంతి త్యక్త్వా స్మార్తం లింగం కేవల మాశ్రమమాత్రశరణానాం జీవనసాధనం పారివ్రాజ్య వ్యంజకమ్. విద్వాన్ లింగవర్జితః. 'తస్మాదలింగో ధర్మజ్ఞోఽవ్యక్తలింగోఽవ్యక్తా చార' ఇతి స్మృతిభ్యః, 'అథ పరివ్రాడ్వివర్ణవాసా ముండోఽపరిగ్రహ' ఇత్యాది శ్రుతేః, సశిఖాన్కేశాన్నికృత్య విసృజ్య యజ్ఞోపవీతమితి చ.

నను వ్యుత్థాయ భిక్షాచర్యం చరంతీతి వర్తమానాపదేశా దర్థవాదోఽయం-న విధాయకః ప్రత్యయః కశ్చిచ్ఛ్రూయతే లిఙ్ లోట్ తవ్యానా మన్యతమోఽపి. తస్మా దర్థవాదమాత్రేణ శ్రుతిస్మృతివిహితానాం యజ్ఞోపవీతాదీనాం సాధనానాం న శక్యతే పరిత్యాగః కారయితుమ్. 'యజ్ఞోపవీత్యేవాధీయీత యాజయే ద్యజేతవా'. పారివ్రాజ్యే తావ దధ్యయనం విహితమ్. 'వేదసంన్యసనా చ్ఛూద్ర స్తస్మాద్వేదం న సంన్యసే' దితి. 'స్వాధ్యాయ ఏవోత్సృజ్యమానో వాచ' మితి చాపస్తమ్బః. 'బ్రహ్మోజ్ఝం వేదనిందా చ కౌటసాక్ష్యం సుహృద్వధః, గర్హితాన్నాద్యయో ర్జగ్ధిః సురాపానసమాని షడితి వేదపరిత్యాగే దోషశ్రవణాత్. 'ఉపాసనే గురూణాం వృద్ధానా మతిథీనాం హోమే జప్యకర్మణి భోజనే ఆచమనే స్వాధ్యాయే చ యజ్ఞోపవీతీ స్యా' దితి పరివ్రాజకధర్మేషు చ గురూపాసన స్వాధ్యాయ భోజనాచమనాదీనాం కర్మణాం శ్రుతి స్మృతిషు కర్తవ్యతయా చోదితత్వాత్ గుర్వాద్యుపాసనాంగత్వేన యజ్ఞోపవీతస్య విహితత్వా త్తత్పరిత్యాగో నైవావగన్తుం శక్యతే. యద్యప్యేషణాభ్యో వ్యుత్థానం విధీయత ఏవ-తథాఽపి పుత్రాద్యేషణాభ్య స్త్రిసృభ్య ఏవ వ్యుత్థానం-నతు సర్వస్మా త్కర్మణః కర్మసాధనాచ్చ వ్యుత్థానమ్. సర్వపరిత్యాగే చాశ్రుతం కృతం స్యా చ్ఛ్రుతం చ యజ్ఞోపవీతాది హాపితం స్యాత్, - తథాచ మహా నపరాధో విహితాకరణ ప్రతిషిద్ధాచరణనిమిత్తః కృతః స్యాత్. తస్మాద్యజ్ఞోపవీతాది లింగపరిత్యాగోఽ న్యపరమ్పరైవ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న-'యజ్ఞోపవీతం వేదాంశ్చ సర్వం తద్వర్జయే ద్యతి' రితి శ్రుతేః. అపిచ - ఆత్మజ్ఞానపరత్వా త్సర్వస్యా ఉపనిషదః. ఆత్మా ద్రష్టవ్యః శ్రోతవ్యో మంతవ్య ఇతి హి ప్రస్తుతమ్. సచాత్మైవ సాక్షాదపరోక్షా త్సర్వాన్తరో౽శనాయాది సంసార ధర్మవర్జిత ఇత్యేవం విజ్ఞేయ ఇతి తావత్ప్రసిద్ధమ్. సర్వాహీయ ముపనిషదేవంపరేతి విధ్యంతరశేషత్వం తావన్నాస్తి-అతో నార్థవాదః. ఆత్మజ్ఞానస్య కర్తవ్యత్వాత్. ఆత్మాశనాయాది ధర్మవా న్న భవతీతి సాధనఫలవిలక్షణో జ్ఞాతవ్యః. అతో వ్యతిరేకేణాత్మనో జ్ఞాన మవిద్యా-'అన్యో౽సా వన్యో హ మస్మీ'తి 'న స వేద' 'మృత్యోః స మృత్యుమాప్నోతి' 'య ఇహ నానేవ పశ్యతి' 'ఏకధైవానుద్రష్టవ్యమ్' 'ఏకమేవాద్వితీయం' 'త త్త్వమసీ' త్యాదిశ్రుతిభ్యః. క్రియాఫలం సాధనం చాశనాయాది సంసారధర్మాతీతా దాత్మనో౽న్యదవిద్యావిషయమ్. 'యత్రహి ద్వైతమివ భవతి' 'అన్యో౽సావన్యో౽హమస్మి న స వేద' 'అథ యే౽న్యథా౽తో విదు'రిత్యాది వాక్యశతేభ్యః.

న చ విద్యావిద్యే ఏకస్య పురుషస్య సహ భవతః-విరోధాత్-తమః ప్రకాశా విప, తస్మా దాత్మవిదో౽విద్యావిషయో౽ధికారో న ద్రష్టవ్యః క్రియాకారక ఫల భేదరూపః-'మృత్యో స్స మృత్యు మాప్నో' తీత్యాది నిన్దితత్వాత్, సర్వక్రియాసాధన ఫలానాం చావిద్యావిషయాణాం తద్విపరీతాత్మవిద్యయా హాతవ్యత్వేనేష్టత్వాత్. యజ్ఞోపవీతాది సాధనానాంచ తద్విషయత్వాత్, తస్మా దసాధనఫలస్వభావా దాత్మనో౽ న్యవిషయా విలక్షణా ఏషణా ఉభేహ్యేతే సాధనఫలే ఏషణే ఏవ భవతః. యజ్ఞోప వీతాదే స్తత్సాధ్యకర్మణాం చ సాధనత్వాత్, 'ఉభేహ్యేతే ఏషణే ఏవే'తి' హేతు వచనేనావధారణాత్, యజ్ఞోపవీతాదిసాధనాత్ తత్సాధ్యేభ్యశ్చ కర్మభ్యో అవిద్యా విషయత్వాత్ ఏషణారూపత్వాచ్చ జిహాసితవ్యరూపత్వాచ్చ వ్యుత్థానం విధిత్సితమేవ.

నను-ఉపనిషదః ఆత్మజ్ఞానపరత్వాత్ వ్యుత్థానశ్రుతి స్తస్తుత్యర్థా-న విధిః. న. విధిత్సిత విజ్ఞానేన సమానక ర్తృకత్వశ్రవణాత్. నహ్యకర్తవ్యేనకర్తవ్యస్య సమాన కర్తృకత్వేన వేదే కదాచిదపి శ్రవణం సమ్భవతి. కర్తవ్యానామేవ హ్యభిషవ హోమ భక్షణానాం యథాశ్రవణ మభిషుత్య హుత్వా భక్షయంతీతి - తద్వదాత్మజ్ఞానైషణా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యుత్థాన భిక్షాచర్యాణాం కర్తవ్యానా మేవ సమానకర్తృత్వ శ్రవణం భవేత్. అవిద్యావిషయత్వా దేషణాత్వాచ్చార్థప్రాప్త ఏవాత్మజ్ఞానవిధే రేవ యజ్ఞోపవీతాది పరిత్యాగః-నతు విధాతవ్య ఇతి చే న్న-సుతరా మాత్మజ్ఞానవిధినైవ విహితస్య సమానకర్తృత్వశ్రవణేన దార్ఢ్యోత్పత్తిః తథా భిక్షాచర్యస్య. యత్పునరుక్తం వర్తమానాపదేశా దర్థవాదమాత్రమితి-ఔదుమ్బర యూపాదివిధిసమానత్వా దదోషః.

వ్యుత్థాయ భిక్షాచర్యం చరంతీత్యనేన పారివ్రాజ్యం విధీయతే-పారివ్రాజ్యాశ్రమే చ యజ్ఞోపవీతాది సాధనాని విహితాని లింగం చ శ్రుతిభిః స్మృతిభిశ్చ-అత స్తద్వర్జయిత్వా అన్యస్మా ద్వ్యుత్థాన మేషణాత్వేఽపీతి చే న్న-విజ్ఞానసమానకర్తృకా త్పారివ్రాజ్యా దేషణావ్యుత్థానలక్షణా త్పారివ్రాజ్యాంతరోపపత్తేః. యద్ధి తదేషణాభ్యో వ్యుత్థానలక్షణం పారివ్రాజ్యం - తదాత్మజ్ఞానాంగం - ఆత్మజ్ఞానవిరోధ్యేషణాపరిత్యాగ రూపత్వా దవిద్యావిషయత్వాచ్చైషణాయాః. తద్వ్యతిరేకేణ చాస్త్యాశ్రమరూపం పారివ్రాజ్యం బ్రహ్మలోకాది ఫలప్రాప్తిసాధనం-యద్విషయం యజ్ఞోపవీతాది సాధన విధానం లింగవిధానం చ.

నచైషణారూప సాధనోపాదానస్యాశ్రమధర్మమాత్రే పారివ్రాజ్యాంతరవిషయే సమ్భవతి సతి సర్వోపషద్విహితస్యాత్మజ్ఞానస్య బాధనం యుక్తమ్. యజ్ఞోపవీతాద్యవిద్యావిషయైషణారూప సాధనోపాదిత్సాయాం చావశ్య మసాధనఫలరూపస్యాశనాయాది సంసారధర్మవర్జితస్యాహం బ్రహ్మాస్మీతి విజ్ఞానం బాధ్యతే. న చ తద్బాధనం యుక్తమ్. సర్వోపనిషదాం తదర్థపరత్వాత్.

భిక్షాచర్యం చరంతీ త్యేషణాం గ్రాహయంతీ శ్రుతిః స్వయమేవ బాధత ఇతి చేత్. అథాపి స్యాత్-ఏషణాభ్యో వ్యుత్థానం విధాయ పునరేషణైకదేశం భిక్షాచర్యం గ్రాహయంతీ తత్సమ్బద్ధ మన్యదపి గ్రాహయతీతి చేన్న. భిక్షాచర్యస్యాప్రయోజకత్వాత్. హుత్వోత్తరకాలభక్షణవత్. శేషప్రతిపత్తికర్మత్వా దప్రయోజకం హి తత్. అసంస్కారకత్వాచ్చ. భక్షణం పురుషసంస్కారకమపి స్యాత్-నతు భిక్షాచర్యం. నియమాదృష్టస్యాపి బ్రహ్మవిదోఽనిష్టత్వాత్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నియమాదృష్టస్యానిష్టత్వే కిం భిక్షాచర్యేణేతి చే న్న - అన్యసాధనా ద్వ్యుత్థానస్య విహితత్వాత్. తథాఽపి కిం తేనేతి చేత్-యది స్యా ద్బాఢమ్. అభ్యుపగమ్యతే హి తత్. యాని పారివ్రాజ్యేఽభిహితాని వచనాని 'యజ్ఞోపవీత్యే వాధీయీ'తేత్యాదీని-తాన్యవిద్వత్పారివ్రాజ్యమాత్రవిషయాణీతి పరిహృతాని - ఇతర థాఽఽత్మజ్ఞానబాధః స్యాదితి హ్యుక్తమ్.

"నిరాశిష మనారంభం నిర్నమస్కార మస్తుతిమ్ ।
అక్షీణం క్షీణకర్మాణం తం దేవా బ్రాహ్మణం విదుః॥"

ఇతి సర్వకర్మాభావం దర్శయతి స్మృతిర్విదుషః. విద్వాన్ లింగవివర్జిత స్తస్మా దలింగో ధర్మజ్ఞ ఇతి చ. తస్మా త్పరమహంస పారివ్రాజ్యమేవ వ్యుత్థానలక్షణం ప్రతిపద్యేతాత్మవిత్సర్వకర్మసాధన పరిత్యాగరూపమితి.

యస్మాత్పూర్వే బ్రాహ్మణా ఏతమాత్మాన మసాధనఫలస్వభావం విదిత్వా సర్వస్మా త్సాధనస్వరూపా దేషణాలక్షణాత్ వ్యుత్థాయ భిక్షాచర్యం చరంతి స్మ-దృష్టా దృష్టార్థం కర్మ తత్సాధనం చ హిత్వా-తస్మాదద్యత్వేఽపి బ్రాహ్మణః - బ్రహ్మ విత్పాణ్డిత్యం-పండితభావమ్. ఏతదాత్మవిజ్ఞానం-పాణ్డిత్యమ్. తన్నిర్విద్య - నిశ్శేషం విదిత్వా. ఆత్మవిజ్ఞానం నిరవశేషం కృత్వేత్యర్థః. ఆచార్యత ఆగమతశ్చ ఏషణాభ్యో వ్యుత్థాయ. ఏషణావ్యుత్థానావసానమేవ హి తత్పాండిత్యం-ఏషణాతిరస్కారో ద్భవత్వా దేషణావిరుద్ధత్వాత్. ఏషణా మతిరస్కృత్య నహ్యాత్మవిషయస్య పాండిత్యస్యోద్భవ ఇత్యాత్మజ్ఞానేనైవ విహిత మేషణావ్యుత్థానమ్. ఆత్మజ్ఞానసమాన కర్తృక క్త్వాప్రత్యయోపాదానలింగగ్రహత్యా దృఢీకృతమ్.

తస్మాదేషణాభ్యో వ్యుత్థాయ జ్ఞానబలభావేన-బాల్యేన తిష్ఠాసేత్ - స్థాతు మిచ్ఛేత్. సాధనఫలాశ్రయణం హి బల మితరేషా మనాత్మవిదామ్. తద్బలం హిత్వా విద్వా నసాధనఫలస్వరూపాత్మవిజ్ఞానమేవ బలం తద్భావమేవ కేవల మాశ్రయేత్, తదాశ్రయణే హి కరణాన్వేషణావిషయే ఏనం హృత్వా స్థాపయితుం నోత్సహంతే. జ్ఞానబలహీనం హి మూఢం దృష్టాదృష్ట విషయాయా మేషణాయా మేవైనం కరణాని నియోజయంతి. బలం నామాత్మవిద్యయా అశేషవిషయదృష్టితిరస్కరణమ్. అత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్తద్భావేన బాల్యేన తిష్ఠాసేత్. తథా 'ఆత్మనా విందతే వీర్య'మితి శ్రుత్యంతరాత్. 'నాయమాత్మా బలహీనేన లభ్య' ఇతి చ.

బాల్యంచ పాండిత్యంచ నిర్విద్య-నిశ్శేషం కృత్వా అథ మననా న్మునిః - యోగీ భవతి. ఏతావద్ధి బ్రాహ్మణేన కర్తవ్యం-యదుత సర్వానాత్మప్రత్యయ తిరస్కారః. ఏతత్కృత్వా కృతకృత్యో యోగీ భవతి. అమౌనంచ-ఆత్మజ్ఞానానాత్మ ప్రత్యయ తిరస్కారౌ పాండిత్యబాల సంజ్ఞకౌ నిశ్శేషం కృత్వా మౌనం నామ - అనాత్మప్రత్యయ తిరస్కరణస్య ఫలమ్. తచ్చ నిర్విద్యాథ బ్రాహ్మణః-కృతకృత్యో భవతి. బ్రహ్మైవ సర్వమితి ప్రత్యయ ఉపజాయతే. స బ్రాహ్మణః కృతకృత్యః- అతో బ్రాహ్మణః.

నిరుపచరితం హి తదా తస్యబ్రాహ్మణ్యం ప్రాప్తమ్. అత ఆహ-స బ్రాహ్మణః కేన స్యాత్-కేన చరణేన భవేత్. యేన స్యాత్-యేన చరణేన భవేత్ - తేనేదృశ ఏవాయమ్. యేనకేనచిచ్చరణేన స్యాత్-తేనేదృశ ఏవ-ఉక్తలక్షణ ఏవ బ్రాహ్మణో భవతి. యేనకేనచిచ్చరణేనేతి స్తుత్యర్థమ్. యేయం బ్రాహ్మణ్యావస్థా సేయం స్తూయతే-నతు చరణేఽనాదరః. అతః-ఏతస్మాద్బ్రాహ్మణ్యావస్థానా దశనాయా ద్యతీతాత్మస్వరూపా న్నిత్యతృప్తా దన్యత్-అవిద్యావిషయ మేషణాలక్షణం వస్త్వంతర మార్తం-వినాశ్యార్తిపరిగృహీతం స్వప్నమాయామరీచ్యుదకసమ మసారం ఆత్మై వైకః కేవలో నిత్యముక్త ఇతి. తతో హ కహోలః కౌషీతకేయ ఉపరరామ. ౧

ఇతి పంచమ బ్రాహ్మణ భాష్యమ్

యాజ్ఞవల్క్య కహోల సంవాదము :

'అథ హైనం కహోలః కౌషీతకేయః పప్రచ్ఛ ....
తతోహ కహోలః కౌషీతకేయ ఉపరరామ'

భా. ప్ర. బంధము, తత్కారణము పూర్వము వివరింపబడినది. ఎవనికి ఈ బంధము కలుగునో, అతడు ఉన్నాడనియు, గ్రహాతిగ్రహ (విషయేంద్రియ)లక్షణమగు బంధముకంటె అతడు భిన్నమైనవాడనియు తెలుపబడినది. అనగా దేహేంద్రియ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంఘాతమే బంధమనియు ఆ బంధము గల ఆత్మ ఒకడు గలడనియు, ఆ ఆత్మ యీ దేహేంద్రియ సంఘాతము కంటె వ్యతిరిక్తుడు, అనగా భిన్నుడు అనియు తెలిసినది.

ఇపుడు ఆ ఆత్మబంధవిముక్తుడగుటకు సాధనమయి సంన్యాసపూర్వక ఆత్మ జ్ఞానము చెప్పవలసియున్నది. అందుకై యీ కహోలప్రశ్న ఆరంభింపబడుచున్నది.

ఉషస్తప్రశ్నానంతరము, కుషీతకుని పుత్రుడగు కహోలుడు ఇట్లుప్రశ్నించెను. ఓ యాజ్ఞవల్క్య! ఏది సాక్షాదపరోక్షబ్రహ్మ అయి యున్నదో, ఏది సర్వాన్తరమగు ఆత్మ అయి యున్నదో, దానిని గుఱించి నాకు వివరింపుడు. కహోలుడు ఈరీతిగా ప్రశ్నింపగా, యాజ్ఞవల్క్యుడు సర్వాన్తరుడగు ఆ ఆత్మ నీ ఆత్మయే యని సమాధానము చెప్పెను.

ఇచ్చట ఉషస్తుడు అడిగిన ప్రశ్నయే, కహోలుడు అడిగినట్లు ప్రశ్నస్వరూపము వలన తెలియుచున్నది. కనుక ఒకే ఆత్మను గుఱించి రెండు ప్రశ్నలు వేయబడినవి అని అంగీకరించినచో పునరుక్తిదోషము వచ్చును. కనుక ఈయిరువురు వేఱు వేఱు ఆత్మలనే ప్రశ్నించిరి. ఉషస్తుడు క్షేత్రజ్ఞుని (జీవాత్మను) గుఱించి ప్రశ్నింపగా కహోలుడు పరమాత్మను గుఱించి ప్రశ్నించెను అని కొందఱు వ్యాఖ్యానించిరి. అది యుక్తము కాదు. యాజ్ఞవల్క్యుడు సమాధానముచెప్పునపుడు 'ఏష తే (తవ) ఆత్మా' అని రెండు ప్రశ్నలకు సముచ్చితముగా సమాధానము చెప్పెను. ఇద్దరు ఆత్మలు అని గ్రహించినచో, ఒక దేహేంద్రియసంఘాతమునకు ఇద్దరు ఆత్మలు ఉండరుగదా! ఉషస్తుని ఆత్మ జీవాత్మగాను, కహోలుని ఆత్మ పరమాత్మగాను చెప్పుట అసంగతము. ఉషస్త, కహోలు లిరువురికి 'అహం' (నేను) అని ఆత్మప్రత్యయము ఒకేవిధముగ నున్నది. ఒక దేహమున ఇరువురు ఆత్మలు వ్యవహరించుట పొసగదు. అందులో నొకరు ముఖ్యాత్మ, మఱియొకరు గౌణాత్మ అని అంగీకరించినచో, గౌణాత్మ అనాత్మయే అగును. అట్లే, ఒక ఆత్మ సర్వాంతరమైనచో. గౌణాత్మ అసర్వాన్తరము, అముఖ్యము అయి తీరవలెను. కనుక ఒకే ఆత్మను గుఱించి యీ యిరువురు ప్రశ్నించిరనియే అంగీకరింపవలయును. పునరుక్తిదోషము రాదా? అనిన, రెండవ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మారు విశేషాంశమును చేర్చి చెప్పినందున, పునరుక్తిదోషము లేదు. ఉషస్తప్రశ్నకు దేహవ్యతిరిక్తమగు ఆత్మ కలదు అని, చెప్పుటతో అతడు ఊరకుండెను. కహోలుడు విశేష జిజ్ఞాసతో మరల ఆ ప్రశ్ననే వేసెను. ఓ యాజ్ఞవల్క్య! ఆ సర్వాంతరుడగు ఆత్మ కార్యకరణసంఘాతముకంటె వేరైనవాడైనను, ఎట్టి స్వరూపధర్మము కలవాడు? అని ప్రశ్నింపగా, "యః అశనాయాపిపాసే, శోకం మోహం జరాం మృత్యు మత్యేతి" – ఆ ఆత్మ క్షుత్పిపాస శోక మోహ జరా మరణములు లేనివాడు అని విశేషాంశమును వాక్రుచ్చెను. ఈ విశేష పరిజ్ఞానము చేతనే బంధవిముక్తి కలుగును. కనుక కహోలప్రశ్న సఫలమైనది, సార్థకమైనది. దేహవ్యతిరిక్తమైన ఆత్మజ్ఞానము ఉన్నను, అంతమాత్రముచేత ముక్తి కలుగదు. కాన దేహవ్యతిరిక్త ఆత్మజ్ఞానముతో యాగ హోమ దానాది వైదిక కర్మలను అనుష్ఠించుచున్నను, వారు బంధములో నున్నారనియే గ్రహింపవలెను.

అయిన, ఒకే ఆత్మకు, పూర్వము ఉషస్తప్రశ్నలో బద్ధత్వము, ఇపుడు కహోలప్రశ్నలో ముక్తత్వము అను విరుద్ధ ధర్మములను చెప్పినట్లు కాదా? అను ప్రశ్న కలుగుచున్నది. దీనికి పరిహారము ఇతఃపూర్వమే చెప్పబడినది. ఎట్లనగా నామరూపవికారమగు దేహేంద్రియసంఘాత మనెడి ఉపాధులయందు అహం మమాధ్యాస వలన, 'అహం కర్తా' యని భావించుకొని బద్ధత్వమును, (సంసారిత్వమును) తనయందు లేనిదైనను, భ్రాంతిచే భావించుచున్నాడు. వాస్తవముగా నిరుపాధికమగు ఆత్మ శుద్ధము, అశనాయాపిపాసా, శోక మోహ జరా మరణవర్జితము, అసంసారి అయియున్నది. అసంసారిత్వము వాస్తవము. సంసారిత్వము భ్రాంతి మాత్రము, ఔపాధికము అని చెప్పినదైనది. ఆరోపిత ధర్మములు వస్తువును (అధిష్ఠానమును) స్పృశింపవు. శుక్తికయందు రజతము, రజ్జువునందు సర్పము, ఆకాశమునందు నైల్యము ప్రతీతములైనను, అవి ఆరోపితములు గనుక, రజ్జు, శుక్తి, గగనాదుల స్వరూపమునకు భంగము లేదు. సంసారిత్వ, అసంసారిత్వములు విరుద్ధధర్మములైనను, ఔపాధిక స్వాభావిక ధర్మములుగా వాటిని పేర్కొనుటచేత (రెండును స్వాభావికధర్మములుగా అంగీకరింపలేదు గనుక) విరోధము లేదు. సంసారిత్వము, ఔపాధికమని అంగీకరించినను ఉపాధులను అంగీకరింపవలసి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచ్చును. కనుక, 'ఏకమేవాద్వితీయమ్' 'నేహ నానాఽస్తి కించన' మొదలగు శ్రుతులతో మఱియొకవిధముగా విరోధము తదవస్థము (అదేవిధము)గా ప్రాప్తమగుచున్నది అని భావింపరాదు. సలిల ఫేన దృష్టాంతము చేతను మృదాదిదృష్టాంతముల చేతను ఈ విరోధము పరిహరింపబడుచున్నది. నురుగు బుడగలు, అలలు జలమే అయినట్లు కుండ, చట్టి, పిడత మొదలగునవి కారణమగు మృత్తిక (మట్టి)యే అయినట్లు దేహేంద్రియాది ఉపాధులు కారణబ్రహ్మాత్మకములే. కావున, ఉపాధులు సత్యములు కావు. కారణబ్రహ్మ యొకటియే సత్యము. కనుక, సత్యమగు రెండవ వస్తువును అంగీకరింపనందున, బ్రహ్మాద్వితీయత్వమునకు భంగము లేదు. ఇదిగాక, పరమార్థదృష్టితో అంతయు, బ్రహ్మగానే చూచువానికి నామరూపములు వస్త్వంతరములు కావు. అందువలన ఆ పరమార్థదృష్టి ననుసరించి 'ఏకమేవాద్వితీయమ్' 'నేహ నానాఽస్తి కించన' మొదలగు శ్రుతులు ప్రవృత్తములైనవి. అనగా ఉపాధులు అవిద్యకములే గాని, సత్యములు కావు. అవిద్య నశించుటతోడనే అవిద్యాకార్యములు నశించును గనుక, బ్రహ్మవస్తువు ఒక్కటే సత్యము, అద్వితీయము అని చెప్పబడినది.

బ్రహ్మస్వరూపము రజ్జు, శుక్తికా, గగనస్వరూపము వలె స్వస్వరూపముతోనే యుండును; అవిద్యాది దోషములచే స్పృశింపబడని స్వభావము కలదై యుండును. అయినను, అవిద్యవలన నామరూపకృత దేహేంద్రియోపాధులనుండి వివేకముతో గ్రహింపబడక, నామరూపోపాధిదృష్టియే స్వాభావికముగా కలుగుచుండును. అపుడు మఱియొక వస్తువు ఉన్నది అను లోకవ్యవహార మంతయు ప్రవృత్తమగును. ఈ భేదకృత మిథ్యావ్యవహారము బ్రహ్మతత్త్వముకంటె వేఱుగా మఱియొక వస్తువు ఉన్నదనువారికి, లేదనువారికి సమానమే అయినను, మఱియొక వస్తువు సత్యముగా ఉన్నది అను అభినివేశము (గట్టి పట్టుదల) వివేకవంతులకు ఉండదు. శ్రుతిని అనుసరించి పరమార్థతత్త్వము బ్రహ్మ ఒక్కటియే, అది అద్వితీయము, సర్వవ్యవహారశూన్యము అని నిర్ధారణచేసికొందురు. అందువలన, ఎట్టి విరోధము లేదు. పరమార్థ తత్త్వదృష్టియందు 'ఏకమేవాద్వితీయమ్' 'అనంతరమబాహ్యమ్' అనియే అనుభవము కలుగును. వ్యవహారదృష్టి నాశ్రయించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(అవిద్యచే) నామరూపభేదవ్యవహారము, జ్ఞాన, అజ్ఞానముల నపేక్షించి శాస్త్రీయము, లౌకికము నగు వ్యవహారము జరుగుచున్నది. అవిద్యావస్థయందు అవివేకులకు క్రియాకారక ఫలభేదవ్యవహారము లేదు అని నిరాకరించుటలేదు. కాన, విరోధ శంకకు అవకాశము లేదు. వారలందఱును పరమార్థ శాస్త్రీయ వ్యవహారమును, లోకవ్యవహారమును అంగీకరింపవలసినవారై యున్నారు. ఇటుల కాగా, కహోలుడు పరమార్థ ఆత్మస్వరూపమును గూర్చి "కతమో యాజ్ఞవల్క్య సర్వాంతరః" అని ప్రశ్నించుచున్నాడు. అపుడు యాజ్ఞవల్క్యుడు ఇట్లు జవాబు చెప్పుచున్నాడు. "యః అశనాయా పిపాసే శోకమోహం జరాం మృత్యుం అత్యేతి"-ఎవడు ఆకలి దప్పికలను, శోకమోహములను, జరామరణములను అతిక్రమించిన స్వరూపము కలవాడో, అతడే ఆత్మ. ఇచట ఆత్మయొక్క యథార్థస్వరూపము వివరింపబడినది. అవివేకులు, ఆకాశమును నీలముగాను, బోర్లించిన కటాహముగాను చూచినను, నిజముగ ఆ ఆకాశము ఆ తలమలినత్వములను అతిక్రమించియే, వాటితో స్పృశింపబడకయే యున్నది కదా! అట్లే, మూఢులు 'నేను ఆకలిగొని యున్నాను, దప్పిక గలవాడను, శోకమోహములు కలవాడను, ముసలివాడను, చనిపోవుచున్నాను' అని తలంచినను, వాస్తవముగా వాని ఆత్మ ఆ ధర్మములచే స్పృశింపబడుటలేదు. 'న లిప్యతే లోకదుఃఖేన బాహ్యః' అను శ్రుతి యీ విషయమునే చెప్పుచున్నది. ఆత్మయందు ఆ ధర్మములు, దుఃఖములు ఆరోపితములు అని భావము.

అఖండము సచ్చిదానందలక్షణము నగు బ్రహ్మయే అవిద్యాకార్య బుద్ధ్యాది సంబంధముచే ఆభాసద్వారా క్షుత్పిపాసాదులు కలదిగా తోచుచున్నను, స్వస్వరూపముచే అశనాయాద్యతీతమై నిత్యముక్తముగా యుండును అని భావము.

'అశనాయా పిపాసే'-క్షుత్పిపాసలు ఒకే ప్రాణము యొక్క ధర్మములు. కనుక, సమాసము చేయబడినది. శోకః-ఇచట శోక మనగా ఇష్టజనవియోగాది దుఃఖము కాదు. మఱియేమన, ఇష్టవస్తువును గుఱించి ఆలోచించుచు అసంతృప్తిగా నుండుట. ఇది కామమునకు బీజము. తృష్ణావశునకు లక్షణము. మోహ మనగా విపరీతజ్ఞానముచే కలుగు అవివేకము (భ్రమ). అదియే అవిద్య సర్వానర్థములకు మూలము. ఈవిధముగా శోకమోహములకు కార్యభేదముండుటచే 'శోకం, మోహం'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని వ్యస్తముగా చెప్పబడినది. ఈ రెండును మనస్సును ఆశ్రయించి యుండును. 'జరాం మృత్యుం' - ఈ జరామరణములు శరీరమును ఆశ్రయించి యుండును. ముసలితనము, చర్మము ముడతలు పడుట, జుట్టు నెరియుట మొదలగువానిచే తెలియబడును. మృత్యు వనగా, శరీరవిచ్ఛేదము. తరువాత శరీరము పనిచేయజాలదు. ఈ జరామరణములు శరీరధర్మములే. ఆత్మకు చెందినవి కావు. ఈ ప్రాణ మనశ్శరీరధర్మములగు క్షుత్పిపాసా శోక మోహ జరా మరణములు అహోరాత్రముల వలె, సముద్రతరంగముల వలె ప్రాణులచే అనవరతము అనుభవింపబడుచు సంసారము అను పేరుతో వ్యవహరింపబడుచున్నవి. ఇవి కలవాడు సంసారి. 'దృష్టేర్ద్రష్టా శ్రుతేః శ్రోతా' అను రీతిగా చెప్పబడిన ఆత్మ సాక్షాత్తు ముఖ్యబ్రహ్మయే అయి యున్నాడు. బ్రహ్మాది స్తంబపర్యంతము గల ప్రాణులకు స్వరూపభూతుడై యున్నాడు. మేఘాది మలిన పదార్థములచే ఆకాశము స్పృశింపబడదు. ఆ యీ ఆత్మను నేను పరబ్రహ్మనే అయి యున్నాను, శుద్ధుడను, సంసారధర్మములచే స్పృశింపబడనివాడను, నిత్యతృప్తుడను అని తెలిసికొని పూర్వులగు బ్రాహ్మణులు పుత్రేషణ, విత్తేషణ, లోకేషణలను అతిక్రమించి పిమ్మట భిక్షాచరణమును చేయుదురు. బ్రాహ్మణశబ్దప్రయోగముచేత భిక్షాచరణమున (పారివ్రాజ్యమున) బ్రాహ్మణులకే అధికారము అని సూచింపబడినది. 'వ్యుత్థానం' - వి + ఉత్థానం - విపరీతముగ వదలి లేచుట అని అర్థము. దేనినుండి అని ప్రశ్న రాగా, 'పుత్రేషణాయాః' అని చెప్పబడినది. పుత్రుడు కావలెను అను కోరికయే పుత్రేషణ, పుత్రునిచే మనుష్యలోకమును జయింపవలయును అను కోరిక. అందుకై దారా సంగ్రహము భార్యను స్వీకరించుట-వివాహమాడుట.

వ్యుత్థాయ-అది చేయకయే బ్రహ్మచర్యము నుండియే పారివ్రాజ్యమును స్వీకరింపవచ్చును, విత్తేషణాయాశ్చ-వైదిక కర్మసాధనములగు గవాది ధనమును స్వీకరించుట, దీనిచే యజ్ఞాది అనుష్ఠానము చేసి, పితృలోకమును జయింపవలయును అను కోరిక. 'లోకైషణాయాశ్చ'-ఉపాసనాసహితమగు కర్మచేతగాని, కేవల హిరణ్యగర్భాది విద్య చేతగాని దేవలోకమును జయింపవలయును అను కోరిక. వ్యుత్థాయ-అదియు చేయక, అనగా ఏషణాత్రయమును జయించి పారివ్రాజ్యమును గైకొనవచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇచట దైవవిత్తమునుండి వ్యుత్థానము పనికి రాదు. ఎందువలననిన, దైవవిత్తమగు విద్య కొఱకే గదా పుత్రైషణాదులనుండి వ్యుత్థానము చెప్పబడినవి అని కొందఱందురు. అది సరి కాదు. దైవవిత్తము కూడ 'ఏతావాన్ వై కామః' అని ఏషణలలోనే చేర్పబడినది. దైవవిత్తమనుపేర హిరణ్యగర్భాది దేవతావిషయమగు విద్యనే గ్రహింపవలెనుగాని, నిరుపాధిక ప్రజ్ఞానఘన బ్రహ్మవిద్యను గ్రహింపరాదు. దేవలోకప్రాప్తిసాధనము హిరణ్యగర్భాదివిద్యయే అగును గాని, బ్రహ్మవిద్య కాదు. బ్రహ్మవిద్యకు ఫలము సర్వాత్మభావమయి యున్నది గాని, దేవలోకము కాదు కనుక, బ్రహ్మవిద్యకొఱకై ఉపాసనారూపమగు హిరణ్యగర్భాది దేవతావిషయమగు దైవవిత్తమునుండి కూడ వ్యుత్థానము ఆవశ్యకమే అయి యున్నది. 'విత్తైషణాయాశ్చ వ్యుత్థాయ' అనుచోట 'హిరణ్యగర్భాదిదేవతోపాసనాఫలమును గూడ కోరక' అనియే అర్థము చెప్పవలెను. ఈవిధముగా ఏషణాత్రయమునుండి-పుత్రైషణ, విత్తైషణ, లోకైషణ, అను మూడింటినుండి వ్యుత్థానము చెప్పబడినది. ఏలన, అవి అనాత్మలోకప్రాప్తిసాధనములగుటచే ఆరీతిగా చెప్పబడినది. బ్రహ్మాత్మప్రాప్తికి బ్రహ్మవిద్యయే సాధనము అని భావము.

'యా హ్యేవ పుత్రైషణా సా విత్తైషణా'- ఏది పుత్రేషణయో, అదియే విత్తైషణ అయి యున్నది. రెండును, అదృష్టఫలసాధనములే గదా! ఈ రెంటిని సాధనేచ్ఛగా సంగ్రహింపవచ్చును. పుత్రుడు, గవాది విత్తము సాధనములే గదా! 'యా విత్తైషణా సా లోకైషణా'-ఏది విత్తైషణయో అదియే లోకైషణ. లోకములు ఫలము లగుటచే లోకేషణ ఫలేచ్ఛ అగుచున్నది. ఫలేచ్ఛ గలవాడే సాధనమునందు ఇచ్ఛ కలిగి ప్రవర్తించును. కాన, ఈ ఏషణలను మూడింటిని ఒకే ఏషణగా గూడ గ్రహింపవచ్చును. 'ఉభే హ్యేతే ఏషణే భవతః' - లేదా సాధనేచ్ఛ, ఫలేచ్ఛ అని ఏషణలు రెండు అనియు పేర్కొనవచ్చును. 'తస్మాత్ బ్రాహ్మణః పాండిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్'-బ్రహ్మవిద్య (తత్త్వసాక్షాత్కారము) కావలయును అని కోరుచు లోకఫలమునందు విరక్తులైనవారికి కర్మాపేక్ష, తత్సాధనాపేక్ష యుండదు. కావున వారు కర్మను, తత్సాధనములను పరిత్యజించి పరమహంస పారివ్రాజ్యమును స్వీకరించి భిక్షాచరణమును చేయుదురు కనుక, ఇపుడు గూడ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రాహ్మణుడు (బ్రహ్మవేత్త కాదలచినవాడు) పాండిత్యమును, అనగా ఆత్మవిజ్ఞానమును, నిర్విద్య - ఆచార్యునివలన శ్రుతివాక్యానుసారముగ పూర్తిగా తెలిసికొని, 'బాల్యేన తిష్ఠాసేత్'-ఆత్మజ్ఞానబలముతో నుండుటకు కోరుకొనవలెను.

'వ్యుత్థాయ అథ భిక్షాచర్యం చరన్తి' అను వాక్యమున పరమహంసపారివ్రాజ్యము, భిక్షాచరణము బోధింపబడినవని గ్రహింపవలెను. 'త్రిదండేన యతిశ్చైవ' అను ప్రసక్తమైన త్రిదండ సంన్యాసమునకు (శిఖా, యజ్ఞోపవీతములు ఉండును) ఇచట గ్రహణము లేదు. ఆ సంన్యాసమునకు ఆశ్రమధర్మానుష్ఠానముచే బ్రహ్మలోకప్రాప్తి ఫలమే గాని, బ్రహ్మవిద్యాఫలము (బ్రహ్మాత్మైక్యస్వరూపప్రాప్తి) లభింపదు. 'విద్వాన్ లింగవర్జితః తస్మాదలింగః ధర్మజ్ఞః అవ్యక్తలింగః అవ్యక్తాచారః' మొదలగు స్మృతులు 'అథ పరివ్రాట్ వివర్ణవాసాః, ముండః, అపరిగ్రహః, సశిఖాన్ కేశాన్ నికృత్య విసృజ్య యజ్ఞోపవీతమ్' మొదలగు శ్రుతులు పరమహంస పారివ్రాజ్యమునకు ప్రమాణములై యున్నవి.

ఓయీ! 'వ్యుత్థాయ భిక్షాచర్యం చరంతి' అనుచోట, విధిని బోధించు లిఙ్ లోట్, తవ్యప్రత్యయములలో నేదియు కానరాదు. 'చరన్తి' అని వర్తమాననిర్దేశమే వినబడుచున్నది. కనుక, ఇది అర్థవాదము. అందువలన, అర్థవాదమాత్రముచే శ్రుతి స్మృతివిహితములగు యజ్ఞోపవీతాది సాధనములను పరిత్యాగము చేయరాదు. 'యజ్ఞోపవీత్యేవాధీయేత' 'యాజయేత్ యజేతైవ' అను శ్రుతి అధ్యయన, యజన యాజనముల యందు యజ్ఞోపవీతము ఉండవలయునని చెప్పుచున్నది. పారివ్రాజ్యము (త్రిదండ సంన్యాసము)నందు అధ్యయనము విధింపబడినది. 'వేదసంన్యసనాచ్ఛూద్రః తస్మాత్ వేదం న సంన్యసేత్'-వేదమును పరిత్యజించుట వలన, శూద్రుడగును. అందువలన, వేదమును సంన్యసింపరాదు అని యున్నది. ఆపస్తంబుడు గూడ, 'స్వాధ్యాయ ఏవ ఉత్సృజమానః వాచం'-జీవితాంతమువఱకు స్వాధ్యాయమునందే వాక్కును వినియోగింపవలెను అని బోధించుచున్నాడు. ఇదిగాక, స్మృతికారులు "బ్రహ్మోజ్ఝం, వేదనిందాచ, కౌటసాక్ష్యం, సుహృద్వధః గర్హితాన్నాద్యయోః జగ్ధిః సురాపానసమాని షట్" అని బ్రహ్మోజ్ఝమును అనగా, వేదపరిత్యాగమును సురాపానసమమని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దోషముగా పరిగణించినారు. 'ఉపాసనే గురూణాం వృద్ధానాం అతిథీనాం హోమే జప్యకర్మణి భోజనే ఆచమనే స్వాధ్యాయే చ యజ్ఞోపవీతీ స్యాత్' అని చెప్పబడినది. పరివ్రాజక ధర్మములలో గురూపాసన, స్వాధ్యాయ, భోజన, ఆచమనాది కర్మలు శ్రుతి స్మృతులయందు కర్తవ్యములుగా పేర్కొనబడినవి. గుర్వాద్యుపాసనాంగముగా యజ్ఞోపవీతము విధింపబడుటచే, యజ్ఞోపవీతమును పరిత్యజించుట తెలియవచ్చుట లేదు. విచారింపగా, ఏషణలనుండి వ్యుత్థానము విధింపబడుచున్నది అని అంగీకరింతుము. అట్లయినను, పుత్రాద్యేషణలను మూడింటిని విడనాడవలయును అని అర్థము వచ్చునే కాని, సర్వకర్మసంన్యాసము గాని, కర్మసాధనపరిత్యాగముగాని యిచట అర్థముగా సిద్ధింపదు. సర్వపరిత్యాగము చేసినచో, వేదశబ్దమున లేని అర్థమును ఆచరించినట్లగును. శ్రుతమగు యజ్ఞోపవీతాదికమును వదలిపెట్టినట్లగును. అటుల కాగా, విహిత అకరణము చేతను, ప్రతిషిద్ధ ఆచరణము చేతను మహాపరాధము చేసినట్లగును. కావున, యజ్ఞోపవీతాది లింగపరిత్యాగము అంధపరంపరయే కాని, ప్రామాణికము కాదు.

ఇటుల, పూర్వపక్షము రాగా, 'వ్యుత్థాయ' అనుచోట 'యజ్ఞోపవీతం వేదాంశ్చ సర్వం తద్వర్జయేత్ యతిః' అను శ్రుతివలన సంన్యాసమును (పరమహంస పారివ్రాజ్యమును) ప్రతిపాదించుచున్నారు. మఱియు ఉపనిషత్తులన్నియు 'ఆత్మా వాఽరే ద్రష్టవ్యః' అని ఆత్మజ్ఞానపరములు గనుక, ఆ ఆత్మ సాక్షాదపరోక్షము, సర్వాన్తరము, అశనాయాది సంసారధర్మవర్జితము అని తెలియవలసియున్నవి. ఈ ఉపనిషత్తు అంతయు, ఆత్మజ్ఞానవిధిపరము కాగా, మఱియొక విధి లేనందున, 'వ్యుత్థాయ భిక్షాచర్యం చరంతి' అను వాక్యము అర్థవాదము కానేరదు. ఆత్మజ్ఞానమే సంపాదింపదగినది. ఆత్మవస్తువు క్షుత్పిపాసాది ధర్మములు లేనిది, సాధనఫల విలక్షణము అని తెలిసికొనుటయే ముఖ్యము. దీనికి భిన్నముగా ఆత్మను తెలిసికొనుట అవిద్యయై యున్నది. 'అన్యోఽసౌ అన్యోఽహ మస్మి ఇతి న స వేద'-ఇతడు వేఱు, నేను వేఱు అని తలంచువాడు అజ్ఞాని. 'మృత్యోః స మృత్యు మాప్నోతి య ఇహ నానేవ పశ్యతి'-ఎవడు అద్వయమగు ఆత్మయందు ఆభాసరూపమగు ద్వైతమును (నానాత్వమును) చూచునో, అతడు మరణమునుండి మరణమును పొందును. అనగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జననమరణపరంపరను అనుభవించును అని భావము. 'ఏకధైవానుద్రష్టవ్యమ్' 'ఏకమేవాద్వితీయమ్' 'తత్త్వమసి' మొదలగు శ్రుతులు ఈ విషయమునే చెప్పు చున్నవి. క్రియ, ఫలము, సాధనము-ఇవి సంసారధర్మాతీతుడగు ఆత్మకంటె అన్యమైనవి, అవిద్యాగోచరములు. 'యత్ర హి ద్వైత మివ భవతి' 'అన్యోఽసౌ అన్యోఽహ మస్మి న స వేద' 'అథ యే అన్యథాఽతో విదుః' మొదలగు వాక్యశత ములు కర్మ, తత్సాధనములు అవిద్యాదశలోనివి అని చెప్పుచున్నవి. విద్యావిద్యలు ఏకకాలమున ఒకే పురుషుని ఆశ్రయింపవు. తమఃప్రకాశముల వలె అవి ఒకచోట ఉండనేరవు. కనుక, ఆత్మజ్ఞానికి అవిద్యాగోచరమగు కర్మాధికారము గాని, తత్సాధనస్వీకారముగాని అంగీకరింపరాదు గనుక, కర్మసంన్యాసము సిద్ధించుచున్నది. ఆత్మవిద్య చేత అవిద్యాగోచరములగు క్రియాఫలసాధనములను వదలిపెట్టుటయే శాస్త్రమునకు అభిమతము. సాధన, ఫలేషణలు యజ్ఞోపవీతాది సాధ్యమగు కర్మలు వదలిపెట్టదగిన వగుటచే వ్యుత్థానము (పారివ్రాజ్యము) విధించుట అభిమతమైనదే.

ఓయీ! ఉపనిషత్తు ఆత్మజ్ఞానపరము గనుక, 'వ్యుత్థాయ' అను శ్రుతి ఆత్మ జ్ఞానస్తుతి కొఱకు చెప్పబడినది, విధి కాదు అని అనరాదు. 'ఆత్మానం విదిత్వా, వ్యుత్థాయ భిక్షాచర్యం చరన్తి' అనునది యొకే వాక్యము. ఆత్మజ్ఞానమునకు వ్యుత్థాన (పారివ్రాజ్య) భిక్షాచరణములకు కర్త యొకడే అయి యున్నాడు. 'సమానకర్తృకయోః పూర్వకాలే' అని 'క్త్వా' ప్రత్యయము విధింపబడినది. ఆత్మజ్ఞానము కర్తవ్యమై నపుడు వ్యుత్థాన, భిక్షాచరణములను గూడ కర్తవ్యములనుగనే యంగీకరింపవలెను. పూర్వకాండమున 'అభిషుత్య, హుత్వా భక్షయన్తి' అను వాక్యమున 'అభిషవాః' (సోమలతాఖండన, సోమరసగ్రహణ, హోమ, భక్షణములు) మూడును కర్తవ్యము లనియే అంగీకరింపబడినవి.అదేవిధముగా ఆత్మజ్ఞాన, ఏషణా వ్యుత్థాన, భిక్షాచరణములు కర్తవ్యములని అంగీకరించినపుడే సమానకర్తృకత్వశ్రవణము ఉపపన్నమగును. అకర్తవ్యముతో కర్తవ్యమును కలిపి చెప్పరు అని భావము.

ఆత్మజ్ఞానవిధి ఒక్కటియే చాలును. వ్యుత్థానము (యజ్ఞోపవీతాది పరిత్యాగము) విధింప నవసరము లేదు. అసంగ ఆత్మజ్ఞానికి కర్తవ్యమగు కర్మ లేదుగాన, కర్మ సాధనమగు యజ్ఞోపవీతముతో పని లేదు. అందువలన యజ్ఞోపవీతాది పరిత్యాగము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అర్థాత్తు సిద్ధము. మఱియు, ఏషణలు అవిద్యాదశలోనివి యగుటవలన, విద్యావంతు డగు ఆత్మజ్ఞానికి యజ్ఞోపవీత పరిత్యాగము దానంతటనదియే సిద్ధించును. కనుక విధి అవసరము కాదనియు వాదింపరాదు. ఆత్మజ్ఞానవిధి చేతనే వ్యుత్థానము సిద్ధించు చున్నను, సమానకర్తృకత్వశ్రవణముచే మరల విధించుట వార్థ్యముకొఱకై యున్నది. ఇటులనే, భిక్షాచరణవిషయమున గూడ గ్రహింపనగును.

"ఆత్మానం విదిత్వా వ్యుత్థాయ భిక్షాచర్యం చరంతి" అను వాక్యమున విధి ప్రత్యయమే లేదు గదా! ఆత్మజ్ఞానవిధియే లేనప్పుడు వ్యుత్థాన, భిక్షాచరణములకు విధి యెట్లు సిద్ధించును? అని శంకింపరాదు. 'ఔదుంబరో యూపో భవతి" అను వాక్యమున 'భవతి' అనునది లడన్తము వర్తమానార్థకముగా కన్పట్టుచున్నను, అది లేడన్తరూపము, విధ్యర్థకము అని అంగీకరించియున్నారు. అటులనే యిచట 'చరంతి' అని లడన్తమువలె కనిపించుచున్నను వర్తమానార్థకము కాదు. మఱియేమన, ఇది లేడన్తము, విధ్యర్థకము గనుక, దోషము లేదు.

'వ్యుత్థాయ భిక్షాచర్యం చరంతి' అను నీ వాక్యమున వ్యుత్థానము (పారిప్రాజ్యము) విధింపబడినదని అంగీకరింతుము. యజ్ఞోపవీతాది పరిత్యాగమున అంగీకరింపము. పారివ్రాజ్యమున గూడ యజ్ఞోపవీతాది సాధనములు అపేక్షితములై యున్నవి. త్రిదండ కమండల్వాది లింగములు గూడ శ్రుతిస్మృతిసమ్మతములు. కావున, ఆ యజ్ఞోపవీతాదులను వదలిపెట్టి తక్కినవానిని పరిత్యజించుటయే యుక్తము అని యనరాదు. ఈ పారివ్రాజ్యము వేఱు, ఆ (త్రిదండ) పారివ్రాజ్యము వేఱు. ఏషణావ్యుత్థానరూపమగు ఈ పరమహంస పారివ్రాజ్యము ఆత్మజ్ఞానాంగము. ఇది గాక, యజ్ఞోపవీతాది సాధనములతో గూడిన ఆశ్రమరూప పారివ్రాజ్యము బ్రహ్మ లోకాదిఫలప్రాప్తికి సాధనమే గాని, బ్రహ్మాత్మైకత్వ జ్ఞానాంగము కాదు. యజ్ఞోప వీతాదులు ఏషణలలోనివే కదా! ఇచట గూడ ఆశ్రమపారివ్రాజ్యమునే తీసికొనినచో, సర్వోపనిషద్విహితము, ముఖ్యము నగు ఆత్మజ్ఞానమునకు బాధ కలిగించినట్లగును. యజ్ఞోపవీతాదులను ధరింపవలెను అను అవిద్యాదశలోని భావమునకు సాధనఫలభావ రహిత క్షుత్పిపాసాది సంసారధర్మవర్జిత బ్రహ్మాత్మజ్ఞానమునకు సంగతి కుదరదు. సర్వోపనిషదర్థమగు బ్రహ్మాత్మజ్ఞానమును వదలుకొనరాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'భిక్షాచర్యం చరంతి' అని శ్రుతియే స్వయముగా భిక్షాచరణము అనునట్టి యేషణను విధించుచు ఆత్మజ్ఞానమును బాధించుచునే యున్నది గదా! ఆ భిక్షాచరణముతోపాటు యజ్ఞోపవీతాది ఏషణలను గూడ గ్రహించుటలో దోష మేమున్నది? అని ఆక్షేపింపరాదు. ఇచట ఆత్మజ్ఞానమును సంపాదింపవలయును అను విషయము ముఖ్యమైనట్లుగా భిక్షాచరణవిధి ముఖ్యము కాదు. 'హుత్వా భక్షయంతి' ప్రధాన హోమానంతరము యజమాన ఋత్విగాదులు పురోడాశ శేషభక్షణము చేయవలయును అను విధివంటిదే భిక్షాచరణవిధి అయియున్నది. ఇది ప్రతిపత్తికర్మ. (ఆకీర్ణతానిప ర్తకం కర్మ-మరియొకనికి అడ్డురాకుండునట్లు చేయు అప్రయోజక కర్మ). ఈ ప్రతిపత్తికర్మ పురుషసంస్కారకమని యయినను చెప్పవచ్చును. కాని భిక్షాచరణమునకు ఆ నియమా దృష్టము గూడ అభిమతము కాదు.

అయిన, భిక్షాచర్యవిధి యేల విహితము? అనిన, అన్యసాధనములనుండి విముఖులగుటకు అని గ్రహింపవలెను. అనగా కూటస్థ ఆత్మజ్ఞానముచే సర్వనివృత్తి సిద్ధించుచున్నను వ్యుత్థానమునంద క్షుధాది దోషప్రాబల్యము వలన ప్రతిగ్రహాదులకు పూనుకొనరాదు. అపుడు శరీరస్థితి కొఱకు భిక్షాచరణమునే ఆశ్రయింపవలెనని భావము. అవిద్వత్పారివ్రాజ్యమును ఇచట గ్రహించినచో, ముఖ్యాత్మజ్ఞానము బాధితమగునని, యిదివఱకే చెప్పబడినది. 'నిరాశిషం అనారంభం నిర్నమస్కారం అస్తుతిం అక్షీణం క్షీణకర్మాణం తం దేవా బ్రాహ్మణం విదుః' అను ఈ స్మృతి వచనము ఆత్మజ్ఞానికి సర్వకర్మసంన్యాసమును విధించుచున్నది. 'విద్వాన్ లింగవర్జితః తస్మా దలింగో ధర్మజ్ఞః' అను స్మృతి గూడ ప్రమాణమై యున్నది. కనుక, సర్వకర్మసాధనపరిత్యాగరూపమగు పరమహంసపారివ్రాజ్యమునే 'వ్యుత్థాన' శబ్దార్థముగా గ్రహింపవలయును. అటులయిన 'ఆత్మానం విదిత్వా వ్యుత్థాయ' అను పాఠక్రమానుసారము మొదట ఆత్మవేదనము, అనంతరము వ్యుత్థానము అని అర్థము గ్రహించునపుడు పారివ్రాజ్యమునకు పూర్వమే ఆత్మవిచారప్రయోజకమైన ఆపాత జ్ఞానము ఉండును, కావున, దానిని గ్రహింపవలెను. 'అగ్నిహోత్రం జుహోతి, యవాగూం పచతి' అను పాఠక్రమము ఉన్నను, అర్థక్రమము ననుసరించి యవాగూపాకము (గంజి)ను ముందు చేసి, ఆ యవాగూ హోమ్య ద్రవ్యముతో హోమము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేయవలయును అని అర్థము చెప్పవలయును. అటులనే, 'వ్యుత్థాయ ఆత్మానం విదిత్వా' అర్థక్రమానుసారము పారివ్రాజ్యము ముందు అని, బ్రహ్మాత్మజ్ఞానము తరువాత అని గ్రహించినచో, అపుడు 'ఆత్మానం విదిత్వా' అనుచోట, ఆత్మజ్ఞానము తత్త్వసాక్షాత్కారరూప బ్రహ్మాత్మజ్ఞానమే అయి యున్నది.

"తస్మాత్ బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్ బాల్యంచ పాణ్డిత్యం చ నిర్విద్యాథ మునిః అమౌనం చ మౌనం చ నిర్విద్య అథ బ్రాహ్మణః"

పూర్వము బ్రాహ్మణులు సాధనఫలస్వభావాతీతమగు ఈ ఆత్మను తెలిసికొని సాధ్యసాధనరూపము, ఏషణాలక్షణము నగు సమస్తమును పరిత్యజించి దృష్టాదృష్ట ఫలకములగు కర్మను, తత్సాధనములను త్యజించి భిక్షాచరణము చేసిరి. ఆ కారణము చేత, నేటి కాలమున గూడ బ్రాహ్మణుడు పాండిత్యమును, అనగా ఈఆత్మవిజ్ఞానమును పూర్తిగా ఆగమానుసారము ఆచార్యుని వలన తెలిసికొని ఏషణలను జయించును. ఏషణలను, జయింపక, ఆత్మజ్ఞానము కలుగనేరదు గనుక, ఆత్మజ్ఞానవిధిచేతనే ఏషణావ్యుత్థానము సిద్ధించుచున్నది. అయినను, 'వ్యుత్థాయ' అని సమానకర్తృక 'క్త్వా' ప్రత్యయమును గ్రహించి శ్రుతి నియమము చేసినందున, ఏషణావ్యుత్థానము చేసి 'బాల్యేన తిష్ఠాసేత్' ఆత్మజ్ఞానబలభావముతో నుండుటకు కోరుకొనవలెను. ఇతరులకు, అనగా అనాత్మవిదులకు సాధనఫలములను ఆశ్రయించినచో బలము కలుగును. కాని, ఆ బలమును వదలిపెట్టి వివేకి యగు బ్రాహ్మణుడు కేవలము, ఆసాధనఫలస్వరూప ఆత్మవిజ్ఞానమునే బలముగా, ఆశ్రయించును. ఆత్మజ్ఞానబలము కలవానిని ఇంద్రియములు ఏషణావిషయముల యందు బలాత్కారముగ నాకర్షించి భోగపరుని చేయజాలవు. ఆత్మజ్ఞానబలము లేని మూఢుని, ఈ యింద్రియములు దృష్టాదృష్టఫలము గల ఏషణలయందు ప్రవర్తింపజేయును. ఇంద్రియపరవశుడై పురుషుడు వర్తించునని భావము. ఇంత చెప్పినను, ఆత్మవిద్యాబలము ఇట్టిది అని తెలుపబడలేదు అనినచో, ఆత్మజ్ఞానబల మనగా విషయాభిముఖదృష్టితిరస్కరణ సామర్థ్యమే యని గ్రహింపనగును.

'ఆత్మనా విందతే వీర్యం' 'నాయమాత్మా బలహీనేన లభ్యః'-అను శ్రుతులు కూడ, ఈ విషయమునే చెప్పుచున్నవి. 'బాల్యం చ పాణ్డిత్యం చ నిర్విద్య అథ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మునిః' - బాల్యపాణ్డిత్యములను పూర్తిగా తెలిసికొని, తరువాత ముని (యోగి) కావలయును. నిదిధ్యాసనము చేయవలయును అని భావము, 'అమౌనం చ మౌనంచ నిర్విద్య అథ బ్రాహ్మణః' - అమౌనమును అనగా ఆత్మజ్ఞానమును అనాత్మప్రత్యయ తిరస్కారమును నేర్చి 'మౌనంచ' - అనాత్మప్రత్యయతిరస్కారమునకు పర్యవసాన ఫలమగు నిదిధ్యాసనమును అనుష్ఠించి పిమ్మట బ్రాహ్మణుడగును. ఇచట, ఆచార్య శుశ్రూషాపూర్వకముగ వేదాంతతాత్పర్య అవధారణమును పాండిత్య మనియు, యుక్తులతోను, దృష్టాంతములతోను అనాత్మదృష్టితిరస్కారమును బాల్యము (మననము) అనియు, నేను ఆత్మను, పరబ్రహ్మస్వరూపుడను, నాకంటె వేఱుగా మఱియొక వస్తువు ఏదియు లేదు అని మనస్సుతో అనుసంధానము చేయుట మౌనము (నిదిధ్యాసనము) అని తెలియనగును. మహావాక్యార్థావగతి (అఖండ బ్రహ్మాపరోక్షసాక్షాత్కారము) బ్రాహ్మణ్య మనియు విభాగముగా గ్రహింపవలెను.

'స బ్రాహ్మణః' -అతడే నిజమైన బ్రాహ్మణుడు. ముఖ్యమగు బ్రాహ్మణ్యము ఈ విధముగా గ్రహింపనగును. ఇదివఱకు గూడ జన్మచేత బ్రాహ్మణుడే కదా అనినచో, అది విద్యాధికారము ఇచ్చునట్టి గౌణ (అముఖ్య) బ్రాహ్మణ్యము మాత్రమే.

'స బ్రాహ్మణః కేన స్యాత్' - ఆ బ్రాహ్మణుడు ఎట్టి ఆచరణ కలవాడై యుండును? యేన స్యాత్ - ఎట్టి ఆచరణ కలవాడైనను కావచ్చును. 'తేన ఈదృశ ఏవ' - ఎట్టి ఆచరణము కలవాడైనను వెనుక చెప్పిన లక్షణములు కలవాడే బ్రాహ్మణుడు.

ఇచట ఎట్టి ఆచరణము కలవాడైనను, కావచ్చును అని యనుట జ్ఞానికి ఆచరణనిర్బంధము లేదు అని స్తుతించుటమాత్రమే గాని, యథేచ్ఛాచరణము ఉండును అని అర్థము చేయరాదు.

ఏలయన, విధినిషేధములను పాటించి ధర్మాచరణవలన శుద్ధాంతఃకరణము కలవానికే వేదాంతవాక్యముల వలన సమ్యగ్జ్ఞానము కలుగును. కాన, జ్ఞానానంతరము శుభవాసనలతోనే ఆచరణము ఉండును. అందువలన అది యథేష్టచేష్ట కాదు.

'అతోఽన్యదార్తం' - ఈ ముఖ్యబ్రాహ్మణ్యావస్థానమున క్షుత్పిపాసాద్యతీత నిత్యతృప్త ఆత్మస్వరూపము ఏది కలదో, దానికంటె అన్యము అవిద్యాగోచరము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయిన, ఏషణాలక్షణమనగు వస్త్వంతరము 'ఆర్తం' - వినాశి, నశ్వరము, స్వప్న మాయా మరీచికోదకములతో కూడినది, నిస్సారము. ఆత్మ ఒక్కటియే, కేవలము, నిత్యముక్తము.

'తతోహ కహోలః కౌషీతకేయః ఉపరరామ' -

ఈవిధముగా యాజ్ఞవల్క్యుడు సమాధానమీయగా, కుషీతక పుత్రుడగు కహోలుడు ఊరకుండెను. ప్రశ్నించుట విరమించెను.

పంచమ బ్రాహ్మణము సమాప్తము

అథ షష్ఠం బ్రాహ్మణమ్

బ్రా. అథహైనం గార్గీ వాచక్నవీ పప్రచ్ఛ యాజ్ఞవల్క్యేతి హోవాచ యదిదగ్ం సర్వమప్స్వోతం చ ప్రోతం చ కస్మిన్ను ఖల్వాప ఓతాశ్చ ప్రోతాశ్చేతి, వాయౌ గార్గీతి కస్మిన్ను ఖలు వాయు రోతశ్చప్రోతశ్చే త్యన్తరిక్షలోకేషు గార్గీతి కస్మిన్ను ఖల్వన్తరిక్షలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి గన్ధర్వ లోకేషు గార్గీతి కస్మిన్ను ఖలు గన్ధర్వలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేత్యాదిత్యలోకేషు గార్గీతి కస్మిన్ను ఖల్వాదిత్య లోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి చన్ద్రలోకేషు గార్గీతి కస్మిన్ను ఖలు చన్ద్రలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి నక్షత్రలోకేషు గార్గీతి కస్మిన్ను ఖలు నక్షత్రలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి దేవలోకేషు గార్గీతి కస్మిన్ను ఖలు దేవలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతీన్ద్రలోకేషు గార్గీతి కస్మిన్ను ఖల్విన్ద్రలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి ప్రజాపతిలోకేషు గార్గీతి కస్మిన్ను ఖలు ప్రజాపతిలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి బ్రహ్మలోకేషు గార్గీతి కస్మిన్ను ఖలు బ్రహ్మలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సహోవాచ గార్గి మాఽతిప్రాక్షీః ర్మా తే మూర్ధా వ్యపప్తదనతి
ప్రశ్న్యాం వై దేవతా మతిపృచ్ఛసి గార్గి మాఽతిప్రాక్షీరితి
తతో హ గార్గీ వాచక్నవ్యుపరరామ. ౧

ఇతి షష్ఠం బ్రాహ్మణమ్

శం. భా. యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ సర్వాన్తర ఆత్మేత్యుక్తం-సర్వాన్తరస్య స్వరూపాధిగమాయాఽఽశాకల్యబ్రాహ్మణా ద్గ్రన్థ ఆరభ్యతే. పృథివ్యాదీన్యాకాశాన్తాని భూతాన్యన్తర్బహిర్భావేన వ్యవస్థితాని- తేషాం యద్బాహ్యం బాహ్యం-అధిగమ్యాఽధిగమ్య నిరాకుర్వన్-ద్రష్టుః సాక్షాత్సర్వాన్తరోఽగౌణ ఆత్మా సర్వసంసారధర్మ నిర్ముక్తో దర్శయితవ్య ఇత్యారమ్భః. అథ హ ఏనం గార్గీ-నామతః. వాచక్నవీ-వచక్నోర్దుహితా పప్రచ్ఛ. యాజ్ఞవల్క్యేతి హోవాచ. యదిదం సర్వం-పార్థివం ధాతుజాత మప్సు-ఉదకే ఓతంచ-దీర్ఘపటతన్తువత్, ప్రోతంచ - తిర్యక్తన్తువత్: విపరీతం వా. అద్భి స్సర్వతోఽన్తర్బహిర్భూతాభి ర్వ్యాప్త మిత్యర్థః. అన్యథా సక్తుముష్టివద్విశీర్యేత. ఇదం తావదనుమాన ముపన్యస్తం-యత్కార్యం పరిచ్ఛిన్నం స్థూలం-కారణేనాపరిచ్ఛిన్నేన సూక్ష్మేణ వ్యాప్తమితి దృష్టమ్. యథా పృథివ్యద్భిః. తథా పూర్వం పూర్వ ముత్తరేణోత్తరేణ వ్యాపినా భవితవ్య మిత్యేష ఆసర్వాన్తరా దాత్మనః ప్రశ్నార్థః.

తత్ర భూతాని పఞ్చ సంహతా న్యేవోత్తరముత్తరం సూక్ష్మభావేన వ్యాపకేన కారణరూపేణ చ వ్యవతిష్ఠన్తే. న చ పరమాత్మనోఽర్వాక్తద్వ్యతిరేకేణ వస్త్వన్తర మస్తి-'సత్యస్య సత్య'మితి శ్రుతేః. సత్యంచ-భూతపఞ్చకమ్. సత్యస్య సత్యంచ-పర ఆత్మా. కస్మిన్ను ఖల్వాప ఓతాశ్చ ప్రోతాశ్చేతి తాసామపి కార్యత్వా త్స్థూలత్వా త్పరిచ్ఛిన్నత్వాచ్చ క్వచిద్యోత ప్రోతభావేన భవితవ్యమ్. క్వ తాసా మోతప్రోతభావ ఇతి. ఏవ ముత్తరోత్తరప్రశ్నప్రసఙ్గో యోజయితవ్యః. వాయౌ గార్గీతి నన్వగ్నావితి వక్తవ్యమ్. నైష దోషః-అగ్నేః పార్థివం వా ఆప్యం వా ధాతు మనాశ్రిత్యేతరభూతవ త్స్వాతన్త్ర్యేణాత్మలాభో నాస్తీతి తస్మి న్నోతప్రోతభావో నోపదిశ్యతే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం. భా. కస్మిన్ను ఖలు వాయురోతశ్చ ప్రోతశ్చేతి. అన్తరిక్షలోకేషు గార్గీతి తాన్యేవభూతాని సంహతాన్యన్తరిక్షలోకాః. తాన్యపి గన్ధర్వలోకేషు.గన్ధర్వలోకా ఆదిత్య లోకేషు. ఆదిత్య లోకాశ్చన్ద్రలోకేషు. చన్ద్రలోకా నక్షత్రలోకేషు. నక్షత్రలోకా దేవలోకేషు. దేవలోకా ఇన్ద్రలోకేషు. ఇన్ద్రలోకా విరాట్ఛరీరారమ్భకేషు భూతేషు - ప్రజాపతిలోకేషు ప్రజాపతిలోకా బ్రహ్మలోకేషు. బ్రహ్మలోకా నామ-అణ్డారమ్భకాణి భూతాని. సర్వత్ర హి సూక్ష్మతారతమ్యక్రమేణ ప్రాణ్యుపభోగాశ్రయాకారపరిణతాని భూతాని సంహతాని-తాన్యేవం పఞ్చేతి బహువచనభాఙ్జి. కస్మిన్ను ఖలు బ్రహ్మలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి. సహోవాచ యాజ్ఞవల్క్యః- హే గార్గి మాఽతిప్రాక్షీః - స్వం ప్రశ్నం న్యాయప్రకార మతీత్య-ఆగమేన ప్రష్టవ్యాం దేవతా మనుమానేన మా ప్రాక్షీరిత్యర్థః. పృచ్ఛన్త్యాశ్చ మా తే-తవ మూర్ధా-శిరో వ్యవప్తత్ - విస్పష్టం పతేత్. దేవతాయాః స్వప్రశ్న ఆగమవిషయః. తం ప్రశ్నవిషయ మతిక్రాన్తో గార్గ్యాః ప్రశ్నః-ఆనుమానికత్వాత్. స యస్యా దేవతాయాః ప్రశ్నః-సాఽతి ప్రశ్న్యా. నాతిప్రశ్న్యా-అనతిప్రశ్న్యా. స్వప్రశ్నవిషయైవ కేవలాగమగమ్యేత్యర్థః. తా మనతిప్రశ్న్యాం వై దేవతా మతిపృచ్ఛసి. అతో గార్గి మాఽతిప్రాక్షీః-మర్తుం చే న్నేచ్ఛసి. తతో హ గార్గీ వాచక్నవ్యుపరరామ.

ఇతి షష్ఠ బ్రాహ్మణ భాష్యమ్.

యాజ్ఞవల్క్య గార్గి సంవాదము :

'అథ హైనం గార్గీ వాచక్నవీ పప్రచ్ఛ ....
తతో హ గార్గీ వాచక్నవ్యుపరరామ'

భా. ప్ర. సాక్షాదపరోక్షమగు ఆత్మ బ్రహ్మస్వరూపము, సర్వాంతరము అని చెప్పబడినది. ఆత్మకు ఆ సర్వాన్తరత్వమును నిరూపించుటకై ఉత్తర గ్రంథము ఆరంభింపబడుచున్నది. పృథివి మొదలుకొని ఆకాశపర్యంతము, భూతములు అంతర్బహిర్భావముతో నున్నవి. పృథివికి జలము ఆంతరము, జలము నకు అగ్ని ఆంతరము, అగ్నికి వాయువు, వాయువునకు ఆకాశము ఆన్తరములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ ఆకాశమునకు గూడ ఆత్మ ఆన్తరమై యున్నది. 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశ స్సంభూతః' అను శ్రుతి ఆకాశమునకు కారణము ఆత్మ యని చెప్పుచున్నది. కారణము వ్యాపకము, కార్యము వ్యాప్యము (పరిమితదేశము నందుండునది). ఇట్లే, కార్యము స్థూలము, కారణము సూక్ష్మము. కార్యములు బాహ్యములు, కారణములు ఆంతరములు. మూలకారణమగు ఆత్మ, ద్రష్టయగు ప్రత్యగాత్మకు వ్యవధానము లేని స్వరూపమై సర్వాంతరుడై సర్వసంసారధర్మవినిర్ముక్తుడై ముఖ్యమగు ఆత్మ యగుచున్నాడు. దేహేంద్రియ మనోబుద్ధి చిత్తాహంకారములు గౌణాత్మలే గాని (అనాత్మలే), ముఖ్య ఆత్మ కావు. సర్వాంతర ముఖ్యాత్మను దర్శింపజేయదలచి యీ బ్రాహ్మణము ప్రవృత్తమగుచున్నది.

ఉషస్త కహోల ప్రశ్నానంతరము వచక్ను దుహిత యగు గార్గి యీ యాజ్ఞవల్క్యుని ప్రశ్నించెను. ఓ యాజ్ఞవల్క్యా! ఈ ప్రపంచమంతయు తంతువుల యందు వస్త్రమువలె ఓతప్రోతభావముతో జలమునందు నున్నది కదా! ఆ జలము దేనియందు ఓతప్రోతభావముతో నున్నది? వాయౌ గార్గీ-ఓ గార్గీ! ఆ జలము వాయువునందు ఉన్నది అని యాజ్ఞవల్క్యుడు ప్రత్యుత్తర మిచ్చెను. గార్గి ప్రశ్నలో జలమునందు పృథివి అంగీకరింపబడినది. జలము పృథివిని పట్టుకొనియుండుట చేతనే పృథివి విచ్చిపోక పేలపిండివలె చెల్లాచెదరు కాక, దృఢముగా ప్రాణినివాసయోగ్యముగా ఉన్నది అని ఆమె భావము. ఇక, యాజ్ఞవల్క్యుడు సమాధానము చెప్పుటలో జలము అగ్నియందు అని సమాధానము చెప్పవలసియుండగా, వాయువునందు అని చెప్పుటకు కారణమేమి? అనిన, అగ్ని పృథివీభాగమగు కాష్ఠాదులను గాని, విద్యుదాదిరూపమున జలము నాశ్రయించిగాని యుండగలదే గాని, స్వతంత్రముగా మనజాలదు. కనుక, ఆ అగ్నికి గూడ కారణమగు వాయువును పేర్కొనెను. తరువాత ఆ వాయువు దేనియందు అని ప్రశ్న. అంతరిక్షలోకముల యందు అని సమాధానము. ఆ అంతరిక్షలోకము లెచట యని ప్రశ్న. గంధర్వలోకముల యందు. ఆ గంధర్వలోకము లెచట? ఆదిత్యలోకమునందు. ఆ ఆదిత్యలోకము లెచట? చన్ద్రలోకముల యందు. ఆ చంద్రలోకము లెచట? నక్షత్రలోకముల యందు ఆ నక్షత్రలోకము లెచట? దేవలోకముల యందు. ఆ దేవలోకము లెచట? ఇన్ద్ర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లోకముల యందు. ఆ ఇంద్రలోకము లెచట ? ప్రజాపతిలోకములయందు.ఆ ప్రజాపతి లోకము లెచట ? బ్రహ్మలోకములయందు అని యీ తీరుగ ప్రశ్న ప్రతివచనములు నడచెను. ఆ బ్రహ్మలోకము లెచట ? అని గార్గి మరల ప్రశ్నించుటతోటనే యిక మీదట హద్దు మీరి ప్రశ్నలను వేయకుము. బ్రహ్మలోకములు దేవతాగోచరములు. బ్రహ్మ అనగా సూత్రాత్మ. ఆగమ ప్రమాణము చేతనే తెలియదగినవాడు. హేతువాదముచేతను, అనుమాన ప్రమాణము చేతను తెలియబడడు. అట్టి ప్రశ్నను మానక అతిగా మరల ప్రశ్నించినచో నీ శిరస్సు క్రిందపడును. అడగరాని ప్రశ్నలను అడుగరాదు. కనుక యీ దేవతావిషయమగు ప్రశ్నను మానుము అని యాజ్ఞవల్క్యుడు పలుకగా గార్గి ప్రశ్నించుటను మానుకొనెను. ఇచట అనేకలోకములు ఆంతరములుగా చెప్పబడినవి. పంచభూతములకు మూలకారణమగు ఆత్మ సర్వాంతరము అని తెలియవచ్చినను, ఈ లోకములు ఆ పంచభూతములకంటె వేఱుగానున్నవా ? అను సందేహము కలుగును. ఆ లోకములన్నియు భౌతికము అగుటచే పంచభూతములలోనే అంతర్భావముగా గ్రహింపవగును. కాని ఆ లోకములు వేఱువేఱు ప్రాణులకు సుకృతతారతమ్యాను సారముగా ఉపభోగాశ్రయము లగుటచేత వేఱువేఱుగా పేర్కొనబడినవి. బ్రహ్మాండా రంభక భూతములే లోకములుగా పరిణతి (భౌతికము) నొందినవని భావము.

భూతపంచకము, వానితో ఏర్పడిన లోకములు సత్యము కాగా, 'సత్యస్య సత్యం పరంబ్రహ్మ' అదియే ఆత్మ. కనుక ఆత్మసర్వాంతరము.

షష్ఠ బ్రాహ్మణము సమాప్తము

అథ సప్తమం బ్రాహ్మణమ్

బ్రా. అథ హైనం ముద్దాలక ఆరుణిః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యేతి హోవాచ మద్రేష్వవసామ పతఞ్జలస్య కాప్యస్య గృహేషు యజ్ఞమధీయానా స్తస్యాసీద్భార్యా గన్ధర్వగృహీతా త మపృచ్ఛామ కోఽసీతి సోఽబ్రవీత్ కబన్ధ ఆథర్వణ ఇతి సోఽబ్రవీ త్పతఞ్జలం కాప్యం యాజ్ఞికాగ్ంశ్చ వేత్థ ను త్వం కాప్య తత్సూత్రం యేనాయం చ లోకః పరశ్చ లోకః సర్వాణి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చ భూతాని సన్దృబ్ధాని భవన్తీతి సోఽబ్రవీ త్పతఞ్జలః కాప్యో నాహం తద్భగవన్వేదేతి, సోఽబ్రవీత్పతఞ్జలం కాప్యం యాజ్ఞికాగ్ంశ్చ వేత్థ ను త్వం కాప్య తమ న్తర్యామిణం య ఇమం చ లోకం పరంచ లోకగ్ం సర్వాణి చ భూతాని యోఽన్తరో యమయతీతి సోఽబ్రవీత్పతఞ్జలః కాప్యో నాహం తం భగవన్వేదేతి సోఽబ్రవీత్పతఞ్జలం కాప్యం యాజ్ఞికాగ్ంశ్చ యో వై తత్కాప్య సూత్రం విద్యా త్తం చాన్తర్యామిణ మితి స బ్రహ్మవి త్స లోకవి త్స దేవవి త్స వేదవి త్స భూతవి త్స ఆత్మవి త్స సర్వవిదితి తేభ్యోఽబ్రవీ త్తదహం వేద తచ్చే త్త్వం యాజ్ఞవల్క్య సూత్ర మవిద్వాగ్ం స్తంచాన్తర్యామిణం బ్రహ్మగవీ రుదజసే మూర్ధా తే విపతిష్యతీతి వేద వా అహం గౌతమ తత్సూత్రం తం చాన్తర్యామిణ మితి యో వా ఇదం కశ్చిద్బ్రూయా ద్వేద వేదేతి యథా వేత్థ తథా బ్రూహీతి. ౧

సహోవాచ వాయుర్వై గౌతమ తత్సూత్రం వాయునా వై గౌతమ సూత్రేణాయం చ లోకః పరశ్చ లోకః సర్వాణి చ భూతాని సన్దృబ్ధాని భవన్తి తస్మాద్వై గౌతమ పురుషం ప్రేత మాహు ర్వ్యస్రగ్ంసిషతాస్యాఙ్గానీతి వాయునా హి గౌతమ సూత్రేణ సన్దృబ్ధాని భవన్తీత్యేవమేవైత ద్యాజ్ఞవల్క్యాన్తర్యామిణం బ్రూహీతి. ౨

య పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యా అన్తరోఽయం పృథివీ న వేద యస్య పృథివీ శరీరం యః పృథివీ మన్తరో యమయత్యేష త ఆత్మాఽన్తర్యామ్యమృతః. ౩

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రా. యోఽప్సు తిష్ఠన్నద్భ్యోఽన్తరో యమాపో న విదు ర్యస్యాపః శరీరం యోఽపోఽన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః. ౪

శం. భా. ఇదానీం బ్రహ్మలోకానా మన్తరతమం సూత్రం చ వక్తవ్య మితి తదర్థారమ్భః. తచ్చాగమేనైవ ప్రష్టవ్య మితీతిహాసేనాగమోపన్యాసః క్రియతే. అథ హైన ముద్దాలకః-నామతః. అరుణస్యాపత్యం-ఆరుణిః పప్రచ్ఛ. యాజ్ఞవల్క్యేతి హోవాచ, మద్రేషు-దేశేష్వవసామ - ఉషితవన్తః. పతఞ్జలస్య-పతఞ్జలో నామ. తస్యైవ కపిగోత్రస్య-కాప్యస్య గృహేషు యజ్ఞ మధీయానాః-యజ్ఞశాస్త్రాధ్యయనం కుర్వాణాః. తస్యాసీద్భార్యా గన్ధర్వగృహీతా, తమపృచ్ఛామ కోఽసీతి. సోఽబ్రవీత్-కబన్ధః-నామతః. అథర్వణోఽపత్యం-ఆథర్వణ ఇతి.

సోఽబ్రవీద్గన్ధర్వః పతఞ్జలం కాప్య యాజ్ఞికాంశ్చ - తచ్ఛిష్యాన్. వేత్థ ను త్వం-హే కాప్య జానీషే తత్సూత్రమ్. కిం తత్. యేన-సూత్రేణాయం చ లోకః-ఇదం చ జన్మ, పరశ్చ లోకః-పరంచ ప్రతిపత్తవ్యం జన్మ సర్వాణి చ భూతాని-బ్రహ్మాదిస్తమ్బపర్యన్తాని సన్దృబ్ధాని-సఙ్గ్రథితాని. స్రగివ సూత్రేణ విష్టబ్ధాని భవన్తి యేన-తత్కిం సూత్రం వేత్థ. సోఽబ్రవీ దేవంపృష్టః నాహం తద్భగవన్వేదేతి తత్సూత్రం నాహం జానే, హే భగవన్నితి సమ్పూజయన్నాహ. సోఽబ్రవీత్పునర్గన్ధర్వః ఉపాధ్యాయ మస్మాంశ్చ-వేత్థ ను త్వం కాప్య తమన్తర్యామిణ మితి. అన్తర్యామీ విశేష్యతే-య ఇమం చ లోకం సర్వాణి చ భూతాని యోఽన్తరః - అభ్యన్తరస్సన్ యమయతి-నియమయతి. దారుయన్త్రమివ భ్రామయతి స్వం స్వ ముచితవ్యాపారం కారయతీతి. సోఽబ్రవీ దేవముక్తః పతఞ్జలః కాప్యః - నాహం తం జానే భగవన్నితి సమ్పూజయన్నాహ.

సోఽబ్రవీత్పునర్గన్ధర్వః. సూత్ర తదన్తర్గతాన్తర్యామిణో ర్విజ్ఞానం స్తూయతే-యః కశ్చిద్వై తత్సూత్రం హే కాప్య విద్యాత్ - విజానీయాత్తం చాన్తర్యామిణం సూత్రాన్తర్గతం తస్యైవ సూత్రస్య నియన్తారం విద్యాద్య ఇతి-ఏవముక్తేన ప్రకారేణ. స హి బ్రహ్మవిత్-పరమాత్మవిత్. స లోకాంశ్చ భూరాదీ నన్తర్యామిణా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నియమ్యమానాన్ లోకాన్వేత్తి. స దేవాంశ్చాగ్న్యాదీన్ లోకినో జానాతి. వేదాంశ్చ సర్వప్రమాణభూతాన్వేత్తి. భూతానిచ-బ్రహ్మాదీని సూత్రేణ ధ్రియమాణాని తదంతర్గతే నాంతర్యామిణా నియమ్యమానాని వేత్తి స ఆత్మానం చ-కర్తృత్వభోక్తృత్వ విశిష్టం తే నైవాంతర్యామిణా నియమ్యమానం వేత్తి. సర్వంచ జగత్తథాభూతం వేత్తీతి. ఏవం స్తుతే సూత్రాంతర్యామివిజ్ఞానేన ప్రలుబ్ధః కాప్యోఽభిముఖీభూతః - పయంచ. తేభ్య శ్చాస్మభ్య మభిముఖీభూతేభ్యోఽబ్రవీద్గంధర్వః సూత్రమంతర్యామిణం చ. తదహం సూత్రాంతర్యామివిజ్ఞానం వేద గంధర్వాల్లబ్ధాగమస్సన్. తచ్చే ద్యాజ్ఞవల్క్య సూత్రం, తంచాన్తర్యామిణ మవిద్వాంశ్చేత్ అబ్రహ్మవి త్సన్యది బ్రహ్మగవీరుదజసే-బ్రహ్మవిదాం స్వభూతా గా ఉదజసే ఉన్నయసి త్వ మన్యాయేన. తతో మచ్ఛాపదగ్ధస్య మూర్ధా-శిర స్తే-తవ విస్పష్టం పతిష్యతి. ఏవ ముక్తో యాజ్ఞవల్క్య ఆహ-వేద-జానామ్యహం హే గౌతమేతి-గోత్రతః. తత్సూత్రం - యద్గంధర్వ స్తుభ్య ముక్తవాన్. యం చాంతర్యామిణం గంధర్వా ద్విదితవంతో యూయం-తం చాంతర్యామిణం వేదాహమితి. ఏవ ముక్తే ప్రత్యాహ గౌతమః-యః కశ్చిత్-ప్రాకృతః-ఇదం యత్త్వయోక్తం బ్రూయాత్ కథం. వేద వేదేత్యాత్మానం శ్లాఘయన్. కిం తేన గర్జితేన-కార్యేణ దర్శయ. యథావేత్థ-తథా బ్రూహీతి. ౧

సహోవాచ యాజ్ఞవల్క్యః. బ్రహ్మలోకా యస్మిన్నోతాశ్చ ప్రోతాశ్చ వర్తమానే కాలే యథా పృథివ్యప్సు-తత్సూత్ర మాగమగమ్యం వక్తవ్యమితి తదర్థం ప్రశ్నాంతర ముత్థాపిత మిత్యత స్తన్నిర్ణయాయాహ వాయుర్వైగౌతమ తత్సూత్రం నాన్యత్. వాయురితి-సూక్ష్మ మాకాశవ ద్విష్టమ్భకం పృథివ్యాదీనామ్. యదాత్మకం సప్తదశవిధం లింగం కర్మవాసనాసమవాయిప్రాణినాం, యత్తత్సమష్టివ్యష్ట్యాత్మకం, యస్య బాహ్యా భేదాః సప్త సప్తమరుద్గణాః సముద్ర స్యేవోర్మయః-తదేత ద్వాయవ్యం తత్త్వం సూత్ర మిత్యభిధీయతే. వాయునా వై గౌతమ సూత్రేణాయంచ లోకః పరశ్చ లోక స్సర్వాణిచ భూతాని సన్దృబ్ధాని భవంతి-సంగ్రథితాని భవంతీతి ప్రసిద్ధమేతత్. అస్తి చ లోకే ప్రసిద్ధిః. కథం యస్మా ద్వాయు స్సూత్రం - వాయునా విధృతం సర్వమ్. తస్మాద్వై గౌతమ పురుషం ప్రేత మాహుః-కథయంతి వ్యస్రంసిషత-విస్రస్తాన్యస్య-పురుషస్యాంగానీతి. సూత్రాపగమే హి మణ్యాదీనాం ప్రోతానా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మపస్రంసనం దృష్టం-ఏవం వాయు సూత్రం-తస్మిన్ మణివత్ప్రోతాని యద్యస్యా జ్గాని స్యుః-తతో యుక్త మేతద్వాయ్వపగమే విస్రంసన మజ్గానాం. అతో వాయునా హి గౌతమ సూత్రేణ సన్దృబ్ధాని భవంతీతి గమయతి. ఏవమేవైతద్యాజ్ఞవల్క్య - సమ్యగుక్తం సూత్రమ్. తదంతర్గతంత్విదానీం తస్యైవ సూత్రస్య నియన్తార మంతర్యామిణం బ్రూహి. ౨

ఇత్యుక్త ఆహ-యః పృథివ్యాం తిష్ఠన్-భవతి సోఽన్తర్యామీ. సర్వ పృథివ్యాం తిష్ఠతీతి సర్వత్ర ప్రసజ్గో మాభూదితి విశినష్టి-పృథివ్యా అన్తరః - అభ్యన్తరః. తత్రైతత్స్యా త్పృథివీదేవతైవాన్తర్యామీతి-అత ఆహ-యం - అన్తర్యా మిణం పృథివీదేవతాఽపి న వేద మయ్యన్యః కశ్చిద్వర్తత ఇతి. యస్య పృథివీ శరీరం యస్య చ పృథివ్యేవ శరీరం-నాన్యత్. పృథివీదేవతాయా యచ్ఛరీరం - తదేవ శరీరం యస్య. శరీరగ్రహణం చోపలక్షణార్థం-కరణంచ పృథివ్యా స్తస్యాః. స్వకర్మప్రయుక్తం హి కార్యం కరణం చ పృథివీదేవతాయాః - తదస్య స్వకర్మా భావా దన్తర్యామిణో నిత్యముక్తత్వా త్పరార్థ కర్తవ్యతాస్వభావత్వా త్పరస్య యత్కార్యం కరణం చ-తదేవాస్య-న స్వతః. తదాహ-యస్య పృథివీ శరీరమితి. దేవతాకార్యకరణస్యేశ్వర సాక్షిమాత్రసాన్నిధ్యేన హి నియమేన ప్రవృత్తినివృత్తీ స్యాతామ్. య ఈదృగీశ్వరో నారాయణాఖ్యః పృథివీం-పృథివీదేవతాం యమయతి- నియమయతి స్వవ్యాపారే. అన్తరః-అభ్యన్తరస్తిష్ఠన్. ఏష త ఆత్మా తే - తవ మమ చ సర్వభూతానాం చేత్యుపలక్షణార్థ మేతత్-అన్తర్యామీ. యస్త్వయా పృష్టోఽమృతః-సర్వసంసారధర్మవర్జిత ఇత్యేతత్. సమానమన్యత్. ౩

యాజ్ఞవల్క్య ఉద్దాలక సంవాదము :

'అథ హైన ముద్దాలక ఆరుణిః ....
యథా వేత్థ తథా బ్రూహీతి'

భా. ప్ర. ఇప్పుడు బ్రహ్మలోకములకు అంతరతమమగు సూత్రాత్మను చెప్పుట కొఱకై యీ బ్రాహ్మణము ఆరంభింపబడుచున్నది. ఈ సూత్రాత్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్యోపదేశము చేతనే గ్రహింపవలయును అని చెప్పెనందున, ఇతిహాసముఖముగా ఆగమోపన్యాసము చేయబడుచున్నది.

పిమ్మట, అరుణుని కుమారుడగు ఉద్దాలకుడు ప్రశ్నించెను. ఓ యాజ్ఞవల్క్య! అని సంబోధించి, యిట్లు పలికెను- మేము మద్రదేశమున, కపిగోత్రజుడగు పతంజలుని యొక్క గృహమునందు యజ్ఞశాస్త్రమును అధ్యయనము చేయుచుంటిమి. ఆ సమయమున, ఆ పతంజలుని భార్య గంధర్వునిచే ఆవేశింపబడినదాయెను. అపుడు నీ వెవ్వడవు? అని ఆ గంధర్వుని అడిగితిమి. నేను అథర్వపుత్రుడను, కబంధుడను వాడను. మీలో నెవ్వరైనను ఈ లోకము, పరలోకము, సర్వభూతములు వారము చేత పుష్పమాలవలె ఎవనిచేత దృఢముగా పట్టుకొనబడియున్నవో ఆ సూత్రాత్మను ఎఱుంగుదురా? అని ఆ కాప్యుడగు పతంజలుని, మమ్ములను అడిగెను. అపుడు పూజ్యునా! మాకు తెలియదు అని చెప్పితిమి. మరల, ఈ లోకమునకు, పరలోకమునకు, సర్వభూతములకు, లోపల ఉండి నియమించునట్టి అంతర్యామిని ఎఱుంగుదురా? అని, మరల ప్రశ్నించెను. నాకు తెలియదని పతంజలుడు మరల చెప్పెను. అపుడు ఆ సూత్రాత్మను, అంతర్యామిని ఎవడు తెలిసికొనునో, అతడు బ్రహ్మను తెలిసినవాడు, లోకములు తెలిసినవాడు, దేవతలను తెలిసినవాడు, వేదములు తెలిసినవాడు అని చెప్పి ఆ సూత్రాత్మను, అంతర్యామిస్వరూపమును మాకు ఉపదేశించెను. ఆ సూత్రాత్మవిషయను, అంతర్యామిస్వరూపము తెలిసినవాడను నేను అయియున్నాను. ఓ యాజ్ఞవల్క్య! ఆ సూత్రాత్మను, అంతర్యామిని తెలియకయే బ్రహ్మవిదుని గోవులను ఇంటికి తోలుకొనిపోయితివో, నీ శిరస్సు క్రింద పడును అని పలికెను.

అపుడు యాజ్ఞవల్క్యుడు, ఓ గౌతమా! గంధర్వుడు ఉపదేశించిన ఆ సూత్రాత్మను, అంతర్యామిని నేను ఎఱుంగుదును అని చెప్పెను. అంత గౌతముడు తిరిగి యిట్లనెను-ఆ సూత్రాత్మను నేను ఎఱుంగుదు ననిన, చాలదు. నీవు ఆ సూత్రాత్మస్వరూపమును, అంతర్యామిస్వరూపమును ఎట్లు తెలిసికొంటివో వివరింపుము. ౧

"సహోవాచ వాయుర్వై గౌతమ ....
భవన్తీ త్యేవ మేవైతత్ యాజ్ఞవల్క్య న్తర్యామిణం బ్రూహీతి"-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భా. ప్ర. యాజ్ఞవల్క్యుడు ఇట్లు ప్రత్యుత్తరమిచ్చెను. 'వాయుర్వై గౌతమ తత్సూత్రం'-వాయువే, సర్వలోకములకు ఆధారమైన ఆ సూత్రాత్మ. ఈ లోకము పరలోకము, సర్వభూతములు కర్మవాసనలకు ఆశ్రయమగు సమష్టి, వ్యష్టి లింగ శరీరము, బాహ్యములగు సప్త మరుద్గణములు ఇది యంతయు వాయువ్యత్వము, సూత్రము అని పిలువబడును. ఓ గౌతమా! సూత్రసంజ్ఞకమగు ఈ వాయువు చేతనే సర్వము ధరింపబడుచున్నది. దారములేనిదే మణులు హారముగా నిలబడనటుల వాయువు లేనిదే యీ లోకములు తమ స్థానములయందు నిలబడలేవు. దారము తెగిపోయినచో, మణులు రాలిపోవునటుల, సూత్రాత్మచే ధరింపబడనిచో ఈ లోకములు, భూతములు పట్టులేక (ఆధారములేక) దేనికవి విడివిడిగా పడిపోయి యుండెడివి. శరీరావయవములు కూడ ఈ వాయువుచేతనే ధరింపబడుచున్నవి అని చెప్పెను. ఆ ఉద్దాలకుడు యాజ్ఞవల్క్యుని సమాధానమును అంగీకరించెను. కాని, ఇక, అంతర్యామిస్వరూపమును వివరింపుమని యడిగెను. ౨

'యః పృథివ్యాం తిష్ఠన్ ....
యమయత్యేష త ఆత్మాఽన్తర్యామ్యమృతః'—

యాజ్ఞవల్క్యుడు ఇటుల చెప్పదొడంగెను. ఎవడు, పృథివియందు ఉండి పృథివ్యంతర్వర్తియై యున్నాడో, ఎవరిని, పృథివీ దేవత కూడ ఎఱుంగదో, ఎవనికి పృథివీదేవతాశరీరమే శరీరమై యున్నదో, ఎవడు పృథివీదేవతను గూడ లోపల ఉండి, ఆ యా పనులయందు ప్రేరేపించుచున్నాడో, అతడే అంతర్యామి, అమృతస్వరూపుడు, (సర్వసంసారధర్మవర్జితుడు) నీకు ఆత్మయై యున్నాడు.

ఇచట అంతర్యామిగా చెప్పబడినవాడు ఈశ్వరుడై యున్నాడు. ఆయనకు వేఱుగా శరీరేంద్రియముల యావశ్యకత లేదు. ఏ జీవులను నియమించునో, ఆ జీవుల శరీరేంద్రియములనే తన నియామకత్వమునకై యుపయోగించుకొనును. స్వార్థము లేదు గనుక, సాన్నిధ్యమాత్రముచేతనే జీవులప్రవృత్తి నివృత్తులను నియమింపగలుగుచున్నాడు. ఈ అంతర్యామికి జీవులకువలె పాపపుణ్యకర్మలు లేవు. కనుక, నిత్యముక్తుడు. పరుల కార్యము నిర్వహించు స్వభావము కలవాడగుటచేత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వారి శరీరేంద్రియములతోనే వారికి ఉపకరించును. ఇతడే నారాయణుడు అని తెలియనగును. ౩

యో౽గ్నౌ తిష్ఠన్నగ్నే రన్తరో౽యమగ్ని ర్న వేద యస్యాగ్నిః శరీరం యో౽గ్ని మన్తరో యమయత్యేష త ఆత్మా౽న్తర్యామ్యమృతః. ౫

యో౽న్తరిక్షే తిష్ఠన్నన్తరిక్షా దన్తరో యమన్తరిక్షం న వేద యస్యాన్తరిక్షగ్ం శరీరం యో౽న్తరిక్ష మన్తరో యమయత్యేష త ఆత్మా౽న్తర్యామ్యమృతః. ౬

యో వాయౌ తిష్ఠన్వాయో రన్తరో౽యం వాయు ర్న వేద యస్య వాయుః శరీరం యో వాయు మంతరో యమయత్యేష త ఆత్మా౽ంతర్యామ్యమృతః. ౭

యో దివి తిష్ఠన్దివో౽ంతరో యం ద్యౌ ర్న వేద యస్య ద్యౌః శరీరం యో దివ మంతరో యమయత్యేష త ఆత్మా౽ంతర్యామ్యమృతః. ౮

య ఆదిత్యే తిష్ఠన్నాదిత్యా దంతరో య మాదిత్యో న వేద యస్యాదిత్యః శరీరం య ఆదిత్యమంతరో యమయత్యేష త ఆత్మా౽ంతర్యామ్యమృతః. ౯

యో దిక్షు తిష్ఠన్దిగ్భ్యో౽ంతరో యం దిశో న విదు ర్యస్య దిశ శ్శరీరం యో దిశో౽ంతరో యమయత్యేష త ఆత్మా౽ంతర్యామ్యమృతః. ౧౦

యశ్చన్ద్రతారకే తిష్ఠగ్ం శ్చన్ద్రతారకా దంతరో యం చన్ద్రతారకం న వేద యస్య చన్ద్రతారకగ్ం శరీరం యశ్చన్ద్ర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తారక మంతరో యమయత్యేష త ఆత్మాఽంతర్యామ్యమృతః. ౧౧

య ఆకాశే తిష్ఠన్నాకాశా దంతరో యమాకాశో న వేద యస్యాకాశః శరీరం య ఆకాశ మంతరో యమయత్యేష త ఆత్మాఽంతర్యామ్యమృతః. ౧౨

య స్తమసి తిష్ఠగ్ం స్తమసోఽంతరో యం తమో న వేద యస్య తమశ్శరీరం య స్తమోఽంతరో యమయత్యేష త ఆత్మాంతర్యామ్యమృతః. ౧౩

య స్తేజసి తిష్ఠగ్ం స్తేజసోఽంతరో యం తేజో న వేద యస్య తేజ శ్శరీరం య స్తేజోఽంతరో యమయత్యేష త ఆత్మాఽంతర్యామ్యమృత ఇత్యధిదైవత మథాధిభూతమ్. ౧౪

య స్సర్వేషు భూతేషు తిష్ఠన్సర్వేభ్యో భూతేభ్యోఽంతరో యగ్ం సర్వాణి భూతాని న విదు ర్యస్య సర్వాణి భూతాని శరీరం య స్సర్వాణి భూతాన్యంతరో యమయత్యేష త ఆత్మాఽంతర్యామ్యమృత ఇత్యధిభూత మథాధ్యాత్మమ్. ౧౫

యః ప్రాణే తిష్ఠన్ప్రాణా దంతరో యం ప్రాణో న వేద యస్య ప్రాణశ్శరీరం యః ప్రాణ మంతరో యమయత్యేష త ఆత్మాఽంతర్యామ్యమృతః. ౧౬

యో వాచి తిష్ఠన్వాచోఽంతరో యం వాఙ్న వేద యస్య వాక్శరీరం యో వాచ మంతరో యమయత్యేష త ఆత్మాఽంతర్యామ్యమృతః. ౧౭

యశ్చక్షుషి తిష్ఠగ్ం శ్చక్షుషోఽంతరో యం చక్షు ర్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేద యస్య చక్షుశ్శరీరం యశ్చక్షురంతరో యమయత్యేష త ఆత్మాఽంతరర్యామ్యమృతః. ౧౮

యశ్శ్రోత్రే తిష్ఠన్ శ్రోత్రా దంతరో యగ్ం శ్రోత్రం స వేద యస్య శ్రోత్రవే శరీరం యశ్శ్రోత్ర మంతరో యమయత్యేష త ఆత్మాఽంతర్యామ్యమృతః. ౧౯

యో మనసి తిష్ఠన్మనసోఽన్తరో యం మనో న వేద యస్య మనః శరీరం యో మనోఽంతరో యమయత్యేష త ఆత్మాఽంతర్యామ్యమృతః. ౨౦

య స్త్వచి తిష్ఠగ్ం స్త్వచోఽంతరో యం త్వఙ్న వేద యస్య త్వక్శరీరం య స్త్వచ మంతరో యమయత్యేష త ఆత్మాఽంతర్యామ్యమృతః. ౨౧

యో విజ్ఞానే తిష్ఠన్విజ్ఞానా దంతరో యం విజ్ఞానం న వేద యస్య విజ్ఞానగ్ం శరీరం యో విజ్ఞాన మంతరో యమయత్యేష త ఆత్మాఽంతర్యామ్యమృతః. ౨౨

యో రేతసి తిష్ఠన్రేతసోఽంతరో యగ్ం రేతో న వేద యస్య రేతశ్శరీరం యో రేతోఽంతరో యమయత్యేష త ఆత్మాఽంతర్యామ్యమృతోఽదృష్టో ద్రష్టాఽశ్రుతః శ్రోతాఽమతో మన్తాఽవిజ్ఞాతో విజ్ఞాతా నాన్యోఽతోఽస్తి ద్రష్టా నాన్యోఽతోఽస్తి శ్రోతా నాన్యోఽతోఽస్తి మన్తా నాన్యోఽతోఽస్తి విజ్ఞాతైష త ఆత్మాఽంతర్యామ్యమృతోఽతోఽన్యదార్తం తతో హోద్దాలక ఆరుణి రుపరరామ. ౨౩

ఇతి సప్తమం బ్రాహ్మణమ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం. భా. యోఽప్సు తిష్ఠన్. అగ్నౌ. అన్తరిక్షే. వాయౌ. దివి. ఆదిత్యే. దిక్షు. చన్ద్రతారకే. ఆకాశే య స్తమసి-ఆవరణాత్మకే బాహ్యే తమసి. తేజసి - తద్విపరీతే ప్రకాశసామాన్యే ఇతి-ఏవ మధిదైవతం అన్తర్యామివిషయం దర్శనం దేవతాసు. అథాధిభూతం-భూతేషు - బ్రహ్మాది స్తమ్బపర్యన్తేషు అన్తర్యామిదర్శన మధిభూతమ్. అథాధ్యాత్మం-యః ప్రాణే-ప్రాణవాయుసహితే ఘ్రాణే. యో వాచి. చక్షుషి. శ్రోత్రే. మనసి. త్వచి. విజ్ఞానే-బుద్ధౌ. రేతసి-ప్రజననే. కస్మాత్పునః కరణా త్పృథివ్యాది దేవతామహాభాగా స్సతో మనుష్యాదివదాత్మని తిష్ఠన్త మాత్మనో నియన్తార మన్తర్యామిణం న విదురిత్యత ఆహ-అదృష్టః-న దృష్టః. న విషయీ భూత శ్చక్షుర్దర్శనస్య కస్యచిత్. స్వయం తు చక్షుషి సన్నిహితత్వాత్ దృశి స్వరూప ఇతి ద్రష్టా. తథా-అశ్రుతః - శ్రోత్రగోచరత్వ మనాపన్నః కస్యచిత్. స్వయం త్వలుప్తశ్రవణశక్తిః సర్వశ్రోత్రేషు సన్నిహితత్వాత్-శ్రోతా. తథా-అమతః-మన స్సఙ్కల్పవిషయ మనాపన్నః. దృష్ట శ్రుతే ఏవ హి సర్వ స్సఙ్కల్పయతి-అదృష్టత్వా దశ్రుతత్వా దేవామతః. అలుప్త మననశక్తిత్వా త్సర్వమనస్సు సన్నిహితత్వాచ్చ మన్తా. తథా-అవిజ్ఞాతః-నిశ్చయగోచర మనాపన్నో రూపాదివత్సుఖాదివద్వా. స్వయంత్వలుప్తవిజ్ఞానశక్తిత్వా త్సాన్నిధ్యాచ్చ విజ్ఞాతా. తత్ర 'యం పృథివీ న వేద' 'యం సర్వాణి భూతాని న విదు'రితి చాన్యే నియన్తవ్యా విజ్ఞాతారః-అన్యో నియన్తా ఽన్తర్యామీతి ప్రాప్తమ్. తదన్యత్వాశఙ్కానివృత్త్యర్థ ముచ్యతే నాన్యోఽతః న అన్యః అతః-అస్మాత్. అన్తర్యామిణో నాన్యోఽతోఽస్తి ద్రష్టా. తథా-నాన్యోఽతోఽస్తి శ్రోతా. నాన్యోఽతోఽస్తి మన్తా. నాన్యోఽతోఽస్తి విజ్ఞాతా. యస్మా త్పరో నాస్తి ద్రష్టా శ్రోతా మన్తా విజ్ఞాతా, యోఽదృష్టో ద్రష్టాఽశ్రుతః శ్రోతాఽమతో మన్తా అవిజ్ఞాతో విజ్ఞాతా, అమృతః-సర్వసంసారధర్మవర్జితః సర్వసంసారిణాం కర్మ ఫలవిభాగకర్తా-ఏష త ఆత్మాఽన్తర్యామ్యమృతః. అస్మాదీశ్వరా దాత్మనోఽన్య దార్తమ్. తతోహోద్దాలక ఆరుణి రుపరరామ. ౩-౨౩

ఇతి సప్తమ బ్రాహ్మణ భాష్యమ్.

"యోఽప్సు తిష్ఠన్ ....
ఏష త ఆత్మాఽన్తర్యామ్యమృతః"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భా. ప్ర. ఎవడు ఉదకమునందుండి, ఉదకాంతర్వర్తియై యున్నాడో, ఎవనిని ఆ యుదకము గూడ నెఱుంగదో, ఉదకము ఎవని శరీరమో, ఎవడు అంతర్యామియై జలమును నియమించుచున్నాడో, అతదే నీ యాత్మ, అంతర్యామి, అమృతస్వరూపుడు. ౪

"యోఽగ్నౌ తిష్ఠన్నగ్నేః ....
ఆత్మాఽన్తర్యామ్యమృతః"

ఎవడు అగ్నియందు ఉండి, అ యగ్నికి ఆంతరుడై యున్నాడో, అతనిని ఆ యగ్నిదేవత యెఱుగదో, ఎవడు అగ్నిశరీరమే తనశరీరముగా గలిగి యున్నాడో, ఎవడు, ఆ యగ్నికి ఆంతరుడై ఆ యగ్నిని తత్తత్కార్యములయందు ప్రవర్తింపజేయుచున్నాడో, అతడు నీ ఆత్మ, అతడు అంతర్యామి, అతడు సర్వ సంసారధర్మవర్జితుడయిన అమృతస్వరూపుడని తెలియనగును. ౫

"యోఽన్తరిక్షే తిష్ఠన్ ....
ఆత్మాఽన్తర్యామ్యమృతః"

అంతర్యామిగా ఎవడు అంతరిక్షస్థితుడై, అంతరిక్షము లోపల ఉన్నాడో, ఎవనిని ఆన్తరిక్షము గుర్తింపలేదో, అంతరిక్షమునే ఎవరు తన శరీరముగా ధరించి యున్నాడో, ఎవడు అంతరిక్షాంతరమున నుండి, ఆ యంతరిక్షమునకు తత్కార్య ప్రేరకుడుగా వెలుగొందుచున్నాడో, ఆతదే నీ ఆత్మయని తెలియుము. అతడే అంతర్యామి, అతడే అమృతస్వరూపుడని గ్రహింపుము. ౬

"యో వా యౌ తిష్ఠన్ ....
ఆత్మాఽన్తర్యామ్యమృతః"

ఆ రీతిగనే వాయుపునందు ఉన్నాడు. అతడు, వాయువునకు ఆంతరుడై యున్నాడు. కాని, వాయువు అతనిని గుర్తింజాలదు. వాయుశరీరమునే అతడు తన శరీరముగా గలిగియున్నాడు. వాయువుయొక్క ఆంతరమునందు ఉండి, ఆ వాయువునకు తత్తత్కార్యప్రబోధకుడు అగుచున్నాడు. అనగా తత్కరణీయ కార్యములయందు నియమించుచున్నవాడు ఆ అంతర్యామి పురుషుడే యని తెలియ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వలయును. ఆ సర్వభూతనియామకుడే నీ యాత్మ, అంతర్యామి, అమృత స్వరూపుడై వెలుగొందుచున్నాడు. ౭

“యో దివి తిష్ఠన్ ....
ఆత్మాఽన్తర్యామ్యమృతః”

ద్యులోకమునందు ఉండి, ఎవడు ద్యులోకాంతఃస్థితుడై యున్నాడో, ద్యులోకము ఎవనిని ఎఱుంగదో, ద్యులోకమే ఎవని శరీరమై యున్నదో, ద్యులోకాంతరుడై ఎవడు ద్యులోకమును తత్తదుచిత కార్యములయందు ప్రవర్తింప జేయుచున్నాడో, (నియమించుచున్నాడో) అతడు నీ యాత్మ యని తెలియదగును. అతడే అంతర్యామిస్వరూపుడు, అమృతస్వరూపుడు నయియున్నాడు. ౮

“య ఆదిత్యే తిష్ఠన్ ---- ---- ----
ఆత్మాఽన్తర్యామ్యమృతః”

ఎవడు సమస్త జగత్ప్రకాశకు డయిన ఆదిత్యునియందు ఉండి, ఆదిత్యాంతరుడై వర్తించుచున్నాడో, కాని, ఆ యాదిత్యుడు ఎవనిని ఎఱుంగడో, ఆదిత్య శరీరమునే (మండలమునే) ఎవడు తన శరీరముగా ధరించియున్నాడో, ఎవడు సమస్తజగత్ప్రకాశన కార్యమునకు ఆ యాదిత్యుని ప్రేరేపించుచున్నాడో, అతడు నీ యాత్మ, అతడు సర్వాంతర్యామి, అతడు సంసారధర్మరహితుడయిన అమృత స్వరూపుడు. ౯

“యో దిక్షు తిష్ఠన్ ---- ---- ----
ఆత్మాఽన్తర్యామ్యమృతః”

ఆ అంతర్యామిస్వరూపుడు దిక్కులయందుండి, దిగంతరస్థితుడై విరాజిల్లుచున్నాడు. దిక్కులు అతడిని తెలిసికొనలేవు. అతడు దిక్కులే అంబరములుగా గలవాడు. దిగంతరుడై అతడు దిక్కులను నియమించు చుండును. తాదృశుడు నీ యాత్మస్వరూపుడు, అంతర్యామి, అమృతస్వరూపుడు. ౧౦

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"యశ్చన్ద్రతారకే తిష్ఠగ్ం ---- ---- ----
ఆత్మాఽన్తర్యామ్యమృతః"

భా. ప్ర. ఎవడు చంద్ర, నక్షత్రముల యందు ఉండి, చంద్రతారాకాన్తరుడై భాసించుచున్నాడో, చంద్రతారకలు ఎవనిని ఎరుగవో, చంద్రతారకాదులే ఎవని శరీరమో, ఆ చంద్రతారకలను తద్విహితకార్యములయందు ఎవడు ప్రవర్తింపజేయు చున్నాడో, అతనిని నీ యాత్మగా తెలియనగును. ఆ పురుషుడే అంతర్యామి, అతడే అమృతస్వరూపుడని గుర్తింపనగును. ౧౧

"య ఆకాశే తిష్ఠన్ ---- ---- ----
ఆత్మాఽన్తర్యామ్యమృతః"

ఎవడు ఆకాశస్థితుడై, ఆకాశమునందు ఆంతరముగ నున్నాడో, ఆకాశము ఎవనిని తెలియదో, ఆకాశశరీరమే యెవని శరీరమై యున్నదో, ఆకాశాంతరమున నుండి, ఎవడు ఆకాశమునకు తద్విహితకార్యప్రేరకు డగుచున్నాడో, అతడు నీఆత్మ, సర్వాంతర్యామి, అమృతస్వరూపుడు అని తెలియుము. ౧౨

"యస్తమసి తిష్ఠగ్ం స్తమసోఽన్తరో యం ---- ---- ----
ఆత్మాఽన్తర్యామ్యమృతః"

అతడు తమస్సునందుండియు తమస్సునకు ఆంతరముగ నున్నాడు. కాని, తమస్సు అతనిని ఎఱుగదు. తమస్సుయొక్క శరీరమే అతని శరీరమై యున్నది. తమస్సులోపల ఉండి, అతడు తమస్సునకు తత్కార్యప్రేరకు డగుచున్నాడు. అతడే నీ యాత్మ, అంతర్యామి పురుషుడు, సంసారధర్మవర్జితు డయిన అమృత స్వరూపుడు. ౧౩

"యస్తేజసి స్తిష్ఠగ్ం స్తేజసోఽన్తరో యం ---- ---- ----
ఇత్యధిదైవత మథాధిభూతమ్"

ఎవరు తేజస్సునందుండియు, తేజస్సునకు ఆంతరముగా నున్నాడో, ఆ తేజస్సు ఎవనిని ఎఱుంగదో, ఎవరు తేజశ్శరీరమునే తన శరీరముగా ధరించి యున్నాడో, ఎవరు తేజస్సునందు ఆంతరముగ నుండి ఆ తేజస్సును తత్తత్కార్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ములయందు నియమించుచున్నాడో, అతడే నీ యాత్మ, అతడే అంతర్యామి, అతడే అమృతస్వరూపుడు.

'ఇత్యధిదైవతమ్' అనుచు అధిదైవతము, అనగా దేవతలయందులంతర్యామి దర్శనము ప్రతిపాదింపబడినది. ఇక రాబోవు ఖండికలో 'ఇత్యధిభూతమ్' అనుచు అధిభూతము, అనగా బ్రహ్మాదిస్తంబపర్యంతము అంతర్యామి దర్శనము చెప్పబడు చున్నది. ౧౪

"య స్సర్వేషు భూతేషు తిష్ఠన్ ....
ఇత్యధిభూత మథాధ్యాత్మమ్"

సర్వభూతస్థుడై యుండియు, సర్వభూతాంతర్యామియై యున్నవానిని ఆ భూతములు దర్శింపలేవు. సర్వభూతశరీరములే అతని శరీరము. సర్వభూతాంతరుడై వానిని వాని పనులయందు నియమించుచున్నాడు. అతడే నీ ఆత్మ, అతడే అంతర్యామి, అతడే అమృతస్వరూపుడై వెలుగొందుచున్నాడు.

ఈ ఖండికలో అధిభూతమునందు అంతర్యామి దర్శనము చెప్పబడినది. ఇక 'అథాధ్యాత్మమ్' అనుచు ప్రాణాదులయందు అంతర్యామి దర్శనము ప్రతిపాదింపబడుచున్నది. ౧౫

"యః ప్రాణే తిష్ఠన్ ప్రాణాద న్తరో యం ....
ఆత్మాఽన్తర్యామ్యమృతః"

ఎవరు ప్రాణస్థితుడై యుండియు, ప్రాణాంతరుడై యున్నాడో, ఆ ప్రాణము ఎవనిని తెలియదో, అంతరుడై ఎవరు ప్రాణమును తత్తదుచితకార్యములయందు ప్రేరేపించుచున్నాడో, అతడే నీ ఆత్మ, అతడే అంతర్యామి, అమృతస్వరూపుడు.

"యో వాచి తిష్ఠన్వాచోఽన్తరః ....
ఆత్మాఽన్తర్యామ్యమృతః"

ఎవడు వాక్కునందుండి, వాగంతర్వర్తియై యుండునో, ఎవనిని ఆ వాక్కు ఎఱుగదో, వాక్శరీరమునే ఎవరు శరీరముగా గలిగియున్నాడో, అంతరమున నుండి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎవరు వాక్కును ఆ యా కర్మలయందు ప్రవర్తింపజేయుచున్నాడో అతడే నీ యాత్మ యని తెలియుము. అతడే అంతర్యామి. అతడే అమృతస్వరూపుడని గుర్తింపుము.

"యశ్శ్రోత్రే తిష్ఠన్ శ్రోత్రాదన్తరః ---- ---- ----
ఆత్మాఽన్తర్యామ్యమృతః"

ఎవరు శ్రోత్రమునందు అవస్థితుడై, శ్రోత్రముకంటె ఆంతరుడై యుండునో, ఎవరిని శ్రోత్రము ఎఱుగదో, ఎవనికి శ్రోత్రశరీరమే శరీరమై యున్నదో, ఎవరు ఆంతరమున ఉండి, శ్రోత్రమును తత్తదుచిత కర్మలయందు ప్రవర్తింప జేయుచున్నాడో అతడే నీ ఆత్మ, అంతర్యామి, అమృతస్వరూపుడు. ౧౯

"యో మనసి తిష్ఠన్ ---- ---- ----
ఆత్మాఽన్తర్యామ్యమృతః"

ఎవడు మనస్సునందుండియు, మనస్సుకంటె ఆంతరుడై యున్నాడో, ఎవనిని మనస్సు తెలియదో, మనస్సునే ఎవరు శరీరముగా ధరించియున్నాడో, ఆంతరమున ఉండి ఎవరు మనస్సుకు ఆ యా కర్మలయందు ప్రచోదనము కలిగించుచుండునో, అతడే నీ యాత్మ యనియు, అంతర్యామి యనియు, అమృతస్వరూపుడనియు తెలియుము. ౨౦

యస్త్వచి తిష్ఠగ్ం స్త్వచోఽన్తరో ---- ---- ----
ఆత్మాఽన్తర్యామ్యమృతః"

ఎవరు త్వక్కునందు ఉండియు త్వగింద్రియాంతర్వర్తియై యున్నాడో, త్వక్కు ఎవరిని ఎఱుంగదో, త్వక్ఛరీరమే ఎవని శరీరమై యున్నదో, ఆంతరమున నుండి ఎవరు త్వగింద్రియమునకు తత్తత్కర్మప్రచోదకుడై యున్నాడో, అతడు నీ ఆత్మస్వరూపుడు, అంతర్యామిరూపమున నున్నవాడు, అమృతస్వరూపుడై విరాజిలుచున్నవాడు. ౨౧

"యో విజ్ఞానే తిష్ఠన్ ---- ---- ----
ఆత్మాఽన్తర్యామ్యమృతః"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భా. ప్ర. ఎవడు విజ్ఞానమునందు ఉండి, విజ్ఞానము కంటె అంతరుడై యున్నాడో, విజ్ఞానము ఎవనిని ఎఱుగదో, ఎవని శరీరము విజ్ఞానశరీరమో, అంతరము నందుండి యెవరు విజ్ఞానప్రేరకుడగుచున్నాడో, అతడు నీ ఆత్మ, అతడు అంతర్యామి, అతడు అమృతస్వరూపుడని తెలియనగును. ౨౨

"యో రేతసి తిష్ఠన్ రేతసోఽన్తరో ---- ---- ----
తతోద్దాలక ఆరుణి రుపరరామ"

ఎవడు రేతోవర్తియై రేతస్సునకు అంతరుడై యున్నాడో, ఎవనిని ఆ రేతస్సు గుర్తింపలేదో, రేతశ్శరీరమునే ఎవరు శరీరముగా గలిగి యున్నాడో, ఎవరు రేతోఽంతర్యామియై రేతస్సును తత్తదుచితకర్మయందు ప్రేరేపించుచున్నాడో, అతడే నీ ఆత్మ, అతడే అంతర్యామిస్వరూపుడు, అమృతస్వరూపుడు నయి యున్నాడు.

ఈ పృథివ్యాది దేవతలు మహిమోపేతు లయినను, మనుష్యాదుల వలె, తమయందుండి నియామకుడయిన అంతర్యామిని తెలిసికొనలేకున్నారు. ఏలన, అతడు 'అదృష్టః'-దృగ్గోచరుడు కాడు. 'ద్రష్టా'-తాను చక్షుస్సునందు దృగ్రూపమున నుండి ప్రకాశించునట్టివాడు. అటులనే, అతడు 'అశ్రుతః' శ్రోత్రేంద్రియమునకు గ్రాహ్యుడు కాడు. అయినను, అతడు అలుప్త (లోపించని) శ్రవణశక్తి గలవాడు. శ్రోత్రములన్నిటియందు సన్నిహితుడై, శ్రోత్రేంద్రియములకు శ్రవణశక్తిని అనుగ్రహించువాడు.

అట్లే 'అమతః'-మనస్సంకల్పమునకు గోచరము కాడు. చూచిన, వినిన విషయములనే కదా, మనస్సు సంకల్పించునది. ఈ అంతర్యామి చూడబడువాడు, వినబడువాడు కాడు. కనుక, 'అమతః మంతా' ఎల్లప్పుడు మననశక్తి గలిగి సర్వ మనస్సులయందు ఉండి, సంకల్పాదిశక్తులను ఆ మనస్సులకు అనుగ్రహించువాడు. 'అవిజ్ఞాతః' ఇది నీలము, ఇది పీతము, నేను సుఖిని, అనునటుల నిశ్చయజ్ఞానమునకు గోచరుడు కాడు. తాను సదా విజ్ఞానశక్తి కలవాడు. సన్నిధానమాత్రమున నిశ్చయాత్మక వృత్తిని సంపాదించుటకు బుద్ధిని అనుగ్రహించువాడు. "నాన్యోఽతోఽస్తి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రష్టా, నాన్యోఽతోఽస్తి శ్రోతా, నాన్యోఽతోఽస్తి మంతా, నాన్యోఽతోఽస్తి విజ్ఞాతా"-ఈ అంతర్యామికంటె నియామ్యుడగు ద్రష్ట అన్యుడు లేడు. లోకమున నియామ్యుడు భృత్యుడు, నియామకుడు ప్రభువు అనునటుల భేదము ప్రసిద్ధమై యున్నది. ఇచట అటుల కాదు. నియామకుడు, సర్వవ్యాపకుడునగు ఆ అంతర్యామియే నియామ్యుడగు ద్రష్టగా, శ్రోతగా, మంతగా, విజ్ఞాతగా, ప్రత్యగాత్మగా ఉన్నాడు. పరమాత్మయే దేహములయందు ప్రత్యగాత్మగా ఉన్నాడు. ఈ ప్రత్యగాత్మ యగు జీవునకు సంసారధర్మములు, దేహేంద్రియాంతఃకరణోపాధుల వలన వ్యవహరింప బడుచున్నవే గాని, స్వస్వరూపమున "అమృతః" - సర్వసంసారవర్జితుడై యున్నాడు. 'ఏష తే ఆత్మా'-నీ ఆత్మయే ఆ అంతర్యామి అను వచనముచే ఈ విషయమే చెప్పబడినది. జీవుడు ఈశ్వరునికంటె భిన్నుడు అని అర్థము. 'అతో ఽన్యదార్తం'-ఈ ఈశ్వరాత్మకంటె భిన్నమైనది నశించుస్వభావము కలది. అపార మైనది ఈ అంతర్యామి. ఆత్మ యొక్కడే కేవలుడు, నిత్యముక్తుడు అయి యున్నాడు అని యాజ్ఞవల్క్యుడు అంతర్యామిస్వరూపమును చెప్పగా, ఆరుణి యగు ఉద్దాలకుడు తిరిగి ప్రశ్నింపక ఊరకుండెను. ౨౩

సప్తమ బ్రాహ్మణము సమాప్తము

అథ అష్టమం బ్రాహ్మణమ్

బ్రా. అథ హ వాచక్నవ్యువాచ బ్రాహ్మణా భగవన్తో హన్తా హ మిమం ద్వౌ ప్రశ్నౌ ప్రక్ష్యామి తౌ చే న్మే వక్ష్యతి న వై జాతు యుష్మాక మిమం కశ్చిద్బ్రహ్మోద్యం జేతేతి పృచ్ఛ గార్గీతి. ౧

సా హోవాచాహం వై త్వా యాజ్ఞవల్క్య యథా కాశ్యో వా వై దేహో వోగ్రపుత్ర ఉజ్జ్యం ధను రధిజ్యం కృత్వా ద్వౌ బాణవన్తౌ సపత్నాతివ్యాధినౌ హస్తే కృత్వోపోత్తిష్ఠే దేవ మేవాహం త్వాం ద్వాభ్యాం ప్రశ్నాభ్యా ముపోదస్థాం తౌ మే బ్రూహీతి పృచ్ఛ గార్గీతి. ౨

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రా. సా హోవాచ యదూర్ధ్వం యాజ్ఞవల్క్య దివో యదవాక్పృథివ్యా యదంతరా ద్యావాపృథివీ ఇమే యద్భూతం చ భవచ్చ భవిష్య చ్చేత్యాచక్షతే కస్మిగ్ం స్తదోతం చ ప్రోతంచేతి. ౩

స హోవాచ యదూర్ధ్వం గార్గి దివో యదవాక్పృథివ్యా యదంతరా ద్యావాపృథివీ ఇమే యద్భూతం చ భవచ్చ భవిష్యచ్చేత్యాచక్షత ఆకాశే తదోతం చ ప్రోతంచేతి. ౪

సా హోవాచ నమస్తేఽస్తు యాజ్ఞవల్క్య యో మ ఏతం వ్యవోచోఽపరస్మై ధారయస్వేతి పృచ్ఛ గార్గీతి. ౫

సా హోవాచ యదూర్ధ్వం యాజ్ఞవల్క్య దివో యదవాక్పృథివ్యా యదంతరా ద్యావాపృథివీ ఇమే యద్భూతం చ భవచ్చ భవిష్యచ్చేత్యాక్షతే కస్మిగ్ం స్తదోతం చ ప్రోతంచేతి. ౬

స హోవాచ యదూర్ధ్వం గార్గి దివో యదవాక్పృథివ్యా యదంతరా ద్యావాపృథివీ ఇమే యద్భూతంచ భవచ్చ భవిష్యచ్చే త్యాచక్షత ఆకాశ ఏవ తదోతంచ ప్రోతంచేతి కస్మిన్ను ఖల్వాకాశ ఓతశ్చ ప్రోతశ్చేతి. ౭

స హోవాచై తద్వై తదక్షరం గార్గి బ్రాహ్మణా అభివదంత్యస్థూల మనణ్వహ్రస్వ మదీర్ఘ మలోహిత మస్నేహ మచ్ఛాయ మతమోఽవాయ్వనాకాశ మసఙ్గ మరస మగన్ధ మచక్షుష్క మశ్రోత్ర మవాగమనోఽతేజస్క మప్రాణ మముఖ మమాత్ర మనంతర మబాహ్యం న తదశ్నాతి కించన న తదశ్నాతి కశ్చన. ౮

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రా. ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచన్ద్ర మసౌ విధృతౌ తిష్ఠత ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి ద్యావాపృథివ్యౌ విధృతే తిష్ఠతః. ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి నిమేషా ముహూర్తా అహోరాత్రాణ్యర్ధమాసా మాసా ఋతవః సంవత్సరా ఇతి విధృతా స్తిష్ఠంత్యేతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి ప్రాచ్యోఽన్యా నద్యః స్యందంతే శ్వేతేభ్యః పర్వతేభ్యః ప్రతీచ్యోఽన్యా యాం యాం చ దిశ మన్వేతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి దదతో మనుష్యాః ప్రశగ్ంసంతి యజమానం దేవా దర్వీం పితరోఽన్వాయత్తాః. ౯

యో వా ఏతదక్షరం గార్గ్యవిదిత్వాఽస్మిల్లోకే జుహోతి యజతే తప స్తప్యతే బహూని వర్షసహస్రాణ్యన్తవదేవాస్య తద్భవతి యో వా ఏతదక్షరం గార్గ్యవిదిత్వాఽస్మాల్లోకా త్ప్రైతి స బ్రాహ్మణః. ౧౦

తద్వా ఏతదక్షరం గార్గ్యదృష్టం ద్రష్ట్రశ్రుతగ్ం శ్రోత్ర మతం మన్త్రవిజ్ఞాతం విజ్ఞాతృ నాన్యదతోఽస్తి ద్రష్టృ నాన్యదతోఽస్తి శ్రోతృ నాన్యదతోఽస్తి మన్తృ నాన్యదతోఽస్తి విజ్ఞాత్రేతస్మిన్ను ఖల్వక్షరే గార్గ్యాకాశ ఓతశ్చ ప్రోతశ్చేతి. ౧౧

సా హోవాచ బ్రాహ్మణా భగవన్త స్తదేవ బహు మన్యేధ్వం యదస్మాన్నమస్కారేణ ముచ్యేధ్వం న వై జాతు యుష్మాక మిమం కశ్చిద్బ్రహ్మోద్యం జేతేతి తతో హ వాచక్నవ్యుపరరామ. ౧౨

ఇతి అష్టమం బ్రాహ్మణమ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం. భా. అతః పరమశనాయాది వినిర్ముక్తం నిరుపాధికం సాక్షాదపరోక్షాత్సర్వాన్తరం బ్రహ్మ వక్తవ్య మిత్యత ఆరమ్భః. అథ హ వాచక్నవ్యువాచ పూర్వం యాజ్ఞవల్క్యేన నిషిద్ధా మూర్ధపాతభయా దుపరతా సతీ పునః ప్రష్టుం బ్రాహ్మణానుజ్ఞాం ప్రార్థయతే హే బ్రాహ్మణాః భగవన్తః శృణుత మమ వచః. హన్తాహ మిమం-యాజ్ఞవల్క్యం పున ర్ద్వౌ ప్రశ్నౌ ప్రక్ష్యామి-యద్యనుమతి ర్భవతా మస్తి. తౌ-ప్రశ్నౌ చేత్ యది వక్ష్యతి-కథయిష్యతి మే కథంచిత్. న వై జాతు - కదాచి ద్యుష్మాకం మధ్యే ఇమం - యాజ్ఞవల్క్యం కశ్చిద్బ్రహ్మోద్యం బ్రహ్మవదనం ప్రతి జేతా న వై కశ్చిద్భవే దిత్యేవముక్త్వా బ్రాహ్మణా అనుజ్ఞాం ప్రదదుః పృచ్ఛ గార్గీతి ౧

లబ్ధానుజ్ఞా హ యాజ్ఞవల్క్యం సా హోవాచ అహం వై త్వా - త్వాం ద్వౌ ప్రశ్నౌ ప్రక్ష్యామీత్యనుషజ్యతే. కౌ తావితి జిజ్ఞాసాయాం తయో ర్దురుత్తరత్వం ద్యోతయితుం దృష్టాన్తపూర్వకం తావాహ - మే యాజ్ఞవల్క్య యథా లోకే కాశ్యః-కాశీషు భవః కాశ్యః. ప్రసిద్ధం శౌర్యం కాశ్యే. వైదేహో వా-విదేహానాం వా రాజా ఉగ్రపుత్రః - శూరాన్వయ ఇత్యర్థః. ఉజ్యం-అవతారితజ్యాకం ధనుః పునరధిజ్యం-ఆరోపితజ్యాకం కృత్వా ద్వౌ బాణవన్తౌ - బాణశబ్దేన - శరాగ్రే యో వంశఖణ్డః సన్ధీయతే. తేన వినాఽపి శరో భవతీత్యతో విశినష్టి బాణవన్తావితి. తౌ ద్వౌ బాణవన్తౌ శరా. తయోరేవ విశేషణం - సపత్నాతివ్యాధినౌ - శత్రోః పీడాకరా వతిశయేన. హస్తే కృత్వోపోత్తిష్ఠేత్ - సమీపత ఆత్మానం దర్శయేత్. ఏవమేవాహం త్వాం శరస్థానీయాభ్యాం ప్రశ్నాభ్యాం ద్వాభ్యా ముపోదస్థాం - ఉత్థితవత్యస్మి త్వత్సమీపే. తౌ మే బ్రూహి బ్రహ్మవిచ్చేత్. ఆహేతరః పృచ్ఛ గార్గీతి. ౨

సాహోవాచ. యదూర్ధ్వం - ఉపరి దివః- అణ్డకపాలాత్. యచ్చావాక్ - అధః పృథివ్యాః. అధోఽణ్డకపాలాత్. యదన్తరా - మధ్యే ద్యావాపృథివీ-ద్యావాపృథివ్యోః. అణ్డకపాలయోః. ఇమే చ ద్యావాపృథివీ. యద్భూతం-యచ్చాతీతమ్. భవచ్చ - వర్తమానం స్వవ్యాపారస్థమ్. భవిష్యచ్చ-వర్తమానా దూర్ధ్వకాల భావిలిఙ్గగమ్యమ్. యత్సర్వ మేతదాచక్షతే - కథయన్త్యాగమతః. తత్సర్వం ద్వైతజాతం

A3-16

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యస్మిన్నైకీభవతీత్యర్థః. తత్సూత్రసంజ్ఞం పూర్వోక్తం కస్మిన్నోతంచ ప్రోతంచ - పృథివీధాతురివాప్సు. ౩

సహోవాచ - ఇతరః. హే గార్గి. యత్త్వయోక్త మూర్ధ్వం దివ ఇత్యాది-తత్సర్వం యత్సూత్ర మాచక్షతే-తత్సూత్రమ్. ఆకాశే తదోతం చ ప్రోతం చ-యదేతద్వ్యాకృతం సూత్రాత్మకం జగదవ్యాకృతాకాశేఽప్స్వివ పృథివీధాతుః త్రిష్వపి కాలేషు వర్తతే ఉత్పత్తౌ స్థితౌ లయే చ. ౪

పున స్సాహోవాచ. నమస్తేఽస్త్విత్యాది ప్రశ్నస్య దుర్వచత్వప్రదర్శనార్థమ్. యో మే-మమైతం-ప్రశ్నం వ్యవచః - విశేషేణోక్తవానసి. ఏతస్య దుర్వచత్వే కారణం-సూత్రమేవ తావదనపగమ్య మితరై ర్దుర్వాచ్యం - కిముత తద్యస్మిన్నోతం చ ప్రోతంచేతి. అతో నమోఽస్తు తే - తుభ్యమ్. అపరస్మై-ద్వితీయాయ ప్రశ్నాయ ధారయస్వ - దృఢీకుర్వాత్మానమిత్యర్థః. పృచ్ఛ గార్గీతీతర ఆహ. వ్యాఖ్యాత మన్యత్. ౫

సాహోవాచ యదూర్ధ్వం యాజ్ఞవల్క్యేత్యాది ప్రశ్నః ప్రతివచనం చోక్తస్యై వార్థస్యావధారణార్థం పున రుచ్యతే-న కించి దపూర్వ మర్థాంతర ముచ్యతే. సర్వం యథోక్తం గార్గ్యా ప్రత్యుచ్చార్య తమేవ పూర్వోక్త మర్థ మవధారితవా నాకాశ ఏవేతి యాజ్ఞవల్క్యః. గార్గ్యాహ కస్మిన్ను ఖల్వాకాశ ఓతశ్చ ప్రోతశ్చేతి ఆకాశ మేవ తావత్కాలత్రయాతీతత్వా ద్దుర్వాచ్యం - తతోఽపి కష్టతర మక్షరం - యస్మిన్నా కాశ మోతంచ ప్రోతంచ అతోఽవాచ్యమితి కృత్వా న ప్రతిపద్యతే-సాఽప్రతిపత్తి ర్నామ నిగ్రహస్థానం తార్కికసమయే. అథావాచ్యమపి వదతి- తథాఽపి విప్రతిపత్తి ర్నామ నిగ్రహస్థానం-విరుద్ధా ప్రతిపత్తిర్హి సా- యదవాచ్యస్య వచనమ్. అతో దుర్వచనప్రశ్నం మన్యతే గార్గీ. ౬-౭

తద్దోషద్వయమపి పరిజిహీర్ష న్నాహ - సహోవాచ-యాజ్ఞవల్క్యః ఏతద్వై తత్ - యత్పృష్టవత్యసి 'కస్మిన్ను ఖల్వాకాశ ఓతశ్చ ప్రోతశ్చేతి.' కింతత్. అక్షరం - య న్న క్షీయతే న క్షరతీతి చాక్షరం. తదక్షరం హేగార్గి. బ్రాహ్మణాః - బ్రహ్మవిదోఽభివద న్తి. బ్రాహ్మణాభివదన కథనేననాహమవాచ్యం వక్ష్యామి. నచ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విప్రతిపద్యేయ మిత్యేవం దోషద్వయం పరిహరతి. ఏవ మపాకృతే ప్రశ్నే పునర్గార్గ్యాః ప్రతివచనం ప్రష్టవ్యం-బ్రూహి కిం తదక్షరం - యద్బ్రాహ్మణా అభి వద న్తీతి. ఉ క్త ఆహ-అస్థూలం తత్. స్థూలా దన్యత్. ఏవం తర్హ్యణు. అనణు. అస్తు తర్హి హ్రస్వం. అహ్రస్వం. ఏవం తర్హి దీర్ఘం-నాపి దీర్ఘం. అదీర్ఘం ఏవ మేతై శ్చతుర్భిః పరిమాణప్రతిషేధై ర్ద్రవ్యధర్మాః ప్రతిషిద్ధాః. యన్నద్రవ్యం - తదక్షర మిత్యర్థః. అస్తు తర్హి లోహితో గుణః. తతోఽప్యన్యత్ - అలోహితం. అగ్నే ర్గో గుణో లోహితః. భవతు తర్హ్యపాం స్నేహనం. న-అస్నేహం. అస్తు తర్హి ఛ్ఛాయా-సర్వథాఽప్యనిర్దేశ్యత్వాత్, ఛాయాయా అప్యన్యత్-అచ్ఛాయం. అస్తు తర్హి తమః. అతమః. భవతు వాయు స్తర్హి. అవాయుః. భవతు తర్హ్యాకాశమ్. అనాకాశం. భవతు తర్హి సఙ్గాత్మకం జతువత్. అసఙ్గం. రసోఽస్తు తర్హి. అరసం. తథా-అగన్ధం. అస్తు తర్హి సచక్షుష్కం. అచక్షుష్కం. నహి చక్షు రస్య కరణం విద్యతే-అతోఽచక్షుష్కం 'పశ్యత్యచక్షు'రితి మన్త్రవర్ణాత్. తథా - అశ్రోత్రం 'సశృణోత్యకర్ణ'ఇతి. భవతు తర్హి వాక్. అవాక్. తథా-అమనః. తథా - అతేజ స్కమ్. అవిద్యమానం తేజోఽస్య తదతేజస్కం నహి తేజోఽగ్న్యాది ప్రకాశ వదప్యవిద్యతే. అప్రాణం-ఆధ్యాత్మికో వాయుః ప్రతిషిధ్యతేఽప్రాణమితి. ముఖం తర్హి ద్వారమ్. తదముఖం. అమాత్రం-మీయతే యేన తన్మాత్రం. అమాత్రం-మాత్రారూపం తన్నభవతి, న తేన కించిన్మీయతే. అస్తు తర్హి ఛిద్రవత్ అన్తరవత్-అన న్తరం-నాస్యాన్తరమ స్తి. సమ్భవే త్తర్హి బహి స్తస్య. అబాహ్యం. అస్తు తర్హి భక్షయితృ తత్. న తదశ్నాతి కించన. భవే త్తర్హి భక్ష్యం కస్యచిత్. న తదశ్నాతి కశ్చన. సర్వవిశేషణరహితమిత్యర్థః. ఏకమేవాద్వితీయం హి తత్ - కేన కిం విశిష్యతే. ౮

అనేకవిశేషణ ప్రతిషేధప్రయాసా ద స్తిత్వం తావ దక్షరస్యోపగమితం శ్రుత్యా-తథాఽపి లోకబుద్ధి మపేక్ష్యాశఙ్క్యతే యతః-అతోఽ స్తిత్వాయా ముమానం ప్రమాణ ముపన్యస్యతి ఏతస్య వా అక్షరస్య యదేతదధిగత మక్షరం సర్వాంతర సాక్షాదపరోక్షాద్బ్రహ్మ, య ఆత్మాఽశనాయాది ధర్మాతీతః-ఏతస్య వై అక్షరస్య ప్రశాసనే. యథా రాజ్ఞః ప్రశాసనే రాజ్య మస్ఫుటితం నియతం వ ర్తతే-ఏవ మేతస్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అక్షరస్య ప్రశాసనే హే గార్గి. సూర్యాచంద్రమసౌ-సూర్యశ్చంద్రమాశ్చ సూర్యాచంద్రమసౌ అహోరాత్రయో ర్లోకప్రదీపౌ తాదర్థ్యేన ప్రశాసిత్రా తన్నిర్వర్త్యమాన లోకప్రయోజన విజ్ఞానవతా నిర్మితౌ విధృతౌ చ స్యాతాం-సాధారణ సర్వప్రాణి ప్రకాశోపకారకత్వాత్-లౌకిక ప్రదీపవత్.

తస్మాదస్తి తత్-యేన విధృతావీశ్వరౌ స్వతంత్రౌ నిర్మితౌ తిష్ఠతో, నియత దేశకాలనిమిత్తోదయాస్తమన వృద్ధిక్షయాభ్యాం చ వర్తేతే. తదస్త్యేవ మేతయోః ప్రశాసిత్రక్షరం ప్రదీపకర్తృ విధారయితృవత్. ఏతస్యవా అక్షరస్య ప్రశాసనే గార్గి ద్యావాపృథివ్యౌ-ద్యౌశ్చ పృథివీ చ సావయవత్వాత్ స్ఫుటనస్వభావే, అపి సత్యౌ గురుత్వా త్పతనస్వభావే, సంయుక్తత్వా ద్వియోగస్వభావే, చేతనావదభిమానిదేవతా ధిష్ఠితత్వా త్స్వతన్త్రే, అప్యేతస్యాక్షరస్య ప్రశాసనే వర్తేతే-విధృతే తిష్ఠతః.

ఏతద్ధ్యక్షరం సర్వవ్యవస్థాసేతుః సర్వమర్యాదావిధరణం-అతో నాస్యాక్షరస్య ప్రశాసనం ద్యావాపృథివ్యౌ వతిక్రామతః. తస్మాత్సిద్ధ మస్యాస్తిత్వ మక్షరస్య-అవ్యభిచారి హి తల్లిఙ్గం-యద్ద్యావాపృథివ్యౌ నియతే వర్తేతే. చేతనావన్తం ప్రశాసితార మసంసారిణ మన్తరేణ నైతద్యుక్తమ్. 'యేన ద్యౌరుగ్రా పృథివీ చ దృఢేతి మన్త్రవర్ణాత్.

ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి నిమేషా ముహూర్తా ఇత్యేతే కాలావయవాః సర్వస్యాతీతానాగతవర్తమానస్య జనిమతః కలయితారః-యథా లోకే ప్రభుశానియతో గణకః సర్వ మాయం వ్యయం చాప్రమత్తో గణయతి-తథా. ప్రభుస్థానీయ ఏషాం కాలావయవానాం నియన్తా. తథా-ప్రాచ్యః-ప్రాగఞ్చనాః. పూర్వదిగ్గమనా నద్యః స్యన్దన్తే-స్రవన్తి శ్వేతేభ్యః-హిమవదాదిభ్యః పర్వతేభ్యః-గిరిభ్యః. గఙ్గాద్యా నద్య స్తాశ్చ యథా ప్రవర్తితా ఏవ నియతాః ప్రవర్తన్తే-నాన్యథాఽపి ప్రవర్తితు ముత్సహన్తి-అత స్తదేతల్లిఙ్గం ప్రశాస్తుః ప్రతీచ్యోఽన్యాః-ప్రతీచీం దిశ మఞ్చన్తి సిన్ధ్వాద్యా నద్యః. అన్యాశ్చ యాం యాం దిశ మనుప్రవృత్తాః-తాం తాం న వ్యభిచరన్తి-తచ్చ లిఙ్గమ్.

కించ-దదతః హిరణ్యాదీన్ ప్రయచ్ఛతః స్వాత్మపీడాం కుర్వతోఽపి ప్రమాణజ్ఞా అపి మనుష్యాః ప్రశంసన్తి. తత్ర యచ్చ దీయతే, యేచ దదతి, యేచ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతిగృహ్ణన్తి, తేషా మిహైవ సమాగమో నిలయశ్చాన్వహో దృశ్యతే-అదృష్టస్తు పరస్సమాగమః. తథాఽపి మనుష్యా దదతాం దానఫలేన సంయోగం పశ్యన్తః ప్రమాణజ్ఞతయా ప్రశంసన్తి-తచ్చ కర్మఫలేన సంయోజయితరి కర్తుః కర్మఫలవిభాగజ్ఞే ప్రశాస్తర్యసతి న స్యాత్-దానక్రియాయాః ప్రత్యక్షవినాశిత్వాత్. తస్మాదస్తి దానకర్తౄణాం ఫలేన సంయోజయితా.

అపూర్వమితి చే న్న-తత్స్వరూపే ప్రమాణానుపపత్తేః. ప్రశాస్తురపీతి చే న్న-ఆగమతాత్పర్యస్య సిద్ధత్వాత్. అవోచామ హ్యాగమస్య వస్తుపరత్వమ్. కించాన్యత్-అపూర్వకల్పనాయాం చార్థాపత్తేః క్షయః-అన్యథైవోపపత్తేః. సేవాఫలస్యాస్య సేవ్యాత్ప్రాప్తిదర్శనాత్.

సేవాయాశ్చ క్రియాత్వా త్తత్సామాన్యాచ్చ యాగ దాన హోమాదీనాం సేవ్యాదీశ్వరాదేః ఫలప్రాప్తి రుపపద్యతే. దృష్టక్రియాధర్మసామర్థ్య మపరిత్యజ్యైవ ఫలప్రాప్తికల్పనోపపత్తౌ దృష్టక్రియాధర్మసామర్థ్యపరిత్యాగో న న్యాయ్యః. కల్పనాధిక్యాచ్చ. ఈశ్వరః కల్ప్యః-అపూర్వం వా. తత్ర క్రియాయాశ్చ స్వభావః సేవ్యాత్ఫలప్రాప్తిర్దృష్టా-నత్వపూర్వాత్. నచాపూర్వం దృష్టమ్. తత్రాపూర్వ మదృష్టం కల్పయితవ్యం, తస్యచ ఫలదాతృత్వే సామర్థ్యం-సామర్థ్యేచ సతి దానం చాభ్యధికమితి. ఇహత్వీశ్వరస్య సేవ్యస్య సద్భావమాత్రం కల్ప్యం-నతు ఫలదానసామర్థ్యం దాతృత్వంచ. సేవ్యాత్ఫలప్రాప్తిదర్శనాత్. అనుమానంచ దర్శితం ద్యావాపృథివ్యౌ విధృతే తిష్ఠత ఇత్యాది.

తథాచ యజమానం దేవాః ఈశ్వరా స్సన్తో జీవనార్థేఽనుగతా శ్చరుపురోడాశాద్యుపజీవనప్రయోజనేన-అన్యథాఽపి జీవితు ముత్సహన్తః కృపణాం దీనాం వృత్తిమాశ్రిత్య స్థితాః. తచ్చ ప్రశాస్తుః ప్రశాసనాత్స్యాత్. తథాపితరోఽపి తదర్థం దర్వీం-దర్వీహోమ మన్వాయత్తాః-అనుగతా ఇత్యర్థః. సమానం సర్వమన్యత్. ౯

ఇతాశ్చాస్తి తదక్షరం-యస్మాత్తదజ్ఞానే నియతా సంసారోపపత్తిః. భవితవ్యం తు తేన యద్విజ్ఞానా త్తద్విచ్ఛేదః-న్యాయోపపత్తేః. నను క్రియాత ఏవ తద్విచ్ఛిత్తిస్స్యాదితి చే న్న-యో వా ఏతదక్షరం హే గార్గి. అవిదిత్వా-అవిజ్ఞాయాస్మిల్లోకే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జుహోతి యజతే తప స్తప్యతే యద్యపి బహూని వర్షసహస్రాణి - అ స్తవదేవాస్య తత్ఫలభోగా న్తే క్షీయ న్త ఏవాస్య కర్మాణి. అపిచ-యద్విజ్ఞానా త్కార్పణ్యాత్యయః-సంసారవిచ్ఛేదః. యద్విజ్ఞానాభావాచ్చ కర్మకృత్కృపణః కృతఫలస్యైవోపభోక్తా జనన మరణ ప్రబన్ధారూఢ స్సంసరతి-తద స్త్యక్షరం ప్రశాసితృ. తదేతదుచ్యతే-యోవా ఏతదక్షరం గార్గ్యవిదిత్వాఽస్మాల్లోకాత్ప్రైతి- స కృపణః-పణక్రీత ఇవ దాసాదిః. అథ ఏతదక్షరం గార్గి విదిత్వాఽస్మాల్లోకాత్ప్రైతి-స బ్రాహ్మణః. ౧౦

అగ్నేర్దహన ప్రకాశకత్వవత్స్వాభావిక మస్య ప్రశాస్తృత్వ మచేతనస్యే త్యేత ఆహ-తద్వా ఏతదక్షరం గార్గ్యదృష్టం-న కేనచిద్దృష్టమ్. అవిషయత్వాత్. స్వయం తు ద్రష్టృ-దృశిస్వరూపత్వాత్. తథా అశ్రుతం-శ్రోత్రాద్యవిషయత్వాత్. స్వయం శ్రోతృ-శ్రుతిస్వరూపత్వాత్. తథా అమతం-మనసోఽవిషయత్వాత్. స్వయం మన్తృ-మతిస్వరూపత్వాత్. తథా అవిజ్ఞాతం-బుద్ధేరవిషయత్వాత్. స్వయం విజ్ఞాతృ-విజ్ఞానస్వరూపత్వాత్. కించ-నాన్యదతః-అస్మాదక్షరాద స్తి. నా స్తి కించిద్ద్రష్టృ - దర్శన క్రియాక ర్తృ. ఏతదేవాక్షరం దర్శనక్రియాక ర్తృ సర్వత్ర. తథా నాన్య దతోఽ స్తి శ్రోతృ-తదేవాక్షరం శ్రోతృ సర్వత్ర. నాన్యదతోఽ స్తి మ న్తృ-తదేవా క్షరం మ న్తృ సర్వత్ర సర్వమనోద్వారేణ. నాన్యదతోఽ స్తి విజ్ఞాతృ-విజ్ఞానక్రియా క ర్తృ. తదేవాక్షరం సర్వబుద్ధిద్వారేణ విజ్ఞానక్రియాక ర్తృ. నాచేతనం ప్రధాన మన్యద్వా. ఏతస్మిన్ను ఖల్వక్షరే గార్గ్యాకాశ ఓతశ్చ ప్రోతశ్చేతి యదేవ సాక్షాదప రోక్షాద్బ్రహ్మ, య ఆత్మా సర్వాంతరోఽశనాయాది సంసారధర్మాతీతో యస్మిన్నాకాశ ఓతశ్చ ప్రోతశ్చ-ఏషా పరాకాష్ఠైషా పరాగతి రేతత్పరంబ్రహ్మైత త్పృథివ్యాదే రాకాశా న్తస్య సత్యస్య సత్యమ్. ౧౧

సాహోవాచ. హే బ్రాహ్మణా భగవ న్తః శృణుత మదీయం వచః. తదేవ బహుమన్యేధ్వం-మన్యధ్వం. కింతత్. యదస్మా ద్యాజ్ఞవల్క్యా న్నమస్కారేణ ముచ్యేధ్వం-ముచ్యధ్వమస్మై నమస్కారం కృత్వా. తదేవ బహుమన్యధ్వ మిత్యర్థః. జయ స్త్వస్య మనసాఽపి నాశంసనీయః-కిముత కార్యతః. తస్మాత్. నవై యుష్మాకం మధ్యే జాతు-కదాచిదపీమం-యాజ్ఞవల్క్యం బ్రహ్మోద్యం ప్రతిజేతా. ప్రశ్నోచే న్మహ్యాం వక్ష్యతి-నవై జేతా భవతేతి పూర్వమేవ మయా ప్రతిజ్ఞాతం -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అద్యాపి మమాయమేవ నిశ్చయో బ్రహ్మోద్యం ప్రత్యేతత్తుల్యో న కశ్చిద్విద్యత ఇతి. తతోహ వాచక్నవ్యుపరరామ.

అత్రాంతర్యామి బ్రాహ్మణ ఏతదుక్తం-'యం పృథివీ న వేద' 'యం సర్వాణి భూతాని న విదు'రితిచ. యమంతర్యామిణం న విదుర్యేచ న విదుర్యచ్చ తదక్షరం దర్శనాదిక్రియా కర్తృత్వేన సర్వేషాం చేతనాధాతురిత్యుక్తం-కస్త్వేషాం విశేషః-కింవా సామాన్యమితి.

తత్ర కేచిదాచక్షతే - పరస్య మహాసముద్రస్థానీయస్య బ్రహ్మణోఽక్షరస్యా ప్రచలిత స్వరూపస్యేషత్ప్రచలితావస్థాఽంతర్యామీ. అత్యర్థం ప్రచలితావస్థా క్షేత్రజ్ఞః-యస్తం న వేదాంతర్యామిణమ్.తథాఽన్యాః పంచావస్థాః పరికల్పయంతి తథాఽష్టావస్థా బ్రహ్మణో భవంతీతి వదంతః. అన్యేఽక్షరస్య శక్తయ ఏతా ఇతి, వద న్త్యనంత శక్తిమదక్షరమితి చ. అన్యేత్వక్షరస్య వికారా ఇతి వదంతి.

అవస్థాశక్తీ తావన్నోపపద్యేతే-అక్షరస్యాశనాయాది సంసారధర్మాతీతత్వ శ్రుతేః నహ్యశనాయాది ధర్మవదవస్థావత్త్వంచైకస్య యుగపదుపపద్యతే. తథా శక్తిమత్త్వంచ. వికారావయవత్వే చ దోషాః ప్రదర్శితా శ్చతుర్థే. తస్మాదేతా అసత్యాః సర్వాః కల్పనాః.

కస్తర్హి భేద ఏషాం ఉపాధికృత ఇతి బ్రూమః. న స్వత ఏషాం భేదో ఽభేదో వా-సైంధవఘనవత్ప్రజ్ఞానఘనైకరస స్వాభావ్యాత్. 'అపూర్వ మనపర మనన్తర మబాహ్య మయ మాత్మా బ్రహ్మేతి' చ శ్రుతేః. 'సబాహ్యాభ్యన్తరో హ్యజ' ఇతి చాథర్వణే. తస్మాన్నిరుపాధికస్యాత్మనో నిరుపాఖ్యత్వాన్నిర్విశేషత్వా దేకత్వాచ్చ 'నేతి నేతీ'తి వ్యపదేశో భవతి. అవిద్యాకామకర్మవిశిష్ట కార్యకరణోపాధిరాత్మా సంసారీ జీవ ఉచ్యతే. నిత్యనిరతిశయజ్ఞానశక్త్యుపాధి రాత్మాఽన్తర్యామీశ్వర ఉచ్యతే.

స ఏవ నిరుపాధికః కేవలః శుద్ధః స్వేన స్వభావేనాక్షరం పరం ఉచ్యతే. తథా హిరణ్యగర్భావ్యాకృత దేవతా జాతి పిణ్డ మనుష్య తిర్యక్ప్రేతాది కర్మకరణో పాధిభి ర్విశిష్ట స్తదాఖ్య స్తద్రూపో భవతి. తథా 'తదేజతి తన్నైజ'తీతి వ్యాఖ్యాతమ్. తథా 'ఏష త ఆత్మా' 'ఏష సర్వభూతాన్తరాత్మా' ఏష సర్వేషు భూతేషు గూఢః'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'తత్త్వమసి' 'అహ మేవేదం సర్వమ్' 'ఆత్మైవేదం సర్వమ్' 'నాన్యోఽతోఽస్తి ద్రష్టే'త్యాది శ్రుతయో న విరుధ్యన్తే. కల్పనాన్తరేష్వేతా శ్రుతయో న గచ్ఛన్తి. తస్మాదుపాధిభేదే నైవైషాం భేదః-నాన్యథా-'ఏకమేవాద్వితీయ' మిత్యవధారణాత్ సర్వోపనిషత్సు.

ఇతి అష్టమ బ్రాహ్మణ భాష్యమ్.

గార్గి ప్రశ్నలకు యాజ్ఞవల్క్యుని సమాధానములు :

'అథ హ వాచక్నవ్యువాచ బ్రాహ్మణా భగవన్తో --- --- ---
కశ్చిద్బ్రహ్మోద్యం జేతేతి పృచ్ఛ గార్గీతి'

భా. ప్ర. ఇక మీదట క్షుత్పిపాసా, శోకమోహ, జరామరణ, వినిర్ముక్తము, నిరుపాధికము, సాక్షాదపరోక్షము, సర్వాంతరమునగు బ్రహ్మను గురించి చెప్పవలసియున్నది. అందుకొఱకై యీ బ్రాహ్మణము ఆరంభమగుచున్నది.

పూర్వ బ్రాహ్మణమున సోపాధిక సూత్రాత్మయొక్క అంతర్యామిస్వరూపము ప్రశ్నప్రతివచనములచే నిర్ధారితమైనది. పిమ్మట, వచక్నుదుహిత యగు గార్గి యాజ్ఞవల్క్యుని మరల ప్రశ్నించుటకై సభలోని పూజ్యులగు బ్రాహ్మణుల అనుజ్ఞను కోరుచు ఇట్లనెను-ఓ పూజ్యులగు బ్రాహ్మణులారా! నా మాట వినుడు. ఈ యాజ్ఞవల్క్యుని, మరల రెండు ప్రశ్నలను అడిగెదను. అనుమతి నొసంగుడు. ఆ రెండు ప్రశ్నలకు సరిగా సమాధానము చెప్పినచో, మీలో యాజ్ఞవల్క్యుని, బ్రహ్మవాదమున జయించువాడు ఒక్కడును ఎన్నడు నుండనేరడు. ఇట్లు పలుకగా, సరే, ప్రశ్నింపుము అని సదస్సులోని బ్రాహ్మణులు అనుమతించిరి. ౧

"సాహోవాచాహం వై త్వా యాజ్ఞవల్క్య ....
బ్రూహీతి పృచ్ఛ గార్గీతి"

ఆ విధముగా బ్రాహ్మణానుజ్ఞ తీసికొని, గార్గి ఓ యాజ్ఞవల్క్యా! కాశిరాజు గాని, విదేహదేశాధిపతిగాని, శూరవంశములోనివాడు నారిని (వింటిత్రాడును) ధనురగ్రమునకు తగిలించి అగ్రమున వాడియయిన వంశఖండము గల రెండు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాణములను చేతిలో పట్టుకొని శత్రువులను జయించుటకు ఎట్లు బయలుదేరునో, ఆ విధముగనే, నేను నిన్ను తీక్ష్ణ బాణస్థానీయములగు రెండు ప్రశ్నలతో ఎదుర్కొనుటకు నీ సమీపమున నిలబడితిని. బ్రహ్మవేత్తవైనచో ఆ ప్రశ్నలకు సమాధానములు చెప్పుము అని పలికెను. యాజ్ఞవల్క్యుడు గార్గీ! సరే, కానిమ్ము, ప్రశ్నించు మనెను. ౨

"సాహోవాచ యదూర్ధ్వం యాజ్ఞవల్క్య దివో యదవాక్పృథివ్యా యదన్తరా ద్యావాపృథివీ ఇమే యద్భూతంచ భవచ్చ భవిష్యచ్చేత్యాచక్షతే కస్మిగ్ంస్తదోతంచ ప్రోతంచేతి"

"సహోవాచ యదూర్ధ్వం దివో ....
ఆకాశే తదోతంచ ప్రోతంచేతి"

గార్గి యిట్లు ప్రశ్నించెను. యాజ్ఞవల్క్య! ద్యులోకము (అండకపాలము) పైన పృథివి క్రింద మధ్యలో ద్యావాపృథువులు భూతభవిష్యద్వర్తమాన వస్తుజాతమంతయు ఏ సూత్రాత్మయందు తంతువులయందు పటము వలె (పృథివి జలమునందు వలె) ఓతప్రోతభావముతో నున్నదో, ఆ సూత్రాత్మ దేనియందు ఓతప్రోతభావముతో నున్నది? అని ప్రశ్నించెను. ౩

అంత యాజ్ఞవల్క్యుడు ఆకాశమునందు సూత్రాత్మ ఓతప్రోతభావముతో నున్నదని చెప్పెను.

ఇచట, ఆకాశశబ్దముచేత అవ్యాకృతమును గ్రహింపవలెను. సూత్రాత్మ కాలత్రయమునందును, ఓతప్రోతభావముతో అవ్యాకృత ఆకాశమున ఉన్నాడని భావము. ౪

"సాహోవాచ నమస్తేఽస్తు యాజ్ఞవల్క్య ....
ధారయస్వేతి పృచ్ఛ గార్గీతి"

"సాహోవాచ యదూర్ధ్వం యాజ్ఞవల్క్య దివో యదవాక్పృథివ్యా యదంతరా ద్యావాపృథివీ ఇమే యద్భూతం చ భవచ్చ భవిష్యచ్చే త్యాచక్షతే కస్మిగ్ం స్తదోతం చ ప్రోతంచేతి"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"సహోవాచ యదూర్ధ్వం గార్గి దివో యదవాక్పృథివ్యా యదంతరా ద్యావా పృథివీ ఇమే యద్భూతం చ భవచ్చ భవిష్యచ్చే త్యాచక్షత ఆకాశ ఏవ తదోతంచ ప్రోతంచేతి కస్మిన్ను ఖల్వాకాశ ఓతశ్చ ప్రోతశ్చేతి"

అప్పుడు గార్గి యిట్లు పలికెను. ఓ యాజ్ఞవల్క్య నీకు నమస్కారము. నా మొదటి ప్రశ్నకు సరియయిన సమాధానమునే చెప్పితివి. సాధారణముగా సూత్రాత్మను గురించి చెప్పుటకే యితరులు శ్రమపడుదురు. నీవు ఆ సూత్రాత్మకు అవ్యాకృత ఆకాశమును గూడ గ్రహించి అవ్యాకృత ఆకాశమునందు సూత్రాత్మ ఓతప్రోతభావముతో నున్నదని చెప్పితివి.

ఇక, రెండవ ప్రశ్న నడిగెదను సిద్ధము కమ్ము అని పలికి ఆ ఆకాశము (అవ్యాకృతము) దేనియందు ఓతప్రోతభావముతో నున్నదో, చెప్పుమని యడిగెను. సమాధానము చెప్పనలవి కానిదగుటచే నూరకున్నచో, స్ఫురింపకపోవుట అను నిగ్రహస్థానమువలన అపజయమును అంగీకరింపవలసి యుండును. ఒకవేళ, మాటలతో వర్ణింప నలవిగాని వస్తువును గూర్చి, ఏదియో చెప్పినచో, విరుద్ధముగా పలికితివి గనుక, ఓటమిని అంగీకరింపుమని అనవచ్చును. ఈ అభిప్రాయముతో ఆ అవ్యాకృతాకాశము దేనియందు ఓతప్రోతభావముతో నున్నదని గార్గి ప్రశ్నించినది. ౩, ౮, ౮

"సహోవా చైతద్వైతదక్షరం గార్గి బ్రాహ్మణా అభివదం త్యస్థూల మనణ్వ హ్రస్వ మదీర్ఘ మలోహిత మస్నేహ మచ్ఛాయ మతమో వాయ్వనాకాశ మసఙ్గ మరస మగన్ధ మచక్షుష్క మశ్రోత్ర మవాగమనో౽తేజస్క మప్రాణ మముఖ మమాత్ర మనంతర మబాహ్యం న తదశ్నాతి కించన న తదశ్నాతి కశ్చన".

ఆ రెండు దోషములను పరిహరించుచు, ఆ యాజ్ఞవల్క్యుడు ఇట్లు ప్రత్యుత్తర మిచ్చెను. ఓ గార్గీ! ఏది ప్రశ్నించితివో, (ఆకాశము దేనియందు ఓత ప్రోతభావముతో నున్నదని) అది అక్షరము (నశించనది) అని బ్రాహ్మణులు, అనగా బ్రహ్మవిదులు చెప్పుచున్నారు.

బ్రహ్మవిదులు అక్షరమని చెప్పుచున్నారు అని చెప్పుట వలన నాకు తెలియక పోలేదు అని భావము కాదు. పెద్దలు చెప్పిన విషయమునే చెప్పినందున, విప్రతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రత్తియు లేదు. కనుక, నా సమాధానమున అప్రతిపత్తి (తోచకుండుట), విపతి పత్తి (విరుద్ధముగ చెప్పుట) అను రెండు దోషములకును తావులేదు. కాన, తార్కిక సమయసిద్ధమగు నిగ్రహస్థానమునకు నేను గురికాను అని చెప్పితినని భావము.

అపుడు గార్గి బ్రాహ్మణులు చెప్పెడి ఆ అక్షరస్వరూపమును వివరింపు మని మరల ప్రశ్నించెను. యాజ్ఞవల్క్యుడు ఆ అక్షరస్వరూపమును ఈ రీతిగా వివరించెను. అది లావైనది కాదు, సన్ననిది కాదు, పొట్టిది కాదు, పొడుగైనది కాదు, ఎరుపు కాదు, స్నేహము (జిడ్డుతనము) కాదు, ఛాయ కాదు, చీకటి కాదు, వాయువు కాదు, ఆకాశము కాదు, లక్క వలె అంటుకొనదు, రసము కాదు, గంధము కాదు, దీనికి కన్ను లేదు, చెవులు లేవు, వాక్కు లేదు, మనస్సు లేదు, అగ్న్యాది ప్రకాశము వలె తేజస్సు లేదు, ప్రాణవాయువు లేదు, నోరు లేదు, ఏ ప్రమాణముచేతను గ్రహింపబడదు, ప్రమాణమును కాదు, ఛిద్రము కలది కాదు, లోపల లేదు, వెలుపల లేదు, అది దేనినయినను భక్షింపదు, దానిని ఎవరును భక్షింపలేరు. ఆ అక్షరము సర్వవిశేషణరహితము, నిర్విశేషము. 'ఏకమేవాద్వితీయమ్'. ౮

"ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచన్ద్రమసౌ విధృతౌ తిష్ఠత .... మనుష్యాః ప్రశగ్ంసంతి యజమానం దేవా దర్వీం పితరోఽన్వాయత్తాః"

శ్రుతి అక్షరస్వరూపమును నిషేధముఖముగా చెప్పినది. స్థౌల్యాది విశేషణములను అనేకములను నిరాకరింపవలసిన పని లేదు. కనుక, ఆగమప్రతిపన్నమైన ఆ అక్షరస్వరూపమును లోకబుద్ధి ననుసరించి అనుమానప్రమాణముచేత శ్రుతియే అనుగ్రహబుద్ధితో ఈ అనువాకమున ఉపన్యసించుచున్నది.

ఓ గార్గీ! సర్వాంతరము సాక్షాదపరోక్షబ్రహ్మస్వరూపముగా క్షుత్పిపాసాది ధర్మాతీతమగు ఆత్మస్వరూపముగా ఏ అక్షరతత్త్వము ఆగమముచే తెలియబడినదో, ఆ యీ అక్షరబ్రహ్మ యొక్క ప్రశాసనమునందే సూర్యచంద్రులు ఆకసమున దీపములుగా ధరింపబడి యున్నారు.

ఇచట, లోకములోని పదార్థములన్నియు సవిశేషములై యున్నవి. నిర్విశేషమగు అక్షర వస్తువు ఎట్లుండును? అను ఆశంకకు సమాధానముగా జగత్కారణము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంతర్యామియనగు ఈశ్వరస్వరూపమును (సవిశేషమును) ముందు అనుమాన ప్రమాణముచేత సిద్ధింపజేసి ఈశ్వరునియందలి జగత్కారణత్వమును ఉపలక్షణ ముగా గ్రహించినచో, నిర్విశేషబ్రహ్మ సిద్ధించు నను అభిప్రాయముతో అంతర్యామి యయిన ఈశ్వరుని అక్షరశబ్దముచే ప్రకృతోపయుక్తముగా గ్రహించి శ్రుతి ప్రవృత్తమైనది.

రాజ్యము రాజు యొక్క ఆజ్ఞకు లోబడి చెక్కుచెదరక నియతముగా నుండును. అరాచకమగుచోట వ్యవహారము అస్తవ్యస్తముగా నుండును. ఆ విధ ముగనే యీ అక్షరుని (ఈశ్వరుని) యొక్క ఆజ్ఞానువర్తులై సూర్యచంద్రులు అహోరాత్రములయందు లోకమునకు దీపములుగా వెలుగొందుచున్నారు. సాధారణ సర్వప్రాణులకు తమ ప్రకాశముచేత ఉపకరించుచున్నారు. లోకమునందు ఎత్తైన ప్రదేశమునందు విజ్ఞానవంతునిచే పెద్ద దీపములు ఉంచబడుచున్నవి. ఈ సూర్య చంద్రు లనెడి దీపములను ఎత్తైన ఆకాశమున ఉంచినవాడు ఒకడు ఉండవలెను. ఆ సూర్యచంద్రులు సకాలమున ఉదయాస్తమయములు జరుపుచు లోకప్రయోజనము నిమిత్తమై ఎవరిచేత నియమింపబడుచున్నారో అట్టి నియామకుడు గూడ ఒకడు ఉండవలయును. ఈ విధముగా సూర్యచంద్రాది జగన్నిర్మాతగను, జగన్నియామ కుడుగను ఈశ్వరుడు సిద్ధించుచున్నాడు.

[1) జగద్వ్యవస్థాప్రకాసిత్వపూర్వికా వ్యవస్థాత్వాత్ రాజ్యవ్యవస్థావత్
2) సూర్యాచంద్రమసౌ విశిష్టవిజ్ఞానవతా నిర్మితే ప్రకాశత్వాత్ ప్రదీపవత్
3) తథా తౌ నియంతృపూర్వకౌ విశిష్టచేష్టావత్వాత్ భృత్యాదివత్-ఇతి అనుమానత్రయమ్]

ఈ అక్షర పరబ్రహ్మయొక్క ఆజ్ఞ ననుసరించియే ఓ గార్గీ! ద్యావాపృథ్వులు ధరింపబడి నిలిచియున్నవి. ద్యులోకము, పృథివి సావయవములు, భిన్నస్వభావము కలవి. మఱియు, భారము వలన క్రిందికి పడవలసియుండును. కలసియున్నవి గనుక, ఎడబాటు కొంతకాలమునకు పొందవలెను. ఇదిగాక, ఈ ద్యులోక పృథ్వులను చేతనులగు దేవతలు అధిష్ఠించి యున్నారు. కనుక, స్వతంత్రములు. ఇటులయినను అవి తమ పరిధి మీరక పరమేశ్వరాజ్ఞానుసారము నిలచియున్నవి. అవి ఆవిధముగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వస్థానమున ఉండుటకు కారణము చేతనదేవతల మీద గూడ నియామకుడగు అసంసారి పరమేశ్వరుడు ఉండుటయే. లేనిచో ఆ విధముగ నుండనేరవు. 'యేన ద్యౌః ఉగ్రా పృథివీ చ దృఢా' అను మంత్రవర్ణము ద్యులోకము అగ్నిగోళములతో ఉగ్రముగాను, పృథివి దృఢముగాను ఏ పరమేశ్వరుని వలన అవస్థితమైయున్నవో ఆ యీశ్వరుని గుఱించి చెప్పుచున్నది.

[ద్యావాపృథివ్యౌ ప్రయత్నవతా విధృతే సావయవత్వేఽపి అస్ఫుటిత త్వాత్, గురుత్వేఽపి అపతితత్వాత్, సంయుక్తత్వేఽపి అవియుక్తత్వాత్, చేతనా వత్వేఽపి అస్వతంత్రత్వాచ్చ హస్తన్యస్త పాషాణాదివత్]

"ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి నిమేషా ముహూర్తా అహోరాత్రాణి అర్ధమాసాః మాసాః ఋతవ స్సంవత్సరాః ఇతి విధృతా స్తిష్ఠన్తి"

నిమేషము, ముహూర్తము, అహోరాత్రములు, అర్ధమాసములు అనగా పక్షములు, ఋతువులు, సంవత్సరములు-ఇవి కాలావయవములు. కాలమును గణించు టకు ఒక నియామకుడు ఉండవలయును. ఈ కాలము వ్యత్యయము లేక గణకునకు లోబడినట్లు పరమేశ్వరుని ఆజ్ఞచే నడచుచున్నది.

"ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి ప్రాచ్యో నద్యః స్యన్దన్తే శ్వేతేభ్యః పర్వతేభ్యః ప్రతీచ్యో అన్యాః యాం యాం చ దిశః"

ఈ అక్షరప్రశాసనము వలననే గంగాదినదులు (తూర్పుదిక్కుగా ప్రవహించు నవి) గతులు తప్పక హిమవత్పర్వతముల నుండి తూర్పుదిశగా ప్రవహించి సముద్ర ములో కలియుచున్నవి. సింధ్వాది నదములు (పడమటి దిక్కుగా ప్రవహించునవి) ప్రవహించుచున్నవి. నదీనదముల అధిష్ఠాన దేవతలు గూడ పరమేశ్వరాజ్ఞకు లోబడి భృత్యాదులవలె నియతముగా ప్రవర్తించుచున్నారు.

"ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి దదతో మనుష్యాః ప్రశంసంతి" - ఈ పరమేశ్వరుని ఆజ్ఞచేతనే దానము చేయువారిని మనుష్యులు ప్రశంసించుచున్నారు.

లోకమున కొందఱు గో హిరణ్యాది దానములను చేయుదురు. 'స్వార్థ భ్రంశోహి మూర్ఖతా' అను న్యాయము ననుసరించి వారిని తమ ధనమును పోగొట్టు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొనుటచే మూర్ఖులు అని అనవలయును కదా? అట్లు దానము చేసినవారిని వివేకవంతులు, ప్రమాణజ్ఞులు అయిన మనుష్యులే మెచ్చుకొనుచున్నారు. ఈయబడిన ధనముగాని, యిచ్చినవారు గాని, ప్రతిగ్రహము చేసినవారు (తీసికొనినవారు)గాని యీ లోకముననే కలయిక, విలయము ప్రత్యక్షముగా చూడబడుచున్నది. అనగా ఆ దాన ఫలము దృష్టమగుట లేదు. దానఫలలాభము పరలోకమునందు కలుగునది. జన్మాంతరమునందు కలుగునది. అదృష్టము కొలది దానమునకు అధికఫలము పరలోకమున పొందుచున్నారని మనుష్యులు ప్రశంసించుచున్నారు. దాతకు ఆ కర్మఫలమును కూర్చువాడు పరమేశ్వరుడై యున్నాడు. ఆయన ఫల మివ్వనిచో, లోకమున ఎవ్వరును దానము చేయరు. దానము చేసినవారిని ఇతరులు ప్రశంసింపరు.

ఇచట, పూర్వమీమాంసకులు ఈశ్వరునితో పని యేమి? యాగ హోమ దానాది కర్మజన్యమగు అపూర్వమే ఫలము నిచ్చును అనుచున్నారు. అది సరి కాదు. ఆ అపూర్వము అదృష్టము. అది ఉన్నదనుటలో ప్రమాణము లేదు. ఈశ్వరుడు గూడ దృష్టికి కనపడువాడు కాడు గనుక, ఈశ్వరుడున్నాడనుటలో గూడ ప్రమాణము లేదు గదా! అని అనరాదు. ఈశ్వరాస్తిత్వము వేదప్రమాణ సిద్ధము. ఆ యీశ్వరుని ముఖ్యముగా బోధించుటకే వేదము ప్రవృత్తమైనది. వేదము సిద్ధబ్రహ్మ (ఈశ్వర) బోధక మగుచు ప్రమాణమగుచున్నది అని యిదివఱకే నిరూపించియున్నాము. మఱియు ఆ యీశ్వరుని చేతనే దాన ఫలప్రశంస ఉపపన్నమగుచున్నది. అందువలన అర్థాపత్తి క్షీణించుటచే అపూర్వకల్పనకు అవకాశము లేదు. ఇదిగాక, లోకమున సేవాఫలము సేవ్యుని వలన లభించుచున్నది. సేవ, క్రియయై యున్నది. యాగ హోమ దానాదులు గూడ క్రియలు. అందువలన సేవ్యుడగు ఈశ్వరుని వలననే ఫలము లభించుచున్నదని చెప్పుట యుక్తము. దృష్టన్యాయమునకు వ్యతిరేకముగ అపూర్వద్వారఫలకల్పనము న్యాయ్యము కాదు. అపూర్వము ఫలము నిచ్చుననువారికి కల్పనాగౌరవము గూడ కలదు. ముందు అపూర్వము, తరువాత, దానికి ఫలదానసామర్థ్యము, పిమ్మట, ఫలమునిచ్చుట - ఈ విధముగ మూటిని కల్పింపవలసి యుండును. ఈశ్వరుని అంగీకరించిన, చాలును. ఆయన సేవ్యుడగుటచే ఫలప్రదాన సామర్థ్యమును, ఫలదానమును కల్పింపవలసిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యావశ్యకత లేదు. ఇదిగాక, ఈశ్వరునియందు అనుమానప్రమాణము పూర్వము ప్రదర్శింపబడినందున, ఈశ్వరకల్పనము గూడ అనావశ్యకము.

"యజమానం దేవాః దర్వీం పితరః అన్వాయత్తాః"-అగ్నీంద్రాది దేవతలు జీవనము కొఱకై హవిస్సుల నిచ్చు యజమానులను అనుసరించుచున్నారు. పితరులు దర్వీహోమమును ఆశ్రయించుచున్నారు. ఈ దేవతలు, పితరులు, తాము గొప్పవారై యుండియు దీనముగా మనుష్యులను హవ్య కవ్యములకై ఆశ్రయింపవలసి వచ్చుట పరమేశ్వరాజ్ఞచేతనే, అని తెలిసికొనవలెను. దర్వీహోమ మనగా దేనికిని ప్రకృతిగా గాని, వికృతిగా గాని కాక, స్వతంత్రమగు హోమము. దీనిచేత పితరులు సంతోషింతురు.

౯

"యోవా ఏతదక్షరం గార్గ్యవిదిత్వాఽస్మిల్లోకే జుహోతి ---- ---- ----
ఏతదక్షరం గార్గి విదిత్వాఽస్మాలోకా త్ప్రైతి స బ్రాహ్మణః"

ఇందువలన గూడ అక్షరతత్త్వము ఉన్నదని గ్రహింపనగును. ఏ అక్షర తత్త్వమును తెలిసికొనకపోవుటచేత, సంసారదశ నియతముగా అనువర్తించునో, ఆ అక్షరమును తెలిసికొనుటవలన సంసారబంధము నివృత్తమగును. "యదజ్ఞానాత్ ప్రవృత్తి ర్యా తద్జ్ఞానాత్ సా నివర్తతే"-అని న్యాయము. జీవుల కర్మవశము వలననే మోక్షము గూడ సిద్ధించును, అక్షరజ్ఞానముతో పని లేదు అని భావింపరాదు. ఓ గార్గీ! ఈ లోకమున అక్షరబ్రహ్మను తెలిసికొనక లోకమును, యజ్ఞమును, తపస్సును బహువర్షసహస్రములు ఆచరించినను, ఆ కర్మఫలము అంతము కలదియే యగును. భోగాంతమున, ఆ కర్మలు క్షీణించుచున్నవి. అవి నిత్యమగు మోక్షసుఖమును (సంసావిచ్ఛేదమును) ఇవ్వజాలవు. ఎవడు ఈ అక్షరతత్త్వమును తెలిసికొనక, ఈ లోకమునుండి పరలోకమున కేగునో, అతడు కృపణుడు. జ్ఞానము లేకపోవుట వలన, చేసిన కర్మఫలము ననుభవించుచు జనన మరణ పరంపరను అనుభవించు చున్నాడు. మూల్యము నొసగి క్రయము చేసిన దాసాదులు (భృత్యులు) వలె దుఃఖభాజను డగుచున్నాడు. అట్లుకాక, ఎవడు ఈ అక్షరమును తెలిసికొని, ఓ గార్గీ! యీ లోకమునుండి దేహము చాలించునో, అతడు బ్రాహ్మణుడు (బ్రహ్మవిదుడు).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అజ్ఞానజ్ఞానములచేత సంసారమోక్షములను నియమించుచువాడు ఈ అక్షరబ్రహ్మయే అయి యున్నాడు. ౧౦

> తద్వా ఏతదక్షరం గార్గి ....
> తస్మిన్ను ఖల్వక్షరే గార్గ్యాకాశ ఓతశ్చ ప్రోతశ్చేతి"

ఈ అక్షరము చేతనము అను విషయము చెప్పబడుచున్నది. కొందఱు అగ్నికి దాహకత్వప్రకాశకత్వముల వలె అచేతనమునకే యీ ప్రశాస్తృత్వము (నియామకత్వము) అని తలంచుచున్నారు. అది యుక్తము కాదు. ఓ గార్గీ! ఆ యీ అక్షరము ఎవరిచేతను చూడబడదు. తాను చూచునది అయి యున్నది. అనగా స్వప్రకాశమగు వస్తువు ఇంద్రియగ్రాహ్యము కాదు. చైతన్యస్వరూపము. అటులనే శ్రోత్రేంద్రియమునకు గోచరము కాదు. కనుక, వినబడదు. తానే వినునది. ఆ రీతిగనే మనస్సునకు గోచరము కానిది. మననశక్తి నిచ్చునది. బుద్ధికి తెలియబడదు. విజ్ఞానస్వరూపము. తానే తెలిసికొనునది. ఈ అక్షరము కంటె మఱియొకటి చూచునది లేదు. అటులనే ఈ అక్షరము కంటె తెలిసికొనునది మఱియొక వస్తువు లేదు. అచేతనమగు ప్రధానము గాని, అవ్యాకృతము మొదలుకొని పృథివీపర్యంతము, ఇదివఱకు ఉదహరింపబడిన జడవస్తువులు గాని, ప్రశాసనములు (జగన్నియామకములు) కాజాలవు.

ఓ గార్గీ! ఈ అక్షరమునందే ఆకాశము (అవ్యాకృతము) ఓతప్రోతభావముతో నున్నది. ఈ అక్షరమే సాక్షాదపరోక్షబ్రహ్మస్వరూపము. క్షుత్పిపాసాది సంసారధర్మాతీతమయిన సర్వాంతర ఆత్మస్వరూపము. ఈ అక్షరమే పరాకాష్ఠ, పర్యవసానము, ప్రాప్యము. ఇదియే పరంబ్రహ్మ. పృథివి మొదలుకొని, ఆకాశము వఱకు నున్న సత్యమైన జగత్తునకు పరమ సత్యముగా నున్నది. ౧౧

"సాహోవాచ బ్రాహ్మణా భగవన్త స్తదేవ బహుమన్యేధ్వం యదస్మాన్నమస్కారేణ ముచ్యేధ్వం న వై జాతు యుష్మాక మిమం కశ్చిద్బ్రహ్మోద్యం జేతేతి తతోహ వాచక్నవ్యుపరరామ".

అపుడు ఆ గార్గి యిట్లు పలికెను-పూజ్యులైన ఓ బ్రాహ్మణులారా! నా మాట వినుడు. నా మాటను మన్నింపుడు. ఈ యాజ్ఞవల్క్యునికి నమస్కారము చేసి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆయన అనుజ్ఞ గైకొని వెడలిపొండు. ఈయనను జయించుట మనస్సులోనయినను తలపెట్టరాదు. జయించుట యనునది అసాధ్యము. మీలో ఎవరును ఎన్నడును ఈ యాజ్ఞవల్క్యుని బ్రహ్మవాదమున జయింపజాలరు. నా ప్రశ్నలకు సమాధానము చెప్పిన యీ మహనీయుని జయించువారు ఉండరని పూర్వమే నేను చెప్పియుంటిని. ఈయన సముచితముగా సమాధానము చెప్పెను. కనుక, బ్రహ్మవాదమున యాజ్ఞవల్క్యునకు సాటి మఱియొకడు లేడు అని చెప్పి వచక్నుదుహిత యగు గార్గి తన వచనములను విరమించెను.

ఇచట, అంతర్యామి బ్రాహ్మణమున 'యం పృథివీ న వేద' 'యం సర్వాణి భూతాని న విదుః' అని చెప్పబడిన అంతర్యామి 'యే చ న విదుః' (ఎవరైతే తెలిసికొనలేకున్నారో) అని చెప్పిన క్షేత్రజ్ఞులు (జీవులు) ఇప్పుడు ఇచట 'తదేతదక్షరం' 'అదృష్టం ద్రష్టృ' అని చెప్పబడిన అక్షరము వీరు ముప్వురు చేతనులే గదా, వీరికేమైనను భేదము (విశేషధర్మము) కలదా? లేక (ఒకే తత్త్వమేనా?) ఒకరేనా? అని సందేహము కలుగుచున్నది. కొందఱు ఇట్లు వ్యాఖ్యానము చేయుచున్నారు. అక్షరపరబ్రహ్మ మహాసముద్రము వంటిది. ఆ అక్షరము యొక్క కొద్దిపాటి చలనముతో గూడిన అవస్థ అంతర్యామి, అత్యంత ప్రచలితావస్థ క్షేత్రజ్ఞుడు. ఈ క్షేత్రజ్ఞుడు అంతర్యామిని తెలిసికొనుట లేదు. ఇదిగాక, ఆ అక్షరమునకు మఱి అయిదు అవస్థలు కలవు-పిండః (వ్యక్తి), జాతి, విరాట్, సూత్రం, దైవమ్. ఈవిధముగా ఆ అక్షరబ్రహ్మకు ఎనిమిది అవస్థలు (అవయవములు అను పక్షమును చేర్చుకొనవలెను) మఱికొందఱు చెప్పుచున్నారు. ఈ అంతర్యామి, క్షేత్రజ్ఞుడు మొదలగువారు ఆ అక్షరునకు శక్తులై యున్నారు. శక్తిమంతుడు అక్షరుడు కొంతమంది యీ అంతర్యామ్యాదులను వికారములు అనుచున్నారు. కాని, యీ అవస్థా, శక్తిపక్షములు యుక్తములు కావు.

అక్షరుడు క్షుత్పిపాసాది సంసారధర్మములకు అతీతుడు. ఒకనికే సంసారిత్వము అసంసారిత్వము ఒకే సమయమున కుదరవు. అటులనే, శక్తిమత్త్వము గూడ పొసగదు. వికార, అవయవ పక్షములయందు దోషములు చతుర్థాధ్యాయము

FORWARDED FREE OF COST WITH
THE COMPLIMENTS OF THE
DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA,
NEW DELHI.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నందే ప్రదర్శింపబడినవి. కనుక, ఈ కల్పన లన్నియు అసత్యములు. కాని, వీరికి భేదము ఎట్లనిన, ఉపాధికృతము. ఉపాధుల వలన ఏర్పడినది అని చెప్పుదుము. అక్షరవస్తువు సైంధవఘనమువలె ప్రజ్ఞానఘనము. ఏకరసము, అఖండము. స్వతః అభేదము గాని, భేదముగాని లేనిది. ఉపాధుల వలననే అంతర్యామి క్షేత్రజ్ఞాది వ్యవహారము. "అపూర్వ మనపరం అనంతర మబాహ్యం అయమాత్మా బ్రహ్మ" అను శ్రుతులు అక్షరబ్రహ్మ కార్యకారణభావవర్జితము, బహిరంతర్విభాగరహితము, ఆత్మస్వరూపము అని చెప్పుచున్నవి. నిరుపాధికమగు ఆత్మ అవాఙ్మానసగోచరము ఏకము. 'నేతినేతి' అను శ్రుతులచే ప్రపంచధర్మ నిషేధముతో గ్రహింపదగినది. అవిద్యా కామ కర్మలచే దేహేంద్రియోపాధి గల ఆత్మ, సంసారి జీవుడు అని పిలువబడుచున్నాడు. నిత్యనిరతిశయ జ్ఞానశక్త్యుపాధి సంపన్నుడగు ఆత్మ అంతర్యామి అనియు, ఈశ్వరుడనియు చెప్పబడుచున్నాడు. తదుపాధివినిర్ముక్తమగు కేవల శుద్ధ స్వరూపము స్వస్వభావముచే అక్షరము, పరము అని చెప్పబడుచున్నది. అటులనే, హిరణ్యగర్భ, అవ్యాకృత, దేవతాజాతి, పిండ, మనుష్య, తిర్యక్, ప్రేతాది దేహేంద్రియోపాధులతో, ఆ నామములతో వ్యవహరింపబడుచు, ఆ రూపము కలదగుచున్నది. 'తదేజతి తన్నైజతి' అను శ్రుతిచే ఈ విధముగా వ్యాఖ్యానము చేయబడినది. ఇపుడు 'ఏష ఆత్మా' 'ఏష సర్వభూతాంతరాత్మా' 'ఏష సర్వభూతేషు గూఢః' 'తత్త్వమసి' 'అహమేవేదం సర్వమ్' 'ఆత్మైవేదం సర్వమ్' 'నాన్యోఽతోఽస్తి ద్రష్టా' మొదలగు శ్రుతులు చక్కగా సమన్వయము నొందును. తక్కిన కల్పనలయందు ఈ శ్రుతులు సమన్వితములు కావు. కనుక, ఉపాధిభేదము చేతనే వీటికి భేదము. మఱియొకవిధముగా కాదు. సర్వోపనిషత్తులయందును 'ఏకమేవాద్వితీయమ్'-అద్వితీయవస్తువు ఒక్కటే అని నిర్ధారణ చేయబడినందున, పరమార్థవస్తుస్వరూపమున ఎట్టి భేదము లేదు. అది ఏకరసము, అఖండము.

అష్టమ బ్రాహ్మణము సమాప్తము

అథ నవమం బ్రాహ్మణమ్

బ్రా. అథ హైనం విదగ్ధః శాకల్యః పప్రచ్ఛ కతి దేవా యాజ్ఞవల్క్యేతి స హైతయైవ నివిదా ప్రతిపేదే యావన్తో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వైశ్వదేవస్య నివిద్యుచ్యన్తే త్రయశ్చ త్రీచ శతా త్రయశ్చ
త్రీచ సహస్రేత్యోమితి హోవాచ కత్యేవ దేవా యాజ్ఞ
వల్క్యేతి త్రయస్త్రిగ్ంశదిత్యోమితి హోవాచ కత్యేవ
దేవా యాజ్ఞవల్క్యేతి షడిత్యోమితి హోవాచ కత్యేవ
దేవా యాజ్ఞవల్క్యేతి త్రయ ఇత్యోమితి హోవాచ కత్యేవ
దేవా యాజ్ఞనల్క్యేతి ద్వావిత్యోమితి హోవాచ కత్యేస
దేవా యాజ్ఞవల్క్య త్యధ్యర్ధ ఇత్యోమితి హోవాచ కతమే
తే త్రయశ్చ త్రీ చ శతా త్రయశ్చ త్రీ చ సహస్రేతి. ౧

సహోవాచ మహిమాన ఏవైషా మేతే త్రయస్త్రిగ్ంశ
త్త్వేవ దేవా ఇతి కతమే తే త్రయస్త్రిగ్ంశ దిత్యష్టౌ వసవ
ఏకాదశ రుద్రా ద్వాదశాదిత్యా స్త ఏకత్రిగ్ంశ దిన్ద్రశ్చైవ
ప్రజాపతిశ్చ త్రయస్త్రిగ్ంశావితి. ౨

కతమే వసవ ఇత్యగ్నిశ్చ పృథివీ చ వాయుశ్చాన్తరిక్షం
చాదిత్యశ్చ ద్యౌశ్చ చన్ద్రమాశ్చ నక్షత్రాణి చైతే వసవ
ఏతేషు హీదగ్ం వసు సర్వగ్ం హితమితి తస్మాద్వసవ ఇతి. ౩

కతమే రుద్రా ఇతి దశేమే పురుషే ప్రాణా ఆత్మైకాదశ
స్తే యదాఽస్మాచ్ఛరీరా న్మర్త్యా దుత్క్రామ న్త్యథ రోద
యన్తి తద్యద్రోదయన్తి తస్మాద్రుద్రా ఇతి. ౪

కతమ ఆదిత్యా ఇతి ద్వాదశ వై మాసాః సంవత్సర
స్యైత ఆదిత్యా ఏతేహీదగ్ం సర్వ మాదదానా యన్తి తే
యదీదగ్ం సర్వ మాదదానా యన్తి తస్మా దాదిత్యా ఇతి. ౫

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రా. కతమ ఇన్ద్రః కతమః ప్రజాపతిరితి స్తనయిత్నురేవేన్ద్రో
యజ్ఞః ప్రజాపతిరితి కతమ స్స్తనయిత్నురిత్యశనిరితి కతమో
యజ్ఞ ఇతి పశవ ఇతి. ౬

కతమే షడిత్యగ్నిశ్చ పృథివీచ వాయుశ్చాన్తరిక్షం
చాదిత్యశ్చ ద్యౌశ్చైతే షడేతే హీదగ్ం సర్వగ్ం షడితి. ౭

కతమే తే త్రయో దేవా ఇతీమ ఏవ త్రయో లోకా
ఏషు హీమే సర్వే దేవా ఇతి కతమౌ తౌ ద్వౌ దేవా
విత్యన్నంచైవ ప్రాణశ్చేతి కతమోఽధ్యర్ధ ఇతి యోఽయం
పవత ఇతి. ౮

తదాహు ర్యదయమేక ఇవైవ పవతేఽథ కథ మధ్యర్ధ ఇతి
యదస్మిన్నిదగ్ం సర్వమధ్యార్ధ్నోత్తేనాధ్యర్ధ ఇతి కతమో
ఏకో దేవ ఇతి ప్రాణ ఇతి స బ్రహ్మ త్యదిత్యాచక్షతే. ౯

పృథివ్యేవ యస్యాయతన మగ్నిర్లోకో మనో జ్యోతి ర్యో
వై తం పురుషం విద్యా త్సర్వస్యాత్మనః పరాయణగ్ం స వై
వేదితా స్యాత్, యాజ్ఞవల్క్య వేద అహం తం పురుషగ్ం
సర్వస్యాత్మనః పరాయణం యమాత్థ య ఏవాయగ్ం
శారీరః పురుషః స ఏష వదైవ శాకల్య తస్య కా దేవతే
త్యమృతమితి హోవాచ. ౧౦

కామ ఏవ యస్యాయతనగ్ం హృదయం లోకో మనో
జ్యోతి ర్యో వై తం పురుషం విద్యా త్సర్వస్యాత్మనః పరాయ
ణగ్ం స వై వేదితా స్యాత్. యాజ్ఞవల్క్య వేద వా అహం
తం పురుషగ్ం సర్వస్యాత్మనః పరాయణం యమాత్థ య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏవాయం కామమయః పురుషః స ఏష వదైవ శాకల్య తస్య కా దేవతేతి స్త్రియ ఇతి హోవాచ. ౧౧

రూపాణ్యేవ యస్యాయతనం చక్షుర్లోకో మనో జ్యోతి ర్యో వై తం పురుషం విద్యా త్సర్వస్యాత్మనః పరాయణగ్ం స వై వేదితా స్యాత్ యాజ్ఞవల్క్య వేద వా అహం తం పురుషగ్ం సర్వస్యాత్మనః పరాయణం యమాత్థ య ఏవాసా వాదిత్యే పురుషః స ఏష వదైవ శాకల్య తస్య కా దేవతేతి సత్యమితి హోవాచ. ౧౨

శం. భా. అథ హైనం విదగ్ధ శ్శాకల్యః పప్రచ్ఛ పృథివ్యాదీనాం సూక్ష్మ తారతమ్యక్రమేణ పూర్వస్య పూర్వస్యోత్తరో త్తరస్మి న్నోతప్రోతభావం కథయన్ సర్వాంతరం బ్రహ్మ ప్రకాశితవాన్. తస్య చ బ్రహ్మణో వ్యాకృతవిషయే సూత్ర భేదేషు నియంతృత్వ ముక్తమ్ వ్యాకృతవిషయే వ్యక్తతరం లిఙ్గమితి. తస్యైవ బ్రహ్మణః సాక్షాదపరోక్షత్వే నియంతవ్య దేవతాభేద సంకోచ వికాసద్వారేణాధి గంతవ్యే ఇతి తదర్థం శాకల్యబ్రాహ్మణ మారభ్యతే.

అథ హైనం విదగ్ధఇతి-నామతః. శకలస్యాపత్యం-శాకల్యః పప్రచ్ఛ-కతిసంఖ్యాకా దేవా హే యాజ్ఞవల్క్యేతి. స యాజ్ఞవల్క్యో హ-కిల ఏతయైవ - వక్ష్యమాణయా నివిదా ప్రతిపేదే సంఖ్యాం-యాం సంఖ్యాం పృష్టవాన్ శాకల్యః. యావంతః - యావత్సంఖ్యాకా దేవా వైశ్యదేవస్య శస్త్రస్య నివిది. నివిన్నామ దేవతాసంఖ్యా వాచకాని మంత్రపదాని కానిచి ద్వైశ్వదేవే శస్త్రే శస్యంతే-తాని నివిత్సంజ్ఞకాని. తస్యాం నివిది యావంతో దేవాః శ్రూయంతే-తావంతో దేవా ఇతి. కా పునస్సానివిదితి. తాని నివిత్పదాని ప్రదర్శ్యంతే-త్రయశ్చ త్రీచ శతా-త్రయశ్చ దేవా దేవానాం త్రీణిచ శతాని పునరప్యేవం-త్రయశ్చ త్రీచ సహస్రాణి, ఏతావన్తోదేవా ఇతి. శాకల్యో-ఓమ్యో మితి హోవాచ-ఏవమేషాం మధ్యమా సంఖ్యా సమ్యక్తయా జ్ఞాతా. పునస్తేషామేవ దేవానాం సఙ్కోచవిషయాం సంఖ్యాం పృచ్ఛతి కత్యేవ దేవాం యాజ్ఞవల్క్యేతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్రయుస్త్రింశత్ షట్ త్రయో ద్వావధ్యర్ధ ఏక ఇతి. దేవతాసఙ్కోచ వికాస విషయాం సఙ్ఖ్యాం పృష్ట్వా పునః సఙ్ఖ్యేయస్వరూపం పృచ్ఛతి. కతమే తే త్రయశ్చ త్రీచ శతా త్రయశ్చ త్రీచ సహస్రేతి. ౧

సహోవాచ-ఇతరః. మహిమానః-విభూతయ ఏషాం త్రయస్త్రింశతాం దేవానా మేతే-త్రయశ్చ త్రీచ శతేత్యాదయః పరమార్థతస్తు త్రయస్త్రింశత్త్వేవ దేవా ఇతి. కతమే తే త్రయస్త్రింశదితి. ఉచ్యంతే-అష్టౌ వసవ ఏకాదశ రుద్రా ద్వాదశా దిత్యా స్త ఏకత్రింశ దిన్ద్రశ్చైవ ప్రజాపతిశ్చ త్రయస్త్రింశావితి - త్రయస్త్రింశతాం పూరణౌ. ౨

కతమే వసవ ఇతి తేషాం స్వరూపం ప్రత్యేకం పృచ్ఛ్యతే. అగ్నిశ్చ పృథివీచేతి అగ్న్యాద్యా నక్షత్రాన్తా ఏతే వసవః. ప్రాణినాం కర్మఫలాశ్రయత్వేన కార్యకరణసఙ్ఘాతరూపేణ తన్నివాసత్వేన విపరిణమంతో జగదిదం సర్వం వాసయంతి వసంతిచ. తే యస్మాద్వాసయంతి-తస్మాద్వసవ ఇతి. ౩

కతమే రుద్రా ఇతి. దశ ఇమే పురుషే కర్మబుద్ధీన్ద్రియాణి-ప్రాణాః ఆత్మా మన ఏకాదశ-ఏకాదశానాం పూరణః. త ఏతే ప్రాణా యదా అస్మాచ్ఛరీరా న్మర్త్యాత్ప్రాణినాం కర్మఫలోపభోగక్షయే ఉత్క్రామంతి-అథ-తదా రోదయంతి. తత్-తత్ర యస్మాద్రోదయంతి తే సంబన్ధినః-తస్మా ద్రుద్రా ఇతి. ౪

కతమ ఆదిత్యా ఇతి. ద్వాదశ వై మాసాః సంవత్సరస్య కాలస్యావయవాః ప్రసిద్ధా ఏతే ఆదిత్యాః. కథం. ఏ తేహి-యస్మాత్పునః పునః పరివర్తమానాః ప్రాణినా మాయూంషి కర్మఫలం చాదదానాః-గృహ్ణంతః. ఉపాదదతో యంతి - గచ్ఛంతి. యస్మాదేవ మిదం సర్వ మాదదానా యంతి-తస్మాదాదిత్యా ఇతి. ౫

కతమ ఇన్ద్రః కతమః ప్రజాపతిరితి. స్తనయిత్నురేవేన్ద్రో యజ్ఞః ప్రజాపతి రితి. కతమః స్తనయిత్నురితి. అశనిరితి అశనిః-వజ్రం వీర్యం బలం యత్ప్రాణినః ప్రమాపయతి. స ఇన్ద్రః-ఇన్ద్రస్య హి తత్కర్మ. కతమో యజ్ఞ ఇతి. పశవ ఇతి యజ్ఞస్య హి సాధనాని పశవః. యజ్ఞస్యారూపత్వా త్పశుసాధనాశ్రయత్వాచ్చ పశవో యజ్ఞ ఇత్యుచ్యతే. ౬

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కతమే షడితి. తఏవాగ్న్యాదయో వసుత్వేన పఠితాః చన్ద్రమసం నక్షత్రాణి చ వర్జయిత్వా షడ్భవంతి-షట్సంఖ్యావిశిష్టాః. ఏతే హి-యస్మాత్ త్రయస్త్రింశదాది యదుక్తం ఇదం సర్వమేత ఏవ షడ్భవంతి. సర్వోహి వస్వాదివిస్తర ఏతేష్వేవ షట్స్వంతర్భవతీత్యర్థః. ౭

కతమే తే త్రయో దేవా ఇతి. ఇమ ఏవ త్రయో లోకా ఇతి పృథివీమగ్నిం చైకీకృత్యైకో దేవః. అన్తరిక్షం వాయుం చైకీకృత్య ద్వితీయః. దివమాదిత్యం చైకీకృత్య తృతీయః. త ఏవ త్రయో దేవా ఇతి. ఏషుహి-యస్మాచ్చ త్రిషు దేవేషు సర్వే దేవా అన్తర్భవన్తి-తేవై త ఏవ దేవా స్త్రయ ఇత్యేష నైరుక్తానాం కేషాంచి త్పక్షః. కతమౌ తౌ ద్వౌ దేవావితి. అన్నంచైవ ప్రాణశ్చైతౌ ద్వౌ దేవౌ. అనయో స్సర్వేషా ముక్తానా మన్తర్భావః. కతమోఽధ్యర్ధ ఇతి. యోఽయం పవతే-వాయుః. ౮

తత్రాహుః-చోదయన్తి. యదయం వాయురేక ఇవైవ-ఏక ఏవ పవతే - అథ కథ మధ్యర్ధ ఇతి. యదస్మిన్నిదం సర్వమధ్యార్ధ్నోత్ - అస్మిన్వాయౌ సతీదం సర్వ మధ్యార్ధ్నోత్-అధిబుద్ధిం ప్రాప్నోతి. తేనాధ్యర్ధ ఇతి. కతమ ఏకో దేవ ఇతి. ప్రాణ ఇతి. సః ప్రాణో బ్రహ్మ-సర్వదేవాత్మకత్వాన్మహత్ - బ్రహ్మ. త్యదిత్యా చక్షతే త్యదితి తద్బ్రహ్మ ఆచక్షతే పరోక్షాభిధాయకేన శబ్దేన. దేవానా మేతదేకత్వం నానాత్వం చ. అనన్తానాం దేవానాం నివితసఙ్ఖ్యావిశిష్టేష్వన్తర్భావః. తేషామపి త్రయస్త్రింశదాదిషూత్తరోత్తరేషు-యావదేకస్మిన్ప్రాణే. ప్రాణస్యైవచైకస్య సర్వోఽనన్తసఙ్ఖ్యాతో విస్తరః. ఏవ మేకశ్చానన్తశ్చ అవాన్తరసఙ్ఖ్యావిశిష్టశ్చ ప్రాణ ఏవ. తత్రచ దేవస్యైకస్య నామ రూప కర్మ గుణశక్తిభేదోఽధికారభేదాత్. ౯

ఇదానీం తస్యైవ ప్రాణస్య బ్రహ్మణః పున రష్టధా భేద ఉపదిశ్యతే. పృథివీ ఏవ యస్య-దేవస్యాయతనం-ఆశ్రయః. అగ్నిర్లోకో యస్య-లోకయత్యనేనేతి లోకః పశ్యతీతి అగ్నినా పశ్యతీత్యర్థః. మనో జ్యోతిః-మనసా జ్యోతిషా సఙ్కల్ప వికల్పాదికార్యం కరోతి యః-సోఽయం మనో జ్యోతిః. పృథివీశరీరోఽగ్ని దర్శనో మనసా సఙ్కల్పయితా పృథివ్యభిమానీ కార్యకరణసఙ్ఘాతవాన్ దేవ ఇత్యర్థః. స ఏవంవిశిష్టం వై తం పురుషం యో విద్యాత్-విజానీయాత్, సర్వస్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆత్మనః-ఆధ్యాత్మికస్య కార్యకరణసఙ్ఘాతస్యాత్మనః-పరమయనం-పర ఆశ్రయః తం పరాయణమ్. మాతృజేన త్వఙ్మాంస రుధిరరూపేణ క్షేత్రస్థానీయేన బీజస్థానీయస్య పితృజస్యాస్థి మజ్జా శుక్రరూపస్య పరమయనం కరణాత్మనశ్చ. సవై వేదితా స్యాత్-య ఏతదేవం వేత్తి-సవై వేదితా-పణ్డితః స్యా దిత్యభిప్రాయః. యాజ్ఞవల్క్య! త్వం తమజానన్నేవ పణ్డితాభిమానీత్యభిప్రాయః.

యది తద్విజ్ఞానే పాణ్డిత్యం లభ్యతే-వేద వా అహం తం పురుషం సర్వస్యాత్మనః పరాయణం-యమాత్థ-యం కథయసి. తమహం వేద-తత్ర శాకల్యస్య వచనం చ ద్రష్టవ్యమ్. యది త్వం వేత్థ తం పురుషం-బ్రూహి కిం విశేషణోఽసౌ. శృణు యద్విశేషణః సః. య ఏవాయం శారీరః-పార్థివోఽంశః. శరీరే భవశ్శారీరః. మాతృజ కోశత్రయరూప ఇత్యర్థః. స ఏష దేవః-యస్త్వయా పృష్టో హే శాకల్య! కిం త్వస్తి తత్ర వక్తవ్యం విశేషణాన్తరం-తద్వసైవ - పృచ్ఛేత్యర్థః. హే శాకల్య! స ఏవం ప్రకోపితోఽమర్షవశగ ఆహ-తోత్రార్దితఇవ గజః తస్య-దేవస్య శారీరస్య కా దేవతా-యస్మాన్నిష్పద్యతే యః-సా తస్య దేవతేత్యస్మిన్ప్రకరణే వివక్షితః. అమృతమితి హోవాచ అమృతమితి-యో భుక్తస్యాన్నస్య రసో మాతృజస్య లోహితస్య నిష్పత్తేర్హేతుః. తస్మాద్ధ్యన్నరసా ల్లోహితం నిష్పద్యతే స్త్రియాం శ్రితం తతశ్చ లోహితమయం శరీరం బీజాశ్రయమ్. సమానమన్యత్. ౧౦

కామ ఏవ యస్యాయతనమ్. స్త్రీవ్యతికరాభిలాషః కామః, కామశరీర ఇత్యర్థః. హృదయం లోకః. హృదయేన-బుద్ధ్యా పశ్యతి. య ఏవాయం కామమయః పురుషః-అధ్యాత్మమపి కామమయ ఏవ. తస్య కా దేవతేతి. స్త్రియ ఇతి హోవాచ స్త్రీతోహి కామస్య దీప్తి ర్జాయతే. ౧౧

రూపాణ్యేవ యస్యాయతనమ్. రూపాణి-శుక్లకృష్ణాదీని. య ఏవాసావాదిత్యే పురుషః సర్వేషాం హి రూపాణాం విశిష్టం కార్య మాదిత్యే పురుషః. తస్య కా దేవతేతి. సత్యమితి హోవాచ సత్యమితి చక్షురుచ్యతే. చక్షుషోహ్యధ్యాత్మత ఆదిత్యస్యాధిదైవతస్య నిష్పత్తిః. ౧౨

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యాజ్ఞవల్క్య శాకల్య సంవాదము :

"అథ హైనం విదగ్ధః శాకల్యః పప్రచ్ఛ కతి దేవా యాజ్ఞవల్క్యేతి ---- ----
కతమే తే త్రయశ్చ త్రీ చ శతా త్రయశ్చ త్రీచ సహస్రేతి"

భా. ప్ర. పూర్వము పృథివి మొదలగువానికి సూక్ష్మతారతమ్యక్రమముతో పూర్వ పూర్వము ఉత్తరోత్తరమునందు ఓతప్రోత భావముతో నున్నదని చెప్పుచు, సర్వాంతరము బ్రహ్మ అని తెలియచేయబడెను. ఆ బ్రహ్మకు నామరూపవ్యాకృతమగు ద్వైతప్రపంచమున పృథివ్యాది సూత్రభేదముల (విశేషరూపముల) యందు నియంతృత్వము చెప్పబడినది. అవ్యాకృతము గూడ నియామ్యమైనను, పృథివ్యాదులయందు ఆ నియామ్యత్వమును స్పష్టముగా గ్రహించుటకు వీలున్నది. అందువలన, వ్యాకృత పృథివ్యాదులయందే నియంతృత్వము చూపబడినది. ఇపుడు 'యత్సాక్షా దపరోక్షాద్బ్రహ్మ' అని బ్రహ్మకు చెప్పిన సాక్షాదపరోక్షత్వములు అనగా అవ్యవహితత్వ, ముఖ్యత్వములు దేవతాభేద సంకోచవికాసముల ద్వారా తెలిసికొనదగి యున్నవి. కనుక, అందుకొఱకై శాకల్యబ్రాహ్మణము ఆరంభింపబడుచున్నది.

నియామ్యులగు పృథివ్యాది దేవతలు సంగ్రహింపబడగ, ప్రాణ (హిరణ్యగర్భ) స్వరూపులు గనుక, ఒకే ప్రాణదేవత అనేకదేవతారూపములు ధరించినదని భావము. ప్రత్యేకరూపములతో ఆ దేవతలు అనంతులు. ఇదియే వికాసము. ఈవిధముగ (సంకోచ వికాసముల ద్వారా) బ్రహ్మయొక్క సాక్షాదపరోక్షత్వములు తెలియజేయబడుచున్నవి.

గార్గి ప్రశ్ననిర్ణయానంతరము శకలపుత్రుడగు విదగ్ధుడు యాజ్ఞవల్క్యుని ప్రశ్నించెను. ఓ యాజ్ఞవల్క్య ! దేవతలు ఎందఱు ? అంత యాజ్ఞవల్క్యుడు వైశ్వదేవ శస్త్రమున దేవతాసంఖ్యావాచక పదములయందు ఎందఱు చెప్పబడిరో, అందఱు దేవతలు అని చెప్పెను. అచట 'త్రయశ్చ త్రీచ శతా త్రయశ్చ త్రీచ సహస్రా' అని చెప్పబడియున్నది. కనుక, మూడువేల మూడువందల యాఱు (3,306) అని ప్రత్యుత్తర మీయగా, శాకల్యుడు 'ఓ మితి హోవాచ' యని అంగీకరించెను.

A3-19

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మరల, ఓ యాజ్ఞవల్క్యా! సంగ్రహముగా ఆ దేవతలెందరో చెప్పుమనెను. 'త్రయస్త్రింశత్'-ముప్పదిముగ్గురు (33) అని యాజ్ఞవల్క్యుడు చెప్పెను. ఆ సమాధానమును శాకల్యుడు అంగీకరించుచు, ఇంకను సంగ్రహించి చెప్పుమనెను. అపుడు ఆయన షట్ సంఖ్యాకులు (6) అనెను. ఇట్లే, మరల సంగ్రహించి చెప్పుమనగా ముగ్గురు అని చెప్పెను. ఇంకను, సంగ్రహించి చెప్పు మనగా ఇద్దరు అని చెప్పెను. మరల ప్రశ్నింపగా 'అధ్యర్ధః' (ఒకటిన్నర) అని చెప్పెను. మరల శాకల్యుడు ఇంకను సంగ్రహించి చెప్పుమనగా 'ఏక ఇతి' ఒక్కడు అని యాజ్ఞవల్క్యుడు ప్రత్యుత్తరమిచ్చెను. శాకల్యుడు అంగీకరించెను. కాని, మరల ఆ 3,306 గురు ఎవరు? అని శాకల్యుడు ప్రశ్నించెను. ౧

"సహోవాచ మహిమాన ఏవైషామేతే ....
ఏకత్రిగ్ంశ దిన్త్వేవ ప్రజాపతిశ్చ త్రయస్త్రిగ్ంశావితి"-

యాజ్ఞవల్క్యుడు ఇటుల చెప్పెను. వీరు (3,306 దేవతలు) ముప్పది మూడు దేవతల యొక్క విభూతులై యున్నారు. అనగా, ఆ ముప్పదిముగ్గురు దేవతలు ఇన్ని రూపములను ధరించిరి. ఆ ముప్పదిముగ్గురు దేవతలు ఎవరనగా, వసువులు ఎనమండ్రు, రుద్రులు పదకొండుగురు, ఆదిత్యులు పండ్రెండుగురు మొత్తము వీరు ముప్పది యొక్కరు. ఇంద్రుడు ప్రజాపతి కలసి ముప్పదిముగ్గురని తెలియుము. ౨

"కతమే వసవ ఇత్యగ్నిశ్చ పృథివీ చ వాయుశ్చాన్తరిక్షం చాదిత్యశ్చ ద్యౌశ్చ చన్ద్రమాశ్చ నక్షత్రాణి చైతే వసవ ఏతేషు హీదం వసు సర్వగ్ం హితమితి తస్మాద్వసవ ఇతి"-

ఆ అష్టవసువులు ఎవరనగా, అగ్ని, పృథివి, వాయువు, అంతరిక్షము, ఆదిత్యుడు, ద్యులోకము, చంద్రుడు, నక్షత్రములు అయియున్నారు. వీరే వసువులు. ప్రాణులకు కర్మఫల మనుభవించుటకు దేహేంద్రియసంఘాతరూపముగా పరిణామము చెంది, ఈ జగత్తును ఆశ్రయించియున్నారు, తాము అక్కడ నివసించుచున్నారు. ౩

"కతమే రుద్రా ఇతి దశమే పురుషే ప్రాణా ఆత్మైకాదశ స్తే యదాఽస్మాచ్ఛరీరా న్మర్త్యా దుత్క్రామ న్త్యథ రోదయ న్తి తద్యద్రోదయ న్తి తస్మాద్రుద్రా ఇతి".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ ఏకాదశ రుద్రులు ఎవరు? అని ప్రశ్నింపగా 'దశమే పురుషే ప్రాణా ఆత్మా ఏకాదశ' శరీరమున పంచకర్మేంద్రియములు, పంచజ్ఞానేంద్రియములు, మనస్సు వీరు మొత్తము ఏకాదశ రుద్రులు అని తెలియవలయును. ఆ యీ ప్రాణములు కర్మఫలోపభోగము విరతమయినపుడు ఈ శరీరమునుండి లేచి వెడలును. అప్పుడు బంధు పుత్ర మిత్రాదులను రోదింపజేయును. గనుక, వానికి రుద్రులు అని పేరు వచ్చెను. ౪

"కతమ ఆదిత్యా ఇతి ద్వాదశ వై మాసాః సంవత్సరస్యైత ఆదిత్యా ఏతే హీదగ్ం సర్వ మాదదానా యన్తి తే యదీదగ్ం సర్వమాదదానా యన్తి తస్మా దాదిత్యా ఇతి"

ఆదిత్యు లెవ్వరు అని ప్రశ్నింపగా, సంవత్సరమునకు గల ద్వాదశ మాసములు ద్వాదశాదిత్యులై యున్నారు. ప్రాణుల ఆయుర్దాయమును, కర్మ ఫలమును గ్రహించుచు పోవుచున్నవి గనుక, పండ్రెండు మాసములు ఈ ఆదిత్య సంజ్ఞతో నొప్పారుచున్నవి. ౫

"కతమ ఇన్ద్రః కతమః ప్రజాపతిరితి స్తనయిత్నురేవేన్ద్రో యజ్ఞః ప్రజాపతి రితి కతమ స్తనయిత్ను రిత్యశనిరితి కతమో యజ్ఞ ఇతి పశవ ఇతి"

"కతమే షడిత్యగ్నిశ్చ పృథివీ చ వాయుశ్చాన్తరిక్షం చాదిత్యశ్చ ద్యౌశ్చైతే షడేతే హీదగ్ం సర్వగ్ం షడితి"

"కతమే తే త్రయో దేవా ఇతీమ ఏవ త్రయో లోకా ఏషు హీమే సర్వే దేవా ఇతి కతమౌ తౌ ద్వౌ దేవావిత్యన్నం చైవ ప్రాణశ్చేతి కతమోఽధ్యర్ధ ఇతి యోఽయం పవత ఇతి"

"తదాహు ర్యదయమేక ఇవైవ పవతేఽథ కథమధ్యర్ధ ఇతి యదస్మిన్నిదగ్ం సర్వ మధ్యార్ధ్నోత్తేనాధ్యర్ధ ఇతి కతమ ఏకో దేవ ఇతి ప్రాణ ఇతి స బ్రహ్మ త్యదిత్యాచక్షతే"

ఇంద్రుడెవరు? ప్రజాపతి ఎవరు? అని ప్రశ్నింపగా, స్తనయిత్నువే ఇంద్రుడు, యజ్ఞమే ప్రజాపతి. స్తనయిత్ను వనగా అశని. అనగా వీర్యము, బలము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యజ్ఞ మేదనగా, పశువులు. సాధనములగుటచే పశువులే యజ్ఞముగా పేర్కొన
బడినవి. ౬

ఆఱుగురు దేవత లెవరనగా, అగ్ని, పృథివి, వాయు, అంతరిక్ష, ఆదిత్య,
ద్యులోకములు. ౭

ఆ ముగ్గురు దేవత లెవ్వరనగా, మూడు లోకములు-పృథివి (అగ్నితో కలసి), అంతరిక్షము (వాయువుతో కలసి), ద్యులోకము (ఆదిత్యునితో కలసి) నిరుక్తానుసారులు ఈ ముప్పరు దేవతలను పేర్కొందురు. ఇద్దరు దేవత లెవ్వ
రనగా, అన్నము, ప్రాణము. అధ్యర్థ మేదనగా, వీచునట్టి గాలి. ౮

వాయువు ఒక్కడే అయి యుండగా 'అధ్యర్ధ' మనుట ఎట్లు? అని ప్రశ్న. ఇచట అధ్యర్థమనగా, సగముతో కూడిన ఒకటి అని కాదు. వాయువునందు జగత్తు అధికముగా వృద్ధిపొందుచున్నది గనుక, అధ్యర్ధము అని పిలువబడినది. ఆ ఒక్క దేవుడు ఎవరనగా, ప్రాణదేవత (హిరణ్యగర్భుడు) అయి యున్నది. ఆ ప్రాణ దేవతయందే నామ రూప కర్మ, గుణ, శక్తిభేదముచే వివిధరూపముల నొందిన దేవతలు అంతర్భవించుచున్నారు. ఆ ప్రాణమును బ్రహ్మ, త్యత్, అని వ్యవహ
రించుచున్నారు. ౯

"పృథివ్యేవ యస్యాయతన మగ్ని ర్లోకో మనో జ్యోతి ర్యోవై తం పురుషం .... పురుషః స ఏష వదైవ శాకల్య తస్య కా దేవతేత్యమృత మితి హోవాచ"

ఇప్పుడు ఆ ప్రాణబ్రహ్మకు మరల ఎనిమిది భేదములు చెప్పబడుచున్నవి.

ఏ దేవునికి (ప్రాణమునకు) పృథివి ఆశ్రయమై యున్నదో, అగ్ని లోకమై యున్నదో (అగ్ని ద్వారా చూచుచున్నాడు), మనస్సు అను జ్యోతిస్సుతో సంకల్ప వికల్పాది కార్యములను చేయుచున్నాడో, ఆ యీ పురుషుని దేహేంద్రియ సంఘాత మునకు ఆశ్రయముగా తెలిసికొనునో, తల్లివలన కలుగు త్వక్, మాంస, రుధిరము లకు, తండ్రివలన కలుగు అస్థి, మజ్జా, శుక్రములకు మిక్కిలి ఆశ్రయమైయున్నదో, ఆ యీ ప్రాణదేవతను ఎవరు తెలిసికొనునో, 'స వై వేదితా స్యాత్' - అతడు నిజమైన పండితుడు. యాజ్ఞవల్క్య! నేను ఆ దేహేంద్రియసంఘాతమునకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరమాశ్రయమగు ప్రాణదేవతను ఎఱుగుదును. నీవు ఎఱుగుదువా? అని శాకల్యుడు ప్రశ్నింపగా ఆ శారీరపురుషుని గుఱించి శాకల్యా! నాకు తెలియును అని యాజ్ఞవల్క్యుడు చెప్పెను. 'కా దేవతా తస్య' ఆ ప్రాణమునకు దేవత ఎవ్వరు? అని శాకల్యుడు మరల ప్రశ్నించెను. "అమృతమితి హోవాచ"-అమృతము అని యాజ్ఞవల్క్యుడు సమాధానము చెప్పెను. ౧౦

"కామ ఏవ యస్యాయతనగ్ం హృదయం లోకో ....
శాకల్య తస్య కా దేవతేతి స్త్రియ ఇతి హోవాచ"

ఎవనికి కామమే (స్త్రీసంపర్కాభిలాష) ఆశ్రయమో, హృదయము లోకమై యున్నదో, ఎవడు మనస్సును జ్యోతిగా కలిగియున్నాడో, అట్టి కామమయ పురుషునకు దేవత ఎవ్వరు? అని ప్రశ్నింపగా, స్త్రీలు అని యాజ్ఞవల్క్యుడు ప్రత్యుత్తరమిచ్చెను. ౧౧

"రూపాణ్యేవ యస్యాయతనం చక్షుర్లోకో ---- ---- ----
స ఏష వదైవ శాకల్య తస్య కా దేవతేతి సత్యమితి హోవాచ"

శుక్లకృష్ణాది రూపములు ఎవనికి ఆశ్రయమో, చక్షుస్సు లోకమో, మనస్సు జ్యోతియో, అట్టి పురుషుని నేను ఎఱుగుదును. యాజ్ఞవల్క్యా! నీ వెఱుగుదువా? అని ప్రశ్నింపగా, అతడు ఆదిత్యపురుషుడై యున్నాడు. సత్యము (చక్షుస్సు) అతనికి దేవత అయి యున్నది అని యాజ్ఞవల్క్యుడు చెప్పెను.

బ్రా. ఆకాశ ఏవ యస్యాయతనగ్ం శ్రోత్రం లోకో మనో జ్యోతి ర్యో వై తం పురుషం విద్యా త్సర్వస్యాత్మనః పరాయణగ్ం స వై వేదితా స్యాత్ యాజ్ఞవల్క్య వేద వా అహం తం పురుషగ్ం సర్వస్యాత్మనః పరాయణం యమాత్థ య ఏవాయగ్ం శ్రోత్రః ప్రాతిశ్రుత్కః పురుషః ఏష ఏదైవ శాకల్య తస్య కా దేవతేతి దిశ ఇతి హోవాచ. ౧౩

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రా. తమ ఏవ యస్యాయతనగ్ం హృదయం లోకో మనో జ్యోతి ర్యో వై తం పురుషం విద్యా త్సర్వస్యాత్మనః పరాయణగ్ం స వై వేదితా స్యాత్ యాజ్ఞవల్క్య వేద వా అహం తం పురుషగ్ం సర్వస్యాత్మనః పరాయణం యమాత్థ య ఏవాయం ఛాయామయః పురుషః స ఏష వదైవ శాకల్య తస్య కా దేవతేతి మృత్యురితి హోవాచ. ౧౪

రూపాణ్యేవ యస్యాయతనం చక్షు ర్లోకో మనో జ్యోతి ర్యో వై తం పురుషం విద్యా త్సర్వస్యాత్మనః పరాయణగ్ం వేదితా స్యాత్ యాజ్ఞవల్క్య వేద వా అహం తం పురుషగ్ం సర్వస్యాత్మనః పరాయణం యమాత్థ య ఏవాయ మాదర్శే పురుషః స ఏష వదైవ తస్య కా దేవతేత్యసురితి హోవాచ. ౧౫

ఆప ఏవ యస్యాయతనగ్ం హృదయం లోకో మనో జ్యోతి ర్యో వై తం పురుషం విద్యాత్సర్వస్యాత్మనః పరాయణగ్ం స వై వేదితా స్యాత్ యాజ్ఞవల్క్య వేద వా అహం తం పురుషగ్ం సర్వస్యాత్మనః పరాయణం యమాత్థ య ఏవాయ మప్సు పురుషః స ఏష వదైవ శాకల్య తస్య కా దేవతేతి వరుణ ఇతి హోవాచ. ౧౬

రేత ఏవ యస్యాయతనగ్ం హృదయం లోకో మనో జ్యోతి ర్యో వై తం పురుషం విద్యా త్సర్వస్యాత్మనః పరాయణగ్ం స వై వేదితా స్యా ద్యాజ్ఞవల్క్య వేద వా అహం తం పురుషగ్ం సర్వస్యాత్మనః పరాయణం యమాత్థ య ఏవాయం పుత్రమయః పురుషః స ఏష వదైవ శాకల్య తస్య కా దేవతేతి ప్రజాపతిరితి హోవాచ. ౧౭

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రా. శాకల్యేతి హోవాచ యాజ్ఞసల్క్యస్త్వాగ్ం స్విదిమే బ్రాహ్మణా అంగారావక్షయణ మక్రతా 3 ఇతి. ౧౮

యాజ్ఞవల్క్యేతి హోవాచ శాకల్యో యదిదం కురుపాఞ్చాలానాం బ్రాహ్మణా నత్యవాదీః కిం బ్రహ్మ విద్వానితి దిశో వేద స దేవా స్సప్రతిష్ఠా ఇతి యద్దిశో వేత్థ స దేవా స్సప్రతిష్ఠాః. ౧౯

కిం దేవతోఽస్యాం ప్రాచ్యాం దిశ్యసీత్యాదిత్యదేవత ఇతి స ఆదిత్యః కస్మిన్ ప్రతిష్ఠిత ఇతి చక్షుషీతి కస్మిన్ను చక్షుః ప్రతిష్ఠితమితి రూపేష్వితి చక్షుషా హి రూపాణి పశ్యతి కస్మిన్ను రూపాణి ప్రతిష్ఠితానీతి హృదయ ఇతి హోవాచ యస్మాద్ధృదయేన హి రూపాణి ప్రతిష్ఠితాని భవన్తీత్యేవమేవైతద్యాజ్ఞసల్క్య. ౨౦

కిం దేవతోఽస్యాం దక్షిణాయాం దిశ్యసీతి యమదేవత ఇతి స యమః కస్మిన్ప్రతిష్ఠిత ఇతి యజ్ఞ ఇతి కస్మిన్ను యజ్ఞః ప్రతిష్ఠిత ఇతి దక్షిణాయామితి కస్మిన్ను దక్షిణా ప్రతిష్ఠితేతి శ్రద్ధాయామితి యదా హ్యేవ శ్రద్ధత్తేఽథ దక్షిణాం దదాతి శ్రద్ధాయాగ్ం హ్యేవ దక్షిణా ప్రతిష్ఠితేతి కస్మిన్ను శ్రద్ధా ప్రతిష్ఠితేతి హృదయ ఇతి హోవాచ హృదయేన హి శ్రద్ధాం జానాతి హృదయే హ్యేవ శ్రద్ధా ప్రతిష్ఠితా భవతీత్యేవమేవైతద్యాజ్ఞవల్క్య. ౨౧

శం. భా. ఆకాశ ఏవ యస్యాయతనమ్. య ఏవాయం శ్రోత్రే భవః - శ్రౌతః. తత్రాపి ప్రతిశ్రవణవేలాయాం విశేషతో భవతీతి ప్రాతిశ్రుత్కః. తస్య కా దేవతేతి. దిశ ఇతి హోవాచ దిగ్భ్యోహ్యసావాధ్యాత్మికో నిష్పద్యతే. ౧౩

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం. భా. తమఏవ యస్యాయతనమ్. తమ ఇతి-శార్వరాద్యన్ధకారో గృహ్యతే. అధ్యాత్మం ఛాయామయః-అజ్ఞానమయః పురుషః. తస్య కా దేవతేతి. మృత్యురితి హోవాచ మృత్యురధిదైవతం తస్య నిష్పత్తికారణమ్. ౧౪

రూపాణ్యేవ యస్యాయతనమ్. పూర్వం సాధారణాని రూపాణ్యుక్తాని-ఇహ తు ప్రకాశకాని విశిష్టాని రూపాణి గృహ్యన్తే. రూపాయతనస్య దేవస్య విశేషాయతనం ప్రతిబిమ్బాధార మాదర్శాది. అసురితి హోవాచ తస్య ప్రతిబిమ్బాఖ్య స్వరూపస్య నిష్పత్తిరసోః ప్రాణాత్. ౧౫

ఆప ఏవ యస్యాయతనమ్. సాధారణాః సర్వా ఆప ఆయతనమ్. వాపీతటాకాద్యాశ్రయాస్వప్సు విశేషావస్థానమ్. తస్య కా దేవతేతి. వరుణ ఇతి వరుణాత్సఙ్ఘాతకర్త్ర్యోఽధ్యాత్మ మాప ఏవ వాప్యాద్యపాం నివృత్తికారణమ్. ౧౬

రేత ఏవ యస్యాయతనమ్. య ఏవాయం పుత్రమయః విశేషాయతనం రేత ఆయతనస్య. పుత్రమయ ఇతి చాస్థి మజ్జా శుక్రాణి పితుర్జాతాని. తస్య కా దేవతేతి. ప్రజాపతిరితి హోవాచ ప్రజాపతిః - పితోచ్యతే. పితృతో హి పుత్రస్యోత్పత్తిః. ౧౭

అష్టధా దేవలోకపురుషభేదేన త్రిధా త్రిధాఽఽత్మానం విభజ్యావస్థిత ఏకైకో దేవః ప్రాణ ఏవోపాసనార్థం వ్యపదిష్టః. అధునా దిగ్విభాగేన పఞ్చధా ప్రవిభక్తస్యాత్మ న్యుపసంహారార్థ మాహ. తూష్ణీభూతం శాకల్యం యాజ్ఞవల్క్య గ్రహేణేవావేశయన్నాహ-శాకల్యేతిహోవాచ యాజ్ఞవల్క్యః. త్వాం. స్విదితి వితర్కే. ఇమే నూనం బ్రాహ్మణా అఙ్గారావక్షయణం-అఙ్గారా అవక్షీయన్తే యస్మిన్సందంశాదౌ తదఙ్గారావక్షయణమ్. తన్నూనం త్వామక్రత-కృతవన్తో బ్రాహ్మణాః. త్వంతు తన్న బుధ్యసే ఆత్మానం మయా దహ్యమాన మిత్యభిప్రాయః. ౧౮

యాజ్ఞవల్క్యేతిహోవాచ శాకల్యః యదిదం కురుపాఞ్చాలానాం బ్రాహ్మణానత్యవాదీః-అత్యుక్తవానసి స్వయం భీతాస్త్వా మఙ్గారావక్షయణం కృతవన్త ఇతి. కిం బ్రహ్మ విద్వాన్ సన్నేవ మధిక్షిపసి బ్రాహ్మణాన్. యాజ్ఞవల్క్య ఆహ - బ్రహ్మ విజ్ఞానం తావదిదం మమ. కిం తత్. దిశో వేద-దిగ్విషయం విజ్ఞానం జానే. తచ్చ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న కేవలం దిశ ఏవ-సదేవాః-దేవైస్సహ దిగధిష్ఠాతృభిః, కించ-సప్రతిష్ఠాః - ప్రతిష్ఠాభిశ్చ సహ. ఇతర ఆహ-యత్-యది దిశో వేత్థ సదేవాః సప్రతిష్ఠా ఇతి - సఫలం యది విజ్ఞానం త్వయా ప్రతిజ్ఞాతమ్. ౧౯

కిం దేవతః-కా దేవతా అస్య తవ దిగ్భూతస్య. అసౌ హి యాజ్ఞవల్క్యః హృదయ మాత్మానం దిక్షు పఞ్చధా విభక్తం దిగాత్మభూతం తద్ద్వారేణ సర్వం జగదాత్మత్వేనోపగమ్యాహమస్మి దిగాత్మేతి వ్యవస్థితః పూర్వాభిముఖః - సప్రతిష్ఠా వచనాత్. యథా యాజ్ఞవల్క్యస్య ప్రతిజ్ఞా-తథైవ పృచ్ఛతి. కిందేవత స్త్వమస్యాం దిశ్యసీతి. సర్వత్ర హి వేదే యాం యాం దేవతా ముపాస్తే-ఇహైవ తద్భూత స్తాం ప్రతిపద్యత ఇతి. తథా చ వక్ష్యతి దేవో భూత్వా దేవానప్యే'తీతి.'అస్యాం ప్రాచ్యాం కా దేవతా దిగాత్మన స్తవాధిష్ఠాత్రీ-కయా దేవతయా త్వం ప్రాచీదిగ్రూపేణ సమ్పన్న ఇత్యర్థః. ఇతర ఆహ-ఆదిత్యదేవత ఇతి ప్రాచ్యాం దిశి మమాదిత్యో దేవతా - సో௨హ మాదిత్యదేవతః సదేవా ఇత్యేతదుక్తమ్. సప్రతిష్ఠా ఇతి తు వక్తవ్య మిత్యాహ-స ఆదిత్యః కస్మిన్ప్రతిష్ఠిత ఇతి. చక్షుషీతి అధ్యాత్మన శ్చక్షుష ఆదిత్యో నిష్పన్న ఇతి హి మన్త్రబ్రాహ్మణవాదాః 'చన్ద్రమా మనసో జాత శ్చక్షో స్సూర్యః' ఇత్యాదయః. కార్యం హి కారణే ప్రతిష్ఠితం భవతి. కస్మిన్ను చక్షుః ప్రతిష్ఠితమితి. రూపేష్వితి రూపగ్రహణాయ హి రూపాత్మకం చక్షుః రూపేణ ప్రయుక్తమ్. యైర్హి రూపైః ప్రయుక్తం-తైరాత్మగ్రహణాయారబ్ధం చక్షుః. తస్మాత్సాదిత్యం చక్షుః సహ ప్రాచ్యా దిశా సహ తత్త్సైః సర్వైః రూపేషు ప్రతిష్ఠితమ్. చక్షుషా సహ ప్రాచీదిక్సర్వా రూపభూతా చ. కస్మిన్ను రూపాణి ప్రతిష్ఠితానీతి. హృదయ ఇతి హోవాచ హృదయారబ్ధాని రూపాణి-రూపాకారేణ హి హృదయం పరిణతమ్. యస్మాద్ధృదయేన హి రూపాణి సర్వో లోకో జానాతి. హృదయమితి బుద్ధిమనసీ ఏకీకృత్య నిర్దేశః. తస్మాద్ధృదయే హ్యేవ రూపాణి ప్రతిష్ఠితాని-హృదయేన హి స్మరణం భవతి రూపాణాం వాసనాత్మనాం-హృదయే రూపాణి ప్రతిష్ఠితానీత్యర్థః. ఏవమేవైతద్యాజ్ఞవల్క్య. ౨౦

కిందేవతో௨స్యాం దక్షిణాయాం దిశ్యసీతి పూర్వవత్. దక్షిణాయాం దిశి కా దేవతా తవ యమదేవత ఇతి. యమో దేవతా మమ దక్షిణాదిగ్భూతస్య. స యమః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కస్మిన్ ప్రతిష్ఠిత ఇతి. యజ్ఞ ఇతి యజ్ఞే కారణే స ప్రతిష్ఠితో యమ స్సహదిశా. కథంపున ర్యజ్ఞస్య కార్యం యమ ఇతి. ఉచ్యతే-ఋత్విగ్భి ర్నిష్పాదితో యజ్ఞః దక్షిణయా యజమాన స్తేభ్యో యజ్ఞం నిష్క్రీయ తేన యజ్ఞేన దక్షిణాం దిశం సహ యమేనాభిజయతి తేన యజ్ఞే యమః కార్యత్వాత్ప్రతిష్ఠితః సహదక్షిణయా దిశా కస్మిన్ను యజ్ఞః ప్రతిష్ఠిత ఇతి. దక్షిణాయామితి. దక్షిణయా స నిష్క్రీయతే - తేన దక్షిణా కార్యం యజ్ఞః. కస్మిన్ను దక్షిణా ప్రతిష్ఠితేతి. శ్రద్ధాయామితి. శ్రద్ధా నామ - దిత్సుత్వం ఆస్తిక్యబుద్ధి ర్భక్తిసహితా. కథం తస్యాం ప్రతిష్ఠితా దక్షిణా. యస్మా ద్యదాహ్యేవ శ్రద్ధత్తే-అథ దక్షిణాం దదాతి. నాశ్రద్ధదద్దక్షిణాం దదాతి. తస్మా చ్ఛ్రద్ధాయాం హ్యేవ దక్షిణా ప్రతిష్ఠితేతి. కస్మిన్ను శ్రద్ధా ప్రతిష్ఠితేతి. హృదయ ఇతి హోవాచ హృదయస్య హి వృత్తిశ్చ వృత్తిమతి ప్రతిష్ఠితా భవతి-తస్మాద్ధృదయే హ్యేవ శ్రద్ధా ప్రతిష్ఠితా భవతీతి. ఏవమేవైత ద్యాజ్ఞవల్క్య. ౨౧

'ఆకాశ ఏవ యస్యాయతనగ్ం శ్రోత్రం మనో జ్యోతిః ....
స ఏష వదైవ శాకల్య తస్య కా దేవతేతి దిశ ఇతి హోవాచ'

భా. ప్ర. ఆకాశమే ఎవనికి శరీరమో, శ్రోత్రము లోకమో, మనస్సు జ్యోతియో, అట్టి పురుషుని ఎవడు తెలిసికొనునో, అతడు పండితుడు. అతనిని నేను ఎఱుగుదును. యాజ్ఞవల్క్య! నీ వెఱుగుదువా? అని ప్రశ్నింపగా, అతడు 'ప్రాతిశ్రుత్కః' శ్రౌత్రః-శ్రోత్రమునందుండు ప్రాతిశ్రుత్క పురుషుడు (ప్రతిధ్వని) అతడు అయి యున్నాడు. ఈ పురుషునకు దిక్కులు దేవతగా గ్రహింపవలయును.

"తమ ఏవ యస్యాయతనగ్ం హృదయం ---- ---- ----
ఏష వదైవ శాకల్య తస్య కా దేవతేతి మృత్యురితి హోవాచ'

ఎవనికి తమస్సు, అనగా రాత్రి, చీకటి అధ్యాత్మమున అజ్ఞానము శరీరమై యున్నదో, హృదయము లోకమో, మనస్సు జ్యోతియో అట్టి పురుషుని ఎఱుగుదువా? అని ప్రశ్నింపగా, అతడు ఛాయామయపురుషుడు, అతనికి మృత్యువు దేవత అని యాజ్ఞవల్క్యుడు సమాధానము చెప్పెను. అజ్ఞానులకు వివేకముతో కూడిన ప్రవృత్తి యుండదు గనుక మృత్యువు సిద్ధముగా నుండును. మృత్యువనగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇచట ఈశ్వరుడు అని గ్రహింపవలెను. అజ్ఞానిప్రవృత్తి ఈశ్వరాధీనముగా నుండును. "ఈశ్వరప్రేరితో గచ్ఛేత్ స్వర్గం వా శ్వభ్రమేవ వా"-అను న్యాయము ననుసరించి యొకప్పుడు స్వర్గమున కేగవచ్చును, లేదా గర్తమున (గుంటలో) పడవచ్చును. ౧౪

"రూపాణ్యేవ యస్యాయతనం చక్షుర్లోకో --- --- ---
శాకల్య తస్య కా దేవతే త్యసురితి హోవాచ"

ఇదివఱకు రూపశరీరుడగు పురుషుడు చెప్పబడియున్నాడు. ఆ రూపములు శుక్ల కృష్ణాది రూపములు. ఇప్పుడు ప్రకాశవిశిష్టరూపములు శరీరముగా గల పురుషుడు చెప్పబడుచున్నాడు. ఇచట, ఆయతనము ప్రతిబింబమునకు ఆధారమగు దర్పణ మన్యాయములను గ్రహింపవలెను. ఈ ఆదర్శ (అద్దము) పురుషునకు 'అసుః' (ప్రాణము) దేవత అయియున్నాడు. బలముతో అద్దమును గట్టిగా తుడవగా ప్రతిబింబము స్పష్టముగా అభివ్యక్తమగును ౧౫

"ఆప ఏవ యస్యాయతనగ్ం హృదయం లోకో మనో జ్యోతిః ---- ---
శాకల్య తస్య కా దేవతేతి వరుణ ఇతి హోవాచ"

ఎవనికి సాధారణజలము శరీరమో, హృదయము లోకమో, ఆ పురుషుడు జలమయపురుషుడై యున్నాడు. అతనికి వరుణుడు దేవత. వాపీ కూప తటాకాది జలములు గూడ వరుణుని (జలదేవత) వలన ఉద్భవించుచున్నవి. ఆ జలమును త్రాగినపుడు శరీరమందలి ద్రవభాగమునకు గూడ వరుణుడే కారణ మగుచున్నాడు.

"రేత ఏవ యస్యాయతనగ్ం హృదయం లోకో మనో జ్యోతిః ---- ---
శాకల్య తస్య కా దేవతేతి ప్రజాపతిరితి హోవాచ"

రేతస్సు ఎవనికి శరీరమో, హృదయము లోకమో, మనస్సు జ్యోతియో, అతడు పుత్రమయ పురుషుడై యున్నాడు. అతనికి ప్రజాపతి దేవత. పుత్రమయుడనగా అస్థి (ఎముక), మజ్జా, శుక్రములు తండ్రివలన కలుగును గనుక, పుత్రమయుడు అని పిలవబడుచున్నాడు. ప్రజాపతి అనగా తండ్రి. ౧౬

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'శాకల్యేతి హోవాచ యాజ్ఞవల్క్య స్త్వాగ్ంస్విదిమే బ్రాహ్మణా అంగారా వక్షయణ మక్రతా 3 ఇతి.'

ఇంతవఱకు లోకము, పురుషుడు, దేవత అను మూడు భేదములతో ప్రాణ దేవతయే ఉపాసనార్థము విభజించి పఠింపబడినది. ఇప్పుడు ప్రాచ్యాది దిగ్విభాగ ముతో పంచవిధములుగా విభజించి ఉపాసనార్థమై ఆ ప్రాణదేవత ఆత్మయందు ఉపసంహారము చేయబడుచున్నది.

అప్పుడు యాజ్ఞవల్క్యుడు ఇట్లనెను-ఓ శాకల్యా! ఈ బ్రాహ్మణు లందఱు నిన్ను నిప్పులకుంపటిగా చేసి ముందుకు త్రోయుచున్నారు. నీవు దహింపబడుదు వని తెలిసికొనలేకున్నావు. ౧౮

యాజ్ఞవల్క్యేతి హోవాచ శాకల్యో యదిదం కురు పాఞ్చాలానాం బ్రాహ్మణ నత్యవాదీః కిం బ్రహ్మవిద్వానితి దిశో వేద సదేవా స్సప్రతిష్ఠా ఇతి-యద్దిశో వేత్థ సదేవా స్సప్రతిష్ఠాః"

యాజ్ఞవల్క్యుడు నామీదకు రావలదు అని హెచ్చరించినను, గ్రహింపక, శాకల్యుడు యాజ్ఞవల్క్యుని మరల ప్రశ్నించుటకు పూనుకొనెను. నేను బ్రహ్మ వేత్తను అని, కురు పాంచాలదేశ బ్రాహ్మణులను అధిక్షేపించుచున్నావు. దేవతలతోను ప్రతిష్ఠలతోను, సహితమయిన దిక్కులను ఎఱుగుదువా? యని ప్రశ్నించెను. ౧౯

"కిం దేవతోఽస్యాం ప్రాచ్యాం దిశ్యసీత్యాదిత్యదేవతా --- ---- ----
రూపాణి ప్రతిష్ఠితాని భవ న్తీత్యేవ మేవైత ద్యాజ్ఞవల్క్య"

యాజ్ఞవల్క్యుడు తూర్పు మొదలగు దిక్కులయందు తన హృదయమును విస్తరింపజేసి ఆ దిగ్రూపముతో నిఖిల జగదాత్మభావమును పొంది, తూర్పుదిశ వైపుకి అభిముఖుడై 'అహమస్మి దిగాత్మా' అను భావముతో నుండెను. అపుడు శాకల్యుడు ఈ ప్రాచీదిశ యందు ఏ దేవతాభావముతో నుంటివి? అని ప్రశించెను. సాధారణముగా ఉపాసకులు ఏ దేవతను ఉపాసింతురో, జీవించియుండగా తద్దేవతా భావముతోనే యుండి దేహత్యాగానంతరము తద్దేవతాత్మభావమును పొందుదురు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఆదిత్యదేవతః అహం'-ఆదిత్యదేవతాభావముతో నేను ఉన్నాను అని యాజ్ఞవల్క్యుడు సమాధానము చెప్పెను.

అయిన, ఆ ఆదిత్యుడు దేనియందు ప్రతిష్ఠింపబడెను? అని ప్రశ్న. 'చక్షుషి'-కంటియందు అని ప్రత్యుత్తరము. 'చక్షోః సూర్యోఽజాయత'-అను శ్రుతి సూర్యునకు చక్షుస్సు కారణముగా పేర్కొనుచున్నది. అయిన, ఆ చక్షుస్సు దేనియందు ప్రతిష్ఠితము? రూపములయందు అని సమాధానము. శుక్ల కృష్ణాది రూపములను గ్రహించుటకే చక్షురింద్రియము ఏర్పడినది గదా! ఆ రూపములు దేనియందు ప్రతిష్ఠితములు అని మరల ప్రశ్న. హృదయమునందు అని సమాధానము. ఇచట హృదయమనగా బుద్ధి, మనస్సులు. హృదయముచేతనే జనులందరు రూపములను గ్రహింతురు, స్మరింతురు. వాసనారూపముగా ఆ రూపములు హృదయమునందు ప్రతిష్ఠితములై యుండును అని యాజ్ఞవల్క్యుడు ప్రత్యుత్తర మిచ్చెను. 'ఏవమేవైతత్'-ఇది యుక్తముగనే యున్నది అని శాకల్యుడు అంగీకరించెను.

"కిం దేవతోఽస్యాం దక్షిణాయాం దిశ్యసీతి యమదేవతా ఇతి ---- ----
శ్రద్ధా ప్రతిష్ఠితా భవతీత్యేవ మేవైతద్యాజ్ఞవల్క్య"

శాకల్యుడు మరల యిట్లు ప్రశ్నించెను. దక్షిణదిశయందు ఏ దేవతారూపముతో నున్నావు? 'యమదేవతా ఇతి'-యమదేవతాభావముతో నున్నాను అని యాజ్ఞవల్క్యుని సమాధానము. ఆ యముడు దేనియందు ప్రతిష్ఠింపబడియున్నాడు? యజ్ఞమునందు అని సమాధానము. యజ్ఞము దేనియందు ప్రతిష్ఠితము? దక్షిణయందు అని ప్రత్యుత్తరము. దక్షిణ దేనియందు ప్రతిష్ఠితము? శ్రద్ధయందు అని సమాధానమిచ్చెను. శ్రద్ధ కలవాడే గదా, దక్షిణనిచ్చి యజ్ఞము చేయును. ఆ శ్రద్ధ దేనియందు ప్రతిష్ఠితము? హృదయమునందు అని సమాధానము. శ్రద్ధ యనగా, ఆస్తిక్యభావము మనోవృత్తి. జలపరిణామములగు బుద్బుదాదులు జలమునందు ప్రతిష్ఠితములైనటుల శ్రద్ధ యను మనోభావము హృదయము (మనస్సు) నందు ప్రతిష్ఠితము అని సమాధానము. 'ఏవమేవైతత్' అని శాకల్యుడు అంగీకరించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రా. కిం దేవతోఽస్యాం ప్రతీచ్యాం దిశ్యసీతి వరుణ దేవత ఇతి స వరుణః కస్మిన్ప్రతిష్ఠిత ఇత్యప్స్వితి కస్మిన్న్వాపః ప్రతిష్ఠితా ఇతి రేతసీతి కస్మిన్ను రేతః ప్రతిష్ఠితమితి హృదయ ఇతి తస్మాదపి ప్రతిరూపం జాత మాహు ర్హృదయాదివ సృప్తో హృదయాదివ నిర్మిత ఇతి హృదయే హ్యేవ రేతః ప్రతిష్ఠితం భవతీత్యేవమేవైతద్యాజ్ఞవల్క్య. ౨౨

కిం దేవతోఽస్యా ముదీచ్యాం దిశ్యసీతి సోమదేవత ఇతి స సోమః కస్మిన్ప్రతిష్ఠిత ఇతి దీక్షాయామితి కస్మిన్ను దీక్షా ప్రతిష్ఠితేతి సత్య ఇతి తస్మాదపి దీక్షిత మాహుః సత్యం వదేతి సత్యే హ్యేవ దీక్షా ప్రతిష్ఠితేతి కస్మిన్ను సత్యం ప్రతిష్ఠితమితి హృదయ ఇతి హోవాచ హృదయేన హి సత్యం జానాతి హృదయే హ్యేవ సత్యం ప్రతిష్ఠితం భవతీత్యేవ మేవైత ద్యాజ్ఞవల్క్య. ౨౩

కిం దేవతోఽస్యాం ధ్రువాయాం దిశ్యసీ త్యగ్నిదేవత ఇతి సోఽగ్నిః కస్మిన్ప్రతిష్ఠిత ఇతి వాచీతి కస్మిన్ను వాక్ప్రతిష్ఠితేతి హృదయ ఇతి కస్మిన్ను హృదయం ప్రతిష్ఠితమితి. ౨౪

అహల్లికేతి హోవాచ యాజ్ఞవల్క్యో యత్రైత దన్యత్రాస్మన్మన్యాసై యద్ధ్యేతదన్యత్రాస్మ త్స్యా చ్ఛ్వానో వైన దద్యు ర్వయాంసి వైనద్విమథ్నీరన్నితి. ౨౫

శం. భా. కిం దేవతోఽస్యాం ప్రతీచ్యాం దిశ్యసీతి. తస్యాం వరుణో ఽధిదేవతా మమ. స వరుణః కస్మిన్ప్రతిష్ఠిత ఇతి. అప్స్వితి. అపాం హి వరుణః కార్యమ్. 'శ్రద్ధా వా ఆపః శ్రద్ధాతో వరుణ మసృజ'తేతి శ్రుతేః. కస్మిన్న్వాపః ప్రతిష్ఠితా ఇతి. రేతసీతి. 'రేతసా హ్యాపః సృష్టా' ఇతి శ్రుతేః. కస్మిన్ను రేతః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతిష్ఠితమితి. హృదయ ఇతి. యస్మాద్ధృదయస్య కార్యం రేతః. కామో హృదయస్య వృత్తిః-కామినో హి హృదయా ద్రేతోఽధిస్కన్దతి. తస్మాదపి ప్రతిరూపం-అనురూపం పుత్రం జాత మాహు ర్లౌకికాః-అస్య పితు ర్హృదయాదివాయం పుత్రః సృప్తః-వినిస్సృతః. హృదయాదివ నిర్మితః. యథా సువర్ణేన నిర్మితః కుణ్డలః. తస్మాద్ధృదయేహ్యేవ రేతః ప్రతిష్ఠితం భవతీతి. ఏవమేవైత ద్యాజ్ఞవల్క్య. ౨౨

కిం దేవతోఽస్యా ముదీచ్యాం దిశ్యసీతి. సోమదేవత ఇతి. సోమ ఇతి లతాం సోమం ఇతి దేవతాం చైకీకృత్య నిర్దేశః. స సోమః కస్మిన్ప్రతిష్ఠిత ఇతి. దీక్షాయామితి. దీక్షితో హి యజమాన స్సోమం క్రీణాతి-క్రీతేన సోమేనేష్ట్వా జ్ఞానవా నుత్తరాం దిశం ప్రతిపద్యతే సోమదేవతాధిష్ఠితాం సౌమ్యామ్. కస్మిన్ను దీక్షా ప్రతిష్ఠితేతి. సత్యఇతి. కథమ్. యస్మాత్సత్యే దీక్షా ప్రతిష్ఠితా-తస్మాదపి దీక్షితమాహుః సత్యం వదేతి. కారణభ్రేషే కార్యభ్రేషో మాభూదితి. సత్యేహ్యేవ దీక్షా ప్రతిష్ఠితేతి. కస్మిన్ను సత్యం ప్రతిష్ఠితమితి. హృదయ ఇతి హోవాచ. హృదయేన హి సత్యం జానాతి-తస్మాద్ధృదయేహ్యేవ సత్యం ప్రతిష్ఠితం భవతీతి. ఏవమేవైతద్యాజ్ఞవల్క్య. ౨౩

కిం దేవతోఽస్యాం ధ్రువాయాం దిశ్యసీతి మేరో స్సమన్తతో వసతా మవ్యభిచారా దూర్ధ్వా దిగ్ధ్రువేత్యుచ్యతే. అగ్నిదేవత ఇతి ఊర్ధ్వాయాం హి ప్రకాశభూయ స్త్వం ప్రకాశశ్చాగ్నిః. సోఽగ్నిః కస్మిన్ప్రతిష్ఠిత ఇతి. వాచీతి. కస్మిన్ను వాక్ప్రతిష్ఠితేతి. హృదయ ఇతి. తత్ర యాజ్ఞవల్క్యః సర్వాసు దిక్షు విప్రసృతేన హృదయేన సర్వా దిశ ఆత్మత్వేనాభిసమ్పన్నః-సదేవాః సప్రతిష్ఠా దిశశ్చాత్మభూతా స్తస్య నామరూపకర్మాత్మభూతస్య యాజ్ఞవల్క్యస్య. యద్రూపం-తత్ప్రాచ్యాదిశా సహ హృదయభూతం యాజ్ఞవల్క్యస్య. యత్కేవలం కర్మ, పుత్రోత్పాదనలక్షణం చ జ్ఞానసహితం చ సహఫలేనాధిష్ఠాత్రీభిశ్చ దేవతాభి ర్దక్షిణా ప్రతీచ్యుదీచ్యః కర్మఫలాత్మికా హృదయమేవాపన్నా స్తస్య. ధ్రువయా దిశా సహ నామ సర్వం వాగ్ద్వారేణ హృదయమేవాపన్నమ్. ఏతావద్ధీదం సర్వం-యద్రూపం వా కర్మవా నామవేతి. సర్వం హృదయ మేతత్. తత్సర్వాత్మకం హృదయం పృచ్ఛ్యతే కస్మిన్ను హృదయం ప్రతిష్ఠితమితి. ౨౪

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అహల్లికేతి హోవాచ యాజ్ఞవల్క్యః నామాన్తరేణ సమ్బోధనం కృతవాన్. యత్ర-యస్మిన్కాలే ఏతత్ హృదయ మాత్మాఽస్య శరీరస్యాన్యత్ర క్వచిద్దేశాన్తరే ఽన్యత్రో వర్తత ఇతి మన్యాసై-మన్యసే. యద్ధి-యది హ్యేతద్ధృదయ మన్యత్రాస్మ త్స్యాత్-భవేత్. శ్వానో వా ఏనత్-శరీరం తదాఽద్యుః వయాంసి వా-పక్షిణో వా ఏన ద్విమథ్నీరన్-విలోడయేయుః వికర్షేరన్నితి. తస్మాన్మయి శరీరే హృదయం ప్రతిష్ఠితమిత్యర్థః. శరీరస్యాపి నామ రూపకర్మాత్మకత్వాత్ హృదయే ప్రతిష్ఠితత్వమ్. ౨౫

కిం దేవతోఽస్యాం ప్రతీచ్యాం దిశ్యసీతి వరుణదేవతా ఇతి ---- ----
హృదయే హ్యేవ రేతః ప్రతిష్ఠితం భవతీత్యేవమేవైత ద్యాజ్ఞవల్క్య"

భా. ప్ర. శాకల్యుడు పడమటి దిక్కునందు ఏదేవతారూపముతో నున్నావు? అని మరల ప్రశ్నించెను. వరుణదేవతారూపముతో అని యాజ్ఞవల్క్యుడు సమాధానము చెప్పెను. దేనియందు ప్రతిష్ఠితుడు? 'అప్సు' అనగా జలమునందు అని సమాధానము.'శ్రద్ధా వా ఆపః' 'శ్రద్ధాతో వరుణమసృజత'-జలము వరుణుని సృజించెను అని శ్రుతి. కార్యము కారణమునందు ప్రతిష్ఠితమగును కదా! ఆ జలము దేనియందు ప్రతిష్ఠితము? రేతస్సునందు. 'రేతసాహి ఆపః సృష్టాః' అని శ్రుతి. దేనియందు రేతస్సు ప్రతిష్ఠితము? హృదయమునందు అని ప్రతివచనము. హృదయమందే కామము జనించును. కాముకులు హృదయమునుండి రేతస్సును ప్రసరింపజేయు చున్నారు. తండ్రిపోలికతో నున్న కుమారుని చూచినపుడు ఆ తండ్రిరూపమే పుత్రుని యందు కన్పించును. ఈ పుత్రుడు పితృహృదయమునుండి ఆవిర్భవించి నటుల ఉన్నాడు. సువర్ణనిర్మిత కుండలము సువర్ణరూపమే గదా! 'ఏవమేవైతత్' అని శాకల్యుడు తన యంగీకారము తెలిపెను. ౨౨

"కిం దేవతోఽస్యా ముదీచ్యాం దిశ్యసీతి సోమదేవత ఇతి ....
సత్యం ప్రతిష్ఠితం భవతీత్యేవమేవైత ద్యాజ్ఞవల్క్య"

ఉత్తరపు దిక్కున ఏ దేవతారూపముతో నుంటివని మరల ప్రశ్న. 'సోమ దేవతః'-అని ప్రత్యుత్తరము. ఇచట సోమ మనగా, సోమలతాదేవతారూపము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిర్దేశింపబడినది. సోమయాగమునందు సోమరసమును హవిస్సుగా సమర్పింతురు. ఆ సోమము దేనియందు ప్రతిష్ఠితము ? దీక్షయందు. దీక్షితుడగు యజమానుడు సోమక్రయణముచేయుచున్నాడు. ఆ సోమరసముతో యాగము నొనర్చి ఉత్తరదిశగా నేగుచున్నాడు. ఆ దీక్ష దేనియందు ప్రతిష్ఠితము ? సత్యమునందు. 'సత్యం వద' అని దీక్షితునికి చెప్పుచున్నారు. దీక్షాకాలమున అనృతమాడినచో, ఆ యాగము చెడిపోవును. ఆ సత్యము దేనియందు ప్రతిష్ఠితము ? హృదయమునందు. సత్యమునకు ఆశ్రయము హృదయమే కదా ! 'ఏవమేవైతత్' అని శాకల్యుడు యాజ్ఞవల్క్యుని సమాధానముల నన్నిటిని అంగీకరించెను. ౨౩

"కిం దేవతోఽస్యాం ధ్రువాయాం దిశ్యసీత్యగ్నిదేవత ఇతి సోఽగ్నిః కస్మిన్ప్రతిష్ఠిత ఇతి వాచీతి కస్మిన్ను వాక్ప్రతిష్ఠితేతి హృదయ ఇతి కస్మిన్ను హృదయం ప్రతిష్ఠిత మితి"

ఊర్ధ్వదిక్కునందు ఏ దేవతారూపముతో నున్నావని శాకల్యుడు మరల యాజ్ఞవల్క్యుని ప్రశ్నించెను. 'అగ్నిదేవతః'అని ప్రత్యుత్తరము చెప్పెను. ఆ అగ్ని దేనియందు ప్రతిష్ఠితము ? వాక్కునందు. ఆ వాక్కు దేనియందు ప్రతిష్ఠితము ? హృదయమునందు. ఆ హృదయము దేనియందు ప్రతిష్ఠితము అని మరల ప్రశ్న.

అంత, యాజ్ఞవల్క్యుడు తన హృదయమును అన్ని దిశలకు ప్రసరింపజేసి, హృదయము చేత సర్వదిగాత్మభావముతో నుండెను. నామరూప కర్మాత్మక జగద్భావముతో ఉన్న ఆ యాజ్ఞవల్క్యునకు దిక్కులన్నియు దేవతలతో ప్రతిష్ఠలతో గూడ స్వరూపమాయెను. పుత్రోత్పాదన లక్షణమయిన రూపము, కర్మ ఉపాసనా సహితముగ ఫలముతో గూడ సర్వము అతని హృదయమే ఆయెను. నామము కూడ వాక్కుద్వారా హృదయమునందు ఉపసంహరింపబడెను. రూప, కర్మ, నామత్రయము హృదయ మాయెను. ఇపుడు ఆ హృదయము దేనియందు ప్రతిష్ఠితము ? అని శాకల్యుని ప్రశ్న. ౨౪

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అహల్లికేతిహోవాచ యాజ్ఞవల్క్యో యత్రైతదన్యత్రాస్మన్మన్యాసై యద్ధ్యేతదన్యత్రాస్యాత్స్యా చ్ఛ్వానో వై నదద్యు ర్వయాగ్ంసి వై న ద్విమథ్నీరన్నితి"

అపుడు యాజ్ఞవల్క్యుడు 'అహల్లికా' అని శాకల్యుని సంబోధించెను. కొందరు శాకల్యునకు 'అహల్లికః' అని పేరు ఉండియుండును అని యూహించుచున్నారు. కాని, కోపముతో అనిన మాట యగుటచే 'అహని లీయతే' అను వ్యుత్పత్తిచే ప్రేత (చనిపోయినవాడు) అని అర్థము. లేదా, షండుడు (నపుంసకుడు) అని అర్థము. ఏ సమయమున ఈ హృదయము శరీరముకంటె మఱియొక చోట ఉండును అని తలంచుచున్నావో నిజముగా ఆ హృదయము (మనో,బుద్ధులు) మనకంటె వేఱుగా వేఱొకచోట ఉన్నచో ఈ శరీరమును కుక్కలైనను భక్షించును, పక్షులైనను ముక్కులతో పొడిచి మాంసమును ఆహారముగా తీసికొనుచు, ఈశరీరమును పాడుచేయును. కనుక, శరీరమునందే హృదయము ప్రతిష్ఠితము. శరీరము కూడ, నామరూప కర్మాత్మక మగుటచే హృదయమునందు ప్రతిష్ఠితమని యాజ్ఞవల్క్య సమాధానము.

!బ్రా. కస్మిన్ను త్వం చాత్మా చ ప్రతిష్ఠితౌ స్థ ఇతి ప్రాణ ఇతి కస్మిన్ను ప్రాణః ప్రతిష్ఠిత ఇత్యపాన ఇతి కస్మిన్న్వపానః ప్రతిష్ఠిత ఇతి వ్యాన ఇతి కస్మిన్ను వ్యానః ప్రతిష్ఠిత ఇత్యు దాన ఇతి కస్మిన్నుదానః ప్రతిష్ఠిత ఇతి సమాన ఇతి స ఏష నేతి నేత్యాత్మాఽగృహ్యో నహి గృహ్యతేఽశీర్యో నహి శీర్యతేఽసఙ్గో నహి సజ్యతేఽసితో న వ్యథతే న రిష్యతి, ఏతాన్యష్టావాయతనా న్యష్టౌ లోకా అష్టౌ దేవా అష్టౌ పురుషాః స యస్తాన్పురుషాన్నిరూహ్య ప్రత్యూహ్యాత్యక్రామ త్తం త్వౌపనిషదం పురుషం పృచ్ఛామి తం చేన్మే న వివక్ష్యసి మూర్ధా తే విపతిష్యతీతి, తగ్ంహ న మేనే శాకల్య స్తస్య హ మూర్ధా విపపాతాపి హాస్య పరిమోషిణోఽస్థీన్యపజహ్రు రన్యన్మన్యమానాః. ౨౬

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శం. భా. హృదయశరీరయో రేవ మన్యోన్యప్రతిష్ఠోక్తా కార్యకరణయోః. అత స్త్వాం పృచ్ఛామి-కస్మిన్ను త్వం చ-శరీర మాత్మా చ-తవ హృదయం ప్రతిష్ఠితౌ స్థ ఇతి. ప్రాణ ఇతి దేహాత్మానౌ ప్రాణే ప్రతిష్ఠితౌ స్యాతాం-ప్రాణవృత్తౌ. కస్మిన్ను ప్రాణః ప్రతిష్ఠిత ఇతి. అపాన ఇతి. సాఽపి ప్రాణవృత్తిః ప్రాగేవ ప్రేయాత్ - అపానవృత్త్యా చే న్న నిగృహ్యతే. కస్మిన్న్వపానః ప్రతిష్ఠిత ఇతి. వ్యాన ఇతి సాఽప్యపానవృత్తి రథ ఏవ యాయాత్, ప్రాణవృత్తిశ్చ ప్రాగేవ - మధ్యస్థయా చే ద్వ్యానవృత్త్యా న నిగృహ్యతే. కస్మిన్వ్యానః ప్రతిష్ఠిత ఇతి. ఉదాన ఇతి సర్వా స్తిస్రోఽపి వృత్తయ ఉదానే కీలస్థానీయే చే న్న నిబద్ధాః-విష్వగ్భవేయుః. కస్మి న్నుదానః ప్రతిష్ఠిత ఇతి. సమాన ఇతి. సమానప్రతిష్ఠా హ్యేతాః సర్వా వృత్తయః. ఏతదుక్తం భవతి-శరీర హృదయ వాయవోఽన్యోన్యప్రతిష్ఠాః సజ్ఘాతేన నియతా వర్తన్తే విజ్ఞానమయార్థప్రయుక్తా ఇతి. సర్వమేత ద్యేన నియతం, యస్మిన్ప్రతిష్ఠిత మాకాశాన్త మోతంచ ప్రోతంచ తస్య నిరుపాధికస్య సాక్షాదపరోక్షాద్బ్రహ్మణో నిర్దేశః కర్తవ్య ఇత్యయ మారమ్భః. స ఏషః-సః-యః 'నేతినేతీ'తి నిర్దిష్టో మధుకాణ్డే-ఏష సః. సోఽయమాత్మాఽగృహ్యః. న గృహ్యః. కథం. యస్మాత్సర్వకార్య ధర్మాతీతః-తస్మాదగృహ్యః. కుతః. యస్మా న్నహి గృహ్యతే-యద్ధి కరణగోచరం వ్యాకృతంవస్తు-తద్గ్రహణగోచరమ్.ఇదంతు తద్విపరీత మాత్మతత్త్వమ్.తథాఽశీర్యః-యద్ధి మూర్తం సంహతం శరీరాది తచ్ఛీర్యతే అయం తు తద్విపరీతః అతో న హి శీర్యతే అసంగః మూర్తో మూర్తాన్తరేణ యః సంబధ్యమానః స సజ్యతే అయం చ తద్విపరీతః-అతో నహి సజ్యతే. తథాఽసితః-అబద్ధః. యద్ధి మూర్తం - తద్బధ్యతే. ఇదం తు తద్విపరీతత్వా దబద్ధత్వా న్న వ్యథతే. అతో న రిష్యతి-గ్రహణ శరణ సజ్గ బన్ధకార్యధర్మరహితత్వా న్న రిష్యతి. న హింసా మాపద్యతే. న వినశ్య తీత్యర్థః. క్రమమతిక్రమ్యోపనిషదస్య పురుషస్యాఖ్యాయికాతోఽపసృత్య శ్రుత్యా స్వేన రూపేణ త్వరయా నిర్దేశః కృతః. తతః పున రాఖ్యాయికా మేవాశ్రిత్యాహ-ఏతాని-యాన్యుక్తా న్యష్టావాయతనాని-'పృథివ్యేవ యస్యాయతన' మిత్యేవమాదీని, అష్టౌ లోకాః-అగ్నిలోకాదయోఽష్టౌ దేవాః-'అమృత'మితి హోవాచే త్యేవమాదయో ఽష్టౌ పురుషాః-శారీరః పురుష ఇత్యాదయః. స యః-కశ్చిత్తాన్ పురుషాన్ - శారీర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రభృతీ న్నిరూప్య-నిశ్చయేనోహ్య. గమయిత్వా. అష్టచతుష్క-భేదేన లోకస్థితి ముపపాద్య పునః ప్రాచీదిగ్ద్వారేణ ప్రత్యాహృ స్వాత్మని హృదయేఽత్యక్రామత్ - అతిక్రాన్తవా నుపాధిధర్మం హృదయాద్యాత్మత్వం స్వేనైవాత్మనా వ్యవస్థితః, య ఔపనిషదః పురుషః-అశనాయాదివర్జిత ఉపనిషత్స్వేవ విజ్ఞేయః నాన్యప్రమాణగమ్యః, తం త్వా-త్వాం విద్యాభిమానినం పురుషం పృచ్ఛామి. తం చే ద్యది మే న వివక్ష్యసి-విస్పష్టం న కథయిష్యసి. మూర్ధా తే విపతిష్యతీతి. తం త్వౌపనిషదం పురుషం శాకల్యో న మేనే హ-న విజ్ఞాతవాన్ కిల. తస్య హ మూర్ధా విపపాత - విపతితః. సమాప్తా ఆఖ్యాయికా. శ్రుతేర్వచనమ్. 'తం హ న మేనే' ఇత్యాది. కించ-అపిహాస్య పరిమోషిణః-తస్కరాః అస్థీన్యపి సంస్కారార్థం శిష్యై ర్నీయమానాని గృహాన్ ప్రత్యపజహ్రుః-అపహృతవన్తః. కిం నిమిత్తమ్. అన్యత్-ధనం నీయమానం మన్యమానాః. పూర్వవృత్తా హ్యాఖ్యాయికేహ సూచితా అష్టాధ్యాయ్యాం కిల శాకల్యేన యాజ్ఞవల్క్యస్య సమానా న్త ఏవ సంవాదో నిర్వృత్తః. తత్ర యాజ్ఞవల్క్యేన శాపో దత్తః 'పురేఽతిథ్యే మరిష్యసి న తేఽస్థీని చ న గృహాన్ప్రాప్స్య'న్తీతి స తథైవ మమార తస్య హాప్యన్య న్మన్యమానాః పరిమోషిణోఽస్థీన్యపజహ్రుః తస్మా న్నోపవాదీ స్యా దుత హ్యేవంవిత్పరో భవతీతి. సైషా ఆఖ్యాయికా ఆచారార్థం సూచితా. విద్యా స్తుతా. ౨౬

యాజ్ఞవల్క్యుని శాపము వలన శాకల్యుని శిరస్సు పతనమగుట :

> "కస్మిన్ను త్వం చాత్మా చ ప్రతిష్ఠితౌ స్థ ఇతి ప్రాణ ఇతి ---- ---- ----
> పరిమోషిణోఽస్థీన్యపజహ్రు రన్యన్మన్యమానాః"

భా. ప్ర. శాకల్యుడు శరీరము, హృదయము దేనియందు ప్రతిష్ఠితములు అని మరల ప్రశ్నించెను. 'ప్రాణే ఇతి' - ప్రాణమునందు అని యాజ్ఞవల్క్యుని ప్రత్యుత్తరము. ప్రాణము దేహమున సంచరించునపుడే శరీరము, కరచరణా ద్యవయవములు, హృదయము పని చేయును. ఆ ప్రాణము దేనియందు ప్రతిష్ఠితము ? అని మరల ప్రశ్న. అపానమునందు అని సమాధానము. పైకి ఎగయునట్టి ప్రాణవాయువును అపానవాయువు పట్టి లాగి శరీరమునందు ప్రతిష్ఠించును. ప్రాణవాయువు ఊర్ధ్వగమనము గలది. అపానవాయువు అధస్సంచారము కలది. ఆ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అపానము దేనియందు ప్రతిష్ఠితము ? అనిప్రశ్న. వ్యానమునందు అని ప్రత్యుత్తరము. వ్యానవాయువు అటు ప్రాణమును, ఇటు అపానవాయువును మధ్యలో ఉండి పట్టి సమముగా నిలుపును. ఆ వ్యానవాయువు దేనియందు ప్రతిష్ఠితము ? ఉదానవాయువు నందు అని ప్రతివచనము. ఈ ఉదానవాయువు కీలక స్థానములో నుండి ఆ మూడు వాయువులు చెదరిపోకుండునట్లు తమ తమ స్థానములయందు ఉండునట్లు చేయును. ఆ ఉదానము దేనియందు ప్రతిష్ఠితము ? సమానవాయువునందు అని ప్రతివచనము. ఈ వాయువు లన్నియు శరీరహృదయములతో చేరి దేహేంద్రియ సంఘాతమున నొకదానికొకటి ఆధారమగుచు, విజ్ఞానమయుని కార్యములను నియతముగా నిర్వర్తించు చున్నవి. ఇంతటితో శాకల్యుని ప్రశ్నలు పరిసమాప్తములైనవి. ఇది అంతయు ఎవనిచేత నియమింపబడుచున్నదో, ఎవనియందు ఆకాశాంతము ఓత ప్రోతభావముతో ప్రతిష్ఠితమై యున్నదో, అట్టి నిరుపాధిక సాక్షాదపరోక్ష బ్రహ్మ వస్తునిర్దేశమునకై 'స ఏష నేతి నేత్యాత్మా' అను గ్రంథము ఆరంభమగుచున్నది.

ఎవడు 'నేతి నేతి'అను శబ్దములచే మధుకాండమునందు నిర్దేశింపబడెనో, 'సః ఏషః ఆత్మా'- ఆ పరమాత్మ యీ ప్రత్యగాత్మ అయి యున్నాడు. 'అగృహ్యః'- సర్వకార్యధర్మములకు అతీతుడు. ఇంద్రియములచే గ్రహింపబడువాడు కాడు. వ్యాకృత ప్రపంచమే ఇంద్రియములకు గోచరమగునుగాని, ఆత్మతత్త్వము ఇంద్రియ గోచరము కాదు కదా! 'అశీర్యో నహి శీర్యతే' - శరీరము శిథిలమై నశించును. మూర్తము, సంహతము అయిన వస్తువులు నశించును. ఆత్మయో, రూప రహితుడు, అఖండస్వరూపుడు నగుటవలన, శిథిలమగుట, నశించుట యను ధర్మములు ఉండవు. 'అసంగో నహి సజ్జతే' - దేనితోను సంగము గలవాడు కాడు. నిర్లేపుడు ఒక మూర్తద్రవ్యము మఱియొక మూర్తద్రవ్యముతో సక్తమగునే గాని అమూర్తమగు ఆకాశమే సంగరహితమయినపుడు, ఆకాశమునకు గూడ కారణమగు ఆత్మ మఱింత అసంగము అని గ్రహింపవలెను. 'అసితో న వ్యథతే న రిష్యతి'- ఈ ఆత్మ బద్ధముకాడు, వ్యథనొందడు, భ్రంశము నొందడు, నశించడు,

ఇంతవఱకు శ్రుతియే ఔపనిషద పురుషుని ఆఖ్యాయికకు దూరముగా వెళ్ళి నిర్దేశించినది. ఇపుడు ఆఖ్యాయికను అనుసరించుచున్నది. 'ఏతాని అష్టౌ ఆయతనాని' ఈ ఎనిమిది ఆయతనములు (పృథివ్యాదులు) 'అష్టౌ లోకాః' - ఎనిమిది లోకము లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(అగ్నిలోకాదులు) అష్టౌదేవాః- అష్టదేవతలు (అమృతాదులు), అష్టౌ పురుషాః= ఎనమండ్రుగురు పురు లు (శరీరాదులు). "సః యః తాన్ పురుషాన్ నిరూహ్య అత్యక్రామత్"- ఎవడైతే ఆ పురుషులను నిర్ధరించి అష్టచతుష్కభేదముతో లోక స్థితిని సంపాదించి ప్రాచ్యాది దిక్కులద్వారా ఉపసంహారము చేసికొని వీనికన్నిటికి అతీతముగా స్వరూపముతో నుండెనో 'తన్త్వౌపనిషదం పురుషం పృచ్ఛామి'- క్షుత్పిపాసా శోకమోహ జరామరణవర్జితుడును, ఉపనిషదేకసమధిగమ్యుడును, ఇతరప్రమాణములకు గోచరము కానివాడును అగు ఆ పరమ పురుషుని గూర్చి నిన్ను అడుగుచున్నాను అని యాజ్ఞవల్క్యుడు శాకల్యుని ప్రశ్నించెను. 'తం చేత్ మే న వివక్ష్యసి' - ఆ ఔపనిషద పురుషుని గూర్చి నీవు నాకు చెప్పలేకపోయినచో, 'మూర్ధా తే విపతిష్యతీతి'- నీ శిరస్సు క్రింద పడిపోవును సుమా! అని పలికెను. 'తం హ న మేనే శాకల్యః- ఆ ప్రశ్నకు ప్రత్యుత్తరము తెలియనందున శాకల్యుడు చెప్పలేకపోయెను. యాజ్ఞవల్క్యవచనానుసారము శాకల్యుని శిరస్సు క్రిందపడెను.

"అపిహాస్య పరిమోషిణః అస్థీని అపజహ్రుః అన్యత్ మన్యమానాః" - మఱియు ఆ శాకల్యుని శిష్యులు సంస్కారము కొఱకు అతని ఎముకలను మూటగట్టి తీసికొని పోవుచుండగా దొంగలు అది ధనపు మూట యనుకొని అపహరించిరి. కనుక, బ్రహ్మవేత్తను పరిభవింపరాదు. బ్రహ్మవిదుని పట్ల వినయముతో నుండ వలయును. బ్రహ్మనిష్ఠులను అవమానించి ఐహికాముష్మికములను పోగొట్టుకొనరాదు అని చెప్పుచు, ఈబ్రహ్మవిద్యామహత్త్వము స్తుతింపబడినది. ౨౬

బ్రా. అథ హోవాచ బ్రాహ్మణా భగవన్తో యో వః
కామయతే స మా పృచ్ఛతు సర్వే వా మా పృచ్ఛత యో
వః కామయతే తం వః పృచ్ఛామి సర్వాన్వా వః పృచ్ఛా
మీతి తే హ బ్రాహ్మణా న దధృషుః. ౨౭

తాన్ హైతైః శ్లోకైః పప్రచ్ఛ-
యథా వృక్షో వనస్పతి స్తథైవ పురుషోఽమృషా,
తస్య లోమాని పర్ణాని త్వగస్యోత్పాటికా బహిః. ౧
త్వచ ఏవాస్య రుధిరం ప్రస్యన్ది త్వచ ఉత్పటః,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తస్మాత్తదాతృణ్ణాత్ప్రైతి రసో వృక్షాదివాఽఽహతాత్. ౨
మాగ్ంసాన్యస్య శకరాణి కినాటగ్ం స్నాన తత్స్థిరమ్,
అస్థీన్యన్తరతో దారూణి మజ్జా మజ్జోపమాకృతా. ౩
యద్వృక్షో వృక్ణో రోహతి మూలాన్నవతరః పునః,
మర్త్యః స్విన్మృత్యునా వృక్ణః కస్మాన్మూలాత్ప్రరోహతి ౪
రేతస ఇతి మావోచత జీవతస్తత్ప్రజాయతే,
ధానారుహ ఇవ వై వృక్షోఽఞ్జసా ప్రేత్య సమ్భవః. ౫
యత్సమూలమావృహేయుర్వృక్షం న పునరాభవేత్,
మర్త్యః స్విన్మృత్యునా వృక్ణః కస్మాన్మూలాత్ప్రరోహతి ౬
జాత ఏవ న జాయతే కోన్వేనం జనయేత్పునః,
విజ్ఞానమానన్దం బ్రహ్మ రాతిర్దాతుః పరాయణం
తిష్ఠమానస్య తద్విద ఇతి. ౭ ౨౮

ఇతి నవమం బ్రాహ్మణమ్.

ఇతి బృహదారణ్యకోపనిషది తృతీయోఽధ్యాయః.

శం. భా. యస్య నేతినేతీత్యన్య ప్రతిషేధద్వారేణ బ్రహ్మణో నిర్దేశః కృతః-తస్య విధిముఖేన కథం నిర్దేశః కర్తవ్య ఇతి పునరాఖ్యాయికామేవనిత్యాశ్రిత్యాహ మూలంచ జగతో వక్తవ్యమితి. ఆఖ్యాయికాసమ్బన్ధస్తు బ్రహ్మవిదో బ్రాహ్మణాన్ జిత్వా గోధనం హర్తవ్యమితి. న్యాయం మత్వాఽఽహ.

అథహోవాచ అథ-అనన్తరం తూష్ణీంభూతేషు బ్రాహ్మణేషు ఉవాచ హే బ్రాహ్మణాః భగవన్త ఇత్యేవం సమ్బోధ్య. యో వః-యుష్మాకం మధ్యే కామయతే-ఇచ్ఛతి. యాజ్ఞవల్క్యం పృచ్ఛామీతి. స మా-మామాగత్య పృచ్ఛతు. సర్వే వా మా పృచ్ఛత. సర్వే వా యూయం మా-మాం పృచ్ఛత. యో వః కామయతే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యాజ్ఞవల్క్య మాం పృచ్ఛత్వితి-తం వః పృచ్ఛామి. సర్వా న్వా వః-యుష్మా నహం పృచ్ఛామి. తే హ బ్రాహ్మణా న దధృషుః తే బ్రాహ్మణా ఏవముక్తా అపి న ప్రగల్భాః సంవృత్తాః కించిదపి ప్రత్యుత్తరం వక్తుమ్. —౨౭

తేష్వప్రగల్భభూతేషు బ్రాహ్మణేషు తాన్ హ ఏతైః-వక్ష్యమాణైః శ్లోకైః పప్రచ్ఛ-పృష్టవాన్.

యథా లోకే వృక్షో వనస్పతిః-వృక్షస్య విశేషణం వనస్పతిరితి. తథైవ పురుషోఽమృషా అమృషా-సత్యమేతత్. తస్య లోమాని తస్య-పురుషస్య లోమాని ఇతరస్య వనస్పతేః పర్ణాని. త్వగస్యోత్పాటికా బహిః త్వక్ అస్య-పురుషస్యేతరస్యోత్పాటికావనస్పతేః.

త్వచ ఏవ సకాశాదస్య-పురుషస్య రుధిరం ప్రస్యన్ది. వనస్పతేః త్వచ ఏవోత్స్ఫుటతి. యస్మాదేవం సర్వం సమానమేవ వనస్పతేః పురుషస్య చ-తస్మాత్తదాతృణాత్-హింసితా త్ప్రైతి తత్-రుధిరం నిర్గచ్ఛతి. వృక్షాదివాఽఽహతాత్-ఛిన్నాద్రసః.

ఏవం మాంసాన్యస్య పురుషస్య. వనస్పతేః స్తాని శకరాణి-శకలానీత్యర్థః. కినాటం వృక్షస్య. కినాటం నామ-శకలేభ్యోఽభ్యన్తరం వల్కలరూపం కాష్ఠసంలగ్నమ్. తత్స్నావపురుషస్య. తత్స్థిరం-తత్-కినాటం స్నావవద్దృఢం హి-తత్. అస్థీని-పురుషస్య స్నావ్నోఽభ్యన్తరతోఽస్థీని భవన్తి. తథా కినాటస్యాభ్యన్తరతో దారూణి-కాష్ఠాని. (మజ్జా) మజ్జైవ వనస్పతేః పురుషస్య చ మజ్జోపమాకృతా-మజ్జాయా ఉపమా మజ్జోపమా. నాన్యో విశేషోఽస్తీత్యర్థః. యథా వనస్పతేర్మజ్జా-తథా పురుషస్య. యథా పురుషస్య-తథా వనస్పతేః.

యద్యది వృక్షో వృక్ణః-ఛిన్నః. రోహతి పునః-ప్రరోహతి. ప్రామూర్భవతి మూలా త్పునర్నవతరః-పూర్వస్మా దభినవతరః. యదేతస్మాద్విశేషణా త్ప్రాగ్వనస్పతేః పురుషస్య చ సర్వం సామాన్యమవగతమ్. అయంతు వనస్పతౌ విశేషో దృశ్యతే-యచ్ఛిన్నస్య ప్రరోహణమ్. నతు పురుషే మృత్యునా వృక్ణే పునః ప్రరోహణం దృశ్యతే-భవితవ్యం చ కుతశ్చిత్ప్రరోహణేన. తస్మాద్వః పృచ్ఛామి -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మర్త్యః-మనుష్యః స్విన్మృత్యునా వృక్ణః కస్మాన్మూలా త్ప్రరోహతి - మృతస్య పురుషస్య కుతః ప్రరోహణమిత్యర్థః.

యదిచే దేవం వదథ రేతసః ప్రరోహతీతి. మావోచత-మైవం వక్తు మర్హాత. కస్మాత్. యస్మాజ్జీవతః పురుషా త్తత్-రేతః ప్రజాయతే - న మృతాత్. అపిచ ధానారుహః ధానా-బీజం. బీజరుహోఽపి వృక్షో భవతి-కేవలం కాణ్డరుహ ఏవ. ఇవశబ్దోఽనర్థకః. వై వృక్షోఽఞ్జసా-సాక్షాత్ప్రేత్య-మృత్వా సమ్భవః - ధానా తోఽపి ప్రేత్య సమ్భవో భవే దఞ్జసా వనస్పతేః.

యత్-యది సహ మూలేన ధానయావాఽవవృహేయుః - ఉద్యచ్ఛేయుః. ఉత్పాటయేయుర్వృక్షం - న పునరాభవేత్ - పునరాగత్య న భవేత్. తస్మాద్వః పృచ్ఛామి సర్వస్యైవ జగతో మూలం మర్త్యః స్విన్మృత్యునా వృక్ణః కస్మాన్మూలా త్ప్రరోహతి.

జాతఏవేతి మన్యధ్వం యది-కిమత్ర ప్రష్టవ్యమితి. జనిష్యమాణస్య హి సమ్భవః ప్రష్టవ్యః-న జాతస్య. అయం తు జాత ఏవ-అతోఽస్మిన్విషయే ప్రశ్న ఏవ. నోపపద్యత ఇతి చేత్. న. కింతర్హి. మృతః పునరపి జాయత ఏవ - అన్యథా అకృతాభ్యాగమ కృతనాశ ప్రసఙ్గాత్. అతో వః పృచ్ఛామి కోన్వేనం - మృతం పునర్జనయేత్. తన్న విజజ్ఞు ర్బ్రాహ్మణాః-యతో మృతః పునః ప్రరోహతి. జగతో మూలం న విజ్ఞాతం బ్రాహ్మణైః-అతో బ్రహ్మిష్ఠత్వాత్ హృతా గావో, యాజ్ఞ వల్క్యేన జితా బ్రాహ్మణాః. సమాప్తాఽఽఖ్యాయికా. యజ్జగతో మూలం, యేనచ శబ్దేన సాక్షాద్వ్యపదిశ్యతే బ్రహ్మ, యద్యాజ్ఞవల్క్యో బ్రాహ్మణాత్ పృష్టవాన్-తతః తేన రూపేణ శ్రుతి రస్మభ్య మాహ-విజ్ఞానం విజ్ఞప్తిః-విజ్ఞానమ్. తచ్చానన్దం - న విషయవిజ్ఞానవ ద్దుఃఖానువిద్ధమ్. కింతర్హి. ప్రసన్నం శివ మతుల మనాయాసం నిత్యతృప్త మేకరస మిత్యర్థః. కిం తత్. బ్రహ్మోభయవిశేషణవత్. రాతిః-రాతేః. షష్ఠ్యర్థే ప్రథమా. ధనస్యేత్యర్థః. ధనస్య దాతుః-కర్మకృతో యజమానస్య పర మయనం-పరా గతిః. కర్మఫలస్య ప్రదాతృత్వాత్ కించ-వ్యుత్థాయైషణాభ్య స్తస్మి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్నైవ బ్రహ్మణి తిష్ఠత్యకర్మకృత్, తత్-బ్రహ్మ వేత్తీతి తద్విచ్చ తస్య తిష్ఠమానస్య చ తద్విదః బ్రహ్మవిద ఇత్యర్థః. పరాయణమితి.

అత్రేదం విచార్యతే-ఆనన్దశబ్దో లోకే సుఖవాచీ ప్రసిద్ధః. అత్రచ బ్రహ్మణో విశేషణత్వేన ఆనన్దశబ్దః శ్రూయతే ఆనన్దం బ్రహ్మేతి. శ్రుత్యన్తరేచ 'ఆనన్దో బ్రహ్మేతి వ్యజానాత్' 'ఆనన్దం బ్రహ్మణో విద్వాన్' 'యదేష ఆకాశ ఆనన్దః' 'యోవై భూమా తత్సుఖ'మితి చ 'ఏష పరమానన్ద' ఇత్యేవమాద్యాః. సంవేద్యే చ సుఖ ఆనన్దశబ్దః ప్రసిద్ధః. బ్రహ్మానన్దశ్చ యది సంవేద్యః స్యాత్ - యుక్తా ఏతే బ్రహ్మణ్యానన్దశబ్దాః. నను చ శ్రుతిప్రామాణ్యా త్సంవేద్యానన్ద స్వరూపమేవ బ్రహ్మ-కిం తత్ర విచార్యమితి. న-విరుద్ధశ్రుతివాక్యదర్శనాత్. సత్యం-ఆనన్దశబ్దో బ్రహ్మణి శ్రూయతే-విజ్ఞానప్రతిషేధశ్చైకత్వే 'యత్రత్వస్య సర్వమాత్మైవాభూ త్తత్కేన కం పశ్యే త్తత్కేన కం విజానీయాత్' 'యత్ర నాన్యత్పశ్యతి నాన్యద్విజానాతి' 'ప్రాజ్ఞేనాత్మనా సమ్పరిష్వక్తో న బాహ్యం కించన వేదే'త్యాది. విరుద్ధ శ్రుతివాక్య దర్శనా త్తేన కర్తవ్యో విచారః. తస్మాద్యుక్తం వేదవాక్యార్థ నిర్ణయాయ విచారయితుమ్.

మోక్షవాదివిప్రతిపత్తేశ్చ. సాఙ్ఖ్యా వైశేషికాశ్చ మోక్షవాదినో నాస్తి మోక్షే సుఖం సంవేద్య మిత్యేవం విప్రతిపన్నాః. అన్యే నిరతిశయ సుఖం స్వసంవేద్య మితి. కిం తావద్యుక్తమ్. ఆనన్దాదిశ్రవణాత్. 'జక్షత్క్రీడన్రమమాణః' 'స యది పితృలోకకామో భవతి' 'స సర్వజ్ఞ స్సర్వవిత్' 'సర్వాన్ కామాన్ సమశ్నుత' ఇత్యాదీ శ్రుతిభ్యో మోక్షే సుఖం సంవేద్యమితి. నన్వేకత్వే కారకవిభాగాభావా ద్విజ్ఞానానుపపత్తిః-క్రియాయాశ్చానేక కారకసాధ్యత్వా ద్విజ్ఞానస్య చ క్రియాత్వాత్. నైష దోషః. శబ్దప్రామాణ్యా దుపప ద్విజ్ఞాన మానన్దవిషయే. 'విజ్ఞాన మానన్ద' మిత్యాదీ న్యానన్దస్వరూపస్యాసంవేద్యత్వేఽనుపపన్నాని వచనానీత్యవోచామ.

నను వచనేనాప్యగ్నేః శైత్య ముదకస్య చౌష్ణ్యం న క్రియత ఏవ-జ్ఞాపకత్వా ద్వచనానామ్. నచ దేశాన్తరేఽగ్నిః శీత ఇతి శక్యతే జ్ఞాపయితు మగన్యేవా దేశాన్తరే ఉష్ణ ముదకమితి. న-ప్రత్యగాత్మ న్యానన్దవిజ్ఞానదర్శనాత్. న, 'విజ్ఞానమానన్ద'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మిత్యేవమాదీనాం వచనానాం శీతోఽగ్ని రిత్యాదివాక్యవత్ ప్రత్యక్షాది విరుద్ధార్థ ప్రతిపాదికత్వమ్.

అనుభూయతే త్వవిరుద్ధార్థతా. సుఖ్యహమితి సుఖాత్మక మాత్మానం స్వయ మేవ వేదయతే. తస్మాత్సుతరాం ప్రత్యక్షావిరుద్ధార్థతా. తస్మాచ్చానన్దం బ్రహ్మ విజ్ఞా నాత్మకం సత్స్వయమేవ వేదయతే. తథా ఆనన్దప్రతిపాదికాః శ్రుతయః సముఞ్జసాః స్యుః. 'జక్షత్క్రీడన్రమమాణ' ఇత్యేవమాద్యాః పూర్వోక్తాః.

న-కార్యకరణాభావేఽనుపపత్తే ర్విజ్ఞానస్య. శరీరవియోగో హి మోక్ష ఆత్యన్తికః. శరీరాభావేచ కరణానుపపత్తిః-ఆశ్రయాభావాత్. తతశ్చ విజ్ఞానానుప పత్తిః-అకార్యకరణత్వాత్. దేహాద్యభావే చ విజ్ఞానోత్పత్తౌ సర్వేషాం కార్యకరణో పాదానానర్థక్యప్రసఙ్గః. ఏకత్వవిరోధాచ్చ.

పరం చేత్ బ్రహ్మానన్దాత్మక మాత్మానం నిత్యవిజ్ఞానత్వా న్నిత్యమేవ విజానీ యాత్-తన్న. సంసార్యపి సంసారవినిర్ముక్తః స్వాభావ్యం ప్రతిపద్యేత. జలాశయ ఇవోదకాఞ్జలిః క్షిప్తో న పృథక్త్వేన వ్యవతిష్ఠతే ఆనన్దాత్మక బ్రహ్మవిజ్ఞానాయ-తదా ముక్త ఆనన్దాత్మక మాత్మానం వేదయత ఇత్యేత దనర్థకం వాక్యమ్.

అథ బ్రహ్మానన్ద మన్య స్సన్ముక్తో వేదయతే ప్రత్యగాత్మానం వాఽహమస్మ్యాత్ నన్దస్వరూప ఇతి-తదైకత్వవిరోధః. తథాచ సతి సర్వశ్రుతివిరోధః. తృతీయా చ కల్పనా నోపపద్యతే. కించాన్యత్ - బ్రహ్మణశ్చ నిరన్తరాత్మానన్దవిజ్ఞానే విజ్ఞానా విజ్ఞాన కల్పనానర్థక్యమ్. నిరన్తరం చే దాత్మానన్దవిషయం బ్రహ్మణో విజ్ఞానం - తదేవ తస్య స్వభావ ఇత్యాత్మానన్దం విజానాతీతి కల్పనాఽనుపపన్నా. అతద్విజ్ఞానప్రసఙ్గే హి కల్పనాయా అర్థవత్త్వమ్. యథాఽఽత్మానం పరం చ వేత్తీతి. నహి ఇష్వా ద్యాసక్తమనసో నైరన్తర్యేణ జ్ఞానాజ్ఞానకల్పనాయా అర్థవత్త్వమ్.

అథ విచ్ఛిన్నమాత్మానం విజానాతీతి. విజ్ఞానస్యాత్మవిజ్ఞానచ్ఛిద్రేఽన్యవిషయత్వ ప్రసఙ్గః. ఆత్మనశ్చ క్రియావత్త్వమ్. తతశ్చానిత్యత్వప్రసఙ్గః. తస్మాద్విజ్ఞానమానన్ద మితి స్వరూపాన్వాఖ్యానపరైవ శ్రుతిః-నాత్మానన్దసంవేద్యత్వార్థా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జక్షత్క్రీడన్నిత్యాది శ్రుతివిరోధోఽసంవేద్యత్వ ఇతి చే న్న-సర్వాత్మైకత్వే యథాప్రాప్తానువాదిత్వాత్. ముక్తస్య సర్వాత్మభావే సతి యత్ర క్వచిద్యోగిషు దేవేషు వా జక్షణాదిప్రాప్తం - తద్యథాప్రాప్తమేవానూద్యతే-తత్తస్యైవ సర్వాత్మభావాదితి సర్వాత్మభావమోక్షస్తుతయే.

యథాప్రాప్తానువాదిత్వే దుఃఖిత్వమపీతి చేత్. యోగ్యాదిషు యథాప్రాప్త జక్షణాదివత్ స్థావరాదిషు యథాప్రాప్త దుఃఖిత్వమపీతి చే న్న - నామరూపకృత కార్యకరణోపాధిసమ్పర్కజనిత భ్రాన్త్యధ్యారోపితత్వా త్సుఖిత్వ దుఃఖిత్వాది విశేషస్యేతి పరిహృత మేతత్. సర్వవిరుద్ధశ్రుతీనాం చ విషయ మవోచామ. తస్మాత్ 'ఏషోఽస్య పరమ ఆనన్ద' ఇతివత్ సర్వాణ్యానన్దవాక్యాని ద్రష్టవ్యాని. ౨౮

ఇతి నవమ బ్రాహ్మణ భాష్యమ్.

ఇతి శ్రీగోవిందభగవత్పూజ్యపాదశిష్యస్య పరమహంసపరివ్రాజకాచార్యస్య శ్రీమచ్ఛంకరభగవతః కృతౌ బృహదారణ్యకభాష్యే తృతీయాధ్యాయః.

"అథహోవాచ బ్రహ్మణా భగవన్తో యో వః కామయతే .... సర్వాన్వా వః పృచ్ఛామీతి తే హ బ్రహ్మణా న దధృషుః"

భా. ప్ర. 'నేతి నేతి' అని అన్యవస్తునిషేధద్వారమున ఏ బ్రహ్మ నిర్దేశింపబడెనో, ఆ బ్రహ్మను విధిముఖముగా నిర్దేశించుటకును, జగన్మూలమును వివరించుటకును ఆఖ్యాయికలో బ్రహ్మోపసణముగా నిర్దేశింపబడిన గోధనమును సభలోని బ్రహ్మవిదులగు బ్రాహ్మణులను జయించి, తీసికొనవలసి యున్నది. ఆ ధనమును గ్రహించుటకు బ్రాహ్మణానుమతి కూడ న్యాయ్యమైనది.

అపుడు యాజ్ఞవల్క్యుడు ఇట్లు పలికెను. పూజ్యులైన ఓ బ్రాహ్మణులారా! మీలో ఎవరు నన్ను ప్రశ్నింపదలచుకొనినారో, వారు వచ్చి ప్రశ్నింపుడు. అందఱు కలసి కూడ నన్ను ప్రశ్నింపవచ్చును. మీలో ఎవ్వరిని ప్రశ్నింపుమని కోరుకొందురో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వారిని నేను ప్రశ్నించెదను, లేదా మీ అందఱిని ప్రశ్నించెదను. ఇట్లు పలుకగా, ఆ సభలోని బ్రాహ్మణులు ఎవ్వరును ఎదురు మాటాడుటకు సమర్థులు కాకపోయి యూరకుండిరి. —౨౭

"తాన్హైతైః శ్లోకైః ప్రప్రచ్ఛ"

"యథా వృక్షో వనస్పతి స్తథైవ పురుషోఽ మృషా ।
తస్య లోమాని పర్ణాని త్వగస్యోత్పాటికా బహిః॥"

ఆరీతిగా ప్రగల్భరహితులై యూరకుండిన బ్రాహ్మణులను యాజ్ఞవల్క్యుడు స్వీయ జ్ఞానప్రకర్షప్రకటనము కొఱకు ఈ చెప్పబోవు శ్లోకములతో మరల ప్రశ్నించెను.

ఈ లోకమున వనస్పతి యగు మహావృక్షము మృష కానిరీతిగా పురుషుడు గూడ మృష కాడు గదా! ఇది సత్యము. ఆ పురుషుని లోమములు వనస్పతి యగు వృక్షము యొక్క పర్ణములు. అతని చర్మము వృక్షమునకు పైన ఉండు బెరడు (ఉత్పాటిక). రసహీనమైన చర్మము ఉత్పాటిక యనబడును.

"త్వచ ఏవాస్య రుధిరం త్వచ ఉత్పటః ।
తస్మా త్తదా తృణ్ణాత్ ప్రైతి రసో వృక్షాదివాఽఽహతాత్॥"

పురుషుని చర్మము నుండియే రుధిరము స్రవించును. వృక్షము యొక్క పై బెరడు (ఉత్పటము) నుండియే ద్రవము (జిగురు పదార్థము) కారును. ఈవిధముగా వనస్పతికి (వృక్షమునకు), పురుషునకు సమాన ధర్మములు కలవు. కత్తితో వ్రేటు వేయబడిన వృక్షము నుండి రసము (ద్రవము) స్రవించినటుల, ఆహతమయిన (వ్రేటువేయబడిన) పురుషుని శరీరమునుండి రుధిరము (రక్తము) స్రవించును.

"మాగ్ంసాన్యస్య శకరాణి కినాటగ్ం స్నావ తత్ స్థిరమ్ ।
అస్థీన్య న్తరతో దారూణి మజ్జా మజ్జోపమాకృతా॥"

ఈ పురుషుని మాంసఖండములు వృక్షము యొక్క శకలములు. పురుషుని నాడులు వృక్షమునకు లోపలనుండు పొరలు (వల్కలములు). వృక్షశకలములకు లోపల నుండు, కాష్ఠసంలగ్నమైన వల్కలరూపము 'కినాట' మను శబ్దముచేత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యవహృతము. ఆ కినాటము (వల్కలము) దృఢముగా నుండును పురుషుని ఎముకలు వృక్షకాష్ఠములు. పురుషుని మజ్జ వృక్షమునకు మజ్జ (సారము) వంటిది. అటులనే వనస్పతి యొక్క మజ్జ, పురుషుని మజ్జాసదృశము.

"యద్వృక్షో వృక్ణో రోహతి మూలా న్నవతరః పునః ।
మర్త్యః స్విన్మృత్యునా వృక్ణః కస్మాన్మూలాత్ప్రరోహతి॥"

పురుషునకు, వృక్షమునకు సాధర్మ్యము కన్పడుచుండగా, వైధర్మ్యము చెప్పుట యశక్యము. వృక్షము ఛేదింపబడగా, అది మఱింత నూతనముగా పెరుగుచున్నది. కాని, మృత్యువుచే గ్రసింపబడిన పురుషుడు మరల ప్రరోహణము చెందుట కానవచ్చుటలేదు. అయిన, 'మర్త్యుడగు మానవుడు ఏ మూలపదార్థము నుండి ప్రరోహణము చెందుచున్నాడు? అని మిమ్ములను నేను ప్రశ్నించుచున్నాను.

"రేతస ఇతి మావోచత జీవత స్తత్ప్రజాయతే ।
ధానారుహ ఇవ వై వృక్షోఽఞ్జసా ప్రేత్య సంభవః॥"

రేతస్సునుండి తిరిగి ప్రరోహణము చెందుచున్నాడని ప్రత్యుత్తర మీయకుడు. ఏలయన, జీవించియున్న పురుషుని రేతస్సే శరీరరూపమును ధరించునుగాని, మృతుని రేతస్సు శరీరధారణసమర్థము కాదు. 'ధానారుహో వై వృక్షః'-వృక్షము కాండమునుండి ప్రరోహించుటయే గాక, బీజరుహమయి గూడ ఉన్నది. వృక్షము చనిపోయి గూడ, బీజము వలన మరల యుద్భవించుచున్నది.

"యత్సమూల మావృహేయు ర్వృక్షం న పునరాభవేత్ ।
మర్త్యః స్విన్మృత్యునా వృక్ణః కస్మా న్మూలాత్ప్రరోహతి॥"

సమూలముగ (సబీజముగ) వృక్షమును పెకలించివేసినపుడే, అది తిరిగి మొలకెత్తక యుండును. కావున, ఓ బ్రాహ్మణులారా! నేను మిమ్ము అడుగుచున్నాను. మానవుడు మృత్యుగ్రస్తుడయిన తరువాత, మరల, ఏ మూలవస్తువు నుండి అంకురించుచున్నాడు? (ఉద్భవించుచున్నాడు?)

"జాత ఏవ న జాయతే కోన్వేనం జనయేత్పునః ।
విజ్ఞాన మానందం బ్రహ్మ రాతిర్దాతుః పరాయణం తిష్ఠమానస్య తద్విద ఇతి॥"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇదివఱకే పుట్టినవాడు కదా, పుట్టబోవువానిని గుఱించి ప్రశ్నించుట ఉచితము అనినచో, పుట్టినవాడు కూడ చనిపోయిన తరువాత మరల పుట్టుచున్నాడు అని అంగీకరింపవలయును. అటుల కానిచో, అకృతాభ్యాగమ, కృతవిప్రణాశదోషములు సంప్రాప్తించును. అనగా చేసిన కర్మకు ఫల మనుభవింపకయే నశించుట, క్రొత్తగా వచ్చినవారు చేయని కర్మకు ఫల మనుభవించుట అను దోషములు వచ్చును. కనుక, చనిపోయినవారు మరల పుట్టుటకు కారణమైనవాడు ఎవరు? అనగా, జగత్తునకు మూలము తెలియునా? అని యాజ్ఞవల్క్యుడు ప్రశ్నించెను.

'విజ్ఞాన మానన్దం బ్రహ్మ రాతిర్దాతుః పరాయణం తిష్ఠమానస్య తద్విదః' అని శ్రుతియే సమాధానము చెప్పుచున్నది. విజ్ఞానస్వరూపుడు, ఆనందస్వరూపుడు నగు బ్రహ్మ కర్మఫలప్రదాత, బ్రహ్మవేత్తకు, బ్రహ్మనిష్ఠునకు ఆశ్రయమైనవాడు 'పరాయణం' - జగన్మూలము అనెను.

యాజ్ఞవల్క్యుడు జగత్తునకు మూలమేమి? అని ప్రశ్నించినపుడు తెలియనందున సభాసదులగు బ్రాహ్మణులచే ప్రత్యుత్తర మీయబడలేదు. బ్రహ్మిష్ఠుడగుటచే యాజ్ఞవల్క్యుని చేత ఆ బ్రాహ్మణులు పరాజితులయిరి. గోధనము యాజ్ఞవల్క్యునిచే తీసికొనిపోబడెను. బ్రాహ్మణులు అందఱును వారి వారి గృహముల కేగిరి. ఆఖ్యాయిక యింతటితో పరిసమాప్తమయినది. "కోస్వేనం జనయేత్పునః"అను యాజ్ఞవల్క్యుని ప్రశ్నకు శ్రుతియే "విజ్ఞాన మానందం బ్రహ్మణో రాతిర్దాతుః పరాయణం" "తిష్ఠమానస్య తద్విదః" అని చెప్పినది. జగత్తునకు మూలము విజ్ఞాన స్వరూపము, ఆనందస్వరూపము నగు బ్రహ్మ అయి యున్నది. ఆ బ్రహ్మయే ధనసాధ్య కర్మలకు ఫలప్రదాత. ఏషణాత్యాగ మొనరించి నైష్కర్మ్యముతో బ్రహ్మనిష్ఠ కలవారికి, బ్రహ్మవిదులకు (పరాగతిః) గమ్యమైయున్నాడు.

ఇచట 'విజ్ఞాన మానందం బ్రహ్మ' అనుచోట అర్థవిచారణ ప్రవృత్తమగుచున్నది. బ్రహ్మ విశేష్యము, విజ్ఞానానందములు విశేషణములుగా పేర్కొనబడినవి. ఆనందశబ్దము లోకమున సుఖమునందు ప్రసిద్ధము. ఇచట 'ఆనందం బ్రహ్మ' అని వినబడుటవలన సుఖముకలవాడు బ్రహ్మ అని తోచుచున్నది. బ్రహ్మయందు ఆనంద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శబ్దము అనేక శ్రుతులయందు శ్రూయమాణమగు చున్నది. 'ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్'' ఆనందం బ్రహ్మణో విద్వాన్' 'యదేష ఆకాశ ఆనందః' 'యోవై భూమా తత్సుఖమ్' మొదలగునవి ఆ శ్రుతులై యున్నవి.

వేద్యమగు సుఖము ఆనందముగా లోకమున వ్యవహరింపబడుచున్నది. అందువలన మోక్షమునందు బ్రహ్మానందము కూడ వేద్యము (జ్ఞేయము) అను భావము కలుగుచున్నది. పోనిందు, శ్రుతిప్రామాణ్యము వలన జ్ఞేయమగు ఆనంద స్వరూపమే బ్రహ్మయని అంగీకరించుదమనిన, 'యత్ర తస్య సర్వమాత్మైవాభూత్ తత్కేన కం పశ్యేత్ తత్కేన కం విజానీయాత్' 'యత్ర నాన్యత్పశ్యతి నాన్య ద్విజానాతి ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తః' 'న బాహ్యం కించన వేద' మొదలగు శ్రుతులు మోక్షమున జ్ఞానమును నిషేధించుట వలన (జ్ఞాతృ, జ్ఞాన, జ్ఞేయ త్రిపుటి లేనందున) బ్రహ్మానందమునకు, వేద్యత్వము (జ్ఞేయత్వము) సంగతము కాదు. సుఖజ్ఞాన మంగీకరించినచో, ద్వైతము ప్రాప్తమగును. 'అహం సుఖీ' అను ప్రత్యక్షము (లోకప్రసిద్ధి) ననుసరించి బ్రహ్మానందమున సంవేద్యత్వము నంగీ కరించుటయా, లేక 'నాన్యద్విజానాతి' మొదలగు అద్వైతశ్రుతులచే సంవేద్యత్వము లేదు అని అంగీకరించుటయా? అను విషయమును విచారించి నిర్ణయింపవలసి యున్నది. మోక్షమును అంగీకరించునట్టి అనేక ధార్మికులు మోక్షస్వరూపవిషయమున భిన్నాభిప్రాయములు కలిగియున్నారు. సాంఖ్యులు, వైశేషికులు మోక్షమును అంగీ కరించుచునే, అపుడు సుఖము సంవేద్యము కాదు (దుఃఖములేకపోవుటయే అనుభవింప బడును) అని చెప్పుదురు. మఱికొందఱు నిరతిశయ (భావరూపమగు) సుఖము ముక్తులచే అనుభవింపబడునని యందురు. ఈ రెండు అభిప్రాయములలో నేది గ్రహింపదగినది? అను విషయము విచారణీయము. శ్రుతియందు ఆనందాదిపద శ్రవణము వలన 'జక్షన్క్రీడన్ రమమాణః స యది పితృలోకకామో భవతి స సర్వజ్ఞ స్సర్వవిత్ సర్వాన్ కామాన్ సమశ్నుతే' మొదలగు శ్రుతుల వలన మోక్షమునందు సుఖము సంవేద్యమగునను పక్షము ప్రాప్తించుచున్నది. ఈ పక్షమున, బ్రహ్మాత్మైక త్వమునందు కర్మ కర్తృ కరణ క్రియా కారక భావము ఉండదు. కనుక, జ్ఞాన క్రియ (తెలిసికొనుట) అనేక కారకసాధ్యమగుటచే బ్రహ్మాత్మస్వరూపావస్థానలక్షణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మోక్షమునందు సుఖవిజ్ఞానము అనుపపన్న మగుచున్నది అను శంక కలుగుచున్నది. దీనికి సమాధాన మేమన, 'విజ్ఞాన మానందం' మొదలగు శ్రుతులు ఆనందవిషయమున విజ్ఞానము నంగీకరించుచున్నవి. కనుక, ఆనందము అసంవేద్య మైనచో, విజ్ఞానశ్రుతి సంగతము కాదు. కావున, శబ్దప్రామాణ్యము వలన మోక్షమునందు సుఖము సంవేద్యము అని అంగీకరింతుము. ఓయీ! శ్రుతి చెప్పినను, అగ్నికి శైత్యము గాని, ఉదకమునకు ఔష్ణ్యముగాని కలుగవు కదా!

శాస్త్రము జ్ఞాపకమే గాని, కారకము కాదు. పదార్థ స్వభావమును మార్చలేదు కదా! ఏ దేశమునందైనను, అగ్ని ఉష్ణమేగాని, శీతము కాదు, ఉదకము శీతమే గాని ఉష్ణము కాదు అని ఆక్షేపించినచో, ప్రత్యక్షానుభవముచేత ఈ ఆక్షేపము పరిహరింప బడుచున్నది. 'అహం సుఖీ' అని ప్రత్యగాత్మయందు సుఖమును తాను అనుభవించు చున్నాడు. దీనిలో ప్రత్యక్షవిరోధము ఎంతమాత్రమును లేదు. ఆనందరూపమగు బ్రహ్మ విజ్ఞానస్వరూప మగుటచే తన స్వరూపసుఖమును తానే తెలిసికొనును. ఈవిధముగా ఆనందవిజ్ఞాన ప్రతిపాదక శ్రుతులు స్వరూపప్రతిపాదక శ్రుతులు. 'జక్షన్ క్రీడన్ రమమాణః' మొదలగు శ్రుతులు సమంజసము లగుచున్నవి.

ఇంతవఱకు మోక్షమున సుఖరూపమగు ఆనందము సంవేద్యము అను పక్షము (పూర్వపక్షము) వివరింపబడినది. కాని, అద్వైతమోక్షమున ఇటుల పొసగదు. సుఖము సంవేద్య మనునపుడు శరీరము, ఇంద్రియములు ఉండవలెను. మోక్షమనగా, అశరీరభావము. మోక్షమున శరీరమే లేనపుడు ఆశ్రయము లేనందున, ఇంద్రియములుండవు. అవి జ్ఞానమును సంపాదింపలేవు. కనుక, మోక్షమునందు వేద్యము సుఖము అనునది కుదరదు. దేహేంద్రియములు లేకపోయినను, జ్ఞానము కలుగుచో, సంసారదశయందు దేహేంద్రియావశ్యకత లేకపోవచ్చును. 'ఏకమేవాద్వితీయం బ్రహ్మ'అను ఏకత్వము కర్తృ కర్మ భేదభావముచే భగ్నమగును. ఆనందాత్మకమగు పరబ్రహ్మ నిత్యవిజ్ఞానస్వరూపు డగుటచే నిత్యజ్ఞాన సంపన్నుడు అనినచో, సంసారి జీవుడు గూడ బ్రహ్మానంద నిత్యజ్ఞాన స్వరూపు డగుటచే, సంసారదుఃఖము నుండి విడివడినవాడు కావలసివచ్చును. జీవుడు సంసారదశయందు 'నాహం బ్రహ్మ' అను భిన్నభావముతో నుండి మోక్షదశయందు జలపూర్ణమైన అంజలి, జలాశయములో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలసి ఏకమైనటుల ముక్తావస్థయందు పరబ్రహ్మతో కలసి వేఱుగా నుండడు అనినచో, అపుడు 'ముక్తపురుషుడు ఆనందస్వరూపమగు తన ఆత్మను తెలిసికొనుచున్నాడు' అను వాక్యము అర్థరహితమగును.

అటులగాక, ముక్తపురుషుడు బ్రహ్మకంటె వేఱుగా నుండి బ్రహ్మానందమును అనుభవించును, లేదా 'నేను ఆనందస్వరూపుడను' అని ప్రత్యగాత్మను తెలిసికొనును అని చెప్పినచో, ఏకత్వము కుదరదు. తత్త్వమస్యాది శ్రుతులు ముక్తియందు బ్రహ్మాత్మైకత్వమును బోధించుచున్నవి. కనుక, శ్రుతివిరోధము గూడ వాటిల్లును. ఇక, మూడవ కల్పన (పక్షము) 'బ్రహ్మణ భిన్నాభిన్నః' ప్రత్యగాత్మ అను పక్షము 'నేహ నానాఽస్తి కించన' మొదలగు శ్రుతులతో విరోధించును. అందువలన భేదవాదము దూషింపబడినది. ఆ కారణముచేత ఈ భేదాభేదపక్షము యుక్తము కాదు. మఱియు బ్రహ్మకు ఎల్లప్పుడు ఆత్మానందవిజ్ఞానము ఉండగా నూతనముగా ఆనందమును తెలిసికొనుట అను కల్పన నిరర్థకము. బ్రహ్మకు ఆనందము, విజ్ఞానము స్వరూపమే యగుటచేత విజ్ఞానము స్వభావమైనందున, ఆనందమును తెలిసికొనుటయనునది అపుడు అంతఃకరణవృత్తికాదు. కాన, క్రొత్తగా ఆనందమును తెలిసికొనుచున్నాడు అను కల్పన యేల? ముక్తియందు ఆనందము ఎన్నడును తెలియకపోవుట లేదు. అపుడు ఆనందజ్ఞానములకు విషయవిషయిభావము లేదు. స్వరూపానుభవము మాత్రమే యుండును. లోకమున, తనను ఇతరులను తెలిసికొనుచున్నాడు అనునపుడు ఇతరులను తెలిసికొనకపోవుట ప్రసక్తము కావచ్చును. కనుక 'పరం జానాతి'—ఇతరుని తెలిసికొనుచున్నాడు అని చెప్పవచ్చును. ఇషుకారుడు (బాణమును తయారు చేయువాడు) ఆ బాణమును తయారు చేయుటలో దృష్టిని, చిత్తమును ఏకాగ్రము చేసి ప్రక్కన ఎవరు వెడలినను పట్టించుకొనని స్థితిలో నున్నపుడు, నిరంతరము వానికి ఇషుజ్ఞానమే కాని జ్ఞానాజ్ఞాన కల్పనకు ప్రయోజనముండదు గదా! మధ్య మధ్యలో ఆత్మను తెలిసికొనుట చెప్పినచో, ఆత్మయుండుట అను స్థితిని అంగీకరింపవలసివచ్చును. ఆత్మవిజ్ఞానము లేనపుడు, అన్యవిషయమును గ్రహించును అని అంగీకరింపవలసివచ్చును. అపుడు ఆత్మ క్రియాశ్రయ డగుటచే అనిత్యత్వము ప్రసక్తమగును. కనుక 'విజ్ఞానమానందం బ్రహ్మ' అను శ్రుతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అఖండ బ్రహ్మానందప్రకాశ స్వరూపపరమే గాని, ఆత్మానందము వేద్యము అను అభిప్రాయపరము కాదు. మోక్షమునందు బ్రహ్మానందము వేద్యము కానిచో, 'జక్షన్. క్రీడన్, రమమాణః' మొదలగు ఫలశ్రుతులు ఎట్లు ఉపపన్నములగును ? అను శంక కలుగవచ్చును. దీనికి సమాధాన మేమనగా యోగులగువారును, దేవతలును భోగములను అనుభవింతురు. జ్ఞాని, సర్వాత్మభావమును పొందుటచే ఆ యోగులు, దేవతలు జ్ఞానిస్వరూపభూతులైనందున, వారి భోగము ప్రరోచనకొఱకు జ్ఞానులయందు అనువాదము చేయబడినది.

ఈవిధముగా సర్వాత్మభావమోక్షము స్తుతింపబడినదే గాని, జ్ఞాని భోగములను అనుభవించుచున్నాడను ఉద్దేశ్యముతో కాదు. జ్ఞానముచే సర్వాత్మభావము వలన సుఖమును చెప్పినచో, దుఃఖిత్వము గూడ ప్రాప్తమగును గదా ! అని భావింపరాదు. అవిద్యాదశయందు నామరూప దేహేంద్రియోపాధ్యభిమానము కలవారికే సుఖిత్వ దుఃఖిత్వములు గాని, నిరుపాధిక ఆత్మస్వరూపనిష్ఠునకు, సుఖదుఃఖము లుండవు, అతడు ఆత్మానందమునే అనుభవించును. సోపాధిక బ్రహ్మోపాసకులకు సత్య, వైకుంఠ, కైలాసాది లోకములయందు సుఖము వేద్య మనియు, నిరుపాధిక బ్రహ్మాత్మనిష్ఠులకు సుఖము (ఆనందము) స్వరూపమే గాని, వేద్యము కాదనియు మధుకాండమునందు వివరింపబడినది. కావున, 'ఏషోఽస్య పరమ ఆనందః' అను వాక్యము వలెనే ఆనందవాక్యము లన్నియు ('ఆనందం బ్రహ్మణో విద్వాన్' ఇత్యాదులు) నిరతిశయానంద చిదేకతాన పరబ్రహ్మ వస్తుస్వరూప పరములు అని తెలిసికొనవలయును.

నవమ బ్రాహ్మణము సమాప్తము

హరిః ఓం తత్సత్

శ్రీ గోవింద భగవత్పూజ్యపాద శిష్యులు
పరమహంస పరివ్రాజకాచార్యులు నగు
శ్రీ శంకర భగవత్పాదుల
కృతి యగు
బృహదారణ్యకోపనిషద్భాష్యమునందలి
తృతీయాధ్యాయమునకు
భావప్రకాశికాఽఽఖ్య వివరణము సమాప్తము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తృతీయాధ్యాయార్థసార సంగ్రహము

ప్రథమ బ్రాహ్మణము

"యాజ్ఞవల్క్య కాండము"

"జనకో హ వైదేహః బహు దక్షిణేన యజ్ఞేన ....

ఇదివఱకు బ్రహ్మవిద్యాప్రతిపాదక మగు మధుకాండము ఆగమప్రధానముగా వ్యాఖ్యానము చేయబడినది. ఇపుడు ఉపపత్తి (యుక్తి) ప్రధానమగు యాజ్ఞవల్క్య కాండము బ్రహ్మవిద్యను ప్రతిపాదించుటకై ఆరంభమగుచున్నది.

పూర్వము విదేహదేశాధిపతి యగు జనకచక్రవర్తి దక్షిణాబాహుళ్యము గల యజ్ఞమును చేయ తలపెట్టెను. ఆ యజ్ఞమునకు నానాదేశములనుండి మహా విద్వాంసులు విచ్చేసిరి. అపుడు జనకచక్రవర్తికి, వీరిలో బ్రహ్మిష్ఠుడెవరో, తెలిసి కొనవలెనని కోరిక జనించెను. అపుడు యజ్ఞశాలలో గోసహస్రమును శృంగముల యందు సువర్ణమును వస్త్రములతో ధరింపజేసి "ఓ బ్రాహ్మణులారా! మీలో బ్రహ్మిష్ఠులైనవారు ఈ గోవులను గృహమునకు తీసికొని వెళ్ళుడు" అని పలికెను. సభలోని విద్వాంసులు ఎవ్వరును ముందుకు రాకపోయిరి. అంత, యాజ్ఞవల్క్యుడు శిష్యుని పిలిచి, ఈ గోవులను ఇంటికి తోలుకొనిపొమ్ము అని పలికెను. ఆ శిష్యుడు గోవులను యాజ్ఞవల్క్యుని గృహమునకు తోలుకొనిపోయెను.

సభలోనున్న బ్రాహ్మణులు క్రుద్ధులైరి. మాకంటె నీవు బ్రహ్మిష్ఠుడవా? అని నిగ్గదీసిరి. మాకు గోవులు కావలసి వచ్చినవి, బ్రహ్మిష్ఠులకు నమస్కారములు చేయుదును అని యాజ్ఞవల్క్యుడు సమాధానము చెప్పెను. ఈ గోవులు బ్రహ్మిష్ఠునకు చెందవలసినవి. మాకంటె నీవు బ్రహ్మవిద్యాపారంగతుడవా? మేము ప్రశ్నింతుము. నీవు ప్రత్యుత్తర మీయవలసి యున్నది అని బ్రాహ్మణులు పలికిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అటులనే కానిండు అని యనెను. జనకుని హోత (ఋగ్వేదప్రయోక్త) యగు అశ్వలుడు మొదట ప్రశ్నించుటకు పూనుకొనెను.

యాజ్ఞవల్క్యా! మనుష్యునకు స్వర్గ, పశు, పుత్రాది ఫలసాధనమగు వైదిక కర్మ, సాధనములగు ఋత్విక్, అగ్న్యాదులు, స్వాభావిక ఆసంగలక్షణమగు మృత్యువుచే వశము చేసికొనబడినవి. యజమానుడు దేనిచే ఆ మృత్యువును అతిక్రమించి ముక్తుడగును? యాజ్ఞవల్క్యుడు ఈ ప్రశ్నకు "హోత్రా ఋత్విజా అగ్నినా వాచా" అని ప్రత్యుత్తరమిచ్చెను. అనగా, యజమానునియొక్క వాక్కు హోత. ఈ వాక్కు అగ్నిదేవతాధిష్ఠాకము. కనుక, అగ్నిస్వరూపము. యజమానుడు వాక్కును అగ్నిగా (హోతగా) ఉపాసన చేసినచో, ఆసంగలక్షణమగు మృత్యువును జయించి, అగ్న్యాది దేవతాభావమును పొందును. దేవతోపాసనము మృత్యుతరణోపాయము. మరల అశ్వలుడు ప్రశ్నించెను-సమస్తకర్మసాధనజాతము అహోరాత్రవశమై యున్నది. యజమానుడు ఆ కాలమును దేనిచే అతిక్రమించి ముక్తుడగును? అపుడు యాజ్ఞవల్క్యుడు "అధ్వర్యుణా ఋత్విజా చక్షుషా ఆదిత్యేన" అని ప్రత్యుత్తరమిచ్చెను. యజమానుని చక్షుస్సే అధ్వర్యుడు (యజుర్వేద ప్రయోక్త). ఆ చక్షుస్సునకు అధిష్ఠానదేవత ఆదిత్యుడు. ఆ చక్షుస్సునందు ఆదిత్య దృష్టి (ఉపాసన) ముక్తి. (ముక్తిసాధనము).

ఆ చక్షురాదిత్యోపాసనకు ఫలము ఆదిత్యదేవతాత్మభావము. ఆదిత్యునకు అహోరాత్రములుండవు. కనుక, ఉపాసకుడగు యజమానుడు అహోరాత్రకాలము నతిక్రమించుచున్నాడు.

తిరిగి అశ్వలుడు ప్రశ్నించుచున్నాడు. యజమానుడు శుక్లపక్ష, కృష్ణపక్ష కాలములను దేనిచే అతిక్రమించుచున్నాడు? యాజ్ఞవల్క్యుడు "ఉద్గాత్రా ఋత్విజా వాయునా ప్రాణేన" యని ప్రత్యుత్తరమిచ్చెను. పాడ్యమి, విదియ మొదలగు తిథులు వృద్ధిక్షయములతో నుండును. చంద్రుడు ఆ తిథులకు కారకుడు. చంద్రునకు-వృద్ధిక్షయములు వాయువువలన నేర్పడును. యజమానుని యొక్క ప్రాణము, వాయువే ఉద్గాత (సామవేదప్రయోక్త) యని ఉద్గీథబ్రాహ్మణమున తెలియచేయబడినది. ఉద్గానము ప్రాణశక్తి చేతను, వాక్కుచేతను చేయబడును. ప్రాణమునకు శరీరము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జలము, జ్యోతీరూపుడగు చంద్రుడు అధిదేవత. ప్రాణమునందు చంద్రదృష్టి చేసినను వాయుదృష్టి చేసినను మృత్యుతరణము అను ఫలము లభించును. ఈ ఉపాసనలను ఎవరు చేయవలయును? యని విచారింపగా, హోతా, అధ్వర్యుః, ఉద్గాతా యను ఈ ఋత్విక్కులు ఉపాసన చేసినను ఫలము యజమానునకు లభించును. ఋత్విక్కులు కూడ ఫలము నొందెదరు.

మరల అశ్వలుడు యాజ్ఞవల్క్య! యజమానుడు దేని నాధారముగా చేసికొని, స్వర్గలోకమునకు పోయి సుకృత (పుణ్య) కర్మఫలము ననుభవించును? అని ప్రశ్నించెను. అపుడు యాజ్ఞవల్క్యుడు - "బ్రహ్మాణా ఋత్విజా మనసా చంద్రేణ" యని ప్రత్యుత్తరమిచ్చెను. మనస్సే బ్రహ్మ. మనస్సే చంద్రుడు. అధ్యాత్మమున, యజమానుని మనస్సు, అధిదైవమున చంద్రుడు, అధిభూతమున బ్రహ్మ యనెడి ఋత్విక్కు యజమానునకు స్వర్గలోకప్రాప్తికి, సాధనములై యున్నారు. మనస్సునందు చంద్రదేవతాదృష్టి ముక్తిసాధనము. చంద్రదేవతాత్మ భావము ఫలము.

"అథ సమ్పదః" ఇటుపమ్మట సమ్పదుపాసన చెప్పబడుచున్నది. రాజసూయ, అశ్వమేధాది క్రతువుల నాచరించుటకు క్షత్రియులకే అధికారము గలదు. ఇతరులు ఆ క్రతుఫలము నొందవలయు ననిన, సమ్పదుపాసనను చేయవలసియుండును.

అశ్వలుడు ప్రశ్నించుచున్నాడు-యాజ్ఞవల్క్య! హోత ఎన్ని ఋక్కులతో, ఏ ఋక్కులతో లోకత్రయమును జయించును? యాజ్ఞవల్క్యుడు 'తిస్రః' మూడింటిచేత జయించును. అవి ఏవనగా, పురోఽనువాక్య, యాజ్య, శస్య అను ఋక్కులు. వానితో జయించునని సమాధానము చెప్పెను. హవిష్ప్రదానమునకు పూర్వము చెప్పబడు ఋక్కు పురోఽనువాక్య. "యజ" (హవిష్ప్రదానముచేయుము) అను ప్రేష తరువాత హవిష్ప్రదానమునకై పఠించు ఋక్కు యాజ్య.గానరహితముగా దేవతాస్తుతి కొఱకై వినియోగించు ఋక్కు శస్య. ఈ మూడింటిచేత లోకజయము లభించును.

అశ్వలుడు మరల ప్రశ్నించెను. యజ్ఞమున అధ్వర్యుడు ఎన్ని ఆహుతులను హోమము చేయును? అవి ఎట్టివి? యాజ్ఞవల్క్యుడు ప్రత్యుత్తరమిచ్చెను. అవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడు. సమిధాద్యాహుతులు ఒకవిధము. హృదయాది అవదానాహుతులు రెండవ విధము. పయస్సోమములు మూడవవిధము. మరల అశ్వలుని ప్రశ్న - బ్రహ్మ యను ఋత్విక్కు ఎట్లు యజ్ఞమును రక్షించుచున్నాడు? అతడు మౌనముగా ఉండి మనస్సుతో ధ్యానము చేయుటద్వారా యజ్ఞమును కాపాడుచున్నాడని యాజ్ఞవల్క్యుని ప్రత్యుత్తరము. ఇచట అసంఖ్యాకమైన వృత్తులు గల మనస్సునందు అనంత విశ్వేదేవదృష్టి నప్పుడుపాసన చేసిన అనంతలోకజయము చేకూరును. మరల అశ్వలుడు ప్రశ్నించుచున్నాడు. యజ్ఞమున ఉద్గాత (సామవేదప్రయోక్త) ఎన్ని ఋక్కులతో స్తోత్రము చేయును? 'తిస్రః' మూడు. అవి ఏవి? అవి పురోఽనువాక్య, యాజ్య, శస్య. అధ్యాత్మమున ప్రాణమే పురోఽనువాక్య, అపానమే యాజ్య. వ్యానమే శస్య. వీనియందు పృథివ్యన్తరిక్ష ద్యులోక దృష్టి (ఉపాసన), చేయుటచేత ఆ లోకభోగముల ననుభవించును అని యాజ్ఞవల్క్యుడు ప్రత్యుత్తర మీయగా, అశ్వలుడు మరల ప్రశ్నించుట మాని, యూరకుండెను.

ప్రథమ బ్రాహ్మణము సమాప్తము

ద్వితీయ బ్రాహ్మణము.

జనక విద్వత్సభలో అశ్వలప్రశ్నానంతరము జరత్కారు గోత్రజుడయిన ఆర్తభాగుడు (ఋతభాగ పుత్రుడు) ప్రశ్నించుచున్నాడు-

యాజ్ఞవల్క్య! గ్రహములు ఎన్ని? అతిగ్రహములు ఎన్ని? యాజ్ఞవల్క్యుడు గ్రహములు, అనగా ఇంద్రియములు ఎనిమిది. అతిగ్రహములు, అనగా విషయములు ఎనిమిది అని సమాధానము చెప్పెను. ఆర్తభాగుని ప్రశ్న - అవి యెవ్వి? ఘ్రాణము, వాక్కు, జిహ్వ, చక్షుస్సు, శ్రోత్రము, మనస్సు, హస్తములు, త్వక్ అనునవి ఎనిమిది యింద్రియములు గ్రహసంజ్ఞ గలవి. ఆ ఇంద్రియములకు క్రమముగా గంధము, నామము (శబ్దము), రసము, రూపము, శబ్దము, కామము, ఆదానము, స్పర్శ అను విషయములు ఎనిమిది అతిగ్రహసంజ్ఞ గలవి అని యాజ్ఞవల్క్య ప్రతివచనము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దీనికిముందు కాల కర్మ లక్షణమగు మృత్యువునుండి ముక్తి, అతిముక్తి వివరింపబడినది. ఇపుడు ఆ మృత్యుస్వరూపమే ప్రశ్నింపబడినది. జీవుల పాలిట ఆసంగమున కాశ్రయమగు ఇంద్రియములు విషయములే మృత్యుస్వరూపమై యున్నవి. ఈ విషయేన్ద్రియప్రవృత్తి వలననే బంధము ఏర్పడుచున్నది. మోక్షము గురించి చెప్పుటకు ముందు, బంధస్వరూపమును వివరింపవలయును. ప్రవృత్తిధర్మఫలమైన అభ్యుదయము హిరణ్యగర్భలోక భోగపర్యన్తము అయి యున్నది. వైరాగ్యముతో నివృత్తిధర్మమగు బ్రహ్మాత్మజ్ఞాననిష్ఠచేత మోక్షమును బడయగలడని సవిమర్శముగా నిరూపింపబడినది. కొందఱు సమస్తమైన కర్మయు (ప్రవృత్తిధర్మముగూడ) నివృత్తి కారణముగా మోక్షసాధన మని భావించుచున్నారు. "స్వర్గకామో యజేత" యను వాక్యము దేహాత్మభావనివృత్తిపరము. స్నానసంధ్యాదివిధులు రాగద్వేషప్రవృత్తి, నివృత్తి పరములు.

ఈవిధముగా వారు కర్మకాండము నివృత్తిపరముగా వ్యాఖ్యానము చేయుచున్నారు. ఒకే వాక్యమునకు పశు పుత్ర ఐశ్వర్యాది అభ్యుదయఫలము, మోక్షము రెండు ఫలములను ప్రవృత్తి-నివృత్తి యను రెండు అర్థములను గ్రహించిచెప్పుట యుక్తము కాదు. ఒక వాక్యమునకు ఒకే అర్థమును చెప్పవలయునని వాక్యన్యాయము. కనుక, కర్మకాండీయ వాక్యమునకు అభ్యుదయఫలము గల అర్థమునే చెప్పవలసి యుండును. ఫలాపేక్ష వీడినచో శాస్త్రీయమైన యీ కర్మలు చిత్తశుద్ధిద్వారా జ్ఞాన ప్రాప్తికి ఉపయోగించును. జ్ఞానము వలననే మోక్షము లభించును. ఇంద్రియములతో విషయములను గ్రహించుట, కర్మోపాసనలతో భోగముల ననుభవించుట బంధస్వభావమే అయియున్నది. మోక్షము అనగా విముక్తమగుట. కనుక, దేనినుండి విముక్తి? యని ఆకాంక్ష కలుగుటచే బంధమును గురించి తెలిసికొనుట ఆవశ్యకమైనది. లోకమున శృంఖలాబంధమునుండి విడివడుటను కోరుకొనెడివాడు ఆ బంధమెట్టిదో తెలిసికొనును. అటులనే, మోక్షార్థి, సంసారబంధమునుండి విముక్తుడగుటకు కోరుచున్నాడు. కనుక, ఈ గ్రహాతిగ్రహ ప్రశ్నోత్తరములు ప్రసక్తములైనవి.

ఆర్తభాగుడు మరల ప్రశ్నించుచున్నాడు. ఈ సమస్త జగత్తు మృత్యువునకు అన్నమే (వశమే) గదా! ఆ మృత్యువునకు గూడ మృత్యువు గలదా? ఆ దేవత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏది? యాజ్ఞవల్క్యుడు -తృణాదులకు అగ్ని మృత్యువు. అగ్నికి జలము మృత్యువు. మృత్యువునకు మృత్యువు పరమేశ్వరుడు. (సంహర్త). ఆయనకు మృత్యువు లేదు. ఆ పరమాత్మజ్ఞానముచే మృత్యుతరణ లక్షణమగు మోక్షము ఉపపన్నమగును. మోక్షము కొఱకై చేయు సాధనానుష్ఠానప్రయాస గూడ సఫల మగుచున్నది అని చెప్పెను.

మరల ఆర్తభాగుడు ప్రశ్నించుచున్నాడు-బ్రహ్మాత్మజ్ఞానికి (చనిపోయినపుడు) ప్రాణోత్క్రమణ ముండునా? లేదు అని యాజ్ఞవల్క్య ప్రతివచనము. పరలోక గమనార్థమై స్థూల శరీరమునుండి ప్రాణములు బయటకు వచ్చినపుడే ఉత్క్రమణ మందురు. జ్ఞాని ఇచటనే బ్రహ్మస్వరూపమును పొందుచున్నాడు. పరలోకగమనము లేదు. ఇటుపిమ్మట ప్రాణాదులతో పనిలేదు గనుక, అది పరబ్రహ్మమునందు లయము చెందును. జ్ఞాని (బ్రహ్మవేత్త) నామమాత్రావశేషుడుగా నుండును.

ఆర్తభాగుడు ప్రశ్నించుచున్నాడు-యాజ్ఞవల్క్య! మనుష్యుడు, చనిపోయి నపుడు వాక్కు అగ్నిని, ప్రాణము వాయువును, నేత్రము ఆదిత్యుని, మనస్సు చంద్రుని, శ్రోత్రము దిక్కులను, శరీరము పృథివిని, రోమములు ఓషధులను, కేశములు వనస్పతులను చేరుచున్నవి. అపుడు ఈ మృత పురుషుడు దేనిమీద ఆధారపడి యుండును? అపుడు యాజ్ఞవల్క్యుడు ఆర్తభాగుని చేయి పట్టుకొని, ఏకాంత ప్రదేశమునకు వెళ్ళి, చర్చించి, చివరకు "కర్మ ఏతత్ ఊచతుః" సుకృత దుష్కృత కర్మయే ఆలంబనమని స్పష్టము చేసి, కర్మను ప్రశంసించెను. అంతట ఆర్తభాగుడు ఊరకుండెను.

ఇచట కొందఱు మోక్షమునకు పూర్వము అపవర్గ మను అన్తరాళావస్థను అంగీకరించుచున్నారు. అపరవిద్యా (ఉపాసనా) సహిత కర్మానుష్ఠానముచేత జీవుడు హిరణ్యగర్భపదమును పొంది, భోగముల ననుభవించి, విరక్తుడగును. అటుపిమ్మట పరవిద్యయందు పరమాత్మైకత్వదర్శనముచే ముక్తిని పొందును. భోగానంతరము అవిద్యామాత్రావశిష్టుడై శ్రవణ మనన నిదిధ్యాసనములను చేయవలసియుండును. ఇది అపవర్గదశ. ఇంద్రియవిషయ కర్మలు పరిత్యక్తము లయినవి, మోక్షమింకను రాలేదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని వర్ణించుచున్నారు. కాని, శరీరేంద్రియాదులు లేనపుడు, శ్రవణ మననాది సాధనానుష్ఠానమునకు తావు లేదు. కనుక, అపవర్గ మను ఈ అన్తరాళావస్థ యుక్తము కాదు. ఒకవేళ, హిరణ్యగర్భలోకముననే దేహేంద్రియాదులుండగా, శ్రవణాదులను చేసి ముక్తులగుదురు అని చెప్పినచో, దేవతలు, ఋషులు, మనుష్యులు అందఱును హిర్యణగర్భలోకమును పొందియే ముక్తిని పొందవలసియుండును. కాని, శ్రుతి "యో యో దేవానాం ప్రత్యబుధ్యత తథా ఋషీణాం మనుష్యాణామ్" అని పరమాత్మదర్శనముచే సర్వాత్మభావలక్షణమగు మోక్షఫలము హిరణ్యగర్భలోకమున కేగకయే లభించును అని స్పష్టముగా పేర్కొనినది. మఱియు అపవర్గ మనగా దుఃఖధ్వంస మనియు, మోక్ష మనగా, సుఖస్వరూప మనియు, కాలభేదముచేత ముందు అపవర్గము, తరువాత మోక్షము అని వివేచనము చేయుచున్నారు. కాని, అదియు శ్రుతిసమ్మతము కాదు. ఏకకాలముననందే దుఃఖనివృత్తిసహితమయిన సుఖస్వరూప మోక్షము బ్రహ్మవిద్యచే లభించును.

మరణానంతరము విదేహుడగు పురుషుడు దేని నాశ్రయించి యుండును? అని ప్రశ్న రాగా, "కర్మహైవ తదూచతుః" అని ప్రత్యుత్తర మీయబడినది. జీవుడు పాపపుణ్యకర్మల నాశ్రయించి, మరల దేహేంద్రియ సంఘాతమును స్వీకరించి, బంధమునందు ప్రవేశపెట్టబడుచున్నాడని భావము. కర్మను ప్రధానమని ప్రశంసించిరి, అని చెప్పుటవలన కాల-ఈశ్వరాదులను సహాయముగా అంగీకరించినటులయినది. "పుణ్యో వై పుణ్యేన కర్మణా భవతి పాపః పాపేన" అను శ్రుతిచే పుణ్యకర్మవలన ఉత్తమ జన్మయు, పాపకర్మచే పశుపక్షి స్థావరాది హీనజన్మయు ప్రాప్తించును అని నిర్ణయము చేయబడినది.

ద్వితీయ బ్రాహ్మణము సమాప్తము

తృతీయ బ్రాహ్మణము

"అథ హ ఏనం భుజ్యుః లాహ్యాయనిః పప్రచ్ఛ ... ...

పుణ్యకర్మయే సర్వపురుషార్థసాధనము అని శ్రుతి స్మృతులు వచించుచున్నవి. మోక్షము గూడ పురుషార్థమే గనుక, పుణ్యకర్మలవలననే మోక్షము గూడ లభించు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నని కొందఱు భావించుచున్నారు. కాని, మోక్షము పుణ్యకర్మఫలము కాదు. మోక్షము కర్మఫలమే యయినచో అనిత్యము కావలసివచ్చును. మఱికొందఱు విద్యా (ఉపాసనా) సహితమగు కర్మ మోక్షమును ప్రసాదింపగలదని అనుచున్నారు. కేవల కర్మ సంసార హేతువనియు, విద్యాసహితకర్మ మోక్షప్రద మనియు వీరు తలంచుచున్నారు. కాని, ఈ వాదము కూడ సంగతము కాదు. వీరు సాధనముగా అంగీకరించిన విద్య-ఉపాసన (మానసక్రియ) అయియున్నది. నిత్యమగు మోక్షము ఉపాసనాసాధ్యము అని చెప్పినను అనిత్యత్వదోషము అటులనే యుండును. అవిద్యానివృత్తితో ఆత్మస్వరూప సుఖానుభవమునకు కేవల బ్రహ్మాత్మాపరోక్షజ్ఞానమే సాధనము. జ్ఞానము చేతనే అజ్ఞానము నివర్తించును గాని, కర్మచేత కాదు. కర్మసాధ్యము మోక్షమని చెప్పినపుడు మోక్షమునకు అనిత్యత్వ మను దోషము ఆపాదించును అని చెప్పియున్నారు. జ్ఞానసాధ్యము మోక్షమని అంగీకరించినపుడు గూడ, అనిత్యత్వము రావా? అను శంక కలుగుచున్నది. దీనికి పరిహారము ఈరీతిగా చెప్పికొననగును - జ్ఞానము వలననే అజ్ఞాననివృత్తి సాధ్యము. అజ్ఞాననివృత్తితో గూడిన ఆత్మస్వరూపమే మోక్షము. ఆత్మ నిత్యమగుటచే మోక్షము నిత్యము. అజ్ఞాననివృత్తి జ్ఞానసాధ్య మగుటవలన మోక్షము జ్ఞానసాధ్య మను వ్యవహారము ఔపచారికము. మఱియు, కర్మోపాసనానుష్ఠాన కాలమున కర్తృభావ ముండును. బ్రహ్మాత్మవిద్యయందు కర్తృభావము వీడిపోవును. కనుక, అపరవిద్యాసహిత కర్మసాధనల వలన నిత్యమగు మోక్షము లభింపదు. మఱి యేమన, హిరణ్యగర్భలోకాది భోగములు లభించును. ఆ హిరణ్యగర్భలోకభోగము గూడ సంసారదశలోనిదై యున్నది. కొందఱు సంధ్యోపాసనాది నిత్యకర్మలకు విధివాక్యమునందు ఫలము వినబడుటలేదు, మోక్షమునకు సాధనముగ చెప్పబడియుండలేదు. కావున, ఆ నిత్యకర్మలకు మోక్షమే ఫలమని చెప్పుచున్నారు. కాని, ఆ నిత్యకర్మలకు దురితక్షయము మొదలగు ఫలమునే చెప్పవలయునుగాని, అకర్మఫలమయిన మోక్షమును కర్మఫలముగా కల్పింపరాదు.

అర్థాపత్తిప్రమాణముచే ఫలమును కల్పించినపుడు, దృష్టానుసారముగా, కర్మఫలములలోనే దేనినయినను, కల్పింపవలయునే గాని, మోక్షఫలమునందు సామర్థ్యము లేని నిత్యకర్మలకు ఫలముగా మోక్షమును కల్పింపజనదు. నిత్యకర్మలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విలక్షణములని యనుకొనినను సామర్థ్యము నతిక్రమించి ఫలము నీయవు. గుడ్లగూబ కన్నులు చీకటిలో రూపమును చూడగలవు. అయినను, రసగంధాదులను గ్రహింప లేదు గదా! ఇంతదనుక, కేవల జ్ఞానమే మోక్షసాధనము. విద్యా (ఉపాసన) సహితకర్మ కూడ సంసారదశలోని ఫలమునే యిచ్చునుగాని, మోక్షము నివ్వజాలదని చెప్పబడినది. ఇందుకు మఱియొక కారణము గూడ కలదు. "బ్రహ్మ విశ్వసృజః ధర్మః" అను స్మృతియందు చతుర్ముఖ బ్రహ్మపదము ప్రజాపతిభావము, ప్రకృతి లయము, సంసారఫలమే విద్యాయుక్తకర్మకు స్పష్టముగా చెప్పబడియున్నది. వేదము నందు కర్మకాండము బహ్మాన్తకర్మవిపాకమును, ఉపనిషత్తులు ఆత్మజ్ఞానమును బోధించుటకై ప్రవృత్తములయినవి. జ్ఞానఫలము వేఱు, కర్మఫలము వేఱు అని గ్రహింపనగును. ఫలాపేక్షను వర్జించి, చిత్తసంస్కారార్థమై, నిత్యకర్మాదుల ననుష్ఠించినచో, అవి జ్ఞానోత్పత్తికి ఉపయోగించును. 'యత్కృతకం తదనిత్యమ్' క్రియాజన్యమగు ఫలము అనిత్యమని ప్రత్యక్ష అనుమాన ప్రమాణసిద్ధము. కాగా, దానికి విరుద్ధముగా కర్మలవలన నిత్యమగు ఫలము, అనగా మోక్షము ప్రతిపాదింప రాదు. అయిన, ప్రత్యక్ష విరుద్ధముగా 'తత్త్వమసి' మొదలగు అద్వైతశ్రుతులు బ్రహ్మాత్మైక్యమును బోధించుట లేదా? యను ప్రశ్న ఉదయించుచున్నది. ఇచట ఒక విషయము చెప్పవలసియున్నది. కొన్ని ప్రత్యక్షములు శాస్త్రజ్ఞానముచేత బాధితము లగును. ఆకాశము నీలముగా, మూకుడు బోర్లించినట్లు ప్రత్యక్షముగా కన్పించును. చంద్రుడు చిన్న పరిమాణముతో కన్పించును. అయినను ఆకాశము రూపము లేనిది, ఆకారము లేనిది, చంద్రమండలము అధిక పరిమాణము గలది అని శాస్త్రజ్ఞులు వచింతురు. ఆ శాస్త్రజ్ఞానముచే ప్రత్యక్షము త్రోసిపుచ్చబడుచున్నది. అటులనే స్వతః ప్రమాణము, వేదరూపము నగు శాస్త్రముచే ఉపక్రమోపసంహారములు మొదలగు షడ్లింగములతో అద్వితీయ బ్రహ్మయందు తాత్పర్యము నిశ్చయింపబడినది. అందు వలన శాస్త్రప్రమాణముచేత తెలియబడిన అద్వైతము ప్రమాణమే యగును. కపిల, కణాదాది పురుషబుద్ధి కౌశల కల్పితమగు ద్వైతము యథార్థము కానేరదు.

జనక విద్వత్సభలో ఆర్తభాగుడు ప్రశ్నించిన తరువాత భుజ్యువు అను విద్వాంసుడు యాజ్ఞవల్క్యుని ప్రశ్నించెను. మేము మద్రదేశమున విద్యాభ్యాసము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేయుచుండగా, గంధర్వ (దివ్య) పురుషునివలన విద్యను గ్రహించితిమి. పారిక్షితులు ఏ లోకమున కేగుదురు? అని ప్రశ్నించి, తెలిసికొంటిమి. మీకు ఆ విషయము తెలియునా? అని ప్రశ్నించెను. అంత, యాజ్ఞవల్క్యుడు ఈవిధముగా ప్రత్యుత్తర మిచ్చెను-'పరిక్షిత్'అనగా-సమస్త దురితమును పోగొట్టునట్టి అశ్వమేధయాగము. ఆ యాగమును చేసినవారు పారిక్షితులు. వారిని వాయువు బ్రహ్మలోకమునకు తీసికొని పోవును. స్థావర జంగమ ప్రాణులకు వాయువు అన్తరాత్మయై యున్నది. వెలుపల కూడ ఆ వాయువే నిండియున్నది. అధ్యాత్మ అధిభూత అధిదైవరూపముతో వ్యష్టి గాను, సూత్రాత్మరూపముతో సమష్టిగాను ఆ వాయువే యున్నది. ఇతర దేవతలకు చొరరాని (ప్రవేశించుటకువీలులేని) ప్రదేశమునందు ఈ వాయువే ఆ అశ్వమేధ యాగము చేసినవారిని బ్రహ్మలోకమును చేర్చుచున్నది. ఎవరు ఈ వాయువును సమష్టి వ్యష్టి రూపముగాను ఆత్మరూపముగాను ఉపాసింతురో, వారికి అకాలమరణము సంభవింపనేరదు. ఈ హిరణ్యగర్భబ్రహ్మలోకము కూడ, వ్యాకృతప్రపంచములోనే చేరినది గనుక, సంసారదశలోనిదే. కాని, ఈ హిరణ్యగర్భవిజ్ఞానము అలౌకికము. శాస్త్రముచే తెలియదగినది అని భావము. ఇంతదనుక, కర్మోపాసనలకు పరమావధి యగు ఫలము వర్ణింపబడినది. యాజ్ఞవల్క్యుడు సరియైన ప్రతివచనము చెప్పినందున భుజ్యుపు మఱి ప్రశ్నింపక ఊరకుండెను.

తృతీయ బ్రాహ్మణము సమాప్తము

చతుర్థ బ్రాహ్మణము

"అథ హ ఏనం ఉషస్తః చాక్రాయణః పప్రచ్ఛ" జీవుడు పుణ్యపాప కర్మ వశమున జన్మలను స్వీకరించి దేహేంద్రియాభిమానముతో వ్యవహరించుచు సంసార దశలో నుండునని పూర్వము చెప్పబడినది. ఇపుడు దేహేంద్రియసంఘాతము కంటె వేఱుగా సంసారదశ ననుభవించువాడు ఒకడు కలడా, లేడా? అను సంశయము కలుగు చున్నది. అట్టివాడు ఉన్నచో అతని లక్షణము ఏమి? ఈ సందేహమును నివా రించుటకై ఈ ఉషస్తప్రశ్నము ప్రారంభ మగుచున్నది.

"యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ య ఆత్మా సర్వాన్తరః తం మే వ్యాచక్ష్వ" యాజ్ఞవల్క్య! ఏది సాక్షాదపరోక్ష బ్రహ్మరూపము (అవ్యవహిత ముఖ్యబ్రహ్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రూపము), ఏది సర్వాన్తరమగు ఆత్మవస్తువు అయి యున్నదో, దానిని గూర్చి వివరించి చెప్పుము అని ఉషస్తుడు ప్రశ్నించెను. యాజ్ఞవల్క్యుడు "ఏష తే ఆత్మా సర్వాంతరః" సర్వాంతరమగు నీ ఆత్మయే ఇది యని ప్రత్యుత్తరమిచ్చెను. మరల ఉషస్తుడు "కతమః" ఏది ? స్థూలశరీరమా ? (ఇంద్రియములా ?) సూక్ష్మశరీరమా ? లేక ఈ రెంటికంటె వేఱుగా మఱియొకటి సర్వాంతరమగు ఆత్మ కలదా ? యని ప్రశ్నించెను. అపుడు ఎవడు శరీరమునందు ఉచ్ఛ్వాస నిఃశ్వాసములను తన ఇచ్ఛానుసారము సంచరింపజేయుచున్నాడో, ఆ చేతనుడే, సర్వాంతరుడగు ఆత్మ. చేతనుడు లేనిదే, దారుయంత్రముగాని, రథాదులుగాని కదలవు. అటులనే చేతనాత్మప్రేరణ లేనిదే దేహేంద్రియసంఘాతము పని చేయజాలదు. ఆ సర్వాంతరాత్మయే నీ యాత్మ. దీనిచే జడమగు దేహేంద్రియసంఘాతము కంటె వ్యతిరిక్తమగా చేతనాత్మ కలదని చెప్పినటులయినది.

"స హోవాచ ఉషస్తః........అసౌ గౌః అసావశ్వః" మరల ఉషస్తుడు ఇట్లు పలికెను-గోవును, అశ్వమును తెలియజెప్పుమను. ఇది గోవు, అది అశ్వము అని చెప్పుటకు మారుగా ఏది కదలి నడిచిపోవునో, అది గోవు. పరిగెత్తుచున్నది గుఱ్ఱము అని చెప్పినటుల ఉన్నది. ఈ ఆత్మవివరణము సాక్షాదపరోక్షముగా, స్పష్టముగా వివరింపు మనెను. యాజ్ఞవల్క్యుడు "ఏష తే ఆత్మా సర్వాంతరః" అని మరల అదే ప్రత్యుత్తరమిచ్చెను. నేను సరిగానే ఆత్మవస్తువును వివరించితిని. నీవు ఘట, పటాది బాహ్యవస్తువును వలె ఆత్మను చూపవలసినదని కోరుచున్నావు. అది సంభవము కాదు. ఆత్మ కంటికి కనబడదు. "న దృష్టేః ద్రష్టారం పశ్యేః" దృష్టిని ప్రసరింపజేయు (ప్రకాశింపజేయు) ద్రష్టను చూడలేవు, ఆత్మవస్తు స్వరూపము తాదృశము. ఆవిధముగనే శ్రోతను, మన్తను, విజ్ఞాతను, ఇంద్రియవృత్తులతో గ్రహింపజాలవు. ఈ ఆత్మకంటె భిన్న మగునదంతయు (శరీరేంద్రియాదులు) నశ్వరము. అంతట ఉషస్తుడు ప్రశ్నించుట మానుకొనెను.

ఇచట "న దృష్టేః ద్రష్టారం పశ్యేః" అను వాక్యమున రెండు దృష్టులు పేర్కొనబడినవి. లౌకికదృష్టి, అనగా కంటితో విషయాకారమును ధరించిన అంతఃకరణవృత్తి. ఇది కృతిసాధ్యము. పుట్టును, నశించును. ఇదిగాక, ఆత్మకు మఱియొక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దృష్టి కలదు. ఆ దృష్టి పుట్టదు, నశించదు, నిత్యమైనది. అగ్నికి ఉష్ణప్రకాశముల వలె, ద్రష్టయగు ఆత్మకు ఆ దృష్టి, స్వరూపమై యున్నది. సాధారణముగా లౌకిక దృష్టి నిత్యమగు స్వరూపదృష్టికి ఉపాధి (భాస్యము) అగుటచే కలిసిపోయి ఏకముగా భాసించును. "న హి ద్రష్టుః దృష్టేః విపరిలోపో విద్యతే" 'ద్రష్టయొక్క దృష్టికి నాశము లేదు' అను శ్రుతి ద్రష్టయొక్క నిత్యమగు స్వరూపదృష్టిని ప్రతిపాదించు చున్నది. స్వరూపదృష్టి స్వయంప్రకాశము. కొందఱు ఈ దృష్టిభేదమును గమనింపక ఆత్మతత్త్వనిర్ధారణమునకు పూనుకొనుచున్నారు. "న దృష్టేః ద్రష్టారం పశ్యేః" అనుచోట రెండుమార్లు దృష్టిప్రస్తావము వచ్చినందున, దృష్టిద్వయవిభాగము చేతనే శ్రుతిసమన్వయము చేయవలెను.

చతుర్థ బ్రాహ్మణము సమాప్తము

పంచమ బ్రాహ్మణము

"అథ హ ఏనం కహోలః కౌషీతకేయః పప్రచ్ఛ, యాజ్ఞవల్క్యేతి హోవాచ-యదేవ సాక్షా దపరోక్షాద్బ్రహ్మ య ఆత్మా సర్వాంతరః తన్మే వ్యాచక్ష్వ ఇతి ఏష త ఆత్మా సర్వాంతరః. కతమో యాజ్ఞవల్క్య! సర్వాంతరః య అశనాయాపిపాసే శోకం మోహం జరాం మృత్యుమత్యేతి"

పూర్వము ఉషస్తుడు ఆత్మను గుఱించి ప్రశ్నించెను. యాజ్ఞవల్క్యుడు ఆత్మ, దేహేంద్రియసంఘాతము కంటె భిన్నుడు, చేతనుడు అని ప్రత్యుత్తర మిచ్చెను. ఇపుడు ఈ కహోలుడు మరల అదే ప్రశ్న వేయుచున్నాడు. కనుక, ఒకే ఆత్మను గుఱించి రెండు ప్రశ్నలు అని అంగీకరించినచో, పునరుక్తిదోషము వచ్చును. కావున, ఉషస్తుడు జీవాత్మను గుఱించి ప్రశ్నించెననియు, కహోలుడు పరమాత్మను గుఱించి ప్రశ్నించుచున్నాడనియు వ్యాఖ్యానము చేసిరి. అది యుక్తము కాదు. యాజ్ఞవల్క్యుడు సమాధానము చెప్పునపుడు "ఏష త ఆత్మా" యని రెండు ప్రశ్నలకును ఒకే ఆత్మను ప్రతిపాదించెను. ఉషస్తుని యాత్మ జీవాత్మగాను, కహోలుని యాత్మ పరమాత్మగాను చెప్పుట ఉపపన్నము కాదు గదా! సర్వాంతర మగు ముఖ్యాత్మ ఒకటియే అయి యుండవలయును. అటులయినచో, పునరుక్తి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దోషము రాదా? అను శంక రాగా, రెండవ మారు "య అశనాయా పిపాసే శోకం మోహం జరా మృత్యు మత్యేతి" యని విశేషాంశమును జేర్చి, రెండవ పర్యాయము చెప్పినందున, పునరుక్తిదోషము లేదు. ఉషస్తుడు, దేహేంద్రియసంఘాత వ్యతిరిక్తమగు ఆత్మ కలదు అని యాజ్ఞవల్క్యుడు చెప్పినతోడనే తృప్తిపడి యూర కుండెను. కహోలు డంతటితో నూరకొనక, ఆత్మస్వరూపధర్మమును ప్రశ్నించు చున్నాడు. "ఆత్మతత్త్వము క్షుత్పిపాసా శోక మోహ జరా మరణ వర్జితము" అని తెలిసినప్పుడే బంధవిముక్తి కలుగును.

కనుక కహోలప్రశ్న సఫలమైనది. ఉషస్తప్రశ్నలో దేహవ్యతిరిక్త ఆత్మ జ్ఞానము కలిగినను అది వైదిక కర్మానుష్ఠానమునకు ఉపయోగించునే గాని, బంధ విముక్తికి ఉపయోగింపదు. అయితే, ఒకే ఆత్మ యాగ హోమ దానాదులను అనుష్ఠించుచు, బద్ధుడు అనియు, క్షుత్పిపాసాదివర్జితుడు గనుక, ముక్తుడు అనియు విరుద్ధ ధర్మములను అంగీకరించినట్లు కాదా? అను ప్రశ్న కలుగుచున్నది. దీనికి సమాధానమేమనగా, నిరుపాధికమగు ఆత్మ శుద్ధము, బంధరహితము దేహేంద్రియసంఘాతమునందు (ఉపాధులయందు) అహం, మమాధ్యాస వలన ఆత్మయందు బద్ధత్వము (సంసారిత్వము) భాసించుచున్నది. కావున, బద్ధత్వము ఔపాధికము. (ఆవిద్యకము). అసంసారిత్వము (ముక్తత్వము)వాస్తవము. బద్ధత్వ, ముక్తత్వములు రెండును స్వాభావికములైనపుడే విరోధము వచ్చును. జలమునకు శైత్యము స్వాభావికము, ఔష్ణ్యము ఔపాధికము. విరోధము లేదు. "ఏకమేవాద్వితీయమ్" మొదలగు శ్రుతులు అద్వితీయ బ్రహ్మవస్తువు ఒక్కటే సత్యమని చెప్పుట వలన దేహము, ఇంద్రియము మొదలగు ఉపాధులు గూడ సత్యములు కావు. ఫేన, బుద్బుదాదులు జలాత్మకములు. ఆరీతిగనే దేహేంద్రియాదులు కారణబ్రహ్మాత్మకములే యగుటచే బ్రహ్మవస్తువు ఒక్కటే సత్యము అను సిద్ధాంతమునకు భంగములేదు. దేహేంద్రియప్రాణములతో భేదవ్యవహారము ఆవిద్యాదశయందు ఆరోపితమగుటచే ఆత్మయొక్క యథార్థ (శుద్ధ) స్వరూపమునకు భంగము కలుగనేరదు. ఆకాశము నీలముగా, కన్పించినంతమాత్రమున, నీలము కాదు. "న లిప్యతే లోకదుఃఖేన బాహ్యః" మనస్సు అను ఉపాధివలన శోకమోహములు, ప్రాణ మను ఉపాధిచే క్షుత్పిపాసలును,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శరీరమను ఉపాధివలన జరా మరణములును ఆత్మయందు ఆరోపితములు గాన, ఆత్మను స్పృశింపవు.

అఖండము, సచ్చిదానందలక్షణము నగు బ్రహ్మయే అవిద్యాకార్య, బుద్ధి, ప్రాణాది సంబంధము ద్వారా ఆకలిదప్పికలు కలదిగా తోచుచున్నను స్వస్వరూపమున అశనాయాద్యతీతమై నిత్యముక్తముగా సర్వదా యుండునని భావము.

ఈ ప్రాణ మనశ్శరీరధర్మములగు క్షుత్పిపాసా శోక మోహ జరా మరణాది ధర్మములు అహోరాత్రముల వలె, సముద్ర తరంగములవలె ప్రాణులచే ఎల్లప్పుడు అనుభవింపబడుటచే సంసారము అని వ్యవహరింపబడుచున్నవి. ఇవి కలవాడు సంసారి. ఆత్మ సాక్షాత్తు ముఖ్యబ్రహ్మయే అయియున్నాడు. బ్రహ్మాదిస్తంబపర్యంత ప్రాణులకు స్వరూపభూతుడై యున్నాడు. మేఘాది మలిన పదార్థములచే ఆకాశము స్పృశింపబడనట్లు ఆత్మ క్షుత్పిపాసాది సంసారధర్మములచే స్పృశింపబడడు.

"ఏతం వై ఆత్మానం విదిత్వా బ్రాహ్మణాః పుత్రైషణాయాశ్చ విత్తైషణాయాశ్చ లోకైషణాయాశ్చ వ్యుత్థాయ అథ భిక్షాచర్యం చరన్తి"

ఆ యీ ఆత్మను తెలిసికొని బ్రాహ్మణులు పుత్రేషణ, విత్తేషణ, లోకేషణలను అతిక్రమించి (విడనాడి) భిక్షాటనమును చేయుచున్నారు. ఆత్మను తెలిసికొనుట యనగా "నేను పరబ్రహ్మను, శుద్ధుడను, సంసారధర్మములచే స్పృశింపబడనివాడను, నిత్యతృప్తుడను అని తెలిసికొనుట. ఈ జ్ఞానమునకు కోరికలను జయించుట (వైరాగ్యము) ముఖ్యము. భిక్షాచరణము చేత, పారివ్రాజ్యము సూచింపబడినది. ఇచట దైవవిత్తమును అనగా, హిరణ్యగర్భబ్రహ్మోపాసనను వదలివేయరాదు అని కొందఱు అభిప్రాయపడుచున్నారు. అది యుక్తము కాదు. దేవతావిషయ విజ్ఞానము కూడ, దేవలోకప్రాప్తిసాధనమే గాని, ఆత్మ (మోక్ష) ప్రాప్తికి సాధనము కాదు. కనుక, 'ఏషణాత్రయమును జయించి' అని చెప్పినపుడు బ్రహ్మలోక భోగములయందు గూడ అపేక్షను విడనాడవలెననియే భావము. హిరణ్యగర్భోపాసన సోపాధికబ్రహ్మవిద్యయే గాని, నిరుపాధిక బ్రహ్మవిద్య కాదు. నిరుపాధిక ప్రజ్ఞానఘన బ్రహ్మవిద్యవలననే సర్వాత్మభావలక్షణమగు మోక్షము లభించును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఆత్మానం విదిత్వా వ్యుత్థాయ" అను పాఠక్రమానుసారము ముందు ఆత్మ వేదనము, తరువాత పారివ్రాజ్యము అని అర్థము వచ్చుచున్నది. అపుడు వేదనము అనగా ఆత్మవిచారమునకు ఉపయోగపడు ఆపాత జ్ఞానమని యర్థము. అర్థక్రమాను సారము "వ్యుత్థాయ ఆత్మానం విదిత్వా" అని క్రమము మార్చినచో ఆత్మజ్ఞానము తత్త్వసాక్షాత్కారరూపమగు బ్రహ్మాత్మజ్ఞానరూపమే అయి యున్నది.

"తస్మాత్ బ్రాహ్మణః పాండిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత బాల్యంచ పాండిత్యం చ నిర్విద్య అథ మునిః అమౌనం చ మౌనంచ నిర్విద్య అథ బ్రాహ్మణః"

అందువలన, బ్రాహ్మణుడు పాండిత్యమును అనగా ఆత్మవిజ్ఞానమును పూర్తిగా ఆగమానుసారము ఆచార్యునివలన తెలిసికొని "బాల్యే" ఆత్మజ్ఞానబల భావముతో "తిష్ఠాసేత్" ఉండుటకు కోరుకొనవలెను. ఆత్మజ్ఞానబలము గలవానిని ఇంద్రియములు ఏషణావిషయములయందు ఆకర్షించి, భోగపరుని చేయజాలవు. ఇచట ఆత్మజ్ఞానబల మనగా, విషయాభిముఖదృష్టితిరస్కరణసామర్థ్యమని గ్రహింప వలెను. ఆ బాల్యపాండిత్యముల తరువాత నిదిధ్యాసనము చేయవలయును. పిమ్మట బ్రాహ్మణుడు అగును. ఇచట, వేదాన్తతాత్పర్యావధారణము పాండిత్య మనియు, అనాత్మదృష్టితిరస్కారము బాల్యము (మననము) అనియు, నేను ఆత్మను, పరబ్రహ్మ స్వరూపుడను, నాకంటె వేఱుగా మఱియొక వస్తువు లేదు అని అనుసంధానము చేయుట మౌనము (నిధిధ్యాసనము) అనియు మహావాక్యార్థావగతి (అఖండ బ్రహ్మ పరోక్షసాక్షాత్కారము) బ్రాహ్మణ్య మనియు వివిక్తముగా గ్రహింపవలయును.

"స బ్రాహ్మణః" ఆతడే నిజమైన బ్రాహ్మణుడు. ముఖ్యమగు బ్రాహ్మణ్యము ఈవిధముగా ప్రాప్తించును. జన్మచేత బ్రాహ్మణుడగుట విద్యాధికారమిచ్చు గౌణ (అముఖ్య) బ్రాహ్మణ్యము మాత్రమే. బ్రహ్మజ్ఞాని ఎట్టి ఆచరణము గలవాడైనను, ఇట్టి ఆచరణమే యుండవలయునను నిర్బంధము లేదు. అయినను, యథేష్టాచరణ ముండునని భ్రమ పడరాదు. "అతోఽన్యదార్తమ్" ఈ ఆత్మకంటె భిన్నమైనది నశ్వరము, నిస్సారము. ఆత్మ ఒక్కటియే కేవలము, నిత్యముక్తము. అంతట, కహోలుడు ఊరకుండెను.

పంచమ బ్రాహ్మణము సమాప్తము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

షష్ఠ బ్రాహ్మణము

"అథ హ గార్గీ వాచక్నవీ పప్రచ్ఛ" తరువాత వచక్నుదుహితయగు గార్గి యాజ్ఞవల్క్యుని ప్రశ్నించెను. యాజ్ఞవల్క్యా! ఈ ప్రపంచము తంతువులయందు పటమువలె, ఓతప్రోత (పడుగు-పేక) భావముతో జలమునందు ఉన్నది. ఆ జలము దేనియందున్నది? వాయువునందు అని ప్రతివచనము. ఆ వాయువు దేనియందు? అంతరిక్షలోకములయందు. అవి గంధర్వ, ఆదిత్య, చంద్ర, నక్షత్ర, దేవ, ఇంద్ర, ప్రజాపతి, బ్రహ్మలోకములయందు అనురీతిగా ప్రశ్న ప్రతివచనములు సాగెను. ఆ బ్రహ్మలోకము లెచట? అని గార్గి మరల ప్రశ్నించెను. హద్దు మీరి ప్రశ్నలను వేయకుము. బ్రహ్మ అనగా, సూత్రాత్మ. ఆగమప్రమాణములచే తెలియదగినవాడు. అతిగా ప్రశ్నించితివో, శిరస్సు క్రిందబడును సుమా! యని యాజ్ఞవల్క్యుడు పలుకగా గార్గి విరమించెను.

ఆత్మ సర్వాన్తరము అని నిరూపించుటకై ఈ గ్రంథము బయలుదేరినది. పృథివి మొదలుకొని, ఆకాశపర్యన్తము పంచభూతములు అంతర్బహిర్భావముతో నున్నవి. కారణము ఆన్తరము, కార్యము బాహ్యము. పృథివికి జలము ఆన్తరము. జలమునకు అగ్ని, అగ్నికి వాయువు, వాయువున కాకాశము ఆన్తరములు. ఆత్మ ఆకాశమునకు గూడ కారణము అగుటచే, సర్వాన్తరము.

షష్ఠ బ్రాహ్మణము సమాప్తము

సప్తమ బ్రాహ్మణము

"అథ హ ఏనం ఉద్దాలక ఆరుణిః పప్రచ్ఛ"

పిమ్మట ఉద్దాలకుడు ప్రశ్నించెను. మేము మద్రదేశమున విద్యాభ్యాసము చేయుచుండగా గంధర్వుని వలన సూత్రాత్మను-అంతర్యామి స్వరూపమును తెలిసికొంటిమి. నీవు ఆ సూత్రాత్మను, అన్తర్యామిని తెలిసికొంటివా? యని ప్రశ్నించెను. తెలిసికొంటినని యాజ్ఞవల్క్యుడు పలుకగా, వివరింపుమని ఉద్దాలకుడు కోరెను. అపుడు యాజ్ఞవల్క్యుడు ఇటుల ప్రత్యుత్తరమిచ్చెను. "వాయుర్వై గౌతమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తత్సూత్రమ్" గౌతమ వంశజా! వాయువే సర్వలోకములకు ఆధారమగు ఆ సూత్రాత్మ. ఇహపరలోకములు, సర్వభూతములు, కర్మవాసనలకు ఆశ్రయములగు సమష్టి వ్యష్టి శరీరములు, మరుద్గణములు - ఇవి యన్నియు, వాయుతత్త్వము (సూత్రము)పై ఆధారపడియున్నవి. దారము లేనిదే మణులు హారముగా నిలబడ లేవు. వాయువు లేనిదే ఈ లోకములు నిలబడలేవు. శరీరావయవములు గూడ ఈ వాయువుచేతనే ధరింపబడుచున్నవి అని చెప్పెను. అంత ఉద్దాలకుడు సరే, ఇక అన్తర్యామిని గూర్చి చెప్పు మని మరల ప్రశ్నించెను. ఎవడు పృథివియందు ఉండియు పృథివికి గూడ లోపల ఉన్నాడో, ఎవరిని పృథివీదేవత గూడ ఎఱుగదో, ఎవనికి పృథివీదేవతాశరీరమే శరీరమై యున్నదో, ఎవడు పృథివీ దేవతకు గూడ లోపల యుండి ఆ యా పనులయందు ప్రేరేపించుచున్నాడో, అతడే అన్తర్యామి, అమృతస్వరూపుడు. మీకు ఆత్మయై యున్నాడు. ఇతడే నారాయణుడు. ఇటులనే, అధిభూతమున (జలాదులయందు), అధ్యాత్మమున (ఘ్రాణాదులయందు), నిండియున్నాడు. ఈ ప్రత్యగాత్మ "నాన్యోఽతోఽస్తి ద్రష్టా" ఈ అన్తర్యామికంటె భిన్నుడు కాడు అని అన్తర్యామి దర్శనము వివరింపగా ఉద్దాలకుడు ఊరకుండెను.

సప్తమ బ్రాహ్మణము సమాప్తము

అష్టమ బ్రాహ్మణము

"అథ హ వాచక్నవీ ఉవాచ"-తరువాత గార్గి యాజ్ఞవల్క్యుని మరల ప్రశ్నింపదలచి, సభలోని విద్వాంసుల అనుమతి బడసెను. గార్గి ఇట్లు ప్రశ్నించెను. "సూత్రాత్మ దేనియందు ఓతప్రోతభావముతో నున్నది? యాజ్ఞవల్క్యుడు ఆకాశమునందు, అని సమాధానము చెప్పెను. ఇచట ఆకాశ శబ్దముచే అనభివ్యక్త నామరూపమగు అవ్యాకృతమని గ్రహింపవలయును. యాజ్ఞవల్క్యా! నీకు నమస్కారము. మఱియొక ప్రశ్న అడిగెదను. ఆ ఆకాశము దేనియందు ఓతప్రోత భావమునొంది యున్నది? చెప్పుమనెను. "సహోవాచ ఏతద్వై తదక్షరం గార్గి బ్రాహ్మణా అభివదన్తి అస్థూల మనణు అహ్రస్వ మదీర్ఘమలోహిత మస్నేహ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మచ్ఛాయ మతమః అవాయు రనాకాశ మసంగం అరస మగంధం అచక్షుష్క మశ్రోత్ర మవాక్ అమనః అతేజస్కం అప్రాణం అముఖ మమాత్ర మనన్తర మబాహ్యం న తదశ్నాతి కించన న తదశ్నాతి కశ్చన" యాజ్ఞవల్క్యు డిటుల చెప్పెను-ఓ గార్గీ! బ్రహ్మవిదులు దానిని "అక్షరము" అని చెప్పుచున్నారు. అది లావు, సన్నము, పొట్టి, పొడవు, ఎరుపు, జిడ్డు, ఛాయ, చీకటి, వాయువు, ఆకాశము ఏదియును కాదు. సంగరహితము, రసగంధములు లేవు. కన్ను లేదు, చెవులు లేవు, నోరు లేదు. ప్రాణము లేదు. లోపల, వెలుపల అను విభాగము లేదు. అది దేనిని భక్షింపదు. దాని నెవ్వరును భక్షింపలేరు. ఆ అక్షరము నిర్విశేషము, ఏకరసము, అఖండము.

ఈ అక్షరబ్రహ్మ యొక్క ఆజ్ఞ చేతనే సూర్యచంద్రులు, ద్యావాపృథువులు నిలచియున్నవి. భూమి నివసించుటకు యోగ్యముగా దృఢముగా నున్నది. నదులు ప్రవహించుచున్నవి. ఈ పరమేశ్వరాజ్ఞచేతనే దానము చేయువారిని మనుష్యులు ప్రశంసించుచున్నారు. దేవతలు, పితురులు హవ్యకవ్యములను స్వీకరించుచున్నారు. సూర్యచంద్రప్రకాశము వలనను, లోకవ్యవహారనియతి వలనను పరమేశ్వరుడు ఒక డున్నాడని గ్రహించుట యుక్తము. ఈ పరమేశ్వరుడే కర్మఫలప్రదాత. ఈ యీశ్వరుడే అక్షరబ్రహ్మ. ఈ అక్షరము తెలిసికొనక పరలోకమున కేగువాడు కృపణుడు. ఎవడు ఈ అక్షరపరబ్రహ్మమును తెలిసికొని దేహమును చాలించునో, అతడు బ్రాహ్మణుడు.

ఇచట జగత్తును నియమించు ఈశ్వరస్వరూపము ద్వారా నిర్విశేష అక్షర స్వరూపము బోధింపబడినది. ఈ అక్షరము చేతనము, స్వప్రకాశమగు వస్తువు. ఎవరిచేతను చూడబడదు. తానే చూచునది. ఇటులనే వినునది, తెలిసికొనునది, ఆలోచించునది ఈఅక్షరమే అయియున్నది. ఆ అవాక్యకృతాకాశము ఈ అక్షరమునందే ఓతప్రోతభావముతో నున్నది. ఇదియే సాక్షాదపరోక్షబ్రహ్మస్వరూపము. క్షుత్పిపాసాది సంసారధర్మములకు అతీతమగు సర్వాన్తరాత్మస్వరూపము. ఈ అక్షరమే పృథివి మొదలుకొని ఆకాశము వఱకు గల సత్యమైన జగత్తుకు పరమసత్యముగా నున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అపుడు గార్గి ఇటుల పలికెను-పూజ్యులైన ఓ బ్రాహ్మణులారా! ఈ యాజ్ఞవల్క్యునికి నమస్కారము చేసి, ఆయన అనుజ్ఞ తీసికొని వెడలిపొండు. మీలో ఎవరును యాజ్ఞవల్క్యుని బ్రహ్మవాదమున జయింపజాలరు అని చెప్పి, విద్వత్సభలో గార్గి యూరకుండెను,

ఇచట అన్తర్యామి (ఈశ్వరుడు), క్షేత్రజ్ఞుడు (జీవుడు), అక్షరబ్రహ్మ-వీరు ముప్వురు చేతనులే గదా! వీరికేమైనను భేదము కలదా? లేదా? అను సందేహము కలుగుచున్నది. కొందఱు అక్షరపరబ్రహ్మ మహాసముద్రమువంటిది. ఈషచ్చలనముతో అన్తర్యామిగా ఏర్పడును (రూపము ధరించును). అత్యన్తప్రచలితావస్థయే క్షేత్రజ్ఞుడు. ఈవిధముగా అవస్థాభేదము నాశ్రయించి, సమాధానము చెప్పుచున్నారు. అంతకంటె చేతనత్త్వము అఖండము, ఏకమయినను, భేదము ఉపాధికృతమని అంగీకరించుట యుక్తము. అవిద్యా కామ కర్మలచే దేహేంద్రియోపాధి గల ఆత్మ క్షేత్రజ్ఞుడు (సంసారి జీవుడు) అని పిలువబడుచున్నాడు. నిత్య నిరతిశయ జ్ఞానశక్త్యుపాధి సంపన్నుడగు ఆత్మ అన్తర్యామి-ఈశ్వరుడు. ఉపాధి వినిర్ముక్తమగు కేవల శుద్ధ స్వరూపము అక్షరము అని చెప్పబడుచున్నది. విరాట్, హిరణ్యగర్భ, దేవతా, మనుష్య, పశు, పక్ష్యాది రూపములు గూడ ఉపాధులతో ఏర్పడినవే. నిరుపాధికమగు అక్షరస్వరూపము అవాఙ్మానసగోచరము "ఏకమేవాద్వితీయమ్" అని నిర్ధారణ చేయ బడిన పరమార్థవస్తువు ఈ అక్షరమే. దీనికి స్వరూపమున ఎట్టి భేదమును లేదు. చిదేకరసము, అఖండము.

అష్టమ బ్రాహ్మణము సమాప్తము

నవమ బ్రాహ్మణము

"అథ హ ఏనం విదగ్ధః శాకల్యః పప్రచ్ఛ"

తరువాత శకలపుత్రుడగు విదగ్ధుడు యాజ్ఞవల్క్యుని ప్రశ్నించెను. యాజ్ఞవల్క్య! దేవతలు ఎందరు? "మూడునేల మూడువందల ఆఱుగురు" అని యాజ్ఞవల్క్యుడు ప్రత్యుత్తరమిచ్చెను. సంగ్రహముగా ఆ దేవతలెందరు? ముప్పదిముగ్గురు. వారు-అష్టవసువులు, ఏకాదశరుద్రులు, ద్వాదశాదిత్యులు, ఇంద్రుడు, ప్రజాపతి. అష్టవసువు లెవరన-అగ్ని, పృథివి, వాయువు, అన్తరిక్షము, ఆదిత్యుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్యులోకము, చంద్రుడు, నక్షత్రములు. శరీరమున ఆ ఏకాదశరుద్రు లెవరని ప్రశ్నింపగా - కర్మేంద్రియములు - వాగాదీంద్రియములు అయిదు, జ్ఞానేంద్రియములు శ్రోత్రాదులు అయిదు. మనస్సు ఒకటి, మొత్తము పదకొండుపుంది. వీరు శరీరము నుండి వెడలి బంధుమిత్రాదులను రోదనము చేయింతురు గనుక, రుద్రులు అని వ్యవహరింపబడుదురు. ఆదిత్యులెవరు? సంవత్సరమునకు గల పండ్రెండు మాసములు. ఇంద్రుడు ఎవరు? స్తనయిత్నుపు అనగా, పర్జన్యుడు (వర్షకారకుడు). ప్రజాపతి యెవరు? యజ్ఞమే (పశుపులు). ఇంకను, సంగ్రహముగా దేవతలను పేర్కొనవలసివచ్చినచో అగ్ని, పృథివి, వాయుపు, అంతరిక్షము, ఆదిత్యుడు, ద్యులోకము. ఇంకను సంగ్రహించినచో పృథివి, అన్తరిక్షము, ద్యులోకము. ఇరువురు దేవతలు - అన్నము, ప్రాణము. ఒక్క దేవత - ప్రాణదేవత. (హిరణ్యగర్భుడు). ఆ ప్రాణదేవతయందే నామ, రూప, కర్మ, గుణ, శక్తి భేదముచే వివిధ రూపముల నొందిన దేవతలు అంతర్భవింపుదురు. ఆ ప్రాణము బ్రహ్మ. ఈ ప్రాణబ్రహ్మకు మరల ఎనిమిది భేదములు. శారీరపురుష, కామమయ పురుష, ఆదిత్య పురుష, ప్రాతిశ్రుత్కపురుష, ఛాయామయపురుష, ఆదర్శపురుష, జలమయపురుష, పుత్రమయపురుషరూపులై యున్నారు. ఇదికాక, ప్రాణదేవత ప్రాచ్యాది దిగ్విభాగ ముతో నైదు విధములుగా విభజింపబడి ఉపాసనార్థము వర్ణింపబడినది. ఇంతటితో శాకల్యుని ప్రశ్నలు పది సమాప్తములైనవి.

ఈ ప్రాణము (సూత్రాత్మ) ఎవనిచేత నియమింపబడుచున్నదో, ఎవనియందు ఆకాశము (అవ్యాకృతము) ఓతప్రోతభావముతో ప్రతిష్ఠితమై యున్నదో, అట్టి నిరుపాధిక సాక్షాదపరోక్ష బ్రహ్మవస్తునిర్దేశమునకై "స ఏష నేతి నేతి ఆత్మా" అను గ్రంథము ఆరంభమగుచున్నది. ఆత్మ దేనిచేతను గ్రహింపబడదు, శిథిలము గాదు, సంగమును పొందదు, నశింపదు.

ఇట్టి ఔపనిషద పురుషుని గురించి యాజ్ఞవల్క్యుడు శాకల్యుని ప్రశ్నించెను. మరియు "నీపు చెప్పలేకపోయినచో, నీ శిరస్సు క్రింద పడిపోవును సుమా," అని పలికెను. శాకల్యుడు ఆ ప్రశ్నకు ప్రత్యుత్తరము తెలియనందున చెప్పలేకపోయెను. యాజ్ఞవల్క్యవచనానుసారము శాకల్యుని శిరస్సు క్రిందపడెను. అంతట, శాకల్యుని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శిష్యులు ఔర్ధ్వదైహిక సంస్కారముకొఱకు శాకల్యుని ఎముకలను మూట కట్టుకొని తీసికొనిపోవుచుండగా వారిలో కొందఱు దొంగలు అది ధనపు మూట యని అనుకొని అపహరించిరి. కనుక, బ్రహ్మవేత్తను పరిభవింపరాదు. బ్రహ్మవిదుని యెడ వినయముతో నుండవలయును.

అపుడు యాజ్ఞవల్క్యుడు సభలోని బ్రాహ్మణులను సంబోధించి "మీలో ఎవరైనను ప్రశ్నింపదలచిన, నన్ను ప్రశ్నింపవచ్చును" అని పలుకగా వారు ఊరకుండిరి. అయినను, మిమ్ము ప్రశ్నించుచున్నాను. మీలో నెవరైనను సమాధానము చెప్పవచ్చును. వృక్షము, మనుష్యశరీరము సమాన ధర్మములు కలవి; పెరుగును, క్షతమగునపుడు ద్రవించును. ఛేదింపబడినను, మరల వృక్షము పెరుగును. మానవుడు మృత్యుగ్రస్తుడైన తరువాత, మరల ఏ మూలము నుండి ఉద్భవించును?" జగత్తునకు మూలమేమి? అని ప్రశ్న. సభాసదులగు బ్రాహ్మణు లెవరును, ప్రత్యుత్తరము నీయజాలరైరి. ఆ బ్రాహ్మణులు పరాజితులగుట వలన బ్రహ్మిష్ఠపణమగు గోధనము యాజ్ఞవల్క్యునిచే తీసికొనబడెను. ఇంతటితో ఆఖ్యాయిక పరిసమాప్తమైనది.

"విజ్ఞానమానందం బ్రహ్మ రాతి ర్దాతుః పరాయణం తిష్ఠమానస్య తద్విదః" అని శ్రుతియే ఆ ప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చుచున్నది. నిత్య శుద్ధ చిన్మాత్ర స్వరూపుడు, ఆనందస్వరూపుడు నగు బ్రహ్మయే జగత్తునకు మూలము; ఆయన యజమానునకు కర్మఫలప్రదాత, మఱియు బ్రహ్మనిష్ఠ గల బ్రహ్మవిదునకు పరమ గమ్యమై యున్నాడు.

"విజ్ఞాన మానందం బ్రహ్మ" అనుచోట అర్థవిచారణ చేయవలసియున్నది. ఆనందము అనగా సుఖము అని లోకప్రసిద్ధము. "ఆనందః అస్య అస్తి" ఇతనికి సుఖము కలదు. "విజ్ఞానం" ఆ సుఖము మోక్షమునందు తెలియబడుచుండును, అను భావము కొందఱకు కలుగుచున్నది. కాని, "నేను సుఖముగా నున్నాను" అను లోకప్రసిద్ధి ననుసరించి బ్రహ్మానందము జ్ఞేయము అని అంగీకరించినచో, జ్ఞాతను వేఱుగా అంగీకరించినటుల యయినది. కనుక, అద్వైత శ్రుతివిరోధము కలుగును. సాంఖ్యులు, వైశేషికులు దుఃఖము లేకపోవుటయే మోక్షము అని అంగీకరింతురు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఆనందం బ్రహ్మణో విద్వాన్, ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్, భూమా వై సుఖం" అను ఉపనిషత్తులు అద్వైతమోక్షమున భావరూపమగు సుఖమును అంగీకరించు చున్నవి. ఈ సుఖము 'అహం సుఖీ' అను ప్రత్యక్షసిద్ధ లోకసుఖానుభవము వంటిది కాదు. లోకానుభవసిద్ధమగు సుఖము తదాశ్రయమగు శరీరమును, కరణములగు ఇంద్రియములను అపేక్షించును. మోక్షమున, శరీరేంద్రియములు ఉండవు. కావున, మోక్షసుఖము జ్ఞేయము కాదు. మఱి యేమనగా, సుఖము ప్రేమాస్పదము, ఆత్మ వస్తువు నిరతిశయప్రేమాస్పద మగుటచే సుఖస్వరూపముగా పేర్కొనబడినది. లౌకిక సుఖము అంతఃకరణవృత్తిరూపము కాగా, ఆత్మస్వరూపసుఖము విలక్షణమై ఆనందముగా పేర్కొనబడినది. మఱియు, 'విజ్ఞానం' అని చెప్పుటలో ఆ ఆనందము (స్వరూపసుఖము) ఎల్లప్పుడు ప్రకాశించుచుండును అను భావమే గ్రహింపవలెను. ఆత్మానందము జ్ఞేయము అను అభిప్రాయముతో కాదు. "జక్షన్, క్రీడన్, రమమాణః" మొదలగు ఫలశ్రుతులు సోపాధికబ్రహ్మోపాసకులకు సత్య, వైకుంఠ, కైలాసాది లోకములయందు సుఖము వేద్యమని బోధించుచున్నవి. యోగులు, ఉపాసకులు ఆ లోకములయందు సుఖమును అనుభవింతురు. బ్రహ్మవేత్త సర్వాత్మభావమును పొందుటచే ఆ యోగులు, ఉపాసకులు, దేవతలు బ్రహ్మజ్ఞానిస్వరూపభూతులై నందున, వారి భోగము ప్రరోచన కొఱకు నిరుపాధిక బ్రహ్మజ్ఞానులయందు అను వాదము చేయబడినది. కావున, "విజ్ఞాన మానందం" అను శ్రుతి నిరతిశయానంద చిదేకతాన పరబ్రహ్మవస్తుపరము.

నవమ బ్రాహ్మణము సమాప్తము.

తృతీయా[illegible]సమాప్తము.

ఓం తత్సత్

6844

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

१४
१५.२.७१

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

FORWARDED FREE OF COST WITH
THE COMPLIMENTS OF THE
DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA,
NEW DELHI.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar